శ్రీ రామాయ నమః.



శ్రీమద్వాల్మీకిమహర్షిప్రణీత

శ్రీమద్రామాయణము

యుద్ధకాండము.

చెదలవాడ * సుందరరామశాస్త్రులచే

వ్రాయఁబడిన ప్రతిపదాంధ్రటీకా తాత్పర్య విశేషార్థ

సమన్వితమగు

పరమార్థచంద్రికయను వ్యాఖ్యానముతో

వావిళ్ల * రామస్వామిశాస్త్రులవారి

మేస్టేటునకుఁగాను

శారదాంబావిలాసముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

౧౯౨౭ సం॥ చెన్నపురి.

శ్రీ.

ద్వి పం చా శ స ర్గ ప్రా రం భః.

ధూమ్రాక్షం ప్రేక్ష్య నిర్యాంతం రాక్షసం భీమవిక్రమమ్
వినేదు ర్వానరా స్సర్వే ప్రహృష్టా యుద్ధకాంక్షిణః. ౧

టీక॥ యుద్ధకాంక్షిణః = యుద్ధంబుఁగోరునట్టి; వానరాః = వానరులు; సర్వే = అందఱును; భీమవిక్రమం = భయంకరమయినపరాక్రమముగల; ధూమ్రాక్షం = ధూమ్రాక్షుండను; రాక్షసం = రాక్షసుని; నిర్యాంతం = వెడలుచున్నవానిఁగా; ప్రేక్ష్య = చూచి; ప్రహృష్టాః = మిక్కిలియుసంతోషించినవారలయి; వినేదుః = అఱచిరి.

యుద్ధంబుఁగోరుచున్న యవ్వానరులందఱు, భయంకరపరాక్రముఁడగు ధూమ్రాక్షుండువచ్చుటఁజూచి, పరమసంతుష్టులయి, సింహనాదంబులు గావించిరి. అని, తాత్పర్యము.

తేషాం సుతుములం యుద్ధం సంజజ్ఞే హరిరక్షసామ్

టీక॥ తేషాం = ఆ; హరిరక్షసాం = వానరరాక్షసులకు; సుతుములం = మిక్కిలియుదొమ్మియయిన; యుద్ధం = పోరు; సంజజ్ఞే = కలిగినది.

అప్పుడు, వానరులకును రాక్షసులకును దుములంబుగా మహాయుద్ధంబయినది. అని, తాత్పర్యము.

అన్యోన్యం పాదపై ర్ఘోరం నిఘ్నతాం శూలముద్గరైః. ౨
ఘోరైశ్చ పరిఘై శ్చిత్రై స్త్రిశూలై శ్చాపి సంహతైః

టీక॥ పాదపైః = వృక్షములచేతను; శూలముద్గరైః = శూలములచేతను ముద్గరములచేతను; ఘోరైః = భయంకరములగు; పరిఘైశ్చ = ఇనుపగుదియలచేతను; సంహతైః = కూడినవియు; చిత్రైః = నానావర్ణములునగు; త్రిశూలైశ్చాపి = త్రిశూలములచేతను; ఘోరం = భయంకరముగా; అన్యోన్యం =

బండారులను; నిఘ్నతాం = కొట్టుకొనుచున్న; తేషాం (అధ్యాహృతము)= ఆవానరరాక్షసులకు ; తుములం (అధ్యాహృతము)= దొమ్మియుద్ధము; సంజజ్ఞే(అధ్యాహృతము)=కలిగినది.

వానరులును రాక్షసులును , వృక్షంబులచేతను శూలముద్గరపరిఘ ప్రాసాలాద్యాయుధములచేతను బండారులంబ్రహరించుకొనుచు, భయంకరంబుగాఁబోరిరి. అని, తాత్పర్యము.

రాక్షసైర్వానరా ఘోరైర్వినికృత్తాస్సమంతతః. ౩
వానరై రాక్షసాశ్చాపి ద్రుమైర్భూమౌ సమీకృతాః

టీ॥ ఘోరైః = భయంకరులగు; రాక్షసైః = రాక్షసులచేత; సమంతతః=అంతటను; వానరాః = వానరులు; వినికృత్తాః=ఛేదింపఁబడినవారు. వానరైశ్చాపి = వానరులచేతను; రాక్షసాః=రాక్షసులు; ద్రుమైః = వృక్షములచేత; భూమౌ = నేలయందు; సమీకృతాః=సరిగాఁజేయఁబడినవారు.

భయంకరాకారులగు రాక్షసులు, పెక్కండ్రవానరులవధించిరి ; వానరులు , రాక్షసులఁబెక్కండ్ర , వృక్షములచేఁజూర్ణముగావించిరి.

అని, తాత్పర్యము.

రాక్షసాశ్చాపి సంక్రుద్ధా వానరాన్నిశితైశ్శరైః. ౪
వివ్యధుర్ఘోరసంకాశైః కంకపత్రైరజిహ్మగైః

టీ॥ రాక్షసాశ్చాపి = రాక్షసులును; సంక్రుద్ధాః= మిక్కిలికోపించినవారలయి ; ఘోరసంకాశైః= భయంకరములుగానున్నవియు ; కంకపత్రైః = రాబందులరెక్కలుగలవియు; అజిహ్మగైః = వంకరగాఁబోనివియు; నిశితైః = వాడులైనవియునగు; శరైః = బాణములచేత ; వానరాన్=వానరులను; వివ్యధుః = కొట్టిరి.

రాక్షసులును, పరమకుపితులయి, భయంకరంబులును గంకపక్షిరెక్కలుగట్టినవియు నగు కోఱుబాణంబుల, వానరులంబ్రహరించిరి.

అని, తాత్పర్యము.

తే గదాభిశ్చ భీమాభిః పట్టిసైః కూటముద్గరైః. ౫
విదార్యమాణా రక్షోభి ర్వానరా స్తే మహాబలాః
అమర్షా జ్జనితోద్ధర్షా శ్చక్రుః కర్మా ణ్యభీతవత్. ౬

టీక॥ తే=ప్రసిద్ధులయిన; తే= ఆ; మహాబలాః= అధికమయినబలముగల; వానరాః=వానరులు; రక్షోభిః = రాక్షసులచేత; భీమాభిః = భయంకరములయిన; గదాభిశ్చ = గదలచేతను; పట్టిసైః=అడ్డకత్తులచేతను ; కూటముద్గరైః = సంపెటలచేతనుగుదియలచేతను; విదార్యమాణాః = చీల్పంబడుచున్నవారలయి; అమర్షాత్ = కోపమువలన; జనితోద్ధర్షాః= కలిగినయుత్సాహముగలవారలయి; అభీతవత్ = భయపడనివారలయి; కర్మాణి= కార్యములను; చక్రుః=చేసిరి.

మహాబలశాలులగు, నవ్వానరులును రాక్షసులచే భయంకరంబులగు గదాపట్టిసకూటముద్గరాద్యాయుధంబుల విదారితులయ్యు, రోషంబున , మహోత్సాహులయి, యెంతమాత్రమువెనుదీయక, పోరుచుండిరి.

అని, తాత్పర్యము.

శరనిర్భిన్నగాత్రా స్తే శూలనిర్భిన్నదేహినః
జగృహు స్తేద్రుమాం స్తత్ర శిలాశ్చ హరియూథపాః. ౭

టీక॥ తే=ఆ; హరియూథపాః=వానరశ్రేష్ఠులు; తత్ర=అచ్చట ; శరనిర్భిన్నగాత్రాః=బాణంబులచే భేదింపంబడినదేహములుగలవారలయి; శూలనిర్భిన్నదేహినః=శూలములచే భేదింపంబడినదేహములు గల వారలయి; ద్రుమాన్=వృక్షములను; శిలాశ్చ= తాళ్లను; జగృహుః=గ్రహించిరి.

అట్లప్పుడా వానరవీరులు, బాణంబులచేతను శూలంబులచేతను, భిన్న దేహులయి, మహారోషంబున, వృక్షంబులను బెనుఱాళ్లనుం జేకొనిరి.

అని, తాత్పర్యము.

తే భీమవేగా హరయో నదమానా స్తత స్తతః
మమంథూ రాక్షసా న్భీమా న్నామానిచ బభాషిరే. ౮




టీక॥ భీమవేగాః = భయంకరమయిన వేగముగల; తే = ఆ; హరయః = వానరులు; తతస్తతః = అంతనంత; నర్దమానాః = అఱచుచు; భీమాన్ = భయంకరులయిన; రాక్షసాన్ = రాక్షసులను; మమంథుః = నలియఁగొట్టిరి. నామాని చ = పేళ్లను; బభాషిరే = పలికిరి.

ఆవానరవీరులు, అంతకంతకు, భయంకరవేగంబున, సింహనాదంబులు సేయుచుఁదమతమపేలుగ్గడించుకొనుచు, భయంకరాకారులగు రాక్షసులం బ్రహరించిరి. అని, తాత్పర్యము.

తద్బభూవాద్భుతం ఘోరం యుద్ధం వానరరక్షసామ్
శిలాభిర్వివిధాభిశ్చ బహుభిశ్చైవ పాదపైః. ౯

టీక॥ వానరరక్షసాం = వానరులకును రాక్షసులకును; వివిధాభిః = నానావిధములయిన; శిలాభిశ్చ =ఱాళ్లచేతను; బహుభిః = పెక్కులయిన; పాదపైశ్చ = వృక్షములచేతను; తత్ = ఆ; యుద్ధం = పోరు; అద్భుతం = ఆశ్చర్యకరంబును; ఘోరం = భయంకరంబును; బభూవ = అయినది.

అప్పుడు, వానరరాక్షసులు, నానావిధశిలావృక్షంబులచేతను, నానావిధాయుధంబులచేతను పోరాడుచుండఁగ, నాయుద్ధం బాశ్చర్యకరంబు భయంకరంబునై చూపట్టినది.

అని, తాత్పర్యము.

రాక్షసా మథితాః కేచిద్వానరైర్జితకాశిభిః
వమన్తో రుధిరం కేచిన్ముఖై రుధిరభోజనాః. ౧౦

టీక॥ జితకాశిభిః = జయముచేఁబ్రకాశించునట్టి; వానరైః = వానరులచేత; కేచిత్ = కొందఱు; రాక్షసాః = రాక్షసులు; మథితాః = మథింపఁబడిరి; రుధిరభోజనాః = నెత్తురే యాహారముగాఁగల రాక్షసులు; కేచిత్ = కొందఱు; ముఖైః = నోళ్లచేత; రుధిరం = నెత్తురును; వమన్తః = కక్కిరి.

జయశీలురగువానరులు, కొందఱు రాక్షసులంగొట్టి మర్దనగావించిరి; కొందఱు రాక్షసులు వానరుల ప్రహారంబున, నోట నెత్తురుఁగక్కుకొనిరి.

అని, తాత్పర్యము.

స ౪ ౩

పార్శ్వేషు దారితాః కేచి త్కేచి ద్రాశీకృతా ద్రుమైః
శిలాభి శ్చూర్ణితాః కేచి త్కేచి ద్దంతై ర్విదారితాః. ౧౧

టీక॥ కేచిత్ = కొందఱు రాక్షసులు; పార్శ్వేషు = ప్రక్కలయందు; దారితాః = చీల్పఁబడినారు. కేచిత్ = కొందఱు; ద్రుమైః = వృక్షములచేత ; రాశీకృతాః = రాశిగాఁజేయఁబడినారు. కేచిత్ = కొందఱు; శిలాభిః = ఱాళ్ల చేత; చూర్ణితాః = చూర్ణముగాఁజేయఁబడిరి. కేచిత్ = కొందఱు; దంతైః = దంతములచేత ; విదారితాః = చీల్పఁబడినారు.

వానరులు, రాక్షసులఁగొందఱఁ, బ్రక్కలంబట్టి రెండుగాఁజీల్చిరి; కొందఱ వృక్షంబులనలియఁగొట్టి కుప్పగా వేసిరి; కొందఱు శిలలచేఁజూర్ణంబుగావించిరి; కొందఱు దంతంబులంగొఱికిరి.

అని, తాత్పర్యము.

ధ్వజై ర్విమథితై ర్భగ్నైః ఖరైశ్చ వినిపాతితైః
రథై ర్విధ్వంసితై శ్చాపి పతితై ర్రజనీచరైః. ౧౨
గజేంద్రైః పర్వతాకారైః పర్వతాగ్రై ర్వనౌకసామ్
మథితై ర్వాజిభిః కీర్ణం సారోహై ర్వసుధాతలమ్. ౧౩

టీక॥ వనౌకసాం = వానరులయొక్క; పర్వతాగ్రైః = పర్వతశిఖరములచేత; విమథితైః = నలియఁగొట్టఁబడినవియు; భగ్నైః = విఱిగినవియునగు; ధ్వజైః = టెక్కెములచేతను ; వినిపాతితైః = చంపఁబడిన; ఖరైశ్చ = గాడిదలచేతను; విధ్వంసితైః = నుగ్గుగాఁజేయఁబడిన; రథైశ్చాపి = రథములచేతను; పతితైః = పడిన ; రజనీచరైః = రాక్షసులచేతను; పర్వతాకారైః = కొండలయాకారమువంటియాకారముగల ; గజేంద్రైః = గజశ్రేష్ఠములచేతను; మథితైః = నలియఁగొట్టఁబడిన; సారోహైః = ఎక్కినవారలతోఁగూడిన; వాజిభిః = గుఱ్ఱములచేతను; వసుధాతలం = భూమి ; కీర్ణం = వ్యాపింపఁబడినది.

వానరులుప్రయోగించు పర్వతశిఖరంబులచే, విఱిగినధ్వజంబులును హతములయిన గాడిదలును విధ్వంసితములైన రథంబులును బతితంబులగు రాక్షసశరీరంబులును పర్వతాకారంబులగు వె

నుంగులను సాదిసహితంబుగా నలియఁగొట్టఁబడినగుఱ్ఱంబులును, ఆయుద్ధభూమియంతయు నిండియుండినవి.

అని, తాత్పర్యము.

వానరై ర్భీమవిక్రాంతై రప్లుత్యాప్లుత్య వేగితైః
రాక్షసాః కరజై స్తీక్ష్ణైః ముఖేషు వినికర్తితాః. ౧౪
వివర్ణవదనా భూయో విప్రకీర్ణశిరోరుహాః
మూఢా శ్శోణితగంధేన నిపేతు ర్ధరణీతలే. ౧౫

టీక॥ రాక్షసాః = రాక్షసులు; భీమవిక్రాంతైః = భయంకరమయినపరాక్రమముగలవారలును; అప్లుత్యాప్లుత్య=ఎగిరి యెగిరి; వేగితైః = వేగము నొందినవారలునగు; వానరైః = వానరులచేత; తీక్ష్ణైః=కఱకులయిన; కరజైః=నఖములచేత; ముఖేషు = ముఖములయందు; వినికర్తితాః = ఛేదింపఁబడినవారలయి; భూయః = మిక్కిలియు; వివర్ణవదనాః = తెల్లఁబాఱినముఖములుగలవారలయి; విప్రకీర్ణశిరోరుహాః= విరిసినవెండ్రుకలుగలవారలయి; శోణితగంధేన= నెత్తురువాసనతోడ; మూఢాః = మూర్ఛితులయి; ధరణీతలే=భూమియందు; నిపేతుః= పడిరి.

భయంకరపరాక్రములగు వానరులు, మహావేగంబున నెగసి యెగసి, తీక్ష్ణంబులగునఖంబులచే రాక్షసులముఖంబుల విదారింప, నారాక్షసులు తలవెండ్రుకలు విరిసియాడ, నెత్తుటం దోఁగుచు, మూర్ఛిల్లి, భూతలంబునం బడిరి.

అని, తాత్పర్యము.

అన్యే పరమసంక్రుద్ధా రాక్షసా భీమనిస్స్వనాః
తలై రేవాభిధావంతి వజ్రస్పర్శ సమై ర్హరీన్. ౧౬

టీక॥ అన్యే=ఇతరులయిన; రాక్షసాః=రాక్షసులు; పరమసంక్రుద్ధాః= మిక్కిలియుఁగోపించినవారలయి; భీమనిస్స్వనాః= భయంకరమయినధ్వనిగలవారలయి; వజ్రస్పర్శసమైః= వజ్రముతాఁకుడుతో సమానమయిన;

తలై రేవ=అఱచేతుల చేతనే; హరీన్=వానరులను; అభిధావంతి=తఱిమిరి.

మఱికొందఱు రాక్షసులు, పరమకుపితులయి, భయంకరంబుగా గర్జించుచు, వజ్రసమంబులగు నఱచేతులతో, వానరులందఱిమిరి. అని, తాత్పర్యము.

వానరై రాపతంత స్తే వేగితా వేగవత్తరైః
ముష్టిభి శ్చరణై ర్దంతైః పాదపై శ్చావపోధితాః. ౧౭

టీక॥ వేగితాః= వేగముగలవారలును; ఆపతంతః= మైఁబడుచున్నవారలునగు; తే=ఆ రాక్షసులు; వేగవత్తరైః= అంతకన్నను వేగముగల; వానరైః=వానరులచేత; ముష్టిభిః=పిడికిళ్లచేతను; చరణైః=పాదములచేతను; దంతైః= పండ్లచేతను; పాదపైశ్చ= వృక్షములచేతను; అవపోధితాః=హింసింపఁబడిరి.

అట్లుమహావేగులగు నారాక్షసులు మైఁబడ, వానరులు, అంతకన్నను వేగముగలవారలగుటచే, నారాక్షసులను బిడికిళ్లంబొడిచియు పాదంబులం దన్నియు దంతంబులంగొఱికియువృక్షంబులం బ్రహరించియు హింసించిరి.

అని, తాత్పర్యము.

వానరై ర్హన్యమానా స్తే రాక్షసా విప్రదుద్రువుః

టీక॥ వానరైః=వానరులచేత; హన్యమానాః = కొట్టఁబడుచున్న; తే= ఆ; రాక్షసాః= రాక్షసులు ; విప్రదుద్రువుః=పాఱినారు.

అట్లువానరులచేఁబ్రహరింపఁబడినవారలయినిలువఁజాలక, యారాక్షసులుపరుగెత్తిరి. అని, తాత్పర్యము.

సైన్యం తు విద్రుతం దృష్ట్వా ధూమ్రాక్షో రాక్షసర్షభః. ౧౮
క్రోధేన కదనం చక్రే వానరాణాం యుయుత్సతామ్

టీక॥ రాక్షసర్షభః= రాక్షసశ్రేష్ఠుండగు; ధూమ్రాక్షః= ధూమ్రాక్షుండు; సైన్యం=సైన్యమును; విద్రుతం= పాఱినదానిఁగా; దృష్ట్వా తు= చూచినంతనే; క్రోధేన=కోపముచేత; యుయుత్సతాం = యుద్ధము సేయఁగోరు

చుండునట్టి; వానరాణాం= వానరుల యొక్క; కదనం=హింసించుటను; చక్రే=చేసెను.

రాక్షసశ్రేష్ఠుండగు ధూమ్రాక్షుండు, అట్లు, రాక్షససైన్యంబంతయుఁబొలుటంజూచి,కుపితుండై, యుద్ధంబునకుత్సుకులయియున్న వానరులహింసింపనారంభించెను.

అని, తాత్పర్యము.

ప్రాసైః ప్రమథితాః కేచి ద్వానరాః శోణితస్రవాః ౧౯
ముద్గరై రాహతాః కేచి త్పతితా ధరణీతలే

టీక॥ కేచిత్ = కొందఱు; వానరాః=వానరులు;ప్రాసైః = ఈటెలచేత;ప్రమథితాః= కొట్టఁబడినవారలయి;శోణితస్రవాః = నెత్తురుగాఱుచున్నవారలయి;కేచిత్=కొందఱు; ముద్గరైః=కుదియలచేత;ఆహతాః= కొట్టఁబడినవారలయి;ధరణీతలే = భూతలమునందు;పతితాః=పడినారు.

వానరులు కొందఱు రాక్షసులచేఁబ్రాసంబులం బ్రహరింపఁబడి నెత్తురుగాఱుచుఁ, గొందఱుముద్గరంబులందాకినవారలయి, నేలంబడిరి.

అని, తాత్పర్యము.

పరిఘై ర్మథితాః కేచి ద్భిండివాలై ర్విదారితాః ౨౦
పట్టిసై రాహతాః కేచి ద్విహ్వలంతో గతాసవః

టీక॥ కేచిత్ = కొందఱు; పరిఘైః=ఇనుపగుదియలచేత; మథితాః= కొట్టఁబడినారు. కేచిత్ (అధ్యాహృతము)= కొందఱు;భిండివాలైః= చిప్పిచివాటుకుదియలచేత ; విదారితాః= చీల్పఁబడినారు.కేచిత్ = కొందఱు. పట్టిసైః=అడ్డకత్తులచేత; ఆహతాః= కొట్టఁబడినవారలయి; విహ్వలంతః= అవయవముల స్వాధీనత దప్పినవారలయి;గతాసవః= పోయినప్రాణములు గలవారలు;అసన్ (అధ్యాహృతము)= ఆయిరి.

కొందఱువానరులు, రాక్షసులచేఁబరిఘంబులందాకితులయిరి; కొందఱు భిండివాలంబుల వధింపఁబడిరి;కొందఱు పట్టిశంబులనడ్డకత్తులనఁగొంబడిమృతిఁబొందిరి.

అని, తాత్పర్యము.

కేచి ద్వినిహతా శ్శూలై రుధిరార్ద్రా వనౌకసః. ౨౧
కేచి ద్విద్రావితా నష్టా స్సబలై రాక్షసై ర్యుధి

టీక॥ కేచిత్ = కొందఱు; వనౌకసః=వానరులు; శూలైః= శూలములచేత; వినిహతాః = కొట్టఁబడినవారలయి; రుధిరార్ద్రాః= నెత్తురుందడిసినవారలయిరి. కేచిత్ =కొందఱు; యుధి=యుద్ధమునందు ; సబలైః= బలముతోఁగూడిన; రాక్షసైః=రాక్షసులచేత; విద్రావితాః = తఱుమఁబడిన వారలయి; నష్టాః=అగపడకపోయిరి.

కొందఱువానరులు, రాక్షసులచే శూలంబులం దాడితులయి నెత్తుటం దోఁగియుండిరి; కొందఱు యుద్ధంబున బలవంతులగు రాక్షసులనోర్వం జాలకపాఱిపోయిరి.

అని, తాత్పర్యము.

విభిన్నహృదయాః కేచి దేకపార్శ్వేన తాడితాః. ౨౨
విదారితా స్త్రిశూలైశ్చ కేచి దాంత్రై ర్వినిస్సృతాః

టీక॥ కేచిత్ = కొందఱు; ఏకపార్శ్వేన= ఒకప్రక్కచేత ; తాడితాః=కొట్టఁబడినవారలయి ; విభిన్నహృదయాః= పగిలినగుండెలుగలవారలయిరి. కేచిత్ =కొందఱు ; త్రిశూలైశ్చ = త్రిశూలములచేతను ; విదారితాః = చీల్పఁబడినవారలయి; ఆంత్రైః=ప్రేగులచేత; వినిస్సృతాః= పీకివేయఁబడినారు.

కొందఱికిఁ, బ్రక్కవాటునఁగొట్టుటచే గుండెకాయలు పగిలినవి ; కొందఱు, త్రిశూలంబులం బొడువఁబడిప్రేగులువెలికివచ్చునట్లు పీకి చీల్పఁబడిరి. అని, తాత్పర్యము.

త త్సుభీమం మహాయుద్ధం హరిరాక్షససంకులమ్. ౨౩
ప్రబభౌ శబ్దబహుళం శిలాపాదపసంకులమ్

టీక॥ సుభీమం=మిక్కిలియుభయంకరంబును; హరిరాక్షససంకులం= వానరరాక్షసులచేనిండినదియు; శబ్దబహుళం=అధికమయినధ్వనిగలదియు; శిలా

స ౫౨

పాదపసంకులం=తాళ్లచేతను వృక్షములచేతను నిండినదియును గు; తత్=ఆ; మహాయుద్ధం=గొప్పయుద్ధము; ప్రబభౌ=ప్రకాశించినది.

అట్లు, వానరరాక్షసులు, మహాగ్రహంబున, శిలాపాదపాయుధంబులఁ బెనంగుచు, నమ్మహాయుద్ధంబతి భయంకరంబయి యొప్పినది. అని, తాత్పర్యము.

ధనుర్జ్యాతంత్రీమధురం హిక్కాతాళసమన్వితమ్। ౨౪
మందస్తనితసంగీతం యుద్ధగాంధర్వమాబభౌ

టీక॥ ధనుర్జ్యాతంత్రీమధురం=వింటియల్లెత్రాడను వీణచే మనోహరమయినదియు; హిక్కాతాళసమన్వితం=ఎక్కిళ్లను తాళములతోఁ గూడినదియు; మందస్తనితసంగీతం=తిన్ననిమాటలను సంగీతము గలదియు నగు; యుద్ధగాంధర్వం=యుద్ధమను గంధర్వవిద్య; ఆబభౌ=ప్రకాశించెను.

అల్లెత్రాళ్ల ధ్వనులె వీణాధ్వనులుగా, నాయాసంబునం గలుగు నెక్కిళ్లు తాళంబులుగా, మందవచనంబులె గానంబుగా, నాయుద్ధగాంధర్వంబొప్పుచుఁ బ్రకాశించినది. అని, తాత్పర్యము.

ధూమ్రాక్షస్తు ధనుష్పాణి ర్వానరాన్ రణమూర్ధని। ౨౫
హసన్ విద్రావయామాస దిశస్తు శరవృష్టిభిః

టీక॥ ధూమ్రాక్షస్తు=ధూమ్రాక్షుండు మాత్రము; రణమూర్ధని=యుద్ధశిరస్సునందు; ధనుష్పాణిః=ధనుస్సు చేతఁ గలవాఁడై; హసన్=నవ్వుచు; శరవృష్టిభిః=బాణవర్షముల చేత; వానరాన్=వానరులను; దిశస్తు=దిక్కులను గూర్చియె; విద్రావయామాస=తఱిమెను.

అప్పుడు, ధూమ్రాక్షుండు, రణాగ్రంబున ధనుర్ధరుండై, వికటంబునఁ బకపకనవ్వుచు, బాణవర్షంబులు గురిపించి, వానరులను దిక్కులకుఁ దఱిమెను. అని, తాత్పర్యము.

ధూమ్రాక్షేణార్దితం సైన్యం వ్యథితం దృశ్య మారుతిః. ౨౮
అభ్యవర్తత సంక్రుద్ధః ప్రగృహ్య విపులాం శిలామ్

టీక॥ మారుతిః=వాయుపుత్రుఁడగు నా హనుమంతుఁడు; ధూమ్రాక్షేణ=ధూమ్రాక్షుని చేత; అర్దితం=పీడింపఁబడినదియు; వ్యథితం=దుఃఖితము నగు; సైన్యం=సైన్యమును; దృశ్య (దృష్ట్వా)=చూచి; సంక్రుద్ధః=మిక్కిలియుఁ గోపించినవాఁడై; విపులాం=విశాలమగు; శిలాం=ఱాతిని; ప్రగృహ్య=తీసికొని; అభ్యవర్తత=ఎదిరించెను.

వాయుదేవునికుమారుండగు హనుమంతుండు, ధూమ్రాక్షునిచేఁ దఱుమఁబడి విహ్వలంబయి పాఱుచున్న వానరసేనం జూచి, పరమకుపితుండై, విశాలంబగు శిలం జేకొని, ధూమ్రాక్షుని పైకిఁ బోయెను. అని, తాత్పర్యము.

క్రోధా ద్ద్విగుణతామ్రాక్షః పితృతుల్యపరాక్రమః. ౨౯
శిలాం తాం పాతయామాస ధూమ్రాక్షస్య రథం ప్రతి

టీక॥ పితృతుల్యపరాక్రమః=తండ్రితో సమానమయిన పరాక్రమముగల; సః (అధ్యాహృతము)=ఆ హనుమంతుండు; క్రోధాత్=కోపమువలన; ద్విగుణతామ్రాక్షః=రెండింతలెఱ్ఱనైన కన్నులుగలవాఁడై; తాం=ఆ; శిలాం=ఱాయిని; ధూమ్రాక్షస్య=ధూమ్రాక్షునియొక్క; రథంప్రతి=రథమును గూర్చి; పాతయామాస=పడవేసెను.

తండ్రియగు వాయుదేవునితో సమానమయిన పరాక్రమము గల యాహనుమంతుండు, కోపంబునఁ గనుఁగొనల రెండింతలెఱ్ఱఁదనంబు గదుర, నాశిలను ధూమ్రాక్షుని రథంబుపైఁబడవేసెను. అని, తాత్పర్యము.

ఆపతంతీం శిలాం దృష్ట్వా గదా ముద్యమ్య సంభ్రమాత్. ౩౦
రథా దాప్లుత్య వేగేన వసుధాయాం వ్యతిష్ఠత

టీక॥ సః (అధ్యాహృతము)=ఆధూమ్రాక్షుఁడు; ఆపతంతీం=వచ్చుచున్న; శిలాం=ఱాయిని; దృష్ట్వా=చూచి; సంభ్రమాత్=తొట్రుపాటువలన; గ

స ౫౨

దాం=గదను; ఉద్యమ్య=పట్టుకొని; వేగేన=వేగముచేత; రథాత్= రథమునందుండి; అప్లుత్య=దుమికి ; వసుధాయాం=భూమియందు; వ్యతిష్ఠత= నిలిచెను.

అధూమ్రాక్షుండు, తనపైకి నమ్మహాశిలవచ్చుటంజూచి, తత్క్షణంబున గదచేతంగొని, వేగంబున, రథమున నుండి, నేలకులంఘించి నిలుచుండెను.

అని, తాత్పర్యము.

సా ప్రమథ్య రథం తస్య నిపపాత శిలా భువి. ౨౯
సచక్రకూబరం సాశ్వం సధ్వజం సశరాసనమ్

టీక॥ సా=ఆ; శిలా = ఱాయి; సచక్రకూబరం = చక్రములతోను నొగలతోనుంగూడినదియు; సాశ్వం = గుఱ్ఱములతోఁగూడినదియు; సధ్వజం = జెండాముతోఁగూడినదియు ; సశరాసనం=వింటితోఁగూడినదియునగు; తస్య= అధూమ్రాక్షునియొక్క; రథం = రథమును; ప్రమథ్య=నుగ్గుచేసి; భువి= నేలయందు; నిపపాత=పడెను.

ఆపెనఱాయి , ధూమ్రాక్షునిరథంబును జక్రకూబరంబులతోను గుఱ్ఱంబులతోను ధ్వజంబుతోను విల్లుతోనుం గూడ, నుగ్గుగావించినది.

అని, తాత్పర్యము.

స భఙ్క్త్వాతు రథం తస్య హనుమాన్ మారుతాత్మజః. ౩౦
రక్షసాం కదనం చక్రే సస్కన్ధవిటపైర్ద్రుమైః

టీక॥ మారుతాత్మజః= వాయువుకొమరుడైన; సః=ఆ; హనుమాన్ = హనుమంతుండు; తస్య= అధూమ్రాక్షునియొక్క; రథం = రథమును; భఙ్క్త్వాతు=విఱిచినంతనే; సస్కన్ధవిటపైః=బోదెలతోనుకొమ్మలతోనుంగూడిన; ద్రుమైః= వృక్షములచేత ; రక్షసాం=రాక్షసులయొక్క ; కదనం=హింసించుటను; చక్రే=చేసెను.

వాయుదేవునికుమారుండగు హనుమంతుండు , అట్లు ధూమ్రాక్షునిరథంబునునుగ్గుగావించి,యంత, బోదెలతోనుగొమ్మలతోనుంగూడిన మహావృక్షంబులచే, రాక్షసులవధింప సాగెను.

అని, తాత్పర్యము.

విభిన్నశిరసో భూత్వా రాక్షసా శ్శోణితోక్షితాః. ౩౧
ద్రుమైః ప్రవ్యథితా శ్చాన్యే నిపేతు ర్ధరణీతలే

టీక॥ అన్యే=ఇతరులయిన; రాక్షసాశ్చ=రాక్షసులును;ద్రుమైః= వృక్షములచేత;విభిన్నశిరసః = పగిలినతలలుగలవారలు;భూత్వా = అయి;శోణితోక్షితాః = నెత్తురుచేఁదడుపఁబడినవారలయి;ప్రవ్యథితాః = బాధితులయి;ధరణీతలే = భూతలమునందు;నిపేతుః= పడిరి.

మఱికొందఱు రాక్షసులు, వృక్షములచేఁగొట్టఁబడి, తలలుపగిలి , నెత్తురుగాఱ,విహ్వలులయి నేలఁబడిరి. అని, తాత్పర్యము.

విద్రావ్య రాక్షసం సైన్యం హనుమా న్మారుతాత్మజః. ౩౨
గిరే శ్శిఖర మాదాయ ధూమ్రాక్ష మభిదుద్రువే

టీక॥మారుతాత్మజః = వాయుపుత్రుఁడైన;హనుమాన్=హనుమంతుఁడు;రాక్షసం= రాక్షససంబంధియగు;సైన్యం=సైన్యమును;విద్రావ్య=పాఱఁదోలి;గిరేః=పర్వతముయొక్క ; శిఖరం=శృంగమును;ఆదాయ= తీసికొని;ధూమ్రాక్షం=ధూమ్రాక్షుని; అభిదుద్రువే=తఱిమెను.

వాయుదేవునికుమారుఁడగు హనుమంతుఁడు,అట్లురాక్షససైన్యంబుల నన్నింటినిఁబాఱఁదోలి, పర్వతశిఖరంబు నొకటంజేఁబూని,ధూమ్రాక్షునిమీఁది కుఱికెను.అని, తాత్పర్యము.

త మాపతంతం ధూమ్రాక్షో గదా ముద్యమ్య వీర్యవాన్. ౩౩
వినర్దమాన స్సహసా హనుమంత మభిద్రవత్

టీక॥ వీర్యవాన్= అధికమయినపరాక్రమంబుగల;ధూమ్రాక్షః = ధూమ్రాక్షుఁడు;గదాం = గదను; ఉద్యమ్య=పట్టుకొని;వినర్దమానః= అఱచుచు;సహసా = వేగమున; ఆపతంతం=వచ్చుచున్న;తం = ఆ;హనుమం

తం=హనుమంతుని ; అభిద్రవత్ (అభ్యద్రవత్)= ఎదురుగానిపరుగెత్తెను.

మహా పరాక్రమశాలియగు ధూమ్రాక్షుండు , అట్లుహనుమంతుండు, తనమీఁదికిఁగవియుటంజూచి , గదచేతంగొని , సింహనాదంబు గావించుచు, వేగంబున, నాహనుమంతునిమీఁదికి దరెను. అని, తాత్పర్యము.

తతః క్రుద్ధస్తు వేగేన గదాం తాం బహుకంటకామ్. ౩౪
పాతయామాస ధూమ్రాక్షో మస్తకే తు హనూమతః

టీ॥ తతః = అంత ; ధూమ్రాక్షస్తు= ధూమ్రాక్షుఁడును; క్రుద్ధః= కోపించినవాఁడైయే; వేగేన= వేగముచేత; బహుకంటకాం= పెక్కుచీలలుగల; తాం= ఆ; గదాం=గదను; హనూమతః = హనుమంతునియొక్క; మస్తకేతు=తలయందే; పాతయామాస=పడవేసెను.

అంత,ధూమ్రాక్షుఁడు, కోపించి, పెక్కుమేకులతోఁగూడినయాగదను, వేగంబున,హనుమంతునితలపైఁ బడవైచెను. అని, తాత్పర్యము.

తాడిత స్తయా తత్ర గదయా భీమరూపయా. ౩౫

టీ॥తత్ర=అప్పుడు;సః= ఆహనుమంతుఁడు;భీమరూపయా= భయంకరమయినయాకారముగల;తయా= ఆ; గదయా=గదచేత;తాడితః= కొట్టఁబడెను.

భయంకరంబగు నాగద, యిప్పుడు, హనుమంతునితలపైఁబడినది.

అని, తాత్పర్యము.

స కపి మారుతబల స్తం ప్రహార మచింతయన్
ధూమ్రాక్షస్య శిరోమధ్యే గిరిశృంగ మపాతయత్. ౩౬

టీ॥ సః= ఆ; మారుతబలః= వాయువుయొక్కబలమువంటిబలముగల ; కపిః=హనుమంతుఁడు; తం= ఆ; ప్రహారం= దెబ్బను; అచింతయన్= తలంపనివాఁడై; ధూమ్రాక్షస్య= ధూమ్రాక్షునియొక్క; శిరోమధ్యే=తలనడుమ;

గిరిశృంగం=పర్వతశిఖరమును; అపాతయత్=పడవేసెను.

వాయుసమానబలుండగు హనుమంతుండు, ఆదెబ్బను సరకుసేయక ధూమ్రాక్షునిశిరంబుపై, నాపర్వతశిఖరంబుపడవైచెను.

అని, తాత్పర్యము.

స విహ్వలితసర్వాంగో గిరిశృంగేణ తాడితః
పపాత సహసా భూమౌ వికీర్ణ ఇవ పర్వతః. ౩౭

టీక॥ సః=ఆధూమ్రాక్షుండు; గిరిశృంగేణ=పర్వతశిఖరముచేత; తాడితః=కొట్టఁబడినవాఁడై; విహ్వలితసర్వాంగః = వివశములుగాఁజేయఁబడినసమస్తావయవములును గలవాఁడై; వికీర్ణః=వెదచల్లఁబడిన; పర్వతఇవ=కొండవలె; సహసా = తటాలున; భూమౌ=నేలయందు; పపాత= పడెను.

ఆధూమ్రాక్షుండు, పర్వతశిఖరంబుచేఁదాడితుండై, సమస్తావయవంబులునువివశంబులుగా, భిన్నపక్షంబగుపర్వతంబుకరణినేలంగూలెను.

అని, తాత్పర్యము.

ధూమ్రాక్షం నిహతం దృష్ట్వా హతశేషా నిశాచరాః
త్రస్తాః ప్రవివిశు లంకాం వధ్యమానాః ప్లవంగమైః. ౩౮

టీక॥ ధూమ్రాక్షం=ధూమ్రాక్షుని; నిహతం=చంపఁబడినవానిఁగా; దృష్ట్వా=చూచి; హతశేషాః=చంపఁబడఁగామిగిలిన; నిశాచరాః= రాక్షసులు; ప్లవంగమైః=వానరులచే; వధ్యమానాః=వధింపఁబడుచున్నవారలయి; త్రస్తాః=భయపడినవారలయి; లంకాం=లంకను; ప్రవివిశుః=చొచ్చిరి.

అంత, హతశేషులగురాక్షసులు, ధూమ్రాక్షుండునిహతుండగుటనుజూచి, వానరులుమఱియు నుక్కుమిగిలి పైఁబడ, నోర్వఁజాలక, భయంబున లంకకుంబాఱిరి.

అని, తాత్పర్యము.

స తు పవనసుతో నిహత్య శత్రుం

స ౫౨


క్షతజవహాస్సరితశ్చ సన్నికీర్య
రిపువధజనితశ్రమో మహాత్మా
ముదమగమత్కపిభిశ్చ పూజ్యమానః ౯౧

టీక॥ మహాత్మా = అధికమయినపరాక్రమముగల; పవనసుతః = వాయుకొడుకైన; సతు = ఆహనుమంతుండను; శత్రుం = శత్రువును; నిహత్య = వధించి; క్షతజవహాః = నెత్తురుప్రవహించునట్టి; సరితశ్చ = నదులను; సన్నికీర్య = కలిపి; రిపువధజనితశ్రమః = శత్రువులను వధించుటచేఁగలిగిన యాయాసముగలవాఁడై; కపిభిః = వానరులచేత; పూజ్యమానశ్చ = పూజింపఁబడుచున్నవాఁడునై; ముదం = సంతోషమును; అగమత్ = పొందెను.

మహాత్ముండనువాయుదేవకుమారుఁడునగు నాహనుమంతుండు అట్లు, ధూమ్రాక్షునివధించి, యుద్ధభూమియందు రక్తనదులు ప్రవహింపఁజేసి, వానరులచేఁబూజితుండై, సంతోషంబుఁబొందెను. అని, తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
యుద్ధకాండే, ద్విపంచాశస్సర్గః.
ఇది, స్పష్టార్థము.

ఇది, పరమార్థచంద్రికాఖ్యానంబగు, శ్రీమద్రామాయణాంధ్ర
వ్యాఖ్యానంబునందు, యుద్ధకాండద్విపంచాశసర్గటీక,
ముగిసినది.



శ్రీః

త్రిపంచాశ సర్గ ప్రారంభః.

ధూమ్రాక్షం నిహతం శ్రుత్వా రావణో రాక్షసేశ్వరః
క్రోధేన మహతావిష్టో ఽ నిశ్శ్వసన్నురగో యథా. ౧

టీక॥ రాక్షసేశ్వరః = రాక్షసులకుఁ బ్రభుండగు; రావణః = రావణుఁడు, ధూమ్రాక్షం = ధూమ్రాక్షుని; నిహతం = చంపఁబడినవానిఁగా; శ్రుత్వా = విని; ఉరగోయథా = సర్పమువలె; నిశ్శ్వసన్ = నిట్టూర్పులువుచ్చుచు; మహతా = అధికమయిన; క్రోధేన = కోపముచేత; ఆవిష్టః = ఆవేశింపఁబడినవాఁడు; అభూత్ (అధ్యాహృతము =) ఆయెను.

రాక్షసరాజుండగు రావణుఁడు, ధూమ్రాక్షుండు వధింపఁబడుటను విని సర్పమువలె నిట్టూర్పులువుచ్చుచుఁ, బరమకోపంబునొందెను,

అని, తాత్పర్యము.

దీర్ఘ ముష్ణంచ నిశ్శ్వస్య క్రోధేన కలుషీకృతః
అబ్రవీ ద్రాక్షసం శూరం వజ్రదంష్ట్రం మహాబలమ్. ౨

టీక॥ సః (అధ్యాహృతము) = ఆరావణుఁడు; దీర్ఘం = నిడుపుగాను; ఉష్ణంచ = వేఁడిగాను; నిశ్శ్వస్య = నిట్టూర్పులువుచ్చి; క్రోధేన = కోపముచేత; కలుషీకృతః = కలంగినవాఁడుగాఁ జేయఁబడినవాఁడై; శూరం = యుద్ధంబునభయములేనివాఁడును; మహాబలం = అధికమయినబలముగలవాఁడునగు; వజ్రదంష్ట్రం = వజ్రదంష్ట్రుండను; రాక్షసం = రాక్షసునిగూర్చి; అబ్రవీత్ = చెప్పెను.

ఆరావణుండు, కోపంబున నొడలుదెలియక, వేఁడినిట్టూర్పులు వుచ్చుచు, శూరుండును మహాబలుండు నగు వజ్రదంష్ట్రుఁజూచి, యిట్లని, చెప్పెను.

అని, తాత్పర్యము.

గచ్ఛ త్వం వీర నిర్యాహి రాక్షసైః పరివారితః
జహి దాశరథిం రామం సుగ్రీవం వానరైస్సహ. ౩




టీక॥ వీర = పరాక్రమశాలివగువ జ్రదంష్ట్రుఁడా! త్వం = నీవు; గచ్ఛ = పొమ్ము. రాక్షసైః = రాక్షసులచేత; పరివారితః = చుట్టఁబడినవాఁడవై; నిర్యాణ = వెడలుము. దాశరథిం = దశరథుని కొమరుఁడైన; రామం = రాముని; సుగ్రీవం = సుగ్రీవుని; వానరైస్సహ = వానరులతోఁగూడ; జహి = వధింపుము.

పరాక్రమశాలివగు వజ్రదంష్ట్రుఁడా! నీవిప్పుడు, రాక్షససేనంగూడి పోయి, దశరథపుత్రుండగు రాముని సుగ్రీవుని వానరులనందఱను వధించిరమ్ము. అని, రావణుండు, వజ్రదంష్ట్రునితోఁ జెప్పెను. అని, తాత్పర్యము.

తథేత్యుక్త్వా ద్రుతతరం మాయావీ రాక్షసేశ్వరమ్
నిర్జగామ బలైస్సార్ధం బహుభిః పరివారితః. ౪

టీక॥ మాయావీ = మాయలవాఁడగు వజ్రదంష్ట్రుఁడు; రాక్షసేశ్వరం = రాక్షసులకుఁ బ్రభుండగు రావణునిఁగూర్చి; తథేతి = అట్లేయని; ఉక్త్వా = చెప్పి; బహుభిః = పెక్కండ్రు రాక్షసులచేత; పరివారితః = చుట్టఁబడినవాఁడై; బలైస్సార్ధం = సైన్యములతోఁగూడ; నిర్జగామ = బయలువెడలెను.

మాయావియగు నా వజ్రదంష్ట్రుండు, రాక్షసరాజుఁడగు రావణునిఁజూచి యట్లేయనిచెప్పి, పెక్కురాక్షసులం గూడి, సైన్యములతోఁగూడ, బయలువెడలెను. అని, తాత్పర్యము.

నాగై రశ్వై ర్ఖరై రుష్ట్రైస్సంయుక్తస్సుసమాహితః
పతాకాధ్వజచిత్రైశ్చ రథైశ్చ సమలంకృతః. ౫
తతో విచిత్రకేయూరముకుటైశ్చ విభూషితః
తనుత్రాణీచ సంనహ్య సధను ర్నిర్యయౌ ద్రుతమ్. ౬

టీక॥ తతః = అంతట; సః (అధ్యాహృతము) = ఆవజ్రదంష్ట్రుఁడు; నాగైః = ఏనుంగులతోను; అశ్వైః = గుఱ్ఱములతోను; ఖరైః = గాడిదలతోను; ఉష్ట్రైః = ఒంటెలతోను; సంయుక్తః = కూడినవాఁడై; సుసమాహితః = మిక్కిలియు సైన్య




రికగలవారై; పతాకాధ్వజచిత్రైః= రాజచిహ్నములు వ్రాసిన టెక్కెములచేతను పట్టి టెక్కెములచేతను నానావర్ణములయిన; రథైశ్చ= రథములచేతను; సమలంకృతః=మిక్కిలియు నలంకరింపఁబడినవారై; విచిత్రకేయూరవపుష్కైశ్చ= నానావిధములును బాహుపురులచేతను; కిరీటముచేతను; విభూషితః=అలంకరింపఁబడినవారై; తనుత్రాణిచ=కవచములను; సంయుక్య=కట్టుకొనిః; సధనుః=విల్లుతోఁగూడినవారై; దృుతం=శీఘ్రముగా; నిర్యయౌ= వెడలెను.

అంత, నా వజ్రదంష్ట్రుండు, ఏనుంగులను గుఱ్ఱంబులను గాడిదలను నొంటెలను, నానావిధధ్వజాలంకృతంబు లగు రథంబులనుఁగూడి, బాహుపురులు కిరీటంబును నను భూషణంబులు దాల్చి, కవచంబులు దొడుగుకొని, ధనుర్ధరుండై, యెచ్చరికతో, శీఘ్రంబున నరిగెను అని. తాత్పర్యము.

పతాకాలంకృతం దీప్తం తప్తకాంచనభూషణమ్
రథం ప్రదక్షిణం కృత్వా సమారోహ చ్చమూపతిః. ౭

చమూపతిః=సేనానాయకుఁడగు వజ్రదంష్ట్రుఁడు; పతాకాలంకృతం=ధ్వజములచే నలంకరింపఁబడినదియు; దీప్తం=ప్రకాశించుచున్నదియు; తప్తకాంచనభూషణం= కాఁచఁబడిన బంగారము యలంకారముగాఁ గలదియునగు; రథం=రథమునుగూర్చి; ప్రదక్షిణం=ప్రదక్షిణమును; కృత్వా= చేసి; సమారోహత్=ఎక్కెను.

సేనాపతియగు వజ్రదంష్ట్రుండు, ధ్వజంబులచే నలంకృతంబును బంగారముతో నలంకరింపఁబడినదియు నగు రథంబునకుఁ బ్రదక్షిణంబు గావించి దానినారోహించెను. అని, తాత్పర్యము.

యష్టిభి స్తోమరై శ్చిత్రైః శూలైశ్చ ముసలైరపి
భిందిపాలైశ్చ పాశైశ్చ శక్తిభిః పట్టిసైరపి. ౮
ఖడ్గైశ్చక్రైర్గదాభిశ్చ నిశితైశ్చ పరశ్వధైః
పదాతయశ్చ నిర్యాంతి వివిధాః శస్త్రపాణయః. ౯

టీక॥ వివిధాః= నానావిధములగు; పదాతయశ్చ= కాల్బరును; యష్టిభిః= కొయ్యలతోను; తోమరైః= తోమరములను నాయుధములతోను; చిత్రైః= నానావర్ణములగు; శూలైశ్చ= శూలములతోను; ముసలైరపి= రోఁకళ్లతోను; భిండిపాలైశ్చ= వడిసెలవాటు గుదియలతోను; పాశైశ్చ= త్రాళ్లతోను; శక్తిభిః= శక్తులతోను; పట్టిసైరపి= అడ్డకత్తులతోను; ఖడ్గైః= కత్తులతోను; చక్రైః= చక్రములతోను; గదాభిశ్చ= గదలతోను; నిశితైః= తీక్ష్ణములగు; పరశ్వథైః= గొడ్డళ్లతోను; యుక్తాః (అధ్యాహృతము)= కూడినవారలయి; శస్త్రపాణయః= ఆయుధములు చేతులం గలవారలయి; నిర్యాంతి= వెడలిరి.

అంతఁ గాల్బరును, యష్టులుఁ దోమరంబులుఁ జిత్రంబులగు శూలంబులు ముసలంబులు భిండిపాలంబులుఁ బాశంబులు శక్తులుఁ బట్టిసంబులు ఖడ్గంబులుఁ జక్రంబులు గదలుఁ దీక్ష్ణంబులగు పరశ్వధంబులు మున్నగు నాయుధంబులం జేకొని, వెడలిరి. అని, తాత్పర్యము.

విచిత్రవాసస స్సర్వే దీప్తా రాక్షసపుంగవాః

టీక॥ తే(అధ్యాహృతము)= ఆ; రాక్షసపుంగవాః= రాక్షసశ్రేష్ఠులు; సర్వే= అందఱును; విచిత్రవాససః= నానావిధములగు వస్త్రములు గలవారలయి; దీప్తాః= ప్రకాశించుచుండిరి.

ఆ రాక్షసవీరులందఱు, మంచిమంచి వస్త్రంబులం దాల్చి మిక్కిలియుఁ బ్రకాశించుచుండిరి. అని, తాత్పర్యము.

గజా మదోత్కటా స్తూర్ణా శ్చలంత ఇవ పర్వతాః ౧౦
తే యుద్ధకుశలై రూఢా స్తోమరాంకుశపాణిభిః

టీక॥ మదోత్కటాః= మదముచేఁబట్టనవియు, తూర్ణాః= యుద్ధమునందు త్వరచేసినవియు; చలంతః= కదలుచున్న; పర్వతాఇవ(స్థితాః)= కొండలవలెనున్నవియునగు; తే= ప్రసిద్ధములగు; గజాః= ఏనుఁగులు; యుద్ధకుశలైః= యుద్ధమునందు సమర్థులగు; తోమరాంకుశపాణిభిః= తోమరంబులు నంకుశంబులును జేతులం గలవారలగువారలచేత; రూఢాః= ఎక్కఁబడెను.

నవి.

యుద్ధంబునసమర్థులగు రాక్షసవీరులు తోమరంబులునంకుశంబులుం జేతులంబూని, మదోత్కటంబులును ఎట్టి యుద్ధంబునందును భయము లేనివియు సంచరించుపర్వతంబులకరణి నొప్పుచున్నవియునగు నేనుంగుల నారోహించి పోయిరి. అని, తాత్పర్యము.

అన్యే లక్షణసంయుక్తా శ్శూరా రూఢా మహాబలాః. ౧౧

టీక॥ లక్షణసంయుక్తాః= మంచిలక్షణములతోఁగూడినవియు; శూరాః= యుద్ధంబునభయము లేనివియు; మహాబలాః=అధికమయినబలము గలవియునగు;అన్యే= ఇతరములయిన యేనుంగులు;రూఢాః=ఎక్కఁబడినవి.

మఱికొందఱు వీరరాక్షసులు, శుభలక్షణయుక్తంబులును మహాబలంబులునుయుద్ధంబుల భయంబులేనివియు నగు మహాగజంబుల నారోహించి పోయిరి. అని, తాత్పర్యము.

తద్రాక్షసబలం ఘోరం విప్రస్థిత మశోభత
ప్రావృట్కాలే యథా మేఘా నర్దమానా స్సవిద్యుతః. ౧౨

టీక॥ విప్రస్థితం=బయలుదేఱిన; ఘోరం=భయంకరమయిన; తత్=ఆ; రాక్షసబలం=రాక్షససైన్యము; ప్రావృట్కాలే=వర్షర్తువునందు; నర్దమానాః=గర్జించుచున్నవియు; సవిద్యుతః= మెఱుపులతోఁగూడినవియునగు; మేఘాయథా = మేఘములవలె;అశోభత=ప్రకాశించెను.

అప్పుడట్లు యుద్ధంబునకై వెడలిననీలదేహులును గాంచనాలంకృతులును సింహనాదంబులు సేయుచుండువారలునగు నారాక్షసవీరులు,వర్షాకాలంబున మెఱుపులతోఁగూడిగర్జించుచున్న మేఘంబులుంబోలెనొప్పుచుండిరి.

అని, తాత్పర్యము.

నిస్సృతా దక్షిణద్వారా దంగదో యత్ర యూథపః
తేషాం నిష్క్రమమాణానా మశుభం సమజాయత. ౧౩

స ౫౩




టీక॥ తే(అర్ధ్యాహ్నతము) = ఆరాక్షసులు ; యూథపాః = వానర యూథనాథులైన ; అంగదః = అం గదుడు ; యత్ర = ఎచ్చటనో ; త స్మాత్ (అర్ధ్యాహ్నతము)= ఆ; దధి ముఖ్యాదాత్ = దధిముఖ్యవానరుని యం డి; నివృత్తాః = మరలిరి. తేషాం = వారిలు; నిబద్ధ్యమానాః = బం ధువులుండగా ; తుముధం = అమంగ ళము ; సమజాయత = కలిగెను.

ఆరాక్షసులు, అంగదుండుండునట్టియం దారక్షణాయమునకు వెడలిరి ; వారలు వెడలుచుండగా నే, తుముధమనుస్త్రంబు లుపాకమూలినవి. అని, తాత్పర్యము.

ఆకాశా త్పతితా స్త్రీవా శిలాగ్ర న్యాయపతి త్రైతా
వయంత్యః హెలకీర్త్యాభిస్త్వా ఘోరం పశ్యంతి. ౧౪

టీ॥ తదా = అప్పుడు ; నిపూతాత్ = మేఘములచే ; ఆకాశాత్ = ఆకాశమునుండి ; స్త్రీణాం = స్త్రీలు ; శిలాగ్ర శృంగాణ్యాదౌ ; వర్షంతి = వర్ష ంచిరి. శిలాః = వర్షములు ; ... అన్యహితార్థ్యములు ; ... ఘోరం = భయంకరము గాను వానిపలుకులు.

అప్పుడు, మేఘములచే ఆకా శమునుండి, ... అన్యార్థ్యములు ... ము, ... ను.

అని, తాత్పర్యము.

వ్యాహరంతి మృగా ఘోరా రక్షసాం సదనం ప్రతి
సమాపతంతో యోధాస్తు ప్రాస్తంభ భయమోహితాః. ౧౫

టీ॥ తదా = అప్పుడు ; ఘోరాః = భయంకరములగు ; మృగాః = మృగము లు ; రక్షసాం = రాక్షసులయొక్క ; సద నం = రావణు ; వ్యాహరంతి = అరచుచుం డినవి. యోధాః = భటులు ; సమాపతం తస్తు = వచ్చుచుండెను ; భయమోహితాః = భయముచే మోహము పొందినవారలై నారలయు ; ప్రాస్తంభ = తేలకయుండిరి.

అప్పుడు, భయంకరంబులగుమృ గమ్ములు, రాక్షసుల మనగంబున మూరించెను ; రాక్షసులును, భో వచ్చుచుభయ మోహితులును, నేలయు డిరి. అని, తాత్పర్యము.




ఏతా నౌత్పాతికాన్ దృష్ట్వా వజ్రదంష్ట్రో మహాబలః
ధైర్య మాలంబ్య తేజస్వీ నిర్జగామ రణోత్సుకః. ౧౬

టీక॥ తేజస్వీ=అధికమయినపరాక్రమముగలవాఁడును; మహాబలః=అధికమయినబలముగలవాఁడునగు; వజ్రదంష్ట్రః = వజ్రదంష్ట్రుఁడు; ఏతాన్= ఈ ; ఔత్పాతికాన్ = ఉత్పాతంబులను; దృష్ట్వా=చూచి; ధైర్యం=ధైర్యమును; ఆలంబ్య=అవలంబించి; రణోత్సుకః=యుద్ధంబునందుత్సాహముగలవాఁడై; నిర్జగామ=వెడలెను.

మహాపరాక్రమశాలియు మహాబలుండునగువజ్రదంష్ట్రుండు , ఈయుత్పాతంబులన్నియుఁజూచి, వెట్టకేలకుధైర్యంబునవలంబించి , యుద్ధోత్సుకుండై, వెడలెను.అని, తాత్పర్యము.

తాంస్తు నిష్క్రమతో దృష్ట్వా వానరా జితకాశినః
ప్రణేదు స్సుమహానాదాన్ నాదయంశ్చ దిశో దశ. ౧౭

టీక॥ జితకాశినః= జయముచేఁబ్రకాశించునట్టి; వానరాః=వానరులు ; నిష్క్రమతః=వెడలుచున్న; తాన్=ఆరాక్షసులను; దృష్ట్వాతు= చూచినంతనె; సుమహానాదాన్=మిక్కిలియుగొప్పధ్వనులను;ప్రణేదుః=చేసిరి. దశ = పదియయిన; దిశః= దిక్కులను; నాదయంశ్చ(అనాదయంశ్చ)= ధ్వనింపఁజేసిరియు.

జయశీలురగునావానరులు , ఆరాక్షసులువచ్చుటఁజూచి, దశదిశలునునిండునట్లు, సింహనాదంబులుగావించిరి. అని, తాత్పర్యము.

తతః ప్రవృత్తం తుములం హరీణాం రాక్షసై స్సహ
ఘోరాణాం భీమరూపాణా మన్యోన్యవధకాంక్షిణామ్. ౧౮

టీక॥తతః=అంత; ఘోరాణాం=భయంకరులును;భీమరూపాణాం=భయంకరాకారులును; అన్యోన్యవధకాంక్షిణాం=ఒఁడొరులవధించుటనుగోరుచుండువారలునగు;హరీణాం=వానరులకును;రాక్షసైస్సహ= రాక్షసులతోఁ

గూడ; తుములం=దొమ్మియుద్ధము; ప్రవృత్తం=జరిగినది.

అంత, భయంకరాకారులును ఒండొరులవధింపదలంచుకొనియుండువారలునగు వానరరాక్షసులకు, దొమ్మియుద్ధంబు, జరిగినది.

అని, తాత్పర్యము.

నిష్పతంతో మహోత్సాహా భిన్నదేహశిరోధరాః
రుధిరోక్షితసర్వాంగా న్యపతన్ జగతీతలే. ౧౯

టీక॥ మహోత్సాహాః= అధికమయిన యుత్సాహముగల; తే (అధ్యాహృతము)=ఆవానరులు; నిష్పతంతః= కదిసి యు; భిన్నదేహశిరోధరాః= పగిలిన దేహములును మెడలును గలవారలయి; రుధిరోక్షితసర్వాంగాః= నెత్తుటం దడపబడినసమస్తావయవములుగలవారలయి; జగతీతలే=భూతలమునందు; న్యపతన్=పడిరి.

ఆవానరరాక్షసులు, మహోత్సాహులునొండొరులంగలసిపోరి దేహములందు గాయములు గలిగి, మెడలు తెగి, నెత్తుటం దోఁగుచు, నేలంబడిరి. అని, తాత్పర్యము.

కేచి దన్యోన్య మాసాద్య శూరాః పరిఘబాహవః
చిక్షిపు ర్వివిధం శస్త్రం సమరే ష్వనివర్తినః. ౨౦

టీక॥ సమరేషు=యుద్ధములందు; అనివర్తినః=మరలనట్టి; శూరాః=యుద్ధమునందుభయములేనట్టి; కేచిత్=కొందఱు; పరిఘపాణయః= ఇనుపగుదియలు చేతులంగలవారలయి; అన్యోన్యం=ఒండొరులను; ఆసాద్య=పొంది; వివిధం=నానావిధమయిన; శస్త్రం=ఆయుధమును; చిక్షిపుః=ప్రయోగించిరి.

యుద్ధంబులందు వెనుదీయక పోరు ప్రతాపులగుకొందఱు వానరరాక్షసులు, ఒండొరులంగలసి, నానావిధంబులుగాఁబోరిరి. అని, తాత్పర్యము.

(సుదూరాంత శిలాకాంత శస్త్ర)దాంఛాతి వివస్వనః

శ్రూయతే సుమహాంస్తత్ర ఘోరో హృదయభేదనః. ౨౧

టీక॥ తత్ర=అప్పుడు; ద్రుమాణాం చ=వృక్షములయొక్కయు; శిలానాం చ= ఱాళ్లయొక్కయు; శస్త్రాణాం చాపి=ఆయుధములయొక్కయు; సుమహాన్=మిక్కిలియుఁగొప్పదియు; ఘోరః=భయంకరమును; హృదయభేదనః=హృదయమును భేదించునదియునగు; నిస్వనః=ధ్వని; శ్రూయతే=వినఁబడుచుండినది.

అప్పుడు, వృక్షశిలాయుధంబులు ప్రయోగించునప్పుడు గలిగినధ్వని, భయంకరముగాను వినువారలహృదయంబు భేదించునదిగాను వినంబడినది.

అని, తాత్పర్యము.

రథనేమిస్వనస్తత్ర ధనుషశ్చాపి నిస్వనః
శంఖభేరీమృదంగానాం బభూవ తుములస్స్వనః. ౨౨

టీ॥ తత్ర=అప్పుడు; రథనేమిస్వనః=రథములయొక్క చక్రములయంచులయొక్క ధ్వనియు; ధనుషః=వింటినెఱికయొక్క; నిస్వనశ్చాపి=ధ్వనియు; శంఖభేరీమృదంగానాం=శంఖములయొక్కయు భేరులయొక్కయు మృదంగములయొక్కయు; తుములః=దొమ్మియైన; స్వనః=ధ్వనియు; బభూవ=కలిగెను.

అప్పుడు, రథనేమిధ్వనియు ధనుర్ధ్వనియు శంఖభేరీమృదంగాదిధ్వనులును, దుములంబుగా వినంబడియెను.

అని, తాత్పర్యము.

కేచిదస్త్రాణి సంసృజ్య బాహుయుద్ధమకుర్వత

టీ॥ కేచిత్=కొందఱు; అస్త్రాణి=ఆయుధములను; సంసృజ్య=ప్రయోగించి; బాహుయుద్ధం=చేతులతోఁజేయుయుద్ధమును; అకుర్వత=చేసిరి.

ఆయుధంబులనన్నిఁటిని ప్రయోగించియుఁబిదప, కొందఱు బాహుయుద్ధంబుఁగావించిరి. అని, తాత్పర్యము.

తలైశ్చ చరణైశ్చాపి ముష్టిభిశ్చ ద్రుమైరపి. ౨౩

జానుభిశ్చ హతాః కేచి ద్భిన్నదేహాశ్చ రాక్షసాః

టీక॥ కేచిత్ = కొందఱు ; రాక్షసాః = రాక్షసులు; తలైశ్చ = అఱచేతులచేతను; పదైశ్చాపి = పాదములచేతను; ముష్టిభిశ్చ = పిడికిళ్ల చేతను; ద్రుమైరపి = వృక్షములచేతను ; జానుభిశ్చ = మోఁకాళ్ల చేతను; హతాః = వధింపఁబడినవారలై; భిన్నదేహాశ్చ = భేదింపఁబడిన దేహము గలవారలు ; అభవన్ (అధ్యాహృతము) = అయిరి.

వానరులు, కొందఱు రాక్షసులను, అఱచేతులఁ జఱచియుఁ బాదంబులం దన్నియుఁ బిడికిళ్లఁ బొడిచియు వృక్షంబులం బ్రహరించియు మోఁకాళ్లం గ్రుమ్మియు వధింప, వారలు భిన్నదేహులయి నేలం బడిరి. అని, తాత్పర్యము.

శిలాభిశ్చూర్ణితాః కేచి ద్వానరై ర్యుద్ధదుర్మదైః. ౨౪

టీక॥ యుద్ధదుర్మదైః = యుద్ధంబునందధికగర్వముగల; వానరైః = వానరులచేత; కేచిత్ = కొందఱు రాక్షసులు; శిలాభిః = ఱాళ్ల చేత; చూర్ణితాః = చూర్ణముగాఁ జేయఁబడిరి.

యుద్ధోన్మత్తులగు వానరులు కొందఱు, కొందఱు రాక్షసులను శిలలచేఁ జూర్ణముగావించిరి. అని, తాత్పర్యము.

వజ్రదంష్ట్రో భృశం బాణై రణే విత్రాసయ న్హరీన్
చచార లోకసంహారే పాశహస్త ఇవాంతకః. ౨౫

టీక॥ వజ్రదంష్ట్రః = వజ్రదంష్ట్రుండు; రణే = యుద్ధమునందు; హరీన్ = వానరులను; బాణైః = బాణముల చేత ; భృశం = మిక్కిలియు; విత్రాసయన్ = భయపెట్టుచు; లోకసంహారే = లోకములయొక్క సంహారకాలమందు; పాశహస్తః = పాశము చేతంగల; అంతకః ఇవ = యముఁడువలె; చచార = విహరించెను.

వజ్రదంష్ట్రుండు, యుద్ధంబున, బాణంబులచే, వానరుల నొప్పించుచుఁ, బ్రళయకాలంబునం బాశహస్తుండగు యమునివలె, నెంతయు భయంకరాకారుండై, విహరించుచుండెను.

అని, తాత్పర్యము.

బలవన్తోఽస్త్రవిదుషో నానాప్రహరణా రణే
జఘ్నుర్వానరసైన్యాని రాక్షసాః క్రోధమూర్ఛితాః ౨౬

టీక॥ బలవంతః = అధికమయినబలము గలవారలును; అస్త్రవిదుషః = ఆయుధములయందుఁ బండితులును; నానాప్రహరణాః = నానావిధములయిన యాయుధములుగలవారలును నగు; రాక్షసాః = రాక్షసులు; క్రోధమూర్ఛితాః = కోపముచే వ్యాపింపఁబడిన వారలయి; వానరసైన్యాని = వానరసైన్యములను; జఘ్నుః = వధించిరి.

బలవంతులు నాయుధవిద్యయందుఁ బండితులునగు రాక్షసులు, యుద్ధంబునం బరమకుపితులయి, నానావిధాయుధంబుల, వానరసైన్యంబుల వధించిరి.

అని, తాత్పర్యము.

నిఘ్నతో రాక్షసాన్ దృష్ట్వా సర్వాన్ వాలిసుతో రణే
క్రోధేన ద్విగుణావిష్టః సంవర్తక ఇవానలః ౨౭

టీక॥ వాలిసుతః = వాలికొమరుఁడైన యంగదుండు; రణే = యుద్ధమునందు; నిఘ్నతః = వధించుచున్న; రాక్షసాన్ = రాక్షసులను; సర్వాన్ = అందఱను; దృష్ట్వా = చూచి; సంవర్తకే = ప్రళయకాలమునందు; అనలఇవ = అగ్నిహోత్రుఁడువలె; క్రోధేన = కోపముచేత; ద్విగుణావిష్టః = రెండింతలావేశింపఁబడినవాఁడు.

వాలిపుత్రుఁడగు నంగదుండు, అట్లు యుద్ధంబున నా రాక్షసులందఱు వానరులను వధించుటం జూచి, ప్రళయకాలంబున నగ్నిహోత్రుండుం బోలె, మహాకోపంబు నొందెను.

అని, తాత్పర్యము.

తాన్ రాక్షసగణాన్ సర్వాన్ వృక్షముద్యమ్య వీర్యవాన్
అంగదః క్రోధతామ్రాక్షః సింహః క్షుద్రమృగానివ ౨౮

టీక॥ వీర్యవాన్ = అధికమయిన పరాక్రమముగల; అంగదః = అంగదుఁడు; క్రోధతామ్రాక్షః = కోపముచేత నెఱ్ఱనైన కన్నులుగలవాఁడై; వృక్షం = వృ

క్షమును; తివ్యమ్యా=పట్టుకొని; తాన్= ఆ; రాక్షసగణాన్= రాక్షససమూహమును; సర్వాన్= అందఱను; సింహః=సింహము; క్షుద్రమృగానివ=అల్పమృగములనువలె; నిజఘాన (అధ్యాహృతము)=వధించెను.

మహాపరాక్రమశాలియగునంగదుండు, కోపంబునఁగనుఁగొనలనెఱ్ఱఁదనంబుమెఱయ, వృక్షంబుచే, నారాక్షసులనందఱను, సింహంబుస్వల్పమృగంబులంబోలెఁ, జక్కాడెను.

అని, తాత్పర్యము.

చకార కదనం ఘోరం శక్రతుల్యపరాక్రమః

టీ॥శక్రతుల్యపరాక్రమః=ఇంద్రునితోసమానమయిన పరాక్రమముగల; సః(అధ్యాహృతము) = ఆయంగదుండు; ఘోరం=భయంకరమయిన ; కదనం=యుదమును; చకార=చేసెను.

దేవేంద్రునితోసాటియయిన పరాక్రమంబుగలయాయంగదుండప్పుడు,భయంకరంబుగా యుద్ధంబుగావించెను.

అని, తాత్పర్యము.

అంగదాభిముఖా స్తత్ర రాక్షసా భీమవిక్రమాః ।
విభిన్నశిరసః పేతు ర్వికృత్తా ఇవ పాదపాః ॥

టీ॥తత్ర=అచ్చట; అంగదాభిముఖాః=అంగదునియెదుటనున్న; భీమవిక్రమాః=భయంకరమయిన పరాక్రమముగల; రాక్షసాః=రాక్షసులు; వికృత్తాః=ఛేదింపఁబడిన ;పాదపాఇవ = వృక్షములువలె; విభిన్నశిరసః=పగిలిన తలలుగలవారై ; పేతుః=పడిరి.

ఆయప్పుడంగదుని యెదుటనున్న భయంకరపరాక్రములగు రాక్షసులు,ఒకవేటునం దలలుపగిలి , ఛిన్నమూలంబులగు వృక్షంబులపగిదినేలంగూలిరి.

అని, తాత్పర్యము.

రథై రశ్వై ర్ధ్వజై శ్ఛిత్త్రైః శరీరై ర్హరిరక్షసామ్. ౩౦
రుధిరేణచ సంఛన్నా భూమి ర్భయంకరీ తదా

టీక॥ తదా=అప్పుడు; భూమిః = నేల; రథైః=రథములచేతను; అశ్వైః= గుఱ్ఱములచేతను; చిత్రైః= నానావర్ణములగు; ధ్వజైః= టెక్కెములచేతను; హరిరక్షసాం=వానరరాక్షసుల చేతను; రుధిరేణచ=నెత్తురుచేతను; సంఛన్నా=కప్పఁబడినదై; భయంకరీ = భయముగలిగించునది; ఆసీత్ (అధ్యాహృతము)=అయినది.

అప్పుడు, ఆయుద్ధభూమి, విఱిగిన రథములచేతను ధ్వజంబులచేతను జచ్చిపడినగుఱ్ఱంబులచేతను వానరరాక్షసుల కళేబరములచేతను రక్తప్రవాహముల చేతను నాచ్ఛాదితమయి, భయంకరంబై యుండినది. అని, తాత్పర్యము.

హారకేయూరవస్త్రైశ్చ శస్త్రైశ్చ సమలంకృతా. ౩౧
భూమిర్భాతి రణే తత్ర శారదీవ యథా నిశా.

టీక॥ తత్ర=అప్పుడు; రణే= యుద్ధమునందు; భూమిః=భూమి; హారకేయూరవస్త్రైశ్చ=హారములచేతను బాహుపురులచేతను వస్త్రములచేతను; శస్త్రైశ్చ=ఆయుధములచేతను; సమలంకృతా = చక్కఁగానలంకరింపఁబడినదై; శారదీ=శరదృతువునందలి; నిశా యథేవ=రాత్రివలె; భాతి = ప్రకాశించుచుండినది.

అప్పుడు, యుద్ధంబున, హారకేయూరాదినానావిధభూషణంబులచేతను వస్త్రంబులచేతను శస్త్రంబులచేతను అలంకరింపఁబడిన యుద్ధభూమి, నక్షత్రచంద్రాలంకృతంబగు శరత్కాలరాత్రివలెఁ బ్రకాశించినది. అని, తాత్పర్యము.

అంగదస్యచ వేగేన తద్రాక్షసబలం మహత్. ౩౨
ప్రాకంపత తదా తత్ర పవనేనాంబుదో యథా.

టీక॥ తదా=అప్పుడు; తత్ర = అచ్చట; అంగదస్య= అంగదునియొక్క; వేగేన=వేగముచేతనే; మహత్= గొప్పదగు; తత్=ఆ; రాక్షసబలం = రాక్షససైన్యము; పవనేన = గాలిచేత; అంబుదోయథా = మేఘమువలె; ప్రాకంపత=చలించెను.

అప్పుడచ్చట, ఆరాక్షససేన, అం

గదుని వేగంబునకు సహింపఁజాలక, వాయువేగంబున మేఘముఁబోలెఁ, జెలవంబునొందినది.

అని, తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
యుద్ధకాండే, త్రిపంచాశస్సర్గః.
ఇది, స్పష్టార్థము.

ఇది, పరమార్థచంద్రికాఖ్యానంబగు, శ్రీమద్రామాయణాంధ్ర
వ్యాఖ్యానంబునందు, యుద్ధకాండత్రిపంచాశసర్గటీక,
ముగిసినది.



శ్రీః

చతుఃపంచాశసర్గప్రారంభః.

బలస్య చ నిఘాతేన అంగదస్య జయేన చ
రాక్షసః క్రోధమావిష్టో వజ్రదంష్ట్రో మహాబలః. ౧

టీక॥ బలస్య=సైన్యముయొక్క; నిఘాతేనచ=వధముచేతను; అంగదస్య=అంగదునియొక్క; జయేనచ=గెల్పుచేతను; మహాబలః=అధికమగు నబలముగల; వజ్రదంష్ట్రః=వజ్రదంష్ట్రుఁడు; క్రోధం=కోపమును; ఆవిష్టః=పొందినాఁడు.

అంత దనసైన్యము పరాజయము నొందుటయు నంగదుండు జయించుటయుం జూచి, మహాబలశాలియగు వజ్రదంష్ట్రుండు, కోపంబుఁబొందెను.

అని, తాత్పర్యము.

స విస్ఫార్య ధనుర్ఘోరం శక్రాశనిసమస్వనమ్
వానరాణా మనీకాని ప్రాకిర చ్ఛరవృష్టిభిః. ౨

టీక॥ సః=ఆవజ్రదంష్ట్రుఁడు; ఘోరం=భయంకరమును ; శక్రాశనిసమస్వనం= ఇంద్రునివజ్రాయుధముతోసమానమయిన ధ్వనిగలదియునగు ; ధనుః=వింటిని, విస్ఫార్య=ధ్వనింపఁజేసి; వానరాణాం=వానరులయొక్క ; అనీకాని=సేనలను; శరవృష్టిభిః = బాణవర్షములచేత; ప్రాకిరత్=కప్పెను.

ఆవజ్రదంష్ట్రుండుభయంకరంబును వజ్రాయుధ సమానంబునగు ధనుస్సును, మహాధ్వనిగదురసారించుచు , వానరసైన్యంబులపై బాణవర్షంబులుగురిపించెను. అని, తాత్పర్యము.

రాక్షసా శ్చాపి ముఖ్యా స్తే రథేషు సమవస్థితాః
నానాప్రహరణా శ్శూరాః ప్రాయుధ్యంత తదా రణే. ౩

టీక॥ తదా=అప్పుడు; రణే=యుద్ధమునందు; శూరాః=యుద్ధమునందు భయములేనివారలగు; ముఖ్యాః= ముఖ్యులయిన; తే=ఆ; రాక్షసాశ్చాపి= రాక్షసులును; రథేషు= రథములయందు; సమవస్థితాః=ఉన్నవారలయి;నానాప్రహరణాః= నానావిధములయిన యాయుధములుగలవారలయి ; ప్రాయుధ్యంత=చక్కఁగాయుద్ధముచేసిరి.

అప్పుడు , శూరులగు, నాముఖ్య రాక్షసులునరథారూఢులయి , నానావిధాయుధంబులం జక్కఁగా యుద్ధముగావించిరి. అని, తాత్పర్యము.

వానరాణాంతు శూరా యే సర్వే తే ప్లవగర్షభాః
అయుధ్యంత శిలాహస్తా స్సమవేతా స్సమంతతః. ౪

టీక॥ వానరాణాం=వానరులలోపల; శూరాః= యుద్ధంబునందుభయములేనివారలు; యే = ఎవ్వరో; తే=ఆ;ప్లవగర్షభాః=వానరశ్రేష్ఠులు; సర్వే=అందఱును;శిలాహస్తాః= రాళ్లు చేతులంగలవారలయి ; సమంతతః= అంతటను; సమవేతాః= చేరినవారలయి;అయుధ్యంత=పోరిరి.

వానరులలోశూరులగు వారలందఱును, గొప్పగొప్పశిలలను చేతులం

బూని, నలుప్రక్కలం జేరి, పక్కాగా యుద్ధముగావించిరి.

అని, తాత్పర్యము.

తత్రా యుధసహస్రాణి తస్మి న్నాయోధనే భృశమ్
రాక్షసాః కపిముఖ్యేషు పాతయాంచక్రిరే తదా. ౫

టీ॥ తత్ర=అచ్చట; తదా= అప్పుడు; తస్మిన్=ఆ; ఆయోధనే= యుద్ధమునందు; రాక్షసాః=రాక్షసులు; కపిముఖ్యేషు = వానరశ్రేష్ఠులందు; ఆయుధసహస్రాణి= ఆయుధముల వేలను; భృశం=మిక్కిలియు; పాతయాంచక్రిరే=పడవేసిరి.

అప్పుడమ్మహాయుద్ధంబునందు, రాక్షసులు, వానరవీరులపై, లెక్కలేని యాయుధంబులు వేసిరి.

అని, తాత్పర్యము.

వానరా స్త్వపి రక్షస్సు గిరీ న్వృక్షాన్ మహాశిలాః
ప్రవీరాః పాతయామాసు ర్మత్తవారణసన్నిభాః. ౬

టీ॥ ప్రవీరాః= మిక్కిలి యోధులు పరాక్రమశాలులును ; మత్తవారణసన్నిభాః=మదించిన యేనుఁగులతో సమానులునగు; వానరాః తు = వానరులున్నూ; రక్షస్సు=రాక్షసులయందు; గిరీన్= పర్వతములను; వృక్షాన్= చెట్లను; మహాశిలాః = పెద్దఱాళ్లను; పాతయామాసుః=పడవేసిరి.

మహాపరాక్రమశాలులును మదపుటేనుంగులంబోలినవారలునగు వానరులు, పర్వతంబులను వృక్షంబులను మహాశిలలను, రాక్షసులపై, వేసిరి.

అని, తాత్పర్యము.

శూరాణాం యుధ్యమానానాం సమరే ష్వనివర్తినామ్
తద్రాక్షసగణానాం చ సుయుద్ధం సమవర్తత. ౭

టీ॥ శూరాణాం= యుద్ధమునందు భయములేనివియు; సమరేషు=యుద్ధమునందు; అనివర్తినాం= మరలనట్టివియును; తద్రాక్షసగణానాం

స ౫౪

చ=అవానరసమూహములకును రాక్షససమూహములకును; సుయుద్ధం=మంచియుద్ధము; సమవర్తత = కలిగెను.

శూరులును, యుద్ధంబులందు వెనుదీయకపోరువారలునగు నావానరులకును రాక్షసులకును మహాయుద్ధంబుజరగినది. అని, తాత్పర్యము.

ప్రభిన్నశిరసః కేచిచ్ఛిన్నైః పాదైశ్చ బాహుభిః
శస్త్రైరర్పితదేహాస్తు రుధిరేణ సముక్షితాః. ౮
హరయో రాక్షసాశ్చైవ శేరతే గాం సమాశ్రితాః
కంకగృధ్రబలైరాఢ్యా గోమాయుగణసంకులాః. ౯

టీక॥ కేచిత్ = కొందఱు ; హరయః=వానరులును; రాక్షసాశ్చైవ= రాక్షసులును; ప్రభిన్నశిరసః=పగిలినతలలుగలవారలయి ; ఛిన్నైః = నఱుకఁబడిన; పాదైశ్చ= పాదములతోను; బాహుభిః=చేతులతోను ; సహితాః (అధ్యాహృతము)=కూడినవారలయి; శస్త్రైః=ఆయుధములచేత; అర్పిత దేహాస్తు=పొందింపఁబడిన దేహములుగలవారలునై; రుధిరేణ=నెత్తురుచేత; సముక్షితాః=తడుపఁబడినవారలయి; కంకగృధ్రబలైః=రాపులుఁగులచేతను గద్దలచేతను కాకులచేతను; ఆఢ్యాః=వ్యాపింపఁబడినవారలయి; గోమాయుగణసంకులాః=నక్కల సమూహములచేఁనిండినవారలయి; గాం= భూమిని; సమాశ్రితాః=పొందినవారలయి; శేరతే=పరుండిరి.

కొందఱు వానరులును రాక్షసులును , తలలుపగిలి చేతులుఁగాళ్లువిఱిగి , దేహములందుఁ గ్రుచ్చుకొనియున్నయాయుధములతోఁ గూడినవారలయి, నెత్తుటఁదోఁగుచుఁ, గంకపక్షులు గద్దలుఁ గాకులును ముసరుకొన , నక్కలుగుంపులుగుంపులుగాఁ జుట్టుకొన, భూమిం బడియుండిరి.

అని, తాత్పర్యము.

కబంధాని సముత్పేతు ర్భీరూణాం భీషణాని వై

టీక॥ భీరూణాం = పిఱికివారియొక్క ; భీషణాని=భయంకరములయి

స("వై" అనునది పాదపూరణార్థకము;) కబంధాని = మొండెములు; సముత్పేతుః=ఎగిరినవి.

పిడికివారల శిరస్సులు ఖండింపఁబడి, వారి మొండెములు, ఆకాశంబున కెగసి నేలంబడినవి. అని, తాత్పర్యము.

భుజపాణిశిరశ్ఛిన్నాః ఛిన్నకాయాశ్చ భూతలే. ౧౦
వానరా రాక్షసాశ్చాపి నిపేతుస్తత్ర వైరణే

టీక॥ తత్ర= అ; ("వై" అనునది పాదపూరణార్థకము); రణే= యుద్ధమునందు; వానరాః = వానరులును; రాక్షసాశ్చాపి= రాక్షసులును; భుజపాణిశిరశ్ఛిన్నాః=నఱుకఁబడిన బాహువులును అఱచేతులును తలలునుగలవారలయి; ఛిన్నకాయాశ్చ = నఱుకఁబడినదేహములుగలవారలయి ; భూతలే=నేలయందు; నిపేతుః=పడిరి.

అప్పుడు యుద్ధంబునందు , వానరులును రాక్షసులును, చేతులును అఱచేతులును తలలును తెగియు దేహము నందంతెటగాయములయ్యి, నేలంబడిరి. అని, తాత్పర్యము.

తతో వానరసైన్యేన హన్యమానం నిశాచరమ్. ౧౧
ప్రాభజ్యత బలం సర్వం వజ్రదంష్ట్రస్య పశ్యతః

టీక॥ తతః=అంత; నిశాచరం(నైశాచరం)= రాక్షససంబంధియయిన; బలం=సైన్యము; సర్వం=అంతయు ; వానరసైన్యేన=వానరసేనచేత ; హన్యమానం=వధింపఁబడుచున్నదై ; వజ్రదంష్ట్రస్య=వజ్రదంష్ట్రుఁడు; పశ్యతః=చూచుచుండఁగా; ప్రాభజ్యత = భగ్నమయ్యెను.

అంత, ఆ రాక్షససేనయంతయు, వానరసేనచేతావధింపఁబడి, వజ్రదంష్ట్రుఁడు చూచుచుండఁగానే, భగ్నమయిపఱిగెత్తెను. అని, తాత్పర్యము.

రాక్షసాన్ భయవిత్రస్తాన్ హన్యమానాన్ ప్లవంగమైః. ౧౨
దృష్ట్వా సరోషతామ్రాక్షో వజ్రదంష్ట్రః ప్రతాపవాన్
ప్రవివేశ ధనుష్పాణి స్త్రాసయన్ హరివాహినీమ్. ౧౩

టీక॥ ప్రతాపవాన్ = అధికమయినపరాక్రమముగల; సః = ఆ; వజ్రదంష్ట్రః = వజ్రదంష్ట్రుండు; ప్లవంగమైః = వానరులచేత; హన్యమానాన్ = వధింపఁబడుచున్నవారలను; భయవిత్రస్తాన్ = భయకారణములవలనభయపడినవారలునగు; రాక్షసాన్ = రాక్షసులను; దృష్ట్వా = చూచి; రోషతామ్రాక్షః = కోపముచేనెఱ్ఱనైనకన్నులుగలవాఁడై; ధనుష్పాణిః = విల్లుచేతంగలవాఁడై; హరివాహినీం = వానరసేనను; త్రాసయన్ = భయపెట్టుచు; ప్రవివేశ = ప్రవేశించెను.

మహాపరాక్రమశాలియగు నావజ్రదంష్ట్రుండు, రాక్షసులందఱువానరులచేవధింపఁబడుచు భయపడియుండుటనుజూచి, కోపంబునఁగనుఁగొనలనెఱ్ఱఁదనంబుగదుర, ధనుర్ధరుండై, వానరులందఱుభయపడ, వానరసేనంబ్రవేశించెను. అని, తాత్పర్యము.

శరైర్విదారయామాస కంకపత్రైరజిహ్మగైః

టీక॥ కంకపత్రైః = కంకపక్షియీకలౌకలలుగలవియు; అజిహ్మగైః = కుటిలముగాఁబోనివియునగు; శరైః = బాణములచేత; విదారయామాస = భేదించెను.

ఆవజ్రదంష్ట్రుండు, కంకపక్షియీకలుగలవియులక్ష్యంబుదప్పనివియునగుబాణంబులచే,వానరులభేదించెను. అని, తాత్పర్యము.

బిభేద వానరాంస్తత్ర సప్తాష్టౌ నవ పంచచ. ౧౪
వివ్యాధ పరమక్రుద్ధో వజ్రదంష్ట్రః ప్రతాపవాన్

టీక॥ తత్ర = అప్పుడు; ప్రతాపవాన్ = అధికమయినపరాక్రమముగల; వజ్రదంష్ట్రః = వజ్రదంష్ట్రుఁడు; పరమక్రుద్ధః = మిక్కిలియుఁగోపించినవాఁడై; వానరాన్ = వానరులను; సప్త = ఏడుగురను; అష్టౌ = ఎనిమిదిమందిని; నవ = తొమ్మిదింటిని; పంచచ = అయిదుగురను; బిభేద = భేదించెను. ఏవం (అధ్యాహృతము) = ఇట్లు; వివ్యాధ = కొట్టెను.

పరాక్రమవంతుండగు నావజ్రదంష్ట్రుఁడు, అప్పుడాకొక్కెర బాణంబు

న, వానరులనేద్వురనేఁబదిమందిని ద్వాదిమందిని నైదుగురను గూలనేయుడు, ఇట్లువిచిత్రప్రకారంబున వానరులనొప్పించెను. అని, తాత్పర్యము.

త్రస్తా స్సర్వే హరిగణా శ్శరై స్సంకృత్తకంధరాః. ౧౫
అంగదం సంప్రధావంత ప్రజాపతి మివ ప్రజాః

టీక॥ హరిగణాః= వానరసమూహములు; శరైః=బాణములచేత; సంకృత్తకంధరాః= ఛేదింపఁబడిన కంఠములుగలవై; సర్వే=అన్నియు; త్రస్తాః=భయపడినవై; ప్రజాః= ప్రజలు; ప్రజాపతిమివ=బ్రహ్మదేవునిగూర్చివలె; అంగదం=అంగదునిగూర్చి; సంప్రధావంత (సంప్రాధావంత)= పరుగెత్తినవి.

అట్లువానరులు పెక్కండ్రు ఛిన్నకంఠులయి నేలంబడుడు, నంతఁదక్కినవానరులందఱు, భయపడి, ప్రజలు ప్రజాపతినాశ్రయించునట్లు, అంగదు నాశ్రయించిరి. అని, తాత్పర్యము.

తతో హరిగణాన్ భగ్నాన్ దృష్ట్వా వాలిసుత స్తదా. ౧౬
క్రోధేన వజ్రదంష్ట్రం త ముదీక్షంత ముదైక్షత

టీక॥ తతః=అంత; తదా= అప్పుడు; వాలిసుతః= వాలికొడుకైనయంగదుండు; భగ్నాన్= భంగమునొందిన; హరిగణాన్=వానరసమూహములను; దృష్ట్వా=చూచి; క్రోధేన= కోపముచేత; ఉదీక్షంతం(ఉదీక్షమాణం)= ఎదురుచూచుచున్న; తం=ఆ; వజ్రదంష్ట్రం=వజ్రదంష్ట్రుని; ఉదైక్షత=ఎదురుచూచెను.

అంత నప్పుడు, వాలికుమారుండగునంగదుండు, వానరసేనలుభయంబునంబాఱుటనుగాంచి, కోపంబునొంది, తనపై! వచ్చుచున్నవజ్రదంష్ట్రునెదుర్కొనెను. అని, తాత్పర్యము.

వజ్రదంష్ట్రోఙ్గద శ్చోభౌ సంగతౌ హరిరాక్షసౌ. ౧౭
చేరతుః పరమక్రుద్ధౌ హరిమత్తగజా విన

టీక॥ అంగదః=అంగదుండును; వజ్రదంష్ట్రశ్చ=వజ్రదంష్ట్రుండును; హరి

రాక్షసౌ= వానరుండును రాక్షసుండు ను; ఉభౌ=ఇద్దఱును; సంగతౌ=కలసిన వారలయి; పరమక్రుద్ధౌ=మిక్కిలియుఁ గుపితులయి; హరిమత్తగజావివ=సిం హంబునుమదపుటేనుంగునువలె; చేరతుః=సంచరించిరి.

అంగదుండును, వజ్రదంష్ట్రుండు ను, ఒండొరులంగలసి, పరమక్రుద్ధు లయి, సింహంబును మదపుటేనుంగునుం బోలె, యుద్ధంబు సేయుచు విహరించిరి. అని, తాత్పర్యము.

తత శ్శరసహస్రేణ వాలిపుత్రం మహాబలః. ౧౮
జఘాన మర్మదేశేషు మాతంగ మివ తోమరైః

టీక॥ తతః=అంత; మహాబలః=అధికమయినబలముగలవజ్రదంష్ట్రుఁడు; వాలిపుత్రం=వాలికుమారుండగు నంగదుని; శరసహస్రేణ = బాణంబులవేయింటిచేత; తోమరైః= చిల్లకోలలచేత; మాతంగమివ= ఏనుంగునువలె; మర్మదేశేషు=జీవస్థానములందు; జఘాన=కొట్టెను.

అంత, మహాబలశాలియగువజ్రదంష్ట్రుఁడు, ఏనుంగును జిల్లకోలలతోఁ బొడుచునట్లు, వాలికుమారుండగునంగదుని, జీవస్థానంబులందు, వేయి బాణంబుల నొప్పించెను.

అని, తాత్పర్యము.

రుధిరోక్షితసర్వాంగో వాలిసూను ర్మహాబలః. ౧౯
చిక్షేప వజ్రదంష్ట్రాయ వృక్షం భీమపరాక్రమః

టీక॥ మహాబలః= అధికమయినబలముగలవాఁడును; భీమపరాక్రమః=భయంకరమయిన పరాక్రమముగలవాఁడునగు; వాలిసూనుః= వాలికుమారుడైనయంగదుఁడు; రుధిరోక్షితసర్వాంగః= నెత్తురుచేఁదడుపఁబడిన సమస్తావయవములుగలవాఁడై; వజ్రదంష్ట్రాయ= వజ్రదంష్ట్రునికొఱకు; వృక్షం = చెట్టును; చిక్షేప= వేసెను.

మహాబలశాలియు భయంకర పరాక్రముఁడునగునంగదుండు, దేహమంతయు నెత్తురుగా అఁ, గోపించి, వజ్రదంష్ట్రునిపై, గొకమహావృక్షము నేసెను.

అని, తాత్పర్యము.

దృష్ట్వాఽఽపతంతం తం వృక్ష మసంభ్రాంతశ్చ రాక్షసః. ౨౦
చిచ్ఛేద బహుధా సోఽపి నికృత్తః పతితో భువి

టీక॥ రాక్షసశ్చ=రాక్షసుఁడైన వజ్రదంష్ట్రుఁడును; ఆపతంతం=వచ్చుచున్న; తం=ఆ; వృక్షం=చెట్టును; దృష్ట్వా=చూచి; అసంభ్రాంతః=తొట్రుపాటునొందనివాఁడై; బహుధా=పెక్కువిధములుగా; చిచ్ఛేద=నఱకెను. సోఽపి=ఆవృక్షమును; నికృత్తః=ఖండింపఁబడినదై; భువి=నేలయందు; పతితః=పడినది.

ఆవజ్రదంష్ట్రుఁడు, తనపైకివృక్షము వచ్చుటంజూచి, సంభ్రమంబు నొందక, యావృక్షమును, పెక్కువ్రయ్యలుగాఁ ఖండంబులఁ జేదించెను; అంతనావృక్షము, తునియలయి నేలంబడెను.

అని, తాత్పర్యము.

తం దృష్ట్వా వజ్రదంష్ట్రస్య విక్రమం ప్లవగర్షభః. ౨౧
ప్రగృహ్య విపులం శైలం చిక్షేప ననాద చ

టీక॥ ప్లవగర్షభః=వానరశ్రేష్ఠుఁడగు నంగదుండు; వజ్రదంష్ట్రస్య=వజ్రదంష్ట్రునియొక్క; తం=ఆ; విక్రమం=పరాక్రమమును; దృష్ట్వా=చూచి; విపులం=విశాలమగు; శైలం=పర్వతమును; ప్రగృహ్య=గ్రహించి; చిక్షేప=వేసెను. ననాద చ=అఱచెను.

వానరశ్రేష్ఠుఁడగు నంగదుండు, వజ్రదంష్ట్రునిపరాక్రమంబుఁజూచి, యొకవిశాలపర్వతంబుఁగొని, యారాక్షసునిపైవైచి, సింహనాదంబు గావించెను. అని, తాత్పర్యము.

సమాపతంతం తం దృష్ట్వా రథా దాప్లుత్య వీర్యవాన్. ౨౨
గదాపాణి రసంభ్రాంతః పృథివ్యాం సమతిష్ఠత

టీక॥ వీర్యవాన్=అధికమయినపరాక్రమముగలవజ్రదంష్ట్రుఁడు; సమాపతంతం=వచ్చుచున్న; తం=ఆపర్వతమును; దృష్ట్వా=చూచి; రథాత్=రథమునుండి; ఆప్లుత్య=దుమికి; గదాపాణిః=గదచేతంగలవాఁడై; అసంభ్రాంతః=తొట్రుపాటులేనివాఁడై; పృథివ్యాం=భూమియందు; సమతిష్ఠత=నిలిచెను.

మహాపరాక్రమశాలియగు నావజ్రదంష్ట్రుఁడు, పర్వతమువద్చుటఁజూచి, గదచేతంగాని, సిద్ధయంబుగా, రథంబుననుండి, నేలకులంఘించెను.

అని, తాత్పర్యము.

సాంగదేన గదా క్షిప్తా గత్వా తు రణమూర్ధని. ౨౩

టీక॥ రణమూర్ధని= యుద్ధాగ్రమునందు; అంగదేన= అంగదునిచేత; గత్వాతు=పోయియు; సా = ఆ;గదా=గద; అక్షిప్తా = అపహరింపఁబడినది.

అంగదుండు, యుద్ధాగ్రంబున, వజ్రదంష్ట్రుని యొద్దకుఁబోయి యాగదనపహరించెను. అని, తాత్పర్యము.

సచక్రకూబరం సాశ్వం ప్రమమాథ రథం తదా

టీక॥ తదా=అప్పుడు; సః(అధ్యాహృతము)-ఆపర్వతము; సచక్రకూబరం= చక్రములతోను నొగతోను గూడినదియు; సాశ్వం=గుఱ్ఱములతోఁగూడినదియునగు; రథం = రథమును; ప్రమమాథ= చూర్ణముగావించెను.

అంత, నాయంగదుండు ప్రయోగించిన పర్వతము, చక్రములతోను నొగతోను గుఱ్ఱంబులతోనుంగూడ నావజ్రదంష్ట్రరథమునుగ్గుగావించెను.

అని, తాత్పర్యము.

తతోన్యం గిరి మాక్షిప్య విపులం ద్రుమభూషితమ్. ౨౪
వజ్రదంష్ట్రస్య శిరసి పాతయామాస సోంగదః

టీక॥ తతః= అంత; సః=ఆ ; అంగదః=అంగదుఁడు; అన్యం= ఇతరమయిన; విపులం= విశాలమును; ద్రుమభూషితం=వృక్షములచేనలంకరింపఁబడినదియునగు; గిరిం=పర్వతమును; ఆక్షిప్య=ఎత్తి; వజ్రదంష్ట్రస్య=వజ్రదంష్ట్రునియొక్క ; శిరసి=తలయందు; పాతయామాస=పడవేసెను.

అంత, నాయంగదుండు, విశాలంబునువృక్షంబులతో నొప్పుచున్నదియునగుమఱియొక పర్వతంబెత్తి , వజ్రదంష్ట్రుఁతలపైవైచెను.

అని, తాత్పర్యము.



అథవ చ్ఛోణితో ద్గారీ వజ్రదంష్ట్రి స్సమూర్ఛితః. ౨౫
ముహూర్త మథవ న్మూఢో గదా మాలింగ్య నిశ్శ్వసన్

టీక॥ సః = ఆ ; వజ్రదంష్ట్రః = వజ్రదంష్ట్రుండు ; శోణితోద్గారీ = నెత్తురు గ్రక్కుచున్నవాండై ; మూర్ఛితః = మూర్ఛనొందినవాండై ; గదాం = గదను ; ఆలింగ్య = కవుంగిలించుకొని ; నిశ్శ్వసన్ = నిట్టూర్పులు విడుచుచు ; ముహూర్తం = కొంచెముసేపు ; మూఢః = సంజ్ఞ లేనివాండు ; అభవత్ = అయ్యెను.

ఆవజ్రదంష్ట్రుండు, నెత్తురుగ్రక్కుచు మూర్ఛితుండై, నిట్టూర్పులు విడుచుచు గదచేతం గవుంగిలించుకొని, కొంతసేపు సంజ్ఞ లేక, పడియుండెను.

అని, తాత్పర్యము.

స లబ్ధసంజ్ఞో గదయా వాలిపుత్ర మవస్థితమ్. ౨౬
జఘాన పరమ క్రుద్ధో వక్షోదేశే నిశాచరః

టీక॥ సః = ఆ ; నిశాచరః = వజ్రదంష్ట్రుండు ; లబ్ధసంజ్ఞః = పొందంబడిన తెలివిగలవాండై ; పరమక్రుద్ధః = మిక్కిలియుం గోపించినవాండై ; అవస్థితం = నిలిచియున్న ; వాలిపుత్రం = వాలిపుత్రుండగు నంగదుని ; వక్షోదేశే = ఱొమ్మునందు ; జఘాన = కొట్టెను.

ఆవజ్రదంష్ట్రుండు మూర్ఛదేఱి, పరమకుపితుండై, యెదుట నిలిచియున్న

వాలికుమారుండగునంగదుని ఱొమ్మునగదచేఁబ్రహరించెను. అని, తాత్పర్యము.

గదాం త్యక్త్వా తత స్తత్ర ముష్టియుద్ధ మవర్తత. ౨౭

టీక॥ తతః=అంత; తత్ర= అచ్చట; గదాం=గదను; త్యక్త్వా=విడిచి ; ముష్టియుద్ధం = పిడికిలిపోరు; అవర్తత=జరగినది.

అంతనప్పుడు, వజ్రదంష్ట్రుండుగద పాఱవైచి, యంగదునితో ముష్టియుద్ధంబుగావించెను. అని, తాత్పర్యము.

అన్యోన్యం జఘ్నతు స్తత్ర తా వుభౌ హరిరాక్షసౌ

టీక॥ తత్ర=అప్పుడు; తౌ=ఆ;హరిరాక్షసౌ = అంగదుండునువజ్రదంష్ట్రుండును; ఉభౌ=ఇద్దఱును ; అన్యోన్యం=ఒండొరులను; జఘ్నతుః= కొట్టుకొనిరి.

ఆయంగదవజ్రదంష్ట్రులిద్దఱును , ఒండొరులం జక్కఁగాఁ బ్రహరించుకొనిరి. అని, తాత్పర్యము.

రుధిరోద్గారిణౌ తౌ తు ప్రహారై ర్జనితశ్రమౌ. ౨౮

బభూవతు స్సువిక్రాంతా వంగారకబుధా వివ

టీక॥తౌతు= ఆయంగద వజ్రదంష్ట్రులును;రుధిరోద్గారిణౌ = నెత్తురుగ్రక్కుచున్నవారలయి;ప్రహారైః= దెబ్బలచేత;జనితశ్రమౌ = పుట్టినయాయాసముగలవారలయి; అంగారకబుధావివ=అంగారకుండును బుధుండును వలె;సువిక్రాంతౌ=మిక్కిలియుఁబరాక్రమించినవారలుగా ; బభూవతుః=ఉండిరి.

ఆయంగదుండును వజ్రదంష్ట్రుండును,ఒకరినొకరుకొట్టుకొనుచు దెబ్బలచేనెత్తురుగాఱుచు , నాయాసంబునొంది,యంగారకబుధులుంబోలె బద్ధవైరంబునంబోరుచుండిరి.

అని, తాత్పర్యము.

తతః పరమతేజస్వీ అంగదః కపికుంజరః. ౨౯

స ౫౪

ఉత్పాట్య వృక్షం స్థితవాన్ బహుపుష్పఫలాంచితమ్

టీక॥ తతః= అంత; పరమతేజస్వీ=అధికమయినపరాక్రమము గలవాఁడును; కపికుంజరః=వానరశ్రేష్ఠుండునగు; అంగదః=అంగదుండు; బహుపుష్పఫలాంచితం= పెక్కుపూలతోను పండ్లతోనుఒప్పదున్న; వృక్షం=చెట్టును; ఉత్పాట్య=పెఱికి; స్థితవాన్ = నిలిచెను.

అంతఁ, బరమ పరాక్రమశాలియు వానరశ్రేష్ఠుండునగు నంగదుండు, పెక్కుపూలతోను ఫలములతోనుం గూడిన వృక్షమునొకటిఁ బెఱికి యుద్ధంబునకు నిలిచెను; అట్లువజ్రదంష్ట్రుండును వృక్షంబుఁ బెఱికి నిలిచెను.

అని, తాత్పర్యము.

జగ్రాహ చార్షభం చర్మ ఖడ్గం చ విపులం శుభమ్. ౩౦
కింకిణీజాలసంపన్నం చర్మణా చ పరిష్కృతమ్

టీక॥ సః (అధ్యాహృతము)= ఆయంగదుండు; ఆర్షభం= వృషభసంబంధియయిన; చర్మ చ = డాలువాలును; విపులం=విశాలంబును; శుభం=సుందరంబును; కింకిణీజాలసంపన్నం= చిఱుగంటల సమూహముతోఁ గూడినదియు; చర్మణా=ఒరతో; పరిష్కృతం చ = అలంకరింపఁబడినదియునగు; ఖడ్గం చ=కత్తిని; జగ్రాహ = గ్రహించెను.

ఆయంగదుండంత, వృషభచర్మముగప్పినడాలును విశాలంబును జిఱుగంటలతో నొప్పుచున్నదియు మంచియొర గలదియునగు ఖడ్గంబును గ్రహింప, వజ్రదంష్ట్రుండును, డాలును వాలును గ్రహించెను. అని, తాత్పర్యము.

విచిత్రాం శ్చేరతు ర్మార్గాన్ రుషితౌ కపిరాక్షసౌ. ౩౧
జఘ్నతుశ్చ తదాన్యోన్యం నదంతౌ జయకాంక్షిణౌ

టీక॥ కపిరాక్షసౌ=అంగదుండును వజ్రదంష్ట్రుండును; రుషితౌ=కుపితులయి; విచిత్రాన్ = నానావిధములయిన; మార్గాన్=మార్గములను; చేరతుః=సంచరించిరి. తదా=అప్పుడు; జయకాంక్షిణౌ=జయముఁగోరువారలై

యు; నిర్దయం=దయలేనట్లుగా ; అన్యోన్యం= ఒండొరులను;జఘ్నతుశ్చ= కొట్టుకొనిరియు.

ఆయంగదవజ్రదంష్ట్రులు ,పరమకుపితులలయి, పరస్పరజయంబుఁగోరి,నానావిధమార్గంబుల యుద్ధంబుగావింపుచుఁ, గఠినంబుగా నొండొరులం బ్రహరించుకొనిరి.అని,తాత్పర్యము.

వ్రణైస్సాస్రై రశోభేతాం పుష్పితా వివ కింశుకౌ. ౩౨

టీక॥ తౌ (అధ్యాహృతము)= ఆయంగదవజ్రదంష్ట్రులు;సాస్రైః = నెత్తురుతోఁగూడిన;వ్రణైః = గాయములచేత;పుష్పితౌ= పూచిన; కింశుకౌ ఇవ= మోదుగుచెట్లువలె ; అశోభేతాం=ప్రకాశించిరి.

ఆయంగద వజ్రదంష్ట్రులు , నెత్తురుగారుచుండు గాయంబులతోఁగూడినవారలగుటచేఁ , జక్కఁగాఁబుష్పించిన మోదుగువృక్షంబులుంబోలెఁ, బ్రకాశింపుచుండిరి. అని,తాత్పర్యము.

యుధ్యమానౌ పరిశ్రాంతౌ జానుభ్యా మవనీం గతౌ

టీక॥తౌ(అధ్యాహృతము) = ఆయంగదవజ్రదంష్ట్రులు ; యుధ్యమానౌ=పోరుచు;పరిశ్రాంతౌ=అలసినవారలయి;జానుభ్యాం=మోఁకాళ్లచేత; అవనీం=భూమిని;గతౌ= పొందినారు.

ఆయంగదవజ్రదంష్ట్రులు , అట్లు యుద్ధముసేయుచునలసి, మట్టికాలువేసికొనికూర్చుండిరి.

అని,తాత్పర్యము.

నిమేషాంతరమాత్రేణ అంగదః కపికుంజరః. ౩౩
ఉదతిష్ఠత దీప్తాక్షో దండాహత ఇవోరగః

టీక॥కపికుంజరః = వానరశ్రేష్ఠుఁడగు;అంగదః=అంగదుఁడు; నిమేషాంతరమాత్రేణ=ఱెప్పపాటంత మాత్రముచేత;దీప్తాక్షః=మండుచున్న కన్నులుగలవాఁడై; దండాహతః= కొయ్యతోఁగొట్టఁబడిన;ఉరగ ఇవ= సర్పమువలె;ఉదతిష్ఠత=లేచెను.

వానరశ్రేష్ఠుండగునంగదుండు, కొ

స ౫౮

పంబునంగన్నులువెలుంగ, కొయ్యతో గొట్టఁబడినసర్పముచలె, తెప్పపా టంతలో, లేచెను. అని, తాత్పర్యము.

నిస్త్రింశేన సుధౌతేన ఖడ్గేనాస్య మహచ్ఛిరః. ౩౪
జఘాన వజ్రదంష్ట్రస్య వాలిసూను ర్మహాబలః

టీక॥ మహాబలః=అధికమయినబలముగల; వాలిసూనుః = వాలికుమారుఁడగునంగదుఁడు; నిస్త్రింశేన = స్వచ్ఛమును; సుధౌతేన = సానఁబెట్టఁబడినదియునగు; ఖడ్గేన = కత్తిచేత; అస్య=ఈ; వజ్రదంష్ట్రస్య = వజ్రదంష్ట్రునియొక్క; మహత్ = గొప్పదగు; శిరః=తలను; జఘాన=కొట్టెను.

మహాబలుఁడగు వాలిపుత్రుఁడంగదుండు, చక్కఁగా సానఁబెట్టఁబడినదియు స్వచ్ఛంబునగు ఖడ్గంబున, నీవజ్రదంష్ట్రునిశిరస్సు నఱికెను. అని, తాత్పర్యము.

రుధిరోక్షితగాత్రస్య బభూవ పతితం ద్విధా. ౩౫
సరోషపరివృత్తాక్షం శుభం ఖడ్గహతం శిరః

టీక॥ రుధిరోక్షితగాత్రస్య= నెత్తురుచేఁదడుపఁబడినదేహముగల; తస్య (అధ్యాహృతము)=ఆవజ్రదంష్ట్రునియొక్క; సరోషపరివృత్తాక్షం=కోపముతోఁగూడినవి కావుననే తిరుగుచున్నకన్నులుగలదియు; శుభం= మంగళకరమునగు; శిరః=తల ; ఖడ్గహతం=కత్తిచేఁగొట్టఁబడినదై; ద్విధా= రెండుగా; పతితం=పడినదై ; బభూవ= అయినది.

దేహమంతయు నెత్తురుగాఁబడు చున్నయావజ్రదంష్ట్రునిశిరస్సు కోపంబునఁ గన్నులుతిరుగుచుండ, నంగదునిఖడ్గంబుచేఁ ద్రెవ్వంబడి, రెండుగా నేలంబడినది. అని, తాత్పర్యము.

వజ్రదంష్ట్రం హతం దృష్ట్వా రాక్షసా భయమోహితాః, ౩౬
త్రస్తాః ప్రత్యపతన్ లంకాం వధ్యమానాః ప్లవంగమైః
విషణ్ణవదనా దీనా హ్రియా కించి దవాఙ్ముఖాః. ౩౭

టీక॥ హతం=వధింపఁబడిన ; వజ్రదంష్ట్రం=వజ్రదంష్ట్రుని ; దృష్ట్వా=చూచి; రాక్షసాః=రాక్షసులు; భయమోహితాః=భయముచే మోహము పొందింపఁబడినవారలయి ; విషణ్ణవదనాః= దుఃఖితములగుముఖములు గలవారలయి; దీనాః = గర్వ౦బుడిగినవారలయి; హ్రియా = సిగ్గుచేత; కించిత్=కొంచెము ; అవాఙ్ముఖాః=వంగినముఖముగలవారలయి ; ప్లవంగమైః=వానరులచేత; వధ్యమానాః=వధింపఁబడుచున్నవారలయి; త్రస్తాః=భయపడినవారలయి ; లంకాంప్రతి=లంకనుగూర్చి; అపతన్ = పరుగెత్తిరి.

అట్లు వజ్రదంష్ట్రుండు హతుండగుటనుజూచి, రాక్షసులు , భయమోహితులయి , దుఃఖితులయిదీనులయి, సిగ్గుచేమొగంబువంచుకొని , వానరులంతకంతకుందఱిమికొట్ట, భయపడి, మరలలంకకుంబరుగెత్తిరి.

అని, తాత్పర్యము.



నిహత్య తం వజ్రధరప్రభావ
స్స వాలిసూనుః కపిసైన్యమధ్యే
జగామ హర్షం మహితో మహాబల
స్సహస్రనేత్ర స్త్రిదశై రివావృతః. ౩౮

టీక॥ వజ్రినః ప్రభావః = ఇంద్రుని ప్రభావమువంటిప్రభావముగల; మహాబలః = అధికమయినబలముగల; సః = ఆ; వాలిసూనుః = వాలికుమారుఁడగునంగదుండు; తం = ఆవజ్రదంష్ట్రుని; నిహత్య = చంపి; కపిసైన్యమధ్యే = వానరసైన్యమునడుమ; మహితః = పూజితుండై; త్రిదశైః = దేవతలచేత; అన్వగః = కప్పఁబడిన; సహస్రనేత్రఇవ(స్థితః) = దేవేంద్రుఁడువలెనున్నవాఁడై; హర్షం = సంతోషమును; జగామ = పొందెను.

దేవేంద్రునిప్రభావమువంటి ప్రభావముగలమహాబలుండగునాయంగదుండు, ఆవజ్రదంష్ట్రునివధించి, వానరులచేఁబూజితుండై, వానరసైన్యమధ్యంబున, దేవతలనడుమదేవేంద్రుండుంబోలెఁ, బరమసంతోషంబుఁబొందియుండెను. అని, తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,


యుద్ధకాండే, చతుఃపంచాశస్సర్గః.

ఇది, స్పష్టార్థము.

ఇది, పరమార్థచంద్రికాఖ్యానంబగు, శ్రీమద్రామాయణాంధ్ర

వ్యాఖ్యానంబునందు, యుద్ధకాండచతుఃపంచాశసర్గటీక,

ముగిసినది.



శ్రీ

పంచపంచాశసర్గ ప్రారంభః.

వజ్రదంష్ట్రం హతం శ్రుత్వా వాలిపుత్రేణ రావణః
బలాధ్యక్ష మువాచేదం కృతాంజలి మవస్థితమ్. ౧

టీక॥ రావణః=రావణుఁడు ; వజ్రదంష్ట్రం=వజ్రదంష్ట్రుని; వాలిపుత్రేణ=వాలికొడుకయినయంగదునిచేత ; హతం = చంపఁబడినవానిఁగా; శ్రుత్వా=విని; కృతాంజలిం= చేయఁబడినచేమోడ్పుగల వాఁడును;అవస్థితం=నిలిచియున్నవాఁడునగు; బలాధ్యక్షం; సేనాధ్యక్షునిగూర్చి; ఇదం=ఈమాటను;ఉవాచ=చెప్పెను.

రావణుండు, అంగదునిచే వజ్రదంష్ట్రుండు వధింపఁబడుటనువిని,తన మ్రోలఁజేతులు మొగుడ్చుకొని నిలిచియున్న సేనాధ్యక్షుంజూచి,యిట్లని,చెప్పెను. అని,తాత్పర్యము.

శీఘ్రం నిర్యాంతు దుర్ధర్షా రాక్షసా భీమవిక్రమాః
అకంపనం పురస్కృత్య సర్వశస్త్రప్రకోవిదమ్. ౨

టీక॥ దుర్ధర్షాః=ఎదిరింపఁ గూడనివారలును; భీమవిక్రమాః= భయంకరమయిన పరాక్రమముగల వారలు నగు; రాక్షసాః=రాక్షసులు; సర్వశస్త్రప్రకోవిదం = సమస్తశస్త్రముల యందుఁబండితుండగు ; అకంపనం = అకంపనుని ; పురస్కృత్య= మున్నిడుకొని; శీఘ్రం= శీఘ్రముగా; నిర్యాంతు=వెడలుదురుగాక.

ఎదిరింపనలవిగానివారలునుభయంకరపరాక్రమశాలులునగు రాక్షసులు, సమస్తాస్త్రంబులందును బండితుండగు నీయకంపనుని మున్నిడుకొని, శీఘ్రంబుగాయుద్ధంబునకుఁబోవునట్లు గావింపుము.అని,తాత్పర్యము.

ఏష శాస్తాచ గోప్తాచ నేతాచ యుధి సమ్మతః
భూతికామశ్చ మే నిత్యం నిత్యంచ సమరప్రియః. ౩

టీక॥ఏషః=ఈయకంపనుండు; యుధి=యుద్ధమునందు; సమ్మతః = ప్రసిద్ధుఁడైన; శాస్తాచ = శత్రువులశిక్షించువాఁడును. గోప్తాచ = రక్షకుండును. నేతాచ=నడుపువాఁడును. మే=నాకు; నిత్యం=ఎల్లప్పుడును; భూతికామశ్చ=సంపదగోరువాఁడును, నిత్యం = ఎల్లప్పుడును; సమర ప్రియశ్చ = యుద్ధంబునందుఁ బ్రీతిగలవాఁడును.

ఈయకంపనుండు, యుద్ధంబున, శత్రువులవధించువాఁడు ; తనసేననురక్షించువాఁడు ; గట్టిసేనానాయకుండు; మఱియు, నెప్పుడునునామేలుగోరుచుండును; యుద్ధప్రియుండు.

అని, తాత్పర్యము.

ఏష జేష్యతి కాకుత్స్థౌ సుగ్రీవంచ మహాబలమ్
వానరాం శ్చాపరాన్ ఘోరాన్ హనిష్యతి పరంతపః. ౪

టీక॥పరంతపః= శత్రువులందపింపఁజేయునట్టి; ఏషః = ఈయకంపనుండు; కాకుత్స్థౌ=రామలక్ష్మణులను; మహాబలం=అధికమయినబలముగల; సుగ్రీవంచ=సుగ్రీవుని; జేష్యతి=జయింపఁగలఁడు. అపరాన్ = ఇతరులయిన; ఘోరాన్=భయంకరులగు; వానరాంశ్చ=వానరులనుంగూడ ; హనిష్యతి=చంపఁగలఁడు.

శత్రువులఁదపింపఁజేయునట్టి యీయకంపనుండు, రామలక్ష్మణులను మహాబలశాలియగుసుగ్రీవునిజయించి, భయంకరాకారులగునితర వానరులనుం గూడవధింపఁగలఁడు. అని, రావణుండు, సేనాధ్యక్షునకుఁజెప్పెను.

అని, తాత్పర్యము.

పరిగృహ్య స తా మాజ్ఞాం రావణస్య మహాబలః
బలం స త్వరయామాస తదా లఘుపరాక్రమః. ౫

టీక॥మహాబలః=అధికమయిన బలముగల; సః=ఆసేనాధ్యక్షుఁడు; రావణస్య=రావణునియొక్క; తాం=ఆ ; ఆజ్ఞాం=ఆజ్ఞను; పరిగృహ్య=గ్రహించి; తదా=అప్పుడు; లఘుపరాక్రమః=శీఘ్రమయినపరాక్రమముగల; సః= ఆసేనాధ్యక్షుఁడు; బలం=సేనను; త్వరయామాస=వేగిరపఱచెను.

మహా బలశాలియు శీఘ్రపరాక్రముఁడునగు నాసేనాధ్యక్షుఁడు, రావణునియాజ్ఞను శిరసావహించి, యాప్రకారంబున, సేనను సిద్ధము గావించెను. అని, తాత్పర్యము.

తతో నానాప్రహరణా భీమాక్షా భీమదర్శనాః
నిష్పేతూ రక్షసాం ముఖ్యా బలాధ్యక్షప్రచోదితాః. ౬

టీక॥ తతః=అంత; నానాప్రహరణాః=నానావిధములయిన యాయుధములుగలవారలును; భీమాక్షాః = భయంకరములయినకన్నులు గలవారలును; భీమదర్శనాః=భయంకరమైనచూపుటగలవారలునగు; రక్షసాం= రాక్షసులలో; ముఖ్యాః= శ్రేష్ఠులగువారలు; బలాధ్యక్షప్రచోదితాః=సేనాధ్యక్షునిచేఁ బ్రేరింపఁబడిన వారలయి ; నిష్పేతుః= వెడలిరి.

అంత, నానావిధాయుధధారులును భయంకరంబులగుకన్నులుగల వారలును జూపరులకు భయంబు గలిగించువారలునగు రాక్షసోత్తములు, సేనాధ్యక్షప్రేరితులయి, యుద్ధంబునకు వెడలిరి. అని, తాత్పర్యము.

రథ మాస్థాయ విపులం తప్తకాంచనకుండలః
మేఘాభో మేఘవర్ణశ్చ మేఘస్వనమహాస్వనః. ౭
రాక్షసైస్సంవృతో భీమై స్తదా నిర్యాత్యకంపనః

టీక॥ తప్తకాంచనకుండలః= కాఁచఁబడినబంగారు పోఁగులుగలవాఁడును; మేఘాభః= మేఘముయొక్క కాంతి వంటికాంతిగలవాఁడును, మేఘంబువలె మహాకాయుండు ననుట; మేఘవర్ణశ్చ= మేఘముయొక్క వన్నెవంటి వన్నెగలవాఁడును ; మేఘస్వనమహాస్వనః= మేఘధ్వనివంటిమహాధ్వనిగలవాఁడునగు; అకంపనః = అకంపనుఁడు; తదా=అప్పుడు; విపులం=విశాలమయిన; రథం=రథమును; ఆస్థాయ=అధిష్ఠించి; భీమైః=భయంకరులగు; రాక్షసైః = రాక్షసులచేత; సంవృతః=చుట్టఁబడినవాఁడై; నిర్యాతి= వెడలెను.

అంత, మంచిబంగారుపోఁగులు ధరించినవాఁడును మేఘాకారుండును మే

ఘనఘోషుండును మేఘగర్జనమువంటిమహాధ్వనిగలవాఁడునగునకంపనుండు, విశాలంబగు రథంబునారోహించి, భయంకరాకారులగు రాక్షసులచేఁ బరివేష్టింపఁబడినవాఁడై , యుద్ధంబునకు వెడలెను. అని, తాత్పర్యము.

నహి కంపయితుం శక్య స్సురైరపి మహామృధే. ౮
అకంపన స్తత స్తేషా మాదిత్య ఇవ తేజసా

టీక॥ హి=ఏకారణమువలన; మహామృధే=మహాయుద్ధమునందు; సురైరపి=దేవతలచేనైనను; కంపయితుం= కదలించుటకు; నశక్యః = అలవిగాఁడో; తతః=అందువలన; అకంపనః= అకంపనుఁడు. తేషాం = ఆరాక్షసులలో; ఆదిత్యఇవ= సూర్యుఁడువలె ; స్థితః(అధ్యాహృతము)=ఉండెను.

మహాయుద్ధంబున దేవతలకుఁగూడఁగదలింపరానివాఁడు కావున, నకంపనుండని యతనికిఁ బేరువచ్చినది; అతఁడు , ఆ రాక్షసులనడుమ సూర్యుఁడువలె వెలుఁగుచుండెను. అని, తాత్పర్యము.

తస్య నిర్ధావ మానస్య సంరబ్ధస్య యుయుత్సయా. ౯
అకస్మా ద్దైన్య మాగచ్ఛ ద్ధయానాం రథవాహినామ్

టీక॥ యుయుత్సయా= యుద్ధంబు సేయనిచ్ఛచేత; సంరబ్ధస్య=వేగిరపడినవాఁడును; నిర్ధావమానస్య= పరుగెత్తుచున్నవాఁడునగు; తస్య=ఆయకంపనునియొక్క; రథవాహినాం= రథమునీడ్చునట్టి ; హయానాం = గుఱ్ఱములకు; అకస్మాత్ =కారణములేకయె; దైన్యం=దుఃఖము; ఆగచ్ఛత్ =వచ్చెను.

అకంపనుండట్లు యుద్ధంబు సేయఁగోరి, వేగంబునం బోవుచుండఁగా, నతని రథంబునకుఁగట్టినగుఱ్ఱంబులకు, అకస్మికంబుగా, దైన్యముగలిగినది.

అని, తాత్పర్యము.

వ్యస్ఫుర న్నయనం చాస్య సవ్యం యుద్ధాభినందినః. ౧౦
వివర్ణో ముఖవర్ణశ్చ గద్గద శ్చా భవత్స్వనః

స ౫౫

టీక॥యుద్ధాభినందినః= యుద్ధమునుబొగడునట్టి;అస్య= ఈయకంపనునియొక్క;సవ్యం=ఎడమదైన;నయనంచ=కన్నును;వ్యస్ఫురత్=కదలినది. ముఖవర్ణశ్చ=ముఖముయొక్కరంగును; వివర్ణః= తెల్లఁబాఱినది. స్వనశ్చ = ధ్వనియు; గద్గదః=డగ్గుత్తికగలది; అభవత్ =అయినది.

యుద్ధోత్సాహంబుగలయాయకంపనుని యెడమకన్నదరినది; ముఖము తెల్లఁబాఱినది ; కంఠధ్వనియు డగ్గుత్తికనొందినది. అని, తాత్పర్యము.

అథవ త్సుదినే చాపి దుర్దినం రూక్షమారుతమ్. ౧౨

టీక॥ సుదినేచాపి = మంచిపగటియందును; రూక్షమారుతం=క్రూరమయినగాలిగల; దుర్దినం=మబ్బుకమ్మినదినము; అభవత్ =అయినది.

అంతకుమున్ను స్వచ్ఛముగానున్న పగలప్పుడు పెద్దగాలిగలిగి మేఘావృతమయినది.

అని, తాత్పర్యము.

ఊచుః ఖగా మృగా స్సర్వే వాచః క్రూరా భయావహాః

టీక॥సర్వే=సమస్తములయిన ; ఖగాః=పక్షులును;మృగాః = మృగములును; క్రూరాః = కఠినములును;భయావహాః=భయముగలిగించునవియునగు; వాచః=ధ్వనులను;ఊచుః=పలికినవి.

మృగపక్షులన్నియుఁ,గ్రూరముగాను భయంకరంబుగాను గూసినవి.

అని, తాత్పర్యము.

స సింహోపచితస్కంధ శ్శార్దూలసమవిక్రమః. ౧౩
తా నుత్పాతా నచింత్యైవ నిర్జగామ రణాజిరమ్

టీక॥సింహోపచితస్కంధః = సింహమునకువలె నున్నతము లయిన మూఁపులుగలవాఁడును ; శార్దూలసమవిక్రమః= పెద్దపులులతో సమానమయినపరాక్రమముగల వాఁడునగు ; సః=ఆయకంపనుఁడు; తాన్=ఆ; ఉత్పాతాన్=దుర్నిమిత్తములను;అచింత్యైవ=తలంపకయే; రణాజిరం =

స ౫౫

యుద్ధభూమినిగూర్చి; నిర్జగామ=వెడలెను.

సింహమునకుంబోలె నున్నతముల గుమూపులుగల వాఁడును బెద్దపులివంటిపరాక్రమంబుగలవాఁడునగు నాయకంపనుండు, ఆమహోత్పాతంబుల సరకుసేయక, యుద్ధభూమికిఁ బోయెను. అని, తాత్పర్యము.

తదా నిర్గచ్ఛత స్తస్య రక్షస స్సహ రాక్షసైః. ౧౩
బభూవ సుమహా న్నాదః క్షోభయన్నివ సాగరమ్

టీక॥తదా=అప్పుడు; తస్య=ఆ; రక్షసః=అకంపనుండు; రాక్షసైస్సహ=రాక్షసులతోఁగూడ; నిర్గచ్ఛతః=వెడలుచుండఁగా; సుమహాన్=మిక్కిలియుగొప్పదగు; నాదః=ధ్వని; సాగరం=సముద్రమును; క్షోభయన్నివ=కలంచునదివలె; బభూవ=కలిగినది.

ఆయకంపనుండు రాక్షసులతోఁగూడనట్లు యుద్ధంబునకు వెడలుచుండఁగా, వారలధ్వని, సముద్రంబుంగలఁచునట్లు దిక్కులనిండి చెలంగినది.

అని, తాత్పర్యము.

తేన శబ్దేన విత్రస్తా వానరాణాం మహాచమూః. ౧౪
ద్రుమశైల ప్రహరణా యోద్ధుం సమవతిష్ఠత

టీక॥వానరాణాం=వానరులయొక్క; మహాచమూః=గొప్పసేన; తేన=ఆ; శబ్దేన=ధ్వనిచేత; విత్రస్తా=భయపడినదై; ద్రుమశైల ప్రహరణా=వృక్షములును బర్వతములునే యాయుధములు గాఁగలదై; యోద్ధుం=పోరుటకు; సమవతిష్ఠత=నిలిచెను.

వానరసేన, ఆమహాధ్వనికి భయపడి, వృక్షంబులను బర్వతంబులను ఆయుధంబులుగాఁగొని, యుద్ధముసేయ నిలిచియుండినది. అని, తాత్పర్యము.

తేషాం యుద్ధం మహారౌద్రం సంజజ్ఞే హరిరక్షసామ్. ౧౫
రామరావణయో రర్థే సమభిత్యక్తజీవినామ్

టీక॥ రామరావణయోః = రామునియొక్కయు, రావణునియొక్కయు; అర్థే = కార్యమునిమిత్తమయి; సమభిత్యక్తజీవినాం = విడువఁబడినప్రాణము గల; తేషాం = ఆ; హరిరక్షసాం = వానరరాక్షసులకు; మహారౌద్రం = మహాభయంకరమయిన; యుద్ధం = యుద్ధము; సంజజ్ఞే = కలిగినది.

రామునినిమిత్తమయి ప్రాణంబుల నైననువిడువనిశ్చయించుకొన్న వానరులకును, రావణునినిమిత్తమయి ప్రాణంబులనైననువిడువనిశ్చయించుకొన్న రాక్షసులకును, మహాభయంకరంబగు యుద్ధముజరగినది. అని, తాత్పర్యము.

సర్వే హ్యతిబలా శ్శూరా స్సర్వే పర్వతసన్నిభాః. ౧౬
హరయో రాక్షసాశ్చైవ పరస్పరజిఘాంసవః

టీక॥ సర్వే = అందఱును; అతిబలాః = అధికమయినబలముగలవారలును; సర్వే = అందఱును; పర్వతసన్నిభాః = కొండలతోసమానులయినవారునగు; హరయః = వానరులును; రాక్షసాశ్చైవ = రాక్షసులును; పరస్పరజిఘాంసవః = ఒండొరులంజంపఁగోరినవారలు; అభవన్ (అధ్యాహృతము) హి = అయిరిగదా!

మహాబలశాలులును బర్వతాకారులునగునావానరరాక్షసులిరువురలంతులవారును, ఒండొరులవధింపఁగోరి చక్కఁగాయుద్ధంబుగావించిరి.

అని, తాత్పర్యము.

తేషాం వినర్దతాం శబ్ద స్సంయుగే తితరస్విన్వామ్. ౧౭
శుశ్రువే సుమహాన్ క్రోధా దన్యోన్య మభిగర్జతామ్

టీక॥ సంయుగే = యుద్ధమునందు; వినర్దతాం = సింహనాదములుసేయుచున్నవారలును; క్రోధాత్ = కోపమువలన; అన్యోన్యం = ఒండొరులనుగూర్చి; అభిగర్జతాం = గర్జించుచున్నవారలునగు; అతితరస్విన్వాం = మిక్కిలియుబలవంతులగు; తేషాం = ఆవానరరాక్షసులయొక్క; శబ్దః = ధ్వనియు; సుమహాన్ = మిక్కిలియుగొప్పదిగా; శుశ్రువే = వినఁబడినది.

మహాబలశాలులగునావానరరాక్షసులు యుద్ధంబున సింహనాదంబులు సేయు

మహాండాయిలపైఁ గోపంబున గర్జించుచుండఁగా, నమ్మహాధ్వని, దిక్కులనిండి చెలంగినది. అని, తాత్పర్యము.

రజశ్చారుణవర్ణాభం సుభీమమభవద్భృశమ్. ౧౮
ఉద్ధూతం హరిరక్షోభి స్సంరురోధ దిశో దశ

టీక॥ రజశ్చ=పరాగమును ; అరుణవర్ణాభం=ఎఱ్ఱనిరంగుగలకాంతి గలదియు; భృశం=మిక్కిలియు; సుభీమం=మిక్కిలియు భయంకరమును; అభవత్=అయినది. హరిరక్షోభిః= వానరరాక్షసులచేత; ఉద్ధూతం=లేచినదై ; దశ=పదియయిన; దిశః=దిక్కులను; సంరురోధ=అడ్డగించెను.

పరాగము భూస్వభావంబున రక్తవర్ణమయి మహాభయంకరముగాఁ గనుపట్టుచు, నవ్వానరరాక్షసుల త్రొక్కుడువలన రేఁగి, దశదిశలనుఁ గప్పినది. అని, తాత్పర్యము.

అన్యోన్యం రజసా తేన కౌశేయోద్ధూతపాండునా. ౧౯
సంవృతాని స్మ భూతాని దదృశుర్న రణాజిరే

టీక॥ తే(అన్యోన్యతము)=ఆవానరరాక్షసులు; రణాజిరే= యుద్ధభూమియందు; కౌశేయోద్ధూతపాండునా=విదిలింపఁబడిన తెల్లపట్టువలెఁ దెల్లనైన; తేన=ఆ; రజసా=దుమ్ముచేత; సంవృతాని=కప్పఁబడిన; భూతాని=వస్తువులను; అన్యోన్యంచ=ఒండొరులను; న దదృశుః=చూడరైరి.

చక్కగా విదిలింపఁబడిన తెల్లపట్టువలెఁ దెల్లనైన పరాగముచేఁ గప్పఁబడియుండుటంజేసి, యా యుద్ధభూమియందు అన్యోన్య పదార్థంబులం గాని యొండొరులం గాని, వానరరాక్షసులు, కనుంగొనఁజాలరైరి. అని, తాత్పర్యము

న ధ్వజో న పతాకా వా వర్మ వా తురగోఽపి వా. ౨౦
ఆయుధం స్యందనం వాపి దదృశే తేన రేణునా

టీక॥ తేన=ఆ; రేణునా=పరాగముచేత; ధ్వజాః=కట్టిటెక్కెములుగాని ;

న(దదృశిరే)= చూడఁబడవయ్యె. పతాకావా= రాజచిహ్నములువ్రాసిన టెక్కెములుకాని;న(దదృశిరే)=చూడఁబడవయ్యె. వర్మవా=కవచముఁగాని ; తురగోపివా = గుఱ్ఱముగాని;ఆయుధం=ఆయుధముగాని ; స్యందనం వాపి=రథముగాని; (న) దదృశే=చూడఁబడదయ్యె.

ఆయుద్ధంబున, నట్లుదుమ్ము కప్పుటచే, వట్టిధ్వజంబులుగాని చిహ్నంబులు వ్రాసిన ధ్వజంబులుగాని కవచ ములుగాని గుఱ్ఱములుగాని యాయుధ ములుగాని రథములుగాని, యెంతమాత్రముగానంబడవయ్యె.అని,తాత్పర్యము.

శబ్దశ్చ సుమహాం స్తేషాం నర్దతా మభిధావతామ్. ౨౧
శ్రూయతే తుములే యుద్ధే న రూపాణి చకాశిరే

టీక॥ తుములే= దొమ్మియగుయున; యుద్ధే=యుద్ధమునందు; నర్దతాం= గర్జించుచున్నవారలును ; అభిధావతాం = ఎదురొకనిపరుగెత్తుచున్నవారలునగు; తేషాం = ఆవానరరాక్షసులయొక్క;శబ్దశ్చ = ధ్వనిమాత్రము; శ్రూయతే = వినఁబడుచుండినది.రూపాణి = దేహములు; నచకాశిరే=ప్రకాశింపవయ్యె.

ఆతుములయుద్ధంబున , సింహనాదంబులుసేయుచు నొండొరులపై కడచుచున్న యావానరరాక్షసుల ధ్వనిమాత్రమువినవచ్చుచుండినది; వారిరూపములుమాత్రముగనపడవయ్యె.

అని, తాత్పర్యము.

హరీనేవ సుసంక్రుద్ధా హరయో జఘ్నురాహవే. ౨౨
రాక్షసాశ్చాపి రక్షాంసి నిజఘ్నుస్తిమిరే తదా

టీక॥తదా=అప్పుడు;తిమిరే=చీఁకటియందు;ఆహవే=యుద్ధమునందు; హరయః=వానరులు; సుసంక్రుద్ధాః = మిక్కిలియుఁగోపించినవారలయి; హరీనేవ=వానరులనే; జఘ్నుః=కొట్టిరి. రాక్షసాశ్చాపి=రాక్షసులును; రక్షాంసి=రాక్షసులను; నిజఘ్నుః=కొట్టిరి.

అప్పుడు చీఁకటియందు వానరులు

తమవారల నెదిరివారలం దెలియక, పరమకుపితులయివానరులనే ప్రహరించిరి; అట్లు రాక్షసులు, రాక్షసులనే, కొట్టుకొనిరి. అని, తాత్పర్యము.

పరాంశ్చైవ వినిఘ్నంత స్స్వాంశ్చ వానరరాక్షసాః. ౨౩
రుధిరార్ద్రాం తదా చక్రు ర్మహీం పంకానులేపనామ్

టీక॥ తదా=అప్పుడు; వానరరాక్షసాః = వానరులును రాక్షసులును; పరాంశ్చైవ=ఎదిరివారలను ; స్వాంశ్చ=తమవారలను;వినిఘ్నంతః = కొట్టుచు;మహీం = భూమిని ; రుధిరార్ద్రాం= నెత్తురుచేఁదడిసినదానిఁగాను;పంకానులేపనాం= బురదచేఁబూయఁబడినదానిఁగాను; చక్రుః = చేసిరి.

అప్పుడు,ఆవానరరాక్షసులు, చీఁకటియగుటచే నొకరినొకరు దెలియక, శత్రువులను దమవారినిం గూడ వధించుకొనుచు, యుద్ధమునందుభూమినంతయు,నెత్తురుచేబురద గలదానిఁగావించిరి.అని, తాత్పర్యము.

తతస్తు రుధిరౌఘేణ సిక్తం వ్యపగతం రజః. ౨౪

టీక॥ తతస్తు=అంతను; రజః= దుమ్ము; రుధిరౌఘేణ=నెత్తురుప్రవాహముచేత; సిక్తం=తడుపఁబడినదై; వ్యపగతం=పోయినది.

అంత, దుమ్మంతయు , నెత్తుటం దడియుటచేనణఁగిపోయినది.

అని, తాత్పర్యము.

శరీరశవసంకీర్ణా బభూవచ వసుంధరా

టీక॥ వసుంధరాచ=భూమియు ; శరీరశవసంకీర్ణా= పీనుఁగులయినదేహములచేవ్యాపింపఁబడినది;బభూవ=ఆయెను.

యుద్ధభూమియంతయుఁ బీనుంగులచేనిండినది.అని, తాత్పర్యము.

ద్రుమశక్తిశిలాప్రాసై ర్గదాపరిఘతోమరైః. ౨౫

హరయో రాక్షసాశ్చైవ జఘ్నురన్యోన్యమోజసా

టీక॥ హరయః=వానరులును; రాక్షసాశ్చైవ=రాక్షసులును; ద్రుమశక్తిశిలాప్రాసైః = వృక్షములచేతను శక్తులచేతను ఱాళ్లచేతను ప్రాసములచేతను; గదాపరిఘతోమరైః=గదలచేతను ఇనుపగుదియలచేతను జిల్లకోలలచేతను; అన్యోన్యం=ఒండొరులను; ఓజసా=పరాక్రమముచేత; జఘ్నుః = పొందిరి.

వానరులును రాక్షసులును, వృక్షంబులను శక్తులను ఱాళ్లను ప్రాసంబులను గదలను బరిఘంబులను దోమరంబులనుం బట్టుకొని, పరాక్రమంబున, నొండొరులం గలసి యుద్ధంబు గావించిరి. అని, తాత్పర్యము.

బాహుభిః పరిఘాకారై ర్యుధ్యంతః పర్వతోపమాః. ౨౮
హరయో భీమకర్మాణో రాక్షసాన్ జఘ్నురాహవే

టీక॥ పర్వతోపమాః = కొండలతోఁబోలికగలవారలును; భీమకర్మాణః = భయంకరమయిన కార్యములుగలవారలునగు; హరయః = వానరులు; ఆహవే = యుద్ధమునందు; పరిఘాకారైః = ఇనుపగుదియలయాకారమువంటి యాకారముగల; బాహుభిః = భుజములచేత; యుధ్యంతః=పోరుచు; రాక్షసాన్=రాక్షసులను; జఘ్నుః=వధించిరి.

అమ్మహాయుద్ధంబునఁ, బర్వతాకారులును భయంకర కర్ములునగు వానరులు, పరిఘంబులవంటి బాహువులతో యుద్ధంబుఁ గావించుచు, రాక్షసుల వధించిరి. అని, తాత్పర్యము.

రాక్షసాస్త్వపి సంక్రుద్ధాః ప్రాసతోమరపాణయః. ౨౯
కపీన్నిజఘ్నిరే తత్ర శస్త్రైః పరమదారుణైః

టీక॥ తత్ర = అప్పుడు; రాక్షసాస్త్వపి=రాక్షసులును; సంక్రుద్ధాః=మిక్కిలియుఁగోపించినవారలయి; ప్రాసతోమరపాణయః=ఈటెలును చిల్లకోలలును జేతులంగలవారలయి; పరమదారుణైః=మిక్కిలియు భయంకరముల

యిన; శస్త్రైః=ఆయుధములచేత; కపీన్=వానరులను ; నిజఘ్నిరే = వధించిరి.

అప్పుడు , రాక్షసులును బరమకుపితులై , ప్రాసంబులుఁదోమరంబులుఁజేకొని,భయంకరంబులగునయ్యాయుధంబులచే,వానరులవధించిరి.

అని, తాత్పర్యము.

అకంపన స్సుసంక్రుద్ధో రాక్షసానాం చమూపతిః. ౨౮
సంహ్వయతి తాన్ సర్వాన్ రాక్షసాన్ భీమవిక్రమాన్

టీక॥ రాక్షసానాం = రాక్షసులయొక్క;చమూపతిః = సేనానాయకుఁడగు;అకంపనః = అకంపనుండు; సుసంక్రుద్ధః = మిక్కిలియుఁగోపించినవాఁడై;భీమవిక్రమాన్ = భయంకరమయినపరాక్రమముగల ; తాన్=ఆ;రాక్షసాన్ = రాక్షసులను ; సర్వాన్=అందఱను ; సంహ్వయతి=పురికొల్పుచుండెను.

రాక్షససేనానాయకుండగు నకంపనుండు, పరమకుపితుండై , భయంకరపరాక్రమములగు నా రాక్షసుల నందఱిం బురికొల్పుచుండెను.

అని, తాత్పర్యము.

హరయ స్త్వపి రక్షాంసి మహాద్రుమమహాశ్మభిః. ౨౯
విదారయం త్యభిక్రమ్య శస్త్రాణ్యాచ్ఛిద్య వీర్యతః

టీక॥ హరయస్త్వపి = వానరులును;రక్షాంసి = రాక్షసులను ; అభిక్రమ్య=ఎదిరించి;వీర్యతః = పరాక్రమబలన;శస్త్రాణి = ఆయుధములను; ఆచ్ఛిద్య=అపహరించి; మహాద్రుమమహాశ్మభిః = గొప్ప వృక్షములచేతను గొప్పఱాళ్లచేతను ; విదారయంతి=భేదించుచుండిరి.

వానరులును, రాక్షసులనెదిరించి, పరాక్రమబలంబున , వారలచేతియాయుధంబులవాడిసిపెఱికికొని , గొప్ప వృక్షంబులచేతను గొప్పశిలలచేతను , వధించిరుచ్చిరి. అని. తాత్పర్యము.

వీతస్మి న్నంతరే వీరా హరయః కుముదో నలః. ౩౦

మైందశ్చ ద్వివిదః క్రుద్ధా శ్చక్రు ర్వేగ మనుత్తమమ్

టీక॥ ఏతస్మిన్ అంతరే= ఈమధ్యమునందు; కుముదః=కుముదుండును; నలః=నలుండును; మైందశ్చ=మైందుఁడును; ద్వివిదః=ద్వివిదుండును; వీరాః=పరాక్రమశాలులకు; ఏతే(అధ్యాహ్యము)=ఈ; హరయః= వానరులు; క్రుద్ధాః= కోపించినవారలయి; అనుత్తమం=తనకన్న శ్రేష్ఠములేని; వేగం=వేగమును; చక్రుః=చేసిరి.

ఇంతలోఁ, గుముదుండును నలుండును మైందుండును ద్వివిదుండును ననునీవానరవీరులు, కుపితులై, మహావేగంబు గావించిరి. అని, తాత్పర్యము.

తేతు వృక్షై ర్మహావేగా రాక్షసానాం చమూముఖే. ౩౧
కదనం సుమహ చ్చక్రు ర్లీలయా హరియూథపాః

టీక॥ మహావేగాః= అధికమయిన వేగముగల; తే = ఆ; హరియూథపాః= వానరయూథపులగు కుముద నలమైందద్వివిదులు; రాక్షసానాం = రాక్షసులయొక్క; చమూముఖే= సేనాముఖమునందు; లీలయా=విలాసము చేత; వృక్షైః=చెట్లచేత; సుమహత్= మిక్కిలియు గొప్పదగు; కదనం= యుద్ధమును; చక్రుః=చేసిరి.

మహావేగులగు నా కుముదనలమైందద్వివిదులు, రాక్షససేనాముఖంబునం జేరి, విలాసంబు మెయి, వృక్షధరులయి మహాయుద్ధంబు గావించిరి.

అని, తాత్పర్యము.

మమంథూ రాక్షసాన్ సర్వే వానరా గణశో భృశమ్. ౩౨

టీక॥ వానరాః=వానరులు; సర్వే= అందఱును; రాక్షసాన్ = రాక్షసులను; గణశః=గుంపుగుంపుగా; భృశం= మిక్కిలియు; మమంథుః= మథించిరి.

ఆవానరవీరులు నల్వురును, రాక్షసులను గుంపులుగుంపులుగా వధించిరి.

అని, తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,

యుద్ధకాండే, పంచపంచాశస్సర్గః.

ఇది,స్పష్టార్థము.

ఇది,పరమార్థచంద్రికాఖ్యానంబగు,శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానంబునందు,యుద్ధకాండపంచపంచాశసర్గటీక, ముగిసినది.

౫౬

షట్పంచాశసర్గప్రారంభః.

తద్దృష్ట్వా సుమహ త్కర్మ కృతం వానరసత్తమైః
క్రోధ మాహారయామాస యుధి తీవ్ర మకంపనః. ౧

టీక॥ అకంపనః = అకంపనుఁడు; యుధి=యుద్ధమునందు ; వానరసత్తమైః=వానరశ్రేష్ఠులచేత;కృతం = చేయఁబడిన;సుమహత్ = మిక్కిలియుగొప్పదగు;తత్=ఆ;కర్మ = కార్యమును;దృష్ట్వా=చూచి;తీవ్రం = తీక్ష్ణమయిన;క్రోధం = కోపమును;ఆహారయామాస=తెచ్చుకొనెను.

అకంపనుండు, వానరోత్తములగు నాకుముదనలమైందద్వివిదులు యుద్ధంబునందెక్కురాక్షసులవధించుటను జూచి,మహాకోపంబునొందెను.

అని,తాత్పర్యము,

క్రోధమూర్ఛితరూపస్తు ధూన్వన్ పరమకార్ముకమ్
దృష్ట్వాతు కర్మ శత్రూణాం సారథిం వాక్య మబ్రవీత్. ౨

టీక॥ సః (అధ్యాహృతము)= ఆయకంపనుఁడు;శత్రూణాం = శత్రువులయొక్క;కర్మ = కార్యమును;దృష్ట్వాతు=చూచినంతనె ; క్రోధమూర్ఛితరూపస్తు= కోపముచేవ్యాపింపఁబడినదేహముగలవాఁడై ; పరమ

స ౫౬

కార్ముకం = ఉత్తమమయిన ధనుస్సును ; ధూన్వన్ = విదిలించుచు; సారథిం = సారథినిగూర్చి ; వాక్యం=మాటను; అబ్రవీత్ = చెప్పెను.

ఆయకంపనుఁడు , శత్రువులుగావించినకార్యమునుజూచినంతనె , పరమకుపితుండై , ధనువుసారించుచు, సారథింజూచి, యిట్లని, చెప్పెను.

అని, తాత్పర్యము.

తత్రైవ తావ త్త్వరితం రథంప్రాపయ సారథే
యత్రైతే బహవో ఘ్నంతి సుబహూన్ రాక్షసాన్ రణే. ౩

టీక॥సారథే=సారథీ!యత్ర = ఎచ్చట;రణే=యుద్ధమునందు; బహవః= పెక్కండ్రగు;ఏతే=ఈవానరులు;సుబహూన్=మిక్కిలియుఁ బెక్కండ్రగు; రాక్షసాన్=రాక్షసులను;ఘ్నంతి= చంపుచున్నారో;తత్రైవ తావత్=అచ్చటికే;త్వరితం=శీఘ్రముగా;రథం= రథమును; ప్రాపయ=పొందించుము.

సారథీ! పెక్కండ్రు వానరులుచేరి, మనరాక్షసుల ననేకుల రూపు మాపుచున్నారే , ఆస్థలంబునకు , శీఘ్రంబుగారథముదోలుముఅని, తాత్పర్యము

ఏతేఽత్ర బలవంతో హి భీమకాయాశ్చ వానరాః
ద్రుమశైలప్రహరణా స్తిష్ఠంతి ప్రముఖే మమ. ౪

టీక॥అత్ర=ఇచ్చట; మమ=నాయొక్క;ప్రముఖే=ముందట;బలవంతః=అధికమయినబలముగలవారలును ; భీమకాయాః=భయంకరమయిన దేహముగలవారలునగు;ఏతే=ఈ; వానరాః= వానరులు;ద్రుమశైలప్రహరణాః= వృక్షములునుపర్వతములునాయుధంబులుగాఁగలవారలయి; తిష్ఠంతిహి = ఉన్నారుగదా!

ఇదిగో నాయెదుట, మహాబలశాలులును, భయంకరాకారులునగు వానరులు వృక్షంబులను పర్వతంబులనుం జేకొని,యుద్ధంబు గావించుచున్నారుగదా! అని, తాత్పర్యము.

ఏతా న్నిహంతు మిచ్ఛామి సమరశ్లాఘినో హ్యహమ్

స ౫౮

ఏతైః ప్రమథితం సర్వం దృశ్యతే రాక్షసం బలమ్. ౫

టీక॥ అహం=నేను; సమరశ్లాఘినః=యుద్ధంబునందు బాగ ప్రగల; ఏతాన్=ఈ వానరులను; నిహంతుం=వధించుటకు; ఇచ్ఛామిహి=కోరుచున్నానుగదా! రాక్షసం=రాక్షససంబంధియగు; బలం=సైన్యము; సర్వం=అంతయు; ఏతైః=ఈవానరులచేత; ప్రమథితం=మర్దింపఁబడినదిగా; దృశ్యతే=చూడఁబడుచున్నది.

యుద్ధంబున మహాసమర్థులనిపొగడ్త గాంచినయీవానరుల వధింపఁగోరియున్నాను; వారలచేతనేయీ రాక్షససైన్యమంతయుఁ జీకాకుపొందింపఁబడియున్నది. అని, యకంపనుండు, సారథికిం జెప్పెను. అని, తాత్పర్యము.

తతః ప్రజవనాశ్వేన రథేన రథినాం వరః
హరీనభ్యహనత్ క్రోధాచ్ఛరజాలైరకంపనః. ౬

టీక॥ తతః=అంత; రథినాం=రథికులలో; వరః=శ్రేష్ఠుండగు; అకంపనః=అకంపనుఁడు; ప్రజవనాశ్వేన=వేగవంతంబులగుగుఱ్ఱములుగల; రథేన=రథముచేత; క్రోధాత్=కోపమువలన; శరజాలైః=బాణసమూహములచేత; హరీన్=వానరులను; అభ్యహనత్=కొట్టెను.

అంత, రథికశ్రేష్ఠుండగునకంపనుండు, కుపితుండై వేగవంతంబులగు గుఱ్ఱంబులుపూన్చినరథంబుఁ గోలించి, బాణవర్షముచే వానరులనొప్పించెను.

అని, తాత్పర్యము.

న స్థాతుం వానరాః శేకుః కింపునర్యోద్ధుమాహవే
అకంపనశరైర్భగ్నాః సర్వ ఏవ విదుద్రువుః ౭

టీక॥ వానరాః=వానరులు; ఆహవే=యుద్ధమునందు; స్థాతుం=నిలుచుటకు; న శేకుః=చాలరైరి. యోద్ధుం=పోరుటకు; కింపునః=చెప్పనేల! సర్వఏవ=అందఱును; అకంపనశరైః=అకంపనునిబాణములచే; భగ్నాః=భంగముపొందినవారలయి; విదుద్రువుః=పాఱిరి.

స ౫౬

వానరులు, యుద్ధంబున, నాయకంపనుని యెదుటనిలుచుటకే యశక్తులైరి; ఇంకఁబోరఁజాలరైరని చెప్పనేల? వానరులు, అతనిబాణములచేభంగమునొంది, యందఱునుంబరుగెత్తిరి. అని, తాత్పర్యము.

తాన్ మృత్యువశ మాపన్నా నకంపనవశం గతాన్
సమీక్ష్య హనుమాన్ జ్ఞాతీ నుపతస్థే మహాబలః. ౮

టీక॥ మహాబలః= అధికమయినబలముగల; హనుమాన్ = హనుమంతుండు; మృత్యువశం= మృత్యువుయొక్క-యధీనతను; ఆపన్నాన్=పొందినవారలును; అకంపనవశంగతాన్= అకంపనునియధీనతను బొందినవారలునగు; తాన్=అ; జ్ఞాతీన్= బంధువులను; సమీక్ష్య = చూచి; ఉపతస్థే= సమీపించెను.

మహాబలశాలియగు హనుమంతుండు, అట్లకంపనునిచేతంజిక్కి- మృత్యువునోటంబడినట్లున్నయావానరులంజూచి, యకంపనుసమీఁదికడరెను. అని, తాత్పర్యము.

తం మహా ప్లవగం దృష్ట్వా సర్వే ప్లవగయూధపాః
సమేత్య సమరే వీరా స్సంహృష్టాః పర్యవారయన్. ౯

టీక॥ వీరాః=పరాక్రమశాలులగు; ప్లవగయూధపాః = వానరయూధపులు; సమరే= యుద్ధంబునందు; తం= ఆ;మహాప్లవగం=మహావానరుఁడైనహనుమంతుని; దృష్ట్వా = చూచి; సమేత్య=చేరి; సంహృష్టాః= మిక్కిలియు సంతసించిన వారలయి ; పర్యవారయన్=పరివేష్టించిరి.

పరాక్రమవంతులగునావానరయూధపులందఱును, యుద్ధంబునహనుమంతుండుతమకుఁదోడ్పడుటంజూచి, పరమసంతుష్టులయి, యందఱుంజేరి, యతనిఁబరివేష్టించిరి. అని, తాత్పర్యము.

అవస్థితం హనూమంతం తే దృష్ట్వా హరియూధపాః
బభూవు ర్బలవంతోఽపి బలవంతం సమాశ్రితాః. ౧౦

టీక॥ బలవంతః= అధికమయినబలముగల; తే=ఆ; హరియూథపాః = వానరయూథపులు; హనూమంతం= హనుమంతుని; అవస్థితం= నిలిచినవానిఁగా; దృష్ట్వా=చూచి; బలవంతం= అధికమయినబలముగలహనుమంతుని ; సమాశ్రితాః=పొందినవారలు; బభూవుః = అయిరిగదా!

బలవంతులగునావానరవీరులు, హనుమంతుండువచ్చినిలుచుటంజూచి, బలవంతుండగునాహనుమంతునిప్రాపున, నిలిచిరి.

అని, తాత్పర్యము.

అకంపనస్తు శైలాభం హనూమంత మవస్థితమ్
మహేంద్ర ఇవ ధారాభి శ్శరై రభివవర్ష హ. ౧౧

టీక। అకంపనస్తు = అకంపనుండును; శైలాభం = పర్వతముయొక్క కాంతివంటికాంతిగలవాఁడును; అవస్థితం= నిలిచినవాఁడునగు; హనూమంతం=హనుమంతునిగూర్చి ; మహేంద్రః=దేవేంద్రుఁడు; ధారాభిరివ= వర్షధారలచేతవలె; శరైః=బాణములచేత; అభివవర్ష=కురిసెను ("హ" అనునది పాదపూరణార్థము.)

అకంపనుఁడు, పర్వతాకారుండగు హనుమంతునిపై, ఇంద్రుండువర్షంబుగురిపించునట్లు, బాణంబులఁ గురిపించెను. అని, తాత్పర్యము.

అచింతయిత్వా బాణౌఘాన్ శరీరే పతితాన్ శితాన్
అకంపనవధార్థాయ మనో దధ్రే మహాబలః. ౧౨

టీక॥మహాబలః=అధికమయిన బలముగలహనుమంతుఁడు; శరీరే= దేహమందు; పతితాన్=పడిన ; శితాన్ = కఱకులయిన; బాణౌఘాన్= బాణసమూహములను; అచింతయిత్వా= తలంపక;అకంపనవధార్థాయ=అకంపనునివధించుట యనెడు ప్రయోజనముకొఱకు; మనః=మనస్సును;దధ్రే= ధరించెను.

మహాబలుండగు హనుమంతుండు, తనదేహంబుపైఁబడిన కఱకుబాణంబులనరకుసేయక, యాయకంపనునివధిం

పవలెనని మనంబునందలంచెను. అని, తాత్పర్యము.

స ప్రసహ్య మహాతేజా హనూమా న్మారుతాత్మజః
అభిదుద్రావ తద్రక్షః కంపయన్నివ మేదినీమ్. ౧౩

టీక॥మహాతేజాః = అధికమయిన పరాక్రమముగలవాఁడును; మారుతాత్మజః= వాయుదేవుని కుమారుండునగు; సః=ఆ;హనూమాన్ = హనుమంతుండు; ప్రసహ్య=బలాత్కరించి;మేదినీం=భూమిని; కంపయన్నివ = కదలించువాఁడువలె; తత్ =ఆ; రక్షః=అకంపనునిగూర్చి; అభిదుద్రావ=పరుగెత్తెను.

మహాతేజుండును వాయుదేవుని కుమారుండునగు నాహనుమంతుండు, పాదాఘాతంబున భూమి యదర, నాయకంపనునిమీఁది కడరెను. అని, తాత్పర్యము.

తస్యాభినర్దమానస్య దీప్యమానస్య తేజసా
బభూవ రూపం దుర్ధర్షం దీప్తస్యేవ విభావసోః.౧౪

టీక॥అభినర్దమానస్య=గర్జించుచున్నవాఁడును; తేజసా=తేజస్సు చేత; దీప్యమానస్య= ప్రకాశించుచున్నవాఁడునగు; తస్య= ఆహనుమంతుని యొక్క; రూపం=ఆకారము ; దీప్తస్య=ప్రకాశించుచున్న; విభావసోః= సూర్యునియొక్క ; రూపం (అధ్యాహృతము) ఇవ= ఆకారమువలె; దుర్ధర్షం=ఎదిరింపనలవిగానిది;బభూవ=అయినది.

క్రోధావేశంబున సింహనాదంబు సేయుచుఁ దేజంబున వెలుంగు చున్న యాహనుమంతుఁడు పట్టపగటి సూర్యునికైవడి, దుర్ధర్షుండై యుండెను. అని, తాత్పర్యము.

అత్మాన మప్రహరణం జ్ఞాత్వా క్రోధసమన్వితః
శైల ముత్పాటయామాస వేగేన హరిపుంగవః. ౧౫

టీక॥హరిపుంగవః= వానరశ్రేష్ఠుండగుహనుమంతుండు ; ఆత్మానం= త

న్నుః అప్రహరణం=ఆయుధములేని వానిఁగా; జ్ఞాత్వా=ఎఱింగి; క్రోధసమన్వితః=కోపముతోఁగూడినవాఁడై; వేగేన=వేగముచేత; శైలం=పర్వతమును; ఉత్పాటయామాస = పెల్లగించెను.

వానరశ్రేష్ఠుండగు హనుమంతుండు, తనచేత నాయుధములేకుండుటం దెలిసి, పరమకుపితుండై, వేగంబున, నొకమహాపర్వతంబుం బెకలించెను.

అని, తాత్పర్యము.

తం గృహీత్వా మహాశైలం పాణినైకేన మారుతిః
స వినద్య మహానాదం భ్రామయామాస వీర్యవాన్. ౧౭

టీక॥ వీర్యవాన్= అధికమయిన పరాక్రమముగల; మారుతిః= వాయుదేవునికుమారుఁడగు; సః = ఆహనుమంతుండు; ఏకేన=ఒక్కటైన; పాణినా=చేతిచేత; తం = ఆ; మహాశైలం=మహాపర్వతమును ; గృహీత్వా= పట్టుకొని; మహానాదం= అధికమయినధ్వనిగలుగునట్లుగా ; వినద్య=అఱచి; భ్రామయామాస= త్రిప్పెను.

మహాపరాక్రమశాలియు వాయుపుత్రుండునగు నాహనుమంతుండు, అమ్మహాశైలము నొక్కచేతం బట్టుకొని, మహాధ్వనిగదుర సింహనాదంబు సేయుచు, గిఱ్ఱునం ద్రిప్పెను. అని, తాత్పర్యము.

తతస్తమభిదుద్రావ రాక్షసేంద్ర మకంపనమ్
పురా హి నముచిం సంఖ్యే వజ్రేణేవ పురందరః. ౧౮

టీక॥ తతః=అంత; సః(అధ్యాహృతము)=ఆహనుమంతుండు ; రాక్షసేంద్రం=రాక్షసశ్రేష్ఠుండగు; తం=ఆ; అకంపనం=అకంపనునిగూర్చి; పురా=మున్ను; సంఖ్యే=యుద్ధమునందు; పురందరః=ఇంద్రుఁడు; వజ్రేణ=వజ్రాయుధముతో; నముచిమివ= నముచినిగూర్చివలె; అభిదుద్రావహి = పరుగెత్తెను గదా!

అంత, నాహనుమంతుండు, మున్ను దేవేంద్రుండు వజ్రహస్తుండై నముచిమీఁదికిం బోయినట్లు, అమ్మహా పర్వతంబుచేతం దాల్చి రాక్షసశ్రేష్ఠుండగు నాయకంపనుమీఁదికిం బోయెను.

అని, తాత్పర్యము.

అకంపన స్తు తత్ దృష్ట్వా గిరిశృంగం సముద్యతమ్
దూరాదేవ మహాబాణై రర్ధచంద్రై ర్వ్యదారయత్. ౧౮

టీక॥ అకంపనస్తు= అకంపనుండును; సముద్యతం=ఎత్తఁబడిన; తత్=ఆ; గిరిశృంగం= పర్వతశిఖరమును ; దృష్ట్వా=చూచి; దూరాదేవ= దూరంబుననుండియె; అర్ధచంద్రైః= అర్ధచంద్రాకారములగు ; మహాబాణైః= గొప్పబాణములచేత; వ్యదారయత్ = ఛేదించెను.

అకంపనుండు, తనమీఁదికిఁ బర్వతశిఖరము నెత్తుకొనివచ్చుటంజూచి, దూరంబుననుండియె , యర్ధచంద్రాకార బాణంబులచే, దానిందునియలు గావించెను. అని, తాత్పర్యము.

తత్పర్వతాగ్ర మాకాశే రక్షోబాణవిదారితమ్
విశీర్ణం పతితం దృష్ట్వా హనుమాన్ క్రోధమూర్ఛితః. ౧౯

టీక॥ హనుమాన్= హనుమంతుండు; ఆకాశే=ఆకాశమునందు; రక్షోబాణవిదారితం= రాక్షసునిబాణములచేఛేదింపఁబడినదియు; విశీర్ణం=తునకలయినదియు; పతితం=పడినదియునగు; తత్=ఆ; పర్వతాగ్రం=పర్వతశిఖరమును; దృష్ట్వా=చూచి; క్రోధమూర్ఛితః= కోపముచేవ్యాపింపఁబడినవాఁడు; అభూత్ (అధ్యాహృతము)= అయ్యెను.

హనుమంతుండు, అప్పర్వతశిఖరంబు, ఆకాశంబుననే , యకంపనునిబాణంబులచేఖండింపఁబడితునియలయి నేలంబడుటనుజూచి , పరమకుపితుండయ్యెను. అని, తాత్పర్యము.

సోఽశ్వకర్ణం సమాసాద్య రోషదర్పాన్వితో హరిః
తూర్ణ ముత్పాటయామాస మహాగిరి మివోచ్ఛ్రితమ్. ౨౦

టీక॥ సః=ఆ; హరిః= హనుమంతుండు; రోషదర్పాన్వితః = కోపముతోనుగర్వముతోనుంగూడినవాఁడై; ఉచ్ఛ్రితం=ఉన్నతమయిన; మహాగిరిమివ=

స ౪౬

పెద్దకొండవలెనున్న; అశ్వకర్ణం= ఇనుమద్దిచెట్టును; సమాదాయ=పట్టుకొని; తూర్ణం=శీఘ్రముగా ; ఉత్పాటయామాస=పెకలించెను.

ఆహనుమంతుండు, కోపగర్వంబులు పెనంగొన, మహాపర్వతమువలెన త్యున్నతమయిన యొకటిమద్దిచెట్టుం జూచి, దానిశీఘ్రంబుగాఁ బెకలించెను. అని, తాత్పర్యము.

తం గృహీత్వా మహాస్కంధం సోఽశ్వకర్ణం మహాద్యుతిః
ప్రహస్య పరయా ప్రీత్యా భ్రామయామాస సంయుగే. ౨౧

టీక॥ సంయుగే=యుద్ధమునందు; మహాద్యుతిః=అధికమయినకాంతిగల; సః=ఆహనుమంతుండు; మహాస్కంధం=పెద్దబోదెగల; తం=ఆ; అశ్వకర్ణం= ఇనుమద్దిచెట్టును; గృహీత్వా= పట్టుకొని; పరయా= అధికమయిన ; ప్రీత్యా=సంతోషముచేత; ప్రహస్య=నవ్వి; భ్రామయామాస=త్రిప్పెను.

యుద్ధంబున, మహాతేజుండగుహనుమంతుండు, పెద్దబోదెగలయాయశ్వకర్ణవృక్షమునుదీసికొని , పరమసంతోషంబుననవ్వుచు , దానిగిఱ్ఱునఁద్రిప్పెను. అని, తాత్పర్యము.

ప్రధావ న్నూరువేగేన ప్రభంజం స్తరసా ద్రుమాన్
హనుమాన్ పరమక్రుద్ధ శ్చరణై ర్దారయత్ క్షితిమ్. ౨౨

టీక॥హనుమాన్ = హనుమంతుండు; పరమక్రుద్ధః=మిక్కిలియుఁ గోపించినవాఁడై; తరసా=వేగముచేత; ప్రధావన్=పరుగెత్తుచు; ఊరువేగేన=తొడలవేగముచేత; ద్రుమాన్= వృక్షములను; ప్రభంజన్=విఱుచుచు; చరణైః=పాదములచేత; క్షితిం=భూమిని; దారయత్(అదారయత్)= పగులఁజేసెను.

హనుమంతుండు, ఊరువేగంబున వృక్షంబులువిఱిగిపడఁ , బరమ కుపితుండై, పాదఘాతంబున భూమిపగుల, వేగంబునంబోయెను. అని, తాత్పర్యము.

గజాంశ్చ సగజారోహాన్ సరథాన్ రథినస్తదా
జఘాన హనుమాన్ ధీమాన్ రాక్షసాంశ్చ పదాతిగాన్. ౨౩

టీక॥ తదా=అప్పుడు ; ధీమాన్=బుద్ధిమంతుండగు; హనుమాన్= హనుమంతుండు; సగజారోహాన్= మావటీలతోఁగూడిన; గజాంశ్చ= ఏనుంగులను; సరథాన్=రథములతోఁగూడిన; రథినః=రథికులను; పదాతిగాన్=కాల్బరయిన; రాక్షసాంశ్చ=రాక్షసులను; జఘాన=కొట్టెను.

అప్పుడు, బుద్ధిమంతుండగు హనుమంతుండు, ఆయశ్వకర్ణవృక్షంబుచే, ఏనుంగులను మావటీలను రథంబులను రథికులను గాలిబంటులను, ఇట్లు పెక్కు రాక్షసులఁ జూర్ణముగావించెను.

అని, తాత్పర్యము.

తమన్తకమివ క్రుద్ధం సమరే ప్రాణహారిణమ్
హనుమన్తమభిప్రేక్ష్య రాక్షసా విప్రదుద్రువుః. ౨౪

టీక॥ సమరే=యుద్ధమునందు; ప్రాణహారిణం= ప్రాణములహరించుచున్నవాఁడును; క్రుద్ధం=కోపించిన ; అన్తకమివ (స్థితం) = యమునివలెనున్నవాఁడునగు ; తం = ఆ ; హనుమంతం = హనుమంతుని ; అభిప్రేక్ష్య=చూచి; రాక్షసాః=రాక్షసులు; విప్రదుద్రువుః=పాఱిరి.

క్రుద్ధుండగు యముఁడై వడినత్యుగ్రుండై, రాక్షసులప్రాణంబులు హరించుచున్నయా హనుమంతుం జూచి, రాక్షసులుభయంబునంబాఱిరి.

అని, తాత్పర్యము.

తమాపతన్తం సంక్రుద్ధం రాక్షసానాం భయావహమ్
దదర్శాకమ్పనో వీరః చుక్రోధ చ ననాద చ. ౨౫

టీక॥ వీరః = పరాక్రమశాలియగు; అకంపనః= అకంపనుఁడు; ఆపతన్తం=వచ్చుచున్న; సంక్రుద్ధం= మిక్కిలియుఁ గోపించినవాఁడును ; రాక్షసానాం=రాక్షసులకు; భయావహం= భయముఁగలిగించుచున్నవాఁడునగు; తం=

ఆహనుమంతుని; దదర్శ = చూచెను. చుక్రోధచ=కోపించెను. ననాదచ= అఱచెను.

పరాక్రమవంతుండగు నకంపనుండు, హనుమంతుండు కుపితుండైనప్పుటయు రాక్షసులందఱు భయంబునం బొందుటయుం జూచి, కోపంబు నొంది, సింహనాదము గావించెను.

అని, తాత్పర్యము.

స చతుర్దశభి ర్బాణైః శితైర్దేహవిదారణైః
నిర్బిభేద హనూమంతం మహావీర్య మకంపనః. ౨౬

టీక॥ సః=ఆ; అకంపనః = అకంపనుఁడు; మహావీర్యం = అధికమయిన పరాక్రమముగల ; హనూమంతం= హనుమంతుని; శితైః = కఱకులయిన వియు; దేహవిదారణైః = దేహము భేదించునవియునగు ; చతుర్దశభిః = పదునాలుగు; బాణైః=బాణములచేత; నిర్బిభేద=భేదించెను.

ఆయకంపనుండు, తీక్ష్ణంబులును మర్మభేదకంబులునగు పదునాలుగు బాణంబులచేత, మహాపరాక్రమశాలియగు హనుమంతుని, నొప్పించెను.

అని, తాత్పర్యము.

స తదా ప్రతివిద్ధస్తు బహ్వీభి శ్శరవృష్టిభిః
హనుమా న్దదృశే వీరః ప్రరూఢ ఇవ సానుమాన్. ౨౭

టీక॥ వీరః= పరాక్రమశాలియగు; సః=ఆ; హనుమాన్ = హనుమంతుండు; తదా=అప్పుడు; బహ్వీభిః = పెక్కులయిన; శరవృష్టిభిః= బాణవర్షములచేత; ప్రతివిద్ధస్తు=కొట్టఁబడినవాఁడయ్యు ; ప్రరూఢః= మొలిచిన వృక్షములుగల; సానుమానివ= పర్వతమువలె, దదృశే=చూడఁబడెను.

మహాపరాక్రమశాలియగు నాహనుమంతుండు, అప్పుడు పెక్కుమార్లు బాణవర్షములచేనొప్పింపఁబడినవాఁడయ్యు వృక్షంబులతోఁగూడిన పర్వతంబుకరణి నిశ్చలుండైయుండెను.

అని, తాత్పర్యము.

విరరాజ మహాకాయో మహావీర్యో మహామనాః
పుష్పితాశోకసంకాశో విధూమఇవ పావకః. ౨౮

టీక॥ మహాకాయః = పెద్దమేనుగలవాఁడును; మహావీర్యః = అధికమయినపరాక్రమము గలవాఁడును ; మహామనాః = పూజ్యమయినమనస్సుగలవాఁడు నగు; సః (అధ్యాహృతము) = ఆహనుమంతుఁడు ; పుష్పితాశోకసంకాశః = పూచిన యశోకవృక్షముతో సమానుఁడై; విధూమః = పొగలేని; పావకఇవ = అగ్నిహోత్రమునుబలె; విరరాజ = ప్రకాశించెను.

మహాకాయుండును మహాపరాక్రమశాలియు మహాధైర్యుండునగునాహనుమంతుండు, పుష్పించినయశోకవృక్షమువలెర క్తవర్ణుఁడై, పొగలేకయుండు చుండునగ్నిహోత్రమువలెఁ, దేజరిల్లుచుండెను. అని, తాత్పర్యము.

తతోన్యం వృక్ష ముత్పాట్య కృత్వా వేగ మనుత్తమం
శిరస్యభిజఘానాశు రాక్షసేంద్ర మకంపనమ్. ౨౯

టీక॥ తతః = అంత; సః (అధ్యాహృతము) = ఆహనుమంతుఁడు ; అన్యం = ఇతరమయిన; వృక్షం = చెట్టును; ఉత్పాట్య = పెల్లగించి; అనుత్తమం = తనకన్న శ్రేష్ఠములేని; వేగం = వేగమును; కృత్వా = చేసి; ఆశు = శీఘ్రముగా; రాక్షసేంద్రం = రాక్షసశ్రేష్ఠుఁడగు; అకంపనం = అకంపనుని; శిరసి = తలయందు; అభిజఘాన = కొట్టెను.

అంత, నాహనుమంతుండు, మఱియొకవృక్షముఁ బెకలించి , మహావేగంబుఁబూని, శీఘ్రంబున , రాక్షసోత్తముఁడగునాయకంపనునిశిరస్సునం గొట్టెను. అని, తాత్పర్యము.

స వృక్షేణ హత స్తేన సక్రోధేన మహాత్మనా
రాక్షసో వానరేంద్రేణ పపాతచ మమారచ. ౩౦

టీక॥ సః = ఆ; రాక్షసః = అకంపనుఁడు; సక్రోధేన = కోపముతోఁగూడిన; మహాత్మనా = అధికమయినపరాక్రమముగల; వానరేంద్రేణ = వానరశ్రేష్ఠుఁడగు; తేన = ఆహనుమంతునిచేత; వృక్షేణ = చెట్టుచేత; హతః = కొట్టఁబడినవాఁ

ద్రైః పపాత చ=పడెను. మమార చ=చచ్చెను.

ఆయకంపనుండు, మహాపరాక్రమశాలియగు నాహనుమంతునిచేఁ బరమకోపంబున, వృక్షంబుచే హతుండై, నేలంబడి మృతినొందెను.

అని, తాత్పర్యము.

తం దృష్ట్వా నిహతం భూమౌ రాక్షసేంద్ర మకంపనమ్
వ్యథితా రాక్షసా స్సర్వే క్షితికంప ఇవ ద్రుమాః. ౩౧

టీక॥ రాక్షసాః= రాక్షసులు; సర్వే=అందఱును; భూమౌ= నేలయందు; నిహతం=కొట్టఁబడిన ; తం=ఆ; రాక్షసేంద్రం=రాక్షసశ్రేష్ఠుఁడగు; అకంపనం=అకంపనునిః; దృష్ట్వా= చూచి; క్షితికంపే=భూకంపమునందు ; ద్రుమాఇవ = వృక్షములవలె; వ్యథితాః=పీడితులయిరి.

రాక్షసులందఱు , అట్లు రాక్షసశ్రేష్ఠుఁడగు నకంపనుండు నిహతుండై నేలం బడుటను జూచి, భూకంపము గలిగినప్పుడు వృక్షములు చలించునట్లు, చిక్కిలియు మిక్కిలి యు వ్యథితులయిరి. అని, తాత్పర్యము.

త్యక్తప్రహరణా స్సర్వే రాక్షసా స్తే పరాజితాః
లంకా మభియయు స్త్రస్తా వానరై స్తై రభిద్రుతాః. ౩౨

టీక॥ తే=ఆ; రాక్షసాః = రాక్షసులు; సర్వే=అందఱును; పరాజితాః=అపజయమును బొందినవారలయి; త్యక్తప్రహరణాః= విడువఁబడిన యాయుధములుగలవారలయి; తైః=ఆ; వానరైః= వానరులచేత; అభిద్రుతాః=తఱుమఁబడినవారలయి; త్రస్తాః=భయపడినవారలై; లంకాం=లంకనుగూర్చి; అభియయుః=పోయిరి.

ఆరాక్షసులందఱు, నట్లు పరాజయముఁ బొంది, యాయుధములు విడిచి, యావానరులు వెంబడించి తఱుమఁ బరమభీతులయి, యాయుధంబులు పాఱవైచి, లంకకుం బరువెత్తిరి.

అని, తాత్పర్యము.

తే ముక్తకేశా స్సంభ్రాన్తా భగ్నమానాః పరాజితాః
స్రవ చ్ఛ్రమజలై రంగై శ్శ్వసన్తో విప్రదుద్రువుః. ౩౩

టీక॥ తే=ఆరాక్షసులు; ముక్తకేశాః = విడువఁబడిన వెండ్రుకలుగలవారలయి;సంభ్రాంతాః=తొట్రుపాటునొందినవారలయి; భగ్నమానాః=భంగమునొందిన యహంకారముగలవారలయి; పరాజితాః=అపజయమునొందినవారలయి; స్రివచ్ఛ్రమజలైః=కాఱుచున్న చెమటనీళ్లుగల;అంగైః=అవయవములతో;శ్వసంతః=ఊర్పులువుచ్చుచు; విప్రదుద్రువుః=పాఱిరి.

ఆరాక్షసులు, తలవిరియఁబోసికొని, సంభ్రాంతులయి మానంబువిడిచి, పరాజితులయి, దేహమంతయుఁజెమటగాఱ, నూర్పులువుచ్చుచు, నతివేగంబునంబరుగెత్తిరి.అని, తాత్పర్యము.

అన్యోన్యం ప్రమమంథు స్తే వివిశు ర్నగరం భయాత్
పృష్ఠత స్తే సుసమ్మూఢాః ప్రేక్షమాణా ముహుర్ముహుః. ౩౪

టీక॥ తే=ఆరాక్షసులు;సుసమ్మూఢాః= మిక్కిలియు మోహమునొందినవారలయి;అన్యోన్యం= ఒండొరులను; ప్రమమంథుః=కొట్టుకొనిరి. తే=ఆరాక్షసులు;భయాత్=భయమువలన; పృష్ఠతః = వెనుకను;ముహుర్ముహుః=మాటిమాటికి;ప్రేక్షమాణాః=చూచుచు;నగరం=పట్టణమును;వివిశుః=ప్రవేశించిరి.

ఆరాక్షసులు,పరాజయంబుగలుగుటంజేసి, మూఢులయి, యొండొరులంగొట్టుకొనుచు, భయంబునమాటిమాటికి వెనుకకుఁ దిరిగిచూచుచు, లంకాపురింబ్రవేశించిరి. అని,తాత్పర్యము.

తేషు లంకాం ప్రవిష్టేషు రాక్షసేషు మహాబలాః
సమేత్య హరయ స్సర్వే హనుమంత మపూజయన్. ౩౫

టీక॥ తేషు=ఆ; రాక్షసేషు= రాక్షసులు; లంకాం=లంకాపురిని ; ప్రవిష్టేషు= ప్రవేశించినవారలుకాఁగా ; మహాబలాః=అధికమయినబలముగల ; హరయః=వానరులు; సర్వే=అందఱును; సమేత్య=చేరి; హనుమంతం=హనుమంతుని ; అపూజయన్ = పూజించిరి.

ఆరాక్షసులందఱు లంకకుఁబోయినపిమ్మట, మహాబలశాలులగువానరులం




దయుంచేసి, హనుమంతునింబూజించిరి. అని, తాత్పర్యము.

సోఽపి ప్రహృష్ట స్తాన్ సర్వాన్ హరీన్ ప్రత్యభిపూజయత్
హనుమాన్ సత్త్వసంపన్నో యథార్హ మనుకూలతః. ౩౬

టీక॥ సత్త్వసంపన్నః = బలముతోఁగూడిన; సః = ఆ; హనుమానపి = హనుమంతుండును; ప్రహృష్టః = సంతోషించినవాఁడై; తాన్ = ఆ; హరీన్ = వానరులను; సర్వాన్ = అందఱను; యథార్హం = యథాయోగ్యముగా; అనుకూలతః = అనుకూలముగా; ప్రత్యభిపూజయత్ = బదులుపూజించెను.

బలసంపన్నుండగు హనుమంతుండు, సంతుష్టుండై, "మీసాహాయ్యంబుననే నాకుజయంబుగలిగినదిగాని వేఱుగాదు" అనుమొదలగుమాటలచే, ఆవానరుల నందఱను, యథాయోగ్యంబుగా, బదులుపూజించెను.

అని, తాత్పర్యము.

వినేదుశ్చ యథాప్రాణం హరయో జితకాశినః
చకర్షుశ్చ పునస్తత్ర సప్రాణానపి రాక్షసాన్. ౩౭

టీక॥ జితకాశినః = జయముచేఁబ్రకాశించునట్టి; హరయః = వానరులు; యథాప్రాణం = తమబలమునతిక్రమింపక; వినేదుశ్చ = అఱచిరియు. పునః = మఱల; తత్ర = అచ్చటికి; సప్రాణాన్ = బలముతోఁగూడిన; రాక్షసానపి = రాక్షసులను; చకర్షుశ్చ = ఈడ్చిరియు.

జయలక్ష్మీవిరాజమానులగువానరులు, హనుమంతుండకంపనుని వధించిన సంగతియెల్లరకుం దెలుపఁ, దమబలంబుకొలఁది, సింహనాదంబులుగావించిరి; ఆసింహనాదములకు, బలవంతులగు రాక్షసు లదిరిపడిరి.

అని, తాత్పర్యము.

స వీరశోభా మభజన్మహాకపి
స్సమేత్య రక్షాంసి నిహత్య మారుతిః
మహాసురం భీమ మమిత్ర నాశనం
యథైవ విష్ణుర్బలినం చమూముఖే. ౩౮







టీక॥ చమూముఖే = సేనాముఖమునందు; సః = ఆ; మారుతిః = వాయుపుత్రుండగు; మహాకపిః = హనుమంతుండు; సమేత్య = చేరి; రక్షాంసి = రాక్షసులను; నిహత్య = వధించి; భీమం = భయంకరుండును; అమిత్రనాశనం = శత్రువులనశింపఁజేయువాఁడును; బలినం = అధికమయిన బలముగలవాఁడునగు; మహాసురం = కైటభాసురుని; నిహత్య (అధ్యాహృతము) = వధించి; విష్ణుర్యథైవ = విష్ణుదేవుఁడువలె; శ్రియా = సిరిచేత; అభజత్ = పొందెను.

వాయుదేవుని కుమారుండగు నా హనుమంతుండు, అట్లు రాక్షససంహారంబు గావించి, భయంకరుండునుశత్రుసంహారకుండును మహాబలుండునగు కైటభాసురునివధించిన మహావిష్ణువుంబోలె, సేనాముఖంబున, సిరిలక్ష్మిపిరాజమానుండై యెంతయు వెలుఁగుచుండెను. అని, తాత్పర్యము.

అపూజయన్ దేవగణా స్తదా కపిం
స్వయంచ రామోతిబలశ్చ లక్ష్మణః
తథైవ సుగ్రీవముఖాః ప్లవంగమా
విభీషణశ్చైవ మహాబల స్తథా. ౩౯

టీక॥ తదా = అప్పుడు; దేవగణాః = దేవసమూహములు; కపిం = హనుమంతుని; అపూజయన్ = పూజించినవి. రామం = రాముండు; స్వయంచ = తానును; అపూజయత్ (అధ్యాహృతము) = పూజించెను. అతిబలః = అధికమయినబలముగల; లక్ష్మణశ్చ = లక్ష్మణుఁడును; అపూజయత్ (అధ్యాహృతము) = పూజించెను. తథైవ = అట్లే; సుగ్రీవముఖాః = సుగ్రీవుఁడు మొదలు గాఁగల; ప్లవంగమాః = వానరులు; అపూజయన్ (అధ్యాహృతము) = పూజించిరి. తథా = అట్లు; మహాబలః = అధికమయినబలముగల; విభీషణశ్చైవ = విభీషణుఁడును; అపూజయత్ (అధ్యాహృతము) = పూజించెను.

అప్పుడు, ఆహనుమంతుని, ఆకాశంబునందున్నయున్న దేవతలందఱుఁబూజించిరి; అట్లు రాముండునుమహాబలశాలియగులక్ష్మణుండునుసుగ్రీవప్రభృతులగువానరవీరులును మహాబలుఁడగువిభీషణుండును, హనుమంతు నెంతయుగౌర




వించిరి. అని, తాత్పర్యము,

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
యుద్ధకాండే, షట్పంచాశస్సర్గః.
ఇది, స్పష్టార్థము.
ఇది, పరమార్థచంద్రికాఖ్యానంబగు, శ్రీమద్రామాయణాంధ్ర
వ్యాఖ్యానంబునందు, యుద్ధకాండషట్పంచాశసర్గటీక,
ముగిసినది.

శ్రీ:

సప్తపంచాశసర్గప్రారంభః.

అకంపనవధం శ్రుత్వా క్రుద్ధో వై రాక్షసేశ్వరః
కించిద్దీనముఖ శ్చాపి సచివాం స్తానుదైక్షత. ౧

టీక॥ రాక్షసేశ్వరః = రాక్షసులకుఁ బ్రభువయినరావణుఁడు; అకంపనవధం= అకంపనునివధమును ; శ్రుత్వా=విని; క్రుద్ధః= కోపించినవాఁడై; ("వై" అనునది పాదపూరణార్థము); కించిత్=కొంచెము; దీనముఖశ్చాపి= దైన్యముపొందినముఖముగలవాఁడునై; తాన్=ఆ; సచివాన్ — మంత్రులను; ఉదైక్షత=చూచెను.

రాక్షసనాథుండగు రావణుఁడు, అకంపనుండు వధింపఁబడిన సంగతివిని, కుపితుండై, కొంచెము దైన్యంబునుంబొంది, తనయొద్దనున్నమంత్రులం జూచెను. అని, తాత్పర్యము.

స తు ధ్యాత్వా ముహూర్తం తు మంత్రిభి స్సంవిచార్య చ
తతస్తు రావణః పూర్వదివసే రాక్షసాధిపః. ౨
పురీం పరియయౌ లంకాం సర్వాం గుల్మా నవేక్షితుమ్

టీక॥ సః=ఆ; రాక్షసాధిపః=రాక్షసరాజండగు; రావణస్తు= రావణుండు

ను;ముహూర్తంతు= కొంచెముసేపు మాత్రము;ధ్యాత్వా=ధ్యానించి;మంత్రిభిః=మంత్రులతో;సంవిచార్యచ=ఆలోచించియు;తతస్తు=అంతను;పూర్వదివసే = పూర్వాహ్ణమునందు;గుల్మాన్= సేనావ్యూహములను ; అవేక్షితుం= చూచుటకు;లంకాం = లంకయను;పురీం=పట్టణమును;సర్వాం=అంతను; పరియయౌ=సంచరించెను.

రాక్షసరాజుండగు రావణుండు, కొంచెముసేపు విచారమగ్నుండైయుండి, యంతమంత్రులతో నాలోచించి, పిమ్మటఁ బూర్వాహ్ణంబున లేచి, సేనావ్యూహంబులఁ జూచుటకై, లంకయంతయుఁ దిరిగెను.

అని, తాత్పర్యము.

తాం రాక్షసగణైర్గుప్తాం గుల్మైర్బహుభిరావృతామ్.౩
దదర్శ నగరీం లంకాం పతాకాధ్వజమాలినీమ్

టీ॥సః(అధ్యాహృతము)= ఆరావణుఁడు;రాక్షసగణైః= రాక్షసులసమూహములచేత; గుప్తాం=రక్షింపఁబడినదియు; బహుభిః=పెక్కులయిన; గుల్మైః=సేనావ్యూహములచేత; ఆవృతాం = కప్పఁబడినదియు;పతాకాధ్వజమాలినీం=చిహ్నములువ్రాసినటెక్కెములయొక్కయు వట్టిటెక్కెములయొక్కయుఁబఙ్క్తులు గలదియునగు; తాం=ఆ;లంకాం = లంకయను;నగరీం=పట్టణమును;దదర్శ=చూచెను.

ఆరావణుఁడు, రాక్షససమూహంబులచేరక్షింపఁ బడుచున్నదియుఁ బెక్కు సేనా వ్యూహములతోఁ గూడినదియు రాజ చిహ్నంబులువ్రాసిన టెక్కెములతోను వట్టిటెక్కెములతోను ఒప్పుచున్నదియునగు, లంకాపురినంతయుంజూచెను. అని, తాత్పర్యము.

రుద్ధాంతు నగరీం దృష్ట్వా రావణో రాక్షసేశ్వరః. ౪
ఉవాచామర్షితః కాలే ప్రహస్తం యుద్ధకోవిదమ్

టీ॥ రాక్షసేశ్వరః = రాక్షసులకుఁబ్రభువైన; రావణః= రావణుఁడు; రుద్ధాం= ముట్టడింపఁబడిన; నగరీం=లంకాపురిని; దృష్ట్వాతు= చూచినంతనె; అమర్షితః=కుపితుండై; కాలే=యుక్తకాలమునందు; యుద్ధకోవి

దం=యుద్ధంబులందుఁబండితుండవగు ; ప్రహస్తం=ప్రహస్తునిగూర్చి; ఉవాచ=చెప్పెను.

రాక్షసరాజుండగు రావణుండు, లంకఁజుట్టును వానరులు ముట్టడించియుండుటనుజూచి, కుపితుండై, సభామంటపమునకువచ్చి, యుద్ధంబునం బండితుండగు ప్రహస్తుఁజూచి, యిట్లని, చెప్పెను. అని, తాత్పర్యము.

పురస్య శ[illegible]సైన్యస్య సహసా పీడితస్య వా. ౫
నాన్యయుద్ధాత్ప్రపశ్యామి మోక్షం యుద్ధవిశారద

టీ॥ యుద్ధవిశారద = యుద్ధమునందుఁ బండితుండవగు ప్రహస్తుఁడా! ఉపరుద్ధస్య=సమీపంబున శత్రుసైన్యనివేశంబుగలదియు; సహసా = తటాలున; పీడితస్య వా= పీడింపఁబడినదియు నగు; పురస్య = పట్టణముయొక్క; మోక్షం=విడుదలను ; అన్యయుద్ధాత్ = ఇతరుల యుద్ధమువలన; న ప్రపశ్యామి= చూడను.

యుద్ధపండితుండవగు ప్రహస్తుఁడా! శత్రుసైన్యంబులు తటాలునవచ్చి ముట్టడించి పీడింపుచుండు పట్టణమును విడిపించుటకు, ఇతరులెంత యుద్ధముచేసినను, అగునని, నాకుఁదోఁచదు.

అని, తాత్పర్యము.

అహం వా కుంభకర్ణో వా త్వం వా సేనాపతి ర్మమ. ౬
ఇంద్రజిద్వా నికుంభో వా వహేయు ర్భార మీదృశమ్

టీ॥ అహం వా=నేను గాని ; కుంభకర్ణో వా=కుంభకర్ణుండు గాని; మమ=నాయొక్క; సేనాపతిః= సేనానాయకుండవగు; త్వం వా= నీవు గాని; ఇంద్రజిద్వా=ఇంద్రజిత్తు గాని ; నికుంభో వా=నికుంభుఁడు గాని ; ఈదృశం=ఇట్టి; భారం=బరువును;వహేయుః=మోయుదురు.

ఇట్టికార్యమును, నేనుగాని, కుంభకర్ణుండుగాని, నాసేనానాయకుండవగునీవుగాని, యింద్రజిత్తుగాని నికుంభుఁడుగాని, సాధింపవలెనుగాని, యితరులచేతఁగాదు.

అని, తాత్పర్యము.

స త్వం బల మత శ్శీఘ్ర మాదాయ పరిగృహ్యచ. ౭
విజయా యాభినిర్యాహి యత్ర సర్వే వనౌకసః

టీక॥ అతః=ఇందువలన; సః=అట్టి; త్వం=నీవు; శీఘ్రం=శీఘ్రముగా; బలం=సేనను; ఆదాయ=తీసికొని; పరిగృహ్య=వెంటఁబెట్టుకొని; యత్ర=ఎచ్చట; వనౌకసః=వానరులు; సర్వే=అందఱును; సంతి(అధ్యాహృతము)=ఉన్నారో; తత్ర(అధ్యాహృతము)=అచ్చటికి; విజయాయ=గెలుచుటకొఱకు; అభినిర్యాహి=వెడలుము.

ఇందువలన, నట్టిమహాబలసంపన్నుఁడవగునీవు, శీఘ్రంబున సేనను వెంటఁబెట్టుకొని, యావానరులుండుస్థలంబునకుఁబోయి, విజయంబునొందుము.

అని, తాత్పర్యము.

నిర్యాణా దేవ తే నూనం చపలా హరివాహినీ. ౮
నదతాం రాక్షసేంద్రాణాం శ్రుత్వా నాదం ద్రవిష్యతి

టీక॥ హరివాహినీ = వానరసేన; తే=నీయొక్క; నిర్యాణా దేవ= వెడలుటవలననె; చపలా=చలించినదై; నదతాం = అఱచుచున్న; రాక్షసేంద్రాణాం = రాక్షసశ్రేష్ఠులయొక్క; నాదం=ధ్వనిని; శ్రుత్వా=విని; ద్రవిష్యతి=పాఱఁగలదు.

నీవు, యుద్ధంబునకు వెడలినంతనె, చపలులగు నావానరులందఱు, రాక్షసోత్తములుగావించు సింహనాదధ్వను లనువిని, భయంబునంబాఱఁగలరు.

అని, తాత్పర్యము.

చపలా హ్యవినీతాశ్చ చలచిత్తాశ్చ వానరాః. ౯
న సహిష్యంతి తే నాదం సింహనాద మివ ద్విపాః

టీక॥ చపలాః=చంచలులును; అవినీతాశ్చ=శిక్షింపఁబడనివారలును; చలచిత్తాశ్చ=చంచలమయినమనస్సుగలవారలునగు; వానరాః=వానరులు; తే = నీయొక్క; నాదం = ధ్వనిని; ద్విపాః=ఏనుంగులు; సింహనాదమివ= సింహముయొక్కధ్వనినివలె; నసహిష్యంతి = ఓర్వఁజాలరు.

ఏనుంగులు సింహగర్జనమును వినిన సహింపంజాలనట్లు, చంచలులును యుద్ధస్థితులనొందని వారలును జితస్థైర్యములేనివారలును గు వానరులు, నీకంఠధ్వనిని, సహింపంజాలరు.

అని, తాత్పర్యము.

విద్రుతేచ బలే తస్మిన్ రామస్సౌమిత్రిణా సహ । ౧౦
అవశస్తే నిరాలంబః ప్రహస్త వశమేష్యతి

టీక॥ ప్రహస్త = ప్రహస్తుఁడా! తస్మిన్=ఆ; బలే= వానరసేన; విద్రుతేచ=పరుగెత్తఁగానే; రామః = రాముఁడు; సౌమిత్రిణాసహ = లక్ష్మణునితోఁగూడ; అవశః = ప్రభుత్వములేనివాఁడై; నిరాలంబః = ఆధారములేనివాఁడై; తే=నీయొక్క; వశం = అధీనతను; ఏష్యతి=పొందఁగలఁడు.

ప్రహస్తుఁడా! అట్లు వానరసేనయంతయుఁ బాఱిపోయిన పిమ్మట, రాముండును లక్ష్మణుండును, దమమాట వినువారెవ్వరును లేమింజేసి, నిరాలంబులయి, నీచేతంజిక్కుదురు.

అని, తాత్పర్యము.

ఆపత్సంశయితా శ్రేయో నతు నిస్సంశయీకృతా. ౧౧

టీక॥ సంశయితా = సందేహింపఁబడిన; ఆపత్=ఆపద; శ్రేయః = మేలు. నిస్సంశయీకృతాతు = నిస్సందేహముగాఁ జేయఁబడిన యాపదమాత్రము; న(శ్రేయః)=మేలుగాదు.

అయితే, "యుద్ధముగావించిన జయమే వచ్చుననినియమము లేదె; మరణంబునుంగలుగును; కావున, దానిం గావింపకుండుటయే మేలు" అనిచెప్పుదువు; మనమిప్పుడు, యుద్ధముగావింపకున్నను, శత్రువులు మనల వధింపకవిడువరు; కావున, యుద్ధంబుగావింపకున్న మరణంబుగలుగుట నిశ్చితము; యుద్ధంబుగావించినచో, మరణమే కలుగుననినిశ్చయము లేదు; కావున, యుద్ధము చేయకుండుటకన్న యుద్ధము సేయుటమంచిది.

అని, తాత్పర్యము.

ప్రతిలోమానులోమం వా యద్వా నో హ్యహితే హితమ్

టీక॥ ప్రతిలోమానులోమం వా=విరుద్ధమయిన దానిఁగాని యనుకూలమయినదానిఁగానిః యద్వా=దేనిఁగాని; త్వం(అధ్యాహృతము) = నీవు;మన్యసే=తలంతువో; తత్ (అధ్యాహృతము)=అది;నః=మాకు; హితం = ఇష్టము.

నేనిప్పుడుచెప్పినదానికి విరుద్ధముగఁగానియనుకూలముగఁగాని , నీవేమని యభిప్రాయపడుచున్నావో, అదిమాకుసమ్మతము;దానిం జెప్పుము. అని, రావణుండు,ప్రహస్తునితోఁ జెప్పెను.

అని, తాత్పర్యము.

రావణేనైవ ముక్తస్తు ప్రహస్తో వాహినీపతిః. ౧౨
రాక్షసేంద్ర మువాచే ద మసురేంద్ర మివోశనా

టీక॥వాహినీపతిః = సేనానాయకుఁడగు;ప్రహస్తః=ప్రహస్తుఁడు;రావణేన=రావణునిచేత;ఏవం=ఇట్లు;ఉక్తస్తు=చెప్పఁబడినవాఁడైనంతనె; రాక్షసేంద్రం= రాక్షసేశ్వరుఁడగురావణునిగూర్చి;ఉశనా = శుక్రుఁడు;అసురేంద్రమివ=అసురరాజునుగూర్చినవలె; ఇదం=ఈమాటను;ఉవాచ=చెప్పెను.

సేనానాయకుండగు ప్రహస్తుఁడు, రావణుండుచెప్పినమాటనువిని,శుక్రాచార్యుఁడు అసురరాజుతోఁజెప్పినట్లు, రాక్షసరాజుండగు రావణునితో, నిట్లని,చెప్పెను. అని,తాత్పర్యము.

రాజ న్మంత్రితపూర్వం నః కుశలై స్సహ మంత్రిభిః. ౧౩
వివాదశ్చాపి నో వృత్త స్సమవేక్ష్య పరస్పరమ్

టీక॥రాజన్ = రాక్షసరాజుండవగురావణుఁడా! ఇదం (అధ్యాహృతము)=ఇది;నః(అస్మాభిః)= మాచేత;కుశలైః=సమర్థులగు; మంత్రిభిస్సహ= మంత్రులతోఁగూడ;మంత్రితపూర్వం= మున్నాలోచింపఁబడినది. పరస్పరం=ఒండొరులను; సమవేక్ష్య=చూచుకొనియు నః=మాకు;వివాదశ్చాపి=జగడమును; వృత్తః=కలిగినది.

రాక్షసరాజుండవగు రావణుఁడా! ఈసంగతి, మున్ను సమర్థులగుమంత్రులతోఁగూడ నాలోచించినవిషయమెక

దా! దీనిఁగుఱించియో, మాకు, మతభేదముగలిగి, జగడముగూడనైనది. అని, తాత్పర్యము.

ప్రదానేనతు సీతాయా శ్శ్రేయో వ్యవసితం మయా. ౧౪
అప్రదానే పున ర్యుద్ధం దృష్ట మే తత్త్రైవ నః

టీక॥ మయా = నాచేత; సీతాయాః=సీతయొక్క; ప్రదానేనతు= ఇచ్చుటచేతమాత్రము;శ్రేయః = మేలు;వ్యవసితం = నిశ్చయింపఁబడినది. అప్రదానేపునః = ఇవ్వకుండుటయందుమాత్రము;యుద్ధం=యుద్ధము; స్యాత్ (అధ్యాహృతము)= కలుగును.ఏతత్=ఇది;నః (అస్మాభిః)= మాచేత; తత్రైవ=అక్కడనే; దృష్టం = చూడఁబడినది.

సీతనిచ్చినచో మేలుగలుగునని నేను నిశ్చయించియేయుంటిని ; సీతనివ్వనిచో , యుద్ధంబుగలుగునను నీసంగతి మున్నుమాకుఁదెలిసినదే.

అని, తాత్పర్యము.

సోహం దానైశ్చ మానైశ్చ సతతం పూజిత స్త్వయా. ౧౫
సాంత్వైశ్చ వివిధైః కాలే కిం నకుర్యాం ప్రియం తవ

టీక॥ త్వయా=నీచేత; దానైశ్చ= ఇచ్చుటలచేతను;మానైశ్చ = గౌరవించుటలచేతను; వివిధైః = నానావిధములయిన;సాంత్వైః = మంచిమాటలచేతను;సతతం=ఎల్లప్పుడును ; పూజితః=పూజింపఁబడిన; సః = అట్టి; అహం=నేను; కాలే = యుక్తకాలమునందు;తవ=నీకు;కిం = ఏమి; ప్రియం=ఇష్టమును ; నకుర్యాం = చేయను?

నీచేత, దానంబులను సమ్మానంబులను సాంత్వవచనంబులను , నానావిధంబులనెల్లప్పుడును బూజితుండగు నట్టినేను, కాలమువచ్చినప్పుడు , నీకుఁబ్రియంబగుకార్యమును జేయఁజేయను?ఏదిగానిగావించెదను.

అని, తాత్పర్యము,

నహి మే జీవితం రక్ష్యం పుత్రదారధనాని వా. ౧౬

త్వం పశ్య మాం జహాషం తం త్వదర్థం జీవితం యుధి

టీక॥ మే=నాకు; జీవితం= ప్రాణము; నరక్ష్యం=కాపాడదగినది గాదు. పుత్రదారధనానివా= కొడుకులుగాని భార్యగాని ధనములుగాని ; నరక్ష్యాణి (అధ్యాహృతము) = రక్షింపదగినవికావు. త్వం=నీవు; త్వదర్థం = నీకొఱకు; యుధి = యుద్ధమునందు ; జీవితం=ప్రాణమును;జహాషంతం = విడువఁగోరుచున్న;మాం= నన్ను; పశ్య=చూడుము.

నాకు, ప్రాణమును కొడుకులను భార్యలను ధనములను రక్షించుకొనవలసినదిలేదు ; నీకార్యము గావించుటయొకటియె నాకుఁ గావలసినది;ఇదిగో నీకొఱకు యుద్ధమునందుఁ, ప్రాణమును గూడ విడువఁ గోరెదను జూడుము. అని, ప్రహస్తుఁడు, రావణునితోఁ జెప్పెను. అని, తాత్పర్యము.

ఏవ ముక్త్వాతు భర్తారం రావణం వాహినీపతిః. ౧౭
ఉవాచేదం బలాధ్యక్షా౯ ప్రహస్తః పురత స్థ్సితా౯

టీక॥వాహినీపతిః = సేనానాయకుఁడగు; ప్రహస్తః=ప్రహస్తుఁడు; భర్తారం=ప్రభువైన; రావణం= రావణునిగూర్చి;ఏవం= ఇట్లు;ఉక్త్వాతు= చెప్పినంతనె; పురతః= ముందట; స్థితా౯ =ఉన్న; బలాధ్యక్షా౯= సేనాధ్యక్షులనుగూర్చి; ఇదం = ఈమాటను; ఉవాచ=చెప్పెను.

సేనానాయకుఁడగు ప్రహస్తుఁడు రాక్షసరాజుఁడగు రావణునితో నీ ప్రకారంబునంజెప్పి , తనముందటనున్న సేనాధ్యక్షులంజూచి, యీమాటంజెప్పెను. అని, తాత్పర్యము.

సమానయత మే శీఘ్రం రాక్షసానాం మహద్బలమ్. ౧౮

టీక॥మే= నాయొక్క; రాక్షసానాం=రాక్షసులయొక్క ; మహత్= గొప్పదగు; బలం = సైన్యమును; శీఘ్రం=శీఘ్రముగా ; సమానయత = తెండు.

అనంతంబగునా రాక్షససేనను, శీఘ్రముగాఁ దీసికొనిరండు.

అని, తాత్పర్యము.

మద్వ్యాశనివేగేన హతానాం చ రణాజిరే
అద్య తృప్యంతి మాంసాదాః పక్షిణః కాననౌకసామ్. ౧౯

టీక॥అద్య = ఇప్పుడు;రణాజిరే= యుద్ధభూమియందు; మద్వ్యాశనివేగేన= వజ్రాయుధములవంటినాబాణములవేగముచేత; హతానాం=చంపఁబడినవారలగు;కాననౌకసాం=వానరులకు, వానరులచేత ననుట; మాంసాదాః=మాంసమునుభక్షించునట్టి; పక్షిణః=పక్షులు;తృప్యంతి = తృప్తిఁబొందఁగలవు.

ఇప్పుడు, మాంసభక్షకంబులగు పక్షులు,యుద్ధభూమియందు, వజ్రములవంటినాబాణములచేవధింపఁబడినవానరులమాంసములను దనివిదీరందిని, తృప్తిఁబొందఁగలవు.అని,ప్రహస్తుండుసేనాధ్యక్షులతోఁజెప్పెను.

అని, తాత్పర్యము.

ఇత్యుక్తాస్తే ప్రహస్తేన బలాధ్యక్షాః కృతత్వరాః
బలముద్యోజయామాసుస్తస్మిన్ రాక్షసమందిరే. ౨౦

టీక॥తే=ఆ;బలాధ్యక్షాః= సేనాధ్యక్షులు;ప్రహస్తేన=ప్రహస్తుఁచేత;ఇతి=అట్లు;ఉక్తాః = చెప్పఁబడినవారలయి;కృతత్వరాః=చేయఁబడినత్వరగలవారలయి;తస్మిన్ = ఆ; రాక్షసమందిరే=రాక్షసులకుగృహమయిన లంకానగరమునందు;బలం = సైన్యమును;ఉద్యోజయామాసుః=దూర్చిరి.

ఆసేనాధ్యక్షులు,ప్రహస్తుఁడుచెప్పినమాటనువిని,అతిత్వరగా,నాలంకానగరంబున,రాక్షససేనలంగూర్చిరి.

అని, తాత్పర్యము.

సా బభూవ ముహూర్తేన తిగ్మనానావిధాయుధైః
లంకా రాక్షసవీరైస్తైర్గజైరివ సమాకులా. ౨౧

టీక॥సా=ఆ;లంకా = లంకాపురి; ముహూర్తేన=స్వల్పకాలముచేత; గజైరివ(స్థితైః)=ఏనుంగులువలెనున్నట్టి; తిగ్మనానావిధాయుధైః=తీక్ష్ణములయిననానావిధాయుధములుగల; తైః=ఆ; రాక్షసవీరైః = రాక్షసవీరులచేతను

మాకులా=నిండినది; బభూవ = అయ్యెను.

అంతముహూర్తమాత్రంబున, నాలంకాపురియంతయు, మత్తగజాకారులనుదీక్ష్ణములగు నానావిధాయుధంబులధరించినవారలునగు రాక్షసవీరులచే నిండినదయ్యె. అని, తాత్పర్యము.

హుతాశనం తర్పయతాం బ్రాహ్మణాంశ్చ నమస్యతామ్
ఆజ్యగంధప్రతివహ స్సురభి ర్మారుతో వవౌ. ౨౨

టీక॥ హుతాశనం=అగ్నిహోత్రమును; తర్పయతాం=తృప్తినొందించువారలయొక్కయు; బ్రాహ్మణాన్ = బ్రాహ్మణులను; నమస్యతాంచ= పూజించువారలయొక్కయు ; ఆజ్యగంధప్రతివహః=నేతివాసననువహించునదియు; సురభిః= సుగంధముగలదియునగు; మారుతః=వాయువు; వవౌ=వీచెను.

అప్పుడు, రాక్షసవీరులు, అగ్నిహోత్రంబున జయావహంబులగు హోమంబులు సేయుటవలనను, బ్రాహ్మణుల గంధపుష్పాక్షతాదులఁబూజించుటవలనను, అచ్చటవాయువు , ఆజ్యగంధముతోను పుష్పాదిగంధముతోనుంగూడిమనోహరంబుగావీచినది.

అని, తాత్పర్యము.

స్రజశ్చ వివిధాకారా జగృహు స్త్వభిమంత్రితాః
సంగ్రామసజ్జా స్సంహృష్టా ధారయన్ రాక్షసా స్తదా. ౨౩

టీక॥ తదా= అప్పుడు; సంగ్రామసజ్జాః = యుద్ధసన్నద్ధులగు; రాక్షసాః=రాక్షసులు;సంహృష్టాస్తు =సంతోషించినవారలై యె ; అభిమంత్రితాః=అభిమంత్రింపఁబడిన ; వివిధాకారాః= నానావిధములయినయాకారములుగల; స్రజశ్చ= పుష్పమాలికలను ; జగృహుః=తీసికొనిరి. ధారయన్ (అధ్యాహృతము)=ధరించిరి.

అప్పుడు యుద్ధసన్నద్ధులగురాక్షసులు సంతుష్టులయి , విజయప్రదంబగునటులనభిమంత్రితంబులగు నానావిధములయినపుష్పమాలికలందీసికొని, ధరించిరి. అని, తాత్పర్యము.

సధనుష్కాః కవచినో వేగా దాప్లుత్య రాక్షసాః
రావణం ప్రేక్ష్య రాజానం ప్రహస్తం పర్యవారయన్. ౨౪

టీక॥ సధనుష్కాః = ధనుస్సులతోఁగూడినవారలును; కవచినః = కవచములుగలవారలునగు ; రాక్షసాః= రాక్షసులు; వేగాత్ =వేగమువలన; ఆప్లుత్య=వచ్చి; రాజానం= రాక్షసనాథుఁడగు; రావణం = రావణుని; ప్రేక్ష్య=చూచి; ప్రహస్తం = ప్రహస్తుని; పర్యవారయన్=పరివేష్టించిరి.

రాక్షసవీరులుధనుస్సులను గవచంబులనుధరియించి, రాక్షసరాజుఁడగు రావణునకభివందనంబుగావించి , ప్రహస్తునింబరివేష్టించినిలిచిరి.

అని, తాత్పర్యము.

అథా మంత్ర్యచ రాజానం భేరీ మాహత్య భైరవామ్
ఆరురోహ రథం దివ్యం ప్రహస్త స్సజ్జకల్పితమ్. ౨౫
హయై ర్మహాజవై ర్యుక్తం సమ్యక్సూతసుసంయతమ్
మహాజలదనిర్ఘోషం సాక్షా చ్చంద్రార్కభాస్వరమ్. ౨౬
ఉరగధ్వజదుర్ధర్షం సువరూథం స్వపస్కరమ్
సువర్ణజాలసంయుక్తం ప్రహసంత మివ శ్రియా. ౨౭

టీక॥ అథ=అంతట; ప్రహస్తః= ప్రహస్తుఁడు; రాజానం= రాక్షసరాజుఁడగు రావణుని; ఆమంత్ర్యచ = వీడుకొనియు; భైరవాం= భయంకరమయిన; భేరీం=భేరిని; ఆహత్య = కొట్టించి; దివ్యం=శ్రేష్ఠమును; సజ్జకల్పితం = సిద్ధముగాఁజేయఁబడినదియు ; మహాజవైః= అధికమయినవేగముగల ; హయైః=గుఱ్ఱములతో; యుక్తం= కూడినదియు; సమ్యక్సూతం - మంచిసారథిగలదియు; సుసంయతం- చక్కఁగాఁగట్టఁబడినదియు ; మహాజలదనిర్ఘోషం- మహామేఘముయొక్క ధ్వనివంటిధ్వనిగలదియు; సాక్షాచ్చంద్రార్కభాస్వరం = సాక్షాచ్చంద్రసూర్యులవలె వెలుఁగుచున్నదియు ; ఉరగధ్వజదుర్ధర్షం = సర్పధ్వజముగలదియు యెదిరింప నలవిగానిదియు ; సువరూథం = మంచికప్పుగలదియు; స్వపస్కరం = మంచిచక్రములుగల

దియు; సువర్ణజాలసంయుక్తం= బంగారు కిటికీలతోఁ గూడినదియు; శ్రియా=కాంతిచేత; ప్రహసంతమివ (స్థితం)= పరిహసించుచున్నట్లున్నదియునగు; రథం=రథమును; ఆరురోహ= ఎక్కెను.

అంతఁ, బ్రహస్తుండు, రాక్షసరాజుడగు రావణునిఁ వీడ్కొని, భయంకరాకారంబగు భేరి నివాయింపఁ జేసి, దివ్యంబును యుద్ధసన్నద్ధంబు గావింపంబడినదియు మహావేగంబులగు గుఱ్ఱములు పూన్చినదియు సమర్థుండగు సారథిగలదియు సుబద్ధసంధిబంధమును మహా మేఘగర్జనముఁవంటి ధ్వని గలదియుఁ జంద్రసూర్యులుఁబోలె వెలుంగుచుండునదియు సర్వధ్వజశోభితంబును దుర్ధర్షణంబును మంచికప్పుగలదియుఁ జక్కని చక్రములుగలదియుఁ బంగారు కిటికీలతోఁ గూడి నదియుఁ గాంతిచే నితరపదార్థంబులం జూచి పరిహసించునట్లు చూపట్టుచున్నదియు నగుమహారథము నారోహించెను.

అని, తాత్పర్యము.

తత స్తం రథ మాస్థాయ రావణార్పితశాసనః
లంకాయా నిర్యయౌ తూర్ణం బలేన మహతా వృతః. ౨౮

టీక॥ తతః=అంత; సః=ఆప్రహస్తుఁడు; రావణార్పితశాసనః=రావణునిచేఁ జేయఁబడిన యాజ్ఞ గలవాఁడై; తం=ఆ; రథం=రథమును; ఆస్థాయ=అధిష్ఠించి; మహతా=గొప్పదగు; బలేన=సైన్యముచేత; వృతః= చుట్టఁబడినవాఁడై; తూర్ణం = శీఘ్రముగా; లంకాయాః=లంకాపురినుండి; నిర్యయౌ=వెడలెను.

అంత, నాప్రహస్తుండు, రావణునిచేనాజ్ఞాపింపఁబడినవాఁడైయారథంబు నారోహించి, యనంతంబగు సైన్యముం గూడి, శీఘ్రంబున లంకాపట్టణంబుననుండి వెడలెను. అని, తాత్పర్యము.

తతో దుందుభినిర్ఘోషః పర్జన్యనినదోపమః
వాదిత్రాణాంచ నినదః పూరయన్నివ సాగరమ్. ౨౯
శుశ్రువే శంఖశబ్దశ్చ ప్రయాతే వాహినీపతౌ

టీక॥ తతః=అంత; వాహినీపతౌ=సేనానాయకుఁడగు ప్రహస్తుఁడు; ప్రయాతే=వెడలఁగా; సాగరం=సముద్రమును; పూరయన్నివ(స్థితః)= నిండించుచున్నట్లున్న; పర్జన్యనినదోపమః=మేఘధ్వనితోఁ బోలికగల; దుందుభినిర్ఘోషః=భేరీధ్వనియు; వాదిత్రాణాం=వాద్యములయొక్క; నినదశ్చ = ధ్వనియు; శంఖశబ్దశ్చ=శంఖధ్వనియు; శుశ్రువే=వినఁబడినది.

అంతట, ప్రహస్తుండు వెడలునప్పుడు, మేఘగర్జనంబుఁబోలు భేరీధ్వనియు నానావిధవాద్యంబుల శబ్దమును శంఖధ్వనియు సముద్రంబునుప్పొంగఁజేయునట్లుదిక్కులునిండి చెలంగినవి.

అని, తాత్పర్యము.

నినదంతః స్వరాన్ ఘోరాన్ రాక్షసా జగ్మురగ్రతః। ౩౦
భీమరూపా మహాకాయాః ప్రహస్తస్య పురస్సరాః

టీక॥ ప్రహస్తస్య = ప్రహస్తునియొక్క; పురస్సరాః=ముందునడచునట్టి; భీమరూపాః=భయంకరమయినయాకారముగలవారలును; మహాకాయాః=పెద్దదేహముగలవారలునగు; రాక్షసాః=రాక్షసులు; ఘోరాన్=భయంకరములయిన; స్వరాన్=ధ్వనులను; నినదంతః=చేయుచు; అగ్రతః=ముందట; జగ్ముః=పోయిరి.

ప్రహస్తపురస్సరులగు భయంకరాకారులును మహాకాయులునై నరాక్షసులు, భయంకరధ్వనిగలుగునట్లు, సింహనాదంబులు సేయుచుఁ, బ్రహస్తుని ముందటం బోయిరి.

అని, తాత్పర్యము.

నరాంతకః కుంభహనుః మహానాదః సమున్నతః। ౩౧
ప్రహస్తసచివా హ్యేతే నిర్యయుః పరివార్య తమ్

టీక॥ నరాంతకః= నరాంతకుఁడును; కుంభహనుః= కుంభహనుండును; మహానాదః=మహానాదుండును; సమున్నతః=సమున్నతుండును; ప్రహస్తసచివాః = ప్రహస్తునిమంత్రులయిన; ఏతే=వీరలు; తం=ఆప్రహస్తుని; పరివార్య=పరివేష్టించి; నిర్యయుః=వెడలిరిగదా!

నరాంతకుండును గుంభహనుండును మహానాదుండును సమున్నతుండును ననునీప్రహస్తునిమంత్రులునలువురును, ప్రహస్తునింబరివేష్టించి,నడచిరి.

అని, తాత్పర్యము.

వ్యూఢేనైవ సుఘోరేణ పూర్వద్వారాత్స నిర్యయౌ. ౩౨
గజయూథనికాశేన బలేన మహతా వృతః

టీక॥ సః=ఆప్రహస్తుఁడు; సుఘోరేణ = మిక్కిలియుభయంకరమును; గజయూథనికాశేన= ఏనుంగులసమూహముతోఁసమానమయినదియు; వ్యూఢేనైవ = వ్యూహముదీర్పఁబడినదియు; మహతా=గొప్పదియునగు; బలేన=సైన్యముచేత; వృతః=చుట్టఁబడినవాఁడై;నిర్యయౌ= వెడలెను.

ఆప్రహస్తుండు, వ్యూహములుగాఁదీర్పఁబడినదియుగజసమూహముతోఁసమానమయినదియు మహాభయంకరము నగు నమ్మహాసేనఁగూడి, యుద్ధంబునకు వెడలెను. అని, తాత్పర్యము.

సాగరప్రతిమౌఘేన వృతస్తేన బలేన సః. ౩౩
ప్రహస్తో నిర్యయౌ తూర్ణం కాలాంతకయమోపమః

టీక॥ కాలాంతకయమోపమః = ప్రళయకాలమునందు సమస్తమును నశింపఁజేయునట్టి యమునితోఁ బోలికగల; సః=ఆ;ప్రహస్తః = ప్రహస్తుఁడు;సాగరప్రతిమౌఘేన(సాగరౌఘప్రతిమేన)=సముద్రప్రవాహముతోఁ బోలికగల; తేన=ఆ;బలేన= సైన్యముచేత;వృతః= చుట్టఁబడినవాఁడై ; తూర్ణం=శీఘ్రముగా;నిర్యయౌ = వెడలెను.

ప్రళయకాలమునందు సమస్త ప్రపంచమును నశింపఁజేసెడుయమునింబోలునట్టియాప్రహస్తుండు , సముద్రప్రవాహంబువంటి యమ్మహాసేనంగూడి, శీఘ్రంబునంబోయెను.

అని, తాత్పర్యము.

తస్య నిర్యాణఘోషేణ రాక్షసానాంచ నర్దతామ్. ౩౪
లంకాయాం సర్వభూతాని వినేదు ర్వికృతైస్స్వరైః




టీక॥ తస్య = ఆప్రహస్తునియొక్క యొక్క; నదతాం = అఱచుచున్నట్టి; రాక్షసానాంచ = రాక్షసులయొక్కయు; నిర్యాణఘోషేణ = బయలువెడలుటయందలిధ్వనిచేత; లంకాయాం = లంకయందు; సర్వభూతాని = సమస్తప్రాణులును; వికృతైః = వికారము నొందిన; స్వరైః = ధ్వనులతో; వినేదుః = అఱచినవి.

ఆప్రహస్తుండును ఆ రాక్షసులును బ్రయాణకాలంబున నంగావించిన సింహనాదంబులధ్వనికి, లంకయందలి సమస్తజంతువులును భయపడి, వికృతస్వరంబుగా నఱచినవి.

అని, తాత్పర్యము.

వ్యభ్రే మాకాశ మావిశ్య మాంసశోణితభోజనాః. ౩౫
మండలా న్యపసవ్యాని ఖగా శ్చక్రూ రథం ప్రతి

టీక॥ మాంసశోణితభోజనాః = మాంసము నెత్తురును ఆహారముగాఁ గల; ఖగాః = పక్షులు; వ్యభ్రం = మేఘములేని; ఆకాశం = ఆకాశమును; ఆవిశ్య = పొంది; రథం ప్రతి = రథమును గూర్చి; అపసవ్యాని = ప్రదక్షిణములగు; మండలాని = చుట్టులను; చక్రుః = చేసినవి.

మాంసరక్తాహారంబులగు పక్షులు, మేఘరహితంబగు నాకాశంబునం జేరి, రథంబున కప్రదక్షిణంబుగాఁ జుట్టినవి.

అని, తాత్పర్యము.

వమంత్యః పావకజ్వాలాః శివా ఘోరా వవాశిరే. ౩౬

టీక॥ ఘోరాః = భయంకరములగు; శివాః = నక్కలు; పావకజ్వాలాః = నిప్పుమంటలను; వమంత్యః = క్రక్కుచు; వవాశిరే = అఱచినవి.

నక్కలు, భయంకరాకారంబులు, నోటనగ్నిజ్వాలలు గ్రక్కుచు, నఱచినవి. అని, తాత్పర్యము.

అంతరిక్షా త్పపా తోల్కా వాయుశ్చ పరుషో వవౌ

టీక॥ అంతరిక్షాత్ = ఆకాశంబునుండి; ఉల్కా = కొఱవి; పపాత = ప

డెను. వాయుశ్చ = గాలియు; పరుషః=కఠినమయి; వవౌ=వీచెను.

ఆకాశంబుననుండికొఱవికట్టియవంటి తేజస్సుపడినది; వాయువుపరుషంబుగావీచెను.

అని, తాత్పర్యము.

అన్యోన్య మభిసంరబ్ధా గ్రహాశ్చ న చకాశిరే. ౩౭

టీక॥ గ్రహాశ్చ=చంద్రసూర్యాదిగ్రహములును; అన్యోన్యం=ఒండొరులను; అభిసంరబ్ధాః = ఎదురొఱసినవై; నచకాశిరే=ప్రకాశింపవయ్యె.

చంద్రసూర్యాది గ్రహములునుబరస్పరముయుద్ధముసేయుచు, నెంతమాత్రముప్రకాశింపకుండినవి.

అని, తాత్పర్యము.

మేఘాశ్చ ఖరనిర్ఘోషా రథస్యోపరి రక్షసః
వవృషూ రుధిరం చాస్య సిషిచుశ్చ పురస్సరాన్. ౩౮

టీక॥ మేఘాశ్చ=మేఘములును; ఖరనిర్ఘోషాః= కఠినములయినధ్వనిగలవై; రక్షసః = ప్రహస్తునియొక్క; రథస్యోపరి=రథముమీఁద; రుధిరంచ = నెత్తురునుగూడ; వవృషుః = కురిసినవి. అస్య = ఈప్రహస్తునియొక్క; పురస్సరాన్=ముందునడచువారలను; సిషిచుశ్చ=తడిపినవి.

మేఘములు, పరుషముగాగర్జించుచు, నాప్రహస్తునిరథంబుమీఁద, నతనిముందునడచు వారలుతడియునట్లు, నెత్తురువసగురిసినవి.

అని, తాత్పర్యము.

కేతుమూర్ధని గృధ్రోఽస్య నిలీనో దక్షిణాముఖః
తుద న్నుభయతః పార్శ్వం సమగ్రా మహర త్ప్రభామ్. ౩౯

టీక॥ గృధ్రః=గద్ద; అస్య=ఈప్రహస్తునియొక్క; కేతుమూర్ధని=ధ్వజాగ్రమునందు; దక్షిణాముఖః=దక్షిణపుతట్టుముఖముగలదై; ఉభయతఃపార్శ్వం=రెండుప్రక్కలను; తుదన్=గీఁకుచు; నిలీనః= నిలిచినదై; సమగ్రాం=సమస్తమయిన; ప్రభాం= కాంతిని; అహరత్=హరించెను.

గర్దయొకటి, ప్రహస్తునిధ్వజాగ్రముఁ బునదపక్షిరాధిముఖంబై వ్రాలి, రెండు తెఱఁకలనుముక్కుతోఁగీఱుకొనుచునిలిచెను; దానింజూచి, ప్రహస్తుఁడుముఖకాంతియంతయుఁబీఁకి, వివర్ణముఖుఁడయ్యె. అని, తాత్పర్యము.

సారథే ర్బహుశ శ్చాస్య సంగ్రామ మవగాహతః
ప్రతోదో న్యపత ద్ధస్తా త్సూతస్య హయసాదినః. ౪౦

టీ॥ అస్య=ఈప్రహస్తునియొక్క; బహుశః = పెక్కుమార్లు; సంగ్రామం=యుద్ధమును; అవగాహతః=ప్రవేశించినవాఁడును; సూతస్య = సూతకులంబునంబుట్టినవాఁడును; హయసాదినః=అశ్వగతిచక్కఁగాఁదెలిసినవాఁడును అగు; సారథేః = సారథియొక్క; హస్తాత్=చేతనుండి; ప్రతోదః= ముసకోలు; న్యపతత్=పడెను.

పెక్కుమార్లు యుద్ధంబునందు సారథ్యముగావించి తేలినవాఁడును తండ్రితాతలనాఁటనుండి సారథ్యముసేయుటయెజీవనముగాఁగలకులంబునఁ బుట్టుటచేసారథ్యంబున నతిసమర్థుఁడని చెప్పందగినవాఁడును అశ్వగతిశిక్షయందుఁ బండితుండునగు నాప్రహస్తునిసారథిచేతనుండి, ముసికోల, తటాలున నేలంబడినది. అని, తాత్పర్యము.

నిర్యాణశ్రీశ్చ యాస్యాసీ ద్భాస్వరా వసుదుర్లభా
సా ననాశ ముహూర్తేన సమే చ స్ఖలితా హయాః. ౪౧

టీక ॥ అస్య = ఈప్రహస్తునికి; యా=ఏ; భాస్వరా = ప్రకాశించునదియు; వసుదుర్లభా = అష్టవసువులకుబొందరానిదియునగు ; నిర్యాణశ్రీశ్చ = ప్రయాణకాలమునందలికాంతియు; ఆసీత్=కలిగినదో; సా = ఆకాంతి; ముహూర్తేన = స్వల్పకాలముచేత; ననాశ=నశించెను. సమే= సమమయినప్రదేశమునందు; హయాః=గుఱ్ఱములు; స్ఖలితాః=జాఱిపడినవి.

బయలువెడలునప్పుడు, ప్రహస్తునికి, అష్టవసువులకునుంగూడ దుర్లభంబయి వెలుంగునట్టియేకాంతిగలిగియుండెనో, అకాంతి, ముహూర్తమాత్రంబున నశించి, ప్రహస్తుండువివర్ణుండై నిరుత్సాహుఁడయ్యెః సమభూమియందు

దేయుతనిగుఱ్ఱంబులు, జాఱిపడినవి. అని, తాత్పర్యము.

ప్రహస్తం త్వభినిర్యాంతం ప్రఖ్యాతబలపౌరుషమ్
యుధి నానాప్రహరణా కపిసేనా భ్యవర్తత. ౪౨

టీక॥ ప్రఖ్యాతబలపౌరుషం=ప్రసిద్ధము లయిన బలపౌరుషంబులుగలవాఁడగు; అభినిర్యాంతం=యుద్ధంబునకువచ్చుచున్న; ప్రహస్తం=ప్రహస్తుని; దృష్ట్వా (అధ్యాహృతము) తు= చూచినంతనె; యుధి= యుద్ధమునందు; కపిసేనా= వానరసేన; నానాప్రహరణా= నానావిధములయానయాయుధములుగలదై; అభ్యవర్తత=ఎదురునిలిచెను.

ప్రఖ్యాతంబులగుబలపౌరుషంబులు గలప్రహస్తుండువచ్చుటఁజూచి, వానరసైనికులు, నానావిధాయుధంబులు ధరించి, యుద్ధంబునకెదురునిలిచిరి. అని, తాత్పర్యము.

అథ ఘోషస్సుతుములో హరీణాం సమజాయత
వృక్షా నారుజతాం చైవ గుర్వీ రాగృహ్ణతాం శిలాః. ౪౩

టీక॥ అథ=అంత; హరీణాం=వానరులు; వృక్షాన్=చెట్లులను; ఆరుజతాం చైవ= పెకలించుచుండఁగాను; గుర్వీః= పెద్దవైన; శిలాః = ఱాళ్లను; అగృహ్ణతాం=గ్రహించుచుండగాను; సుతుములః=మిక్కిలియుదొమ్మియయిన; ఘోషః=ధ్వని; సమజాయత=కలిగెను.

అంత, వానరులు, ఆయుధార్థము, వృక్షంబులం బెకలించుటచేతను బెద్దపెద్దఱాలందీయుటచేతను దుములంబగుమహాధ్వనిగలిగినది. అని, తాత్పర్యము.

నదతాం రాక్షసానాంచ వానరాణాంచ గర్జతామ్
ఉభే ప్రముదితే సైన్యే

టీక॥ నదతాం=అఱచుచున్న; రాక్షసానాం=రాక్షసులయొక్కయు; గర్జతాం=గర్జించుచున్న; వానరాణాం చ=వానరులయొక్కయు; సైన్యే=సైన్య

ములు; ఉభే = రెండును; ప్రముదితే = సంతసించినవి.

రాక్షసులును వానరులును బరమ కోలాహలంబున సింహనాదంబులు సేయుచు నఱ్ఱులువాఁగు సైన్యములును, సంతుష్టంబులయి యుండినవి. అని, తాత్పర్యము.

రక్షోగణవనౌకసామ్. ౪౪
వేగితానాం సమర్థానా మన్యోన్యవధకాంక్షిణామ్
పరస్పరం చాహ్వయతాం నినాద శ్శ్రూయతే మహాన్. ౪౫

టీక॥ వేగితానాం = వేగముగలవారలును; సమర్థానాం = గట్టివారును; అన్యోన్యవధకాంక్షిణాం = ఒండొరులనువధింపఁగోరువారలును; పరస్పరం చ = ఒండొరులను; ఆహ్వయతాం చ = పిలుచువారలునగు; రక్షోగణ వనౌకసాం = రాక్షససమూహములయొక్కయు వానరులయొక్కయు; మహాన్ = గొప్పదగు; నినాదః = ధ్వని; శ్రూయతే = వినఁబడుచుండినది.

వేగవంతులును సమర్థులును ఒండొరులవధింపఁగోరువారలును ఒండొరులయుద్ధంబునకుఁ జీరువారలునగు వానరరాక్షసులమహాధ్వని, సింగిముట్టి, చెలంగినది. అని, తాత్పర్యము.

తతః ప్రహస్తః కపిరాజవాహినీ
మభిప్రతస్థే విజయాయ దుర్మతిః
వివృద్ధవేగాంచ వివేశ తాం చమూం
యథా ముమూర్షు శ్శలభో విభావసుమ్. ౪౬

టీక॥ తతః = అంత; దుర్మతిః = దుష్టబుద్ధియగు; ప్రహస్తః = ప్రహస్తుఁడు; కపిరాజవాహినీం = వానరరాజుఁడగు సుగ్రీవునియొక్కసేనను గూర్చి; విజయాయ = గెలుపుకొఱకు; అభిప్రతస్థే = పోయెను. వివృద్ధవేగాం = వృద్ధిఁబొందిన వేగముగల; తాం = ఆ; చమూం = సేనను; ముమూర్షుః = చావఁగోరిన; శలభః = మిడుత; విభావసుం యథా = అగ్నిహోత్రమునువలె; వివేశ చ =

ప్రవేశించెను.

అంత, దుష్టబుద్ధియగు ప్రహస్తుండు, విజయంబుపొందుటకై, వానరరాజగు సుగ్రీవుని సేనయొద్దకుఁబోయి, శలభం బగ్నిహోత్రమును బ్రవేశించునట్లు, అంతకంతకువృద్ధిఁ బొందుచుండువేగంబుగల యమ్మహాసేనం బ్రవేశించెను. అని, తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే, యుద్ధకాండే, సప్తపంచాశస్సర్గః.

ఇది, స్పష్టార్థము.

ఇది, పరమార్థచంద్రికాఖ్యానంబగు, శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానంబునందు, యుద్ధకాండసప్తపంచాశసర్గటీక, ముగిసినది.

శ్రీః

అష్టపంచాశసర్గప్రారంభః.

తతః ప్రహస్తం నిర్యాంతం దృష్ట్వా భీమపరాక్రమమ్
ఉవాచ సస్మితం రామో విభీషణ మరిందమః. ౧

టీక॥ తతః=అంత; అరిందమః=శత్రువులనడంగఁద్రొక్కునట్టి; రామః=రాముఁడు; నిర్యాంతం=వెడలుచున్న; భీమపరాక్రమం= భయంకరమయినపరాక్రమముగల; ప్రహస్తం= ప్రహస్తుని; దృష్ట్వా=చూచి; సస్మితం=చిఱునగవుతోఁగూడునట్లు; విభీషణం=విభీషణునిగూర్చి; ఉవాచ=చెప్పెను.

అంత, శత్రువులనడంగఁ ద్రొక్కునట్టి రాముఁడు, భయంకరపరాక్రముఁడగు ప్రహస్తుండువచ్చుటంగని, చిఱునగవు మోమునందనర, విభీషణుంజూచి, యిట్లని, చెప్పెను.

అని, తాత్పర్యము.

క ఏష సుమహాకాయో బలేన మహతా వృతః

ఆచక్ష్వ మే మహాబాహో వీర్యవంతం నిశాచరమ్. ౨

టీక॥ మహాబాహో = పెద్దచేతులుగలవిభీషణుఁడా! సుమహాకాయః = మిక్కిలియుఁ బెద్దదేహముగలవాఁడును; మహతా = గొప్పదగు; బలేన = సైన్యముచేత; వృతః = చుట్టఁబడినవాఁడునగు; ఏషః = ఈరాక్షసుఁడు; కః = ఎవ్వఁడు? వీర్యవంతం = అధికమయిన పరాక్రమముగల; నిశాచరం = రాక్షసుని; మే = నాకొఱకు; ఆచక్ష్వ = చెప్పుము.

మహాబాహుండవగువిభీషణుఁడా! మహాకాయుఁడగునీ రాక్షసుఁడు గొప్ప సేనంగూడివచ్చుచున్నాఁడు; ఈతం డెవ్వఁడు? ఇతండుమిక్కిలియుఁబరాక్రమంబుగలవాఁడనితోఁచుచున్నది; ఇతనిం జెప్పుము. అని, రాముఁడు, విభీషణు నడిగెను. అని, తాత్పర్యము.

రాఘవస్య వచః శ్రుత్వా ప్రత్యువాచ విభీషణః

టీక॥ విభీషణః = విభీషణుఁడు; రాఘవస్య = రామునియొక్క; వచః = మాటను; శ్రుత్వా = విని; ప్రత్యువాచ = బదులు చెప్పెను.

విభీషణుఁడు, రామునిమాటనువిని, యిట్లని, బదులుచెప్పెను.

అని, తాత్పర్యము.

ఏష సేనాపతి స్తస్య ప్రహస్తో నామ రాక్షసః. ౩

టీక॥ ఏషః = ఈ; రాక్షసః = రాక్షసుఁడు; తస్య = ఆరావణునియొక్క; సేనాపతిః = సేనానాయకుఁడు; ప్రహస్తో నామ = ప్రహస్తుఁడని ప్రసిద్ధుఁడు.

ఈరాక్షసుండు, రావణుని సేనానాయకుండు; ఇతని పేరు ప్రహస్తుండు.

అని, తాత్పర్యము.

లంకాయాం రాక్షసేంద్రస్య త్రిభాగబలసంవృతః

వీర్యవా నస్త్రవి చ్ఛూరః ప్రఖ్యాతశ్చ పరాక్రమే. ౪

టీక॥ఏషః(అధ్యాహృతము)= ఈ ప్రహస్తుఁడు;లంకాయాం= లంకయందు;రాక్షసేంద్రస్య= రాక్షసేశ్వరుఁడగు రావణునియొక్క;త్రిభాగబలసంవృతః=మూఁడవభాగము సైన్యముచేఁజుట్టఁబడినవాఁడు.వీర్యవాన్=అధికమయినబలముగలవాఁడు.అస్త్రవిత్=అస్త్రములఁదెలిసినవాఁడు.శూరః = యుద్ధమునందుభయములేనివాఁడు. పరాక్రమేచ= పరాక్రమమునందును; ప్రఖ్యాతః= ప్రసిద్ధుఁడు.

లంకయందు , రాక్షసరాజుండగు రావణుని సైన్యంబునందు మూఁడవభాగమీప్రహస్తుని యధీనముగానుండును; ఇతండుబలవంతుండు; అస్త్రంబులందెలిసినవాఁడు;శూరుండు;పరాక్రమంబునను పేరుపొందినవాఁడు. అని,విభీషణుండు రామునితోఁజెప్పెను.

అని, తాత్పర్యము.

తతః ప్రహస్తం నిర్యాంతం భీమం భీమపరాక్రమమ్
గర్జంతం సుమహాకాయం రాక్షసై రభిసంవృతమ్. ౫
దదర్శ మహతీ సేనా వానరాణాం బలీయసామ్
అతిసంజాతరోషాణాం ప్రహస్త మభిగర్జతామ్. ౬

టీక॥ తతః=అంత ; నిర్యాంతం= వచ్చుచున్నవాఁడును;భీమం = భయంకరుండును;భీమపరాక్రమం = భయంకరమయిన పరాక్రమముగలవాఁడును; గర్జంతం = అఱచుచున్నవాఁడును; సుమహాకాయం= మిక్కిలియు గొప్పదేహముగలవాఁడును;రాక్షసైః= రాక్షసులచేత; అభిసంవృతం = చుట్టఁబడినవాఁడునగు;ప్రహస్తం = ప్రహస్తుని;బలీయసాం = బలిష్ఠులును; అతిసంజాతరోషాణాం= అధికముగాఁ గలిగినకోపముగలవారలును ; ప్రహస్తం=ప్రహస్తునిగూర్చి ; అభిగర్జతాం=అఱచుచున్నవారలునగు ; వానరాణాం=వానరులయొక్క ; మహతీ=గొప్పదగు;సేనా = సైన్యము;దదర్శ=చూచెను.

అంతఁ,దమపైకివచ్చుచున్న భయంకరాకారుండును భయంకర పరాక్రముండును సింహనాదంబులు సేయుచున్నవాఁడునుమహాకాయుండును పెక్కురాక్షసవీరులతోఁగూడినవాఁడునగుప్ర

హస్తుఁ జూచి, బలవంతులగు వానరవీరులు, పరమకుపితులయి, ప్రహస్తుం బేర్కొని సింహనాదంబులు గావించిరి. అని, తాత్పర్యము.

ఖడ్గశక్త్యృష్టిబాణాశ్చ శూలాని ముసలానిచ
గదాశ్చ పరిఘాః ప్రాసావివిధాశ్చ పరశ్వథాః. ౭
ధనూంషిచ విచిత్రాణి రాక్షసానాం జయైషిణామ్
ప్రగృహీతా న్యశోభంత వానరా నభిధావతామ్. ౮

టీక ॥ వానరాన్ = వానరులను గూర్చి; అభిధావతాం = పరుగెత్తుచున్నవారలును; జయైషిణాం = జయముఁ గోరువారలునగు; రాక్షసానాం = (తృతీయార్థమందు షష్ఠి)- రాక్షసులచేత; ప్రగృహీతాని = పట్టుకొనఁబడిన; ఖడ్గశక్త్యృష్టిబాణాశ్చ = కత్తులును శక్తులును ఋష్టులను నాయుధములును బాణములును; శూలాని = శూలములును; ముసలానిచ = రోఁకళ్లును; గదాశ్చ = గదలును; పరిఘాశ్చ = గుదియలును; ప్రాసాః = ఈఁటెలును; వివిధాః = నానావిధములయిన; పరశ్వథాశ్చ = గొడ్డళ్లును; విచిత్రాణి = నానావిధములయిన; ధనూంషిచ = విండ్లును; అశోభంత = ప్రకాశించినవి.

అప్పుడు, వానరులమీఁదికిఁ బరుగెత్తుచు జయంబుఁ గోరి యుద్ధంబునకుఁ బ్రయత్నించిన రాక్షసవీరులు ధరించిన, ఖడ్గంబులు శక్తులు ఋష్టులు బాణంబులు శూలంబులు ముసలంబులు గదలు పరిఘంబులు ప్రాసంబులు నానావిధములయిన పరశ్వధంబులు మొదలగు నాయుధంబులు, ఎంతయుం బ్రకాశించుచుండినవి.

అని, తాత్పర్యము.

జగృహుః పాదపాంశ్చాపి పుష్పితాన్ వానరర్షభాః
శిలాశ్చ విపులా దీర్ఘా యోద్ధుకామాః ప్లవంగమాః. ౯

టీక॥ వానరర్షభాః = వానరశ్రేష్ఠులగు; ప్లవంగమాః = వానరులు; యోద్ధుకామాః = పోరుటకుఁ గోరినవారలయి; పుష్పితాన్ - పూచిన; పాదపాంశ్చ = వృక్షములను; విపులాః = విశాలములును; దీర్ఘాః = నిడుపులునగు; శిలా

శ్చ=వాళ్లను; జగృహుః=గ్రహించిరి.

వానరోత్తములు, యుద్ధంబు సేయు టకై, పుష్పితంబులగు వృక్షములను విశాలంబులను దీర్ఘంబులుంగు వాళ్లను బట్టుకొనిరిరి. అని, తాత్పర్యము.

తేషా మన్యోన్య మాసాద్య సంగ్రామ స్సుమహా నభూత్
బహూనా మశ్మవృష్టించ శరవృష్టించ వర్షతామ్. ౧౦

టీక॥అన్యోన్యం=ఒండొరులను; ఆసాద్య=చేరి; అశ్మవృష్టించ= రాళ్లవర్షమును; శరవృష్టించ=బాణవర్షమును; వర్షతాం=కురియుచున్న; బహూనాం=పెక్కండ్రయిన; తేషాం=ఆవానరరాక్షసులకు; సుమహాన్ = మిక్కిలి యుగొప్పదగు; సంగ్రామః=యుద్ధము; అభూత్=అయినది.

అట్లు, ఆవానరరాక్షసులు, ఒండొరులంగలసి, శిలావర్షంబును బాణవర్షంబును గురియుచుండెడంగ నారంభింపుచు, ఘోరయుద్ధంబయ్యె.

అని, తాత్పర్యము.

బహవో రాక్షసా యుద్ధే బహూన్ వానరయూథపాన్
వానరా రాక్షసాంశ్చాపి నిజఘ్ను ర్బహవో బహూన్. ౧౧

టీక॥యుద్ధే=యుద్ధమునందు; బహవః=పెక్కండ్రయిన; రాక్షసాః=రాక్షసులు; బహూన్=పెక్కండ్రయిన; వానరయూథపాన్= వానరవీరులను; బహవః=పెక్కండ్రయిన; వానరాః= వానరులను; రాక్షసాంశ్చాపి=రాక్షసులను; నిజఘ్నుః= వధించిరి.

అప్పుడు యుద్ధమునందు, రాక్షసులు పెక్కండ్రు వానరుల ననేకులవధించిరి; అట్లువానరు లనేకులు, అనేకుల రాక్షసులవధించిరి. అని, తాత్పర్యము.

శూలైః ప్రమథితాః కేచి త్కేచిచ్చ పరమాయుధైః
పరిఘై రాహతాః కేచి త్కేచి చ్ఛిన్నాః పరశ్వధైః. ౧౨

టీక ॥ కేచిత్ = కొందఱువానరులు ; శూలైః = శూలములచేత ;

ప్రమథితాః = వధింపఁబడిరి. కేచిత్ = కొందఱును; పరమాయుధైః = చక్రములచేత; ప్రమథితాః (అధ్యాహృతము) = చంపఁబడిరి. కేచిత్ = కొందఱు; పరిఘైః = ఇనుపగుదియలచేత; ఆహతాః = కొట్టఁబడిరి; కేచిత్ = కొందఱు; పరశ్వధైః = గొడ్డళ్లచేత; ఛిన్నాః = నఱుకఁబడిరి.

వానరులు కొందఱు, రాక్షసులచే శూలంబులవధింపఁబడిరి; కొందఱు చక్రములచేఁజంపఁబడిరి; కొందఱు పరిఘంబులవధింపఁబడిరి; కొందఱు గొడ్డళ్లచే ఛేదింపఁబడిరి.

అని, తాత్పర్యము.

నిరుచ్ఛ్వాసాః కృతాః కేచి త్పతితా ధరణీతలే
విభిన్నహృదయాః కేచి దిషుసంధానసందితాః. ౧౩

టీక॥ కేచిత్ = కొందఱు; నిరుచ్ఛ్వాసాః = నిట్టూర్పులేనివారలుగా; కృతాః = చేయఁబడినవారలయి; ధరణీతలే = నేలయందు; పతితాః = పడిరి. కేచిత్ = కొందఱు; ఇషుసంధానసందితాః = బాణములనుత్రాళ్లచేఁగట్టఁబడినవారలయి; విభిన్నహృదయాః = పగిలినగుండెలుగలవారలు; అభూవన్ (అధ్యాహృతము) = అయిరి.

కొందఱు, గతప్రాణులుగాఁ జేయఁబడి నేలంబడిరి; కొందఱు, బాణంబులచేఁగొట్టఁబడిన వారలయి గుండియలుపగిలి, ప్రాణంబులువిడిచిరి.

అని, తాత్పర్యము.

కేచి ద్ద్విధాకృతాః ఖడ్గైస్స్ఫురంతః పతితా భువి
వానరా రాక్షసైశ్శూలైః పార్శ్వతశ్చావదారితాః. ౧౪

టీక॥ కేచిత్ = కొందఱు; వానరాః = వానరులు; రాక్షసైః = రాక్షసులచేత; ఖడ్గైః = కత్తులచే; ద్విధా = రెండుగా; కృతాః = చేయఁబడినవారలయి; స్ఫురంతః = ఎగురుచు; భువి = నేలయందు; పతితాః = పడినారు. శూలైః = శూలములచేత; పార్శ్వతః = ప్రక్కలయందు; అవదారితాః = చీల్పఁబడినారును.

కొందఱువానరులు, రాక్షసులచే, ఖడ్గంబుల రెండుతునియలుగా ఖండింపఁబడినవారలయి, ఎగురుచు నేలంబడిరి; కొందఱువానరులు, పార్శ్వ

భాగంబుల శూలంబులచే విదారింపఁబడినవారలయి మృతిఁబొందిరి.

అని, తాత్పర్యము

వానరైశ్చాపి సంక్రుద్ధై రాక్షసౌఘాస్సమంతతః
పాదపై ర్గిరిశృంగైశ్చ సంపిష్టా వసుధాతలే. ౧౫

టీక॥ రాక్షసౌఘాశ్చాపి= రాక్షససమూహములును ; సమంతతః= అంతటను; సంక్రుద్ధైః=కోపంబునొందిన; వానరైః=వానరులచేత; వసుధాతలే=భూతలమునందు ; పాదపైః= వృక్షములచేతను; గిరిశృంగైశ్చ = పర్వతశిఖరములచేతను ; సంపిష్టాః= చూర్ణముగాఁజేయఁబడినవి.

అప్పుడు, వానరులును , బరమకుపితులయి, రాక్షసులను గుంపుగుంపుగా, వృక్షములచేతను బర్వతశిఖరంబులచేతనుజూర్ణముగావించి రూపుమాపిరి. అని, తాత్పర్యము.

వజ్రస్పర్శతలై ర్హస్తై ర్ముష్టిభిశ్చ హతా భృశమ్
వేము శ్శోణిత మాస్యేభ్యో విశీర్ణదశనేక్షణాః. ౧౬

టీక॥ కేచిత్ (అధ్యాహృతము)= కొందఱు రాక్షసులు ; వజ్రస్పర్శతలైః= వజ్రముయొక్క తాఁకుడువంటి తాఁకుడుగలయఱచేతులుగల ; హస్తైః=చేతులచేతను ; ముష్టిభిశ్చ= పిడికిళ్లచేతను;భృశం = మిక్కిలియు; హతాః= కొట్టఁబడినవారలయి ; విశీర్ణదశనేక్షణాః= రాలినపండ్లునుకన్నులునుగలవారలయి;ఆస్యేభ్యః=నోళ్లనుండి;శోణితం=నెత్తురును; వేముః= క్రక్కిరి.

కొందఱు రాక్షసులు , వానరులచే వజ్రస్పర్శంబులగుపిడికిళ్లఁ బొడువంబడి, దంతములునుగన్నులును రాలినోటనెత్తురుగ్రక్కుకొనుచు నేలంబడిరి. అని, తాత్పర్యము.

ఆర్తస్వనంచ స్వనతాం సింహనాదంచ నర్దతామ్
బభూవ తుములశ్శబ్దో హరీణాం రక్షసాం యుధి. ౧౭

టీ॥ యుధి=యుద్ధమునందు; అతః=స్వనంత=మిక్కిలిధ్వనిః; స్వనతాం=చేయువారలును; సింహనాదంచ=సింహనాదమును; నదతాం=చేయువారలునగు; హరీణాం=వానరులయొక్కయు; రక్షసాం=రాక్షసులయొక్కయు; శబ్దః=ధ్వని; సుమహాన్=గొప్పదియైనది; బభూవ=అయ్యెను.

యుద్ధంబున వానరరాక్షసులు, కొందఱు గొప్పధ్వనిచేయుచు రోదనముసేయుచు, గొందఱు జయమునొంది సింహనాదంబుసేయుచునుండిరి; ఆశబ్దంబు తుములంబై నింగిముట్టి చెలంగినది.

అని, తాత్పర్యము.

వానరా రాక్షసాః క్రుద్ధా వీరమార్గ మనువ్రతాః
వివృత్తనయనాః క్రూరా శ్చక్రుః కర్మా ణ్యభీతవత్. ౧౮

టీక॥ వానరాః=వానరులును; రాక్షసాః=రాక్షసులును; క్రుద్ధాః=కోపించినవారలయి; వీరమార్గం=వీరులమార్గమును; అనువ్రతాః=అనుసరించినవారలయి; వివృత్తనయనాః=తిరుగుడున్నకన్నులుగల వారలయి; క్రూరాః=కఠినులయి; అభీతవత్=భయములేనివారలయి; కర్మాణి=కార్యములను; చక్రుః=చేసిరి.

వానరులు రాక్షసులునందఱును, క్రుద్ధులయి, వీరమార్గంబుననుసరించి, కన్నులుగిఱ్ఱుందిరుగ భయంకరాకారులయి, నిర్భయంబుగా యుద్ధంబుగావించిరి. అని, తాత్పర్యము.

నరాంతకః కుంభహను ర్మహానాద స్సమున్నతః
ఏతే ప్రహస్తసచివా స్సర్వే జఘ్ను ర్వనౌకసః. ౧౯

టీక॥ నరాంతకః=నరాంతకుండును; కుంభహనుః=కుంభహనుండును; మహానాదః=మహానాదుండును; సమున్నతః=సమున్నతుండును; ప్రహస్తసచివాః=ప్రహస్తుని మంత్రులయిన; ఏతే=ఈ రాక్షసులు; సర్వే=అందఱును; వనౌకసః=వానరులను; జఘ్నుః=వధించిరి.

నరాంతకుండును కుంభహనుండును మహానాదుండును సమున్నతుండును, ఈప్రహస్తమంత్రులు నల్వురును, చెలరేగి, వానరుల నానావిధంబుల వధించిరి. అని, తాత్పర్యము.

తేషా మాపతతాం శీఘ్రం నిఘ్నతాంచాపి వానరాన్
ద్వివిదో గిరిశృంగేణ జఘానైకం నరాంతకమ్. ౨౦

టీక॥ తేషాం= అనరాంతకకుంభహనుమహానాదసమున్నతులు; శీఘ్రం= శీఘ్రముగా; ఆపతతాం=వచ్చుదు; వానరాన్ = వానరులను; నిఘ్నతాంచాపి=వధించుచునుండఁగా; ద్వివిదః=ద్వివిదుండు; గిరిశృంగేణ=పర్వతశిఖరముచేత; ఏకం=ఒకఁడైన ; నరాంతకం= నరాంతకుని; జఘాన=వధించెను.

అనరాంతకకుంభహనుమహానాదసమున్నతులట్లు, చెలరేఁగి వానరుల వధింపుచుండుటఁజూచి, ద్వివిదుండు, పర్వతశిఖరముచే, వారలలోన నరాంతకు నొకనిని వధించివైచెను.

అని, తాత్పర్యము.

దుర్ముఖశ్చ పున రుత్థాయ కపి స్స విపులద్రుమమ్
రాక్షసం క్షిప్రహ స్తస్తు సమున్నత మపోథయత్. ౨౧

టీక॥ క్షిప్రహస్తః = శీఘ్రమయినహస్తవ్యాపారముగల; సః = ఆ; దుర్ముఖః=దుర్ముఖుఁడను; కపిస్తు=వానరుఁడును; పునః= మఱల; విపులద్రుమం=విశాలవృక్షమును ; ఉత్థాయ= పెఱికి; సమున్నతం = సమున్నతుండను; రాక్షసం= రాక్షసుని; అపోథయత్ =చంపెను.

శీఘ్రముగాఁ గార్యములు చేయునట్టిదుర్ముఖుండు , పెద్దవృక్షమునొకటిఁ బెకలించి, సమున్నతుండను రాక్షసునివధించెను. అని, తాత్పర్యము.

జాంబవాంస్తు సుసంక్రుద్ధః ప్రగృహ్య మహతీం శిలామ్
పాతయామాస తేజస్వీ మహానాదస్య వక్షసి. ౨౨

టీక॥ తేజస్వీ = అధికమయినపరాక్రమముగల; జాంబవాంస్తు = జాంబవంతుండును; సుసంక్రుద్ధః = మిక్కిలియుఁగోపించినవాఁడై ; మహతీం= గొప్పదగు; శిలాం = ఱాయిని; ప్రగృహ్య=పట్టుకొని; మహానాదస్య = మహానాదునియొక్క; వక్షసి= ఱొమ్మునందు ; పాతయామాస = పడవే

సెను.

మహాపార్శ్వను గాలియగు జాం బవంతుండును మకుపితుండై, పెద్దరాయినొకటందీసి, మహాపార్శ్వుని యొమ్ము పైవైచి, వాఁడు నేలంగూలెను.

అని, తాత్పర్యము.

అథ కుంభహను స్తత్ర తారేణాసాద్య వీర్యవాన్
వృక్షేణాభిహతో మూర్ధ్ని ప్రాణాన్ సంత్యాజయద్రణే. ౧౩

టీక॥ అథ=అంత ; వీర్యవాన్=అ ధికమయిన పరాక్రమముగల కుంభహ నుః=కుంభహనువు ; తత్ర=ఆ రణే=యుద్ధమునందు ; తారేణ=తారుని చే ; ఆసాద్య=సమీపించి ; వృక్షేణ= చెట్టుచేత ; మూర్ధ్ని=తలయందు ; అభిహతః=కొట్టఁబడినవాఁడై ; ప్రాణాన్ = ప్రాణములను ; సంత్యాజయత్ (సంత్యాజయత్)=విడిచెను.

అంతట తారుఁడనువానరునిచేత కుంభ హనువుఁడు, తారునిచేవృక్షముచేత శిరస్సునందు బ్రహరింపఁబడినవాఁడై, నేలం బడి, ప్రాణంబులు విడిచెను.

అని, తాత్పర్యము.

అమృష్యమాణ స్తత్కర్మ ప్రహస్తో రథ మాస్థితః
చకార కదనం ఘోరం ధనుష్పాణి ర్వనౌకసామ్. ౧౪

టీక॥ రథం=రథమును ; ఆస్థితః=అధి ష్ఠించిన ; ప్రహస్తః = ప్రహస్తుఁడు ; తత్=ఆ ; కర్మ=కార్యమును ; అమృష్య మాణః=ఓర్వనివాఁడై ; ధనుష్పాణిః= ధనుస్సు చేతంగలవాఁడై ; వనౌకసాం= వానరులకు ; ఘోరం=భయంకరమగు సంకదనం=యుద్ధమును ; చకార = చే సెను.

ప్రహస్తుఁడు రథంబుననుండి, యిట్లు తనమంత్రులు నల్వురును హతులగుటఁజూచి, దానినోర్వఁజాలక, ధనుర్ధరుండై, వానరులతో, భయంకరంబుగా యుద్ధముగావించెను.

అని, తాత్పర్యము.

ఆవర్త ఇవ సంజజ్ఞే ఉభయో స్సేనయో స్తదా
క్షుభితస్యాప్రమేయస్య సాగరస్యేవ నిస్స్వనః. ౧౫

టీక॥ తదా=అప్పుడు; అవర్త ఇవ= ప్రళయకాలమునందువలె; ఉభయోః= రెండైన; సేనయోః=సేనలకును; క్షుభితస్య=కలఁగినదియు; అప్రమేయస్య= కొలఁతపెట్టరానిదియునగు; సాగరస్యేవ=సముద్రమునకువలె; నిస్స్వనః=ధ్వనిః; సంజజ్ఞే=కలిగినది.

ప్రళయ కాలమునం దప్రమేయంబగు సముద్రంబుప్పొంగునప్పుడు, గలుగు మహాధ్వనివలెఆ రెండు సేనలయందును, అయ్యుద్ధంబునంబుట్టిన, మహాధ్వనియు భయంకరంబై యొప్పినది.

అని, తాత్పర్యము.

మహతా హి శరౌఘేణ ప్రహస్తో యుద్ధకోవిదః
అర్దయామాస సంక్రుద్ధో వానరాన్ పరమాహవే. ౨౬

టీక॥ యుద్ధకోవిదః = యుద్ధమునందుఁబండితుండగు; ప్రహస్తః = ప్రహస్తుఁడు; పరమాహవే=మహాయుద్ధమునందు; సంక్రుద్ధః= మిక్కిలి కోపించినవాఁడై; మహతా = గొప్పదగు; శరౌఘేణ=బాణసమూహముచేత; వానరాన్ = వానరులను; అర్దయామాస=పీడించెను.

యుద్ధంబునందుఁ బండితుండగుప్రహస్తుండు, పరమకుపితుండై, యమ్మహాయుద్ధంబునందు, అసంఖ్యాంబుగాబాణంబులు ప్రయోగించి వానరులనొప్పించెను. అని, తాత్పర్యము.

వానరాణాం శరీరైశ్చ రాక్షసానాంచ మేదినీ
బభూవ నిచితా ఘోరా పతితైరివ పర్వతైః. ౨౭

టీక॥ మేదినీ = భూమి; వానరాణాంచ=వానరులయొక్కయు; రాక్షసానాంచ=రాక్షసులయొక్కయు; శరీరైః=దేహములచేత ; పతితైః=పడిన; పర్వతైరివ=పర్వతములచేతవలె; నిచితా=వ్యాపింపఁబడినదై; ఘోరా=భయంకరమయినది; బభూవ= అయినది.

పర్వతాకారంబులగు వానరరాక్షసులశరీరంబులుపడియుండుటచే , నా

యుద్ధభూమియంతయు, భయంకరా కారంబయియుండినది.

అని, తాత్పర్యము,

సా మహీ రుధిరౌఘేణ ప్రచ్ఛన్నా సంప్రకాశతే
సంఛన్నా మాధవే మాసి పలాశై రివ పుష్పితైః. ౨౮

టీ॥ సా=ఆ; మహీ=భూమి; రుధిరౌఘేణ=నెత్తురు ప్రవాహముచేత; ప్రచ్ఛన్నా=కప్పఁబడినదై; మాధవే=వైశాఖమను; మాసి=మాసమునందు; పుష్పితైః=పూచిన; పలాశైః=మోదుగుచెట్లచేత; సంఛన్నేవ=కప్పఁబడినదివలె; సంప్రకాశతే=ప్రకాశించుచుండినది.

ఆయుద్ధభూమియంతయు నెత్తురుచేనిండియుండుటవలన, నది, వసంతఋతువునందుఁ బుష్పించిన పలాశవృక్షంబులచేనిండినట్లు, ప్రకాశించుచుండినది.

అని, తాత్పర్యము.

హతవీరౌఘవప్రాంతు భగ్నాయుధమహాద్రుమామ్
శోణితౌఘమహాతోయాం యమసాగరగామినీమ్. ౨౯
యకృత్ప్లీహమహాపంకాం వినికీర్ణాంత్రశైవలామ్
భిన్నకాయశిరోమీనాం మంగావయవశాద్వలామ్. ౩౦
గృధ్రహంసగణాకీర్ణాం కంకసారససేవితామ్
మేదఃఫేనసమాకీర్ణా మార్తస్తనితనిస్వనామ్. ౩౧
తాం కాపురుషదుస్తారాం యుద్ధభూమిమయీం నదీమ్

టీ॥ హతవీరౌఘవప్రాంతు=చంపఁబడినవీరసమూహములె తీరములు గాఁగలదియు; భగ్నాయుధమహాద్రుమాం=విఱిగినయాయుధములె పెద్దవృక్షములు గాఁగలదియు; శోణితౌఘమహాతోయాం=నెత్తురుప్రవాహమే యధికజలము గాఁగలదియు; యమసాగరగామినీం=యముఁడను సముద్రమును బొందునదియు; యకృత్ప్లీహమహాపంకాం=హృదయమునకుఁ దక్షిణభాగమం

దును వామభాగమున నుండు హంసమునెయధికమయిన బరిదగాఁ గల దియు; విస్కీర్ణాంత్రశైవలాం= వెడ చల్లఁబడిన ప్రేగులె పాఁచిగాఁ గలది యు; ఛిన్నకాయశిరోమీనాం= భేదిఁపఁబడిన దేహములును శిరస్సులునె మత్స్యములు గాఁగలదియు; అంగావయవశాద్వలాం = దేహముయొక్క యవయవములె పచ్చికగాఁగలదియు; గృధ్రహంసగణాకీర్ణాం=గద్దలనుహంసపక్షులచే వ్యాపింపఁబడినదియు;కంకసారససేవితాం = రాబందులను సారసపక్షులచే సేవింపఁబడినదియు ; మేదఃఫేనసమాకీర్ణాం = మేదస్సను నురుఁగుచే వ్యాపింపఁబడినదియు ; ఆర్తస్తనితనిస్వనాం= పీడితులయొక్క ధ్వనులె ధ్వనిగాఁగలదియు;కాపురుషదుస్తారాం=కుత్సితపురుషులచే దాఁటఁగూడనదియునగు; తాం=అట్టి ; యుద్ధభూమిమయీం= యుద్ధభూమియను; నదీం= నదిని; తే (అధ్యాహృత వా)నరరాక్షసులు; ప్రావర్తయన్ [illegible] ప్రవహింపఁజేసిరి.

[illegible] మూలకు [illegible] గాఁగలదియు, నెత్తురు [illegible] యు యకృత్ప్లీహములను మెదడు బురదగాఁగలదియు, ప్రేగు [illegible] చితి నాచుగాఁగలదియు, తెగిపడిన దేహఖండములు శిరస్సులునె మత్స్యములుగాఁగలదియు వెండ్రుకలు మొదలగు నవయవంబులెపచ్చికగాఁగలదియుగద్దలె హంసలుగాఁగలదియు రాబందులెసారసంబులుగాగలదియు మేదస్సెనురుగు గాఁగలదియు దెబ్బలుదిన్నవారలయేడ్పులె ధ్వనిగాఁగలదియు యముండను సముద్రమునంగలయునదియు ; పిఱికివాండ్రకు దాఁటనలవిగానిదియునగు , యుద్ధభూమియను మహానదిని, ఆవానర రాక్షసులు ప్రవహింపఁజేసిరి.

అని, తాత్పర్యము.

నదీ మివ ఘనాపాయే హంససారససేవితామ్. ౩౨

రాక్షసాః కపిముఖ్యాశ్చ తేరుస్తాం దుస్తరాం నదీమ్

టీక॥ రాక్షసాః = రాక్షసులు;కపిముఖ్యాశ్చ = వానరశ్రేష్ఠులును;దుస్తరాం=దాఁటఁగూడని;తాం = అట్టి; కీం=ఏటిని; ఘనాపాయే=శరదృతువునందు; హంససారససేవితాం=హంసలచేతనుసారసంబులచేతను సేవింపఁబ

దీని; నలినీమివ=ఏటినివలె; తేరుః=దాటిరి.

రాక్షసులును వానరవీరులును, శరద్భతువునందు హంససారసపక్షులలో నొప్పుచుండునదిని సులభంబుగా దాటునట్లు,దుస్తరంబగు నయ్యుద్ధభూమినదిని,దాటిరి.అని,తాత్పర్యము.

యథా పద్మరజోధ్వస్తాం నళినీం గజయూథపాః. ౩౩

టీక॥ తే(అధ్యాహృతము)—ఆరాక్షసవానరులు;పద్మరజోధ్వస్తాం=కమలములపరాగముచేఁగలఁచినదియైన;నళినీం=తామరకొలనును; గజయూథపాయథా=ఏనుంగులసమూహమును బాలించునట్టి మేనుంగులవలె; తీర్త్వా(అధ్యాహృతము)=దాటి;రక్తతనవః,ఆభూవన్(అధ్యాహృతము)= నెత్తుటిదేహముగలవారలయిరి.

మదపుటేనుంగులు,కమలములపరాగముపడియుండుటచే వర్ణాంతరము నొందినతామరకొలంకులదాటియెట్లు దేహముగలవగునట్లు, అవ్వానరరాక్షసులు, అయ్యుద్ధభూమిందిగినట్లు, రక్తవర్ణములయిన దేహములుగలవారలయిరి.అని,తాత్పర్యము.

తతః సృజంతం బాణౌఘాన్ ప్రహస్తం స్యందనే స్థితమ్
దదర్శ తరసా నీలో వినిఘ్నంతం ప్లవంగమాన్. ౩౪

టీక॥ తతః=అంతట;నీలః — నీలుఁడు;స్యందనే= రథమునందు; స్థితం=ఉన్నవాఁడును;బాణౌఘాన్ = బాణసమూహమును; సృజంతం = విడుచుచున్నవాఁడును;తరసా = వేగముచేత;ప్లవంగమాన్=వానరులను ; వినిఘ్నంతం= వధించుచున్నవాఁడునగు; ప్రహస్తం=ప్రహస్తుని;దదర్శ= చూచెను.

అంత, నట్లురథగతుండై బాణంబులనేకంబులు ప్రయోగించుచు వానరులవధించుచున్న ప్రహస్తుని , నీలుండు చూచెను. అని, తాత్పర్యము.

ఉద్ధూత ఇవ వాయుః ఖే మహదభ్రబలం బలాత్
సమీక్ష్యాభిద్రుతం యుద్ధే ప్రహస్తో వాహినీపతిః. ౩౫

రథే నాదిత్యవర్ణేన నీలమే వాభిదుద్రువే

టీక॥ వాహినీపతిః= సేనానాయకుఁడగు; ప్రహస్తః = ప్రహస్తుఁడు; ఖే=ఆకాశమునందు; ఉద్ధూతః = అధికమయిన; వాయుః = గాలి; మహత్=గొప్పదైన; అభ్రబలమివ = మేఘసమూహమునుగూర్చినవలె; యుద్ధే=యుద్ధమునందు; బలాత్ = బలిమివలన; అభిద్రుతం=ఎదుర్కొనిన; నీలం=నీలుని; సమీక్ష్య=చూచి; ఆదిత్యవర్ణేన=సూర్యునియొక్క కాంతివంటికాంతిగల; రథేన= రథముచేత; నీలమేవ= నీలునిగూర్చియె; అభిదుద్రువే=పరుగెత్తెను.

సేనానాయకుఁడగు ప్రహస్తుండు, ఆకాశంబునను ద్ధూతంబగు వాయువు మేఘసమూహంబుపై కడరునట్లుతెనపైకడరిననీలుంజూచి, సూర్యప్రభంబగురథంబుతో, నానీలునిమీఁదికేపోయెను.

అని తాత్పర్యము.

స ధను ర్ధన్వినాం శ్రేష్ఠో వికృష్య పరమాహవే. ౩౬
నీలాయ వ్యసృజ ద్బాణాన్ ప్రహస్తో వాహినీపతిః

టీక॥ ధన్వినాం= విలుకాండ్రలో; శ్రేష్ఠః= ఉత్తముఁడగు; వాహినీపతిః=సేనానాయకుఁడగు; సః = ఆ; ప్రహస్తః=ప్రహస్తుఁడు; ఆహవే=యుద్ధమునందు; పరం= శ్రేష్ఠమయిన; ధనుః=వింటిని; వికృష్య = ఆకర్షించి; నీలాయ=నీలునికొఱకు; బాణాన్ = బాణములను; వ్యసృజత్=విడిచెను.

ధనుర్ధరులలోనుత్తముఁడగు రాక్షససేనానాయకుఁడగు నాప్రహస్తుఁడు, ఉత్తమంబగుధనుస్సు నాకర్ణాంతముగా నాకర్షించి నీలునిపై బాణంబుల ప్రయోగించెను. అని, తాత్పర్యము.

తే ప్రాప్య విశిఖా నీలం వినిర్భిద్య సమాహితాః. ౩౭
మహీం జగ్ము ర్మహావేగా రుషితా ఇవ పన్నగాః

టీక॥ మహావేగాః= అధికమయిన వేగముగలవియు; రుషితాః=కోపము పొందిన; పన్నగాఇవ(స్థితాః)= సర్పములువలెనున్నవియునగు; తే=ఆ; విశి

శరాః=బాణములు; సమాహితాః=లక్ష్యముదప్పనివై; నీలం=నీలుని; ప్రాప్య=పొంది; మహీం=భూమిని; జగ్ముః=పొందినవి,

మహావేగంబులును కుపితంబులగు సర్పంబులవలె నతితీక్ష్ణంబులగు నాబాణంబులు, లక్ష్యంబుదప్పక, నీలునిదేహంబు, బ్రవేశించి, యావలికింబోయి భూమింబ్రవేశించినవి.

అని, తాత్పర్యము.

నీలశ్శరైరభిహతో నిశితైర్జ్వలనోపమైః. ౩౮
స తం పరమదుర్ధర్షమాపతంతం మహాకపిః
ప్రహస్తం తాడయామాస వృక్షముత్పాట్య వీర్యవాన్. ౩౯

టీ॥ వీర్యవాన్=అధికమయినపరాక్రమముగల; మహాకపిః=పెద్దవానరుఁడైన; సః=ఆ, నీలః=నీలుఁడు; నిశితైః=తీక్ష్ణములును; జ్వలనోపమైః=అగ్నిహోత్రములతోఁ బోలికగలవియునగు; శరైః=బాణములచేత; అభిహతః=కొట్టఁబడినవాఁడై; వృక్షం=చెట్టును; ఉత్పాట్య=పెల్లగించి; పరమదుర్ధర్షం=ఎంతమాత్రము ఎదిరింపనలవిగానివాఁడును; ఆపతంతం=వచ్చుచున్నవాఁడునగు; తం=ఆ; ప్రహస్తం=ప్రహస్తుని; తాడయామాస=కొట్టెను.

మహాపరాక్రమశాలియగు నా నీలుండు, అట్లుతీక్ష్ణంబులయిన, నిప్పువంటి బాణంబులం గొట్టఁబడినవాఁడై కోపించి, వృక్షమునొకదానిఁ బెకలించి, తనపైకి వచ్చుచున్న దుర్ధర్షుఁడగు ప్రహస్తుం బ్రహరించెను. అని, తాత్పర్యము.

స తేనాభిహతః క్రుద్ధో నదన్ రాక్షసపుంగవః
వవర్ష శరవర్షాణి ప్లవంగానాం చమూపతౌ. ౪౦

టీ॥ రాక్షసపుంగవః=రాక్షసశ్రేష్ఠుండగు; సః=ఆప్రహస్తుఁడు; తేన=ఆవృక్షముచేత; అభిహతః=కొట్టఁబడినవాఁడై; క్రుద్ధః=కోపించినవాఁడై; నదన్=అఱచుచు; ప్లవంగానాం=వానరులయొక్క; చమూపతౌ=సేనానాయకుఁడగు నీలునియందు; శరవర్షాణి=బాణవర్షములను; వవర్ష=కురిసెను.

రాక్షసశ్రేష్ఠుండగు నాప్రహస్తుండు, అట్లువృక్షంబునంగొట్టఁబడి కోపించి, సింహనాదంబు సేయుచు, వానరసేనానాయకుఁడగు నీలునిపైబాణవర్షంబులు గురిపించెను.

అని, తాత్పర్యము.

తస్య బాణగణాన్ ఘోరాన్ రాక్షసస్య మహాబలః
అపారయన్వారయితుం ప్రత్యగృహ్ణాన్నిమీలితః. ౪౧

టీ॥ మహాబలః= అధికమయినబలముగలనీలుఁడు; తస్య=ఆ; రాక్షసస్య=ప్రహస్తునియొక్క; ఘోరాన్ = భయంకరములయిన; బాణగణాన్=బాణసమూహములను; వారయితుం = అడ్డగించుటకు; అపారయన్=చాలనివాఁడై; నిమీలితః=కనులుమూసికొన్నవాఁడై; ప్రత్యగృహ్ణాత్ =స్వీకరించెను.

మహాబలశాలియగునీలుండుభయంకరాకారంబులగు నాప్రహస్తుని బాణసమూహంబులనివారింప నశక్తుండై, కన్నులుమూసికొని యన్నిటిని సహించుచుండెను. అని, తాత్పర్యము.

యథైవ గోవృషో వర్షం శారదం శీఘ్రమాగతమ్
ఏవమేవ ప్రహస్తస్య శరవర్షం దురాసదమ్. ౪౨
నిమీలితాక్షః సహసా నీలస్సేహే సుదారుణమ్

టీ॥ యథైవ=ఎట్లు; గోవృషః=ఆఁబోతు; శీఘ్రం=శీఘ్రముగా; ఆగతం=వచ్చిన; శారదం=శరదృతువుఁదలి; వర్షం=వానను; సహతే(అధ్యాహృతము)=సహించునో; ఏవమేవ = ఈప్రకారముగనే; నీలః=నీలుఁడు; నిమీలితాక్షః= మూయఁబడినకన్నులుగలవాఁడై; ప్రహస్తస్య = ప్రహస్తునియొక్క; దురాసదం = చెనకరానిదియు; సుదారుణం=మిక్కిలియుభయంకరమునగు; శరవర్షం=బాణములవానను; సహసా=శీఘ్రమున; సేహే = సహించెను.

ఆఁబోతు, శరదృతువునందలివర్షంబును, ఎంతమాత్రముసరకుసేయక సహించునట్లు, నీలుఁడు, ప్రహస్తుండుప్రయోగించిన, భయంకరంబగుబాణవర్షంబును, ఎంతమాత్రముసరకుసేయక, కన్నులుమూసికొని, సహించియుండెను. అని, తాత్పర్యము.

రోషితశ్శరవర్షేణ సాలేన మహతా మహాన్. ౪౩
ప్రజఘాన హయాన్నీలః ప్రహస్తస్య మనోజవాన్




టీక॥ మహాబలః=గొప్పవాఁడగు ; నీలః=నీలుఁడు; శరవర్షేణ = బాణవర్షముచేత; కోపితః=కోపమునొందింపఁబడినవాఁడై; మహతా=గొప్పదగు; సాలేన=వృక్షముచేత ; ప్రహస్తస్య=ప్రహస్తునియొక్క ; మనోజవాన్ = మనస్సుయొక్క వేగమువంటి వేగముగల; హయాన్=గుఱ్ఱములను ; ప్రజఘాన=వధించెను.

మహాబలుండగునీలుండు, ఆబాణవర్షంబునకుఁగోపించి, యొకమహావృక్షంబుగొని, మనోవేగంబులగుప్రహస్తునిగుఱ్ఱంబులనువధించెను.

అని, తాత్పర్యము.

తత స్తచ్చాప ముద్గృహ్య ప్రహస్తస్య మహాబలః. ౪౭
బభంజ తరసా నీలో ననాద చ భృశంబలీ

టీక॥ తతః=అంత ; మహాబలః=అధికమయినబలముగల; నీలః=నీలుఁడు ; ప్రహస్తస్య= ప్రహస్తునియొక్క ; తత్=ఆ; చాపం = ధనస్సును; ఉద్గృహ్య=పట్టుకొని; తరసా=వేగమున ; బభంజ=విఱిచెను. భృశంబలీ= మహాబలి; ననాదచ=అఱచెను.

అంత, మహాబలశాలియగునీలుండు, వేగంబున, నాప్రహస్తునిచేతి ధనుస్సునూడిపట్టుకొని, విఱిచివైచి, పెద్దకూఁతలు సింహనాదంబుగాఁజేసెను.

అని, తాత్పర్యము.

విధనుస్తు కృత స్తేన ప్రహస్తో వాహినీపతిః. ౪౮
ప్రగృహ్య ముసలం ఘోరం స్యందనా దవపుప్లువే

టీక॥ వాహినీపతిః= సేనానాయకుఁడగు; ప్రహస్తః=ప్రహస్తుఁడు; తేన=ఆనీలునిచేత; విధనుః= ధనస్సులేనివాఁడు; కృతస్తు= చేయఁబడినవాఁడైనంతనె; ఘోరం=భయంకరమయిన; ముసలం=రోఁకలిని; ప్రగృహ్య = పట్టుకొని; స్యందనాత్ = రథంబునసుండి; అవప్లుప్లువే=ఉఱికెను.

రాక్షససేనానాయకుఁడగుప్రహస్తుఁడు, అన్నీలునిచేవిరథుండును విధనుష్కుండునుగావింపఁబడి, భయంకరంబగుముసలంబుచేతంగొని, రథంబునుండి నేలకుఱికెను.

అని, తాత్పర్యము.




తావుభౌ వాహినీముఖ్యౌ జాతవైరౌ తరస్వినౌ. ౪౬
స్థితౌ క్షతజదిగ్ధాంగౌ ప్రభిన్నావివ కుంజరౌ

టీక॥ వాహినీముఖ్యౌ = సేనానాయకులును; జాతవైరౌ = పుట్టిన వైరముగలవారలును; తరస్వినౌ = బలవంతులును; క్షతజదిగ్ధాంగౌ = నెత్తురుచేఁబూయఁబడిన దేహము గలవారలునగు; తౌ = ఆనీలప్రహస్తులు; ఉభౌ = ఇద్దఱు; ప్రభిన్నౌ = మదించిన; కుంజరావివ = ఏనుఁగులుంబోలె; స్థితౌ = నిలిచిరి.

పరస్పరబద్ధవైరులును బలవంతులును నెత్తురంటఁబడిసిన దేహము గలవారలునగు నావానరరాక్షససేనానాయకులు నీలప్రహస్తులిద్దఱు, మదపుటేనుఁగులుంబోలెనొండొరులందాఁకి నిలిచిరి. అని, తాత్పర్యము.

ఉల్లిఖంతౌ సుతీక్ష్ణాభి ర్దంష్ట్రాభి రితరేతరమ్. ౪౭
సింహశార్దూలసదృశౌ సింహశార్దూలచేష్టితౌ
విక్రాంతవిజయౌ వీరౌ సమరేష్వనివర్తినౌ. ౪౮
కాంక్షమాణౌ యశః ప్రాప్తుం వృత్రవాసవయో స్సమౌ

టీక॥ సింహశార్దూలసదృశౌ = సింహములతోను బెబ్బులులతోను సమానులును; సింహశార్దూలచేష్టితౌ = సింహశార్దూలములయొక్క చేష్టలవంటిచేష్టలుగలవారలును; విక్రాంతవిజయౌ = ఆక్రమింపఁబడినజయముగలవారలును; వీరౌ = పరాక్రమశాలులును; సమరేషు = యుద్ధములయందు; అనివర్తినౌ = మఱలనివారలును; వృత్రవాసవయోః = వృత్రదేవేంద్రులకు; సమౌ = సరియయినవారలునగు; తౌ (అధ్యాహృతము) = ఆప్రహస్తుఁడునునీలుండును; సుతీక్ష్ణాభిః = మిక్కిలియుఁగఱుకులయిన; దంష్ట్రాభిః = కోఱలచేత; ఇతరేతరం = ఒండొరులను; ఉల్లిఖంతౌ = గీఱుకొనుచు; యశః = కీర్తిని; ప్రాప్తుం = పొందుటకు; కాంక్షమాణౌ = కోరుచు; స్థితౌ (అధ్యాహృతము) = నిలిచిరి.

సింహశార్దూలంబులతో సమానులును సింహశార్దూల చేష్టితులును పెక్కుయుద్ధంబుల నిదివఱకు జయంబు నొందియుండు వారలునువీరులునుయుద్ధంబున వెనుదీయనివారలును వృత్రాసురదేవేంద్రులకు సరియయిన వారలు




నగు నా ప్రహస్తుండును నీలుండును, తీక్ష్ణంబులగు కొఱలచే, నొండరుల దేహంబున గాయంబులు వడఁబొడిచ్చుచు యంబుఁగోరికొంతదడవు మల్ల యుద్ధం బు గావించిరి. అని, తాత్పర్యము.

అజఘాన తదా నీలం లలాటే ముసలేన సః. ౪౯
ప్రహస్తః పరమాయత్తస్తస్య సుస్రావ శోణితమ్

టీక॥ సః=ఆ; ప్రహస్తః=ప్రహస్తుఁడు; తదా=అప్పుడు; పరమాయత్తః=మిక్కిలియుసిద్ధుఁడై; ముసలేన=రోఁకటిచేత; నీలం=నీలుని; లలాటే=నొసటియందు; అజఘాన=కొట్టెను. తస్య=ఆ నీలునియొక్క; శోణితం=నెత్తురు; సుస్రావ=కాఱెను.

అప్పుడు, ప్రహస్తుఁడు, పరమవేగంబున, ముసలంబునీనీలునినొసట ప్రదేశంబునఁబ్రహరింప, నందుండి, రక్తంబు కాఱెను. అని, తాత్పర్యము.

తతః శోణితదిగ్ధాంగః ప్రగృహ్య సుమహాతరుమ్. ౫౦
ప్రహస్తస్యోరసి క్రుద్ధో విససర్జ మహాకపిః

టీక॥ తతః=అంత; మహాకపిః=నీలుఁడు; శోణితదిగ్ధాంగః=నెత్తుటంబూయఁబడిన దేహముగలవాఁడై; క్రుద్ధః=కోపించినవాఁడై; సుమహాతరుం=మిక్కిలియుగొప్పవృక్షమును; ప్రగృహ్య=గ్రహించి; ప్రహస్తస్య=ప్రహస్తునియొక్క; ఉరసి=ఱొమ్మునందు; విససర్జ=విడిచెను.

అంత, దేహంబంతయు నెత్తుటం దడిసి, నీలుండు కోపించి, యొక మహావృక్షంబుఁగొని, ప్రహస్తునివక్షస్థలంబుపై, వేసెను.

అని, తాత్పర్యము.

తమచింత్య ప్రహారం స ప్రగృహ్య ముసలం మహత్. ౫౧
అభిదుద్రావ బలినం బలాన్నీలం ప్లవంగమమ్

టీక॥ సః=ఆ ప్రహస్తుఁడు; తం=ఆ; ప్రహారం=దెబ్బను; అచింత్య(అచింతయిత్వా)=తలంపక; మహత్=గొప్పదగు; ముసలం=రోఁకటిని; ప్రగృ




హ్య=తీసికొని; బలాత్= బలిమివలన; బలినం=అధికమయినబలముగలు; ప్లవంగమం=వానరుఁడగు; నీలం=నీలుని; అభిదుద్రావ=ఎదుర్కొనిపరుగెత్తెను.

ఆప్రహస్తుండు, ఆదెబ్బనుసరకుసేయక, అమ్మహాముసలంబుగొని, బలవంతుండగు నీలునిపైకిఁబరుగెత్తెను.

అని, తాత్పర్యము.

తమ్ముగ్రవేగం సంరబ్ధ మాపతంతం మహాకపిః. ౪౨
తత స్సంప్రేక్ష్య జగ్రాహ మహావేగో మహాశిలామ్

టీ॥ తతః=అంతట; మహావేగః= అధికమయినవేగముగలు; మహాకపిః = నీలుండు; ఉగ్రవేగం= భయంకరమయినవేగముగలవాఁడును; సంరబ్ధం= సంరంభముగలవాఁడునగు; ఆపతంతం=వచ్చుచున్న; తం=ఆప్రహస్తుని; సంప్రేక్ష్య=చూచి; మహాశిలాం = గొప్పఱాతిని; జగ్రాహ=తీసికొనెను.

అంత, మహావేగుఁడగు నీలుండు, ఆప్రహస్తుండు భయంకరవేగంబునఁ దనపైకివచ్చుటఁజూచి, యొక్కగొప్పశిల నుగ్రహించెను. అని, తాత్పర్యము.

తస్య యుద్ధాభికామస్య మృధే ముసలయోధినః. ౪౩
ప్రహస్తస్య శిలాం నీలో మూర్ధ్ని తూర్ణ మపాతయత్

టీ॥ నీలః=నీలుండు; మృధే= యుద్ధమునందు; యుద్ధాభికామస్య = యుద్ధంబునందుఁగోరికగలవాఁడును; ముసలయోధినః = ముసలముతోఁబోరువాఁడునగు; తస్య = ఆప్రహస్తునియొక్క; మూర్ధ్ని=తలయందు; శిలాం= ఱాయిని; తూర్ణం=శీఘ్రముగా ; అపాతయత్ =వేసెను.

నీలుండు, ముసలంబుతోయుద్ధంబు సేయుచుఁ దనపైకిఁ బఱతెంచుచున్న యాప్రహస్తునితలమీఁద , శీఘ్రంబున నాశిలం బడవేసెను.

అని, తాత్పర్యము.

సా తేన కపిముఖ్యేన విముక్తా మహతీ శిలా. ౪౪
బిభేద బహుధా ఘోరా ప్రహస్తస్య శిర స్తదా

స ౫౮

టీక॥ తదా = అప్పుడు ; కపిముఖ్యేన = వానరశ్రేష్ఠుండగు; తేన = అనీలునిచేత; విముక్తా = విడువఁబడిన ; ఘోరా = భయంకరమయిన; మహతీ = గొప్పదగు; సా = ఆ, శిలా = ఱాయి; ప్రహస్తస్య = ప్రహస్తునియొక్క ; శిరసి = తలను; బహుధా = పెక్కువ్రయ్యలుగా ; విభేద = భేదించెను,

అప్పుడు, వానరశ్రేష్ఠుండగు నీలుం డువైచిన భయంకరాకారంబగు నమ్మహాశిలచేఁ బ్రహస్తునితల, పెక్కువ్రక్కలయి రూపఱిపోయెను.

అని, తాత్పర్యము.

స గతాసుర్గతశ్రీకో గతసత్త్వో గతేన్ద్రియః. ౫౫
పపాత సహసా భూమౌ ఛిన్నమూల ఇవ ద్రుమః

టీక॥ సః = ఆప్రహస్తుండు ; గతాసుః = పోయిన ప్రాణములు గలవాఁడై; గతశ్రీకః = పోయినకాంతిగలవాఁడై; గతసత్త్వః = పోయినబలముగలవాఁడై; గతేంద్రియః = పోయినయింద్రియములుగలవాఁడై; ఛిన్నమూలః = నఱుకఁబడినవేళ్లుగల; ద్రుమఇవ = వృక్షమువలె; సహసా = శీఘ్రముగ; భూమౌ = నేలయందు; పపాత = పడెను.

ఆప్రహస్తుండు, కాంతియు బలంబు నింద్రియంబులు నడంచి, గతప్రాణుండై, నఱకఁబడిన వేళ్లుగల వృక్షంబు కైవడి, గటాలున నేలంగూలెను.

అని, తాత్పర్యము.

ప్రభిన్నశిరసస్తస్య బహు సుస్రావ శోణితమ్. ౫౬
శరీరాదపి సుస్రావ గిరేః ప్రస్రవణం యథా

టీ॥ తస్య = ఆప్రహస్తునియొక్క; ప్రభిన్నశిరసః = పగిలినతలనుండియు ; శరీరాదపి = దేహముననుండియు ; బహు = అధికమయిన; శోణితం = నెత్తురు; సుస్రావ = కాఱెను. గిరేః = పర్వతముననుండి; ప్రస్రవణంయథా = సెలయేఱువలె; సుస్రావ = కాఱెను.

ఆప్రహస్తుని భిన్నంబగు శిరస్సువలనండియు దేహంబుననుండియు, పర్వతంబుననుండి సెలయేఱు ప్రవహించునట్లు, అధికముగా నెత్తురు కాఱినది.

అని, తాత్పర్యము.

హతే ప్రహస్తే నీలేన తదకంప్యం మహద్బలమ్. ౫౭
రక్షసా మప్రహృష్టానాం లంకా మభిజగామహ

టీక॥ నీలేన=నీలునిచేత; ప్రహస్తే= ప్రహస్తుఁడు; హతే = వధింపఁబడిన వాఁడగుచుండఁగా; అప్రహృష్టానాం= సంతోషమునొందనట్టి, దుఃఖితులగు ననుట; రక్షసాం = రాక్షసులయొక్క; అకంప్యం=కదలింపరాని; బలం = సేన; లంకాం= లంకను ; అభిజగామ= పొందెను "హ" అనునది పాదపూరణార్థము).

నీలుండు ప్రహస్తుని వధించినపిమ్మట, నంతవఱకు నప్రహృష్యులు గానుండినా రాక్షససైనికులందఱు, పరమ దుఃఖితులయి, లంకకుఁబోయిరి, అని, తాత్పర్యము.

న శేకు స్సమరే స్థాతుం నిహతే వాహినీపతౌ. ౫౮
సేతుబంధం సమాసాద్య వికీర్ణం సలిలం యథా

టీక॥ సమరే=యుద్ధమునందు; వాహినీపతౌ=సేనానాయకుఁడు ; నిహతే=వధింపఁబడినవాఁడగుచుండఁగా ; రాక్షసాః(అధ్యాహృతము) = రాక్షసులు; స్థాతుం=నిలుచుటకు; సేతుబంధం=అనకట్టను ; సమాసాద్య= పొంది; వికీర్ణం=భగ్నమయిన; సలిలంయథా=జలమువలె; న శేకుః=చాలరైరి.

యుద్ధంబున సేనానాయకుండు నిహతుండైనపిదప, జలంబనకట్టను దాఁకి యావలకిఁ బ్రవహింపఁజాలనట్టు, రాక్షసులు నిలువఁజాలరైరి.

అని, తాత్పర్యము.

హతే తస్మింశ్చమూముఖ్యే రాక్షసా స్తే నిరుద్యమాః. ౫౯

టీక॥ చమూముఖ్యే=సేనానాయకుఁడగు; తస్మిన్=ఆప్రహస్తుఁడు ; హతే= వధింపఁబడినవాఁడగుచుండఁగా; తే=ఆరాక్షసాః=రాక్షసులు ; నిరుద్యమాః=ప్రయత్నములేనివారలు ; అభూవన్(అధ్యాహృతము)=అయిరి.

రాక్షససేనానాయకుండగు ప్రహస్తుండు వధింపఁబడినవెనుక రాక్షస

సైనికులు, ఏమియుఁజేయఁజాలక యూరకుండిరి. అని, తాత్పర్యము.

తే రక్షఃపతిగృహం గత్వా ధ్యానమూకత్వ మాస్థితాః
ప్రాప్తాః శోకార్ణవం తీవ్రం నిస్సంజ్ఞా ఇవ తేఽభవన్. ౬౦

టీక॥ తే=ఆరాక్షసులు; రక్షఃపతిగృహం=రావణునియింటికి; గత్వా=పోయి; ధ్యానమూకత్వం= చింతచే మూఁగవారగుటను; ఆస్థితాః=పొందినవారలయి; తీవ్రం=అధికమయిన; శోకార్ణవం = దుఃఖసముద్రమును; ప్రాప్తాః = పొందినవారలయి ; నిస్సంజ్ఞాఇవ= తెలివితప్పినవారలువలె; అభవన్=ఉండిరి.

ఆరాక్షసులు, రావణునియొద్దకుఁబోయి, చింతావశంబున, మూఁగలవలె నేమియు మాటలాడఁజాలక, దుఃఖసముద్రమగ్నులయి, మూర్ఛితులుంబోలె నుండిరి.

అని, తాత్పర్యము.

తతస్తు నీలో విజయీ మహాబలః
ప్రశస్యమాన స్స్వకృతేన కర్మణా
సమేత్య రామేణ సలక్ష్మణేన చ
ప్రహృష్టరూపస్తు బభూవ యూథపః. ౬౧

టీక॥ తతస్తు=అంతను; యూథపః=సేనాపతియు, విజయీ= జయముగలవాఁడును; మహాబలః=అధికమయినబలముగలవాఁడును; నీలస్తు= నీలుఁడును; సలక్ష్మణేన = లక్ష్మణునితోఁగూడిన; రామేణ= రామునితో; సమేత్య= చేరియు; స్వకృతేన=తనచేఁజేయఁబడిన; కర్మణా=కార్యముచేత; ప్రశస్యమానః=పొగడఁబడుచున్నవాఁడై; ప్రహృష్టరూపః=మిక్కిలియు సంతోషించినవాఁడు; బభూవ=అయ్యెను.

అంత, మహాబలుండును జయశాలియునగువానరవాహినీనాయకుండు నీలుండు, రామలక్ష్మణులం జేరి, తానుగావించినప్రహస్తవధంబునకు, నందఱిచేతఁ బ్రశంసింపఁబడుచుఁ, బరమసంతోషంబున నుండెను.

అని, తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
యుద్ధకాండే, అష్టపంచాశస్సర్గః.
ఇది, స్పష్టార్థము.

ఇది, పరమార్థచంద్రికాఖ్యానంబగు, శ్రీమద్రామాయణాంధ్ర
వ్యాఖ్యానంబునందు, యుద్ధకాండాష్టపంచాశసర్గటీక,
ముగిసినది.

శ్రీ

ఏకోనషష్టితమసర్గప్రారంభః.

తస్మిన్ హతే రాక్షససైన్యపాలే
ప్లవంగమానా మృషభేణ యుద్ధే
భీమాయుధం సాగరతుల్యవేగం
విదుద్రువే రాక్షసరాజసైన్యమ్. ౧

టీక॥ యుద్ధే=యుద్ధమునందు; ప్లవంగమానాం = వానరులలో; ఋషభేణ=శ్రేష్ఠుండగునీలునిచేత; రాక్షససైన్యపాలే=రాక్షససేనను బాలించునట్టి; తస్మిన్=ఆప్రహస్తుండు; హతే=చంపఁబడఁగా; భీమాయుధం= భయంకరములయిన యాయుధములు గలదియు; సాగరతుల్యవేగం= సముద్రముతో సమానమయిన వేగముగలదియునగు; రాక్షసరాజసైన్యం = రాక్షసులకుఁ బ్రభువైన రావణుని సేన; విదుద్రువే=పరుగెత్తినది.

వానరవరిష్ఠుండగునీలునిచే రాక్షససేనాపాలకుఁడయినప్రహస్తుండు నిహతుండయినపిదప, భయంకరములయిన యాయుధములుగలదియు సముద్రమునకుంబోలె మహావేగంబుగలదియునగు నారాక్షససేన, లంకకుఁ బరుగెత్తినది.

అని, తాత్పర్యము.

గత్వాథ రక్షోధిపతే శ్నశంసు

సేనాపతిం పావకసూనుశస్తమ్
తచ్చాపి తేషాం వచనం నిశమ్య
రక్షోధిపః క్రోధవశం జగామ. ౨

టీక॥ అథ=అంత ; తే(అధ్యాహృతము)=ఆ రాక్షసులు; గత్వా=పోయి; రక్షోధిపతేః=రాక్షసరాజుండగు రావణునకు; సేనాపతిం=సేనానాయకుండగు ప్రహస్తుని; పావకసూనుశస్తం=అగ్నికొమరుడైన నీలునిచే వధింపబడిన వానిగా; శశంసుః=చెప్పిరి. రక్షోధిపః=రావణుడు; తత్=ఆ; తేషాం=వారలయొక్క; వచనం అపి=మాటను; నిశమ్య=విని; క్రోధవశం=కోపముయొక్క స్వాధీనతను; జగామ=పొందెను.

అంత, ఆ రాక్షసులుపోయి, రావణునకు, "సేనానాయకుండగు ప్రహస్తుడు, నీలునిచేత హతుండయ్యె" నని విన్నవింప, ఆ రాక్షసరాజు, వారల మాటను విని, కోపమును పొందెను.

అని, తాత్పర్యము.

సంఖ్యే ప్రహస్తం నిహతం నిశమ్య
శోకార్దితః క్రోధపరీతచేతాః
ఉవాచ తాన్ నైరృతయోధముఖ్యా
నింద్రో యథా చామరయోధముఖ్యాన్. ౩

టీక॥ సః(అధ్యాహృతము)=ఆ రావణుడు; ప్రహస్తం=ప్రహస్తుని; సంఖ్యే=యుద్ధమునందు; నిహతం=చంపబడినవానిగా; నిశమ్య=విని; శోకార్దితః=దుఃఖముచేత పీడింపబడినవాడై; క్రోధపరీతచేతాః=కోపముచేత వ్యాపింపబడిన మనస్సుగలవాడై; తాన్=ఆ; నైరృతయోధముఖ్యాన్=రాక్షసయోధశ్రేష్ఠులనుగూర్చి; ఇంద్రః=ఇంద్రుడు; అమరయోధముఖ్యాన్=దేవయోధశ్రేష్ఠులనుగూర్చి వలె, ఉవాచ=చెప్పెను.

అంత రావణుడు, ప్రహస్తుండు యుద్ధంబున హతుండగుటను విని, శోకక్రోధంబులు మనంబున నెనయంగాన, సమీపంబున నుండు రాక్షసోత్తములం జూచి, దేవోత్తములకింద్రుండు చెప్పునట్లు, ఇట్లని, చెప్పెను. అని, తాత్పర్యము.

నావజ్ఞా రిపవే కార్యా యైరింద్రబలసూదనః

సూదిత స్సైన్యపాలో మే సానుయాత్ర స్సకుంజరః. ౪

టీక॥ యైః=ఎవ్వరిచేత ; ఇంద్రబలసూదనః = దేవేంద్రునిసేననువధించునట్టి; సానుయాత్రః = అనుచరులతోఁగూడినవాఁడును; సకుంజరః = ఏనుఁగులతోఁగూడినవాఁడునగు ; మే= నాయొక్క; సైన్యపాలః=సేనానాయకుండగుప్రహస్తుఁడు; సూదితః= వధింపఁబడినాఁడో; తస్మై (అట్టి) (తేభ్యః ము)=అట్టి;రిపవే (రిపుభ్యః)= శత్రువులకొఱకు;అవజ్ఞా=అవమానము; న కార్యా=చేయఁదగినదికాదు.

దేవేంద్రునిబలంబునువధించునట్టినా సేనానాయకుని సపరివారంబుగాఁ బొరిగొన్నట్టిమనశత్రువులు , వానరులను బుద్ధిచే, స్వల్పముగాఁదలంపఁదగినవారలు కారు. అని, తాత్పర్యము.

సోఽహం రిపువినాశాయ విజయాయా౽విచారయన్

స్వయమేవ గమిష్యామి రణశీర్షం తదద్భుతమ్. ౫

టీక॥ సః=అట్టి;అహం=నేను; అవిచారయన్= ఆలోచింపనివాఁడనై; రిపువినాశాయ = శత్రువులనాశముకొఱకును; విజయాయ = గెలుపుకొఱకును;స్వయమేవ=నేనే;తత్ = ఆ; అద్భుతం = ఆశ్చర్యకరమగు; రణశీర్షం=యుద్ధశిరస్సును; గమిష్యామి= పొందెదను.

నేనింకనాలోచింపను ; నేనేశత్రువులనువధించి విజయంబుఁజేకొనుటకై యల్పులచేఁ బ్రబలులు వధింపఁబడుటచే నాశ్చర్యకరముగానుండునట్టి యాయుద్ధంబునకుఁబోయెదను.

అని, తాత్పర్యము.

అద్య తద్వానరానీకం రామంచ సహలక్ష్మణమ్

నిర్దహిష్యామి బాణౌఘై ర్వనం దీప్తై రివాగ్నిభిః. ౬

టీక॥ అద్య=ఇప్పుడు;వనం = అడవిని;దీప్తైః= మండుచున్న;అగ్నిభిరివ= నిప్పులచేతవలె;తత్ = ఆ;వానరానీకం=వానరసేనను;సలక్ష్మణం= లక్ష్మ

కునితోఁగూడిన; రామంచ = రాముని; బాణౌఘైః = బాణముల సమూహములచేత; నిర్దహిష్యామి = దహించెదను.

ఇప్పుడు, కార్చిచ్చు వనంబును దహించునట్లు, బాణంబులచే, నారామలక్ష్మణులను వానరసేన నంతయు దహించెదను. అని, తాత్పర్యము.

స ఏవ ముక్త్వా జ్వలనప్రకాశం
రథం తురంగోత్తమరాజియుక్తమ్
ప్రకాశమానం వపుషా జ్వలంతమ్
సమారురోహామరరాజశత్రుః ॥

టీక॥ అమరరాజశత్రుః = దేవేంద్రుని శత్రువయిన; సః = ఆరావణుఁడు; ఏవం = ఇట్లు; ఉక్త్వా = చెప్పి; జ్వలనప్రకాశం = అగ్నియొక్క ప్రకాశమువంటి ప్రకాశముగలదియు; తురంగోత్తమరాజియుక్తం = గుఱ్ఱములలో మిక్కిలియుత్తమములగువానితోఁగూడినదియు; ప్రకాశమానం = అలంకారములచేఁబ్రకాశించుచున్నదియును; వపుషా = దేహముచేత; జ్వలంతం = ప్రకాశించుచున్నదియునగు; రథం = రథమును; సమారురోహ = ఎక్కెను.

దేవేంద్రశత్రుఁడగు రావణుండు, ఈప్రకారమునఁ జెప్పి, అగ్నితో బోలెడు దేహస్సు గలదియు సూత్తమాశ్వంబులు పూన్చినదియు నలంకారంబులచేతను స్వరూపముచేతను బ్రకాశించుచున్నదియునగు రథము నారోహించెను.

అని, తాత్పర్యము.

స శంఖభేరీపణవప్రణాదై
రాస్ఫోటితక్ష్వేళితసింహనాదైః
పుణ్యైః స్తవైశ్చాప్యభిపూజ్యమాన
స్తదా యయౌ రాక్షసరాజముఖ్యః ॥

టీక॥ తదా = అప్పుడు; రాక్షసరాజముఖ్యః = రాక్షసరాజులలో శ్రేష్ఠుండగు; సః = ఆరావణుఁడు; శంఖభేరీపణవప్రణాదైః = శంఖములయొక్కయు

భేరులయొక్కయు సుకుకుల యొక్క యుద్ధ్వనులచేతను; ఆస్ఫోటితక్ష్వేళితసింహనాదైః = భుజాస్ఫాలనశబ్దములచేతను సింహనాదములచేతను ; పవిత్రైః=పవిత్రములయిన; స్తవైః=స్తోత్రములచేతను; పూజ్యమానః=పూజింపబడుచున్నవాడై ; యయౌ = పోయెను.

అప్పుడు , రాక్షసరాజోత్తముండగు రావణుండు శంఖభేరీపణవాదివాద్యధ్వనులచేతను భుజాస్ఫాలనసింహనాదధ్వనులచేతను నానావిధస్తోత్రములచేతను గొనియాడఁబడుచు, యుద్ధంబునకుఁబోయెను అని, తాత్పర్యము.

స శైలజీమూతనికాశరూపై
ర్మాంసాదనైః పావకదీప్తనేత్రైః ।
బభౌ వృతో రాక్షసరాజముఖ్యో
భూతైర్వృతో రుద్రఇవాసురేశః. ౯

టీక॥ రాక్షసరాజముఖ్యః = రాక్షసరాజులలో శ్రేష్ఠుఁడైన; సః=ఆ; అసురేశః = రావణుఁడు; శైలజీమూతనికాశరూపైః=పర్వతములతోను మేఘములతోను సమానములయిన యాకారములు గలవారలును ; పావకదీప్తనేత్రైః= నిప్పువలెమండుచున్నకన్నులు గలవారలునగు; మాంసాదనైః=రాక్షసులచేత; వృతః=చుట్టఁబడినవాఁడై; భూతైః=భూతములచేత; వృతః=చుట్టఁబడిన; రుద్రఇవ = రుద్రుఁడువలె; బభౌ=ప్రకాశించెను.

రాక్షసరాజోత్తముండగు నారావణుఁడు, పర్వతమేఘంబులతో సమానములయిన యాకారములుగలవారలును నిప్పులవంటికన్నులుగలవారలునగు రాక్షసులచేఁ బరివృతుండై , భూతంబులచేఁ బరివేష్టితుండగు రుద్రునికైవడిఁ, బ్రకాశించెను. అని, తాత్పర్యము.

తతో నగర్యాస్సహసా మహౌజా
నిష్క్రమ్య తద్వానరసైన్యముగ్రమ్
మహార్ణవాభ్రస్తనితం దదర్శ
సముద్యతం పాదపశైలహస్తమ్. ౧౦




టీక॥ తతః = అంతట; మహాతేజాః = అధికమయినప్రతాపముగల రావణుడు; సహసా = శీఘ్రముగ; నగర్యాః = పట్టణమునుండి; నిష్క్రమ్య = వెడలి; ఉగ్రం = భయంకరమైన; మహార్ణవాభ్రస్తనితం = మహాసముద్రముయొక్కయు మేఘముయొక్కయు ధ్వనివంటిధ్వనిగలదియు; పాదపశైలహస్తం = వృక్షములను పర్వతములను చేతులందు గలదియు; సముద్యతం = సన్నద్ధమయినయునగు; తత్ = ఆ; వానరసైన్యం = వానరసేనను; దదర్శ = చూచెను.

అంత, మహాపరాక్రమశాలియగు రావణుండు, శీఘ్రంబునఁ బట్టణంబు వెలువడి, భయంకరంబును మహాసముద్రంబునకును మేఘంబునకును బోలెను ధ్వనిగలదియు వృక్షంబులు శైలంబులు చేతులం దాల్చి యుద్ధసన్నద్ధంబై యున్నదియు నగు నవ్వానరసైన్యముం జూచెను. అని, తాత్పర్యము.

తద్రాక్షసానీక మతిప్రచండ
మాలోక్య రామో భుజగేంద్రబాహుః
విభీషణం శస్త్రభృతాం వరిష్ఠ
మువాచ సేనానుగతః పృథుశ్రీః. ౧౧

టీక॥ సేనానుగతః = వానరసేనచే పరివృతుండును; పృథుశ్రీః = అధికమయినకాంతిగలవాఁడును; భుజగేంద్రబాహుః = సర్పరాజువంటిభుజములుగలవాఁడునగు; రామః = రాముఁడు; అతిప్రచండం = మిక్కిలియుభయంకరమయిన; తత్ = ఆ; రాక్షసానీకం = రాక్షససేనను; ఆలోక్య = చూచి; శస్త్రభృతాం = ఆయుధంబుధరించినవారలలో; వరిష్ఠం = శ్రేష్ఠుఁడగు; విభీషణం = విభీషణునిఁగూర్చి; ఉవాచ = చెప్పెను.

సర్పరాజువంటి బాహువులుగల రాముండు, యుద్ధోత్సాహంబునను మించినకాంతిగలవాఁడై, వానరసేనాపరివృతుండై మహాభయంకరంబై యున్నయా రాక్షససేనంగని, యాయుధధారులలోన శ్రేష్ఠుఁడగు విభీషణునింజూచి, యిట్లని, చెప్పెను. అని, తా.

నానాపతాకాధ్వజశస్త్రజుష్టం
ప్రాసాసిశూలాయుధశస్త్రజుష్టమ్




స ౫౯

సైన్యం గజేంద్రోపమనాగజుష్టం
కస్యేద మక్షోభ్య మభీరుజుష్టమ్. ౧౨

టీక॥ నానాపతాకాధ్వజశస్త్రజుష్టం= నానావిధములయినపట్టుబట్టలతోను రాజచిహ్నములువ్రాసినబట్టలతోను ఆయుధములతోను గూడినదియు; ప్రాసాసిశూలాయుధశస్త్రజుష్టం=ఈటెలుకత్తులుశూలములుధనుస్సులుననునాయుధములతోఁగూడినదియు; గజేంద్రోపమనాగజుష్టం= ఐరావతముతోఁబోలుగలయేనుఁగులతోఁగూడినదియు, అక్షోభ్యం= కలఁతపెట్టరానిదియు; అభీరుజుష్టం=భయములేనివారలతోఁగూడినదియునగు; ఇదం=ఈ; సైన్యం = సేన ; కస్య= ఎవ్వనిది?

నానావిధములయిన ధ్వజములతోఁ గూడినదియుఁ బ్రాసములు ఖడ్గములు శూలములు ధనస్సులు మొదలగునాయుధములతోఁగూడినదియు నైరావతసమానంబులగు నుత్తమగజంబులతోఁగూడినదియు నక్షోభ్యంబును శూరమయంబును గు సేన యెవ్వనిది? అని, రాముఁడు, విభీషణునితోఁ జెప్పెను.

అంత, తాప్పుడు,

తతస్తు రామస్య నిశమ్య వాక్యం
విభీషణ శ్శక్రసమానవీర్యః
శశంస రామస్య బలప్రవేకం
మహాత్మనాం రాక్షసపుంగవానామ్. ౧౩

టీక॥తతస్తు=అంతను ; శక్రసమానవీర్యః=ఇంద్రునితో సమానమయిన పరాక్రమముగల;విభీషణః = విభీషణుఁడు; రామస్య=రామునియొక్క ; వాక్యం=మాటను;నిశమ్య=విని;రామస్య=రామునకు ; మహాత్మనాం = అధికములైనపరాక్రమముగల; రాక్షసపుంగవానాం=రాక్షసశ్రేష్ఠులయొక్క; బలప్రవేగం=బలాతిశయమును; శశంస= చెప్పెను.

అంత, దేవేంద్రసమానపరాక్రముఁడగు విభీషణుండు, రాముని మాటను విని, రామునకు, మహాపరాక్రమశాలులగు నారాక్షసోత్తముల , బలాతిశయంబు

లం, జెప్పెను. అని, తాత్పర్యము.

యో౽సౌ నవస్యన్దనగో మహాత్మా
నవోదితార్కోపమతామ్రవక్త్రః
ప్రకంపయ న్నాగశిరో౽భ్యుపైతి
హ్యకంపనం త్వేవ మవేహి రాజన్. ౧౪

టీక॥ రాజన్ = రాముఁడా ! మహాత్మా = అధికమైన పరాక్రమముగల వాఁడును; నవోదితార్కోపమ తామ్రవక్త్రః = నూతనముగా నుదయించిన సూర్యునితోఁబోలికగల యెఱ్ఱని ముఖముగలవాఁడును; యః = ఏ; అసౌ = ఈ తఁడు; నవస్యన్దనగః = క్రొత్త రథ మెక్కినవాఁడై; నాగశిరః = ఏనుఁగు శిరస్సును; ప్రకంపయన్ = కదలించుచు; అభ్యుపైతి = వచ్చుచున్నాఁడో, ఏతం = ఈతని; అకంపనం = అకంప నుఁగా; అవేహి = ఎఱుంగుము.

రామునా! క్రొత్తదో, నూతనముగా నుదయించినసూర్యునిపగిది యెఱ్ఱనైనముఖముగలిగి, ఏనుఁగుమీఁద నుండి, తన దేహభారముచే నేనుఁగు శిరస్సు వంచుచు, బిగ్గఁబట్టుకొని వచ్చుచున్నవాఁడే, అతఁడు రావణభ్రాతయగు అకంపనుఁడు. అని, తాత్పర్యము.

యో౽సౌ రథస్థో మృగరాజకేతు
ర్ధూన్వ న్ధను శ్శక్రధనుఃప్రకాశమ్
కరీవ భాత్యుగ్రవివృత్తదంష్ట్రః
స ఇంద్రజి న్నామ వరప్రధానః. ౧౫

టీక॥ యః = ఏ; అసౌ = ఈతఁడు; రథస్థః = రథమున నున్నవాఁడై; మృగరాజకేతుః = సింహము టెక్కెమునందుఁగలవాఁడై; శక్రధనుఃప్రకాశం = ఇంద్రధనుస్సుయొక్క కాంతివంటి కాంతిగల; ధనుః = ధనుస్సును; ధూన్వన్ = విదిలించుచు; ఉగ్రవివృత్తదంష్ట్రః = భయంకరములును తెఱవఁబడినవియునగు కోఱలుగలదై; కరీవ = ఏనుంగువలె; భాతి = ప్రకాశించుచున్నాఁడో; సః = అతండు; వర

ప్రధానః=వరముముఖ్యము గాఁగల; ఇంద్రజిన్నామ=ఇంద్రజిత్తనువాఁడు.

ఎవ్వఁడురథము నారోహించినవాఁడై సింహధ్వజంబలర, ఇంద్రధనస్తుల్యంబగు ధనుస్సును జ్యాకర్షణంబున ధ్వనింపఁజేయుచు, భయంకరములయిన కోఱలు బయలుపడనోరుదెఱచుకొనియుండు నేనుఁగుకైవడిఁ బ్రకాశించుచున్నాఁడో, అతండు, బ్రహ్మదత్తవరుండగు నింద్రజిత్తు. అని, తాత్పర్యము.

యస్త్వేష వింధ్యాస్తమహేంద్రకల్పో
ధన్వీ రథస్థోతిరథోతివీరః
విస్ఫారయం శ్చాప మతుల్యమానం
నామ్నాతికాయోతివివృద్ధకాయః. ౧౬

టీక॥ వింధ్యాస్తమహేంద్రకల్పః= వింధ్యపర్వతముతోను అస్తగిరితోను మహేంద్రపర్వతముతోను సమానుండును; ధన్వీ=ధనుస్సుగలవాఁడును; అతిరథః=పెక్కురథికులతో యుద్ధము సేయువాఁడును; అతివీరః=మిక్కిలియుఁ బరాక్రమశాలియునగు; యః=ఏ, ఏష చ= ఈతండును; రథస్థః=రథము నొందినవాఁడై; అతుల్యమానం=సరిలేని ప్రమాణముగల; చాపం=ధనుస్సును; విస్ఫారయన్=ధ్వనింపఁజేయుచు; అభ్యుపైతి (అధ్యాహృతము)=వచ్చుచున్నాఁడో; సః(అధ్యాహృతము)=అతండు; నామ్నా=పేరుచేత; అతికాయః= అతికాయుఁడు. అతివివృద్ధకాయః=మిక్కిలియు వృద్ధిఁబొందిన దేహముగలవాఁడు.

వింధ్యాస్తమహేంద్రపర్వతాకారుండును అతిరథుండును అతిపరాక్రమశాలియునగు నొకండు రథగతుండై యతిప్రమాణాకారంబగు ధనుస్సును ధ్వనింపఁజేయుచు, వచ్చుచున్నాఁడే, ఈతండు మహాదేహుండైన యతికాయుండు.

అని, తాత్పర్యము.

యోసౌ నవార్కోదితతామ్రచక్షు
రారుహ్య ఘంటానినదప్రణాదమ్
గజం ఖరం గర్జతి వై మహాత్మా

మహోదరో నామ స ఏష వీరః. ౧౭

టీక॥ మహాత్మా = అధికమయినపరాక్రమముగల; నవార్కోదితతామ్రచక్షుః = నూతనముగా నుదయించిన సూర్యునివలె నెఱ్ఱనైన కన్నులుగల; యః = ఏ; అసౌ = ఈతఁడు; ఘంటానినదప్రమాణం = ఘంటలధ్వనిచేనధికమయినధ్వనిగల; గజం = ఏనుంగును; ఆరుహ్య = ఎక్కి; భృశం = ఉగ్రముగా; గర్జతి = అఱచుచున్నాఁడో ("వై" అనునది పాదపూరణార్థము); సః = అట్టి; ఏషః = ఈ; వీరః = వీరుఁడు; మహోదరో నామ = మహోదరుఁడని ప్రసిద్ధుఁడు.

ఏమహాబలుండు, నవోదితంబగుసూర్యబింబంబునకుంబోలెఁ గన్నుల నెఱ్ఱఁదనంబుగదుర, ఘంటాధ్వనిశోభితంబగు నేనుంగు నెక్కి గర్జించుచు వచ్చుచున్నాఁడో, అతండు మహోదరుండు.

అని, తాత్పర్యము.

యోఽసౌ హయం కాంచనచిత్రభాండ
మారుహ్య సంధ్యాభ్రగిరిప్రకాశమ్
ప్రాసం సముద్యమ్య మరీచినద్ధం
పిశాచ ఏషోఽశనితుల్యవేగః. ౧౮

టీక॥ యః = ఏ; అసౌ = ఈతఁడు; కాంచనచిత్రభాండం = బంగారువికారములయిన నానావిధములగు నాభరణములుగలదియు; సంధ్యాభ్రగిరిప్రకాశం = సాయంకాలమందలి మేఘముతోఁ గూడినపర్వతముయొక్క కాంతివంటి కాంతిగలదియునగు; హయం = గుఱ్ఱమును; ఆరుహ్య = ఎక్కి; మరీచినద్ధం = కిరణములతోఁగూడిన; ప్రాసం = ఈఁటెను; సముద్యమ్య = పట్టుకొని; అభ్యైతి (అధ్యాహృతము) = వచ్చుచున్నాఁడో; అశనితుల్యవేగః = పిడుగుతో సమానమయినవేగముగల; ఏషః = ఈతండు; పిశాచః = పిశాచుఁడు.

ఎవ్వఁడు, బంగారుసొమ్ములచే నలంకరింపఁబడి సంధ్యామేఘయుక్తంబగు పర్వతంబు కరణింబొల్చుచున్న గుఱ్ఱంబు నారోహించి, తళతళలాడు

నంబగు ప్రాసంబుఁ జేఁబూని వచ్చుచున్నాఁడో, యీతండు పిశాచుండు; పిడుగువంటివాఁడు. అని, తాత్పర్యము.

యశ్చైష శూలం నిశితం ప్రగృహ్య
విద్యుత్ప్రభం కింకరవజ్రవేగమ్
వృషేంద్ర మాస్థాయ గిరిప్రకాశ
మాయాతి యోఽసౌ త్రిశిరా యశస్వీ. ౧౯

టీక॥ యః=ఏ; ఏషః= ఈతండు; నిశితం=తీక్ష్ణమును; విద్యుత్ప్రభం= మెఱపుయొక్క కాంతివంటి కాంతిగలదియు; కింకరవజ్రవేగం=బంటువయిన వజ్రముయొక్క వేగముగలదియు నగు; శూలం=శూలమును; ప్రగృహ్య= పట్టుకొని; గిరిప్రకాశం=పర్వతముయొక్క కాంతివంటి కాంతిగల; వృషేంద్రం= వృషభశ్రేష్ఠమును; ఆరుహ్య=ఎక్కి; ఆయాతి=వచ్చుచున్నాఁడో; యః=ప్రసిద్ధుఁడయిన; అసౌ=ఈతఁడు; యశస్వీ=అధికమయినకీర్తిగల; త్రిశిరాః=త్రిశిరుఁడు.

ఎవ్వండు, తీక్ష్ణంబును మెఱుపువలె మెఱయుచున్నదియు వజ్రాయుధము కన్నన అధికమయిన వేగముగలదియు నగు శూలంబుఁబట్టుకొని, పర్వతాకారంబగు వృషభంబు నారోహించి వచ్చుచున్నాఁడో, ఈతండు యశశ్శాలియగు త్రిశిరుండు. అని, తాత్పర్యము.

అసౌ చ జీమూతనికాశరూపః
కుంభః పృథువ్యూఢసుజాతవక్షాః
సమాహితః పన్నగరాజకేతు
ర్విస్ఫారయన్ భాతి ధను ర్విధూన్వన్. ౨౦

టీక॥ జీమూతనికాశరూపః= మేఘముతోసమానమయినరూపముగలవాఁడును; పృథువ్యూఢసుజాతవక్షాః= బలిసినదియు విశాలంబును సుందరంబునగు ఱొమ్ము గలవాఁడును; పన్నగరాజకేతుః=సర్పరాజుధ్వజమునందుఁ గలవాఁడునగు; యః(అధ్యాహృతము)= ఎవ్వఁడు; సమాహితః=సన్నద్ధుఁడై; ధ

సుః=ధనుస్సును; విస్ఫారయన్ = ధ్వనింపఁజేయుచు; విధూన్వన్=విదిరించుచు; భాతి = ప్రకాశించుచున్నాఁడో; అసౌచ=ఇతఁడును; కుంభః = కుంభుఁడు.

మేఘాకారుండు విశాలంబును మాంసలంబును సుందరంబునగు రొమ్ము గలవాఁడునగు నీరాక్షసుండు, సన్నద్ధుండై, పన్నగరాజధ్వజంబుగ్రాల, ధనుర్విస్ఫారణంబు గావించుచున్నాఁడే; ఈతఁడు కుంభుఁడు.

అని, తాత్పర్యము.

యస్త్వేష జాంబూనదవజ్రజుష్టమ్
దీప్తం సధూమం పరిఘం ప్రగృహ్య
ఆయాతి రక్షోబలకేతుభూతః
స్త్వసౌ నికుంభోఽద్భుతఘోరకర్మా. ౨౧

టీక॥ యః=ఏ; ఏషచ= ఈతఁడును; జాంబూనదవజ్రజుష్టం = బంగారముతోను వజ్రమణులతోను గూడినదియు; దీప్తం= ప్రకాశించుచున్నదియు; సధూమం= పొగతోఁగూడినదియునగు; పరిఘం=ఇనుపగుదియను; ప్రగృహ్య= పట్టుకొని; ఆయాతి= వచ్చుచున్నాఁడో; అసౌతు=ఈతఁడుమాత్రము; నికుంభః= నికుంభుఁడు. రక్షోబలకేతుభూతః=రాక్షససైన్యమునకు ధ్వజముగానుండు వాఁడు. అద్భుతఘోరకర్మా= ఆశ్చర్యకరములును భయంకరంబులునగు కార్యములుగలవాఁడు.

ఎవ్వఁడు, బంగారముతోను వజ్రములతోను నలంకరింపఁబడినదియుఁ బ్రకాశమానంబును ధూమసహితంబునగు పరిఘంబుగొని, వచ్చుచున్నాఁడో, అతఁడు, నికుంభుండు; ఈతఁడు, రాక్షససైన్యమునకంతయును ముఖ్యుఁడు; గొప్పకార్యములు గావించినాఁడు.

అని, తాత్పర్యము.

యస్త్వేష చాపాసిశరౌఘజుష్టం
పతాకినం పావకదీప్తరూపమ్
రథం సమాస్థాయ విభాత్యుదగ్రో
నరాంతకోఽసౌ నగశృంగయోధీ. ౨౨

టీక॥ యః=ఏ; ఏషచ= ఈతండు; చాపాసిశరౌఘజుష్టం = ధనస్సుతోను ఖడ్గముతోను బాణసమూహముల తోనుకూడినదియు; పతాకినం= ధ్వజముగలదియు; పావకదీప్తరూపం=అగ్నివలెఁబ్రకాశించుచున్న రూపముగలదియునగు; రథం=రథమును;సమాస్థాయ=అధిష్ఠించి; ఉగ్రః = భయంకరుండై; విభాతి= ప్రకాశించుచున్నాఁడో;అసౌ=ఈతఁడు; నరాంతకః= నరాంతకుఁడు.నగశృంగయోధీ= పర్వతశిఖరములతోఁబోరువాఁడు.

ఎవ్వండు ధనుర్బాణఖడ్గంబులతోఁ గూడినదియుధ్వజాలంకృతంబునుఅగ్నిహోత్రంబువలెఁ బ్రకాశించుచున్నదియునగు రథంబునారోహించి, భయంకరాకారుండై ప్రకాశించుచున్నాఁడో, ఈతండు నరాంతకుండు; పర్వతశిఖరంబులచే యుద్ధముసేయువాఁడు.

అని, తాత్పర్యము.

యశ్చైష నానావిధ ఘోరరూపైః
వ్యాఘ్రోష్ట్రనాగేంద్ర మృగాశ్వవక్త్రైః
భూతైర్వృతో భాతి వివృత్తనేత్రైః
సోఽసౌసురాణామపి దర్పహంతా. ౨౩

టీక॥ యః=ఏ;ఏషః=ఈతఁడును; నానావిధఘోరరూపైః = నానావిధములునుభయంకరములునగు రూపములుగలవియు; వ్యాఘ్రోష్ట్రనాగేంద్రమృగాశ్వవక్త్రైః= పెద్దపులులయొక్కయు నొంటెలయొక్కయు గజశ్రేష్ఠములయొక్కయు మృగములయొక్కయు గుఱ్ఱములయొక్కయు ముఖమువంటిముఖముగలవియు; వివృత్తనేత్రైః=తిరుగుచున్నకన్నులుగలవియునగు ; భూతైః=భూతములచేత;వృతః= చుట్టఁబడినవాఁడై;భాతి=ప్రకాశించుచున్నాఁడో,సః=అట్టి;అసౌ=ఇతండు; సురాణామపి= దేవతలయొక్కయు ; దర్పహంతా= గర్వముహరించువాఁడు.

ఎవ్వండు నానావిధభయంకరాకారంబులును వ్యాఘ్రముఖంబులును నష్ట్రముఖంబులు గజముఖంబులును మృగముఖంబులును అశ్వముఖంబులునగుభూతంబులచేఁ బరివేష్టితుండై యొప్పుచున్నాఁడో, అతండె, దేవతలగర్వము నడంచినమహాత్ముండు. అని, తాత్పర్యము.

స ౪౯

యత్రైత దిందుప్రతిమం విభాతి
చ్ఛత్రం సితంసూక్ష్మ శలాకమగ్ర్యం
అత్రైష రక్షోధిపతి ర్మహాత్మా
భూతైర్వృతో రుద్ర ఇవావభాతి. ౨౩

టీక॥ యత్ర=ఏరథమునందు ; ఇందుప్రతిమం= చంద్రునితోఁ బోలికగలదియు; సితం=తెల్లనిదియు; సూక్ష్మశలాకం=సూక్ష్మములయిన శలాకలుగలదియు; అగ్ర్యం=శ్రేష్ఠమయినదియునగు; ఏతత్=ఈ; ఛత్రం=గొడుగు; అవభాతి=ప్రకాశించుచున్నదో ; అత్ర= ఈరథమునందు; మహాత్మా=అధికమయిన పరాక్రమముగల; ఏషః=ఈ; రక్షోధిపతిః=రాక్షసరాజగు రావణుఁడు; భూతైః=భూతములచేత;వృతః= చుట్టుకొనిన; రుద్రఇవ=రుద్రుఁడువలె; అవభాతి=ప్రకాశించుచున్నాఁడు.

చంద్రతుల్యంబును సూక్ష్మశలాకంబును నుత్తమంబునగు శ్వేతచ్ఛత్రము ప్రకాశించుచున్నదో, ఈరథమునందే, మహాత్ముండగు రాక్షసరాజు, రాక్షసపరివృతుండై, భూతసేవితుండగు రుద్రునివలెఁ జెలరిల్లుచున్నాఁడు.

అని, తాత్పర్యము.

అసౌ కిరీటీ చలకుండలాస్యో
నగేంద్ర వింధ్యోపమ భీమకాయః
మహేంద్ర వైవస్వత దర్పహంతా
రక్షోధిప స్సూర్య ఇవావభాతి. ౨౪

టీ॥ కిరీటీ= కిరీటముగలవాఁడును; చలకుండలాస్యః = చలించుచున్నపోఁగులుగల ముఖముగలవాఁడును; నగేంద్రవింధ్యోపమభీమకాయః=హిమవత్పర్వతముతోను వింధ్య పర్వతముతోను బోలికగల భయంకరమయిన దేహముగలవాఁడునగు; అసౌ=ఈతఁడు ; రక్షోధిపః= రాక్షసరాజు. మహేంద్రవైవస్వతదర్పహంతా = దేవేంద్రునియొక్కయు యమునియొక్కయు గర్వమునహరించువాఁడు. సూర్యఇవ= సూర్యునివలె;అవభాతి = ప్రకాశించుచున్నాఁడు.

కిరీటధరుండును గుండలాలంకృత

ముగుముఖముగలవాఁడును హిమవత్పర్వతాకారుండునగునీతఁడు, రాక్షసరాజుండగు రావణుండు; ఇంద్రయముల గర్వంబడంచినవాఁడు; సూర్యుండుఁబోలె వెలుంగుచున్నాఁడు చూడుము. అని విభీషణుండు రామునితోఁ జెప్పెను.

అని, తాత్పర్యము.

ప్రత్యువాచ తతో రామో విభీషణ మరిందమమ్

టీక॥ తతః=అంత; రామః= రాముఁడు; అరిందమం=శత్రువుల నడంగఁద్రొక్కునట్టి; విభీషణం= విభీషణుఁగూర్చి; ప్రత్యువాచ=బదులు చెప్పెను.

అంత, రాముండు, శత్రువులనడఁగఁద్రొక్కెడువాఁడైనవిభీషణుఁ జూచి, యిట్లనిబదులుచెప్పెను. అని, తాత్పర్యము.

అహో దీప్తో మహాతేజా రావణో రాక్షసేశ్వరః. ౨౬

టీక॥ రాక్షసేశ్వరః=రాక్షసరాజుఁడగు; రావణః=రావణుఁడు; దీప్తః=కాంతిమంతుఁడు; మహాతేజాః= మహాప్రతాపుఁడు. అహో= ఆశ్చర్యము.

రాక్షసరాజుఁడగు రావణుండు, దివ్యతేజంబున వెలుఁగుచున్నాఁడు; మహాప్రతాపుఁడుగా నున్నాఁడు. ఆశ్చర్యము. అని, తాత్పర్యము.

ఆదిత్య ఇవ దుష్ప్రేక్ష్యో రశ్మిభి ర్భాతి రావణః

టీక॥ రావణః=రావణుఁడు; రశ్మిభిః=కాంతులచేత; ఆదిత్యఇవ = సూర్యుఁడువలె; దుష్ప్రేక్ష్యః= చూడఁగూడనివాఁడుగా; భాతి = ప్రకాశించుచున్నాఁడు.

రావణుండు, తేజంబున, సూర్యునిపగిదిఁ, జేఁజిచూడనలవిగాక, వెలుంగుచున్నాఁడు. అని, తాత్పర్యము.

సువ్యక్తం లక్షయే హ్యస్య రూపం తేజ స్సమావృతమ్. ౨౭

టీక॥ అస్య=ఈతనియొక్క; తేజస్సమావృతం=కాంతిచేఁబరివేష్టింపఁబడిన; రూపం=రూపమును; సువ్యక్తం=స్పష్టముగా; లక్షయేహి = చూచుచు

న్నాడుగదా!
తేజస్సునూహింపనలవిగానిదీతని రూపము, స్పష్టముగా నగపడుచున్నది. అని, తాత్పర్యము.

దేవదానవవీరాణాం వపుర్నైవంవిధం భవేత్
యాదృశం రాక్షసేంద్రస్య వపురేతత్ప్రకాశతే. ౨౮

టీక॥ రాక్షసేంద్రస్య=రాక్షసరాజుండగు రావణుని యొక్క; ఏతత్ =ఈ; వపుః=దేహము; యాదృశం = ఎట్టిదిగా; ప్రకాశతే=ప్రకాశించుచున్నదో; దేవదానవవీరాణాం = దేవదానవవీరుల యొక్కయు; వపుః= దేహము; ఏవంవిధం=ఇట్టిది; నభవేత్ =కాదు.

రాక్షసరాజుండగు నీరావణుని దేహము తేజస్సు, దేవదానవులలో నెవ్వరికిని లేదు. అని, తాత్పర్యము.

సర్వే పర్వతసంకాశాస్సర్వే పర్వతయోధినః
సర్వే దీప్తాయుధధరా యోధాశ్చాస్య మహౌజసః. ౨౯

టీక॥ అస్య= ఈ రావణుని యొక్క; మహౌజసః= అధికమయిన తేజస్సుగలవారలు; యోధాశ్చ=భటులును; సర్వే= అందఱును; పర్వతసంకాశాః=కొండలతో సమానులు. సర్వే= అందఱును; పర్వతయోధినః = కొండలచేఁబోరువారలు. సర్వే = అందఱును; దీప్తాయుధధరాః= ప్రకాశించుచున్న యాయుధములను ధరించినవారలు.

ఈతని భటులందఱు, మహాతేజులు; పర్వతాకారులు; కొండలచే యుద్ధంబు గావించువారలు; దీప్యమానంబులగు నాయుధంబులం దాల్చియున్నారు. అని, తాత్పర్యము.

భాతి రాక్షసరాజోఽసౌ ప్రదీప్తైర్భీమవిక్రమైః
భూతైః పరివృతస్తీక్ష్ణైర్దేహవద్భిరివాంతకః. ౩౦

టీక॥ అసౌ=ఈ; రాక్షసరాజః = రాక్షసుండుఁ బ్రభుఁడైన రావణుఁడును; ప్రదీప్తైః=ప్రకాశించుచున్నవారలును; భీమవిక్రమైః=భయంకర పరాక్రమములుగలు రాక్షసులచేత; పరివృతః= పరివేష్టింపఁబడినవాఁడై; తీక్ష్ణైః=క్రూర

ములను ; దేహవద్భిః = మహాకాయులనగు; భూతైః = భూతములచేత; పరివృతః(అధ్యాహృతము) = చుట్టఁబడినవాఁడగు; అంతక ఇవ = యముఁడువలె ; భాతి = ప్రకాశించుచున్నాఁడు.

రాక్షసరాజుండగునీరావణుండు, దేదీప్యమానులగు భయంకర పరాక్రములచేఁబరివేష్టితుండై, మహాకాయులగుభూతములచేఁబరివృతుండగుయమునికైవడిఁదేజరిల్లుచున్నాఁడు.
అని, తాత్పర్యము.

దిష్ట్యా య మద్య పాపాత్మా మమ దృష్టిపథం గతః

టీక॥దిష్ట్యా=దైవముచేత;అయం=ఈ;పాపాత్మా= పాపబుద్ధియగురావణుండు; మమ= నాయొక్క; దృష్టిపథం=చూపుమార్గమును;గతః= పొందినాఁడు.

దైవవశంబున, నీపాపాత్ముండు, నాయెదుటంబడెను.
అని, తాత్పర్యము.

అద్య క్రోధం విమోక్ష్యామి సీతాహరణసంభవమ్. ౩౧

టీక॥అద్య=ఇప్పుడు ; సీతాహరణసంభవం=సీతనపహరించుటవలనఁ గలిగిన;క్రోధం=కోపమును; విమోక్ష్యామి=విడిచెదను.

ఇప్పుడు,సీతాపహారమునం గలిగినకోపంబుఁదీర్చుకొనెదను. అని,రాముండు,విభీషణునితోఁజెప్పెను.
అని, తాత్పర్యము.

ఏవ ముక్త్వా తతో రామో ధను రాదాయ వీర్యవాన్
లక్ష్మణానుచర స్తస్థౌ సముద్ధృత్య శరోత్తమమ్. ౩౨

టీక॥తతః=అంత; వీర్యవాన్=అధికమయినపరాక్రమముగల; రామః = రాముఁడు; ఏవం=ఇట్లు; ఉక్త్వా=చెప్పి; లక్ష్మణానుచరః=లక్ష్మణుఁడువెంబడించువాఁడుగాఁగలవాఁడై ; ధనుః=వింటిని; ఆదాయ=తీసికొని; శరోత్తమం=బాణశ్రేష్ఠమును;సముద్ధృత్య=ఎత్తి; తస్థౌ=నిలిచెను.

అంత, మహాపరాక్రమశాలియగు రాముండు, ఈప్రకారమునం జెప్పి, ల

త్మ్యాణసహితుండై, ధనుర్బాణంబులు ధరియించి, సన్నద్ధుండై, నిశ్చియుం డెను. అని, తాత్పర్యము.

తత స్స రక్షోధిపతి ర్మహాత్మా
రక్షాంసి తా న్యాహ మహాబలాని
ద్వారేషు చర్యాగృహగోపురేషు
సునిర్వృతా స్తిష్ఠత నిర్విశంకాః. ౩౩

టీక॥ తతః = అంత; మహాత్మా = అధికమయినపరాక్రమముగల; సః = ఆ; రక్షోధిపతిః = రాక్షసరాజయిన రావణుడు; మహాబలాని = అధికమయినబలముగల; తాని = ఆ; రక్షాంసి = రాక్షసులనుగూర్చి; యూయం (అధ్యాహృతము) = మీరలు; నిర్విశంకాః = నిర్భయులరై; ద్వారేషు = ద్వారములందు; చర్యాగృహగోపురేషు = చతుష్పథములయందలిగృహములందును బహిర్ద్వారములయందును; సునిర్వృతాః = మిక్కిలియునుఖితులయి; తిష్ఠత = ఉండుడు. ఇతి (అధ్యాహృతము) = అని; ఆహ = చెప్పెను.

అంత, మహాపరాక్రమశాలియగు నారాక్షసరాజు రావణుడు, బలవంతులగు రాక్షసులఁ జూచి, "మీరలు, నిర్భయులుగాఁ, జతుష్పథగృహములయందును బహిర్ద్వారంబులయందును సుఖంబుగాఁ గాచియుండుఁడు" అని, యాజ్ఞాపించెను. అని, తాత్పర్యము.

ఇహాగతం మాం సహితం భవద్భి
ర్వనౌకస శ్ఛిద్ర మిదం విదిత్వా
శూన్యాం పురీం దుష్ప్రసహాం ప్రమథ్య
ప్రధర్షయేయు స్సహసా సమేతాః. ౩౪

టీక॥ వనౌకసః = వానరులు; భవద్భిః = మీతో; సహితం = కూడినవాఁడును; ఇహ = ఇచ్చటికి; ఆగతం = వచ్చినవాఁడునగు; మాం = నన్ను; దృష్ట్వా (అధ్యాహృతము) = చూచి; ఇదం = ఈ; ఛిద్రం = రంధ్రమును; విదిత్వా = తెలి

సికొని;సహసా = శీఘ్రముగ; సమే
తాః=కూడినవారలై; దుష్ప్రసహం=
సహింపఁగూడనిదియు ; శూన్యాం=
సైనికులచేశూన్యమునగు;పురీం = ప
ట్టణమును;ప్రమథ్య=చెఱపి ; ప్రధర్ష
యేయుః=తిరస్కరింతురు.

వానరులు, మీరలందఱునాతోఁగూ
డవచ్చియుండుటంజూచి, పట్టణంబు
న నెవ్వరును సైనికులు లేరనుధిక్రంబుఁదె
లిసికొని, యంతశీఘ్రంబున, గుంపుగూ
డి, సుఖంబుగాఁ బురంబుఁ బ్రవేశిం
చి, నాశంబునొందింతురు. అనిరా
వణుండు, రాక్షసవీరులతోఁ జెప్పెను.

అని, తాత్పర్యము.

విసర్జయిత్వా సహితాం స్తత స్తాన్
గతేషు రక్షస్సు యథా నియోగమ్
వ్యదారయ ద్వానరసాగరౌఘం
మహాఝుషః పూర్ణమివార్ణవౌఘమ్. ౩౫

టీక॥ తతః=అంత;సః(అధ్యాహృ
తము) = ఆరావణుఁడు ; సహి
తాన్= చేరియున్న ; తాన్=ఆరా
క్షసులను;విసర్జయిత్వా(విసర్జ్య)=
విడిచి;రక్షస్సు=రాక్షసులు ; యథాని
యోగం=ఆజ్ఞాప్రకారము ; గతేషు=
పోయినవారలగుచుండఁగా; వానరసా
గరౌఘం=వానరసైన్యమనుసముద్రప్రవా
హమును;మహాఝుషః = పెద్దమత్స్య
ము;పూర్ణం=నిండిన ; మహార్ణవౌ
ఘమివ= మహాసముద్రప్రవాహమును
వలె;వ్యదారయత్=కలఁచెను.

అంత, నారావణుండు, ఆరాక్షస
వీరులంబంపి, వారలు రాజాజ్ఞచొప్ప
నఁబోయినతరువాత, మహామత్స్య
ముసముద్రజలంబులంగలంచునట్లు, వా
నరసైన్యంబులంగలంచెను.

అని, తాత్పర్యము.

తమాపతంతం సహసా సమీక్ష్య
దీప్తేషుచాపం యుధి రాక్షసేంద్రమ్
మహత్ప్రముత్పాట్య మహీధరాగ్రం
దుద్రావ రక్షోధిపతిం హరీశః. ౩౬

టీక॥ హరీశః= వానరరాజుండగుసుగ్రీవుండు; దీప్తేషుచాపం= ప్రకాశిం




దుచున్నబాణంబును ధనుస్సునుగలవాఁడును; సహసా = శీఘ్రమున ; యుధి = యుద్ధమునియు త్తమయి; ఆపతంతం = వచ్చుచున్నవాఁడునగు; తం = ఆ; రాక్షసేంద్రం = రాక్షసరాజుఁడగు రావణు; సమీక్ష్య = చూచి; మహత్ = గొప్పదగు; మహీధరాగ్రం = పర్వతశిఖరమును; సముత్పాట్య = పెకలించి; రక్షోధిపతిం = రావణునిఁగూర్చి; దుద్రావ = పరుగెత్తెను.

వానరరాజుఁడగు సుగ్రీవుండు, రాక్షసరాజుఁడగు రావణుండు, దీప్తంబులగు ధనుర్బాణంబులు దాల్చి వేగంబు వానరసేనమీఁదికి వచ్చుటఁ జూచి, గొప్పపర్వతశిఖరమునొకటిఁ బెకలించి, రావణునిమీఁదికి దరెను. అని, తా.

త చ్ఛైలశృంగం బహువృక్షసానుం
ప్రగృహ్య చిక్షేప నిశాచరాయ
త మాపతంతం సహసా సమీక్ష్య
బిభేద బాణై స్తపనీయపుంఖైః. ౩౭

టీక॥ సః (అధ్యాహృతము) = ఆసుగ్రీవుఁడు; బహువృక్షసానుం = పెక్కువృక్షములుగలనెత్తముగల; తత్ = ఆ; శైలశృంగం = పర్వతశిఖరమును; ప్రగృహ్య = గ్రహించి; నిశాచరాయ = రావణునికొఱకు; చిక్షేప = వేసెను. సః (అధ్యాహృతము) = ఆరావణుఁడు; ఆపతంతం = వచ్చుచున్న; తం = ఆపర్వతశిఖరమును; సమీక్ష్య = చూచి; సహసా = శీఘ్రముగ; తపనీయపుంఖైః = బంగారుపింజలుగల; బాణైః = బాణములచేత; బిభేద = భేదించెను.

ఆసుగ్రీవుఁడు పెక్కువృక్షంబులతోఁ గూడినతటముగల యాపర్వతశిఖరంబును రావణునిపైనేయ, నతండది తనమీఁదికి వచ్చుటఁ జూచి, శీఘ్రంబున బంగారుపింజలుగల బాణంబులచే దానిఁ దునియలుగావించెను. అని, తాత్పర్యము.

తస్మిన్ ప్రవృద్ధోత్తమసానువృక్షే
శృంగే వికీర్ణే పతితే పృథివ్యామ్
మహాహికల్పం శర మంతకాభం
సమాదదే రాక్షసలోకనాథః. ౩౮

టీక॥ ప్రవద్ధోత్తమసానువృక్షే = పెరిఁగినయుత్తమములయిన నెత్తము నందలివృక్షములుగల; తస్మిన్ = ఆ; శృంగే = శిఖరము; వికీర్ణే = చీలినకలయి; పృథివ్యాం = భూమియందు; పతితే = పడినదగుచుండఁగా; రాక్షసలోకనాథః = రాక్షసజనులకుఁబ్రభువైన రావణుఁడు; మహాహికల్పం = మహాసర్పముతో సమానమయినదియు; అన్తకాభం = యమునియొక్క కాంతివంటి కాంతిగలదియునగు; శరం = బాణమును; సమాదధే = సంధించెను.

మహావృక్షములతోఁగూడిన నెత్తముగలయాపర్వతశిఖరము తునియలయి నేలఁబడినతరువాత, రాక్షసరాజుండగు రావణుండు, మృత్యువుఁబోలినది యు మహాసర్పంబువంటిదియునగు నొక్కదివ్యబాణంబును, ధనస్సున, సంధించెను. అని, తాత్పర్యము.

స తం గృహీత్వా నిలతుల్యవేగం
సవిస్ఫులింగజ్వలనప్రకాశమ్
బాణం మహేంద్రాశనితుల్యవేగం
చిక్షేప సుగ్రీవవధాయ రుష్టః. ౩౯

టీక॥ సః = ఆ రావణుఁడు; రుష్టః = క్రోధించినవాఁడై; అనిలతుల్యవేగం = వాయువుతో సమానమయిన వేగముగలదియు; సవిస్ఫులింగజ్వలనప్రకాశం = కణములతోఁగూడిన నిప్పుయొక్క కాంతివంటి కాంతిగలదియు; మహేంద్రాశనితుల్యవేగం = దేవేంద్రునివజ్రాయుధముతో సమానమయిన వేగముగలదియునగు; తం = ఆ; బాణం = బాణమును; గృహీత్వా = తీసికొని; సుగ్రీవవధాయ = సుగ్రీవునిచంపుటకొఱకు; చిక్షేప = విడిచెను.

ఆ రావణుండు, కుపితుండై, వాయువునుంబోలె వేగంబుగలదియుఁ, గణంబులతోఁగూడిన నిప్పువలె మండుచున్నదియు దేవేంద్రుని వజ్రాయుధంబువంటిదియునగు నాబాణంబును గ్రహించి, సుగ్రీవవధార్థమయి ప్రయోగించెను. అని, తాత్పర్యము.

స సాయకో రావణబాహుముక్తః

శక్రాశనిప్రఖ్యవపుః శితాగ్రః
సుగ్రీవమాసాద్య బిభేద వేగా
ద్గుహేరితా క్రౌంచమివోగ్రశక్తిః. ౮౦

టీక॥ రావణబాహుముక్తః = రావణునిబాహువుచే విడువఁబడినదియు; శక్రాశనిప్రఖ్యవపుః = దేవేంద్రునివజ్రాయుధముతో సమానమయిన దేహముకలదియు; శితాగ్రః = తీక్ష్ణమయినకొనగలదియునగు; సః = ఆ; సాయకః = బాణము; వేగాత్ = వేగమువలన; సుగ్రీవం = సుగ్రీవుని; ఆసాద్య = పొంది; గుహేరితా = కుమారస్వామిచేఁ బ్రయోగింపఁబడిన; ఉగ్రశక్తిః = భయంకరమునగు శక్తి; క్రౌంచమివ = క్రౌంచపర్వతమునువలె; బిభేద = భేదించెను.

దేవేంద్రునివజ్రాయుధముంబోలె నతిశరీరంబును తీక్ష్ణమయిన యగ్రముగలదియునగు నాబాణము, రావణబాహుముక్తంబై వేగంబునఁ, గుమారస్వామిప్రయుక్తంబగుశక్తి క్రౌంచపర్వతమును భేదించినట్లు, సుగ్రీవుని భేదించెను.

అని, తాత్పర్యము.

స సాయకార్తో విపరీతచేతాః
కూజన్ పృథివ్యాం నిపపాత వీరః
తం ప్రేక్ష్య భూమౌ పతితం విసంజ్ఞం
నేదుః ప్రహృష్టా యుధి యాతుధానాః. ౮౧

టీక॥ సః = ఆ; వీరః = పరాక్రమశాలియగుసుగ్రీవుఁడు; సాయకార్తః = బాణముచేఁ బీడింపఁబడినవాఁడై; విపరీతచేతాః = తెలివిదప్పినమనస్సుగలవాఁడై; కూజన్ = అఱచుచు; పృథివ్యాం = భూమియందు; నిపపాత = పడెను. యుధి = యుద్ధమునందు; భూమౌ = నేలయందు; పతితం = పడినవాఁడును; విసంజ్ఞం = తెలివిదప్పినవాఁడునగు; తం = ఆసుగ్రీవుని; ప్రేక్ష్య = చూచి; యాతుధానాః = రాక్షసులు; ప్రహృష్టాః = మిక్కిలియు సంతసించినవారలయి; నేదుః = అఱచిరి.

వీరుఁడగు నాసుగ్రీవుండు, బాణపీడితుండై, తెలివిదప్పి, వెలవెలంగూయుచు నేలంబడెను; రాక్షసులంతయు, ఆ

ట్లుసుగ్రీవుండుయుద్ధంబున మూర్ఛితుండై సేలంబడుటనుజూచి, సంతోషంబున సింహనాదంబులు గావించిరి. అని, తాత్పర్యము.

తతో గవాక్షో గవయ స్సుదంష్ట్ర
స్తథర్షభో జ్యోతిముఖో నభశ్చ
శైలా న్సముద్యమ్య వివృద్ధకాయాః
ప్రదుద్రువు స్తం ప్రతి రాక్షసేంద్రమ్. ౮౨

టీక॥ తతః=అంత; గవాక్షః= గవాక్షుండును; సుదంష్ట్రః= మంచికోఱలు గల; గవయః=గవయుండును; తథా = అట్లు; ఋషభః=ఋషభుండును; జ్యోతిముఖః (జ్యోతిర్ముఖః)=జ్యోతిర్ముఖుండును; నభశ్చ= నభుండనువాఁడును; వివృద్ధకాయాః=వృద్ధిఁబొందిన దేహములుగలవారలయి; శైలాన్= పర్వతములను; సముద్యమ్య = ఎత్తుకొని; తం=ఆ; రాక్షసేంద్రం ప్రతి= రాక్షసరాజుండగు రావణునిఁగూర్చి; ప్రదుద్రువుః= పరుగెత్తిరి.

అంత, గవాక్షుండును, గవయుండును ఋషభుండును జ్యోతిర్ముఖుండును నభుండును మేనులు పెంచికొని, పర్వతంబులం దీసికొని యా రాక్షసరాజుమీఁదికిఁ గడరిరి. అని, తాత్పర్యము.

తేషాం ప్రహారాన్ స చకార మోఘాన్
రక్షోధిపో బాణగణైః శితాగ్రైః
తా న్వానరేంద్రానపి బాణజాలై
ర్బిభేద జాంబూనదచిత్రపుంఖైః. ౮౩

టీక॥ సః=ఆ; రక్షోధిపః = రాక్షసరాజుఁడైన రావణుఁడు; శితాగ్రైః= కఱకులయిన కొనలుగల; బాణగణైః= బాణముల సమూహములచేత; తేషాం= ఆవానరులయొక్క; ప్రహారాన్=దెబ్బలను; మోఘాన్ = వ్యర్థములనుగా; చకార = చేసెను. తాన్=ఆ; వానరేంద్రానపి= వానరోత్తములనుగూడ; జాంబూనదచిత్రపుంఖైః=బంగారువికారములైన చిత్ర

ములకువింపలుగల; బాణజాలైః = బాణసమూహములచేత; విభేద — భేదించెను.

ఆ రావణుండు, అన్యానేకులు వేసినపర్వతములను, తీక్ష్ణబాణంబులచేత నవయవములుగావించి, యవ్వానరోత్తములను, గంధమాదనప్రముఖులను బాణంబుల నొప్పించెను.

అని, తాత్పర్యము.

తే వానరేంద్రా స్త్రిదశారిబాణై
ర్భిన్నాః ప్రపేతు ర్భువి భీమకాయాః
తత స్తద్వానరసైన్య ముగ్రం
ప్రచ్ఛాదయామాస స బాణజాలైః. ౪౪

టీక॥ భీమకాయాః = భయంకరములైన దేహములుగల; తే = ఆ; వానరేంద్రాః = వానరశ్రేష్ఠులు; త్రిదశారిబాణైః = దేవశత్రువగు రావణుని బాణములచేత; భిన్నాః = భేదింపఁబడినవారలై; భువి = నేలయందు; ప్రపేతుః = పడిరి. తతస్తు = అంతను; సః = ఆ రావణుఁడు; బాణజాలైః = బాణసమూహములచేత; ఉగ్రం = భయంకరమైనదియు; తత్ = ఆ; వానరసైన్యం = వానరసైన్యమును; ప్రచ్ఛాదయామాస = కప్పెను.

భయంకరాకారులగు నావానరోత్తములు రావణుని బాణంబులచే భిన్నదేహులయి, నేలంబడిరి; అంతనారావణుఁడు, నవ్వానరసేన నంతయును దీక్ష్ణంబులగు బాణసమూహంబుల ముంచెను. అని, తాత్పర్యము.

తే వధ్యమానాః పతితాః ప్రవీరా
నానద్యమానా భయశల్యవిద్ధాః
శాఖామృగా రావణసాయకార్తా
జగ్ము శ్శరణ్యం శరణం స్మ రామమ్. ౪౫

టీక॥ ప్రవీరాః = మిక్కిలియుఁ బరాక్రమశాలులగు; తే = ఆ; శాఖామృగాః = వానరులు; వధ్యమానాః = కొట్టఁబడినవారలయి; రావణసాయకా

స ౫౯

తాః = రావణుని బాణములచేఁ బీడింపఁబడినవారలయి; భయశల్యావిద్ధాః = భయమను బాధచేఁ గొట్టఁబడిన వారలయి; నానద్యమానాః = మిక్కిలియు నఱచుచున్నవారలయి; పతితాః = పడినవారలయి; శరణ్యం = శరణుపొందఁదగిన; రామం = రాముని; శరణ్యం = రక్షకునిఁగా; జగ్ముస్స్మ = పొందిరిగదా!

మహాపరాక్రమశాలులగు వానరవీరులు, రావణుని బాణంబులచేఁ బీడితులయి, పరమభీతులయి, యఱచుచు, నేలంబడి, శరణ్యుండగు రాముని శరణుచొచ్చిరి. అని, తాత్పర్యము.

తతో మహాత్మా స ధను ర్ధనుష్మా
నాదాయ రామ స్సహసా జగామ
తం లక్ష్మణః ప్రాంజలి రభ్యుపేత్య
ఉవాచ వాక్యం పరమార్థయుక్తమ్. ౪౬

టీక॥ తతః = అంత; మహాత్మా = అధికమయిన పరాక్రమము గలవాఁడును; ధనుష్మాన్ = ప్రశస్తమయిన విలుకాఁడును గు; సః = ఆ; రామః = రాముఁడు; ధనుః = విల్లును; ఆదాయ = తీసికొని; సహసా = శీఘ్రమున; జగామ = పోయెను. లక్ష్మణః = లక్ష్మణుఁడు; ప్రాంజలిః = మంచి చేమోడ్పు గలవాఁడై; తం = ఆ రాముని; అభ్యుపేత్య = పొంది; పరమార్థయుక్తం = శ్రేష్ఠమయిన యర్థముతోఁ గూడిన; వాక్యం = మాటను; ఉవాచ = చెప్పెను.

అంత, మహాత్ముండు మహాధనుర్ధరుండునగు రాముండు, ధనుస్సుదీసికొని, శీఘ్రంబున వానరరక్షణార్థంబయి, పోయెను; అప్పుడు, లక్ష్మణుండు, ఆ రాముని యొద్దకుఁబోయి, చేమోడ్పు గీలించి, పరమార్థయుక్తంబగు నీమాటం జెప్పెను. అని, తాత్పర్యము.

కామ మార్య స్సుపర్యాప్తో వధాయాస్య దురాత్మనః
విధమిష్యా మ్యహం నీచ మనుజానీహి మాం ప్రభో. ౪౭

టీక॥ ఆర్యః = పూజ్యుండవగు నీవు; దురాత్మనః = దుష్టుండగు; అస్య = ఈ

రావణుని యొక్క; వధాయ = వధించుటకొఱకు; కామం = మిక్కిలియు; సుపర్యాప్తః = చాలుదువు. నీచం = నీచుండగు నీతనిని; అహం = నేను; వధిష్యామి = వధించెదను. ప్రభో = నాయకుఁడవగు రామా! మాం = నన్ను; అనుజానీహి = అనుమతింపుము.

పూజ్యుండవగు నీకు, ఈదురాత్ము వధింపనెంతమాత్రము! అయినను, ఈతండు; నీతో యుద్ధంబు సేయ యోగ్యుండు కాఁడు; కావున, నీతని నేను వధించెదను; నాకనుజ్ఞ యొసఁగుము. అని, లక్ష్మణుండు, రామునితోఁ జెప్పెను. అని, తాత్పర్యము.

తమబ్రవీన్మహాతేజా రామస్సత్యపరాక్రమః

టీ॥ మహాతేజాః = అధికమయిన కాంతిగలవాఁడును; సత్యపరాక్రమః = ఎట్టికాలమునందును వ్యర్థముకాని పరాక్రమముగలవాఁడునగు; రామః = రాముఁడు; తం = ఆలక్ష్మణునిగూర్చి; అబ్రవీత్ = చెప్పెను.

మహాతేజుండును సత్యపరాక్రముఁడునగు రాముండు, ఆలక్ష్మణుంగూర్చి, యిట్లని, చెప్పెను. అని, తాత్పర్యము.

గచ్ఛ యత్నపరశ్చాపి భవ లక్ష్మణ సంయుగే. ౪౮

టీ॥ లక్ష్మణ = లక్ష్మణుఁడా! గచ్ఛ = పొమ్ము. సంయుగే = యుద్ధమునందు; యత్నపరశ్చాపి = ప్రయత్నమునందాసక్తుఁడవును; భవ = అగుము.

లక్ష్మణుఁడా! పొమ్ము; యుద్ధంబున జాగ్రత్తతోనుండుము. అని, తాత్పర్యము.

రావణో హి మహావీర్యో రణే ద్భుతపరాక్రమః

టీ॥ రావణః = రావణుఁడు; మహావీర్యః = అధికమయిన పరాక్రమముగలవాఁడు. రణే = యుద్ధమునందు; అద్భుతపరాక్రమో హి = ఆశ్చర్యకరమయిన పరాక్రమముగలవాఁడుగదా!

రావణుండు మహాపరాక్రమశాలి;

యుద్ధంబుననతనిపరాక్రమంబు,ఆత్మైశ్వర్యకరంబుగానుండును. అని, తాత్పర్యము.

త్రైలోక్యేనాపి సంక్రుద్ధో దుష్ప్రసహ్యో న సంశయః. ౭౯

టీక॥ సః(అధ్యాహృతము)=ఆరావణుడు; సంక్రుద్ధః=మిక్కిలియుఁగోపించినవాఁడై; త్రైలోక్యేనాపి=ముల్లోకముల చేతనైనను;దుష్ప్రసహ్యః=ఎదిరింపనలవిగాఁడు. సంశయః= సందేహము; న=లేదు.

ఈతండు, కుపితుండగునేని, ముల్లోకంబులుంగూడ, నీతనియెదుటనిలువంజాలవు. అని, తాత్పర్యము.

తస్య ఛిద్రాణి మార్గస్వ స్వచ్ఛిద్రాణిచ లక్షయ

టీక॥ తస్య=అతనియొక్క; ఛిద్రాణి=రంధ్రములను; మార్గస్వ= వెదకుము. స్వచ్ఛిద్రాణి= నీరంధ్రములను; లక్షయ = చూచుకొనుము.

అతనిఛిద్రంబులనుజూచిప్రహరింపుము; నీఛిద్రంబులనుంగనుంగొనిసవరించుకొనుము . అని, తాత్పర్యము.

చక్షుషా ధనుషా యత్నా ద్రక్షాత్మానం సమాహితః. ౫౦

టీక॥ సమాహితః = ఎచ్చరికగలవాఁడవై ;చక్షుషా=కంటిచేతను;ధనుషా=వింటిచేతను; యత్నాత్ =ప్రయత్నమువలన; ఆత్మానం=నిన్ను; రక్ష= రక్షించుకొనుము.

అట్లెచ్చరికతోఁబ్రయత్నంబునఁ, జక్కఁగాఁగంటఁజూచుచు, ధనుస్సుచేనిన్నురక్షించుకొనుచుయుద్ధంబుగావింపుము. అని,రాముండు, లక్ష్మణునకుఁజెప్పెను. అని,తాత్పర్యము.

రాఘవస్య వచ శ్శ్రుత్వా పరిష్వజ్యాభిపూజ్యచ
అభివాద్య తతో రామం యయౌ సౌమిత్రి రాహవమ్. ౫౧

టీక॥ సౌమిత్రిః=లక్ష్మణుఁడు; రాఘవస్య=రామునియొక్క; వచః=మా

టను; శ్రుత్వా=విని; తతః=అంత; రామం=రాముని; పరిష్వజ్య=కౌఁగిలించుకొనియు; అభిపూజ్య చ=పూజించియు; అభివాద్య=నమస్కరించి; ఆహవం=యుద్ధమునుగూర్చి; యయౌ=పోయెను.

లక్ష్మణుండు, రాముని మాటను విని, రాముం గౌఁగిలించికొని పూజించి నమస్కరించి, యంత, యుద్ధంబునకుఁ బోయెను. అని, తాత్పర్యము.

స రావణం వారణహస్తబాహు
ర్దదర్శ దీప్తోద్యతభీమచాపమ్
ప్రచ్ఛాదయంతం శరవృష్టిజాలై
స్తాన్వానరాన్ భిన్నవికీర్ణదేహాన్. ౫౨

టీక॥ వారణహస్తబాహుః = ఏనుఁగు తొండములవంటి చేతులుగల; సః=ఆలక్ష్మణుఁడు; దీప్తోద్యతభీమచాపం=ప్రకాశించుచున్నదియు నెత్తఁబడినదియు నగు భయంకరమగు ధనుస్సుగలవాఁడును; భిన్నవికీర్ణదేహాన్=భేదింపఁబడినవియు చెదరఁబడినవియు నగు దేహములుగల; తాన్=ఆ; వానరాన్=వానరులను; శరవృష్టిజాలైః=బాణవర్షసమూహముచేత; ప్రచ్ఛాదయంతం=కప్పుచున్నవాఁడునగు; రావణం=రావణుని; దదర్శ=చూచెను.

ఏనుంగుతొండమువంటి బాహువులుగల యాలక్ష్మణుండు, దేదీప్యమానంబగు భయంకరధనుస్సుఁ బట్టుకొని, భిన్నములయి నేలంబడియుండు వానరులపై బాణవర్షంబులు గురిపించుచున్న రావణుఁ జూచెను. అని, తాత్పర్యము.

త మాలోక్య మహాతేజా హనుమా న్మారుతాత్మజః
నివార్య శరజాలాని ప్రదుద్రావ స రావణమ్. ౫౩

టీక॥ మహాతేజాః=అధికమయిన పరాక్రమముగల; మారుతాత్మజః=వాయుదేవుని కొడుకైన; సః=ఆ; హనుమాన్=హనుమంతుఁడు; తం=ఆలక్ష్మణుని; ఆలోక్య=చూచి; శరజాలాని=బాణసమూహములను; నివార్య=అడ్డగించి; రావణం=రావణునిగూర్చి; ప్రదుద్రావ=పరుగెత్తెను.

మహాతేజుండును వాయుదేవునికుమారుండునగుహనుమంతుండు, లక్ష్మణుండుయుద్ధంబునకు వచ్చుటఁజూచి, భృత్యుండుతానుండఁగానాయనకేలక ష్టమనిబాణసమూహములనువదలియక, రావణునిపైకడరెను.

అని, తాత్పర్యము.

రథం తస్య సమాసాద్య భుజ ముద్యమ్య దక్షిణమ్
త్రాసయన్ రావణం ధీమాన్ హనుమాన్ వాక్యమబ్రవీత్. ౫౪

టీక॥ ధీమాన్=అధికమయినబుద్ధిగల; హనుమాన్=హనుమంతుండు; తస్య=ఆరావణునియొక్క; రథం=రథమును; సమాసాద్య=పొంది; దక్షిణం=కుడిదగు; భుజం=చేతిని; ఉద్యమ్య=ఎత్తి; రావణం=రావణుని; త్రాసయన్=భయపఱచుచు; వాక్యం=మాటను; అబ్రవీత్=చెప్పెను.

బుద్ధిమంతుండగుహనుమంతుండు, రావణునిరథంబుఁజేరి, కుడిభుజంబెత్తి రావణునిభయపఱచుచు, నిట్లనిచెప్పెను

అని, తాత్పర్యము.

దేవదానవ గంధర్వా యక్షాశ్చ సహ రాక్షసైః
అవశ్యంతు త్వయా భగ్నా వానరేభ్య స్తు తేభయమ్. ౫౫

టీక॥ త్వయా=నీచేత; దేవదానవగంధర్వాః=దేవతలునుదానవులునుగంధర్వులును; రాక్షసైస్సహ=రాక్షసులతోఁగూడ; యక్షాశ్చ=యక్షులును; అవశ్యంతు=తప్పకమె; భగ్నాః=జయింపఁబడిరి. తే=నీకు; వానరేభ్యస్తు=వానరులవలనమాత్రము; భయం=భయము.

నీవు, దేవతలనుదానవులనుగంధర్వులనుయక్షులనురాక్షసులను జయించియున్నావువాస్తవము; నీకువానరులవలనమాత్రముభయముగలదు.

అని, తాత్పర్యము.

ఏష మే దక్షిణో బాహుః పంచశాఖ స్సముద్యతః
విధమిష్యతి తే దేహా ద్భూతాత్మానం చిరోషితమ్. ౫౬

టీక॥ పంచశాఖః= అయిదువ్రేళ్లుగలదియు; సముద్యతః = ఎత్తఁబడినదియునగు; ఏషః=ఈ; మే= నాయొక్క; దక్షిణః=కుడిదైన; బాహుః = చేయి; తే=నీయొక్క; దేహాత్ = దేహమునుండి; చిరోషితం=బహుకాలముగానున్న; భూతాత్మానం = ప్రాణిరూపుఁడయినయాత్మను; విధమిష్యతి= వెలువరింపఁగలదు.

అయిదువ్రేళ్లుగలదియు సముద్యతంబునయినయీ నాదక్షిణబాహువు, ఇప్పుడు, నిన్నువధించినీదేహంబునబహుకాలంబుగానున్నజీవుని, వెలువరింపఁగలదు. అని; హనుమంతుండు, రావణునితోఁజెప్పెను. అని, తాత్పర్యము.

శ్రుత్వా హనుమతో వాక్యం రావణో భీమవిక్రమః

సంరక్తనయనః క్రోధా దిదం వచన మబ్రవీత్. ౫౭

టీక॥భీమవిక్రమః=భయంకరమయినపరాక్రమముగల; రావణః=రావణుఁడు; హనుమతః=హనుమంతునియొక్క; వాక్యం=మాటను; శ్రుత్వా=విని; క్రోధాత్ =కోపమువలన ; సంరక్తనయనః=ఎఱ్ఱనైనకన్నులుగలవాఁడై; ఇదం= ఈ; వచనం=మాటను; అబ్రవీత్ = చెప్పెను.

భయంకర పరాక్రముఁడగు రావణుఁడు, హనుమంతుని మాటనువిని, కోపంబునఁగన్నుల నెఱ్ఱఁదనంబుగదుర, హనుమంతుంజూచి, యిట్లని, చెప్పెను. అని, తాత్పర్యము.

క్షిప్రం ప్రహర నిశ్శంకం స్థిరాం కీర్తిమ వాప్నుహి

తతస్త్వాం జ్ఞాతవిక్రాంతం నాశయిష్యామి వానర. ౫౮

టీక॥వానర=హనుమంతుఁడా! క్షిప్రం=శీఘ్రముగా; నిశ్శంకం = నిర్భయముగా; ప్రహర=కొట్టుము; స్థిరాం=నాశములేని; కీర్తిం=కీర్తిని; అవాప్నుహి=పొందుము. తతః=అంత ; జ్ఞాతవిక్రాంతం=తెలియఁబడిన పరాక్రమముగల; త్వాం=నిన్ను; నాశయిష్యామి= నశింపఁజేసెదను.

హనుమంతుఁడా! శీఘ్రంబున నిర్భయంబుగాఁబ్రహరింపుము ; కీర్తి

రావణునియుద్ధంబునం గొట్టెనని స్థిరమయినకీర్తిఁబొందుము; అంత, నేను, నీపరాక్రమంబుఁదెలిసి, నిన్నువధించివు చ్చెదను. అని, రావణుండు హనుమంతుని తోఁజెప్పెను. అని, తాత్పర్యము.

రావణస్య వచ శ్శ్రుత్వా వాయుసూను ర్వచో బ్రవీత్

టీక॥ వాయుసూనుః= వాయుదేవునికుమారుఁడైన హనుమంతుఁడు; రావణస్య=రావణునియొక్క; వచః= మాటను; శ్రుత్వా=విని; వచః= మాటను; అబ్రవీత్=చెప్పెను.

వాయుదేవునికుమారుండగు హనుమంతుండు, రావణునిమాటనువిని, యిట్లని, చెప్పెను. అని, తాత్పర్యము.

ప్రహృతంహి మయా పూర్వ మక్షం స్మర సుతం తవ. ౫౯

టీక॥ పూర్వం=మున్ను; మయా=నాచేత; ప్రహృతంహి = కొట్టఁబడినవాఁడేయయిన; తవ= నీయొక్క; అక్షం=అక్షుఁడను, సుతం= కొడుకను; స్మర=తలంపుము.

మున్ను నాచే దెబ్బదినిచచ్చిన నీకొమరుని నక్షుని దలంచుకొనుము. అని, హనుమంతుండు, రావణునితోఁజెప్పెను. అని, తాత్పర్యము.

ఏవ ముక్తో మహాతేజా రావణో రాక్షసేశ్వరః
ఆజఘానా నిలసుతం తలే నోరసి వీర్యవాన్. ౬౦

టీక॥ మహాతేజాః= అధికమయిన కాంతిగలవాఁడును; వీర్యవాన్ = అధికమయిన పరాక్రమముగలవాఁడునగు; రాక్షసేశ్వరః= రాక్షసరాజుఁడగు రావణుఁడు; ఏవం=ఇట్లు; ఉక్తః= చెప్పఁబడినవాఁడై; అనిలసుతం=హనుమంతుని; తలేన=అఱచేత; ఉరసి=ఱొమ్మునందు; ఆజఘాన=కొట్టెను.

మహాతేజుండు మహాపరాక్రమశాలియునగు రాక్షసరాజు రావణుండు, హనుమంతునిమాటనువిని ఱొమ్మున నఱచేతంజఱచెను. అని, తాత్పర్యము.

స తలాభిహతస్తేన చచాల చ ముహుర్ముహుః

టీ॥ సః=ఆహనుమంతుఁడు ; తేన=ఆ రావణునిచేత ; తలాభిహతః=అఱచేతఁగొట్టఁబడినవాఁడై ; ముహుర్ముహుః=పలుమాఱు ; చచాల చ=చలించెను.

హనుమంతుఁడు, రావణునియఱచేతిదెబ్బకుమిక్కిలియుఁజలనంబునొందెను. అని, తాత్పర్యము.

స్థిత్వా ముహూర్తం తేజస్వీ స్థైర్యం కృత్వా మహామతిః. ౨౧
ఆజఘానాభి సంక్రుద్ధ స్తలేనైవా మరద్విషమ్

టీక॥ తేజస్వీ = అధికమయినపరాక్రమముగలవాఁడును; మహామతిః=అధికమయినబుద్ధిగలవాఁడునగు హనుమంతుఁడు; ముహూర్తం=కొంచెముసేపు; స్థిత్వా=ఉండి; స్థైర్యం=నిశ్చలతను; కృత్వా=చేసి; అభిసంక్రుద్ధః=మిక్కిలియుఁగోపించినవాఁడై; తలేనైవ=అఱచేతిచేతనే; అమరద్విషం=దేవశత్రువైనరావణుని ; ఆజఘాన = కొట్టెను.

మహాపరాక్రమశాలియుబుద్ధిమంతుండునగుహనుమంతుండు, కొంచెముసేపుండి స్థైర్యంబుఁజెద్చుకొని, పరమక్రుద్ధుండై, యారావణునినఱచేతంబ్రహరించెను. అని, తాత్పర్యము.

తత స్తలే నాభిహతో వానరేణ మహాత్మనా. ౨౨
దశగ్రీవ స్సమాధూతో యథా భూమి చలేఽచలః

టీక॥ తతః=అంత; దశగ్రీవః=రావణుఁడు; మహాత్మనా=అధికమయినబలముగల ; వానరేణ=హనుమంతునిచేత; తలేన = అఱచేతిచేత; అభిహతః=కొట్టఁబడినవాఁడై; భూమితలే=భూతలమునందు; అచలో యథా=పర్వతమువలెఁ; సమాధూతః = చలించినాఁడు.

అంత, రావణుండు, మహాబలుండగుహనుమంతుని యఱచేతిదెబ్బకు, భూకంపమునఁ బర్వతముచలించునట్లు, మిక్కిలియుఁజలించెను. అ, తా.

సంగ్రామే తం తథాదృష్ట్వా రావణం తలతాడితమ్. ౬౩
ఋషయో వానరా స్సిద్ధా నేదు ర్దేవా స్సహాసురైః.

టీక॥ తథా=అట్లు; సంగ్రామే = యుద్ధమునందు; తలతాడితం= అఱచేతంగొట్టఁబడిన; తం=ఆ; రావణం = రావణుని; దృష్ట్వా=చూచి; వానరాః= వానరులును; ఋషయః=ఋషులును; సిద్ధాః=సిద్ధులును; దేవాః = దేవతలును; అసురైస్సహ= అసురులతోఁగూడ; నేదుః=అఱచిరి.

అట్లు, రావణుండు, యుద్ధంబున, హనుమంతుని హస్తతలంబునం దాడితుండై చలించుటఁజూచి, వానరులును, ఋషులును సిద్ధులును దేవతలు నసురులును బరమసంతోషంబునఁ గోలాహలంబు గావించిరి. అని, తాత్పర్యము.

అథాశ్వాస్య మహాతేజా రావణో వాక్య మబ్రవీత్. ౬౪

టీక॥ అథ=అంత; మహాతేజాః = అధికమయినపరాక్రమముగల; రావణః= రావణుఁడు; ఆశ్వాస్య= ఊఱడిలి; వాక్యం=మాటను; అబ్రవీత్ = చెప్పెను.

అంత, మహాతేజుండగు రావణుండు, ఊఱటనొంది, హనుమంతుం జూచి, యిట్లని, చెప్పెను.

అని, తాత్పర్యము.

సాధు వానర వీర్యేణ శ్లాఘనీయో సి మేరిపుః

టీక॥ వానర = హనుమంతుఁడా! సాధు=లెస్స. మే=నాకు; రిపుః=శత్రుఁడవైనను; వీర్యేణ=పరాక్రమముచేత; శ్లాఘనీయః = కొనియాడఁదగినవాఁడవు; అసి=అగుచున్నావు.

హనుమంతుఁడా! లెస్స లెస్స నీవు నాకు శత్రుఁడవై ననునీపరాక్రమంబునకు మెచ్చుకొన్నాను. అని, రావణుండు హనుమంతునితోఁ జెప్పెను.

అని, తాత్పర్యము.

ధిగస్తు మమ వీర్యేణ మారుతి ర్వాక్య మబ్రవీత్. ౬౫

టీక॥ మారుతిః= వాయుపుత్రుఁడు కైనహనుమంతుఁడు; వాక్యం=మాటను;అబ్రవీత్=చెప్పెను.మమ= నాయొక్క;వీర్యేణ(వీర్యం) = పరాక్రమమునుగూర్చి;ధిక్=దహింపఁబడుట; అస్తు=అగుగాక.

అంత, హనుమంతుండిట్లని చెప్పెను; నాపరాక్రమమేలికదహింపఁబడుఁగాక.అని,తాత్పర్యము.

ధిగస్తు మమ వీర్యేణ యత్త్వం జీవసి రావణ

టీక॥ రావణ=రావణుఁడా! యత్=ఎందువలన;త్వం = నీవు;జీవసి=బ్రతికియున్నావో;తత్ (అధ్యాహృతము)= అందువలన;మమ=నాయొక్క; వీర్యేణ(వీర్యం)= పరాక్రమమునుగూర్చి;ధిక్=దహింపఁబడుట;అస్తు= అగుఁగాక,

రావణుఁడా! నాచేఁగొట్టఁబడినవాఁడవయ్యునీవుచావక బ్రతికియున్నావే;అట్టినాపరాక్రమముదహింపఁబడుఁగాక. అని,తాత్పర్యము.

సకృత్తు ప్రహరే దానీం దుర్బుద్ధే కిం వికత్థసే. ౬౬

టీక॥ దుర్బుద్ధే= దుష్టబుద్ధిగల రావణుఁడా!ఇదానీం=ఇప్పుడు; సకృత్తు= ఒకమాఱుమాత్రము;ప్రహర = కొట్టుము.కిం=ఎందుకు;వికత్థసే = పొగడుకొనుచున్నావు?

దురాత్ముండవగు రావణుఁడా!ఇంకను ఒకమాఱుమాత్రము ప్రహరింపుము;ఊరకనిన్నునీవేపొగడుకొనెదవేల! అని,తాత్పర్యము.

తతస్త్వాం మామికా ముష్టి ర్నయిష్యతి యమక్షయమ్

టీక॥ తతః=అంత;త్వాం= నిన్ను; మామికా=నాదైన;ముష్టిః = పిడికిలి; యమక్షయం=యమునియింటిని; నయిష్యతి(నేష్యతి)=పొందింపఁగలదు.

అంత, నేనాకపిడికిటిపోటుతో నిన్నుయమపురికంపెదను. అని,హనుమంతుండు, రావణునితోఁజెప్పెను. అని,తాత్పర్యము.

తతో మారుతి వాక్యేన క్రోధస్తస్య తథాజ్వలత్. ౬౭

టీక॥ తతః=అంత; మారుతివాక్యేన=హనుమంతుని మాటచేత ; తస్య=ఆ రావణుని యొక్క; క్రోధః = కోపము; తథా=అట్లు; అజ్వలత్=మండెను.

అంత, హనుమంతుని మాటకు, రావణునకు మహాకోపంబు వచ్చినది.

అని, తాత్పర్యము.

సంరక్తనయనో యత్నాన్ముష్టి ముద్యమ్య దక్షిణామ్
పాతయామాస వేగేన వానరోరసి వీర్యవాన్. ౬౮

టీక॥ వీర్యవాన్ = అధికమయిన పరాక్రమముగల రావణుఁడు; సంరక్తనయనః=మిక్కిలియు నెఱ్ఱని కన్నులుగలవాఁడై; యత్నాత్=ప్రయత్నము వలన; దక్షిణాం=కుడిదైన; ముష్టిం = పిడికిలిని; ఉద్యమ్య=ఎత్తి; వేగేన = వేగముచేత; వానరోరసి= హనుమంతుని వక్షస్థలమునందు; పాతయామాస = వే

సెను.

మహాపరాక్రమశాలియగు రావణుండు, కోపంబునం గన్నుల నెఱ్ఱఁదనంబు దోఁప, దక్షిణహస్తంబున దృఢంబుగాఁ బిడికిలియలవరించి, వేగంబున, హనుమంతుని వక్షస్థలంబునం బొడిచెను.

అని, తాత్పర్యము.

హనుమాన్ వక్షసి వ్యూఢే సంచచాల హతః పునః

టీక॥ హనుమాన్ = హనుమంతుఁడు ; వ్యూఢే=విశాలమయిన; వక్షసి=రొమ్మునందు; హతః = కొట్టఁబడినవాఁడై; పునః=మఱలి; సంచచాల = మిక్కిలియుఁ జలించెను.

హనుమంతుండు, అట్లు విశాలంబగు వక్షస్థలంబునం గొట్టఁబడినవాఁడై, మఱలఁ జలనంబునొందెను.

అని, తాత్పర్యము.

విహ్వలం తు తదా దృష్ట్వా హనుమంతం మహాబలమ్. ౬౯
రథే నాతి రథ శ్శీఘ్రం నీలం ప్రతి సమభ్యగాత్

టీక॥ అతిరథః = పెక్కురథికులతోఁబోరునట్టిరావణుఁడు; తదా= అప్పుడు; మహాబలం= అధికమయినబలముగల; హనుమంతం=హనుమంతుని; విహ్వలంతు= అవయవములస్వాధీనతదప్పినవానిఁగా; దృష్ట్వాతు=చూచినంతనె;రథేన=రథముచేత; శీఘ్రం= శీఘ్రముగా; నీలంప్రతి= నీలునిఁగూర్చి; సమభ్యగాత్=పోయెను.

అతిరథుండగురావణుండు, మహాబలశాలియయినహనుమంతుండు సోలుటంజూచి, యాతఁడుతెప్పిఱిలినఁగష్టమని శీఘ్రంబుననీలునిమీఁదికిఁ బోయెను. అని, తాత్పర్యము.

రాక్షసానా మధిపతి ర్దశగ్రీవః ప్రతాపవాన్. ౭౦
పన్నగప్రతిమై ర్భీమైః పరమర్మాతిభేదిభిః
శరై రాదీపయామాస నీలం హరి చమూపతిమ్. ౭౧

టీక॥ప్రతాపవాన్= అధికమయినప్రతాపము గలవాఁడును; రాక్షసానాం= రాక్షసులకు; అధిపతిః= ప్రభువునగు;దశగ్రీవః= రావణుఁడు; పన్నగప్రతిమైః= సర్పములతోఁ బోలికగలవియు;భీమైః= భయంకరములును; పరమర్మాతిభేదిభిః= శత్రువులజీవస్థానంబులభేదించునవియునగు; శరైః= బాణములచేత;హరిచమూపతిం= వానరసేనానాయకుఁడగు;నీలం= నీలుని; ఆదీపయామాస= వెలిఁగించెను.

మహాపరాక్రమశాలియగు రాక్షసేశ్వరుండు రావణుండు,పన్నగతుల్యంబులును భయంకరంబులునుశత్రువుల మర్మస్థానంబుల భేదించునవియునగు బాణంబులు, వానరసేనానాయకుండగు నీలునిపైఁ,బఱపెను.అని, తాత్పర్యము.

స శరౌఘ సమాయస్తో నీలః కపి చమూపతిః
కరే ణైకేన శైలాగ్రం రక్షోధి పతయే సృజత్. ౭౨

టీక॥ కపిచమూపతిః= వానరసేనానాయకుఁడగుసః= ఆ;నీలః= నీలుఁడు; శరౌఘసమాయస్తః = బాణసమూహములచేఁబీడింపఁబడినవాఁడై; ఏకేన= ఒక్కటైన;కరేణ= చేతిచేత;శైలాగ్రం= పర్వతశిఖరమును; రక్షోధిపత

యో=రాక్షసరాజుకొఱకు; అస్పృజత్ = విడిచెను.

వానరసేనానాయకుండగు నీలుండు అట్లు బాణసమూహంబులచే భీతుండై, ఒకటిచేత, నొకపర్వతశిఖరంబుఁ గొని, రాక్షసరాజుపైనేసెను.

అని, తాత్పర్యము.

హనుమానపి తేజస్వీ సమాశ్వస్తో మహామనాః
విప్రేక్షమాణో యుద్ధేప్సు స్సరోష మిద మబ్రవీత్. ౬౩
నీలేన సహ సంయుక్తం రావణం రాక్షసేశ్వరమ్

టీక॥ తేజస్వీ=అధికమయినపరాక్రమముగలవాఁడును; మహామనాః-పూజ్యమయినమనస్సుగలవాఁడునగు; హనుమానపి=హనుమంతుండును; సమాశ్వస్తః = ఊఱడిలినవాఁడై; యుద్ధేప్సుః=యుద్ధంబుఁగోరువాఁడై; విప్రేక్షమాణః=చూచుచున్నవాఁడై; నీలేన సహ=నీలునితోఁగూడ; సంయుక్తం= కూడిన; రాక్షసేశ్వరం = రాక్షసనాథుఁడయిన; రావణం = రావణునిగూర్చి; సరోషం= కోపముతోఁగూడునట్లుగా; ఇదం=ఈమాటను; అబ్రవీత్ = చెప్పెను.

మహాపరాక్రమశాలియు మహాత్ముండునగు హనుమంతుండంతఁ దెప్పిఱిలి, యుద్ధకాంక్షచే నలుప్రక్కలం జూచి, నీలునితో యుద్ధంబుఁ గావించుచున్న రావణుంగని, తప్పించుకొని పోయినాఁడనుకోపంబున, నతనితో నిట్లని చెప్పెను, అని, తాత్పర్యము.

అన్యేన యుధ్యమానస్య నయుక్త మభిధావనమ్. ౬౪

టీక॥ అన్యేన=ఇతరునితో; యుధ్యమానస్య= యుద్ధముసేయుచున్నవానియొక్క; అభిధావనం=తఱుముట; న యుక్తం=సరిగాదు.

మఱియొకనితోడ యుద్ధము సేయుచున్నవానిం దఱుముకొనిపోవుటయుక్తము కాదు; కావున నిన్ను విడిచినాను. అని, హనుమంతుండు, రావణునితోఁ జెప్పెను. అని, తాత్పర్యము.

రావణోపి మహాతేజా స్తచ్ఛృంగం సప్తభి శ్శరైః

ఆజఘాన సుతీక్ష్ణాగ్రై స్సద్వికీర్ణం పపాత హ. ౭౫.

టీక॥ మహాతేజాః= అధికమయిన పరాక్రమముగల; రావణోఽపి= రావణుఁడును; తత్=ఆ; శృంగం=పర్వతశిఖరమును; సుతీక్ష్ణాగ్రైః= మిక్కిలియు గఱుకులయినకొనలుగల; సప్తభిః=ఏడైన; శరైః=బాణములచేత; ఆజఘాన=కొట్టెను. తత్=అది; వికీర్ణం=తునకలై; పపాత=పడెను. ("హ" అనునది పాదపూరణార్థము).

మహాతేజుండగు రావణుండును, ఆ పర్వతశిఖరంబును, ఏడుతీక్ష్ణబాణంబుల ఛేదించఁగ, నదితునియలయి నేలంబడెను. అని, తాత్పర్యము.

తద్వికీర్ణం గిరేశ్శృంగం దృష్ట్వా హరిచమూపతిః
కాలాగ్నిరివ జజ్వాల క్రోధేన పరవీరహా. ౭౬

టీక॥ పరవీరహా=శత్రువీరులవధించునట్టి; హరిచమూపతిః= వానరసేనానాయకుఁడైననీలుఁడు; వికీర్ణం=తునియలయిన; తత్=ఆ; గిరేః = పర్వతముయొక్క; శృంగం= శిఖరమును; దృష్ట్వా=చూచి; క్రోధేన=కోపముచేత; కాలాగ్నిరివ = ప్రళయాగ్నివలె; జజ్వాల=మండెను.

శత్రువీరులవధించునట్టివానరసేనానాయకుఁడు నీలుఁడు, తానుప్రయోగించినపర్వతశిఖరంబు తునియలగుటంజూచి, కోపంబునఁ బ్రళయకాలాగ్నివలె మండిపడెను. అని, తాత్పర్యము.

సోఽశ్వకర్ణాన్ ధవాన్ సాలాంశ్చూతాంశ్చాపి సుపుష్పితాన్
అన్యాంశ్చ వివిధాన్ వృక్షాన్ నీలశ్చిక్షేప సంయుగే. ౭౭

టీక॥ సః=ఆ; నీలః=నీలుఁడు; సంయుగే=యుద్ధమునందు; అశ్వకర్ణాన్= ఇనుమద్దిచెట్లను; ధవాన్= చండ్రచెట్లను; సాలాన్ = మద్దిచెట్లను; సుపుష్పితాన్ = బాగుగాఁబూచిన; చూతాంశ్చాపి = మామిడిచెట్లను; అన్యాన్=ఇతరములయిన; వివిధాన్= నానావిధములయిన; వృక్షాంశ్చ = చె

ట్లను; చిత్తేపర= వేసెను.

అనీలుండప్పుడుయుద్ధంబున, ఇను మద్దిచెట్లనుచంద్రచెట్లను; చక్కఁగాఁ బూచినమామిడిచెట్లను, మఱియు నితరములయిన నానావిధవృక్షములను రావణునిపై వేసెను.

అని, తాత్పర్యము.

స తాన్ వృక్షాన్ సమాసాద్య ప్రతిచిచ్ఛేద రావణః
అభ్యవర్ష త్సుఘోరేణ శరవర్షేణ పావకిమ్. ౭౫

టీక॥ సః=ఆ; రావణః= రావణుఁడు; తాన్=ఆ; వృక్షాన్= వృక్షములను; సమాసాద్య=పొంది; ప్రతిచిచ్ఛేద=నఱకెను. సుఘోరేణ = మిక్కిలియుభయంకరమయిన; శరవర్షేణ= బాణములవానచేత; పావకిం= అగ్నిహోత్రునికొడుకై ననీలునిగూర్చి; అభ్యవర్షత్=కురిసెను.

అంత, రావణుండు, ఆవృక్షముల నన్నింటిని గఱకు బాణంబులఖండించి, నీలునిమీఁద, మిక్కిలియుభయంకరంబగు బాణవర్షంబుఁ గురిపించెను

అని, తాత్పర్యము.

అభివృష్ట శ్శరౌఘేన మేఘేనేవ మహాచలః
హ్రస్వంకృత్వా తదా రూపం ధ్వజాగ్రే నిపపాతహ. ౭౬

టీక॥ సః (అధ్యాహృతము)= ఆనీలుఁడు; మేఘేన= మేఘములచేత; మహాచలఇవ=మహాపర్వతమువలె; శరౌఘేణ=బాణసమూహముచేత ; అభివృష్టః=కురిపింపఁబడినవాఁడై; తదా= అప్పుడు; రూపం=ఆకారమును; హ్రస్వం=చిన్నదిగా; కృత్వా=చేసికొని; ధ్వజాగ్రే=టెక్కెముయొక్కకొనను; నిపపాత=వ్రాలెను ("హ" అనునది పాదపూరణార్థము).

అనీలుండు, అట్లు మేఘంబుచే మహాపర్వతంబుకరణి, రావణునిచే బాణవర్షంబుననభివృష్టుండై, తనయాకారమును హ్రస్వమును గావించికొని, రావణునిధ్వజాగ్రంబుమీఁదికి వ్రాలెను.

అని, తాత్పర్యము.

పావకాత్మజ మాలోక్య ధ్వజాగ్రే సముపస్థితమ్
జజ్వాల రావణః క్రోధా త్తతో నీలో ననాదచ. ౮౦

టీక॥ రావణః=రావణుఁడు; ధ్వజాగ్రే=టెక్కెముకొనను; సముపస్థితం=ఉన్న; పావకాత్మజం= నీలుని; ఆలోక్య=చూచి; క్రోధాత్ = కోపమువలన; జజ్వాల=మండెను. తతః= అంత; నీలః=నీలుఁడు; ననాద= [illegible].

రావణుండట్లు నీలుండు తనధ్వజాగ్రంబుమీఁదికి వ్రాలుటఁజూచి, పరఘ క్రుద్ధుండై మండిపడెను; నీలుండు ధ్వజాగ్రంబుననుండి, సింహనాదంబు గావించెను. అని, తాత్పర్యము.

ధ్వజాగ్రే [illegible] కిరీటాగ్రేచ తంహరిమ్
లక్ష్మ[illegible] రివ జజ్వాల [illegible] దృష్ట్వా రామశ్చ విస్మితాః. ౮౧

టీక॥ అథ=అం[illegible] శత్రువీరులవధిం[illegible] ణుండును; [illegible]పతిః= వానరసే[illegible] తుండును; రామ[illegible]ుఁడు; [illegible]=ధ్వజాగ్రే=టెక్కెము[illegible]నను; ధనుషః= వింటియొక్క; అగ్రేచ = కొనను; కిరీటాగ్రేచ=కిరీటముకొనను; తం = ఆ; హరిం=నీలుని; దృష్ట్వా=చూచి; విస్మితాః=ఆశ్చర్యపడిరి.

అంత, రావణునికి బాణంబువిడువ గుఱి నిలువకుండునట్లు ధ్వజాగ్రంబునను, ధనురగ్రంబునను, కిరీటాగ్రంబునను సంచరించుచున్న నీలుఁజూచి, లక్ష్మణుండును హనుమంతుండును రాముండును ఆశ్చర్యము నొందిరి.
అని, తాత్పర్యము.

రావణోఽపి మహాతేజాః కపిలాఘవవిస్మితః
అస్త్ర మాహారయామాస దీప్తమాగ్నేయ మద్భుతమ్. ౮౨

టీక॥ మహాతేజాః= అధికమయినతేజస్సుగల; రావణోఽపి= రావణుఁడును; కపిలాఘవవిస్మితః = నీలునిలాఘవమువ[illegible] కాశ్చర్యమునొందినవాఁడై; దీప్తం= ప్రకాశించుచున్నదియు; అద్భుతం=ఆశ్చర్యకరంబునగు; ఆగ్నేయం= అగ్ని[illegible]

దేవతాకమయిన; అస్త్రం=అస్త్రమును; ఆహరయామాస=గ్రహించెను.

మహాతేజుండగు రావణుండును, నీలునిలాఘవమున కాశ్చర్యమునొంది, దివ్యంబగునాగ్నేయాస్త్రంబు గ్రహించెను. అని, తాత్పర్యము.

తతస్తే చుక్రుశు హృష్టా లబ్ధలక్షాః ప్లవంగమాః
నీలలాఘవసంభ్రాంతం దృష్ట్వా రావణ మాహవే. ౮౩

టీక॥ తతః=అంత; తే=ఆ; ప్లవంగమాః=వానరులు; ఆహవే= యుద్ధమునందు; నీలలాఘవసంభ్రాంతం= నీలునిలాఘవముచేభ్రాంతినొందిన ; రావణం=రావణుని ; దృష్ట్వా=చూచి; లబ్ధలక్షాః= పొందఁబడినవిషయముగలవారలయి; హృష్టాః=సంతోషించినవారలయి; చుక్రుశుః=అఱచిరి.

అంత నావానరులందఱు, రావణుండు యుద్ధంబున నీలునిలాఘవంబుచే సంభ్రాంతుండగుట నెఱింగి, సంతోషంబు నొంది సింహనాదంబులు గావించిరి. అని, తా.

వానరాణాంచ నాదేన సంరబ్ధో రావణ స్తదా
సంభ్రమావిష్టహృదయో నకించి త్ప్రత్యపద్యత. ౮౪

టీక॥ తదా=అప్పుడు ; సంరబ్ధః= సంరంభముగలవాఁడును ; సంభ్రమావిష్టహృదయః= తొట్రుపాటుచేఁబొందఁబడినమనస్సుగలవాఁడునగు ; రావణః=రావణుఁడు; వానరాణాం = వానరులయొక్క; నాదేనచ = అఱుపుచేతను; కించిత్= కొంచెమైనని ; నప్రత్యపద్యత=పొందఁడయ్యె.

అప్పుడు, నీలునిలాఘవంబుచే సంభ్రాంతుండై యాగ్నేయాస్త్రసంధాన సంరంభంబుననున్న రావణుండు, వానరులు చేయుకోలాహలంబుచేఁ, గొంతసేపేమియుఁదోఁచకుండెను. అని, తాత్పర్యము.

ఆగ్నేయేనాథ సంయుక్తం గృహీత్వా రావణ శ్శరమ్
ధ్వజశీర్ష స్థితం నీల ముదైక్షత నిశాచరః. ౮౫

టీక॥ అథ=అంత; నిశాచరః= రాక్షసుఁడైన; రావణః=రావణుఁడు ; ఆ

గ్నేయేన=ఆగ్నేయాస్త్రముతో ; సంయుక్తం=కూడిన; శరం= బాణమును; గృహీత్వా=గ్రహించి ; ధ్వజశీర్షస్థితం= టెక్కెముయొక్క శిరస్సునందున్న;నీలం=నీలుని ; తతాడ = చూచెను.

అంత, రావణుండు , ఆగ్నేయాస్త్రముతో నభిమంత్రింపఁబడిన శరంబుఁ దీసి,ధ్వజాగ్రంబుననున్న నీలుం గాంచెను. అని, తాత్పర్యము.

తతోఽబ్రవీ న్మహాతేజా రావణో రాక్షసేశ్వరః

టీక॥ తతః=అంత; మహాతేజాః= అధికమయిన పరాక్రమముగలవాఁడును; రాక్షసేశ్వరః=రాక్షసనాథుండునగు; రావణః = రావణుఁడు ; అబ్రవీత్ =చెప్పెను.

అంత, మహాపరాక్రమశాలియగు రాక్షసరాజు రావణుండు , నీలునితో నిట్లని, చెప్పెను. అని, తాత్పర్యము.

కపే లాఘవయుక్తోసి మాయయా పరయానయా. ౮౬

టీక॥ కపే=నీలుఁడా! అనయా= ఈ; పరయా=అధికమయిన; మాయయా=మాయచేత; లాఘవయుక్తః= లాఘవముతోఁగూడినవాఁడవు; అసి= అగుచున్నావు.

నీలుఁడా! నీవు, చాలమాయలు నేర్చినవాఁడవు ; మహాలాఘవముగలిగియున్నావు.అని, తాత్పర్యము.

జీవితం ఖలు రక్షస్వ యది శక్నోషి వానర

టీక॥ వానర= నీలుఁడా! శక్నోషి యది=శక్తుండవగుదువేని ; జీవితం ఖలు=ప్రాణమునుమాత్రము ; రక్షస్వ= కాపాడుకొనుము.

నీలుఁడా! ఇప్పుడు,నీకుశక్తిగలదేని నీప్రాణము రక్షించుకొనుము.

అని, తాత్పర్యము.

తాని తాన్యాత్మరూపాణి సృజసి త్వ మనేకశః. ౮౭

టీక॥ త్వం=నీవు; అనేకశః= అనేకముగా ; తానితాని = ఆయా ; ఆత్మ

రూపాణి=ఆకారములను ; సృజసి=సృజించుచున్నావు.

నీవు, నానావిధములగునట్టి రూపంబులందాల్చెదవు ; దానిం జూడన నాశ్చర్యమగుచున్నది. అని, తాత్పర్యము.

తథాపి త్వాం మయా యుక్త స్సాయకోఽస్త్ర ప్రయోజితః
జీవితం పరిరక్షంతం జీవితాద్భ్రంశయిష్యతి. ౮౮

టీక॥ తథాపి=అట్లయినను ; మయా=నాచేత ; యుక్తః = ప్రయోగింపఁబడిన ; అస్త్రప్రయోజితః = అస్త్రముతోఁగూర్పఁబడిన ; శరః= బాణము ; జీవితం=ప్రాణమును ; పరిరక్షంతం=కాపాడుకొనుచున్న ; త్వాం = నిన్ను ; జీవితాత్=ప్రాణమువలనుండి ; భ్రంశయిష్యతి=త్రోయఁగలదు.

అట్లు, నీవు ప్రాణసంరక్షణార్థమయి మాయచే నానావిధరూపంబులు దాల్చుచున్నను, నేనిప్పుడు ప్రయోగించుదివ్యాస్త్రయుక్తమగుబాణము, నిన్ను మృతుం జేయఁగలదు. అని, రావణుండు నీలునితోఁ జెప్పెను.

అని, తాత్పర్యము.

ఏవ ముక్త్వా మహాబాహూ రావణో రాక్షసేశ్వరః
సంధాయ బాణ మస్త్రేణ చమూపతి మతాడయత్. ౮౯

టీక॥ మహాబాహుః=పెద్దచేతులు గలవాఁడును ; రాక్షసేశ్వరః= రాక్షసనాథుఁడునగు ; రావణః = రావణుండు ; ఏవం=ఇట్లు ; ఉక్త్వా= చెప్పి ; బాణం=బాణమును ; అస్త్రేణ= ఆగ్నేయాస్త్రముతో ; సంధాయ= కూర్చి ; చమూపతిం = సేనానాయకుఁడగు నీలుని ; అతాడయత్ =కొట్టెను.

మహాబాహుండగు రాక్షసేశ్వరుండగు రావణుండు, ఈప్రకారమునం జెప్పి, యాగ్నేయాస్త్రంబుచే బాణంబునభిమంత్రించి, వానరసేనానాయకుండగు నీలుపైవిడిచెను.

అని, తాత్పర్యము.

సోఽస్త్రయుక్తేన బాణేన నీలో వక్షసి తాడితః
నిర్దహ్యమాన స్సహసా నిపపాత మహీతలే. ౯౦

టీక॥ సః=ఆ;నీలః=నీలుఁడు;అస్త్రయుక్తేన= ఆగ్నేయాస్త్రముతోఁ గూడిన;బాణేన=బాణముచేత ; వక్షసి= ఱొమ్మునందు;తాడితః = కొట్టఁబడినవాఁడై;దహ్యమానః= దహింపఁబడుచున్నవాఁడై;సహసా= శీఘ్రంబున;మహీతలే=భూతలమునందు ; పపాత=పడెను.

ఆనీలుండు, ఆగ్నేయాస్త్రముచే వక్షస్స్థలంబునం దాఁకితుండై , యాదివ్యాస్త్రజ్వాలలచేదహింపఁబడుచు, తటాలున,ధ్వజాగ్రంబుననుండి భూమిం బడెను. అని, తాత్పర్యము.

పితృమాహాత్మ్యసంయోగా దాత్మనశ్చాపి తేజసా
జానుభ్యా మపతద్భూమౌ నచ ప్రాణై ర్వ్యయుజ్యత. ౯౧

టీక॥ సః (అధ్యాహృతము)= ఆనీలుఁడు; పితృమాహాత్మ్యసంయోగాత్=తండ్రియొక్క ప్రభావము చేరుటవలనను;ఆత్మనః=తనయొక్క; తేజసా చాపి=తేజస్సుచేతను ; జానుభ్యాం=మోఁకాళ్లచే;భూమౌ = నేలయందు;అపతత్=పడెను.ప్రాణైః = ప్రాణములచేత;నవ్యయుజ్యత చ=విడువఁబడఁడయ్యెను.

ఆనీలుఁడు, తండ్రియగునగ్నిహోత్రుని యనుగ్రహమువలనను , తనతేజోమహిమవలనను , ఆయ్యాగ్నేయాస్త్రంబుచే విసంజ్ఞుండై మోఁకాళ్లానుకొనినేలంబడెనుగానిమృతుండుకాఁడయ్యె. అని, తాత్పర్యము.

విసంజ్ఞం వానరం దృష్ట్వా దశగ్రీవో రణోత్సుకః
రథే నాంబుదనాదేన సౌమిత్రి మభిదుద్రువే. ౯౨

టీక॥ దశగ్రీవః=రావణుఁడు ; విసంజ్ఞం=తెలివిదప్పిన;వానరం = నీలుని;దృష్ట్వా=చూచి;రణోత్సుకః= యుద్ధోత్సాహముగలవాఁడై ; అంబుదనాదేన= మేఘముయొక్క ధ్వనివంటి ధ్వనిగల;రథేన=రథముచేత; సౌమిత్రిం=లక్ష్మణుని;అభిదుద్రువే=తఱిమెను.

రావణుఁడు, నీలుండుమూర్ఛితుండగుటఁజూచి,యుద్ధోత్సుకుండై, మేఘగర్జనంబువంటిధ్వనిగలరథంబుచే, లక్ష్మణునిమీఁదికడరెను.
అని, తాత్పర్యము.

ఆసాద్య రణమధ్యే తు వారయిత్వా స్థితో జ్వలన్
ధను ర్విస్ఫారయామాస కంపయన్నివ మేదినీమ్ ౯౩

టీక॥ సః(అధ్యాహృతము) = ఆ రావణుడు; ఆసాద్య=పొంది ; వారయిత్వా=అడ్డగించి; రణమధ్యే= యుద్ధమునడుమ; జ్వలన్ = మండుచు స్థితః= నిలిచినవాడై; మేదినీం=భూమిని; కంపయన్నివ = కదలించువాడువలె; ధనుః=వింటిని; విస్ఫారయామాస= ధ్వనింపజేసెను.

ఆ రావణుండు, లక్ష్మణునిఁ బొంది, యుద్ధమువచ్చిన సుగ్రీవాదులవారించి, యుద్ధమధ్యంబునఁ దేజరిల్లుచున్నవాఁడై; భూమిగదురునట్లు, ధనుస్సును, జ్యాకర్షణంబున, ధ్వనింపఁజేసెను. అని, తాత్పర్యము.

త మాహ సౌమిత్రి రదీనసత్త్వ
విస్ఫారయంతం ధను రప్రమేయమ్

టీక॥ అదీనసత్త్వః= తక్కువగాని బలముగల; సౌమిత్రిః=లక్ష్మణుఁడు; అప్రమేయం = కొలఁతిపెట్టరాని; ధనుః=వింటిని; విస్ఫారయంతం=ధ్వనింపఁజేయుచున్న ; తం = ఆ రావణుని గూర్చి; ఆహ = చెప్పుచున్నాఁడు.

మహాబలశాలియగు లక్ష్మణుఁడు, అట్లు మహాప్రమాణంబగు ధనుస్సును ధ్వనింపఁజేయుచున్న రావణుంజూచి, యిట్లని, చెప్పెను. అని, తాత్పర్యము.

అభ్యేహి మామేవ నిశాచరేంద్ర
న వానరాం స్త్వం ప్రతియోద్ధు మర్హః ౯౪

టీక॥ నిశాచరేంద్ర=రాక్షసరాజుఁడవగు రావణుఁడా!త్వం=నీవు;మామేవ= నన్నుగూర్చియె;అభ్యేహి=రమ్ము. వానరాన్=వానరులనుగూర్చి ; ప్రతియోద్ధుం=యుద్ధము సేయుటకు ; నార్హః= తగినవాఁడవుకావు.

రాక్షసరాజుండవగు రావణుఁడా! ఈవానరులతో యుద్ధము సేయుచున్నావేమి? నాయొద్దకురమ్ము, అని, లక్ష్మణుండు, రావణునితోఁ జెప్పెను. అని, తా.

స తస్య వాక్యం ప్రతిపూర్ణఘోషం

జ్యాశబ్దముగ్రం చ నిశమ్య రాజా
ఆసాద్య సౌమిత్రి మవస్థితం తం
కోపాన్వితో వాక్య మువాచ రక్షః ౯౫

టీక॥ రక్షః=రాక్షసుఁడయిన; సః=ఆ; రాజా=రావణుఁడు; తస్య=ఆలక్ష్మణుని యొక్క; ప్రతిపూర్ణఘోషం=నిండినధ్వనిగల; వాక్యం=మాటను; ఉగ్రం=భయంకరమయిన; జ్యాశబ్దం=అల్లెత్రాటిధ్వనిని; నిశమ్య= విని; అవస్థితం=నిలిచియున్న; తం=ఆ; సౌమిత్రిం=లక్ష్మణుని; ఆసాద్య=దగ్గఱి; కోపాన్వితః=కోపముతోఁగూడినవాఁడై; వాక్యం=మాటను; ఉవాచ=చెప్పెను.

రాక్షసేశ్వరుఁడగు రావణుఁడు, ఆ లక్ష్మణుని యతిగంభీరధ్వనిగల మాట నుభయంకరంబగు జ్యానాదంబునువిని, క్రుద్ధుండై, లక్ష్మణునిదగ్గఱి, యిట్లని, చెప్పెను. అని, తాత్పర్యము.

దిష్ట్యాసి మే రాఘవ దృష్టిమార్గం
ప్రాప్తోంతగామీ విపరీతబుద్ధిః

టీక॥ రాఘవ=లక్ష్మణుఁడా! అంతగామీ = నాశమునుబొందువాఁడవు; విపరీతబుద్ధిః = విపరీతమయినబుద్ధిగలవాఁడవునగు; త్వం (అధ్యాహృతము)= నీవు; దిష్ట్యా= భాగ్యముచేత; మే=నాయొక్క; దృష్టిమార్గం=చూపుయొక్కమార్గమును; ప్రాప్తః=పొందినవాఁడవు; అసి=అగుచున్నావు.

లక్ష్మణుఁడా ! నీకునాశమునపేక్షించినదిగావున, విపరీతబుద్ధితో, నా భాగ్యవశంబున, నాదృష్టింబడినావు. అని, తాత్పర్యము.

అస్మిన్ క్షణే యాస్యసి మృత్యులోకం
సంసాద్యమానో మమ బాణజాలైః.

టీక॥ అస్మిన్=ఈ; క్షణే=క్షణమునందు; మమ= నాయొక్క; బాణజాలైః=బాణసమూహములచేత; సంసాద్యమానః = హింసింపఁబడినవాఁ

డవై ;మృత్యుదేశం= మృత్యువుయొక్క ప్రదేశమును;యాస్యసి=పొందఁగలవు.

ఈక్షణంబునందే, నీవు, నాబాణంబులహతుండవయి, యమపురికిం బోఁగలవు. అని, రావణుండు లక్ష్మణునితోఁ జెప్పెను.

అని, తాత్పర్యము.

తమాహ సౌమిత్రి రవిస్మయానో
గర్జంత ముద్వృత్తసితాగ్రదంష్ట్రమ్

టీక॥ సౌమిత్రిః=లక్ష్మణుఁడు ; అవిస్మయానః= ఆశ్చర్యమునొందనివాఁడై; గర్జంతం=అఱచుచున్న వాఁడును; ఉద్వృత్తసితాగ్రదంష్ట్రం=ఉన్నతములును దెల్లనివియునగు కొనలుగల కోఱలుగలవాఁడునగు; తం= ఆరావణునిగూర్చి ; ఆహ = చెప్పెను.

లక్ష్మణుండు , అట్లుగర్జించుచున్నవాఁడును దెల్లనివియునున్నతంబులు నగుదంష్ట్రాగ్రంబులుగలవాఁడునగు రావణునిం దృణీకరించి,యిట్లని, చెప్పెను.

అని, తాత్పర్యము.

రాజ న్నగర్జంతి మహాప్రభావా
వికత్థసే పాపకృతాం వరిష్ఠ. ౯౭

టీక॥ పాపకృతాం= పాపము సేయువారలలోపల; వరిష్ఠ= శ్రేష్ఠుడవగు; రాజన్= రాక్షసరాజుఁడవయిన రావణుఁడా! మహాప్రభావాః=అధికమయినప్రభావముగలవారలు ; నగర్జంతి=గర్జింపరు. వికత్థసే=పొగడుకొనుచున్నావు.

పాపిష్ఠులలో నుత్తముఁడవయిన రావణుఁడా! మహాప్రభావులగు వారలునీయట్లుగర్జింపరు; నిన్నునీవేపొగడుకొనుచున్నావు. అని, తాత్పర్యము.

జానామి వీర్యం తవ రాక్షసేంద్ర
బలం ప్రతాపంచ పరాక్రమంచ

టీక॥రాక్షసేంద్ర=రాక్షసనాథుండవగురావణుఁడా ! తవ=నీ యొక్క

వీర్యం=శక్తిని; బలం= బలమును; ప్రతాపం చ=ప్రతాపమును; పరాక్రమం చ=పరాక్రమమును; జానామి=ఎఱింగియున్నాను.

రాక్షసనాథుఁడవగు రావణుఁడా! నీశక్తియు నీబలంబును నీప్రతాపంబును నీపరాక్రమంబును నాకుఁ జక్కఁగాఁ దెలియును. అని, తాత్పర్యము.

అవస్థితో౽హం శరచాపపాణి
రాగచ్ఛ కిం మోఘవికత్థనేన. ౯౭

టీక॥ అహం=నేను; శరచాపపాణిః=బాణంబును ధనస్సును హస్తంబులం గలవాఁడనై; అవస్థితః= నిలిచినాను. ఆగచ్ఛ= రమ్ము. మోఘవికత్థనేన=వ్యర్థమయినయాత్మస్తోత్రము చేత; కిం=ఏమిప్రయోజనము.

నేను, ధనుర్బాణంబులు దాల్చి, నిల్చియున్నాను; యుద్ధంబునకు రమ్ము; ఇట్లు వ్యర్థముగా నాత్మస్తుతి చేసికొనుట చే నేమి ప్రయోజనము? అని, లక్ష్మణుండు, రావణునితోఁ జెప్పెను.

అని, తాత్పర్యము.

స ఏవ ముక్తః కుపిత స్ససర్జ
రక్షోధిప స్సప్త శరాన్ సుపుంఖాన్

టీక॥ రక్షోధిపః= రాక్షసరాజు; ఏవం=ఇట్లు; ఉక్తః = చెప్పఁబడినవాఁడై; కుపితః = కోపముగొన్నవాఁడై; సుపుంఖాన్= మంచిపింజలుగల; శరాన్=బాణములను; సప్త= ఏడింటిని; ససర్జ=విడిచెను.

రాక్షసేశ్వరుఁడగు రావణుండు లక్ష్మణుని మాటను విని, కుపితుండై, లక్ష్మణునిపై ఏడుబాణంబులు ప్రయోగించెను. అని, తాత్పర్యము.

తాన్ లక్ష్మణః కాంచనచిత్రపుంఖై
శ్చిచ్ఛేద బాణై ర్నిశితాగ్రధారైః. ౯౯

టీక॥ లక్ష్మణః = లక్ష్మణుఁడు; తాన్= ఆబాణములను; కాంచనచిత్రపుంఖైః= బంగారముచేఁ జిత్రములయినపింజలుగలవియు, నిశితాగ్రధా

త్రైః= కఱకులయినకొనలుగల యంచులుగలవియునగు;బాణైః = బాణములచేత;చిచ్ఛేద=నఱకెను.

లక్ష్మణుండు , కాంచనపుంఖంబులును తీక్ష్ణాగ్రంబులునగు బాణంబులచే నారావణుండుప్రయోగించినబాణంబులనేడింటినిఖండించెను.

అని,తాత్పర్యము.

తాన్ ప్రేక్షమాణ స్సహసా నికృత్తా
న్నికృత్తభోగానివ పన్నగేంద్రాన్
లంకేశ్వరః క్రోధ వశం జగామ
ససర్జ చాన్యా న్నిశితాన్ పృషత్కాన్. ౧౦౦

టీక॥ లంకేశ్వరః= లంకకుఁబ్రభువయిన రావణుఁడు;సహసా= శీఘ్రంబున;నికృత్తాన్= ఛేదింపఁబడినవియు; నికృత్తభోగాన్= ఛేదింపఁబడినశరీరములుగల;పన్నగేంద్రానివ(స్థితాన్)= సర్పశ్రేష్ఠములవలె నున్నవియునగు; తాన్=ఆబాణములను ; ప్రేక్షమాణః=చూచుచు;క్రోధవశం= కోపముయొక్కయధీనతను;జగామ=పొందెను. అన్యాన్=ఇతరములయిన; నిశితాన్= కఱకులయిన;పృషత్కాంశ్చ=బాణములను;ససర్జ=విడిచెను.

లంకారాజుండగురావణుండు, దానుప్రయోగించినబాణంబులుఛేదింపఁబడి,ఛిన్నశరీరంబులగు మహాసర్పంబులక్రైవడినేలంబడుటంజూచి, కుపితుండై,మఱియుఁదీక్ష్ణబాణంబులం బ్రయోగించెను.అని, తాత్పర్యము.

స బాణవర్షంతు వవర్ష తీవ్రం
రామానుజః కార్ముక సంప్రయుక్తమ్
క్షురార్ధ చంద్రోత్తమ కర్ణిభల్లై
శ్శరాంశ్చ చిచ్ఛేదన చుక్షుభేచ. ౧౦౧

టీక॥ సః=ఆ; రామానుజః= రాముని తమ్ముఁడయినలక్ష్మణుఁడు ; కార్ముకసంప్రయుక్తం= ధనుస్సుచేఁబ్రయోగింపఁబడినదియు; తీవ్రం = తీక్ష్ణమునగు; బాణవర్షం= బాణములవానను; వవర్ష= కురిసెను. క్షురార్ధ

చంద్రోత్తమకర్ణీభల్లైః=కత్తిరాతియమ్ములచేతను అర్ధచంద్రబాణములచేతను శ్రేష్ఠములయిన కర్ణాకార బాణములచేతను రెండుప్రక్కలకత్తులుగలయమ్ములచేతను; శరాన్=బాణములను; చిచ్ఛేద=నఱికెను. నచుక్షోభ=కలతపడలేదు.

అలక్ష్మణుండుతనధనుస్సుమండలాకారంబుగావించి రావణునిపై తీవ్రంబగుబాణవర్షంబు గురిపించి కత్తిరాతియమ్ములచేతను నర్ధచంద్రాకారబాణంబులచేతను కర్ణాకార బాణములచేతను భల్లంబులచేతను రావణుండేయుబాణంబుల ఖండించుచు నెంతమాత్రముఁగలంతనొందకుండెను.

అని, తాత్పర్యము.

స బాణజాలా న్యథ తానితాని
మోఘాని పశ్యం త్రిదశారి రాజః
విసిస్మియే లక్ష్మణ లాఘవేన
పునశ్చ బాణా న్నిశితా న్ముమోచ. ౧౦౨

టీక॥సః=ఆ; త్రిదశారిరాజః= రాక్షసరాజౌడగు రావణుండు; మోఘాని=వ్యర్థములయిన; తానితాని=ఆయా; బాణజాలాని = బాణసమూహములను; పశ్యన్=చూచుచు; లక్ష్మణలాఘవేన= లక్ష్మణునిలాఘవముచేత; విసిస్మియే=ఆశ్చర్యమునొందెను. పునశ్చ=మఱలను; నిశితాన్ = తీక్ష్ణములయిన; బాణాన్=బాణములను; ముమోచ=విడిచెను.

రాక్షసరాజౌడగు రావణుండు, తానేయుబాణంబులన్నింటిని లక్ష్మణుండు ఖండించుచు మఱియుండన్నాబాణంబులవొప్పిందుటంజూచి, లక్ష్మణుని శరసంధాన లాఘవంబున కచ్చెరువొందుచు, మఱలఁదీక్ష్ణములగు బాణంబులం బ్రయోగించెను. అని, తాత్పర్యము.

స లక్ష్మణ శ్చాశు శరా న్శితాగ్రా
న్మహేంద్ర వజ్రాశని తుల్యవేగాన్
సంధాయ చాపే జ్వలన ప్రకాశా
న్ససర్జ రక్షోధిపతే ర్వధాయ. ౧౦౩

టీక॥ సః=ఆ; లక్ష్మణశ్చ=లక్ష్మణుండును; రక్షోధిపతేః= రాక్షసనాథుండగు రావణునియొక్క; వధాయ= చంపుటకొఱకు; ఆశు=శీఘ్రముగా; శితాగ్రాన్ = కుఱుకులయిన కొనలుగలవియు; మహేంద్రవజ్రాశనితుల్య వేగాన్= దేవేంద్రుని వజ్రాయుధమునకు నుంబిడుగునకును సమానమయిన వేగముగలవియు; జ్వలనప్రకాశాన్=నిప్పుయొక్క-కాంతివంటి కాంతిగలవియున గు; శరాన్=బాణములను; బాహ్వోర్ధనుస్సునందు; సంధాయ = కూర్చి; ససర్జ=విడిచెను.

ఆలక్ష్మణుండు, రావణవధార్థంబు యి, శీఘ్రంబునఁ, దీక్ష్ణాగ్రంబులును దేవేంద్రునివజ్రాయుధంబునకును బిడుగునకును సమానమయిన వేగముగలవియునగ్నిహోత్రతుల్యంబులునగు బాణంబులువింటంగూర్చి, విడిచెను.

అని, తాత్పర్యము.

స తాన్ ప్రచిచ్ఛేదహి రాక్షసేంద్ర
శ్ఛిత్త్వాచ తాన్ లక్ష్మణ మాజఘాన
శరేణ కాలాగ్ని సమప్రభేణ
స్వయంభు దత్తేన లలాటదేశే. ౧౨౪

టీక॥ రాక్షసేంద్రః = రాక్షసనాథుండగు; సః=ఆరావణుండు; తాన్= ఆబాణములను; ప్రచిచ్ఛేదహి = నఱకెనుగదా! తాన్=ఆబాణములను; ఛిత్త్వాచ=నఱకియు; స్వయంభుదత్తేన= బ్రహ్మచేనివ్వఁబడిన; కాలాగ్నిసమప్రభేణ=ప్రళయకాలాగ్నికి సమానమయినకాంతిగల; శరేణ=బాణముచేత; లక్ష్మణం=లక్ష్మణుని; లలాటదేశే = నొసటను; ఆజఘాన=కొట్టెను.

రాక్షసనాథుండగు నారావణుండు, లక్ష్మణుండేసిన బాణంబులను ఖండించి, తనకుబ్రహ్మదేవుండొసంగినప్రలయకాలాగ్నితుల్యంబగు దివ్యశరంబు సంధించి, లక్ష్మణునిలలాటంబు నాటనేసెను. అని, తాత్పర్యము.

స లక్ష్మణో రావణ సాయకార్త
శ్చచాల చాపం శిథిలం ప్రగృహ్య

పునశ్చ సంజ్ఞాం ప్రతిలభ్య కృచ్ఛ్రా
చ్చిచ్ఛేద చాపం త్రిదశేంద్రశత్రోః. ౧౦౪

టీక॥ సః=ఆ; లక్ష్మణః= లక్ష్మణుఁడు; రావణసాయకార్తః=రావణుని బాణములచేఁ బీడింపఁబడినవాఁడై; శిథిలం= శిథిలముగా; చాపం=ధనుస్సును; ప్రగృహ్య=పట్టుకొని; చచాల= చలించెను. పునశ్చ=మఱలను; కృచ్ఛ్రాత్ = కష్టమువలన; సంజ్ఞాం=తెలివిని; ప్రతిలభ్య=పొంది; త్రిదశేంద్రశత్రోః= దేవేంద్రుని శత్రువయిన రావణునియొక్క; చాపం=ధనస్సును; చిచ్ఛేద = ఖండించెను.

ఆలక్ష్మణుండు, రావణబాణపీడితుండై, శిథిలంబుగా ధనస్సుఁబట్టుకొని, చలనంబునొంది, మూర్ఛిల్లెను; అంతఁగొంతదడవునకు మూర్ఛదేఱి రావణుని చేతిధనుస్సును ఖండించెను.

అని, తాత్పర్యము.

నికృత్తచాపం త్రిభి రాజఘాన
బాణైస్తదా దాశరథి శ్శితాగ్రైః
స సాయకార్తో విచచాల రాజా
కృచ్ఛ్రాచ్చ సంజ్ఞాం పున రాససాద. ౧౦౫

టీక॥ తదా=అప్పుడు; దాశరథిః=దశరథపుత్రుఁడగు లక్ష్మణుఁడు; నికృత్తచాపం= ఖండింపఁబడిన ధనుస్సుగల రావణుని; శితాగ్రైః=వాఁడికొనలుగల; త్రిభిః=మూఁడైన; బాణైః=బాణములచేత; ఆజఘాన=కొట్టెను. సః= ఆ; రాజా = రావణుఁడు; సాయకార్తః= బాణములచేఁ బీడింపఁబడినవాఁడై; విచచాల = మిక్కిలి చలించెను. కృచ్ఛ్రాచ్చ=కష్టమువలనను; పునః=మఱల; సంజ్ఞాం= తెలివిని; ఆససాద = పొందెను.

అప్పుడు, లక్ష్మణుండు, అంతనూరకుండక, తీక్ష్ణాగ్రంబులగు మూఁడుబాణంబుల రావణునొప్పించెను; ఆరావణుండు, లక్ష్మణబాణపీడితుండై, చలనమునొంది, మూర్ఛిల్లి, ఎట్టకేలకుఁ దెలివిఁబొందెను. అని, తాత్పర్యము.

స కృత్తచాపశ్శరతాడితశ్చ
మేదార్ద్రగాత్రో రుధిరావసిక్తః
జగ్రాహ శక్తిం సముదగ్రశక్తి
స్స్వయంభుదత్తాం యుధి దేవశత్రుః ౧౦౪

టీక॥ సముదగ్రశక్తిః=మిక్కిలియు నధికమయినశక్తిగలవాఁడును; దేవశత్రుః=దేవతలకుశత్రువ్వనగు; సః=ఆరావణుండు; కృత్తచాపః=ఖండింపఁబడినధనస్సుగలవాఁడును; శరతాడితశ్చ=బాణములచేఁగొట్టఁబడిన వాఁడునై; మేదార్ద్రగాత్రః (మేదఆర్ద్రగాత్రః)=మేదస్సుచేఁదడిసినదేహముగలవాఁడై; రుధిరావసిక్తః=నెత్తురుచేఁదడుపఁబడినవాఁడై; యుధి=యుద్ధమునందు; స్వయంభుదత్తాం=బ్రహ్మదేవుచేనియ్యఁబడినదియు; శక్తిం=శక్తియను నాయుధమును; జగ్రాహ=గ్రహించెను.

మహాసామర్థ్యుండును దేవశత్రుండునగు నారావణుండు, ఛేదింపఁబడిన ధనస్సుగలవాఁడును బాణపీడితుండును మేదస్సుచేతను నెత్తురుచేతనుదడుపఁబడినదేహముగలవాఁడునై, మున్నుబ్రహ్మదేవునిచేఁదనకియ్యఁబడినశక్తినిగ్రహించెను. అని, తాత్పర్యము.

స తాం విధూమానలసన్నికాశాం
విత్రాసినీం వానరవాహినీం తామ్
చిక్షేప శక్తిం తరసా జ్వలంతీమ్
సౌమిత్రయే రాక్షసరాష్ట్రనాథః. ౧౦౫

టీక॥ రాక్షసరాష్ట్రనాథః = రాక్షసరాజ్యమునకుఁబ్రభువయిన; సః=ఆరావణుండు; విధూమానలసన్నికాశాం= పొగలేనియగ్నితో సమానమయినదియు; తాం= ఆ; వానరవాహినీం=వానరసేనను; విత్రాసినీం= భయపెట్టుచున్నదియు; జ్వలంతీం = ప్రకాశించుచున్నదియునగు; తాం = ఆశక్తిం=శక్తిని; తరసా = శీఘ్రముగా; సౌమిత్రయే=లక్ష్మణునికొఱకు; చిక్షేప=విడిచెను.

రాక్షసలోకనాథుండగు నారావ

ణుండు, పొగలేనియగ్నితో సమానమయినదియు, నవ్యాపరిసేనకంతయు భయము గలిగించుచున్నదియు, నిప్పులుగ్రక్కుచున్నదియునగు, నాశక్తిని, శీఘ్రముగ, లక్ష్మణునిపైనేసెను.

అని, తాత్పర్యము.

త మాపతంతీం భరతానుజాగ్రాం
జఘాన బాణైశ్చ హుతాగ్నికల్పైః
తథాపి సా తస్య వివేశ శక్తి
ర్బాహ్వంతరం దాశరథే ర్విశాలమ్. ౧౮

టీక॥ భరతానుజః = భరతునితమ్ముండగులక్ష్మణుండు; ఆపతంతీం = వచ్చుచున్న; తాం = ఆశక్తిని; ఉగ్రాం = (సంధియార్షము) = భయంకరము అగు; హుతాగ్నికల్పైః = వ్రేల్వఁబడినయగ్నితో సమానములయిన; బాణైః = బాణములచేత; జఘానచ = కొట్టెను. తథాపి = అట్లయినను; సా = ఆ; శక్తిః = శక్తి; తస్య = ఆ; దాశరథేః = లక్ష్మణునియొక్క; విశాలం = వెడలుపయిన; బాహ్వంతరం = వక్షస్స్థలమును; వివేశ = ప్రవేశించెను.

లక్ష్మణుండు, ఆశక్తితనపైవచ్చుటఁజూచి, దాని, భయంకరాకారంబులును నేతిచే వృద్ధిఁబొందినయగ్నితో సమానంబులునగు బాణంబులం గొట్టెను; అట్లయినను, ఆశక్తి, విశాలంబగులక్ష్మణునివక్షస్స్థలంబుఁజొచ్చినది.

అని, తాత్పర్యము.

స శక్తిమాన్ శక్తి సమాహతస్సన్
ముహుః ప్రజజ్వాల రఘుప్రవీరః
తం విహ్వలంతం సహసాభ్యుపేత్య
జగ్రాహ రాజా తరసా భుజాభ్యామ్. ౧౯

టీక॥ శక్తిమాన్ = అధికమయినసామర్థ్యముగల; సః = ఆ; రఘుప్రవీరః = రాముఁడు; శక్తిసమాహతస్సన్ = శక్తిచేఁగొట్టఁబడినవాఁడై; ముహుః = పలుమాఱు; ప్రజజ్వాల = మండెను. రాజా = రాక్షసరాజు; విహ్వలంతం = మూర్ఛ

నొందుచున్న; తం = ఆలక్ష్మణునిన్; సహసా = శీఘ్రంబున; అభ్యుపేత్య = పొంది; తరసా = బలముచేత; భుజాభ్యాం = బాహువులచేత; జగ్రాహ = పట్టుకొనెను.

మహాసామర్థ్యుండగు నాలక్ష్మణుండు, ఆశక్తిచేఁ బీడితుండై, పలుమాఱు మండిపడెను; అంత, నాలక్ష్మణుండు, మూర్ఛనొందుటంజూచి, రావణుండు, శీఘ్రంబునవచ్చి, బాహువులచేనతనింబట్టుకొనెను.

అని, తాత్పర్యము.

హిమవాన్మందరో మేరు స్త్రైలోక్యం వా సహామరైః
శక్యం భుజాభ్యా ముద్ధర్తుం నసంఖ్యే భరతానుజః. ౧౧౦

టీక॥ హిమవాన్ = హిమవత్పర్వతముగాని; మందరః = మందరపర్వతముగాని; మేరుః = మేరుపర్వతముగాని; అమరైస్సహ = దేవతలతోఁగూడ; త్రైలోక్యంవా = ముల్లోకములుగాని; భుజాభ్యాం = చేతులచే; ఉద్ధర్తుం = ఎత్తుటకు; శక్యం = అలవియగును. సంఖ్యే = యుద్ధమునందు; భరతానుజః = భరతునితమ్ముఁడగులక్ష్మణుఁడు; న (శక్యం) = అలవికాఁడు.

హిమవత్పర్వతమునుగాని మందరపర్వతమునుగాని మేరుపర్వతమునుగాని దేవతలతోఁగూడముల్లోకంబులనుంగాని చేతులతోనెత్తవచ్చునుగాని, యుద్ధంబునలక్ష్మణునిమాత్రము, ఎత్తనలవిగాదు.

అని, తాత్పర్యము.

శక్త్యా బ్రాహ్మ్యాహి సౌమిత్రి స్తాడితస్తు స్తనాంతరే
విష్ణో రచింత్యం స్వంభాగ మాత్మానం ప్రత్యనుస్మరత్. ౧౧౧

టీక॥ సౌమిత్రిః = లక్ష్మణుఁడు; స్తనాంతరే = వక్షస్స్థలమునందు; బ్రాహ్మ్యా = బ్రహ్మసంబంధినియగు; శక్త్యా = శక్తిచేత; తాడితస్తు = కొట్టఁబడినవాఁడైనంతనే; స్వం = తనదైన; ఆత్మానం = స్వరూపమును; అచింత్యం = ఎన్నరానిన్; విష్ణోః = విష్ణువుయొక్క; భాగం = అంశమునుగా; ప్రత్యనుస్మరత్ = తలంచెనుగదా!

లక్ష్మణుండు, ఆబ్రహ్మదేవునిశక్తి తనవక్షస్స్థలమునుఁజొచ్చినంతనే, తన్నువిష్ణుదేవునియచింత్యంబగునంశంబు

నుగాస్మాంచెను. అని, తాత్పర్యము.

తతో దానవదర్పఘ్నం సౌమిత్రిం దేవకంటకః
తం పీడయిత్వా బాహుభ్యా మప్రభుర్లంఘనేఽభవత్. ౧౧౩.
అథైనం వైష్ణవంభాగం మానుషం దేహమాస్థితమ్

టీ॥ అథ = అంత; దేవకంటకః = దేవశత్రువగు రావణుఁడు; మానుషం = మనుష్యసంబంధియగు; దేహం = దేహమును; ఆస్థితం = పొందిన; వైష్ణవం = విష్ణుసంబంధియగు; భాగం = అంశమయిన; దానవదర్పఘ్నం = రాక్షసుల గర్వమునుహరించునట్టి; తం = ఆ; ఏనం = ఈ; సౌమిత్రిం = లక్ష్మణుని; తతః = అందువలన; బాహుభ్యాం = చేతులచేత; పీడయిత్వా = పీడించి; లంఘనే = ఎత్తుటయందు; అప్రభుః = అసమర్థుఁడు; అభవత్ = ఆయెను.

లక్ష్మణుండు, మానుషాకారంబు నొందినసాక్షాద్విష్ణుదేవునియంశ మైనావున, నప్పుడు, దేవశత్రువు రావణుండు, లక్ష్మణుని లేవనెత్తుటకు సమర్థుండు కాఁడయ్యె. అని, తాత్పర్యము.

అథ వాయుసుతః క్రుద్ధో రావణం సమభిద్రవత్. ౧౧౪

టీక॥ అథ = అంత; వాయుసుతః = వాయుపుత్రుండగు హనుమంతుఁడు; క్రుద్ధః = కోపించినవాఁడై; రావణం = రావణునిఁగూర్చి; సమభిద్రవత్ (సమభ్యద్రవత్) = పరుగెత్తెను.

అంతే, వాయుకుమారుండగు హనుమంతుండు, కుపితుండై, రావణునిమీఁది కడరెను. అని, తాత్పర్యము.

ఆజఘానోరసి క్రుద్ధో వజ్రకల్పేన ముష్టినా

టీక॥ సః (అధ్యాహృతము) = ఆ హనుమంతుండు; క్రుద్ధః = కోపించినవాఁడై; వజ్రకల్పేన = వజ్రముతోసమానమయిన; ముష్టినా = పిడికిలిచేత; ఉరసి = ఱొమ్మునందు; ఆజఘాన = కొట్టెను.

ఆహనుమంతుండు, క్రుద్ధుండై, వజ్రంబువంటిపిడికిలిచే, రావణునిఱొమ్మునంబొడిచెను. అని, తాత్పర్యము.

తేన ముష్టిప్రహారేణ రావణో రాక్షసేశ్వరః. ౧౧౫
జానుభ్యా మపత ద్భూమౌ చచాల చ పపాత చ

టీక॥ రాక్షసేశ్వరః=రాక్షసులకుఁ బ్రభువైన; రావణః = రావణుఁడు; తేన=ఆ; ముష్టిప్రహారేణ = పిడికిటిపోటు చేత; జానుభ్యాం = మోఁకాళ్లచేత; భూమౌ=నేలయందు; అపతత్ = పడెను. చచాల చ=చలించెను. పపాత చ=పడెను.

రాక్షసనాథుండగు రావణుండు, ఆ హనుమంతుని పిడికిటిదెబ్బకు, భూమియందు, మోఁకాళ్లానఁబోరగిలంబడి, మిక్కిలియుఁ జలనంబునొందెను.
అని, తాత్పర్యము.

ఆస్యై స్సనేత్రశ్రవణై ర్వవామ రుధిరం బహు. ౧౧౬

టీక॥ సః=ఆ రావణుఁడు; ఆస్యైః= నోళ్లచేతను; నేత్రశ్రవణైః=కన్నులచేతను చెవులచేతను; బహు=అధికమయిన; రుధిరం=నెత్తురును; వవామ = క్రక్కెను.

ఆ రావణుండు, నోళ్లనుండియుఁ, గన్నులనుండియుఁ జెవులనుండియు నధికముగా నెత్తురుఁ గ్రక్కెను.
అని, తాత్పర్యము.

విఘూర్ణమానో నిశ్చేష్టో రథోపస్థ ఉపావిశత్

టీక॥ సః (అధ్యాహృతము)= ఆ రావణుఁడు; విఘూర్ణమానః = తిరుగుడువడుచున్నవాఁడై; నిశ్చేష్టః= చేష్టలుదక్కినవాఁడై; రథోపస్థే = రథంబునడుమను; ఉపావిశత్ = ఉండెను.

అప్పుడు, రావణుండు, ఇట్టట్టు పొరలాడుచుండి, యంతఁ జేష్టలుదక్కి రథమధ్యంబునంబడియుండెను.
అని, తాత్పర్యము.

విసంజ్ఞో మూర్ఛితశ్చాసీన్న చ స్థానం సమాలభత్. ౧౧౨

టీక॥ సః (అధ్యాహృతము)= ఆ రావణుఁడు; విసంజ్ఞః = తెలివిదప్పినవాఁడును; మూర్ఛితశ్చ= మూర్ఛఁ జెందినవాఁడును; ఆసీత్ = ఆయెను. స్థానంచ=నిలుకడనుగూడ; సమాలభత్ = పొందఁడయ్యెను.

అట్లతండు, సంజ్ఞదప్పియుమూర్ఛితుండునై, నిలుకడనొందక పరితపించుచుండెను. అని, తాత్పర్యము.

విసంజ్ఞం రావణం దృష్ట్వా సమరే భీమవిక్రమమ్
ఋషయో వానరాస్సర్వే నేదుర్దేవాస్సవాసవాః. ౧౧౩

టీక॥ సమరే=యుద్ధమునందు; భీమవిక్రమం= భయంకరమయిన పరాక్రమముగల; రావణం=రావణుని; విసంజ్ఞం= తెలివిదప్పినవానిఁగా; దృష్ట్వా=చూచి; వానరాః = వానరులును; ఋషయః= ఋషులును; సవాసవాః=ఇంద్రునితోఁగూడిన; దేవాః= దేవతలును; నేదుః=అఱచిరి.

భయంకర పరాక్రముఁడగు రావణుండు యుద్ధంబున మూర్ఛితుండగుటం జూచి, వానరులును, ఋషులును దేవేంద్రప్రముఖులగు దేవతలును, సంతోషంబునఁ గోలాహలంబుఁ గావించిరి. అని, తాత్పర్యము.

హనూమానపి తేజస్వీ లక్ష్మణం రావణార్దితమ్
అనయద్రాఘవాభ్యాశం బాహుభ్యాం పరిగృహ్య తమ్. ౧౧౪

టీక॥ తేజస్వీ=అధికమయినపరాక్రమముగల; హనుమానపి = హనుమంతుఁడును; రావణార్దితం = రావణునిచే బీడింపఁబడిన; తం = ఆ; లక్ష్మణం=లక్ష్మణుని; బాహుభ్యాం= చేతులచేత; పరిగృహ్య = ఎత్తుకొని; రాఘవాభ్యాశం = రామునిసమీపమును; అనయత్=పొందించెను.

మహాపరాక్రమశాలియగు హనుమంతుండు, రావణప్రహారంబున మూర్ఛితుండయినలక్ష్మణునిఁ, జేతులనెత్తుకొని, రామునిసమీపంబునకుఁ దెచ్చెను. అని, తాత్పర్యము.

వాయుసూనో స్సుహృత్త్వేన భక్త్యా పరమయా చ సః
శత్రూణా మప్రకంప్యోపి లఘుత్వ మగమత్కపేః. ౧౨౦

టీక॥ సః = ఆలక్ష్మణుఁడు; శత్రూణాం = శత్రువులకు; అప్రకంప్యోపి = కదలింపఁగూడనివాఁడైనను; వాయుసూనోః = హనుమంతుని యొక్క; సుహృత్త్వేన = మిత్రుఁడగుటచేతను; పరమయా = అధికమయిన; భక్త్యా చ = భక్తిచేతను; కపేః = హనుమంతునికి; లఘుత్వం = తేలికయగుటను; అగమత్ = పొందెను.

ఆలక్ష్మణుండు, శత్రువులకుఁ గదలింపనుంగూడ నలవిగానివాఁడైనను, హనుమంతుండు, మిత్రుండును బరమభక్తుండును గావున, నతనికిఁ దేలికయయ్యెను.

అని, తాత్పర్యము.

తం సముత్సృజ్య సా శక్తి స్సౌమిత్రిం యుధి దుర్జయమ్
రావణస్య రథే తస్మిన్ స్థానం పున రుపాగతా. ౧౨౧

టీక॥ సా = ఆ; శక్తిః = శక్తి; యుధి = యుద్ధమునందు; దుర్జయం = జయింపనలవిగాని; తం = ఆ; సౌమిత్రిం = లక్ష్మణుని; సముత్సృజ్య = విడిచి; పునః = మరల; తస్మిన్ = ఆ; రావణస్య = రావణుని యొక్క; రథే = రథమునందు; స్థానం = నిలుకడను; ఉపాగతా = పొందినది.

ఆశక్తి, యంత, యుద్ధంబున దుర్జయుండగు లక్ష్మణుని వదలి, మరల, రావణుని రథంబునఁ జేరెను.

అని, తాత్పర్యము.

ఆశ్వస్తశ్చ విశల్యశ్చ లక్ష్మణ శ్శత్రుసూదనః
విష్ణో ర్భాగ మమీమాంస్య మాత్మానం ప్రత్యనుస్మరత్. ౧౨౨

టీక॥ శత్రుసూదనః = శత్రువులచంపునట్టి; లక్ష్మణః = లక్ష్మణుఁడు; ఆశ్వస్తశ్చ = ఊఱడిలినవాఁడై; విశల్యశ్చ = ఆఱిన గాయములుగలవాఁడునై; ఆత్మానం = తన్ను; అమీమాంస్యం = అచింత్యమయిన; విష్ణోః = విష్ణువుయొక్క; భాగం = అంశమునుగా; ప్రత్యనుస్మరత్ = తలంచెను.

శత్రువులవధించునట్టి లక్ష్మణుండు, మూర్ఛచేతియాటిన గాయములు గలవాండై, తన్నుఅచింత్యమయిన విష్ణుని యంశమునుగా స్మరించెను.

అని, తాత్పర్యము.

రావణోపి మహాతేజాః ప్రాప్య సంజ్ఞాం మహాహవే
ఆదదే నిశితాన్ బాణాన్ జగ్రాహచ మహద్ధనుః. ౧౨౩

టీక॥ మహాతేజాః= అధికమయినపరాక్రమముగల; రావణోపి= రావణుండును; మహాహవే= మహాయుద్ధమునందు; సంజ్ఞాం= తెలివిని; ప్రాప్య= పొంది; నిశితాన్= కటికులయిన; బాణాన్= బాణములను; మహత్= గొప్పదగు; ధనుశ్చ= వింటిని; జగ్రాహచ = గ్రహించెను.

మహాతేజుండగు రావణుండును, అంత, యుద్ధంబున మూర్ఛదేఱి, తీక్ష్ణంబులగు బాణంబులను గొప్పధనుస్సును గ్రహించెను. అని, తాత్పర్యము.

నిపాతిత మహావీరాం ద్రవంతీం వానరీం చమూమ్
రాఘవస్తు రణే దృష్ట్వా రావణం సమభిద్రవత్. ౧౨౪

టీక॥ రాఘవః= రాముండు; రణే= యుద్ధమునందు; నిపాతితమహావీరాం= వధింపఁబడినగొప్పవీరులుగలదియు; ద్రవంతీం= పరుగెత్తుచున్నదియునగు; వానరీం= వానరసంబంధినియగు; చమూం= సేనను; దృష్ట్వాతు= చూచినంతనె; రావణం= రావణునిఁగూర్చి; సమభిద్రవత్ (సమభ్యద్రవత్)= పరుగెత్తెను.

రాముండు, యుద్ధంబున గొప్పవీరులు పడిపోవటంజేసి, పరుగెత్తుచున్న వానరసేనంజూచి, రావణునిమీఁదికి నడచెను. అని, తాత్పర్యము.

అథైన ముపసంగమ్య హనుమా న్వాక్య మబ్రవీత్

టీక॥ అథ= అంత; హనుమాన్= హనుమంతుండు; ఏనం= ఈరాముని; ఉపసంగమ్య= సమీపించి; వాక్యం= మాటను; అబ్రవీత్= చెప్పెను.

అంత, హనుమంతుండు, రాముని యొద్దకువచ్చి, యిట్లని, చెప్పెను. అని, తాత్పర్యము.

మమ పృష్ఠం సమారుహ్య రావణం శాస్తుమర్హసి ౧౨౫
విష్ణుర్యథా గరుత్మంతం బలవంతం సమాహితః

టీక॥ త్వం(అధ్యాహృతము)= నీవు; విష్ణుః=విష్ణుండు; బలవంతం = అధికమయినబలముగల ; గరుత్మంతం యథా=గరుత్మంతునివలె; మమ= నాయొక్క; పృష్ఠం= వీపును ; సమారుహ్య=ఎక్కి; సమాహితః = ఏకాగ్రతగలవాడవై; రావణం=రావణుని; శాస్తుం=శిక్షించుటకు; అర్హసి = తగుదువు.

విష్ణుండుబలవంతుండగు గరుత్మంతునెక్కినట్లు, నీవునన్నారోహించి, యేకాగ్రతగలవాడవై, రావణునితోయుద్ధంబుగావింపుము. అని, హనుమంతుండు, రామునితోఁజెప్పెను.
అని, తాత్పర్యము.

తచ్ఛ్రుత్వా రాఘవో వాక్యం వాయుపుత్రేణ భాషితమ్. ౧౨౬
ఆరురోహ మహాశూరో బలవంతం మహాకపిమ్

టీక॥ మహాశూరః = గొప్పశూరుండగు; రాఘవః=రాముండు; వాయుపుత్రేణ=వాయుకుమారుండగు హనుమంతునిచేత; భాషితం= చెప్పఁబడిన; తత్ =ఆ; వాక్యం=మాటను; శ్రుత్వా= విని; బలవంతం=అధికమయిన బలముగల; మహాకపిం=హనుమంతుని; ఆరురోహ=ఎక్కెను.

మహాశూరుండగురాముండు, వాయుదేవునికుమారుండగుహనుమంతుండుచెప్పిన మాటనువిని, బలవంతుండగునయ్యాంజనేయునారోహించెను.
అని, తాత్పర్యము.

రథస్థం రావణం సంఖ్యే దదర్శ మనుజాధిపః. ౧౨౭

టీక॥ మనుజాధిపః = మనుష్యులకుఁబ్రభువయిన రాముఁడు; సంఖ్యే = యుద్ధమునందు; రథస్థం = రథమునను న్న; రావణం = రావణునిఁ; దదర్శ = చూచెను.

మనుజలోకేంద్రుఁడగు రాముండు, అట్లు హనుమంతు నారోహించి, రథగతుండగు రావణుం జూచెను.

అని, తాత్పర్యము.

తమాలోక్య మహాతేజాః ప్రదుద్రావ స రాఘవః
వైరోచనమివ క్రుద్ధో విష్ణు రభ్యుద్యతాయుధః. ౧౪౮

టీక॥ మహాతేజాః = అధికమయిన తేజస్సుగల; సః = ఆ; రాఘవః = రాముఁడు, తం = ఆ రావణునిఁ; ఆలోక్య = చూచి; వైరోచనం = బలిని; ఆలోక్య (అధ్యాహృతము) = చూచి; విష్ణురివ = విష్ణుదేవుని వలె; క్రుద్ధః = కోపమునొందినవాఁడై; అభ్యుద్యతాయుధః = ఎత్తఁబడిన యాయుధముగలవాఁడై; ప్రదుద్రావ = పరుగెత్తెను.

విష్ణువు బలిం జూచి, యతని మీఁదికిఁ బోవునట్లు, మహాతేజుండగు నా రాముండు, ఆ రావణుం జూచి, క్రుద్ధుండై, ధనుర్ధరుండై, యతని మీఁదికిఁ బడెను.

అని, తాత్పర్యము.

జ్యాశబ్ద మకరో త్తీవ్రం వజ్రనిష్పేష నిస్స్వనమ్

టీక॥ సః (అధ్యాహృతము) = ఆ రాముఁడు; వజ్రనిష్పేషనిస్స్వనం = వజ్రధ్వనివంటిధ్వనిగల; తీవ్రం = తీక్ష్ణమగు; జ్యాశబ్దం = అల్లెత్రాటిధ్వని; అకరోత్ = చేసెను.

ఆ రాముండు, వజ్రధ్వనివంటిమహాధ్వనిగలుగునట్లు, జ్యాశబ్దముం గావించెను. అని, తాత్పర్యము.

గిరా గంభీరయా రామో రాక్షసేంద్ర మువాచ హ. ౧౪౯

టీక॥ రామః = రాముఁడు; గంభీరయా = భయంకరమయిన; గిరా = వాక్కుచేత; రాక్షసేంద్రం = రాక్షసేశ్వరుఁడగు రావణునిగూర్చి; ఉవాచ = చె

ప్పెను ("హ" అనునది పాదపూరణార్థము).

రాముండంత, రాక్షసేశ్వరుండగు రావణుంజూచి, యిట్లని, చెప్పెను. అని, తాత్పర్యము.

తిష్ఠతిష్ఠ మమ త్వం హి కృత్వా విప్రియ మీదృశమ్
క్వను రాక్షస శార్దూల గతో మోక్ష మవాప్స్యసి ౧౩౦

టీక॥ రాక్షసశార్దూల = రాక్షస శ్రేష్ఠుండవగు రావణుండా! తిష్ఠతిష్ఠ = నిలునిలు! త్వం = నీవు; మమ = నాకు; ఈదృశం = ఇట్టి; విప్రియం = అప్రియమును; కృత్వాహి = చేసియు; క్వను = ఎచ్చటికి; గతః = పోయినవాండవై; మోక్షం = విడుదలను; అవాప్స్యసి = పొందంగలవు?

రాక్షసశ్రేష్ఠుండవగు రావణుండా! నిలునిలు, నీవు నాకింతటియపకారము గావించి, యెచ్చటికింబోయి విముక్తుండవు కాంగలవు? అని, తాత్పర్యము.

యదీంద్రవైవస్వతభాస్కరాన్వా
స్వయంభువైశ్వానరశంకరాన్వా
గమిష్యసి త్వం దశవా దిశోఽథవా
తథాపి మే నాద్యగతో విమోక్ష్యసే. ౧౩౧

టీక॥ త్వం = నీవు; ఇంద్రవైవస్వతభాస్కరాన్వా = ఇంద్రునింగాని యమునింగాని సూర్యునింగాని; స్వయంభువైశ్వానరశంకరాన్వా = బ్రహ్మదేవునింగాని యగ్నిహోత్రునింగాని శివునింగాని; అథవా = లేక; దశ = పదియయిన; దిశోవా = దిక్కులనుగాని; గమిష్యసియది = పొందుదువేనియు; తథాపి = అట్లయినను; అద్య = ఇప్పుడు; గతః = పొందినవాండవై; మే(మత్) = నావలన; నవిమోక్ష్యసే = విడువంబడవు.

నీవు, దేవేంద్రునియొద్దకుంగాని యమునియొద్దకుంగాని సూర్యునియొద్దకుంగాని బ్రహ్మదేవునొద్దకుంగాని యగ్నిహోత్రునొద్దకుగాని శంకరునియొద్దకుంగాని పోయినను, దశదిశలకుం బరుగెత్తినను, ఇప్పుడు నా యెదుటంబడిన వెనుక, ఇంకం దప్పించుకొనంజాలవు. అని, తా.

యస్త్వైవ శక్త్యాభిహతస్త్వయాద్య
ఇచ్ఛన్ విషాదం సహసాభ్యుపేతః
స ఏవ రక్షోగణరాజ మృత్యుః
సపుత్రపౌత్రస్య తవాద్య యుద్ధే. ౧౩౨

టీక॥ రక్షోగణరాజ = రాక్షససమూహరాజుఁడవగు రావణుఁడా! యస్త్వైవ=ఎవ్వఁడును; అద్య = ఇప్పుడు; త్వయా=నీచేత; శక్త్యా=శక్తిచేత, అభిహతః=కొట్టఁబడినవాఁడో; సఏవ = అతఁడే; తవ(అధ్యాహృతము) = నీయొక్క; విషాదం = దుఃఖమును; ఇచ్ఛన్ = కోరుచు; సహసా=శీఘ్రముగా; అభ్యుపేతః=వచ్చినవాఁడై; అద్య=ఇప్పుడు; యుద్ధే=యుద్ధమునందు; సపుత్రపౌత్రస్య=కొమరులతోను భార్యలతోను గూడిన; తవ=నీయొక్క; మృత్యుః=మృత్యువు; భవిష్యతి(అధ్యాహృతము)- కాఁగలఁడు.

రాక్షసరాజుండవగు రావణుఁడా! నీవిప్పుడెవ్వని శక్తిచేఁగొట్టఁబడినావో, అతండె ఇప్పుడు వచ్చి నీతో యుద్ధంబుగావించి, నిన్ను నీవారలనందఱను, వధింపఁగలఁడు; ఇంతలో దొందరపడకుము.

అని, తాత్పర్యము.

ఏతేన చాప్యద్భుత దర్శనాని
శరైర్జనస్థాన కృతాలయాని
చతుర్దశాన్యాత్తవరాయుధాని
రక్షస్సహస్రాణి నిషూదితాని. ౧౩౩

టీక॥ ఏతేనచ(మయా)= నాచేతనుగూడ; అత్యద్భుతదర్శనాని= మిక్కిలియు నాశ్చర్యకరమయిన చూచుటగలవియు; ఆత్తవరాయుధాని= పొందఁబడిన శ్రేష్ఠములయిన యాయుధములుగలవియు; జనస్థానకృతాలయాని= జనస్థానమునందుఁ జేయఁబడిన యిండ్లగలవియునగు; చతుర్దశాః (చతుర్దశ)=పదునాలుగయిన; రక్షస్సహస్రాణి= రాక్షసులవేలు; శరైః = బాణములచేత ; నిషూదితాని= చంపఁబడినవి.

ఇప్పుడు నీయెదుటనున్న నేనును, భయంకరాకారులును నుత్తమాయుధధారులునగు జనస్థానమున నుండు వారలఁ

బదునాలుగువేలమంది రాక్షసుల , నొకరుండనె , తీక్ష్ణబాణంబులవధించినవాఁడను. అని, రాముండు, రావణునితోఁజెప్పెను. అని, తాత్పర్యము.

రాఘవస్య వచ శ్శ్రుత్వా రాక్షసేంద్రో మహాకపిమ్
వాయుపుత్రం మహా వీర్యం వహంతం రాఘవం రణే, ౧౩౪
ఆజఘాన శరై స్తీక్ష్ణైః కాలానల శిఖోపమైః

టీక॥ రాక్షసేంద్రః=రాక్షసనాథుఁడగు రావణుఁడు; రాఘవస్య=రామునియొక్క; వచః=మాటను; శ్రుత్వా=వి ని; రణే = యుద్ధంబునందు; రాఘవం= రాముని; వహంతం=మోయుచున్న; మహావీర్యం = అధికమయినపరాక్రమముగల; వాయుపుత్రం=వాయుదేవుకుమారుఁడగు; మహాకపిం = హనుమంతుని; కాలానలశిఖోపమైః=ప్రలయకాలాగ్నియొక్క జ్వాలలతోఁ బోల్కి గల; తీక్ష్ణైః=కఱకులయిన; శరైః = బాణములచేత; ఆజఘాన=కొట్టెను.

రాక్షసరాజుఁడగు రావణుండు, రాముని మాటను విని , యుద్ధంబున రామునకు వాహనమయియున్న మహాపరాక్రమశాలియగు వాయుపుత్రుఁడైన హనుమంతుని పైఁబ్రలయకాలాగ్ని తుల్యంబుగు తీక్ష్ణబాణంబుల నేసెను.

అని, తాత్పర్యము.

రాక్షసేనా హవే తస్య తాడితస్యాపి సాయకైః. ౧౩౫
స్వభావ తేజో యుక్తస్య భూయ స్తేజోభ్యవర్ధత

టీక॥ ఆహవే=యుద్ధమునందు; రాక్షసేన=రావణునిచేత ; సాయకైః= బాణములచేత; తాడితస్యాపి= కొట్టఁబడినవాఁడైనను ; స్వభావ తేజోయుక్తస్య=స్వభావముచేతఁ దేజస్సుతోఁగూడిన; తస్య = ఆహనుమంతునియొక్క; తేజః= తేజస్సు; భూయః = అధికముగా; అభ్యవర్ధత = వృద్ధిఁబొందెను.

యుద్ధంబున రావణునిచే బాణంబులంగొట్టఁబడినను , స్వభావంబుననె తేజశ్శాలియగు నాహనుమంతుని తేజస్సు మఱియునధికమయినది.

అని, తాత్పర్యము.

తతో రామో మహాతేజా రావణేన కృతవ్రణమ్. ౧౩౬
దృష్ట్వా ప్లవగశార్దూలం కోపస్య వశ మేయివాన్

టీక॥ తతః=అంత; మహాతేజాః=అధికమయిన పరాక్రమముగల; రామః=రాముఁడు; రావణేన=రావణుని చేత; కృతవ్రణం=చేయఁబడిన గాయములుగల; ప్లవగశార్దూలం=వానరశ్రేష్ఠుఁడగుహనుమంతుని; దృష్ట్వా=చూచి; కోపస్య=కోపముయొక్క; వశం=అధీనతను; ఏయివాన్=పొందినాఁడు.

అంత, మహాతేజుఁడగు రాముండు రావణునిచే గాయములగునట్లుకొట్టఁబడినవానరోత్తముని హనుమంతుం జూచి, కుపితుండయ్యెను.

అని, తాత్పర్యము.

తస్యాభి చంక్రమ్య రథం సచక్రం
సాశ్వధ్వజచ్ఛత్రమహాపతాకమ్. ౧౩౭
ససారథిం సాశనిశూల ఖడ్గం
రామః ప్రచిచ్ఛేద శరైః సుపుంఖైః

టీక॥ రామః=రాముఁడు; సచక్రం=చక్రములతోఁగూడినదియు; సాశ్వధ్వజచ్ఛత్రమహాపతాకం=గుఱ్ఱములతోను చిన్నజెండాలతోను గొడుగుతోను పెద్దజెండాతోనుం గూడినదియు; ససారథిం=సారథితోఁగూడినదియు; సాశనిశూలఖడ్గం=వజ్రముతోన శూలముతోను ఖడ్గముతోనుంగూడినదియునగు; తస్య=ఆరావణునియొక్క; రథం=రథమును; అభిచంక్రమ్య=సమీపించి; సుపుంఖైః=మంచిపింజలుగల; శరైః=బాణములచేత; చిచ్ఛేద=ఖండించెను.

అంత, రాముండు, ఆరావణునిరథంబుసమీపంబునకుంబోయి, దానిచక్రములనుగుఱ్ఱంబులనుధ్వజంబునఛత్రంబును సారథిని శూలాద్యాయుధంబులను, తీక్ష్ణబాణంబులఖండించెను.

అని, తాత్పర్యము.

అథేంద్రశత్రుం తరసా జఘాన
బాణేన వజ్రాశనిసన్నిభేన. ౧౩౮

భుజాంతరే వ్యూఢసుజాతరూపే
వజ్రేణ మేరుం భగవా నివేంద్రః

టీక॥ అథ=అంత; రామః (అధ్యాహృతము)= రాముఁడు; తరసా = శీఘ్రమున; ఇంద్రశత్రుం = రావణుఁ; వ్యూఢసుజాతరూపే=విశాలమును సుందరమునగురూపముగల; భుజాంతరే= వక్షస్స్థలమునందు ; వజ్రాశనిసన్నిభేన=వజ్రాయుధముతోను పిడుగుతోను సమానమయిన; బాణేన= బాణముచేత; మేరుం= మేరుపర్వతమును; వజ్రేణ=వజ్రాయుధముచేత; భగవాన్ = అధికమయినమాహాత్మ్యముగల; ఇంద్రఇవ= ఇంద్రుఁడువలె; జఘాన=కొట్టెను.

అంత, భగవంతుండగు దేవేంద్రుండు , వజ్రాయుధంబున మేరుపర్వతముఁగొట్టునట్లు, రాముండు , వజ్రంబునకును పిడుగునకును సరివచ్చునట్టి బాణంబుచే, రావణునివిశాలంబగువక్షస్స్థలంబునఁబ్రహరించెను.

అని, తాత్పర్యము.

యో వజ్రపాతాశనిసన్నిపాతా
న్నచుక్షుభే నాపి చచాల రాజా. ౧౩౯
స రామబాణాభిహతో భృశార్త
శ్చచాల చాపంచ ముమోచ వీరః

టీక॥ యః=ఏ; వీరః=పరాక్రమశాలియయిన; రాజా = రాక్షసరాజుఁడైన రావణుఁడు ; వజ్రపాతాశనిసన్నిపాతాత్= వజ్రాయుధముదెబ్బవలనను పిడుగుపడుటవలనను ; నచుక్షుభే= కలఁతపడలేదో; నాపిచచాల=చలింపను లేదో; సః=ఆ రావణుఁడు ; రామబాణాభిహతః= రామునిబాణముచేఁగొట్టఁబడినవాఁడై; భృశార్తః= మిక్కిలియుఁబీడితుండై; చచాల= చలించెను. చాపంచ=ధనుస్సునుగూడ; ముమోచ=విడిచెను.

ఎవ్వండు, తనపైఁబిడుగుపడినను ఇంద్రుఁడు వజ్రాయుధంబునఁగొట్టినను గలంతనొందక చలింపకుండెనో, అట్టివీరుండు రావణుండు, రామునిబాణంబుచేఁగొట్టఁబడి, బాధందాళఁజాలక, చలనంబునొంది, చేతిధనుస్సునుగూడ విడి

చెను. అని, తాత్పర్యము.

తం విహ్వలంతం ప్రసమీక్ష్య రామ
స్సమాదదే దీప్త మథార్ధచంద్రమ్. ౧౪౦
తేనార్కవర్ణం సహసా కిరీటం
చిచ్ఛేద రక్షోధిపతే ర్మహాత్మా

టీక॥ రామః=రాముఁడు ; అథ= అంత; విహ్వలంతం= మూర్ఛనొందుచున్న; తం=ఆరావణుని ; ప్రసమీక్ష్య= చూచి; దీప్తం=ప్రకాశించుచున్న ; అర్ధచంద్రం= అర్ధచంద్రాకారబాణమును; సమాదదే=గ్రహించెను. మహాత్మా- అధికమయినపరాక్రమముగల; రామః- రాముఁడు; తేన=ఆబాణముచేత ; సహసా=శీఘ్రమున; రక్షోధిపతేః= రాక్షసరాజుండగు రావణునియొక్క ; అర్కవర్ణం= సూర్యునియొక్క కాంతివంటికాంతిగల; కిరీటం= కిరీటమును; చిచ్ఛేద=నఱకెను.

మహాత్ముండగు రాముండు, ఆరావణుండు మూర్ఛనొందుటం జూచి, యొకయర్ధచంద్రబాణంబుఁదీసి, దానిచేశీఘ్రంబున, సూర్యవర్ణంబగు రాక్షసరాజుకిరీటమును ఖండించెను.

అని, తాత్పర్యము.

తం నిర్విషాశీవిష సన్నికాశం
శాంతార్చిషం సూర్య మివా ప్రకాశమ్. ౧౪౧
గతశ్రియం కృత్తకిరీటకూట
మువాచ రామో యుధి రాక్షసేంద్రమ్

టీక॥ రామః=రాముఁడు; యుధి= యుద్ధమునందు; నిర్విషాశీవిషసన్నికాశం=విషములేనిసర్పముతో సమానుఁడును; శాంతార్చిషం = అణఁగినజ్వాలగలవాఁడును; అప్రకాశం=కాంతిలేని; సూర్యమివ (స్థితం)= సూర్యుఁడువలెనున్నవాఁడును; గతశ్రియం=పోయినకాంతిగలవాఁడును; కృత్తకిరీటకూటం = ఛేదింపఁబడినకిరీటముయొక్క శిఖరముగలవాఁడునగు; తం= ఆ; రాక్షసేంద్రం=

రాక్షసరాజగు రావణునిగూర్చి; ఉవాచ=చెప్పెను.

రాముండు, యుద్ధంబున, ఛేదింపఁబడినకిరీటశిఖరముగలవాఁడై నిర్వేదంబగు సర్పంబుకైవడి మంటలులేనియగ్నిభంగిc, గాంతిలేనిసూర్యునిచాడ్పునను నిస్తేజస్కుండయియున్న రాక్షసరాజునగు రావణునిఁ జూచి, యిట్లని, చెప్పెను.

అని, తాత్పర్యము.

కృతం త్వయా కర్మ మహత్సుభీమం
హతప్రవీరశ్చ కృతస్త్వయాహమ్. ౧౪౨
తస్మాత్పరిశ్రాంత ఇతి వ్యవస్య
నత్వాం శరైర్మృత్యువశం నయామి

టీక॥ త్వయా=నీచేత; మహత్=గొప్పదియు;సుభీమం=మిక్కిలియుభయంకరమునగు;కర్మ=కార్యము; కృతం=చేయఁబడినది . త్వయా=నీచేత; అహం=నేను;హతప్రవీరః=కొట్టఁబడినమేటివీరులుగలవాఁడను ; కృతః=చేయఁబడినాను.తస్మాత్ = అందువలన;పరిశ్రాంతః=అలసినావు . ఇతి=అని;వ్యవస్య=నిశ్చయించి; త్వాం = నిన్ను;శరైః=బాణములచేత ; మృత్యువశం = మృత్యువుయొక్క యాధీనతను నయామి=పొందింపను.

నీవు, మహాభయంకరంబగు కార్యమును గావించినావు; మఱియుc , నెక్కుమేటివీరులం గొట్టినావు; కావున, మిక్కిలియునలసినట్లు నేను తలఁచి, యిప్పుడు నిన్ను బాణంబులచేయమపురికిం బంపకవిడిచితిని.అని, తాత్పర్యము.

గచ్ఛానుజానామి రణార్దితస్త్వం
ప్రవిశ్య రాత్రించరరాజ లంకామ్. ౧౪౩
ఆశ్వాస్య నిర్యాహి రథీవ ధన్వీ
తదా బలం ద్రక్ష్యసి మే రథస్థః

టీక॥ రాత్రించరరాజ=రాక్షసరాజగు రావణుఁడా! త్వం=నీవు;రణార్దితః = యుద్ధముచేఁబీడింపఁబడినావు.గచ్ఛ=పొమ్ము.అనుజానామి=అనుమతిం

చెదను. లంకాం=లంకను; ప్రవిశ్య=ప్రవేశించి; ఆశ్వాస్య=ఊఱడిల్లి; రథీ=రథముగలవాఁడవును; ధన్వీ=ధనుస్సుగలవాఁడవునై; నిర్యాహి=రమ్ము. తదా=అప్పుడు; రథస్థః=రథమునను న్నవాఁడవై; మే=నాయొక్క; బలం=బలమును; ద్రక్ష్యసి=చూడఁగలవు.

రాక్షసరాజుఁడవగు రావణుఁడా! నీవు మిక్కిలియు యుద్ధపరిశ్రాంతుండవై యున్నావు; నేననుజ్ఞ యొసంగెదను; పొమ్ము; లంకకుఁబోయి, కొంతవిశ్రమించి, రథంబు నారోహించి, ధనుర్ధరుండవై రమ్ము; అప్పుడు, నీవు మఱలరథగతుండవై యుండునప్పుడు, నాబలంబుఁజూపెదను. అని, తాత్పర్యము.

స ఏవ ముక్తో హతదర్పహర్షో
నికృత్త చాప స్సహ తాశ్వసూతః. ౧౪౪
శరార్దితః కృత్తమహాకిరీటో
వివేశ లంకాం సహసా స రాజా

టీక॥ హతదర్పహర్షః=కొట్టఁబడినగర్వమును సంతోషమునుగల వాఁడును; నికృత్తచాపః=ఛేదింపఁబడినధనుస్సుగలవాఁడును; సహతాశ్వసూతః=చంపఁబడినగుఱ్ఱములతోను సారథితోనుంగూడినవాఁడును; శరార్దితః=బాణములచేఁబీడింపఁబడిన వాఁడును; కృత్తమహాకిరీటః=ఛేదింపఁబడినగొప్ప కిరీటముగలవాఁడునగు; సః=అట్టి; రాజా=రాక్షసరాజుఁడగు; సః=ఆరావణుఁడు; ఏవం=ఇట్లు; ఉక్తః=చెప్పఁబడినవాఁడై; సహసా=శీఘ్రముగ; లంకాం=లంకను; వివేశ=ప్రవేశించెను.

అట్లు, తనధనుస్సు ఖండింపఁబడి, సారథియు గుఱ్ఱంబులును వధింపఁబడి, తానును బాణపీడితుండై, భిన్నకిరీటుండైనపిమ్మట నా రావణుఁడు, గర్వంబువిడిచి, సంతోషంబువీడి, రాముని మాటనువిని, లజ్జితుండై, శీఘ్రంబున లంకాపురిం బ్రవేశించెను.

అని, తాత్పర్యము.

తస్మిన్ ప్రవిష్టే రజనీచరేంద్రే

మహాబలే దానవ దేవశత్రౌ. ౧౪౫
హరీ౯ విశల్యా౯ సహలక్ష్మణేన
చకార రామః పరమాహవాగ్రే

టీక॥మహాబలే = అధికమయినబలముగలవాఁడును; దానవ దేవశత్రౌ = దానవులకును దేవతలకును శత్రువునగు; తస్మి౯ = ఆ;రజనీచరేంద్రే=రాక్షసరాజయినరావణుఁడు;ప్రవిష్టే = పోయినవాఁడగుచుండఁగా; రామః=రాముఁడు; పరమాహవాగ్రే=మహాయుద్ధముముందట; లక్ష్మణేనసహ=లక్ష్మణునితోఁగూడ; హరీ౯=వానరులను;విశల్యా౯=పోయినబాణములుగలవారలనుగా;చకార=చేసెను.

మహాబలశాలియు దేవదానవ శత్రుండునగురావణుఁడు,లంకకుఁబోయినవెనుక రాముఁడు, తానునులక్ష్మణుండును జేరి, వానరుల దేహమునందలి బాణంబులఁ బెఱికించి,వారలబాధలుదీఱునట్లుగావించిరి.అని,తాత్పర్యము.

తస్మి౯ ప్రభిన్నే త్రిదశేంద్రశత్రౌ
సురాసురా భూతగణా దిశశ్చ. ౧౪౬
ససాగరా స్సర్షిమహోరగాశ్చ
తథైవ భూమ్యంబుచరాశ్చ హృష్టాః

టీక॥ త్రిదశేంద్రశత్రౌ=దేవేంద్రుని శత్రువగు; తస్మి౯ = ఆరావణుఁడు; ప్రభిన్నే= పరాజితుఁడగుచుండగా ; భూతగణాః= భూతసమూహములును; దిశశ్చ=దిక్కులును, దిక్కులనుండువారలుననుట; ససాగరాః= సముద్రవాసిభూతములతోఁగూడిన వారలును; సర్షిమహోరగాశ్చ= ఋషులతోను మహాసర్పములతోను గూడిన వారలునగు; సురాసురాః=దేవతలునసురులును; తథైవ=అట్లె ; భూమ్యంబుచరాః = భూమియందిగురు ప్రాణులును జలంబులందిరుగు ప్రాణులును ; హృష్టాః=సంతసించినారు.

దేవేంద్రశత్రువగు నారావణుండు పరాజితుండగుటకు , సురలు నసురు

లును దిక్పాలురును సమస్తభూతంబు లును సముద్రవాసిప్రాణులును ఋషు లును మహాసర్పంబులును, అట్లు, ఉ లచర ప్రాణులును భూమిచరప్రాణు లును అందఱును సంతోషంబునొందిరి.

అని, తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
యుద్ధకాండే, ఏకోనషష్టితమస్సర్గః.

ఇది, స్పష్టార్థము.

ఇది, పరమార్థచంద్రికావ్యాఖ్యానంబగు, శ్రీమద్రామాయణాంధ్ర
వ్యాఖ్యానంబునందు, యుద్ధకాండైకోనషష్టితమసర్గటీక,
ముగిసినది.



స ౬౦

శ్రీః.

షష్టితమసర్గ ప్రారంభః.

స ప్రవిశ్య పురీం లంకాం రామబాణభయార్దితః
భగ్నదర్ప స్తదా రాజా బభూవ వ్యథితేంద్రియః. ౧

టీక॥ తదా = అప్పుడు; సః = ఆ రావణుఁడు; లంకాం = లంకను; ప్రవిశ్య = ప్రవేశించి; రామబాణభయార్దితః = రామబాణములవలని భయముచేఁ బీడింపఁబడినవాఁడై; భగ్నదర్పః = హతమయినగర్వముగలవాఁడై; వ్యథితేంద్రియః = దుఃఖితమయినయింద్రియములుగలవాఁడు; బభూవ = ఆయెను.

అప్పుడు, రావణుండు, లంకాపురంబుఁ బ్రవేశించి, రామబాణభయపీడితుండై, గర్వంబువిడిచి, పరమదుఃఖితుండయ్యెను. అని, తాత్పర్యము.

మాతంగఇవ సింహేన గరుడేనేవ పన్నగః
అభిభూతోఽభవ ద్రాజా రాఘవేణ మహాత్మనా. ౨

టీక॥ సింహేన = సింహముచేత; మాతంగఇవ = ఏనుంగువలె; గరుడేన = గరుత్మంతునిచేత; పన్నగఇవ = సర్పమువలె; మహాత్మనా = అధికమయినపరాక్రమముగల; రాఘవేణ = రామునిచేత; రాజా = రాక్షసరాజుఁడగు రావణుఁడు; అభిభూతః = తిరస్కరింపఁబడినవాఁడు; అభవత్ = ఆయెను.

ఏనుంగు సింహమునఁజూచి భయపడునట్లు సర్పంబు గరుత్మంతునిఁజూచి భయపడునట్లు, మహాబలుండగు రామునిఁ జూచి, రావణుండు, పరమభీతుండయ్యెను. అని, తాత్పర్యము.

బ్రహ్మదండసకాశానాం విద్యుత్సదృశవర్చసామ్
స్మరన్ రాఘవబాణానాం వివ్యథే రాక్షసేశ్వరః. ౩

టీక॥ రాక్షసేశ్వరః = రాక్షసరాజుండగు రావణుఁడు; బ్రహ్మదండసకాశానాం = బ్రహ్మాస్త్రముతోసమానములును; విద్యుత్సదృశవర్చసాం = మెఱుపు

తో సమానములయిన కాంతిగలవియు నగు; రాఘవబాణానాం = (ద్వితీయార్థమందుషష్ఠి) రామునిబాణములను; స్మరన్ = తలంచుచు; వివ్యథే = దుఃఖించెను.

రాక్షసరాజుండగు రావణుండు, ప్రజ్వలదగ్నిసమానములును మెఱుఁగులుంబోలె మెఱయుచున్నవియునగు రామునిబాణంబులం దలంచితలంచి, భయపీడితుండయ్యెను. అని, తాత్పర్యము.

స కాంచనమయం దివ్య మాశ్రిత్య పరమాసనమ్
విప్రేక్షమాణో రక్షాంసి రావణో వాక్య మబ్రవీత్. ౪

టీక॥ సః = ఆ; రావణః = రావణుండు; కాంచనమయం = బంగారువికారమును; దివ్యం = శ్రేష్ఠమునగు; పరమాసనం = సింహాసనమును; ఆశ్రిత్య = అధిష్ఠించి; రక్షాంసి = రాక్షసులను; విప్రేక్షమాణః = చూచుచు; వాక్యం = మాటను; అబ్రవీత్ = చెప్పెను.

ఆ రావణుండు, కాంచనమయం బగు దివ్యసింహాసనంబున నాసీనుండై, రాక్షసులఁ జూచి, యిట్లని, చెప్పెను. అని, తాత్పర్యము.

సర్వం తత్ఖలు మే మోఘం యత్తప్తం పరమం తపః
యత్సమానో మహేన్ద్రేణ మానుషేణాస్మి నిర్జితః. ౫

టీక॥ యత్ = ఏందువలన; మహేంద్రేణ = దేవేంద్రునితో; సమానః = సరియయినవాఁడనగు; అహం (అధ్యాహృతము) = నేను; మానుషేణ = మనుష్యునిచేత; నిర్జితః = జయింపఁబడినవాఁడను; అస్మి = అయితినో; తత్ = (అధ్యాహృతము) అందువలన; మే (మయా) = నాచేత; యత్ = ఏ; పరమం = ఉత్కృష్టమయిన; తపః = తపస్సు; తప్తం = చేయఁబడినదో; తత్ = ఆతపస్సు; సర్వం = అంతయు; మోఘంఖలు; వ్యర్థముగదా!

మహేంద్రసమానుండనగు నేను మనుష్యమాత్రునివలనఁ బరాజయముఁ బొందితినే! నేను గావించిన మహాతపస్సంతయు, వ్యర్థమేకదా! అని, తాత్పర్యము.

స ౬౦

ఇదం తద్బ్రహ్మణో ఘోరం వాక్యం మా మభ్యుపస్థితమ్
మానుషేభ్యో విజానీహి భయం త్వ మితి తత్తథా. ౬

టీక॥ త్వం=నీవు; మానుషేభ్యః= మనుష్యులవలన;భయం= భయమును; విజానీహి= తెలిసికొనుము. ఇతి (యత్)=అనునదియేదిగలదో; తత్= అట్టి;ఇదం=ఈ;బ్రహ్మణః= బ్రహ్మదేవుని యొక్క;ఘోరం= భయంకరమయిన; వాక్యం=మాట;మాం = నన్నుఁగూర్చి;అభ్యుపస్థితం=వచ్చినది.తత్ = అది;తథా=అట్లై.

"నీకుమనుష్యులవలన భయముగలుగును" అనిమున్నుబ్రహ్మదేవుఁడుచెప్పిన భయంకరవాక్యము , ఇప్పటికినాకుసఫలంబయ్యె;అదియెన్నటికినబద్ధముకాదు. అని, తాత్పర్యము.

దేవదానవగంధర్వై ర్యక్షరాక్షసపన్నగైః
అవధ్యత్వం మయా ప్రాప్తం మానుషేభ్యో న యాచితమ్. ౭

టీక॥ దేవదానవగంధర్వైః= దేవతలచేతనుదానవులచేతను గంధర్వులచేతను; యక్షరాక్షసపన్నగైః= యక్షులచేతనురాక్షసులచేతను సర్పములచేతను; అవధ్యత్వం= చంపనలవిగాకుండుట;మయా=నాచేత; ప్రాప్తం= పొందఁబడినది, మానుషేభ్యః= మనుష్యులవలన;అవధ్యత్వం (అధ్యాహృతము)=చంపనలవిగాకుండుట ; నయాచితం=అడుగఁబడలేదు.

దేవతలవలనఁగాని దానవులవలనగానిగంధర్వులవలనఁగాని యక్షులవలనఁగాని రాక్షసులవలనఁగాని సర్పములవలనఁగానిచావులేకుండునట్లు,బ్రహ్మదేవునడిగివరమునొందితిని; మనుష్యులవలనఁజావులేకుండునట్లుమాత్రము, అడుగనైతిని. అని, తాత్పర్యము.

విదితం మానుషం మన్యే రామం దశరథాత్మజమ్
ఇక్ష్వాకుకులజా తేన అనరణ్యేన యత్పురా. ౮
ఉత్పత్స్యంతే హి మద్వంశే పురుషో రాక్షసాధమ
య స్త్వాం సపుత్రం సామాత్యం సబలం సాశ్వసారథిమ్.

నిహనిష్యతి సంగ్రామే త్వాం కులాధమ దుర్మతే

టీక॥ "రాక్షసాధమ = రాక్షసులలోనీచుఁడవును; కులాధమ = కులములోనీచుండవును; దుర్మతే = దుర్బుద్ధివగు రావణుఁడా! యః = ఎవ్వఁడు; సపుత్రం = కొడుకులతోఁగూడినవాఁడవును; సామాత్యం = మంత్రులతోఁగూడినవాఁడవును; సబలం = సేనతోఁగూడినవాఁడవును; సాశ్వసారథిం = గుఱ్ఱములతోనుసారథితోనుగూడిన వాఁడవునగు; త్వాం = నిన్ను; త్వం = నిన్ను (కోపముచే రెండుమాఱులు చెప్పఁబడినది); సంగ్రామే = యుద్ధమునందు; నిహనిష్యతి = వధించునో; సః (అధ్యాహృతము) = అట్టి; పురుషః = పురుషుఁడు; మద్వంశే = నావంశమునందు; ఉత్పత్స్యతేహి = పుట్టునుగదా!" ఇతి (అధ్యాహృతము) = అని; యత్ = ఏమాటను; పురా = మున్ను; ఇక్ష్వాకుకులజాతేన = ఇక్ష్వాకువంశమునందుఁ బుట్టిన; అనరణ్యేన = అనరణ్యుచేత; విదితం = ప్రతిజ్ఞ చేయఁబడినదో; దశరథాత్మజం = దశరథపుత్రుండగు; రామం = రాముని; తం (అధ్యాహృతము) = ఆ; మానుషం = మనుష్యుఁడుగా; మన్యే = తలంచెదను.

మున్ను. ఇక్ష్వాకువంశజాతుండగు ననరణ్యుఁడు, నాచే వధింపఁబడునప్పుడు "రాక్షసాధముఁడవు కులాధముఁడవు దుర్బుద్ధివగు రావణుఁడా! నిన్ను యుద్ధంబునఁ బుత్రమంత్రిబలాశ్వసారథిసహితంబుగా వధించునట్టి మహాపురుషుం డొకండు, నావంశంబునఁ బుట్టంగలఁడని" అని ప్రతిజ్ఞ చేసెనే; దశరథపుత్రుండగు రాముండు, ఆమహాపురుషుఁడే యని తలంచెదను. అని, తాత్పర్యము.

శప్తోఽహం వేదవత్యా చ యదా సా ధర్షితా పురా ।
సేయం సీతా మహాభాగా జాతా జనకనందినీ ॥

టీక॥ పురా = మున్ను; యదా = ఎప్పుడు; సా = ఆ వేదవతి; ధర్షితా = తిరస్కరింపఁబడినదో; తదా (అధ్యాహృతము) = అప్పుడు; అహం = నేను; వేదవత్యాచ = వేదవతిచేతను; శప్తః = శపింపఁబడినాను. మహాభా

గా = పూజ్యమయిన యదృష్టముగలది; సా = ఆ వేదవతి; జనకనందినీ = జనకమహారాజునకొమార్తెయగు; సీతా = సీతగా; జాతా = పుట్టినది.

మున్ను, నేను వేదవతిని బలాత్కరించినప్పుడు, ఆబిడ నన్ను శపించినది మహాభాగురాలగు నా వేదవతియె, జనకపుత్రి యగు సీతగాఁ బుట్టినది.

అని, తాత్పర్యము.

ఉమా నందీశ్వరశ్చాపి రంభా వరుణకన్యకా. ౧౧
యథోక్తా స్తపసా ప్రాప్తం న మిథ్యా ఋషిభాషితమ్

టీక॥ ఉమా = పార్వతియు; నందీశ్వరశ్చాపి = నందికేశ్వరుఁడును; రంభా = రంభయు; వరుణకన్యకా = వరుణునికొమార్తెయయినపుంజికస్థలయు; యథా = ఎట్లు; ఉక్తాః = చెప్పిరో; తథా (అధ్యాహృతము) = అట్లే; తపసా = తపస్సుచేత; ప్రాప్తం = సిద్ధమయిన; ఋషిభాషితం = ఋషులమాట; మిథ్యా = అబద్ధము; న = కాదు.

పార్వతి నందీశ్వరుఁడు రంభ పుంజికస్థల, వీరలు మున్ను ఎట్లు చెప్పిరో, అట్లేయయినది; తపఃప్రభావంబునం జెప్పఁబడిన ఋషివచనం బెన్నటికిని అబద్ధము కానేరదు. అని, తాత్పర్యము.

ఏతదేవాభ్యుపాగమ్య యత్నం కర్తు మిహార్హథ. ౧౨
రాక్షసా శ్చాపి తిష్ఠంతు చర్యాగోపురమూర్ధసు

టీక॥ యూయం (అధ్యాహృతము) = మీరలు; ఏతదేవ = దీనినే; అభ్యుపాగమ్య = తెలిసి; ఇహ = ఈవిషయమునందు; యత్నం = ప్రయత్నమును; కర్తుం = చేయుటకు; అర్హథ = తగుదురు. రాక్షసాశ్చాపి = రాక్షసులును; చర్యాగోపురమూర్ధసు = పురద్వారములయందలి భటసంచారప్రదేశములయందును పురద్వారశిఖరములయందును; తిష్ఠంతు = ఉందురుగాక.

రాక్షసులారా! మీరలు దీని నంతయుఁ దెలిసి, శత్రుసంహారవిషయమునందుఁ జక్కఁగాఁ బ్రయత్నము సేయవలయును; మఱియుఁ, బురద్వారంబులయందలి భటసంచారప్రదేశములందును గోపురశిఖరములందును, రాక్షసులం

జక్కఁగాఁ గావలియుందురు. అని, తాత్పర్యము.

స చాప్రతిమగంభీరో దేవదానవదర్పహా. ౧౩
బ్రహ్మశాపాభిభూత స్తు కుంభకర్ణో విబోధ్యతామ్

టీక॥ అప్రతిమగంభీరః = సరిలేని గాంభీర్యముగలవాఁడును; దేవదానవదర్పహా = దేవతలయొక్కయు దానవులయొక్కయు గర్వమునడఁచువాఁడును; బ్రహ్మశాపాభిభూతః = బ్రహ్మదేవునిశాపముచేఁదిరస్కృతుండునగు; సః = అ; కుంభకర్ణస్తు = కుంభకర్ణుండునుగూడ; విబోధ్యతాం = మేలుకొలుపఁబడుఁగాక.

సరిలేని గాంభీర్యముగలవాఁడును దేవదానవులక్రొవ్వడంచువాఁడును బ్రహ్మశాపంబునంజేసి యెల్లప్పుడు నిద్రించుచుండువాఁడునగు కుంభకర్ణునింగూడ, నిద్ర లేపుఁడు. అని, రావణుండు రాక్షసులకుఁ జెప్పెను.
అని, తాత్పర్యము.

స పరాజిత మాత్మానం ప్రహస్తంచ నిషూదితమ్. ౧౪
జ్ఞాత్వా రక్షోబలం భీమ మాదిదేశ మహాబలః

టీక॥ మహాబలః = అధికమయినబలముగల; సః = ఆరావణుఁడు; ఆత్మానం = తన్ను; పరాజితం = అపజయముఁబొందినవానిఁగాను; ప్రహస్తంచ = ప్రహస్తునిః; నిషూదితం = వధింపఁబడినవానిఁగాను; రక్షోబలం = రాక్షసుఁడైనకుంభకర్ణునిబలమును; భీమం = భయంకరముగాను; జ్ఞాత్వా = తెలిసికొని; ఆదిదేశ = ఆజ్ఞాపించెను.

మహాబలుండగు నా రావణుండు, అట్లు ప్రహస్తుండు నిహతుండగుటయుఁ, దాను బరాజితుండగుటయుఁదలఁపోసి, కుంభకర్ణుండు భయంకరబలుండగుటను దలంచి, యీప్రకారంబున నాజ్ఞాపించెను. అని, తాత్పర్యము.

ద్వారేషు యత్నః క్రియతాం ప్రాకారశ్చాధిరుహ్యతామ్. ౧౫
నిద్రావశసమావిష్టః కుంభకర్ణో విబోధ్యతామ్

టీక॥ ద్వారేషు=పురద్వారములయం దు; యత్నః=ప్రయత్నము; క్రియతాం= చేయఁబడుఁగాక. ప్రాకారశ్చ=ప్రహరియు; అధిరుహ్యతాం= ఎక్కఁబడుగాక. నిద్రావశసమావిష్టః=నిదురయొక్క యధీనతనుబొందిన; కుంభకర్ణః=కుంభకర్ణుఁడు; విబోధ్యతాం=మేలుకొలుపఁబడుఁగాక.

పురద్వారములయందు జాగ్రత్తతోఁగావలియుండుఁడు; ప్రాకారంబులనధిరోహింపుఁడు; నిద్రాపరవశుండై యున్నకుంభకర్ణునిలేపుఁడు.

అని, తాత్పర్యము.

సుఖం స్వపితి నిశ్చింతః కాలోపహతచేతనః. ౧౬
నవ షట్సప్త చాష్టౌ చ మాసాం స్స్వపితి రాక్షసః

టీక॥ రాక్షసః= కుంభకర్ణుఁడు; కాలోపహతచేతనః= దైవముచేఁగొట్టఁబడినబుద్ధిగలవాఁడై; నిశ్చింతః= చింతలేనివాఁడై; సుఖం=సుఖముగా ; స్వపితి=నిద్రించుచున్నాఁడు. షట్= ఆఱును; సప్తచ=ఏడును; అష్టౌచ = ఎనిమిదియు; నవ=తొమ్మిదియు; మాసాన్= మాసములను; స్వపితి = నిద్రించుచున్నాఁడు.

కుంభకర్ణుఁడు, దైవవశంబునబుద్ధిహీనుండై యేచింతయులేనివాఁడై, నేనిట్లుకష్టపడుచుండఁగా, సుఖంబుగనిద్రపోవుచున్నాఁడు ; ఇట్లుఆఱేడెనిమిదితొమ్మిదిమాసములువిడువక నిద్రపోవుచుండును. అని, తాత్పర్యము.

మంత్రం కృత్వా ప్రసుప్తోయ మితస్తు నవమే హని. ౧౭
తం తు బోధయత క్షిప్రం కుంభకర్ణం మహాబలమ్

టీక॥ అయం = ఈకుంభకర్ణుఁడు; మంత్రం=ఆలోచనమును; కృత్వా= చేసి; ఇతః=ఈయుద్ధమునకు; నవమే= తొమ్మిదవదైన; అహనితు = దినమునందు; ప్రసుప్తః=నిదురించినాఁడు. మహాబలం=అధికమయినబలముగల ; తం= ఆ; కుంభకర్ణంతు=కుంభకర్ణునిమాత్రము; క్షిప్రం=శీఘ్రముగా; బోధయత=లేపుఁడు.

అతండు, యుద్ధాలోచనసభకువ

చ్చియుంటి, యుద్ధారంభమునకుముందుతొమ్మిదవదినంబున, నిద్రపోయెను; అతండుమహాబలుండు, అతిశీఘ్రంబుగా నిద్రలేవఁడు.

అని, తాత్పర్యము.

స తు సంఖ్యే మహాబాహుః కకుద స్సర్వరక్షసామ్. ౧౮
వానరా న్రాజపుత్రౌ చ క్షిప్ర మేవ వధిష్యతి

టీక॥ మహాబాహుః=పెద్దచేతులుగలవాఁడును; సర్వరక్షసాం= సమస్తరాక్షసులలోను; కకుదః= ప్రధానుఁడును అగు; సతు=ఆకుంభకర్ణుఁడు మాత్రము; సంఖ్యే= యుద్ధమునందు; వానరాన్=వానరులను; రాజపుత్రౌ చ= రాజకొమరులగు రామలక్ష్మణులను; క్షిప్రమేవ=శీఘ్రముగనే; వధిష్యతి= వధింపఁగలఁడు.

మహాబాహుండును సమస్తరాక్షసులలోను ముఖ్యుండునగు నాకుంభకర్ణుండుమాత్రమునాయట్లు శాపగ్రస్తుండు కాఁడు కావున, యుద్ధంబునందు, శీఘ్రముగనే, వానరులను రామలక్ష్మణులను వధింపఁగలఁడు.

అని, తాత్పర్యము.

ఏష కేతుః పర స్సంఖ్యే ముఖ్యో వై సర్వరక్షసామ్. ౧౯
కుంభకర్ణ స్సదా శేతే మూఢో గ్రామ్యసుఖే రతః

టీక॥ సంఖ్యే=యుద్ధమునందు; పరః=ముఖ్యమయిన; కేతుః=ధ్వజమువంటివాఁడును; సర్వరక్షసాం=సమస్తరాక్షసులలోను; ముఖ్యః=ప్రధానుఁడును అగు ("వై" అనునది పాదపూరణార్థము); ఏషః=ఈ; కుంభకర్ణః= కుంభకర్ణుఁడు; మూఢః=ఏమియుఁ దెలియనివాఁడై; గ్రామ్యసుఖే= నీచమయినసుఖమునందు; రతః=ఆసక్తుండై; సదా=ఎల్లప్పుడును; శేతే=పరుండుచున్నాఁడు.

యుద్ధమునందుమహాధ్వజంబువంటివాఁడును సమస్తరాక్షసముఖ్యుండు నగునీకుంభకర్ణుండు, మూఢుండై గ్రామ్యసుఖంబునందగిలి, యెల్లప్పుడు, నిద్రపోవుచున్నాఁడు.

అని, తాత్పర్యము.

స ౬౦

రామేణ హి నిరస్తస్య సంగ్రామే స్మిన్ సుదారుణే. ౨౦
భవిష్యతి న మే శోకః కుంభకర్ణే విబోధితే

టీక॥ సుదారుణే= మిక్కిలియు భయంకరమగున; అస్మిన్=ఈ; సంగ్రామే=యుద్ధమునందు; రామేణ=రామునిచే; నిరస్తస్య= పరాజితుఁడైన; మే=నాకు; కుంభకర్ణే= కుంభకర్ణుఁడు; విబోధితే= లేపఁబడినవాఁడగుచుండఁగా; శోకః= దుఃఖము; నభవిష్యతి= కలుగదు.

భయంకరమయిన యీయుద్ధంబున, రామునివలనఁ బరాజయంబునొందియున్ననాకు, కుంభకర్ణుని లేపుటవలన, నెంతమాత్రము దుఃఖము కలుగదు.

అని, తాత్పర్యము.

కిం కరిష్యామ్యహం తేన శక్రతుల్యబలేన హి. ౨౧
ఈదృశే వ్యసనే ప్రాప్తే యో న సాహ్యాయ కల్పతే

టీక॥ యః = ఎవ్వఁడు; ఈదృశే= ఇట్టి; వ్యసనే=కష్టము; ప్రాప్తే=వచ్చినదగుచుండఁగా; సాహ్యాయ = తోడుపాటుకొఱకు; నకల్పతే=కాఁడో; తేన= అట్టి; శక్రతుల్యబలేన= ఇంద్రునితో సమానమయినబలముగల కుంభకర్ణునితో; కింహి= దేనిని; కరిష్యామి=చేయుదును?

ఇట్టికష్టంబువచ్చినను సాహాయ్యము సేయను పయోగింపఁడేని, యట్టిదేవేంద్రసమపరాక్రముఁడగు కుంభకర్ణుండుండినాకేమి ప్రయోజనము? అని, రావణుండు, రాక్షసుల కాజ్ఞాపించెను.

అని, తాత్పర్యము.

తే తు తద్వచనం శ్రుత్వా రాక్షసేంద్రస్య రాక్షసాః. ౨౨
జగ్ముః పరమసంభ్రాంతాః కుంభకర్ణనివేశనమ్

టీక॥ తే=ఆ; రాక్షసాః=రాక్షసులును; రాక్షసేంద్రస్య=రాక్షసనాథుండగు రావణునియొక్క; తత్ = ఆ; వచనం=మాటను; శ్రుత్వా=విని; పరమసంభ్రాంతాః=మిక్కిలియు వేగిరపడినవారలయి; కుంభకర్ణనివేశనం=కుంభక

ర్ణునియింటినిగూర్చి; జగ్ముః = పోయిరి.

ఆరాక్షసులు, రాక్షసరాజుండగు రావణునిమాటనువిని, పరమసంభ్రాంతులయి, కుంభకర్ణునిగృహమున్నకుం బోయిరి. అని, తాత్పర్యము.

తే రావణసమాదిష్టా మాంసశోణితభోజనాః. ౨౩
గంధమాల్యాం స్తథా భక్ష్యా నాదాయ సహసా యయుః

టీక॥ మాంసశోణిత భోజనాః= మాంసమును నెత్తురునుఆహారముగాఁ గల; తే=ఆరాక్షసులు; రావణసమాదిష్టాః = రావణునిచేనాజ్ఞాపింపఁబడినవారలయి; గంధమాల్యాన్ = గంధమునుపుష్పమాలికలను; తథా = అట్లు; భక్ష్యాన్=పిండివంటలను; ఆదాయ=తీసికొని; సహసా=శీఘ్రమున; యయుః= పోయిరి.

మాంసరక్తాహారులగు నారాక్షసులు, రావణాజ్ఞను శిరసావహించి, గంధంబును పుష్పమాలికలను భక్ష్యంబుల నుందీసికొని, శీఘ్రంబునంబోయిరి. అని, తాత్పర్యము.

తాం ప్రవిశ్య మహాద్వారాం సర్వతో యోజనాయతామ్. ౨౪
కుంభకర్ణగుహాం రమ్యాం సర్వగంధప్రవాహినీమ్
కుంభకర్ణస్య నిశ్శ్వాసా దవధూతా మహాబలాః. ౨౫
ప్రతిష్ఠమానాః కృచ్ఛ్రేణ యత్నా త్ప్రవివిశు ర్గుహామ్

టీక॥ మహాబలాః=అధికమయినబలముగలరాక్షసులు; మహాద్వారాం=పెద్దద్వారముగలదియును; సర్వతః = అంతటను; యోజనాయతాం= ఒకటిన్నరామడవైశాల్యముగలదియు; రమ్యాం=సుందరమును; సర్వగంధప్రవాహినీం= సమస్తగంధములయొక్క ప్రవాహముగలదియునగు; తాం=అ; కుంభకర్ణగుహాం= కుంభకర్ణునిగుహను; ప్రవిశ్య=చొచ్చి; కుంభకర్ణస్య=కుంభకర్ణునియొక్క ; నిశ్శ్వాసాత్ =నిట్టూర్పువలన; అవధూతాః= వెనుకకుఁద్రోయఁబడినవారలయి; కృచ్ఛ్రేణ=కష్టముచేత; ప్రతిష్ఠమానాః= అభిముఖముగాఁబోవుచున్నవారలయి; యత్నాత్ = ప్రయత్నమువలన; గు

హాం= గుహను ; ప్రవివిశుః = ప్రవేశించిరి.

మహాబలశాలులగు నా రాక్షసులు, పెద్దవాకిలిగలదియు నెటుచూచినను ఒకటన్నతామడవై శాల్యముగలదియు రమణీయంబును నానావిధసుగంధములచేగుబాళించుచున్నదియు నగుగుహాకారమయిన యాకుంభకర్ణునిగృహమునకుంబోయి, యాకుంభకర్ణునిబలవంతములగు నిట్టూర్పుగాలిచే, వెనుకకుంద్రోయంబడుచు, నెట్టకేలకు, బహుకష్టంబునలోనికింబోవుచు, మహాప్రయత్నంబునంబ్రవేశించిరి. అని, తాత్పర్యము.

తాం ప్రవిశ్య గుహాం రమ్యాం శుభాం కాంచనకుట్టిమామ్. ౨౬
దదృశు ర్నైరృతవ్యాఘ్రం శయానం భీమదర్శనమ్

టీక॥ తే(అధ్యాహార్యము)=ఆరాక్షసులు; రమ్యాం= సుందరమును ; శుభాం=మంగళకరమును; కాంచనకుట్టిమాం= బంగారుతోఁబూయఁబడిననేలగలదియునగు; తాం=ఆ; గుహాం=గుహను; ప్రవిశ్య=ప్రవేశించి ; శయానం= పరుండియున్న; భీమదర్శనం= భయంకరముయినచూచుటగల ; నైరృతవ్యాఘ్రం= రాక్షసశ్రేష్ఠుఁడగుకుంభకర్ణున్; దదృశుః=చూచిరి.

ఆరాక్షసులు, అట్లు, రమణీయంబును మంగళద్రవ్యసమాకీర్ణంబును బంగారుతోఁబూయఁబడిన నేలగలదియు నగు నాగుహంబ్రవేశించి, యచ్చటఁ, బరుండియున్న భయంకరాకారుఁడగు రాక్షసశ్రేష్ఠుఁ గుంభకర్ణుఁ జూచిరి. అని, తాత్పర్యము.

తే తు తం వికృతం సుప్తం వికీర్ణమివ పర్వతమ్. ౨౭
కుంభకర్ణం మహానిద్రం సహితాః ప్రత్యబోధయన్

టీక॥ తేతు=ఆరాక్షసులున్; సహితాః=చేరినవారలయి; వికృతం= వికృతమయిన యాకారముగలవాఁడును ; సుప్తం=నిదురించుచున్నవాఁడునగు; వికీర్ణం= వెదచల్లఁబడిన; పర్వతమివ (స్థితం) = కొండవలెనున్నవాఁడును; మహానిద్రం= అధికమయిననిద్రగలవాఁడునగు; తం=ఆ; కుంభకర్ణం= కుంభ

కర్ణునిఁ; ప్రత్యబోధయన్ = మేలుకొలిపిరి

ఆ రాక్షసులందఱు నొకటిగాఁ జేరి, వికృతాకారుండును, నిదురించుచున్నవాఁడును నేలంబడిన పర్వతంబు కరణిం జూపట్టుచున్నవాఁడును మేలుకొలుపనలవిగాని నిద్రగలవాఁడు నగు నా కుంభకర్ణుని మేలుకొలుపసాగిరి.

అని, తాత్పర్యము.

ఊర్ధ్వరోమాంచితతనుం శ్వసంతమివ పన్నగమ్ ।
త్రాసయంతం మహాశ్వాసైః శయానం భీమదర్శనమ్ ॥
భీమనాసాపుటం తంతు పాతాళవిపులాననమ్ ।
శయ్యాయాం న్యస్తసర్వాంగం మేదోరుధిరగంధినమ్ ॥
కాంచనాంగదనద్ధాంగం కిరీటిన మరిందమమ్ । ౩౦
దదృశు ర్నైరృతవ్యాఘ్రం కుంభకర్ణం మహాబలమ్ ॥

టీక॥ తే(అధ్యాహృతము)=ఆరాక్షసులు; ఊర్ధ్వరోమాంచితతనుం=పొడవులయిన వెండ్రుకలచే నొప్పు దేహముగలవాఁడును; శ్వసంతం=నిట్టూర్పులు పుచ్చుచున్న; పన్నగమివ(స్థితం)=సర్పమువలెనున్నవాఁడును; మహాశ్వాసైః=పెద్దయూర్పులచేత; త్రాసయంతం = భయపెట్టుచున్నవాఁడును; శయానం=పరుండియున్నవాఁడును; భీమదర్శనం = భయముగలిగించునట్టిచూపుగలవాఁడును; భీమనాసాపుటం=భయంకరములయిన ముక్కురంధ్రములుగలవాఁడును; పాతాళవిపులాననం=పాతాళమువలె విశాలమయిననోరుగలవాఁడును; శయ్యాయాం=పాన్పునందు; న్యస్తసర్వాంగం=ఉంచఁబడిన సమస్తావయవములుగలవాఁడును; మేదోరుధిరగంధినం=మేదస్సుయొక్కయు నెత్తురుయొక్కయు వాసనగలవాఁడును; కాంచనాంగదనద్ధాంగం=బంగారుబాహుపురులచేఁ గట్టఁబడిన దేహముగలవాఁడును; కిరీటినం=మంచికిరీటముగలవాఁడును; అరిందమం=శత్రువులనడంగఁ ద్రొక్కువాఁడును; నైరృతవ్యాఘ్రం = రాక్షసశ్రేష్ఠుండును; మహాబలం= అధికమయినబలముగలవాఁడును నగు; తం=ఆ; కుంభకర్ణం తు= కుంభకర్ణునే; దదృశుః=చూచిరి.

స ౬౦

ఆ రాక్షసులు, దేహమంతయుంబొడవులయిన వెండ్రుకలుగలవాఁడును, నిట్టూర్పులు విడుచుచున్నమహాసర్పంబుకరణినున్నవాఁడును, భయంకరంబులగు నూర్పులచేఁ బాపరులకు భయంబుగలిగించుచున్నవాఁడును భయంకరాకారుండును భయంకరములగు నాసారంధ్రములుగలవాఁడును పాతాళమంబోలె విశాలంబగునోరుగలవాఁడును శయనంబున సమస్తావయవంబులందును దాఁకినట్టుపరుండియున్నవాఁడును మందుత్రాగిన మద్యరుధిరంబులవాసనతోఁ గూడినవాఁడును బంగారుబాహుపురులు దాల్చియున్నవాఁడును కిరీటయుక్తుఁడును శత్రుసంహర్తయునగు రాక్షసశ్రేష్ఠుని మహాబలశాలిని కుంభకర్ణుని, ఆశ్చర్యంబునం గొంతతడవు, చూచుచుండిరి.

అని, తాత్పర్యము.

తతశ్చక్రుర్ మహాత్మానః కుంభకర్ణాగ్ర తస్తదా. ౩౦
మాంసానాం మేరుసంకాశం రాశిం పరమ తర్పణమ్

టీక॥ తతః=అంత; తదా= అప్పుడు; మహాత్మానః = అధికమయినబలముగల రాక్షసులు ; కుంభకర్ణాగ్రతః = కుంభకర్ణునిముందట ; మాంసానాం=మాంసములయొక్క; పరమతర్పణం= మిక్కిలియుతృప్తిగలిగించునట్టి; మేరుసంకాశం= మేరుపర్వతముతో సమానమయిన; రాశిం=రాశిని; చక్రుః=చేసిరి.

అంత, నప్పుడు, మహాబలశాలులగు నా రాక్షసులు, కుంభకర్ణునిముందట నతనికిఁ దృప్తియగుటకై, మేరుపర్వతమువంటి మాంసరాశినుంచిరి.

అని, తాత్పర్యము.

మృగాణాం మహిషాణాంచ వరాహాణాంచ సంచయాన్ . ౩౧
చక్రుర్ నైరృత శార్దూలా రాశి మన్నస్య చాద్భుతమ్.

టీక॥ నైరృతశార్దూలాః= రాక్షసశ్రేష్ఠులు; మృగాణాం=జింకలయొక్కయు, మహిషాణాంచ= ఎనుములయొక్కయు; వరాహాణాంచ=పందులయొక్కయు; సంచయాన్=రాసులను; అద్భుతం=ఆశ్చర్యకరమగు; అన్నస్య=అన్నముయొక్క; రాశించ= రాశిని; చక్రుః=చేసిరి.

ఆ రాక్షసశ్రేష్ఠులు, కుంభకర్ణుని ముందట, జింకలమాంసములునుమహిషమాంసములును వరాహమాంసములును, నానావిధములయినయన్నములు నురాసులురాసులు గానునిచిరి.

అని, తాత్పర్యము.

తత శ్శోణితకుంభాంశ్చ మద్యాని వివిధానిచ. ౩౩
పురస్తా త్కుంభకర్ణస్య చక్రు స్త్రిదశశత్రవః

టీక॥ తతః=అంత; త్రిదశశత్రవః=దేవతలకుశత్రువులయిన రాక్షసులు; కుంభకర్ణస్య = కుంభకర్ణునియొక్క; పురస్తాత్=ముందట; శోణితకుంభాంశ్చ=నెత్తురుబానలను; వివిధాని=నానావిధములయిన; మద్యాని=మద్యములను; చక్రుః=చేసిరి.

అంత, దేవశత్రువులగునారాక్షసులు, కుంభకర్ణునిముందట, నెత్తురుబానలనునానావిధమద్యభాండములను, నునిచిరి. అని, తాత్పర్యము.

లిలిపుశ్చ పరార్థ్యేన చందనేన పరంతపమ్. ౩౪

టీక॥ తే(అధ్యాహృతము)= ఆరాక్షసులు; పరంతపం = శత్రువులందపింపఁజేయునట్టి కుంభకర్ణుని; పరార్థ్యేన=శ్రేష్ఠమయిన; చందనేన=చందనముచేత; లిలిపుశ్చ=పూసిరియు.

అంతనా రాక్షసులు, శ్రేష్ఠంబగుచందనము...శత్రుసంహారకుఁడగు కుంభకర్ణునిదేహ మంతయుఁబూసిరి.

అని, తాత్పర్యము.

దివ్యై రాచ్ఛాదయామాసు ర్మాల్యై ర్గంధై స్సుగంధిభిః

టీక॥ దివ్యైః=శ్రేష్ఠములును; సుగంధిభిః= మంచివాసనగలవియునగు; మాల్యైః=పువ్వుమాలికలచేతను; గంధైః=గంధములచేతను; ఆచ్ఛాదయామాసుః=కప్పిరి.

శ్రేష్ఠములును మంచివాసన గలవియునగుపువ్వుమాలికలచేతను నానావిధగంధములచేతనుకుంభకర్ణునిదేహమంతయుఁగప్పిరి. అని, తాత్పర్యము.

ధూపం సుగంధం ససృజు స్తుష్టువుశ్చ పరంతపమ్. ౩౫

టీక॥ సుగంధం=మంచివాసనగల; ధూపం=ధూపమును; ససృజుః = విడిచిరి. పరంతపం= శత్రువులఁదపింపఁజేయునట్టికుంభకర్ణుని ; తుష్టువుశ్చ= స్తుతించిరియు.

అంతనా రాక్షసులు, సుగంధమగు ధూపమువేసి , శత్రువులనుదపింపఁజేయువాఁడగుకుంభకర్ణునిం బొగడిరి. అని, తాత్పర్యము.

జలదాఇవ చోన్నేదు ర్యాతుధానా స్తత స్తతః
శంఖా నాపూరయామాసు శ్శశాంకసదృశప్రభాన్. ౩౬

టీక॥ యాతుధానాః= రాక్షసులు; తత స్తతః=అంతనంతకు; జలదాఇవ=మేఘములువలె; ఉన్నేదుశ్చ=అఱచిరియు. శశాంకసదృశప్రభాన్ = చంద్రునితో సమానములయినకాంతిగల; శంఖాన్= శంఖములను; అపూరయామాసుః = పూరించిరి.

ఆరాక్షసులంత, అప్పుడప్పుడు, మేఘంబులుంబోలెగర్జించిరి; చంద్రబింబమువలెఁ దెల్లనైనశంఖములంబూరించిరి. అని, తాత్పర్యము.

తుములం యుగపచ్చాపి వినేదుశ్చాప్య మర్షితాః

టీక॥ తే(అధ్యాహృతము)=ఆరాక్షసులు; అమర్షితాః= కోపమునొందినవారలయి; యుగపచ్చాపి=ఏకకాలమునందును; తుములం=దొమ్మిగా; వినేదుశ్చాపి=అఱచిరియు.

ఆరాక్షసులు , అంతకుఁ గుంభకర్ణుండు లేవకుండుటంజేసి , కుపితులయి , యందఱునేకకాలంబునదొమ్మిగానఱచిరి. అని, తాత్పర్యము.

నేదు రాస్ఫోటయామాసు శ్చిక్షిపు స్తే నిశాచరాః. ౩౭

టీక॥ తే=ఆ; నిశాచరాః = రాక్షసులు; నేదుః= అఱచిరి . ఆస్ఫోటయా

మానుషైః=కొట్టిరి. చిక్షిపుః=కదలించిరి ఆరాక్షసులు, అఱచిరి ; కుంభకర్ణునిం గొట్టిరి ; అతనిని నట్టట్టు కదలించిరి. అని, తాత్పర్యము.

కుంభకర్ణవిబోధార్థం చక్రుస్తే విపులం స్వనమ్

టీక॥ తే=ఆరాక్షసులు ; కుంభకర్ణవిబోధార్థం=కుంభకర్ణుని మేలుకొలుపుటకొఱకు;విపులం = అధికము యిన;స్వనం=ధ్వనిని;చక్రుః= చేసిరి.

ఆరాక్షసులు , ఈప్రకారంబున కుంభకర్ణుని లేపుటకై , మహాధ్వని గావించిరి. అని, తాత్పర్యము.

సశంఖభేరీపణవప్రణాద
మాస్ఫోటితక్ష్వేళితసింహనాదమ్. ౫౨
దిశో ద్రవంత స్త్రిదివం కిరంత
శ్శ్రుత్వా విహంగా స్సహసా నిపేతుః

టీక॥విహంగాః=పక్షులు;సశంఖభేరీపణవప్రణాదం = శంఖములయొక్కయు భేరులయొక్కయు పణవములయొక్కయుధ్వనులతోఁగూడిన; ఆస్ఫోటితక్ష్వేళితసింహనాదం= భుజములుతట్టు శబ్దమునుగర్జనధ్వనిని సింహనాదంబును;శ్రుత్వా=విని;సహసా = శీఘ్రము గా;దిశః=దిక్కులనుగూర్చి;ద్రవంతః= పరుగెత్తుచు;త్రిదివం=స్వర్గమును; కిరంతః=వ్యాపించుచు;నిపేతుః = పడినవి.

పక్షులు, ఆశంఖధ్వనులను భేరీధ్వనులను పణవధ్వనులను భుజస్ఫాలనధ్వనులను గర్జనధ్వనులను సింహనాదంబులను విని, భయంబున, దిక్కులకుం బాఱియు స్పటభయంబు దీఱకుండుటచేనంతస్వర్గంబునకుంబోయి యచ్చట నుండియు గొంతికలుగమింజేసి, నేలంబడినవి.

అని, తాత్పర్యము.

యదా భృశాత్తైర్నినదైర్మహాత్మా
నకుంభకర్ణో బుబుధే ప్రసుప్తః. ౫౩

తతో ముసుంఠీ ముసలాని సర్వే
రక్షోగణాస్తే జగృహు ర్గదాశ్చ

టీక॥ యదా = ఎప్పుడు; భృశార్తైః = మిక్కిలియుఁగష్టముతోఁగూడిన; స్వనైః = ధ్వనులచేత; ప్రసుప్తః = నిదురించిన; మహాత్మా = అధికమయినపరాక్రమముగల; కుంభకర్ణః = కుంభకర్ణుఁడు; నబుబుధే = మేలుకొనఁడయ్యెనో; తతః = అప్పుడు; తే = ఆ; రక్షోగణాః = రాక్షససమూహములు; సర్వే = అన్నియు; ముసుంఠీః = గుదియలను; ముసలాని = రోఁకళ్లను; గదాశ్చ = గదలను; జగృహుః = గ్రహించిరి.

మిక్కిలియుఁగష్టముతోఁగావించిన ధ్వనులచే సుప్తుండగు నాకుంభకర్ణుండు, మేలుకొనకుండుటఁ జూచి, అంత నా రాక్షసులందఱు, గుదియలను ముసలంబులను గదలనుం జేకొనిరి.

అని, తాత్పర్యము.

తం శైలశృంగై ర్ముసలై ర్గదాభి
ర్వృక్షై స్తలై ర్ముద్గరముష్టిభిశ్చ. ౪౦
సుఖప్రసుప్తం భువి కుంభకర్ణం
రక్షాంస్యుదగ్రాణి తదా నిజఘ్నుః

టీక॥ తదా = అప్పుడు; ఉదగ్రాణి = గర్వితులగు; రక్షాంసి = రాక్షసులు; భువి = నేలయందు; సుఖప్రసుప్తం = సుఖముగానిదురించిన; తం = ఆ; కుంభకర్ణం = కుంభకర్ణుని; శైలశృంగైః = పర్వతశిఖరములచేతను; ముసలైః = రోఁకళ్ళచేతను; గదాభిః = గదలచేతను; వృక్షైః = వృక్షములచేతను; తలైః = అఱచేతులచేతను; ముద్గరముష్టిభిశ్చ = గుదియలచేతనుబిడికిళ్ళచేతను; నిజఘ్నుః = కొట్టిరి.

అప్పుడు, గర్వితులగునా రాక్షసులు, పర్వతశిఖరములచేతను ముసలంబులచేతను గదలచేతను వృక్షంబులచేతను అఱచేతులచేతను గుదియలచేతను బిడికిళ్ల చేతను, సుఖసుప్తుండగు కుంభకర్ణుం బ్రహరించిరి. అని, తాత్పర్యము.

తస్య నిశ్శ్వాసవాతేన కుంభకర్ణస్య రక్షసః. ౪౧
రాక్షసా బలవంతోఽపి స్థాతుం నాశక్నువ న్పురః

టీ॥ బలవంతోఽపి = అధికమయినబలముగలవారలయినను; రాక్షసాః = రాక్షసులు; తస్య = ఆ; కుంభకర్ణస్య = కుంభకర్ణుఁడను; రక్షసః = రాక్షసుని యొక్క; నిశ్శ్వాసవాతేన = నిట్టూర్పుగాలిచేత; పురః = ముందట; స్థాతుం = నిలుచుటకు; నాశక్నువన్ = శక్తులైరి.

ఆరాక్షసులు బలవంతులయినను, ఆ కుంభకర్ణునినిట్టూర్పుగాలిచేత, నతనిముందట నిలువఁజాలరైరి.

అని, తాత్పర్యము.

తతః పరిహితా గాఢం రాక్షసా భీమవిక్రమాః. ౪౨

టీ॥ తతః = అంతట; భీమవిక్రమాః = భయంకరమయినపరాక్రమముగల; రాక్షసాః = రాక్షసులు; గాఢం = మిక్కిలియు; పరిహితాః = ఎచ్చరికగలవారలయిరి.

అంత, భయంకరపరాక్రములగు రాక్షసులు, అప్పుడు కుంభకర్ణుండు మేలుకొనకుండుటను జూచి, మిక్కిలి యనధికముగాఁ బయత్నించిరి.

అని, తాత్పర్యము.

మృదంగపణవా న్భేరీ శ్శంఖకుంభగణాం స్తదా
దశ రాక్షససాహస్రా యుగప త్పర్యవాదయన్. ౪౩

టీ॥ తదా = అప్పుడు; దశ = పది; రాక్షససాహస్రాః = రాక్షసులవేలు; మృదంగపణవాన్ = మద్దెలలనుబణవంబులను; భేరీః = భేరులను; శంఖకుంభగణాన్ = శంఖములయొక్కయుకుండలయొక్కయుసమూహములను; యుగపత్ = ఏకకాలమున; పర్యవాదయన్ = చుట్టునువాయించినవి.

అప్పుడు, పదివేవురు రాక్షసులు, ఆ కుంభకర్ణుని చుట్టును మృదంగములను బణవంబులను భేరులను శంఖములను కుంభములను, ఏకకాలంబున వాయించిరి.

అని, తాత్పర్యము.

నీలాంజనచయాకారా స్తే తు తం ప్రత్యబోధయన్

అభిఘ్నంతో నదంతశ్చ నైవ సంవివిదే తు సః. ౪౪

టీక॥ నీలాంజనచయాకారాః=నల్లనికాటుకల సమూహముయొక్క యాకారమువంటి యాకారము గలవారలగు; తే=ఆరాక్షసులును; తం=ఆకుంభకర్ణుని; అభిఘ్నంతః = కొట్టుచు; నదంతశ్చ = అఱచుచును; ప్రత్యబోధయన్=మేలుకొలిపిరి. సతు=ఆకుంభకర్ణుఁడుమాత్రము; నైవసంవివిదే=మేలుకొననేలేదు.

నల్లనికాటుక రాశివంటియాకారముగలయారాక్షసులు, అట్లు,కుంభకర్ణునిఁగొట్టుచు,గర్జించుచు, నెంతమేలుకొలిపినను, ఆకుంభకర్ణుఁడుమేలుకొనఁడయ్యె. అని, తాత్పర్యము.

యదా చైనం న శేకుస్తే ప్రతిబోధయితుం తదా
తతో గురుతరం యత్నం దారుణం సముపాక్రమన్. ౪౫

టీక॥ యదాచ=ఎప్పుడును; తదా=అప్పుడు; తే=ఆరాక్షసులు; ఏనం= ఈకుంభకర్ణుని; ప్రతిబోధయితుం= మేలుకొలుపుటకు; న శేకుః= చాలరైరో; తతః=అంత; గురుతరం= మిక్కిలియు గొప్పదియు; దారుణం= భయంకరమునగు; యత్నం=ప్రయత్నమును; సముపాక్రమన్=ఆరంభించిరి.

ఆరాక్షసులు,అదివఱకుఁ దామునేయుప్రయత్నములచేఁగుంభకర్ణుఁడు లేవకుండుటంజూచి,యంత, మఱియు భయంకరంబగు ప్రయత్నంబు సేయనారంభించిరి. అని, తాత్పర్యము.

అశ్వానుష్ట్రాన్ ఖరాన్నాగాన్ జఘ్నుర్దండకశాంకుశైః
భేరీశంఖమృదంగాంశ్చ సర్వప్రాణైరవాదయన్. ౪౬

టీక॥ అశ్వాన్=గుఱ్ఱములను ; ఉష్ట్రాన్=ఒంటెలను; ఖరాన్=గాడిదలను; నాగాన్=ఏనుంగులను; దండకశాంకుశైః=కొయ్యలచేతను గొఱడాలచేతను అంకుశములచేతను; జఘ్నుః=కొట్టిరి. భేరీశంఖమృదంగాంశ్చ= భేరులను శంఖములను మృదంగములను; సర్వప్రాణైః=సమస్తబలములచేతను ; అ

వాదయన్=వాయించిరి.

అంతనారాక్షసులు, గుఱ్ఱంబులను ఒంటెలనుగాడిదలను ఏనుంగులను గొయ్యాలతోనుగొడ్డండ్లతోనుఅంకుశములతోనుంగొట్టికుంభకర్ణునిపైకిఁ దోలిరి; భేరులనుశంఖములనుమృదంగంబులను,దమబలముకొలందివాయించిరి.

అని, తాత్పర్యము.

నిజఘ్ను శ్చాస్య గాత్రాణి మహాకాష్ఠకటంకరైః
ముద్గరై ర్ముసలైశ్చైవ సర్వప్రాణసముద్యతైః. ౪౭

టీక॥సర్వప్రాణసముద్యతైః= సమస్తబలముచేతను ఎత్తఁబడిన; మహాకాష్ఠకటంకరైః=పెద్దకొయ్యలచేతను ఎనిమిదిచేతుల ప్రమాణముగల కఱ్ఱలచేతను;ముద్గరైః=గుదియలచేతను;ముసలైశ్చైవ=రోఁకళ్లచేతను;అస్య = ఈ కుంభకర్ణునియొక్క;గాత్రాణి= అవయవములను;నిజఘ్నుశ్చ=కొట్టిరియు.

పెద్దకఱ్ఱలచేతను,ఎనిమిదిచేతులప్రమాణముగలకొయ్యలచేతను, గుదియలచేతను ముసలంబులచేతను, దమబలముకొలంది,కుంభకర్ణుఁ బ్రహరించిరి. అని, తాత్పర్యము.

తేన శబ్దేన మహతా లంకా సమభిపూరితా
సపర్వతవనా సర్వా సోఽపి నైవ ప్రబుధ్యతే. ౪౮

టీక॥మహతా=గొప్పదగు; తేన= ఆ;శబ్దేన=ధ్వనిచేత; సపర్వతవనా= కొండలతోను వనములతోనుంగూడిన; లంకా= లంక;సర్వా=అంతయు ; సమభిపూరితా=నిండినది. సోఽపి=ఆకుంభకర్ణుండును;నైవప్రబుధ్యతే= మేలుకొననేలేదు.

అమ్మహాధ్వని, పర్వతవనసమేతంబగులంకానగరమంతయుఁ నిండి చెలంగినది;అప్పటికిని,కుంభకర్ణుండు మేలుకొనఁడయ్యె. అని, తాత్పర్యము.

తత స్సహస్రం భేరీణాం యుగప త్సమహన్యత
మృష్టకాంచనకోణానా మాసక్తానాం సమంతతః. ౪౯

టీక॥తతః=అంత;సమంతతః=అంతటను ; మృష్టకాంచనకోణానాం=మంచిబంగారు వాదనదండములుగలవియు;అసక్తానాం= చేరియున్నవియునగు;భేరీణాం=భేరులయొక్క ; సహస్రం=వేలు;యుగపతత్=ఏకకాలమున; సమహన్యత=కొట్టఁబడెను.

అంతఁ,గుంభకర్ణునిచుట్టును, వేయిభేరులను , మంచిబంగారు దండంబులచే నేకకాలంబున వాయించిరి.

అని, తాత్పర్యము.

ఏవ మప్యతినిద్రస్తు యదా నైవ ప్రబుధ్యతే
శాపస్య వశ మాపన్న స్తతః క్రుద్ధా నిశాచరాః. ౫౦

టీక॥యదా=ఎప్పుడు;ఏవమపితు=ఈప్రకారమునఁగూడ;అతినిద్రః= అధికమయిన నిద్రగలవాఁడును ; శాపస్య=బ్రహ్మశాపముయొక్క;వశం= అధీనతను;ఆపన్నః= పొందినవాఁడునగు కుంభకర్ణుఁడు;నైవప్రబుధ్యతే= మేలుకొననేలేదో;తతః=అంత ; నిశాచరాః=రాక్షసులు;క్రుద్ధాః = కోపము నొందినారు.

ఇంతగూరముచేసినను , మహానిద్రుండు బ్రహ్మశాపవశంగతుండునగు కుంభకర్ణుండు, మేలుకొనకుండుటం జూచి,రాక్షసులంకఱుఁ గుపితులయిరి.

అని,తాత్పర్యము.

మహాక్రోధసమావిష్టా స్సర్వే భీమపరాక్రమాః

టీక॥ భీమపరాక్రమాః=భయంకరమయినపరాక్రమముగల రాక్షసులు ; సర్వే=అందఱును; మహాక్రోధసమావిష్టాః = మహాకోపముచేవ్యాపింపఁబడినారు.

భయంకర పరాక్రములగు నారాక్షసులందఱు, మహాకోపము నొందిరి.

అని, తాత్పర్యము.

త ద్రక్షో బోధయిష్యంత శ్చక్రు రన్యే పరాక్రమమ్. ౫౧

టీక॥అన్యే=కొందఱు;తత్=ఆ; రక్షః=కుంభకర్ణుని;బోధయిష్యంతః=మేలుకొలుపువారలయి;. పరాక్రమం=పరాక్రమమును;చక్రుః=చేసిరి.

స ౬౦



కొందఱు, కుంభకర్ణుని మేలుకొలుపుటకై, తమబలముకొలంది, పిడికిళ్లం

బొడిచిరి. అని, తాత్పర్యము.

అన్యే భేరీః సమాజఘ్ను రన్యే చక్రు ర్మహాస్వనమ్

టీక॥ అన్యే = మఱికొందఱు; భేరీః = భేరులను; సమాజఘ్నుః = కొట్టిరి. అన్యే = మఱికొందఱు; మహాస్వనం = అధికమయినధ్వనిని; చక్రుః = చేసిరి.

మఱికొందఱు భేరులను వాయించిరి, మఱికొందఱు, గొప్పధ్వనిగలుగునట్లు, సింహనాదములు గావించిరి.

అని, తాత్పర్యము.

కేశా నన్యే ప్రలులువుః కర్ణా నన్యే దశంతి చ. ౫౨

టీక॥ అన్యే = మఱికొందఱు; కేశాన్ = వెండ్రుకలను; ప్రలులువుః = పీకిరి. అన్యే = మఱికొందఱు; కర్ణాన్ = చెవులను; దశంతిచ = కొఱికిరియు.

కొందఱు, కుంభకర్ణునితలవెండ్రుకలంబెఱికిరి; మఱికొందఱు అతనిచెవులంబట్టికొఱికిరి. అని, తాత్పర్యము.

ఉదకుంభశతా న్యన్యే సమసించంత కర్ణయోః

టీక॥ అన్యే = మఱికొందఱు; కర్ణయోః = చెవులయందు; ఉదకుంభశతాని = నీళ్లబానలనూఱులను; ఆదాయ (అధ్యాహృతము) = తీసికొని; సమసించంత = తడిపిరి.

మఱికొందఱుతని చెవులలోఁ బెక్కునూఱుబానలనీళ్లనుబోసిరి.

అని, తాత్పర్యము.

న కుంభకర్ణః పస్పందే మహానిద్రావశం గతః. ౫౩

టీక॥ మహానిద్రావశంగతః = పెనునిద్రయధీనతనుబొందిన; కుంభకర్ణః = కుంభకర్ణుఁడు; నపస్పందే = కదలలేదు.

అప్పటికిని మహానిద్రంజెందియున్న కుంభకర్ణుఁడించుకమాత్రము కదలఁడయ్యె. అని, తాత్పర్యము.

అన్యే చ బలిన స్తస్య కూటముద్గరపాణయః



మూర్ధ్ని వక్షసి గాత్రేషు పాతయన్ కూటముద్గరాన్. ౪౩

టీక॥ బలినః= అధికమయినబలముగల; అన్యేచ=ఇతరులును; కూటముద్గరపాణయః = సంపెటలును గుదియలును చేతులంగలవారలయి; తస్య= ఆకుంభకర్ణునియొక్క; మూర్ధ్ని= తలయందును; వక్షసి=ఱొమ్మునందును; గాత్రేషు= అవయవములయందును; కూటముద్గరాన్=సంపెటలనుగుదియలను; పాతయన్(అపాతయన్)= పడవేసిరి.

బలవంతులగుకొందఱురాక్షసులు, కూటముద్గరంబులుదీసివాని చే, కుంభకర్ణునితలయందును ఱొమ్మునందును నితరములయినయవయవములందును గొట్టిరి.అని, తాత్పర్యము.

రజ్జుబంధనబద్ధాభి శ్శతఘ్నీభిశ్చ సర్వతః
వధ్యమానో మహాకాయో నప్రాబుధ్యత రాక్షసః. ౪౪

టీక॥ మహాకాయః= పెద్దమేనుగల; రాక్షసః=కుంభకర్ణుండు; రజ్జుబంధనబద్ధాభిః= త్రాళ్లచేతనుకట్టులచేతనుగట్టఁబడిన; శతఘ్నీభిశ్చ=ఒకవిధములయినగదలచేతను; సర్వతః = అంతటను; వధ్యమానః= కొట్టఁబడినవాఁడై; నప్రాబుధ్యత= మేలుకొనఁడయ్యె.

మహాకాయుఁడగు నాకుంభకర్ణుండు, త్రాళ్లచేతనిడుపకట్లచేతను ఒప్పుచున్నశతఘ్నులచే నెంతకొట్టఁబడినను మేలుకొనఁడయ్యె. అని, తాత్పర్యము.

వానరాణాం సహస్రంచ శరీరేస్య ప్రధావితమ్

టీక॥ వానరాణాం=ఏనుంగులయొక్క; సహస్రంచ=వేయియు;అస్య= ఈకుంభకర్ణునియొక్క; శరీరే= దేహమునందు; ప్రధావితం = తోలఁబడినది.

అంత, వేయిమేనుంగులను నాకుంభకర్ణునిశరీరముపైఁదోలి, త్రొక్కించిరి.అని, తాత్పర్యము.

కుంభకర్ణ స్తతో బుద్ధ స్స్పర్శం పర మబుధ్యత. ౫౬

టీక॥ తతః=అంతట; కుంభకర్ణః=కుంభకర్ణుఁడు; బుద్ధః=మేలుకొన్నవాఁడై; స్పర్శంపరం=తాఁకుటను మాత్రము; అబుధ్యత=తెలిసికొనెను.

అంతఁ, గుంభకర్ణుండు, మేలుకొనె, పదివేల యేనుంగులు త్రొక్కుటయుఁ, జిన్నపురుఁగు మేనం బ్రాఁకులాడినట్లుండెను. అని, తాత్పర్యము.

స పాత్యమానై ర్గిరిశృంగవృక్షై
రచింతయం స్తా న్విపులా న్ప్రహారాన్
నిద్రాక్షయా త్క్షుద్భయపీడితశ్చ
విజృంభమాణ స్సహసో త్పపాత. ౫౭

టీక॥సః=ఆకుంభకర్ణుఁడు; పాత్యమానైః=పడవేయఁబడుచున్న; గిరిశృంగవృక్షైః=పర్వతశిఖరములచేతను వృక్షములచేతను; తాన్=ఆ; విపులాన్=పెద్దవయిన; ప్రహారాన్=దెబ్బలను; అచింతయన్=తలంపనివాఁడై; నిద్రాక్షయాత్=నిదురయొక్క నాశమువలన; క్షుద్భయపీడితశ్చ=ఆకలిభయముచేఁ బీడింపఁబడినవాఁడునై; విజృంభమాణః=ఆవలించుచు; సహసా=శీఘ్రముగ; ఉత్పపాత=లేచెను.

ఆకుంభకర్ణుండు, మేల్కొన్నపిమ్మట, లేచుటకై వేయఁబడుచున్న పర్వతశిఖరములచేతను వృక్షములచేత నుండగిలిన దెబ్బలను సరకుసేయక, ఆఁకలిచేఁ బీడింపఁబడినవాఁడై పెద్దయావలింతలు విడుచుచు, శీఘ్రముగ లేచెను. అని, తాత్పర్యము.

స నాగభోగాచలశృంగకల్పౌ
విక్షిప్య బాహూ గిరిశృంగసారౌ
వివృత్య వక్త్రం బడబాముఖాభం
నిశాచరోఽసౌ వికృతం జజృంభే. ౫౮

టీక॥సః=అట్టి; అసౌ=ఈ; నిశాచరః=రాక్షసుఁడు; నాగభోగాచలశృంగ

కల్పా= సర్పముయొక్క శరీరముతోను బర్వతశిఖరముతోను సమానములును; గిరిశృంగసారా= పర్వతశిఖరముయొక్క బలమువంటిబలముగలవియునగు; బాహూ= చేతులను; విక్షిప్య= విదిర్చి; బడబాముఖాభం= బడబానలముఖముయొక్క కాంతివంటికాంతిగల; వక్త్రం= నోరును; వివృత్య= తెరచి; వికృతం= భయంకరముగా; జజృంభే= ఆవలించెను.

ఆకుంభకర్ణుండు, మహాసర్పములం బోలెనతిదీర్ఘంబులను బర్వతశిఖరంబులుంబోలెనతికఠినంబులును బర్వతంబులకుంబోలెసారముగలవియునగుబాహువులనుజాంచి, బడబాముఖసదృశంబగునోరుదెఱచి, భయంకరంబుగా, నావలించెను అని, తాత్పర్యము.

తస్య జాజృంభమాణస్య వక్త్రం పాతాళసన్నిభమ్
దదృశే మేరుశృంగాగ్రే దివాకర ఇవోదితః. ౫౯

టీక॥ జాజృంభమాణస్య= మిక్కిలియునావలించుచున్న; తస్య= ఆకుంభకర్ణునియొక్క; పాతాళసన్నిభం= పాతాళముతో సమానమయిన; వక్త్రం= నోరు; మేరుశృంగాగ్రే= మేరుశిఖరముమీఁదనున్న; ఉదితః= ఉదయించిన; దివాకర ఇవ= సూర్యునివలె; దదృశే= చూడఁబడెను.

అట్లావలించునప్పుడు, పాతాళమువంటిదైనయాకుంభకర్ణునినోరు, మేరుపర్వతశిఖరాగ్రంబున నుదయించినసూర్యబింబముకైవడిఁ, బ్రకాశించినది. అని, తాత్పర్యము.

స జృంభమాణోఽతిబలః ప్రతిబుద్ధో నిశాచరః
నిశ్శ్వాసశ్చాస్య సంజజ్ఞే పర్వతాదివ మారుతః. ౬౦

టీక॥ అతిబలః= అధికమయినబలముగల; సః= ఆ; నిశాచరః= కుంభకర్ణుఁడు; జృంభమాణః= ఆవలించుచున్నవాఁడై; ప్రతిబుద్ధః= మేలుకొనెను. అస్య= ఈ కుంభకర్ణునియొక్క; నిశ్శ్వాసశ్చ= నిట్టూర్పును; పర్వతాత్= కొండనుండి; మారుతఇవ= గాలివలె; సంజజ్ఞే= కలిగినది.

మహాబలశాలియగు నాకుంభకర్ణుఁడట్లు, ఆవలించి విడుచుచు లేచెను; కొండపైనుండి గాలిగొట్టినట్లు, అతనినట్టూర్పు మహావేగముగలదయి యడరినది.

అని, తాత్పర్యము.

రూపముత్తిష్ఠత స్తస్య కుంభకర్ణస్య తద్బభౌ
తపాంతే సబలాకస్య మేఘస్యేవ వివర్షతః. ౬౧

టీక॥ ఉత్తిష్ఠతః = లేచుచున్న; తస్య=ఆ; కుంభకర్ణస్య= కుంభకర్ణుని యొక్క; తత్=ఆ; రూపం = ఆకారము; తపాంతే= వర్షర్తువునందు; వివర్షతః = వర్షించుచున్నదియు; సబలాకస్య = కొక్కెరలతోఁ గూడినదియునగు; మేఘస్య= మేఘముయొక్క ; రూపం (అధ్యాహృతము) ఇవ = ఆకారమువలె; బభౌ= ప్రకాశించినది.

ఆకుంభకర్ణుండు, లేచునప్పుడు, అధికకాలంకృతాంగుండెనిశరీరంబు, వర్షర్తువునందు, కొక్కెరలతోఁ గూడివర్షించుచున్న మేఘమువలెఁ బ్రకాశించినది. అని, తాత్పర్యము.

తస్య దీప్తాగ్నిసదృశే విద్యుత్సదృశవర్చసీ
దదృశాతే మహానేత్రే దీప్తావివ మహాగ్రహౌ. ౬౨

టీక॥ తస్య= ఆకుంభకర్ణునియొక్క; దీప్తాగ్నిసదృశే = మండుచున్న నిప్పుతో సమానములును; విద్యుత్సదృశవర్చసీ = మెఱుపుతో సమానమయిన కాంతిగలవియునగు; మహానేత్రే=పెద్దకన్నులు; దీప్తౌ=ప్రకాశించుచున్న ; మహాగ్రహౌఇవ=పెద్దగ్రహములువలె; దదృశాతే=చూడఁబడినవి.

మండుచున్ననిప్పుతోవడి మెఱుపులు మాదిరిఁ గాలుచున్న యాకుంభకర్ణుని పెద్దనేత్రంబులు, రెండుమహాగ్రహంబులుంబోలెఁ, జూడనొప్పినవి.

అని, తాత్పర్యము.

తత స్త్వదర్శయన్ సర్వాన్ భక్ష్యాంశ్చ వివిధాన్ బహూన్

స ౬౦

వరాహాన్మహిషాంశ్చైవ స బభక్ష మహాబలః. ౬౩

టీక॥ తతస్తు = అంతను; తే(అధ్యాహృతము) = ఆరాక్షసులు; సర్వాన్ = సమస్తములయిన; వివిధాన్ = నానావిధములయిన; బహూన్ = అనేకములగు; భక్ష్యాంశ్చ = పిండివంటలను; వరాహాన్ = పందులను; మహిషాంశ్చైవ = ఎనుములను; అదర్శయన్ = చూపిరి. మహాబలః = అధికమయినబలముగల; సః = ఆకుంభకర్ణుఁడు; బభక్ష = భక్షించెను.

అంత, నారాక్షసులు, నానావిధములగుసమస్తభక్ష్యంబులనువరాహంబులనుమహిషంబులనునివేదింప, మహాబలుండగు నాకుంభకర్ణుండు, వానినెల్లభక్షించెను. అని, తాత్పర్యము.

అదన్ బుభుక్షితో మాంసం శోణితం తృషితః పిబన్
మేదఃకుంభాంశ్చ మద్యంశ్చ పపౌ శక్రరిపుస్తదా. ౬౪

టీక॥ తదా = అప్పుడు; శక్రరిపుః = ఇంద్రశత్రువగుకుంభకర్ణుఁడు; బుభుక్షితః = ఆఁకలిగొన్నవాఁడై; మాంసం = మాంసమును; అదన్ = భక్షించుచు; తృషితః = దప్పిగొన్నవాఁడై; శోణితం = నెత్తురును; పిబన్ = త్రాఁగుచు; మేదఃకుంభాంశ్చ = మేదస్సులబానలను; మద్యంచ = మద్యమును; పపౌ = త్రాగెను.

దేవేంద్ర శత్రుండగు నాకుంభకర్ణుండు, మాంసముదినియాఁకలిదీర్చుకొనుచు, నెత్తురుద్రావి దప్పిదీర్చుకొనుచు, బానలనుండు మేదస్సునుమద్యంబునుంద్రావెను.

అని, తాత్పర్యము.

తతస్తృప్తఇతి జ్ఞాత్వా సముత్పేతు ర్నిశాచరాః
శిరోభిశ్చ ప్రణమ్యైనం సర్వతః పర్యవారయన్. ౬౫

టీక॥ తతః = అంత; నిశాచరాః = రాక్షసులు; తృప్తఇతి = తృప్తిఁబొందినాఁడని; జ్ఞాత్వా = తెలిసి; సముత్పేతుః = వచ్చిరి. ఏనం = ఈకుంభకర్ణుని; శిరోభిః = తలలచేత; ప్రణమ్యచ = నమస్కరించియు; సర్వతః = అంతటను; పర్యవారయన్ =

స ౬౦

పరివేష్టించిరి.

అంత, రాక్షసులు, కుంభకర్ణుండు దుత్థితుండగుటంజూచి, యతనియొద్దకువచ్చి, సాష్టాంగముగ నమస్కరించి, యతనిం బరివేష్టించి నిలిచిరి.

అని, తాత్పర్యము.

నిద్రావిశదనేత్రస్తు కలుషీకృతలోచనః
చారయన్ సర్వతో దృష్టిం తాన్ దదర్శ నిశాచరాన్. ౬౬

టీక॥ సః (అధ్యాహృతము) = ఆకుంభకర్ణుండు; నిద్రావిశదనేత్రస్తు = నిదురచే స్వచ్ఛములుకాని కన్నులుగలవాఁడునై; కలుషీకృతలోచనః = కలుషముగాఁజేయఁబడిన కన్నులుగలవాఁడై; సర్వతః = అంతటను; దృష్టిం = చూపును; చారయన్ = సంచరింపఁజేయుచు; తాన్ = ఆ; నిశాచరాన్ = రాక్షసులను; దదర్శ = చూచెను.

ఆకుంభకర్ణుండు, నిదురచేఁగలుషములయిన కన్నులతో నాలుగుప్రక్కలం జూచి, యారాక్షసులనందఱం జూచెను. అని, తాత్పర్యము.

స సర్వాన్ సాంత్వయామాస నైరృతాన్ నైరృతర్షభః
బోధనాద్విస్మితశ్చాపి రాక్షసానిదమబ్రవీత్. ౬౭

టీక॥ సః = ఆ; నైరృతర్షభః = రాక్షసశ్రేష్ఠుఁడగు కుంభకర్ణుండు; నైరృతాన్ = రాక్షసులను; సర్వాన్ = అందఱను; సాంత్వయామాస = ఓదార్చెను. బోధనాత్ = మేలుకొలుపుటవలన; విస్మితశ్చాపి = ఆశ్చర్యపడినవాఁడునై; రాక్షసాన్ = రాక్షసులనుగూర్చి; ఇదం = ఈమాటను; అబ్రవీత్ = చెప్పెను.

రాక్షసశ్రేష్ఠుండగు నాకుంభకర్ణుండు, రాక్షసులనందఱ నాశ్వాసించి, తన్ను మేలుకొలుపుటకాశ్చర్యపడి, రాక్షసులంజూచి, యిట్లు, చెప్పెను.

అని, తాత్పర్యము.

కిమర్థం మహతా యత్నాద్భవద్భిః ప్రతిబోధితః
కచ్చిత్సుకుశలం రాజ్ఞో భయం వా నేహ వా న కిమ్. ౬౮

టీక॥అహం=నేను;భవద్భిః= మీ చేత;కిమర్థం=ఎందుకొఱకు ; ఆదృత్య=ఆదరించి;ప్రతిబోధితః= మేలుకొలుపఁబడితిని? రాజ్ఞః = రాక్షసరాజుఁడగు రావణునికి సుకుశలంకచ్చిత్= క్షేమమేకదా?ఏషః=ఈరావణుఁడు; భయవాన్ కిం= భయముగలవాఁడు కాఁడుగదా?

మీరలెందుకొఱకింత యక్కఱతో నన్నులేపినారు ? రాక్షసరాజుండగు రావణునకు క్షేమమేకదా ? భయమేమియుఁగలుగలేదుగదా ?

అని, తాత్పర్యము.

అథవా ధ్రువ మన్యేభ్యో భయం పర ముపస్థితమ్
యదర్థ మేవం త్వరితై ర్భవద్భిః ప్రతిబోధితః. ౧౯

టీక॥ అథవా=అటుకాదేని; అన్యేభ్యః= ఇతరులవలన; పరం= అధికమయిన; భయం=భయము; ఉపస్థితం= వచ్చినది. ధ్రువం=నిశ్చయము. యదర్థం=ఎందుకొఱకు; ఏవం=ఇట్లు; త్వరితైః=వేగిరపడిన; భవద్భిః= మీచేత; అహం = నేను ; ప్రతిబోధితః= మేలుకొలుపఁబడితినో.

అటుకాదేని, ఇతరులవలనమహాభయంబుగలిగియున్నది; ఇదినిశ్చయము; అందుకొఱకే , మీరలింతవేగముతో నన్నులేపినారు. అని, తాత్పర్యము.

అద్య రాక్షసరాజస్య భయ ముత్పాటయా మ్యహమ్
పాతయిష్యే మహేంద్రంవా శాతయిష్యే తథానలమ్. ౨౦

టీక॥అద్య=ఇప్పుడు;అహం=నేను; రాక్షసరాజస్య= రాక్షసప్రభుండగు రావణునియొక్క;భయం= భయమును;ఉత్పాటయామి= పెఱికివేసెదను. మహేంద్రంవా=దేవేంద్రునైనను; పాతయిష్యే=పడవేసెదను.తథా=అట్లు; అనలం=అగ్నిహోత్రునేని; శాతయిష్యే=ఛేదించెదను.

నేనిప్పుడు, రాక్షసరాజుండగు రావణునిభయంబునశింపఁజేసెదను ; దేవేంద్రునేనిపడవేసెదను ; అగ్నిహోత్రునేని ఛేదించెదను.

అని, తాత్పర్యము.

న హ్యల్పకారణే సుప్తం బోధయిష్యతి మాం గురుః
తదాఖ్యాతార్థతత్త్వేన మత్ప్రబోధనకారణమ్. ౭౧

టీక॥ గురుః=అన్నయగు రావణుండు; అల్పకారణే= స్వల్పకారణము నిమిత్తము; సుప్తం=నిదురించిన; మాం= నన్ను; నబోధయిష్యతిహి= మేలుకొలుపఁడుగదా! తత్=అందువలన; అర్థతత్త్వేన= యాథార్థ్యముచేత; మత్ప్రబోధనకారణం= నన్ను మేలుకొలుపుటయొక్క కారణమును; ఆఖ్యాత = చెప్పుఁడు.

అన్నయగు రావణుండు, స్వల్పకారణమునకై, నిద్రితుండనగు నన్ను మేలుకొలుపఁడు; కావున, నన్ను లేపుటకుఁ గారణమును, యథార్థముగాఁ జెప్పుఁడు. అని, కుంభకర్ణుండు రాక్షసులతోఁ జెప్పెను. అని, తాత్పర్యము.

ఏవం బ్రువాణం సంరబ్ధం కుంభకర్ణం మహాబలమ్
యూపాక్ష స్సచివో రాజ్ఞః కృతాంజలి రువాచహ. ౭౨

టీక॥ రాజ్ఞః= రాక్షసరాజుఁడగు రావణునియొక్క; సచివః=మంత్రియగు; యూపాక్షః = యూపాక్షుఁడు; ఏవం=ఇట్లు; సంరబ్ధం= సంరంభముతోఁ గూడునట్లుఁగా; బ్రువాణం=చెప్పుచున్న; మహాబలం=అధికమయినబలముగల; కుంభకర్ణం=కుంభకర్ణునిఁ గూర్చి; కృతాంజలిః=చేయఁబడినచేమోడ్పుగలవాఁడై; ఉవాచ = చెప్పెను "హ" అనునది పాదపూరణార్థము.

రాక్షసరాజుండగు రావణుని మంత్రియగు యూపాక్షుండనువాఁడు, ఈప్రకారముగ సంరంభముతోఁ జెప్పుచున్న మహాబలుండగు కుంభకర్ణుఁ జూచి, చేమోడ్పుఁ గావించి, యిట్లని, చెప్పెను. అని, తాత్పర్యము.

న నో దైవకృతం కించి ద్భయ మస్తి కదాచన
మానుషా న్నో భయం రాజం స్తుములం సంప్రబాధతే. ౭౩

టీక॥ రాజన్ = కుంభకర్ణుఁడా! నః=మాకు; దైవకృతం= దేవతలంచే

జేయఁబడిన; భయం = భయము ; కించన = కొంచెమేని; కదాచన = ఒకానొకప్పుడును; నాస్తి = లేదు. నః = మమ్ము; మానుషాత్ = మనుష్యునివలన ; తుములం = అధికమయిన ; భయం = భయము ; సంప్రబాధతే = బాధించుచున్నది.

కుంభకర్ణుఁడా ! మాకెప్పుడును దేవతలవలనఁ గొంచెమేని భయములేదు; మనుష్యునివలననే మాకిప్పుడుమహాభయముగలిగియున్నది.

అని, తాత్పర్యము.

న దైత్యదానవేభ్యోవా భయమస్తి హి తాదృశమ్
యాదృశం మానుషం రాజన్ భయ మస్మా నుపస్థితమ్. ౭౪

టీక॥ రాజన్ = కుంభకర్ణుఁడా! అస్మాన్ = మమ్ము ; ఉపస్థితం = పొందిన; మానుషం = మనుష్యునివలనఁగలిగిన; భయం = భయము; యాదృశం = ఎట్టిదో; తాదృశం = అట్టి; భయం = భయము; దైత్యదానవేభ్యోవా = దైత్యదానవులవలనఁగాని; నాస్తిహి = లేదుగదా!

కుంభకర్ణుఁడా ! మాకిప్పుడు మనుష్యునివలనఁ గలిగినంతటిభయము , దైత్యదానవుల వలననుంగూడ , నెప్పుడును, గలుగలేదు.

అని, తాత్పర్యము.

వానరైః పర్వతాకారై ర్లంకేయం పరివారితా
సీతాహరణసంతప్తా ద్రామా న్న స్తుములం భయమ్. ౭౫

టీక॥ ఇయం = ఈ; లంకా = లంక; పర్వతాకారైః = పర్వతములయొక్కయాకారమువంటియాకారముగల; వానరైః = వానరులచేత; పరివారితా = చుట్టఁబడినది. నః = మాకు; సీతాహరణసంతప్తాత్ = సీతాపహారముచేఁదపింపఁజేయఁబడిన; రామాత్ = రామునివలన; తుములం = అధికమయిన; భయం = భయము.

పర్వతాకారులగువానరులు, లంక చుట్టును ముట్టడించియున్నారు; రాముండు, సీతాహరణముచేఁగోపమునొంది, మాకింతభయముగలిగించినాఁడు.

అని, తాత్పర్యము.

ఏకేన వానరేణేయం పూర్వం దగ్ధా మహాపురీ
కుమారో నిహతశ్చాక్ష స్సానుయాత్ర స్సకుంజరః. ౭౬

టీ॥ పూర్వం = మునుపు; ఏకేన = ఒక్కటైన; వానరేణ = ఒక కోతిచేత; ఇయం = ఈ, మహాపురీ = మహాపట్టణము; దగ్ధా = దహింపఁబడినది. సానుయాత్రః = అనుచరులతోఁ గూడినవాఁడును; సకుంజరః = ఏనుఁగులతోఁ గూడినవాఁడునగు; అక్షః = అక్షుఁడను; కుమారశ్చ = కుమారుఁడును; నిహతః = చంపఁబడినవాఁడు.

మునుపు, ఒక వానరుఁడు, ఈ మహాపట్టణమును దహించెను; చతురంగబలసమేతుఁడగు నక్షకుమారుని వధించెను. అని, తాత్పర్యము.

స్వయం రక్షోధిప శ్చాపి పౌలస్త్యో దేవకంటకః
మృతేతి సంయుగే ముక్తో రామేణాదిత్యతేజసా. ౭౭

టీ॥ రక్షోధిపః = రాక్షసులకుఁ బ్రభువును; దేవకంటకః = దేవశత్రువు నగు; పౌలస్త్యః = రావణుఁడు; స్వయంచాపి = తానును; ఆదిత్యతేజసా = సూర్యుని కాంతివంటి కాంతిగల; రామేణ = రామునిచేత; సంయుగే = యుద్ధమునందు; మృతేతి (మృత ఇతి) = చచ్చినవాఁడని; ముక్తః = విడువఁబడినవాఁడు.

రాక్షసరాజును దేవతల నెల్ల జయించినవాఁడును నగు రావణుండును గూడ యుద్ధమున, సూర్యతేజుండగు రామునిచే, మృతప్రాయుండను బుద్ధితో విడువఁబడెను.

అని, తాత్పర్యము.

యన్న దేవైః కృతో రాజా నాపి దైత్యైర్న దానవైః
కృత స్స ఇహ రామేణ విముక్తః ప్రాణసంశయాత్. ౭౮

టీ॥ రాజా = రాక్షసరాజగు రావణుఁడు; యత్ (యః) = ఎట్టివాఁడు; దేవైః = దేవతలచేత; నకృతః = చేయఁబడలేదో; దైత్యైరపి = దైత్యుల

చేతను; న(కృతః)= చేయఁబడలేదో; దానవైః=దానవులచేతను;న(కృతః)= చేయఁబడలేదో; సః=అట్టివాఁడుగా; రామేణ=రాముని చేత;ఇహ=ఇప్పుడు; కృతః=చేయఁబడినాఁడు. ప్రాణసంశయాత్= ప్రాణసందేహామువలన; విముక్తః = విడువఁబడినాఁడు.

రాక్షసరాజుఁడగురావణుని, దేవతలుగాని దైత్యులుగానిదానవులుగాని, యేమిచేయఁజాలకపోయినారో, అకార్యమిప్పుడు రాముండు గావించినాఁడు; రావణుఁడు బ్రతికియున్నాఁడో లేఁడో యనుసంశయంబున, యుద్ధంబుననతఁ, రాముఁడువిడిచిపెట్టినాఁడు. అని, యూపాక్షుఁడు, కుంభకర్ణునితోఁ జెప్పెను. అని, తాత్పర్యము.

స యూపాక్షవచ శ్శ్రుత్వా భ్రాతు ర్యుధి పరాజయమ్
కుంభకర్ణో౽ వివృత్తాక్షో యూపాక్ష మిద మబ్రవీత్. ౭౯

టీక॥సః=ఆ;కుంభకర్ణః= కుంభకర్ణుఁడు;యూపాక్షవచః = యూపాక్షునిమాటను;యుధి = యుద్ధమునందు;భ్రాతుః=అన్నయొక్క ; పరాజయం=అపజయమును;శ్రుత్వా= విని;వివృత్తాక్షః= తిరుగుచున్నకన్నులుగలవాఁడై;యూపాక్షం = యూపాక్షునిగూర్చి;ఇదం=ఈమాటను; అబ్రవీత్=చెప్పెను.

ఆకుంభకర్ణుండు, తనయన్నరావణుండు యుద్ధంబునఁ బరాజయంబునొందెనని చెప్పిన యూపాక్షునిమాటనువిని, కోపంబునఁగండ్లుగిఱగిఱందిప్పుచు, యూపాక్షుఁజూచి,యిట్లని, చెప్పెను. అని, తాత్పర్యము.

సర్వ మద్యైవ యూపాక్ష హరిసైన్యం సలక్ష్మణమ్
రాఘవంచ రణే హత్వా పశ్చా ద్ద్రక్ష్యామి రావణమ్. ౮౦

టీక॥యూపాక్ష = యూపాక్షుఁడా!అద్యైవ=ఇప్పుడె;సర్వం = సమస్తమయిన;హరిసైన్యం = వానరసేనను;సలక్ష్మణం= లక్ష్మణునితోఁగూడిన; రాఘవంచ=రాముని; రణే=యుద్ధమునందు;హత్వా=వధించి;పశ్చాత్= పిమ్మట;రావణం = రావణుని;ద్రక్ష్యామి=చూచెదను.

యాపాత్మురుఁడా! నేనిప్పుడే, వానరసేననంతయు రామలక్ష్మణులనుయుద్ధంబున వధించివృచ్చి, యటుపిమ్మట రావణుని జూచెదను. అని, తాత్పర్యము.

రాక్షసాం స్తర్పయిష్యామి హరీణాం మాంసశోణితైః
రామలక్ష్మణయోశ్చాపి స్వయం పాస్యామి శోణితమ్. ౮౧

టీక॥ హరీణాం = వానరులయొక్క; మాంసశోణితైః = మాంసము చేతను నెత్తురుచేతను; రాక్షసాన్ = రాక్షసులను; తర్పయిష్యామి = తృప్తినొందించెదను. స్వయం = నేనే; రామలక్ష్మణయోశ్చాపి = రామలక్ష్మణులయొక్క యు; శోణితం = నెత్తురును; పాస్యామి = త్రాగెదను.

వానరుల మాంసరుధిరంబులచేత, రాక్షసులందఱు తృప్తినొందించెదను; నేనే, రామలక్ష్మణుల నెత్తురు ద్రావెదను. అని, కుంభకర్ణుఁడు, యాపాత్మునితోఁ జెప్పెను. అని, తాత్పర్యము.

తత్తస్య వాక్యం బ్రువతో నిశమ్య
సగర్వితం రోషవివృద్ధదోషమ్
మహోదరో నైరృతయోధముఖ్యః
కృతాంజలి ర్వాక్య మిదం బభాషే. ౮౨

టీక॥ బ్రువతః = చెప్పుచున్న; తస్య = ఆకుంభకర్ణునియొక్క; తత్ = ఆ; సగర్వితం = గర్వముతోఁగూడినదియు; రోషవివృద్ధదోషం = కోపముచే వృద్ధిఁబొందిన దోషముగలదియు నగు; వాక్యం = మాటను; నిశమ్య = విని; నైరృతయోధముఖ్యః = రాక్షసయోధులలోను త్తముఁడైన; మహోదరః = మహోదరుఁడు; కృతాంజలిః = చేయుఁబడినచే మోడ్పుగలవాఁడై; ఇదం = ఈ; వాక్యం = మాటను; బభాషే = చెప్పెను.

అట్లుగర్వయుక్తుఁడై, కోపంబునవాడలు దెలియక మాటలాడుచున్న యాకుంభకర్ణుని మాటను విని, రాక్షసయోధముఖ్యుండగుమహోదరుండు, చేమోడ్పుగలించి, యీమాటం జెప్పెను.

అని, తాత్పర్యము.

రావణస్య వచశ్శ్రుత్వా గుణదోషౌ విమృశ్య చ
పశ్చాదపి మహాబాహో శత్రూన్ యుధి విజేష్యసి. ౧౩

టీక॥ మహాబాహో = పెద్దచేతులు గలకుంభకర్ణుఁడా! రావణస్య = రావణునియొక్క; వచః = మాటను; శ్రుత్వా = విని; గుణదోషౌ = గుణమును దోషమును; విమృశ్య చ = ఆలోచించియు; పశ్చాదపి = పిమ్మటనే; యుధి = యుద్ధమునందు; శత్రూన్ = శత్రువులను; విజేష్యసి = జయింపఁగలవు.

మహాబాహుండవగు కుంభకర్ణుఁడా! నీవు రావణునొద్దకు వచ్చి, అతండు చెప్పనది విని, గుణదోషంబులు విమర్శించి, యటుపిమ్మట యుద్ధంబున శత్రువుల జయింపఁగలవు. అని, మహోదరుండు కుంభకర్ణునితోఁ జెప్పెను.

అని, తాత్పర్యము.

మహోదరవచశ్శ్రుత్వా రాక్షసైః పరివారితః
కుంభకర్ణో మహాతేజాస్సంప్రతస్థే మహాబలః. ౧౪

టీక॥ మహాతేజాః = అధికమయిన పరాక్రమముగలవాఁడును; మహాబలః = అధికమయిన బలముగలవాఁడును అగు; కుంభకర్ణః = కుంభకర్ణుఁడు; మహోదరవచః = మహోదరుని మాటను; శ్రుత్వా = విని; రాక్షసైః = రాక్షసులచేత; పరివారితః = చుట్టఁబడినవాఁడై; సంప్రతస్థే = బయలుదేఱెను.

మహాపరాక్రమశాలియు మహాబలుండు నగు కుంభకర్ణుండు, మహోదరుని మాటను విని, రాక్షసులు పరివేష్టించి వెంబడింప, రావణుని గృహంబునకుఁ బోఁగోరెను. అని, తాత్పర్యము.

తం సముత్థాప్య భీమాక్షం భీమరూపపరాక్రమమ్
రాక్షసాస్త్వరితా జగ్ముర్దశగ్రీవనివేశనమ్. ౧౫

టీక॥ రాక్షసాః = రాక్షసులు; భీమాక్షం = భయంకరములయిన కన్నులు గలవాఁడును; భీమరూపపరాక్రమం = భయంకరమయిన రూపమును బరాక్రమమును గలవాఁడును అగు; తం = ఆకుంభకర్ణుని; సముత్థాప్య = లేపి; త్వరితాః =

వేగిరపడినవారలయి ; దశగ్రీవనివేశనం=రావణునిగృహమునుగూర్చి ; జగ్ముః=పోయిరి.

అంత, రాక్షసులు, అట్టిభయంకరనేత్రుండును భయంకరాకారుండును భయంకరపరాక్రముండును నగు కుంభకర్ణుని నిద్రలేపి, వేగంబున రావణుని గృహంబునకుఁ బోయిరి.

అని, తాత్పర్యము.

తతో గత్వా దశగ్రీవ మాసీనం పరమాసనే
ఊచు ర్బద్ధాంజలిపుటా స్సర్వ ఏవ నిశాచరాః. ౮౬

టీక॥ తతః=అంత; నిశాచరాః=రాక్షసులు; సర్వఏవ=అందఱునే ; గత్వా=పోయి; పరమాసనే=సింహాసనమునందు; ఆసీనం=కూర్చుండియున్న; దశగ్రీవం=రావణునిగూర్చి; బద్ధాంజలిపుటాః = కట్టఁబడినదొప్పవంటిచేమోడ్పుగలవారలయి; ఊచుః=చెప్పిరి.

అంత, నా రాక్షసులందఱుఁబోయి, సింహాసనాసీనుండగు రావణుంగని, చేమోడ్పుగిలించి, యీప్రకారంబునం జెప్పిరి. అని, తాత్పర్యము.

ప్రబుద్ధః కుంభకర్ణోఽయం భ్రాతా తే రాక్షసర్షభ
కథం తత్రైవ నిర్యాతు ద్రక్ష్య స్యేన మిహాగతమ్. ౮౭

టీక॥ రాక్షసర్షభ= రాక్షసశ్రేష్ఠుఁడవగు రావణుఁడా! తే=నీయొక్క; భ్రాతా=తమ్ముఁడగు;అయం = ఈ; కుంభకర్ణః=కుంభకర్ణుఁడు ; ప్రబుద్ధః=మేలుకొనెను. కథం=ఎట్లు? సః(అధ్యాహృతము)=ఆకుంభకర్ణుఁడు ; తత్రైవ=ఆయుద్ధమునకే; నిర్యాతు=పోవునా? ఇహ=ఇచ్చటికి; ఆగతం=వచ్చిన; ఏనం = ఈతని; ద్రక్ష్యసి = చూచెదవా?

రాక్షసోత్తముఁడవగు రావణుఁడా! నీతమ్ముఁడు కుంభకర్ణుండు నిద్రమేలుకొనియున్నాఁడు! అతనికేమియాజ్ఞయొసంగెదవు? యుద్ధమునకేఁగుమ్మనెదవా? లేక, నిన్నుఁజూడనిచ్చటికిరమ్మనెదవా? అని, రాక్షసులు, రావణునితోఁజెప్పిరి. అని, తాత్పర్యము.

రావణ స్త్వబ్రవీ ద్ధృష్టో రాక్షసాం స్తా నుపస్థితాన్

టీక॥ రావణస్తు= రావణుండున; హృష్టః = సంతసించినవాఁడై; ఉపస్థితాన్=వచ్చిన; తాన్ = ఆ; రాక్షసాన్ = రాక్షసులనుగూర్చిన్; అబ్రవీత్ =చెప్పెను.

రావణుండును, కుంభకర్ణుఁడు మేలుకొని యుండుటనువిని సంతుష్టుండై, యారాక్షసులంజూచి, యిట్లు, చెప్పెను. అని, తాత్పర్యము.

ద్రష్టుమేన మిహేచ్ఛామి యథాన్యాయంచ పూజ్యతామ్. ౮౮

టీక॥ఏనం = ఈకుంభకర్ణుని; ఇహ=ఇచ్చట; ద్రష్టుం = చూచుటకు; ఇచ్ఛామి = కోరుచున్నాను. యథాన్యాయం= క్రమప్రకారము; పూజ్యతాం చ=పూజింపఁబడునుగాక.

నేనుకుంభకర్ణునిచ్చటఁజూడఁగోరెదను; కావున, నతనినియథాన్యాయంబుగఁబూజించి, యిచ్చటికిఁదోడ్కొని రండు. అని, రావణుండు, రాక్షసులతోఁజెప్పెను. అని, తాత్పర్యము.

తథేత్యుక్త్వాతు తే సర్వే పున రాగమ్య రాక్షసాః
కుంభకర్ణ మిదంవాక్య మూచూ రావణచోదితాః. ౮౯

టీక॥ తే=ఆ; రాక్షసాః= రాక్షసులు; సర్వే=అందఱు; తథేతి= అట్లేయని; ఉక్త్వాతు=చెప్పినంతనే; పునః= మరల; ఆగమ్య = వచ్చి ; రావణచోదితాః=రావణునిచేఁబ్రేరింపఁబడినవారలయి; కుంభకర్ణం=కుంభకర్ణునిగూర్చిన్; ఇదం=ఈమాటను; ఊచుః = చెప్పిరి.

ఆరాక్షసులు, అట్లేయనిచెప్పి మఱలవచ్చి, కుంభకర్ణునింజూచి, రావణునాజ్ఞచొప్పున, నిట్లని, చెప్పిరి.
అని, తాత్పర్యము.

ద్రష్టుం త్వాం కాంక్షతే రాజా సర్వరాక్షసపుంగవః
గమనే క్రియతాం బుద్ధి ర్భ్రాతరం సంప్రహర్షయ. ౯౦




టీక॥ సర్వరాక్షసపుంగవః = సమస్తరాక్షసశ్రేష్ఠుండగు; రాజా = రావణుండు; త్వాం = నిన్ను; ద్రష్టుం = చూచుటకు; కాంక్షతే = కోరుచున్నాఁడు. గమనే = పోవుటయందు; బుద్ధిః = తెలంపు; క్రియతాం = చేయఁబడుఁగాక. భ్రాతరం = అన్నను; సంప్రహర్షయ = సంతోషింపఁజేయుము.

సమస్తరాక్షసముఖ్యుండగు రావణుండు, నిన్నుఁజూడఁగోరియున్నాఁడు; కావున, నతనియొద్దకురమ్ము; అన్నగారికి సంతోషంబు గలిగింపుము. అని, రాక్షసులు, కుంభకర్ణునితోఁజెప్పిరి. అని, తాత్పర్యము.

కుంభకర్ణస్తు దుర్ధర్షో భ్రాతు రాజ్ఞాయ శాసనమ్
తథేత్యుక్త్వా మహాబాహు శ్శయనా దుత్పపాతహ. ౯౧

టీక॥ మహాబాహుః = పెద్దచేతులు గలవాఁడును; దుర్ధర్షః = ఎదిరింపనలవిగానివాఁడునగు; కుంభకర్ణస్తు = కుంభకర్ణుఁడును; భ్రాతుః = అన్నయొక్క; శాసనం = ఆజ్ఞను; ఆజ్ఞాయ = తెలిసికొని; తథేతి = అట్లేయని; ఉక్త్వా = చెప్పి; శయనాత్ = పాన్పునుండి; ఉత్పపాత = లేచెను ("హ" అనునది పాదపూరణార్థము).

మహాబాహుండును దుర్ధర్షుండునగు కుంభకర్ణుండు, అన్నగారియాజ్ఞను విని, యట్లేయని చెప్పి, శయనంబుననుండి లేచెను.

అని, తాత్పర్యము.

ప్రక్షాళ్య వదనం హృష్ట స్స్నాతః పరమభూషితః
పిపాసు స్త్వరయామాస పానం బలసమీరణమ్. ౯౨

టీక॥ సః (అధ్యాహృతము) = ఆకుంభకర్ణుఁడు; హృష్టః = సంతోషించినవాఁడై; వదనం = ముఖమును; ప్రక్షాళ్య = కడిగికొని; స్నాతః = స్నానముచేసినవాఁడై; పిపాసుః = దప్పిగొన్నవాఁడై; బలసమీరణం = బలమునువృద్ధిఁబొందించునట్టి; పానం = మద్యమును; త్వరయామాస = వేగిరపఱచెను.

ఆకుంభకర్ణుండు, సంతుష్టుండై ముఖంబుగడిగికొని, స్నానంబుచేసినవాఁడై, యలంకరించుకొని, దప్పిగొని, బలవృద్ధిగలిగించునట్టిమద్యమును, శీ




స ౬౦

ఘ్రముగఁ దెండనియాజ్ఞాపించెను. అని, తాత్పర్యము.

తత స్తే త్వరితా స్తస్య రాక్షసా రావణాజ్ఞయా
మద్యకుంభాంశ్చ వివిధాన్ క్షిప్రమేవోప హారయన్. ౬౩

టీక॥ తతః=అంత; తే= ఆ; రాక్షసాః=రాక్షసులు; సర్వే= అందఱును; రావణాజ్ఞయా= రావణునాజ్ఞచేత; త్వరితాః=వేగిరపడినవారలయి; తస్య=ఆకుంభకర్ణునికి; క్షిప్రమేవ= శీఘ్రముగనే; వివిధాన్= నానావిధములగు; మద్యకుంభాన్ = మద్యముతోనిండినబానలను; ఉపహారయన్(ఉపాహరయన్)=తెచ్చిరి.

అంత, ఆ రాక్షసులు, రావణునాజ్ఞంజేసి, యతివేగంబున, నానావిధంబులగుమద్యభాండంబులం దెచ్చి యాకుంభకర్ణునకు సమర్పించిరి.

అని, తాత్పర్యము.

పీత్వా ఘటసహస్రే ద్వే గమనా యోపచక్రమే

టీక॥ సః(అధ్యాహృతము)=ఆకుంభకర్ణుండు; ఘటసహస్రే=కుండలవేలను; ద్వే=రెంటిని; పీత్వా=త్రాగి; గమనాయ = పోవుటకొఱకు; ఉపచక్రమే=ఆరంభించెను.

ఆకుంభకర్ణుండు, రెండువేలకుండలమద్యంబుఁ ద్రావి, రావణసమీపంబునకుఁ బో నారంభించెను.

అని, తాత్పర్యము.

ఈష త్సముత్కటో మత్త స్తేజోబలసమన్వితః. ౬౪
కుంభకర్ణో బభౌ హృష్టః కాలాంతకయమోపమః

టీక॥ కుంభకర్ణః=కుంభకర్ణుఁడు; ఈషత్ =కొంచెము; ఉత్కటః=కైపుగలవాఁడై; మత్తః = గర్వించినవాఁడై; తేజోబలసమన్వితః=పరాక్రమముతోను బలముతోనుగూడినవాఁడై; హృష్టః=సంతోషించినవాఁడై; కాలాంతకయమోపమః= ప్రళయకాలమునందు సమస్తలోకంబుల నాశంబునొందించు యమునితోఁ బోలికగలవాఁడై ; బభౌ=ప్రకాశించెను.

కుంభకర్ణుండప్పుడు, కోపించుచు మైపుఁగలిగి, మత్తుండై బలపరాక్రమసంయుతుండై, సంతుష్టుండై, ప్రళయకాలంబునందలి యముఁడుంబలె వడిం బ్రకాశించెను. అని, తాత్పర్యము.

భ్రాతుః స భవనం గచ్ఛన్ రక్షోగణసమన్వితః ౯౫
కుంభకర్ణః పదన్యాసై రకంపయత మేదినీమ్

టీక॥ సః=ఆ; కుంభకర్ణః=కుంభకర్ణుఁడు; రక్షోగణసమన్వితః=రాక్షససమూహముతోఁ గూడినవాఁడై; భ్రాతుః=అన్నయగు రావణునియొక్క; భవనం=గృహమును గూర్చి; గచ్ఛన్=పోవుచు; పదన్యాసైః = అడుగులుంచుటలచేత; మేదినీం=భూమిని ; అకంపయత=కదలించెను.

ఆకుంభకర్ణుండు, రాక్షససమూహములచే , వెంబడింపఁబడినవాఁడై, పాదన్యాసంబులభూమిని వడంకునట్లు సేయుచు, రావణుని గృహంబునకుఁ బోయెను. అని, తాత్పర్యము.

స రాజమార్గం వపుషా ప్రకాశయం
త్సహస్రరశ్మి ర్ధరణీమివాంశుభిః. ౯౬
జగామ తత్రాంజలిమాలయా వృత
శ్శతక్రతు ర్గేహ మివ స్వయంభువః

టీక॥ సః=ఆకుంభకర్ణుఁడు; వపుషా=దేహముచేత ; రాజమార్గం= రాజమార్గమును ; సహస్రరశ్మిః= సూర్యుఁడు; అంశుభిః = కిరణములచేత; ధరణీమివ=భూమినివలె ; ప్రకాశయన్=ప్రకాశింపఁజేయుచు ; తత్ర= ఆరాజమార్గమునందు ; అంజలిమాలయా= చేమోడ్పులపఙ్క్తిచేత; వృతః=చుట్టఁబడినవాఁడై ; శతక్రతుః= దేవేంద్రుఁడు; స్వయంభువః = బ్రహ్మదేవునియొక్క; గేహమివ = గృహమును గూర్చివలె; జగామ=పోయెను.

ఆకుంభకర్ణుఁడు , సూర్యుండు కిరణంబుల భూమిం బ్రకాశింపఁజేయునట్లు , తనదేహకాంతిచే రాజమార్గమును వెలుఁగంజేయుచు ఆరాజ

స ౬౦

మార్గంబునఁ బౌరజనులచేఁ జేమో ద్యోగిలించి నమస్కరింపఁబడుచు, దేవేంద్రుండు బ్రహ్మదేవునిగృహంబునకుం బోవునట్లు, రావణునిగృహంబునకుం బోయెను. అని, తాత్పర్యము.

తం రాజమార్గస్థ మమిత్రఘాతినం
వనౌకస స్తే సహసా బహిస్స్థితాః ౯౭
దృష్ట్వాఽప్రమేయం గిరిశృంగకల్పం,
వితత్రసు స్తే హరియూథపాలాః

టీక॥ బహిస్స్థితాః = వెలుపలనుండిన; తే = ఆ, వనౌకసః = వానరులు; రాజమార్గస్థం = రాజమార్గమున నున్న; అమిత్రఘాతినం = శత్రువుల వధించునట్టి; అప్రమేయం = కొలఁదిపెట్టరానివాఁడును; గిరిశృంగకల్పం = పర్వతశిఖరముతో సమానుఁడును నగు; తం = ఆకుంభకర్ణుని; సహసా = శీఘ్రమున; దృష్ట్వా = చూచి; తే = ఆ; హరియూథపాలాః = వానరయూథరక్షకులు; వితత్రసుః = భయపడిరి.

లంకకు వెలుపలనుండునట్టి వానరులు, రాజమార్గంబునఁ బోవుచున్న శత్రుసంహారియు నప్రమేయాకారుండును బర్వతశిఖరసమానుండును నగు నా కుంభకర్ణుం జూచి, మిక్కిలియు భయపడిరి. అని, తాత్పర్యము.

కేచి చ్ఛరణ్యం శరణం స్మ రామం
వ్రజంతి కేచి వ్యథితాః పతంతి. ౯౮
కేచి ద్దిశః స్మ వ్యథితాః ప్రయాంతి
కేచి ద్భయార్తా భువి శేరతే స్మ

టీక॥ కేచిత్ = కొందఱు; శరణ్యం = శరణుపొందఁదగిన; రామం = రాముని; శరణం = రక్షకునిగా; వ్రజంతిస్మ = పొందిరి. కేచిత్ = కొందఱు; వ్యథితాః = దుఃఖితులయి; పతంతి = పడిరి. కేచిత్ = కొందఱు; వ్యథితాః = దుఃఖితులయి; దిశః = దిక్కులనుగూర్చి; ప్రయాంతిస్మ = పోయిరి. కేచిత్ = కొందఱు; భ

యాతాః=భయపీడితులయి; భువి= నేలయందు; శేరతేస్మ=పరుండిరి.

వానరులుకొందఱు, భయపీడితులయి, శరణ్యుండగురామునిశరణుజొచ్చిరి; కొందఱునేలంబడిరి; కొందఱు దిక్కులకుంబరుగెత్తిరి; కొందఱునేలం బరుండిరి. అని, తాత్పర్యము.

త మద్రిశృంగప్రతిమం కిరీటినం
స్పృశంత మాదిత్య మివాత్మ తేజసా. ౯౯
వనౌకసః ప్రేక్ష్య వివృద్ధ మద్భుతం
భయార్దితా దుద్రువిరే తత స్తతః

టీక॥వనౌకసః = వానరులు;అద్రిశృంగప్రతిమం=పర్వతశిఖరముతోఁబోల్కిగలవాఁడును; కిరీటినం=ప్రశస్తమయిన కిరీటముగలవాఁడును; ఆత్మతేజసా=దేహకాంతిచేత;ఆదిత్యం= సూర్యుని;స్పృశంతమివ(స్థితం)=తాఁకుచున్నట్లున్నవాఁడును;వివృద్ధం=వృద్ధిఁబొందినవాఁడును;అద్భుతం = ఆశ్చర్యకరుండునగు;తం = ఆకుంభకర్ణుని; ప్రేక్ష్య=చూచి;భయార్దితాః= భయపీడితులయి;తత స్తతః= అంతనంతను;దుద్రువిరే=పరుగెత్తిరి.

వానరులు, పర్వతశిఖరాకారుండును,కిరీటధరుండును,దేహకాంతిచేసూర్యుంబోలియున్నవాఁడును, ఆశ్చర్యము కలిగించునాకారముగలవాఁడునగునాకుంభకర్ణుఁజూచి, భయపీడితులయి, దిక్కులకుంబరుగెత్తిరి.

అని, తాత్పర్యము.

ఇత్యార్షే,శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
యుద్ధకాండే, షష్టితమస్సర్గః.

ఇది,స్పష్టార్థము.

ఇది,పరమార్థచంద్రికాఖ్యానంబగు,శ్రీమద్రామాయణాంధ్ర
వ్యాఖ్యానంబునందు, యుద్ధకాండ షష్టితమసర్గటీక,
ముగిసినది.

శ్రీః

ఏకషష్టితమసర్గప్రారంభః.

తతో రామో మహాతేజా ధను రాదాయ వీర్యవాన్
కిరీటినం మహాకాయం కుంభకర్ణం దదర్శ హ. ౧

టీక॥ తతః=అంత; మహాతేజాః= అధికమయిన తేజస్సుగలవాఁడును; వీర్యవాన్=అధికమయినపరాక్రమముగలవాఁడునగు; రామః=రాముఁడు; ధనుః=ధనుస్సును; ఆదాయ= తీసికొని; కిరీటినం=మంచికిరీటముగలవాఁడును; మహాకాయం= అధికమయినదేహముగలవాఁడునగు; కుంభకర్ణం= కుంభకర్ణుని; దదర్శ=చూచెను("హ" అనునది పాదపూరణార్థము).

అంత, మహాతేజుండును మహాపరాక్రమశాలియునగు రాముండు, ధనుర్ధరుండై, కిరీటియుమహాకాయుండునగు కుంభకర్ణునిం జూచెను.

అని, తాత్పర్యము.

తం దృష్ట్వా రాక్షసశ్రేష్ఠం పర్వతాకారదర్శనమ్.
క్రమమాణ మివాకాశం పురా నారాయణం ప్రభుమ్. ౨
సతోయాంబుదసంకాశం కాంచనాంగదభూషణమ్
దృష్ట్వా పునః ప్రదుద్రావ వానరాణాం మహాచమూః. ౩

టీక॥ పర్వతాకారదర్శనం= పర్వతముయొక్క యాకారము వంటి యాకారముగలదేహముగలవాఁడును; పురా=మున్ను; ఆకాశం = ఆకాశమును; క్రమమాణం = దాఁటుచున్న; ప్రభుం=నాయకుఁడగు; నారాయణమివ(స్థితం)= నారాయణునివలెనున్న వాఁడును; సతోయాంబుదసంకాశం= జలముతోఁగూడిన మేఘముతో సమానుఁడును; కాంచనాంగదభూషణం= బంగారుబాహుపురులెయలంకారముగాఁగలవాఁడును; రాక్షసశ్రేష్ఠం= రాక్షసోత్తముఁడునగు; తం= ఆకుంభకర్ణుని; దృష్ట్వాదృష్ట్వా = చూచిచూచి; వానరాణాం= వానరులయొక్క; మహాచమూః= మహాసేన; పునః =మఱ

లః ప్రదుద్రావ=పరుగెత్తెను.

పర్వతాకారుండునుమున్ను త్రివిక్రమావతారంబుదాల్చిననారాయణునికైవడిఁజూపట్టుచున్నవాఁడును నూతనమేఘసమానవర్ణుఁడునుబంగారుబాహుపురులుదాల్చినవాడును రాక్షసోత్తముఁడునగునాకుంభకర్ణుంజూచి, మఱలనవ్వానరసేన యంతయు, భయపడి, పరుగెత్తినది.

అని, తాత్పర్యము.

విద్రుతాం వాహినీం దృష్ట్వా వర్ధమానం చ రాక్షసమ్
సవిస్మయ మిదం రామో విభీషణ మువాచ హ. ౪

టీక॥ రామః = రాముఁడు; విద్రుతాం=పరుగెత్తిన; వాహినీం=సేనను; వర్ధమానం=వృద్ధిఁబొందుచున్న; రాక్షసం=కుంభకర్ణుని; దృష్ట్వా=చూచి; సవిస్మయం= ఆశ్చర్యముతోఁగూడు నట్లు; విభీషణం=విభీషణునిఁ గూర్చి; ఇదం=ఈమాటను; ఉవాచ= చెప్పెను ("హ" అనునది పాదపూరణార్థము).

రాముఁడు, పర్వతాకారుండగునా కుంభకర్ణునింజూచి, వానరసేన, పరుగెత్తుటంగని, యాశ్చర్యయుక్తుఁడై, విభీషణునితో, యిట్లని, చెప్పెను.

అని, తాత్పర్యము.

కోఽసౌ పర్వతసంకాశః కిరీటీ హరిలోచనః
లంకాయాం దృశ్యతే వీర స్సవిద్యుదివ తోయదః. ౫

టీక॥ లంకాయాం=లంకయందు; పర్వతసంకాశః= పర్వతముతోసమానుఁడును; కిరీటీ=కిరీటముగలవాఁడును; హరిలోచనః= కపిలవర్ణములయినకన్నులుగలవాఁడునగు; వీరః=వీరుఁడు; సవిద్యుత్ = మెఱుపులతోఁగూడిన; తోయదఇవ=మేఘమువలె; దృశ్యతే=చూడఁబడుచున్నాఁడు. అసౌ = ఈతఁడు; కః=ఎవ్వఁడు?

లంకయందు, పర్వతాకారుండును కిరీటధరుండును కపిలనేత్రుండునగు వీరుండొకఁడు, మెఱుపులతోఁగూడిన మేఘమువలె నగపడుచున్నాఁడే; ఈతం డెవ్వఁడు?

అని, తాత్పర్యము.

స ౬౧

పృథివ్యాః కేతుభూ గా మహా నేకో౽త్ర దృశ్యతే
యం దృష్ట్వా వాన స్సర్వే విద్రవంతి తత స్తతః. ౬

టీక॥వానరాః=వానరులు;సర్వే=అందఱు;యం=ఎవ్వనిఁ;దృష్ట్వా=చూచి;తత స్తతః=అంతకంతకు; విద్రవంతి=పరుగెత్తుచున్నారో;అసౌ=ఈతఁడు;ఏకః=ఒకఁడే;అత్ర=ఈలంకయందు;పృథివ్యాః=భూమికి; కేతుభూతః=ధ్వజమయినవాఁడును; మహాన్=గొప్పవాఁడునుగా; దృశ్యతే=చూడఁబడుచున్నాఁడు.

ఈతఁడు, భూమికంతయు ధ్వజంబువలె సత్యున్నతాకారుఁడై యున్నాఁడు;ఈతనిఁజూచి,వానరులందఱు భయంబునంబరుగెత్తుచున్నారు.

అని,తాత్పర్యము.

ఆచక్ష్వ మే మహాన్ కో౽సౌ రక్షో వా యది వాసురః
న మయైవం విధంభూతం దృష్టపూర్వం కదాచన. ౭

టీక॥మహాన్=గొప్పవాఁడగు; అసౌ=ఈతఁడు;కః=ఎవ్వఁడు? రక్షో వా=రాక్షసుఁడా? అసురో యది వా=అసురుఁడా? మే=నాకును;ఆచక్ష్వ=చెప్పుము.మయా=నాచేత; ఏవంవిధం=ఇట్టి;భూతం=భూతము; కదాచన=ఒకప్పుడును; నదృష్టపూర్వం=మున్నుచూడఁబడినదిగాదు.

ఈతఁడెవ్వఁడు? రాక్షసుఁడా? అసురుఁడా? నాకుఁజెప్పుము ; నేనిది వఱకిట్టి మహాభూతమునునెప్పుడును జూచినదిలేదు. అని,రాముండు,విభీషణునితోఁజెప్పెను. అని,తాత్పర్యము.

స పృష్టో రాజపుత్రేణ రామేణా క్లిష్టకర్మణా
విభీషణో మహాప్రాజ్ఞః కాకుత్స్థ మిద మబ్రవీత్. ౮

టీక॥ మహాప్రాజ్ఞః = మహాపండితుండగు; సః=ఆ; విభీషణః = విభీషణుఁడు; రాజపుత్రేణ=రాచకొమరుఁడును; అక్లిష్టకర్మణా= దుఃఖకరముగానికార్యముగలవాఁడునగు ; రామేణ=రామునిచేత; పృష్టః= అడుగఁబడి.

నవాఁడై; కాకుత్థ్సం=రామునిగూర్చి; ఇదం = ఈమాటను ; అబ్రవీత్ = చెప్పెను.

మహాపండితుండగు విభీషణుండు, రాజపుత్రుండును ఒరులకెంత మాత్ర ముదుఃఖముగలిగింపనివాడునగు రాము ఁజేనిట్లుడుగంబడినవాఁడై, రాముంబా చి,యిట్లని,చెప్పెను. అని, తాత్పర్యము.

యేన వైవస్వతో యుద్ధే వాసవశ్చ పరాజితః
సైష విశ్రవసః పుత్రః కుంభకర్ణః ప్రతాపవాన్.

టీక॥ యేన=ఎవ్వానిచేత; యుద్ధే=యుద్ధమునందు; వైవస్వతః = యముం డును; వాసవశ్చ=దేవేంద్రుండును; పరాజితః=జయింపఁబడిరో; సః= అట్టి; ఏషః=ఈతఁడు; ప్రతాపవాన్= పరాక్రమముగల; విశ్రవసః=విశ్రవసు నియొక్క; పుత్రః=కొడుకైన; కుంభకర్ణః=కుంభకర్ణుఁడు.

ఈతండువిశ్రవసునిపుత్రుండగుకుం భకర్ణుండు; యుద్ధంబున యమునిదే వేంద్రునింగూడ జయించినట్టి మహాప రాక్రమశాలి. అని, తాత్పర్యము.

అస్య ప్రమాణా త్సదృశో రాక్షసోఽన్యో న విద్యతే

టీక॥ ప్రమాణాత్=కొలఁదివలన; అస్య=ఈకుంభకర్ణునకు; సదృశః=స మానుఁడగు; అన్యః=ఇతరుఁడయిన; రాక్షసః=రాక్షసుఁడు; నవిద్యతే=లేఁడు.

ప్రమాణంబున,నీకుంభకర్ణునంత టివాఁడుమఱియొకరాక్షసుండెవ్వండు నులేఁడు. అని, తాత్పర్యము.

ఏతేన దేవా యుధి దానవాశ్చ
యక్షా భుజంగాః పిశితాశనాశ్చ. ౧౦
గంధర్వవిద్యాధరకిన్నరాశ్చ
సహస్రశో రాఘవ సంప్రభగ్నాః

టీక॥ రాఘవ=రామఁడా! ఏతేన=ఈకుంభకర్ణునిచేత ; యుధి=యుద్ధ

మునందు; దేవాః=దేవతలును; దానవాశ్చ = దానవులును; యథా=అట్లు; భుజంగాః=సర్పములును; పిశితాశనాశ్చ=రాక్షసులును; గంధర్వవిద్యాధరకిన్నరాశ్చ= గంధర్వులునువిద్యాధరులునుకిన్నరులును; సహస్రశః = వేనవేలుగా; సంప్రభగ్నాః= భంగమునొందిరి.

రాముఁడా! ఈకుంభకర్ణుఁడు, యుద్ధంబున, దేవతలును దానవులును బన్నగులును రాక్షసులును గంధర్వులును విద్యాధరులును గిన్నరులును వేనవేలుగా నొక్కొక్కమ్మడి వచ్చినను, వారలనందఱ నొక్కొక్కమాఱు జయించినాఁడు అని, తాత్పర్యము.

శూలపాణిం విరూపాక్షం కుంభకర్ణం మహాబలమ్. ౧౧
హంతుం న శేకు స్త్రిదశాః కాలోయ మితి మోహితాః

టీక॥ త్రిదశాః=దేవతలు; శూలపాణిం= శూలముహస్తమునందుఁగలవాఁడును; విరూపాక్షం = భయంకరములయినకన్నులుగలవాఁడును ; మహాబలం= అధికమయిన బలముగలవాఁడునగు; కుంభకర్ణం = కుంభకర్ణుని; హంతుం=వధించుటకు; న శేకుః = చాలరైరి. అయం=ఈతఁడు; కాలః = యముఁడు. ఇతి=అని; మోహితాః=భ్రాంతులయిరి.

మహాబలుండగు కుంభకర్ణుఁడు, శూలపాణియయి భయంకరంబులగు కన్నులతో యుద్ధభూమియందు నిలువఁగా దేవతలందఱు, అతనిఁగొట్టఁజాలక, యీతఁడు త్రైలోక్యసంహారకర్తయగు కాలుండే యని భ్రమించి, భయంబునఁబాఱిరి. అని, తాత్పర్యము.

ప్రకృత్యా హ్యేష తేజస్వీ కుంభకర్ణో మహాబలః. ౧౨
అన్యేషాం రాక్షసేంద్రాణాం వరదానకృతం బలమ్

టీక॥ మహాబలః=అధికమయినబలముగల; ఏషః=ఈ; కుంభకర్ణః=కుంభకర్ణుఁడు; ప్రకృత్యాహి= స్వభావముచేతనే; తేజస్వీ=పరాక్రమవంతుఁడు. అన్యేషాం=ఇతరులయిన; రాక్షసేంద్రాణాం=రాక్షసశ్రేష్ఠులకు; వరదానకృతం=వరదానముచేఁ జేయఁబడిన; బలం=బలము.

స ౬౧

మహాబలుండగు నీకుంభకర్ణుండు మాత్రము, స్వభావంబుననే మహాపరాక్రమశాలి; ఇతరరాక్షసులకంతయు వరదానంబున గలిగిన బలము.

అని, తాత్పర్యము.

ఏతేన జాతమాత్రేణ క్షుధార్తేన మహాత్మనా ౧౩
భక్షితాని సహస్రాణి సత్త్వానాం సుబహూన్యపి

టీక॥ జాతమాత్రేణ=పుట్టినవాఁడై యాయును; మహాత్మనా=అధికమగు బలము గల; క్షుధార్తేన=ఆకలిచేత పీడింపబడిన; ఏతేన=ఈకుంభకర్ణునిచేత, సత్త్వానాం=జంతువులయొక్క; సుబహూని=మిక్కిలియు; సహస్రాణి అపి=వేలుగూడ; భక్షితాని=తినబడినవి.

ఈతండు పుట్టినంతనే మహాబలుండై, యాకలిగొని పెక్కువేలప్రాణుల భక్షించెను. అని, తాత్పర్యము.

తేషు సంభక్ష్యమాణేషు ప్రజా భయనిపీడితాః ౧౪
యాంతి స్మ శరణం శక్రం తమప్యర్థం న్యవేదయన్

టీక॥ తేషు=ఆప్రాణులు; సంభక్ష్యమాణేషు=భక్షింపబడుచుండఁగా; ప్రజాః=ప్రజలు; భయనిపీడితాః=భయముచేత పీడింపబడినవారై; శక్రం=ఇంద్రుని; శరణం=రక్షకునిగా; యాంతి స్మ=పొందిరి. తం=అతనికి; అర్థం అపి=వృత్తాంతమునుగూడ; న్యవేదయన్=తెల్పిరి.

ఈకుంభకర్ణుండు, ప్రాణులను భక్షించుచుండఁగా, ప్రజలందఱుఁ బెదరి రక్షకుఁడగు దేవేంద్రునిఁ బొంది, యావృత్తాంతమంతయుఁ దెల్పిరి.

అని, తాత్పర్యము.

స కుంభకర్ణం కుపితో మహేంద్రో
జఘాన వజ్రేణ శితేన వజ్రీ. ౧౫

టీక॥ సః=అ; మహేంద్రః=దేవేంద్రుఁడు; కుపితః=కోపమునొందిన

వాఁడై; కుంభకర్ణం=కుంభకర్ణునిని; శితేన=కఱకైన; వజ్రేణ=వజ్రాయుధముచేత; జఘాన=కొట్టెను.

ఆదేవేంద్రుండు,కుపితుండై,కుంభకర్ణునిఁ,దీక్ష్ణంబగువజ్రాయుధముచేఁ బ్రహరించెను.అని,తాత్పర్యము.

స శక్రవజ్రాభిహతో మహాత్మా
చచాల కోపా చ్చ భృశం ననాద

టీక॥మహాత్మా= అధికమయినబలముగల;సః=ఆకుంభకర్ణుండు;శక్రవజ్రాభిహతః= ఇంద్రునివజ్రాయుధముచేఁగొట్టఁబడినవాఁడై; చచాల=చలించెను.కోపాత్ = కోపమువలన;భృశం=మిక్కిలియు;ననాద=అఱచెను.

మహాబలుండగు నాకుంభకర్ణుండు,అట్లు దేవేంద్రునిచేవజ్రాయుధంబునంగొట్టఁబడి, కొంతదడవు చలనముఁ జెంది,యంత,కోపంబున, సింహనాదంబుగావించెను.అని,తాత్పర్యము.

తస్య నానద్యమానస్య కుంభకర్ణస్య ధీమతః. ౧౬
శ్రుత్వా నినాదం విత్రస్తా భూయో భూమి ర్వితత్రసే

టీక॥విత్రస్తా=భయపడిన ; భూమిః=భూమి;నానద్యమానస్య= అధికముగానఱచుచున్న;ధీమతః = బుద్ధిమంతుఁడగు; కుంభకర్ణస్య = కుంభకర్ణునియొక్క;నినాదం=ధ్వనిని ; శ్రుత్వా=విని;భూయః= మఱియు; వితత్రసే=భయపడెను.

మున్దె భయపడియున్న ప్రజలందఱు , ఆకుంభకర్ణుని మహాసింహనాదమునువిని , మఱియు భయముఁ జెందిరి. అని, తాత్పర్యము.

తత్ర పాణో న్మహేంద్రస్య కుంభకర్ణో మహాబలః. ౧౭
విక్షిప్య రావణా ద్ధంతం జఘానో రసి వాసవమ్

టీక॥మహాబలః = అధికమయినబలముగల; కుంభకర్ణః = కుంభకర్ణుఁ

దు;శక్రః=అప్పుడు;మహేంద్రస్య= దేవేంద్రునియొక్క , దేవేంద్రునిపైఁగలిగిన;కోపాత్=కోపమువలన; ఐరావతాత్=ఐరావతమునుండి; దంతం=దంతమును;వికృష్య=పెఱికి;వాసవం=ఇంద్రుని;ఉరసి=ఱొమ్మునందు; జఘాన=కొట్టెను.

మహాబలుండగు కుంభకర్ణుండు కోపంబున,నైరావతముదంతంబు పెఱికి,ఇంద్రునివక్షస్థలంబునంబ్రహరించెను. అని,తాత్పర్యము.

కుంభకర్ణప్రహారార్తో విజజ్వాల స వాసవః ౹ ౨౮
తతో విషేదుస్సహసా దేవబ్రహ్మర్షిదానవాః

టీక॥ వాసవః=ఇంద్రుఁడు; కుంభకర్ణప్రహారార్తః = కుంభకర్ణుని ప్రేటుచేఁబీడితుండై ; విజజ్వాల=మండెను. తతః=అంత; దేవబ్రహ్మర్షిదానవాః=దేవతలును బ్రహ్మర్షులును దానవులును; సహసా=శీఘ్రంబున; విషేదుః=దుఃఖపడిరి.

ఇంద్రుఁడు, కుంభకర్ణునిప్రేటునకు సొరిఁకోపంబున మండిపడెను;అంత, దేవతలును బ్రహ్మర్షులును దానవులును,బరమదుఃఖితులయిరి. అని, తాత్పర్యము.

ప్రజాభిస్సహ శక్రశ్చ యయౌ స్థానం స్వయంభువః ౹ ౨౯
కుంభకర్ణస్య దౌరాత్మ్యం శశంసుస్తే ప్రజాపతేః

టీక॥శక్రః= దేవేంద్రుఁడును; ప్రజాభిస్సహ=ప్రజలతోఁగూడ; స్వయంభువః=బ్రహ్మదేవునియొక్క; స్థానం=స్థానమును;యయౌ= పొందెను. తే=వారలు;ప్రజాపతేః = బ్రహ్మదేవునికి; కుంభకర్ణస్య = కుంభకర్ణునియొక్క;దౌరాత్మ్యం = దుష్టస్వభావమును;శశంసుః= చెప్పిరి.

దేవేంద్రుండు , ప్రజలతోఁగూడ, బ్రహ్మదేవునియొద్దకుఁబోయి, ప్రజలుందానును కుంభకర్ణుని దుష్కృత్యములను,బ్రహ్మదేవునికిఁదెలుపుకొనిరి.

అని, తాత్పర్యము.

ప్రజానాం భక్షణంచాపి దేవానాంచాపి ధర్షణమ్. ౨౦
ఆశ్రమధ్వంసనంచాపి ప్రరస్త్రీహరణం భృశమ్

టీక॥ ప్రజానాం=ప్రజలయొక్క ; భక్షణంచాపి = భక్షించుటను; దేవానాం=దేవతలయొక్క ; ధర్షణంచాపి=తిరస్కరించుటను ; ఆశ్రమధ్వంసనంచాపి= ఆశ్రమములనాశముఁబొందించుటను; భృశం=మిక్కిలియు;పరస్త్రీహరణం = పరస్త్రీలహరించుటను; శశంసుః(అధ్యాహృతము)=చెప్పిరి.

ప్రజలభక్షించుటయు దేవతలనవమానించుటయు ఋష్యాశ్రమంబుల నశింపఁజేయుటయుఁ బరస్త్రీలనపహరించుటయు మొదలుగాఁ గుంభకర్ణుఁ డుగావించుదుష్కార్యములనన్నిటిని జెప్పిరి.

అని, తాత్పర్యము.

ఏవం ప్రజా యది త్వేష భక్షయిష్యతి నిత్యశః. ౨౧
అచిరేణైవ కాలేన శూన్యో లోకో భవిష్యతి

టీక॥ఏవం=ఇట్లు;ఏషః=ఈకుంభకర్ణుఁడు;నిత్యశః=ఎల్లప్పుడును;ప్రజాః=జనులను ; భక్షయిష్యతియదితు = భక్షింపుచున్నయెడమాత్రము ; అచిరేణ=శీఘ్రమయిన; కాలేనైవ = కాలముచేతనే; లోకః=ప్రపంచము ; శూన్యః = శూన్యము ; భవిష్యతి = కాఁగలదు.

ఈకుంభకర్ణుం డీప్రకారంబున నెప్పుడును బ్రజలనుభక్షింపుచుండునేని, ఇంక శీఘ్రంబుననె లోకంబంతయుఁ బ్రజాశూన్యంబు గాఁగలదు. అని, ఇంద్రుండు బ్రహ్మదేవునితోఁ జెప్పెను.

అని, తాత్పర్యము.

వాసవస్య వచశ్శ్రుత్వా సర్వలోకపితామహః. ౨౨
రక్షాంస్యావాహయామాస కుంభకర్ణం దదర్శ హ

టీక॥సర్వలోకపితామహః=బ్రహ్మదేవుఁడు; వాసవస్య = ఇంద్రునియొక్క;వచః=మాటను; శ్రుత్వా=విని;రక్షాంసి = రాక్షసులను;ఆవాహయామాస=రప్పించెను.కుంభకర్ణం=కుంభకర్ణుని;దదర్శ=చూచెను. "హ"అ

నునది పాదపూరణార్థము.

బ్రహ్మదేవుండు, ఇంద్రుండు చెప్పిన మాటను విని, రాక్షసులనందఱను రప్పించి, వారలలోఁ గుంభకర్ణుం జూడఁగనెను. అని, తాత్పర్యము.

కుంభకర్ణం సమీక్ష్యైవ వితత్రాస ప్రజాపతిః. ౨౩

టీక॥ ప్రజాపతిః= బ్రహ్మదేవుఁడు; కుంభకర్ణం=కుంభకర్ణుని; సమీక్ష్యైవ=చూచినంతనె; వితత్రాస= భయమునొందెను.

బ్రహ్మదేవుండును గూడ, కుంభకర్ణుం జూచినంతనె, భయమునొందెను. అని, తాత్పర్యము.

దృష్ట్వా విశ్వాస్య చైవైనం స్వయమ్భూ రిద మబ్రవీత్

టీక॥ స్వయంభూః = బ్రహ్మ; దృష్ట్వా=చూచి; విశ్వాస్యచైవ= ఊఱడిలియు; ఏనం= ఈకుంభకర్ణుని గూర్చి; ఇదం= ఈమాటను; అబ్రవీత్ = చెప్పెను.

బ్రహ్మదేవుఁడు, కుంభకర్ణుం జూచి, భయంబుదీర్చుకొని, యాకుంభకర్ణుని గూర్చి యీమాటం జెప్పెను.

అని, తాత్పర్యము.

ధ్రువం లోకవినాశాయ పౌలస్త్యేనాసి నిర్మితః. ౨౪

టీక॥ త్వం(అధ్యాహృతము)=నీవు; లోకవినాశాయ=లోకముల యొక్క వినాశముకొఱకు; పౌలస్త్యేన = పులస్త్యపుత్రుండగు విశ్రవసుని చేత; నిర్మితః=నిర్మింపఁబడినవాఁడవు; అసి=అగుదున్నావు. ధ్రువం= నిశ్చయము.

విశ్రవసుండు, లోకనాశంబు గలుగుటకై నిన్నుఁ బుట్టించినాఁడు ; ఇది వాస్తవము. అని, తాత్పర్యము.

తస్మాత్త్వ మద్య ప్రభృతి మృతకల్ప శ్శయిష్యసే

టీక॥ తస్మాత్=అందువలన;త్వం=నీవు; అద్యప్రభృతి=ఇప్పుడు మొదలు ; మృతకల్పః=చచ్చినవానితో సమానుడవై ; శయిష్యసే=పరుండఁగలవు.

అందువలన, నీవిది మొదలు,ఎల్ల ప్పుడును జచ్చినట్లుపడినిద్రించుచుండఁ గలవు.అని, బ్రహ్మ,కుంభకర్ణునితోఁ జెప్పెనుఅని, తాత్పర్యము.

బ్రహ్మశాపాభిభూతోథ నిపపాతాగ్రతః ప్రభోః. ౨౫

టీక॥అథ=అంత; సః (అధ్యాహృతము)= ఆకుంభకర్ణుఁడు ; బ్రహ్మశాపాభిభూతః= బ్రహ్మదేవుని శాపము చేఁదిరస్కరింపఁబడినవాఁడై; ప్రభోః=బ్రహ్మదేవుని యొక్క;అగ్రతః = ముందట;నిపపాత=పడెను.

అంత, నాకుంభకర్ణుఁడు , బ్రహ్మదేవుని శాపము చేనిద్రనొంది , యాయనముందటఁబడెను.

అని, తాత్పర్యము.

తతః పరమసంభ్రాన్తో రావణో వాక్యమబ్రవీత్

టీక॥తతః=అంత; రావణః=రావణుఁడు;పరమసంభ్రాన్తః = మిక్కిలి యుభ్రాంతినొందినవాఁడై; వాక్యం=మాటను;అబ్రవీత్ =చెప్పెను.

అంత,రావణుఁడు,పరమభీతుండై, బ్రహ్మదేవునింజూచి,యిట్లని, చెప్పెను.

అని, తాత్పర్యము.

వివృద్ధః కాంచనో వృక్షః ఫలకాలే నికృత్యతే. ౨౬
న నప్తారం స్వకం న్యాయ్యం శప్తు మేవం ప్రజాపతే

టీక॥ ప్రజాపతే=బ్రహ్మదేవుఁడా! వివృద్ధః=వృద్ధిఁబొందిన; కాంచనః =బంగారుసంబంధమయిన; వృక్షః=వృక్షము; ఫలకాలే=ఫలకాలమునందు;నికృత్యతే.= ఛేదింపఁబడుచున్నది. స్వకం=నీవాఁడైన; నప్తారం= మునిమనుమని; ఏవం=ఇట్లు; శప్తుం=శపించుటకు; న న్యాయ్యం = యుక్తముగాదు.

బ్రహ్మదేవుఁడా! చక్కఁగావృద్ధిఁబొందినబంగారుపండువృక్షమును , ఫ

లించుకాలమున నటికి వేసెదవేమి? నీ మునిమనుమండైయయిన యీకుంభకర్ణునకిట్లు శపించుట యుక్తముగాదు. అని, తాత్పర్యము.

న మిథ్యావచనశ్చ త్వం స్వప్స్యత్యేవ న సంశయః. ౨౭
కాలస్తు క్రియతా మస్య శయనే జాగరే తథా

టీక॥ త్వంచ=నీవును; మిథ్యావచనః=వట్టిమాటగలవాఁడవు; న=కావు. ఏషః = ఈకుంభకర్ణుఁడు; స్వప్స్యతి=నిద్రింపఁగలఁడు. సంశయః= సందేహము; న=లేదు. అస్య=ఈకుంభకర్ణునకి; శయనే=పరుండుటయందును; తథా=అట్లు; జాగరే=మేలుకొనుటయందును; కాలస్తు=కాలముమాత్రము; క్రియతాం=చేయఁబడుఁగాక.

నీమాటయబద్ధముకాఁజాలదు కావున, నీకుంభకర్ణుఁడు నిద్రించుచునే యుండును; సందియము లేదు; అయితే; ఈతండు, నిద్రించుటకును మేలుకొనియుండుటకును, కాలనియమముచేయవలయును. అని, రావణుఁడు, బ్రహ్మదేవునితోఁజెప్పెను. అని, తాత్పర్యము.

రావణస్య వచః శ్రుత్వా స్వయంభూ రిద మబ్రవీత్. ౨౮

టీక॥ స్వయంభూః = బ్రహ్మదేవుఁడు; రావణస్య= రావణునియొక్క; వచః=మాటను; శ్రుత్వా = విని; ఇదం= ఈమాటను; అబ్రవీత్ = చెప్పెను.

బ్రహ్మదేవుండు, రావణుండు చెప్పినమాటను విని, యతనితో నిట్లని చెప్పెను. అని, తాత్పర్యము.

శయితా హ్యేష షణ్మాసా నేకాహం జాగరిష్యతి

టీక॥ఏషః=ఈకుంభకర్ణుఁడు; షణ్మాసాన్=ఆఱుమాసములను; శయితాహి = పరుండఁగలఁడుగదా! ఏకాహం=ఒకదినము; జాగరిష్యతి=మేలుకొనఁగలఁడు.

ఈకుంభకర్ణుండు, ఆఱుమాసములు నిద్రపోవుచు, ఒకదినము మేలుకొనుచు నుండును. అని, తాత్పర్యము.

ఏకేనాహ్నా త్వసౌ వీరశ్చరన్ భూమిం బుభుక్షితః. ౨౯
వ్యాత్తాస్యో భక్షయేల్లోకాన్ సంక్రుద్ధఇవ పావకః

టీక॥ వీరః=పరాక్రమశాలియగు; అసౌ=ఈకుంభకర్ణుఁడు; ఏకేన= ఒకటియైన; అహ్నా=దినముచేత; బుభుక్షితః = ఆఁకలిగొన్నవాఁడై; వ్యాత్తాస్యః=తెఱవఁబడినముఖంబుగలవాఁడై; భూమిం=భూమిని; చరన్ =సంచరించుచు; సంక్రుద్ధః=కోపమునొందిన; పావకఇవ = అగ్నిహోత్రుఁడువలె; లోకాన్=జనములను; భక్షయేత్=భక్షించును.

వీఁడు ఒకడగు నీకుంభకర్ణుఁడు, ఆఱుమాసములకొకదినము నిద్రలేచి, యాఁకలిగొని నోరుతెఱచుకొని, భూమియందు సంచరించుచు, కోపించినట్టి యగ్నిహోత్రుండు దహించునట్లు, లోకంబుల భక్షింపఁగలఁడు. అని, బ్రహ్మదేవుఁడు, రావణునితోఁజెప్పెను.

అని, తాత్పర్యము.

సోసౌ వ్యసనమాపన్నః కుంభకర్ణమబోధయత్. ౩౦
త్వత్పరాక్రమభీతశ్చ రాజా సంప్రతి రావణః

టీక॥ సః=అట్టి; అసౌ = ఈ; రాజా=రాక్షసరాజుఁడగు; రావణః=రావణుఁడు; త్వత్పరాక్రమభీతశ్చ=నీపరాక్రమమువలనభయపడినవాఁడునై; వ్యసనం=దుఃఖమును; ఆపన్నః=పొందినవాఁడై; సంప్రతి = ఇప్పుడు; కుంభకర్ణం=కుంభకర్ణుని; అబోధయత = మేలుకొలిపెను.

రాక్షసరాజుండగు రావణుండు, నీపరాక్రమంబునకు భయపడిదుఃఖితుండై, నిద్రపోవుచున్న యీకుంభకర్ణుని, మేలుకొలిపెను. అని, తాత్పర్యము.

స ఏష నిర్గతో వీర శ్శిబిరా ద్భీమవిక్రమః. ౩౧
వానరాన్ భృశసంక్రుద్ధో భక్షయన్ పరిధావతి

టీక॥ వీరః=శూరుఁడును; భీమవిక్రమః = భయంకరమయిన పరాక్రమముగలవాఁడునగు; సః=అట్టి; ఏషః = ఈ కుంభకర్ణుఁడు; శిబిరాత్ =గృహమున

నుండి; నిర్గతః=వెడలినవారై; భృశసంక్రుద్ధాః=మిక్కిలియుఁగోపమునొందినవారై; వానరాన్=వానరులను; భక్షయన్=భక్షించువారై; పరిధావతి=పరుగెత్తును.

కాళ్లూరుండును భయంకరపరాక్రముండునగు నీకుంభకర్ణుఁడు, గృహంబుననుండి వెడలి, పరమక్రుద్ధుండై వానరులను భక్షించుటకై, వచ్చును. అని, తాత్పర్యము.

కుంభకర్ణం సమీక్ష్యైవ హరయో ఽద్య ప్రవిద్రుతాః. ౩౨
కథమేనం రణే క్రుద్ధం వారయిష్యంతి వానరాః

టీక॥ అద్య=ఇప్పుడు; హరయః=వానరులు; కుంభకర్ణం=కుంభకర్ణుని; సమీక్ష్యైవ=చూచినంతనే; ప్రవిద్రుతాః=పరుగెత్తినారు. వానరాః=వానరులు; రణే=యుద్ధమునందు; క్రుద్ధం=కోపించినట్టి; ఏనం=ఈకుంభకర్ణుని; కథం=ఎట్లు; వారయిష్యంతి=వారింపఁగలరు?

వానరులిప్పుడు, కుంభకర్ణునిఁజూచినంతనె భయంబునం బరుగెత్తుచున్నారే; ఇంక, వీరలు యుద్ధంబునఁ గుపితుండై యున్న యీకుంభకర్ణునెట్లు వారింపఁగలరు? అని, తాత్పర్యము.

ఉచ్యంతాం వానరాస్సర్వే యంత్రమేతత్సముచ్ఛ్రితమ్. ౩౩
ఇతి విజ్ఞాయ హరయో భవిష్యంతీహ నిర్భయాః

టీక॥ ఏతత్=ఇది; సముచ్ఛ్రితం=ఎత్తఁబడిన; యంత్రం=యంత్రము. ఇతి (అధ్యాహృతము)=అని; వానరాః=వానరులు; సర్వే=అందఱును; ఉచ్యంతాం=చెప్పఁబడుదురుగాక. ఇతి=ఇట్లు; విజ్ఞాయ=తెలిసికొని; హరయః=వానరులు; ఇహ=ఈవిషయమునందు; నిర్భయాః=భయములేనివారలు; భవిష్యంతి=కాఁగలరు.

“ఇది యొకయంత్రము, పైకెత్తఁబడినది” అని వానరులకుఁ జెప్పవలయును; వారలట్లు తెలిసికొని, నిర్భయులై యుందురు. అని, విభీషణుఁడు, రామునితోఁ జెప్పెను. అని, తాత్పర్యము.

విభీషణవచః శ్రుత్వా హేతుమత్సుముఖేరితమ్. ౩౪

ఉవాచ రాఘవో వా విర లం సేనాపతిం తదా

టీక॥ రాఘవః=రాముఁడు; హేతుమత్=మంచికార్యములుగలదియు; సుముఖేరితం=సుముఖముగాఁజెప్పఁబడినదియునగు; విభీషణవచః = విభీషణుని మాటను; శ్రుత్వా=విని; తదా=అప్పుడు; సేనాపతిం=సేనానాయకుండగు; నీలం=నీలుని గూర్చి; వాక్యం= మాటను; ఉవాచ=చెప్పెను.

రాముఁడు, విభీషణుడు సుముఖంబుతో యుక్తియుక్తంబుగాఁజెప్పినమాటను విని, వానరసేనానాయకుఁడగు నీలుఁజూచి, యిట్లని, చెప్పెను.

అని, తాత్పర్యము.

గచ్ఛ సర్వాణి సైన్యాని వ్యూహ్య తిష్ఠస్వ పావకే. ౩౫
ద్వారా ణ్యాదాయ లంకాయా శ్చర్యాశ్చా ప్యథ సంక్రమాన్

టీక॥ పావకే = అగ్నిహోత్రపుత్రుండవగు నీలుఁడా! త్వం(అధ్యాహృతము)=నీవు; సర్వాణి = సమస్తములయిన; సైన్యాని = సైన్యములను; వ్యూహ్య = వ్యూహములుగాఁజేసి; లంకాయాః=లంకయొక్క; ద్వారాణి=ద్వారములను; చర్యాశ్చాపి=చర్యాగృహములను; అథ=అంత; సంక్రమాన్=అనకట్టలను; ఆదాయ = ఆక్రమించి; తిష్ఠస్వ=ఉండుము.

అగ్నిహోత్రపుత్రుండవగు నీలుఁడా! నీవు సమస్తసైన్యంబులను వ్యూహములుగాఁదీర్చుకొని, లంకయందలి పుర ద్వారంబులను జర్యాగృహములను అనకట్టలను ఆక్రమించియుండుము.

అని, తాత్పర్యము.

శైలశృంగాణి వృక్షాంశ్చ శిలాశ్చా ప్యుపసంహర. ౩౬
తిష్ఠంతు వానరా స్సర్వే సాయుధా శ్శైలపాణయః

టీక॥ శైలశృంగాణి= పర్వతశిఖరములను; వృక్షాంశ్చ=వృక్షములను; శిలాశ్చాపి=ఱాళ్లను; ఉపసంహర=చేర్చుము. వానరాః=వానరులు; సర్వే=అందఱును; శైలపాణయః= పర్వతములు చేతులంగలవారలయి; సాయుధాః = ఆ




యుధములతోఁగూడినవారలయి; తిష్ఠంతు=ఉండురుగాక.

పర్వతశిఖరంబులనువృక్షంబులనురాళ్లను సేకరింపుము; వానరులందఱు, పర్వతంబులు మొదలగు నాయుధంబులను ధరియించియుందురుగాక. అని, రాముఁడు నీలునితోఁజెప్పెను. అని, తాత్పర్యము.

రాఘవేణ సమాదిష్టో నీలో హరిచమూపతిః. ౩౭
శశాస వానరానీకం యథావత్కపికుంజరః

టీక॥ హరిచమూపతిః= వానరసేనానాయకుఁడును; కపికుంజరః= వానరశ్రేష్ఠుఁడునగు, నీలః=నీలుఁడు; రాఘవేణ=రామునిచేత; సమాదిష్టః= ఆజ్ఞాపింపఁబడినవాఁడై; వానరానీకం= వానరసేనను; యథావత్= యథాక్రమముగా; శశాస=ఆజ్ఞాపించెను.

వానరోత్తముఁడును వానరసేనానాయకుఁడునగు నీలుండు, రాముని యాజ్ఞను శిరసావహించి, అప్రకారముగ, వానరసేన నాజ్ఞాపించెను.

అని, తాత్పర్యము.

తతో గవాక్షః శరభో హనుమానంగద స్తథా. ౩౮
శైలశృంగాణి శైలాభా గృహీత్వా ద్వార మభ్యయుః

టీక॥ తతః=అంతట; శైలాభాః=పర్వతముయొక్క కాంతివంటి కాంతిగలవారలగు; గవాక్షః=గవాక్షుఁడును; శరభః=శరభుఁడును; హనుమాన్=హనుమంతుండును; తథా=అట్లు; అంగదః= అంగదుఁడును; శైలశృంగాణి= పర్వతశిఖరములను; గృహీత్వా= తీసికొని; ద్వారం=ద్వారమునుగూర్చి; అభ్యయుః=పోయిరి.

అంతట, పర్వతాకారులగు గవాక్షుండును శరభుండును హనుమంతుండును అంగదుఁడును పర్వతశిఖరములను గ్రహించి, లంకాద్వారంబులనిరోధించిరి. అని, తాత్పర్యము.

రామవాక్య ముపశ్రుత్య హరయో జితకాశినః. ౩౯
పాదపై రార్దయన్ వీరా వానరాః పరవాహినీమ్




స ౬౧

టీక॥జితకాశినః = జయముచేఁ బ్రకాశించునట్టి;వానరాః = వానరులు; రామవాక్యం = రామునివాక్యమును; ఉపశ్రుత్య=విని;వీరాః= పరాక్రమశాలులగువానరులు; పరవాహినీం = శత్రుసైన్యమును;పాదపైః = వృక్షములచేత;ఆర్దయన్=పీడించిరి.

జయశీలురై తేజరిల్లుచుండువీరులగు వానరులు,రామునిమాటనువిని , వృక్షములుగొని,శత్రుసైన్యంబుల మర్దించిరి. అని,తాత్పర్యము.

తతో హరీణాం స దనీక ముగ్రం
రరాజ శైలోద్యతదీప్తహస్తమ్. ౪౦
గిరేస్సమీపానుగతం యథైవ
మహన్మహాంభోధరజాల ముగ్రమ్

టీక॥ తతః=అంత; హరీణాం=వానరులయొక్క ; శైలోద్యతదీప్తహస్తం=పట్టఁబడినపర్వతములుగల్గి ప్రకాశించుచున్నచేతులుగలదియు; ఉగ్రం=భయంకరమునగు; తత్=ఆ; అనీకం=సేన; గిరేః=పర్వతముయొక్క సమీపానుగతం=సమీపమునుబొందిన; మహత్=గొప్పదైన;ఉగ్రం= భయంకరమయిన; మహాంభోధరజాలంయథైవ=గొప్పమేఘసమూహమువలెనే; రరాజ=ప్రకాశించెను.

అంత , లంకాప్రాకారసమీపంబున,నానావిధపర్వతంబులు చేతులందాల్చియున్న,భయంకరంబగు నవ్వానరసేన, పర్వతసమీపంబుననుండుభయంకరంబగు మహామేఘసమూహంబు వలెఁ బ్రకాశించెను.

అని,తాత్పర్యము.

ఇత్యార్షే,శ్రీమద్రామాయణే, ఆదికావ్యే ౧౦
యుద్ధకాండే,ఏకషష్టితమస్సర్గః.
ఇది,స్పష్టార్థము.

ఇది,పరమార్థచంద్రికాఖ్యానంబగు,శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానంబునందు , యుద్ధకాండైకషష్టితమసర్గటీక ముగిసినది.

౸౭.

ద్వి ష ష్టి త మ స ర్గ ప్రా ర ం భః.

సతు రాక్షసశార్దూలో నిద్రామదసమాకులః
రాజమార్గం శ్రియా జుష్టం యయౌ విపులవిక్రమః. ౧

టీక॥ విపులవిక్రమః=అధికమయిన పరాక్రమముగల; సః=ఆ; రాక్షసశార్దూలస్తు= రాక్షసశ్రేష్ఠుండగుకుంభకర్ణుండును; నిద్రామదసమాకులః= నిదురకైపుచే వ్యాకులుండై; శ్రియా= కాంతితో; జుష్టం=కూడిన; రాజమార్గం=రాజమార్గమును; యయౌ= పొందెను.

మహాపరాక్రమశాలియగు రాక్షసోత్తముండైనయాకుంభకర్ణుండును కొంచెము నిదురకైపుచేతం, నానావిధకాంతులం దేజరిల్లుచున్న రాజమార్గంబు నొందెను. అని, తాత్పర్యము.

రాక్షసానాం సహస్రైశ్చ వృతః పరమ దుర్జయః
గృహేభ్యః పుష్పవర్షేణ కీర్యమాణ స్తదా యయౌ. ౨

టీక॥ పరమదుర్జయః=ఎంతమాత్రము జయింపనలవిగానివాఁడగు; సః (అధ్యాహృతము) = ఆకుంభకర్ణుఁడు; తదా = అప్పుడు; రాక్షసానాం= రాక్షసులయొక్క; సహస్రైశ్చ=వేలమందిచేత; వృతః=చుట్టఁబడినవాఁడై; గృహేభ్యః=ఇండ్లనుండి; పుష్పవర్షేణ= పుష్పవర్షముచేత; కీర్యమాణః=చల్లఁబడుచున్నవాఁడై; యయౌ=పోయెను.

యుద్ధంబున నెట్టివారికిని జయింపనలవిగానట్టికుంభకర్ణుండు, పెక్కువేలరాక్షసులచేఁ బరివృతుండై, వారల మేడలపైనుండి పుష్పవర్షంబు గురియింపఁ బేరోలగంబునం బోయెను.

అని, తాత్పర్యము.

స హేమజాలవితతం భానుభాస్వరదర్శనమ్
దదర్శ విపులం రమ్యం రాక్షసేంద్రనివేశనమ్. ౩

టీక॥సః=ఆకుంభకర్ణుఁడు; హేమజాలవితతం=బంగారుకిటికీలచేవ్యాపింపఁబడినదియు; భానుభాస్వరదర్శనం = సూర్యునివలెఁబ్రకాశించుచున్నయాకారముగలదియు;విపులం= విశాలమును;రమ్యం=సుందరమునగు; రాక్షసేంద్రనివేశనం = రాక్షసేశ్వరుండగురావణునిగృహమును;దదర్శ= చూచెను.

ఆకుంభకర్ణుఁడు , బంగారుకిటికీలతోనొప్పుచున్నదియు సూర్యమండలంబు భంగిఁబ్రకాశించుచున్నదియు విశాలంబును రమణీయంబునగు రాక్షసరాజురావణునిగృహంబునుజూచెను. అని, తాత్పర్యము.

స తత్తదా సూర్య ఇవాభ్రజాలం
ప్రవిశ్య రక్షోధిపతే ర్నివేశమ్
దదర్శ దూరేఽగ్రజ మాసనస్థం
స్వయంభువం శక్ర ఇవాసనస్థమ్. ౪

టీక॥సః = ఆకుంభకర్ణుఁడు;తదా=అప్పుడు;సూర్యః= సూర్యుఁడు;అభ్రజాలం ఇవ= మేఘసమూహమును వలె;తత్=ఆ;రక్షోధిపతేః= రాక్షసనాథుండగు రావణునియొక్క; నివేశనం=గృహమును;ప్రవిశ్య = చొచ్చి;శక్రః=ఇంద్రుఁడు; ఆసనస్థం=సింహాసనమునను్న;స్వయంభువమివ=బ్రహ్మదేవునివలె;దూరే=దూరమునందు;ఆసనస్థం=సింహాసనమునను్న;అగ్రజం=అన్నయగు రావణుని;దదర్శ=చూచెను.

ఆకుంభకర్ణుండప్పుడు, సూర్యుండు మేఘసమూహముం బ్రవేశించునట్లు రాక్షసరాజుండగు రావణుని గృహంబుఁబ్రవేశించి, దేవేంద్రుండు, ఆసనగతుండగు బ్రహ్మదేవుఁజూచునట్లు, దూరంబునసింహాసనగతుండగు రావణుం గాంచెను. అని, తాత్పర్యము.

భ్రాతుస్స భవనం గచ్ఛ న్రక్షోగణసమన్వితః
కుంభకర్ణః పదన్యాసై రకంపయత మేదినీమ్. ౫

టీక॥సః=ఆ;కుంభకర్ణః= కుంభకర్ణుఁడు; రక్షోగణసమన్వితః = రా

క్షససమూహముతోఁగూడినదగు; భ్రాతుః = అన్నయగు రావణుని యొక్క; భవనం=గృహమును; గచ్ఛన్ = పొందుచు; పదన్యాసైః = అడుగులుంచుట చేత; మేదినీం =భూమిని; అకంపయత్= వడంకునట్లు చేసెను.

ఆకుంభకర్ణుండు, రాక్షససమూహసంయుతుండగు రావణునిగృహంబుఁ బ్రవేశించునప్పుడు, అతనిపాదన్యాసంబులచే భూమి వడంకెను.

అని, తాత్పర్యము.

సోఽభిగమ్య గృహం భ్రాతుః కక్ష్యామభివిగాహ్య చ,
దదర్శోద్విగ్న మాసీనం విమానే పుష్పకే గురుమ్. ౬

టీ॥ సః=ఆకుంభకర్ణుఁడు; భ్రాతుః=రావణుని యొక్క; గృహం=ఇంటిని; అభిగమ్య=ప్రవేశించి; కక్ష్యాం=ద్వారమును; అభివిగాహ్య చ=దాఁటియు; ఉద్విగ్నం=దుఃఖితుఁడును; పుష్పకే=పుష్పకమను; విమానే=విమానమునందు; ఆసీనం = కూర్చుండినవాఁడును; గురుం= అన్నయగు రావణుని; దదర్శ=చూచెను.

ఆ కుంభకర్ణుండు, రావణునిగృహంబుఁ బ్రవేశించి, ద్వారమును దాఁటి, లోపలఁ బుష్పకవిమానంబున నాసీనుండును దుఃఖితుండునై యున్న యన్నం గాంచెను. అని, తాత్పర్యము.

అథ దృష్ట్వా దశగ్రీవః కుంభకర్ణ ముపస్థితమ్
తూర్ణ ముత్థాయ సంహృష్ట స్సన్నికర్ష ముపానయత్. ౭

టీ॥ అథ=అంత; దశగ్రీవః=రావణుఁడు; ఉపస్థితం=సమీపించిన; కుంభకర్ణం=కుంభకర్ణుని; దృష్ట్వా = చూచి; సంహృష్టః= సంతోషించినవాఁడై; తూర్ణం=శీఘ్రముగా; ఉత్థాయ=లేచి; సన్నికర్షం=సమీపమును; ఉపానయత్ =పొందించెను.

అంత, రావణుండు, కుంభకర్ణుం డువచ్చుటం జూచి, పరమసంతుష్టుండై శీఘ్రంబున, నాసనంబుననుండి లేచి, యతనిం గవుఁగిలించుకొని, యాసనముసమీపంబునఁ గూర్చికొనవచ్చెను.

అని, తాత్పర్యము.

అథాసీనస్య పర్యంకే కుంభకర్ణో మహాబలః
భ్రాతుర్వవందే చరణౌ కిం కృత్యమితి చాబ్రవీత్. ౮

టీక॥ అథ=అంత; మహాబలః= అధికమయినబలముగల; కుంభకర్ణః= కుంభకర్ణుఁడు; పర్యంకే= పాన్పునందు; ఆసీనస్య=కూరుచుండిన; భ్రాతుః= అన్నయొక్క; చరణౌ= పాదములను; వవందే= నమస్కరించెను. "కృత్యం కిం=పనియేమి" ఇతి=అని; అబ్రవీచ్చ= చెప్పెను.

అంత, రావణుండు, పర్యంకంబునంగూరుచుండినపిమ్మట, మహాబలుండగుకుంభకర్ణుఁడు, అన్న చరణంబులకునమస్కరించి, "ఏమికార్యము?" అని, యడిగెను.

అని, తాత్పర్యము.

ఉత్పత్య చైనం ముదితో రావణః పరిషస్వజే

టీక॥ రావణః=రావణుఁడు; ముదితః=సంతోషించినవాఁడై; ఉత్పత్య చ=లేచియు; ఏనం=ఈకుంభకర్ణుని; పరిషస్వజే=కౌఁగిలించెను.

రావణుండు, సంతుష్టుండై లేచి, కుంభకర్ణుని కౌఁగిలించుకొనెను.

అని, తాత్పర్యము.

స భ్రాత్రా సంపరిష్వక్తో యథావచ్చాభినందితః. ౯
కుంభకర్ణః శుభం దివ్యం ప్రతిపేదే వరాసనమ్

టీక॥ సః=ఆ; కుంభకర్ణః=కుంభకర్ణుఁడు; భ్రాత్రా=అన్నచేత; సంపరిష్వక్తః=కౌఁగిలింపఁబడినవాఁడై; యథావచ్చ=యథాక్రమముగ; అభినందితః=ప్రశంసింపఁబడినవాఁడై; శుభం=సుందరమును; దివ్యం=శ్రేష్ఠమునగు; వరాసనం=సింహాసనమును; ప్రతిపేదే= పొందెను.

ఆకుంభకర్ణుండు, రావణునిచేఁ గౌఁగిలింపఁబడి ప్రశంసింపఁబడినవాఁడై, సుందరంబును దివ్యంబునగు సింహాసనంబునారోహించెను.

అని, తాత్పర్యము.

స తదాసన మాశ్రిత్య కుంభకర్ణో మహాబలః. ౧౦
సంరక్తనయనః కోపాద్రావణం వాక్య మబ్రవీత్

టీక॥ మహాబలః=అధికమయినబలముగల; సః=ఆ; కుంభకర్ణః=కుంభకర్ణుఁడు; తదా=అప్పుడు; ఆసనం=ఆసనమును; ఆశ్రిత్య=పొంది; కోపాత్=కోపమువలన; సంరక్తనయనః=మిక్కిలియు నెఱ్ఱనైనకన్నులుగలవాఁడై; రావణం = రావణునిగూర్చి; వాక్యం=మాటను; అబ్రవీత్=చెప్పెను.

మహాబలుఁడగు నాకుంభకర్ణుండు, ఆసనగతుండై, కోపంబునఁగన్నుల నెఱ్ఱఁదనంబుగదుర, రావణుంజూచి, యీమాటం జెప్పెను.

అని, తాత్పర్యము.

కిమర్థ మహ మాదృత్య త్వయా రాజ న్విబోధితః. ౧౧

టీక॥ రాజన్=రాక్షసరాజుఁడవగు రావణుఁడా! అహం = నేను; త్వయా=నీచేత; ఆదృత్య=ఆదరించి; కిమర్థం=ఎందుకొఱకు; విబోధితః=మేలుకొలుపఁబడినాను.

రాక్షసరాజుండవగు రావణుఁడా! నీవు, నిద్రపోవుచున్ననన్ను, ఇంత, యత్నముతో, నేల లేపినావు?

అని, తాత్పర్యము.

శంస కస్మా ద్భయంతే స్తి కోద్య ప్రేతో భవిష్యతి

టీక॥ శంస=చెప్పుము. తే=నీకు; కస్మాత్=ఎవ్వనివలన; భయం = భయము; అస్తి=కలదు. కః= ఎవ్వఁడు ; అద్య=ఇప్పుడు; ప్రేతః= చచ్చినవాఁడు; భవిష్యతి=కాఁగలఁడు.

నీకిప్పు డెవ్వనివలన భయముగలిగినది? ఎవ్వఁడిప్పుడు మరణంబునొందను న్నాఁడు? చెప్పుము. అని, కుంభకర్ణుండు, రావణునితోఁ జెప్పెను.

అని, తాత్పర్యము.

భ్రాతరం రావణః క్రుద్ధం కుంభకర్ణ మవస్థితమ్. ౧౨
ఉద్వృత్తా పరివృత్తాభ్యాం నేత్రాభ్యాం వాక్య మబ్రవీత్

టీక॥ రావణః = రావణుఁడు; భ్రా[illegible] = తమ్ముఁడును; క్రుద్ధం = కోపించియున్నవాఁడును; అవస్థితం = నిశ్చితుఁడైయున్నవాఁడునగు; కుంభకర్ణం = కుంభకర్ణునిగూర్చి; ఈవృత్తా = కోంచెముగా నే; పరివృత్తాభ్యాం = తిరిగిన; నేత్రాభ్యాం = కన్నులతో; వాక్యం = [illegible]; అబ్రవీత్ = చెప్పెను.

రావణుఁడు, క్రుద్ధుండు నిశ్చితంబుగామాటలాడుచున్నవాఁడునగు తమ్మునిఁ గుంభకర్ణునిఁ జూచి, కొంచెముకోపంబునఁ గన్నులుదిరుగ, నిట్లని, చెప్పెను. అని, తాత్పర్యము.

అద్య తే సుమహాన్ కాల శ్శయానస్య మహాబల. ౧౩
సుఖిత స్త్వం నజానీషే మమ రామకృతం భయమ్

టీక॥ మహాబల = అధికమయినబలముగలకుంభకర్ణుఁడా! తే = నీవు; శయానస్య = పరుండియుండఁగా; అద్య = ఇప్పుడు; సుమహాన్ = మిక్కిలియు నధికమయిన; కాలః = కాలము; అసీత్ (అధ్యాహృతము) = ఆయెను. సుఖితః = సుఖమునొందిన; త్వం = నీవు; మమ = నాకు; రామకృతం = రామునిచేఁ జేయఁబడిన; భయం = భయమును; నజానీషే = తెలియకున్నావు.

మహాబలుండవగు కుంభకర్ణుఁడా! నీవు పరుండియిప్పటికి బహుకాలమయినది; కన్నులు, సుఖంబుగా నిద్రించుచుండువాఁడవు కావున, నాకు రామునివలనంగలిగినభయము నీకుఁ దెలియలేదు. అని, తాత్పర్యము.

ఏష దాశరథీ రామ స్సుగ్రీవసహితో బలీ. ౧౪
సముద్రం సబల స్తీర్త్వా మూలం నః పరికృంతతి

టీక॥ బలీ = బలవంతుఁడగు; దాశరథిః = దశరథపుత్రుఁడైన; ఏషః = ఈ రాముఁడు; సుగ్రీవసహితః = సుగ్రీవునితోఁ గూడినవాఁడై; సబలః = సేనతోఁగూడినవాఁడై; సముద్రం = సముద్రమును; తీర్త్వా = దాఁటి; నః = మనయొక్క; మూలం = వేఁటును; పరికృంతతి = ఛేదించుచున్నాఁడు.

బలవంతుండగు దశరథకుమారుండు రాముండు, సుగ్రీవునితోను వా

నరసేనలోనుంగూడి, సముద్రంబు దాఁటివచ్చి, మనలను సమూలంబుగాఖండించుచున్నాఁడు. అని, తాత్పర్యము.

హంత పశ్యస్వ లంకాయాం వనా న్యుపవనానిచ. ౧౫
సేతునా సుఖ మాగమ్య వానరైకార్ణవం కృతమ్

టీక॥ హంత = అయ్యో; లంకాయాం = లంకయందు; వనాని = అడవులను; ఉపవనానిచ = ఉద్యానవనములను; పశ్యస్వ = చూడుము; రామేణ (అధ్యాహృతము) = రామునిచేత; సేతునా = సేతువుచేత; సుఖం = సుఖముగా; ఆగమ్య = వచ్చి; సర్వం (అధ్యాహృతము) = అంతయు; వానరైకార్ణవం = వానరమయమయిన ఒకటె సముద్రముగా; కృతం = చేయఁబడినది.

లంకయందలివనంబుల నుపవనంబులఁజూడుము, రాముండుసముద్రంబునకు సేతువుఁగట్టుకొనివచ్చి, లంకయంతయు వానరమయము గావించియున్నాఁడు. అని, తాత్పర్యము.

యే రక్షసాం ముఖ్యతమా హతా స్తే వానరై ర్యుధి. ౧౬
వానరాణాం క్షయం యుద్ధే న పశ్యామి కదాచన

టీక॥ యే = ఎవ్వరు; రక్షసాం = రాక్షసులలో; ముఖ్యతమాః = మిక్కిలియునుత్తములో; తే = వారలు; యుధి = యుద్ధమునందు; వానరైః = వానరులచేత; హతాః = చంపఁబడినారు. యుద్ధే = యుద్ధమునందు; కదాచన = ఒకానొకప్పుడును; వానరాణాం = వానరులయొక్క; క్షయం = నాశమును; నపశ్యామి = చూడను.

మనరాక్షసులలో నుత్తములుగానుండువారలు, వానరులచే యుద్ధంబునసిహతులయిరి; నేను, యుద్ధంబున, ఒకప్పుడును, వానరవీరులలోనొక్కఁడేనిచచ్చుటఁజూడలేదు.

అని, తాత్పర్యము.

నచాపి వానరా యుద్ధే జితపూర్వాః కదాచన. ౧౭

టీక॥ వానరాః = వానరులు ; యు[illegible]
ద్ధే = యుద్ధమునందు; కదాచన = ఒక[illegible] యుద్ధంబునవొకప్పుడైనను
వొకప్పుడును; జితపూర్వాః [illegible] పజయమునొందినది లేదు.
న్నుజయింపఁబడినవారలనుస; న = కా[illegible], [illegible].

తదేతద్భయ ముత్పన్నం త్రాయస్వేమాం మహాబల
నాశయ త్వ మిమా నద్య తదర్థం బోధితో భవాన్. ౧౮

టీక॥ మహాబల = అధికమయినబలముగలకుంభకర్ణుఁడా! తత్ = అట్టి; ఏతత్ = ఈ; భయం = వెఱపు; ఉత్పన్నం = పుట్టినది. త్వం = నీవు; అద్య = ఇప్పుడు; ఇమాం = ఈలంకాపురిని; త్రాయస్వ = ర క్షింపుము. ఇమాన్ = ఈవానరులను; నాశయ = నశింపఁజేయుము. తదర్థం = అందుకొఱకు; భవాన్ = నీవు; బోధితః = మేలుకొలుపఁబడినావు.

మహాబలుండవగుకుంభకర్ణుఁడా! ఇట్టిభయముగలిగినది; నీవిప్పుడు, వానరులనందఱను వధించి, యీలంకాపట్టణమునుగాపాడుము; అందుకొఱకే నిన్ను నిద్రలేపినాము. అని, తాత్పర్యము.

సర్వక్షపితకోశం చ స త్వ మభ్యవపద్య మామ్
త్రాయస్వేమాం పురీం లంకాం బాలవృద్ధావశేషితామ్. ౧౯

టీక॥ సః = అట్టి; త్వం = నీవు; మాం = నన్ను; సర్వక్షపితకోశం = నాశమునొందింపఁబడినసమస్తధనముగలవానిఁగా; అభ్యవపద్య = ఎఱింగియు; బాలవృద్ధావశేషితాం = పిన్నవాండ్రనుముసలివాండ్రను శేషించినవారలుగాఁగల ; ఇమాం = ఈ; లంకాం = లంకయను; పురీం = పట్టణమును; త్రాయస్వ = రక్షింపుము.

నాబొక్కసమంతయు సెలవయినది; లంకయందలి మేటిరాక్షసులందఱు హతులయి, ఇప్పుడు బాలవృద్ధులుమాత్రము శేషించియున్నారు; ఈసంగతిదెలిసి, నీవు, ఇప్పుడు, లంకనురక్షింపుము. అని, తాత్పర్యము.

భ్రాతు రర్థే మహాబాహో కురు కర్మ సుదుష్కరమ్

టీక॥ మహాబాహో = పెద్దచేతులు గలకుంభకర్ణుఁడా! భ్రాతుః = అన్న యొక్క; అర్థే = కార్యమునిమిత్తము; సుదుష్కరం = చేయనలవిగాని; కర్మ = కార్యమును; కురు = చేయుము.

మహాబాహువుండవగు కుంభకర్ణుఁడా! నీయన్నకుఁగా, ఇతరులచే నలవిగాని యీకార్యమును, చేయుము. అని, తాత్పర్యము.

మన్త్రైవం నోక్తపూర్వో హి కచ్చిద్భ్రాతః పరంతప. ౨౦

టీక॥ పరంతప = శత్రువులఁదపింపఁజేయునట్టి; భ్రాతః = తమ్ముఁడా! త్వం (అధ్యాహృతము) = నీవు; మయా = నాచేత; ఏవం = ఇట్లు; ఉక్తపూర్వః = మున్నుచెప్పఁబడినవాఁడవు; నకచ్చిత్ = కావుగదా!

శత్రువులవధించువాఁడవగు కుంభకర్ణుఁడా! ఇట్లుచెప్పఁబడిన నేను నీతో నీప్రకారంబున చెప్పియున్నానా? అని, తాత్పర్యము.

త్వయ్యస్తిహి మమ స్నేహః పరా సంభావనా చ మే

టీక॥ త్వయితు = నీయందుమాత్రము; మమ = నాకు; స్నేహః = స్నేహము; అస్తి = కలదు. మే = నాకు; పరా = అధికమయిన; సంభావనాచ = గౌరవమును; అస్తి (అధ్యాహృతము) = కలదు.

నీయందుమాత్రమే, నాకెప్పుడును మిక్కిలియు స్నేహమును గౌరవంబును గలదు. అని, తాత్పర్యము.

దైవాసురేషు యుద్ధేషు బహుశో రాక్షసర్షభ. ౨౧
త్వయా దేవాః ప్రతివ్యూహ్య నిర్జితా శ్చాసురా యుధి

టీక॥ రాక్షసర్షభ = రాక్షసశ్రేష్ఠుఁడవగుకుంభకర్ణుఁడా! దేవాసురేషు = దేవాసురసంబంధులగు; యుద్ధేషు = యుద్ధములయందు; త్వయా = నీచేత; యుధి = యుద్ధమునందు; ప్రతివ్యూహ్య = ఎదిరించి; దేవాః = దేవతలును; అసురాశ్చ = అసురులును; నిర్జితాః = జయింపఁబడిరి.

రాక్షస శ్రేష్ఠుడ వగు కుంభకర్ణుండా! దేవాసురయుద్ధములందు, నీవుమున్ను, దేవతలను గలను, ఎదిరించి, యుందఱను గూడ జయించినావు.

అని, తాత్పర్యము.

తదేత త్సర్వ మాతిష్ఠ వీర్యం భీమవిక్రమ ॥ ౨౨
నహి తే సర్వభూతేషు దృశ్యతే సదృశో బలీ

టీక॥ భీమపరాక్రమ= భయంకరమయిన పరాక్రమముగల కుంభకర్ణుండా! తత్ = అట్టి; ఏతత్ = ఈ; వీర్యం= పరాక్రమమును; సర్వం= సమస్తమును; ఆతిష్ఠ= అవలంబింపుము. సర్వభూతేషు= సమస్తప్రాణులయందును; తే= నీకు; సదృశః= సమానుండైన; బలీ= బలవంతుండు; నదృశ్యతేహి = చూడంబడండు కదా!

భయంకరపరాక్రముండవగు కుంభకర్ణుండా! నీవా పరాక్రమమంతయు నవలంబింపుము; సమస్తప్రాణులయందును నీకుసరియయిన బలవంతుండెవ్వండును లేండు.

అని, తాత్పర్యము.

కురుష్వ మే ప్రియహితం మేత దుత్తమం
యథాప్రియం ప్రియరణ బాంధవప్రియ. ॥ ౨౩
స్వతేజసా విధమ సపత్నవాహినీం
శరద్ఘనం పవన ఇవోద్యతో మహాన్

టీక॥ ప్రియరణ= ఇష్టమయినయుద్ధముగలవాండవును; బాంధవప్రియ= బంధువులు ఇష్టులు గాంగలవాండవునగు, కుంభకర్ణుండా! మే= నాకు; ప్రియహితం= సంతోషకరంబును మేలుగలిగించునదియునగు; ఉత్తమం= శ్రేష్ఠమయిన; ఏతత్ =దీనిని; యథాప్రియం= సంతోషముగలుగునట్లుగా; కురుష్వ = చేయుము. ఉద్యతః= లేచినదియు; మహాన్= గొప్పదియునగు; పవనః= వాయువు; శరద్ఘనమివ= శరదృతువునందలి మేఘమునువలె; సపత్నవాహినీం= శత్రుసైన్యమును; స్వతేజసా= నీపరాక్రమముచేత; విధమ= తోలుము.

యుద్ధప్రియుఁడవు బంధువులయందధికప్రీతిగలవాఁడవునగు కుంభకర్ణుఁడా! నాకుఁ బ్రియంబును హితంబునగు నీయుత్తమకార్యంబు గావింపుము; మహావాయువు లేచి, శరన్మేఘంబులం బాఁదోలునట్లు, నీవు పరాక్రమంబు చే శత్రుసైన్యంబులం బాఱఁదోలుము. అని, రావణుండు, కుంభకర్ణునితోఁ జెప్పెను.

అని, తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
యుద్ధకాండే, ద్విషష్టితమస్సర్గః.
ఇది, స్పష్టార్థము.

ఇది, పరమార్థచంద్రికాఖ్యానంబగు, శ్రీమద్రామాయణాంధ్ర
వ్యాఖ్యానంబునందు, యుద్ధకాండద్విషష్టితమసర్గటీక,
ముగిసినది.

శ్రీః

త్రిషష్టితమసర్గప్రారంభః.

తస్య రాక్షసరాజస్య నిశమ్య పరిదేవితమ్
కుంభకర్ణో బభాషేదం వచనం ప్రజహాస చ. ౧

టీక॥ కుంభకర్ణః=కుంభకర్ణుఁడు; రాక్షసరాజస్య=రాక్షసనాథుఁడగు; తస్య=ఆరావణుని యొక్క; పరిదేవితం=రోదనమును; నిశమ్య=విని; ఇదం=ఈ; వచనం=మాటను; బభాష(బభాషే)=చెప్పెను. ప్రజహాస చ=నవ్వెను.

కుంభకర్ణుండు, రాక్షసరాజుండగు రావణుండు చెప్పినమాటలను విని, నవ్వి యీమాటం జెప్పెను.

అని, తాత్పర్యము.

దృష్టో దోషోహి యోస్మాభిః పురా మంత్రవినిర్ణయే

హి తే ష్వభిర క్తేన సోయమాసాదిత స్త్వయా

టీక॥ పు.రా=మున్ను;మంత్రవినిర్ణయే= ఆలోచనమునిశ్చయించుటయందు;అస్మాభిః=మనచేత;యః = ఏ;దోషోహి=దోషమె;దృష్టః= చూడఁబడినదో;సః=అట్టి;అయం= ఈదోషము;హితేషు = ఇష్టులయందు;అనభిర క్తేన=అస క్తిలేనట్టి;త్వయా = నీచేత;ఆసాదితః=పొందఁబడినది.

మన్ను, మనమాలోచనము సేయునప్పుడు, ఏదోషముగల గునః నిశ్చయించుకొంటిమో,నీప్రహితులము టనువిపకపోవుటవలన,ఇప్పుడాదోషము నెపొందినావు.అని, తాత్పర్యము.

శీఘ్రం ఖల్వ భ్యుపేతం త్వాం ఫలం పాపస్య కర్మణః
నిరయేష్వేవ పతనం యథా దుష్కృతకర్మణః. 3

టీక॥దుష్కృతకర్మణః=పాపము లయినకార్యములుగలవారలను;నిరయేష్వేవ=నరకములయందె; పతనంయథా=పడుటవలె;పాపస్య = పాపమయిన;కర్మణః=కార్యముయొక్క;ఫలం=ఫలము;త్వాం=నిన్ను;శీఘ్రం=శీఘ్రముగా;అభ్యుపేతంఖలు=పొందినదిగదా!

పాపకర్మలునరకపాతముఁబొందునట్లు,నీవు గావించినసీతాహరణరూపపాపకార్యము యొకర ఫలమును, శీఘ్రింబుగ నేపొందినావు.

అని, తాత్పర్యము.

ప్రథమం వై మహారాజ కృత్య మేత దచింతితమ్
కేవలం వీర్యదర్పేణ నానుబంధో విచారితః. ౪

టీక॥మహారాజ=మహారాజుఁడవగు రావణుఁడా!వీర్యదర్పేణ కేవలం=పరాక్రమగర్వముచేతనె;ఏతత్ =ఈ ; కృత్యం = సీతాపహరణరూపకార్యము;ప్రథమం వై = మొదటనె; అచింతితం= ఆలోచింపఁబడలేదు.అనుబంధః= దోషము;నవిచారితః = ఆలోచింపఁబడలేదు.

మహారాజుఁడవగు రావణుఁడా! నీవు , పరాక్రమగర్వంబున , సీతన

ప్రహరించుటకనుమున్నె, చకరుంగానా లోచింపకయే, గావించినాశ్వ; గూడా | శంబులనుగూడవిచారింపవలెనని.
అని, తాత్పర్యము.

యః పశ్చాత్పూర్వకార్యాణి కుర్యాదైశ్వర్యమాస్థితః
పూర్వం చోత్తరకార్యాణి న స వేద నయానయౌ. ౫

టీక॥ యః=ఎవ్వఁడు; ఐశ్వర్యం= దొరతనమును; ఆస్థితః = పొందినవాఁడై; పూర్వకార్యాణి = మొదటికార్యములను; పశ్చాత్ = వెనుకను; ఉత్తరకార్యాణి = వెనుకటి కార్యములను; పూర్వం చ = ముందును; కుర్యాత్=చేయునో; సః = అతఁడు; నయానయౌ = న్యాయాన్యాయములను; న వేద=ఎఱుంగఁడు.

ఏ రాజు, ముందు చేయవలసినకార్యములను వెనుకను, వెనుకఁ జేయవలసిన కార్యమును ముందును, జేయునో, అతండు, న్యాయాన్యాయంబులు దెలియనివాఁడు. అని, తాత్పర్యము.

దేశకాలవిహీనాని కర్మాణి విపరీతవత్
క్రియమాణాని నశ్యంతి హవీంష్యప్రయతేష్వివ. ౬

టీక॥ దేశకాలవిహీనాని=దేశకాలముచేత విడువఁబడిన; క్రియమాణాని=చేయఁబడుచున్న; కర్మాణి= కార్యములు; విపరీతవత్ =విపరీతకార్యములై; అప్రయతేషు = అపరిశుద్ధులయందు; హవీంషీవ= హవిస్సులువలె; నశ్యంతి=చెడుచున్నవి.

దేశకాలవిరుద్ధంబుగఁ జేయఁబడిన కార్యములువిపరీతంబులయి, అపరిశుద్ధులచే వేల్వఁబడినహవిస్సులవలె, వ్యర్థములగును. అని, తాత్పర్యము.

త్రయాణాం పంచధా యోగం కర్మణాం యః ప్రపశ్యతి
సచివైః సమయం కృత్వా స సమ్యగ్వర్తతే పథి. ౭

టీక॥ యః=ఎవ్వఁడు; సచివైః=మంత్రులతో; సమయం=సంకేతమును; కృత్వా=చేసి; త్రయాణాం=మూఁడైన; కర్మణాం= ఉత్తమమధ్యమాధమకా

గ్యములకు; పంచధా=కార్యములయారంభోపాయము, పురుషద్రవ్య సంపత్తు, దేశకాలవిభాగము, వినిపాతప్రతీకారము, కార్యసిద్ధి, ఈయయిదింటితో; యోగం=సంబంధమును; ప్రపశ్యతి=చూచునో; సః=అతండు; సఖ్యే=యోగ్యమయిన; పథి=మార్గమునందు; వర్తతే=ఉన్నాఁడు.

ఎవ్వండు, మంత్రులతోఁజక్కఁగా నాలోచించి, తానుబలిష్ఠుండై శత్రువు దుర్బలుండైయుండునప్పుడు గావింపవలసినయుద్ధంబును నుత్తమకర్మంబును, తానును శత్రువును సమానులయి యుండునప్పుడు చేయునట్టి సంధియను మధ్యమకర్మంబును, తానుదుర్బలుండై శత్రువు బలిష్ఠుండై యుండునప్పుడు గావించుదానంబను నధమ కర్మంబును, కర్మములయారంభోపాయము, పురుషద్రవ్యసంపత్తు, దేశకాలవిభాగము, విఘ్ననివారణము, కార్యసిద్ధిఅనునీయయిదింటితోఁబొసగించి, కార్యము సాధించునో, ఆరాజు, సమర్థుఁడు; సన్మార్గంబుననుండువాఁడు.

అని, తాత్పర్యము.

యథాగమంచ యో రాజా సమయం విచికీర్షతి

బుధ్యతే సచివాన్ బుద్ధ్యా సుహృదశ్చానుపశ్యతి ౮

టీక॥ యః=ఏ; రాజాచ=రాజును; యథాగమం=నీతిశాస్త్రమునతిక్రమింపక; సమయం=నిశ్చయమును; విచికీర్షతి=చేయఁగోరునో; బుద్ధ్యా=బుద్ధిచేత; సచివాన్=మంత్రులను; బుధ్యతే=ఎఱుంగునో; సుహృదశ్చ=స్నేహితులను; అనుపశ్యతి=చూచునో; సః(అధ్యాహృతము)=ఆరాజు; సఖ్యే, పథివర్తతే(అధ్యాహృతము)=యోగ్యమయిన మార్గంబునందున్నాఁడు.

ఎవ్వండు, మంత్రుల యభిప్రాయం బుఁజక్కఁగాఁదెలిసికొని, స్నేహితులతో నాలోచించి, నీతిశాస్త్రప్రకారము ననిశ్చయముఁజేయునో, ఆరాజు, సమర్థుండు. అని, తాత్పర్యము.

ధర్మ మర్థంచ కామంచ సర్వాన్వా రక్షసాం పతే

భజేత పురుషః కాలే త్రీణి ద్వంద్వాని వా పునః. ౯

టీక॥ రక్షసాం=రాక్షసులయొక్క; పతే=ప్రభుఁడవగు రావణుఁడా! పురుషః=పురుషుఁడు; ధర్మం= ధర్మమును; అర్థంచ=అర్థమును; కామం= కామమును; త్రీణి=మూఁడైన; ద్వంద్వానివా పునః=జంటలనుగాని; సర్వాణ్యా=అన్నిఁటినిగాని; కాలే= యుక్తకాలమునందు; భజేత = సేవింపవలయును.

రాక్షసేశ్వరుఁడవగు రావణుఁడా! పురుషుఁడు, శాస్త్రంబున విధింపఁబడియుండునట్లు, ప్రాతఃకాలంబున ధర్మమును, మధ్యాహ్నంబున నర్థంబును, సాయంకాలంబునఁ గామంబును సేవింపవలయును; లేక, ప్రాతఃకాలంబున ధర్మార్థంబులను, మధ్యాహ్నంబున నర్థధర్మంబులను, సాయంకాలంబునఁ గామార్థంబులను, ఇట్లొక్కొకకాలంబున రెండు రెండుగాఁగాని సేవింపవలయును; లేక, సాయంకాలంబుననైనను ధర్మార్థకామంబులను మూఁడింటిని సేవించునది. కామంబును మాత్రము సర్వకాలంబుల సేవించువాఁడధముండు.

అని, తాత్పర్యము.

త్రిషు చైతేషు యచ్ఛ్రేష్ఠం శ్రుత్వా తన్నావబుధ్యతే
రాజా వా రాజమాత్రో వా వ్యర్థం తస్య బహుశ్రుతమ్. ౧౦

టీక॥ యః=ఏ; రాజా వా=రాజుగాని; రాజమాత్రో వా = రాజంతటివాఁడుగాని; ఏతేషు=ఈ; త్రిషుచ= మూఁడు పక్షములందును; యత్ = ఏది; శ్రేష్ఠం=ఉత్తమమో; తత్ (అధ్యాహార్యం)= దాని; శ్రుత్వా=విని; నావబుధ్యతే=ఎఱుంగఁడో; తస్య= అతనియొక్క; బహుశ్రుతం= అధికమయిన శాస్త్రజ్ఞానము; వ్యర్థం= నిష్ప్రయోజనము.

ఎవ్వఁడు, రాజుగాని రాజంతటివాఁడుగాని, ఈమూఁడు పక్షములందునఉత్తమమగుదానిని వినియు నెఱుఁగఁడో, అతనిశాస్త్రజ్ఞానమంతయు వ్యర్థము. అని, తాత్పర్యము.

ఉపప్రదానం సాంత్వం వా భేదం కాలే చ విక్రమమ్
యోగం చ రక్షసాం శ్రేష్ఠ తావుభౌ చ నయానయౌ. ౧౧

స ౬ ౩

కాలేధర్మార్థ కామాన్యస్సమ్మంత్ర్య సచివైస్సహ
నిషేవే తాత్మవాన్ లోకేన సవ్యసన మాప్నుయాత్. ౧౨

టీక॥ రక్షసాం=రాక్షసులలో; శ్రేష్ఠ=ఉత్తముఁడవగు రావణుఁడా! ఆత్మవాన్=ధైర్యముగలవాఁడు; యః = ఎవ్వఁడు; కాలే=యుక్తకాలమునందు; సచివైస్సహ= మంత్రులతోఁగూడ; సమ్మంత్ర్య=చక్కఁగా నాలోచించి; కాలే= యుక్తకాలమునందు; ఉపప్రదానం= దానమును గాని; సాంత్వంవా=మంచి మాటచెప్పుటను గాని; భేదంవా=భేదమును గాని; విక్రమంచ=పరాక్రమమును గాని; యోగంచ= సముదాయమును గాని; తౌ=ఆ; నయానయౌ = న్యాయాన్యాయంబులను; ఉభౌచ=రెంటిని; ధర్మార్థకామాన్= ధర్మమును అర్థమును కామమును; నిషేవేత= సేవించునో; సః=అతఁడు; లోకే=లోకమునందు; వ్యసనం=దుఃఖమును; నాప్నుయాత్= పొందఁడు.

రాక్షసోత్తముఁడవగు రావణుఁడా! ధీరుండు, కాలంబున, మంత్రులతోఁ జక్కఁగా నాలోచించి, యుక్తకాలంబుల ధర్మార్థకామంబుల విడువక యాచరించుచు, శత్రుస్థితినిబట్టి, యతని యొద్దకుఁబోయి ధనము సమర్పించుటను గాని, మంచిమాటలు చెప్పుకొనుటను గాని, వారలలో వారలకు విరోధంబు పుట్టించుటను గాని, యుద్ధంబు సేయుటను గాని, ఈనాలుగుపాయంబులలో, రెంటిని మూటిని గాని, అయ్యైకాలంబులకుఁదగినట్లు గావించునో, అతనికి దుఃఖము గలుగదు. అని, తాత్పర్యము.

హితానుబంధ మాలోచ్య కార్యాకార్య మిహాత్మనః
రాజా సహార్థ తత్త్వజ్ఞైః సచివైస్సహ జీవతి. ౧౩

టీక॥ యః (అధ్యాహృతము)= ఏ; రాజా=రాజు ; అర్థతత్త్వజ్ఞైః= కార్యతత్త్వములఁదెలిసిన; సచివైస్సహ=మంత్రులతోఁగూడ; ఇహ=ఈవిషయమునందు; ఆత్మానం=తనయొక్క; హితానుబంధం= మేలుతో సంబంధము గలదానిని; కార్యాకార్యం=చేయఁదగినదానిని చేయఁదగనిదానిని; ఆలోచ్య-

స౬౩

ఆలోచించి ; నిషేవేత (అధ్యాహృతము)=సేవించునో; సః=ఆరాజు ; జీవతిహి=జీవించునుగదా!

ఏరాజు, కార్యతత్త్వంబు దెలిసినట్టి మంత్రులతో నేదిదనకు మేలుగలిగించునదో, ఏది కార్యమో, ఏదియకార్యమో, నీతినంతయుఁ జక్కఁగా నాలోచించి, యుక్తమయినదానిని మాత్రమె చేయునో, అతండు మాత్రము లోకంబున సుఖంబుగా జీవించును.

అని, తాత్పర్యము.

అనభిజ్ఞాయ శాస్త్రార్థాన్ పురుషాః పశుబుద్ధయః
ప్రాగల్భ్యాద్వక్తుమిచ్ఛంతి మంత్రేష్వభ్యంతరీకృతాః. ౧౪

టీ॥ పశుబుద్ధయః = పశువులయొక్క బుద్ధివంటిబుద్ధిగల; పురుషాః=పురుషులు; శాస్త్రార్థాన్ = నీతిశాస్త్రముయొక్క యర్థములను; అనభిజ్ఞాయ = తెలిసికొనక; మంత్రేషు=ఆలోచనలయందు; అభ్యంతరీకృతాః=చేర్చుకొనఁబడినవారలయి; ప్రాగల్భ్యాత్ = చమత్కారమువలన; వక్తుం = చెప్పుటకు; ఇచ్ఛంతి=కోరుచున్నారు.

పశువులవంటి పురుషులు, నీతిశాస్త్రార్థము కొంచెమేని దెలియనివారలయినను, రాజుమూఢుఁడగుటచే, నాలోచనసభయందుఁ బ్రవేశము గాంచినవారలయి, తమప్రగల్భతఁ జూపుచుఁ బ్రేలెదరు. అని, తాత్పర్యము.

అశాస్త్రవిదుషాం తేషాం నకార్య మహితం వచః
అర్థశాస్త్రానభిజ్ఞానాం విపులాం శ్రియ మిచ్ఛతామ్. ౧౫

టీ॥ అశాస్త్రవిదుషాం=శాస్త్రముఁ దెలియనివారలును; అర్థశాస్త్రానభిజ్ఞానాం = నీతిశాస్త్రము దెలియనివారలునగు; తేషాం=వారలయొక్క; అహితం = కీడుగలిగించునట్టి; వచః= మాట; విపులాం = అధికమయిన; శ్రియం=సంపదను; ఇచ్ఛతాం=కోరువారలకు ; నకార్యం = చేయఁదగినది కాదు.

కొంచెమేని శాస్త్రాభ్యాసము సేయనివారలును నీతిశాస్త్రము బొత్తిగాఁ దెలియనివారలునగువారలమాట, కీడుగ

దీగించును గావున, సంపదగోరువారలు దానినెంతమాత్రము చేయఁగూడదు. అని, తాత్పర్యము.

అహితంచ హితాకారం ధార్ష్ట్యా జ్జల్పంతి యే నరాః
అవేక్ష్య మంత్రబాహ్యాస్తే కర్తవ్యాః కృత్యదూషణాః. ౧౬

టీక॥ యే=ఏ; నరాః=మనుష్యులు; అహితంచ= కీడుగలిగించునట్టిదానిని; హితాకారం= హితముయొక్క యాకారమువంటి యాకారముగల దానిఁగా; ధార్ష్ట్యాత్= ప్రాగల్భ్యమువలన; జల్పంతి= పలుకుచున్నారో; కృత్యదూషణాః= కార్యముఁ జెఱుచునట్టి; తే= వారలు; అవేక్ష్య= పరీక్షించి; మంత్రబాహ్యాః= ఆలోచనకు వెలుపలనుండువారలుగా; కర్తవ్యాః= చేయఁదగినవారలు.

ఎవ్వరు, ప్రాగల్భ్యముచే, నహితమగుదాని, హితమువలెనే, పలుకుదురో, వారలు కార్యముఁజెఱుతురుగావున, రాజు వారలను, మున్నె పరీక్షించి, మంత్రసభనుండి గెంటింపవలయును. అని, తాత్పర్యము.

వినాశయంతో భర్తారం సహితాః శత్రుభిర్బుధైః
విపరీతాని కృత్యాని కారయంతీహ మంత్రిణః. ౧౭

టీక॥ ఇహ=ఇప్పుడు; మంత్రిణః= మంత్రులు; బుధైః= పండితులగు; శత్రుభిః= శత్రువులతో; సహితాః= చేరినవారలయి; భర్తారం= రాజును; వినాశయంతః= నశింపఁజేయువారలయి; విపరీతాని= విరుద్ధములయిన; కృత్యాని= కార్యములను; కారయంతి= చేయించెదరు.

మంత్రులు, ఉపాయజ్ఞులగు శత్రువులతోఁ జేరి, తమ రాజును జెఱచుటకై, యతనిచే విపరీతంబులగు కార్యంబులం జేయించెదరు. అని, తాత్పర్యము.

తాన్ భర్తా మిత్రసంకాశా నమిత్రాన్ మంత్రనిర్ణయే
వ్యవహారేణ జానీయా త్సచివా నుపసంహితాన్. ౧౮

టీక॥ భర్తా=రాజు; ఉపసంహితాః=లంచముదీసికొన్నవారలును; మిత్రసంకాశాః=స్నేహితులువలెనుండువారలును; అమిత్రాః=శత్రువులునగు; తాః=ఆ; సచివాః=మంత్రులను; మంత్రనిర్ణయే=మంత్రనిశ్చయమందు; వ్యవహారేణ=వ్యవహారముచేత; జానీయాత్=తెలిసికొనవలయును.

రాజు, అట్లుశత్రువులయొద్ద లంచముదీసికొనుట మొదలగువానిచే వారలకు వశవర్తులయితనకు మిత్రులుంబోలెనటించుచు, యథార్థంబున శత్రువులయియున్నయామంత్రులను, మంత్రకాలంబున, వారలవ్యవహారముచే దెలిసికొనవలయును.

అని, తాత్పర్యము.

చపలస్యేహ కృత్యాని సహసానుప్రధావతః
ఛిద్ర మన్యే ప్రపద్యంతే క్రౌంచస్య ఖమివ ద్విజాః. ౧౯

టీక॥ అన్యే=శత్రువులు; ఇహ=ఇప్పుడు; చపలస్య=చంచలుండును; సహసా=శీఘ్రమున; కృత్యాని=కార్యములను; అనుప్రధావతః=వెంబడించుచున్నవాడునగు రాజుయొక్క; ఛిద్రం=రంధ్రమును; ద్విజాః=పక్షులు; క్రౌంచస్య=క్రౌంచపర్వతముయొక్క; ఖమివ=రంధ్రమునువలె; ప్రపద్యంతే=పొందుచున్నారు.

పక్షులుకుమారస్వామిచే జేయంబడిన క్రౌంచపర్వతరంధ్రమును బొందునట్లు, రాజుచపలుండై శత్రువులయొద్ద లంచముదీసికొన్నదుర్మంత్రులు బోధించుకార్యములను, ఆలోచింపక శీఘ్రంబునంజేయునప్పుడు, శత్రువులు ఛిద్రంబుగనుంగొనిసాధింతురు. అని, తాత్పర్యము.

యోహి శత్రుమభిజ్ఞాయ నాత్మాన మభిరక్షతి
అవాప్నోతిహి సోనర్థాన్ స్థానాచ్చ వ్యవరోప్యతే. ౨౦

టీక॥ యోహి=ఏ రాజుమాత్రము; శత్రుం=శత్రువును; అభిజ్ఞాయ=తెలిసికొని; ఆత్మానం=తన్ను; నాభిరక్షతి=రక్షించుకొనఁడో; సః=ఆరాజు; అనర్థాన్=అపాయములను; అవాప్నోతిహి=పొందునుగదా! స్థానాచ్చ=స్థా

నంబుననుండియు; వ్యవరోప్యతే=తొల్గింపఁబడును.

ఏరాజు, శత్రుకార్యాంబులంజక్కఁగాఁదెలిసికొని, తన్నురక్షించుకొనఁడండునో, అతండు, అనర్థంబులఁబొందుటయెగాక, రాజ్యంబునుగూడఁబోఁగొట్టుకొనును. అని, తాత్పర్యము.

యదుక్త మిహ తే పూర్వం క్రియతా మనుజేనచ
తదేవ నోహితం కార్యం యదిచ్ఛసిచ తత్కురు. ౨౧

టీక॥ఇహ = ఈవిషయమునందు; తే=నీకు; అనుజేనచ=తమ్మునిచేతను; యత్=ఏది; ఉక్తం = చెప్పఁబడినదో; తత్(అధ్యాహృతము) = అది; క్రియతాం=చేయఁబడుఁగాక. తదేవ=అదియె; నః=మనకు; హితం=మేలుగలిగించునట్టి; కార్యం=పని; యత్=దేని; ఇచ్ఛసి=కోరుచున్నావో; తత్(అధ్యాహృతము)చ=దానిని; కురు=చేయుము.

ఈవిషయమునందు, మనతమ్ముఁడు విభీషణుండేమిచెప్పినాఁడో, దానింగావింపుము; అదేమనకిప్పుడుహితము; కాంక, నీకును ఏది తోఁచుచున్నదో, దానిఁజేయుము. అని, కుంభకర్ణుండు, రావణునితోఁజెప్పెను.

అని, తాత్పర్యము.

తత్తు శ్రుత్వా దశగ్రీవః కుంభకర్ణస్య భాషితమ్
భ్రుకుటీం చైవ సంచక్రే క్రుద్ధశ్చైన మభాషత. ౨౨

టీక॥దశగ్రీవః=రావణుఁడు; తత్=ఆ; కుంభకర్ణస్య=కుంభకర్ణునియొక్క; భాషితం=మాటను; శ్రుత్వా=విని; క్రుద్ధః=కోపముపొందినవాఁడై; భ్రుకుటీంచైవ=బొమముడిని; సంచక్రే=చేసెను. ఏనం=ఈకుంభకర్ణునిఁగూర్చి; అభాషతచ=పలికెను.

కుంభకర్ణుండు చెప్పినమాటనువిని, రావణుండు, కోపంబునొంది, మొగంబునబొమముడిపాటుగదుర . వతనింజూచి, యిట్లని, చెప్పెను.

అని, తాత్పర్యము.

మాన్యో గురు రివాచార్యః కిం మాం త్వ మనుశాససి

కిమేవం వాక్ఛ్రమం కృత్వా కాలే యుక్తం విధీయతామ్. ౨౩

టీ॥ త్వం = నీవు; మాన్యః = పూజింపఁదగినవాఁడవు; ఆచార్యః = ఆచారప్రవర్తకుండవు; గురుఃఇవ = గురువువలె; మాం = నన్ను; అనుశాససికిం = శిక్షించుచున్నావేమి? ఏవం = ఇట్లు; వాక్ఛ్రమం = మాటలశ్రమమును; కృత్వా = చేసి; కిం = ఏమిప్రయోజనము? కాలే = కాలమునందు; యుక్తం = తగినది; విధీయతాం = చేయఁబడుఁగాక.

కుంభకర్ణుఁడా ! నాకన్నఁజెన్నవాఁడవగునీవు, పూజనీయుండవును ఆచార్యప్రవర్తకుండవును గురువుపగిది, నన్ను శిక్షించుచున్నావేమి? ఈమాటలు చెప్పుటక్కఁ గేవలప్రయాసము ఫలముగాని చేతేమియుఁ బ్రయోజనము లేదు; ఇది నీతినాలోచించుటకుఁ గాలముగాదు; ఇప్పుడు చేయవలసిన పరాక్రమంబునవలంబింతము.

అని, తాత్పర్యము.

విభ్రమాచ్చిత్తమోహాద్వా బలవీర్యాశ్రయేణ వా
నాభిపన్నమిదానీం యద్వ్యర్థాస్తస్య పునః కథాః. ౨౪

టీ॥ విభ్రమాత్ = భ్రాంతివలనఁగాని, చిత్తమోహాద్వా = మనస్సుయొక్కయజ్ఞానమువలనఁగాని; బలవీర్యాశ్రయేణవా = బలపరాక్రమములయాశ్రయముచేతఁగాని; కృతం (= అధ్యాహృతము) చేయఁబడిన; యత్ = ఏకార్యము; ఇదానీం = ఇప్పుడు; నాభిపన్నం = విచారింపఁబడదో; పునః = మరల; తస్య = దానియొక్క; కథాః = చెప్పుటలు; వ్యర్థాః = నిష్ప్రయోజనములు.

భ్రాంతివలనఁగాని యజ్ఞానంబువలనఁగాని బలపరాక్రమంబులచేఁగలిగినగర్వంబువలనఁగాని యేదో చేసినాము; చేసినది యొప్పునుగాదు; దానిమాటిమాటికిఁ జెప్పుటవ్యర్థము.

అని, తాత్పర్యము.

అస్మిన్కాలేతు యద్యుక్తం తదిదానీం విధీయతామ్.
గతంతు నానుశోచంతి గతంతు గతమేవహి. ౨౫

టీ॥ అస్మిన్ = ఈ; కాలే = కాలమునందు; యత్ = ఏది; యుక్తం = తగినదో;

తత్తు=అదిమాత్రము; ఇదానీం=ఇప్పుడు; విధీయతాం=చేయఁబడుఁగాక. గతంతు=కడచినదానిగూర్చిమాత్రము; నానుశోచంతి=దుఃఖింపరు. గతంతు=కడచినదిమాత్రము; గతమేవహి=కడచినదేకదా!

ఈకాలమునందు, ఏదిచేయఁదగినదో, దానిమాత్రమె యిప్పుడుచేయుము; కడచినదానిం గూర్చి బుద్ధిమంతులు దుఃఖింపరు; పోయినది పోయినదే కాని మరలరాదు. అని, తాత్పర్యము.

మయ్యాపనయజం దోషం విక్రమేణ సమీకురు
యది ఖల్వస్తి మే స్నేహో విక్రమం వావగచ్ఛసి. ౨౬
యది వా కార్యమేతత్తే హృది కార్యతమం మతమ్

టీక॥ తే(అధ్యాహృతము)=నీకు; మే=నాకొఱకు, నాయందనుట; స్నేహః=చెలిమి; అస్తియది=కలదేని: (ఖలు అనునది వాక్యాలంకారార్థము)= విక్రమం=పరాక్రమమును; అవగచ్ఛసి వా(యది)=ఎఱుఁగుదువేని; ఏతత్=ఇది; తే=నీయొక్క; హృది=మనసునందు; కార్యతమం=ముఖ్యముగాచేయవలసినదిగా; మతంయది=తలంపఁబడినదగునేని; మమ=నాయొక్క; అపనయజం=అక్రమమువలనఁగలిగిన; దోషం=దోషమును; విక్రమేణ=పరాక్రమముచేత; సమీకురు=సరిచేయుము.

నీకునాయందు వాస్తవముగా స్నేహముకలదేని, పరాక్రమము నీకుతెలిసియుండునేని, ఇప్పుడు యుద్ధముచేయఁదగునని నీకుతోఁచునేని, నా యక్రమమువలనం గలిగినదోషమును, నీపరాక్రమంబున, తొలఁగింపుము.

అని, తాత్పర్యము.

స సుహృద్యో విపన్నార్థం దీనమభ్యవపద్యతే. ౨౭
స బంధుర్యోఽపనీతేషు సాహాయ్యాయోపకల్పతే

టీక॥ యః=ఏస్నేహితుఁడు; విపన్నార్థం=అపాయముపొందినప్రయోజనముగల; దీనం=దుఃఖితుండగువాని; అభ్యవపద్యతే=పొందుచున్నాఁడో; సః=అతఁడు; సుహృత్=స్నేహితుఁడు; యః=ఏబంధువు; అపనీతేషు=

నీతిదప్పిన వారివిషయమయి ; సాహాయ్యాయ=తోడుపాటుకొఱకు; ఉపకల్పతే=అగుచున్నాఁడో; సః=ఆతఁడు; బంధుః=బంధువు.

కార్యనాశమునొందిదీనుండైయుండువానికిసాహాయ్యము గావింపవచ్చు స్నేహితుండె స్నేహితుండు; నీతిదప్పి బాధపడుచుండు వారలకుసాహాయ్యము గావించుబంధువేబంధువు. అని, రావణుండు, కుంభకర్ణునితోఁజెప్పెను.

అని, తాత్పర్యము.

త మథైవం బ్రువాణం తు వచనం ధీరదారుణమ్. ౨౮
రుష్టోయ మితి విజ్ఞాయ శనైః శ్లక్ష్ణ మువాచ హ

టీక॥ అథ=అంత; సః(భ్రాతృహతము)=ఆకుంభకర్ణుఁడు; ఏవం=ఇట్లు ; ధీరదారుణం=ధైర్యముతోఁగూడినదియుభయంకరమునగు; వచనం=మాటను;బ్రువాణంతు=చెప్పుచునెయున్న ; తం=ఆరావణునిఁగూర్చి; "అయం=ఈతఁడు; రుష్టః=కోపమునొందినాఁడు;" ఇతి=అని; విజ్ఞాయ= తెలిసి; శనైః=మెల్లగా; శ్లక్ష్ణం= మృదువుగా; ఉవాచ=చెప్పెను.

అంతఁగుంభకర్ణుండు , ఇట్లుధీరముగాభయంకరముగాను వాదులాడుచున్నరావణునింజూచి, యీతఁడుకోపమునొందెనని తెలిసికొని, మెల్లఁగామృదువచనంబున, నట్లనియె.

అని, తాత్పర్యము.

అతీవ హి సమాలక్ష్య భ్రాతరం క్షుభితేంద్రియమ్. ౨౯
కుంభకర్ణః శనై ర్వాక్యం బభాషే పరిసాంత్వయన్

టీక॥ కుంభకర్ణః=కుంభకర్ణుఁడు; అతీవ=మిక్కిలియు; క్షుభితేంద్రియం = కలఁగినయింద్రియములుగల ; భ్రాతరం=అన్నను; సమాలక్ష్య=చూచి; శనైః = మెల్లఁగా; పరిసాంత్వయన్=ఓదార్చుచు; వాక్యం=మాటను; బభాషే=పలికెను,

కుంభకర్ణుండు, తనయన్నరావణుండు, మిక్కిలియుఁగుపితుండైయుండుటంజూచి.మెల్లగానతనినూరడించుచు,నిట్లని,చెప్పెను.అని, తాత్పర్యము.

అలం రాక్షసరాజేంద్ర సంతాప ముపపద్య తే. ౩౦
రోషంచ సంపరిత్యజ్య స్వస్థో భవితు మర్హసి

టీక॥ రాక్షసేంద్ర= రాక్షసరాజశ్రేష్ఠుండవగు రావణుఁడా! తే (త్వయా)=నీచేత; సంతాపం= పరితాపమును; ఉపపద్య=పొంది; అలం= చాలును. రోషంచ=సంతాపమును; సంపరిత్యజ్య=చక్కగా విడిచి; స్వస్థః = స్వాస్థ్యముగలవాఁడవు; భవితుం=అగుటకు; అర్హసి=తగుదువు.

రాక్షసరాజోత్తముఁడవగు రావణుఁడా! ఈపరితాపము వదలుము; కోపమునుంగూడఁబరిత్యజించి, స్వస్థుఁడవై యుండుము. అని, తాత్పర్యము.

నైతన్మనసి కర్తవ్యం మయి జీవతి పార్థివ. ౩౧
తమహం నాశయిష్యామి యత్కృతే పరితప్యసే

టీక॥ పార్థివ= రాక్షసరాజుఁడవగు రావణుఁడా; మయి= నేను; జీవతి= జీవించియుండఁగా; ఏతత్= ఇది; మనసి= మనసునందు; నకర్తవ్యం= చేయఁబడవలసినది లేదు. యత్కృతే= ఎవ్వనినిమిత్తమయి; పరితప్యసే= పరితపించుచున్నావో; తం= అతనిని; అహం= నేను; నాశయిష్యామి= నశింపఁజేసెదను.

రాక్షసరాజుండవగు రావణుఁడా! నేను బ్రతికియుండఁగా, నీవు, ఈదుఃఖమును మనసులో నుంచవలదు; ఎవ్వనినిమిత్తమయి నీవు పరితపించుచున్నావో, ఆరాముని, నేను వధించెదను.

అని, తాత్పర్యము.

అవశ్యంతు హితం వాచ్యం సర్వావస్థం మయా తవ. ౩౨
బంధుభావా దభిహితం భ్రాతృస్నేహాచ్చ పార్థివ

టీక॥ పార్థివ= రాక్షసనాథుండవగు రావణుఁడా! మయా= నాచేత; తవ= నీకు; సర్వావస్థం= (సప్తమ్యర్థమందు ద్వితీయ) సమస్తావస్థలయందును; అవశ్యంతు= అవశ్యముగానె; హితం= మేలుగలిగించుమాట; వాచ్యం= చెప్పఁదగినది; బంధుభావాత్= బంధువగుటవలన; భ్రాతృస్నేహాచ్చ= తోఁ

బుట్టువునందలిస్నేహమువలనను; అధి హితం=చెప్పఁబడినది.

రాక్షసరాజుండవగు రావణుఁడా! నేను నీకుఁదమ్ముఁడను బంధువుఁడను, సర్వావస్థలయందును, నీకవశ్యము హితము చెప్పవలసినదివిధి; కావున, ఈమాటం జెప్పితిని. అని, తాత్పర్యము.

సదృశం యత్తు కాలేఽస్మిన్ కర్తుం స్నిగ్ధేన బంధునా. 33
శత్రూణాం కదనం పశ్య క్రియమాణం మయా రణే

టీక॥స్నిగ్ధేన=స్నేహముగల ; బంధునా=బంధువుచేత;అస్మిన్=ఈ; కాలే=కాలమునందు;యత్తు=ఏదిమాత్రము;కర్తుం=చేయుటకు ; సదృశం=యుక్తమో ; తత్ (అధ్యాహృతము)=అది; మయా=నాచేత;రణే=యుద్ధమునందు; క్రియమాణం= చేయఁబడుచున్న;శత్రూణాం= శత్రువులయొక్క;కదనం=వధమును; పశ్య = చూడుము.

స్నేహముగలబంధువు , ఇట్టికాలమునందు,ఏదిచేయుటయుక్తమో, ఆకార్యమునుయథాశక్తిగావించెదను ; యుద్ధమునందు;శత్రువుల నందఱిం జంపెదఁజూడుము. అని, తాత్పర్యము.

అద్య పశ్య మహాబాహో మయా సమరమూర్ధని. 34
హతే రామే సహభ్రాత్రా ద్రవంతీం హరివాహినీమ్

టీక॥మహాబాహో = పెద్దచేతులుగల రావణుఁడా;అద్య=ఇప్పుడు; మయా=నాచేత;రామే = రాముఁడు; సమరమూర్ధని=యుద్ధాగ్రమునందు; భ్రాత్రాసహ=తమ్మునితోఁగూడ; హతే=చంపఁబడఁగా;ద్రవంతీం= పరుగెత్తుచున్న;హరివాహినీం = వానరసేనను;పశ్య=చూడుము.

మహాబాహుఁడవగు రావణుఁడా! ఇప్పుడు, నేను,యుద్ధంబున , రాముని లక్ష్మణునివధించి , వానరసేనయంతయుఁబాఱిపోవునట్లుగావించెదను;చూడుము. అని, తాత్పర్యము.

అద్య రామస్య తద్దృష్ట్వా మయానీతం రణాచ్ఛిరః. 35

సుఖీ భవ మహాబాహో సీతా భవతు దుఃఖితా

టీక॥మహాబాహో = పెద్దచేతులుగలరావణుఁడా! అద్య = ఇప్పుడు; రణాత్ = యుద్ధమునుండి; మయా = నాచేత; ఆనీతం = తేఁబడిన; రామస్య = రామునియొక్క; శిరః = తలను; దృష్ట్వా = చూచి; సుఖీ = సుఖముగలవాఁడవు; భవ = అగుము. సీతా = సీత; దుఃఖితా = దుఃఖముగలది; భవతు = అగుఁగాక.

మహాబాహుఁడవగు రావణుఁడా! ఇప్పుడు నేను యుద్ధంబునుండి రామునిశిరస్సు దెచ్చి నీకుఁ జూపెదను; నీవు దానిఁ జూచి సుఖితుండవగుము; సీతాదేవి దుఃఖంబునొందుఁగాక.

అని, తాత్పర్యము.

అద్య రామస్య పశ్యంతు నిధనం సుమహత్ప్రియమ్. ౩౬
లంకాయాం రాక్షసా స్సర్వే యే తే నిహతబాంధవాః

టీక॥అద్య = ఇప్పుడు; యే = ఎవ్వరు; నిహతబాంధవాః = చంపఁబడినబంధువులుగలవారలో; తే = ఆ; లంకాయాం = లంకయందలి; రాక్షసాః = రాక్షసులు; సర్వే = అందఱును; సుమహత్ = మిక్కిలియు గొప్పదగు; ప్రియం = సంతోషకరమయిన; రామస్య = రామునియొక్క; నిధనం = చావును; పశ్యంతు = చూతురుగాక.

లంకయందు, ఇదివఱకు యుద్ధంబున బంధువులం బోఁగొట్టుకొనియుండు రాక్షసులు, తమకుఁ బరమసంతోషకరమయిన రామమరణంబు నిప్పుడు చూతురు.

అని, తాత్పర్యము.

అద్య శోకపరీతానాం స్వబంధువధకారణాత్. ౩౭
శత్రో ర్యుధి వినాశేన కరోమ్యస్రప్రమార్జనమ్

టీక॥అద్య = ఇప్పుడు; స్వబంధువధకారణాత్ = తమబంధువులఁ జంపుటయనుకారణమువలన; శోకపరీతానాం = దుఃఖముచే వ్యాపింపఁబడినవారలకు; యుధి = యుద్ధమునందు; శత్రోః = శత్రువుయొక్క; వినాశేన = చావుచేత; అ

స్వప్రమార్జనం= కన్నీళ్ళు తుడుచుటను; కరోమి=చేసెదను.

ఇప్పుడు, యుద్ధంబునం దమబంధువులు చచ్చుటవలన దుఃఖితులయియుండు రాక్షసులకు, యుద్ధంబున శత్రువును వధించుటచేఁ గన్నీళ్ళు తుడిచి సంతోషంబు గలిగించెదను.

అని, తాత్పర్యము.

అద్య పర్వతసంకాశం ససూర్య మివ తోయదమ్. ౩౮
వికీర్ణం పశ్య సమరే సుగ్రీవం ప్లవగోత్తమమ్

టీక॥ అద్య=ఇప్పుడు; పర్వతసంకాశం=పర్వతముతో సమానుఁడును; ప్లవగోత్తమం=వానరశ్రేష్ఠుఁడును; సమరే=యుద్ధమునందు; ససూర్యం= సూర్యునితోఁగూడిన; తోయదమివ(స్థితం)= మేఘమువలెనున్నవాఁడును; వికీర్ణం నేలంబడినవాఁడునగు; సుగ్రీవం= సుగ్రీవుని; పశ్య=చూడుము.

ఇప్పుడు, పర్వతాకారుండును వానరోత్తముండునగు సుగ్రీవుఁడు, నెత్తుటం దోఁగుచు, సూర్యకాంతిసహితంబగు మేఘంబువలెఁ జూపట్టుచు, నేలంబడి యుండఁగలఁడు; చూడుము.

అని, తాత్పర్యము.

కథం త్వం రాక్షసై రేభి ర్మయా చ పరిరక్షితః. ౩౯
జిఘాంసుభి ర్దాశరథిం వధ్యసే త్వ మిహానఘ

టీక॥ అనఘ= పాపరహితుఁడవగు రావణుఁడా! త్వం=నీవు; దాశరథిం=రామునిని; జిఘాంసుభిః= చంపఁగోరుచున్న; ఏభిః=ఈ; రాక్షసైః = రాక్షసులచేతను; మయా చ= నాచేతను; పరిరక్షితః = రక్షింపఁబడినవాఁడవై; త్వం=నీవు; కథం = ఎట్లు; ఇహ=ఇప్పుడు; వధ్యసే= వధింపఁబడుదువు?

పాపరహితుండవగు రావణుఁడా! రాముని వధింపఁగోరుచుండు నీ రాక్షసులును నేనును రక్షించుచుండఁగా, నిన్నిప్పుడు రాముఁ డెట్లు వధింపఁగలఁడు?

అని, తాత్పర్యము.

అద్య పూర్వం హతే తేన మయి త్వాం హంతి రాఘవః. ౪౦

నాహమాత్మని సంతాపం గచ్ఛేయం రాక్షసాధిప

టీక॥ రాక్షసాధిప = రాక్షసరాజుండవగు రావణుండా! అద్య = ఇప్పుడు; మయి = నేను; తేన = ఆరాముని చేత; పూర్వం = మొదట; హతే = చంపబడఁగా; రాఘవః = రాముఁడు; త్వాం = నిన్ను; హంతి = వధించును. అహం = నేను; ఆత్మని = నావిషయమయి; సంతాపం = పరితాపమును; నగచ్ఛేయం = పొందను.

రాక్షసరాజుండవగు రావణుఁడా! రాముండునన్ను వధించియటుపిమ్మటనిన్నువధింపవలెను; నేనుబ్రతికియుండగా నిన్నెంతమాత్రమువధింపఁజాలడు; నావిషయమై నాకెంతమాత్రము పరితాపము లేదు. అని, తాత్పర్యము.

కామం త్విదానీ మపి మాం వ్యాదిశ త్వం పరంతప. ౪౧
నపరః ప్రేషణీయ స్తే యుద్ధాయా తులవిక్రమ

టీక॥ అతులవిక్రమ = సరిలేనిపరాక్రమముగలవాఁడవు; పరంతప = శత్రువులందపింపఁ జేయువాఁడవగు రావణుఁడా! ఇదానీమపి = ఇప్పుడే; మాం = నన్ను; కామం = యథేచ్ఛముగా; వ్యాదిశ = ఆజ్ఞాపింపుము; తే = నీకు; ప్రేషణీయః = పంపదగినవాఁడు; పరః = ఇతరుఁడు; న = లేఁడు.

సరిలేనిపరాక్రమముగలవాఁడవు శత్రువులందపింపజేయువాఁడవునగు రావణుఁడా. ఇప్పుడె నాకాజ్ఞ యొసంగుము; యుద్ధమునకుబంపఁదగినవాఁడు నాకన్ననితరుఁడెవ్వఁడును నీకుదొరకదు. అని, తాత్పర్యము.

అహ ముత్సాదయిష్యామి శత్రూంస్తవ మహాబల. ౪౨

టీక॥ మహాబల = అధికమయినబలముగలరావణుఁడా! అహం = నేను; తవ = నీయొక్క; శత్రూన్ = శత్రువులను; ఉత్సాదయిష్యామి = నశింపఁజేసెదను.

మహాబలశాలివగు రావణుఁడా! నీశత్రువులనందఱను నేనువధించెదను.

అని, తాత్పర్యము.

యదిశక్రో యది యమో యదిపావకమారుతౌ
తానహం యోధయిష్యామి కుబేరవరుణావపి. ౪౩

టీ॥శక్రో యది= ఇంద్రుండైనను; యమో యది=యముండైనను; పావకమారుతౌ యది= అగ్నిహోత్రుండును వాయువునైనను; కుబేరవరుణావపి= కుబేరుండును వరుణుండునైనను; అహం=నేను; తాన్=వారలను; యోధయిష్యామి=యుద్ధము చేయించెదను.

ఇంద్రుండుగాని యముండుగాని అగ్నివాయువులుగాని కుబేరవరుణులుగాని వచ్చినను వారలతోఁ గూడ నేను యుద్ధము గావించెదను. అని, తాత్పర్యము.

గిరిమాత్రశరీరస్య శితశూలధరస్య మే
నర్దతస్తీక్ష్ణదంష్ట్రస్య బిభియాత్ పురందరః. ౪౪

టీ॥గిరిమాత్రశరీరస్య=పర్వతమంతటి దేహముగలవాఁడను; శితశూలధరస్య=కఱకయిన శూలమును దాల్చినవాఁడను;తీక్ష్ణదంష్ట్రస్య=కఱకులయిన కోఱలుగలవాఁడను;నర్దతః = అఱచుచున్నవాఁడనగు ; మే = నాకు ; పురందరశ్చ=ఇంద్రుఁడును;బిభియాత్= భయపడును.

పర్వతాకారశరీరుండను తీక్ష్ణంబుల గుకోఱలుగలవాఁడనగు నేను, తీక్ష్ణమగు శూలము దాల్చి, సింహనాదంబుల సేయుచుఁ బోఁగా, దేవేంద్రుండుగూడ భయపడి పాఱిపోవును.
అని, తాత్పర్యము.

అథవా త్యక్తశస్త్రస్య మృద్నతస్తరసా రిపూన్
న మే ప్రతిముఖే స్థాతుం కశ్చిచ్ఛక్తో జిజీవిషుః. ౪౫

టీ॥అథవా=అటుగాకేని, త్యక్తశస్త్రస్య=విడువఁబడిన యాయుధము గలవాఁడను;తరసా=బలముచేత ; రిపూన్=శత్రువులను;మృద్నతః= వధించుచున్నవాఁడనగు; మే=నాయొక్క ; ప్రతిముఖే=కట్టెదుట; స్థాతుం= నిలుచుటకు; జిజీవిషుః= బ్రతుకఁగోరువాఁడు;కః= ఎవ్వఁడు;శక్తః=సమర్థుఁడగు

స్యాత్ =అగును.

అటుగాక, నేను, ఆయుధంబువిడిచి పట్టి బాహుబలంబుచే శత్రువులంబం ధుచుహరింపనేడ, బ్రతుకవలెననియుం డువాఁడెవ్వఁడునాయెదుట నిలువంగ లఁడు? అని, తాత్పర్యము.

నైవశక్త్యా న గదయా నాసినా నిశితై శ్శరైః
హస్తాభ్యా మేవ సంరబ్ధో హనిష్యామ్యపి వజ్రిణమ్. ౪౬

టీక॥ శక్త్యా = శక్తియను నాయుధముచేత; నైవ = కానేకాదు. గదయా=గదచేత; న=కాదు. అసినా = ఖడ్గముచేత; న=కాదు. నిశితైః=కఱకులయిన; శరైః=బాణముచేత; న(అధ్యాహృతము)=కాదు. సంరబ్ధః= కుపితుండనై; హస్తాభ్యామేవ= చేతులచేతనె; వజ్రిణమపి=ఇంద్రునింగూడ; హనిష్యామి=వధింతును.

నాకు, శక్తి, గద, ఖడ్గము, బాణములు, ఈయాయుధములేదియు నక్కఱలేదు; కోపంబుగల్గునేని, దేవేంద్రునైనను, చేతులచేతనేవధించివైతును.

అని, తాత్పర్యము.

యది మే ముష్టివేగం స రాఘవోద్య సహిష్యతే
తతః పాస్యంతి బాణౌఘా రుధిరం రాఘవస్య తు. ౪౭

టీక॥ సః=ఆ; రాఘవః = రాముఁడు; అద్య=ఇప్పుడు; మే=నాయొక్క; ముష్టివేగం=పిడికిటిపోటువేగమును; సహిష్యతేయది = సహించునేని; తతస్తు = అటుపిమ్మట; రాఘవస్య= రామునియొక్క; బాణౌఘాః = బాణసమూహములు; మే(అధ్యాహృతము)= నాయొక్క; రుధిరం=నెత్తురును; పాస్యంతి=త్రాఁగఁగలవు.

ఆరాముఁడు, నాపిడికిటిపోటునకు తాళునేని, యటుపిమ్మట, రామునిబాణములు నానెత్తురు త్రాఁగఁగలవు.

అని, తాత్పర్యము.

చింతయా బాధ్యసే రాజన్ కిమర్థం మయి తిష్ఠతి
సోహం శత్రువినాశాయ తవ నిర్యాతు ముద్యతః. ౪౮

టీక॥ రాజన్=రాక్షసరాజుండవగు రావణుఁడా! మయి=నేను; తిష్ఠతి=ఉండఁగా; కిమర్థం=ఎందుకొఱకు; చింతయా=దుఃఖముచేత; బాధ్యసే=బాధింపఁబడెదవు? సః=అట్టి; అహం=నేను; తవ=నీయొక్క; శత్రువినాశాయ=శత్రువుల నాశముకొఱకు; నిర్యాతుం=వెడలుటకు; ఉద్యతః=సిద్ధుఁడనై యున్నాను.

రావణుఁడా! నేనుండగా నీవేలయిట్లు దుఃఖపడుచున్నావు? నేను, నీశత్రువునువధించుటకై పోవుటకు సిద్ధుండనై యున్నాను. అని, తాత్పర్యము.

ముంచ రామా ద్భయం రాజన్ హనిష్యామీహ సంయుగే
రాఘవం లక్ష్మణంచైవ సుగ్రీవంచ మహాబలమ్. ౪౯

టీక॥ రాజన్= రాక్షసరాజుఁడవగు రావణుఁడా! రామాత్= రాముని వలన; భయం=భయమును; ముంచ=విడువుము. ఇహ= ఇప్పుడు; సంయుగే=యుద్ధమునందు; రాఘవం=రాముని; లక్ష్మణంచైవ=లక్ష్మణుని; మహాబలం=అధికమయినబలముగల; సుగ్రీవంచైవ=సుగ్రీవుని; హనిష్యామి = వధించెదను.

రావణుఁడా! రామునివలనిభయంబువిడువుము; నేనిప్పుడు, యుద్ధంబునందు, రామలక్ష్మణులను మహాబలశాలియగు సుగ్రీవుని, వధించివైచెదను.
అని, తాత్పర్యము.

హనుమంతంచ రక్షోఘ్నం లంకా యేన ప్రదీపితా
హరీంశ్చాపి హనిష్యామి సంయుగే సమవస్థితాన్. ౫౦

టీక॥ యేన=ఎవ్వనిచేత; లంకా=లంకాపట్టణము; ప్రదీపితా= దహింపఁబడినదో; తం(అధ్యాహృతము)=అట్టి; రక్షోఘ్నం= రాక్షసులంజంపినవాఁడైన; హనుమంతంచ=హనుమంతుని ; సంయుగే=యుద్ధమునందు ; సమవస్థితాన్=నిలిచియున్న; హరీంశ్చాపి=వానరులనుగూడ ; హనిష్యామి = వధించెదను.

మనలంకనుదహించిరాక్షసులనేకులంజంపినహనుమంతుండు మొదలుగా యుద్ధమునకువచ్చియున్నవానరులనందఱను వధించెదను. అని, తాత్పర్యము.

అసాధారణ మిచ్ఛామి తవ దాతుం మహద్యశః

టీక॥ తవ=నీకు; అసాధారణం = ఇతరులకు లేని; మహత్= గొప్పదగు; యశః=కీర్తిని; దాతుం=ఇచ్చుటకు ; ఇచ్ఛామి=కోరుచున్నాను.

మఱియెవ్వరికిఁ బొందనలవి హాయశస్సునీకు , గలుగునట్లుగావిందను.అని, తాత్పర్యము.

యదిచేంద్రాద్భయం రాజన్ యదివాపి స్వయంభువః. ౫౧

టీక॥ రాజన్= రాక్షసరాజుఁడవగు రావణుఁడా! భయం=భయము;ఇంద్రాచ్చయది = ఇంద్రునివలననైనను; స్వయంభువోయదివాపి= బ్రహ్మదేవునివలనను; తదపి(అధ్యాహృతము)=దానిఁగూడ; మోచయిష్యామి = విడిపించెదను.

రాక్షసరాజుఁడవగురావణుఁడా! ఇంద్రునివలనభయంబుగలిగినను బ్రహ్మదేవునివలనభయముగలిగినను , అన్నిటినిబోఁగొట్టెదను. అని, తాత్పర్యము.

అపిదేవాశ్శయిష్యంతే క్రుద్ధే మయి మహీతలే
యమంచ శమయిష్యామి భక్షయిష్యామి పావకమ్. ౫౨

టీక॥ మయి=నేను; క్రుద్ధే= కోపముఁబొందఁగా; దేవాఅపి= దేవతలుగూడ; మహీతలే=భూతలమునందు;శయిష్యంతే=పరుండుదురు. యమంచ= యమునిగూడ; శమయిష్యామి= శాంతిఁబొందించెదను; పావకం=అగ్నిని;భక్షయిష్యామి=భక్షింతును.

నేనుగోపమునొందినయెడలదేవతలుగూడనేలంబడిపోదురు;యమునింగూడవధింతును;అగ్నిహోత్రుంగూడభక్షింతును. అని, తాత్పర్యము.

ఆదిత్యం పాతయిష్యామి సనక్షత్రం మహీతలే
శతక్రతుం వధిష్యామి పాస్యామి వరుణాలయమ్. ౫౩

టీక॥సనక్షత్రం= నక్షత్రములతోఁ గూడిన; ఆదిత్యం=సూర్యుని ; మహీతలే=భూతలమునందు ; పాతయిష్యామి=పడఁద్రోసెదను. శతక్రతుం=ఇంద్రుని; వధిష్యామి=చంపెదను . వరుణాలయం= సముద్రమును ; పాస్యామి=తాఁగెదను.

సూర్యునినక్షత్రములను ఆకాశంబునుండి నేలంబడవేసెదను ; దేవేంద్రునివధించెదను ; సముద్రమునంతయుఁ దాఁగివేసెదను. అని, తాత్పర్యము.

పర్వతాం శ్చూర్ణయిష్యామి దారయిష్యామి మేదినీం

టీక॥ పర్వతాన్=పర్వతములను; చూర్ణయిష్యామి = పొడిగావించెదను. మేదినీం=భూమిని ; దారయిష్యామి=పగులఁగొట్టెదను.

పర్వతంబులను జూర్ణంబుగావించెదను; భూమినంతయుఁబగులఁగొట్టెదను. అని, తాత్పర్యము.

దీర్ఘకాలం ప్రసుప్తస్య కుంభకర్ణస్య విక్రమం. ౧౪
అద్య పశ్యంతు భూతాని భక్ష్యమాణాని సర్వశః

టీక॥అద్య=ఇప్పుడు ; భూతాని=భూతములు;సర్వశః=అన్నియు; భక్ష్యమాణాని= భక్షింపఁబడుచున్నవయి;దీర్ఘకాలం=దీర్ఘకాలము; ప్రసుప్తస్య=నిదురించియుండిన; కుంభకర్ణస్య=కుంభకర్ణునియొక్క; విక్రమం=పరాక్రమమును;పశ్యంతు= చూచునుగాక.

ఇప్పుడు,భూతములన్నియు, నాచే భక్షింపఁబడుచున్నవయి , బహుకాలముగా నిద్రపోవుచుండిన నాపరాక్రమమును జూచునుగాక.

అని, తాత్పర్యము.

నన్విదం త్రిదివం సర్వ మాహారస్య న పూర్యతే. ౧౫

టీక॥నను=ఓయి;ఇదం=ఈ ; త్రిదివం=మూఁడులోకములు;సర్వం = అం

తయు; ఆహారస్య=ఆహారమునకు ; సపూర్యతే=చాలదు.

ఈమూఁడుల ములను, నాకి కిది పూటయాహారమునకైచాలవు; ఇంకనాతో నెట్లు యుద్ధము చేయును? అని, తాత్పర్యము.

వధేన తే దాశరథే స్సుఖార్హః
సుఖం సమాహర్తు మహం వ్రజామి
నిహత్య రామం సహలక్ష్మణేన
ఖాదామి సర్వాన్ హరియూథముఖ్యాన్. ౫౬

టీక॥ సుఖార్హః=సుఖమనుభవింపఁదగినరావణుఁడా! అహం=నేను; దాశరథేః=రామునియొక్క; వధేన=చంపుటచేత; తే=నీకు; సుఖం=సుఖమును; సమాహర్తుం=కలుగఁజేయుటకు ; వ్రజామి=పోయెదను. రామం= రాముని; లక్ష్మణేనసహ=లక్ష్మణునితోఁ గూడ; నిహత్య = వధించి; హరియూథముఖ్యాన్=వానరసమూహములలో శ్రేష్ఠులయినవారలను; సర్వాన్= అందఱను; ఖాదామి=భక్షించెదను.

సుఖంబనుభవింపఁదగిన రావణుఁడా! నేననీకుసుఖంబుగలిగించుటకై రామునివధింపంబోవుచున్నాను ; రామలక్ష్మణులనవధించి, వానరోత్తములనందఱను యథేచ్ఛంభక్షించెదను.

అని, తాత్పర్యము.

రమస్వకామం పిబచాగ్ర్యవారుణీం
కురుష్వ కృత్యాని వినీయతాం జ్వరః
మయాద్య రామే గమితే యమక్షయం
చిరాయ సీతా వశగా భవిష్యతి. ౫౭


టీక॥ కామం=యథేచ్ఛగా ; రమస్వ=క్రీడింపుము. అగ్ర్యవారుణీం=శ్రేష్ఠమయినమద్యమును; పిబ=త్రాఁగుము. కృత్యాని=పనులను; కురుష్వ = చేయుము. జ్వరః=సంతాపము; వినీయతాం=నిగ్రహింపఁబడుఁగాక. అద్య= ఇప్పుడు; మయా=నాచేత; రామే = రాముఁడు; యమక్షయం=యమునిగృ

హమును; గమితే=పొందింపఁబడఁగా; సీతా=సీత; చిరాయ=బహుకాలము; వశగా; అధీనతనొందినది; భవిష్యతి = కాఁగలదు.

యథేచ్ఛగా సంతోషంబున క్రీడింపుము ; ఉత్తమమయినమద్యమును గ్రోలుము; పనులం జేసికొనుము; సంతాపమును విడువుము; నే నిప్పుడు రాముని వధించెదఁ గావున, సీతాదేవియుం బహుకాలము నీవశములో నుండఁగలదు. అని, కుంభకర్ణుండు, రావణునితోఁ జెప్పెను. అని, తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
యుద్ధకాండే, త్రిషష్టితమస్సర్గః.
ఇది, స్పష్టార్థము.

ఇది, పరమార్థచంద్రికాఖ్యానంబగు, శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానంబునందు, యుద్ధకాండత్రిషష్టితమసర్గటీక, ముగిసినది.



(౫౬)

చతుష్షష్టితమసర్గప్రారంభః.

తదుక్తమతికాయస్య బలినో బాహుశాలినః.
కుంభకర్ణస్య వచనం శ్రుత్వోవాచ మహోదరః. ౧

టీక॥మహోదరః= మహోదరుండు;అతికాయస్య = పెద్దశరీరముగలవాండును; బలినః = అధికమయినబలముగలవాండును; బాహుశాలినః= చేతులచేఁబ్రకాశించుచున్నవాండునగు ; కుంభకర్ణస్య = కుంభకర్ణునియొక్క; ఉక్తం=చెప్పఁబడిన; తత్=ఆ ; వచనం=మాటను ; శ్రుత్వా=విని; ఉవాచ=చెప్పెను.

మహోదరుండు, మహాకాయుండునుమహాబలుండును మహాబాహుండునగుకుంభకర్ణుండుచెప్పిన మాటనువిని, యిట్లని, బదులుచెప్పెను.

అని, తాత్పర్యము.

కుంభకర్ణ కులే జాతో ధృష్టః ప్రాకృతదర్శనః
అవలిప్తో నశక్నోషి కృత్యం సర్వత్ర వేదితుమ్. ౨

టీక ॥ కుంభకర్ణ = కుంభకర్ణుఁడా! కులే= ఉత్తమవంశమునందు;జాతః=పుట్టినవాఁడవు(అయినను) ధృష్టః= మోటుగాఁడవు. ప్రాకృతదర్శనః = క్షుద్రమయినబుద్ధిగలవాఁడవు. అవలిప్తః=గర్వితుండవు. సర్వత్ర=అన్నిటను; కృత్యం=కార్యమును; వేదితుం=ఎఱుంగుటకు; నశక్నోషి=శక్తుండవుగావు.

కుంభకర్ణుఁడా! నీవు, ఉత్తమకులంబునంబుట్టినవాఁడవైనను , మోటుగాఁడవు. అల్పబుద్ధివి , గర్వితుండవు కావున , ఏవిషయమునందును నీకుఁగార్యాకార్యము, తెలియదు.

అని, తాత్పర్యము.

నహి రాజా నజానీతే కుంభకర్ణ నయానయౌ
త్వంతు కైశోరకా ద్ధృష్టః కేవలం వక్తుమిచ్ఛసి.




టీక॥ కుంభకర్ణ = కుంభకర్ణుఁడా! రాజా = రావణుఁడు; నయానయా = న్యాయాన్యాయములను; నహి న జానీతే = తెలియక నేయుండలేదుగదా! త్వంతు = నీవుమాత్రము; శైశోరకాత్ = బాల్యమువలన; ధృష్టః = మోటుతనముగలవాఁడవై; కేవలం = వట్టిమాటను; వక్తుం = చెప్పటకు; ఇచ్ఛసి = కోరుచున్నావు.

కుంభకర్ణుఁడా! రాక్షసరాజుఁడగు రావణునకు, న్యాయాన్యాయములు తెలియకుండలేదు; నీవు బాలుండవుగావున, మోటుతనమున, నిట్లు వ్యర్థపుమాటలఁ బ్రేలెదవు.

అని, తాత్పర్యము.

స్థానం వృద్ధించ హానించ దేశకాలవిభాగవిత్
ఆత్మనశ్చ పరేషాంచ బుధ్యతే రాక్షసర్షభః. ౪

టీక॥ దేశకాలవిభాగవిత్ = దేశకాలములవిభాగముం దెలిసిన; రాక్షసర్షభః = రాక్షసరాజుఁడగు రావణుఁడు; ఆత్మనశ్చ = తనయొక్కయు; పరేషాంచ = శత్రువులయొక్కయు; స్థానం = సమతను; వృద్ధించ = వృద్ధిని; హానించ = హానిని; బుధ్యతే = ఎఱుఁగును.

రావణుండు, దేశకాలవిభాగములం దెలిసినవాఁడు కావున, తనయొక్కయు శత్రువులయొక్కయు, వృద్ధిక్షయములను సమముగా నుండుటను, బాగుగాఁ దెలిసినవాఁడు.

అని, తాత్పర్యము.

యత్త్వశక్యం బలవతా కర్తుం ప్రాకృతబుద్ధినా
అనుపాసితవృద్ధేన కః కుర్యాత్తాదృశం బుధః. ౫

టీక॥ యత్తు = ఏదిమాత్రము; బలవతా = బలముగలవాఁడును; ప్రాకృతబుద్ధినా = అల్పబుద్ధిగలవాఁడును; అనుపాసితవృద్ధేన = ఉపాసింపఁబడనివృద్ధులు గలవాఁడునగువానిచేత; కర్తుం = చేయుటకు; అశక్యం = అలవిగాదో; తాదృశం = అట్టిపనిని; బుధః = పండితుఁడు; కః = ఎవ్వఁడు; కుర్యాత్ = చేయును?

కేవలబలముమాత్రముగలిగి, అల్పబుద్ధియయి వృద్ధసేవచేయని నీయట్టి

వానికింకూడఁజేయరానిదని తోఁచునట్టి కార్యమును, బండితుండగు రావణుం డే ట్లుచేయును? అని, తాత్పర్యము.

యాంస్తు ధర్మార్థకామాం స్త్వం బ్రవీషి పృథగాశ్రయాన్
అనుబోద్ధుం స్వభావేన న హి లక్షణ మస్తి తే. ౬

టీక॥ త్వం(అధ్యాహృతము) = నీవు; యాన్=ఏ ; ధర్మార్థకామాన్= ధర్మార్థకామములను ; పృథగాశ్రయాన్= భిన్నఫలములుగలవానిఁగా ; బ్రవీషి = చెప్పుచున్నావో; తాన్(అధ్యాహృతము)తు=వానినిమాత్రము ; స్వభావేన=స్వభావముచేత; అనుబోద్ధుం= తెలిసికొనుటకు; తె-నీకు;లక్షణం= ప్రమాణము;నాస్తిహి=లేదుగదా!

నీవు, ధర్మార్థకామములకు, వేఱువేఱుగా ఫలములునియతముగాఁగల వు; అధర్మముగావించుటచేనిట్టి యాపదగలిగినదనిచెప్పినావే ; అట్లుధర్మార్థకామములకునియతమున్నవి యనుటకునీకుఁబ్రమాణమేమియున్నది? అని, తాత్పర్యము.

కర్మ చైవహి సర్వేషాం కారణానాం ప్రయోజకమ్
శ్రేయః పాపీయసాం చాత్ర ఫలం భవతి కర్మణామ్. ౭

టీక॥ సర్వేషాం= సమస్తమయిన; కారణానాంచ=ఫలములకును; కర్మైవ=కర్మమె; ప్రయోజకంహి = కారణముగదా! అత్ర=ఇందు; పాపీయసాం = పాపిష్ఠములయిన; కర్మణాంచ=కార్యములకును;శ్రేయః=మంచిదైన; ఫలం=ఫలము; భవతి = కలుగుచున్నది.

సమస్తఫలములకునుగర్మమె కారణము ; మంచికర్మముచేసినమంచిఫలమునుజెడుకర్మమునకుఁజెడుఫలమునుగలుగుననికదాచెప్పవలెను;అందు, చెడ్డకర్మములవలనమంచి ఫలములుగలుగుచున్నవి; మంచికర్మములవలనచెడుగలుగుచున్నది;కావుననట్లుచెప్పుట తగదు.అని, తాత్పర్యము.

నిశ్శ్రేయసఫలావేవ ధర్మార్థా వితరా వపి

అధర్మానర్థయోః ప్రాప్తిః ఫలంచ ప్రత్యవాయికమ్. ౮

టీక॥ ధర్మార్థౌ=ధర్మార్థములును; ఇతరావపి=అధర్మానర్థములును; నిశ్శ్రేయసఫలావేవ = శ్రేయస్సునుగలిగించునవియె. అధర్మానర్థయోః=అధర్మానర్థములయొక్కయు; ఫలంచ=సుఖమును; ప్రత్యవాయికం=దుఃఖమును; ప్రాప్తిః = పొందఁబడునవి.

ధర్మార్థములును అధర్మానర్థములును, అన్నియు శ్రేయస్సునే గలిగించునవి; అయితే అందు, అధర్మానర్థములమాత్రము, ఒకప్పుడు, దుఃఖమునుగూడఁగలిగించుటకలదు, ఇంతియకాని, వానికి దుఃఖమే ఫలమని చెప్పుట సరిగాదు. అని, తాత్పర్యము.

ఐహలౌకికపారత్రం కర్మ పుంభిర్నిషేవ్యతే
కర్మాణ్యపితు కల్యాణి లభతే కామమాస్థితః

టీక॥ పుంభిః=పురుషులచేత; ఐహలౌకికపారత్రం = ఈలోకమునకుఁ బనయోగించునదియు పరలోకమున కుపయోగించునదియునగు; కర్మ=కర్మము; నిషేవ్యతే= సేవింపఁబడుచున్నది. అపితు=అయితే; కామం= కామమును; ఆస్థితః=పొందినవాఁడు; కల్యాణి=మంగళకరములయిన; కర్మాణి= కర్మములను; లభతే=పొందును.

పురుషులు, ఈలోకమునకుపయోగించుకర్మములను పరలోకమునకుపయోగించుకర్మములను చేయుచున్నారు; కేవలకామము నవలంబించియుండువానికి కర్మములన్నియు నెరవేరి యీలోకంబున మిక్కిలి సుఖంబొసంగును. అని, తాత్పర్యము.

తత్ర క్లృప్తమిదం రాజ్ఞా హృది కార్యం మతంచ నః
శత్రౌహి సాహసం యత్స్యాత్కిమివాత్రాపనీయతామ్. ౧౦

టీక॥ తత్ర=అప్పుడు; ఇదం = ఈసీతాపహరణకార్యము; హృది=మనస్సునందు; క్లృప్తం=చేయఁబడినది. నః=మాకును; కార్యం=చేయఁదగినదిగా;

స ౬౪

మతం=సమ్మతమయినది. శత్రౌ= శత్రువిషయమునందు("హి"అనునది పాదపూరణార్థము);సాహసం= ఆలోచింపక చేసినది; యత్=ఏది;స్యాత్=అగునో; తత్(అధ్యాహృతము)= అట్టిది;కిం=ఏది;("ఇవ"అనునది పాదపూరణార్థము);అత్ర=ఇప్పుడు;అపనీయతాం= అక్రమము గాఁ జేయఁబడినది.

అప్పుడు, రాక్షసరాజుండగు రావణుండు, సీతనపహరింపవలెనని తలంచినాఁడను; మేమును అది చేయఁదగినదే యని సమ్మతించినాము;ఇట్లు , జరగియుండఁగా, ఇందు, శత్రువు విషయము యి రావణుండాలోచింపక చేసిన యక్రమమేమియున్నది? అని, తాత్పర్యము.

ఏకస్యైవాభియానే తు హేతుర్యః కథితస్త్వయా
తత్రాప్యనుపపన్నం తే వక్ష్యామి యదసాధు చ. ౧౧

టీక॥ ఏకస్యైవ= ఒక్కనియొక్కడే;అభియానే తు= యుద్ధమునకుఁబోవుటయందును; త్వయా=నీచేత;యః=ఏ; హేతుః=కారణము; ఉక్తః= చెప్పఁబడినదో; తత్రాపి = అందును; యత్ =ఏది;అనుపపన్నం = అయుక్తమును; అసాధు చ=అహితమునో;తత్(అధ్యాహృతము)=దాని; తే=నీకొఱకు; వక్ష్యామి=చెప్పెదను.

నీవొక్కఁడవె యుద్ధమునకుఁబోయెదనని చెప్పి, యందుకుఁ గారణంబులుగా నీపరాక్రమాదులనుగ్గడించితివే;అవూటుగూడ అయుక్తముగాను అసాధువుగానున్నది, చెప్పెదను వినుము.

అని, తాత్పర్యము.

యేన పూర్వం జనస్థానే బహవోఽతిబలా హతాః
రాక్షసా రాఘవం తం త్వం కథమేకో జయిష్యసి. ౧౨

టీక॥యేన=ఎవ్వనిచేత; పూర్వం=మున్ను;జనస్థానే= జనస్థానమునందు; అతిబలాః= అధికమయినబలముగల ; రాక్షసాః=రాక్షసులు;బహవః= పెక్కండ్రు;హతాః= చంపఁబడినారో; తం=అట్టి;రాఘవం=రాముని;త్వం=నీవు;ఏకః=ఒక్కఁడవు;కథం=ఎట్లు ; జయిష్యసి=జయింపఁగలవు?

ఎవ్వండు మున్ను, జనస్థానంబునందే, మహాబలశాలులగు రాక్షసులం బెక్కండ్రవధించెనో, అట్టిరాముని నీవు క్కండవెట్లు జయింపంగలవు? అని, తాత్పర్యము.

యే పురా నిర్జితా స్తేన జనస్థానే మహౌజసః
రాక్షసాం స్తాన్ పురే సర్వాన్ భీతా నద్యాపి పశ్యసి. ౧౩

టీక॥ మహౌజసః= అధికమయినపరాక్రమముగల; యే=ఏరాక్షసులు; తేన=ఆ రాముని చేత; జనస్థానే=జనస్థానమునందు; పురా=మున్ను; నిర్జితాః= జయింపఁబడినారో; తాన్=ఆ; రాక్షసాన్=రాక్షసులను; సర్వాన్=అందఱను; పురే= పట్టణమునందు; అద్యాపి=ఇప్పుడును; భీతాన్=భయపడినవారలనుగా; పశ్యసి=చూడఁగలవు.

మున్ను రామునిచేజనస్థానంబున జయింపఁబడినమహాపరాక్రమశాలులగు రాక్షసులందఱునిప్పటికిని, రాముని పేరు చెప్పినను భయపడుచున్నారు చూడుము. అని, తాత్పర్యము.

తం సింహ మివ సంక్రుద్ధం రామం దశరథాత్మజమ్
సర్పం సుప్త మివాబుధ్య ప్రబోధయితు మిచ్ఛసి. ౧౪

టీక॥ సంక్రుద్ధం= కోపమునొందిన; సింహమివ(స్థితం) = సింహమువలెనున్న; తం=ఆ; దశరథాత్మజం=దశరథమహారాజుకొడుకైనరాముని; అబుధ్య= ఎఱుంగక; సుప్తం=నిదురించిన; సర్పమివ= సర్పమునువలె; ప్రబోధయితుం=మేలుకొలుపుటకు; ఇచ్ఛసి= కోరుచున్నావు.

కుపితంబగు సింహంబువలె దుర్ధర్షుండైనదశరథపుత్రుండగు రాముని సంగతిదెలియక, నిదురించినసర్పమునులేపునట్లు, అతనిపైకిఁబోఁబూనుచున్నావు. అని, తాత్పర్యము.

జ్వలంతం తేజసా నిత్యం క్రోధేనచ దురాసదమ్
కస్త్వం మృత్యు మివాసహ్య మాసాదయితు మర్హతి. ౧౫

టీక॥ నిత్యం = ఎల్లప్పుడును; తేజసా=కాంతిచేత; జ్వలంతః=ప్రకాశించుచున్నవాడును; క్రోధేన=కోపముచేత; దురాసదం=చేనకనలవిగానివాడును; మృత్యుం=మృత్యువువలె ; అసహ్యం= సహింపరానివాడునగు; తం=ఆరామునిని; కః=ఎవ్వడు; ఆసాదయితుం=సమీపించుటకు;అర్హతి = తగును?

ఎల్లప్పుడును దివ్యతేజంబున వెలుంగుచున్నవాడును గోపంబున దుర్ధర్షణంబగుమృత్యువుంబోలె, చేజిచూడనలవిగానివాడునగునారామునిసమీపంబునకు,ఎవ్వడుపోగలుగును?

అని, తాత్పర్యము.

సంశయస్థ మిదం సర్వం శత్రోః ప్రతిసమాసనే
ఏకస్య గమనం తత్ర నహి మే రోచతే భృశమ్. ౧౬

టీక॥ శత్రోః= శత్రువయినరామునియొక్క; ప్రతిసమాసనే=ఎదురుగా నిలుచుటయందు; ఇదం=ఈసైన్యము; సర్వం=అంతయు; సంశయస్థం=సందేహమునను న్నది. తత్ర=అందు; ఏకస్య=ఒకనియొక్క; గమనం= పోవుట; మే=నాకు; భృశం= ఎంతమాత్రము; నరోచతే=రుచింపదు.

రామునియెదుటనిలిచినదో; ఈమనరాక్షససైన్య మంతయుఁ బ్రాణసంశయమునొందును; అట్లుండఁగా,ఒకఁడుయుద్ధమునకుఁబోవుట నాకెంతమాత్రమునమ్మతముగాదు.

అని,తాత్పర్యము.

హీనార్థస్తు సమృద్ధార్థం కో రిపుం ప్రాకృతం యథా
నిశ్చిత్య జీవితత్యాగే వశ మానేతు మిచ్ఛతి. ౧౭

టీక॥ హీనార్థః=విడువఁబడినప్రయోజనముగల; కః=ఎవ్వఁడు ; సుసమృద్ధార్థం=మిక్కిలియసమృద్ధమయినప్రయోజనముగల; రిపుం= శత్రువును; ప్రాకృతంయథా=అల్పునివలె; నిశ్చిత్య=నిశ్చయించి;జీవితత్యాగే=ప్రాణత్యాగమునిమిత్తమయి ; వశం=అధీనతను; ఆనేతుం=పొందించుటకు;ఇచ్ఛతి=కోరును?

ఎవ్వఁడు, తానుదుర్బలుండైయుం

డునప్పుడు, మహాబలుండగుశత్రువున, అల్పుఁడుగానెంచి, సరకుసేయక, యతని పైకిఁబోయి, ప్రాణములుపోఁగొట్టుకొనును. అని, తాత్పర్యము.

యస్య నాస్తి మనుష్యేషు సదృశో రాక్షసోత్తమ
కథ మాశంససే యోద్ధుం తుల్యేనేంద్రవివస్వతోః. ౧౮

టీక॥ రాక్షసోత్తమ = రాక్షసశ్రేష్ఠుఁడా! యస్య = ఎవ్వనికి; సదృశః = సరియయినవాఁడు; మనుష్యేషు = మనుష్యులయందు; నాస్తి = లేఁడో; తేన (అధ్యాహృతము) = అట్టి; ఇంద్రవివస్వతోః = ఇంద్రసూర్యులకు; తుల్యేన = సమానుఁడగువానితో; యోద్ధుం = పోరుటకు; కథం = ఎట్లు; ఆశంససే = కోరుచున్నావు?

రాక్షసశ్రేష్ఠుఁడవగు కుంభకర్ణుఁడా! ఎవ్వండు, సమస్తమనుష్యులకన్నను, అధికుఁడో, అట్టి దేవేంద్రునికిని సూర్యునకును సమానుఁడైన రామునితో నీవొక్కఁడవెట్లు యుద్ధముసేయఁగోరెదవు? అని, మహోదరుఁడు, కుంభకర్ణునితోఁ జెప్పెను. అని, తాత్పర్యము.

ఏవ ముక్త్వాతు సంక్రుద్ధః కుంభకర్ణం మహోదరః
ఉవాచ రక్షసాం మధ్యే రావణం లోకరావణమ్. ౧౯

టీక॥ మహోదరః = మహోదరుఁడు; సంక్రుద్ధః = కుపితుండై; కుంభకర్ణం = కుంభకర్ణునిఁగూర్చి; ఏవం = ఇట్లు; ఉక్త్వాతు = చెప్పినంతనె; రక్షసాం = రాక్షసులయొక్క; మధ్యే = నడుమనందు; లోకరావణం = లోకములనేడ్పించునట్టి; రావణం = రావణునిఁగూర్చి; ఉవాచ = చెప్పెను.

మహోదరుఁడు, ఈప్రకారంబునఁ గుపితుండై కుంభకర్ణునితోఁ జెప్పి, యంతట రాక్షసమధ్యంబున, లోకరావణుండగు రావణునింగూర్చి, యిట్లని, చెప్పెను. అని, తాత్పర్యము.

లబ్ధ్వా పునస్త్వాం వైదేహీం కిమర్థం సంప్రజల్పసి

యదీచ్ఛసి తదా సీతా వశగా తే భవిష్యతి. ౨౦

టీక॥ త్వం=నీవు; వైదేహీం= సీతాదేవిని; లబ్ధ్వా=పొంది; పునః = మఱల; కిమర్థం=ఎందుకొఱకు ; సంప్రజల్పసి=ఎక్కువగా మాటలాడుచున్నావు? ఇచ్ఛసియది=కోరుదువేని; తదా= అప్పుడు; సీతా=సీతాదేవి; తే=నీకు; వశగా= అధీనతనొందినది; భవిష్యతి = కాఁగలదు.

నీవు, సీతాదేవిని పొందియు , మఱల నెందుకు , ఊరక మాటలాడుచున్నావు? నీవు పొందఁగోరుదువో అప్పుడె, నీకు సీత వశ్యురాలగును.

అని, తాత్పర్యము.

దృష్టః కశ్చి దుపాయో మే సీతోపస్థానకారకః
రుచిరశ్చే త్త్వయా బుద్ధ్యా రాక్షసేశ్వర తం శృణు. ౨౧

టీక॥ రాక్షసేశ్వర=రాక్షసరాజుండవగు రావణుఁడా ! సీతోపస్థానకారకః=సీతను పొందుటను జేయునట్టి; కశ్చిత్=ఒకానొక; ఉపాయః = ఉపాయము; మే(మయా)=నాచేత; దృష్టః= చూడఁబడినది; త్వయా = నీదైన; బుద్ధ్యా=బుద్ధిచేత; రుచిరశ్చేత్ = మనోహరమగునేని; తం=దాని; శృణు = వినుము.

రాక్షసరాజుఁడవగు రావణుఁడా! సీతవశ్యయగునట్లు నాకొకయుపాయము దోఁచుచున్నది ; నీకదిరుచించునేని, వినుము; చెప్పెదను. అని, తాత్పర్యము.

అహం ద్విజిహ్వ స్సంహ్రాదీ కుంభకర్ణో వితర్దనః
పంచ రామవధాయైతే నిర్యాంత్విత్యవఘోషయ. ౨౨

టీక॥ అహం=నేను; ద్విజిహ్వః= ద్విజిహ్వుండును; సంహ్రాదీ = సంహ్రాదియు; కుంభకర్ణః= కుంభకర్ణుండును; వితర్దనః=వితర్దనుండును; ఏతే= ఈ; పంచ=ఐదుగురమును; రామవధాయ=రామునిచంపుటకొఱకు; నిర్యాంతు= వెడలుదురుగాక; ఇతి=అని ; అవఘోషయ=చాటింపుము.

నేనును, ద్విజిహ్వుండును, సంహ్రాదియు, కుంభకర్ణుండును, వితర్దనుండును, మేమయిదుగురమును, రాముని వధంబునకై పోవలయునని చాటింపుము. అని, తాత్పర్యము.

తతో గత్వా వయం యుద్ధం దాస్యామ స్తస్య యత్నతః
జేష్యామో యది తే శత్రూ న్నోపాయైః కించిదస్తి నః. ౨౩

టీక॥ తతః = అంత; వయం = మేము; గత్వా = పోయి; యత్నతః = ప్రయత్నమువలన; తస్య = ఆరామునకు; యుద్ధం = యుద్ధమును; దాస్యామః = ఇచ్చెదము. తే = నీయొక్క; శత్రూన్ = శత్రువులను; జేష్యామో యది = జయింతుమేని; ఉపాయైః = ఉపాయములచేత; నః = మనకు; కించిత్ = కొంచెమేని; నాస్తి = లేదు.

అంత, మేముపోయి, యథాశక్తి రామునితో యుద్ధముగావించెదము; మేము, రామలక్ష్మణులను జయింతుమేని, యిప్పటికి మనకేయుపాయము లతోను గార్యములేదు.

అని, తాత్పర్యము.

అథ జీవతి నశ్శత్రు ర్వయం చ కృతసంయుగాః
తత స్తదభిపత్స్యామో మనసా యత్సమీక్షితమ్. ౨౪

టీక॥ అథ = ఇంక; నః = మనయొక్క; శత్రుః = శత్రువయిన రాముడు; జీవతి = బ్రతికియుండును; వయంచ = మేమును; కృతసంయుగాః = చేయఁబడినయుద్ధముగలవారలము. తతః = అంత; మనసా = మనస్సుచేత; యత్ = ఏది; సమీక్షితం = చూడఁబడినదో; తత్ = దాని; అభిపత్స్యామః = పొందెదము.

ఒకవేళ మేముయుద్ధముచేసినను, రాముండుదుర్జయుండై జీవించియుండునేని, మనమిప్పుడు, ఆలోచించు విధంబునఁగావింతము.

అని, తాత్పర్యము.

వయం యుద్ధా దిహైష్యామో రుధిరేణ సముక్షితాః
విదార్య స్వతనుం బాణై రామనామాంకితైః శితైః. ౨౫

టీక॥ వయం= మేము; స్వతనుం= మా దేహమును; బాణైః = బాణముల చేత; విదార్య=భేదించుకొని ; రుధిరేణ=నెత్తురు చేత; సముక్షితాః= తడుప బడినవారలమయి ; రామనామాంకైః=రాముని పేరుచే గుర్తు వేయబడిన; శరైః=బాణములతో; యుద్ధాత్= యుద్ధముననుండి; ఇహ= ఇచ్చటికి; ఏష్యామః=వచ్చెదము.

మేము, బాణములచే శరీరమంతయు గాయము చేసికొని నెత్తురుగారి, రామనామాంకితములైన బాణములతోగూడ, యుద్ధంబుననుండి, యిచ్చటికి వచ్చెదము.

అని, తాత్పర్యము.

భక్షితో రాఘవోస్మాభి ర్లక్ష్మణశ్చేతి వాదినః
తవ పాదౌ గ్రహీష్యామ స్త్వంనః కామం ప్రపూరయ. ౨౭

టీక॥ వయం (అధ్యాహృతము)= మేము; అస్మాభిః=మా చేత; రాఘవః= రాముడును; లక్ష్మణశ్చ=లక్ష్మణుడును; భక్షితః= భక్షింపబడినాడు. ఇతి=అని; వాదినః = చెప్పుచున్నవారలమయి; తవ=నీయొక్క; పాదౌ= పాదములను; గ్రహీష్యామః = పట్టుకొనెదము. త్వం=నీవు; నః=మాయొక్క; కామం=కోరికను; ప్రపూరయ= నిండజేయుము.

మేము "రాముని లక్ష్మణుని భక్షించి వేసినాము", అని, చెప్పుచు [illegible] ము లకు నమస్కరించెదము; అప్పుడు నీవు, సంతోషించి, మాకపరిమితబహుమానం [illegible]లొసంగుము. అని, తాత్పర్యము.

తతో వఘోషయ పురే గజస్కంధేన పార్థివ
హతో రామం స్సహ భ్రాత్రా ససైన్య ఇతి సర్వతః. ౨౮

టీక॥ పార్థివ= రాక్షసరాజుడవగు రావణుడా!, తతః= అంత; గజస్కంధేన=ఏనుగుమూపుచేత, ఏనుంగుమూపునొందిన పురుషుని చేత ; "ససైన్యః = సైన్యముతోగూడిన; రామః=రాముడు; భ్రాత్రాసహ = తమ్మునితోగూడ; హతః=చంపబడినాడు" ఇతి=అని; పురే=పట్టణమునందు; స

నేనును, ద్విజిప...ఆవఘోషయ = ...దియుc, గుంభకర్ణ... నుందున ...సరాజుండవగు రావణుఁడా! ...నీవు, ఒకరాక్షసుని ఏనుంగుపై నెక్కించి, "రాముండును లక్ష్మణుండును వానరులును వధింపఁబడిరి" అని, పట్టణంబంతయుఁ చాటింపుము.

అని, తాత్పర్యము.

ప్రీతో నామ తతో భూత్వా భృత్యానాం త్వ మరిందమ
భోగాంశ్చ పరివారాంశ్చ కామాంశ్చ వసు దాపయ. ౭౦

టీక॥ అరిందమ= శత్రువులనడంగద్రొక్కినట్టి రావణుఁడా! త్వం=నీవు; తతః=అంత; ప్రీతో నామ= సంతోషించినవాఁడువలెc; భూత్వా=అయి; భృత్యానాం=పనివాండ్రకు; భోగాంశ్చ= ఉపభోగద్రవ్యములను; పరివారాంశ్చ=పరిచారకులను; కామాంశ్చ=కోరిన...పదార్థములను; వసు=ధనము ...; దాపయ=ఇప్పింపుము.

శత్రువులనడంగద్రొక్కినట్టి రావణుఁడా! నీవంత సంతోషించినట్లు, భృత్యులకుఁ యథేష్టముగా, భోగ్యపదార్థములను దాసదాసీపరిజనంబులకును మఱియు ననేకములయిన యమూల్యపదార్థములను, ధనంబులను, ఒసంగుము.

అని, తాత్పర్యము.

తతో మాల్యాని వాసాంసి వీరాణా మనులేపనమ్
పేయంచ బహు యోధేభ్యః స్వయంచ ముదితః పిబ. ౭౧

టీక॥ తతః=అంత; యోధేభ్యః=భటులకొఱకు; మాల్యాని=పుష్పమాలికలను; వాసాంసి=వస్త్రములను; వీరాణాం=వీరులయొక్క, వీరులకుఁదగిన యట్టి; అనులేపనం=మైపూఁతను; బహు=అధికమయిన; పేయంచ=మద్యమును; దాపయ (అధ్యాహృతము) = ఇప్పింపుము. స్వయంచ=నీవును; ముదితః = సంతోషించినవాఁడవై; పిబ= త్రాగుము.

అంత, నీవు, భటులకు, పుష్పమాలికలను వస్త్రములను వీరానులేపనంబులు మద్యంబును అధికముగా నొసంగుము; నీవును సంతోషంబునం ద్రాగుము.

అని, తాత్పర్యము.

తతో౽స్మిన్ బహుళీభూతే కౌలీనే సర్వతో గతే
భక్షితః ససుహృద్రామో రాక్షసై రితి విశ్రుతే. ౩౦
ప్రవిశ్యా శ్వాస్య చాపి త్వం సీతాం రహసి సాంత్వయ
ధనధాన్యైశ్చ కామైశ్చ రత్నైశ్చైనాం ప్రలోభయ. ౩౧ ౬౦

టీక॥ తతః=అంత; "రాక్షసైః = రాక్షసుల చేత; ససుహృత్ = స్నేహితులతోఁగూడిన; రామః= రాముఁడు; భక్షితః=భక్షింపఁబడినాఁడు" ఇతి=అని యెడు; అస్మిన్=ఈ; కౌలీనే=లోకవాదము; బహుళీభూతే=అధికమయిన; సర్వతః=అంతటను; గతే=పొందినదై; విశ్రుతే=ప్రసిద్ధినొందఁగా; త్వం= నీవు; ప్రవిశ్య=పొంది; సీతాం=సీతను; ఆశ్వాస్య చాపి=ఊఱడించియు; రహసి=రహస్యమునందు; సాంత్వయ=మంచిమాటలం జెప్పుము; ధనధాన్యైశ్చ= ధనముల చేతను ధాన్యముల చేతను; కామైశ్చ=కోరఁబడు పదార్థముల చేతను; రత్నైశ్చ=మణుల చేతను; ఏనాం=ఈసీతను; ప్రలోభయ = మోసపుచ్చుము.

అంత, "రాక్షసులు రామలక్ష్మణుల భక్షించిరి" అనెడు నీ లోకవార్త పట్టణమంతయు వ్యాపించి ప్రసిద్ధినొందిన పిమ్మట, నీవు, సీతయొద్దకుఁబోయి, ఆబిడకుఁబతివియోగంబువలనం గలిగిన దుఃఖంబు దీర్చి, మంచిమాటలం దేర్చి, ధనధాన్యంబులను ఉత్తమ పదార్థములను రత్నంబులను, ఆబిడ మనస్సును వశ్యము జేసికొనుము.

అని, తాత్పర్యము.

అనయోపధయా రాజన్ భయశోకానుబంధయా
అకామా త్వద్వశం సీతా నష్టనాథా గమిష్యతి. ౩౨

టీక॥ రాజన్= రాక్షసరాజుఁడవగు రావణుఁడా! భయశోకానుబంధయా=భయముతోను దుఃఖముతోను సంబంధముగల; అనయా= … ఉపధయా= కపటోపాయముచే; అకామా=కోరికలేనిది (అయినను)= నష్టనాథా=నశించిన పెనిమిటిగల; సీతా= సీత; త్వద్వశం=నీయధీనతను; గమిష్యతి=పొందఁగలదు.

రాక్షసరాజుఁడవగు రావణుఁడా!

పాయంబున, సీతకుభయదుః | లేకున్నను, నీయునాథుండు లేమింజేసి భీతి
నేనును కలిగింతునని, అదియునుగోరిక | చేనీకువశ్యయగును. అని, తాత్పర్యము.
దియుం.

నుం రమణీయం హి భర్తారం వినష్ట మవగమ్య సా
నైరాశ్యా త్స్త్రీలఘుత్వాచ్చ త్వద్వశం ప్రతిపత్స్యతే. ౩౩

టీ॥ సా=ఆసీత; రమణీయం=సుందరుండైన; భర్తారం=పెనిమిటిని; వినష్టం=నశించినవానింగాc; అవగమ్య=తెలిసికొని; నైరాశ్యాత్=ఆశలేకుండుటవలనను; స్త్రీలఘుత్వాచ్చ=స్త్రీచాపలమువలనను; త్వద్వశం=నీయధీనతను; ప్రతిపత్స్యతే=పొందcగలదు.

ఆసీత; రమణీయాకారుండగు తన భర్తరాముండు మృతిcబొందినాcడని తలంచి, యింకవేరెయాశలేకపోవుటవలనను, స్త్రీలస్వభావంబునగుచాపలముగలవారగుటవలనను, నీయధీనయగును. అని, తాత్పర్యము.

సా పురా సుఖసంవృద్ధా సుఖార్హా దుఃఖకర్శితా
త్వయ్యధీనం సుఖం జ్ఞాత్వా సర్వథోపగమిష్యతి. ౩౪

టీక॥ పురా=మున్ను; సుఖసంవృద్ధా=సుఖముగాcబెరిగినదియు; సుఖార్హా=సుఖమునకుcదగినదియు; దుఃఖకర్శితా=దుఃఖముచేcగృశింపcజేయcబడినదియునగు; సా=ఆసీత; సుఖం=సుఖమును; త్వయి=నీయందు; అధీనం=ఉన్నదానిగా; జ్ఞాత్వా=తెలిసికొని; సర్వథా=అన్నివిధములచేతను; ఉపగమిష్యతి=పొందcగలదు.

ఆసీత, మున్ను సుఖముగాcబెరిcగినదియు సుఖార్హయు, బహుదుఃఖములచేగాసిపొందినదియుంగావున, ఇంకదనకుసుఖముగలుగుటనీయధీనమనితెలిసి, యన్నివిధంబులను, నిన్నాశ్రయించును. అని, తాత్పర్యము.

ఏతత్సుసీతం మమ దర్శనేన
రామం హి దృష్ట్వైవ భవే దసత్తః

ఇహైవ తే సేత్స్యతి మోత్సుకో భూ
మహాన్ నయుద్ధేన సుఖస్య లాభః. ౩౫

టీక॥ఏతత్=ఇది; మమ = నాయొక్క; దర్శనేన = బుద్ధిచేత ; సునిశ్చితం = చక్కఁగా నిర్ణయింపఁబడినది. రామం = రాముని; దృష్ట్వైవ = చూచినతనే; అనర్థః = అపాయము; భవేద్ధి = కలుగును గదా! ఇహైవ = ఇక్కడనే; తే = నీకు; సేత్స్యతి = సిద్ధింపఁగలదు. ఉత్సుకః = ఉత్సాహముగలవాఁడవు; మా భూః = కావలదు. అయుద్ధేన = యుద్ధము చేయకుండుటచే; మహాన్ = గొప్పదగు; సుఖస్య = సుఖము యొక్క ; లాభః = లాభము; స్యాత్ (అధ్యాహార్యము) = కలుగును.

ఈ యుపాయము, నేను జక్కఁగా బుద్ధితో నాలోచించి నిర్ణయించితిని; నీవు రాముని నెప్పటం జూచినంతనే నీకపాయము కలుగును; నీకోరికయిచ్చటనే యీడేఱును; యుద్ధంబునకుఁబోవలదు; యుద్ధము సేయక నేయుండుటచేఁ గలుగు సుఖమెచ్చుగానున్నది చూడుము.

అని, తాత్పర్యము.

అనష్టసైన్యో హ్యనవాప్తసంశయో
రిపూ నయుద్ధేన జయన్నరాధిపః
యశశ్చ పుణ్యంచ మహన్మహీపతే
శ్రియంచ కీర్తించ చిరం సమశ్నుతే. ౩౬

టీక॥ మహీపతే = భూమికిఁ బ్రభువయిన రావణుఁడా! నరాధిపః = రాజు; అనష్టసైన్యః = నశింపని సైన్యముగలవాఁడై, అనవాప్తసంశయః = పొందఁబడని సందేహముగలవాఁడై ; అయుద్ధేన = యుద్ధములేమిచేత; రిపూన్ = శత్రువులను; జయన్ = జయించుచు; చిరం = బహుకాలము; యశశ్చ = కీర్తిని ; మహత్ = గొప్పదగు; పుణ్యంచ = పుణ్యమును; శ్రియంచ = సంపదను; కీర్తించ = మనఃప్రసాదమును; సమశ్నుతేహి = పొందును గదా!

రావణుఁడా! రాజు , నేను జెప్పిన ప్రకారంబున , సైన్యనాశము చేసికొన

ను బ్రాణసందేహమునొంద నేనుయుద్ధము సేయక నె శత్రువులజయించి యున్నను, బహుకాలము, కీర్తియు మహాపుణ్యమును లక్ష్మియు మనః ప్రసాదంబును బొందియుందును. అని మహోదరుండు రావణునితోఁ జెప్పెను. అని, తా.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,

యుద్ధకాండే, చతుష్షష్టితమస్సర్గః.

ఇది, స్పష్టార్థము.

ఇది, పరమార్థచంద్రికాఖ్యానంబగు, శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానంబునందు, యుద్ధకాండచతుష్షష్టితమసర్గటీక, ముగిసినది.



పంచషష్టితమసర్గప్రారంభః.

స తథోక్తస్తు నిర్భర్త్స్య కుంభకర్ణో మహోదరమ్
అబ్రవీద్రాక్షసశ్రేష్ఠం భ్రాతరం రావణం తతః. ౧

టీక॥ తతః=అంత; సః=ఆ; కుంభకర్ణః = కుంభకర్ణుఁడు; తథా=అట్లు; ఉక్తస్తు=చెప్పఁబడినవాఁడైనంతనె; మహోదరం=మహోదరుని; నిర్భర్త్స్య=బెదరించి; రాక్షసశ్రేష్ఠం=రాక్షసోత్తముఁడును; భ్రాతరం=అన్నయునగు; రావణం=రావణునిగూర్చి; అబ్రవీత్=చెప్పెను.

ఆకుంభకర్ణుండు, మహోదరుఁడు చెప్పినమాటనువిని, ఇట్టిమాటలింక చెప్పవలదు భద్రమనియతని బెదరించి, రాక్షసోత్తముఁడును తనయన్నయునగు రావణుఁజూచి, యిట్లనియె.

అని, తాత్పర్యము.

సోఽహం తవ భయం ఘోరం వధాత్తస్య దురాత్మనః
రామస్యాద్య ప్రమార్జామి నిర్వైరో హి సుఖీ భవ. ౨

టీక॥ సః=అట్టి; అహం=నేను; అద్య=ఇప్పుడు; దురాత్మనః= దుష్టబుద్ధిగల; తస్య=ఆ; రామస్య= రాముని యొక్క; వధాత్=చంపుటవలన; ఘోరం=భయంకరమయిన; తవ= నీయొక్క; భయం=భయమును; ప్రమార్జామి=తుడిచెదను. త్వం (అధ్యాహృతము)=నీవు; నిర్వైరః= వైరము లేనివాఁడవై ("హి" అనునది పా॥ పూరణము); సుఖీ= సుఖముగల భవ=అగుము.

నాపరాక్రమము నీకుఁ దెలిసియుండుఁ గదా! నేనిప్పుడు దురాత్ముండగు నా రాముని వధించి, నీభయంబుఁ బోఁగొట్టెదను; నీవు వైరంబు విడిచి, సుఖముగా నుండుము. అని, తాత్పర్యము.

గర్జంతి నవృథా శూరా నిర్జలా ఇవ తోయదాః
పశ్య సంపాద్యమానంతు గర్జితం యుధి కర్మణా. ౩

టీక॥ శూరాః=యుద్ధమునందు భయము లేనివారలు; నిర్జలాః=జలము లేని; తోయదాఇవ=మేఘములవలె; వృథా=వ్యర్థముగా; నగర్జంతి=గర్జింపరు; యుధి=యుద్ధమునందు; కర్మణా= కార్యము చేతనె; సంపాద్యమానం= సంపాదింపఁబడుచున్న; గర్జితం= గర్జించుటను; పశ్య=చూడుము.

శూరులగు వారలు, జలము లేని మేఘములవలె, వ్యర్థముగా నట్లు గర్జింపరు, నేను, యుద్ధంబున అసదృశంబుగాఁ గార్యము గావించి నా గర్జనంబుం జూపెదఁ జూడుము. అని, తాత్పర్యము.

న మర్షయతి చాత్మానం సంభావయతి నాత్మనా
అదర్శయిత్వా శూరాస్తు కర్మ కుర్వంతి దుష్కరమ్. ౪

టీక॥ శూరాః=శూరులు; నమర్షయతి(నమర్షయంతి) సహింపరు. ఆత్మనా=తనచేతనె; ఆత్మానం=తన్ను; నసంవిభావయతి (నసంభావయంతి) చ=పూజించుకొనరు. తు=అయితే; అదర్శయిత్వా=చూపకయె; దుష్కరం=చేయనలవిగాని; కర్మ= కార్యమును; కుర్వంతి=చేయుదురు.

శూరులు, ఇతరులు తమ్ముఁ గుఱించి యవమానోక్తులాడిన యెంతమాత్రము

స. ౫

నేనున్నాను; తామె తమ్ముఁ బాగుగఁ దిద్దుకొనియుఁ ధర్మము తెలియుతే, ఎవ్వరికిం దెలియఁజేయనున్నారు, తమంత నేయితరులకుఁ జేయనలవి గానికార్యములం జేయుదురు. అని, తాత్పర్యము.

విక్లబానా మబుద్ధీనాం రాజ్ఞా పండితమానినామ్
శృణ్వతా సాదిత మిదం త్వద్విధానాం మహోదర. ౫

టీక॥ మహోదర= మహోదరుఁడా! విక్లబానాం=పిఱికివాండ్రును; అబుద్ధీనాం=బుద్ధిలేనివారలును; పండితమానినాం= పండితులమని యహంకరించియుండువారలునగు; త్వద్విధానాం= నీయట్టివారలయొక్క; వచః (అధ్యాహృతము)=మాటను; శృణ్వతా=వినుచున్న; రాజ్ఞా=రాక్షసరాజుండగు రావణుని చేత; ఇదం=ఇది; అసాదితం= పొందఁబడినది.

మహోదరుఁడా! పిఱికిపందలును బుద్ధిహీనులునయ్యుఁ దమ్మును పండితులమని యహంకారముగల వారలునగు నీయట్టివారలమాటను వినుటచే రాక్షసేశ్వరుండగు రావణుండీయాపదం బొందినాఁడు. అని, తాత్పర్యము.

యుద్ధే కాపురుషై ర్నిత్యం భవద్భిః ప్రియవాదిభిః
రాజాన మనుగచ్ఛద్భిః కృత్య మేతద్ధి సాదితమ్. ౬

టీక॥ యుద్ధే=యుద్ధమునందు; కాపురుషైః=కుత్సితపురుషులును; నిత్యం= ఎల్లప్పుడును; ప్రియవాదిభిః=సంతోషకరముగు మాటనే చెప్పువారలును; రాజానం=రాజును; అనుగచ్ఛద్భిః=అనుసరించుచున్నవారలునగు; భవద్భిః=మీచేత; ఏతత్=ఈ; కృత్యం=పని; సాదితంహి=సంపాదింపఁబడినదికదా!

యుద్ధమును జేయనేర్పని భయపడునట్టివారలు, రాజునకెల్లప్పుడును ప్రియకములాడుదు, అనుసరించువారునైన మీరిట్లెల్లం బోవుచుండి, యీయపకారమునకుఁ దెచ్చినారు. అని, తాత్పర్యము.

రాజశేషా కృతా లంకా క్షీణః కోశో బలం హతమ్

రాజాన మిమ మాసాద్య సుహృచ్చిహ్నమమిత్రకమ్. ౭

టీక॥సుహృచ్చిహ్నం=స్నేహితుని గుఱుతుగల;అమిత్రకం=శత్రువైన; ఇమం=ఈ;రాజానం=రాజును ; ఆసాద్య=పొంది; లంకా=లంకాపురి ; రాజశేషా=రాజుమాత్రము మిగిలినదిగా; కృతా=చేయఁబడినది. కోశః = బొక్కసము;క్షీణః=నశించినది . బలం=సైన్యము;హతం=చంపఁబడినది.

లంకాపురిని రాజుమాత్రము శేషించునట్లు గావించినారు ; బొక్కసమంతయు నశింపఁజేసినారు ; సైన్యమునంతయు హతము జేసినారు;మీరలు, ఈ రాజును శత్రువుగా నెంచినట్లున్నది.

అని, తాత్పర్యము.

ఏష నిర్యామ్యహం యుద్ధ ముద్యత శ్శత్రునిర్జయే
దుర్నయం భవతా మద్య సమీకర్తు మిహాహవే. ౮

టీక॥ఏషః=ఈ;అహం=నేను ; ఇహ=ఇప్పుడు;ఆహవే = యుద్ధమునందు;భవతాం= మీయొక్క ; దుర్నయం=అక్రమమును ; సమీకర్తుం=సమముగా నించుటకు; శత్రునిర్జయే=శత్రువుల జయించుటయందు ; ఉద్యతః=ఉద్యుక్తుఁడనై ;అద్య = ఇప్పుడు; యుద్ధం=యుద్ధమునుగూర్చి ; నిర్యామి=వెడలెదను.

మీతప్పువలనఁగలిగిన దోషమునంతయు నివారించుటకై, నేనిప్పుడు , శత్రువుల జయింపనుద్యుక్తుండనై యుద్ధభూమికిఁబోయెదను.అని, కుంభకర్ణుండు చెప్పెను. అని, తాత్పర్యము.

ఏవ ముక్తవతో వాక్యం కుంభకర్ణస్య ధీమతః
ప్రత్యువాచ తతో వాక్యం ప్రహసన్ రాక్షసాధిపః. ౯

టీక॥ధీమతః = అధికమయినబుద్ధిగల;కుంభకర్ణస్య=కుంభకర్ణుఁడు; ఏవం=ఇట్లు;వాక్యం=మాటను ; ఉక్తవతః=చెప్పినవాఁడుకాఁగా ; తతః=అంత; రాక్షసాధిపః= రాక్షసనాథుండగు రావణుండు;ప్రహసన్=నవ్వుచు; వాక్యం=మాటను;ప్రత్యువాచ = చెప్పెను.

నే. బుద్ధిమంతుండగు కుంభకర్ణుఁడు దియ్యుగ్ని ఫ్కినమాటనువిని, రావణుండు, పను . . పలికనవ్వుచుఁ, గుంభకర్ణుంజూచి, యిట్లని, బదులు చెప్పెను.

అని, తాత్పర్యము.

మహోదరో యం రామాత్తు పరిత్రస్తో న సంశయః
నహి రోచయతే తాత యుద్ధం యుద్ధ విశారద. ౧౦

టీక॥ తాత=నాయనా! యుద్ధవిశారద= యుద్ధమునందుఁ బండితుఁడవగు కుంభకర్ణుఁడా! అయం= ఈ; మహోదరః=మహోదరుఁడు; రామాత్=రామునివలన; పరిత్రస్తః= భయపడినవాఁడు కావున నే; యుద్ధం= యుద్ధమును; నరోచయతేహి= రుచింపదు గదా!

యుద్ధపండితుండవగు కుంభకర్ణుఁడా! ఈమహోదరుండు, రామునకు భయపడియున్నాఁడు కావున, యుద్ధమునకు ఱేదనమున్నాఁడు.

అని, తాత్పర్యము.

కశ్చి న్మే త్వత్సమో నాస్తి సౌహృదేన బలేనచ
గచ్ఛ శత్రువధాయ త్వం కుంభకర్ణ జయాయచ. ౧౧

టీక॥ కుంభకర్ణ = కుంభకర్ణుఁడా! మే=నాకు; సౌహృదేన= స్నేహముచేతను; బలేనచ=బలముచేతను; త్వత్సమః=నీతోసమానుఁడు; కశ్చిత్ = ఒకానొకఁడును; నాస్తి=లేఁడు; త్వం= నీవు; శత్రువధాయ= శత్రువులఁజంపుటకొఱకును; జయాయచ= జయముకొఱకును; గచ్ఛ=పొమ్ము.

కుంభకర్ణుఁడా! నీయట్టిబలవంతుండును నాయందు స్నేహముగలవాఁడును నాకెవ్వఁడును లేఁడు; నీవుపోయి శత్రువులవధించి, జయంబు నొందుము.

అని, తాత్పర్యము.

తస్మాత్తు భయనాశార్థం భవాన్ సంబోధితో మయా

టీ॥ తస్మాత్ =అందువలననే; భయనాశార్థం=భయముపోవుటకొఱకు; మయా=

నాచేత; భవాక్ = నీవు; సంబోధితః = పిలుకొలుపఁబడినావు?

అట్లునీవసమానుండవు కావుననే, నాభయంబుఁబోఁగొట్టుదువని, నిన్నుని ద్రలేపినాను. అని, తాత్పర్యము.

అయంహి కాల స్సుహృదాం రాక్షసానా మరిందమ. ౧౨

టీక॥ అరిందమ = శత్రువుల నణఁగఁ ద్రొక్కునట్టికుంభకర్ణుఁడా! సుహృదాం = స్నేహితులయిన; రాక్షసాం = రాక్షసులకు; అయం = ఇది; కాలోహి = కాలనుగదా!

శత్రువులరూపుమాపునట్టి కుంభకర్ణుఁడా! మనరాక్షసులుపోయి యుద్ధము సేయుటకిదికాలము; కావున; శీఘ్రముగాయుద్ధమునకుఁబొమ్ము.

అని, తాత్పర్యము.

తద్గచ్ఛ శూల మాదాయ పాశహస్త ఇవాంతకః
వానరాన్ రాజపుత్రౌచ భక్షయా దిత్యతేజసా. ౧౩

టీక॥ తత్ = అందువలన; శూలం = శూలమును; ఆదాయ = గ్రహించి; పాశహస్తః = పాశము చేతంగల; అంతకఇవ = యముఁడువలె; గచ్ఛ = పొమ్ము. ఆదిత్యతేజసా = సూర్యుని కాంతి వంటికాంతిచేత; వానరాన్ = వానరుల ను; రాజపుత్రౌచ = రాచకొమరులను; భక్షయ = భక్షింపుము.

అందువలన, నీవు, శూలంబుఁజేకొని, పాశహస్తుండగునంతకునిభంగి భయంకరాకారుండవైపొమ్ము; సూర్యుండుంబోలెదుర్ధర్షుఁడవై, రామలక్ష్మణులనువానరులనుభక్షింపుము.

అని, తాత్పర్యము.

సమాలోక్యతు తే రూపం విద్రవిష్యంతి వానరాః
రామలక్ష్మణయోశ్చాపి హృదయే ప్రస్ఫుటిష్యతః. ౧౪

టీక॥ వానరాః = వానరులు; తే = నీయొక్క; రూపం = ఆకారమును; సమాలోక్యతు = చూచినంతనె; విద్రవిష్యంతి = పరుగెత్తఁగలరు. రామలక్ష్మణ

యోశ్చః= రామలక్ష్మణులయొక్కయు; హృదయే=గుండెకాయలు; ప్రస్ఫుటిష్యతః=పగులును.

నీరూపమునుజూచినంతనె, వానరులందఱుభయపడిపాఱిపోదురు; రామలక్ష్మణులగుండెకాయలుపగులును. అని, రావణుండు, కుంభకర్ణునితోఁజెప్పెను. అని, తాత్పర్యము.

ఏవ ముక్త్వా మహారాజః కుంభకర్ణం మహాబలమ్
పునర్జాత మివాత్మానం మేనే రాక్షసపుంగవః. ౧౫

టీక॥ రాక్షసపుంగవః= రాక్షసశ్రేష్ఠుఁడగు; మహారాజః= రావణుఁడు; మహాబలం=అధికమయినబలముగల; కుంభకర్ణం=కుంభకర్ణునిగూర్చి; ఏవం=ఇట్లు; ఉక్త్వా=చెప్పి; ఆత్మానం=తన్ను; పునర్జాతమివ = మఱలఁబుట్టినవానివలె; మేనే=తలంచెను.

రాక్షసశ్రేష్ఠుండగు రావణుండు, ఈప్రకారంబునమహాబలుండగు కుంభకర్ణునితోఁజెప్పి, యితండు జయించుననునమ్మకంబునుజేసె, తానుమఱలఁగ్రొత్తఁగాఁబుట్టినట్లుతలంచెను.
అని, తాత్పర్యము.

కుంభకర్ణ బలాభిజ్ఞో జానం స్తస్య పరాక్రమమ్
బభూవ ముదితో రాజా శశాంక ఇవ నిర్మలః. ౧౬

టీక॥ కుంభకర్ణబలాభిజ్ఞః= కుంభకర్ణునిబలముఁదెలిసినవాఁడును; తస్య=ఆకుంభకర్ణునియొక్క; పరాక్రమం=పరాక్రమమును; జానన్= తెలిసినవాఁడునగు; రాజా=రావణుఁడు; నిర్మలః=కళంకములేని; శశాంక ఇవ=చంద్రుఁడువలె; ముదితః = సంతసించినవాఁడు; బభూవ=ఆయెను.

రావణుండు, కుంభకర్ణునిబలంబునుబరాక్రమంబునుజక్కఁగాఁదెలిసినవాఁడుకావున, సంతుష్టుండై, కళంకములేనిచంద్రునిచందంబుననుండెను.
అని, తాత్పర్యము.

ఇత్యేవ ముక్త స్సంహృష్టో నిర్జగామ మహాబలః

టీక॥ మహాబలః = అధికమయినబలముగలకుంభకర్ణుఁడు; ఇత్యేవం= అటులనుట్లు; శప్తః = చెప్పఁబడినవాఁడై; సంహృష్టః=సంతుష్టుఁడై; నిర్జగామ=పోయెను.

మహాబలశాలియగు కుంభకర్ణుండు, రావణుండు చెప్పిన మాటనువిని పరమసంతుష్టుండై యుద్ధంబునకుఁ బోయెను. అని, తాత్పర్యము.

రాజ్ఞస్తు వచనం శ్రుత్వా కుంభకర్ణస్సముద్యతః. ౧౭
ఆదదే నిశితం శూలం వేగాచ్ఛత్రు నిబర్హణమ్

టీక॥ కుంభకర్ణః=కుంభకర్ణుఁడు; రాజ్ఞః=రావణునియొక్క; వచనం=మాటను; శ్రుత్వాతు= విన్నంతనే; సముద్యతః = ఉద్యుక్తుఁడై; వేగాత్ = వేగమువలన; శత్రునిబర్హణం= శత్రువులవధించునట్టి; నిశితం= తీక్ష్ణమయిన; శూలం=శూలమును; ఆదదే=గ్రహించెను.

కుంభకర్ణుండు, రావణుండు చెప్పినదివిని, యుద్ధంబునకుఁబోనుద్యుక్తుండై, శత్రువధకారణంబగు తీక్ష్ణమయిన శూలంబుఁ గ్రహించెను.

అని, తాత్పర్యము.

సర్వకాలాయసం దీప్తం తప్తకాంచనభూషణమ్. ౧౮
ఇంద్రాశనిసమం భీమం వజ్రప్రతిమ గౌరవమ్
దేవదానవగంధర్వ యక్షకిన్నరసూదనమ్. ౧౯
రక్తమాల్యమహాద్ధామ స్వతశ్చోద్గత పావకమ్
ఆదాయ నిశితం శూలం శత్రుశోణితరంజితమ్. ౨౦
కుంభకర్ణో మహాతేజా రావణం వాక్య మబ్రవీత్

టీక॥ మహాతేజాః=అధికమయినపరాక్రమముగల; కుంభకర్ణః= కుంభకర్ణుఁడు; సర్వకాలాయసం= సమస్తమయిన యినుముతోఁ జేయఁబడినదియు; దీప్తం = ప్రకాశించుచున్నదియు; తప్తకాంచనభూషణం=కాఁచఁ

స ౬౫




బడినబంగారమెరుగులుగలకారముగాఁగలదియు; ఇంద్రాశనిసమం= ఇంద్రునివజ్రాయుధముతో సమానమయినదియు; భీమం=భయంకరమయినదియు; వజ్రప్రతిమాకారం=వజ్రముతోఁబోలికగలకాఠిన్యముగలదియు; దేవదానవగంధర్వయక్షకిన్నరసూదనం= దేవతలను దానవులను గంధర్వులను యక్షులను గిన్నరులనువధించునదియు;రక్తమాల్యమహాధామ (రక్తమాల్యమహాధామ)= ఎఱ్ఱనిపుష్పమాలికలుఁగలదియు నధికమయిన తేజస్సుగలదియు ; స్వతశ్చ=తనంతనె; ఉద్గతపావకం=వెడలిననిప్పుగలదియు; నిశితం=తీక్ష్ణమును;శత్రుశోణితరంజితం= శత్రువులనెత్తురుచేతఎఱ్ఱగాఁ జేయఁబడినదియునగు ; శూలం = శూలమును; ఆదాయ = గ్రహించి; రావణం= రావణునిగూర్చి; వాక్యం=మాటను;అబ్రవీత్ = చెప్పెను.

మహాతేజుండగుకుంభకర్ణుండు , అపరిమితమయిన యినుముతో జేయఁబడినదియుఁ బ్రదీప్తంబునుబంగారముచే నలంకరింపఁబడినదియు దేవేంద్రునివజ్రాయుధంబునకు సాటివచ్చునదియు భయంకరాకారంబును వజ్రంబువలెన తికఠినంబును దేవతలను దానవులనుగంధర్వులను యక్షులను గిన్నరులను వధించిపుచ్చునదియు నెఱ్ఱనిపుష్పమాలికలచే నలంకరింపఁబడినదియు మహాతేజంబునుఁ గాంత్యతిశయంబున నిప్పులు గ్రక్కుచున్నట్లున్నదియు శత్రురక్తదిగ్ధంబునుదీక్ష్ణమునగు శూలంబుగ్రహించి, రావణుంజూచి,యిట్లనియె.

అని, తాత్పర్యము.

గమిష్యామ్యహ మేకాకీ తిష్ఠత్విహ బలం మమ. ౨౧
అద్య తాన్ క్షుధితాన్ క్రుద్ధో భక్షయిష్యామి వానరాన్

టీక॥ అహం=నేను; ఏకాకీ = ఒకరుఁడనై; గమిష్యామి=పోయెదను.ఇహ=ఇచ్చట; మమ = నాయొక్క; బలం=సైన్యము;తిష్ఠతు= ఉండుఁగాక. అద్య=ఇప్పుడు; క్రుద్ధః=కోపించినవాఁడనై ; క్షుధితాన్ = కలఁతనొందిన; తాన్=ఆ; వానరాన్=వానరులను ; భక్షయిష్యామి=భక్షించెదను.

నేను, ఒకరుఁడనైపోయెదను; నా సైన్యమిచ్చటనెయుండుఁగాక;ఇప్పుడు




పోయి, నన్నుఁజూచి భయపడికలఁత నొందునట్టివానరులందఱను భక్షించెదను. అని, కుంభకర్ణుఁడు, రావణునితోఁజెప్పెను. అని, తాత్పర్యము.

కుంభకర్ణవచః శ్రుత్వా రావణో వాక్యమబ్రవీత్. ౨౨

టీక॥ రావణః=రావణుఁడు; కుంభకర్ణ = కుంభకర్ణునియొక్క; వచః=మాటను; శ్రుత్వా=విని; వాక్యం=మాటను; ఉవాచ= చెప్పెను.

రావణుఁడు, కుంభకర్ణుఁడు చెప్పినమాటనువిని, యిట్లని, చెప్పెను. అని, తాత్పర్యము.

సైన్యైః పరివృతో గచ్ఛ శూలముద్గరపాణిభిః

టీక॥ శూలముద్గరపాణిభిః= శూలములును ఇనుపగుదియలును చేతులంగల; సైన్యైః=సైన్యములచేత; పరివృతః= చుట్టఁబడినవాఁడవై; గచ్ఛ= పొమ్ము.

శూలములు ముద్గరములు ధరించిన సైన్యములనుదీసికొనిపొమ్ము. అని, తాత్పర్యము.

వానరాహి మహాత్మానశ్శీఘ్రాస్సువ్యవసాయినః. ౨౩
ఏకాకినం ప్రమత్తంవా నయేయుర్దశనైః క్షయమ్

టీక॥ వానరాః=వానరులు; మహాత్మానః=అధికమయిన పరాక్రమముగలవారలును; శీఘ్రాః= వేగవంతులును; సువ్యవసాయినోహి= చక్కఁగాఁబ్రయత్నముసేయువారలునుగదా! ఏకాకినం=ఒంటరినిగాని; ప్రమత్తంవా= ఏమఱినవానిఁగాని; దశనైః= పండ్లచేత; క్షయం=నాశమును; నయేయుః= పొందింతురు.

వానరులు, మహాపరాక్రమశాలులు, వేగవంతులు, విశేషప్రయత్నముసేయువారలు; కావున, ఒంటరిగానున్నవానిఁగాని యేమఱుపాటున నున్నవానిఁగాని, దంతములచే వధించిఱత్తురు. అని, తాత్పర్యము.

తస్మాత్పరమదుర్ధర్షైః సైన్యైః పరివృతో వ్రజ. ౨౪

రక్షసా మహితం సర్వం శత్రుపక్షం నిషూదయ

టీక॥ తస్మాత్=అందువలన; పరమ దుర్ధర్షైః=ఎంతమాత్రమెదిరింప నలవిగాని; సైన్యైః=సైన్యములచేత; పరివృతః=చుట్టఁబడినవాఁడవై; వ్రజ=పొమ్ము; రక్షసాం=రాక్షసులకు; అహితం = కీఁడుగలిగించునట్టి; శత్రుపక్షం=శత్రువులపక్షమును; సర్వం=అంతను; నిషూదయ=చంపుము.

అందువలన, మహాబలశాలులగు సైనికులంగూడిపొమ్ము; రాక్షసులకు శత్రువులయినవారినందఱను రూపుమాపుము. అని, రావణుఁడు, కుంభకర్ణునితోఁజెప్పెను. అని, తాత్పర్యము.

అథా సనా త్సముత్పత్య స్రజం మణికృతాంతరామ్. ౬౫
ఆబబంధ మహాతేజాః కుంభకర్ణస్య రావణః

టీక॥ అథ=అంత; మహాతేజాః=అధికమయినపరాక్రమముగల; రావణః=రావణుఁడు; ఆసనాత్=సింహాసనమునుండి; సముత్పత్య=లేచి; మణికృతాంతరాం=రత్నములతోఁగూడిన మధ్యప్రదేశములుగల; స్రజం=మాలికను; కుంభకర్ణస్య=కుంభకర్ణునికి; ఆబబంధ=కట్టెను.

అంత, మహాతేజుండగు రావణుండు, సింహాసనంబుననుండి లేచి, రత్నములనుగూర్చినబంగారు మాలికచేఁ గుంభకర్ణునలంకరించెను.

అని, తాత్పర్యము.

అంగదా న్యంగుళీవేష్టా న్వరాణ్యా భరణాని చ. ౬౬
హారంచ శశిసంకాశ మాబబంధ మహాత్మనః

టీక॥ అంగదాని= బాహుపురులను; అంగుళీవేష్టాన్=ఉంగరములను; వరాణి=శ్రేష్ఠములయిన; ఆభరణాని చ=సొమ్ములను; శశిసంకాశం= చంద్రునికిసమానమయిన; హారంచ=హారమును; మహాత్మనః = మహాపరాక్రముఁడగుకుంభకర్ణునికి; ఆబబంధ = కట్టెను.

రావణుండు, బాహుపురులును, ఉంగరంబులు ఉత్తమంబులగు నాభరణంబులును చంద్రబింబముం బోనిముక్తాహారంబును, కుంభకర్ణునకొసంగెను. అని, తాత్పర్యము.

దివ్యానిచ సుగంధీని మాల్యదామాని రావణః. ౨౪

టీక॥ రావణః = రావణుడు; దివ్యాని = శ్రేష్ఠములును; సుగంధీని = మంచివాసనగలవియునగు; మాల్యదామానిచ = పుష్పమాలికలను; ఆబబంధ(అధ్యాహృతము) = కట్టెను.

రావణుడు, మంచివాసనగలదివ్యములగుపుష్పమాలికలను, కుంభకర్ణునకిచ్చెను. అని, తాత్పర్యము.

శ్రోత్రేచాసంజయామాస శ్రీమతీచాస్య కుండలే

టీక॥ అస్య = ఈకుంభకర్ణునియొక్క; శ్రోత్రేచ = చెవులయందును; శ్రీమతీ = అధికమయినకాంతిగల; కుండలేచ = పోగులను; ఆసంజయామాస = బంధించెను.

మఱియు, ఉత్తమములయినపోగులు, కుంభకర్ణునిచెవులకు, పెట్టెను. అని, తాత్పర్యము.

కాంచనాంగద కేయూరో నిష్కాభరణ భూషితః. ౨౫
కుంభకర్ణో బృహత్కర్ణ స్సుహుతోగ్ని రివాబభౌ

టీక॥ బృహత్కర్ణః = పెద్దచెవులుగల; కుంభకర్ణః = కుంభకర్ణుడు; కాంచనాంగదకేయూరః = బంగారుబాహుపురులుగలవాడును; నిష్కాభరణభూషితః = పతకము మొదలగు నాభరణములచే నలంకరింపబడినవాడునై; సుహుతః = చక్కగావేల్వబడిన; అగ్నిరివ = అగ్నిహోత్రమువలె; బభౌ = ప్రకాశించెను.

పెద్దచెవులుగలకుంభకర్ణుండు, బంగారుబాహుపురులును మంచిపతకమును నాభరణములును ధరించియుంటవలన, చక్కగావేల్వబడిన యగ్నిహోత్రునిభంగి జెజరిల్లెను.

అని, తాత్పర్యము.

శ్రోణిసూత్రేణ మహతా మేచకేన వ్యరాజత. ౨౯
అమృతోత్పాదనే నద్ధో భుజంగేనేవ మందరః

టీక॥సః(అధ్యాహృతము)=ఆకుంభకర్ణుండు;మహతా=గొప్పదియు; మేచకేన=నల్లనిదియునగు; శ్రోణిసూత్రేణ = మొలత్రాటిచేత; అమృతోత్పాదనే= అమృతముపుట్టించునిమిత్తము; భుజంగేన= సర్పముచేత; నద్ధః=కట్టఁబడిన; మందరఇవ = మందరపర్వతమువలె; వ్యరాజత= ప్రకాశించెను.

ఆకుంభకర్ణుండు, నీలమణులతోఁజేయఁబడిన గొప్పమొలత్రాఁడుదాల్చియుండుటంజేసి, అమృతమథనమునకై, వాసుకిచేఁజుట్టఁబడినమందరపర్వతముకైవడిఁబ్రకాశించెను.

అని, తాత్పర్యము.

స కాంచనం భారసహం నివాతం
విద్యుత్ప్రభం దీప్తమివాత్మభాసా. ౩౦
ఆబధ్యమానః కవచం రరాజ
సంధ్యాభ్రసంవీత ఇవాద్రిరాజః

టీక॥సః=ఆకుంభకర్ణుఁడు; కాంచనం=బంగారువికారమును ; భారసహం= పెక్కుబాణవల సహించునదియు, పెక్కుబాణములభారము గలదియునను;నివాతం= ఆయుధములచే ఛేదింపనలవిగానిదియు;విద్యుత్ప్రభం= మెఱుపుయొక్క కాంతివంటి కాంతిగలదియు;ఆత్మభాసా=తనకాంతిచేత ; దీప్తం=ప్రకాశించుచున్నదియునగు;("ఇవ" అనునది వాక్యాలంకారార్థము); కవచం=కవచమును; ఆబధ్యమానః=ధరించినవాఁడై; సంధ్యాభ్రసంవీతః= సంధ్యాకాలమునందలి మేఘముచేతఁగప్పఁబడిన;అద్రిరాజఇవ = హిమవత్పర్వతమువలె;రరాజ=ప్రకాశించెను.

ఆకుంభకర్ణుండు, పెక్కుబాణవలభారముగలదియు ఏయాయుధమునకును ఛేదింపనలవిగానిదియు మెఱుపువలె మెఱయుచున్నదియుఁ గాంతిచేవెలుంగుచున్నదియునగు బంగారుకవచము

సుధరించుటవలన, సంధ్యాకాలమేఘముచేఁగప్పఁబడిన హిమవత్పర్వతంబు కరణినెంతయుఁబ్రకాశించెను అని, తాత్పర్యము.

సర్వాభరణ సర్వాంగ శ్శూలపాణి స్సరాక్షసః. ౩౧
త్రివిక్రమ కృతోత్సాహో నారాయణ ఇవాబభౌ

టీక॥సర్వాభరణసర్వాంగః=సమస్తాభరణములుగల సమస్తావయవములుంగలవాఁడును;శూలపాణిః= శూలముహస్తమునందుఁగ్గలవాఁడునగు;సః= ఆ; రాక్షసః=కుంభకర్ణుఁడు; త్రివిక్రమకృతోత్సాహః = మూఁడడుగులుంచుటయందుఁజేయఁబడిన యుత్సాహముగల;నారాయణఇవ = విష్ణుదేవుఁడువలె;ఆబభౌ=ప్రకాశించెను.

సమస్తావయవంబులందును అమూల్యాభరణములు ధరించియున్నవాఁడు త్రిశూలంబుచేతంబూనియున్నవాఁడు నగునాకుంభకర్ణుండు, త్రివిక్రమావతారంబుదాల్చిన నారాయణునిభంగిఁ జెలరిల్లెను.అని, తాత్పర్యము.

భ్రాతరం సంపరిష్వజ్య కృత్వాచాభి ప్రదక్షిణమ్. ౩౨
ప్రణమ్య శిరసా తస్మై సంప్రతస్థే మహాబలః

టీక॥మహాబలః= అధికమయినబలముగలకుంభకర్ణుఁడు ; భ్రాతరం= అన్నను;సంపరిష్వజ్య = కవుఁగిలించుకొని;అభిప్రదక్షిణం=చుట్టుగుప్రదక్షిణమును;కృత్వాచ=చేసియు; తస్మై= అతనికొఱకు;శిరసా=తలచేత ; ప్రణమ్య=నమస్కరించి;సంప్రతస్థే = తరలెను.

మహాబలశాలియగు కుంభకర్ణుండు, అన్నయగురావణుంగవుఁగిలించుకొని, యాతనిచుట్టును ప్రదక్షిణంబు చేసిసాష్టాంగముగనమస్కరించి యుద్ధంబునకుఁ దరలెను.

అని, తాత్పర్యము.

నిష్పతంతం మహాకాయం మహానాదం మహాబలమ్. ౩౩
తమాశీర్భిః ప్రశస్తాభిః ప్రేషయామాస రావణః

టీక॥ రావణః=రావణుఁడు; నిష్పతంతం=వెడలుచున్న; మహాకాయం=పెద్దశరీరముగలవాఁడును; మహానాదం=అధికమయినధ్వనిగలవాఁడును; మహాబలం= అధికమయినబలముగలవాఁడునగు; తం=ఆకుంభకర్ణుని; ప్రశస్తాభిః=ఉత్తమములయిన; ఆశీర్భిః= ఆశీర్వచనములతో; ప్రేషయామాస = పంపెను.

రావణుఁడు, మహాకాయుండును మహాధ్వనిగలవాఁడును మహాబలశాలియునగు నాకుంభకర్ణుని, చక్కఁగా నాశీర్వదించి, పంపెను.

అని, తాత్పర్యము.

శంఖదుందుభినిర్ఘోషైః సైన్యైశ్చాపి వరాయుధైః। ౩౪
తం గజైశ్చ తురంగైశ్చ స్యందనైశ్చాంబుదస్వనైః।
అనుజగ్ముర్మహాత్మానం రథినో రథినాం వరమ్. ౩౫

టీక॥ మహాత్మానం= అధికమయినబలముగలవాఁడును; రథినాం=రథికులలో; వరం=శ్రేష్ఠుఁడునగు; తం=ఆకుంభకర్ణుని; శంఖదుందుభినిర్ఘోషైః=శంఖములయొక్కయు భేరులయొక్కయుధ్వనిగలవియు; వరాయుధైః= ఉత్తమములయిన యాయుధములుగలవియునగు; సైన్యైశ్చాపి= సైన్యములతోను; గజైశ్చ=ఏనుఁగులతోను; తురంగైశ్చ=గుఱ్ఱంబులతోను; అంబుదస్వనైః = మేఘముయొక్కధ్వనివంటిధ్వనిగల; స్యందనైశ్చ=రథములతోను; రథినః=రథికులు; అనుజగ్ముః= వెంబడించిరి.

రాక్షసరథికులు పెక్కండ్రు, శంఖభేరీధ్వనులు చెలంగను త్తమాయుధంబులుధరించిన సైన్యంబులతోను ఏనుంగులతోను గుఱ్ఱంబులతోను గొప్పరథంబులతోనుంగూడి, మహాత్ముఁడును రథికశ్రేష్ఠుండునగు నాకుంభకర్ణుని వెంబడించినడిచిరి. అని, తాత్పర్యము.

సర్పై రుష్ట్రైః ఖరైరశ్వైః సింహద్విపమృగద్విజైః।
అనుజగ్ముశ్చ తం ఘోరం కుంభకర్ణం మహాబలమ్. ౩౬

టీక॥ రాక్షసాః(అధ్యాహృతము)=రాక్షసులు; సర్పైః=సర్పములచేత

ను; ఉష్ట్రైః=ఒంటెలచేతను; ఖరైః=గాడిదలచేతను; అశ్వైః=గుఱ్ఱములచేతను; సింహద్విపమృగద్విజైః=సింహములచేతను ఏనుంగులచేతను, జింకలచేతను పక్షులచేతను; ఘోరం=భయంకరుండును; మహాబలం=అధికమయినబలముగలవాఁడునగు; తం=ఆ; కుంభకర్ణం=కుంభకర్ణుని; అనుజగ్ముః=వెంబడించిరియు.

రాక్షసులు, సహస్రములను ఒంటెలను గాడిదలను గుఱ్ఱములను సింహములను ఏనుంగులను మృగంబులను పక్షులను ఆరోహించి, భయంకరాకారుండును మహాబలశాలియునగు నా కుంభకర్ణుని వెంబడించిరి. అని, తాత్పర్యము.

స పుష్పవర్షైరవకీర్యమాణో
ధృతాతపత్ర శ్శితశూలపాణిః
మదోత్కట శ్శోణితగంధమత్తో
వినిర్యయౌ దానవదేవశత్రుః. ౩౭

టీక॥ దానవదేవశత్రుః= దానవులకును దేవతలకును శత్రువైన; సః = ఆకుంభకర్ణుఁడు; పుష్పవర్షైః = పూలవానలచేత; అవకీర్యమాణః=వెదచల్లఁబడుచు; ధృతాతపత్రః=ధరింపఁబడినఛత్రముగలవాఁడై; శితశూలపాణిః=కఱకైనశూలముచేతంగలవాఁడై; మదోత్కటః= స్వాభావికమయినమదముచేమదించినవాఁడై; శోణితగంధమత్తః=నెత్తురుగంధముచేమదించినవాఁడై; వినిర్యయౌ=వెడలెను.

దేవదానవులకుశత్రువైనయాకుంభకర్ణుండు, రాక్షసాంగనలు పుష్పవర్షంబుగురియంగ వర్షంబునాడలు తెలియక, నెత్తురుద్రావుటచేతఁ గైపెక్కినవాఁడై, వెడలెను.

అని, తాత్పర్యము.

పదాతయశ్చ బహవో మహానాదా మహాబలాః
అన్వయూ రాక్షసా భీమా భీమాక్షా శ్శస్త్రపాణయః. ౩౮
రక్తాక్షా స్సుమహాకాయా నీలాంజన చయోపమాః

శూలానుద్యమ్య ఖడ్గాంశ్చ నిశితాంశ్చ పరశ్వధాన్
బహువ్యామాంశ్చ పరిఘాన్ గదాశ్చ ముసలానిచ
తాలస్కంధాంశ్చ విపులాన్ క్షేపణీయాన్ దురాసదాన్. ౩౯

టీక॥ మహానాదాః= గొప్పధ్వనిగలవారలును; మహాబలాః=అధికమయినబలముగలవారలును; భీమాః=భయంకరములును; భీమాక్షాః=భయంకరములయినకన్నులుగలవారలును; శస్త్రపాణయః=ఆయుధములుచేతం గలవారలును; రక్తాక్షాః=ఎఱ్ఱనికన్నులు గలవారలును; సుమహాకాయాః=మిక్కిలియు గొప్పదగుదేహములుగలవారలును; నీలాంజనచయోపమాః= నల్లనికాటుకరాశితోఁ బోలికగలవారలు నగు ; పదాతయః = కాల్బురయిన ; రాక్షసాశ్చ=రాక్షసులును; బహవః = పెక్కండ్రు, శూలాన్=శూలములను; ఖడ్గాంశ్చ=కత్తులను; నిశితాన్= కఱకులయిన; పరశ్వధాంశ్చ = గండ్రగొడ్డళ్లను; బహువ్యామాన్= పెక్కుబారలనిడువుగల; పరిఘాంశ్చ= ఇనుపగుదియలను; గదాశ్చ=గదలను ; ముసలానిచ= రోఁకళ్లను; విపులాన్=విశాలములయిన; తాలస్కంధాంశ్చ= తాటిబోదెలను; దురాసదాన్ = చెనకనలవిగాని; క్షేపణీయాన్= క్షేపణీయములను నాయుధములను; ఉద్యమ్య=పట్టుకొని; అన్వయుః=వెంబడించిరి.

మహాధ్వనిగలవారలునుమహాబలశాలులును భయంకరాకారులును భయంకరముగానెఱ్ఱనైయుండు కన్నులుగలవారలునుఆయుధధారులును మహాకాయులును నల్లనికాటుక రాశివంటిమేనులుగల వారలునగు కాల్బురు పెక్కండ్రు రాక్షసులు, శూలంబులను ఖడ్గంబులనుబరశ్వధంబులను పెక్కుబారలనిడివిగలపరిఘంబులను గదలనుముసలంబులను తాళవృక్షంబులను క్షేపణీయంబులనుధరించి, కుంభకర్ణువెంట నడిచిరి. అని, తాత్పర్యము.

ఇందు,ఒకశ్లోకము అనఁగా నడిమిశ్లోకమువ్యాఖ్యానంబుల,లెక్కపెట్టనందున,గణింపఁబడదయ్యె.

అథాన్యద్వృత్రరాదాయ దారుణం రోమహర్షణమ్
నిష్పాత మహాతేజాః కుంభకర్ణో మహాబలః. ౪౦

టీక॥ అథ = అంత; మహాతేజాః = అధికమయినపరాక్రమముగలవాఁడును; మహాబలః = అధికమయినబలముగలవాఁడునగు; కుంభకర్ణః = కుంభకర్ణుఁడు; దారుణం = భయంకరమును; రోమహర్షణం = గగుర్పాటుగలిగించునదియునగు; అన్యత్ = ఇతరమయిన; వపుః = దేహమును; ఆదాయ = గ్రహించి; నిష్పపాత = పోయెను.

మహాపరాక్రమశాలియు మహాబలుండునగుకుంభకర్ణుండు, అంత, మహాభయంకరమగు మఱియొకరూపంబు దాల్చి, యుద్ధంబునకుఁబోయెను.

అని, తాత్పర్యము.

ధనుశ్శత పరీణాహ స్స షట్ఛత సముచ్ఛ్రితః
రౌద్రశ్శకట చక్రాక్షో మహాపర్వత సన్నిభః. ౪౧

టీక॥ సః = ఆకుంభకర్ణుఁడు; ధనుశ్శతపరీణాహః = నూఱుధనుస్సులంతటివెడల్పుగలవాఁడును; షట్ఛతసముచ్ఛ్రితః = ఆఱువందలధనుస్సుల పొడవుగలవాఁడును; రౌద్రః = భయంకరుండును; శకటచక్రాక్షః = బండిచక్రముల వంటికన్నులుగలవాఁడును; మహాపర్వతసన్నిభః = పెద్దకొండతోసమానుఁడును; అభూత్ (అధ్యాహృతము) - అయెను.

ఆకుంభకర్ణుండు, అప్పుడును, నూఱుధనుస్సులవెడల్పును ఆఱువందల ధనస్సులపొడవును, బండిచక్రంబులంతటి కన్నులునుంగలిగిన మేనితో మహాభయంకరాకారుండై, మహాపర్వతంబుకరణినొప్పెను.

అని, తాత్పర్యము.

సన్నిపత్య చ రక్షాంసి దగ్ధశైలోపమో మహాన్
కుంభకర్ణో మహావక్త్రః ప్రహసన్నిద మబ్రవీత్. ౪౨

టీక॥ దగ్ధశైలోపమః = దహింపఁబడినపర్వతంబుతోఁ బోలికగలవాఁడును; మహాన్ = గొప్పదేహముగలవాఁడును; మహావక్త్రః = పెద్దనోరుగలవాఁడునగు; కుంభకర్ణః = కుంభకర్ణుఁడు; రక్షాంసి = రాక్షసులను; సన్నిపత్య = సమీపించియు; ప్రహసన్ = నవ్వుచు; ఇదం = ఈమాటను; అబ్ర

నీత్ = చెప్పెను.

దహింపఁబడినపర్వతంబుకరణి నల్లని గొప్పశరీరముగల కుంభకర్ణుఁడు, తనవెంబడివచ్చు రాక్షసులసమీపించి, పాతాళమహాకారంబగు నోరు వివృతంబుగాఁజేసి, యిట్లని, చెప్పెను.

అని, తాత్పర్యము.

అద్య వానరముఖ్యానాం తాని యూథాని భాగశః
నిర్దహిష్యామి సంక్రుద్ధ శ్శలభానివ పావకః. ౪౩

టీక॥ అద్య=ఇప్పుడు; పావకః=అగ్ని; శలభానివ=మిడుతలనువలె; సంక్రుద్ధః = మిక్కిలియుఁగోపించినవాఁడనై; వానరముఖ్యానాం= వానరశ్రేష్ఠులయొక్క; తాని=ఆ; యూథాని=సమూహములను; భాగశః= వేయివేయిగా; నిర్దహిష్యామి= దహించెదను.

అగ్నిశలభంబులదహించునట్లు, నేనిప్పుడు; ఈకోపంబున, వానరోత్తములనందఱిఁ, వధించివచ్చెదను.

అని, తాత్పర్యము.

నాపరాధ్యంతి మే కామం వానరా వనచారిణః
జాతి రస్మద్విధానాం సా పురోద్యాన విభూషణమ్ ౪౪

టీక॥ వనచారిణః= అడవియందుఁదిరుగునట్టి; వానరాః=వానరులు; మే = నాకు; నాపరాధ్యంతి కామం=అపరాధమునేచేయలేదు. సా=ఆ; జాతిః=వానరజాతి; అస్మద్విధానాం=మావంటివారలకును; పురోద్యానవిభూషణం= పట్టణోద్యానములకలంకారము.

అడవులందిరుగుచుండుసీవానరులు, నాకేవిధమయినయపరాధముసుంతేయులేదు. మఱియునావానరజాతి, మావంటిలాసపురుషులకు, ఉద్యానవనభూషణముగానున్నది.

అని, తాత్పర్యము.

పురరోధస్య మూలంతు రాఘవ స్సహలక్ష్మణః
హతే తస్మిన్ హతం సర్వం తం వధిష్యామి సంయుగే. ౪౫

టీక॥ పురరోధస్య = పట్టణము ముట్టడించుటకు; మూలం తు = కారణము మాత్రము; సహలక్ష్మణః = లక్ష్మణునితోఁ గూడిన; రాఘవః = రాముఁడు. తస్మిన్ = ఆరాముఁడు; హతే = వధింపఁబడఁగా; సర్వం = అంతయు; హతం = వధింపఁబడినది. తం = ఆరాముని; సంయుగే = యుద్ధమునందు; వధిష్యామి = చంపెదను.

ఇప్పుడు, లంకచుట్టును ముట్టడించుటకు, రామలక్ష్మణులె కారణము; వారలం జంపిన, సర్వంబును హతంబగును; కావున రామలక్ష్మణులను యుద్ధమునందు వధించివచ్చెదను. అని కుంభకర్ణుండు, రాక్షసులతోఁ జెప్పెను.

అని, తాత్పర్యము.

ఏవం తస్య బ్రువాణస్య కుంభకర్ణస్య రాక్షసాః
నాదం చక్రు ర్మహాఘోరం కంపయంత ఇవార్ణవమ్. ౪౭

టీక॥ తస్య = ఆ; కుంభకర్ణస్య = కుంభకర్ణుఁడు; ఏవం = ఇట్లు; బ్రువాణస్య = చెప్పుచుండఁగా; రాక్షసాః = రాక్షసులు; అర్ణవం = సముద్రమును; కంపయంత ఇవ = అదించువారలువలె; మహాఘోరం = మహాభయంకరమయిన; నాదం = ధ్వనిని; చక్రుః = చేసిరి.

కుంభకర్ణుండట్లు చెప్పఁగానే; రాక్షసులందఱు, సముద్రంబు ఘూర్ణిల్లునట్లు, సంతోషంబున మహాధ్వనిఁ గావించిరి

అని, తాత్పర్యము.

తస్య నిష్పతత స్తూర్ణం కుంభకర్ణస్య ధీమతః
బభూవు ర్ఘోరరూపాణి నిమిత్తాని సమంతతః. ౪౮

టీక। ధీమతః = బుద్ధిమంతుండగు; తస్య = ఆ; కుంభకర్ణస్య = కుంభకర్ణుఁడు; తూర్ణం = శీఘ్రముగా; నిష్పతతః = పోవుచుండఁగా; సమంతతః = అంతటను; ఘోరరూపాణి = మిక్కిలియు భయంకరమయిన; నిమిత్తాని = నిమిత్తములు; బభూవుః = కలిగినవి.

బుద్ధిమంతుండగు నాకుంభకర్ణుండు, వేగంబుననట్లు యుద్ధంబునకుఁ బోవుచుండఁగా, నప్పుడు, మహాభయంకరంబులయిన యశుభనిమిత్తంబు లతనికిఁ గాడనూపినవి. అని, తాత్పర్యము.

ఉల్కాశనియుతా మేఘా బభూవు ర్గద్గదధ్వనాః
స సాగర వనాచైవ వసుధా సమకంపత. ౪౯

టీక॥ మేఘాః= మేఘములు; ఉల్కాశనియుతాః= జ్వాలలతోను పిడుగులతోనుఁగూడినవియు; గద్గదఘారుణాః= గాఢిదలువలెస్పష్టముగాని వర్ణ్నగలవియు; బభూవుః=అయినవి. ససాగరవనాచైవ= సముద్రములతోను వనములతోనుఁగూడిన; వసుధాచైవ = భూమియు; సమకంపత=వడఁకెను.

మేఘములు, జ్వాలలతోనుపిడుగులతోనుంగూడి గద్గదధ్వనులంబులయి యుండినవి; భూమియు సముద్రంబులతోనువనంబులతోనుంగూడ గడగడవడంకినది. అని, తాత్పర్యము.

ఘోరరూపా శ్శివా నేదు స్సజ్వాల కబళై ర్ముఖైః
మండలాన్యప సవ్యాని బబంధుశ్చ విహంగమాః. ౫౦

టీక॥ ఘోరరూపాః= మిక్కిలియు భయంకరములయిన; శివాః= నక్కలు; సజ్వాలకబళైః= మంటయనుకబళముతోఁగూడిన; ముఖైః= నోళ్ళతో; నేదుః=అఱచినవి. విహంగమాశ్చ=పక్షులును; అపసవ్యాని= ప్రదక్షిణములయిన; మండలాని= మండలాకారగమనములను; బబంధుః=కట్టినవి.

నక్కలు మహాభయంకరాకారంబుల, నోటమంటలుగ్రక్కుచు, నఱచినవి; పక్షులుఅపసవ్యమండలాకారంబునఁదిరిగి, కట్టినవి.

అని, తాత్పర్యము.

నిష్పపాతచ మాలేవ గృధ్రో౽స్య పథిగచ్ఛతః

టీక॥ గచ్ఛతః=పోవుచున్న; అస్య= ఈకుంభకర్ణునియొక్క; పథి = మార్గమునందు; గృధ్రః= గద్దలు; మాలేవ=పఙ్క్తివలె; నిష్పపాత=పడెను.

ఈకుంభకర్ణుఁడు పోవుచుండునప్పుడు, మార్గంబున, గద్దలు, మాలికవలెబారుగట్టి, వ్రాలినవి.

అని, తాత్పర్యము.

ప్రాస్ఫుర న్నయనం చాస్య సవ్యోబాహుశ్చ కంపతే. ౫౧

టీక॥ అస్య= ఈకుంభకర్ణునియొక్క; సవ్యం(అధ్యాహృతము)= ఎడమదైన; నయనంచ=కన్నును ; ప్రాస్ఫురత్=చలించినది. సవ్యః = ఎడమదైన; బాహుశ్చ=భుజమును; కంపతే = కదలినది.

కుంభకర్ణునిఎడమకన్నును ఎడమబాహువునుజలించినది. అని, తాత్పర్యము.

నిపపాత తదా చోల్కా జ్వలంతీ భీమనిస్స్వనా
ఆదిత్యో నిష్ప్రభశ్చాసీ న్నప్రవాతి సుఖోనిలః. ౫౨

టీక॥ తదా=అప్పుడు; జ్వలంతీ=మండుచున్నదియు; భీమనిస్స్వనా= భయంకరమయినధ్వనిగలదియునగు; ఉల్కాచ=కొఱవియు; నిపపాత=పడెను. ఆదిత్యశ్చ=సూర్యుఁడును . నిష్ప్రభః= కాంతిలేనివాఁడు; ఆసీత్ = ఆయెను. సుఖః=సుఖకరమయిన; అనిలః = వాయువు; నప్రవాతి=వీవదయ్యె.

అప్పుడు , భయంకరధ్వనియుతయి ప్రజ్వలించుచుకొఱవియొకటియాకాశంబుననుండిపడినది ; సూర్యుండుకాంతిహీనుండయ్యె; వాయువుసుఖంబుగా వీవదయ్యె. అని, తాత్పర్యము.

అచింతయి న్మహోత్పాతా నుత్థితా న్రోమహర్షణా న్
నిర్యయౌ కుంభకర్ణస్తు కృతాంత బలచోదితః. ౫౩

టీక॥ కుంభకర్ణస్తు=కుంభకర్ణుఁడును; కృతాంతబలచోదితః = కాలబలముచేఁ బ్రేరింపఁబడినవాఁడై ; ఉత్థితాన్=లేచిన ; రోమహర్షణాన్= గగుర్పాటుగలిగించునట్టి ; మహోత్పాతాన్= గొప్పయుత్పాతంబులను; అచింతయన్=చింతింపనివాఁడై; నిర్యయౌ=వెడలెను.

కుంభకర్ణుండు , కాలచోదితుండై, మహాభయంకరంబులగు నాయుత్పాతంబుల సరకుసేయక , యుద్ధంబునకుఁ బోయెను. అని, తాత్పర్యము.

స లంఘయిత్వా ప్రాకారం పద్భ్యాం పర్వతసన్నిభః
దదర్శాభ్రఘనప్రఖ్యం వానరానీక మద్భుతమ్. ౫౪

టీక॥ పర్వతసన్నిభః= పర్వతముతో సమానుఁడగు; సః= ఆకుంభకర్ణుఁడు; పద్భ్యాం= పాదములచేత; ప్రాకారం= ప్రహరిని; లంఘయిత్వా= దాఁటి; అభ్రఘనప్రఖ్యం= మేఘసమూహముల తో సమానమయినదియు; అద్భుతం= ఆశ్చర్యకరమయినదియునగు; వానరానీకం= వానరసైన్యమును; దదర్శ= చూచెను.

పర్వతాకారుండగు నా కుంభకర్ణుండు, పాదంబులచేతనే ప్రాకారంబులంఘించి, మేఘసమూహంబువలెనున్న యాశ్చర్యకరంబగు వానరసేనంజూచెను.

అని, తాత్పర్యము.

తే దృష్ట్వా రాక్షసశ్రేష్ఠం వానరాః పర్వతోపమమ్
వాయునున్నా ఇవఘనా యయుస్సర్వా దిశ స్తదా. ౫౫

టీక॥ తదా= అప్పుడు; తే= ఆ; వానరాః= వానరులు; పర్వతోపమం= పర్వతముతోఁబోలికగల, రాక్షసశ్రేష్ఠం= రాక్షసోత్తముఁడగు కుంభకర్ణునిగూర్చి; దృష్ట్వా= చూచి; వాయునున్నాః= వాయువుచేఁ దోయఁబడిన; ఘనాఇవ= మేఘములువలె; సర్వాః= సమస్తములయిన; దిశః= దిక్కులనుగూర్చి; యయుః= పోయిరి.

అప్పుడా వానరులు, పర్వతాకారుండగు నా కుంభకర్ణుఁజూచి, భయంబున, గాలిచేఁ గొట్టఁబడిన మేఘంబులకైవడిఁ దశదిశలకుం బాఱిరి.

అని, తాత్పర్యము.

త ద్వానరానీక మతిప్రచండం
దిశో ద్రవ ద్భిన్న మివాభ్రజాలమ్
స కుంభకర్ణ స్సమవేక్ష్య హర్షా
న్ననాద భూయో ఘనవ ద్ఘనాభః. ౫౬

టీక॥ ఘనాభః = మేఘముయొక్క కాంతివంటి కాంతిగల; సః = ఆ; కుంభకర్ణః = కుంభకర్ణుఁడు; అతిప్రచండం = మిక్కిలియు భయంకరమును; భిన్నం = భేదిల్లిన; అభ్రజాలమివ = మేఘసమూహమువలె; దిశః = దిక్కులనుగూర్చి; ద్రవత్ = పరుగెత్తుచున్నదియునగు; తత్ = ఆ; వానరానీకం = వానరసేనను; సమవేక్ష్య = చూచి; హర్షాత్ = సంతోషమువలన; ఘనవత్ = మేఘమువలె; ననాద = అఱచెను.

మేఘసమానుఁడగు నాకుంభకర్ణుం డు, అతిభయంకరంబగు నవ్వానరసేన ఛిన్నమేఘసమూహంబులైవడి, దశదిశలకుఁ బాఱుటఁ జూచి, సంతోషంబున, మేఘంబువలెఁ గర్జనంబు గావించెను. అని, తాత్పర్యము.

తే తస్య ఘోరం నినదం నిశమ్య
యథా నినాదం దివి వారిదస్య
పేతుర్ధరణ్యాం బహవః ప్లవంగా
నికృత్తమూలా ఇవ సాలవృక్షాః. ౫౭

టీక॥ తే = ఆ; ప్లవంగాః = వానరులు; బహవః = పెక్కండ్రు; దివి = ఆకాశమునందు; వారిదస్య = మేఘముయొక్క; నినాదంయథా(స్థితం) = ధ్వనివలెనున్న; తస్య = ఆకుంభకర్ణునియొక్క; ఘోరం = భయంకరమయిన; నినదం = ధ్వనిని; నిశమ్య = విని; నికృత్తమూలాః = ఛేదింపఁబడినయడుగులుగల; సాలవృక్షాఇవ = మద్దిచెట్లువలె; ధరణ్యాం = భూమియందు; పేతుః = పడిరి.

ఆకాశంబునందు మేఘగర్జనముం బోలెనతిభయంకరమయిన యాకుంభకర్ణునిధ్వనిని విని, వానరులు పెక్కండ్రు, ఛిన్నమూలంబులగు సాలవృక్షములైపడి, నేలంబడిరి.

అని, తాత్పర్యము.

విపులపరిఘవాన్ స కుంభకర్ణో
రిపునిధనాయ వినిస్సృతో మహాత్మా


కపిగణ భయ మాదధ త్సుభీమం.
ప్రభురివ కింకరదండవా న్ యుగాంతే. ౫౮

టీక॥మహాత్మా= అధికమయినబలముగల; విపులపరిఘవాన్= విశాలమయినయినుపగుదియగల; సః=ఆ; కుంభకర్ణః=కుంభకర్ణుఁడు; సుభీమం= మిక్కిలియునధికమయిన ; కపిగణభయం= వానరసమూహమునకు భయమును; ఆదధత్=చేయుచు ; యుగాంతే=ప్రళయకాలమునందు; కింకరదండవాన్=కింకరులునుదండమునుగల; ప్రభురివ= యముఁడువలె ; రిపునిధనాయ=శత్రువధముకొఱకు ; వినిస్సృతః=వెడలెను.

మహాబలశాలియగు కుంభకర్ణుండు, విశాలంబగుపరిఘంబుచేఁ బూని, వానరులుచూచిభయంబునంబొఱ, ప్రళయకాలంబునఁగింకరులతోఁ గూడిన దండధరుండగుయమునివలె, భయంకరాకారుండై, శత్రువధంబునకుఁ బోయెను. అని, తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
యుద్ధకాండే, పంచషష్టితమస్సర్గః.
ఇది , స్పష్టార్థము.

ఇది, పరమార్థచంద్రికాఖ్యానంబగు, శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానంబునందు, యుద్ధకాండపంచషష్టితమసర్గటీక, ముగిసినది.



౪౨

షట్షష్టితమసర్గప్రారంభః.

సలంఘయిత్వా ప్రాకారం గిరికూటోపమో మహాన్
నిర్యయౌ నగరా త్తూర్ణం కుంభకర్ణో మహాబలః. ౧

టీ॥ గిరికూటోపమః = పర్వతశిఖరముతోఁ బోలికగలవాఁడును; మహాన్ = మహాకాయుండును; మహాబలః = అధికమయినబలముగలవాఁడునగు; సః = ఆ; కుంభకర్ణః = కుంభకర్ణుఁడు; ప్రాకారం = ప్రాకారమును; లంఘయిత్వా = దాఁటి; నగరాత్ = పట్టణమునుండి; తూర్ణం = శీఘ్రముగా; నిర్యయౌ = వెడలెను.

పర్వతశిఖరాకారుండును మహాకాయుఁడును మహాబలుండునగు నాకుంభకర్ణుండు, అట్లు ప్రాకారమును లంఘించి, శీఘ్రముగఁ బట్టణమునుండి, యుద్ధభూమికిం బోయెను. అని, తాత్పర్యము.

స ననాద మహానాదం సముద్ర మభినాదయన్
జనయన్నివ నిర్ఘాతాన్ విధమన్నివ పర్వతాన్. ౨

టీ॥ సః = ఆకుంభకర్ణుఁడు; సముద్రం = సముద్రమును; అభినాదయన్ (ఇవ) = ధ్వనింపఁజేయువాఁడువలె; నిర్ఘాతాన్ = పిడుగులను; జనయన్నివ = కలిగించువాఁడువలె; పర్వతాన్ = కొండలను; విధమన్నివ = పగలుచువాఁడువలె; మహానాదం = మహాధ్వనిని; ననాద = చేసెను.

ఆకుంభకర్ణుఁడు, సముద్రంబు మ్రోఁగునట్లు పిడుగులు పడునట్లు పర్వతంబులు పగులునట్లు, సింహనాదంబు గావించెను. అని, తాత్పర్యము.

తమవధ్యం మఘవతా యమేన వరుణేన వా
ప్రేక్ష్య భీమాక్ష మాయాంతం వానరా విప్రదుద్రువుః. ౩

టీ॥ వానరాః = వానరులు; మఘవతా = ఇంద్రునిచేతఁగాని; యమేన = య

మునిచేతఁగాని; వరుణేనవా = వరుణునిచేతఁగాని; అవధ్యం = వధింపరానివాఁడును; భీమాక్షం = భయంకరములయిన కన్నులుగలవాఁడును; ఆయాంతం = వచ్చుచున్నవాఁడునగు; తం = ఆ కుంభకర్ణుని; ప్రేక్ష్య = చూచి; విప్రదుద్రువుః = పాఱిరి.

ఇంద్రునకుఁగాని యమునకుఁ గాని వరుణునకుఁగాని వధింపనలవిగానివాఁడును భయంకరములగు కన్నులుగలవాఁడునగు నా కుంభకర్ణుండు వచ్చుటం జూచి, వానరులు, భయంబునం బాఱిరి.

అని, తాత్పర్యము.

తాంస్తు విప్రద్రుతాన్ దృష్ట్వా వాలిపుత్రాంగదోఽబ్రవీత్
నలం నీలం గవాక్షంచ కుముదంచ మహాబలమ్. ౪

టీక॥ వాలిపుత్రః = వాలికుమారుఁడగు; అంగదః = అంగదుఁడు; విప్రద్రుతాన్ = పరుగెత్తిన; తాన్ = ఆవానరులను; దృష్ట్వాతు = చూచినంతనే; నలం = నలుని; నీలం = నీలుని; గవాక్షంచ = గవాక్షుని; మహాబలం = అధికమయినబలముగల; కుముదంచ = కుముదునింగూడ; అబ్రవీత్ = చెప్పెను.

వాలికుమారుండగు నంగదుండు, వానరవీరులట్లు భయంబునం బాఱుటం జూచి, నలుని నీలుని గవాక్షుని మహాబలుండగు కుముదునిం జూచి, యిట్లనియె.

అని, తాత్పర్యము.

ఆత్మానమత్ర విస్మృత్య వీర్యాణ్యభిజనానిచ
క్వగచ్ఛథ భయత్రస్తాః ప్రాకృతా హరయో యథా. ౫

టీక॥ అత్ర = ఇప్పుడు; ఆత్మానం = స్వరూపమును; వీర్యాణి = పరాక్రమములను; అభిజనానిచ = ప్రశస్తకులములను; విస్మృత్య = మఱచి; ప్రాకృతాః = అల్పులయిన; హరయోయథా = వానరులవలె; భయత్రస్తాః = భయముచేఁ బీడింపఁబడినవారలయి; క్వ = ఎచ్చటికి; గచ్ఛథ = పోవుచున్నారు?

ఇప్పుఁడు, వీరులు, మీస్వరూపమును పరాక్రమములను గులంబులను మఱచి, క్షుద్రవానరులకైవడి, భయపడి, యెచ్చటికిఁ బోయెదరు?

అని, తాత్పర్యము.

స ౬౬

సాధు సౌమ్యా నివర్తధ్వం కిం ప్రాణాన్ పరిరక్షథ
నాలం యుద్ధాయ వై రక్షో మహతీయం విభీషికా. ౬

టీక॥ సౌమ్యాః=సౌమ్యులగు వానరులారా! సాధు=బాగు! నివర్తధ్వం=మఱలుఁడు; ప్రాణాన్=ప్రాణములను; పరిరక్షథకిం=రక్షించుచున్నారేమి? రక్షః=రాక్షసుఁడు; యుద్ధాయ=యుద్ధము కొఱకు; ("వై" అనునది పాదపూరణార్థము); నాలం=సమర్థుఁడు కాఁడు. ఇయం=ఇయది; మహతీ=గొప్పదైన; విభీషికా=భయము గలిగించు యంత్రము.

సౌమ్యులగు వానరులారా! చక్కఁగా నన్నది! మఱలుఁడు; ప్రాణముల రక్షించుకొనెదరేమి? ఈతఁడు యుద్ధము సేయువాఁడు కాఁడు; ఇది, మనకు భయము గలుగుటకై నిర్మింపఁబడిన యంత్రము. అని, తాత్పర్యము.

మహతీ ముత్థితా మేనాం రాక్షసానాం విభీషికామ్
విక్రమా ద్విధమిష్యామో నివర్తధ్వం ప్లవంగమాః. ౭

టీక॥ ప్లవంగమాః=వానరులారా! రాక్షసానాం=రాక్షసులయొక్క; ఏనాం=ఈ; మహతీం=గొప్పదగు; ఉత్థితాం=లేచిన; విభీషికాం=భయజనక యంత్రమును; విక్రమాత్=పరాక్రమమువలన; విధమిష్యామః=ధ్వంసము చేసెదము. నివర్తధ్వం=మఱలుఁడు.

వానరులారా! ఈ రాక్షసుల భయజనక మహాయంత్రమును మనము పరాక్రమించి, నాశనము సేయుదము; మఱలి రండు. అని యంగదుండు, సవానరులతోఁ జెప్పెను. అని, తాత్పర్యము.

కృచ్ఛ్రేణ తు సమాశ్వస్య సంగమ్య చ తతస్తతః
వృక్షాద్రిహస్తా హరయ స్సంప్రతస్థూ రణాజిరమ్. ౮

టీక॥ హరయః=వానరులు; కృచ్ఛ్రేణ తు=కష్టముచేతనే; సమాశ్వస్య=ఊఱడిల్లి; తతస్తతః=అంతకంతకు; సంగమ్య చ=చేరియు; వృక్షాద్రిహస్తాః=వృక్షములను పర్వతములను చేతులంగలవారై; రణాజిరం=యుద్ధభూమిని

గూర్చి; సంప్రతస్థుః=పోయిరి.

వానరులు, అంత, కష్టంబున; ఊఁటనొంది, యుండఁజేరి, వృక్షంబులను బర్వతంబులనుం జేకొని, యుద్ధభూమికింబోయిరి. అని, తాత్పర్యము.

తే నివృత్య తు సంక్రుద్ధాః కుంభకర్ణం వనౌకసః
నిజఘ్నుః పరమక్రుద్ధా స్సమదా ఇవ కుంజరాః ।

టీక॥ తే=ఆ; వనౌకసః = వానరులు; సంక్రుద్ధాః= మిక్కిలియుఁ గోపించినవారలయి; నివృత్య తు = మఱలినంతనె; సమదాః = మదముతోఁగూడిన; కుంజరా ఇవ=ఏనుంగులువలె; పరమక్రుద్ధాః= మిక్కిలియుఁ గోపించినవారలయి; కుంభకర్ణం= కుంభకర్ణుని; నిజఘ్నుః=కొట్టిరి.

ఆవానరులు, అట్లు, మఱియు ద్ధభూమికివచ్చి, పరమక్రుద్ధులయి, మత్తగజంబులచందంబున, నుక్కుమిగిలి, కుంభకర్ణుం బ్రహరించిరి.

అని, తాత్పర్యము.

ప్రాంశుభి ర్గిరిశృంగైశ్చ శిలాభిశ్చ మహాబలః
పాదపైః పుష్పితాగ్రైశ్చ హన్యమానో న కంపతే. ౧౦

టీక॥ మహాబలః = అధికమయినబలముగలకుంభకర్ణుఁడు; ప్రాంశుభిః=ఉన్నతములయిన; గిరిశృంగైశ్చ= పర్వతశిఖరములచేతను; శిలాభిశ్చ= ఱాళ్ళచేతను; పుష్పితాగ్రైః= పూచినకొనలుగల; పాదపైశ్చ= వృక్షములచేతను; హన్యమానః = కొట్టఁబడుచున్నవాఁడై; నకంపతే=చలింపలేదు.

మహాబలుండగు కుంభకర్ణుండు, ఉన్నతంబులగు పర్వతశిఖరంబులచేతను ఱాళ్ళచేతను బుష్పితంబులగు వృక్షంబులచేతను, నెంతకొట్టఁబడినను, జలనంబునొందఁడయ్యె. అని, తాత్పర్యము.

తస్య గాత్రేషు పతితా భిద్యంతే శతశశ్శిలాః
పాదపాః పుష్పితాగ్రాశ్చ భగ్నాః పేతు ర్మహీతలే. ౧౧

టీ॥ శిలాః = ఱాళ్లు; తస్య = ఆకుంభకర్ణునియొక్క; గాత్రేషు = అవయవములయందు; పతితాః = పడినవై; శతశః = నూఱువ్రయ్యలయి; భిద్యంతే = పగిలినవి. పుష్పితాగ్రాః = పూచినకొనలుగల; పాదపాశ్చ = వృక్షములును; భగ్నాః = విఱిగినవై; మహీతలే = భూతలమునందు; పేతుః = పడినవి.

ఆ ఱాళ్లును పుష్పితంబులగు వృక్షంబులును, ఆకుంభకర్ణుని మేనందగిలి, నూఱువ్రయ్యలయి, నేలంబడినవి. అని, తాత్పర్యము.

సోఽపి సైన్యాని సంక్రుద్ధో వానరాణాం మహౌజసామ్
మమంథ పరమాయత్తో వనాన్యగ్ని రివోత్థితః. ౧౨

టీ॥ సోఽపి = ఆకుంభకర్ణుఁడును; సంక్రుద్ధః = కోపమునొందినవాఁడై; పరమాయత్తః = మిక్కిలియుఁ బ్రయత్నముగలవాఁడై; మహౌజసాం = అధికమగునపరాక్రమముగల; వానరాణాం = వానరులయొక్క; సైన్యాని = సేనలను; ఉత్థితః = లేచిన; అగ్నిః = అగ్ని; వనానివ = అడవులనువలె; మమంథ = వధించెను.

ప్రజ్వలించుచున్నకార్చిచ్చు వనంబులదహించునట్లు, ఆకుంభకర్ణుండును, బరమకుపితుండై, మహాపరాక్రమశాలులగునవ్వానరుల వధింపనారంభించెను. అని, తాత్పర్యము.

లోహితార్ద్రాస్తు బహవ శ్శేరతే వానరర్షభాః
నిరస్తాః పతితా భూమౌ తామ్రపుష్పా ఇవద్రుమాః. ౧౩

టీ॥ బహవః = పెక్కండ్రు; వానరర్షభాః = వానరశ్రేష్ఠులు; నిరస్తాః = కొట్టఁబడినవారలయి; లోహితార్ద్రాస్తు = నెత్తురుచేఁ దడిసినవారలవై; భూమౌ = నేలయందు; పతితాః = పడినవారలయి; తామ్రపుష్పాః = ఎఱ్ఱనిపూలుగల; ద్రుమాఇవ = వృక్షములవలె; శేరతే = పరుండిరి.

వానరోత్తములు పెక్కండ్రు, కుంభకర్ణునిచేనిహతులయి, దేహమంతయు నెత్తురువెల్లువలుగా, నేలంబడి, యెఱ్ఱనిపుష్పములుగలవృక్షములుపగిదినొప్పుచుండిరి. అని, తాత్పర్యము.

లంఘయంతః ప్రధావంతో వానరా నావలోకయన్

టీక॥ వానరాః=వానరులు ; లంఘయంతః= దాటుచు; ప్రధావంతః= పరుగెత్తుచు; నావలోకయన్ (నావాలోకయన్)=చూడకైరి.

వానరులు, వెనకకుఁదిరిగిచూడక, యొకరినొకరులంఘించి, యతివేగంబు నంబరుగెత్తిరి. అని, తాత్పర్యము.

కేచిత్సముద్రే పతితాః కేచిద్గగన మాశ్రితాః. ౧౪

వధ్యమానా స్తు తే వీరా రాక్షసేన బలీయసా

టీక॥ బలీయసా= అధికమయినబలముగల; రాక్షసేన = కుంభకర్ణునిచేత; వధ్యమానాః = చంపఁబడుచున్న; తే=ఆ; వీరాస్తు=వానరవీరులును ; కేచిత్=కొందఱు; సముద్రే=సముద్రమునందు; పతితాః=పడిరి. కేచిత్ = కొందఱు; గగనం=ఆకాశమును; ఆశ్రితాః= పొందిరి.

అట్లు బలవంతుండగు కుంభకర్ణునిచే వధింపఁబడుచు , నావానరవీరులోపలఁ జాలక, కొందఱు, సముద్రమునం బడిరి; కొందఱాకాశంబున కెగ్గెరిరి. అని, తాత్పర్యము.

సాగరం యేన తే తీర్ణాః పథా తేన ప్రదుద్రువుః. ౧౫

టీక॥ తే=ఆవానరులు; యేన = ఏ మార్గముచేత; సాగరం= సముద్రమును; తీర్ణాః=దాటినారో; తేన=ఆ; పథా=మార్గముచేత; ప్రదుద్రువుః= పరుగెత్తిరి.

ఆవానరులు కొందఱు, మున్నెత్తౌ సేతుమార్గంబునసముద్రంబు దాటివచ్చినారో, ఆసేతుమార్గముంబట్టి పరుగెత్తిరి. అని, తాత్పర్యము.

తే స్థలాని తథా నిమ్నాం విషణ్ణవదనా భయాత్

టీక॥ తే=ఆవానరులు; భయాత్=భయమువలన; విషణ్ణవదనాః= దుఃఖిత

ములయినముఖములుగలవారలును; స్థలాని=మిట్టభూములను; తథా=అట్లు; నిమ్నం=పల్లమును; ఆశ్రితాః= (అధ్యాహృతము)=పొందిరి.

ఆవానరులు, భయంబున వెలవెలంబోవుముఖంబులతోఁ, గొందఱు మిట్టభూములకును గొందఱు పల్లములకును బరుగెత్తిరి. అని, తాత్పర్యము.

ఋక్షా వృక్షాన్ సమారూఢాః కేచి త్పర్వత మాశ్రితాః. ౧౨

టీక॥ ఋక్షాః= ఎలుఁగుబంటులు; వృక్షాన్= వృక్షములను; సమారూఢాః=ఎక్కినవి. కేచిత్=కొన్ని; పర్వతం=కొండను; ఆశ్రితాః = పొందినవి.

భల్లూకంబులుకొన్నివృక్షంబులనారోహించినవి;కొన్నిపర్వతంబుల నెక్కినవి. అని, తాత్పర్యము.

మమజ్జు రర్ణవే కేచి ద్గుహాః కేచి త్సమాశ్రితాః
నిషేదుః ప్లవగాః కేచి త్కేచి న్నైవావతస్థిరే
కేచి ద్భూమౌ నిపతితాః కేచి త్సుప్తా మృతా ఇవ. ౧౩

టీక॥ కేచిత్=కొందఱు; అర్ణవే= సముద్రమునందు; మమజ్జుః= మునిఁగిరి; కేచిత్=కొందఱు; గుహాః= గుహలను; సమాశ్రితాః=పొందిరి. కేచిత్= కొందఱు; ప్లవగాః= వానరులు; నిషేదుః= కూర్చుండిరి. కేచిత్= కొందఱు; నైవావతస్థిరే=నిలువనేలేదు. కేచిత్= కొందఱు; భూమౌ=నేలయందు; నిపతితాః=పడిరి. కేచిత్=కొందఱు; మృతాఇవ=చచ్చినవారువలె; సుప్తాః= నిద్రించిరి.

కొందఱు, సముద్రంబునం బడిమునింగిరి; కొందఱువానరులు గుహలం బ్రవేశించిరి; కొందఱు భయంబున నేమియుం దోఁపక కూర్చుండిరి; కొందఱు నిలువక పాఱిరి; కొందఱు నేలంబడిరి; కొందఱు మూర్ఛనొంది చచ్చినట్లుపడియుండిరి. అని, తాత్పర్యము.

తాన్ సమీక్ష్యాఙ్గదో భగ్నాన్ వానరా నిద మబ్రవీత్.



టీక॥అంగదః= అంగదుఁడు ; భగ్నాన్=పరాజయము నొందిన; తాన్=అ;వానరాన్=వానరులను; సమీక్ష్య=చూచి;ఇదం=ఈ మాటను; అబ్రవీత్=చెప్పెను.

అంగదుండు, అట్లుపరాజితులయి పరుగెత్తుచున్న వానరులం జూచి, యిట్లని, చెప్పెను. అని, తాత్పర్యము.

అవతిష్ఠత యుధ్యామో నివర్తధ్వం ప్లవంగమాః. ౧౪

టీక॥ప్లవంగమాః= వానరులారా! అవతిష్ఠత=నిలువుఁడు. యుధ్యామః=పోరుదము.నివర్తధ్వం= మఱలుఁడు.

వానరులారా! నిలువుఁడు;పరుగెత్తవలదు;యుద్ధము గావింతము ; మఱలిరండు. అని, తాత్పర్యము.


భగ్నానాం వో నపశ్యామి పరిగమ్య మహీమిమామ్
స్థానం సర్వే నివర్తధ్వం కిం ప్రాణాన్ పరిరక్షథ. ౧౫

టీక॥భగ్నానాం= భంగమునొందిన;వః=మీకు;ఇమాం= ఈ; మహీం=భూమిని;పరిగమ్య=చుట్టఁబడి;స్థానం=స్థానమును;నపశ్యామి=చూడను . సర్వే=అందఱును;నివర్తధ్వం=మఱలుఁడు.ప్రాణాన్=ప్రాణములను;పరిరక్షథకిం=రక్షించుకొనుచున్నారేమి?

మీరిప్పుడిచ్చటనుండిభయపడి పరుగెత్తియీభూమియంతయుఁదిరిగినను, మీకుఁదాఁగుటకుచోటుదొరకదు;కావున, అందఱునుమఱలిరండు; ప్రాణంబులరక్షించుకొనిరేమిప్రయోజనము? అని, తాత్పర్యము.

నిరాయుధానాం ద్రవతా మసంగగతిపౌరుషాః
దారాహ్యపహసిష్యంతి సవైఘోరస్సు జీవినామ్. ౧౬

టీక॥అసంగగతిపౌరుషాః=ఎదురులేనిపరాక్రమముగలవానరులారా! నిరాయుధానాం= ఆయుధములేనివారలయి;ద్రవతాం=పరుగెత్తుచుండఁగా; దారాః=భార్యలు; అపహసిష్యంతి= పరిహాసముసేయుదురుగదా ! సుజీవి



వాం=మంచిబ్రతుకుగలవారలకు; సతై=అదియే; ఘాతః=మరణము.

ఎదురులేనిపరాక్రమముగల వానరులారా! మీరిలాయుద్ధంబువిడిచి పరుగెత్తుదురేని మీభార్యలెదియు ఎగతాళిసేయుదురు; పౌరుషులుగలవారలకు, అదిమరణముకన్న హెచ్చుగదా!

అని, తాత్పర్యము.

కులేషు జాతాః సర్వే౽స్మః విస్తీర్ణేషు మహత్సు చ
క్వ గచ్ఛథ భయత్రస్తా హరయః ప్రాకృతా యథా. ౨౧

టీక॥ సర్వే=అందఱమును; విస్తీర్ణేషు=విశాలములును; మహత్సుచ=పూజ్యములు నగు; కులేషు=వంశములయందు; జాతాః=పుట్టినవారలము. స్మః=అగుచున్నాము; ప్రాకృతాః=క్షుద్రమయిన; హరయోయథా=వానరులవలె; భయత్రస్తాః=భయపీడితులై; క్వ=ఎచ్చటికి; గచ్ఛథ=పోవుచున్నారు?

మనమందఱమును బహుబంధుసహితంబును బూజనీయంబులు నగు కులంబులంబుట్టినారము; అట్లుండఁగా, క్షుద్రవానరులుంబోలె, మీరలు భయపడి, యెందుంబోవుచున్నారు. అని, తాత్పర్యము.

అనార్యాః ఖలు యద్భీతా స్త్యక్త్వా వీర్యం ప్రధావథ

టీక॥ యత్=ఏందువలన; భీతాః=భయమునొందినవారలయి; వీర్యం=పరాక్రమమును; త్యక్త్వా=విడిచి; ప్రధావథ=పరుగెత్తుచున్నారో; తత్=అందువలన; అనార్యాః ఖలు; అల్పులరుగదా!

మీరలు, భయంబునఁ, బరాక్రమంబువిడిచి, పరుగెత్తుచున్నారు గావున, అల్పులని చెప్పంబడుదురు.

అని, తాత్పర్యము.

వికత్థనాని వో యాని తదా వై జనసంసది. ౨౨
తాని వః క్వను యాతాని సోదగ్రాణి మహాంతి చ

టీక॥ తదా=అప్పుడు ("వై" అనునది పాదపూరణార్థము); జనసంసది=

జనసమూహమునందు; వః = మీయొక్క; వికత్థనాః = ఆత్మస్తుతులు; యాః (సంతి) = ఏవిగలవో; సౌదగ్ధ్యేన = గౌరవముతోఁ గూడినవియు; మహాంతి చ = అధికములయినవియునగు; వః = మీయొక్క; తాని = ఆయాత్మస్తుతులు; క్వ = ఎచ్చటికి; యాతాని = పోయినవి?

మున్ను, మీరలు, జనులయెదుట, మేమట్టివారము ఇట్టివారమని పెక్కువిధంబుల నాత్మస్తుతులు చేసికొంటిరే; ఆవియన్నియు నిప్పుడెచ్చటికిఁబోయినవి? అని, తాత్పర్యము.

భీరుప్రవాదాః శ్రూయంతే యస్తు జీవతి ధిక్కృతః. ౨౩
మార్గస్సత్పురుషైర్జుష్టస్సేవ్యతాం త్యజ్యతాం భయమ్

టీ॥ యః = ఎవ్వఁడు; ధిక్కృతః = పరాజితుఁడై; జీవతి = బ్రతికియుండునో; తస్మిన్ (అధ్యాహృతమే) తు = అతనివిషయమును; భీరుప్రవాదాః = పిఱికియనుమాటలు; శ్రూయంతే = వినఁబడుచున్నవి. సత్పురుషైః = సత్పురుషుల చేత; జుష్టః = సేవింపఁబడిన; మార్గః = మార్గము; సేవ్యతాం = సేవింపఁబడుఁగాక. భయం = భయము; త్యజ్యతాం = విడువఁబడుఁగాక.

పరాజయముఁబొంది జీవించియుండువానిని, జనులందఱు, పిఱికివాఁడని చెప్పుదురు; సత్పురుషులచే సేవింపఁబడు మార్గమును అవలంబింపుఁడు; భయంబు వదలుఁడు. అని, తాత్పర్యము.

న యామహే హి నిహతాః పృథివ్యామల్పజీవితాః ౨౪
దుష్ప్రాపం బ్రహ్మలోకం వా ప్రాప్నుమో యుధి సూదితాః

టీ॥ అథ = ఇంక; అల్పజీవితాః = స్వల్పమయిన యాయుస్సుగలవారలము; నిహతాః = చంపఁబడినవారము; పృథివ్యాం = భూమియందు; శయామహే = పరుండెదము. యుధి = యుద్ధమునందు; సూదితాః = వధింపఁబడినవారలము; దుష్ప్రాపం = పొందనలవిగాని; బ్రహ్మలోకం వా = బ్రహ్మలోకమునుగాని; ప్రాప్నుమః = పొందుదుము.

ఇంక, మనకాయుస్సు స్వల్పమయి, యుద్ధమునందు నిహతులమయి నేలంబ

దుడు మేని, యుద్ధమునకు హేతులము గాఁజేసి, ఎట్టివారికినిబొందనలవి గానిబ్రహ్మలోకముమనకుఘట్టిల్లును.
అని, తాత్పర్యము.

సంప్రాప్స్యామః కీర్తిం వా నిహత్వా శత్రుమాహవే. ౨౫
జీవితం వీరలోకస్య మోక్ష్యామో వసువానరాః

టీక॥వానరాః=వానరులారా! ఆహవే=యుద్ధమునందు; శత్రుం=శత్రువును;నిహత్వా(నిహత్య)= వధించి;కీర్తింవా = కీర్తినిగాని; సంప్రాప్స్యామః=పొందుదుము. వీరలోకస్య=బ్రహ్మలోకమునకు;వసు=మూల్యమయిన;జీవితం=ప్రాణమును గాని; మోక్ష్యామః=విడిచెదము.

వానరులారా! యుద్ధంబునశత్రువును వధించికీర్తి యేనిం బొందుదము; లేకయుద్ధంబునఁ బ్రాణమువిడిచి, బ్రహ్మలోకము నేనిం బొందుదము.
అని, తాత్పర్యము.

న కుంభకర్ణః కాకుత్స్థం దృష్ట్వా జీవన్ గమిష్యతి. ౨౬
దీప్యమాన మివాసాద్య పతంగో జ్వలనం యథా


టీక॥దీప్యమానం = మండుచున్న; జ్వలనం=అగ్నిసామీప్యమును;ఆసాద్య=పొందినట్లు; పతంగోయథా=మిడుతవలె;కుంభకర్ణః=కుంభకర్ణుడు; కాకుత్స్థం=రాముని;దృష్ట్వా=చూచి; జీవన్ = బ్రతికినవాఁడై; నగమిష్యతి= పోఁజాలఁడు.

మండుచున్న నిప్పునజూచి మిడుత ప్రాణముతోఁ బోఁజాలనట్లు, కుంభకర్ణుండు, రాముఁజూచి, ప్రాణముతో మఱలఁబోఁజాలఁడు.
అని, తాత్పర్యము.

పలాయనేన చోద్దిష్టా ప్రాణాన్ రక్ష్యామహే వయమ్. ౨౭
ఏకేన బహవో భగ్నా యశో నాశం గమిష్యతి

టీక॥వయం=మనము;బహవః=పెక్కుండ్రము;ఏకేన = ఒక్కనిచేత;భగ్నాః = భంగమునొందినవారలమయి; పలాయనేనచ=పరుగెత్తుటచేతను;

స ౬౬



దిష్టాః=వ్యపదిష్టులమయి; ప్రాణాన్=ప్రాణములను; రక్ష్యామహే (యది)=రక్షించుకొందుమేని; యశః = కీర్తి; నాశం=నాశమును; గమిష్యతిహి=పొందఁగలదు.

మనము పిరికివారమై, ఒకరుకుంభకర్ణునకు భయపడి, పరుగెత్తి ప్రాణంబులు రక్షించుకొందుమేని, మనమిన్నాళ్లును సంపాదించిన కీర్తియంతయు నాశమునొందును. అని, యంగదుండు వానరులతోఁ జెప్పెను.

అని, తాత్పర్యము.

ఏవం బ్రువాణం తం శూరం అంగదం కనకాంగదమ్. ౨౮

ద్రవమాణాస్తతో వాక్యమూచుః శూరైర్విగర్హితమ్

టీక॥ తతః=అంత; ద్రవమాణాః=పరుగెత్తుచున్న వానరులు; ఏవం=ఇట్లు; బ్రువాణం=చెప్పుచున్నవాఁడును; శూరం= యుద్ధమునందు భయములేనివాఁడును; కనకాంగదం= బంగారుబాహుపురులుగలవాఁడునగు; తం= ఆ; అంగదం=అంగదునిగూర్చి; శూరైఃవిగర్హితం = శూరులచేనిందింపఁబడిన; వాక్యం=మాటను; ఊచుః=చెప్పిరి.

అంత, నిట్లు ప్రకారంబుగం జెప్పుచున్న, బంగారు బాహుపురులు దాల్చియున్నవాఁడగు నంగదునిఁ జూచి భయంబునం, బరుగెత్తు వానరులు, శూరులచే నిందితమగు మాట, నిట్లని, చెప్పిరి.


అని, తాత్పర్యము.

కృతం నః కదనం ఘోరం కుంభకర్ణేన రక్షసా. ౨౯

న స్థానకాలో గచ్ఛామో దయితం జీవితం హి నః

టీక॥ రక్షసా=రాక్షసుఁడైన; కుంభకర్ణేన=కుంభకర్ణునిచేత; నః=మాయొక్క; ఘోరం=భయంకరమయిన; కదనం=మర్దించుట; కృతం=చేయఁబడినది. స్థానకాలః = నిలుచుటకు, కాలము; న=కాదు. గచ్ఛామః=పోవుదము. నః=మాకు; జీవితం=ప్రాణము; దయితం హి=ఇష్టముగదా!

కుంభకర్ణుండు, మమ్ము భయంకరముగా మర్దించుచున్నాఁడు; ఇది నిలుచుటకు సమయము కాదు; కాఁబట్టి పోవుదము; మాకు ప్రాణము కావలసినది.



అని, యావానరులు, అంగదునితోఁ జెప్పిరి. అని, తాత్పర్యము.

ఏతావ దుక్త్వా వచనం సర్వే తే భేజిరే దిశః. ౩౦
భీమం భీమాక్షమాయాంతం దృష్ట్వా వానరయూథపాః

టీక॥ తే=ఆ; వానరయూథపాః= వానరశ్రేష్ఠులు; సర్వే=అందఱును; ఏతావత్= ఇంతమాత్రము; వచనం= మాటను; ఉక్త్వా = చెప్పి; ఆయాంతం=వచ్చుచున్న; భీమం = భయంకరుండును; భీమాక్షం=భయంకరములయినకన్నులుగల వానిని కుంభకర్ణుని; దృష్ట్వా=చూచి; దిశః=దిక్కులను; భేజిరే=పొందిరి.

ఆవానరోత్తములందఱు, ఇంతమాత్రము చెప్పి, భయంకరాకారుండును భయంకరనేత్రుండును నగు కుంభకర్ణుండు వచ్చుటఁ జూచి, దశదిశలకుఁ బాఱిరి. అని, తాత్పర్యము.

ద్రవమాణాస్తు తే వీరా అంగదేన వలీముఖాః. ౩౧
సాంత్వైశ్చైవానుమానైశ్చ తత స్సర్వే నివర్తితాః

టీక॥ తతః=అంత; ద్రవమాణాః= పరుగెత్తుచున్న; తే=ఆ; వీరాః= పరాక్రమశాలులగు; వలీముఖాః= వానరులు; అంగదేన= అంగదునిచేత; సాంత్వైశ్చైవ = మంచిమాటలచేతను. అనుమానైశ్చ = దృష్టాంతములచేతను; సర్వే=అందఱును; నివర్తితాః=మఱలింపఁబడినారు.

అంత, అంగదుండు, భయంబునం బరుగెత్తుచున్న యావానరవీరులను మంచిమాటలచేతను నానావిధములగు దృష్టాంతములచేతను, మఱలయుద్ధంబునకు మఱలించెను. అని, తాత్పర్యము.

ప్రహర్షితా వాక్యై [illegible] వాయుపుత్రేణ ధీమతా. ౩౨
ఆజ్ఞాప్రతీతాః = స[illegible] సర్వే వానరయూథపాః
ముదీరితవీరా[illegible]

టీక॥ వానరయూథములుగల్ల [illegible] నరవీరులు; సర్వే=అందఱును; ధీమతా = బు




ద్ధిమంతుండగు; వాయుపుత్రేణ = వాయుకుమారునిచేత; పరిహర్షం=సంతోషమును; ఉపనీతాః= పొందింపఁబడినవారలునై; ఆజ్ఞాప్రతీక్షాశ్చ= ఆజ్ఞకై యెదురుచూచుచున్నవారలునుగా ; తస్థుః=నిలిచిరి.

అంత, బుద్ధిమంతుండగు హనుమంతుండుం దోడ్పడుటయు, సర్వవానరవీరులందఱుఁ, బరమసంతుష్టులయి, సుగ్రీవాజ్ఞకు ఎదురుచూచుచు, యుద్ధసన్నద్ధులయియుండిరి. అని, తాత్పర్యము.

ఋషభశరభమైందధూమ్రనీలాః
కుముదసుషేణగవాక్షరంభతారాః. ౩౩
ద్వివిదపనసవాయుపుత్రముఖ్యా
స్త్వరితతరాభిముఖం రణం ప్రయాతాః


టీక ॥ ద్వివిదపనసవాయుపుత్రముఖ్యాః=ద్వివిదుండును పనసుండును హనుమంతుండును మొదలు గాఁగల; ఋషభశరభమైందధూమ్రనీలాః= ఋషభుండును శరభుండును మైందుండును ధూమ్రుండును నీలుండును; కుముదసుషేణగవాక్షరంభతారాః= కుముదుండును సుషేణుండును గవాక్షుండును రంభుండును తారుఁడును; త్వరితతరాభిముఖం= మిక్కిలియు త్వరితముగాను అభిముఖముగాను; రణం=యుద్ధమును; ప్రయాతాః=పొందిరి.

అంత, ఋషభుండును శరభుండును మైందుండును ధూమ్రుండును నీలుండును కుముదుండును సుషేణుండును గవాక్షుండును రంభుండును తారుండును ద్వివిదుండును పనసుండును హనుమంతుఁడు ముఖ్యుఁడుగాఁగొని, యతివేగంబున, యుద్ధాభిముఖులయి చనిరి.

అని, తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే వాల్మీకీయే,
... ఆదికావ్యే,
యుద్ధకాండే, షట్షష్టితమః సర్గః
ఇతి, సప్తాశ... ఽమాప్త...

...కర్ణామృతార్థచంద్రికాఖ్యానంబగు, శ్రీమద్రామాయణాంధ్ర వ్యాఖ్యానంబునందు, యుద్ధకాండషట్సప్తతితమసర్గటీక, ముగిసినది.



సప్తసప్తతితమసర్గః.

తే నివృత్తా మహాకాయా శ్శ్రుత్వాంగదవచ స్తదా
నైష్ఠికీం బుద్ధిమాస్థాయ సర్వే సంగ్రామ కాంక్షిణః. ౧

టీక॥ మహాకాయాః= పెద్దశరీరము కల; తే=ఆవానరులు సర్వే= అందఱును; తదా=అప్పుడు; అంగదవచః=అంగదునిమాటను; శ్రుత్వా=విని; నైష్ఠికీం= మరణముకలిగిందునట్టి; బుద్ధిం=బుద్ధిని; ఆసాద్య = పొంది; సంగ్రామకాంక్షిణః= యుద్ధముఁగోరువారలయి; నివృత్తాః=మఱలినారు.

మహాకాయులగు వానరవీరులు, అంగదుని మాటను విని, మరణంబుగల్గినంగల్గంగాక యని నిశ్చయించి, యుద్ధంబు సేయఁగోరినవారలయి, మఱలివచ్చిరి. అని, తాత్పర్యము.

సముదీరిత వీర్యాశ్చ సమారోపిత విక్రమాః
పర్యవ స్థాపితా వాక్యై రంగదేన వలీముఖాః. ౨

టీక॥ వలీముఖాః=వానరులు; అంగదేన=అంగదునిచేత; వాక్యైః= మాటలచేత; పర్యవస్థాపితాః = నిలువఁబెట్టఁబడినవా[illegible]; సముదీరితవీర్యాః= చెప్పఁబడినపరాక్రమములు గలవారలును సమారోపితవిక్రమాః = అవలంబింపఁబడిన పరాక్రమము గలవారలు ను[illegible]గాభవన్ (అధ్యాహృతము)= అట్టి[illegible]

నావానరులట్లు అంగదునిచే మంచి

మాటలనిలువరింపఁబడి, తమపరాక్రమంబులనగ్గించుకొనుచు, కార్యంబునవలంబించి, యుతోడగు హనుతో నుండిరి. అని, తాత్పర్యము.

ప్రయాతాశ్చ గతా హర్షం మరణే కృతనిశ్చయాః
చక్రుస్సుతుములం యుద్ధం వానరాస్త్యక్తజీవితాః. ౩

టీక॥ వానరాః = వ[illegible] ; హర్షం = సంతోషమును; గతాః = పొందినవారలయి; మరణే = చావునందు; కృతనిశ్చయాః = చేయఁబడిన నిశ్చయముగలవారలయి; ప్రయాతాశ్చ = పోయినవారలునై; త్యక్తజీవితాః = విడువఁబడిన ప్రాణములుగలవారలయి; సుతుములం = మిక్కిలియు బొమ్మయయిన; యుద్ధం = యుద్ధమును; చక్రుః = చేసిరి.

వానరులు, పరమసంతుష్టులయి, ప్రాణంబులయందాశయుడిచి, మరణంబు నొందినం బొందుదుముగాక యనినిశ్చయించి, తుములంబగు యుద్ధంబుగావించిరి. అని, తాత్పర్యము.

అథ వృక్షాన్మహాకాయాః సానూని సుమహాంతి చ
వానరాస్తూర్ణముద్యమ్య కుంభకర్ణమభిద్రుతాః. ౪

టీక॥ అథ = అంత; మహాకాయాః = పెద్దశరీరముగల; వానరాః = వానరులు; వృక్షాన్ = వృక్షములను; సుమహాంతి = మిక్కిలిగొప్పవగు; సానూని చ = పర్వతములను; తూర్ణం = శీఘ్రముగా; ఉద్యమ్య = పట్టుకొని; కుంభకర్ణం = కుంభకర్ణుని; అభిద్రుతాః = దఱిమిరి.

అంత, మహాకాయులగు వానరవీరులు, వృక్షంబులను గొప్పపర్వతంబులనుంబట్టుకొని, శీఘ్రంబునఁ గుంభకర్ణుందఱిమిరి.

అని, తాత్పర్యము.

స కుంభకర్ణస్సంక్రుద్ధో గదాముద్యమ్య వీర్యవాన్
అర్దయన్ సుమహాకాయః సమంతాద్వ్యక్షిపద్రిపూన్. ౫

స ౬౭

సుమహాకాయః = మిక్కిలియు గొప్పదేహముగల; వీర్యవాన్ = అధికమైనపరాక్రమముగల; సః = ఆ; కుంభకర్ణః = కుంభకర్ణుఁడు; సంక్రుద్ధః = మిక్కిలియుఁ గోపము నొందినవాఁడై; గదాం = గదను; ఉద్యమ్య = ఎత్తి; రిపూన్ = శత్రువులను; అర్దయన్ = పీడించుచు; సమంతాత్ = అంతటను; వ్యాక్షిపత్ = పాఱఁదోలెను.

మహాకాయుఁడును మహాబలుండును నగు కుంభకర్ణుఁడు, పరమకుపితుండై, గదగొని, శత్రువులనానావిధంబులఁ బ్రహరించి, పాఱఁదోలెను.

అని, తాత్పర్యము.

శతాని సప్త చాష్టౌ చ సహస్రాణి చ వానరాః
ప్రకీర్ణాః శేరతే భూమౌ కుంభకర్ణేన పోథి

టీక॥ వానరాః = వానరులు; కుంభకర్ణేన = కుంభకర్ణునిచేత; పోథితాః = హింసింపఁబడినవారలయి; శతాని = నూఱులు; సప్త = ఏడును; అష్టౌ చ = ఎనిమిదియు; సహస్రాణి చ = వేలును; ప్రకీర్ణాః = వెదచల్లఁబడినవారలయి; భూమౌ = నేలయందు; శేరతే = పరుండిరి.

వానరులు, అప్డు కుంభకర్ణునిచే హింసింపఁబడి, ఏడెనిమిది నూఱులు నెక్కువేలును గాను [illegible].

అని, తాత్పర్యము.

షోడశాష్టౌ చ దశ చ వింశత్త్రింశత్తథైవ చ
పరిక్షిప్య చ బాహుభ్యాం ఖాదన్ విపరిధావతి. ౭
భక్షయన్ భృశసంక్రుద్ధో గరుడః పన్నగానివ

టీక॥ సః (అధ్యాహృతము) = ఆ కుంభకర్ణుఁడు; భృశసంక్రుద్ధః = మిక్కిలియుఁ గోపము నొందినవాఁడై; పన్నగాన్ = సర్పములను; భక్షయన్ = భక్షించుచున్న; గరుడఇవ = గరుత్మంతుఁడువలె, షోడశ = పదునాఱుమందిని; అష్టౌ చ = ఎనిమిదిమందిని; దశ చ = పదిమందిని; వింశత్ = ఇరువదిమందిని; తథైవ = అట్లే; త్రింశచ్చ = ముప్పదిమందిని; బాహుభ్యాం = చేతులచే; పరిక్షిప్య చ = పట్టి [illegible] ఖాదన్ = భక్షించుచు; విపరిధావతి = [illegible]గెత్తుచున్నాఁడు.

స ౬౭

ఆకుంభకర్ణుఁడు, పరమకుపితుండై, గరుత్మంతుఁడు సర్పంబులం దినునట్లు, పనునాలుగుమందిని ఏఁడుబదిమందిని పదిమందిని ఇరువదిమందిని ముప్పదిమందినిగా వానరులను జేతులం బట్టి, నోటవేసికొని భక్షించుచు, యుద్ధరంగంబున విహరించెను. అని, తాత్పర్యము.

కృచ్ఛ్రేణైవ సమాశ్వస్తా స్సంగమ్య చ తత స్తతః । ౮
వృక్షాద్రిహస్తా హరయ స్తస్థుస్సంగ్రామ మూర్ధని

టీ॥ హరయః=వానరులు; కృచ్ఛ్రేణైవ=కష్టముచేతనే; సమాశ్వస్తాః=ఊఱడిల్లినవారలయి; తతస్తతః=అచ్చటచ్చటనుండి; సంగమ్య=చేరియు; వృక్షాద్రిహస్తాః=వృక్షములు పర్వతములను జేతులం గలవారలయి; సంగ్రామమూర్ధని=యుద్ధాగ్రమునందు; తస్థుః=నిలిచిరి.

అంత, బలవంతులగు వానరులు, ఎట్టకేలకు ఊఱటనొంది, యొండొరులు నొకటిగాఁ జేరి, వృక్షములను పర్వతంబులను బట్టుకొని, యుద్ధసన్నద్ధులయి నిలిచిరి. అని, తాత్పర్యము.

తతః పర్వత ముత్పాట్య ద్వివిదః ప్లవగర్షభః । ౯
దుద్రావ గిరిశృంగాభం విలంబ ఇవ తోయదః

టీ॥ తతః=అంత; ప్లవగర్షభః=వానరశ్రేష్ఠుఁడగు; ద్వివిదః=ద్వివిదుఁడు; గిరిశృంగాభం=పర్వతములకు శిఖరమువంటిదైన; పర్వతం=పర్వతమును; ఉత్పాట్య=పెల్లగించి, విలంబః=మిక్కిలి వ్రేలుచున్న; తోయద ఇవ(స్థితః)=మేఘమువలె నున్నవాఁడై; దుద్రావ=పరుగెత్తెను.

అంత, వానరశ్రేష్ఠుండగు ద్వివిదుండు, ఒకపర్వతోత్తమంబు పెకలించి, వ్రేలిన మేఘంబువలె నొప్పుచు, కుంభకర్ణునిపైఁ బడెను. అని, తాత్పర్యము.

తం సముత్పత్య … కుంభకర్ణస్య వానరః । ౧౦
తమప్రాప్తో మహా… యం తస్య సైన్యే పత త్తదా

టీక॥వానరః=ద్వివిదుఁడు; సముత్పత్య=సమీపించి; కుంభకర్ణస్య=కుంభకర్ణునకు; తం=ఆపర్వతమును; చిక్షేప=వేసెను. తదా=అప్పుడు; సః (అధ్యాహృతము)=ఆపర్వతము; మహాకాయం=గొప్ప దేహముగల; తం=ఆ కుంభకర్ణుని; అప్రాప్తః=పొందనివాఁడై; తస్య=ఆకుంభకర్ణునియొక్క; సైన్యే=సేనయందు; అపతత్=పడెను.

ద్వివిదుఁడు, కుంభకర్ణుని సమీపంబునకుఁబోయి, యప్ప[illegible]బునతనిపై వేసెను; అదిగురితప్పి [illegible] యతని సేనపయిం బడెను

అని, తాత్పర్యము.

మమర్దాశ్వాన్ గజాంశ్చాపి రథాంశ్చైవ నగో
త్తమః తాని చాన్యాని రక్షాంసి పునశ్చాన్య ద్గిరే శ్శిరః [illegible]

టీక॥నగోత్తమః=పర్వతశ్రేష్ఠము; అశ్వాన్=గుఱ్ఱములను; గజాంశ్చాపి=ఏనుంగులను; రథాంశ్చైవ=రథములను; తాని=ప్రసిద్ధులగు; అన్యాని=ఇతరులయిన; రక్షాంసిచ=రాక్షసులను; మమర్ద=మర్దించెను. సః (అధ్యాహృతము)=ఆద్వివిదుఁడు; పునశ్చ=మఱలను; అన్యత్=ఇతరమయిన; గిరేః=పర్వతముయొక్క; శిరః [illegible] (అధ్యాహృతము)=వేసెను.

ఆపర్వతము గుఱ్ఱంబుల నేనుంగుల రథంబులను రాక్షసులను జూర్ణంబు గావించెను; అంత, నాద్వివిదుండు మఱియొక పర్వతశిఖరంబు వేసెను.

అని, తాత్పర్యము.

తచ్ఛైలశృంగాభిహతం హతాశ్వం హతసారథి. ౧౭
రక్షసాం రుధిరక్లిన్నం బభూవాయోధనం మహత్

టీక॥రక్షసాం=రాక్షసులయొక్క; మహత్=గొప్పదగు; ఆయోధనం=యుద్ధరంగము; తచ్ఛైలశృంగాభిహతం=ఆపర్వతశిఖరముచేఁ గొట్టఁబడినదై; హతాశ్వం=చంపఁబడినగుఱ్ఱములుగలదై; హతసారథి=చంపఁబడిన సారథులుగలదై; రుధిరక్లిన్నం=నెత్తుటం దడిసినదై [illegible] ఆయెను.

[illegible] కుంభకర్ణ [illegible] కుంభకర [illegible]

రాక్షసు[illegible]లు; [illegible]ములచే

యు, ఆపర్వతశిఖరముచే గుఱ్ఱుబులను సారథులను సహితులయి, [illegible] | [illegible]త్తురు వెల్లువలయినది.
అని, తాత్పర్యము.

దృష్ట్వా వానరేంద్రాణాం శరైః కాలాంతకోపమైః । ౧౩
దమం[illegible]ంసి నదతాం బహూ[illegible] స్సహసా [illegible]స్స్వనాః

[illegible]స్వనాః = భయంకర | [illegible]హూ[illegible]=[illegible]

[illegible]

[illegible] ౧౪

[illegible]

హసమాన్ శైలశృంగాణి వృక్షాంశ్చ వివిధాన్ బహూన్. ౧౫
[illegible] స్కంధ [illegible] స్థితః

తమ[illegible]హనుమంతుఁడు; అంబరం= ఆకాశమును; ఆస్థితః=

పొందినవాండ్రై; కుంభకర్ణస్య = కుంభకర్ణునియొక్క; శిరసి = తలయందు; శైలశృంగాణి = పర్వతశిఖరములను; వివిధాన్ = నానావిధములయిన; బహూన్ = అనేకములయిన; వృక్షాంశ్చ = వృక్షములను; వవర్షుః = కురిసెను.

హనుమంతుండు, ఆకాశగతుండై, పర్వతశిఖరములను నానావిధానేకవృక్షంబులను, కుంభకర్ణుని తలపై, వర్షించెను.

అని, తాత్పర్యము.

తాని పర్వత శృంగాణి శూలేన స బిభేద హ. ౧౮
బభంజ వృక్ష వర్షం చ కుంభకర్ణో మహాబలః

టీ॥ మహాబలః = అధికమయినబలముగల; కుంభకర్ణః = కుంభకర్ణుండు; శూలేన = శూలముచేత; తాని = ఆ; పర్వతశృంగాణి = పర్వతశిఖరములను; బిభేద = భేదించెను ("హ" అనునది పాదపూరణార్థకము). వృక్షవర్షం చ = వృక్షములవానను గూడ; బభంజ = విఱిచెను.

మహాబలుండగు కుంభకర్ణుండు, శూలంబునన్ ఆ పర్వతశిఖరములను భేదించి, యా వృక్షంబులను విఱిచెను. అని, తాత్పర్యము.

తతో హరీణాం తదనీక ముగ్రం
దుద్రావ శూలం నిశితం ప్రగృహ్య. ౧౯
తస్థౌ తతోస్యాపతతః పురస్తా
న్మహీధరాగ్రం హనుమాన్ ప్రగృహ్య

టీ॥ తతః = అంత; సః (అధ్యాహృతము) = ఆకుంభకర్ణుండు; నిశితం = తీక్ష్ణమయిన; శూలం = శూలమును; ప్రగృహ్య = గ్రహించి; హరీణాం = వానరులయొక్క; ఉగ్రం = భయంకరమయిన; తత్ = ఆ; అనీకం = సేనను; దుద్రావ = తఱిమెను. తతః = అంత; హనుమాన్ = హనుమంతుండు; మహీధరాగ్రం = పర్వతశిఖరమును; ప్రగృహ్య = పట్టుకొని; ఆపతతః = వచ్చుచున్న; అస్య = ఈకుంభకర్ణునియొక్క; పురస్తాత్ = ఎదుట; తస్థౌ = నిలిచెను.

[illegible] కుంభకర్ణుండు; [illegible] ములచే

అంత, నాకుంభకర్ణుండు, నిశితంబగుశూలంబుగొని, భయంకరంబగున వ్వానరసేనం దఱుమ, నప్పుడు, హనుమంతుండు, పర్వతశిఖరంబొకటి పెల్లగించి, యాతనికెదురుపడెను.

అని, తాత్పర్యము.

స కుంభకర్ణం కుపితో జఘాన
వేగేన శైలోత్తమ భీమకాయమ్. ౧౮
స చుక్షుభే తేన తదాభిభూతో
మేదార్ద్రగాత్రో రుధిరావసిక్తః

టీక॥ కపిః=ఆహనుమంతుడు; కుపితః=కోపముంబొందినవాఁడై; శైలోత్తమ=పర్వతశ్రేష్ఠమువంటి భీమ=భయంకరమైన కాయ=దేహముగల; కుంభకర్ణం=కుంభకర్ణుని; జఘాన=కొట్టెను. సః=ఆకుంభకర్ణుఁడు; తేన=అప ర్వతముచే; అభిభూతః=కొట్టఁబడినవాఁడై; తదా=అప్పుడు; మేదార్ద్రగాత్రః(మేదఆర్ద్రగాత్రః)=మేదస్సుచే తడిసినదేహముగలవాఁడై; రుధిరావసిక్తః=నెత్తుటం దడిసినవాఁడై; చుక్షుభే=కలఁతనొందెను.

ఆహనుమంతుఁడు, ఆపర్వతంబుచే, మహాపర్వతాకారుండైన యాకుంభకర్ణుని బ్రహరించెను; ఆకుంభకర్ణుఁడు, ఆదెబ్బకు, దేహమునుండి మెదస్సు నెత్తురుగారఁ, గొంచెము క్షోభంబునొందెను. అని, తాత్పర్యము.

స శూల మావిధ్య తటిత్ప్రకాశం
గిరిం యథా ప్రజ్వలితాగ్రశృంగమ్. ౧౯
బాహ్వంతరే మారుతి మాజఘాన
గుహోఽచలం క్రౌంచ మివోగ్ర శక్త్యా

టీక॥ సః=ఆకుంభకర్ణుఁడు; తటిత్ప్రకాశం=మెఱుపువంటి కాంతిగల ప్రజ్వలితాగ్రశృంగం=మండుచున్న యగ్రశిఖరముగల; గిరిం యథా(స్థితం)=పర్వతమువలెనున్న దియునగు; శూలం=శూలమును; ఆవి

స ౮౭

ధ్వ-త్రిప్పి; గుహః-కుమారస్వామి; ఉగ్రశక్త్యా - భయంకరమయినశక్తిచేత; క్రౌంచం-క్రౌంచమను; అచలమివ-పర్వతమునవలె; మారుతిం-హనుమంతుని; బాహ్వంతరే-వక్షస్స్థలమునందు; ఆజఘాన-కొట్టెను.

ఆకుంభకర్ణుఁడు, మొనవ్రవరెమి ఉనుచు, ముందుదున్న యుగ్రశిఖరముతోనొప్పుచుండుపర్వతముకరణిం దేజరిల్లుచున్నశూలమును గిఱ్ఱుననుత్రిప్పి, కుమారస్వామిశక్తిచేఁ గ్రౌంచపర్వతంబు భేదించినట్లు, హనుమంతునివక్షస్స్థలంబునం బొడిచెను. అని, తాత్పర్యము.

స శూలనిర్భిన్నో మహాభుజాంతరః
ప్రవిహ్వల శ్శోణిత ముద్వమ న్ముఖాత్. ౨౦
ననాద భీమం హనుమాన్ మహాహవే
యుగాంత మేఘ స్తనితస్వ నోపమమ్

టీక॥ సః=ఆ; హనుమాన్=హనుమంతుఁడు; మహాహవే = మహాయుద్ధమునందు; శూలనిర్భిన్నమహాభుజాంతరః=శూలముచే భేదింపఁబడిన వక్షస్స్థలముగలవాఁడై; ప్రవి... మూర్ఛనొందినవాఁడై; ముఖాత్... నుండి; శోణితం = నెత్తురును; ఉద్వమన్=క్రక్కుచు; భీమం=భయంకరముగాను; యుగాంతమేఘస్తనితస్వనోపమం=ప్రలయకాలమునందలి మేఘముయొక్క గర్జనధ్వనితోఁ బోల్చఁదగినట్లుగాను; ననాద=అఱచెను.

అట్లు, హనుమంతుని విశాలంబగువక్షస్స్థలంబునం బొడుచుటయు, ...డు, మూర్ఛితుండై, నోటనె... క్రక్కుచుఁ, బ్రలయకాలమేఘగర్జారవభీకరంబుగా, నఱచెను. అని, తాత్పర్యము.

తతో వినేదు స్సహసా ప్రహృష్టా
రక్షోగణా స్తం వ్యథితం సమీక్ష్య. ౨౧
ప్లవంగమాస్తు వ్యథితా భయార్తాః
ప్రదుద్రువు స్సంయతి కుంభకర్ణాత్

టీక॥ తతః=అంత; రక్షోగణాః=రాక్షససమూహములు; ... ...ములచే

ధితుండగు; తం=ఆహనుమంతునిన; సమీక్ష్య=చూచి; సహసా=శీఘ్రముగన; పరిహృష్టాః=మిక్కిలియుసంతోషించినవై; వినేదుః= అఱచినవి. ప్లవంగమాః=వానరులుమాత్రము; సంయతి=యుద్ధమునందు; కుంభకర్ణాత్=కుంభకర్ణునివలన; భయార్తాః = భయపీడితులలయి; వ్యధితాః=మిక్కిలి వ్యథితులయి; ప్రదుద్రువుః=పరుగెత్తిరి.

అంత, రాక్షసులు, హనుమంతుం డు మూర్ఛితుండగుటం జూచి, పరమసంతుష్టులయి సింహనాదంబులు గావించిరి; వానరులు, కుంభకర్ణునివలనమిక్కిలి భయముఁనొంది, దిక్కు-లకుం బఱచిరి. అని, తాత్పర్యము.

తతస్తు నీలో బలవాన్ పర్యవస్థాపయన్బలమ్. ౨౨
ప్రచిక్షేప శైలాగ్రం కుంభకర్ణాయ ధీమతే

టీ॥ తతస్తు=అంతట; బలవాన్=అధికబలముగలవాఁడగు; నీలః= నీలుఁడు; బలం=సైన్యమును; పర్యవస్థాపయన్=నిలువరించుచు; ధీమతే=బుద్ధిమంతుఁడగు; కుంభకర్ణాయ=కుంభకర్ణునికొఱకు; శైలాగ్రం=పర్వతశిఖరమును; ప్రచిక్షేప=వేసెను.

అంత, బలవంతుండగు నీలుండు, పాఱిపోవుచున్న వానరసైన్యమును నిలువరించి, కుంభకర్ణునిపై పర్వతశిఖరంబు వేసెను. అని, తాత్పర్యము.

తమాపతంతం సంప్రేక్ష్య ముష్టినాభిజఘాన హ. ౨౩

టీ॥ సః(అధ్యాహృతము)=ఆకుంభకర్ణుండు; ఆపతంతం= వచ్చుచున్న; తం=ఆపర్వతశిఖరమును; సంప్రేక్ష్య=చూచి; ముష్టినా=పిడికిటిచేత; అభిజఘాన=కొట్టెను; "హ" అనునది పాదపూరణార్థకము.

ఆకుంభకర్ణుండు, ఆపర్వతశిఖరము వచ్చుచుండుటం జూచి, దానిఁ బిడికిటంబొడిచెను. అని, తాత్పర్యము.

ముష్టిప్రహారాభిహతం తచ్ఛైలాగ్రం వ్యశీర్యత

సవిస్ఫులింగం సజ్వాలం నిపపాత మహీతలే. ౭౪

టీక॥ తత్=ఆ; శైలాగ్రం=పర్వతశిఖరము; ముష్టిప్రహారాభిహతం=పిడికిటిపోటుచేఁగొట్టఁబడినదై; వ్యశీర్యత=పగిలినది. సవిస్ఫులింగం=అగ్నికణములతోఁగూడినదై; సజ్వాలం=మంటలతోఁగూడినదై; మహీతలే=భూతలమునందు; నిపపాత=పడెను.

ఆశ్లోకిశిఖరంబొకపడగానే, యు ష్టిప్రహారముచే, పగిలినదై, అగ్నికణంబులతోడను జ్వాలలతోడను, నేలబడినది. అని, తాత్పర్యము.

ఋషభ శ్శరభో నీలో గవాక్షో గంధమాదనః
పంచ వానరశార్దూలాః కుంభకర్ణ ముపాద్రవన్. ౭౫

టీక॥ ఋషభః=ఋషభుఁడును; శరభః=శరభుఁడును; నీలః=నీలుఁడును; గవాక్షః=గవాక్షుఁడును; గంధమాదనః=గంధమాదనుఁడును; వానరశార్దూలాః=వానరోత్తములు; పంచ=అయిదుగురు; కుంభకర్ణం=కుంభకర్ణుని; ఉపాద్రవన్=తఱిమిరి.

ఋషభుండు శరభుండు నీలుండు గవాక్షుండు గంధమాదనుండు, నీయయిదుగురు వానరోత్తములును కుంభకర్ణునిపైకుఱికిరి. అని, తాత్పర్యము.

శైలై ర్వృక్షై స్తలైః పాదై ర్ముష్టిభిశ్చ మహాబలాః
కుంభకర్ణం మహాకాయం సర్వతోఽభి ప్రదుద్రువుః. ౭౬

టీక॥ మహాబలాః=అధికమయినబలము గలవానరులు; శైలైః=పర్వతములచేతను; వృక్షైః=వృక్షములచేతను; తలైః=అఱచేతులచేతను; పాదైః=కాళ్ళచేతను; ముష్టిభిశ్చ=పిడికిళ్ళచేతను; మహాకాయం=పెద్దదేహముగల; కుంభకర్ణం=కుంభకర్ణుని; సర్వతః=అంతటను; అభిప్రదుద్రువుః=చుట్టుకొనిరి.

మహాబలశాలులగు నవ్వానరోత్తములు, మహాకాయుండగు కుంభకర్ణుం జుట్టుముట్టి, పర్వతములచే

వానరాణాం సహస్రాణి కుంభకర్ణం ప్రదుద్రువుః

టీక॥ మహాత్మను- అధికమయినబలముగల; తేషు-ఆ ; వానరముఖ్యేషు-వానరోత్తములు; పతితేషు- పడఁగా; వానరాణాం-వానరులయొక్క; సహస్రాణి-వేలు; కుంభకర్ణం = కుంభకర్ణునిగూర్చి; ప్రదుద్రువుః - పరుగెత్తిరి.

మహాబలశాలులగు నవ్వానరోత్తములు గూలుటంజూచి, పెక్కువేలవానరవీరులు, కుంభకర్ణునిపైఁబడిరి.

అని, తాత్పర్యము.

తం శైలమివ శైలాభాః సర్వే తే ప్లవగర్షభాః. ౩౨
సమారుహ్య సముత్పత్య దదంశుశ్చ మహాబలాః

టీక॥ శైలాభాః= పర్వతమువంటి కాంతిగల ; మహాబలాః=అధికమయినబలముగల; తే = ఆ; ప్లవగర్షభాః=వానరోత్తములు; సర్వే=అందఱును; శైలమివ స్థితం పర్వతమువలెనున్న ; తం= ఆకుంభకర్ణుని; సముత్పత్య - ఎగిరి ; సమారుహ్య=ఎక్కి; దదంశుశ్చ=కొఱికిరియు.

పర్వతాకారులును మహాబలులునగు నావానరోత్తములందఱును, మహాపర్వతాకారుండగు కుంభకర్ణునిపైకెగిరి యెక్కి, కఱచిరి.

అని, తాత్పర్యము.

తం నఖైర్దశనైశ్చాపి ముష్టిభిర్జానుభిస్తథా
కుంభకర్ణం మహాకాయం తే జఘ్నుః ప్లవగర్షభాః

టీక॥ తే=ఆ; ప్లవగర్షభాః=వానరోత్తములు; మహాకాయం=పెద్దదేహముగల; తం=ఆ ; కుంభకర్ణం = కుంభకర్ణుని; నఖైః=గోళ్లచేతను; దశనైశ్చాపి - దంతములచేతను ; ముష్టిభిః-పిడికిళ్లచేతను; తథా=అట్లు ; జానుభిః - మోఁకాళ్లచేతను; జఘ్నుః=కొట్టిరి.

ఆవానరోత్తములు, మహాకాయుండగునాకుంభకర్ణునప్పుడు , నఖంబు

లంగిరి; దంతంబులం గొఱికిరి; పిడికిళ్లం బొడిచిరి; మోఁకాళ్లం గ్రమ్మిరి. [illegible]

అని, తాత్పర్యము.

స వానర సహస్రైస్తై రాచితః పర్వతోపమః ౩౪
ర[illegible] గిరిసన్నాహో [illegible] [illegible]

టీ॥ [illegible] [illegible] [illegible] తోఁ [illegible]; [illegible]; [illegible] ఘుఁ [illegible] [illegible] కుంభకర్ణుఁడు; [illegible]; వానరసహస్రైః [illegible] వేలచేత; ఆచితః వ్యాపింపఁబడిన [illegible]; అత్యుచ్చైః [illegible] చేత; [illegible] (అధ్యాహృతము) వ్యా[illegible] [illegible] [illegible] [illegible] రాజ [illegible].

పర్వతాకారుఁడగు [illegible] [illegible] కుంభకర్ణుఁడు, అట్లువేనవేలవానరులచే వ్యాపింపఁబడి, వృక్షంబులచే నిండినపర్వతంబుకరణి నొప్పెను. అని, తాత్పర్యము.

బాహుభ్యాం వానరాన్ సర్వాన్ ప్రగృహ్య సుమహాబలః. ౩౫
భక్షయామాస సంక్రుద్ధో గరుడః పన్నగానివ

టీ॥ సుమహాబలః- మిక్కిలియధికమయినబలముగలకుంభకర్ణుఁడు; సంక్రుద్ధః- మిక్కిలియుఁగుపితుండై; గరుడః గరుత్మంతుఁడు; పన్నగానివ- సర్పములనువలె; బాహుభ్యాం [illegible] చేతులచేత; వానరాన్ వానరులను; సర్వాన్- అందఱను; ప్రగృహ్య- గ్రహించి భక్షయామాస- భక్షించెను.

మహాబలుండగువాఁడు కుంభకర్ణుండంతఁ బరమకుపితుండై, గరుత్మంతుండు సర్పంబుల భక్షించునట్లు, వానరులనందఱం జేతులం బట్టుకొని భక్షింప నారంభించెను.

అని, తాత్పర్యము.

ప్రక్షిప్తాః కుంభకర్ణేన వక్త్రే పాతాళసన్నిభే. ౩౬
నాసాపుటాభ్యాం నిర్జగ్ముః కర్ణాభ్యాం చైవ వానరాః

టీ॥ వానరాః- వానరులు; కుంభకర్ణేన-, కుంభకర్ణునిచేత; పాతాళ

సన్నిభైః - పాతాళముతో సమానమయి న; వక్త్రే - నోటియందు; ప్రక్షిప్తాః వేయఁబడినవారలయి ; నాసాపుటాభ్యాం - ముక్కు రంధ్రములవలనను ; కర్ణాభ్యాం చైవ - చెవులవలనను; నిర్జగ్ముః - వెడలిరి.

అట్లు, కుంభకర్ణుఁడు, వానరులను, పాతాళబిలాకారంబగుతన నోట వేసికొనఁగానే, వారలు, ముక్కు రంధ్రంబులనుండియుఁ జెవులనుండియు వెడలివచ్చుచుండిరి.

అని, తాత్పర్యము.

భక్షయన్ భృశసంక్రుద్ధో హరీన్ పర్వతసన్నిభః. ౩౭
బభంజ వానరాన్ సర్వాన్ సంక్రుద్ధో రాక్షసోత్తమః

టీక: పర్వతసన్నిభః పర్వతముతో సమానుఁడగు; రాక్షసోత్తమః - రాక్షసశ్రేష్ఠుఁడగు కుంభకర్ణుఁడు ; భృశసంక్రుద్ధః మిక్కిలియుఁ గుపితుండై ; హరీన్ - వానరులను; భక్షయన్ - భక్షించువాఁడై; సంక్రుద్ధః - కుపితుఁడై ; సర్వాన్ - అందఱను ; బభంజ - విఱిచెను.

పర్వతాకారుండగు నా కుంభకర్ణుండు, అట్లు వానరులు మీఁదఁబడి వచ్చుటఁ జూచి, మిక్కిలి కుపితుండై, వానరులనందఱి విఱిచి, భక్షించుచుండెను.

అని, తాత్పర్యము.

మాంసశోణితసంక్లేదాం భూమిం కుర్వన్ స రాక్షసః ౩౮
చచార హరిసైన్యేషు కాలాగ్నిరివ మూర్ఛితః

టీ॥ సః - ఆ; రాక్షసః - కుంభకర్ణుఁడు; కాలాగ్నిరివ - ప్రలయకాలమునందలి యగ్నివలె; మూర్ఛితః - ఒళ్లు తెలియనివాఁడై; భూమిం - భూమిని; మాంసశోణితసంక్లేదాం - మాంసము చేతను నెత్తురుచేతను తడిసినదానిఁగా; కుర్వన్ - చేయుచు; హరిసైన్యేషు - వానరసైన్యములయందు; చచార - విహరించెను.

ఆకుంభకర్ణుండు, ప్రళయకాలాగ్నిహోత్రుని మాడ్కి రౌద్రాకారుండై, భూమియంత రక్తమాంసములఁ దడిసినదిగాఁ జేయుచు వానరసైన్యంబుల విహరించుచుండెను. అని, తాత్పర్యము.

వజ్రహస్తో యథా శక్రః పాశహస్త ఇవాంతకః. ౩౯
శూలహస్తో బభౌ సంఖ్యే కుంభకర్ణో మహాబలః

టీక॥ శూలహస్తః= శూలముచేతం గల; మహాబలః- అధికమయినబలముగల; కుంభకర్ణః - కుంభకర్ణుండు; వజ్రహస్తః - వజ్రముచేతంగల; శక్రో యథా- ఇంద్రుండువలె; పాశహస్తః- పాశముచేతంగల; అంతక ఇవ- యముండువలె; సంఖ్యే- యుద్ధమునందు; బభౌ- ప్రకాశించెను.

వజ్రాయుధంబు దాల్చిన దేవేంద్రుని భంగిc, పాశంబు ధరించియుండు యముని కైవడి, శూలపాణియగు కుంభకర్ణుండు, యుద్ధంబున నెంతయుం బ్రకాశించుచుండెను. అని, తాత్పర్యము.

యథా శుష్కాణ్యరణ్యాని గ్రీష్మే దహతి పావకః. ౪౦
తథా వానరసైన్యాని కుంభకర్ణో వినిర్దహత్

టీక॥ యథా- ఎట్లు; పావకః- అగ్ని; గ్రీష్మే- ఎండకాలమునందు; శుష్కాణి- ఎండిన; అరణ్యాని- అడవులను; దహతి- దహించునో; తథా- అట్లు; కుంభకర్ణః- కుంభకర్ణుండు; వానరసైన్యాని- వానరసేనలను; వినిర్దహత్ (వినిరదహత్)- దహించెను.

అగ్నిహోత్రుండు, వేసంగికాలమున, ఎండియున్న యడవులను దహించునట్లు, కుంభకర్ణుండు, వానరసేనలను దహించెను.

అని, తాత్పర్యము.

తతస్తే వధ్యమానాస్తు హతయూథా వినాయకాః. ౪౧
వానరా భయసంవిగ్నా వినేదు ర్విస్వరం భృశమ్

టీక॥ తతః- అంత; వధ్యమానాస్తు- చంపబడుచున్నవారలును; హతయూథాః- కొట్టcబడినగుంపులుగలవారలును; తే- ఆ; వానరాః- వానరులు; వినాయకాః- నాయకుండు లేనివారలయి; భయసంవిగ్నాః- భయముచేc భీతులయి; విస్వరం- వికృతమయినధ్వనిగలుగునట్లుగా; భృశం- మిక్కిలియు; వినే

దు:-అఱచిరి.

అంతనావానరులు, అట్లు వధింపఁబడుచు, గుంపులువీడి, నాయకుండులేకుండుటచేఁ, బరమభీతుల్లయి, మహాధ్వనిగా, రోదనంబుగావించిరి.

అని, తాత్పర్యము.

అనేకశో వధ్యమానాః కుంభకర్ణేన వానరాః. ౪౨
రాఘవం శరణం జగ్ము ర్వ్యథితాః ఖిన్నచేతసః

టీక॥ వానరాః-వానరులు; కుంభకర్ణేన కుంభకర్ణునిచే; అనేకశః-అనేకవిధములుగా; వధ్యమానాః-చంపఁబడుచున్నవారలయి; వ్యథితాః పీడితులయి; ఖిన్నచేతసః-మిక్కిలిదీనమనస్కులవారలయి; రాఘవం-రామునిఁ; శరణం-రక్షకునిఁగా; జగ్ముః పొందిరి.

అట్లుకుంభకర్ణుఁడు, అనేకవిధంబులవధింప, నవ్వానరులు, భీతులయి దుఃఖితులయి, రామునిశరణుబొందిరి.

అని, తాత్పర్యము.

ప్రభగ్నాన్ వానరాన్ దృష్ట్వా వజ్రహస్తసుతాత్మజః. ౪౩
అన్వధావత వేగేన కుంభకర్ణం మహాహవే
శైలశృంగం మహద్గృహ్య వినదంశ్చ ముహుర్ముహుః. ౪౪
త్రాసయన్ రాక్షసాన్ సర్వాన్ కుంభకర్ణపదానుగాన్

టీ॥ వజ్రహస్తసుతాత్మజః-వాలికొడుకైన యంగదుఁడు; మహాహవే-మహాయుద్ధమునందు; ప్రభగ్నాన్-భంగమునొందిన; వానరాన్-వానరులను; దృష్ట్వా-చూచి; మహత్-గొప్పదగు; శైలశృంగం-పర్వతశిఖరమును; గృహ్య(గృహీత్వా)-ఎత్తుకొని; ముహుర్ముహుః-మాటిమాటికి; వినదంశ్చ-అఱచుచును; కుంభకర్ణపదానుగాన్-కుంభకర్ణునియడుగును వెంబడించుచున్న; రాక్షసాన్-రాక్షసులను; సర్వాన్-అందఱను; త్రాసయన్-భయపెట్టుచు; వేగేన-వేగముచేత; కుంభకర్ణం-కుంభకర్ణునిగూర్చి; అన్వధావత-పరుగెత్తెను.

అంత, నంగదుండు, యుద్ధంబునవానరులందఱు పరాజయంబునొందిరాఁగఁ గాంచి, యొకగొప్పపర్వతశిఖరంబు

గోని, మాటిమాటికి, కుంభకర్ణుని వెంబడివచ్చు రాక్షసులందఱు భయపడ, సింహనాదంబులు సేయుచు, వేగంబున, కుంభకర్ణునిపైఁ బడరెను.

అని, తాత్పర్యము.

చిక్షేప శైలశిఖరం కుంభకర్ణస్య మూర్ధని. ౮౫

టీక॥ సః (అధ్యాహృతము) = ఆయంగదుఁడు; శైలశిఖరం = పర్వతశిఖరమును; కుంభకర్ణస్య = కుంభకర్ణునియొక్క; మూర్ధని = తలయందు; చిక్షేప = వేసెను.

ఆ యంగదుండా పర్వత శిఖరము నుకుంభకర్ణుని తలపైఁ బడవైచెను.

అని, తాత్పర్యము.

స తేనాభిహతోऽత్యర్థం గిరిశృంగేణ మూర్ధని
కుంభకర్ణః ప్రజజ్వాల కోపేన మహతా తదా. ౮౬

టీక॥ సః = ఆ; కుంభకర్ణః = కుంభకర్ణుఁడు; తదా = అప్పుడు; తేన = ఆ; గిరిశృంగేణ = పర్వతశిఖరముచేత; మూర్ధని = తలయందు; అత్యర్థం = మిక్కిలియు; అభిహతః = కొట్టఁబడినవాఁడై; మహతా = అధికమయిన; కోపేన = కోపముచేత; ప్రజజ్వాల = మండిపడెను.

అట్లు, తలపైఁగొప్పదెబ్బ తగులుటంజేసి, యాకుంభకర్ణుండప్పుడు, మహాకోపంబునమండిపడెను.

అని, తాత్పర్యము.

సోऽభ్యధావత వేగేన వాలిపుత్ర మమర్షణః
కుంభకర్ణో మహానాద స్త్రాసయన్ సర్వవానరాన్. ౮౭

టీక॥ సః = ఆ; కుంభకర్ణః = కుంభకర్ణుఁడు; అమర్షణః = కుపితుండై; మహానాదః = అధికమయిన ధ్వని గలవాఁడై; సర్వవానరాన్ = సమస్త వానరులను; త్రాసయన్ = భయపఱచుచు; వేగేన = వేగముచేత; వాలిపుత్రం = వాలికొడుకైనయంగదునిగూర్చి; అభ్యధావత = పరుగెత్తెను.

ఆకుంభకర్ణుం డట్లు కుపితుండై, సమస్తవానరులును భయపడునట్లు మహాధ్వనిగా నఱచుచు, వేగంబున నంగదునిమీఁదికిఁ బోయెను. అని, తాత్పర్యము.

శూలం ససర్జ వై రోషా దంగదే స మహాబలః

టీక॥ మహాబలః = అధికమయిన బలముగల; సః = ఆకుంభకర్ణుఁడు; రోషాత్ = కోపమువలన; అంగదే = అంగదునియందు; శూలం = శూలమును; ససర్జ = విడిచెను "వై" అనునది పాదపూరణార్థము.

మహాబలుండగు నాకుంభకర్ణుండు, కోపంబున, నంగదునిపై శూలంబు వైచెను. అని, తాత్పర్యము.

త మాపతంతం బుద్ధ్వాతు యుద్ధమార్గ విశారదః. ౮౮
లాఘవా న్మోచయామాస బలవా న్వానరర్షభః

టీక॥ యుద్ధమార్గవిశారదః = యుద్ధమార్గములందుఁ బండితుండును; బలవాన్ = అధికమయినబలముగలవాఁడును; వానరర్షభః = వానరశ్రేష్ఠుండునగు నంగదుండు; ఆపతంతం = వచ్చుచున్న; తం = ఆశూలమును; బుద్ధ్వాతు = తెలిసినంతనె; లాఘవాత్ = చురుకఁదనమువలన; మోచయామాస = తప్పించుకొనెను.

యుద్ధోపాయములఁ జక్కఁగాఁ దెలిసినవాఁడును బలవంతుండునగు నంగదుండు, ఆశూలంబు తనపైకి వచ్చుటం జూచి, లాఘవంబునఁ దప్పించుకొనెను. అని, తాత్పర్యము.

ఉత్పత్య చైనం సహసా తలేనోరస్య తాడయత్. ౮౯

టీక॥ సః (అధ్యాహృతము) = ఆయంగదుండు; సహసా = శీఘ్రంబున; ఉత్పత్య చ = ఎగిరియు; తలేన = అఱచేతిచేత; ఏనం = ఈకుంభకర్ణుని; ఉరసి = ఱొమ్మునందు; అతాడయత్ = కొట్టెను.

ఆయంగదుండు , తటాలునసమీపంబునకుదుమికి , కుంభకర్ణునితో మ్ముపైఁ జేతఁ జఱచెను. అని, తాత్పర్యము.

స తేనాభిహతః కోపాత్ ప్రముమోహాచలోపమః

టీక॥ అచలోపమః - పర్వతముతోఁబోలిక-గల; సః-ఆకుంభకర్ణుఁడు; తేన- ఆయంగదునిచేత; అభిహతః-కొట్టఁబడినవాఁడై; కోపాత్-కోపమువలన; ప్రమమోహ - మూర్ఛ నైను.

పర్వతాకారుండగు నాకుంభకర్ణుండు, అంగదునిదెబ్బకుఁబరిమకోపంబు నొంది, యేమియుఁదెలియక మూర్ఛిల్లెను. అని, తాత్పర్యము.

స లబ్ధసంజ్ఞో బలవాన్ ముష్టి మావర్త్య రాక్షసః. ౫౦
అపహస్తేన చిక్షేప విసంజ్ఞస్స పపాత హ

టీక॥బలవాన్-అధికమయిన బలముగల; సః-ఆ; రాక్షసః-కుంభకర్ణుఁడు; లబ్ధసంజ్ఞః-పొందఁబడిన తెలివిగలవాఁడై; ముష్టిం-పిడికిలిని; ఆవర్త్య-అలవరించి; అపహస్తేన - ఎడమచేతిచేత; చిక్షేప-వేసెను. సః-ఆయంగదుఁడు; విసంజ్ఞః-తెలివిదప్పినవాఁడై; పపాత-పడెను "హ" అనునది పాదపూరణార్థము.

బలవంతుండగు నాకుంభకర్ణుండు, కొంతవడికిఁ దెలివొంది, యెడమచేతఁబిడికిలినలవరించి, యంగదుంబొడిచెను; అంతనంగదుండు మూర్ఛిలి నేలంబడెను. అని, తాత్పర్యము.

తస్మిన్ ప్లవగశార్దూలే విసంజ్ఞే పతితే భువి. ౫౧
త చ్ఛూలం సముపాదాయ సుగ్రీవ మభిదుద్రువే

టీక॥తస్మిన్ - ఆ; ప్లవగశార్దూలే-వానరశ్రేష్ఠుండగు నంగదుండు; విసంజ్ఞే-తెలివితప్పినవాఁడై; భువి - నేలయందు; పతితే - పడినవాఁడగుచుండఁగా; సః(అధ్యాహృతము) - ఆకుంభకర్ణుఁడు; తత్-ఆ; శూలం - శూలమును; సముపాదాయ-తీసికొని; సుగ్రీవం-సుగ్రీవునిగూర్చి; అభిదుద్రువే- పరుగ



త్తైను.

వానరోత్తముఁడగు నాయంగదుఁడిట్లు మూర్ఛిలి నేలంబడఁగానే, కుంభకర్ణుండా వానరాలంబుఁగొని, సుగ్రీవునిమీఁదికిం బోయెను. అని, తాత్పర్యము.

తమాపతంతం సంప్రేక్ష్య కుంభకర్ణం మహాబలమ్. ౫౭
ఉత్పపాత తదా వీర స్సుగ్రీవో వానరాధిపః

టీకా. తదా=అప్పుడు; వీరః=శూరుండగు; వానరాధిపః=వానరరాజుండగు; సుగ్రీవః=సుగ్రీవుఁడు; ఆపతంతం=వచ్చుచున్న; మహాబలం=అధికమయినబలముగల; కుంభకర్ణం=కుంభకర్ణునిని; సంప్రేక్ష్య=చూచి; ఉత్పపాత=పైకెగిరెను.

అప్పుడు, శూరుండగు వానరరాజు సుగ్రీవుఁడు, మహాబలుండగు కుంభకర్ణుఁడు తనమీఁదికి వచ్చుటం జూచి, యుద్ధోత్సాహంబునఁ గంతువేసెను.

అని, తాత్పర్యము.


పర్వతాగ్రం సముత్క్షిప్య సమావిధ్య మహాకపిః. ౫౮
అభిదుద్రావ వేగేన కుంభకర్ణం మహాబలం

టీ॥ మహాకపిః=సుగ్రీవుఁడు; పర్వతాగ్రం=పర్వతశిఖరమును; సముత్క్షిప్య=ఎత్తి; సమావిధ్య=త్రిప్పి; వేగేన=వేగముచేత; మహాబలం=అధికమయినబలముగల; కుంభకర్ణం=కుంభకర్ణునిని; అభిదుద్రావ=పరుగెత్తెను.

సుగ్రీవుండు, పర్వతశిఖరంబుఁ జేకొని గిఱ్ఱునఁ ద్రిప్పుచు, వేగమున, మహాబలుండగు కుంభకర్ణునిమీఁదికిం బోయెను. అని, తాత్పర్యము.

తమాపతంతం సంప్రేక్ష్య కుంభకర్ణః ప్లవంగమమ్. ౫౯
తస్థౌ వివృతసర్వాంగో వానరేంద్రసమున్ముఖః

టీ॥ కుంభకర్ణః=కుంభకర్ణుఁడు; ఆపతంతం=వచ్చుచున్న; ప్లవంగమం=సుగ్రీవునిని; సంప్రేక్ష్య=చూచి; వివృతసర్వాంగః=వికారముపొందినసమస్తావయవములుగలవాఁడై; వానరేంద్రసమున్ముఖః=వానరరాజునకెదురు



ముఖముగలవాఁడై; తస్థౌ=నిలిచెను.

కుంభకర్ణుఁడు, తనపైకిసుగ్రీవుఁడు వచ్చుటంజూచి, సమస్తావయవంబులను విస్తృతంబుగా విదుర్చుకొని, సుగ్రీవునకభిముఖంబుగా నిలిచెను. అని, తాత్పర్యము.

కపిశోణిత దిగ్ధాంగం భక్షయంతం ప్లవంగమాన్. ౪౪
కుంభకర్ణం స్థితం దృష్ట్వా సుగ్రీవో వాక్యమబ్రవీత్

టీక॥ సుగ్రీవః=సుగ్రీవుఁడు; కపిశోణిత దిగ్ధాంగం= వానరుల నెత్తురుచే బూయఁబడిన దేహముగలవాఁడును; ప్లవంగమాన్=వానరులను; భక్షయంతం=తినుచున్నవాఁడును; స్థితం= నిలుచున్నవాఁడునగు; కుంభకర్ణం=కుంభకర్ణుని; దృష్ట్వా=చూచి; వాక్యం=మాటను; అబ్రవీత్=చెప్పెను.

సుగ్రీవుఁడు, వానరులను భక్షించుచు వానరుల రక్తముచేఁ దడిసిన దేహముతో నిలుచున్న కుంభకర్ణునిఁ జూచి, యిట్లని, చెప్పెను. అని, తాత్పర్యము.

పాతితాశ్చ త్వయా వీరాః కృతం కర్మ సుదుష్కరమ్. ౪౫
భక్షితాని చ సైన్యాని ప్రాప్తం తే పరమం యశః

టీక॥ త్వయా=నీచేత; వీరాశ్చ=పరాక్రమశాలులును; పాతితాః=పడవేయఁబడిరి. సుదుష్కరం=ఎంతమాత్రము చేయనలవిగాని; కర్మ=కార్యము; కృతం=చేయఁబడినది. సైన్యానిచ=సైన్యములును; భక్షితాని=భక్షింపఁబడినవి. తే=నీకు; పరమం=అధికమయిన; యశః=కీర్తి=ప్రాప్తం=పొందఁబడినది.

నీవు, యుద్ధంబున గొప్పగొప్పవీరులం బడవేసినావు; ఇతరులకెవ్వరికిని జేయనలవిగాని కార్యము గావించినావు; వానరసైన్యముల భక్షించినావు; గొప్పకీర్తిని బొందితివి. అని తాత్పర్యము.

త్యజ తద్వానరానీకం ప్రాకృతైః కిం కరిష్యసి. ౪౬
సహస్వైకనిపాతం మే పర్వతస్యాస్య రాక్షస

టీక॥ రాక్షస=కుంభకర్ణుఁడా! తత్=ఆ; వానరానీకం=వానరసైన్యము

స౬౭.

నుఁ; త్యజ=విడువుము. పాకృతైః= అల్పులతో; కిం=ఏమి; కరిష్యసి=చేసెదవు? మే=నాయొక్క; అస్య=ఈ; పర్వతస్య= పర్వతముయొక్క; ఏకనిపాతం= ఒకవ్రేటును; సహస్వ=ఓర్వుము.

కుంభకర్ణుఁడా! ఆవానరులనందఱను వదలుము; అల్పులతోనీ కేమికార్యము? నాయొద్దకురమ్ము; నేనిప్పుడు వేయుఁనీపర్వతమునొకటిమాత్రముసహింపుము; చాలును; అనిసుగ్రీవుండుకుంభకర్ణునితోఁ జెప్పెను. అనితాత్పర్యము.

తద్వాక్యం హరిరాజస్య సత్త్వధైర్య సమన్వితమ్. ౫౮
శ్రుత్వా రాక్షసశార్దూలః కుంభకర్ణోఽబ్రవీద్వచః

టీక॥ రాక్షసశార్దూలః = రాక్షసశ్రేష్ఠుఁడగు; కుంభకర్ణః = కుంభకర్ణుఁడు; హరిరాజస్య= వానరరాజుఁడగుసుగ్రీవునియొక్క; సత్త్వధైర్య సమన్వితం = బలముతోను ధైర్యముతోనుంగూడిన; తత్=ఆ; వాక్యం=మాటను; శ్రుత్వా=విని; వచః=మాటను; అబ్రవీత్=చెప్పెను.

రాక్షసశ్రేష్ఠుఁడగు కుంభకర్ణుఁడు, వానరరాజునుగ్రీవుండుబలధైర్యంబులు తేటపడఁజెప్పినమాటనువిని, యిట్లనిబదులుచెప్పెను. అని, తాత్పర్యము.

ప్రజాపతేస్తు పౌత్రస్త్వం తథైవర్క్షరజస్సుతః. ౫౯
శ్రుతపౌరుషసంపన్నః కస్మాద్గర్జసి వానర

టీక॥ వానర= సుగ్రీవుఁడా! త్వం=నీవు; ప్రజాపతేస్తు= సాక్షాద్బ్రహ్మదేవునియొక్క; పౌత్రః=మనుమండవు. తథైవ=అట్లే; ఋక్షరజస్సుతః=ఋక్షరజునిపుత్రుండవు. శ్రుతపౌరుష సంపన్నః=ప్రసిద్ధమయిన పరాక్రమముతోఁగూడినవాఁడవు. కస్మాత్=ఎందువలన; గర్జసి=గర్జించెదవు?

నీవుబ్రహ్మదేవునిమనుమండవు; బ్రహ్మపుత్రుండగుఋక్షరజునికుమారుండవు; అధికమయినపరాక్రమముగలవాఁడవు; ఇదంతయుమాకుఁదెలిసినదే; నీవేలగర్జించెదవు? అని,కుంభకర్ణుఁడుసుగ్రీవునితోఁజెప్పెను.

అని, తాత్పర్యము.

స ౬౭

స కుమ్భకర్ణస్య వచో నిశమ్య
వ్యావిధ్య శైలం సహసా ముమోచ. ౬౦
తేనాజఘానోరసి కుమ్భకర్ణం
శైలేన వజ్రాశనిసన్నిభేన

టీక॥ సః-ఆసుగ్రీవుడు ; కుంభకర్ణస్య-కుంభకర్ణునియొక్క; వచః-మాటను; నిశమ్య-విని; సహసా-శీఘ్రమున; శైలం-పర్వతమును; వ్యావిధ్య-త్రిప్పి; ముమోచ-విడిచెను. వజ్రాశనిసన్నిభేన- వజ్రాయుధముతోను పిడుగుతోను సమానమయిన; తేన-ఆ; శైలేన-పర్వతముచేత; కుంభకర్ణం- కుంభకర్ణుని; ఉరసి-ఱొమ్మునందు; ఆజఘాన-కొట్టెను.

అంత, సుగ్రీవుడు, కుంభకర్ణుని మాటను విని, వజ్రాశనిసమానంబగు పర్వతమును వేగంబుగ గిఱ్ఱున ద్రిప్పి, కుంభకర్ణుని వక్షస్స్థలంబుపైబడవైచెను. అని, తాత్పర్యము.

తచ్ఛైలశృఙ్గం సహసా వికీర్ణం
భుజాన్తరే తస్య తదా విశాలే. ౬౧
తతో విషేదుస్సహసా ప్లవఙ్గా
రక్షోగణాశ్చాపి ముదా వినేదుః

టీక॥ తదా=అప్పుడు ; తత్=ఆ; శైలశృంగం- పర్వతశిఖరము; సహసా-శీఘ్రమున; తస్య- ఆకుంభకర్ణుని యొక్క; విశాలే-విశాలమయిన ; భుజాంతరే - వక్షస్స్థలమునందు ; వికీర్ణం-చూర్ణమయినది. తతః= అంత; ప్లవంగాః-వానరులు; సహసా-శీఘ్రంబున; విషేదుః-దుఃఖించిరి. రక్షోగణాశ్చాపి- రాక్షససమూహములును; ముదా-సంతోషముచేత; వినేదుః-అఱచిరి.

అప్పుడు, ఆపర్వతశిఖరము, కుంభకర్ణుని విశాల వక్షస్స్థలముపైఁబడి చూర్ణమయినది; దానింజూచి, వానరులందఱు దుఃఖమునొందిరి; రాక్షసులు, సంతోషంబున, సింహనాదంబులు గావించిరి. అని, తాత్పర్యము.

స ౯౭౭

స శైలశృంగాభిహత శ్చుకోప
ననాద కోపాచ్చ వివృత్య వక్త్రమ్. ౯౨
వ్యావిధ్య శూలంచ తటిత్ప్రకాశం.
చిక్షేప హర్యృక్షపతే ర్వధాయ

టీక॥ సః=ఆకుంభకర్ణుండు; శైలశృంగాభిహతః = పర్వతశిఖరముచేఁ గొట్టఁబడినవాఁడై; చుకోప=కోపించెను. కోపాత్=కోపమువలన; వక్త్రం=నోటిని; వివృత్య=తెఱచి; ననాదచ=అఱచెను. తటిత్ప్రకాశం=మెఱుపుయొక్క కాంతివంటికాంతిగల; శూలం=శూలమును; వ్యావిధ్యచ=త్రిప్పియు; హర్యృక్షపతేః = వానరరాజుఁడగుసుగ్రీవుని యొక్క; వధాయ=చంపుటకొఱకు; చిక్షేప=వేసెను.

ఆకుంభకర్ణుండు, తన్నుఁబర్వతశిఖరముతోఁగొట్టుటకుఁగోపించి, నోరుదెఱచి భయంకరంబుగా నఱచుచు, మెఱుపువలె మెఱయుచున్న శూలమును గిఱగిఱంద్రిప్పి, సుగ్రీవునివధించుటకై, వానివైచెను. అని, తాత్పర్యము.

త త్కుంభ కర్ణస్య భుజప్రవిద్ధం
శూలం శితం కాంచన దామజుష్టమ్. ౯౩
క్షిప్రం సముత్పత్య నిగృహ్య దోర్భ్యాం
బభంజ వేగేన సుతోఽనిలస్య

టీక॥ అనిలస్య=వాయువుయొక్క; సుతః= కొడుకైనహనుమంతుఁడు; క్షిప్రం=శీఘ్రముగా; సముత్పత్య=ఎగిరి; కుంభకర్ణస్య = కుంభకర్ణునియొక్క; భుజప్రవిద్ధం= భుజముచేవేయఁబడినదియు; శితం=తీక్ష్ణమును; కాంచనదామజుష్టం= బంగారుమాలికతోఁగూడినదియునగు; తత్=ఆ; శూలం=శూలమును; నిగృహ్య=పట్టుకొని; వేగేన=వేగముచేత; దోర్భ్యాం= చేతులతోత; బభంజ=విఱిచెను.

హనుమంతుండు, తక్షణంబున చొప్పటికుద్గమించి, కుంభకర్ణుండు ప్రయోగించిన కాంచనాలంకృతంబును

దీర్ఘంబునగు శూలంబుబట్టుకొని, వేగంబున రెండుచేతులంబట్టివిఱిచెను. అని, తాత్పర్యము.

కృతం భారసహస్రస్య శూలం కాలాయసం మహత్. ౭౪
బభంజ జానున్యారోప్య ప్రహృష్టః ప్లవగర్షభః

టీక॥ ప్లవగర్షభః=వానరశ్రేష్ఠుండగుహనుమంతుండు; ప్రహృష్టః=మిక్కిలియు సంతసించినవాఁడై; భారసహస్రస్య(భారసహస్రేణ)=బారువలవేయింటిచేత; కృతం=చేయఁబడిన; కాలాయసం=నల్లయినుపదైన; మహత్=గొప్పదగు; శూలం=శూలమును; జానుని=మోఁకాలియందు; ఆరోప్య=ఆనించి; బభంజ=విఱిచెను.

వానరోత్తముఁడగు హనుమంతుండు, పరమసంతోషంబున, వేయిబారువలయినుముతోఁజేయఁబడిన యమ్మహాశూలమును, మోఁకాలికానించి,విఱిచివేసెను. అని, తాత్పర్యము.

శూలం భగ్నం హనుమతా దృష్ట్వా వానరవాహినీ. ౭౫
హృష్టా ననాద బహుశ స్సర్వతశ్చాపి దుద్రువే

టీక॥ వానరవాహినీ=వానరసేన; హనుమతా=హనుమంతునిచేత; భగ్నం=విఱువఁబడిన; శూలం=శూలమును; దృష్ట్వా=చూచి; హృష్టా=సంతసించినదై; బహుశః=అధికముగా; ననాద=అఱచెను. సర్వతశ్చాపి=అంతటను; దుద్రువే=పరుగెత్తెను.

హనుమంతుండు శూలమును విఱుచుటనుజూచి, వానరులు, పరమసంతోషంబునొంది, సింహనాదములుసేయుచు, గంతులువేయుచునాలుగుప్రక్కలకుఁబరుగెత్తిరి. అని, తాత్పర్యము.

సింహనాదంచ తే చక్రుః ప్రహృష్టా వనగోచరాః. ౭౬
మారుతిం పూజయాంచక్రు ర్దృష్ట్వా శూలం తథా గతమ్

టీక॥ తే=ఆ; వనగోచరాః=వానరులు; తథాగతం=అవిధమునొందిన; శూలం=శూలమును; దృష్ట్వా=చూచి; ప్రహృష్టాః=, మిక్కిలియుసంతోషించిన

వారలయి; సింహనాదంచ=సింహనాదమును; చక్రుః=చేసిరి. మారుతిం=వాయుదేవుని కుమారుండగు హనుమంతుని; పూజయాంచక్రుః=పూజించిరి.

ఆవానరులందఱు, కుంభకర్ణునిభయంకరశూలంబవ్విధంబగుటంజూచి, పరమసంతుష్టులయి సింహనాదంబులు చేయుచు, వాయుదేవునికుమారుండగు హనుమంతుంబూజించిరి. అని, తాత్పర్యము.

స తత్తదా భగ్నమవేక్ష్య శూలం
చుకోప రక్షోధిపతిర్మహాత్మా. ౬౭
ఉత్పాట్య లంకామలయాత్స శృంగం
జఘాన సుగ్రీవముపేత్య తేన

టీక॥ మహాత్మా= అధికమయినబలముగల; సః=ఆ; రక్షోధిపతిః=రాక్షసరాజుఁడగు కుంభకర్ణుఁడు; తదా=అప్పుడు; భగ్నం=విఱిగిన; తత్=ఆ; శూలం=శూలమును; అవేక్ష్య=చూచి; చుకోప=కోపించెను. సః=ఆకుంభకర్ణుఁడు; లంకామలయాత్ = లంకామలయపర్వతమునుండి; శృంగం=శిఖరమును; ఉత్పాట్య=పెఱికి; ఉపేత్య=సమీపించి; తేన=ఆశిఖరముచేత; సుగ్రీవం=సుగ్రీవుని; జఘాన=కొట్టెను.

మహాబలుండగు నాకుంభకర్ణుండు, తనశూలంబు విఱుగఁబడుటనుజూచి, కుపితుండై, లంకామలయపర్వతంబునుండి, శిఖరంబుఁబెకలించి, దానిచే, సుగ్రీవునేసెను. అని, తాత్పర్యము.

స శైలశృంగాభిహతో విసంజ్ఞః
పపాత భూమౌ యుధి వానరేంద్రః. ౬౮
తం ప్రేక్ష్య భూమౌ పతితం విసంజ్ఞం
నేదుః ప్రహృష్టా స్త్వథ యాతుధానాః

టీక॥ సః=ఆ; వానరేంద్రః=వానరరాజుఁడగు సుగ్రీవుఁడు; శైలశృంగాభిహతః=పర్వతశిఖరముచేఁ గొట్టఁబడినవాఁడై; యుధి=యుద్ధమునందు; భూమౌ=నేలయందు; పపాత=పడెను. అథ=అంత; యాతుధానాః=రాక్షసులు

మాత్రము; విసంజ్ఞం-తెలివితప్పినవాఁడును; భూమౌ-నేలయందు; పతితం-పడినవాఁడునగుకతం-ఆసుగ్రీవుని; ప్రేక్ష్య-చూచి; ప్రహృష్టాః-సంతోషించినవారలయి; నేదుః-అఱచిరి.

ఆసుగ్రీవుండు, అప్పర్వతశిఖరంబు దెబ్బకు మూర్ఛితుండై యుద్ధంబున నేలంబడెను; అవి చూచి, రాక్షసులందఱు, పరమసంతుష్టులయి, సింహనాదంబులు గావించిరి; వానరులు పరమదుఃఖితులయిరి. అని, తాత్పర్యము.

తమభ్యుపేత్యాద్భుతఘోరవీర్యం
స కుంభకర్ణో యుధి వానరేన్ద్రమ్. ౬౯
జహార సుగ్రీవమభిప్రగృహ్య
యథానిలో మేఘమతిప్రచణ్డః

టీక॥ సః-ఆ; కుంభకర్ణః-కుంభకర్ణుండు; యుధి-యుద్ధమునందు; అద్భుతఘోరవీర్యం-ఆశ్చర్యకరమును భయంకరమును నగుపరాక్రమముగల; వానరేన్ద్రం-వానరరాజునగునట్టి; తం-ఆ; సుగ్రీవం-సుగ్రీవుని; అభ్యుపేత్య-సమీపించి; అభిప్రగృహ్య-పట్టుకొని; అతిప్రచణ్డః-మిక్కిలి భయంకరమైన; అనిలః-వాయువు; మేఘంయథా-మేఘమును వలెనె; జహార-హరించెను.

ఆకుంభకర్ణుండు, యుద్ధంబున, ఆశ్చర్యంబును భయంబును గల్గించు పరాక్రమము గల వానరరాజు సుగ్రీవునొద్దకు బోయి యాతనిం బట్టి, ప్రచండవాయువు, మేఘమును గొనిపోవునట్లు, సుగ్రీవుం గొనిపోయెను.

అని, తాత్పర్యము.

స తం మహామేఘనికాశరూప
ముత్పాట్య గచ్ఛన్ యుధి కుంభకర్ణః. ౭౦
రరాజ మేరుప్రతిమానరూపో
మేరుర్యథా భ్యుచ్ఛ్రితఘోరశృంగః

టీక॥ మేరుప్రతిమానరూపః- మేరుపర్వతముతో సమానమయిన రూపము

గల; సః=ఆ; కుంభకర్ణః= కుంభకర్ణుఁడు; యుధి=యుద్ధమునందు; మహామేఘనికాశరూపం= మహామేఘముతోసమానమయినరూపముగల; తం= ఆసుగ్రీవుని; ఉత్పాట్య= తీసికొని; గచ్ఛన్=పోవుచు; అత్యుచ్ఛ్రితఘోరశృంగః=ఉన్నతమును భయంకరమునగు శిఖరముగల; మేరుర్యథా=మేరుపర్వతమువలె; రరాజ=ప్రకాశించెను.

మేరుపర్వతాకారుండగు కుంభకర్ణుండు, యుద్ధంబున, మహామేఘరూపుఁడగు నాసుగ్రీవునెత్తుకొనిపోవుచు, ఉన్నతంబగుమహాశిఖరముగలమేరుపర్వతంబుకరణిఁ బ్రకాశించెను. అని, తాత్పర్యము.

తత స్తముత్పాట్య జగామ వీర
స్స్తూయమానో యుధి రాక్షసేంద్రైః. ౭౧
శృణ్వన్నినాదం త్రిదశాలయానాం
ప్లవంగరాజగ్రహవిస్మితానామ్

టీక॥ తతః=అంత; వీరః=పరాక్రమశాలియగుకుంభకర్ణుఁడు; యుధి=యుద్ధమునందు; తం=ఆసుగ్రీవుని; ఉత్పాట్య=తీసికొని; రాక్షసేంద్రైః=రాక్షసశ్రేష్ఠులచేత; స్తూయమానః=పొగడబడుచు; ప్లవంగరాజగ్రహవిస్మితానాం=వానరరాజుయొక్క పట్టుకొనుటవలన నాశ్చర్యమునొందిన; త్రిదశాలయానాం=దేవతలయొక్క; నినాదం=అఱపును; శృణ్వన్=వినుచు; జగామ=పోయెను.

అంత, వీరుండగుకుంభకర్ణుఁడు, ఆసుగ్రీవునెత్తుకొని, రాక్షసశ్రేష్ఠులనానావిధంబులఁబొగడ వానరరాజుండగు సుగ్రీవుండిటుల బట్టువడుటకాశ్చర్యపడిన దేవతలయాశ్చర్యవచనముల వినుచు బోయెను. అని, తాత్పర్యము.

తత స్తమాదాయ తదా స మేనే
హరీంద్రమింద్రోపమమింద్రవీర్యః. ౭౨
అస్మిన్ హృతే సర్వ మిదం హృతం స్యా
త్సరాఘవం సైన్య మితీంద్రశత్రుః

టీక॥ తతః=అంత; ఇంద్రవీర్యః= దేవేంద్రునియొక్క పరాక్రమమువంటిప

రాక్రమముగల; ఇంద్రశత్రుః-ఇంద్రశత్రువయిన; సః-ఆకుంభకర్ణుడును; తదా-అప్పుడు; ఇంద్రోపమం-ఇంద్రునితోఁబోలికగలవాఁడును; హరీంద్రం-వానరరాజైనటువంటి; తం-ఆసుగ్రీవుని; ఆదాయ-తీసికొని; "అస్మిన్-ఈతఁడు; హృతే-హరింపఁబడినవాఁడగుచుండఁగా; ఇదం-ఈ; రాఘవం-రాఘవలక్ష్మణులతోఁగూడిన; సైన్యం-సైన్యము; సబలం-బలముతో; హృతం-హరింపఁబడినదై; స్యాత్-అగును." ఇతి-అని; మేనే-తలంచెను.

అంత, నప్పుడు, దేవేంద్రసమానపరాక్రముఁడగు నాకుంభకర్ణుండు, దేవేంద్రసమానుఁడగు నాసుగ్రీవునెత్తుకొని, "ఈసుగ్రీవుని హరించితినేని రామలక్ష్మణులతోఁగూడిన వానరసైన్యమంతయు హరింపఁబడినదగును." అని, తలంచెను. అని, తాత్పర్యము.

విద్రుతాం వాహినీం దృష్ట్వా వానరాణాం తతస్తతః. ౭౩
కుంభకర్ణేన సుగ్రీవం గృహీతం చాపి వానరమ్
హనుమాంశ్చింతయామాస మతిమాన్మారుతాత్మజః. ౭౪

టీక॥ తతస్తతః-అంతటను; విద్రుతాం-పరుగెత్తిన; వానరాణాం-వానరులయొక్క; వాహినీం-సేనను; కుంభకర్ణేన-కుంభకర్ణునిచేత; గృహీతం-పట్టుకొనఁబడిన; వానరం-వానరుఁడైన; సుగ్రీవంచాపి-సుగ్రీవుని; దృష్ట్వా-చూచి; మతిమాన్-బుద్ధిమంతుండును; మారుతాత్మజః-వాయుదేవుని కుమారుడునగు; హనుమాన్-హనుమంతుండు; చింతయామాస-ఆలోచించెను.

అంత, వానరసైన్యమంతయుఁ బారుటయు, సుగ్రీవుండు, కుంభకర్ణుని చేఁబట్టువడుటయుంజూచి, బుద్ధిమంతుండును వాయుకుమారుండునగు హనుమంతుండిట్లని, యాలోచించెను.

అని, తాత్పర్యము.

ఏవం గృహీతే సుగ్రీవే కిం కర్తవ్యం మయా భవేత్
యద్వై న్యాయ్యం మయా కర్తుం తత్కరిష్యామి సర్వథా. ౭౫

టీక॥ ఏవం-ఇట్లు; సుగ్రీవే-సుగ్రీవుఁడు; గృహీతే-పట్టువడఁగా; కిం-ఏమి [illegible]




యా=నాచేత; కర్తవ్యం = చేయఁబడవలసినది; భవేత్=అగునుః యత్=ఏది; మయా=నాచేత; కర్తుం = చేయుటకు; న్యాయ్యా=యుక్తమో; తత్=దానినే; సర్వదా = ఎల్లప్పుడు; కరిష్యామి=చేయుదును.

ఇట్లు, సుగ్రీవుఁడుగూడఁ బట్టువడినాఁడే! ఇంక నేనేమి చేయవచ్చును? దేనిఁ జేసిన యుక్తముగానుండునో, నేను దానినే చేయుదునుగాని యొండుగావింపను. అని, తాత్పర్యము.

భూత్వా పర్వతసంకాశో నాశయిష్యామి రాక్షసమ్

టీక॥ అహం(అధ్యాహృతము)=నేను; పర్వతసంకాశః = పర్వతముతోసమానుఁడను; భూత్వా = అయి; రాక్షసం=కుంభకర్ణునిని; నాశయిష్యామి=నశింపఁజేసెదను.

నేను, పర్వతాకారరూపుఁడనై, కుంభకర్ణుని నశింపఁజేసెదను. అని, తాత్పర్యము.

మయా హతే సంయతి కుంభకర్ణే
మహాబలే ముష్టివిశీర్ణదేహే ౭౭
విమోచితే వానరపార్థివే చ
భవంతు హృష్టాః ప్లవగాః సమస్తాః

టీక॥ మహాబలే = అధికమయినబలముగల; కుంభకర్ణే=కుంభకర్ణుఁడు; మయా=నాచేత; సంయతి= యుద్ధమునందు; ముష్టివిశీర్ణదేహే= పిడికిటిచేఁ జూర్ణమయిన దేహముగలవాఁడై; హతే=చంపఁబడినవాఁడగుచుండఁగా; వానరపార్థివే చ - వానరరాజుండగు సుగ్రీవుండును; విమోచితే=విడిపింపఁబడినవాఁడగుచుండఁగా; ప్లవగాః= వానరులు; సమస్తాః=అందఱు; హృష్టాః= సంతసించినవారలు; భవంతు = అగుదురు గాక.

నేను, యుద్ధమున మహాబలుండగు కుంభకర్ణునిఁ, బిడికిటంబొడిచి, భిన్నదేహునింగావించి, వధించి, వానరరాజు నువిడిపింపఁగా, నీవానరులందఱు, సంతోషంబునొందుదురుగాక.

అని, తాత్పర్యము.




అథవా స్వయమప్యేష మోక్షం ప్రాప్స్యతి పార్థివః. ౭౭
గృహీతో౽యం యదిభవే త్త్రిదశైస్సాసురోరగైః

టీక॥ అథవా=అటుగాకేని; అయం=ఈ; పార్థివః=రాజైనసుగ్రీవుఁడు; సాసురోరగైః= అసురులతోను సర్పములతోనుగూడిన; త్రిదశైః = దేవతలచేత; గృహీతః=పట్టఁబడినవాఁడు; భవేద్యది=అయినను; ఏషః = ఈసుగ్రీవుఁడు; స్వయం=తానే; మోక్షం=విడుదలను; ప్రాప్స్యతి=పొందఁగలఁడు.

అటుగాదేని, ఈసుగ్రీవుని, దేవతలును అసురులును ఉరగులును ఒకటైవచ్చిపట్టుకొన్నను, తానే విడిపించుకొనసమర్థుఁడు; ఇప్పుడేమిభయము? అని, తాత్పర్యము.

మన్యేన తావదాత్మానం బుధ్యతే వానరాధిపః, ౭౮
శైలప్రహారాభిహతః కుంభకర్ణేన సంయుగే

టీక॥ వానరాధిపః=వానరరాజైనసుగ్రీవుఁడు; సంయుగే=యుద్ధమునందు; కుంభకర్ణేన=కుంభకర్ణునిచేత; శైలప్రహారాభిహతః=పర్వతముదెబ్బచేఁ గొట్టఁబడినవాఁడై; ఆత్మానం తావత్=తన్నుఁ; నబుధ్యతే= తెలిసికొనకున్నాఁడు. ఇతి(అధ్యాహృతము)=అని; మన్యే=తలంచెదను.

వానరరాజుసుగ్రీవుఁడు, యుద్ధంబునఁ గుంభకర్ణునిచేఁ బర్వతంబునం గొట్టఁబడిమూర్ఛిలియున్నందున, దన్నుఁ దెలిసికొనఁజాలకున్నాఁడని తలంచెదను. అని, తాత్పర్యము.

అయం ముహూర్తాత్సుగ్రీవో లబ్ధసంజ్ఞో మహాహవే. ౭౯
ఆత్మనో వానరాణాంచ యత్పథ్యం తత్కరిష్యతి

టీక॥ అయం=ఈ; సుగ్రీవః=సుగ్రీవుఁడు; ముహూర్తాత్=స్వల్పకాలమువలన; లబ్ధసంజ్ఞః= పొందఁబడిన తెలివిగలవాఁడై; మహాహవే= మహాయుద్ధమునందు; ఆత్మనః=తనకును; వానరాణాంచ=వానరులకును; యత్=ఏది; పథ్యం=హితమో; తత్=దాని; కరిష్యతి= చేయఁగలఁడు.

ఈసుగ్రీవుండు, శీఘ్రింబునమూర్ఛ దేఱి, యిమ్మహాయుద్ధమునందు, ధంతు నువానరులకును, ఎద్దిహితమో దానించే యును. అని, తాత్పర్యము.

మయాతు మోక్షితస్యాస్య సుగ్రీవస్య మహాత్మనః. ౨౦
అప్రతిక్ష్య భవే ద్దృష్టా కీర్తినాశశ్చ శాశ్వతః

టీ॥ మయాతు = నాచేతనుమాత్రము; మోక్షితస్య = విడిపింపఁబడిన; మహాత్మనః = అధికమయినపరాక్రమముగల; అస్య = ఈ; సుగ్రీవస్య = సుగ్రీవునకు; దృష్టా = కష్టకరమయిన; అప్రతిక్ష్య = దుఃఖమును; శాశ్వతః = స్థిరమయిన; కీర్తినాశశ్చ = కీర్తిచెడుటయు; భవేత్ = కలుగును.

నేను, ఈసుగ్రీవునివిడిపించుతునేని, మహాపరాక్రమశాలిగానీతనికి, మనోదుఃఖమును, శాశ్వతమయినకీర్తిహాని యుఁగలుగును. అని, తాత్పర్యము.

తస్మా న్ముహూర్తం కాంక్షిష్యే విక్రమం పార్థివస్యతు. ౨౧
భిన్నంచ వానరానీకం తావ దాశ్వాసయా మ్యహమ్

టీ॥ తస్మాత్ = అందువలన; అహం = నేను; పార్థివస్య = వానరరాజుండగు సుగ్రీవునియొక్క; విక్రమం = పరాక్రమమును; ముహూర్తం = కొంచెముసేపు; కాంక్షిష్యే = చియుచెదను. తావత్ = అంతవఱకును; భిన్నం = విచ్చినట్టి; వానరానీకం = వానరసేనను; ఆశ్వాసయామి = ఊఱడించెదను.

అందువలన, నేను, సుగ్రీవునిపరాక్రమంబుమీఁదనెభారమునేసి, యాతండు వచ్చువఱకువిచ్చిన యీవానరసేనల నాశ్వాసించుచుండెదను. అని, హనుమంతుఁడాలోచించెను. అని, తాత్పర్యము.

ఇత్యేవం చింతయిత్వాతు హనుమా న్మారుతాత్మజః. ౨౨
భూయః సంస్థాపయామాస వానరాణాం మహాచమూమ్

టీ॥ మారుతాత్మజః = వాయుకుమారుండగు; హనుమాన్ = హనుమం

తుండు; ఇత్యేవం = అనియిట్లు; చింతయిత్వాతు = ఆలోచించినంతనె; భూయః = మఱల; వానరాణాం = వానరులయొక్క; మహాచమూం = మహాసేనను; సంస్తంభయామాస = నిలిపెను.

వాయుదేవుని కుమారుండగు హనుమంతుం డీప్రకారంబున నాలోచించి, యవ్వానరసేనను, పాఱిపోకుండున ట్లునిలుకొలిపెను. అని, తాత్పర్యము.

స కుంభకర్ణోఽథ వివేశ లంకాం
స్ఫురంత మాదాయ మహాకపిం తమ్. ౮౩
విమానచర్యాగృహగోపురస్థైః
పుష్పాగ్ర్యవర్షై రవకీర్యమాణః

టీక॥ అథ = అటుపిమ్మట; సః = ఆ; కుంభకర్ణః = కుంభకర్ణుఁడు; స్ఫురంతం = కదలుచున్న; తం = ఆ; మహాకపిం = సుగ్రీవుని; ఆదాయ = తీసికొని; విమానచర్యాగృహగోపురస్థైః = మేడలయందును చర్యాగృహములయందును బురద్వారములయందును నుండునట్టి రాక్షసులచేత; పుష్పాగ్ర్యవర్షైః = శ్రేష్ఠములయిన పూలవానలచే; అవకీర్యమాణః = చల్లఁబడుచు; లంకాం = లంకాపురిని; వివేశ = ప్రవేశించెను.

అంత, కుంభకర్ణుఁడును, ఇట్టట్టుకదలుచున్న యాసుగ్రీవు నెత్తికొని, మేడలపైనను చర్యాగృహములందును గోపురంబులందును నుండు రాక్షసులు, చల్లనిపుష్పంబులు చల్లఁ, బేరోలగంబు నలంకాపురిం బ్రవేశించెను.

అని, తాత్పర్యము.

లాజగంధోదవర్షైస్తు సిచ్యమానశ్శనైశ్శనైః, ౮౪
రాజమార్గస్య శీతత్వాత్సంజ్ఞామాప మహాబలః

టీక॥ మహాబలః = అధికమయినబలముగలసుగ్రీవుఁడు; శనైశ్శనైః = మెల్లమెల్లఁగా; లాజగంధోదవర్షైః = పేలాలయొక్కయు గంధజలముయొక్కయుఁ గురియుటలచేత; సిచ్యమానస్తు = తడుపఁబడినదై; రాజమార్గస్య = రాజమార్గముయొక్క; శీతత్వాత్ = చల్లఁదనమువలన; సంజ్ఞాం = తెలివిని; ఆప = పొందెను.

మహాబలుండగు సుగ్రీవుఁడు, అట్లు,

తనపై, పేలాలను సుగంధజలంబులను గురిపించుటవలనను రాజమార్గము చల్లగానుండుటవలనను, మాధవదేశము. అని, తాత్పర్యము.

తత స్స సంజ్ఞా ముపలభ్య కృఛ్ఛ్రా
ద్బలీయ స స్తస్య భుజాంతరస్థః. ౮౫
అవేక్షమాణః పురరాజమార్గం
విచింతయామాస ముహు ర్మహాత్మా

టీక॥ తతః=అంత; మహాత్మా=అధికమయినపరాక్రమముగల; సః=ఆసుగ్రీవుఁడు; కృఛ్ఛ్రాత్ = కష్టమువలన; సంజ్ఞాం=తెలివిని; ఉపలభ్య=పొంది; బలీయసః=అధికమయినబలముగల; తస్య=ఆకుంభకర్ణునియొక్క; భుజాంతరస్థః=వక్షస్థలమునందున్నవాఁడై; ముహుః=పలుమారు; పురరాజమార్గం=పట్టణముయొక్క రాజమార్గమును; అవేక్షమాణః=చూచుచు; విచింతయామాస=ఆలోచించెను.

అంత, మహాపరాక్రమశాలియగు సుగ్రీవుండు, ఎట్టకేలకుఁ దెలివొందిఅధికబలుండగునాకుంభకర్ణుని భుజంబుననుండి, పలుమారు లంకాపురీరాజమార్గంబుఁజూచుచు, నిట్లనియాలోచించెను. అని, తాత్పర్యము.

ఏవం గృహీతేన కథన్నునామ
శక్యం మయా సంప్రతికర్తు మద్య. ౮౬
తథా కరిష్యామి యథా హరీణాం
భవిష్యతీష్టంచ హితంచ కార్యమ్

టీక॥అద్య=ఇప్పుడు; ఏవం=ఇట్లుగృహీతేన=పట్టఁబడిన; మయా=నాచేత; కథన్నునామ=ఎట్లు; సంప్రతికర్తుం=ప్రతిగా బదులుచేయుటకు; శక్యం=అలవియగును? యథా=ఎట్లు; హరీణాం=వానరులకు; ఇష్టం=కోరఁబడినదియు; హితంచ=మేలుగలిగించునదియునగు; కార్యం=కార్యము; స్యాత్ (అధ్యాహృతము)=అగునో; తథా=అట్లు; కరిష్యామి=చేసెదను.

ఇప్పుడిట్లుపట్టుపడియున్నానే; నే నిప్పుడేమిప్రతీకారము చేయవచ్చును? వానరులకేది యిష్టమునుహితమునుగా నుండునో, ఆలాగునఁజేసెదను- అని, తాత్పర్యము.

తతః కరాగ్రైస్సహసా సమేత్య
రాజా హరీణా మమరేంద్రశత్రుమ్. ౮౭
నఖైశ్చ కర్ణౌ దశనైశ్చ నాసాం
దదంశ పార్శ్వేషుచ కుంభకర్ణమ్

టీక॥తతః-అంత; హరీణాం- వానరులయొక్క; రాజా-ప్రభువయినసుగ్రీవుఁడు; సహసా-శీఘ్రమున; ఖరైః- కఠినములయిన; కరాగ్రైః- గోళ్లచేత; కర్ణౌ-చెవులను; సమేత్య- సంహరించి; దశనైశ్చ-పండ్లచేతను; నాసాం చ-ముక్కును; పార్శ్వేషుచ - ప్రక్కలయందును; అమరేంద్రశత్రుం-దేవేంద్రుశత్రువయిన; కుంభకర్ణం - కుంభకర్ణుని; దదంశ-కొఱికెను.

అంత, వానరరాజుండగు సుగ్రీవుఁడు కఠినపుగోళ్లచే, శీఘ్రముగ దేవేంద్రశత్రువగుకుంభకర్ణుని చెవులఁగోసి పండ్లతో ముక్కు-కొఱికి, పార్శ్వభాగంబులందుఁగొఱికివైచెను.

అని, తాత్పర్యము.

స కుంభకర్ణో హృతకర్ణనాసో
విదారిత స్తేన విమర్దితశ్చ. ౮౮
రోషాభిభూతః క్షతజార్ద్రగాత్ర
స్సుగ్రీవ మావిద్ధ్య పిపేష భూమౌ

టీక॥సః-ఆ; కుంభకర్ణః- కుంభకర్ణుఁడు; తేన-ఆసుగ్రీవునిచేత; హృతకర్ణనాసః- అపహరింపఁబడినచెవులునుముక్కునుగలవాఁడై; విదారితః-చీల్పఁబడినవాఁడై; విమర్దితశ్చ-పీడింపఁబడినవాఁడునై; రోషాభిభూతః-కోపముచేలోఁగొనఁబడినవాఁడై; క్షతజార్ద్రగాత్రః- నెత్తురుతోఁదడిసిన దేహముగలవాఁడై; సుగ్రీవం-సుగ్రీవుని; ఆవిధ్య- కొట్టి; భూమౌ- నేలయందు; పిపేష-పి

సికెను.

ఆకుంభకర్ణుఁడు, అట్లుసుగ్రీవుఁడు తనముక్కుఁ జెవులనుహరించి దేహమంతయుగాయములుగావించిపీడింపఁబడుచుపీడితుండై, దేహమంతయు నెత్తురుగాఁ, సుగ్రీవుని బట్టుకొని చక్కఁగాఁగొట్టి నేలపైవేసినలఁచెను. అని, తాత్పర్యము.

స భూతలే భీమబలాభిపిష్ట
స్సురారిభి స్తై రభిహన్యమానః. ౮౯
జగామ ఖం వేగవ దభ్యుపేత్య
పునశ్చ రామేణ సమాజగామ

టీక॥ సః-ఆసుగ్రీవుఁడు; భూతలే-నేలయందు; భీమబలాభిపిష్టః- భయంకరమయినబలముగల కుంభకర్ణునిచే తపిసుకఁబడినవాఁడై; తైః-ఆ; సురారిభిః= రాక్షసులచేత; అభిహన్యమానః-కొట్టఁబడుచున్నవాఁడై; వేగవత్- అధికమయిన వేగముకలుగునట్లుగా; ఖం-ఆకాశమును; అభ్యుపేత్య-పొంది; జగామ-పోయెను. పునశ్చ- మఱలను; రామేణ-రామునితో; సమాజగామ - చేరెను.

ఆసుగ్రీవుఁడు, భయంకరబలుండగు కుంభకర్ణునిచేత నేలఁ బడవేసిపిసుకఁబడియు, నారాక్షసులచే, నానావిధంబులం బ్రహరింపఁబడియు, సరకుసేయక, వేగంబున నాకాశంబున కెగసి, రామునిం జేరెను. అని, తాత్పర్యము.

కర్ణనాసా విహీనస్తు కుంభకర్ణో మహాబలః. ౯౦
రరాజ శోణితై స్సిక్తో గిరిః ప్రస్రవణై రివ

టీక॥ కర్ణ[illegible]నావిహీనః- చెవులచేతను ముక్కు[illegible]విడువఁబడినవాఁడును; మహాబల[illegible] గొప్పదయినబలము గలవాఁడునగు; కుంభకర్ణస్తు - కుంభకర్ణుఁడును; శోణితైః- నెత్తురులచేత; సిక్తః - తడుపఁబడినవాఁడై; ప్రస్రవణైః= సెలయేఱులచేత; సిక్తః(అధ్యాహృతము)=తడుపఁబడిన; గిరిరివ- పర్వతమువలె; రరాజ- ప్రకాశించెను.

అట్లుముక్కుఁజెవులువిడివికృతాకా

యుండైన మహాబలుండగు కుంభకర్ణుండు నెత్తుటం దోఁగుచు నెలయేరులతోఁ గూడిన పర్వతంబు కరణిఁ బ్రకాశించెను. అని, తాత్పర్యము.

శోణితార్ద్రో మహాకాయో రాక్షసో భీమవిక్రమః। ౯౧
యుద్ధాయాభిముఖో భూయో మనశ్చక్రే మహాబలః

టీ॥ శోణితార్ద్రః- నెత్తుటం దడిసినవాఁడును; మహాకాయః- పెద్దశరీరముగలవాఁడును; భీమవిక్రమః- భయంకరమయిన పరాక్రమముగలవాఁడును; మహాబలః- అధికమయినబలముగలవాఁడునగు; రాక్షసః- కుంభకర్ణుఁడు; భూయః- మఱల; యుద్ధాయ= యుద్ధముకొఱకు; అభిముఖః- ఎదురుమోముగలవాఁడై; మనః- మనస్సును; చక్రే- చేసెను.

అట్లు నెత్తుటం దోఁగుచున్నవాఁడును భయంకరాకారుండును భయంకర పరాక్రముండును మహాబలశాలియునగు నాకుంభకర్ణుఁడు మఱల యుద్ధమే శ్రేష్ఠమని యుద్ధభూమితట్టు తిరిగెను. [illegible]
అని, తాత్పర్యము

అమర్షాచ్ఛోణితోద్గారీ శుశుభే రావణానుజః। ౯౨
నీలాంజనచయప్రఖ్యస్ససంధ్య ఇవ తోయదః

టీ॥ శోణితోద్గారీ - నెత్తురుగ్రక్కుచున్నవాఁడయి; నీలాంజనచయప్రఖ్యః- నల్లనికాటుకరాశితో సమానుఁడునగు; రావణానుజః- రావణుని తమ్ముఁడు కుంభకర్ణుఁడు; ససంధ్యః- సంధ్యాకాలముతోఁగూడిన; తోయదః ఇవ- మేఘమువలె; అమర్షాత్ - కోపమువలన, కోపముతోననుట; శుశుభే- ప్రకాశించెను.

నీలాంజనరాశివలెనల్లని దేహముగల యా కుంభకర్ణుండు, దేహమంతయు నెత్తురుగాయుటంజేసి సంధ్యాకాలమునందలి మేఘముంబోలె నొప్పుచుఁ, బరమకుపితుండయ్యెను.
అని, తాత్పర్య

గతే తు తస్మిన్ సురరాజశత్రుః
క్రోధాత్ప్రదుద్రావ రణాయ భూయః। ౯౩

అనాయుధో స్మీతి విచింత్య రౌద్రో
ఘోరం తదా ముద్గర మాససాద

టీక॥తస్మిన్ — అసుగ్రీవుఁడు;గతే తు—పోఁగానే;సురరాజశత్రుః— దేవేంద్రశత్రువైన కుంభకర్ణుఁడు; క్రోధాత్—కోపమువలన;భూయః— మరల;రణాయ — యుద్ధముకొఱకు;ప్రదుద్రావ—పరుగెత్తెను.రౌద్రః— భయంకరుండయిన కుంభకర్ణుఁడు; "అనాయుధః— ఆయుధములేనివాఁడను; అస్మి—అయితిని." ఇతి=అని;విచింత్య—ఆలోచించి;తదా—అప్పుడు; ఘోరం—భయంకరమయిన; ముద్గరం—ఇనుపగుదియను;ఆససాద=పొందెను.

అసుగ్రీవుండు తప్పించుకొనిపోయినంతనె, దేవేంద్రశత్రువైన కుంభకర్ణుఁడు, పరమకుపితుండై, భయంకరాకారంబున మఱలయుద్ధమునకుఁబరుగెత్తుచు,ఆయుధంబులేదనితలంచి, భయంకరమయినయొకముద్గరముంగొనెను. అని, తాత్పర్యము.

తత స్స పుర్యా స్సహసా మహౌజా
నిష్పత్య తద్వానర సైన్య ముగ్రం
బభక్ష రక్షో యుధి కుంభకర్ణః
ప్రజా యుగాంతాగ్ని రివ ప్రదీప్తః

టీక॥తతః—అంత; రక్షః—రాక్షసుఁడైన;మహౌజాః— అధికమయినపరాక్రమముగల;సః—ఆ;కుంభకర్ణః—కుంభకర్ణుఁడు;సహసా—శీఘ్రముగ; పుర్యాః—లంకాపట్టణమునుండి; నిష్పత్య—వెడలి; ప్రదీప్తః—మండుచున్న;యుగాంతాగ్నిః— ప్రళయకాలాగ్ని;ప్రజాఇవ—ప్రజలనువలె; యుధి—యుద్ధమునందు;ఉగ్రం—భయంకరమయిన;తత్—ఆ; వానరసైన్యం—వానరసేనను;బభక్ష—భక్షించెను.

అంత, మహాపరాక్రమశాలియగు నాకుంభకర్ణుండు, శీఘ్రంబునఁబట్టణంబు వెలువడి, యవ్వానరసైన్యంబుఁ జొచ్చి,ప్రళయకాలాగ్నిహోత్రుండు ప్రజలనువలె, నవ్వానరసైన్యంబుల భక్షింపసాగెను. అని, తాత్పర్యము.

బుభుక్షిత శ్శోణితమాంసగృధ్నుః
ప్రవిశ్య తద్వానర సైన్య ముగ్రమ్. ౯౫
చఖాద రక్షాంసి హరీన్ పిశాచా
నృక్షాంశ్చ మోహా ద్యుధి కుంభకర్ణః

టీక॥ కుంభకర్ణః- కుంభకర్ణుఁడు; యుధి=యుద్ధమునందు; ఉగ్రం=భయంకరమయ్యిన; తత్ - ఆ; వానరసైన్యం-వానరసేనను; ప్రవిశ్య - ప్రవేశించి; బుభుక్షితః-ఆఁకలిగొన్నవాఁడై; శోణితమాంసగృధ్నుః - రక్తమాంసములందాశగలవాఁడై; మోహాత్-అజ్ఞానమువలన; రక్షాంసి - రాక్షసులను; హరీన్-వానరులను; పిశాచాన్-పిశాచములను; ఋక్షాంశ్చ-ఎలుఁగుబంటులను; చఖాద-భక్షించెను.

కుంభకర్ణుఁడు, యుద్ధంబున, భయంకరాకారంబగు నవ్వానరసైన్యంబుఁజొచ్చి, ఆఁకలిగొని, రక్తమాంసంబులయందాశగొని, మోహంబునఁ, దనవారతెదిరివారలని తెలియక, రాక్షసులను పిశాచంబులను వానరులను ఎలుఁగుబంటులనుభక్షించెను.

అని, తాత్పర్యము.

యథైవ మృత్యు ర్హరతే యుగాంతే
స భక్షయామాస హరీంశ్చ ముఖ్యాన్. ౯౬

టీక॥ యథా-ఎట్లు; యుగాంతే=ప్రళయకాలమునందు; మృత్యుః - మృత్యువు; హరతే-హరించునో; తథా (అథ్యాహృతము) ఏవ=అట్లే; సః - ఆకుంభకర్ణుఁడు; ముఖ్యాన్-శ్రేష్ఠులయిన; హరీంశ్చ-వానరులనుగూడ; భక్షయామాస-భక్షించెను.

ప్రళయకాలంబున మృత్యువుప్రజలసంహరించునట్లు, కుంభకర్ణుఁడు, గొప్పగొప్పవానరులనెల్ల భక్షించెను.

అని, తాత్పర్యము.

ఏకం ద్వే త్రీన్ బహూన్ క్రుద్ధో వానరాన్ సహరాక్షసైః
సమాదాయైక హస్తేన ప్రచిక్షేప త్వరన్ముఖే. ౯౭

టీక॥ సః (అధ్యాహృతము)- ఆకుంభకర్ణుండు; క్రుద్ధః - కోపించినవాఁడై; ఏకం - ఒకనిని; ద్వౌ - ఇద్దఱను; త్రీన్ - ముగ్గురను; బహూన్ - పెక్కండ్రను; వానరాన్ - వానరులను; రాక్షసైస్సహ - రాక్షసులతోఁగూడ; ఏకహస్తేన - ఒక్క చేతను; సమాదాయ - ఎత్తి; త్వరన్ - వేగిరపడుచు; ముఖే - నోటియందు; ప్రచిక్షేప - వేసికొనెను.

ఆకుంభకర్ణుండు కుపితుండై, వానర రాక్షసులను బట్టి, యేక కాలంబున, ఒకరి నిద్దఱ ముగ్గురి ననేకులనొక చేతనెత్తి వేగంబున నోట వేసికొనుచుండెను.

అని, తాత్పర్యము.

సంప్రస్రవం స్తథా మేద శ్శోణితంచ మహాబలః
వధ్యమానో నగేంద్రాగ్రైః భక్షయామాస వానరాన్. ౯౦

టీక॥ మహాబలః - అధికమయినబలముగల కుంభకర్ణుండు; తదా - అప్పుడు; నగేంద్రాగ్రైః - పర్వతశిఖరముల చేత; వధ్యమానః - కొట్టఁబడుచు; మేదః - మేదస్సును; శోణితంచ - నెత్తురును; సంప్రస్రవన్ - కారుచు; వానరాన్ - వానరులను; భక్షయామాస - భక్షించెను.

మహాబలశాలియగు కుంభకర్ణుండు, వానరులు పర్వతశిఖరంబులచే నెంతగొట్టినను ఆదెబ్బలనుసరకుసేయక, మేదస్సును నెత్తురును బుగ్గసందులనుండి వెల్లువలుగాఁగార, వానరుల భక్షింపుచుండెను.

అని, తాత్పర్యము.

తే భక్ష్యమాణా హరయో రామం జగ్ముస్తదా గతిమ్

టీక॥ భక్ష్యమాణాః - తినఁబడుచున్న; తే - ఆ; హరయః - వానరులు; తదా - అప్పుడు; రామం - రాముని; గతిం - శరణమునుగా; జగ్ముః - పొందిరి.

ఆవానరులట్లు కుంభకర్ణునిచే భక్షింపఁబడుచు, రామునిశరణుచొచ్చిరి. అని, తాత్పర్యము.

కుంభకర్ణో భృశం క్రుద్ధః కపీన్ ఖాదన్ ప్రధావతి. ౯౧

టీక॥ కుంభకర్ణః - కుంభకర్ణుండు; భృశం - మిక్కిలియు; క్రుద్ధః - కో

పించినవాఁడై; కపీన్-వానరులను; ఖాదన్-భక్షించుచు; ప్రధావతి - పరుగెత్తెను.

కుంభకర్ణుఁడు, బరమకుపితుండై, వానరులను భక్షించుచు, వారివెంటం బరుగెత్తెను. అని, తాత్పర్యము.

శతాని సప్తచాష్టౌచ వింశత్త్రింశత్తథైవచ
సంపరిష్వజ్య బాహుభ్యాం ఖాద న్విపరిధావతి. ౧౦౦

టీక॥ సః (అధ్యాహృతము)=అకుంభకర్ణుఁడు; శతాని-నూఱులను; సప్త చ-ఏడింటిని; అష్టౌచ-ఎనిమిదింటిని; వింశత్-ఇరువదింటిని; తథైవ=అట్లు; త్రింశచ్చ-ముప్పదింటిని; బాహుభ్యాం-చేతులచేత; సంపరిష్వజ్య=కౌఁగిలించుకొని; ఖాదన్-భక్షించుచు; విపరిధావతి-పరుగెత్తుచుండెను.

కుంభకర్ణుఁడు, వానరులను ఏడువందలను ఎనిమిదివందలను ఇరువదివందలను ముప్పదివందలనుగా చేతులం గ్రుచ్చి మెత్తి భక్షింపుచుఁబరుగెత్తెను. అని, తాత్పర్యము.

తస్మిన్కాలే సుమిత్రాయాః పుత్రః పరబలార్దనః
చకార లక్ష్మణః క్రుద్ధో యుద్ధం పరపురంజయః. ౧౦౧

టీక॥ తస్మిన్-ఆ; కాలే-కాలమునందు; పరబలార్దనః-శత్రుసైన్యము లంబీడించువాఁడును; పరపురంజయః = శత్రుపట్టణంబులజయించువాఁడును; సుమిత్రాయాః=సుమిత్రయొక్క; పుత్రః-కొడుకునగు; లక్ష్మణః-లక్ష్మణుఁడు; క్రుద్ధః- కోపించినవాఁడై; యుద్ధం-యుద్ధమును; చకార-చేసెను.

అప్పుడు, శత్రుసైన్యము వధించువాఁడును శత్రుపట్టణంబుల జయించువాఁడునగు సుమిత్రాపుత్రుండు లక్ష్మణుండు, కుపితుండై, యుద్ధంబుగావించెను. అని, తాత్పర్యము.

స కుంభకర్ణస్య శరాన్ శరీరే సప్త వీర్యవాన్
నిచఖానా దదే బాణాన్ విససర్జచ లక్ష్మణః. ౧౦౨




టీక॥ వీర్యవాన్ - అధికమయినపరాక్రమముగల; సః-అ; లక్ష్మణః-లక్ష్మణుఁడు; కుంభకర్ణస్య- కుంభకర్ణునియొక్క; శరీరే-దేహమునందు; శరాన్-బాణంబులను; సప్త- ఏడింటిని; నిచఖాన- నాటెను. బాణాన్-బాణములను; ఆదదే- గ్రహించెను. విసర్జచ-విడిచెను.

మహాపరాక్రమశాలియగునాలక్ష్మణుండు, కుంభకర్ణునిదేహముపైనేడుబాణంబులనాటించి, మఱలఁజెక్కుబాణఁబులఁదీసివిడిచెను.

అని, తాత్పర్యము.

అతిక్రమ్యచ సౌమిత్రిం కుంభకర్ణో మహాబలః
రామమేవాభిదుద్రావ దారయన్నివ మేదినీమ్. ౧౦౩

టీక॥మహాబలః- అధికమయినబలముగల;కుంభకర్ణః = కుంభకర్ణుఁడు;సౌమిత్రిం- లక్ష్మణుని; అతిక్రమ్యచ-అతిక్రమించియు; మేదినీం-భూమిని;దారయన్నివ- ఛేదించువాఁడువలె; రామమేవ-రామునిగూర్చియే; అభిదుద్రావ-పరుగెత్తెను.

మహాబలుండగుకుంభకర్ణుండు, సరకుగొనకయతిక్రమించి, పాదాఘాతంబునభూమిపగులునట్లుదోఁప, రామునిమీఁదికిపోయెను.

అని, తాత్పర్యము.

అథ దాశరథీ రామో రౌద్ర మస్త్రం ప్రయోజయన్
కుంభకర్ణస్య హృదయే ససర్జ నిశితాన్ శరాన్. ౧౦౪

టీక॥ అథ-అంత; దాశరథిః-దశరథపుత్రుండగు;రామః - రాముఁడు;రౌద్రం-భయంకరమయిన;అస్త్రం - అస్త్రమును; ప్రయోజయన్-ప్రయోగించుచు;కుంభకర్ణస్య - కుంభకర్ణునియొక్క;హృదయే-ఱొమ్మునందు; నిశితాన్-తీక్ష్ణములయిన; శరాన్-బాణములను;ససర్జ-విడిచెను.

అంత, దశరథకుమారుండగు రాముండు, భయంకరాస్త్రంబొకటిసంధించి,తీక్ష్ణబాణంబులఁ, గుంభకర్ణునిఱొమ్మునాటవేసెను.

అని, తాత్పర్యము.




తస్య రామేణ విద్ధస్య సహసాభిప్రధావతః
అంగారమిత్రాః క్రుద్ధస్య ముఖాన్నిశ్చేరు రర్చిషః. ౧౧౫

టీక॥ రామేణ = రామునిచేత; విద్ధస్య = కొట్టఁబడినవాఁడును; సహసా = శీఘ్రింబున; అభిప్రధావతః = పరుగెత్తుచున్నవాఁడును; క్రుద్ధస్య = కోపించినవాఁడునగు; తస్య = ఆ[illegible]నియొక్క; ముఖాత్ = నోటనుండి; అంగారమిత్రాః = నిప్పుతో సమానములయిన; అర్చిషః = జ్వాలలు; నిశ్చేరుః = వెడలినవి.

అప్పు రామునిచే దెబ్బలుదిని[illegible]రామునిపైకిఁ బరుగెత్తుచున్నయా[illegible]నోటనుండి నిప్పుజ్వాలలు వెడలినవి అని, తాత్పర్యము.

రామాస్త్రవిద్ధో ఘోరం వై నదన్ రాక్షసపుంగవః
అభ్యధావత సంక్రుద్ధో హరీన్ వై రాఘవం తదా. ౧౧౬

టీక॥ రాక్షసపుంగవః = [illegible] శ్రేష్ఠుఁడగు [illegible]; తదా = [illegible] సమయమునందు; రామాస్త్రవిద్ధః = రామునియస్త్రముచేఁ గొట్టఁబడినవాఁడై; సంక్రుద్ధః = కోపించినవాఁడై; ఘోరం = భయంకరముగా ("వై" అనునది పాదపూరణార్థము); నదన్ = అఱచుచు; హరీన్ = వానరులను; రాఘవం = [illegible] [illegible] నెదిరించెను; అభ్యధావత = [illegible].

రాక్షసశ్రేష్ఠుఁడగు [illegible], అప్పు రామునియస్త్రముచేఁగొట్టఁబడి [illegible], [illegible], యుద్ధమునఁ రాముని [illegible]గాఁ బరుగెత్తెను.

అని, తాత్పర్యము.

తస్యోరసి నిమగ్నాశ్చ శరా బర్హిణవాససః
హస్తాచ్చాపి వినిర్ముక్తా పపాతోర్వ్యాం మహాగదా. ౧౧౭

టీక॥ బర్హిణవాససః = దర్భలేదా సస్థానముగాఁగల, దర్భలవంటి కలుకులుగలయనుట; శరాః = బాణములు; తస్య = ఆ[illegible]నియొక్క; ఉరసి = ఱొమ్మునందు; నిమగ్నాః = మునిఁగినవి. మహాగదా = వాలగొప్పగద

...యః; హస్తాత్ = చేతినుండి; సర్వ... ...హతమైన; తత్ సర్వం = నేలయం... ...పడెను.

రాముండు, తీక్ష్ణబాణంబులంగొని... కొనుచుచుండఁగా నాటవేయఁగానే; యు... తండంబు వణుండగుటయు, అతనిచేత నుండి, మహాగద నేలంబడినది.

అని, తాత్పర్యము.

ఆయుధానిచ సర్వాణి విప్రకీర్ణాంత భూతలే

టీక॥ సర్వాణి = సమస్తములయి... నట్టి; ఆయుధానిచ = ఆయుధములును; భూతలే = నేలయందు; విప్రకీర్ణాంతి = పడినవి.

అట్టాతని చేతనుండునట్టి యాయుధంబులన్నియు నేలంబడినవి.

అని, తాత్పర్యము.

స నిరాయుధ మాత్మానం యదా మేనే మహాబలః ॥ ౧౦౮ ॥
ముష్టిభ్యాం చరణాభ్యాంచ చకార కదనం మహత్

టీక॥ మహాబలః = అధికమయినబలముగల; సః = ఆకుంభకర్ణుండు; ఆత్మానం = తన్ను; నిరాయుధం = ఆయుధములేనివానిఁగా; యదా = ఎప్పుడు; మేనే = తలంచెనో; తదా (అధ్యాహృతము) = అప్పుడు; ముష్టిభ్యాం = పిడికిళ్లచేతను; చరణాభ్యాంచ = కాళ్లచేతను; మహత్ = గొప్పదగు; కదనం = యుద్ధమును; చకార = చేసెను.

మహాబలశాలియగు నాకుంభకర్ణుండు, తాను నిరాయుధుండనయ్యోనని తెలిసికొని, పిడికిళ్లను, పాదములను, మహాయుద్ధంబు గావించెను.

అని, తాత్పర్యము.

స బాణై రతివిద్ధాంగః క్షతజేన సముక్షితః ॥ ౧౦౯ ॥
రుధిరం ప్రతిసుస్రావ గిరిః ప్రస్రవణం యథా

టీక॥ బాణైః = బాణములచేత; అతివిద్ధాంగః = మిక్కిలియుఁగొట్టంబడిన దేహముగలవాఁడును; క్షతజేన = నెత్తురుచేత; సముక్షితః = తడుపఁబడినవాఁడు నగు; సః = ఆకుంభకర్ణుఁడు; రుధిరం = నెత్తురును; గిరిః = పర్వతము; ప్రస్రవ...

ణం యథా = సెలయేటినవలెన్స్రవతిను సాగ్రిప = పాఱెను.

అట్లు, బాణంబులచే గాయములైన దేహముగలవాఁడైనెత్తుటం దోఁగుచు నాకుంభకర్ణుండు, పర్వతంబు సెలయేటిని సేవించునట్లు నెత్తురుంబ్రవించె ను. అని, తాత్పర్యము.

స తీవ్రేణచ కోపేన రుధిరేణచ మూర్ఛితః ౧౧౦

వానరా న్రాక్షసా నృక్షా న్ఖాద న్విపరిధావతి

టీ॥ సః = అకుంభకర్ణుఁడు; తీవ్రేణ = తీక్ష్ణమయిన; కోపేన = కోపముచేతను; రుధిరేణచ = నెత్తురుచేతను; మూర్ఛితః = వ్యాపింపఁబడినవాఁడై; వానరాన్ = వానరులను; రాక్షసాన్ = రాక్షసులను; ఋక్షాన్ = ఎలుఁగుబంట్లను; ఖాదన్ = తినుచు; విపరిధావతి = పరుగులెత్తుచుండెను.

ఆకుంభకర్ణుండు, అట్లు నెత్తుటం దోఁగుచు, ఐరమకుపితుండై, వానరులను రాక్షసులను భల్లూకంబులను భక్షించుచు, యుద్ధరంగంబున విహరించుచుండెను. అని, తాత్పర్యము.

అథ శృంగం సమావిధ్య భీమం భీమపరాక్రమః ౧౧౧

చిక్షేప రామ ముద్దిశ్య బలవా నంతకోపమః

టీ॥ అథ = అటుపిమ్మట; భీమపరాక్రమః = భయంకరమయినపరాక్రమముగలవాఁడును; బలవాన్ = అధికమయినబలముగలవాఁడును; అంతకోపమః = యమునితోఁ బోలికగలవాఁడునగు, కుంభకర్ణుఁడు; భీమం = భయంకరమయిన; శృంగం = పర్వతశిఖరమును; సమావిధ్య = త్రిప్పి; రామం = రామునిఁ; ఉద్దిశ్య = ఉద్దేశించి; చిక్షేప = వేసెను.

అంత, భయంకరపరాక్రముండును మహాబలశాలియు మృత్యుప్రాయుండును వాఁడునగు నాకుంభకర్ణుండు భయంకరాకారంబగు నొకపర్వతశిఖరంబెత్తి గిఱగిఱం ద్రిప్పి, రామునిపైవేసెను.

అని, తాత్పర్యము.

అప్రాప్తమంతరా రామ స్సప్తభి స్తై రజిహ్మగైః ౧౧౨

తత్రైః కాంచన చిత్రాంగైః [illegible] పురుషర్షభః

[illegible] పురుషర్షభః = పురుషశ్రేష్ఠుండగు; రామః = రాముడు; అప్ర[illegible] [illegible] కాంచనచిత్రాంగైః [illegible] అం[illegible] త రా[illegible]; తైః = ప్రసిద్ధములయిన అతిశ[illegible] [illegible] బోనట్టి కాంచనచిత్రాంగైః = బంగారముచే [illegible] లయిన పుంఖములుగల; తత్రైః [illegible] ములచేత; [illegible] ఏడింటిచేత; విచ్ఛే ద[illegible]కెను.

పురుషశ్రేష్ఠుండగు రాముండు, ఆ [illegible]శిఖరముల[illegible], సమమనే కాంచ నాలంక[illegible] ములు అత్యంతము దప్పనివి యున [illegible] బాణములచే, ఖండిం చెను. అని, తాత్పర్యము.

తం మేరుశిఖరా[illegible] ద్యోతమానమివ [illegible] ౧౧౨
[illegible] తే [illegible] పతమాన మపాతయత్

[illegible] (అధ్యాహృతము) [illegible] ఆరా ముండు; మేరుశిఖరా[illegible]; మేరుపర్వ త శిఖరము[illegible] [illegible]కారము[illegible] [illegible]కారము[illegible] [illegible] [illegible]చేత; ద్యోతమానమివ (స్థితం) [illegible] న్నవాండును; [illegible] [illegible] [illegible] శ్రేష్ఠులను [illegible]; [illegible] [illegible] కూ [illegible]; పతమానం = పోవుచున్నవాండు; [illegible] అప[illegible]; అపాత యత్ [illegible]కొనెను.

మఱియు, మేరుశిఖరా[illegible]ండగు [illegible] [illegible], [illegible] వెలుంగుచు, [illegible] వాన[illegible] [illegible]దరుట యు, రాము[illegible], యతని బాణం బుల నేలంబడునట్లుగా [illegible].

అని, తాత్పర్యము.

తస్మిన్ కాలే [illegible] [illegible] మభ్యపేత్. ౧౧౪
[illegible] వక్రే యుక్తో రోగాన్ [illegible] బహూన్

[illegible] తస్మిన్ = ఆ; కాలే = కాలమునం దు; [illegible] [illegible]ండగు; [illegible] లక్ష్మణుండు; [illegible] [illegible] కుంభ [illegible] గలవాండయి[illegible]

దుః=యుక్తః=ఆసక్తుండై; బహూన్=అనేకములయిన; యోగాన్ = ఉపాయములను; పరిమృశన్ = ఆలోచించుచు; వాక్యం=మాటను; అబ్రవీత్=చెప్పెను.

అప్పుడు, ధర్మాత్ముండగు లక్ష్మణుండు, కుంభకర్ణుని వధించుటకై తగు ననేకోపాయంబుల నాలోచించుచు, నీ మాటం జెప్పెను. అని, తాత్పర్యము.

నైనాయం నాఽరా నాఽజ న్నాపిజానాతి రాక్షసాన్. ౧౧౫
మత్తశ్శోణితగంధేన స్వాన్ పరాంశ్చైవ ఖాదతి

టీ॥ రాజన్ = రాముఁడా! అయం=ఈకుంభకర్ణుఁడు; వానరాన్=వానరులను; నైవజానాతి = ఎఱుంగనేరఁడు. రాక్షసాన్=రాక్షసులనైనను; న(జానాతి)=ఎఱుంగఁడు. శోణితగంధేన=నెత్తురువాసనచేత; మత్తః=మత్తుఁడైనవాఁడై; స్వాన్=తనవారలను; పరాంశ్చైవ=ఎదిరివారలను గూడ; ఖాదతి=తినుచున్నాఁడు.

రాముఁడా! ఈకుంభకర్ణుఁడు, నెత్తురుచే మత్తుండైయున్నవాఁడు; ఇతనికి, వానరులని గాని రాక్షసులని గాని తెలియదు; తనవారలను ఎదిరివారలను గూడఁ బట్టి తినుచున్నాఁడు. అని, తాత్పర్యము.

సాధ్వేన మధిరోహంతు సర్వే తే వానరర్షభాః. ౧౧౬
యూథపాశ్చ యథా ముఖ్యా స్తిష్ఠంత్వస్య సమంతతః

టీ॥ తే=ఆ; వానరర్షభాః= వానరశ్రేష్ఠులు; సర్వే=అందఱును; ఏనం=ఈకుంభకర్ణుని; సాధు=లెస్సగా; అధిరోహంతు=ఎక్కుదురుగాక. ముఖ్యాః=శ్రేష్ఠులగు; యూథపాశ్చ= సేనానాయకులును; యథా=యథాయోగ్యముగా; అస్య=ఈతనికి; సమంతతః=చుట్టును; తిష్ఠంతు=నిలుతురుగాక.

వానరవీరులందఱు, చక్కఁగా నీకుంభకర్ణునిపై నారోహించి నిలుతురుగాక; ముఖ్యులగు సేనానాయకులును యథాయోగ్యముగా, నీతనికదల మెదల నీకుండ గాఁచుతురుగాక. అని, తాత్పర్యము.

అప్యాయం దుర్మతిః కాలే గురుభారప్రపీడితః. ౧౧౭
ప్రపతన్ రాక్షసో భూమౌ నాన్యాన్ హన్యాత్ప్లవంగమాన్.




టీక॥ అద్య=ఈ; కాలే=కాలమునందు; దుర్మతిః=దుర్బుద్ధియగు; అయం=ఈ; రాక్షసః = కుంభకర్ణుండు; భూమౌ=నేలయందు; ప్రపతన్= పడినవాండై; గురుభారప్రపీడితః= అధికమయిన బరువుచే పీడింపంబడినవాండై; అన్యాన్=ఇతరులయిన; ప్లవంగమాన్=వానరులను; హన్యాత్ = వధింపండు.

ఇప్పుడు, అట్లు గావించుతరేని, దుర్బుద్ధియగు నీకుంభకర్ణుండు, నేలంబడినదేగాక మహాభారముచేత నుంపీడింపంబడి, లేవలేనివాండై, యింకవానరులంజంపకుండును. అని, లక్ష్మణుండు చెప్పెను.

అని, తాత్పర్యము.

తస్య తద్వచనం శ్రుత్వా రాజపుత్రస్య ధీమతః ౧౧౮
తే సమారురుహుః హృష్టాః కుంభకర్ణం ప్లవంగమాః

టీక॥ తే=ఆ; ప్లవంగమాః=వానరులు; తస్య=ఆ; రాజపుత్రస్య= రాచకొమరుండగు లక్ష్మణునియొక్క; తత్=ఆ; వచనం=మాటను; శ్రుత్వా=విని; హృష్టాః = సంతోషించినవారలయి; కుంభకర్ణం=కుంభకర్ణుని; సమారురుహుః=ఎక్కిరి.

ఆవానరులు, రాచకొమరుండగు లక్ష్మణునిమాటనువిని, సంతుష్టులయి, కుంభకర్ణునారోహించిరి.

అని, తాత్పర్యము.

కుంభకర్ణస్తు సంక్రుద్ధస్సమారూఢః ప్లవంగమైః ౧౧౯
వ్యధూనయత్తాన్ వేగేన దుష్టహస్తీవ హస్తిపాన్

టీక॥ కుంభకర్ణస్తు= కుంభకర్ణుండును; ప్లవంగమైః=వానరులచేత; సమారూఢః= ఎక్కంబడినవాండై; సంక్రుద్ధః=మిక్కిలియుంగోపించినవాండై; వేగేన=వేగముచేత; తాన్= ఆవానరులను; దుష్టహస్తీవ=చెడ్డయేనుంగు; హస్తిపానివ=మావటివారలవలె; వ్యధూనయత్=విదిలించెను.

కుంభకర్ణుండు, అట్లువానరులు తనపైనారోహింపంగ, బర్మికుపితుండై, వేగంబున, దుష్టగజము, మావటివారలనువిదిలించునట్లు, ఆవానరులనందఱనువిదిలించివేసెను.

అని, తాత్పర్యము.




తాన్ దృష్ట్వా నిర్ధూతాన్ రామో దుష్టోయమితి రాక్షసః. ౧౭౦
సముత్పపాత వేగేన ధనురుత్తమ మాదదే

టీక॥ రామః=రాముఁడు ; నిర్ధూతాన్=విదిలింపఁబడిన; తాన్=ఆవానరులను; దృష్ట్వా=చూచి ; అయం = ఈ; రాక్షసః=రాక్షసుఁడు; దుష్టః= దుష్టుఁడు; ఇతి=అని; వేగేన=వేగముచేత; సముత్పపాత= మీఁదికిఁబోయెను. ఉత్తమం=శ్రేష్ఠమయిన; ధనుః = ధనుస్సును; ఆదదే=గ్రహించెను.

రాముండు, అట్లుకుంభకర్ణుండు వానరులనందఱవిదిలించివేయుటనుజూచి, యతండుదుష్టుండువధ్యుండనియుత్తమంబగుధనువుదీసికొని , యతనిమీఁదికిఁబోయెను.అని, తాత్పర్యము.

క్రోధతామ్రేక్షణో వీరో నిర్దహన్నివ చక్షుషా. ౧౭౧
రాఘవో రాక్షసం రోషా దభిదుద్రావ వేగితః
యూథపాన్ హర్షయన్ సర్వాన్ కుంభకర్ణ భయార్దితాన్. ౧౭౨

టీక॥ వీరః=పరాక్రమవంతుఁడగు; రాఘవః= రాముఁడు; క్రోధతామ్రేక్షణః= కోపముచేనెఱ్ఱనైన కన్నులుగలవాఁడై; చక్షుషా=కంటిచేత; నిర్దహన్నివ(స్థితః)=దహించుచున్నట్లున్నవాఁడై; వేగితః=వేగముగలవాఁడై; కుంభకర్ణభయార్దితాన్= కుంభకర్ణునిభయముచేఁబీడింపఁబడిన; యూథపాన్=వానరసేనానాయకులను; సర్వాన్=అందఱను; హర్షయన్ = సంతోషింపఁజేయుచు; రోషాత్=కోపమువలన; రాక్షసం=కుంభకర్ణుని; అభిదుద్రావ= ఎదురొనిపరుగెత్తెను.

పరాక్రమవంతుండగు రాముండు, కోపంబుననెఱ్ఱనైనకన్నుల నిప్పులురాల, బెనువేగంబుగలవాఁడై, కుంభకర్ణభయపీడితులగు వానరయోధులుసంతోషంబునొంద, రోషంబునం, గుంభకర్ణునిమీఁదికడరెను.

అని, తాత్పర్యము.

స చాపమాదాయ భుజంగకల్పం
దృఢజ్య ముగ్రం తపనీయచిత్రమ్

హరీన్ సమాశ్వాస్య సముత్పపాత
రామో నిబద్ధోత్తమతూణబాణః

టీక॥ సః=ఆ; రామః - రాముఁడు; భుజంగకల్పం=సర్పముతో సమానమును; దృఢజ్యం - దృఢమయినయల్లెత్రాడు గలదియు; ఉగ్రం=భయంకరమయినదియు; తపనీయచిత్రం - బంగారముచే జిత్రవర్ణమయినదియునగు; చాపం=ధనుస్సును; ఆదాయ=తీసికొని; నిబద్ధోత్తమతూణబాణః - కట్టఁబడినయమ్ములపొదులును బాణంబులునుగలవాఁడై; హరీన్=వానరులను; సమాశ్వాస్య=ఊఱడించి; సముత్పపాత=అడరెను.

ఆరాముండు, మహాసర్పసమానంబును దృఢమయినయల్లెత్రాడు గలదియు భయంకరాకారంబును గాంచనాలంకృతంబునగు ధనుస్సునుదీసికొని, యుత్తమంబులగు బాణంబులుగలఅమ్ములపొదులనుగట్టుకొని, కుంభకర్ణునిమీఁదికిఁబోయెను. అని, తాత్పర్యము.

స వానరగణైస్తైస్తు వృతః పరమదుర్జయః ౧౩౩
లక్ష్మణానుచరో రామ స్సంప్రతస్థే మహాబలః

టీక॥ పరమదుర్జయః - మిక్కిలియోడుజయింపరానివాఁడగు; మహాబలః=అధికమయినబలముగల; సః=ఆ; రామః=రాముఁడు; తైః=ఆ; వానరగణైః=వానరసమూహములచేత; వృతస్తు=చుట్టఁబడినవాఁడునై; లక్ష్మణానుచరః= లక్ష్మణుండు వెంబడి నడచువాఁడు గాఁగలవాఁడై; సంప్రతస్థే=వెడలెను.

పరమదుర్జయుండును మహాబలుండునగు రాముండు, ఆవానరసమూహంబులుగొలువ, లక్ష్మణునితోఁగూడ యుద్ధంబునకు వెడలెను. అని, తాత్పర్యము.

స దదర్శ మహాత్మానం కిరీటిన మరిందమమ్
శోణితాప్లుతసర్వాంగం కుంభకర్ణం మహాబలమ్. ౧౩౪

టీక॥ సః=ఆ రాముఁడు; మహాత్మానం=పెద్దశరీరముగలవాఁడును; కిరీటినం=కిరీటముగలవాఁడును; అరిందమం=శత్రువులనడంగఁ ద్రొక్కువాఁడును;

శోణితాప్లుతసర్వాంగం = నెత్తురుచేఁ దడుపఁబడినసమస్తమయినదేహముగలవాఁడును; మహాబలం = అధికమయినబలముగలవాఁడునగు; కుంభకర్ణం = కుంభకర్ణుని; దదర్శ = చూచెను.

ఆ రాముఁడు, మహాకాయుండును గిరీటధరుండును శత్రుభయంకరుఁ [illegible] వాఁడును నెత్తురు ద్రోఁగుచున్న వాఁడును మహాబలుండునగు కుంభకర్ణునిఁ జూచెను. అని, తాత్పర్యము.

సర్వాన్ సమభిధావంతం యథా రుష్టం దిశాగజమ్

మార్గమాణం హరీన్ క్రుద్ధం రాక్షసైః పరివారితమ్. ౧౬౮

టీక॥ సర్వాన్ = అందఱను; సమభిధావంతం = తఱుముచున్నవాఁడును; రుష్టం = కోపమునొందిన; దిశాగజమివ(స్థితం) = దిగ్గజమువలెనున్నవాఁడును; హరీన్ = వానరులను; మార్గమాణం = వెదకుచున్నవాఁడును; క్రుద్ధం = కోపమునొందినవాఁడును; రాక్షసైః = రాక్షసులచేత; పరివారితం = చుట్టఁబడినవాఁడునగు; కుంభకర్ణం, దదర్శ (అధ్యాహృతము) = కుంభకర్ణునిచూచెను.

అట్లు [illegible] రాక్షసులనందఱను దఱిమికొట్టుచున్నవాఁడును కుపితంబగు దిగ్గజంబువలె [illegible]యున్నవాఁడును వానరులను వెదకి వెదకి భక్షించుచున్నవాఁడును కుపితుండును రాక్షసులచేఁ బరివేష్టితుండునగు కుంభకర్ణుని, రాముఁడు చూచెను. అని, తాత్పర్యము.

వింధ్యమందరసంకాశం కాంచనాంగదభూషణమ్

స్రవంతం రుధిరం వక్త్రా ద్వర్షమేఘ మివోత్థితమ్. ౧౬౯

టీక॥ వింధ్యమందరసంకాశం = వింధ్యపర్వతముతోను మందరపర్వతముతోను సమానుండును; కాంచనాంగదభూషణం = బంగారుబాహుపురులు అలంకారముగాఁగలవాఁడును; వక్త్రాత్ = నోటనుండి; రుధిరం = నెత్తురును; స్రవంతం = కాఱుచున్నవాఁడును; ఉత్థితం = లేచిన; వర్షమేఘమివ(స్థితం) = వర్షముగురియు మేఘమువలె నున్నవాఁడునగు; కుంభకర్ణం, దదర్శ (అ

ధ్యాహృతము) = కుంభకర్ణునిచూచెను.

వింధ్యమందరపర్వతాకారుండును బంగారు బాహుపురులు దాల్చినవాఁడును మేఘము వర్షము గురియునట్లునోటనుండి నెత్తురు స్రవించుచున్నవాఁడును నగు కుంభకర్ణుని, రాముండు చూచెను.

అని, తాత్పర్యము.

జిహ్వయా పరిలిహ్యంతం శోణితం శోణితేక్షణమ్
మృద్నంతం వానరానీకం కాలాంతకయమోపమమ్. ౧౨౮

టీక॥ శోణితం = నెత్తురును; జిహ్వయా = నాలుకచేత; పరిలిహ్యంతం = నాకుచున్నవాఁడును; శోణితేక్షణం = నెత్తురువంటికన్నులుగలవాఁడును; వానరానీకం = వానరసేనను; మృద్నంతం = మర్దించుచున్నవాఁడును; కాలాంతకయమోపమం = ప్రళయకాలమునందు ప్రజలనశింపఁజేయునట్టి యమునితోఁబోలికగలవాఁడునగు; కుంభకర్ణం, దదర్శ (అధ్యాహృతము) = కుంభకర్ణునిచూచెను.

నాలుకచే నెత్తురు నాకుచున్నవాఁడును నెత్తురువలె నెఱ్ఱనికన్నులుగలవాఁడును వానరసేనను మర్దించుచున్నవాఁడును బ్రళయకాలంబున సకలప్రజానాశకరుండగు యమునింబోలియున్నవాఁడునగు కుంభకర్ణుని, రాముండు చూచెను. అని, తాత్పర్యము.

తం దృష్ట్వా రాక్షసశ్రేష్ఠం ప్రదీప్తానలవర్చసమ్
విస్ఫారయామాస తదా కార్ముకం పురుషర్షభః. ౧౨౯

టీక॥ పురుషర్షభః = పురుషశ్రేష్ఠుండగు రాముండు; తదా = అప్పుడు; ప్రదీప్తానలవర్చసం = మండుచున్ననిప్పుకణికెవంటికాంతిగల; శ్రేష్ఠం = ఉత్తముఁడయిన; తం = ఆ; రాక్షసం = రాక్షసుఁడైనకుంభకర్ణుని; దృష్ట్వా = చూచి; కార్ముకం = ధనుస్సును; విస్ఫారయామాస = స్ఫారించెను.

పురుషశ్రేష్ఠుండగు రాముండు, మండుచున్నయగ్నియుంబోలె వెలుంగుచున్న రాక్షసోత్తముండగు నాకుంభకర్ణునింజూచి, ధనుస్సుస్ఫారించెను.

అని, తాత్పర్యము.

స తస్యచాప నిర్ఘోషా త్కుపితో రాక్షసర్షభః
అమృష్యమాణ స్తం ఘోష మభిదుద్రావ రాఘవమ్. ౧౩౦.

టీక॥ రాక్షసర్షభః = రాక్షసశ్రేష్ఠుండగు; సః = ఆకుంభకర్ణుఁడు; తస్య = ఆరామునియొక్క; చాపనిర్ఘోషాత్ = ధనుస్సుయొక్కధ్వనివలన; కుపితః = కోపమునొందినవాఁడై; తం = ఆ; ఘోషం = ధ్వనిని; అమృష్యమాణః = ఓర్వనివాఁడై; రాఘవం = రాముని; అభిదుద్రావ = ఎదుర్కొనిపరుగెత్తెను.

రాక్షసోత్తముఁడగు కుంభకర్ణుండు, రామునివింటిధ్వనిని, దానిసహింపఁజాలక, పరమకుపితుండై, రాముని మీఁదికింబోయెను. అని, తాత్పర్యము.

తతస్తు వాతోద్ధత మేఘకల్పం
భుజంగ రాజోత్తమ భోగబాహుమ్
తమాపతంతం ధరణీధరాభ
మువాచ రామో యుధి కుంభకర్ణమ్. ౧౩౧.

టీక॥ తతస్తు = అంతను; యుధి = యుద్ధమునందు; రామః = రాముఁడు; వాతోద్ధత మేఘకల్పం = వాయువుచే నెగురఁగొట్టంబడిన మేఘముతో సమానుఁడును; భుజంగరాజోత్తమభోగబాహుం = వాసుకియొక్క యుత్తమమయిన శరీరమువంటిచేతులుగలవాఁడును; ధరణీధరాభం = పర్వతముయొక్క కాంతివంటికాంతిగలవాఁడును; ఆపతంతం = వచ్చుచున్నవాఁడునగు; తం = ఆ; కుంభకర్ణం = కుంభకర్ణునిగూర్చి; ఉవాచ = చెప్పెను.

అంత, రాముండు, యుద్ధంబున, వాయుహతంబగు మేఘంబుం బోలియున్నవాఁడును వాసుకిశరీరమువంటిచేతులుగలవాఁడును పర్వతాకారుండునగు కుంభకర్ణుండు, తనపైకి వచ్చుటంజూచి, యిట్లని, చెప్పెను.

అని, తాత్పర్యము.

ఆగచ్ఛ రక్షోధిప మావిషాద

అవస్థితోఽహం ప్రగృహీత బాణః

అవేహి మాం శక్ర సపత్న రామం

మయా ముహూర్తాద్భవితా విచేతాః. ౧౩౭

టీక:—శక్రశత్రో = రాక్షసరాజుదవ ఇంద్రునకు శత్రువైనవాఁడా! ఆగచ్ఛ = రమ్ము. విషాదః = దుఃఖమును; మా (ఆగచ్ఛ) పొందకుము. అహం = నేను; ప్రగృహీతబాణః = [illegible] బాణము గలవాఁడనై; అవస్థితః = ఉన్నాను. శక్రసపత్న = ఇంద్రశత్రువైన కుంభకర్ణుఁడా! మాం = నన్ను; రామం = రామునిగా; అవేహి = [illegible]. ముహూర్తాత్ = స్వల్పకాలమువలన; మయా = నాచేత; విచేతాః = చైతన్యము లేనివాఁడవు; భవితా (భవితాసి) = కాఁగలవు.

రాక్షసరాజునకు కుంభకర్ణుఁడా! నీవు [illegible] పడకుము; నేను ధనుర్ధరుండనై యున్నాను; చూడుము: ఇంద్రజయుండు [illegible] యనుకొను దుష్కార్యులు; నేను రాముండను; [illegible] దుర్దాంతుండను; కొంత స్వల్పకాలంబున నే నిన్ను వధించి విరుగఁ జేసెదను, చూడుము. అని, రాముండు, కుంభకర్ణునితోఁ జెప్పెను.

అని, తాత్పర్యము.

విశేషార్థము. — శక్రశత్రో; మా [illegible] నన్ను; అవిషాదః = దుఃఖములేనవాఁడవుగా; ఆగచ్ఛ = పొందుము. అహం; ప్రగృహీతబాణః, అవస్థితః, శక్రసపత్న; మాం; రామం; అవేహి; ముహూర్తాత్; మయా; విచేతాః = మనస్సులేనివాఁడవు; భవితా!

కుంభకర్ణుఁడా! ఎంతమాత్రము దుఃఖముఁ బొందక నన్నుఁ జేరుము; నిన్ను వధించుటకై ధనుర్ధరుండనై నిలిచియున్నాను చూడుము; నన్ను నిన్ను వధింపవచ్చిన రామునిఁగా నెఱుంగుము; ఇంకఁ గొలఁదికాలంబున నిన్ను మూర్ఛితుంగా విం జేసెదను. అని, రాముండు, కుంభకర్ణునితోఁ, బరిహాసస్థితిఁ దెలుపఁబలికెను.

అని, తాత్పర్యము.

రామేణు మితి విజ్ఞాయ జహాస వికృతస్వనమ్

అభ్యధావత సంక్రుద్ధో హరీన్ విద్రావయన్రణే. ౧౩౮

పాతయన్నివ సర్వేషాం హృదయాని వనౌకసామ్

టీక॥సః(అధ్యాహృతము)= ఆకుంభకర్ణుఁడు;అయం=ఈతఁడు ; రామః=రాముఁడు;ఇతి=అని విజ్ఞాయ=తెలిసికొని;వికృతస్వనం= వికృతమయినధ్వనిగల్గునట్లుగా;జహాస=నవ్వెను.సంక్రుద్ధః=మిక్కిలియుఁగోపించినవాఁడై;రణే=యుద్ధమునందు;హరీన్=వానరులను;విద్రావయన్= పరుగెత్తునట్లుచేయుచు;వనౌకసాం=వానరులయొక్క;సర్వేషాం=అందఱియొక్కయు; హృదయాని=గుండెలను;పాతయన్నివ=పడఁద్రోయువాఁడువలె; అభ్యధావత=పరుగెత్తెను.

కుంభకర్ణుండు, ఈతండె రాముండని యెఱింగి, వికృతస్వరంబునంబకపక నవ్వుచుఁ,బరమకుపితుండై, వానరులందఱుభయంబునంబాఱ , వానరులగుండెకాయలుపగులునట్లు,రామునిమీదికిం బరుగెత్తెను.అని, తాత్పర్యము.

ప్రహస్య వికృతం భీమం సమేఘ స్తనితోపమమ్. ౧౩౪
కుంభకర్ణో మహాతేజా రాఘవం వాక్య మబ్రవీత్

టీక॥మహాతేజాః=అధికమయినపరాక్రమముగల;సః=ఆ;కుంభకర్ణః=కుంభకర్ణుఁడు;వికృతం= వికారముగలుగునట్లుగాను;భీమం = భయంకరముగాను;మేఘస్తనితోపమం = మేఘగర్జనముతోఁబోలికగలుగునట్లుగాను;ప్రహస్య=నవ్వి;రాఘవం= రామునిఁగూర్చి;వాక్యం=మాటను;అబ్రవీత్=చెప్పెను.

మహాపరాక్రమశాలియగు కుంభకర్ణుండు, వికృతముగాను భయంకరముగాను మేఘగర్జనమువలె గంభీరంబుగానునవ్వి, రామునింజూచి,యిట్లనియె.అని, తాత్పర్యము.

నాహం విరాధో విజ్ఞేయో నకబంధః ఖరోనచ. ౧౩౫
నవాలీ నచ మారీచః కుంభకర్ణోఽహ మాగతః

టీక॥ అహం= నేను;విరాధః=విరాధుఁడుగా; నవిజ్ఞేయః=ఎఱుంగఁదగినవాఁడనుగాను . కబంధః=కబంధుండనుః న=కాను.ఖరశ్చ=ఖరుండను; న=

కాను. వాలీ=వాలిని; న=కాను. మారీచశ్చ=మారీచుండను; న=కాను. అహం=నేను;కుంభకర్ణః=కుంభకర్ణుండను; ఆగతః=వచ్చినాను.

నేను, విరాధుండను గాను;కబంధుండగాను;వాలినిగాను; మారీచుండనుం గాను;నీవువారలవధించితినని గర్వింపవలదు; నేనుకుంభకర్ణుండ వచ్చినాను.అని, తాత్పర్యము.

పశ్య మే ముద్గరం ఘోరం సర్వకాలాయసం మహత్. ౧౩౬
అనేన నిర్జితా దేవా దానవాశ్చ పురా మయా

టీ॥ సర్వకాలాయసం= సమస్తమును ఇనుపదియును; మహత్=గొప్పదియు; ఘోరం= భయంకరమునగు; మే=నాయొక్క; ముద్గరం=ఇనుపగుదియును; పశ్య=చూడుము. అనేన = దీనిచేతనె; పురా=మున్ను; మయా=నాచేత; దేవాః=దేవతలును; దానవాశ్చ=దానవులును; నిర్జితాః= జయింపబడిరి.

ఇనుముతోఁ జేయఁబడిన భయంకరాకారంబగుని మహాముద్గరముంజూడుము; దీనిచేతనేమున్ను నేను దేవతలను దానవులనుంజయించియున్నాను.

అని, తాత్పర్యము.

వికర్ణనాస ఇతి మాం నావజ్ఞాతుం త్వమర్హసి. ౧౩౭
స్వల్పాపి హి న మే పీడా కర్ణనాసా వినాశనాత్

టీ॥ త్వం=నీవు; వికర్ణనాసః =చెవులునుముక్కును లేనివాఁడు ; ఇతి=అని; మాం=నన్ను; అవజ్ఞాతుం= అవమానించుటకు; నార్హసి=తగవు. కర్ణనాసావినాశనాత్= చెవులునుముక్కునునశింపఁజేయుటవలన; మే= నాకు; స్వల్పాపి=కొంచెమయినను;పీడా=బాధ; నహి= లేదుగదా!

నీవు, ముక్కు చెవులుపోయినవాఁడవనినన్ను నవమానింపఁదగవు; ముక్కుచెవులుపోవుటచే నాకెంతమాత్రమును బాధలేదు.

అని, తాత్పర్యము.

దర్శయేక్ష్వాకు శార్దూల వీర్యం గాత్రేషు మే లఘు. ౧౩౮

స. ౬౭

తత స్త్వాం భక్షయిష్యామి దృష్టపౌరుష విక్రమమ్

టీక॥ ఇక్ష్వాకుకాధూర్వాల=ఇక్ష్వాకువంశములోఁబుట్టిన వారలలోను త్తముండవగుచున రాముఁడా! లఘు=శీఘ్రముగా; మే=నాయొక్క; గాత్రేషు=అవయవములయందు; వీర్యం=పరాక్రమమును; దర్శయ=చూపుము. తతః=అంత; దృష్టపౌరుషవిక్రమం= చూడఁబడినపౌరుషమును బరాక్రమమునుగల; త్వాం=నిన్ను; భక్షయిష్యామి=భక్షించెదను.

ఇక్ష్వాకువంశములలో నుత్తముఁడవగురాముఁడా! శీఘ్రింబున నీపరాక్రమమును నాదేహముమీఁదఁజూపుము; అంతనీపౌరుషపరాక్రమంబులు దెలిసినపిమ్మట, నిన్నుభక్షించివేసెదను. అని, కుంభకర్ణుండు, రామునితోఁజెప్పెను. అని, తాత్పర్యము,

స కుంభకర్ణస్య వచో నిశమ్య
రామ స్సుపుంఖా న్విససర్జ బాణాన్. ౧౩౯
తై రాహతో వజ్ర సమప్రవేగై
ర్న చుక్షుభే న వ్యథతే సురారిః

టీక॥సః=ఆ; రామః= రాముఁడు; కుంభకర్ణస్య = కుంభకర్ణునియొక్క; వచః=మాటను; నిశమ్య=విని; సుపుంఖాన్= మంచిపింజలుగల ; బాణాన్=బాణంబులను; విససర్జ= విడిచెను. సురారిః=దేవశత్రుఁడగుకుంభకర్ణుఁడు; వజ్రసమప్రవేగైః = వజ్రముతోసమానమయినవేగముగల; తైః= ఆబాణముల చేత; ఆహతః= కొట్టఁబడి నవాఁచుక్షుభే - కలఁతనొందఁడయ్యె. నవ్యథతే=దుఃఖింపఁడయ్యె.

ఆరాముండు, కుంభకర్ణుండు చెప్పినమాటనువినిదృఢములయిన పింజలుగలబాణంబులంబ్రయోగించెను ; దేవశత్రుఁడగునాకుంభకర్ణుండు, వజ్రసమానంబులగుబాణంబులచేకొట్టంబడినవాఁడయ్యు, ఎంతమాత్రముకలఁతనొందఁడయ్యె. అని, తాత్పర్యము.

యై స్సాయకై ర్వాలవరా నికృత్తా

వాలీ హతో వానర పుంగవశ్చ ॥౧౪౦॥
తే కుంభకర్ణస్య తదా శరీరే
వజ్రోపమా న వ్యథయాం ప్రచక్రుః

టీక॥ యైః= ఏః; సాయకైః - బాణములచేత; సాలవరాః- సాలవృక్షశ్రేష్ఠములు; నికృత్తాః- ఛేదింపఁబడినవో; వానరపుంగవః-వానరశ్రేష్ఠుఁడగు; వాలీచ-వాలియు; హతః- చంపఁబడినవాఁడో; వజ్రోపమాః - వజ్రముతోఁబోలినట్టి; తే-ఆబాణములు; తదా - అప్పుడు; కుంభకర్ణస్య- కుంభకర్ణునియొక్క; శరీరే- దేహమునందు ; నవ్యథయాం ప్రచక్రుః- దుఃఖము గల్గింపవయ్యె.

ఏబాణంబులచే, మున్ను సప్తసాలవృక్షంబులు ఛేదింపఁబడినవో, వానరశ్రేష్ఠుండగువాలియు వధింపఁబడెనో, వజ్రసమానంబులగు నాబాణంబులప్పుడు, కుంభకర్ణునిమేన నేమియుఁ జేయంజాలకపోయినవి.

అని, తాత్పర్యము.

స వారిధారా ఇవ సాయకాం స్తాన్
పిబన్ శరీరేణ మహేంద్రశత్రుః. ॥౧౪౧॥
జఘాన రామస్య శరప్రవేగం
వ్యావిధ్య తం ముద్గర ముగ్రవేగమ్

టీక॥ మహేంద్రశత్రుః- దేవేంద్రునిశత్రువయిన; సః= ఆకుంభకర్ణుఁడు; వారిధారాఇవ=నీళ్లధారలనువలె; తాన్=ఆ; సాయకాన్-బాణములను; శరీరేణ=దేహముచేత; పిబన్-త్రాగుచు ; ఉగ్రవేగం-భయంకరమయినవేగముగల; తం=ఆ; ముద్గరం- ఇనుపగుదియను; వ్యావిధ్య-త్రిప్పి; రామస్య-రామునియొక్క; శరప్రవేగం- బాణములవేగమును; జఘాన - కొట్టెను.

దేవేంద్రశత్రుఁడగు నాకుంభకర్ణుండు, జలధారలంబోలె నాబాణంబులంగొన్నిటినిలీలమెయి గ్రహించుచు, భయంకరవేగంబగు నాముద్గరమును గిఱ్ఱునం ద్రిప్పి, కొన్నిబాణంబుల నివారించుకొనెను. అని, తాత్పర్యము.

తతస్తు రక్షః క్షతజానులిప్తం
విత్రాసనం దేవమహాచమూనామ్.
వివ్యాధ తం ముద్గర ముగ్రవేగం
విద్రావయామాస చమూం హరీణామ్

టీక॥ తతస్తు=అంతను; రక్షః= రాక్షసుఁడగు కుంభకర్ణుఁడు ; క్షతజానులిప్తం= నెత్తురుచేఁబూయఁబడినదియు; దేవమహాచమూనాం=దేవతలగొప్పసైన్యములయొక్క; విత్రాసనం= భయపెట్టునదియు; ఉగ్రవేగం=భయంకరమయిన వేగముగలదియు; తం= ఆ; ముద్గరం=ఇనుపగుదియను; వివ్యాధ=కొట్టెను; హరీణాం = వానరులయొక్క; చమూం=సేనను; విద్రావయామాస= తఱిమెను.

అంత, కుంభకర్ణుండు, నెత్తురుచేఁగప్పఁబడినదియు దేవసేనలకు భయంబు గలిగించునదియు భయంకరాకారంబునగు నాముద్గరముతో వానరసేనలం దఱిమెను. అని, తాత్పర్యము.

వాయవ్య మాదాయ తతో వరాస్త్రం
రామః ప్రచిక్షేప నిశాచరాయ.
సముద్గరం తేన జఘాన బాహుం
సకృత్తబాహు స్తుములం ననాద

టీక॥ తతః = అంత; రామః = రాముఁడు; వరాస్త్రం = శ్రేష్ఠమయినయస్త్రమయిన; వాయవ్యం = వాయవ్యమును; ఆదాయ = గ్రహించి; నిశాచరాయ = రాక్షసునికొఱకు; ప్రచిక్షేప= వేసెను. తేన=ఆయస్త్రముచేత; సముద్గరం =ఇనుపగుదియతోఁగూడిన; బాహుం=చేతిని; జఘాన=కొట్టెను. సకృత్తబాహుః= ఛేదింపఁబడినచేయిగలవాఁడై; తుములం=అధికముగా; ననాద=అఱచెను.

అంత, రాముండు, వాయవ్యాస్త్రంబును కుంభకర్ణునిపైవేసెను; అది, ముద్గరసహితంబుగా కుంభకర్ణుని బాహువును ఖండించినది; అంతనతండు, భిన్నబాహుండై యఱచెను.

అని, తాత్పర్యము.

స ౬౭

స తస్య బాహు గిరిశృంగ కల్ప
స్సముద్గరో రాఘవ బాణకృత్తః ౧౪౪
పపాత తస్మిన్ హరిరాజ సైన్యే
జఘాన తాం వానర వాహినించ

టీక॥ గిరిశృంగకల్పః = పర్వతశిఖరముతో సమానమగు; తస్య = ఆకుంభకర్ణునియొక్క; సః = ఆ; బాహుః = చేయి; రాఘవబాణకృత్తః = రాముని బాణంబులచే ఛేదింపబడినదై; సముద్గరః = ఇనుపగుదియలతోఁగూడినదై; తస్మిన్ = ఆ; హరిరాజసైన్యే = వానరరాజుండగు సుగ్రీవుని సైన్యమునందు; పపాత = పడెను. తాం = ఆ; వానరవాహినీం చ = వానరసైన్యమును; జఘాన = చంపెను.

పర్వతశిఖరాకారంబగు కుంభకర్ణుని బాహువు ముద్గరసహితంబుగా రామాస్త్రంబుచే ఖండితంబై, వానరసైన్యంబునం బడి, యవ్వానరసైనికులం జంపెను. అని, తాత్పర్యము.

తే వానరా భగ్నహతావశేషాః
పర్యంత మాశ్రిత్య తదా విషణ్ణాః ౧౪౫
ప్రవేపితాంగం దదృశు స్సుఘోరం
నరేంద్ర రక్షోధిప సన్నిపాతమ్

టీక॥ భగ్నహతావశేషాః = పరాజితులు కాఁగాను చంపఁబడఁగాను మిగిలిన; తే = ఆ; వానరాః = వానరులు; తదా = అప్పుడు; విషణ్ణాః = దుఃఖితులయి; పర్యంతం = సమీపమును; ఆశ్రిత్య = పొంది; ప్రవేపితాంగం = వడంకుచున్న యవయవములు కలుఁగనట్లుగా; సుఘోరం = మిక్కిలి భయంకరమయిన; నరేంద్రరక్షోధిపసన్నిపాతం = రామకుంభకర్ణులద్వంద్వయుద్ధమును; దదృశుః = చూచిరి.

పరాజితులుకాఁగా వధింపఁబడఁగామిగిలినవానరులప్పుడు, దుఃఖితులయి, సమీపమునుజేరి, భయమునగడగడ వడంకుచు, మహాభయంకరంబగు రామకుంభకర్ణులద్వంద్వయుద్ధముం జూచిరి. అని, తాత్పర్యము.

స కుమ్భకర్ణోఽస్త్రనికృత్తబాహుః
మహాన్నికృత్తాగ్ర ఇవాచలేన్ద్రః. ౧౭౬
ఉత్పాటయామాస కరేణ వృక్షం
తతోఽభిదుద్రావ రణే నరేన్ద్రమ్

టీక॥ అస్త్రనికృత్తబాహుః-అస్త్రముచే ఖండింపఁబడిన బాహువుగల; సః-ఆ; కుమ్భకర్ణః-కుంభకర్ణుఁడు; నికృత్తాగ్రః-ఛేదింపఁబడిన శిఖరముగల; మహాన్-గొప్పదగు; అచలేన్ద్రఇవ (స్థితః)-పర్వతశ్రేష్ఠమువలె నున్నవాఁడై; కరేణ-చేతిచేత; వృక్షం-చెట్టును; ఉత్పాటయామాస-పెల్లగించెను. తతః-అంత; రణే-యుద్ధమునందు; నరేన్ద్రం-రాముని; అభిదుద్రావ-ఎదుర్కొనిపరుగెత్తెను.

అట్లు వాయవ్యాస్త్రంబుచే, నొకచేయి ఖండింపఁబడుటయు, నాకుంభకర్ణుండు, ఖండితశిఖరంబగు మహాపర్వతంబుకరణి నొప్పుచు, రెండవచేత నొకవృక్షంబుఁ బెఱికి, దానితో రామునిమీఁది కడరెను. అని, తాత్పర్యము.

స తస్య బాహుం సహసాలవృక్షం
సముద్యతం పన్నగభోగకల్పమ్. ౧౭౭
ఐన్ద్రాస్త్రయుక్తేన జఘాన రామో
బాణేన జామ్బూనదచిత్రితేన

టీక॥ సః-ఆ; రామః-రాముఁడు; సహసాలవృక్షం-సాలవృక్షముతోఁగూడినదియు; సముద్యతం - ఎత్తఁబడినదియు; పన్నగభోగకల్పం- సర్పశరీరముతోసమానమునగు; తస్య - ఆకుంభకర్ణుని యొక్క; బాహుం - చేతిని; ఐన్ద్రాస్త్రయుక్తేన-ఐన్ద్రాస్త్రముతోఁగూడినదియు; జామ్బూనదచిత్రితేన-బంగారముచేనలంకృతమయినదియునగు; బాణేన- అమ్ముచేత; జఘాన- ఖండించెను.

ఆ రాముఁడు, కాంచనచిత్రితంబగు అమ్మున నైన్ద్రాస్త్రంబుఁ గూర్చి, పన్నగాకారంబగు సాలని యుతరబా

స ౬౭



హువునుగూడ, సాలవృక్షసహితంబుగా ఖండించివై చెను.

అని, తాత్పర్యము.

స కుంభకర్ణస్య భుజో నికృత్తః
పపాత భూమౌ గిరిసన్నికాశః. ౧౭౮
వివేష్టమానో నిజఘాన వృక్షాన్
శైలాన్ శిలా వానర రాక్షసాంశ్చ

టీక॥ గిరిసన్నికాశః - పర్వతసమానంబు; కుంభకర్ణస్య - కుంభకర్ణుని యొక్క; సః - ఆ; భుజః - బాహువు; నికృత్తః - ఛేదింపబడినదై; భూమౌ - నేలయందు; పపాత - పడెను. వివేష్టమానః - కొట్టుకొనుచు; వృక్షాన్ - చెట్లను; శైలాన్ - కొండలను; శిలాః - తాళ్లను; వానరరాక్షసాంశ్చ - వానరులను రాక్షసులను; నిజఘాన - కొట్టెను.

పర్వతాకారంబగు నాకుంభకర్ణుని బాహువు ఖండితంబై గిలగిలఁ దిరుగుచు, చెట్లను పర్వతంబులను రాళ్లను వానరులను రాక్షసులను కొట్టుచు నేలం బడినది.

అని, తాత్పర్యము.

తం ఛిన్నబాహుం సమవేక్ష్య రామః
సమాపతంతం సహసా నదంతమ్. ౧౭౯
ద్వావర్ధచంద్రౌ నిశితౌ ప్రగృహ్య
చిచ్ఛేద పాదౌ యుధి రాక్షసస్య

టీక॥ రామః - రాముడు; ఛిన్నబాహుం - ఖండింపబడిన చేతులుగలవాడును; సహసా - శీఘ్రముగా; సమాపతంతం - వచ్చుచున్నవాడును; నదంతం - అఱచుచున్నవాఁడునగు; తం - ఆకుంభకర్ణుని; సమవేక్ష్య - చూచి; నిశితౌ - కఱకులయిన; అర్ధచంద్రౌ - అర్ధచంద్రాకారబాణంబులను; ద్వౌ - రెంటిని; ప్రగృహ్య - పట్టి; యుధి - యుద్ధమునందు; రాక్షసస్య - రాక్షసునియొ





కర్ఘ;పాదౌ- పాదములను; చిచ్ఛేద- ఛేదించెను.

రాముండు;అట్లు కుంభకర్ణుని రెండుచేతులను తెగిపడునటుల చేసిన తరువాత, తీక్ష్ణంబులు రెండర్ధచంద్రబాణములు విడిచి, యతనిపాదంబులను ఛేదించివైచెను.

అని, తాత్పర్యము.

తౌ తస్య పాదౌ ప్రదిశో దిశశ్చ
గిరీన్ గుహాశ్చైవ మహార్ణవం చ
లంకాం చ సేనాం కపిరాక్షసానాం
వినాదయంతౌ వినిపేతతుశ్చ

టీక॥ తస్య- ఆకుంభకర్ణునియొక్క; తౌ- ఆ; పాదౌ- పాదములును; ప్రదిశః- విదిక్కులను; దిశశ్చ- దిక్కులను; గిరీన్- పర్వతములను; గుహాశ్చ- గుహలను; మహార్ణవం చ- మహాసముద్రమును; లంకాం చ- లంకాపురిని; కపిరాక్షసానాం- వానరరాక్షసులయొక్క; సేనాం- సేనను; వినాదయంతౌ- ధ్వనింపఁజేయుచు; వినిపేతతుః- పడెను.

ఆకుంభకర్ణునిపాదంబులు నేలం బడుధ్వని, దిక్కులను విదిక్కులను పర్వతంబులను గుహలను మహాసముద్రంబును లంకాపురియు వానరసేనయు రాక్షససేనయు నిండి చెలఁగినది.

అని, తాత్పర్యము.

నికృత్తబాహుర్వినికృత్తపాదో
విదార్య వక్త్రం బడబాముఖాభమ్. ౧౫౧
దుద్రావ రామం సహసాభిగర్జన్
రాహుర్యథా చంద్రమివాంతరిక్షే

టీక॥ స(అధ్యాహృతము)= ఆకుంభకర్ణుఁడు; నికృత్తబాహుః - ఛేదింపఁబడిన బాహువులుగలవాఁడై; వినికృత్తపాదః- ఛేదింపఁబడిన పాదములుగలవాఁడై; బడబాముఖాభం- బడబాముఖము యొక్క-కాంతివంటికాంతిగల; వక్త్రం- నోటను; విదార్య- తెఱచుకొని; అభిగర్జన్- అఱచుచు; అంతరిక్షే-

ఆకాశమునందు; రాహుః = రాహువు; చంద్రమివ = చంద్రునివలె; రామం = రాముని; సహసా = శీఘ్రముగ; దుద్రావ = పరుగిడెను.

కుంభకర్ణుఁడు ఖండితపాణిపాదుండై బడబాముఖవిస్తీర్ణంబగు నోరు దెఱచుకొని గర్జించుచు, రాహువు చంద్రునిమీఁదికిఁబోవునట్లు రాముని మీఁదికి తివేగంబునఁబోయెను.

అని, తాత్పర్యము.

అపూరయ త్తస్య ముఖం శితాగ్రై
రామ శ్శరై ర్హేమపినద్ధపుంఖైః. ౧౫౨
సపూర్ణవక్త్రో న శశాక వక్తుం
చుకూజ కృచ్ఛ్రేణ ముమోహ చాపి

టీక॥ రామః = రాముఁడు; శితాగ్రైః = కడులయిన కొనలుగలవియు; హేమపినద్ధపుంఖైః = బంగరుచేఁ బూయఁబడినపిడులుగలవియునగు; శరైః = అమ్ములచేత; తస్య = ఆరామునియొక్క; ముఖం = నోరును; అపూరయత = నించెను. సః = ఆకుంభకర్ణుఁడు; పూర్ణవక్త్రః = నింపఁబడిననోరుగలవాఁడై; వక్తుం = మాటలాడుటకు; నశశాక = చాలఁడయ్యె. కృచ్ఛ్రేణ = కష్టముచేత; చుకూజ = అఱచెను. ముమోహచాపి = మూర్ఛనొందెను.

రాముండు, తీక్ష్ణంబులును గాంచనపుంఖంబులు నగు అమ్ములఁ గుంభకర్ణునినోటినిండఁగుప్పించెను; అతఁడు, నోటినిండ అమ్ములు నిండియుండుటంజేసి, మాటలాడఁజాలక, మెట్టకేలకు అఱచి, మూర్ఛనొందెను.

అని, తాత్పర్యము.

అథా దదే సూర్యమరీచికల్పం
స బ్రహ్మదండాంతకకాలకల్పమ్. ౧౫౩
అరిష్ట మైంద్రం నిశితం సుపుంఖం
రామ శ్శరం మారుత తుల్యవేగమ్

టీక॥ అథ = అంత; సః = ఆ; రామః = రాముఁడు; సూర్యమరీచికల్పం = సూర్యకిర

గముతో సమానమయినదియు; బ్రహ్మదండాంతకకాలకల్పం- బ్రహ్మదండముతోను నాశకరుండగు యమునితోను సమానమయినదియు; అరిష్టం-శత్రువులకు అశుభము గలిగించునదియు; ఐంద్రం-ఇంద్రనిర్మితమును; సుపుంఖం-మంచి పింజగలదియు; మారుతతుల్యవేగం-వాయువుతో సమానమయిన వేగములదియు; శితం-తీక్ష్ణమయినదియునగు; శరం-అమ్మును; ఆదదే- గ్రహించెను.

అంత, రాముండు, సూర్యప్రభంబును బ్రహ్మదండముంబోలినదియు ప్రళయకాలంబునందలి యమునకు సరిచప్పినదియు శత్రువుల కశుభంబుగల్గించునదియు నింద్రనిర్మితంబును కాంచనపుంఖంబును వాయువేగంబును తీక్ష్ణంబునగు దివ్యబాణంబుం దీసెను. అని, తాత్పర్యము.

తం వజ్రజాంబూనదచారుపుంఖం

ప్రదీప్తసూర్యజ్వలనప్రకాశమ్. ౧౨౪

మహేంద్రవజ్రాశనితుల్యవేగం

రామః ప్రచిక్షేప నిశాచరాయ

టీ॥ రామః-రాముండు; వజ్రజాంబూనదచారుపుంఖం-వజ్రముచేతను బంగారుచేతను విచిత్రమయిన సుందరమగు పింజగలదియు; ప్రదీప్తసూర్యజ్వలనప్రకాశం-ప్రకాశించుచున్న సూర్యునియొక్కయు అగ్నియొక్కయు కాంతివంటి కాంతిగలదియు; మహేంద్రవజ్రాశనితుల్యవేగం-దేవేంద్రుని వజ్రాయుధముతోను పిడుగుతోను సమానమయిన వేగముగలదియునగు; తం-ఆబాణమును; నిశాచరాయ-రాక్షసుండైన కుంభకర్ణుని కొఱకు; ప్రచిక్షేప-ప్రయోగించెను.

వజ్రకీలనంబును గాంచనమయంబును సుందరంబునగు పింజగలదియు సూర్యాగ్నితేజంబును దేవేంద్రవజ్రాయుధసమానంబును, పిడుగుంబోలినదియునగు దివ్యబాణంబును, రాముండు కుంభకర్ణునిపై వైచెను.

అని, తాత్పర్యము.

న సాయకో రాఘవబాహుచోదితో

దిశ స్స్వభాసా దశ సంప్రకాశయన్. ౧౫

సధూమ వైశ్వానర దీప్తదర్శనో

జగామ శక్రాశని వీర్యవిక్రమః

టీక॥ శక్రాశనివీర్యవిక్రమః-ఇంద్రుని వజ్రాయుధముయొక్క వేగంబువంటి వేగంబును బరాక్రమంబునంటి పరాక్రమంబునుగలం; సః-ఆ; సాయకః - అమ్ము; రాఘవబాహుచోదితః-రాముని భుజముచే బంపఁబడినదై; సధూమవైశ్వానరదీప్తదర్శనః-పొగతోఁగూడిన యగ్నియందువలె జ్వలించుచున్నదై; స్వభాసా-తన కాంతిచేత; దిశః-దిక్కులను; దశ-పదింటిని; సంప్రకాశయన్-ప్రకాశింపఁజేయుచు; జగామ-పోయినది.

దేవేంద్రుని వజ్రాయుధంబునకుంబోలె, బలపరాక్రమంబులు గలయాదివ్యాస్త్రము, రామబాహుప్రయుక్తంబై, సధూమంబగుజ్వలదగ్నిపోలె ప్రకాశించుచు, తనకాంతిచేదశదిశలు వెలుంగంజేయుచుఁ, కుంభకర్ణునిమీఁదికరిగెను. అని, తాత్పర్యము.

స తన్మహాపర్వత కూటసన్నిభం

వివృత్తదంష్ట్రం చలచారుకుండలమ్. ౧౬

చకర్త రక్షోధిపతేశ్శిర స్తదా

యథైవ వృత్రస్య పురా పురందరః

టీక॥ పురా-మున్ను; పురందరః-ఇంద్రుఁడు; వృత్రస్య-వృత్రుఁడను రాక్షసునియొక్క; శిరః(అధ్యాహృతము) - తలను; యథా-ఎట్లో; తథైవ-అట్లే; సః - అమ్ము; మహాపర్వతకూటసన్నిభం-గొప్పపర్వతశిఖరముతో సమానమును; వివృత్తదంష్ట్రం-తిరుగుడుపడిన కోఱలు గలదియు; చలచారుకుండలం-చలించుచున్నసుందరములయిన కుండలములుగలదియునగు; తత్-ఆ; రక్షోధిపతేః-కుంభకర్ణునియొక్క; శిరః-శిరస్సును; చకర్త-ఖండించెను.

మున్ను దేవేంద్రుఁడు వృత్రాసురుని శిరస్సు ఖండించినట్లు, ఆదివ్యాస్త్రము మహాపర్వతశిఖరాకారంబును పెద్దకోఱలుగలదియు చలచంచలంబులగు సుందర

కుండలముల నొప్పుచున్నదియు నగు నా కుంభకర్ణుని శిరస్సును, ఖండించెను. అని, తాత్పర్యము.

కుంభకర్ణ శిరో భాతి కుండలాలంకృతం మహత్. ౧౫౭
ఆదిత్యేభ్యుదితే రాత్రౌ మధ్యస్థఇవ చంద్రమాః

టీక॥ మహత్=గొప్పదియు; కుండలాలంకృతం= కుండలములచేనలంకరింపబడినదియునగు; కుంభకర్ణశిరః= కుంభకర్ణునితల; రాత్రౌ=రాత్రియందు; ఆదిత్యే= అదితిదేవతాకములయిన పునర్వసునక్షత్రములు; అభ్యుదితే= ఉదయించినవగుచుండగా; మధ్యస్థః= నడుమనున్న; చంద్రమాఇవ= చంద్రునివలె; భాతి= ప్రకాశించుచుండెను.

రెండు కుండలములచే నలంకృతంబయి ఖండనవేగంబున నాకాశగతంబయియున్న కుంభకర్ణుని శిరస్సు, రాత్రియందుదయించిన పునర్వసు నక్షత్రములరెంటి నడుమనుండు చంద్రబింబము వలె, ప్రకాశించెను.

అని, తాత్పర్యము.

తద్రామ బాణాభిహతం పపాత
రక్షశ్శిరః పర్వత సన్నికాశమ్. ౧౫౮
బభంజ చర్యా గృహగోపురాణి
ప్రాకార ముచ్చం తమపాతయచ్చ

టీక॥ పర్వతసన్నికాశం= పర్వతముతోసమానమయిన; తత్= ఆ; రక్షశ్శిరః= రాక్షసుడగు కుంభకర్ణుని శిరస్సు; రామబాణాభిహతం= రాముని బాణముచేగొట్టబడినదై; పపాత= పడెను. చర్యాగృహగోపురాణి= చర్యాగృహములను పురద్వారములను; బభంజ=విఱిచెను; ఉచ్చం= ఉన్నతమయినదగు; తం=ఆ; ప్రాకారం= ప్రహరీని; అపాతయచ్చ= పడద్రోసెను.

పర్వతాకారంబగు నా కుంభకర్ణుని శిరస్సు, రామబాణహతి నేలంబడుటయు, నప్పుడు దాని దెబ్బకు, చర్యాగృహంబులను బురద్వారంబులను ప్రాకారంబును విఱిగి నేలంగూలినవి.

అని, తాత్పర్యము.

స౬౭

న్యపతత్కుంభకర్ణోఽథ స్వకాయేన నిపాతయన్. ౧౭౯
ప్లవంగమానాం కోట్యశ్చ పరిత స్సంప్రధావతామ్

టీక॥ అథ=అంతట; కుంభకర్ణః=కుంభకర్ణుఁడు; స్వకాయేన=తనదేహముచేత; పరితః=చుట్టును; సంప్రధావతాం=పరుగెత్తుచున్న; ప్లవంగమానాం=వానరులయొక్క; కోట్యశ్చ=కోటులను; నిపాతయన్=పడవేయుచు; న్యపతత్=పడెను.

మఱియు, నాకుంభకర్ణునికళేబరము పడుటవలన, చుట్టుప్రక్కలంబరుగెత్తుచున్న వానరులకోట్లు నలిగి పోయెను. అని, తాత్పర్యము.

తతోఽతికాయం హిమవత్ప్రకాశం
రక్షస్తతో స్తోయనిధౌ పపాత. ౧౮౦
గ్రాహాన్వరా న్మీనవరా న్భుజంగా
న్మమర్ద భూమించ తదా వివేశ

టీ॥ తతః=అంత; అతికాయం=గొప్పశరీరముగలవాఁడైనను; హిమవత్ప్రకాశం=హిమవత్పర్వతమువలె కాంతివంతమగుకాంతిగలవాఁడైనను; తత్=ఆ; రక్షః=రాక్షసుఁడగుకుంభకర్ణుఁడును; తోయనిధౌ=సముద్రమునందు; పపాత=పడెను; వరాన్=శ్రేష్ఠములగు; గ్రాహాన్=మొసళ్లను; మీనవరాన్=మత్స్యశ్రేష్ఠములను; భుజంగాన్=సర్పములను; మమర్ద=మర్దించెను. తదా=అప్పుడు; భూమించ=భూమిని; వివేశ=ప్రవేశించెను.

అంత, హిమవత్పర్వతాకారుఁడగు నాకుంభకర్ణుని దేహంబు, సముద్రమునం బడి గ్రాహంబులను మత్స్యములను సర్పంబులను మర్దించి, భూమిం బ్రవేశించెను. అని, తాత్పర్యము.

తస్మిన్ హతే బ్రాహ్మణదేవశత్రౌ
మహాబలే సంయతి కుంభకర్ణే. ౧౮౧
చచాల భూర్భూమిధరాశ్చ సర్వే

హర్షాచ్చ దేవా స్తుములం ప్రణేదుః

టీక॥ మహాబలే = అధికమయినబలముగల; తస్మిన్ = ఆ; కుంభకర్ణే = కుంభకర్ణుండు; సంఖ్యే = యుద్ధమునందు; హతే = చంపఁబడఁగా; భూమిః = భూమి; చచాల = చలించినది. భూమిధరాశ్చ = పర్వతములును; సర్వే = అన్నియు; చేలుః (అధ్యాహృతము) = చలించినవి. దేవాశ్చ = దేవతలును; హర్షాత్ = సంతోషమువలన; తుములం = అధికముగా; ప్రణేదుః = అఱచిరి.

మహాబలశాలియగు నాకుంభకర్ణుఁడు, యుద్ధంబున, నిహతుండగుటయు, భూమియుఁబర్వతంబులును జలించినవి, దేవతలుసంతోషంబున సింహనాదంబు లొనరించిరి. అని. తాత్పర్యము.

తతస్తు దేవర్షి మహర్షి పన్నగా
స్సురాశ్చ భూతాని సుపర్ణగుహ్యకాః. ౧౬౨
సయక్షగంధర్వగణా నభోగతాః
ప్రహర్షితా రామ పరాక్రమేణ

టీక॥ తతస్తు = అంతను; నభోగతాః = ఆకాశమునొందిన; దేవర్షిమహర్షిపన్నగాః = దేవర్షులును మహర్షులును సర్పములును; సురాశ్చ = దేవతలును; భూతాని = భూతములును; సయక్షగంధర్వగణాః = యక్షులయొక్కయు గంధర్వులయొక్కయు సమూహములతోఁగూడిన; సుపర్ణగుహ్యకాః = గరుత్మంతుఁడును గుహ్యకులును; రామపరాక్రమేణ = రాముని పరాక్రమముచేత; ప్రహర్షితాః = మిక్కిలి యానందమునొందినారు.

అంత, దేవతలును దేవర్షులును మహర్షులును భూతములును సర్పంబులును గరుడగుహ్యకులును యక్షులును గంధర్వులును, ఆకాశగతులై రాముపరాక్రమంబుఁజూచి, మిక్కిలి సంతోషమునొందిరి. అని, తాత్పర్యము.

తతస్తు తే తస్య వధేన భూరిణా
మనస్వినో నైరృత రాజబాంధవాః. ౧౬౩

స౯౭

తతస్తు సైన్యే వ్యథితా రఘూత్తమం
హత్వా సముత్పేతు యథా సురాదికాః

టీక॥ తతస్తు = అంతను; మన స్వినః = ధైర్యవంతులగు; తే = ఆ; సైన్యేతరాజబాంధవాః = రాక్షసరాజు [illegible] బంధువులు; [illegible] అధికముగను; తస్య = ఆకుంభకర్ణుని ముక్కు; [illegible] = చంపబడేతి; [illegible] సురాదికా యథా = దేవతలచే [illegible] [illegible]; హత్వా [illegible]; సముత్పేతు = [illegible] [illegible] = రాముని; సముత్ప (అధ్యాహృతము) = [illegible]; [illegible] అంటిరి.

అంత, [illegible] రాక్షసు [illegible] అడగు నాకుంభకర్ణుం [illegible] ఖాదిలు, దేవ [illegible] [illegible], రామం [illegible], యుద్ధ [illegible] ఘంగ [illegible].

అని, తాత్పర్యము.

స దేవలోకస్య [illegible]
సూర్యో యథా రాహుముఖాద్విముక్తః ౧౬౪
తథా వ్యభాసీద్భువి వానరాణాం
నిహత్య రామో యుధి కుంభకర్ణం

[illegible] రాహుముఖాత్ = [illegible] [illegible] [illegible]; సూర్యః = సూర్యుడు; దేవలోకస్య = దేవలోకముయొక్క; [illegible]; నిహత్య = [illegible]; యథా [illegible]; తథా = [illegible] = రాముడు; యు ధి = యుద్ధమునందు; కుంభకర్ణం = కుంభకర్ణునిన్; నిహత్య = చంపి; భువి = భూ [illegible] ముందు; వ్యభాసీత్ = ప్రకాశించెను.

రాహుముఖము [illegible] డగు సూర్యుం డు, దేవలోకమున [illegible] [illegible], రాముండు, వా నరసమూహ [illegible] యుద్ధంబునఁ గుంభకర్ణునివధించి, యెంతయుదివ్య తేజంబునఁబ్రకాశించెను.

అని, తాత్పర్యము.

ప్రహర్షమీయుర్బహవస్తు వానరాః
ప్రబుద్ధపద్మప్రతిమైరివాననైః ౧౬౫
అపూజయన్ రాఘవమిష్టభాగినం
హతే రిపౌ భీమబలే దురాసదే

టీక॥ బహవః=అనేకులయిన; వానరాస్తు=వానరులును; ప్రబుద్ధపద్మప్రతిమైరివ(స్థితైః)=వికసించిన కమలములుగానున్నవివలెనున్నట్టి; ఆననైః=ముఖములతో; ప్రహర్షం=సంతోషమును; ఈయుః=పొందిరి. భీమబలే= భయంకరమయినబలముగల; దురాసదే= జయింపరాని; రిపౌ = శత్రువయినకుంభకర్ణుండు; హతే=చంపబడఁగా; ఇష్టభాగినం=ఇష్టము నొందిన; రాఘవం= రాముని; అపూజయన్=పూజించిరి.

వానరులందఱు, భయంకరపరాక్రముండును దుర్జయుండునగు కుంభకర్ణుండు నిహతుండగుటకు వికసితంబులగు కమలంబులంబోలు ముఖంబులతో నొప్పుచు, బరమసంతుష్టులయి, కుంభకర్ణవధరూపంబగు నిష్టసిద్ధి నొందిన రామునింబూజించిరి.

అః, తాత్పర్యము.

స కుంభకర్ణం సురసంఘమర్దనం
మహత్సు యుద్ధేషు పరాజితశ్రమమ్ ౧౬౬
ననంద హత్వా భరతాగ్రజో రణే
మహాసురం వృత్రమివామరాధిపః

టీక॥ భరతాగ్రజః = భరతునియన్నయగు; సః=ఆరాముఁడు; సురసంఘమర్దనం= దేవసమూహమును మర్దించువాఁడును; మహత్సు= గొప్పవగు; యుద్ధేషు=యుద్ధములయందు; పరాజితశ్రమం = జయింపఁబడినశ్రమముగలవాఁడునగు; కుంభకర్ణం= కుంభకర్ణుని; రణే = యుద్ధమునందు; హత్వా=వధించి; అమరాధిపః = దేవేంద్రుఁడు; మహాసురం=గొప్పయసురుఁడగు; వృత్రం=వృత్రుని; హత్వా(అధ్యాహృతము)ఇవ=వధించినవలె; ననం

ద-సంతోషించెను.

భరతునియన్నయగు రాముఁడు, దేవసమూహములను మదించువాఁడును మహాయుద్ధంబులనన్నింటిని అవలీలగా జయించినవాఁడునగు కుంభకర్ణునియుద్ధంబునవధించి, వృత్రాసురునివధించిన దేవేంద్రునిపగిది మిక్కిలియు సంతోషంబునొందెను.

అని, తాత్పర్యము.

ఇతి, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,


యుద్ధకాండే, సప్తషష్టితమస్సర్గః.

ఇతి, స్పష్టార్థకము.

ఇతి, పరమార్థచంద్రికాఖ్యానంబగు, శ్రీమద్రామాయణాంధ్ర

వ్యాఖ్యానంబునందు, యుద్ధకాండసప్తషష్టితమసర్గటీక,

ముగిసినది.



శ్రీ

అష్టషష్టితమసర్గప్రారంభః.

కుంభకర్ణం హతం దృష్ట్వా రాఘవేణ మహాత్మనా
రాక్షసా రాక్షసేంద్రాయ రావణాయ న్యవేదయన్. ౧

టీక॥ రాక్షసాః=రాక్షసులు; మహాత్మనా= అధికమయిన పరాక్రమముగల; రాఘవేణ=రామునిచేత; హతం=చంపఁబడిన; కుంభకర్ణం= కుంభకర్ణుని; దృష్ట్వా=చూచి; రాక్షసేంద్రాయ= రాక్షసులకుఁ బ్రభువయిన; రావణాయ=రావణునికొఱకు; న్యవేదయన్= తెలిపిరి.

రాక్షసులు, కుంభకర్ణుండు, మహాపరాక్రమశాలియగు రామునిచేత హతుండగుటనుజూచి, రాక్షసాధీశ్వరుండగు రావణునికిం దెలిపిరి.

అని, తాత్పర్యము.

విశేషార్థము.— ఈశ్లోకమునందు రాక్షసేంద్రాయ యను స్థలంబునందు యకారముచే గాయత్రిపదునేనిమిదవయక్షరము సంగ్రహింపఁబడినది. పదునేనువేలశ్లోకంబులయినవి. పదునేనిమిదవ గ్రంథసహస్రంబునకిది మొదటిది.

రాజన్ స కాలసంకాశః సంయుక్తః కాలకర్మణా
విద్రావ్య వానరీం సేనాం భక్షయిత్వా చ వానరాన్.

టీక॥ రాజన్=రాక్షసరాజుఁడవగు రావణుఁడా! కాలసంకాశః=యమునితోసమానుఁడగు; సః=ఆకుంభకర్ణుఁడు; వానరీం=వానరసంబంధియగు; సేనాం=సైన్యమును; విద్రావ్య= పాఱఁదోలి; వానరాన్=వానరులను; భక్షయిత్వా=భక్షించియు; కాలకర్మణా= మృత్యుకార్యముతో; సంయుక్తః= కూడినాఁడు.

రాక్షసరాజుఁడవగు రావణుఁడా! మృత్యుసమానుఁడగు నాకుంభకర్ణుఁడు, వానరసేననంతయుఁ జయించియుఁ, బెక్కువానరులను భక్షించియుఁ, దుదకు మరణంబునొందెను.

అని, తాత్పర్యము.

ప్రతపిత్వా ముహూర్తంచ ప్రశాంతో రామ తేజసా

టీక॥ సః(అధ్యాహృతము)=ఆకుంభకర్ణుఁడు; ముహూర్తం= కొంచెము సేపు; ప్రతపిత్వా చ= తపింపఁజేసియు; రామతేజసా= రాముని పరాక్రమము చేఁ; ప్రశాంతః= శాంతిఁబొందినాఁడు.

కుంభకర్ణుండు, కొంచెముసేపు పరాక్రమించి వానరులనెల్లఁ దపింపఁజేసి, రామతేజంబునవడంగెను.

అని, తాత్పర్యము.

కాయేనార్ధ ప్రవిష్టేన సముద్రం భీమదర్శనమ్. ౩
నికృత్త కంఠోరుభుజో విసృజన్ రుధిరం బహు
రుద్ధ్వా ద్వారం శరీరేణ లంకాయాః పర్వతోపమః. ౪

టీక॥ పర్వతోపమః= కొండతోఁబోల్చఁగల; సః(అధ్యాహృతము)= ఆకుంభకర్ణుఁడు; నికృత్త కంఠోరుభుజః= ఖండింపఁబడిన కంఠమును దొడలును చేతులును గలవాఁడై; బహు= అధికమయిన; రుధిరం= రక్తమును; విసృజన్= కార్చుచు; భీమదర్శనం= భయంకరమయిన చూచుటగల; సముద్రం= సముద్రమును; అర్ధప్రవిష్టేన= సగము చొచ్చిన; కాయేన= మొండెముతోఁ; శరీరేణ= తలచే; లంకాయాః= లంకయొక్క; ద్వారం= వాకిటిని; రుద్ధ్వా= అడ్డగించి; పతితః(అధ్యాహృతము)= పడినాఁడు.

పర్వతాకారుఁడగు నా కుంభకర్ణునికి తెగఁబడి, అధికముగా నెత్తురు గారుచు, మొండెము సగము అగాధమగు సముద్రములోఁ బ్రవేశించియుండఁగ నచూపట్టు చును, తల, లంకాద్వారంబు నడ్డగించియును, భయంకరంబై యున్నది.

అని, తాత్పర్యము.

కుంభకర్ణస్తవ భ్రాతా కాకుత్స్థ శరపీడితః
లగండభూతో వికృతో దావదగ్ధ ఇవ ద్రుమః. ౫

టీక॥ తవ= నీయొక్క; భ్రాతా= తమ్ముఁడయిన; కుంభకర్ణః= కుంభకర్ణుఁడు; కాకుత్స్థశరపీడితః= రాముని బాణములచేతఁ పీడింపఁబడిన

వారైః; వికృతః=వికారమునొందినవారైః; దావదగ్ధః=కార్చిచ్చుచేదహింపఁబడిన; ద్రుమఇవ=వృక్షమువలె; లగండభూతః=పిండముగానైనాఁడు.

నీలమ్ముఁడు కుంభకర్ణుండు, రామబాణంబులచే, దావాగ్నిదగ్ధంబగు వృక్షంబుపోలె, పిండంబుగాఁ జిందఁబడినాఁడు. అని, రాక్షసులు, రావణునకుం జెప్పిరి. అని, తాత్పర్యము.

తం శ్రుత్వా నిహతం సంఖ్యే కుంభకర్ణం మహాబలమ్
రావణః శోకసంతప్తో ముమోహ చ పపాత చ. ౧

టీక॥ రావణః=రావణుఁడు; మహాబలం=అధికమైనబలముగల; కుంభకర్ణం=కుంభకర్ణునిని; సంఖ్యే=యుద్ధమునందు, నిహతం=చంపఁబడినవానిఁగా; శ్రుత్వా=విని; శోకసంతప్తః=దుఃఖముచేఁదపింపఁజేయఁబడినవాఁడై; ముమోహ చ=మూర్ఛనొందెను. పపాత చ=పడెను.

రావణుఁడు, మహాబలుండగు కుంభకర్ణుండు యుద్ధమునందు నిహతుండగుట విని దుఃఖితుండై, మూర్ఛనొంది నేలంబడెను. అని, తాత్పర్యము.

పితృవ్యం నిహతం దృష్ట్వా దేవాంతకనరాంతకౌ
త్రిశిరాశ్చాతికాయశ్చ రురుదుః శోకపీడితాః. ౨

టీక॥ దేవాంతకనరాంతకౌ=దేవాంతకుండును నరాంతకుండును; త్రిశిరాశ్చ=త్రిశిరుండును; అతికాయశ్చ=అతికాయుండును; పితృవ్యం=పినతండ్రిని; నిహతం=చంపఁబడినవానిఁగా; దృష్ట్వా=చూచి; శోకపీడితాః=దుఃఖముచేఁబీడింపఁబడినవారలయి; రురుదుః=ఏడ్చిరి.

దేవాంతకుండును నరాంతకుండును త్రిశిరుండును అతికాయుండును, పినతండ్రి చచ్చుటను విని, దుఃఖపీడితులయి, రోదనంబు గావించిరి. అని, తాత్పర్యము.

భ్రాతరం నిహతం దృష్ట్వా రామేణాక్లిష్టకర్మణా
మహోదరమహాపార్శ్వౌ శోకాక్రాంతౌ బభూవతుః.

టీక॥ మహోదరమహాపార్శ్వౌ-మహోదరుండును మహాపార్శ్వుండును; భ్రాతరం-సోదరుని; అక్లిష్టకర్మాణం- దుఃఖకరముకాని కార్యముగలవానిని; రామేణ-రామునిచేత; నిహతం-చంపబడినవానిఁగా; దృష్ట్వా- చూచి; శోకాక్రాంతౌ- దుఃఖముచేనాక్రమింపఁబడినవారు; బభూవతుః-అయిరి.

మహోదరమహాపార్శ్వులు, తమసహోదరుండగు కుంభకర్ణుండు రామునిచే వధింపఁబడినాఁడని తెలిసి, పరమదుఃఖితులయిరి. అని, తాత్పర్యము.

తతః కృచ్ఛ్రాత్సమాసాద్య సంజ్ఞాం రాక్షసపుంగవః ।
కుంభకర్ణవధాత్తప్తో విలలాప స రావణః ॥

టీక॥ తతః-అంతట; రాక్షసపుంగవః-రాక్షసశ్రేష్ఠుండగు; సః-ఆ; రావణః-రావణుఁడు; కృచ్ఛ్రాత్-కష్టమువలన; సంజ్ఞాం-తెలివిని; సమాసాద్య-పొంది; కుంభకర్ణవధాత్- కుంభకర్ణునివధమువలన; తప్తః-దుఃఖితుండై; విలలాప-విలపించెను.

అంతట, రాక్షసశ్రేష్ఠుండగు రావణుండు, ఎట్టకేలకు మూర్ఛ దేఱి, కుంభకర్ణవధంబు దలంచుకొని, దీనుండై, నానాప్రకారంబుల విలపించెను. అని, తాత్పర్యము.

హా వీర రిపుదర్పఘ్న కుంభకర్ణ మహాబల ।
త్వం మాం విహాయ వై దైవాద్యాతోఽసి యమసాదనమ్. ౧౦

టీక॥ హా-అయ్యో! వీర- పరాక్రమశాలి; రిపుదర్పఘ్న-శత్రువులగర్వమును బోఁగొట్టువాఁడవు; మహాబల- అధికమైనబలముగలవాఁడవునగు; కుంభకర్ణ-కుంభకర్ణుఁడా! త్వం- నీవు; మాం-నన్ను; విహాయ వై- విడిచియు; దైవాత్-దైవమువలన; యమసాదనం-యమునిగృహమును; యాతః- పొందినవాఁడవు; అసి-అగుచున్నావు.

అయ్యో! వీరుండవు, శత్రుగర్వంబు డంచువాఁడవు మహాబలుండవునగు కుంభకర్ణుఁడా! నీవు దైవగతంబున నిప్పుడు నన్ను విడిచి, యమలోకంబు నొందినవాఁడవుగదా! అని, తాత్పర్యము.

మమ శల్యమనుద్ధృత్య బాంధవానాం మహాబల

శత్రుసైన్యం ప్రతాప్యైక స్త్వం మాం సంత్యజ్య గచ్ఛసి. ౧౧

టీక॥ మహాబల=అధికమయినబలము గలకుంభకర్ణుఁడా! త్వం=నీవు ; మమ=నాయొక్క; బాంధవానాం= బంధువులయొక్కయు; శల్యం= దుఃఖమును; అనుద్ధృత్య=నశింపఁజేయక; ఏకః= ఒక్కఁడవె; శత్రుసైన్యం = శత్రువులసైన్యమును; ప్రతాప్య = తపింపఁజేసి; మాం=నన్ను; సంత్యజ్య=విడిచి; గచ్ఛసి=పోవుచున్నావు.

మహాబలుండవగు కుంభకర్ణుఁడా! నునాదుఃఖమును బంధువులదుఃఖమును దీర్చక యె, యొక్కఁడవె శత్రువులం జయించి, నన్నువిడిచిపెట్టి పోవుచున్నావేమి? అని, తాత్పర్యము.

ఇదానీం ఖల్వహం నాస్మి యస్య మే దక్షిణో భుజః
పతితో యం సమాశ్రిత్య నబిభేమి సురాసురాన్. ౧౨

టీక॥ యం= దేని; సమాశ్రిత్య= ఆశ్రయించి ; సురాసురాన్ (సురాసురేభ్యః)= దేవాసురులవలన; నబిభేమి= భయపడనో; సః(అధ్యాహృతము)= అట్టి; యస్య=ఏ; మే=నాయొక్క, దక్షిణః= కుడిదైన; భుజః=చేయి; పతితః = పడినదో; సః(అధ్యాహృతము)= అట్టి ; అహం=నేను; ఇదానీంఖలు = ఇప్పుడుగదా! నాస్మి=వధింపఁబడితిని.

నేను దేని నాశ్రయించి దేవాసురులకు భయపడకుందునో, అట్టి నాదక్షిణ భుజము పడిపోయినందున , నేనిప్పుడు వధింపఁబడితిని.

అని, తాత్పర్యము.

కథ మేవం విధో వీరో దేవదానవదర్పహా
కాలాగ్నిరుద్రప్రతిమో రణే రామేణ వై హతః. ౧౩

టీక॥ ఏవంవిధః=ఇట్టి; వీరః=పరాక్రమశాలియును; దేవదానవదర్పహా=దేవతలయొక్కయు దానవులయొక్క గర్వమునుహరించువాఁడును; కాలాగ్నిరుద్రప్రతిమః=కాలాగ్నిరుద్రునితో సాటిగలవాఁడునగు కుంభకర్ణుఁడు; కథం=ఎట్లు; రణే=యుద్ధమునందు; రామేణవై=రామునిచేతనే; హతః=చంపఁబ

[illegible] నాఁడు?

ఇట్టిమహావీరుండవు దేవదానవుల గర్వంబడంచినవాఁడవు కాలాగ్నిరుద్ర సమానుండున [illegible], యుద్ధమున, రాముండెట్లువధించినాఁడు?

అని, తాత్పర్యము.

యస్య తే వజ్ర నిష్పేషో న కృతో [illegible] సదా
స [illegible] రామబాణార్తః [illegible] మహీతలే. ౧౪

[illegible] యస్య=ఏ; తే=నీకు; సదా=ఎల్లప్పుడును; వజ్రనిష్పేషః [illegible] యుద్ధము [illegible] నొప్పి [illegible]; న కృతః=చేయఁబడలేదో; సః=అట్టి; త్వం=అ [illegible]; రామబాణార్తః=రాముని బాణముచేనొప్పింపఁబడినవాఁడవై; మహీతలే=భూమి [illegible] ; [illegible] నాఁడ [illegible] [illegible], వజ్రాయుధంబు వేటు [illegible] [illegible] నొందఁజాలఁడు; అ [illegible], రామబాణ [illegible] నేల [illegible] న్నావు.

అని, తాత్పర్యము.

ఏతే దేవగణాః సార్ధం [illegible] స్థితాః
నిహతం త్వాం [illegible] ౧౫

ఏతే [illegible] దేవగణాః [illegible] సమూహములు; ఋషిభిస్సార్ధం [illegible] ఋషులతోఁ గూడ; గగనే=ఆకాశమందు; స్థితాః=ఉన్నవారలు; [illegible] యుద్ధమునందు; నిహతం=వధింపఁబడిన; త్వాం=నిన్ను; [illegible] [illegible] సంతోషించిన [illegible] నవారలు; [illegible] న్నారు.

[illegible] దేవతలందఱు, ఋషులతోఁ [illegible] ఆకాశంబునందుండి, యుద్ధంబునహతుండ [illegible], [illegible] సంతోషపూర్వ [illegible] గావించు [illegible] న్నారు. అని, తాత్పర్యము.

ధ్రువం మత్క్రోధసంహృష్టా లబ్ధలక్షాః ప్లవంగమాః
[illegible] క్ష్యంతిహి దుర్గాణి లంకాద్వారాణి సర్వశః. ౧౬

టీక॥ సంప్రాప్తాః = సంతుష్టులగు; ప్లవంగమాః = వానరులు; లబ్ధలక్షాః = పొందఁబడిన యవసరము గలవారలై; అద్యైవ = ఇప్పుడే; దుర్గాణి = పొందనలవిగాని; లంకాద్వారాణి = లంకాపురద్వారములను; సమ్ప్లవేరన్ = అతిక్రమించి; ఆరోహంతి = ఎక్కఁగలరుగదా! ధ్రువం = నిశ్చయము.

పరమసంతుష్టులగు వానరులు, అవసరంబుఁ జూచుకొని, యిప్పుడే యట్టివారికిఁ బొందనలవిగాని లంకాద్వారంబుల నారోహింతురు; నిశ్చయము.

అని, తాత్పర్యము.

రాజ్యేన నాస్తి మే కార్యం కింకరిష్యామి సీతయా
కుంభకర్ణవిహీనస్య జీవితే నాస్తి మే రతిః. ౧౭

టీక॥ మే = నాకు; రాజ్యేన = రాజ్యముచేత; కార్యం = పని; నాస్తి = లేదు. సీతయా = సీతచే; కింకరిష్యామి = ఏమిచేయఁగలను? కుంభకర్ణవిహీనస్య = కుంభకర్ణునిచే విడువఁబడిన; మే = నాకు; జీవితే = ప్రాణమునందు; రతిః = ఆసక్తి; నాస్తి = లేదు.

నాకు, ఇంక రాజ్యముతోనే పనిలేదు; ఇంక సీతతో నేనునేమి చేయఁగలను? కుంభకర్ణుని విడిచి నేను జీవించియుండఁజాలను. అని, తాత్పర్యము.

యద్యహం భ్రాతృహంతారం నహన్మి యుధి రాఘవమ్
నను మే మరణం శ్రేయో నచేదం వ్యర్థజీవితమ్. ౧౮

టీక॥ అహం = నేను; యుధి = యుద్ధమునందు; భ్రాతృహంతారం = తమ్ముని చంపిన; రాఘవం = రాముని; నహన్మి యది = వధింపనేని; మే = నాకు; మరణం నను = చావే; శ్రేయః = మంచిది. ఇదం = ఈ; వ్యర్థజీవితం = వ్యర్థమయిన బ్రతుకు; న చ = కాదు.

నేను, నా తమ్ముని జంపిన రాముని యుద్ధంబున వధింపఁజాలనేని, నాకును మరణంబె మంచిది; వ్యర్థమయిన బ్రతుకెంతమాత్రము మంచిది గాదు.

అని, తాత్పర్యము.

అద్యైవ తం గమిష్యామి దేశం యత్రానుజో మమ

నహి భ్రాతౄన్ సముత్సృజ్య క్షణం జీవితు ముత్సహే. ౧౯

టీక॥ యత్ర- ఎచ్చట; మమ- నా యొక్క; అనుజః- తమ్ముఁడు; న వర్తతే- (అధ్యాహృతము)-ఉన్నాఁడో; తం- ఆ; దేశం- ప్రదేశమును; అద్యైవ- ఇప్పుడే; గమిష్యామి- పొందెదను; భ్రాతౄన్- బహువచనము పూజార్థము- తమ్మునిని; సముత్సృజ్య- విడిచి; క్షణం- క్షణమాత్రమును; జీవితుం- బ్రతుకుటకు; న సముత్సహే- కోరనుగదా!

ఇప్పుడే నా తమ్ముఁడు పోయినచోటికిఁ బోయెదను; నా తమ్ముని విడిచి నేను క్షణమయినను బ్రతికియుండనోపను.

అని, తాత్పర్యము.

దేవా హి మాం హసిష్యంతి దృష్ట్వా పూర్వాపకారిణమ్
కథ మింద్రం జయిష్యామి కుంభకర్ణ హతే త్వయి. ౨౦

టీక॥ దేవాః- దేవతలు; పూర్వాపకారిణం- మున్ను అపకారము గావించిన; మాం- నన్ను; దృష్ట్వా- చూచి; హసిష్యంతి హి- నవ్వఁగలరుగదా! కుంభకర్ణ- కుంభకర్ణుఁడా! త్వయి- నీవు; హతే- చంపఁబడినవాఁడవు కాఁగా; ఇంద్రం- ఇంద్రుని; కథం- ఎట్లు; జయిష్యామి- జయింపఁగలను?

దేవతలు, మున్ను అపకారము గావించిన నన్నుఁ జూచి యిప్పుడు ఎగతాళి సేయుదురు; కుంభకర్ణుఁడా! నీవు హతుఁడవయితివే; ఇంక నేను దేవేంద్రుని నెట్లు జయింతును.

అని, తాత్పర్యము.

తదిదం మా మనుప్రాప్తం విభీషణవచః శుభమ్
యదజ్ఞానా న్మయా తస్య న గృహీతం మహాత్మనః. ౨౧

టీక॥ మహాత్మనః- పూజ్యమయిన స్వభావము గల; తస్య- ఆ విభీషణుని యొక్క; యత్- ఏ మాట; మయా- నా చేత; అజ్ఞానాత్- తెలివితేమివలన; న గృహీతం- అంగీకరింపఁబడలేదో; తత్- అట్టి; ఇదం- ఈ; శుభం- మంగళకరమయిన; విభీషణవచః- విభీషణుని మాట; మాం- నన్ను; అనుప్రాప్తం- పొందినది.

స ౬౮

మహాత్ముఁడగు విభీషణుండు చెప్పిన మంగళకరంబగు మాట యిప్పుడు నాకు యథార్థముగా సంభవించినది; మున్ను అజ్ఞానంబున నమ్మాట విననైతిని. అని, తాత్పర్యము.

విభీషణ వచో యావ త్కుంభకర్ణ ప్రహస్తయోః
వినాశోయం సముత్పన్నో మాం వ్రీళయతి దారుణః. ౨౨

టీక॥ యావత్-ఎప్పుడు; దారుణః-భయంకరమయిన; అయం-ఈ; కుంభకర్ణప్రహస్తయోః - కుంభకర్ణప్రహస్తులయొక్క; వినాశః- నాశము; సముత్పన్నః - కలిగినదో; తదా(అధ్యాహృతము)-అప్పుడు; విభీషణవచః-విభీషణుని మాట; మాం-నన్ను; వ్రీళయతి- సిగ్గుపఱచుచున్నది, పీడించుచున్న దనట.

ఇట్లు భయంకరముగా, ప్రహస్తుఁడును గుంభకర్ణుండును నాశంబునొందుటవలన, విభీషణుండు చెప్పినమాట, యిప్పుడెంతయు నామనస్సును పీడించుచున్నది. అని, తాత్పర్యము.

తస్యాయం కర్మణః ప్రాప్తో విపాకో మమ శోకదః
యన్మయా ధార్మిక శ్శ్రీమా న్స నిరస్తో విభీషణః. ౨౩

టీక॥ అయం-ఇది; మయా-నాచేత; ధార్మికః- ధర్మమునాచరించువాఁడును; శ్రీమాన్-అందఱికన్న నధికుండునగు; సః-ఆ; విభీషణః-విభీషణుఁడు; నిరస్త(ఇతి)యత్- తఱుమఁబడినవాఁడనునదియేదిగలదో; తస్య-ఆ; మమ-నాయొక్క; కర్మణః- కార్యముయొక్క; శోకదః-దుఃఖముగలిగించునట్టి; విపాకః-పరిపాకము-

నేనుమున్ను పరమధార్మికుండును శ్రీమంతుండునగు నా విభీషణునిం దఱిమికొట్టితినే, ఆతప్పుయొక్క ఫలమిదియె దుఃఖరూపంబున నాకనుభవంబునకు వచ్చినది. అని, రావణుండు, విలపించెను. అని, తాత్పర్యము.

ఇతి బహువిధ మాకులాంత రాత్మా
కృపణ మతీవ విలప్య కుంభకర్ణమ్

న్యపత దథ దశాననో భృశార్త
స్తమనుజ మింద్ర రిపుం హతం విదిత్వా. ౨౪

టీక॥ దశాననః=రావణుఁడు; ఇంద్రరిపుం=ఇంద్రునిశత్రువయిన; తం=ఆ; అనుజం=తమ్మునిని; హతం=చంపఁబడిన వానిఁగా; విదిత్వా=తెలిసికొని; ఆకులాంతరాత్మా=వ్యాకులమయినమనస్సు గలవాఁడై; కుంభకర్ణం=కుంభకర్ణుని గూర్చి; ఇతి=ఇట్లు; బహువిధం=పెక్కువిధములుగా; కృపణం=దీనముగా; అతీవ=మిక్కిలియు; విలప్య=విలపించి; అథ=అంత; భృశార్తః=మిక్కిలియు దుఃఖితుండై; న్యపతత్=పడెను.

రావణుండు, కుంభకర్ణుమరణంబువిని, యీప్రకారంబున నానావిధంబులదీనంబుగా మిక్కిలియు విలపించి, యంత, దుఃఖంబు సహింపఁజాలక, మూర్ఛితుండై నేలం బడెను,

అని, తాత్పర్యము.

ఇతి, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
యుద్ధకాండే, అష్టషష్టితమస్సర్గః.
ఇది, స్పష్టార్థము.

ఇది, పరమార్థచంద్రికాఖ్యానంబగు, శ్రీమద్రామాయణాంధ్ర
వ్యాఖ్యానంబునందు, యుద్ధకాండాష్టషష్టితమసర్గటీక,
ముగిసినది.



శ్రీ

ఏకోనసప్తతితమసర్గప్రారంభః.

ఏవం విలపమానస్య రావణస్య దురాత్మనః
శ్రుత్వా శోకాభితప్తస్య త్రిశిరా వాక్యమబ్రవీత్. ౧

టీక॥ త్రిశిరాః= త్రిశిరుడు; ఏవం= ఇట్లు; విలపమానస్య= విలపించుచున్న వాడును; శోకాభితప్తస్య= దుఃఖముచే దపింపచేయబడిన వాడును; దురాత్మనః= దుష్టస్వభావుండునగు; రావణస్య= రావణునియొక్క; విలాపం (అధ్యాహార్యము) విలాపమును; శ్రుత్వా= విని; వాక్యం= మాటను; అబ్రవీత్= చెప్పెను.

త్రిశిరుండు, ఇట్లు శోకాక్రాంతుడై విలపించుచున్న దురాత్ముండగు రావణు విలాపంబులవిని యిట్లని, చెప్పెను.

అని, తాత్పర్యము.

ఏవమేవ మహావీర్యో హతో నస్తాత మధ్యమః
నతు సత్పురుషా రాజన్ విలపంతి యథా భవాన్. ౨

టీక॥ రాజన్= రావణుడా! నః= మాయొక్క; తాతమధ్యమః= నడిమితండ్రి; ఏవమేవ= ఈప్రకారముగనే; మహావీర్యః= అధికమయిన పరాక్రమము గలవాడు; హతః= చంపబడినాడు; భవాన్ యథా= నీవువలె; సత్పురుషాస్తు= సత్పురుషులుమాత్రము; నవిలపంతి= ఏడ్వరు.

రావణుడా! మానడిమితండ్రియగు కుంభకర్ణుండు, నీవుచెప్పినట్లుమిక్కిలి పరాక్రమశాలి సందేహములేదు! దైవయోగంబున హతుండయ్యె; అయితే; నీయట్లు పెద్దలు, ఎంతమాత్రము విలపింపరు. అని, తాత్పర్యము.

నూనం త్రిభువనస్యాపి పర్యాప్తస్త్వమసి ప్రభో
సకస్మాత్ప్రాకృత ఇవ శోచస్యాత్మానమీదృశమ్. ౩

టీక॥ ప్రభో= నాయకుడవగు రావణుడా! త్వం= నీవు; త్రిభువనస్యాపి=

మూఁడులోకములకైనను! పర్యాప్తః= చాలినవాఁడవు! అసి=అగుచున్నావు! సః=అట్టినీవు; ప్రాకృతఇవ=అల్పునివలె; ఈదృశం=ఇట్టి; ఆత్మానం=నిన్ను గూర్చి; కస్మాత్=ఎందువలన; శోచసి= దుఃఖించుచున్నావు?

రాక్షసనాయకుఁడవగు రావణుఁడా! నీవొక్కఁడవె ముల్లోకంబులను సాధింపఁజాలుదువు; అట్టినీవు, నిన్నుఁ గుఱించి, ప్రాకృతునివలెను, ఏల దుఃఖించెదవు? అని, తాత్పర్యము.

బ్రహ్మదత్తాసి తే శక్తిః కవచ స్సాయకో ధనుః
సహస్రఖరసంయుక్తో రథో మేఘస్వనో మహాన్. ౪

టీ॥ తే=నీకు; బ్రహ్మదత్తా= బ్రహ్మదేవునిచే నొసఁగఁబడిన; శక్తిః=శక్తియు; కవచః=కవచమును; సాయకః=బాణమును; ధనుః = ధనుస్సును; సహస్రఖరసంయుక్తః = వేయికంచరగాడిదలతోఁ గూడినదియు; మేఘస్వనః = మేఘముయొక్క ధ్వనివంటిధ్వనిగలదియు; మహాన్=గొప్పదియునగు; రథః=రథమును; అస్తి=కలదు.

నీకు, బ్రహ్మదేవుఁ డొసంగిన శక్తియు కవచంబును బాణంబును ధనుస్సు, వేయిగాడిదలతోఁ గూడినదియు మేఘగర్జనంబువంటిధ్వనిగలదియునగు మహారథంబును గలవు. అని, తాత్పర్యము.

త్వయా సకృద్విశస్త్రేణ విశస్తా దేవదానవాః
స సర్వాయుధసంపన్నో రాఘవం శస్తుమర్హసి. ౫

టీ॥ సకృత్=ఒకానొకప్పుడు; విశస్త్రేణ=ఆయుధములేని; త్వయా=నీచేత; దేవదానవాః=దేవతలును దానవులును; విశస్తాః=ఛేదింపఁబడిరి. సః= అట్టి(నీవు); సర్వాయుధసంపన్నః=సమస్తములయిన యాయుధములతోఁ గూడినవాఁడవై; రాఘవం=రాముని; శస్తుం=శిక్షించుటకు; అర్హసి= తగుదువు.

ఒకప్పుడు, నీవు, ఆయుధం బేమియు లేకయె, దేవతలను దానవులనుంగూడ, జయించియున్నావు; అట్టినీవు, సమస్తాయుధంబులతోఁ గూడి, రామునిం జయింపఁగలవు. అని, తాత్పర్యము.

కామం తిష్ఠ మహారాజ నిర్గమిష్యామ్యహం రణమ్
ఉద్ధరిష్యామి తే శత్రూన్ గరుడః పన్నగానివ. ౬

టీక॥ మహారాజ=రాక్షసమహారాజుండవగు రావణుండా! కామం=యథేష్టముగ; తిష్ఠ=ఉండుము. అహం=నేను; రణం=యుద్ధమునుగూర్చి; నిర్గమిష్యామి=వెడలెదను. అహం=నేను; తే=నీయొక్క; శత్రూన్=శత్రువులను; గరుడః=గరుత్మంతుండు; పన్నగానివ=సర్పములనువలె; ఉద్ధరిష్యామి=పెఱికివైచెదను.

రాక్షస మహారాజుండవగు రావణుండా! నీవు సుఖముగ యుండుము; నేను యుద్ధమునకుం బోయెదను. గరుత్మంతుండు సర్పములనశింపఁజేయునట్లు నీశత్రువుల నందఱ నశింపఁజేసెదను. అని, తా.

శంబరో దేవరాజేన నరకో విష్ణునా యథా
తథాద్య శయితా రామో మయా యుధి నిపాతితః. ౭

టీ॥ దేవరాజేన=దేవేంద్రునిచేత; శంబరః=శంబరాసురుండు; విష్ణునా=విష్ణుదేవునిచేత; నరకః=నరకుండు; యథా=ఎట్లో; తథా=అట్లు; రామః=రాముండు; అద్య=ఇప్పుడు; మయా=నాచేత; యుధి=యుద్ధమునందు; నిపాతితః=పడఁద్రోయఁబడినవాఁడై; శయితా=పరుండఁగలండు.

దేవేంద్రుండు శంబరాసురునింబోలె విష్ణుదేవుండు నరకునింబోలె, నేనిప్పుడు యుద్ధమున రాముని చంపినవాఁడనై చెప్పెదను. అని, త్రిశిరుండు, రావణునితోఁ జెప్పెను. అని, తాత్పర్యము.

శ్రుత్వా త్రిశిరసో వాక్యం రావణో రాక్షసాధిపః
పునర్జాతమివాత్మానం మన్యతే కాలచోదితః

టీక॥ రాక్షసాధిపః=రాక్షసులకుఁ బ్రభువైన; రావణః=రావణుండు; త్రిశిరసః=త్రిశిరునియొక్క; వాక్యం=మాటను; శ్రుత్వా=విని; కాలచోదితః=మృత్యువుచేఁ బ్రేరేపింపఁబడినవాఁడై; ఆత్మానం=తన్ను; పునర్జాతమివ=మఱల

బుట్టినవారవలెఁ; నన్ద్యతే = గెల్వంచెను.

రాక్షసరాజుండగు రావణుఁడు, త్రిశిరుఁడనువాఁడు చెప్పిన, క్రొంబోవిధముగ ... టంచెను. లేక్ష్మాయునజన్మమునొందిన ... కొనెను. అని, తాత్పర్యము.

శ్రుత్వా త్రిశిరసో వాక్యం దేవాంతక నరాంతకౌ
అతికాయశ్చ తేజస్వీ బభూవు ర్యుద్ధహర్షితాః. ౯
తతో౽హ మహ మిత్యేవ గర్జంతో నైరృతర్షభాః

టీక॥ నైరృతర్షభాః = రాక్షసశ్రేష్ఠులగు; దేవాంతకనరాంతకౌ = దేవాంతకుండును నరాంతకుండును; తేజస్వీ = పరాక్రమవంతుండగు; అతికాయశ్చ = అతికాయుఁడును; త్రిశిరసః = త్రిశిరుని యొక్క; వాక్యం = మాటను; శ్రుత్వా = విని; తతః = అంత; అహమహం = నేను నేను; ఇత్యేవ = అనియే; గర్జంతః = అఱచుచు; యుద్ధహర్షితాః = యుద్ధముచే సంతోషమునొందినవారలు; బభూవుః = అయిరి.

రాక్షసశ్రేష్ఠులగు దేవాంతకుండును నరాంతకుండును పరాక్రమశాలియగు అతికాయుండును త్రిశిరుని మాటను విని, నేను యుద్ధమునకుఁ బోయెదను నేను బోయెదను యుద్ధమునకని యుద్ధోత్సాహముగ గర్జించిరి.

అని, తాత్పర్యము.

రావణస్య సుతా వీరా శ్శక్రతుల్యపరాక్రమాః. ౧౦

టీక॥ రావణస్య = రావణునియొక్క; సుతాః = కొమరులు; వీరాః = పరాక్రమవంతులు. శక్రతుల్యపరాక్రమాః = దేవేంద్రునితో సమానమయిన పరాక్రమముగలవారలు.

రావణుని పుత్రులందఱు, మహాపరాక్రమశాలులు; పరాక్రమంబున దేవేంద్రునకు సరివచ్చువారలు.

అని, తాత్పర్యము.

అంతరిక్షగతా స్సర్వే సర్వే మాయావిశారదాః
సర్వే త్రిదశదర్పఘ్నా స్సర్వే చ రణదుర్జయాః. ౧౧

టీక॥ తే(అధ్యాహ్యాతము)=ఆరావణపుత్రులు; సర్వే=అందఱును; అంతరిక్షగతాః= అంతరిక్షము నొందినవారలు, సర్వే=అందఱును; మాయావిశారదాః= మాయలందు బంటితులు. సర్వే=అందఱును; త్రిదశదర్పఘ్నాః= దేవతలగర్వమును బోఁగొట్టువారలు; సర్వేచ=అందఱును; రణదుర్జయాః= యుద్ధమునందుజయింప నలవిగానివారలు.

రావణునికొడుకులందఱు, ఆకాశగతులయియుద్ధముసేయువారలు; అందఱు మాయలంబండితులు; అందఱు దేవతలగర్వంబడఁచువారలు; అందఱు యుద్ధంబునజయింప నలవిగానివారలు.అని, తాత్పర్యము.

సర్వే సుబలసంపన్నా స్సర్వే విస్తీర్ణకీర్తయః
సర్వే సమర మాసాద్య నశ్రూయంతే పరాజితాః. ౧౨
దేవైరపి సగంధర్వైః సకిన్నరమహోరగైః

టీక॥ సర్వే=అందఱును; సుబలసంపన్నాః= అధికమయినబలముతోఁగూడినవారలు.సర్వే = అందఱును; విస్తీర్ణకీర్తయః= విశాల. యునకీర్తిగలవారలు-సర్వే=అందఱును; సమరం= యుద్ధమును; ఆసాద్య=పొంది; సగంధర్వైః=గంధర్వులతోఁగూడిన; సకిన్నరమహోరగైః= కిన్నరులతోను మహాసర్పములతోనుం గూడిన; దేవైరపి=దేవతలచేతను; పరాజితాః= పరాజయము నొందినవారలుగా; నశ్రూయంతే= వినఁబడరు.

అందఱునుమహాబలశాలులు; అందఱునుఅధికమయినకీర్తిగలవారలు; అందఱును, యుద్ధమునందు, గంధర్వులును కిన్నరులును మహోరగులును దేవతలును ఒకరిఁబెట్టవచ్చినను, పరాజయము నొందనివారలు.

అని, తాత్పర్యము.

సర్వేచ విదుషో వీరా స్సర్వే యుద్ధవిశారదాః ౧౩
సర్వే ప్రవరవిజ్ఞానా స్సర్వే లబ్ధవరా స్తథా

టీక॥సర్వేచ=అందఱును; విదుషః(విద్వాంసః)=పండితులు.వీరాః = శూ

రాక్రమశాలులు. సర్వే = అందఱును; యుద్ధవిశారదాః = యుద్ధమునందుఁబండితులు. సర్వే = అందఱును; ప్రవరవిజ్ఞానాః = శ్రేష్ఠమయినజ్ఞానముగలవారలు. తథా = అట్లు; సర్వే = అందఱును; లబ్ధవరాః = పొందఁబడినవరములుగలవారలు.

అందఱునుబండితులువీరులు, అందఱుయుద్ధసమర్థులు; అందఱునుఉత్తమమయినశాస్త్రజ్ఞానముగలవారలు; అందఱునువరబలముగలవారలు.

అని, తాత్పర్యము.

స తైః సహ భాస్కరతుల్యవర్చసైః
సుతైః వృతః శత్రుబలప్రమర్దనైః. ౧౪
రరాజ రాజా మఘవా యథామరైః
వృతో మహాదానవదర్పనాశనైః

టీక॥ తదా = అప్పుడు; భాస్కరతుల్యవర్చసైః (భాస్కరతుల్య వర్చోభిః) = సూర్యునితోసమానమయిన కాంతిగలవారలును; శత్రుబలప్రమర్దనైః = శత్రుసైన్యములమర్దించువారలునగు; తైః = ఆ; సుతైః = కొడుకులచేత; వృతః = చుట్టఁబడిన; రాజా = రాక్షసరాజుఁడగు రావణుఁడు; మహాదానవదర్పనాశనైః = మహాదానవులయొక్కగర్వమునునశింపఁజేయునట్టి; అమరైః = దేవతలచే; వృతః = చుట్టఁబడిన; మఘవా యథా = దేవేంద్రుఁడువలె; రరాజ = ప్రకాశించెను.

అప్పుడారాక్షసరాజుండగు రావణుండు, సూర్యతేజస్కులును శత్రుబలంబులమర్దించువారలునగు కొడుకులచేఁబరివేష్టితుండై, దానవులగర్వంబడంచునట్టి దేవతలచేఁబరివృతుండగు దేవేంద్రునిభంగిం బ్రకాశించెను.

అని, తాత్పర్యము.

స పుత్రాన్ సంపరిష్వజ్య భూషయిత్వాచ భూషణైః. ౧౫
ఆశీర్భిశ్చ ప్రశస్తాభిః ప్రేషయామాస సంయుగే

టీక॥ సః = ఆరావణుఁడు; పుత్రాన్ = కొడుకులను; సంపరిష్వజ్య = కౌఁగిలించుకొని; భూషణైః = సొమ్ములచేత; భూషయిత్వాచ = అలంకరించియు;

ప్రశస్తాభిః=ఉత్తమములయిన; ఆశీర్భిః=ఆశీర్వచనములతోనుంగూడ; సంయుగే= యుద్ధముకొఱకు; ప్రేషయామాస=పంపెను.

ఆ రావణుఁడు, కొడుకులనుగౌఁగిలించుకొని, భూషణంబులనలంకరించి, ప్రశస్తంబులగు నాశీర్వచనంబులొసంగి, యుద్ధంబునకుఁబంపెను. అని, తాత్పర్యము.

యుద్ధోన్మత్తంచ మత్తంచ భ్రాతరౌచాపి రావణః. ౧౬
రక్షణార్థం కుమారాణాం ప్రేషయామాస సంయుగే

టీ॥ రావణః=రావణుఁడు; సంయుగే=యుద్ధమునందు; కుమారాణాం=కొడుకులయొక్క; రక్షణార్థం=రక్షించుటకొఱకు; యుద్ధోన్మత్తంచ=మహోదరుండను నామాంతరముగలయుద్ధోన్మత్తుని; మత్తంచ=మహాపార్శ్వుఁడను నామాంతరముగలమత్తుని, భ్రాతరౌచాపి= తమ్ములను; ప్రేషయామాస=పంపెను.

రావణుఁడు, యుద్ధంబునఁగొడుకులకురక్షణార్థముగా, తనతమ్ములయిన మహోదరమహాపార్శ్వులం బంపెను. అని, తాత్పర్యము.

తే భివాద్య మహాత్మానం రావణం రిపురావణమ్. ౧౭
కృత్వా ప్రదక్షిణంచైవ మహాకాయాః ప్రతస్థిరే

టీ॥ మహాకాయాః= పెద్దదేహముగల; తే=వారలు; మహాత్మానం=అధికమయినపరాక్రమము గలవాఁడును; రిపురావణం=శత్రువులనేడ్పించువాఁడునగు; రావణం=రావణుని; అభివాద్య=నమస్కరించి; ప్రదక్షిణంచైవ=ప్రదక్షిణమును; కృత్వా=చేసి; ప్రతస్థిరే=వెడలిరి.

మహాకాయులగునారాక్షసులు, మహాత్ముండును శత్రువులనేడ్పించువాఁడునగు రావణునకు నమస్కరించి ప్రదక్షిణంబుగావించి, యుద్ధంబునకుఁబోయిరి. అని, తాత్పర్యము.

సర్వౌషధీభిర్గంధైశ్చ సమాలభ్య మహాబలాః. ౧౮

నిర్జగ్ముర్నైరృతశ్రేష్ఠాః ప్రహృష్టా యుద్ధకాంక్షిణః ..

టీక॥ మహాబలాః=అధికమయినబలముగల; నైరృతశ్రేష్ఠాః=రాక్షసోత్తములగు; ఏతే=ఈ; షట్=ఆర్వురు; యుద్ధకాంక్షిణః= యుద్ధముఁగోరువారలయి; సర్వౌషధీభిః= సమస్తౌషధులచేతను; గంధైశ్చ=గంధములచేతను; సమాలభ్య=పూసికొని; నిర్జగ్ముః=వెడలిరి.

మహాబలశాలులగు రాక్షసోత్తములీయార్వురును, ఆ యుద్ధప్రహారంబుడిప్పించునట్టి యోషధులను నానావిధసుగంధములను బూసికొని, యుద్ధోత్సాహంబున వెడలిరి అని, తాత్పర్యము.

త్రిశిరాశ్చాతికాయశ్చ దేవాంతకనరాంతకౌ. ౧౯
మహోదరమహాపార్శ్వౌ నిర్జగ్ముః కాలచోదితాః ॥

టీక॥ త్రిశిరాశ్చ=త్రిశిరుండును; అతికాయశ్చ=అతికాయుఁడును; దేవాంతకనరాంతకౌ = దేవాంతకుఁడును నరాంతకుఁడును; మహోదరమహాపార్శ్వౌ= మహోదరుఁడును మహాపార్శ్వుఁడును; కాలచోదితాః=యమునిచేఁ బ్రేరింపఁబడినవారలయి; నిర్జగ్ముః=వెడలిరి.

త్రిశిరుండును అతికాయుఁడును దేవాంతకుండును నరాంతకుండును మహోదరుండును మహాపార్శ్వుండును ఈయార్వురును, కాలచోదితులయి, యుద్ధంబునకు వెడలిరి.
అని, తాత్పర్యము.

తత స్సుదర్శనంనామ నీలజీమూతసన్నిభమ్. ౨౦
ఐరావతకులే జాత మారురోహ మహోదరః ॥

టీక॥ తతః=అంత; మహోదరః=మహోదరుఁడు; ఐరావతకులే= ఐరావతమువంశంబునందు; జాతం=పుట్టినదియు; నీలజీమూతసన్నిభం=నల్లనిమేఘముతోఁసమానమునగు; సుదర్శనంనామ= సుదర్శనంబనుపేరుగల యేనుఁగును; ఆరురోహ=ఎక్కెను.

అంత, మహోదరుండు, ఐరావత

కులంబునఁబుట్టినదియు నల్లనిమేఘంబు వంటిదియునగు గజంబు నారోహించెను. అని, తాత్పర్యము.

సర్వాయుధసమాయుక్తం తూణీభిశ్చ స్వలంకృతమ్. ౧౧
రరాజ గజమాస్థాయ సవితేవా స్తమూర్ధని

టీక॥ సః(అధ్యాహృతము)= ఆమహోదరుఁడు; సర్వాయుధసమాయుక్తం=సమస్తములయిన యాయుధములతోఁగూడినదియు;తూణీభిశ్చ=అమ్ములపొదులతోను; స్వలంకృతం=చక్కఁగానలంకరింపఁబడినదియునగు;గజం=ఏనుంగును;ఆస్థాయ=అధిష్ఠించి; అస్తమూర్ధని= అస్తమయపర్వతశిఖరమునందు;సవితేవ=సూర్యునివలె; రరాజ=ప్రకాశించెను.

అమ్మహోదరుండు, సమస్తాయుధములతోను అమ్ములపొదులతోను నొప్పుచున్నగజంబునారోహించి,యుందు అస్తగిరియందుసూర్యునివలెనె, వినాశోన్ముఖుండైయొప్పుచుండెను.

అని, తాత్పర్యము.

హయోత్తమసమాయుక్తం సర్వాయుధసమాకులమ్. ౧౨
ఆరురోహ రథశ్రేష్ఠం త్రిశిరా రావణాత్మజః

టీక॥ రావణాత్మజః= రావణునికుమారుఁడగు;త్రిశిరాః=త్రిశిరుఁడు; హయోత్తమసమాయుక్తం= అశ్వశ్రేష్ఠములతోఁగూడినదియు; సర్వాయుధసమాకులం=సమస్తాయుధములచేనిండినదియునగు; రథశ్రేష్ఠం=ఉత్తమరథమును;ఆరురోహ=ఎక్కెను.

రావణపుత్రుఁడగు త్రిశిరుండు, ఉత్తమాశ్వంబులుపూన్చినదియు సమస్తాయుధంబులతోనిండినదియునగు నుత్తమరథమునారోహించెను.

అని, తాత్పర్యము.

త్రిశిరా రథమాస్థాయ విరరాజ ధనుర్ధరః. ౧౩
సవిద్యుదుల్కః శైలాగ్రే సేంద్రచాప ఇవాంబుదః

టీక॥ ధనుర్ధరః=ధనుస్సునుధరించిన; త్రిశిరాః=త్రిశిరుఁడు; రథం=రథము

న; అధిష్ఠాయ=అధిష్ఠించి; శైలాగ్రే=పర్వతశిఖరమునందు; సవిద్యున్మణ్డలః=మెఱుపులతోను కొఱవులతోనుంగూడినదియు; సేన్ద్రచాపః = ఇంద్రధనుస్సుతోఁగూడినదియు నగు; అంబుద ఇవ=మేఘమువలె; విరరాజ=ప్రకాశించెను.

కాంచనచిత్రంబగు ధనుస్సు దాల్చి రథగతుండై యున్న త్రిశిరుఁడు, మెఱుపులతోను కొఱవులతోను ఇంద్రధనుస్సుతోనుం గూడి పర్వతశిఖరంబునందున్న మేఘంబువలెఁ దేజరిల్లెను.

అని, తాత్పర్యము.

త్రిభిః కిరీటైః శుశుభే త్రిశిరాః స రథోత్తమే. ౨౪
హిమవానివ శైలేన్ద్రస్త్రిభిః కాంచనపర్వతైః

టీక॥ సః=ఆ; త్రిశిరాః=త్రిశిరుఁడు; రథోత్తమే=రథశ్రేష్ఠమునందు; త్రిభిః=మూఁడైన; కిరీటైః=కిరీటములచేత; త్రిభిః=మూఁడైన; కాంచనపర్వతైః=బంగారుశిఖరములచేత; శైలేన్ద్రః=పర్వతరాజగు; హిమవానివ=హిమవత్పర్వతమువలె; శుశుభే=ప్రకాశించెను.

ఆత్రిశిరుండు, అయ్యుత్తమరథమునందు, మూఁడుతలలందును మూఁడుకిరీటములుగలవాఁడై, మూఁడు బంగారుశిఖరములుగల పర్వతరాజంబగు హిమవత్పర్వతంబుకరణిఁ బ్రకాశించెను.

అని, తాత్పర్యము.

అతికాయోఽపి తేజస్వీ రాక్షసేన్ద్రసుతస్తదా. ౨౫
ఆరురోహ రథశ్రేష్ఠం శ్రేష్ఠస్సర్వధనుష్మతామ్
సుచక్రాక్షం సుసంయుక్తం సానుకర్షం సకూబరమ్. ౨౬
తూణీబాణాసనైర్దీప్తం ప్రాసాసిపరిఘాకులమ్

టీక॥ తదా=అప్పుడు; రాక్షసేన్ద్రసుతః=రాక్షసరాజుఁడగు రావణునికొడుకును; తేజస్వీ= అధికమయినపరాక్రమము గలవాఁడును; సర్వధనుష్మతాం=ఎల్లవిలుకాండ్రలోపలను; శ్రేష్ఠః=ఉత్తముఁడునగు; అతికాయోఽపి=అతికాయుఁడును; సుచక్రాక్షం= మంచిచక్రములును కన్నులును గలదియు; సుసంయుక్తం= మిక్కిలియుదృఢమును; సానుకర్షం=క్రిందిమ్రానుతోఁగూడిన

దియు; సకూబరం=నొగతోఁగూడినదియు; తూణీబాణాసనైః=అమ్ములపొదులచేతను ధనుస్సులచేతను; దీప్తం=ప్రకాశించుచున్నదియు; ప్రాసాసిపరిఘాకులం=ఈఁటెలచేతను ఖడ్గములచేతను ఇనుపగుదియలచేతను సంకీర్ణదియునగు; రథశ్రేష్ఠం=రథోత్తమమును; ఆరురోహ=ఎక్కెను.

అప్పుడు, మహాపరాక్రమశాలియు ధనుర్ధరులయందఱిలోనుత్తముఁడును గు రాక్షస రాజపుత్త్రుఁడైన యతికాయుండు, మంచిచక్రములును కన్నులునుగలదియు మిక్కిలియుద్ధృతంబున గాంతిఁ గ్రిందఁదగిలించియు బ్రాంసతోఁ గూడినదియు నొగతోఁగూడినదియు అమ్ములపొదులతోను ధనుస్సులతోను నొప్పుచున్నదియు ఈఁటెలు ఖడ్గములు ఇనుపగుదియలు మొదలగువానితో నిండియుండునదియునగు నుత్తమరథంబు నారోహించెను. అని, తాత్పర్యము.

స కాంచనవిచిత్రేణ మకుటేన విరాజతా. ౨౭
భూషణైశ్చ బభౌ మేరుః కిరణైరివ భాసయన్

టీక॥ సః=ఆయతికాయుఁడు; విరాజతా=ప్రకాశించుచున్న; కాంచనవిచిత్రేణ=బంగారముచేవిచిత్రమైన; మకుటేన=కిరీటముచేతను; భూషణైశ్చ=సొమ్ములచేతను; కిరణైః=కిరణములచేత; భాసయన్=ప్రకాశించుచున్న; మేరురివ=మేరుపర్వతమువలె; బభౌ=ప్రకాశించెను.

ఆయతికాయుఁడు, దేదీప్యమానంబగుబంగారుకిరీటంబుచేతను భూషణంబులచేతను, కిరణంబులచేఁ బ్రకాశించుచున్న మేరుపర్వతంబుకైవడిఁ జెలఁగెను.

అని, తాత్పర్యము.

స రరాజ రథే తస్మిన్ రాజసూను ర్మహాబలః. ౨౮
వృతో నైరృతశార్దూలై ర్వజ్రపాణి రివామరైః

టీక॥ రాజసూనుః=రాక్షసరాజుఁడైనరావణునికొడుకైన; మహాబలః=అధికమైనబలముగల; సః=ఆయతికాయుఁడు; అమరైః=దేవతలచేత; వజ్రపాణిరివ=ఇంద్రుఁడువలె; నైరృతశార్దూలైః=రాక్షసశ్రేష్ఠులచేత; వృ

తః=మట్టబడినవాఁడై; తస్మిన్=ఆ; ర థే=రథమునందు; రరాజ= ప్రకాశించెను.

మహాబలశాలియగు రాక్షసరాజ పుత్రుండాయతికాయుఁడు, దేవతలచే దేవేంద్రుండుంబోలె, రాక్షసవీరులచేఁ బరివేష్టితుండై, ఆరథంబునఁ ద్రికాశించుచుండెను.

అని, తాత్పర్యము.

హయ ముచ్చై శ్శ్రవః ప్రఖ్యం శ్వేతం కనక భూషణమ్. ౭౯
మనోజవం మహాకాయ మారురోహ నరాంతకః

టీక॥ నరాంతకః= నరాంతకుఁడు; ఉచ్చైశ్శ్రవఃప్రఖ్యం= ఉచ్చైశ్శ్రవస్సుతోఁ సమానమయినదియు; శ్వేతం=తెల్లనిదియు; కనకభూషణం=బంగారుసొమ్ములుగలదియు; మనోజవం=మనసునవంటి వేగముగలదియు; మహాకాయం=పెద్దశరీరముగలదియునగు; హయం=గుఱ్ఱమును; ఆరురోహ=ఎక్కెను.

నరాంతకుండు, ఉచ్చైశ్శ్రవస్సుతో సమానమయినదియు కాంచన భూషణంబులచే నలంకృతంబును మనోవేగంబును మహాకాయంబునగు శ్వేతాశ్వంబునారోహించెను.

అని, తాత్పర్యము.

గృహీత్వా ప్రాసముల్కాభం విరరాజ నరాంతకః. ౮౦
శక్తి మాదాయ తేజస్వీ గుహం శిఖిగతో యథా

టీక॥ నరాంతకః=నరాంతకుఁడు; ఉల్కాభం = కొఱవిదయ్యముకొఱకాంతివంటి కాంతిగల; ప్రాసం = ఈఁటెను; గృహీత్వా=పట్టుకొని; శక్తిం= శక్తియనునాయుధమును; ఆదాయ= గ్రహించి; శిఖిగతః=నెమిలినెక్కిన; గుహఇవ= కుమారస్వామివలె; విరరాజ=ప్రకాశించెను.

నరాంతకుండు, అగ్నికణుండైకొఱవివంటిప్రాసమును గ్రహించి, నెమిలిమీఁదశక్తిధరుండైయుండుకుమారస్వామివలెఁ బ్రకాశించెను.

అని, తాత్పర్యము.

దేవాంతక స్సమాదాయ పరిఘం వజ్రభూషణమ్. ౮౧

పరిగృహ్య గిరిం దోర్భ్యాం వపుర్విష్ణో ర్విడంబయన్

టీక॥దేవాంతకః=దేవాంతకుఁడు; వజ్రభూషణం=వజ్రమయమయిన అలంకారముగల; పరిఘం=ఇనుపగుదియను; దోర్భ్యాం=చేతులచేత; సమాదాయ=గ్రహించి; గిరిం=పర్వతమును; పరిగృహ్య=పట్టుకొని; స్థితస్య (అధ్యాహృతము)=ఉన్న; విష్ణోః= విష్ణుదేవునియొక్క; వపుః=దేహమును; విడంబయన్=అనుకరించుచు; విరరాజ (అధ్యాహృతము)=ప్రకాశించెను.

దేవాంతకుఁడు, వజ్రములచేనలంకృతమయిన పరిఘమును జేతులంబట్టుకొని, సముద్రమథనమప్పుడు మందరపర్వతమును వహించియుండు విష్ణుదేవునికరణిఁ బ్రకాశించెను. అని, తాత్పర్యము.

మహాపార్శ్వో మహాకాయో గదా మాదాయ వీర్యవాన్. ౩౨
విరరాజ గదాపాణిః కుబేర ఇవ సంయుగే

టీక॥మహాకాయః=పెద్దశరీరముగలవాఁడును; వీర్యవాన్=అధికమయినపరాక్రమము గలవాఁడునగు; మహాపార్శ్వః=మహాపార్శ్వుఁడు; గదాం=గదను; ఆదాయ=గ్రహించి; సంయుగే=యుద్ధమునందు; గదాపాణిః= గదచేతంగల; కుబేరఇవ=కుబేరుఁడువలె; విరరాజ=ప్రకాశించెను.

మహాకాయుండును మహాపరాక్రమశాలియునగుమహాపార్శ్వుఁడు, గదచేతంబట్టి, యుద్ధంబునగదాధరుండగు కుబేరునిభంగిఁబ్రకాశించెను.

అని, తాత్పర్యము.

ప్రతస్థిరే మహాత్మానో బలై రప్రతిమై ర్వృతాః. ౩౩
సురాఇవా మరావత్యా బలైరప్రతిమై ర్వృతాః

టీక॥మహాత్మానః= అధికమయినబలముగలరాక్షసులు; అప్రతిమైః= సరిలేని; బలైః=సైన్యములచే; వృతాః= చుట్టఁబడినవారలై; అమరావత్యాః=అమరావతీపట్టణమునుండి; అప్రతిమైః= సరిలేని; బలైః=సేనలచే; వృతాః=చుట్టఁబ

డినః; సురాఇవ = దేవతలువలె ; ప్రతస్థిరే = బయలుదేరిరి.

దేవతలు గొప్పసేనలతోఁ గూడియమరావతినుండి తరలునట్లు, మహాబలశాలులగు నా రాక్షసవీరులు, గొప్పసేనలం గూడి లంకాపురంబుననుండి వెడలిరి.

అని, తాత్పర్యము.

తతో గజైశ్చ తురంగైశ్చ రథైశ్చాంబుదనిస్స్వనైః. ౩౪
అనుజగ్ముర్మహాత్మానో రాక్షసాః ప్రవరాయుధాః

టీక॥ తతః = అమ్మహోదరాదులను; మహాత్మానః = అధికమయినబలము గలవారలును; ప్రవరాయుధాః = శ్రేష్ఠములయిన యాయుధములు గలవారలునగు; రాక్షసాః = రాక్షసులు; గజైశ్చ = ఏనుంగులచేతను; తురంగైశ్చ = గుఱ్ఱములచేతను; అంబుదనిస్స్వనైః = మేఘములయొక్క ధ్వనులవంటి ధ్వనులుగల; రథైశ్చ = రథములచేతను ; అనుజగ్ముః = వెంబడించిరి.

మహాబలశాలులగు రాక్షసులు ఉత్తమాయుధములం దాల్చి, కొందఱు గజంబులను గొందఱశ్వంబులను గొందఱు మేఘగర్జనమువంటిధ్వనిగల రథంబులను నారోహించి, యమ్మహోదరాదుల వెంబడించినడచిరి.

అని, తాత్పర్యము.

తే విరేజుర్మహాత్మానః కుమారాస్సూర్యవర్చసః. ౩౫
కిరీటినశ్శ్రియా జుష్టా గ్రహాదీప్తా ఇవాంబరే

టీక॥ మహాత్మానః = అధికమయిన బలముగలవారలును; సూర్యవర్చసః = సూర్యునియొక్క కాంతివంటికాంతిగల వారలును; కిరీటినః = కిరీటము గలవారలును; శ్రియా = కాంతితోఁ; జుష్టాః = కూడినవారలునగు; తే = ఆ; కుమారాః = కుమారులు; అంబరే = ఆకాశమునందు; దీప్తాః = ప్రకాశించుచున్న; గ్రహాఇవ = గ్రహములవలె ; విరేజుః = ప్రకాశించిరి.

మహాబలశాలులును సూర్యునితోడం బోలెవర్చస్సుగలవారలును కాంతిమంతులునగు నా రాక్షసకుమారులు, ఆకాశంబున వెలుంగుచుండు గ్రహంబులవలె

దిరి - తేజరిల్లుచుండిరి. అని, తాత్పర్యము.

ప్రగృహీతా బభౌ తేషాం శస్త్రాణా మావళి స్సితా. ౩౬
శారదాభ్ర ప్రతీకాశా హంసావళి రివాంబరే

టీక॥ తేషాం = ఆరాక్షసులయొక్క; ప్రగృహీతా = పట్టుకొనఁబడిన; సితా = తెల్లనదియు; శారదాభ్రప్రతీకాశా = శరదృతువునందలి మేఘముతో సమానమయినదియునగు; శస్త్రాణాం = ఆయుధములయొక్క; ఆవళిః = పఙ్క్తి; అంబరే = ఆకాశమునందు; హంసావళిరివ = హంసపక్షులపఙ్క్తివలె; బభౌ = ప్రకాశించెను.

శారదమేఘంబులకైవడి ధవళంబుగానుండు నారాక్షసుల యాయుధపఙ్క్తి యాకాశంబునందిరిసహంసపక్షులపఙ్క్తివలెఁ బ్రకాశించినది.

అని, తాత్పర్యము.

మరణంవాపి నిశ్చిత్య శత్రూణాంవా పరాజయమ్. ౩౭

టీక॥ తే (అధ్యాహృతము) = ఆరాక్షసులు; మరణంవాపి = చావునుగాని; శత్రూణాం = శత్రువులయొక్క; పరాజయంవా = అపజయమునుగాని; నిశ్చిత్య = నిశ్చయించి; జగ్ముః (అధ్యాహృతము) = పోయిరి.

ఆరాక్షసులు, "శత్రువులనైనను జయింపవలెను, లేక యుద్ధంబున మరణంబునైనఁ బొందవలెను" అని, నిశ్చయించి, పోయిరి. అని, తాత్పర్యము.

ఇతి కృత్వా మతింవీరా నిర్జగ్ము స్సంయుగార్థినః

టీక॥ వీరాః = వీరులగు రాక్షసులు; ఇతి = ఇట్లు; మతిం = బుద్ధిని; కృత్వా = చేసి; సంయుగార్థినః = యుద్ధము గోరువారలై; నిర్జగ్ముః = పోయిరి.

పరాక్రమవంతులగు నారాక్షసులు, ఈప్రకారము నిశ్చయించి, యుద్ధార్థులయి వెడలిపోయిరి.

అని, తాత్పర్యము.

జగర్జుశ్చ ప్రణేదుశ్చ చిక్షిపుశ్చాపి సాయకాన్. ౩౮

జగృహుశ్చాపి తే వీరా నిర్యాంతో యుద్ధదుర్మదాః

టీక॥ వీరాః= పరాక్రమశాలులును; యుద్ధదుర్మదాః= యుద్ధమువిషయమయియధికమయినమదముగల వారలునగు; తే= ఆరాక్షసులు; నిర్యాంతః= వెడలుచు; జగర్జుశ్చ= మేఘమువలెనఱచిరి. ప్రణేదుశ్చ=సింహనాదములుచేసిరి. చిక్షిపుశ్చాపి=ఆక్షేపించిరి. సాయకాన్= బాణములను; జగృహుశ్చాపి=గ్రహించిరియు.

పరాక్రమశాలులును యుద్ధదుర్మదులునగునారాక్షసులు యుద్ధభూమికిం బోవుచు, గర్జించిరి సింహనాదములు గావించిరి, శత్రువులనుగుఱించి యాక్షేపవచనంబులాడిరి, బాణంబులం బట్టిరి. అని, తాత్పర్యము.

క్ష్వేళితాస్ఫోటనైశ్చైవ చచాల చ వసుంధరా. ౩౯
రక్షసాం సింహనాదైశ్చ ప్రస్ఫోటేవ తదాంబరమ్

టీక॥ తదా=అప్పుడు; రక్షసాం=రాక్షసులయొక్క; క్ష్వేళితాస్ఫోటనైః=అఱపులయొక్కయు భుజములతట్టుటలయొక్కయుధ్వనులచేత; వసుంధరా=భూమి; చచాల చ= చలించెను. సింహనాదైః=సింహనాదములచేత; అంబరం=ఆకాశము; ప్రస్ఫోటేవ చ= పగిలినట్లుండెను.

అప్పుడు, ఆరాక్షసులయఱపులచేతను భుజాస్ఫాలనధ్వనులచేతను భూమి చలనంబునొందెను; వారలసింహనాదంబులచే నాకాశంబు పగులునట్లుండెను. అని, తాత్పర్యము.

తేఽభినిష్క్రమ్య ముదితా రాక్షసేంద్రా మహాబలాః. ౪౦
దదృశుర్వానరానీకం సముద్యతశిలానగమ్

టీక॥ మహాబలాః=అధికమయిన బలముగల; తే=ఆ; రాక్షసేంద్రాః=రాక్షసశ్రేష్ఠులు; ముదితాః=సంతోషించినవారలై; అభినిష్క్రమ్య=పోయి; సముద్యతశిలానగం= ఎత్తంబడినఱాళ్ళును వృక్షములునుగల; వానరానీకం=వానరసేనను; దదృశుః=చూచిరి.

మహాబలశాలులగు నారాక్షసవీరు

సర్గ

లు, అట్లు పరమసంతోషంబున యుద్ధోత్సాహంబు గడలుకొనం బోయి, పెనుతాళ్లను వృక్షంబులను బట్టుకొని యుద్ధసన్నద్ధంబై యున్న వానరసైన్యముం జూచిరి; అని, తాత్పర్యము.

హరయోపి మహాత్మానో దదృశు ర్నైరృతం బలమ్. ౪౧
హస్త్యశ్వరథసంబాధం కింకిణీశతనాదితమ్
నీలజీమూతసంకాశం సముద్యతమహాయుధమ్. ౪౨
దీప్తానలరవిప్రఖ్యై స్సర్వతో నైరృతై ర్వృతమ్

టీక॥ మహాత్మానః= అధికమయిన బలముగల; హరయోపి= వానరులును; హస్త్యశ్వరథసంబాధం= ఏనుంగుల చేతను గుఱ్ఱముల చేతను రథముల చేతను నిండినదియు; కింకిణీశతనాదితం = చిఱుగంటల నూఱుల చేత ధ్వనింపఁ జేయఁబడినదియు; నీలజీమూతసంకాశం= నల్లని మేఘముతో సమానమయినదియు; సముద్యతమహాయుధం= ఎత్తఁబడిన గొప్ప యాయుధములు గలదియు; సర్వతః= అంతటను; దీప్తానలరవిప్రఖ్యైః= మండుచున్న నిప్పుతోను సూర్యునితోను సమానులయిన; నైరృతైః= రాక్షసుల చేత; వృతం= చుట్టఁబడినదియు నగు; నైరృతం= రాక్షససంబంధియయిన; బలం= సైన్యమును, దదృశుః= చూచిరి.

మహావీరులగు వానరులును, గజాశ్వరథసంకీర్ణంబును ధ్వజంబులందలి చిఱుగంటలచే మ్రోఁగుచున్నదియు మహాయుధములు ధరించి యంతటను మండుచున్న యగ్నిహోత్రముతోను సూర్యునితోను సమానులయిన రాక్షసవీరులతోఁ గూడి నల్లని మేఘంబువలె వచ్చుచున్నదియునగు నా రాక్షససైన్యమును జూచిరి. అని, తాత్పర్యము.

త ద్దృష్ట్వా బల మాయాంతం లబ్ధలక్షాః ప్లవంగమాః. ౪౩
సముద్యతమహాశైలా స్సంప్రణేదు ర్మహాబలాః

టీక॥ మహాబలాః= అధికమయిన బలముగల; ప్లవంగమాః= వానరులు; ఆయాంతం= వచ్చుచున్న; తత్= ఆ; బలం= రాక్షససేనను; దృష్ట్వా= చూచి; ల

బ్ధలక్షాః=పొందఁబడిన యవకాశముగలవారలై; సముద్యతమహాశైలాః=ఎత్తఁబడినపెద్దకొండలుగలవారలై; సంప్రణేదుః=అఱచిరి.

మహాబలశాలులగునవ్వానరులు, వద్ధ్యుచున్నయారాక్షససేనంజూచి, తమపరాక్రమంబుఁజూపుటకవకాశముదొరకినదనిసంతుష్టులయి, మహాశైలంబులంగొని,సింహనాదంబులుచేసిరి.

అని, తాత్పర్యము.

అమృష్యమాణా రక్షాంసి ప్రతి నర్దంతి వానరాః. ౪౪

టీక॥వానరాః=వానరులు;అమృష్యమాణాః=ఓర్వలేనివారలయి; రక్షాంసిప్రతి=రాక్షసులనుగూర్చి ; నర్దంతి=అఱచుచుండిరి.

వానరులు, రాక్షసులంజూచి తాళఁజాలక,గర్జించుచుండిరి.

అని, తాత్పర్యము.

తత స్సముద్ఘుష్టరవం నిశమ్య
రక్షోగణా వానరయూథపానామ్
అమృష్యమాణాః పరహర్ష ముగ్రం
మహాబలా భీమతరం వినేదుః. ౪౫

టీక॥తతః=అంత; మహాబలాః=అధికమయినబలముగల ; రక్షోగణాః=రాక్షససమూహములు; వానరయూథపానాం=వానరవీరులయొక్క ; సముద్ఘుష్టరవం=సింహనాదధ్వనిని;నిశమ్య=విని;ఉగ్రం=భయంకరమయిన; పరహర్షం=శత్రువులసంతోషమును; అమృష్యమాణాః = ఓర్వనివారై ; భీమతరం=భయంకరముగా; వినేదుః=అఱచిరి.

అంత, మహాపరాక్రమశాలులగు నారాక్షసులు,వానరవీరులసింహనాదధ్వనినివినివారిసంతోషమునసహింపంజాలక, మఱియుభయంకరముగాగర్జించిరి.అని, తాత్పర్యము.

తే రాక్షసబలం ఘోరం ప్రవిశ్య హరియూథపాః

విచేరు రుద్యతై శ్శైలై ర్నగా శ్శిఖరిణో యథా. ౪౮

టీక॥ తే=ఆ; హరియూథపాః=వానరయూథపులు; ఘోరం= భయంకరమయిన; రాక్షసబలం = రాక్షససైన్యమును; ప్రవిశ్య=చొచ్చి; ఉద్యతైః=పట్టంబడిన; శైలైః=పర్వతముల చేత ; శిఖరిణః=శిఖరములుగల; నగాయథా= పర్వతములువలె; విచేరుః= విహరించిరి.

ఆవానరవీరులు, భయంకరాకారంబగు రాక్షససేనం బ్రవేశించి, పర్వతంబులఁబట్టుకొనియుండుటచే, శిఖరంబులతోనొప్పుచున్న పర్వతంబులకరణిఁ బ్రకాశించిరి. అని, తాత్పర్యము.

కేచి దాకాశ మావిశ్య కేచి దుర్వ్యాం ప్లవంగమాః
రక్షస్సైన్యేషు సంక్రుద్ధా శ్చేరు ర్ద్రుమశిలాయుధాః. ౪౯
ద్రుమాంశ్చ విపులస్కంధాన్ గృహ్య వానరపుంగవాః

టీక॥ ద్రుమశిలాయుధాః=చెట్లును వృక్షములును ఆయుధములు గాఁగలవా; వానరపుంగవాః= వానరోత్తములయిన; ప్లవంగమాః=వానరులు; విపులస్కంధాన్=విశాలములయిన బోదెలుగల; ద్రుమాన్=వృక్షములును; గృహ్యాచ(గృహీత్వాచ)=గ్రహించియు ; సంక్రుద్ధాః= మిక్కిలియుఁ గోపించినవారలయి; కేచిత్=కొందఱు; ఆకాశం=ఆకాశమును; ఆవిశ్య=ప్రవేశించి; కేచిత్= కొందఱు ; ఉర్వ్యాం=భూమియందును; రక్షస్సైన్యేషు= రాక్షససైన్యములయందు; చేరుః=తిరిగిరి.

తాళ్ళను వృక్షములను ఆయుధములుగాఁగొని యుద్ధంబు గావించునట్టియావానరులు , పెద్దపెద్దవృక్షంబులను గ్రహించి , పరమక్రుద్ధులయి, కొందఱాకాశంబు నొందియు కొందఱు భూమిపైనుండియు , రాక్షససైన్యంబులవిహరించిరి.

అని, తాత్పర్యము.

త ద్యుద్ధ మభవ ద్ఘోరం రక్షోవానరసంకులమ్. ౫౦

టీక॥ రక్షోవానరసంకులం= రాక్షసులచేతను వానరులచేతనునిండిన ; త

తే=ఆ; యుద్ధం=యుద్ధము; ఘోరం=భయంకరము; అభవత్=అయెను.

అప్పుడు, రాక్షసులకును వానరులకును యుద్ధము భయంకరముగాజరిగెను. అని, తాత్పర్యము.

తే పాదపశిలాశైలై శ్చక్రు ర్వృష్టి మనూపమామ్
బాణౌఘై ర్వార్యమాణాశ్చ హరయో భీమవిక్రమాః. ౪౯

టీక॥ భీమవిక్రమాః= భయంకరమయినపరాక్రమముగల; తే=ఆ; హరయః=వానరులు; బాణౌఘైః= బాణసమూహములచేత; వార్యమాణాశ్చ= అడ్డగింపఁబడుచున్నవారలయ్యు; పాదపశిలాశైలైః=వృక్షములచేతను ఱాళ్ళచేతను పర్వతములచేతను; అనూపమాం=సరిలేని; వృష్టిం=వర్షమును; చక్రుః=చేసిరి.

భయంకరపరాక్రమశాలులగు నా వానరులు, రాక్షసులు ప్రయోగించు బాణసమూహములచే నెంతయువారింపఁబడియునిలువక, రాక్షసులపై, వృక్షంబులను ఱాళ్లను బర్వతంబులను అసదృశముగాఁగురిపించిరి.

అని, తాత్పర్యము.

సింహనాదాన్ వినేదుశ్చ రణే వానరరాక్షసాః

టీక॥ వానరరాక్షసాః=వానరులును రాక్షసులును; రణే = యుద్ధమునందు; సింహనాదాన్=సింహనాదములను; వినేదుశ్చ = అఱచిరియు, చేసిరియు ననుట.

వానరులంరాక్షసులును, యుద్ధోత్సాహంబుగదుర, యుద్ధంబునందు సింహనాదంబులం గావించిరి.

అని, తాత్పర్యము.

శిలాభి శ్చూర్ణయామాసు ర్యాతుధానాన్ ప్లవంగమాః. ౫౦

టీక॥ ప్లవంగమాః=వానరులు; యాతుధానాన్=రాక్షసులను; శిలాభిః=ఱాలచేత; చూర్ణయామాసుః= చూర్ణముగావించిరి.

వానరులు, రాక్షసులను తాలచే మోది,చూర్ణముగావించిరి.

అని, తాత్పర్యము.

నిజఘ్ను స్సంయుగే క్రుద్ధాః కవచాభరణావృతాన్
కేచి ద్రథ గతాన్ వీరాన్ గజవాజి గతానపి. ౫౦
నిజఘ్ను స్సహసా ప్లుత్య యాతుధానాన్ ప్లవంగమాః

టీక॥ కేచిత్=కొందఱు; సంయుగే=యుద్ధమునందు;క్రుద్ధాః=కోపించినవారలయి; కవచాభరణావృతాన్=కవచముల చేతను ఆభరణముల చేతను కప్పఁబడినవారలగు;రథగతాన్= రథమునొందిన;వీరాన్= పరాక్రమశాలులను;గజవాజిగతానపి = ఏనుంగులను గుఱ్ఱంబులనుబొందినవారలనుగూడ; నిజఘ్నుః=వధించిరి. ప్లవంగమాః=వానరులు;సహసా=వేగమున; ఆప్లుత్య=ఎగిరి; యాతుధానాన్=రాక్షసులను; నిజఘ్నుః=వధించిరి.

కొందఱువానరులుయుద్ధంబునసంక్రుద్ధులయి,పైకెగిరి, రథంబులను గుఱ్ఱంబులను ఏనుంగులను ఆరోహించి యున్నకవచంబులఁదొడిగినవారలునుఆభరణాలంకృతులునగు పరాక్రమ వంతులయినరాక్షసులంజంపిరి.

అని, తాత్పర్యము.

శైలశృంగాచితాంగాశ్చ ముష్టిభి ర్వాంతలోచనాః. ౫౧
చేరుః పేతుశ్చ నేదుశ్చ తత్ర రాక్షసపుంగవాః

టీక॥తత్ర=ఆయుద్ధంబునందు; రాక్షసపుంగవాః=రాక్షసశ్రేష్ఠులు; శైలశృంగాచితాంగాశ్చ= పర్వతశిఖరములచేతవ్యాపింపఁబడినదేహముగలవారలునై;ముష్టిభిః=పిడికిళ్ల చేత;వాంతలోచనాః= క్రక్కఁబడినకండ్లుగలవారలయి;చేరుః=తిరిగిరి.పేతుః=పడిరి. నేదుశ్చ=అఱచిరియు.

ఆయుద్ధంబునరాక్షసోత్తములు, పడఁబడియుండు పర్వతశిఖరములతోఁగూడిన దేహములుగలవారలయి,పిడికిటిపోటులచే బైటికివెడలివచ్చిన కండ్లతోఁ,దిరుగుచు,నేలంబడి,యఱచిరి.

అని, తాత్పర్యము.

రాక్షసాశ్చ శరై స్తీక్ష్ణై ర్బిభిదుః కపికుంజరాన్. ౪౩
శూలముద్గరఖడ్గైశ్చ జఘ్నుః ప్రాసైశ్చ శక్తిభిః

టీక॥ రాక్షసాశ్చ=రాక్షసులును; తీక్ష్ణైః=కఱకులయిన; శరైః= బాణముల చేత; కపికుంజరాన్=వానరశ్రేష్ఠులను; బిభిదుః=భేదించిరి. శూలముద్గరహస్తైశ్చ= శూలముల చేతను ఇనుపగుదియల చేతను కత్తుల చేతను; ప్రాసైశ్చ=ఈటెల చేతను; శక్తిభిః= శక్తుల చేతను; జఘ్నుః=వధించిరి.

రాక్షసులును కఱకు బాణంబులను శూలంబులను ముద్గరంబులను ఖడ్గంబులను ప్రాసంబులను శక్తులను, వానరోత్తములవధించిరి. అని, తాత్పర్యము.

అన్యోన్యం పాతయామాసుః పరస్పరజయైషిణః. ౪౪
రిపుశోణితదిగ్ధాంగా స్తత్ర వానరరాక్షసాః

టీక॥ తత్ర=ఆయుద్ధమునందు; వానరరాక్షసాః = వానరులును రాక్షసులును; పరస్పరజయైషిణః= ఒండొరులజయించుటను గోరువారలయి; రిపుశోణితదిగ్ధాంగాః = శత్రువులనెత్తురుచేఁ బూయఁబడిన దేహముగలవారలయి; అన్యోన్యం=ఒండొరులను; పాతయామాసుః=పడఁద్రోసిరి.

ఆయుద్ధమునందు, వానరులును రాక్షసులును, ఒకరినొకరు జయింపఁగోరి, దేహమంతయు, శత్రువుల నెత్తుటం దడిసి, యొండొరులం గొట్టుకొనిరి.

అని, తాత్పర్యము.

తత శ్శైలైశ్చ ఖడ్గైశ్చ విసృష్టై ర్హరిరాక్షసైః. ౪౫
ముహూర్తేనావృతా భూమి రభవ చ్ఛోణితాప్లుతా

టీక॥ తతః=అంత; ముహూర్తేన=రెండుగడియల చేత; భూమిః=నేల; హరిరాక్షసైః=వానరుల చేతను రాక్షసుల చేతను; విసృష్టైః=విడువఁబడిన; శైలైశ్చ=పర్వతముల చేతను; ఖడ్గైశ్చ=కత్తుల చేతను; ఆవృతా= కప్పఁబడినదియు; శోణితాప్లుతా = నెత్తురుచేఁ దడిసినదియు; అభవత్=

అయెను.

అంత, మహాభయంకరమాత్రంబున, నాయుద్ధభూమియంతయు, వానరరాక్షసులు ఒకరిపైనొకరు ప్రయోగించుకొనిన పర్వతంబులచేతను శస్త్రలచేతనునిండి, నెత్తురువెల్లువలయ్యెను.

అని, తాత్పర్యము.

వికీర్ణపర్వతాకారై రక్షోభి రరిమర్దనైః. ౨౬
ఆసీ ద్వసుమతీ పూర్ణా తదా యుద్ధమదాన్వితైః

టీక॥ తదా = అప్పుడు; వసుమతీ = భూమి; వికీర్ణపర్వతాకారైః = వెదచల్లఁబడినపర్వతంబుల యాకారంబువంటి యాకారముగలవారలును; అరిమర్దనైః = శత్రువుల మర్దించువారలును; యుద్ధమదాన్వితైః = యుద్ధగర్వముతోఁగూడినవారలునగు; రక్షోభిః = రాక్షసులచే; పూర్ణా = నిండినది; ఆసీత్ = అయ్యెను.

అప్పుడు, యుద్ధభూమియంతయుఁ, బర్వతాకారులును శత్రుమర్దనులును యుద్ధగర్వితులునగు రాక్షసుల కళేబరంబులచేనిండినది. అని, తాత్పర్యము.

ఆక్షిప్తాః క్షిప్యమాణాశ్చ భగ్నశూలాశ్చ వానరైః. ౨౭
పున రంగై స్తథా చక్రు రాసన్నా యుద్ధ మద్భుతమ్

టీక॥ రాక్షసాః (అధ్యాహృతము) = రాక్షసులు; వానరైః = వానరులచేత; ఆక్షిప్తాః = ఎత్తివేయఁబడినవారలై; క్షిప్యమాణాశ్చ = ఎత్తివేయఁబడుచున్నవారలునయి; భగ్నశూలాశ్చ = విఱువఁబడినశూలములుగలవారలై; పునః = మఱల; తథా = అట్లు; ఆసన్నాః = సమీపించినవారలై; అద్భుతం = ఆశ్చర్యముగా; అంగైః = అవయవములచేత; యుద్ధం = పోరును; చక్రుః = చేసిరి.

వానరులు, రాక్షసులను, పైకెత్తిపడవేయుచు, శూలాద్యాయుధంబులను విఱిచిచీకాకుపఱచినను, రాక్షసులు, ఓడక, వానరులమీఁదికిఁబోయి, చూపరులకాశ్చర్యముగలుగునట్లు, కాళ్ళంజేతులఁ బోరుగావించిరి.

అని, తాత్పర్యము.

వానరాన్ వానరైరేవ జఘ్నుస్తే రజనీచరాః. ౫౮
రాక్షసాన్ రాక్షసైరేవ జఘ్నుస్తే వానరా అపి

టీక॥ తే=ఆ; రజనీచరాః= రాక్షసులు; వానరాన్=వానరులను; వానరైరేవ=వానరుల చేతనే; జఘ్నుః=వధించిరి. తే=ఆ; వానరా అపి=వానరులును; రాక్షసాన్=రాక్షసులను; రాక్షసైరేవ=రాక్షసుల చేతనే; జఘ్నుః=వధించిరి.

రాక్షసులు, వానరులతోనే వానరులం గొట్టిరి; వానరులును, రాక్షసులతోనే రాక్షసులం బ్రహరింపుచుండిరి.

అని, తాత్పర్యము.

ఆక్షిప్య చ శిలా స్తేషాం నిజఘ్నూ రాక్షసా హరీన్. ౫౯
తేషాం చా చ్ఛిద్య శస్త్రాణి జఘ్నూ రక్షాంసి వానరాః

టీక॥ రాక్షసాశ్చ=రాక్షసులును; తేషాం=ఆవానరులయొక్క; శిలాః= తాళ్లను; ఆక్షిప్య=పట్టుకొని; హరీన్= వానరులను; నిజఘ్నుః=వధించిరి. వానరాశ్చ=వానరులును, తేషాం= ఆరాక్షసులయొక్క; శస్త్రాణి= ఆయుధములను; ఆచ్ఛిద్య=పట్టుకొని; రక్షాంసి= రాక్షసులను; జఘ్నుః=వధించిరి.

రాక్షసులు, వానరులు ప్రయోగించు శిలలనొడిసిపట్టుకొని వానరులం బ్రహరించి వధించుచుండిరి; వానరులును, రాక్షసుల చేతియాయుధంబులం బెఱికికొని, రాక్షసుల వధించిరి.

అని, తాత్పర్యము.

నిజఘ్ను శ్శైలశూలా స్త్రై ర్బిభిదుశ్చ పరస్పరమ్. ౬౦
సింహనాదా న్వినేదుశ్చ రణే వానరరాక్షసాః

టీక॥ వానరరాక్షసాః=వానరులును రాక్షసులును; రణే = యుద్ధమునందు; శైలశూలాస్త్రైః=పర్వతముల చేతను శూలముల చేతను ఇతరమయిన యాయుధముల చేతను; పరస్పరం=ఒండొరులను; నిజఘ్నుః= కొట్టుకొనిరి. బిభిదుశ్చ=భేదించుకొనిరియు; సింహనాదాన్ = సింహనాదంబులను; వినేదుశ్చ=అఱచిరియు, చేసిరియు ననుట.

వానరులును రాక్షసులును, యుద్ధం

బున, పర్వతంబులచేతను శూలాద్యాయుధంబులచేతను, పరస్పరము దేహంబు భేదిల్లి నెత్తురుగా ఉనట్లు ప్రహరించుకొని, సింహనాదంబులుగావించిరి.

అని, తాత్పర్యము.

భిన్నవర్మతనుత్రాణా రాక్షసా వానరైర్హతాః ౬౧
రుధిరం ప్రస్రుతా స్తత్ర రససార మివద్రుమాః

టీక॥ తత్ర = ఆయుద్ధభూమియందు; రాక్షసాః = రాక్షసులు; వానరైః = వానరులచేత; హతాః = కొట్టఁబడినవారలై; భిన్నవర్మతనుత్రాణాః = నఱుకఁబడిన కవచములను దేహసంరక్షణపదార్థములుగలవారలై; ద్రుమాః = వృక్షములు; రససారమివ = బంకపాలవలె; రుధిరం = నెత్తురును; ప్రస్రుతాః = కాఱిరి.

ఆయుద్ధభూమియందు, రాక్షసులు, వానరులచేఁగొట్టఁబడినవారలును, కవచంబులుపగిలి, కత్తివాటువేయఁబడినవృక్షములు పాలుగాఱునట్లు, నెత్తురుగాఱిరి అని, తాత్పర్యము.

రథేనచ రథంచాపి వారణేనైవ వారణమ్. ౬౨
హయేనచ హయం కేచి న్నిజఘ్ను ర్వానరా రణే

టీక॥ కేచిత్ = కొందఱు; వానరాః = వానరులు; రణే = యుద్ధమునందు; రథేనచ = రథముచేతనె; రథంచాపి = రథమును; వారణేనైవ = ఏనుఁగుచేతనె; వారణం = ఏనుఁగును; హయేనచ = గుఱ్ఱముచేతనె; హయం = గుఱ్ఱమును; నిజఘ్నుః = వధించిరి.

కొందఱువానరులు, యుద్ధంబునందు, రథంబుచేతరథంబును ఏనుఁగుచేతనేనుఁగును గుఱ్ఱంబుచేతగుఱ్ఱంబును, విచిత్రంబుగాఁబ్రహరించిరి.

అని, తాత్పర్యము.

ప్రహృష్టమనస స్సర్వే ప్రగృహీతమనశ్శిలాః. ౬౩
హరయో రాక్షసాన్ జఘ్ను ర్ద్రుమైశ్చ బహుశాఖిభిః

టీక॥ హరయః = వానరులు; సర్వే = అందఱును; ప్రహృష్టమనసః = సంతోష

మునొందినమనస్సుగలవారలై; ప్రగృహీతమనశ్శిలాః= గ్రహింపఁబడినఱాళ్లవంటిమనస్సుగలవారలై; బహుశాఖిభిః= పెక్కుకొమ్మలుగల; ద్రుమైశ్చ= వృక్షములచేతను; రాక్షసాన్= రాక్షసులను; జఘ్నుః= కొట్టిరి.

వానరులందఱును, సంతుష్టహృదయులై, ఱాళ్లవలెస్థిరమయిన మనస్సుగలవారలై, పెక్కుకొమ్మలుగలవృక్షములను శిలలునుంజేకొని, రాక్షసులవధించిరి. అని, తాత్పర్యము.

తద్యుద్ధమభవద్ఘోరం రక్షోవానరసంకులమ్. ౬౪

టీక॥ రక్షోవానరసంకులం= రాక్షసులచేతను వానరులచేతనునిండిన; తత్= ఆ; యుద్ధం= పోరు; ఘోరం= భయంకరము; అభవత్= అయ్యెను.

అప్పుడు, రాక్షసులకును వానరులకును, పోరుభయంకరంబయ్యె. అని, తాత్పర్యము.

క్షురప్రైరర్ధచంద్రైశ్చ భల్లైశ్చ నిశితైశ్శరైః
రాక్షసా వానరేంద్రాణాం చిచ్ఛిదుః పాదపాన్ శిలాః. ౬౫

టీక॥ రాక్షసాః= రాక్షసులు; అర్ధచంద్రైః= అర్ధచంద్రాకారములయిన; క్షురప్రైశ్చ= బాణములచేతను; భల్లైశ్చ= బల్లెములచేతను; నిశితైః= కక్కులయిన; శరైః= బాణములచేతను; వానరేంద్రాణాం= వానరోత్తములయొక్క; పాదపాన్= వృక్షములను; శిలాః= ఱాళ్లను; చిచ్ఛిదుః= నఱికిరి.

రాక్షసులు, అర్ధచంద్రాకారబాణంబులచేతను బల్లెములచేతనుతీక్ష్ణంబులగు నిశితబాణంబులచేతన వానరోత్తములు ప్రయోగించువృక్షంబులను శిలలను ఛేదించిరి. అని, తాత్పర్యము.

వికీర్ణైః పర్వతాగ్రైశ్చ ద్రుమైశ్ఛిన్నైశ్చ సంయుగే
హతైశ్చ కపిరక్షోభిర్దుర్గమా వసుధాఽభవత్. ౬౬

టీక॥ సంయుగే = యుద్ధమునందు; విశీర్ణైః = వెదచల్లఁబడిన; పర్వతాగ్రైశ్చ = పర్వతశిఖరముల చేతను; భిన్నైః = నలుకఁబడిన; ద్రుమైశ్చ = వృక్షముల చేతను; హతైః = చంపఁబడిన; కపిరాక్షసైశ్చ = వానర రాక్షసుల చేతను; వసుధా = భూమి; దుర్గమా = పొందఁగూడనిది; అభవత్ = అయ్యెను.

యుద్ధమునందు, విఱిగిపడిన పర్వతశిఖరంబుల చేతను భిన్నంబులగు వృక్షముల చేతను హతులయిన వానరరాక్షసుల చేతను నిండి, భూమి దుర్గమంబయ్యె. అని, తాత్పర్యము.

తే వానరా గర్వితహృష్టచేష్టా
స్సంగ్రామ మాసాద్య భయం విముచ్య
యుద్ధంతు సర్వే సహ రాక్షసైస్తై
ర్నానాయుధా శ్చక్రు రదీనసత్త్వాః. ౬౭

టీక॥ అదీనసత్త్వాః = తక్కువకాని బలముగల; తే = ఆ; వానరాః = వానరులు; సర్వేతు = అందఱును; గర్వితహృష్టచేష్టాః = గర్వముగలుగునట్లుగాను సంతోషముగలుగునట్లుగాను; సంగ్రామం = యుద్ధమును; ఆసాద్య = పొంది; భయం = భయమును; విముచ్య = విడిచి; నానాయుధాః = నానావిధములైన యాయుధములుగలవారలై; తైః = ఆ; రాక్షసైస్సహ = రాక్షసులతోఁగూడ; యుద్ధం = యుద్ధమును; చక్రుః = చేసిరి.

మహాబలశాలులగు వానరులందఱు, గర్వసంతోషంబులతోఁగూడినవారలయి, యుద్ధభూమినొంది, నిర్భయులయి, రాక్షసుల నానావిధాయుధంబులు పెఱికికొని, వానింగొని, యారాక్షసులతోఁగూడ, యుద్ధంబు గావించిరి. అని, తాత్పర్యము.

తస్మిన్ ప్రవృత్తే తుములే విమర్దే
ప్రహృష్యమాణేషు వలీముఖేషు
నిపాత్యమానేషుచ రాక్షసేషు
మహర్షయో దేవగణాశ్చ నేదుః. ౬౮

టీక॥ తుములే=దొమ్మియయిన; తస్మిన్=ఆ; విమర్దే=యుద్ధము; ప్రవృత్తే=జరుగఁగా; వలీముఖేషు=వానరులు; ప్రహృష్యమాణేషు=సంతోషించుచుండఁగా; రాక్షసేషు చ=రాక్షసులును; నిపాత్యమానేషు=పడవేయఁబడుచుండఁగా; మహర్షయః=మహర్షులును; దేవగణాశ్చ=దేవసమూహములును; నేదుః=అఱచిరి.

ఇట్లు, దొమ్మియుద్ధమునందు, వానరులును సంతోషంబునొందుటయును, రాక్షసులు త్రోయఁబడుటయునుజూచి, మహర్షులును దేవతలును సంతోషంబుననఱచిరి. అని, తాత్పర్యము.

తతో హయం మారుతతుల్యవేగ
మారుహ్య శక్తిం నిశితాం ప్రగృహ్య
నరాంతకో వానర రాజసైన్యం
మహార్ణవం మీన ఇవావివేశ. ౬౯

టీక॥ తతః=అంత; నరాంతకః=నరాంతకుఁడు; మారుతతుల్యవేగం=వాయువుతో సమానమయిన వేగముగల; హయం=గుఱ్ఱమును; ఆరుహ్య=ఎక్కి; నిశితాం=తీక్ష్ణమయిన; శక్తిం=శక్తియను సాయుధమును; ప్రగృహ్య=పట్టుకొని; వానరరాజసైన్యం=వానరప్రభుఁడైన సుగ్రీవునిసైన్యమును; మహార్ణవం=మహాసముద్రమును; మీనఇవ=మత్స్యమువలె; ఆవివేశ=ప్రవేశించెను.

అంత, నరాంతకుండు, వాయువేగంబగుగుఱ్ఱమునారోహించి, తీక్ష్ణంబగుశక్తిం గొని, మహాసముద్రంబును మత్స్యంబుప్రవేశించునట్లు, వానరసైన్యమునుబ్రవేశించెను.

అని, తాత్పర్యము.

స వానరాన్ సప్తశతాని వీరః
ప్రాసేన దీప్తేన వినిర్బిభేద
ఏకః క్షణేనేంద్ర రిపుర్మహాత్మా
జఘాన సైన్యం హరిపుంగవానాం. ౭౦

టీక॥వీరః= పరాక్రమశాలియగు; సః=ఆనరాంతకుఁడు; దీప్తేన=ప్రకాశించుచున్న; ప్రాసేన=ఈటెచేత;వానరాః=వానరులను; సప్తశతాని=ఏడునూఱులను; వినిర్బిభేద=భేదించెను. మహాత్మా = అధికమయినబలముగల; ఇంద్రరిపుః = ఇంద్రశత్రువగునరాంతకుఁడు;ఏకః=ఒక్కఁడు; క్షణేన=క్షణముచేత;హరిపుంగవానాం=వానరశ్రేష్ఠులయొక్క; సైన్యం=సేనను; జఘాన=వధించెను.

పరాక్రమవంతుఁడగు నానరాంతకుఁడు,దీప్తంబగుశక్తిచేనేడువందలవానరులనువధించెను; అట్లు,మహాబలుండగు నానరాంతకుండొక్కండు, క్షణమాత్రంబునవానరసైన్యంబునుగొట్టి చీకాకుపఱిచెను.అని, తాత్పర్యము.

దదృశుశ్చ మహాత్మానం హయపృష్ఠే ప్రతిష్ఠితమ్
చరంతం హరిసైన్యేషు విద్యాధర మహర్షయః. ౭౧

టీక॥విద్యాధరమహర్షయః = విద్యాధరులును మహర్షులును; హయపృష్ఠే = గుఱ్ఱమువీపునందు; ప్రతిష్ఠితం= ఉన్నవాఁడును; హరిసైన్యేషు= వానరసైన్యములయందు; చరంతం=తిరుగుచున్నవాఁడునగు; మహాత్మానం= అధికమయిన బలముగలనరాంతకుని; దదృశుశ్చ=చూచిరియు.

విద్యాధరులుమహర్షులున్నుగుఱ్ఱంబుపైఁగూర్చుండి, వానరసైన్యంబుల విహరించుచున్నమహాబలుండగునరాంతకుంజూచిరి.

అని, తాత్పర్యము.

స తస్య దదృశే మార్గో మాంసశోణిత కర్దమః
పతితైః పర్వతాకారై ర్వానరై రభిసంవృతః. ౭౨

టీక॥తస్య=ఆనరాంతకునియొక్క; సః=ఆ; మార్గః=మార్గము;మాంసశోణితకర్దమః= మాంసముచేతను నెత్తురుచేతను బురదగలదియై; పతితైః=పడిన; పర్వతాకారైః= పర్వతముయొక్కయాకారమువంటియాకార

ముగల; వానరైః=వానరులచేత; అభిసంవృతః=కప్పఁబడినదై; దదృశే=చూడఁబడెను.

ఆనరాంతకునిమార్గము, మాంసశోణితమయంబై చచ్చి నేలంబడియుండు పర్వతాకారులగు వానరుల కళేబరంబుల చేభయంకరంబై చూడనొప్పెను.

అని, తాత్పర్యము.

యావ ద్విక్రమితుం బుద్ధిం చక్రుః ప్లవగపుంగవాః
తావ దేతా నతిక్రమ్య నిర్బిభేద నరాంతకః. ౨౩

టీక॥ యావత్=ఎంతలోపల; ప్లవగపుంగవాః = వానరశ్రేష్ఠులు; విక్రమితుం=పరాక్రమించుటకు; బుద్ధిం=తలంపును; చక్రుః=చేసిరో; తావత్=అంతలోపల; నరాంతకః=నరాంతకుఁడు; ఏతాన్=ఈవానరులను; అతిక్రమ్య=అతిక్రమించి; నిర్బిభేద=భేదించెను.

ఈ వానరోత్తములు, పరాక్రమింప దలంచినంతలోనే, నరాంతకుండు దానిం దెలిసి, వారలు ప్రయత్నించుటకు మున్నె వారల వధింపుచుండెను.

అని, తాత్పర్యము.

జ్వలంతం ప్రాస ముద్యమ్య సంగ్రామాగ్రే నరాంతకః
దదాహ హరిసైన్యాని వనానీవ విభావసుః. ౨౪

టీక॥ నరాంతకః=నరాంతకుఁడు; సంగ్రామాగ్రే= యుద్ధాగ్రమునందు; జ్వలంతం=మండుచున్న; ప్రాసం=ఈటెను; ఉద్యమ్య=ఎత్తి; విభావసుః=అగ్నిః; వనానివ=అడవులనువలె; హరిసైన్యాని=వానరసైన్యములను; దదాహ=దహించెను.

నరాంతకుఁడు, యుద్ధమధ్యంబున మండుచున్నట్లున్న ప్రాసంబుంబట్టుకొని దావానలంబు వనంబుల దహించునట్లు, వానరసైన్యంబులను దహించెను.

అని, తాత్పర్యము.

యావ దుత్పాటయామాసు ర్వృక్షాన్ శైలాన్ వనౌకసః
తావ త్ప్రాస హతాః పేతు ర్వజ్రకృత్తా ఇవాచలాః. ౨౫

టీక॥ యావత్=ఎంతలోపల; వనౌకసః=వానరులు; వృక్షాన్= చెట్లను; శైలాన్=పర్వతములను; ఉత్పాటయామాసుః=పెఱికిరో; తావత్= అంతలో; ప్రాసహతాః=ఈఁటెచేఁగొట్టఁబడినవారలై; వజ్రకృత్తాః=వజ్రములచేభేదింపఁబడిన; అచలాఇవ=పర్వతములువలె; పేతుః=పడిరి.

వానరులు, వృక్షంబులను గాని పర్వతంబులను గాని పెఱుకునంతలోపలనె, వారలు, నరాంతకుని ప్రాసంబుచేఁబొడువఁబడినవారలై , వజ్రముచేభిన్నంబులగు పర్వతంబులకరణి, నేలంగూలిరి. అని, తాత్పర్యము.

దిక్షు సర్వాసు బలవాన్ విచచార నరాంతకః
ప్రమృద్నన్ సర్వతో యుద్ధే ప్రావృట్కాలే యథానిలః. ౭౬

టీక॥ బలవాన్= అధికమయినబలముగల; నరాంతకః= నరాంతకుఁడు; యుద్ధే=యుద్ధమునందు; సర్వతః=అంతటను; ప్రమృద్నన్=మర్దించుచు; సర్వాసు=సమస్తములయిన; దిక్షు= దిక్కులయందును; ప్రావృట్కాలే=వర్షాకాలమునందు; అనిలఇవ= వాయువువలె; విచచార=సంచరించెను.

బలవంతుండగు నరాంతకుండు , యుద్ధంబున, వానరసేనలన్నియు మర్దించుచు, వర్షాకాలవాయువువలె, ఎదురులేక, అన్నిదిక్కులందును, సంచరించుచుండెను. అని, తాత్పర్యము.

న శేకు ర్ధావితుం వీరా న స్థాతుం స్పందితుం భయాత్
ఉత్పతంతం స్థితం యాంతం సర్వా న్వివ్యాధ వీర్యవాన్. ౭౭

టీక॥ భయాత్=భయమువలన; వీరాః= పరాక్రమశాలులగువానరులు; ధావితుం=పరుగెత్తుటకు; న శేకుః=చాలరైరి. స్థాతుం = నిలుచుటకు; న(శేకుః)=చాలరైరి. స్పందితుం=కదలుటకు; న(శేకుః)= చాలరైరి. వీర్యవాన్= అధికమయిన పరాక్రమముగలనరాంతకుఁడు; ఉత్పంతం=ఎగురుచున్నవానిని; స్థితం=నిలుచున్నవానిని; యాంతం=పోవుచున్న వానిని; సర్వాన్=అందఱను; వివ్యాధ=కొట్టెను.

వానరవీరులు, భయంబునంజేసి, ప

రు గెత్తుటకుఁగాని నిలుచుటకుఁగాని, కదలుటకుఁగాని, యశక్తులైరి. పరాక్రమవంతుండగునరాంతకుండు, ఎగురుచున్నవానినిలుచున్నవానిని పోవుచున్నవానినిపోవుచున్నవానిని అందఱనుఒకఁడెపట్టఁగొట్టెను. అని, తాత్పర్యము.

ఏకేనాంతక కల్పేన ప్రాసేనాదిత్య తేజసా
భిన్నాని హరిసైన్యాని నిపేతు ర్ధరణీతలే. ౭౮

టీక॥ అంతకకల్పేన=యమునితో సమానముయినదియు; ఆదిత్యతేజసా=సూర్యునియొక్కకాంతివంటి కాంతిగలదియునగు; ఏకేన=ఒక్కటైన; ప్రాసేన=ఈటెచేత; హరిసైన్యాని= వానరసేనలు; భిన్నాని=భేదింపఁబడినవై; ధరణీతలే=భూతలమునందు; నిపేతుః=పడినవి.

మృత్యువువంటిదియు సూర్యతేజంబునగు నాయొక్క ప్రాసముచే, వానరసైన్యములన్నియుభిన్నములయి, నేలంబడినవి. అని, తాత్పర్యము.

వజ్రనిష్పేష సదృశం ప్రాసస్యాభి నిపాతనమ్
న శేకు ర్వానరా స్సోఢుం తే వినేదు ర్మహాస్వనమ్. ౭౯

టీక॥ వానరాః=వానరులు; వజ్రనిష్పేషసదృశం= వజ్రముయొక్కదెబ్బతోసమానమయిన; ప్రాసస్య= ఈటెయొక్క; అభినిపాతనం=పొడుచుటను; సోఢుం=సహించుటకు; న శేకుః=చాలరైరి. తే=ఆవానరులు; మహాస్వనం=అధికముయిన ధ్వనిగలుగునట్లుగా; వినేదుః=అఱచిరి.

వానరులు, వజ్రాయుధముయొక్క దెబ్బతోసమానమయిన యాప్రాసముయొక్క దెబ్బనుసహింపఁజాలక, మహాధ్వనిగలుగునట్లు, అఱచిరి. అని, తాత్పర్యము.

పతతాం హరివీరాణాం రూపాణి ప్రచకాశిరే
వజ్రభిన్నాగ్ర కూటానాం శైలానాం పతతామివ. ౮౦

టీక॥ పతతాం=పడుచున్న; హరివీరాణాం = వానరవీరులయొక్క; రూ

పాణి=రూపములు; వజ్రభిన్నాగ్రకూటానాం=వజ్రాయుధముచేఁబగులఁగొట్టఁబడిన యగ్రశిఖరములు గల; పతతాం=పడుచున్న; శైలానాం=పర్వతములయొక్క; రూపాణి(అధ్యాహృతము)ఇవ=రూపములవలె; ప్రచకాశిరే=ప్రకాశించినవి.

అప్పుడువానరవీరులు, నరాంతకునిచేఁ బ్రాసహతులై, వజ్రాయుధముచే భిన్నములగు శిఖరములుగల పర్వతంబులపగిది, నేలంబడిరి.

అని, తాత్పర్యము.

యేతు పూర్వం మహాత్మానః కుంభకర్ణేన పాతితాః
తే స్వస్థా వానరశ్రేష్ఠా స్సుగ్రీవ ముపతస్థిరే. ౨౧

టీక॥ మహాత్మానః=అధికమయిన బలముగల; యే=ఏవానరులు; పూర్వం=మున్ను; కుంభకర్ణేన=కుంభకర్ణునిచేత; పాతితాః=పడఁద్రోయఁబడిరో; తే=ఆ; వానరశ్రేష్ఠాస్తు=వానరోత్తములుమాత్రము; స్వస్థాః=నెమ్మదినొందినవారలయి; సుగ్రీవం=సుగ్రీవుని; ఉపతస్థిరే=పొందిరి.

మున్నుకుంభకర్ణునిచే మూర్ఛితులయిపడియుండిన, బహుబలశాలులగువానరోత్తములు, ఈలోపల, మూర్ఛదేఱి, సుగ్రీవుఁయొద్దఁ జేరిరి.

అని, తాత్పర్యము.

విప్రేక్షమాణ స్సుగ్రీవో దదర్శ హరివాహినీమ్
నరాంతక భయత్రస్తాం విద్రవంతీ మితస్తతః. ౨౨

టీక॥సుగ్రీవః=సుగ్రీవుఁడు; విప్రేక్షమాణః=అంతటనుజూచుచు; నరాంతకభయత్రస్తాం=నరాంతకునివలనిభయమువలనభయపడినదియు; ఇతస్తతః=ఇటునటు; విద్రవంతీం=పరుగెత్తుచున్నదియునగు; హరివాహినీం=వానరసేనను; దదర్శ=చూచెను.

సుగ్రీవుఁడు, నలుప్రక్కలంజూచి, నరాంతకునిభయంబున, ఇట్టటు పాఱుచున్న, వానరసేనంజూచెను.

అని, తాత్పర్యము.

విద్రుతాం వాహినీం దృష్ట్వా స దదర్శ నరాంతకమ్
గృహీత ప్రాస మాయాంతం హయపృష్ఠే ప్రతిష్ఠితం. ౮౩

టీక॥ సః = ఆసుగ్రీవుఁడు; విద్రుతాం = పాఱుచున్న; వాహినీం = సేనను; దృష్ట్వా = చూచి; గృహీతప్రాసం = పట్టుకొనఁబడిన యీటెగలవాఁడును; హయపృష్ఠే = గుఱ్ఱమువీపునందు; ప్రతిష్ఠితం = ఉన్నవాఁడును; ఆయాంతం = వచ్చుచున్నవాఁడునగు; నరాంతకం = నరాంతకుని; దదర్శ = చూచెను.

ఆసుగ్రీవుఁడు, అట్లుభయంబునంబఱుగెత్తుచున్నతనసేనంజూచి, గుఱ్ఱంబుమీఁదఁగూర్చుండి ప్రాసంబుచేఁ బట్టివచ్చుచున్ననరాంతకుంగనెను.

అని, తాత్పర్యము.

అథోవాచ మహాతేజా స్సుగ్రీవో వానరాధిపః
కుమార మంగదం వీరం శక్రతుల్య పరాక్రమమ్. ౮౪

టీక॥ అథ = అంత; మహాతేజాః = అధికమయినపరాక్రమముగల; వానరాధిపః = వానరరాజుఁడగు; సుగ్రీవః = సుగ్రీవుఁడు; వీరం = శూరుఁడును; శక్రతుల్యపరాక్రమం = దేవేంద్రునితోసమానమయినపరాక్రమముగలవాఁడునగు; కుమారం = యువరాజయిన; అంగదం = అంగదునిగూర్చి; ఉవాచ = చెప్పెను.

అంతట, మహాపరాక్రమశాలియువానరరాజుండునగు సుగ్రీవుండు, ఇంద్రునకుంబోలెమహాపరాక్రమంబుగలయువరాజుండగునంగదుంజూచి, యిట్లని, చెప్పెను. అని, తాత్పర్యము.

గచ్ఛ త్వం రాక్షసం వీరో యోఽసౌ తురగ మాస్థితః
క్షోభయంతం హరిబలం క్షిప్రం ప్రాణై ర్వియోజయ. ౮౫

టీక॥ త్వం = నీవు; గచ్ఛ = పొమ్ము. యః = ఏ; అసౌ = ఈ; వీరః = వీరుఁడు; తురగం = గుఱ్ఱమును; ఆస్థితః = అధిష్ఠించియున్నాఁడో; తం (అధ్యాహృతము) =

అ; హరిబలం = వానరసేనను; క్షోభయంతం=కలంచుచున్న; రాక్షసం= రాక్షసుని; ప్రాణైః=ప్రాణముల చేత; వియోజయ=విడువఁబడినవానిం జేయుము.

నిపు, వేఁము, అదిగో గుర్బుంబుపైఁ గూచుండి, వానరసేననంతయుఁ జీకాకు పఱచుచున్న వీరుండగు నారాక్షసుని వధింపుము. అని, సుగ్రీవుం డంగదునితోఁ జెప్పెను. అని, తాత్పర్యము.

స భర్తుర్వచనం శ్రుత్వా నిష్పపాతాంగదస్తతః
అనీకాన్మేఘసంకాశా న్మేఘానీకా దివాంశుమాన్. ౧౬

టీక॥ తతః=అంతట; సః=ఆ; అంగదః=అంగదుఁడు; భర్తుః=రాజుయొక్క; వచనం=మాటను; శ్రుత్వా=విని; మేఘసంకాశాత్= మేఘముతో సమానమయిన; అనీకాత్ =సైన్యముననుండి; మేఘానీకాత్ = మేఘసమూహముననుండి; అంశుమానివ=సూర్యుఁడువలె; నిష్పపాత=వెడలెను.

అంత, ఆయంగదుండు, వానరరాజు మాటనువిని, మేఘసమూహముననుండి సూర్యుండు వెడలివచ్చునట్లు, మేఘాకారంబయినవానరసైన్యముననుండి, వెడలెను. అని, తాత్పర్యము.

శైలసంఘాత సంకాశో హరీణా ముత్తమోంగదః
రరాజాంగదసన్నద్ధ స్సధాతురివ పర్వతః. ౧౭

టీక॥ శైలసంఘాతసంకాశః=పర్వతములయొక్క కుప్పతో సమానుండును; అంగదసన్నద్ధః(సన్నద్ధాంగదః) = కట్టఁబడిన బాహుపురులుగలవాఁడును; హరీణాం=వానరులలో; ఉత్తమః=శ్రేష్ఠుండునగు; అంగదః=అంగదుఁడు; సధాతుః=గైరికధాతువులతోఁగూడిన; పర్వతఇవ= పర్వతమువలె; రరాజ=ప్రకాశించెను.

అనేకపర్వతముల సమూహమంతటియాకారముగల వానరోత్తముఁడగు నాయంగదుండు, బాహుపురులు దాల్చియుండుటచేత, గైరికధాతువులతోఁ గూడినపర్వతంబుకరణిం బ్రకాశించెను. అని, తాత్పర్యము.

నిరాయుధో మహాతేజాః కేవలం నఖదంష్ట్రవాన్
నరాంతక మభిక్రమ్య వాలిపుత్రో౽బ్రవీ ద్వచః. ౮౮

టీక॥ నిరాయుధః=ఆయుధములు లేనివాఁడును; కేవలంనఖదంష్ట్రవాన్=గోళ్లును దంతములును మాత్రమె గలవాఁడును; మహాతేజాః=అధికమయినపరాక్రమముగలవాఁడునగు; వాలిపుత్రః=వాలికుమారుఁడైన యంగదుఁడు; నరాంతకం=నరాంతకునిగూర్చి; అభిక్రమ్య=పోయి; వచః= మాటను; అబ్రవీత్=చెప్పెను.

వాలికుమారుండగు నాయంగదుండు, ఏయాయుధంబును దీసికొనక, నఖదంతములు మాత్రమె యాయుధంబులుగాఁ గలవాఁడై, నరాంతకునియొద్దకుఁ బోయి, యిట్లని, చెప్పెను.

అని, తాత్పర్యము.

తిష్ఠ కిం ప్రాకృతై రేభి ర్హరిభి స్త్వం కరిష్యసి
అస్మి న్వజ్ర సమస్పర్శం ప్రాసం క్షిప మమోరసి. ౮౯

టీక॥ తిష్ఠ=నిలు. త్వం=నీవు; ప్రాకృతైః=అల్పులయిన; ఏభిః=ఈ; హరిభిః=వానరులతో; కిం=ఏమి; కరిష్యసి=చేయఁగలవు? అస్మిన్=ఈ; మమ=నాయొక్క; ఉరసి=ఱొమ్మునందు; వజ్రసమస్పర్శం = వజ్రముతోసమానమయిన తాఁకుటగల; ప్రాసం=ఈటెను; క్షిప=వేయుము.

నిలువుము; ఈయల్పవానరులతోనీ కేమిపని? వజ్రసమానంబగు, నీప్రాసమును, నావక్షంబుపై వేయుము. అని, యంగదుండు నరాంతకునితోఁ జెప్పెను.

అని, తాత్పర్యము.

అంగదస్య వచ శ్శ్రుత్వా ప్రచుక్రోధ నరాంతకః
సందశ్య దశనై రోష్ఠం వినిశ్శ్వస్య భుజంగవత్. ౯౦

టీక॥ నరాంతకః=నరాంతకుఁడు; అంగదస్య= అంగదునియొక్క; వచః=

మాటను; శ్రుత్వా=విని; దశమైః=పం
డ్లచేత; ఓష్ఠం=పెదవిని; సందశ్య=కొ
ఱికి; భుజంగవత్= సర్పమువలె; విని
శ్శ్వస్య=నిట్టూర్పులు పుచ్చి; ప్రచుక్రో
ధ=మిక్కిలియుఁగోపమునొందెను.

నరాంతకుండు, అంగదునిమాట
నువిని, పండ్లచేఁ బెదవిఁగొఱుకుకొని, కృ
ష్ణసర్పమువలె నిట్టూర్పులుపుచ్చుచు,
మిక్కిలియుఁగుపితుండయ్యెను.
అని, తాత్పర్యము.

అభిగమ్యాంగదం క్రుద్ధో వాలిపుత్రం నరాంతకః
ప్రాసం సమావిధ్య తదాం గదాయ
సముజ్జ్వలం తం సహసో త్ససర్జ. ౯౧

టీక॥ నరాంతకః=నరాంతకుఁడు;
క్రుద్ధః=కుపితుండై; వాలిపుత్రం= వా
లికుమారుఁడగు; అంగదం=అంగదుని;
అభిగమ్య= ఎదుర్కొని; తదా=అప్పు
డు; సముజ్జ్వలంతం=మండుచున్న; ప్రా
సం=ఈటెను; సమావిధ్య=త్రిప్పి; సహ
సా=శీఘ్రమున; అంగదాయ=అంగదు
నిగూర్చి; ఉత్ససర్జ=విడిచెను.

నరాంతకుండట్లుకుపితుండై, వాలి
పుత్రుండగు నంగదునిమీఁదికిఁబోయి,
మండుచున్నప్రాసమునుగిఱగిఱంద్రిప్పి,
వేగంబుననంగదునిపై వేసెను.
అని, తాత్పర్యము.

స వాలిపుత్రో రసి వజ్రకల్పే
బభూవ భగ్నో న్యపతచ్చ భూమౌ

టీక॥ సః=ఆప్రాసము; వజ్రకల్పే=
వజ్రముతోసమానమయిన; వాలిపుత్రో
రసి=అంగదునిఱొమ్మునందు; భగ్నః=
విఱిగినది; బభూవ=అయ్యెను. భూ
మౌ=నేలయందు; న్యపతచ్చ= పడెను.

ఆప్రాసము, వజ్రసమానమగునంగ
దునివక్షస్స్థలము దాఁకివిఱిగి, నేలంబడె
ను. అని, తాత్పర్యము.

తం ప్రాస మాలోక్య తదా విభగ్నం




సుపర్ణకృత్తోరగభోగకల్పమ్. ౯౨
తలం సముద్యమ్య స వాలిపుత్ర
స్తురంగమం తస్య జఘాన మూర్ధ్ని

టీక॥ సః=ఆ; వాలిపుత్రః=వాలికుమారుఁడగునంగదుఁడు; తదా=అప్పుడు; విభగ్నం=విఱిగినదియు; సుపర్ణకృత్తోరగభోగకల్పం= గరుత్మంతునిచేత ఖండింపఁబడిన సర్పముయొక్క శరీరముతో సమానమయినదియు; తం=ఆ; ప్రాసం=ఈటెను; ఆలోక్య=చూచి; తలం=అఱచేతిని; సముద్యమ్య=ఎత్తి; తురంగమం=గుఱ్ఱమును; మూర్ధ్ని= తలయందు; జఘాన=కొట్టెను.

వాలికుమారుండగు నాయంగదుండు, గరుత్మంతునిచేఖండింపఁబడు సర్పమువలె, విఱిగిపడిన యాప్రాసముం జూచి, యఱచేయి నెత్తి, యతని గుఱ్ఱము నెత్తిమీఁదం గొట్టెను. అని, తాత్పర్యము.

నిమగ్నతాలుస్ఫుటితాక్షితారో
నిష్క్రాంతజిహ్వోఽచలసన్నికాశః. ౯౩
స తస్య వాజీ నిపపాత భూమౌ
తలప్రహారేణ విశీర్ణమూర్ధా

టీక॥ అచలసన్నికాశః=పర్వతముతోసమానమయిన; తస్య=ఆనరాంతకునియొక్క; సః=ఆ; వాజీ=గుఱ్ఱము; తలప్రహారేణ=అఱచేతిదెబ్బచేత; విశీర్ణమూర్ధా=పగిలినతలగలదై; నిమగ్నతాలుస్ఫుటితాక్షితారః= అణఁగిన దవడలును పగిలిన కంటిగుడ్లునుగలదై; నిష్క్రాంతజిహ్వః=వెలువడిన నాలుకగలదై; భూమౌ=నేలయందు; నిపపాత=పడెను.

పర్వతాకారమగు నానరాంతకుని గుఱ్ఱము, అంగదునియఱచేతి దెబ్బకు, తలపగిలి, దవడలులోనికిఁబోయి, కంటిగ్రుడ్లుపగిలి, నాలుక వెలువడ, నేలంగూలెను. అని, తాత్పర్యము.

నరాంతకః క్రోధవశం జగామ




స ౬౯

హతం తురంగం పతితం నిరీక్ష్య. ౯౪
సముష్టి ముద్యమ్య మహాప్రభావో
జఘాన శీర్షే యుధి వాలిపుత్రమ్

టీక॥నరాన్తకః= నరాంతకుఁడు; హతం=చంపఁబడినదియు; పతితం=పడినదియునగు; తురంగం=గుఱ్ఱమును; సమీక్ష్య=చూచి ; క్రోధవశం=కోపము యొక్క-అధీనతను; జగామ=పొందెను. మహాప్రభావః= అధికమయినప్రభావముగల; సః=ఆనరాంతకుఁడు;ముష్టిం=పిడికిలిని;ఉద్యమ్య=ఎత్తి; యుధి=యుద్ధమునందు;వాలిపుత్రం=వాలికొడుకైనయంగదుని;శీర్షే=తలయందు; జఘాన=కొట్టెను.

మహాప్రభావుఁడగు నరాంతకుఁడు,తనగుఱ్ఱముహతమై నేలంగూలుటను జూచి,పరమకుపితుండై, పిడికిలినెత్తి, యుద్ధంబున వాలిపుత్రుండగు, నంగదుని, తలపైఁబొడిచెను.

అని, తాత్పర్యము.

అథాంగదో ముష్టి విభిన్న మూర్ధా
సుస్రావ తీవ్రం రుధిరం భృశోష్ణమ్. ౯౫
ముహుర్విజజ్వాల మమోహ చాపి
సంజ్ఞాం సమాసాద్య విసిష్మియే చ

టీక॥అథ=అంత;అంగదః = అంగదుఁడు;ముష్టివిభిన్నమూర్ధా= పిడికిలిచేఁబగిలినతలగలవాఁడై;తీవ్రం=తీక్ష్ణమును;భృశోష్ణం=మిక్కిలియు వేఁడియునగు;రుధిరం=నెత్తురును;సుస్రావ= కార్చెను. ముహుః=పలుమాఱు; విజజ్వాల=మండెను,కోపించెననుట ; మమోహ చాపి=మూర్ఛిల్లెను; సంజ్ఞాం=తెలివిని;సమాసాద్య=పొంది;విసిష్మియేచ-ఆశ్చర్యపడెను.

అంత,నంగదుండు,నరాంతకుని పిడిటిపోటునకుతలపగిలి , వేఁడినెత్తురుకార్చుచు,పలుమాఱు,కోపంబునొందియు మూర్ఛిల్లియుఁ,దుదకుఁదెలివొంది, నరాంతకునిబలమునకచ్చెరువునొందెను.

అని, తాత్పర్యము.

అథాంగదో వజ్ర సమాన వేగం
సంవర్త్య ముష్టిం గిరిశృంగ కల్పమ్. ౯౮
నిపాతయామాస తదా మహాత్మా
నరాంత కస్యోరసి వాలిపుత్రః

టీక॥అథ-అంత; తదా-అప్పుడు; వాలిపుత్రః=వాలికొడుకును; మహాత్మా=అధికమయినబలముగలవాఁడునగు; అంగదః-అంగదుఁడు; వజ్రసమానవేగం = వజ్రముతోసరియయినవేగముగలదియు; గిరిశృంగకల్పం-పర్వతశిఖరముతోసమానమయినదియునగు; ముష్టిం= పిడికిలిని; సంవర్త్య-మడిచి; నరాంతకస్య-నరాంతకునియొక్క; ఉరసి=ఱొమ్మునందు; నిపాతయామాస=వేసెను.

అంత, మహాబలుండగు వాలికుమారుఁడైనయంగదుండు, వజ్రముంబోలిన పర్వతశిఖరాకారంబగుపిడికిలి నలవరించి, నరాంతకుని ఱొమ్మునపైఁ బొడిచెను.

అని, తాత్పర్యము.

సముష్టి నిష్పిష్ట విభిన్నవక్షా
జ్వాలావమఞ్శోణిత దిగ్ధగాత్రః. ౯౯
నరాంతకో భూమితలే పపాత
యథా చలో వజ్ర నిపాతభగ్నః

టీక॥సః=ఆ; నరాంతకః=నరాంతకుఁడు; ముష్టినిష్పిష్టవిభిన్నవక్షాః= పిడికిలిచేనలఁగఁబడినదియుఁ బగిలినదియునగు ఱొమ్ముగలవాఁడై; జ్వాలావమఞ్శోణితదిగ్ధగాత్రః=మంటవలెఁ గ్రాఁగుచున్న నెత్తురుచేఁబూయఁబడిన దేహముగలవాఁడై; వజ్రనిపాతభగ్నః=వజ్రముయొక్క-వ్రేటుచేతవిఱిగిన; అచలో=యథా=పర్వతమువలె; భూమితలే=నేలయందు; పపాత=పడెను.

ఆనరాంతకుండు, అంగదునిపిడికిటిపోటుచే, ఱొమ్ముపగిలియు నలంగియుఁ, గ్రాఁగుచున్న యందు నెత్తురుదారలం దోఁగుచు, వజ్రాయుధముచే నఱుకఁబడినపర్వతముభంగి, నేలంగూలెను.

అని, తాత్పర్యము.

అథాంతరిక్షే త్రిదశోత్తమానాం
వనౌకసాం చైవ మహాప్రణాదః. ౯౮
బభూవ తస్మిన్నిహతేఽగ్ర్యవీరే
నరాంతకే వాలిసుతేన సంఖ్యే

టీక॥ అథ=అంత; అగ్ర్యవీరే = శ్రేష్ఠుఁడైనవీరుఁడగు; తస్మిన్=ఆ; నరాంతకే=నరాంతకుఁడు; సంఖ్యే= యుద్ధమునందు; వాలిసుతేన = వాలికుమారుఁడైన యంగదునిచేత; నిహతే= చంపఁబడఁగా; అంతరిక్షే=ఆకాశమునందు; త్రిదశోత్తమానాం = దేవతాశ్రేష్ఠులయొక్కయు; వనౌకసాంచైవ = వానరులయొక్కయు; మహాప్రణాదః=మహాధ్వనిః; బభూవ=అయ్యెను.

అంత, వీరోత్తముఁడగు నానరాంతకుని, అంగదుండు, యుద్ధంబున వధింపఁగానే, దేవతలును వానరులును గావించు సంతోషధ్వనులు, నింగిముట్టి చెలంగినవి.

అని, తాత్పర్యము.

అథాంగదో రామమనఃప్రహర్షణం
సుదుష్కరం తత్కృతవాన్ హి విక్రమం. ౯౯
విసిస్మియే సోఽప్యతివీర్యవిక్రమః
పునశ్చ యుద్ధే స బభూవ హర్షితః

టీక॥ అథ=అంత; అంగదః=అంగదుఁడు; రామమనఃప్రహర్షణం=రామునిమనస్సును సంతోషింపఁజేయునదియు; సుదుష్కరం= చేయనలవి గానిదియునగు; విక్రమం = పరాక్రమమును; కృతవాన్ హి = చేసినాఁడు గదా! తత్=ఆకారణమువలన; అతివీర్యవిక్రమః= అధికములయినబలపరాక్రమములుఁగల; సోఽపి= ఆరాముఁడును; విసిస్మియే=ఆశ్చర్యపడెను. సః=ఆయంగదుఁడు; హర్షితః= సంతోషింపఁజేయఁబడినవాఁడై; పునశ్చ=మఱలను; యుద్ధే= పోరునందు; బభూవ=సన్నద్ధుఁడయ్యెను.

అంత, నంగదుండు, రాముని మనస్సునకు సంతోషము గలుగునట్లుగా దుష్కరమయిన పరాక్రమంబు చేయుట వలన, మహాపరాక్రముండగు రాముండు ఆశ్చర్యమునొంది శ్లాఘించెను; ఆయంగదుండును, సంతుష్టుండై, మఱల యుద్ధసన్నద్ధుండయ్యెను.

అని, తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,

యుద్ధకాండే, ఏకోనసప్తతితమస్సర్గః.

ఇది, స్పష్టార్థము.

ఇది, పరమార్థచంద్రికాఖ్యానంబగు, శ్రీమద్రామాయణాంధ్ర

వ్యాఖ్యానంబునందు, యుద్ధకాండమందైకోనసప్తతితమసర్గటీక

ముగిసినది.

శ్రీ

సప్తతితమసర్గప్రారంభః.

నరాంతకం హతం దృష్ట్వా చుక్రుశు ర్నైరృతర్షభాః

దేవాంతక స్త్రిమూర్ధా చ పౌలస్త్యశ్చ మహోదరః.

టీక. నైరృతర్షభాః= రాక్షసశ్రేష్ఠులగు; దేవాంతకః= దేవాంతకుండును; పౌలస్త్యశ్చ=పులస్త్యునివంశమునం బుట్టిన; త్రిమూర్ధాచ=త్రిశిరుండును; మహోదరశ్చ = మహోదరుండును; హతం=వధింపఁబడిన; నరాంతకం=నరాంతకుని; దృష్ట్వా=చూచి; చుక్రుశుః= అఱచిరి.

రాక్షసోత్తములగు దేవాంతకుండును త్రిశిరుండును మహోదరుండును, నరాంతకుండు హతుండగుట జూచి, దుఃఖంబున నఱచిరి.

అని, తాత్పర్యము.

ఆరూఢో మేఘసంకాశం వారణేంద్రం మహోదరః
వాలిపుత్రం మహావీర్య మభిదుద్రావ వీర్యవాన్. ౨

టీక॥ వీర్యవాన్ = అధికమయినపరాక్రమముగల; మహోదరః=మహోదరుఁడు; మేఘసంకాశం= మేఘముతో సమానమయిన; వారణేంద్రం=గజశ్రేష్ఠమును; ఆరూఢః=ఎక్కినవాఁడై; మహావీర్యం=అధికమయిన పరాక్రమముగల; వాలిపుత్రం=వాలికొడుకైనయంగదుని; అభిదుద్రావ=తఱిమెను.

మహాపరాక్రమశాలియగు మహోదరుండు, మేఘసమానంబగు నుత్తమమయిన యేనుంగు నారోహించి, మహాపరాక్రమశాలియగు వాలికుమారుండయిన యంగదునిం దఱిమెను.

అని, తాత్పర్యము.

భ్రాతృవ్యసన సంతప్త స్తథా దేవాంతకో బలీ
ఆదాయ పరిఘం దీప్త మంగదం సమభిద్రవత్. ౩

టీక॥ తథా=అట్లు; బలీ=అధికమయినబలముగల; దేవాంతకః=దేవాంతకుఁడు; భ్రాతృవ్యసనసంతప్తః=తోఁబుట్టువుమరణముచేఁ దపింపఁజేయఁబడినవాఁడై; దీప్తం=మండుచున్న; పరిఘం=ఇనుపగుదియను; ఆదాయ=గ్రహించి; అంగదం=అంగదుని; సమభిద్రవత్ (సమభ్యద్రవత్)=తఱిమెను.

అట్లు, బలవంతుండగు దేవాంతకుండు, తోఁబుట్టువు హతుండగుటకు దుఃఖితుండై, దేదీప్యమానంబగు పరిఘంబుగొని, యంగదునిమీఁదికడరెను.

అని, తాత్పర్యము.

రథ మాదిత్య సంకాశం యుక్తం పరమవాజిభిః
ఆస్థాయ త్రిశిరా వీరో వాలిపుత్ర మథాభ్యయాత్. ౪

టీక॥ అథ=అంత; వీరః = పరాక్రమశాలియగు; త్రిశిరాః=త్రిశిరుఁడు;

ఆదిత్యసంకాశం = సూర్యునితోసమానమయినదియు; పరమవాజిభిః= ఉత్త

మములగుగుఱ్ఱములతో; యుక్తం=కూడినదియునగు; రథం=రథమును; ఆస్థాయ=అధిష్ఠించి; వాలిపుత్రం=వాలికొడుకైనయంగదుః; అభ్యాయాత్ = ఎదుర్కొనిపోయెను.

అంత, వీరుండగు త్రిశిరుండు, సూర్యబింబమువలె వెలుంగుచున్న యుత్తమాశ్వంబులు పూన్చినరథంబునెక్కి, వాలిపుత్రుండగునంగదునిపైకిం బోయెను. అని, తాత్పర్యము.

స త్రిభిర్దేవదర్పఘ్నైర్నైరృతేంద్రైరభిద్రుతః
వృక్షముత్పాటయామాస మహావిటపమంగదః. ౫

టీ॥ సః=ఆ; అంగదః=అంగదుండు; దేవదర్పఘ్నైః=దేవతలగర్వము నుహరించునట్టి; నైరృతేంద్రైః=రాక్షసశ్రేష్ఠులచే; త్రిభిః=ముగ్గురిచే; అభిద్రుతః=తఱుమఁబడినవాఁడై; మహావిటపం=పెద్దకొమ్మలుగల; వృక్షం=చెట్టును; ఉత్పాటయామాస=పెల్లగించెను.

ఆయంగదుండు, అట్లు దేవతలగర్వంబు నడంచునట్టి రాక్షసోత్తములు ముగ్వురును మీఁదికి వచ్చుటంజూచి, పెద్దకొమ్మలుగలవృక్షంబునొకటిఁ బెల్లగించెను. అని, తాత్పర్యము.

దేవాంతకాయ తం వీరశ్చిక్షేప సహసాంగదః
మహావృక్షం మహాశాఖం శక్రో దీప్తమివాశనిమ్. ౬

టీ॥ వీరః=పరాక్రమశాలియగు; అంగదః=అంగదుండు; శక్రః=ఇంద్రుండు; దీప్తం=ప్రకాశించుచున్న, అశనిమివ=వజ్రాయుధమునువలె; తం=ఆ; మహాశాఖం=పెద్దకొమ్మలుగల; మహావృక్షం=పెద్దవృక్షమును; సహసా=శీఘ్రమున; దేవాంతకాయ=దేవాంతకునిగూర్చి; చిక్షేప=వేసెను.

వీరుండగు నంగదుండు, దేవేంద్రుండు వజ్రాయుధమును ప్రయోగించునట్లు, పెద్దకొమ్మలుగలయామహావృక్షమును, శీఘ్రంబున, దేవాంతకునిపైవైచెను. అని, తాత్పర్యము.

త్రిశిరాస్తం ప్రచిచ్ఛేద శరైరాశీవిషోపమైః

స వృక్షం కృత్తమాలోక్య ఉత్పపాత తదాంగదః. ౭

టీక॥ త్రిశిరాః=త్రిశిరుఁడు; ఆశీవిషోపమైః=కృష్ణసర్పములతోఁ బోలికగల; శరైః=బాణములచేత; తం=ఆచెట్టును; ప్రచిచ్ఛేద=ఖండించెను. తదా= అప్పుడు; సః=ఆ; అంగదః= అంగదుఁడు; కృత్తం=ఛేదింపఁబడిన; వృక్షం= చెట్టును; ఆలోక్య=చూచి; ఉత్పపాత = ఎగిరెను.

త్రిశిరుండు, తీక్ష్ణంబులగు బాణంబులచే నా వృక్షమును ఛేదించెను ; అంగదుండు, వృక్షంబు ఛేదింపఁబడుటను జూచి, యంత నాకాశంబున కుద్గమించెను. అని, తాత్పర్యము.

స వవర్ష తతో వృక్షాన్ శైలాంశ్చ కపికుంజరః
తాన్ ప్రచిచ్ఛేద సంక్రుద్ధ స్త్రిశిరా నిశితై శ్శరైః. ౮

టీక॥ తతః=అంత; కపికుంజరః = వానరశ్రేష్ఠుఁడగు; సః= ఆయంగదుఁడు; వృక్షాన్=చెట్లను; శైలాంశ్చ = పర్వతములను; వవర్ష=కురిసెను. త్రిశిరాః=త్రిశిరుఁడు; సంక్రుద్ధః= మిక్కిలియుఁగుపితుఁడై; నిశితైః= కఱకులయిన; శరైః=బాణములచేత; తాన్=ఆ వృక్షపర్వతములను; ప్రచిచ్ఛేద = ఛేదించెను.

అంత , వానరశ్రేష్ఠుండగు నాయంగదుండు, వృక్షంబులను బర్వతంబులను గురియఁ, త్రిశిరుండు సంక్రుద్ధుండై, వానన్నిటిని గఱకుబాణంబుల ఖండించెను. అని, తాత్పర్యము.

పరిఘాగ్రేణ తాన్ వృక్షాన్ బభంజచ సురాంతకః
త్రిశిరా శ్చాంగదం వీర మభిదుద్రావ సాయకైః. ౯

టీక॥ సురాంతకశ్చ = దేవాంతకుండును; పరిఘాగ్రేణ=ఇనుపగుదియ చివరచేత; తాన్=ఆ; వృక్షాన్=చెట్లను; బభంజ=కొట్టెను. త్రిశిరాశ్చ=త్రిశిరుఁడును; వీరం=పరాక్రమవంతుఁడగు; అంగదం=అంగదుని; సాయకైః=బాణములచేత; అభిదుద్రావ=తఱిమెను.

దేవాంతకుండును , పరిఘాగ్రంబున

నంగదుండు ప్రయోగించు వృక్షంబులఁ దట్టివేయుచుండెను; త్రిశిరుండు, బాణంబులచే, వీరుండగు నంగదుని నొప్పించెను. అని, తాత్పర్యము.

స తేన సమభిద్రుత్య వాలిపుత్రం మహోదరః
జఘానోరసి సంక్రుద్ధ స్తోమరై ర్వజ్రసన్నిభైః. ౧౦

టీక॥ మహోదరః= మహోదరుఁడు; సంక్రుద్ధః=మిక్కిలియుఁ గుపితుండై; తేన=ఏనుఁగుచేత; వాలిపుత్రం=వాలికొడుకైన యంగదుని; సమభిద్రుత్య=తఱిమి; వజ్రసన్నిభైః=వజ్రముతో సమానములయిన; తోమరైః=చిల్లకోలలచేత; ఉరసి=ఱొమ్మునందు; జఘాన=కొట్టెను.

మహోదరుండు, పరమకుపితుండై, ఏనుఁగును, అంగదునిమీఁదికిఁ దఱిమి, వజ్రసమానంబులగు తోమరంబులచే, నంగదుని ఱొమ్మునం గొట్టెను. అని, తాత్పర్యము.

దేవాంతకశ్చ సంక్రుద్ధః పరిఘేణ తదాంగదం
ఉపగమ్యాభి హత్యాశు వ్యపచక్రామ వేగవాన్. ౧౧

టీక॥ వేగవాన్=అధికమయిన వేగముగల; దేవాంతకశ్చ=దేవాంతకుఁడును; సంక్రుద్ధః= మిక్కిలియుఁ గోపించినవాఁడై; తదా=అప్పుడు; అంగదం=అంగదుని; ఉపగమ్య=సమీపించి; ఆశు=శీఘ్రముగా; పరిఘేణ= ఇనుపగుదియచేత; అభిహత్య=కొట్టి; వ్యపచక్రామ=వెనుకకుఁబోయెను.

వేగవంతుండగు దేవాంతకుండును, క్రుద్ధుండై, యప్పుడు, అంగదునిమీఁదికిఁ బోయి, శీఘ్రమునఁ బరిఘముతో నంగదునిం బ్రహరించి, యవకాశము గల్గుటకై, వెనుకకుఁ బోయెను. అని, తాత్పర్యము.

స త్రిభి ర్నైరృతశ్రేష్ఠై ర్హ్యాగప త్సమభిద్రుతః
నవివ్యథే మహాతేజా వాలిపుత్రః ప్రతాపవాన్. ౧౨

టీక॥ మహాతేజాః=అధికమయిన తేజస్సుగలవాఁడును; ప్రతాపవాన్=అధికమయిన పరాక్రమముగలవాఁడునగు; వాలిపుత్రః=వాలికొడుకైన; సః=ఆ యంగదుఁడు; త్రిభిః=ముగ్గురైన; నైరృతశ్రేష్ఠైః = రాక్షసోత్తములచేత; యుగపత్= ఏకకాలమున; సమభిద్రుతః= తఱుమఁబడినవాఁడైయు; నవివ్యథే=దుఃఖింపఁడయ్యె.

మహాతేజుండును మహాపరాక్రమశాలియునగు వాలికుమారుఁడైన యయ్యంగదుండు, అట్లేకకాలమునముగ్గురు రాక్షసోత్తములచే నెదిరింపఁబడియు, నెంతమాత్రమువ్యథనొందలేదు. అని, తాత్పర్యము.

స వేగవాన్మహావేగం కృత్వా పరమదుర్జయః
తలేన భృశ ముత్పత్య జఘానాస్య మహాగజమ్. ౧౩

టీక॥ వేగవాన్=అధికమయినవేగముగలవాడును; పరమదుర్జయః=మిక్కిలియుజయింపరానివాఁడునగు; సః= ఆ యంగదుఁడు; మహావేగం=అధికమయినవేగమును; కృత్వా=చేసి; భృశం=మిక్కిలియు; ఉత్పత్య=ఎగిరి; అస్య=ఈమహోదరుని యొక్క; మహాగజం=గొప్పయేనుంగును; తలేన= అఱచేతిచేత; జఘాన=కొట్టెను.

వేగవంతుండును బరమదుర్జయుండునగునాయంగదుండు, మహావేగంబునవలంబించి, పైకెగిరి,మహోదరుండెక్కియున్నమహాగజంబునఱచేతం జఱచెను. అని, తాత్పర్యము.

తస్య తేన ప్రహారేణ నాగరాజస్య సంయుగే
పేతతు ర్లోచనే తస్య విననాద సవారణః. ౧౪

టీక॥ సంయుగే=యుద్ధమునందు; తస్య=ఆయంగదునియొక్క; తేన=ఆ; ప్రహారేణ=దెబ్బచేత; తస్య=ఆ; నాగరాజస్య= గజశ్రేష్ఠముయొక్క; లోచనే=కన్నులు; పేతతుః=పడినవి సః=ఆ; వారణః=ఏనుంగు;వినినాద=అఱచెను.

యుద్ధంబున, నాయంగదుని దెబ్బకు, ఆమహోదరునియేనుంగుకన్నులు రెండునువీడిపడినవి; ఆయేనుంగును అఱచెను.అని, తాత్పర్యము.

విషాణం చాస్య నిష్కృష్య వాలిపుత్రో మహాబలః
దేవాంతక మభిప్లుత్య తాడయామాస సంయుగే. ౧౫

టీ॥ మహాబలః=అధికమయినబలముగల; వాలిపుత్రః= వాలికొమారుఁడైనయంగదుఁడు; అస్య=ఈయేనుఁగుయొక్క; విషాణం=కొమ్మును; నిష్కృష్య చ=పెఱికియు; సంయుగే=యుద్ధమునందు; దేవాంతకం=దేవాంతకునిగూర్చి; అభిప్లుత్య=ఎగిరి; తాడయామాస=కొట్టెను.

మహాబలశాలియగునంగదుండు, మహోదరునియేనుఁగుదంతమును పెఱికి, యుద్ధంబున, దేవాంతకునిమీఁదికిదుమికి, దానిచేనతనిం గొట్టెను.

అని, తాత్పర్యము.

స విహ్వలిత సర్వాంగో వాతోద్ధూత ఇవ ద్రుమః
లాక్షారస సవర్ణంచ సుస్రావ రుధిరం ముఖాత్. ౧౬

టీ॥ సః=ఆదేవాంతకుఁడు; విహ్వలితసర్వాంగః = స్వాధీనతదప్పినసమస్తావయవములును గలవాఁడై; వాతోద్ధూతః= గాలిచేనెగురఁగొట్టఁబడిన; ద్రుమఇవ(స్థితః)= వృక్షమువలెనున్నవాఁడై; లాక్షారస సవర్ణం=లత్తుకరసముతో సమానమయినవన్నెగల; రుధిరం=నెత్తురును; సుస్రావ=కాఱెను.

అంత, దేవాంతకుఁడు, వాయువుచేఁద్రోయఁబడినవృక్షంబుపగిది, నిశ్చేష్టుండై పడి, నోటనుండి, లత్తుకరసమువంటి నెత్తురుఁగ్రక్కెను.

అని, తాత్పర్యము.

అథాశ్వస్య తేజాః మహాకృచ్ఛ్రా ద్దేవాంతకో బలీ
ఆవిధ్య పరిఘం ఘోర మాజఘాన తదాంగదమ్. ౧౭

టీ॥ అథ=అంత; తదా = అప్పుడు; మహాతేజాః= అధికమయినపరాక్రమముగలవాఁడును; బలీ=బలవంతుఁడునగు; దేవాంతకః=దేవాంతకుఁడు; కృచ్ఛ్రాత్=కష్టమువలన; ఆశ్వస్య=తేఱిల్లి; ఘోరం= భయంకరమయిన;

పరిఘం=ఇనుపగుదియను; ఆవిధ్య=త్రిప్పి; అంగదం=అంగదుని; అజఘాన=కొట్టెను.

అంత, మహాతేజుండును మహాబలుండునగు దేవాంతకుండు, దెట్టకేలకు, ఊటనొంది, భయంకరాకారంబగు పరిఘంబుగిఱగిఱం ద్రిప్పి యంగదుం గొట్టెను అని, తాత్పర్యము.

పరిఘాభిహతశ్చాపి వానరేంద్రాత్మజ స్తదా
జానుభ్యాం పతితో భూమౌ పునరేవో త్పపాత హ. ౧౮

టీక॥ తదా=అప్పుడు; వానరేంద్రాత్మజః=వానరరాజుకొడుకైనయంగదుండు; పరిఘాభిహతశ్చాపి=ఇనుపగుదియచేఁగొట్టఁబడినవాఁడయ్యు; జానుభ్యాం=మోఁకాళ్ళచే; భూమౌ=నేలయందు; పతితః=పడినవాఁడై; పునరేవ=మఱలనె; ఉత్పపాత=లేచెను. ("హ" అనునది పాదపూరణార్థము.)

అప్పుడు, వానరరాజపుత్త్రుండగు నంగదుండు, పరిఘంబుచేఁ గొట్టఁబడియు, మోఁకాళ్ళ భూమియంట, బోరగిలంబడి, తత్క్షణంబున నె లేచెను.

అని, తాత్పర్యము.

సముత్పతంతం త్రిశిరా స్త్రిభి ర్బాణై రజిహ్మగైః
ఘోరై ర్హరిపతేః పుత్రం లలాటేఽభి జఘాన హ. ౧౯

టీక॥ త్రిశిరాః=త్రిశిరుఁడు; సముత్పతంతం=లేచుచున్న; హరిపతేః=వానరేంద్రునియొక్క; పుత్రం=కొడుకైనయంగదుని; అజిహ్మగైః=వంకరగాఁబోనివియు; ఘోరైః=భయంకరములునగు; త్రిభిః=మూఁడైన; బాణైః=బాణముల చేత; లలాటే=నొసటియందు; అభిజఘాన=కొట్టెను, "హ" అనునది పాదపూరణార్థకము.

త్రిశిరుఁడు, వానరరాజపుత్త్రుండగు నంగదుండు లేచుటం జూచి, యతనిని, భయంకరంబులగు మూఁడు బాణంబులచే, నొసటం గొట్టెను. అని, తాత్పర్యము.

తతోఽంగదం పరిక్షిప్తం త్రిభి ర్నైరృత పుంగవైః

హనుమానపి విజ్ఞాయ నీలశ్చాపి ప్రతిష్ఠితౌ. ౨౦

టీక॥ తతః=అంత; అంగదం=అంగదుని; త్రిభిః=మువ్వురైన; నైరృతపుంగవైః=రాక్షసశ్రేష్ఠులచేత; పరిక్షిప్తం=చుట్టఁబడినవానిఁగా; విజ్ఞాయ=తెలిసి; హనుమానపి=హనుమంతుండును; నీలశ్చాపి=నీలుండును; ప్రతిష్ఠితౌ=బయలుదేఱిరి.

అంత, అంగదునొకనిని ముగ్గురురాక్షసోత్తములు చుట్టుకొని యున్నారని తెలిసి, హనుమంతుండును నీలుండును, బయలుదేఱిరి. అని, తాత్పర్యము.

తతశ్చిక్షేప శైలాగ్రం నీలస్త్రిశిరసే తదా
తద్రావణసుతో ధీమాన్ బిభేద నిశితైశ్శరైః. ౨౧

టీక॥ తతః=అంత; తదా=అప్పుడు; నీలః=నీలుఁడు; త్రిశిరసే=త్రిశిరుని కొఱకు; శైలాగ్రం=పర్వతశిఖరమును; చిక్షేప=వేసెను. ధీమాన్=బుద్ధిమంతుండగు; రావణసుతః=రావణునికొడుకైన త్రిశిరుఁడు; నిశితైః=కఱకులయిన; శరైః=బాణములచేత; బిభేద=భేదించెను.

అంత, నీలుండు, త్రిశిరునిమీఁదనొక పర్వతశిఖరంబు నేయ, బుద్ధిమంతుండగు నా రావణపుత్రుండు, కఱకుబాణంబులచే దానిం దునియలుగావించెను. అని, తాత్పర్యము.

తద్బాణశతనిర్భిన్నం విదారితశిలాతలమ్
సవిస్ఫులింగం సజ్వాలం నిపపాత గిరేశ్శిరః. ౨౨

టీక॥ తత్=ఆ; గిరేః=పర్వతము యొక్క; శిరః=శిఖరము; బాణశతనిర్భిన్నం=బాణములనూఱులచేత భేదింపఁబడినదై; విదారితశిలాతలం=పగుల్పఁబడిన రాళ్ళుగలదై; సవిస్ఫులింగం=మిణుఁగురులతోఁగూడినదై; సజ్వాలం=మంటలతోఁగూడినదై; నిపపాత=పడెను.

అప్పర్వతశిఖరము, త్రిశిరునిబాణం

బులచేభిన్నమై, తార్క్ష్యునియుంబగిలి, మిఱంగులితోను జ్వాలలతో నొప్పుచు నేలంబడెను. అని, తాత్పర్యము.

తతో జృంభిత మాలోక్య హర్షా ద్దేవాంతక స్తదా
పరిఘేణాభి దుద్రావ మారుతాత్మజ మాహవే. ౨౩

టీక॥ తతః=అంత; తదా=అప్పుడు; దేవాంతకః=దేవాంతకుఁడు; జృంభితం=వ్యర్థమయిన దానిని; ఆలోక్య=చూచి; హర్షాత్=సంతోషమువలన; ఆహవే=యుద్ధమునందు; పరిఘేణ=ఇనుపగుదియచేత; మారుతాత్మజం=వాయుకుమారుఁడైన హనుమంతుని; అభిదుద్రావ=తఱిమెను.

అంతనప్పుడు, దేవాంతకుండు, ఆపర్వతశిఖరంబు తునియలయి పడుటం జూచి, సంతోషంబున, పరిఘంబుగొని యుద్ధంబున, వాయుకుమారుండగు హనుమంతునిమీఁదికిం బోయెను.

అని, తాత్పర్యము.

తమాపతంత ముత్ప్లుత్య హనుమా న్మారుతాత్మజః
ఆజఘాన తదా మూర్ధ్ని వజ్రకల్పేన ముష్టినా. ౨౪

టీక॥ తదా=అప్పుడు; మారుతాత్మజః=వాయుకుమారుఁడగు; హనుమాన్=హనుమంతుండు; ఆపతంతం=వచ్చుచున్న; తం=ఆదేవాంతకునిగూర్చి; ఉత్ప్లుత్య=ఎగిరి; మూర్ధ్ని=తలయందు; వజ్రకల్పేన=వజ్రముతో సమానముయిన; ముష్టినా=పిడికిలిచేత; ఆజఘాన=కొట్టెను.

అప్పుడు, వాయుపుత్రుండగుహనుమంతుండు, తనపైకిదేవాంతకుండు వచ్చుటంజూచి, యతనిపైకెగిరి, యతని శిరస్సునందు, వజ్రతుల్యంబగు పిడికిటం బొడిచెను. అని, తాత్పర్యము.

శిరసి ప్రహర న్వీర స్తదా వాయుసుతో బలీ
నాదేనా కంపయంశ్చైవ రాక్షసాన్ స మహాకపిః. ౨౫




టీక. తదా=అప్పుడు; వీరః=పరాక్రమశాలియు; బలీ=బలవంతుండును; వాయుసుతః= వాయుకుమారుండును అగు; సః=ఆ; మహాకపిః=హనుమంతుండు; శిరసి=తలయందు; ప్రహరన్=కొట్టుచు; నాదేన = ధ్వనిచేత; రాక్షసాన్= రాక్షసులను; అకంపయత్=వణకునట్లు చేసెను.

అప్పుడు, వీరుండును బలవంతుండు నగు వాయుపుత్త్రుండైన హనుమంతుండు, దేవాంతకుని శిరస్సుపైగుద్ది, రాక్షసులందఱుభయంబున వణంకునట్లు, సింహనాదంబు చేసెను. అని, తాత్పర్యము.

స ముష్టినిష్పిష్టవికీర్ణమూర్ధా
నిర్వాంతదంతాక్షివిలంబిజిహ్వః
దేవాంతకో రాక్షసరాజసూను
ర్గతాసు రుర్వ్యాం సహసా పపాత. ౭౭

టీక. రాక్షసరాజసూనుః= రాక్షసరాజుఁడగు రావణుని కొడుకైన; సః=ఆ; దేవాంతకః=దేవాంతకుఁడు; ముష్టినిష్పిష్టవికీర్ణమూర్ధా=పిడికిటిపోటుచే ముక్కలైనదియు వెదజల్లఁబడినదియునగు తలగలవాఁడై; నిర్వాంతదంతాక్షివిలంబిజిహ్వః=క్రక్కఁబడిన దంతములును కన్నులును వ్రేలుచున్న నాలుకయును గలవాఁడై; గతాసుః= పోయిన ప్రాణములు గలవాఁడై ; ఉర్వ్యాం=భూమియందు; సహసా=శీఘ్రముగ; పపాత=పడెను.

రాక్షసరాజుండగు రావణుని పుత్త్రుండగు నా దేవాంతకుండు, హనుమంతుని పిడికిటిపోటునకు, తల పెనుప్రక్కలై, దంతములును నేత్రములును రాల, నాలుక వ్రేలుచుండ, గతప్రాణుండై, శీఘ్రంబున నేలంగూలెను.

అని, తాత్పర్యము.

తస్మిన్ హతే రాక్షసయోధముఖ్యే
మహాబలే సంయతి దేవశత్రౌ
క్రుద్ధ స్త్రిమూర్ధా నిశితాగ్ర ముగ్రం




వవర్ష నీలోరసి బాణవర్షమ్. ౨౭

టీక॥ రాక్షసయోధముఖ్యః = రాక్షసవీరులలో శ్రేష్ఠుండును; మహాబలే = అధికమయినబలముగలవాఁడును; దేవశత్రౌ = దేవతలశత్రువునగు; తస్మిన్ = ఆ దేవాంతకుఁడు; సంయతి = యుద్ధమునందు; హతే = చంపఁబడఁగా; త్రిమూర్ధా = త్రిశిరుఁడు; క్రుద్ధః = కోపించినవాఁడై; నీలోరసి = నీలునిఱొమ్మునందు; నిశితాగ్రం = తీక్ష్ణములయిన కొనలుగలదియు; ఉగ్రం = భయంకరమయినదియు నగు; బాణవర్షం = బాణములవానను; వవర్ష = కురిసెను.

రాక్షసవీరులలో నుత్తముండును మహాబలుండును దేవశత్రువునగు నా దేవాంతకుండు యుద్ధంబున హతుండగుటనుజూచి, త్రిశిరుండు, కుపితుండై, నీలునివక్షస్స్థలంబుపై, తీక్ష్ణంబులగు పెక్కు బాణంబులఁగురిపించెను.

అని, తాత్పర్యము.

మహోదరస్తు సంక్రుద్ధః కుంజరం పర్వతోపమమ్
భూయ స్సమధిరుహ్యాశు మందరం రశ్మివానివ. ౨౮

టీక॥ మహోదరస్తు = మహోదరుండును; సంక్రుద్ధః = కోపించినవాఁడై; మందరం = మందరపర్వతమును; రశ్మివానివ = సూర్యుఁడువలె; భూయః = మఱల; పర్వతోపమం = పర్వతముతోఁబోలికగల; కుంజరం = ఏనుంగును; సమధిరుహ్య = ఎక్కి; ఆశు = శీఘ్రముగా; ఆగతః (అధ్యాహృతము) = వచ్చినాఁడు.

మహోదరుండు, మిక్కిలియుఁ గుపితుండై, మందరపర్వతంబును సూర్యుండారోహించునట్లు, మఱల, మఱియొక పర్వతాకారమయిన యేనుంగునారోహించి యుద్ధంబునకువచ్చెను.

అని, తాత్పర్యము.

తతో బాణమయం వర్షం నీలస్యోరస్యపాతయత్
గిరౌ వర్షం తటిచ్చక్ర చాపవానివ తోయదః. ౨౯

టీక॥ తతః = అంతట; సః (అధ్యాహృతము) = ఆమహోదరుఁడు; గిరౌ = పర్వ

తమునందు ; తటిచ్చక్రచాపవాన్ = మెఱుపులసమూహమును ఇంద్రధనుస్సును గల; తోయదః = మేఘము ; వర్షమివ = వానవలెనె; నీలస్య = నీలునియొక్క ; దేహే = దేహమునందు ; బాణమయం = బాణవికారమయిన; వర్షం = వానను; అపాతయత్ = పడఁద్రోసెను.

అంత, మెఱుపులసమూహములతోను ఇంద్రధనుస్సుతోనుగూడిన మేఘము, పర్వతంబుమీఁద వర్షంబు గురియునట్లు, అమ్మహోదరుండు, సమస్తభూషణంబులతో నొప్పుచు, ధనుర్ధరుండై, నీలుని వక్షస్స్థలంబునందు, బాణవర్షం బుగురిపించెను. అని, తాత్పర్యము.

తత శ్శరౌఘై రభివర్ష్యమాణో
విభిన్నగాత్రః కపిసైన్యపాలః
నీలో బభూవాథ నిసృష్టగాత్రో
విష్టంభిత స్తేన మహాబలేన. ౩౦

టీక॥ తతః = అంత; కపిసైన్యపాలః = వానరసేనాపాలకుండగు; నీలః = నీలుండు; మహాబలేన = అధికమయినబలముగల; తేన = ఆమహోదరునిచేత; శరౌఘైః = బాణసమూహములచేత; అభివర్ష్యమాణః = కురిపింపఁబడినవాఁడై; విభిన్నగాత్రః = ఛేదింపఁబడినదేహముగలవాఁడై; అథ = అంత; నిసృష్టగాత్రః = శిథిలమయినదేహముగలవాఁడై; విష్టంభితః = స్తంభింపఁజేయఁబడినవాఁడు; బభూవ = అయ్యెను.

అంత, వానరసేనానాయకుండగు నీలుండు, మహాబలుండైనయమ్మహోదరునిచేతనట్లు బాణంబువర్షంబుల నభివర్షితుండై, దేహమంతయు గాయంబులయి, శిథిలములయిన యవయవములతో, ఇట్టటుకదలలేక, స్తంభితుండయ్యెను. అని, తాత్పర్యము.

తతస్తు నీలః ప్రతిలభ్య సంజ్ఞాం
శైలం సముత్పాట్య సవృక్షషండమ్
తత స్సముత్పత్య భృశోగ్రవేగో
మహోదరం తేన జఘాన మూర్ధ్ని. ౩౧

టీక॥ తతస్తు= అంతను; భృశోగ్రవేగః = మిక్కిలియుభయంకరమయిన వేగముగల; నీలః=నీలుండు; సజ్ఞాం=తెలివిని; ప్రతిలభ్య=పొంది; సవృక్షషండం=వృక్షసమూహముతోఁగూడిన; శైలం=పర్వతమును; సముత్పాట్య=పెల్లగించి; తతః=అంత ; సముత్పత్య=ఎగిరి; తేన=ఆపర్వతముచేత; మహోదరం=మహోదరుని; మూర్ధ్ని=తలయందు; జఘాన=కొట్టెను.

అంత , భయంకరవేగుండగు నీలుండు, కొంతవడికిం దెలివొంది , వృక్షసమూహాలంకృతంబగు నొకపర్వతంబుఁ బెల్లగించి, మహావేగంబున నెగసివచ్చి, మహోదరునితలమీఁదం గొట్టెను.

అని, తాత్పర్యము.

తత స్స శైలేంద్రనిపాతభగ్నో
మహోదర స్తేన మహాద్విపేన
విపోథితో భూమితలే గతాసుః
పపాత వజ్రాభిహతో యథాద్రిః. ౩౨

టీక॥ తతః=అంత; సః=ఆ; మహోదరః=మహోదరుఁడు; తేన=ఆ; మహాద్విపేన(సహ)=పెద్దయేనుంగుతోఁగూడ; శైలేంద్రనిపాతభగ్నః = పర్వతశ్రేష్ఠముయొక్క దెబ్బచేవిఱిగినవాఁడై; విపోథితః = హింసింపఁబడినవాఁడై; గతాసుః= పోయినప్రాణములుగలవాఁడై; వజ్రాభిహతః=వజ్రముచేఁగొట్టఁబడిన; అద్రిరివ=పర్వతమువలె; భూమితలే=నేలయందు; పపాత=పడెను.

అంత,నమ్మహోదరుండు , ఆపర్వతంబుదెబ్బకు,తనయేనుంగుతోఁగూడ, దేహమంతయువిఱిగి, వజ్రాయుధహతంబగుపర్వతంబుకరణి, గతప్రాణుండై నేలంగూలెను.అని, తాత్పర్యము.

పితృవ్యం నిహతం దృష్ట్వా త్రిశిరా శ్చాప మాదదే
హనూమంతంచ సంక్రుద్ధో వివ్యాధ నిశితై శ్శరైః. ౩౩

టీక॥త్రిశిరాః=త్రిశిరుఁడు ; నిహతం=వధింపఁబడిన; పితృవ్యం = పినతం

డ్రిని;దృష్ట్వా=చూచి;చాపం=ధనుస్సును;ఆదదే=గ్రహించెను. సంక్రుద్ధః=కోపించినవాఁడై; హనూమంతంచ=హనుమంతుని ; నిశితైః=కఱకులయిన; శరైః=బాణములచేత;వివ్యాధ = కొట్టెను.

త్రిశిరుఁడు, తనపినతండ్రియగు మహోదరుఁడు నిహతుఁడగుటంజూచి , క్రుద్ధుండై,ధనుస్సుగ్రహించి,హనుమంతుని,దీక్ష్ణబాణంబులం బ్రహరించెను. అని, తాత్పర్యము.

స వాయుసూనుః కుపిత శ్చిక్షేప శిఖరం గిరేః
త్రిశిరా స్తచ్ఛరై స్తీక్ష్ణై ర్బిభేద బహుధా బలీ. ౩౪

టీక॥ సః=ఆ;వాయుసూనుః= వాయుపుత్రుఁడగుహనుమంతుఁడు ; కుపితః=కోపించినవాఁడై;గిరేః = పర్వతముయొక్క;శిఖరం=శిఖరమును; చిక్షేప=వేసెను. బలీ=బలవంతుండగు;త్రిశిరాః=త్రిశిరుఁడగు;తత్= ఆపర్వతశిఖరమును; తీక్ష్ణైః=కఱకులయిన; శరైః=బాణములచేత;బహుధా = పెక్కువ్రయ్యలుగా;బిభేద=భేదించెను.

ఆహనుమంతుండు,కోపించి, పర్వతశిఖరంబొకటి ప్రయోగించెను ; బలవంతుండగు,త్రిశిరుఁడు, కఱకుబాణంబులఁ బెక్కువ్రయ్యలుగా, దానిందునియలుగావించెను.అని, తాత్పర్యము.

త ద్వ్యర్థం శిఖరం దృష్ట్వా ద్రుమవర్షం మహాకపిః
విససర్జ రణే తస్మి న్రావణస్య సుతంప్రతి. ౩౫

టీక॥ మహాకపిః= హనుమంతుఁడు; వ్యర్థం=నిష్ఫలమయిన;తత్=ఆ; శిఖరం=శిఖరమును;దృష్ట్వా=చూచి ; తస్మిన్=ఆ;రణే=యుద్ధమునందు; రావణస్య=రావణునియొక్క; సుతంప్రతి=కొడుకునుగూర్చి; ద్రుమవర్షం=వృక్షవర్షమును;విససర్జ=విడిచెను.

హనుమంతుండు, తానుబ్రయోగించినపర్వతశిఖరంబు వ్యర్థంబగుటం జూచి, యయ్యుద్ధంబున, రావణపుత్రుండగు త్రిశిరునిపై వృక్షంబులఁగురిపించెను. అని, తాత్పర్యము.

త మాపతంత మాకాశే ద్రుమవర్షం ప్రతాపవాన్
త్రిశిరా నిశితై ర్బాణై శ్చిచ్ఛేద చ ననాద చ. ౩౬

టీక॥ ప్రతాపవాన్= అధికమయిన పరాక్రమముగల; త్రిశిరాః= త్రిశిరుండు; ఆకాశే= ఆకాశమునందు; ఆపతంతం= వచ్చుచున్న; తం= ఆ; ద్రుమవర్షం= వృక్షవర్షమును; నిశితైః= తీక్ష్ణములయిన; బాణైః= బాణములచేత; చిచ్ఛేద= ఛేదించెను. ననాదచ= అఱచెను.

మహాపరాక్రమశాలియగు త్రిశిరుండు వృక్షవర్షంబు వచ్చుటంజూచి, దానినాకాశంబుననే వాడిబాణంబులచే ఛేదించి, సింహనాదంబుచేసెను.

అని, తాత్పర్యము.

తతో హనూమా నుత్ప్లుత్య హయం త్రిశిరస స్తదా
విదదార నఖైః క్రుద్ధో గజేంద్రం మృగరాడివ. ౩౭

టీక॥ తతః= అంత; తదా= అప్పుడు; హనుమాన్= హనుమంతుండు; క్రుద్ధః= కోపించినవాడై; ఉత్ప్లుత్య= ఎగిరి; గజేంద్రం= గజశ్రేష్ఠమును; మృగరాట్ ఇవ= సింహమువలె; త్రిశిరసః= త్రిశిరుని యొక్క; హయం= గుఱ్ఱమును; నఖైః= గోళ్లచే; విదదార= చీల్చెను.

అంతనప్పుడు, హనుమంతుండు, క్రుద్ధుండై, యెగిరిపోయి, మహాగజంబును సింహము చీల్చునట్లు, త్రిశిరునిగుఱ్ఱమును, నఖంబులచేఁజీల్చివేసెను.

అని, తాత్పర్యము.

అథ శక్తిం సమాదాయ కాలరాత్రి మివాంతకః
చిక్షేపా నిల పుత్రాయ త్రిశిరా రావణాత్మజః. ౩౮

టీక॥ అథ= అంత; రావణాత్మజః= రావణునికొడుకైన; త్రిశిరాః= త్రిశిరుండు; అంతకః= యముండు; కాలరాత్రిమివ= కాళరాత్రినివలె; శక్తిం= శక్తిని, సమాదాయ= ఎత్తి; అనిలపుత్రాయ= వాయుకుమారుండైన హనుమంతునికొఱకు; చిక్షేప= వేసెను.

అంత, రావణపుత్రుండగు త్రిశిరుండు, యముండు కాళరాత్రింబోలె, శక్తింగొని వాయుకుమారుండగు హను

మంతునకై వేసెను. అని, తాత్పర్యము.

దివః క్షిప్తా మివోల్కాం తాం శక్తిం క్షిప్తా మసంగతామ్
గృహీత్వా హరిశార్దూలో బభంజ చ ననాద చ. ౩౯

టీక॥ హరిశార్దూలః=వానరశ్రేష్ఠుఁడగుహనుమంతుఁడు; దివః= ఆకాశమునుండి; క్షిప్తాం=వేయఁబడిన; ఉల్కామివ(స్థితాం) = కొఱవికట్టెవలెనున్న; తాం=ఆ; క్షిప్తాం=వేయఁబడిన; శక్తిం=శక్తిని; అసంగతాం=తాఁకనివానిని; గృహీత్వా=పట్టుకొని; బభంజచ=విఱిచెను. ననాదచ = అఱచెను.

వానరశ్రేష్ఠుఁడగు హనుమంతుఁడు, ఆకాశంబునుండి పడు పెద్దకొఱవికట్టెవలెనున్న యాత్రిశిరుండు ప్రయోగించిన శక్తిని, తన్నుదాఁకకమున్నె, దానిఁబట్టి విఱిచి సింహనాదంబు గావించెను. అని, తాత్పర్యము.

తాం దృష్ట్వా ఘోరసంకాశాం శక్తిం భగ్నాం హనూమతా
ప్రహృష్టా వానరగణా వినేదు ర్జలదా ఇవ. ౪౦

టీక॥ వానరగణాః= వానరసమూహములు; హనూమతా=హనుమంతునిచేత; భగ్నాం= విఱువఁబడిన; ఘోరసంకాశాం= భయంకరమయినప్రకాశముగల; తాం=ఆ; శక్తిం= శక్తిని; దృష్ట్వా=చూచి; ప్రహృష్టాః=సంతసించినవారలై; జలదాఇవ = మేఘములవలె; వినేదుః=అఱచినవి.

అట్టి భయంకరాకారమయిన యాశక్తిని హనుమంతుండు విఱిచివేయుటం జూచి, వానరులు, సంతోషము నొంది, మేఘంబులభంగి, గర్జించిరి.

అని, తాత్పర్యము.

తతః ఖడ్గం సముద్యమ్య త్రిశిరా రాక్షసోత్తమః
నిజఘాన తదా వ్యూఢే వాయుపుత్రస్య వక్షసి. ౪౧

టీక॥ తతః=అంత; తదా=అప్పుడు; రాక్షసోత్తమః=రాక్షసశ్రేష్ఠుడగు; త్రిశిరాః=త్రిశిరుఁడు; ఖడ్గం=కత్తిని; సముద్యమ్య=ఎత్తి; వ్యూఢే=విశాలముయిన; వాయుపుత్రస్య=వాయుదేవుని కొడుకైన హనుమంతుని యొక్క; వక్షసి=రొమ్మునందు; నిజఘాన=కొట్టెను.

అంతనప్పుడు, రాక్షసవర్యుండగు త్రిశిరుండు, ఖడ్గంబుఁదీసి, విశాలంబగు హనుమంతుని వక్షస్థలంబుపైఁ గొట్టెను. అని, తాత్పర్యము.

ఖడ్గప్రహారాభిహతో హనూమాన్మారుతాత్మజః
ఆజఘాన త్రిశిరసం తలేనోరసి వీర్యవాన్. ౪౨

టీక॥ వీర్యవాన్=అధికమయినపరాక్రమముగల; మారుతాత్మజః=వాయుపుత్రుండగు; హనూమాన్=హనుమంతుండు; ఖడ్గప్రహారాభిహతః=కత్తిదెబ్బచేఁ గొట్టఁబడినవాఁడై; తలేన=అఱచేతిచేత; త్రిశిరసం=త్రిశిరుని; ఉరసి=ఱొమ్మునందు; ఆజఘాన=కొట్టెను.

పరాక్రమవంతుండగువాయుకుమారుండు హనుమంతుండు, ఖడ్గముచేఁగొట్టఁబడినవాఁడై, త్రిశిరునిఱొమ్మునందఱచేతం బహరించెను.

అని, తాత్పర్యము.

స తలాభిహతస్తేన స్రస్తహస్తాయుధో భువి
నిపపాత మహాతేజాస్త్రిశిరాస్త్యక్తచేతనః. ౪౩

టీక॥ మహాతేజాః=అధికమయినపరాక్రమముగల; సః=ఆ; త్రిశిరాః=త్రిశిరుండు; తేన=ఆహనుమంతునిచేత; తలాభిహతః=అఱచేతిచేఁగొట్టఁబడినవాఁడై; త్యక్తచేతనః=విడువఁబడినతెలివిగలవాఁడై; స్రస్తహస్తాయుధః=జాఱినచేతియాయుధముగలవాఁడై; భువి=నేలయందు; నిపపాత=పడెను.

మహాపరాక్రమశాలియగు నాత్రిశిరుండు, హనుమంతునియఱచేతిదెబ్బకు, మూర్ఛితుండై, చేతియాయుధంబుజాఱిపడ, నేలంబడెను.

అని, తాత్పర్యము.

స తస్య పతతః ఖడ్గం సమాచ్ఛిద్య మహాకపిః
ననాద గిరిసంకాశ స్త్రాసయన్ సర్వ నైరృతాన్. ౪౪

టీక॥ గిరిసంకాశః=పర్వతముతో సమానుఁడైన; సః=ఆ; మహాకపిః=హనుమంతుఁడు; పతతః=పడుచున్న; తస్య=ఆ త్రిశిరుని యొక్క; ఖడ్గం=కత్తిని; సమాచ్ఛిద్య=పెఱికికొని; సర్వనైరృతాన్=సమస్తరాక్షసులను; త్రాసయన్=భయపెట్టుచు; ననాద=అఱచెను.

పర్వతాకారుండగు నా హనుమంతుండు, అట్లు మూర్ఛితుండై నేలంబడుచున్న త్రిశిరుని చేతి ఖడ్గంబు పెఱికికొని, సమస్తరాక్షసులు భయపడునట్లు, సింహనాదంబు గావించెను.

అని, తాత్పర్యము.

అమృష్యమాణ స్తం ఘోష ముత్పపాత నిశాచరః
ఉత్పత్య చ హనూమంతం తాడయామాస ముష్టినా. ౪౫

టీక॥ నిశాచరః=రాక్షసుఁడైన త్రిశిరుఁడు; తం=ఆ; ఘోషం=ధ్వనిని; అమృష్యమాణః=ఓర్వనివాఁడై; ఉత్పపాత=లేచెను. ఉత్పత్య చ=లేచియు; హనూమంతం=హనుమంతుని; ముష్టినా=పిడికిటిచేత; తాడయామాస=కొట్టెను.

త్రిశిరుండు, హనుమంతుని సింహనాదంబు సహింపక, లేచి, హనుమంతుని, పిడికిటిపోటునం బొడిచెను.

అని, తాత్పర్యము.

తేన ముష్టి ప్రహారేణ సంచుకోప మహాకపిః
కుపితశ్చ నిజగ్రాహ కిరీటే రాక్షసర్షభమ్. ౪౬

టీక॥ మహాకపిః=హనుమంతుఁడు; తేన=ఆ; ముష్టిప్రహారేణ=పిడికిటిపోటుచేత; సంచుకోప=కోపించెను. కుపితశ్చ=కోపించినవాఁడునై; రాక్షసర్షభం=రాక్షసశ్రేష్ఠుఁడగు త్రిశిరుని; కిరీటే=కిరీటమునందు; నిజగ్రాహ=పట్టుకొనెను.

హనుమంతుండు, ఆపిడికిటిపోటునకుం బరమకుపితుండై, రాక్షసశ్రేష్ఠుఁడగు త్రిశిరుని కిరీటంబునం బట్టుకొనెను.

అని, తాత్పర్యము.

స తస్య శీర్షాణ్యసినా శితేన
కిరీటజుష్టాని సకుండలాని
క్రుద్ధః ప్రచిచ్ఛేద సుతోఽనిలస్య
త్వష్టుస్సుతస్యేవ శిరాంసి శక్రః. ౪౬

టీక॥ సః=ఆ; అనిలస్య=వాయువుయొక్క; సుతః=కొడుకైనహనుమంతుఁడు; క్రుద్ధః=కోపించినవాఁడై; శితేన=కఱకైన; అసినా=కత్తిచేత; కిరీటజుష్టాః=కిరీటములతోఁగూడినవియు; సకుండలాని=పోఁగులతోఁగూడినవియునగు; తస్య=ఆత్రిశిరునియొక్క; శీర్షాణి=తెలలను; త్వష్టుః=త్వష్టయొక్క; సుతస్య=కొడుకైనవిశ్వరూపునియొక్క; శిరాంసి=తలలను; శక్రఇవ=ఇంద్రుఁడువలె; ప్రచిచ్ఛేద=నఱికెను.

ఇంద్రుండు, త్వష్టృపుత్రుండగువిశ్వరూపునితలలనుఖండించినట్లు, ఆహనుమంతుండు, తీక్ష్ణంబగునాఖడ్గంబుచే, కిరీటకుండలాలంకృతంబులగునాత్రిశిరునిశిరస్సులమూఁడింటిని, ఛేదించెను.

అని, తాత్పర్యము.

తాన్యాయతాక్షాణ్యగసన్నిభాని
ప్రదీప్తవైశ్వానరలోచనాని
పేతుశ్శిరాంసీంద్రరిపోర్ధరణ్యాం
జ్యోతీంషి ముక్తాని యథార్కమార్గాత్. ౪౭

టీక॥ ఇంద్రరిపోః=ఇంద్రునిశత్రువగుత్రిశిరునియొక్క; ఆయతాక్షాని=పదువులయినకన్నులుగలవియు; అగసన్నిభాని=పర్వతములతో సమానములయినవియు; ప్రదీప్తవైశ్వానరలోచనాని=మండుచున్ననిప్పువంటికన్నులుగలవియునగు; తాని=ఆ; శిరాంసి=తలలు; ధరణ్యాం=భూమియందు; అర్కమార్గాత్=ఆకాశమునుండి; ముక్తాని=విడువఁబడిన; జ్యోతీంషియథా=నక్షత్రములువలె; పేతుః=పడినవి.

మండుచున్న నిప్పువంటినిడుదకన్నులుగలవియుఁ బర్వతాకారంబులునగు నా యింద్రశత్రువగు త్రిశిరుని తలలు

మూఁడును, ఆకాశంబుననుండి నక్షత్రములుపడునట్లు, నేలంబడినవి.

అని, తాత్పర్యము.

తస్మిన్ హతే దేవరిపౌ త్రిశీర్షే
హనూమతా శక్రపరాక్రమేణ
నేదుః ప్లవంగాః ప్రచచాల భూమీ
రక్షాంస్యథో దుద్రువిరే సమంతాత్. ౪౯

టీక॥ దేవరిపౌ=దేవతలశతృవయిన; తస్మిన్=ఆ; త్రిశీర్షే=త్రిశిరుఁడు; శక్రపరాక్రమేణ=ఇంద్రునియొక్క పరాక్రమమువంటి పరాక్రమముగల; హనూమతా=హనుమంతునిచేత; హతే=వధింపఁబడఁగా; ప్లవంగాః=వానరులు; నేదుః=అఱచిరి. భూమీః=భూమి; ప్రచచాల=చలించినది. అథో=అంతట; రక్షాంసి=రాక్షసులు; సమంతాత్=అంతటను; దుద్రువిరే=పరుగెత్తిరి.

దేవశత్రువయిన యాత్రిశిరుని, దేవేంద్ర పరాక్రముఁడగు హనుమంతుండు వధింపఁగానే, వానరులందఱు సంతోషంబున సింహనాదంబులు గావించిరి; భూమిచలనంబునొందినది; రాక్షసులు భయపడి దిక్కులకుం బాఱిరి.

అని, తాత్పర్యము.

హతం త్రిశిరసం దృష్ట్వా తథైవ చ మహోదరమ్
హతౌ ప్రేక్ష్య దురాధర్షౌ దేవాంతక నరాంతకౌ. ౫౦
చుకోప పరమామర్షీ మత్తో రాక్షస పుంగవః

టీక॥ హతం=చంపఁబడిన; త్రిశిరసం=త్రిశిరుని; తథైవచ=అట్లె; మహోదరంచ=మహోదరుని; దృష్ట్వా=చూచి; హతౌ=చంపఁబడిన; దురాధర్షౌ=ఎదిరింపసలవిగాని; దేవాంతకనరాంతకౌ=దేవాంతకుని నరాంతకుని; ప్రేక్ష్య=చూచి; పరమామర్షీ=అధికమయినకోపముగల; రాక్షసపుంగవః=రాక్షసశ్రేష్ఠుఁడగు; మత్తః=మహాపార్శ్వుఁడు (మహాపార్శ్వునకు మత్తుఁడని నామాంతరము); చుకోప=కోపించెను.

అట్లు త్రిశిరుండును మహోదరుండును వధింపఁబడుటయు, అంతకుమున్ను దుర్ధర్షులయిన దేవాంతకుండును నరాంతకుండును హతులగుటయుఁ జూచి, పరమకోపనుండగు రాక్షసోత్తముఁడైన మహాపార్శ్వుఁడు, మిక్కిలి యుగ్రకోపము నొందెను.

అని, తాత్పర్యము.

జగ్రాహార్చిష్మతీం ఘోరాం గదాం సర్వాయసీం శుభామ్. ౫౧
హేమపట్ట పరిక్షిప్తాం మాంసశోణిత ఫేనిలామ్
విరాజమానాం వపుషా శత్రుశోణిత రంజితామ్. ౫౨
తేజసా సంప్రదీప్తాగ్రాం రక్తమాల్య విభూషితామ్
ఐరావత మహాపద్మ సార్వభౌమ భయావహామ్. ౫౩

టీక॥ సః(అధ్యాహృతము)= ఆమహాపార్శ్వుఁడు; అర్చిష్మతీం = కాంతులుగలదియు; ఘోరాం= భయంకరమయినదియు; సర్వాయసీం= అంతయు నినుముతోఁ జేయఁబడినదియు; శుభాం= మంగళకరమయినదియు; హేమపట్టపరిక్షిప్తాం= బంగారుకట్లు చేఁ జుట్టఁబడినదియు; మాంసశోణితఫేనిలాం= మాంసముచేతను నెత్తురుచేతను నురుఁగుగలదియు; వపుషా= రూపముచేత; విరాజమానాం= ప్రకాశించుచున్నదియు; శత్రుశోణితరంజితాం= శత్రువుల నెత్తురుచేత ఎఱ్ఱగాఁ జేయఁబడినదియు; తేజసా= కాంతిచేత; సంప్రదీప్తాగ్రాం= ప్రకాశించుచున్నకొనగలదియు; రక్తమాల్యవిభూషితాం= ఎఱ్ఱని పుష్పమాలికచేత నలంకరింపఁబడినదియు; ఐరావత మహాపద్మ సార్వభౌమ భయావహాం= ఐరావతమునకుఁ బుండరీకమునకు సార్వభౌమమునకును భయము గల్గించునదియునగు; గదాం= గదను; జగ్రాహ= గ్రహించెను.

అమ్మహాపార్శ్వుఁడు, భయంకరాకారంబును అంతయు నినుముతోఁ జేయఁబడినదియు జయకరంబును బంగారు కట్టులతో నొప్పుచున్నదియు మాంసశోణితములచేఁ బూయఁబడినదియుఁ గాంతిచేఁ బ్రకాశించుచున్నదియు శత్రురక్తముచే నెఱ్ఱగానుండునదియు, జేదీప్యమానమయిన యగ్రముగలదియు రక్తపుష్పమాలికలచే నలంకరింపఁబడినదియునై ఐరావతము పుండరీకము సార్వభౌ

మమనునీదిగ్గజంబులకు భయంబుగల్గించునదియునగుగదం గ్రహించెను.

అని, తాత్పర్యము.

గదా మాదాయ సంక్రుద్ధో మత్తో రాక్షసపుంగవః
హరీన్ సమభి దుద్రావ యుగాంతాగ్ని రివ జ్వలన్. ౫౪

టీక॥ రాక్షసపుంగవః= రాక్షసశ్రేష్ఠుఁడగు; మత్తః= మహాపార్శ్వుఁడు; సంక్రుద్ధః=మిక్కిలి యాఁగోపించినవాఁడై; గదాం=గదను; ఆదాయ=తీసికొని; యుగాంతాగ్నిః ఇవ= ప్రళయకాలాగ్నివలె; ప్రజ్వలన్=మండుచు; హరీన్=వానరులను; సమభిదుద్రావ = తఱిమెను.

రాక్షసశ్రేష్ఠుఁడగు నా మహాపార్శ్వుఁడు, పరమకుపితుండై, గదచేతం గొని, ప్రళయకాలానలునివగిదిమండుచు, వానరులమీఁదికిఁబోయెను.

అని, తాత్పర్యము.

అథ ఋషభ స్సముత్పత్య వానరో రావణానుజమ్
మత్తానీక ముపాగమ్య తస్థౌ తస్యాగ్రతో బలీ. ౫౫

టీక॥ అథ=అంత; బలీ= అధికముయినబలముగల; ఋషభః= ఋషభుఁడను; వానరః = వానరుఁడు; సముత్పత్య=ఎగిరి; రావణానుజం= రావణుని తమ్ముఁడగు; మత్తానీకం = మహాపార్శ్వుని (మహాపార్శ్వునకుమత్తానీకుఁడనియుఁ బేరుగలదు); ఉపాగమ్య=పొంది; తస్య=అతనియొక్క; అగ్రతః=ముందట; తస్థౌ=నిలిచెను.

అంత, బలవంతుండగు ఋషభుండు, ఒక్క యెగురున రావణుని తమ్ముండగుమహాపార్శ్వునిఁ జేరి, యతనిముందటనిలిచెను. అని, తాత్పర్యము.

తం పురస్తాత్ స్థితం దృష్ట్వా వానరం పర్వతోపమమ్
ఆజఘానో రసి క్రుద్ధో గదయా వజ్రకల్పయా. ౫౬

స ౭౦

టీక॥ సః(అధ్యాహృతము)= ఆమహాపార్శ్వుఁడు; పురస్తాత్ = ముందట; స్థితం=నిలుచున్న ; తం=ఆ; పర్వతోపమం=పర్వతముతోఁబోలికగల; వానరం=ఋషభుని ; దృష్ట్వా=చూచి; క్రుద్ధః = కోపించినవాఁడై; వజ్రకల్పయా=వజ్రముతోసమానమయిన; గదయా=గదచేత; ఉరసి=ఱొమ్మునందు; ఆజఘాన=కొట్టెను.

ఆమహాపార్శ్వుఁడు, పర్వతాకారుండగు ఋషభుండు తనముందటనిలుచుటంజూచి,కోపించి, వజ్రసమానంబగుగదచే,నతనిఱొమ్మునఁగొట్టెను.

అని, తాత్పర్యము.

స తయాభి హత స్తేన గదయా వానరర్షభః
భిన్నవక్షా స్సమాధూత స్సుస్రావ రుధిరం బహు. ౪౭

టీక॥వానరర్షభః= వానరశ్రేష్ఠుఁడగు; సః=ఆఋషభుఁడు; తేన = ఆమహాపార్శ్వునిచేత; తయా=ఆ ; గదయా=గదచేత;అభిహతః=కొట్టఁబడినవాఁడై;భిన్నవక్షాః= పగిలినఱొమ్ముగలవాఁడై;సమాధూతః= చలించినవాఁడై:బహు=అధికమయిన;రుధిరం= నెత్తురును;సుస్రావ=కాఱెను.

వానరశ్రేష్ఠుండగుఋషభుండు, అట్లుమహాపార్శ్వునిచేగదతోఁగొట్టఁబడినవాఁడై,ఱొమ్ముపగిలి యధికముగానెత్తురుగాఱఁ,జలనంబునొందెను.

అని, తాత్పర్యము.

స సంప్రాప్య చిరా త్సంజ్ఞా మృషభో వానరర్షభః
అభిదుద్రావ వేగేన గదాం తస్య మహాత్మనః. ౪౮

టీక॥ వానరర్షభః=వానరశ్రేష్ఠుఁడగు; సః=ఆ; ఋషభః = ఋషభుండు, చిరాత్=బహుకాలమునకు; సంజ్ఞాం=తెలివిని; సంప్రాప్య=పొంది;మహాత్మనః=అధికమయినబలముగల ; తస్య= ఆమహాపార్శ్వునియొక్క ; గదాం=గదనుగూర్చి; వేగేన=వేగముచేత; అభిదుద్రావ=పరుగెత్తెను.

వానరశ్రేష్ఠుండగుఋషభుండు,చిట్టకేలకుమూర్ఛదేఱి, వేగంబున, మహా




బలుండగునామహాపార్శ్వునిగదముఁదికిం బరుగెత్తెను. అని, తాత్పర్యము.

గృహీత్వా తాం గదాం భీమా మావిధ్య చ పునః పునః
మత్తానీకం మహాత్మానం జఘాన రణమూర్ధని. ౫౯

టీక॥ సః(అధ్యాహృతము)=ఆఋషభుఁడు; భీమాం=భయంకరమయిన; తాం=ఆ; గదాం = గదను; గృహీత్వా=తీసికొని; పునఃపునః = మాటిమాటికి; ఆవిధ్యచ = త్రిప్పియు; రణమూర్ధని=యుద్ధాగ్రమునందు; మహాత్మానం = మహాబలుండగు; మత్తానీకం = మహాపార్శ్వుని ; జఘాన = కొట్టెను.

ఆఋషభుండట్లు భయంకరాకారమయినయాగదం బెత్తికొని పలుమాఱు గిఱగిఱం ద్రిప్పి, దానిచేయుద్ధంబున, మహాబలుండగుమహాపార్శ్వుం గొట్టెను. అని, తాత్పర్యము.

స స్వయా గదయా భగ్నో విశీర్ణ దశనేక్షణః
నిపపాత తతో మత్తో వజ్రాహత ఇవాచలః. ౬౦

టీక॥ తతః=అంత; సః=ఆ; మత్తః=మహాపార్శ్వుఁడు; స్వయా=తనదైన; గదయా=గదచేత; భగ్నః= విఱిగినవాఁడై; విశీర్ణదశనేక్షణః= రాలినపండ్లునుకండ్లునుగలవాఁడై; వజ్రాహతః=వజ్రముచేఁగొట్టఁబడిన; అచలఇవ=పర్వతమువలెనె; నిపపాత=పడెను.

అంత, నామహాపార్శ్వుండు, తనగదచేతనెకొట్టఁబడినవాఁడై, దంతములను నేత్రములనురాలి, వజ్రాయుధహతంబగుపర్వతంబుపగిది, నేలంగూలెను. అని, తాత్పర్యము.

విశీర్ణ నయనే భూమౌ గతసత్త్వే గతాయుషి
పతితే రాక్షసే తస్మిన్ విద్రుతం రాక్షసం బలమ్. ౬౧

టీక॥ తస్మిన్=ఆ; రాక్షసే=మహాపార్శ్వుఁడు; విశీర్ణనయనే=రాలినకన్నులుగలవాఁడై; గతసత్త్వే=పోయినబలముగలవాఁడై; గతాయుషి=పోయి




నయామయుస్సుగలవాఁడై; భూమౌ=నే లయందు; పతితే= పడినవాఁడుకాఁగా; రాక్షసం=రాక్షససంబంధియగు; బలం=సైన్యము; విద్రుతం=పరుగెత్తినది.

ఆమహాపార్శ్వుఁడు కన్నులు, వీడిపడ, గతబలుండై, గతజీవితుండై, నేలం బడినంతనే, రాక్షససైన్యముభయంబునం బాఱినది. అని, తాత్పర్యము.

తస్మిన్ హతే భ్రాతరి రావణస్య
తత్సైన్యమాసీ ద్బల మర్ణవాభమ్
త్యక్తాయుధం కేవల జీవితార్థం
దుద్రావ భిన్నార్ణవ సన్నికాశమ్. ౬౨

టీక॥ తస్మిన్=ఆ; రావణస్య=రావణునియొక్క; భ్రాతరి=తమ్ముఁడైనమహాపార్శ్వుఁడు; హతే=వధింపఁబడఁగా; అర్ణవాభం=సముద్రముయొక్క కాంతివంటికాంతిగల; తత్=ఆ; సైన్యగతానాం= రాక్షసులయొక్క; బలం= సైన్యము; త్యక్తాయుధం=విడువఁబడిన యాయుధములుగలదై; కేవలజీవితార్థం= ప్రాణముమాత్రమె ప్రయోజనముగాఁగలదై; భిన్నార్ణవ సన్నికాశం= పగిలినసముద్రముతో సమానముగా; దుద్రావ=పరుగెత్తెను.

ఆ రావణుని తమ్ముఁడగు మహాపార్శ్వుఁడు, హతుండు కాఁగానే, సముద్రసమానమయిన రాక్షససైన్యము, ఆయుధంబులువిడిచి, బ్రతికినంజాలునని, చెలియలికట్టదాఁటినసముద్రంబుపగిదిఁ బరుగెత్తినది. అని, తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
యుద్ధకాండే,సప్తతితమస్సర్గః.
ఇది, సప్తతితమసర్గము.
ఇది, పరమార్థచంద్రికాఖ్యంబగు, శ్రీమద్రామాయణాంధ్ర
వ్యాఖ్యానంబునందు, యుద్ధకాండ సప్తతితమసర్గటీక
ముగిసినది.

శ్రీః

ఏకసప్తతితమసర్గప్రారంభః.

స్వబలం వ్యథితం దృష్ట్వా తుములం రోమహర్షణమ్
భ్రాతౄంశ్చ నిహతాన్ దృష్ట్వా శక్రతుల్యపరాక్రమాన్ ॥ ౧
పితృవ్యౌ చాపి సందృశ్య సమరే సంనిషూదితౌ
యుద్ధోన్మత్తం చ మత్తం చ భ్రాతరౌ రాక్షసర్షభౌ. ౨
చుకోప చ మహాతేజా బ్రహ్మదత్తవరో యుధి
అతికాయోఽద్రిసంకాశో దేవదానవదర్పహా. ౩

టీక॥ తుములం = దొమ్మిగాను; రోమహర్షణం = వెండ్రుకలు గగుర్పాటు నొందించునట్లుగాను; వ్యథితం = పీడింపబడిన; స్వబలం = తమసైన్యమును; దృష్ట్వా = చూచి; నిహతాన్ = చంపబడిన; శక్రతుల్యపరాక్రమాన్ = దేవేంద్రునితో సమానమయినపరాక్రమముగల; భ్రాతౄంశ్చ = తోడబుట్టువులను; దృష్ట్వా = చూచి; సమరే = యుద్ధమునందు; సంనిషూదితౌ = వధింపబడిన; పితృవ్యౌ = పినతండ్రులయిన; రాక్షసర్షభౌ = రాక్షసశ్రేష్ఠులయిన; భ్రాతరౌ = అన్నదమ్ములగు; యుద్ధోన్మత్తంచ = మహోదరుని; మత్తంచ = మహాపార్శ్వుని; సందృశ్యచాపి = చూచియు; మహాతేజాః = అధికమయినపరాక్రమముగలవాడును; బ్రహ్మదత్తవరః = బ్రహ్మదేవునిచేనివ్వబడినవరముగలవాడును; అద్రిసంకాశః = పర్వతముతోసమానమును; యుధి = యుద్ధమునందు; దేవదానవదర్పహా = దేవతలయొక్కయు దానవులయొక్కయు గర్వమును హరించువాడనగు; అతికాయః = అతికాయుడు; చుకోపచ = కోపించెను.

అట్లుతమసైన్యమంతయు కలంగివచ్చి రోమహర్షణంబుగాం బోవుటయు, దేవేంద్రపరాక్రములగుతోడబుట్టువులవధింపబడుటయు, మఱియు దనపినతండ్రులును రాక్షసోత్తములునగుయన్నదమ్ములు, మహోదరమహాపార్శ్వులు, యుద్ధంబుననిహతులగుటయుంజూచి, మహాతేజుండు బ్రహ్మదేవు

నివలనవరంబువడసినవాఁడును బ్రహ్మతా కారుండును యుద్ధంబున దేవ దానవులగ ర్వంబు నేనియణంపఁజాలినవాఁడునగు నతికాయుండు, మిక్కిలియుఁ గోపం బునొందెను. అని, తాత్పర్యము.

స భాస్కర సహస్రస్య సంఘాతమివ భాస్వరమ్
రథ మాస్థాయ శక్రారి రభిదుద్రావ వానరాన్. ౪

టీక॥శక్రారిః=దేవేంద్రశత్రువయి నః;సః=ఆయతికాయుఁడు ; భాస్కర సహస్రస్య= సూర్యుల వేయింటియొ క్క;సంఘాతమివ=సమూహమువలె; భాస్వరం=ప్రకాశించుచున్న; రథం= రథమును;ఆస్థాయ=అధిష్ఠించి ; వాన రాన్=వానరులను;అభిదుద్రావ= తఱిమెను.

దేవేంద్ర శత్రువయిన యత్యతి కాయుఁడు, వేయి సూర్యులుంబోలె దేదీప్యమానంబయిన రథంబునారోహించి, వానరులమీఁదికడరెను.

అని, తాత్పర్యము.

స విస్ఫార్య్య మహ చ్చాపం కిరీటీ మృష్ట కుండలః
నామ విశ్రావయా మాస ననాదచ మహాస్వనమ్. ౫

టీక॥కిరీటీ=కిరీటము గలవాఁడును; మృష్టకుండలః=స్వచ్ఛములయిన కుండలములుగలవాఁడునగు;సః= ఆయతికా యుఁడు; మహత్=గొప్పదగు ; చాపం=ధనుస్సును;విస్ఫార్య్య=ధ్వనింపఁజే సి;నామ=పేరును;విశ్రావయామాస= వినిపించెను.మహాస్వనం= అధికమయి నధ్వనిగలుగునట్లు; ననాదచ= అఱచెను.

కిరీటంబును స్వచ్ఛంబులగుకుండలంబులునుధరించియున్నయాఅతికాయుండు, అల్లెత్రాటిధ్వనిగదుర , ధనుస్సు సారించి, తనపేరెల్లెడల వినిపించుచు, మహాధ్వనిగలుగునట్లుసింహనాదముచేసెను. అని, తాత్పర్యము.

తేన సింహ ప్రణాదేన నామ విశ్రావణేనచ

జ్యాశబ్దేన చ భీమేన త్రాసయామాస వానరాన్. ౬

టీక॥సః(అధ్యాహృతము)= ఆఅతికాయుఁడు; తేన=ఆ; సింహప్రణాదేన=సింహనాదముచేతను; నామవిశ్రావణేనచ=పేరువినిపించుటచేతను; భీమేన=భయంకరమయిన; జ్యాశబ్దేనచ=అల్లెత్రాటిధ్వనిచేతను; వానరాన్= వానరులను; త్రాసయామాస= భయపడఁజేసెను.

ఆఅతికాయుని సింహనాదమునకును పేరువినిపించుటకును భయంకరంబగు జ్యాశబ్దంబునకును , వానరులందఱు భయమునొందిరి.

అని, తాత్పర్యము.

తే దృష్ట్వా దేహ మాహాత్మ్యం కుంభకర్ణోఽయ ముత్థితః
భయార్తా వానరా స్సర్వే సంశ్రయంతే పరస్పరమ్. ౭

టీక॥తే=ఆ; వానరాః=వానరులు; సర్వే=అందఱు; దేహమాహాత్మ్యం=దేహముయొక్క గొప్పతనమును ; దృష్ట్వా=చూచి; అయం=ఈ ; కుంభకర్ణః=కుంభకర్ణుఁడు; ఉత్థితః= లేచినాఁడు; ఇతి(అధ్యాహృతము)=అని; భయార్తాః=భయముచేఁ పీడింపఁబడినవారలై ; పరస్పరం= ఒండొరులను; సంశ్రయంతే=ఆశ్రయించిరి.

ఆవానరులందఱు, అతికాయునిమహాదేహమునుజూచి, “కుంభకర్ణుఁడు మఱలలేచివచ్చినవాఁడు” అనిభయపీడితులయి, యొకరినొకరు ఆశ్రయించిరి. అని, తాత్పర్యము.

తే తస్య రూప మాలోక్య యథా విష్ణో స్త్రివిక్రమే
భయా ద్వానర యూధాస్తే విద్రవంతి తత స్తతః.

టీక॥తే=ఆవానరులు; త్రివిక్రమే= త్రివిక్రమావతారమునందు ; విష్ణోర్యథా=విష్ణుదేవునియొక్కవలె; తస్య= ఆఅతికాయునియొక్క; రూపం=రూపమును; ఆలోక్య=చూచి; తే=ఆ; వానరయూథాః=వానరసమూహములు ; భయాత్=భయమువలన; తత స్తతః= అచ్చటచ్చటికి; విద్రవంతి=పరుగెత్తిరి.

ఆవానరులు, త్రివిక్రమావతారమునందలి విష్ణుదేవుని రూపమువలె నున్నయాఅతికాయునిరూపముంజూచి, భయపడి,ఇట్టటుపాఱిపోయిరి.

అని, తాత్పర్యము.

తేతికాయం సమాసాద్య వానరా మూఢచేతసః
శరణ్యం శరణం జగ్ముర్లక్ష్మణాగ్రజ మాహవే. ౯

టీక॥ తే=ఆ; వానరాః=వానరులు; అతికాయం=అతికాయుని; సమాసాద్య=పొంది; మూఢచేతసః = మోహమునొందినమనస్సుగలవారలై ; ఆహవే=యుద్ధమునందు; శరణ్యం=శరణుపొందఁదగిన; లక్ష్మణాగ్రజం= లక్ష్మణునియన్నయగు రాముని ; శరణం=రక్షకునిఁగా; జగ్ముః=పొందిరి.

ఆవానరులు, అతికాయునింజూచి, ఏమియుందోఁచక పరమభీతులై, నిర్విణ్ణులై, యుద్ధంబున, శరణ్యుండగు లక్ష్మణునియన్న రామునిశరణుచొచ్చిరి.

అని, తాత్పర్యము.

తతో తికాయం కాకుత్స్థో రథస్థం పర్వతోపమమ్
దదర్శ ధన్వినం దూరా ద్గర్జంతం కాలమేఘవత్. ౧౦

టీక॥ తతః=అంత; కాకుత్స్థః= రాముఁడు; దూరాత్= దూరముననుండి; రథస్థం=రథముననున్నవాఁడును; పర్వతోపమం= పర్వతముతోఁ బోలికగలవాఁడును; ధన్వినం= ధనుస్సుగలవాఁడును; కాలమేఘవత్= ప్రలయమేఘమువలె; గర్జంతం=గర్జించుచున్నవాఁడునగు; అతికాయం=అతికాయుని; దదర్శ=చూచెను.

అంత, రాముండు, రథగతుండును బర్వతాకారుండును ధనుర్ధరుండును బ్రలయకాలమేఘంబుకైవడి గర్జించుచున్నవాఁడునగు నతికాయుని,దూరంబుననుండి,చూచెను.

అని, తాత్పర్యము.

స తం దృష్ట్వా మహాత్మానం రాఘవస్తు విసిష్మియే

వానరాన్ సాంత్వయిత్వాథ విభీషణ మువాచ హ. ౧౧

టీక॥సః=ఆ; రాఘవస్తు=రాముఁడును; మహాత్మానం=అధికమయినబలముగల; తం=ఆఅతికాయుని; దృష్ట్వా=చూచి; విసిష్మియే=ఆశ్చర్యమునొందెను. అథ=అంత; వానరాన్=వానరులను; సాంత్వయిత్వా=ఆశ్వాసించి; విభీషణం=విభీషణునిఁగూర్చి; ఉవాచ=చెప్పెను "హ" అనునది పాదపూరణార్థము.

రాముండు, మహాత్ముండగు నాయతికాయుం జూచి, యాశ్చర్యమునొంది, వానరుల నాశ్వాసించి, విభీషణుం జూచి, యిట్లని, చెప్పెను. అని, తాత్పర్యము.

కోఽసౌ పర్వతసంకాశో ధనుష్మాన్ హరిలోచనః
యుక్తే హయసహస్రేణ విశాలే స్యందనే స్థితః. ౧౨

టీక॥పర్వతసంకాశః= పర్వతముతో సమానుండును; ధనుష్మాన్=గొప్పవిల్లుగలవాఁడును; హరిలోచనః=సింహముయొక్క కన్నులవంటి కన్నులుగలవాఁడును; హయసహస్రేణ=గుఱ్ఱములవేయింటితో; యుక్తే= కూడిన; విశాలే=విశాలమయిన; స్యందనే= రథమునందు; స్థితః=కూర్చున్నవాఁడునగు; అసౌ= ఈతఁడు; కః=ఎవ్వఁడు?

వేయిగుఱ్ఱంబులుగట్టిన విశాలరథంబున నున్నాఁడే; ఈపర్వతాకారుండును ధనుర్ధరుండును సింహలోచనుండును నగువీఁ డెవ్వఁడు? అని, తాత్పర్యము.

య ఏష నిశితై శ్శూలై స్సుతీక్ష్ణైః ప్రాస తోమరైః
అర్చిష్మద్భి ర్వృతో భాతి భూతైరివ మహేశ్వరః. ౧౩

టీక॥ యః=ఏ; ఏషః=ఈతఁడు; అర్చిష్మద్భిః=కాంతిమంతములగు; నిశితైః=తీక్ష్ణములయిన; శూలైః= శూలములచేతను; సుతీక్ష్ణైః= మిక్కిలియాఁగలకులయిన; ప్రాసతోమరైః=ఈటెలచేతనుచిల్లకోలలచేతను; వృతః= చుట్టఁబడినవాఁడై; భూతైః=భూతములచేత; వృతః(అధ్యాహృతము)= చుట్టఁబడి

స; మహేశ్వర ఇవ= శివుఁడువలె; భాతి = ప్రకాశించుచున్నాఁడో; అసౌ కః(అధ్యాహృతము)=ఈతఁడెవ్వఁడు?

కాంతిమంతములగు శూలములచేతను ప్రాసములచేతను తోమరములచేతను బరివేష్టితుండై, భూతంబులచేఁ బరివేష్టితుండగు రుద్రునికైవడిఁ బ్రకాశించుచున్నాఁడే, ఈతం డెవ్వఁడు?

అని, తాత్పర్యము.

కాలజిహ్వ ప్రకాశాభి ర్య ఏషోతి విరాజతే
ఆవృతో రథ శక్తిభి ర్విద్యుద్భి రివ తోయదః. ౧౪

టీక॥యః=ఏ;ఏషః=ఈతఁడు; కాలజిహ్వాప్రకాశాభిః=మృత్యువుయొక్క నాలుకయొక్క కాంతివంటికాంతికల; రథశక్తిభిః=రథమునందలిశక్తులచేత;ఆవృతః = చుట్టఁబడినవాఁడై;విద్యుద్భిః=మెఱపులచేత;తోయద ఇవ=మేఘమువలె;అతివిరాజితే=మిక్కిలియుఁ బ్రకాశించుచున్నాఁడో;అసౌకః(అధ్యాహృతము)=ఈతఁడు,ఎవ్వఁడు?

మఱియు మృత్యువుయొక్క నాలుకలువలె రాజిల్లుచుండు శక్తులతోఁగూడినవాఁడై, మెఱపులతోఁగూడిన మేఘమువలె వెలుఁగుచున్నాఁడే; ఈతఁడెవ్వఁడు? అని, తాత్పర్యము.

ధనూంషి చాస్య సజ్యాని హేమపృష్ఠాని సర్వశః
శోభయంతి రథశ్రేష్ఠం శక్రచాప ఇవాంబరమ్. ౧౫

టీక॥అస్య=ఈతనియొక్క; సర్వశః=అన్నియు; సజ్యాని=అల్లెత్రాటితోఁగూడినవియు;హేమపృష్ఠాని=బంగారువికారములయిన వెనుకటిభాగములుగలవియునగు; ధనూంషిచ= విండ్లును; రథశ్రేష్ఠం= రథోత్తమమును; శక్రచాపః = ఇంద్రధనుస్సు; అంబరమివ=ఆకాశమునువలె;శోభయంతి= ప్రకాశింపఁజేయుచున్నవి.

అన్నియుసజ్యంబులయిపృష్ఠభాగంబులఁ గాంచనాలంకృతంబులయియీతనిధనుస్సులును, ఇంద్రధనుస్సు ఆకాశమునుంబోలె,రథమును,ఎంతయు నలంకరించుచున్నవి అని, తాత్పర్యము.

స ౬౧

క ఏష రక్షశ్శార్దూలో రణభూమిం విరాజయన్
అభ్యేతి రథినాం శ్రేష్ఠో రథే నాదిత్య తేజసా. ౧౬

టీక॥ రథినాం= రథికులలో ; శ్రేష్ఠః=ఉత్తముఁడు; ఆదిత్యతేజసా=సూర్యునికాంతివంటికాంతిగల; రథేన=రథముచేత; రణభూమిం=యుద్ధభూమిని; విరాజయన్=ప్రకాశింపఁజేయుచు; అభ్యేతి=వచ్చుచున్నాఁడు. ఏషః=ఈ; రక్షశ్శార్దూలః= రాక్షసశ్రేష్ఠుఁడు; కః=ఎవ్వఁడు?

ఈరథికోత్తముఁడు, సూర్యతేజంబు గలరథంబునఁ గూర్చుండి యుద్ధభూమిని వెలుఁగఁజేయుచు, వచ్చుచున్నాఁడే; ఈరాక్షససింహుం డెవ్వఁడు? అని, తాత్పర్యము.

ధ్వజశృంగప్రతిష్ఠేన రాహుణాభి విరాజతే
సూర్యరశ్మినిభైర్బాణైర్దిశో దశ విరాజయన్. ౧౭

టీక॥ఏషః(అధ్యాహార్యము)= ఈతఁడు; సూర్యరశ్మినిభైః= సూర్యునికిరణములతో సమానములయిన; బాణైః= బాణములచేత; దశ=పదియయిన; దిశః=దిక్కులను; విరాజయన్ = ప్రకాశింపఁజేయుచు; ధ్వజశృంగప్రతిష్ఠేన= టెక్కెముయొక్క శిఖరమునందు ఉనికిగల; రాహుణా=రాహువుచేత, అభివిరాజతే=ప్రకాశించుచున్నాఁడు.

ఈరాక్షసోత్తముఁడు , సూర్యకిరణంబులంబోనిబాణంబులచే దశదిశలం బ్రకాశింపఁజేయుచు, ధ్వజశిఖరంబుననుండు రాహువుచే నెంతయువొప్పుచున్నాఁడు. అని, తాత్పర్యము.

త్రిణతం మేఘనిర్హ్రాదం హేమపృష్ఠ మలంకృతమ్
శతక్రతుధనుఃప్రఖ్యం ధను శ్చాస్య విరాజతే. ౧౮

టీక॥ త్రిణతం=మూఁడిటవంగినదియు; మేఘనిర్హ్రాదం= మేఘముయొక్క ధ్వనివంటిధ్వనిగలదియు; హేమపృష్ఠం - బంగారు వికారమయిన వెనుకటి భాగముగలదియు; అలంకృతం=అలంకరింపఁబడినదియు ; శతక్రతుధనుఃప్రఖ్యం-

ఇంద్రధనుస్సుతో సమానమయినదియు నగు;అస్య=ఈతనియొక్క ; ధనుశ్చ=విల్లును;విరాజతే=ప్రకాశించుచున్నది.

ఆద్యంతముల యందును మధ్యమునందును వంగియుండునదియు మేఘధ్వనివంటిజ్యాధ్వనిగలదియును, గాంచనాలంకృతంబును ఇంద్రధనుస్సుతోసరియయినదియునగునీతనిచేతివిల్లును,ఎంతయు బ్రకాశించుచున్నది

అని, తాత్పర్యము.

సధ్వజ స్సపతాకశ్చ సానుకర్షో మహారథః
చతుస్సాదిసమాయుక్తో మేఘ స్తనితనిస్వనః. ౧౯

టీక॥ మహారథః=గొప్పరథము ; సధ్వజః=చిహ్నముతోఁగూడిన పెక్కుములతోఁగూడినదై;సపతాకశ్చ = సాధారణములయిన పెక్కుములతోఁ గూడినదై;సానుకర్షః=క్రిందిమ్రానుతోఁ గూడినదై; చతుస్సాదిసమాయుక్తః=నలుగురుసారథులతోఁగూడినదై; మేఘస్తనితనిస్వనః=మేఘముయొక్క గర్జనమువంటిధ్వనిగలదై; విరాజతే(అధ్యాహృతము)=ప్రకాశించుచున్నది.

ఈతనిమహారథము , ధ్వజపతాకలతోను అనుకర్షముతోనుంగూడి,నలుగురుసారథులచేఁ దోలఁబడుచున్నదై, మేఘగర్జనమువంటిధ్వనిగలదై యెంతయుఁబ్రకాశించుచున్నది.

అని, తాత్పర్యము.

వింశతి ర్దశ చాష్టౌచ తూణ్యో స్య రథమాస్థితాః
కార్ముకాణిచ భీమాని జ్యాశ్చ కాంచన పింగళాః. ౨౦

టీక॥ వింశతిః=ఇరువదియు; దశచ=పదియు; అష్టౌచ= ఎనిమిదియు; తూణ్యః=అమ్ములపొదులు;అస్య=ఇతనియొక్క;రథం=రథమును; అస్థితాః=అధిష్ఠించియున్నవి. భీమాని=భయంకరములయిన; కార్ముకానిచ=ధనుస్సులును; కాంచనపింగళాః= బంగారమువలెబింగళవర్ణములయిన; జ్యాశ్చ=అల్లెత్రాళ్లును;సంతి(అధ్యాహృతము)=ఉన్నవి.

ఈతని రథంబుపై ముప్పదియెనిమిదియమ్ములపొదులున్నవి; మఱియుభయంకరములయినధనుస్సులును బంగారువన్నెగలఅల్లెత్రాళ్లును పెక్కులున్నవి. అని, తాత్పర్యము.

ద్వేచ ఖడ్గౌ రథగతౌ పార్శ్వస్థౌ పార్శ్వశోభితౌ
చతుర్హస్తత్సరుచితౌ వ్యక్తహస్తదశాయతౌ. ౨౧

టీక. చతుర్హస్తత్సరుచితౌ = నాలుగుచేతుల ప్రమాణముగల పిడితోఁ గూడినవియు; వ్యక్తహస్తదశాయతౌ = స్పష్టముగను బదిచేతులచే నిడుపులైనవియు; ద్వే = రెండయిన; ఖడ్గౌ చ = కత్తులును; రథగతౌ = రథమునొందినవై; పార్శ్వస్థౌ = ప్రక్కలనున్నవై; పార్శ్వశోభితౌ = ప్రక్కలచేఁ బ్రకాశించుచున్నవై; స్తః(అధ్యాహృతము) = ఉన్నవి.

నాలుగుచేతుల ప్రమాణముగల పిడి గలవియుఁ బదిచేతుల నిడుపుగలవియునగు ఖడ్గములు రెండు, రథంబున, ఇరుపార్శ్వభాగంబుల నలంకరించుచున్నవి. అని, తాత్పర్యము.

రక్తకంఠగుణో ధీరో మహాపర్వతసన్నిభః
కాలః కాలమహావక్త్రో మేఘస్థ ఇవ భాస్కరః. ౨౨

టీక. ఏషః(అధ్యాహృతము) = ఈతఁడు; రక్తకంఠగుణః = ఎఱ్ఱనికంఠమునందలిపుష్పమాలికగలవాఁడై; ధీరః = ధైర్యముగలవాఁడై; మహాపర్వతసన్నిభః = పెద్దపర్వతముతోసమానుఁడై; కాలః = నల్లనివాఁడై; కాలమహావక్త్రః = మృత్యువునకువలె పెద్దనోరుగలవాఁడై; మేఘస్థః = మేఘంబునందున్న; భాస్కర ఇవ = సూర్యునివలె; వర్తతే(అధ్యాహృతము) = ఉన్నాఁడు.

ఈతఁడు, ఎఱ్ఱనిపుష్పమాలికనుకంఠమున దాల్చి ధీరుండై మహాపర్వతాకారుండై నీలవర్ణుండై మృత్యువునకుంబోలె పెద్దనోరుగలవాఁడై మేఘచ్ఛన్నుండగు సూర్యునిఁబోలెఁ బ్రకాశిల్లుచున్నాఁడు. అని, తాత్పర్యము.

కాంచనాంగదనద్ధాభ్యాం భుజాభ్యామేష శోభతే
శృంగాభ్యామివ తుంగాభ్యాం హిమవాన్ పర్వతోత్తమః. ౨౩

టీక. ఏషః = ఇతఁడు; కాంచనాంగదనద్ధాభ్యాం = బంగారుబాహుపురులచేఁగట్టఁబడిన; భుజాభ్యాం = భుజములచేత; తుంగాభ్యాం = ఉన్నతములయి

నః శృంగాభ్యాం=శిఖరములచేత; పర్వతోత్తమః=పర్వతశ్రేష్ఠముగు; హిమవానివ=హిమవత్పర్వతమువలె; శోభతే=ప్రకాశించుచున్నాఁడు.

ఈ రాక్షసుఁడు, బంగారుబాహుపురులచేనలంకృతములయిన యున్నతములగుభుజములచే, ఉన్నతములగుశిఖరములచేహిమవత్పర్వతమువలెఁ, బ్రకాశించుచున్నాఁడు. అని, తాత్పర్యము.

కుండలాభ్యాంతు యస్యైత ద్భాతి వక్త్రం శుభేక్షణమ్
పునర్వస్వంతరగతం పూర్ణం బింబ మివైందవమ్. ౨౪
ఆచక్ష్వ మే మహాబాహో త్వమేనం రాక్షసోత్తమమ్
యం దృష్ట్వా వానరా స్సర్వే భయార్తా విద్రుతా దిశః. ౨౫

టీక॥ మహాబాహో=పెద్దచేతులుగలవిభీషణుఁడా! యస్యతు=ఎవ్వనియొక్కయు; ఏతత్=ఈ; శుభేక్షణం=మంగళకరములయినకన్నులుగల; వక్త్రం=ముఖము; కుండలాభ్యాం=పోఁగులచేత; పునర్వస్వంతరగతం=పునర్వసు నక్షత్రముల మధ్యమునొందిన; పూర్ణం=నిండిన; ఐందవం=చంద్రసంబంధియగు; బింబమివ=బింబమువలె; భాతి=ప్రకాశించుచున్నదో; యం=ఎవ్వని; దృష్ట్వా=చూచి; వానరాః=వానరులు; సర్వే=అందఱును; భయార్తాః=భయపీడితులయి; దిశః=దిక్కులనుగూర్చి; విద్రుతాః=పరుగెత్తినారో; ఏనం=ఈ; రాక్షసోత్తమం=రాక్షసశ్రేష్ఠుని; త్వం=నీవు; మే=నాకొఱకు; ఆచక్ష్వ=చెప్పుము.

మహాబాహుండవగు విభీషణుఁడా! మంగళకరములగు నేత్రములుగల యెవ్వనిముఖము కుండలములు దాల్చియుండుటచే, పునర్వసునక్షత్రముల నడుమనుండు పూర్ణమగు చంద్రబింబమువలె నొప్పుచున్నదో, మఱియు నెవ్వనిఁ జూచి, వానరులందఱు భయమునొంది పరుగెత్తుచున్నారో, అట్టియీ రాక్షసోత్తముఁడెవ్వఁడో, నీవునాకుఁ జెప్పుము. అని, రాముండు, విభీషణునడిగెను. అని, తాత్పర్యము.

స పృష్టో రాజపుత్రేణ రామేణామిత తేజసా

ఆచచక్షే మహాతేజా రాఘవాయ విభీషణః. ౨౨

టీక॥ మహాతేజాః=అధికమయిన పరాక్రమముగల; సః=ఆ; విభీషణః=విభీషణుఁడు ; అమితతేజసా=కొలఁదిలేని తేజస్సుగల; రాజపుత్రేణ=రాజకొమరుఁడగు; రామేణ=రామునిచేత; పృష్టః=అడుగఁబడినవాఁడై ; రాఘవాయ=రామునికొఱకు; ఆచచక్షే = చెప్పెను.

మహాతేజుండగు విభీషణుఁడు, రాజకొమరుండును కొలందిలేని తేజస్సు కలవాఁడునగు రాముండడుగుటను విని, రామున,కిట్లని, చెప్పెను.

అని, తాత్పర్యము.

దశగ్రీవో మహాతేజా రాజా వైశ్రవణానుజః
భీమకర్మా మహోత్సాహో రావణో రాక్షసాధిపః. ౨౩

టీక॥ మహాతేజాః= అధికమయినపరాక్రమముగలవాఁడును; వైశ్రవణానుజః=కుబేరునితమ్ముఁడును; భీమకర్మా= భయంకరములయిన కార్యములు గలవాఁడును; మహోత్సాహః= అధికమయినయుత్సాహముగలవాఁడును; దశగ్రీవః=పదికంఠములుగలవాఁడును; రాక్షసాధిపః= రాక్షసులకుఁబ్రభువునగు; రాజా=రాజయిన; రావణః= రావణుఁడు; అస్తి(అధ్యాహృతము)= ఉన్నాఁడు.

మహాతేజుండును కుబేరునితమ్ముండును భయంకరకర్ముండు మహోత్సాహుండును రాక్షసేశ్వరుండునగు రాజు రావణుండున్నాఁడుగదా!

అని, తాత్పర్యము.

తస్యాపి వీర్యవాన్ పుత్రో రావణప్రతిమో రణే
వృద్ధసేవీ శ్రుతిధరః సర్వాస్త్ర విదుషాం వరః. ౨౪
అశ్వపృష్ఠే రథే నాగే ఖడ్గే ధనుషి కర్షణే
భేదే సాంత్వే చ దానే చ నయే మంత్రే చ సమ్మతః. ౨౫

టీక॥ తస్య=ఆరావణునకు ; వీర్యవాన్ = అధికమయినపరాక్రమముగల

వాఁడును; రణే=యుద్ధమునందు; రావణప్రతిమః = రావణునితోఁబోలికగల వాఁడును; వృద్ధసేవీ= పెద్దలను సేవించువాఁడును; శ్రుతిధరః= విద్యలధరించువాఁడును; సర్వాస్త్రవిదుషాం= సమస్తములయినయస్త్రములు దెలిసినవారలలో; వరః= శ్రేష్ఠుఁడును; అశ్వపృష్ఠే=గుఱ్ఱమువీఁపునందును; రథే= రథమునందును; నాగే= ఏనుంగునందును; ఖడ్గే=కత్తియందును; ధనుషి=ధనుస్సునందును; కర్షణే=కృషియందును; భేదే=భేదోపాయమునందును; సాంత్వే చ=సామోపాయమునందును; దానే చ=దానోపాయమునందును; నయే= నీతియందును; మంత్రే చ=ఆలోచనమునందును; సమ్మతః = పూజింపఁబడినవాఁడునగు; పుత్రః=కొడుకు; ఆసీత్= కలిగెను.

ఆ రావణునకుఁ, బరాక్రమవంతుఁడును యుద్ధంబున రావణునంతటివాఁడును వృద్ధులసేవించువాఁడును విద్యావంతుండును సమస్తాస్త్రవేత్తలలోనునుత్తముఁడును గుఱ్ఱముపైనను రథంబుమీఁదను గజంబుమీఁదను ధనుర్విద్యయందును కృషియందును సామదానభేదోపాయంబులయందును నీతియందును ఆలోచనమునందును, సమర్థుఁడని యెన్నికగన్నవాఁడునగు, పుత్రుఁడున్నాఁడు.

అని, తాత్పర్యము.

యస్య బాహూ సమాశ్రిత్య లంకా వసతి నిర్భయా
తనయం ధాన్యమాలిన్యా అతికాయ మిమం విదుః. ౩౦

టీక॥ యస్య= ఎవ్వనియొక్క; బాహూ= భుజములను; సమాశ్రిత్య=ఆశ్రయించి; లంకా=లంకాపురి; నిర్భయా=భయములేనిదై; వసతి= ఉన్నదో; ఇమం=ఇతని; తం (అధ్యాహృతము)=అట్టి; ధాన్యమాలిన్యాః= ధాన్యమాలినియొక్క; తనయం=కొడుకైన; అతికాయం=అతికాయునిఁగా; విదుః= ఎఱిఁగిరి.

ఇతండు, ధ్యానమాలినికొడుకు, అతికాయుండు; ఇతనిబాహుబలమునాశ్రయించియె, లంకాపురినిర్భయంబుగా నున్నది. అని, తాత్పర్యము.

ఏతేనా రాధితో బ్రహ్మా తపసా భావితాత్మనా

అస్త్రాణిచాప్యవాప్తాని రిపవశ్చ పరాజితాః. ౩౧

టీక॥ భావితాత్మనా=ధ్యానింపఁబడినయాత్మగల; ఏతేన=ఈయతికాయునిచేత; బ్రహ్మా=బ్రహ్మదేవుఁడు; తపసా=తపస్సుచేత; ఆరాధితః=ఆరాధింపఁబడినాఁడు. అస్త్రాణిచాపి=ఆయుధములును; అవాప్తాని=పొందఁబడినవి. రిపవశ్చ=శత్రువులును; పరాజితాః=జయింపఁబడినారు.

భావితాత్ముండగు నీయతికాయుండు, తపస్సుచేసి బ్రహ్మదేవునారాధించి, దివ్యాస్త్రంబులంబొంది, శత్రువులను జయించినాఁడు. అని, తాత్పర్యము.

సురాసురై రవధ్యత్వం దత్త మస్మై స్వయంభువా
ఏతచ్చ కవచం దివ్యం రథశ్చైషోఽర్కభాస్వరః. ౩౨

టీక॥ స్వయంభువా=బ్రహ్మదేవునిచేత; అస్మై=ఈయతికాయునికొఱకు; సురాసురైః=దేవాసురులచేత; అవధ్యత్వం=వధింపఁగూడకుండుటయు; ఏతత్=ఈ; దివ్యం=ఉత్తమమయిన; కవచం=కవచమును; అర్కభాస్వరః=సూర్యునివలెఁ బ్రకాశించుచున్న; ఏషః=ఈ; రథశ్చ=రథమును; దత్తం=ఇయ్యఁబడినది.

బ్రహ్మదేవుఁడు, ఇయ్యతికాయునకు, దేవాసురులచే వధ్యుండు గాకుండుటయు, ఇద్దివ్య కవచంబును, సూర్యప్రకాశంబగు నీరథమును, ఒసంగెను. అని, తాత్పర్యము.

ఏతేన శతశో దేవా దానవాశ్చ పరాజితాః
రక్షితానిచ రక్షాంసి యక్షాశ్చాపి నిషూదితాః. ౩౩

టీక॥ ఏతేన=ఇయ్యతికాయునిచేత; దేవాః=దేవతలును; దానవాశ్చ=దానవులును; శతశః=నూఱుమాఱులు; పరాజితాః=జయింపఁబడిరి. రక్షాంసిచ=రాక్షసులును; రక్షితాని=రక్షింపఁబడిరి. యక్షాశ్చాపి=యక్షులును; నిషూదితాః=వధింపఁబడిరి.

ఇయ్యతికాయుండు, పెక్కుమార్లు, దేవతలను దానవులను జయించి రాక్షసుల రక్షించియున్నాఁడు; యక్షులను వధించియున్నాఁడు. అని, తాత్పర్యము.

వజ్రం విష్టంభితం యేన బాణై రింద్రస్య ధీమతః
పాశ స్సలిల రాజస్య రణే ప్రతిహత స్తథా. ౩౪
ఏషోతికాయో బలవా న్రాక్షసానా మథర్షభః
రావణస్య సుతో ధీమాన్ దేవదానవ దర్పహా. ౩౫

టీక॥ యేన=ఎవ్వనిచేత; రణే=యుద్ధమునందు; బాణైః=బాణములచేత; ధీమతః=బుద్ధిమంతుఁడగు; ఇంద్రస్య=ఇంద్రునియొక్క; వజ్రం=వజ్రము; విష్టంభితం= స్తంభింపఁజేయఁబడినదో; తథా=అట్లు; సలిలరాజస్య= వరుణుని యొక్క; పాశః=పాశము; ప్రతిహతః=కొట్టఁబడినదో. సః(అధ్యాహృతము)=అట్టి; బలవాన్=బలముగలవాఁడును; అథ=మఱియు; రాక్షసానాం= రాక్షసులలో; ఋషభః=శ్రేష్ఠుఁడును; రావణస్య=రావణునియొక్క; సుతః=కొడుకును; ధీమాన్=బుద్ధిమంతుఁడును; దేవదానవదర్పహా= దేవదానవులగర్వమును హరించువాఁడునగు; అతికాయః=అతికాయుఁడు; ఏషః=ఈతఁడు.

ఎవ్వఁడు, యుద్ధంబున, బాణంబులచే, దేవేంద్రునివజ్రాయుధమును స్తంభింపఁజేసినాఁడో, అట్లు వరుణునిపాశమునుగూడఁ బ్రతిహతముగావించినాఁడో, అట్టిబలవంతుఁడును రాక్షసోత్తముఁడును బుద్ధిమంతుఁడును దేవదానవులగర్వంబునణఁచు వాఁడును రావణపుత్రుఁడునగు నతికాయుఁడితఁడు.

అని, తాత్పర్యము.

త దస్మిన్ క్రియతాం యత్నః క్షిప్రం పురుషపుంగవ
పురా వానర సైన్యాని క్షయం నయతి సాయకైః. ౩౬

టీక॥ పురుషపుంగవ=పురుషశ్రేష్ఠుఁడా! తత్=అందువలన; అస్మిన్=ఈతని నిమిత్తమయి; యత్నః= ప్రయత్నము; క్షిప్రం=శీఘ్రము; క్రియతాం= చేయఁబడుఁగాక. పురా=ముందు; వానరసైన్యాని=వానరసైన్యములను; సాయకైః=బాణములచేత; క్షయం=నాశమును; నయతి=పొందించుచున్నాఁడు.

పురుషశ్రేష్ఠుఁడవగు రామఁడా! కాఁబట్టి యీతనివిషయమయిశీఘ్రము

గా, ప్రయత్నము చేయుము; లేనియెడ, నీకు, బాణంబులచే, వానరసైన్యముల ను నశింపఁజేయుదును. అని, విభీషణుఁడు రామునితోఁ జెప్పెను.

అని, తాత్పర్యము.

తతోఽతికాయో బలవాన్ ప్రవిశ్య హరివాహినీమ్

విస్ఫారయామాస ధనుర్ననాద చ పునఃపునః. ౩౬

టీ. తతః=అంతట; బలవాన్=అధికముగు బలముగల; అతికాయః=అతికాయుఁడు; హరివాహినీం=వానరసేనను; ప్రవిశ్య=చొచ్చి; ధనుః=ధనుస్సును; విస్ఫారయామాస=ధ్వనింపఁజేసెను. పునఃపునః=మాటిమాటికి; ననాద చ=అఱచెను;

అంత, బలవంతుఁడగు నతికాయుండు, వానరసేనం బ్రవేశించి, జ్యానాదంబుగావించి, పలుమాఱు సింహనాదంబు చేసెను. అని, తాత్పర్యము.

తం భీమవపుషం దృష్ట్వా రథస్థం రథినాం వరమ్

అభిపేతుర్మహాత్మానో యే ప్రధానా వనౌకసః. ౩౭

టీ. భీమవపుషం=భయంకరమయిన దేహముగలవాఁడును; రథస్థం=రథమునందున్నవాఁడును; రథినాం=రథికులలో; వరం=శ్రేష్ఠుఁడునగు; తం=అతికాయుని; దృష్ట్వా=చూచి; ప్రధానాః=ముఖ్యులగు; వనౌకసః=వానరులు; యే(సంతి)=ఎవ్వరుగలరో; తే (అధ్యాహృతము)=అట్టి; మహాత్మానః=అధికమగు బలముగలవారలు; అభిపేతుః=ఎదుర్కొనిరి.

భయంకరాకారుండును రథగతుండగు రాథికోత్తము నతికాయుంజూచి, వానరులలోఁ బ్రధానులగు బలవంతులు, ఎదుర్కొనిరి.

అని, తాత్పర్యము.

కుముదో ద్వివిదో మైందో నీలః శరభ ఏవచ

పాదపైర్గిరిశృంగైశ్చ యుగపత్సమభిద్రవన్. ౩౮

స ౭౧

టీక॥ కుముదః=కుముదుఁడును; ద్వివిదః=ద్వివిదుఁడును; మైందః=మైందుఁడును; నీలః=నీలుండును; శరభఏవచ=శరభుండును; యుగపత్=ఏకకాలమున; పాదపైః=వృక్షములచేతను; గిరిశృంగైశ్చ=పర్వతశిఖరములచేతను; సమభిద్రవన్ (సమభ్యద్రవన్) = ఎదిరించిరి.

కుముదుండును ద్వివిదుండును మైందుండును నీలుండును శరభుండును, వృక్షంబులను బర్వతశిఖరంబులను జేకొని, ఒకటఁబెట్టనెదిరించిరి. అని, తాత్పర్యము.

తేషాం వృక్షాంశ్చ శైలాంశ్చ శరైః కాంచనభూషణైః
అతికాయో మహాతేజా శ్చిచ్ఛేదాస్త్రవిదాం వరః. ౪౦

టీక॥ అస్త్రవిదాం=అస్త్రవేత్తలలో; వరః=శ్రేష్ఠుఁడగు; మహాతేజాః=అధికమయినపరాక్రమముగల; అతికాయః=అతికాయుఁడు; తేషాం=ఆవానరులయొక్క; వృక్షాంశ్చ=వృక్షములను; శైలాంశ్చ=పర్వతములను; కాంచనభూషణైః=బంగారు అలంకారముగాఁగల; శరైః=బాణములచేత; చిచ్ఛేద=నఱికెను.

అస్త్రవేత్తలలోనుత్తముఁడును మహాతేజుఁడునగునతికాయుఁడు, ఆవానరులవృక్షములను బర్వతములను, గాంచనాలంకృతములగుబాణములచే, ఛేదించెను. అని, తాత్పర్యము.

తాంశ్చైవ సర్వాన్ స హరీన్ శరైస్సర్వాయసైర్బలీ
వివ్యాధాభిముఖస్సంఖ్యే భీమకాయో నిశాచరః. ౪౧

టీక॥ బలీ=బలవంతుఁడును; భీమకాయః= భయంకరమయినదేహముగలవాఁడునగు; సః=ఆ; నిశాచరః=రాక్షసుఁడయినయతికాయుఁడు; సంఖ్యే=యుద్ధమునందు; అభిముఖః=ఎదురుతిరిగినవాఁడై; తాన్=ఆ; హరీన్=వానరులను; సర్వాన్=అందఱను; సర్వాయసైః= అంతయునినుములోఁజేయఁబడినవగు; శరైః=బాణములచేత; వివ్యాధ=కొట్టెను.

బలవంతుండును భయంకరాకారుండునగునాయతికాయుండు, యుద్ధం

బున నావానరులకభిముఖుండై, వారిల నందఱను, దివ్యబాణంబులచే బ్రహరించెను. అని, తాత్పర్యము.

తే విద్ధా బాణవర్షేణ భగ్నగాత్రాః ప్లవంగమాః
న శేకు రతికాయస్య ప్రతికర్తుం మహారణే. ౪౨

ప్రతి|| తే=ఆ; ప్లవంగమాః= వానరులు; బాణవర్షేణ= బాణములవానచేత; విద్ధాః= కొట్టంబడినవారై; భగ్నగాత్రాః= విఱిగిన యవయవములు గలవారై; మహారణే= మహాయుద్ధమునందు; అతికాయస్య= అతికాయుని కి; ప్రతికర్తుం= బదులు చేయుటకు; న శేకుః= చాలరైరి.

ఆవానరులు, అతికాయుని బాణవర్షమునం జేసి విద్ధులయి దేహమంతయు గాయములయి, పరవశులయి, ఆమహాయుద్ధంబున, ఏమియు బదులుచేయఁజాలకపోయిరి. అని, తాత్పర్యము.

తత్సైన్యం హరివీరాణాం త్రాసయామాస రాక్షసః
మృగయూథమివ క్రుద్ధో హరి ర్యౌవనదర్పితః. ౪౩

ప్రతి|| రాక్షసః= అతికాయుఁడు; హరివీరాణాం= వానరవీరులయొక్క; తత్= ఆ; సైన్యం= సేనను; క్రుద్ధః= కోపించి; యౌవనదర్పితః= యౌవనముచే గర్వించిన; హరిః= సింహము; మృగయూథమివ= మృగసమూహమును వలె; త్రాసయామాస= భయపఱిచెను.

అతికాయుఁడు, క్రుద్ధుండును యౌవనగర్వితంబునగు సింహము మృగసమూహమునుంబోలె, ఆవానరసేననంతయుఁ జీకాకుపఱిచెను.

అని, తాత్పర్యము.

స రాక్షసేంద్రో హరిసైన్యమధ్యే
నాయుధ్యమానం నిజఘాన కంచిత్
ఉపేత్య రామం సధనుః కలాపీ
సగర్వితం వాక్యమిదం బభాషే. ౪౪

టీక॥సః=ఆ; రాక్షసేంద్రః=రాక్షసశ్రేష్ఠుండగునతికాయుండు; హరిసైన్యమధ్యే=వానరసేననడుమను; అయుధ్యమానం=యుద్ధముసేయకున్నవాని; కంచిత్= ఒకానొకనింగూడ; నసిజఘాన=వధింపలేదు. సధనుః=ధనుస్సుతోఁగూడినవాఁడై; కలాపీ=అమ్ములపొదులుగలవాఁడై; రామం=రాముని; ఉపేత్య=పొంది; సగర్వితం= గర్వముతోఁగూడునట్లుగా; ఇదం=ఈ; వాక్యం=మాటను; బభాషే=చెప్పెను.

రాక్షసశ్రేష్ఠుండతికాయుండు, వానరసేనయందు, ఆయుధంబుచేకొనితనపైకియుద్ధంబునకురానివానినెవ్వనినిగొట్టనొల్లక, ధనుస్తూణీరంబులతో రామునొద్దకుఁబోయి, గర్వయుక్తంబుగానీమాటంజెప్పెను. అని, తాత్పర్యము.

అవస్థితో హం శరచాపపాణి
ర్న ప్రాకృతం కంచన యోధయామి
య శ్చాస్తి కశ్చి ద్వ్యవసాయ యుక్తో
దదాతు మే క్షిప్ర మిహాద్య యుద్ధమ్. ౪౫

టీక॥అహం=నేను ; శరచాపపాణిః=బాణములును ధనుస్సును చేతఁగలవాఁడనై; అవస్థితః = నిలిచియున్నాను. ప్రాకృతం=అల్పుని; కంచన=ఒకానొకనిని; నయోధయామి= యుద్ధముచేయింపను. వ్యవసాయయుక్తః= ఉత్సాహముతోఁగూడినవాఁడు ; కశ్చిత్=ఒకానొకఁడు ; యశ్చ=ఎవ్వఁడును; అస్తి=ఉన్నాఁడో; సః (అధ్యాహృతము)=అతఁడు; మే=నాకు; క్షిప్రం=శీఘ్రముగా; ఇహ=ఇచ్చట; అద్య = ఇప్పుడు; యుద్ధం=యుద్ధమును; దదాతి= ఇచ్చుచున్నాఁడు.

నేను ధనుర్బాణధరుండనై యుద్ధంబునకునిలిచియున్నాను; భయంబునం బాఱునట్టి అల్పునితో నెవ్వనితోను యుద్ధంబు గావింపను ; ఇందుయుద్ధోత్సాహముగలవాఁడెవ్వఁడో, అతఁడునాకిప్పుడు యుద్ధంబొసంగుఁగాక. అని అతికాయుఁడు, రామునితోఁజెప్పెను.

అని, తాత్పర్యము.

త త్తస్య వాక్యం బ్రువతో నిశమ్య

చుకోప సౌమిత్రి రమిత్రహంతా
అమృష్యమాణశ్చ సముత్పపాత
జగ్రాహ చాపంచ తత స్స్మయిత్వా. ౪౬

టీక॥ బ్రువతః=చెప్పుచున్న; తస్య= అతికాయునియొక్క; తత్=ఆ; వాక్యం=మాటను; నిశమ్య=విని; అమిత్రహంతా=శత్రువులవధించునట్టి; సౌమిత్రిః=లక్ష్మణుఁడు; చుకోప= కోపించెను. అమృష్యమాణశ్చ = ఓర్వఁజాలనివాఁడునై; సముత్పపాత = వచ్చెను. తతః=అంత; స్మయిత్వా=సరకుసేయక; చాపం=ధనుస్సును; జగ్రాహ=గ్రహించెను.

అతికాయుండట్లు సగర్వంబుగా మాటలాడుటనువిని, శత్రుహంతయగు లక్ష్మణుండు, కోపించి, యతండాడిన మాటనోర్వఁజాలక యతనిముందటికిఁ బోయి, యతనినెంతమాత్రము సరకుసేయక, ధనుస్సునుగ్రహించెను.

అని, తాత్పర్యము.

క్రుద్ధ స్సౌమిత్రి రుత్పత్య తూణా దాక్షిప్య సాయకమ్
పురస్తా దతికాయస్య విచకర్ష మహ ద్ధనుః. ౪౭

టీక॥ సౌమిత్రిః=లక్ష్మణుఁడు; క్రుద్ధః=కోపించినవాఁడై; ఉత్పత్య= పోయి; తూణాత్=అమ్ములపొదినుండి; సాయకం=బాణమును; ఆక్షిప్య=ఎత్తి; అతికాయస్య=అతికాయునియొక్క; పురస్తాత్=ముందట; మహత్= గొప్పదగు; ధనుః=ధనుస్సును; విచకర్ష = ఆకర్షించెను.

లక్ష్మణుండు, క్రుద్ధుండైపోయి, యమ్ములపొదినుండిబాణంబెత్తి, యతికాయునిముందట, జ్యానాదంబుగదుర, స్వమహాధనుస్సునాకర్షించెను.

అని, తాత్పర్యము.

పూరయన్ స మహీం శైలా నాకాశం సాగరం దిశః
జ్యాశబ్దో లక్ష్మణస్యోగ్ర స్త్రాసయన్ రజనీచరాన్. ౪౮

టీక॥ లక్ష్మణస్య = లక్ష్మణునియొక్క; ఉగ్రః=భయంకరమయిన; సః= ఆ; జ్యాశబ్దః= అల్లెత్రాటిధ్వని; మహీం=భూమిని; శైలాన్=పర్వతములను; ఆకాశం=ఆకాశమును; సాగరం=సముద్రమును; దిశః=దిక్కులను; పూరయన్ = నించుచు; రజనీచరాన్=రాక్షసులను; త్రాసయన్= భయపఱచుచు; అభూత్(అధ్యాహృతము)= ఉండెను.

భయంకరంబగు నాలక్ష్మణునిజ్యానాదము, భూమినిబర్వతంబులనాకాశమునుసముద్రమునుదిక్కులనునించి, రాక్షసులనందఱభయపఱచుచుఁ జెలంగెను. అని, తాత్పర్యము.

సౌమిత్రే శ్చాపనిర్ఘోషం శ్రుత్వా ప్రతిభయం తదా
విసిష్మియే మహాతేజా రాక్షసేంద్రాత్మజో బలీ. ౪౯

టీక॥మహాతేజాః=అధికమయిన పరాక్రమముగలవాఁడును; బలీ=బలవంతుఁడునగు; రాక్షసేంద్రాత్మజః=రాక్షసరాజుకొడుకైనయతికాయుండు; తదా=అప్పుడు; ప్రతిభయం=భయంకరమయిన; సౌమిత్రేః=లక్ష్మణునియొక్క; చాపనిర్ఘోషం=ధనుర్ధ్వనిని; శ్రుత్వా=విని; విసిష్మియే=ఆశ్చర్యమునొందెను.

అప్పుడు, భయంకరమయినలక్ష్మణుని ధనుర్ధ్వనినివిని, మహాతేజుండును బలవంతుండునగు రాక్షసరాజ పుత్రుండతికాయుండు, ఎంతయునాశ్చర్యమునొందెను. అని, తాత్పర్యము.

తథా తికాయః కుపితో దృష్ట్వా లక్ష్మణ ముత్థితమ్
ఆదాయ నిశితం బాణ మిదం వచన మబ్రవీత్. ౫౦

టీక॥అథ=అంత; అతికాయః= అతికాయుఁడు; ఉత్థితం=వచ్చిన; లక్ష్మణం=లక్ష్మణుని; దృష్ట్వా=చూచి; కుపితః=కోపించినవాఁడై; నిశితం= తీక్ష్ణమయిన; బాణం=బాణమును; ఆదాయ=గ్రహించి; ఇదం=ఈ; వచనం= మాటను; అబ్రవీత్=చెప్పెను.

అంత;నతికాయుండు,లక్ష్మణుండు

వచ్చుటం జూచి, కుపితుండై, తీక్ష్ణంబగు బాణంబు గ్రహించి, యతనితో నిట్లని చెప్పెను. అని, తాత్పర్యము.

బాల స్త్వ మసి సౌమిత్రే విక్రమే ష్వవిచక్షణః
గచ్ఛ కిం కాలసదృశం మాం యోధ యితు మిచ్ఛసి. ౫౧

టీక॥ సౌమిత్రే = లక్ష్మణుఁడా! త్వం = నీవు; బాలః = చిన్నవాఁడవు; విక్రమేషు = పరాక్రమములయందు; అవిచక్షణః = అసమర్థుఁడవు; అసి = అగుదువు. గచ్ఛ = పొమ్ము. కాలసదృశం = యమునితో సమానుఁడనైన; మాం = నన్ను; కిం = ఎందుకు; యోధయితుం = యుద్ధము చేయించుటకు; ఇచ్ఛసి = కోరుచున్నావు?

లక్ష్మణుఁడా! నీవు చిన్నవాఁడవు; పరాక్రమకార్యములం దసమర్థుఁడవు; కావున, నీవు పొమ్ము; మృత్యువుతో సమానుఁడనైన నాతో యుద్ధము చేయ నేల వచ్చినావు? అని, తాత్పర్యము.

నహి మద్బాహుసృష్టానా మస్త్రాణాం హిమవానపి
సోఢు ముత్సహ తే వేగ మంతరిక్ష మథో మహీ. ౫౨

టీక॥ మద్బాహుసృష్టానాం = నా భుజములచే విడువఁబడిన; అస్త్రాణాం = అస్త్రముల యొక్క; వేగం = వేగమును; సోఢుం = సహించుటకు; హిమవానపి = హిమపర్వతమును; అంతరిక్షం = ఆకాశమును; అథో = లేక; మహీ = భూమియు; నోత్సహతే = ఉత్సహింపదు.

నా బాహువులచే విడువఁబడున స్త్రంబుల వేగమును, హిమవత్పర్వతము గూడ, భూమ్యంతరిక్షములు గూడ, నెంతమాత్రము, సహింపఁజాలవు. అని, తాత్పర్యము.

సుఖప్రసుప్తం కాలాగ్నిం విబోధయితు మిచ్ఛసి
న్యస్య చాపం నివర్తస్వ మాప్రాణాన్ జహి మద్గతః. ౫౩

టీక॥సుఖప్రసుప్తం= సుఖముగాని ద్రించుచుండెడు;కాలాగ్నిం= ప్రళయ కాలాగ్నిహోత్రమును ; నిబోధయితుం=మేలుకొలుపుటకు; ఇచ్ఛసి=కోరుచున్నావు. చాపం=ధనుస్సును; న్యస్య=విడిచి;నివర్తస్వ=మఱలుము. మద్గతిః = నన్నుఁబొందినవాఁడవై; ప్రాణాన్ = ప్రాణములను; మాజహీః= హింసించుకొనకుము.

సుఖముగానిద్రించుచున్నప్రళయకాలానలమునేల ప్రబోధింపఁజేసెదవు?ధనుస్సునువిడిచిమఱలుము; నన్నుఁబొంది ప్రాణంబులు పోఁగొట్టుకొనవలదు.

అని, తాత్పర్యము.

అథవా త్వం ప్రతిష్టబ్ధో న నివర్తితు మిచ్ఛసి
తిష్ఠ ప్రాణాన్ పరిత్యజ్య గమిష్యసి యమక్షయమ్. ౫౪

టీక॥అథవా=లేక;త్వం=నీవు;ప్రతిష్టబ్ధః=ఎదురునిలిచినవాఁడవై; నివర్తితుం=మఱలుటకు; నేచ్ఛసి(యది)= ఒల్లవేని;తిష్ఠ= నిలువుము. ప్రాణాన్= ప్రాణములను;పరిత్యజ్య=విడిచి; యమక్షయం=యమునిగృహమును; గమిష్యసి=పొందఁగలవు.

అట్లుగాక,నీవునాకెదురునిలిచి, మఱలిపోవనొల్లవేని, నిలువుము; ఇంకక్షణంబున,నీప్రాణంబులుగొని నిన్నుయమపురికంపెదను.అని, తాత్పర్యము.

పశ్య మే నిశితాన్ బాణా నరిదర్ప నిషూదనాన్
ఈశ్వరాయుధ సంకాశాం స్తప్తకాంచన భూషణాన్. ౫౫

టీక। నిశితాన్=తీక్ష్ణములును; అరిదర్పనిషూదనాన్=శత్రువులగర్వమును హరించునదియు;ఈశ్వరాయుధసంకాశాన్=శివునిత్రిశూలముతోసమానములును;తప్తకాంచనభూషణాన్= కాఁచఁబడిన బంగారు అలంకారముగాఁగలవియునగు; మే=నాయొక్క ; బాణాన్=బాణములను; పశ్య=చూడుము.

తీక్ష్ణంబులును శత్రుగర్వనాశనంబులును ఈశ్వరుని త్రిశూలంబు వంటివియుఁ గాంచనాలంకృతములునగు నా బాణంబులఁజూడుము.

అని, తాత్పర్యము.

ఏష తే సర్ప సంకాశో బాణః పాస్యతి శోణితమ్
మృగరాజ ఇవ క్రుద్ధో నాగరాజస్య శోణితమ్. ౫౬

టీక: సర్పసంకాశః=సర్పముతో సమానమయిన; ఏషః=ఈ; బాణః=బాణము; తే=నీయొక్క; శోణితం=నెత్తురును; నాగరాజస్య=గజశ్రేష్ఠము యొక్క; శోణితం=నెత్తురును; క్రుద్ధః=కోపించిన; మృగరాజఇవ=సింహమువలె; పాస్యతి=త్రాగఁగలదు.

సర్పసమానంబగు నీబాణము, క్రుద్ధంబగు సింహము గజముయొక్క నెత్తురు త్రాగినట్లు, నీనెత్తురు త్రాగఁగలదు. అని, అతికాయుండు, లక్ష్మణునితోఁ జెప్పెను.

అని, తాత్పర్యము.

ఇత్యేవ ముక్త్వా సంక్రుద్ధ శ్శరం ధనుషి సందధే

టీక: సః(అధ్యాహృతము)= ఇత్యేవం=అనియిట్లు; ఉక్త్వా=చెప్పి; సంక్రుద్ధః=మిక్కిలియుఁ గుపితుఁడై; ధనుషి=వింటియందు; శరం=బాణమును; సందధే=కూర్చెను.

ఆయతికాయుండీప్రకారముగఁ జెప్పి బాణంబు సంధించెను.

అని, తాత్పర్యము.

శ్రుత్వా తికాయస్య వచ స్సరోషం
సగర్వితం సంయతి రాజపుత్రః. ౫౭
స సంచుకోపాతి బలో మహాశ్రీ
రువాచ వాక్యంచ తతో మహార్థమ్

టీక: అతిబలః=అధికమయినబలముగలవాఁడును; మహాశ్రీః=అధికమయిన తేజస్సుగలవాఁడునగు; రాజపుత్రః=రాజకొమరుఁడైన; సః=లక్ష్మణుఁడు; సంయతి=యుద్ధమునందు; సరోషం=రోషముతోఁ గూడినదియు; సగర్వితం=గర్వముతోఁ గూడినదియునగు; అతికాయస్య=అతికాయునియొక్క; వచః=మాటను; శ్రుత్వా=విని; సంచుకోప=మిక్కిలియుఁ గోపించెను. తతః=అంత;

మహార్థం=అధికమయిన యర్థముగ లః;వాక్యం చ=మాటను ; ఉవాచ=చెప్పెను.

మహాబలుండును మహాతేజుండ నగు నాలక్ష్మణుండు,యుద్ధంబున, రోష గర్జంబులతోఁగూడిన యతికాయుని మాటనువిని,పరమకుపితుండై, యధిక మయినయర్థముగల యీమాటం జెప్పెను. అని,తాత్పర్యము.

న వాక్యమాత్రేణ భవాన్ ప్రధానో
నకత్థనాత్సత్పురుషా భవంతి. ౫౭
మయి స్థితే ధన్విని బాణపాణౌ
నిదర్శయ స్వాత్మ బలం దురాత్మన్

టీక॥దురాత్మన్ = దుష్టుఁడా!భవాన్=నీవు;వాక్యమాత్రేణ = మాట మాత్రముచేత; ప్రధానః= అధికుఁడవు;న=కావు;కత్థనాత్= పొగడుకొనుటవలన;సత్పురుషాః=శూరులు; నభవంతి=కారు. మయి=నేను; ధన్వీ= ధనుస్సుగలవాఁడనై;బాణపాణౌ=బాణముచేతంగలవాఁడనై;స్థితే= నిలిచినవాఁడనగుచుండఁగా; ఆత్మబలం = నీయొక్క-బలమును ; నిదర్శయస్వ = చూపుము.

దురాత్ముఁడా ! ఈమాటమాత్రమునసీవధికుఁడవుకాఁజాలవు ; ఎవ్వరును కార్యముచేయుటవలన శూరులగుదురుగాని తమ్మెంతాము పొగడుకొనుటవలన నెంతమాత్రము శూరులు కాఁజాలరు; నేను ధనుర్బాణంబులు దాల్చి నిల్చియుండఁగా నీబలంబుఁజూపుము.

అని, తాత్పర్యము.

కర్మణా సూచయాత్మానం న వికత్థితు మర్హసి. ౫౮
పౌరుషేణతు యోయుక్తస్సతు శూర ఇతి స్మృతః

టీక॥కర్మణా=కార్యముచేత; ఆత్మానం=నిన్ను; సూచయ= తెలుపుకొనుము.వికత్థితుం=పొగడుకొనుటకు; నార్హసి=తగవు. యస్తు=ఎవ్వఁడు; పౌరుషేణ=పరాక్రమముతో ; యుక్తః=కూడినవాఁడో;సతు = వాఁడు

మాత్రము; శూరఇతి = శూరుఁడని; స్మృతః = చెప్పఁబడినాఁడు.

నీవు కార్యము చేసి నీస్వరూపము మాపుము; ఊరక నిన్ను నీవె పొగడుకొనవలదు; ఎవ్వఁడు యుద్ధంబునఁ బౌరుషంబుఁ జూపునో అతఁడె శూరుఁడు; ఊరక యాత్మశ్లాఘి యెంతమాత్రము శూరుఁడని చెప్పఁబడఁడు. అని, తాత్పర్యము.

సర్వాయుధ సమాయుక్తో ధన్వీ త్వం రథ మాస్థితః. ౬౦
శరైర్వా యదివా ప్యస్త్రై ర్దర్శయస్వ పరాక్రమమ్

టీక: త్వం = నీవు; సర్వాయుధసమాయుక్తః = సమస్తాయుధములతోను గూడినవాఁడవై; ధన్వీ = ధనుస్సుగలవాఁడవై; రథం = రథమును; ఆస్థితః = అధిష్ఠించియున్నావు. శరైర్వా = బాణములచేతఁగాని; యదివా = లేక; అస్త్రైరపి = అస్త్రములచేతఁగాని; పరాక్రమం = పరాక్రమమును; దర్శయస్వ = చూపుము.

నీవు సమస్తాయుధంబుల ధరించి ధనుర్ధరుండవై రథముమీఁద నున్నావు; బాణంబులచేతఁగాని లేక దివ్యాస్త్రములచేతఁగాని నీపరాక్రమంబుఁ జూపుము. అని, తాత్పర్యము.

తత శ్శిరస్తే నిశితైః పాతయిష్యా మ్యహం శరైః. ౬౧
మారుతః కాలసంపక్వం వృంతా త్తాళ ఫలం యథా

టీక: తతః = అటుపిమ్మట; అహం = నేను; శరైః = బాణములచేత; తే = నీయొక్క; శిరః = తలను; మారుతః = గాలి; వృంతాత్ = తొడిమనుండి; కాలసంపక్వం = కాలముచేఁ జక్కఁగాఁ బండిన; తాళఫలంయథా = తాటిపండునువలె; పాతయిష్యామి = పడఁద్రోసెను.

అటుపిమ్మట, వాయువు, చక్కఁగాఁ బండిన తాటిపండును తొడిమనుండి రాల్చినట్లు, నేను బాణంబులచే నీశిరస్సును బడఁద్రోసెను. అని, తాత్పర్యము.

అద్య తే మామకా బాణా స్తప్తకాంచన భూషణాః. ౬౨
పాస్యంతి రుధిరం గాత్రా ద్బాణశల్యాంత రోత్థితమ్

టీక॥ అద్య=ఇప్పుడు; తప్తకాంచనభూషణాః= కాఁచఁబడినబంగారుఅలంకారములుగాఁగల; మామకాః= నాదైన; బాణాః=బాణములు; తే=నీయొక్క; గాత్రాత్=దేహమునుండి; బాణశల్యాంతరోత్థితం = బాణంబులమేకులచేఁజేయఁబడినరంధ్రములనుండి వెడలిన; రుధిరం = నెత్తురును ; పాస్యంతి=త్రాఁవఁగలవు.

ఇప్పుడు, కాంచనభూషణంబులగు నాబాణంబులు , నీదేహమునునుండిబాణశల్యములచేఁజేయఁబడిన రంధ్రములనుండిపాఱునెత్తురుం ద్రావఁగలవు.

అని, తాత్పర్యము.

బాలోయమితి విజ్ఞాయ న మావజ్ఞాతు మర్హసి. ౬౩
బాలోవా యదివా వృద్ధో మృత్యుం జానీహి సంయుగే

టీక॥ అయం=ఇతఁడు; బాలః = పిన్నవాఁడు; ఇతి=అని, విజ్ఞాయ= తెలిసి; మా=నన్ను; అవజ్ఞాతుం= అవమానించుటకు; నార్హసి=తగవు. బాలోవా= పిన్నవాఁడనుగాని; యదివా=లేక; వృద్ధః=ముసలివాఁడనుగాని; స్యాం (అధ్యాహృతము)=అగుదును; సంయుగే=యుద్ధమునందు; మృత్యుం= మృత్యువునుగా; జానీహి=ఎఱుంగుము.

ఇతఁడు బాలుఁడని యెంచిననన్నుఁ దమాత్రముతక్కువగానెంచవలదు, నేనుబాలుఁడనుగాని వృద్ధుఁడనుగానియుద్ధంబునమృత్యువువంటివాఁడనని తలంచుము. అని, తాత్పర్యము.

బాలేన విష్ణునా లోకా స్త్రయః క్రాంతా స్త్రివిక్రమే. ౬౪

టీక॥ త్రివిక్రమే= త్రివిక్రమావతారమునందు; బాలేన=బాలుఁడయిన; విష్ణునా=విష్ణుచేత; త్రయః=మూఁడైన; లోకాః=లోకములు; క్రాంతాః=త్రొక్కఁబడినవి.

బాలుండగు విష్ణువు, త్రివిక్రమావతారంబున, ముల్లోకంబులను, మూఁడడుగులం ద్రొక్కలేదా యేమి? అని, లక్ష్మణుండు, అతికాయునితోఁ జెప్పెను.

అని, తాత్పర్యము.

లక్ష్మణస్య వచ శ్శ్రుత్వా హేతు మత్పర మార్థవత్

అతికాయః ప్రచుక్రోధ బాణం చోత్తమ మాదదే. ౮౫

టీక॥ హేతుమత్=కారణములుగలదియు; పరమార్థవత్=అధికమయినయర్థముగలదియునగు; లక్ష్మణస్య=లక్ష్మణునియొక్క; వచః=మాటను; శ్రుత్వా=విని; అతికాయః=అతికాయుఁడు; ప్రచుక్రోధ=కోపించెను. ఉత్తమం=శ్రేష్ఠమయిన; బాణంచ=బాణమును; ఆదదే=గ్రహించెను.

యుక్తియుక్తంబును పరమార్థగంబుగలదియునగు లక్ష్మణుండు చెప్పినమాటను విని, యతికాయుండు, పరమకుపితుండై, యుత్తమంబగుబాణమును గ్రహించెను అని, తాత్పర్యము.

తతో విద్యాధరా భూతా దేవా దైత్యా మహర్షయః
గుహ్యకాశ్చ మహాత్మాన స్తద్యుద్ధం ద్రష్టు మాగమన్. ౮౬

టీక॥ తతః=అంతట; మహాత్మానః=మహాప్రభావులగు; విద్యాధరాః=విద్యాధరులును; భూతాః=భూతములును; దేవాః=దేవతలును; దైత్యాః=దైత్యులును; మహర్షయః=మహర్షులును; గుహ్యకాశ్చ=గంధర్వులును; తత్=ఆ; యుద్ధం=పోరును; ద్రష్టుం=చూచుటకు; ఆగమన్=వచ్చిరి.

అంత, మహానుభావులగు విద్యాధరులును భూతంబులును దేవతలును దైత్యులును మహర్షులును గంధర్వులును అచ్చటికాయుద్ధంబుఁ జూడవచ్చిరి. అని, తాత్పర్యము.

తతో ఽతికాయః కుపిత శ్చాప మారోప్య సాయకమ్
లక్ష్మణాయ ప్రచిక్షేప సంక్షిపన్నివ చాంబరమ్. ౮౭

టీక॥ తతః=అంత; అతికాయః=అతికాయుఁడు; కుపితః=కోపించినవాఁడై; సాయకం=బాణమును; చాపం=ధనుస్సును; ఆరోప్య=పొందించి; అంబరంచ=ఆకాశమునుగూడ, సంక్షిపన్నివ=ఎగురవేయుచున్నవాఁడువలె; లక్ష్మణాయ=లక్ష్మణునిగూర్చి; ప్రచిక్షేప=వేసెను.

అంత, నతికాయుండు, కుపితుండై, వింటబాణంబుసంధించి, బాణవేగంబున నదుమనుండునాకాశంబు నెగురవేయు వాఁడువలె, లక్ష్మణునిపైవిడిచెను. అని, తాత్పర్యము.

త మాపతంతం నిశితం శర మాశీవిషోపమమ్
అర్ధచంద్రేణ చిచ్ఛేద లక్ష్మణః పరవీరహా. ౬౮

టీక॥పరవీరహా= శత్రువీరులవధించునట్టి; లక్ష్మణః=లక్ష్మణుఁడు; ఆపతంతం=వచ్చుచున్న; నిశితం = తీక్ష్ణమయిన; ఆశీవిషోపమం = సర్పముతోఁ బోలికగల; తం=ఆ; శరం=బాణమును; అర్ధచంద్రేణ=అర్ధచంద్రాకారబాణముచేత; చిచ్ఛేద=ఛేదించెను.

శత్రువీరుల వధించునట్టి లక్ష్మణుండు, తనపైకివచ్చుచున్న సర్పతుల్యంబగు నాతీక్ష్ణబాణమును, అర్ధచంద్రబాణముచే ఛేదించెను. అని, తాత్పర్యము.

తం నికృత్తం శరం దృష్ట్వా కృత్తభోగ మివోరగమ్
అతికాయో భృశం క్రుద్ధః పంచ బాణా న్సమాదదే. ౬౯

టీక॥అతికాయః= అతికాయుఁడు; నికృత్తం=ఛేదింపఁబడినదియు; కృత్తభోగం=ఛేదింపఁబడినశరీరముగల; ఉరగమివ(స్థితం)=సర్పమువలె నున్నదియునగు; తం=ఆ; శరం=బాణమును; దృష్ట్వా=చూచి; భృశం=మిక్కిలియు; క్రుద్ధః=కోపించినవాఁడై; పంచ = ఐదైన; బాణాన్=బాణములను=ఆదదే=గ్రహించెను.

అతికాయుఁడు, ఆబాణంబుఖండింపఁబడిఛిన్నశరీరంబగుసర్పముకైవడినేలం బడుటనుజూచి, పరమకుపితుండై, యయిదుబాణంబులగ్రహించెను. అని, తాత్పర్యము.

తా న్శరా న్సంప్రచిక్షేప లక్ష్మణాయ నిశాచరః
తా నప్రాప్తా న్శరై స్తీక్ష్ణై శ్చిచ్ఛేద భరతానుజః. ౭౦

స ౭౧

టీ॥ నిశాచరః= అతికాయుఁడు; తాన్=ఆ; శరాన్=బాణములను; లక్ష్మణాయ=లక్ష్మణునికొఱకు; సంప్రచిక్షేప=వేసెను. భరతానుజః= లక్ష్మణుఁడు; ఆప్రాప్తాన్=రానట్టి; తాన్=ఆబాణములను; తీక్ష్ణైః=కఱకులయిన; శరైః=బాణములచేత; చిచ్ఛేద=నఱకెను.

అతికాయుఁడు, ఆబాణములను లక్ష్మణునిపైవేసెను; ఆబాణములు పైకిరాకమున్నె, వానిని లక్ష్మణుండుకఱకు బాణంబులఛేదించెను.

అని, తాత్పర్యము.

స తాం ఛిత్త్వా శరైస్తీక్ష్ణై ర్లక్ష్మణః పరవీరహా
ఆదదే నిశితం బాణం జ్వలంతమివ తేజసా. ౭౧

టీక॥ పరవీరహా=శత్రువీరులవధించునట్టి; సః=ఆ; లక్ష్మణః=లక్ష్మణుఁడు; తీక్ష్ణైః=కఱకులయిన; శరైః= బాణములచేత; తాన్=ఆబాణములను; ఛిత్త్వా=నఱకి; తేజసా=కాంతిచేత; జ్వలంతమివ(స్థితం)=మండుచున్నట్లున్న; నిశితం=కఱకైన; బాణం=బాణమును; ఆదదే=గ్రహించెను.

శత్రువీరుల వధించునట్టి లక్ష్మణుండు, ఆబాణంబులను గఱకుబాణంబులచే ఛేదించి, తేజస్సుచేమండుచున్నట్లున్న యొకతీక్ష్ణబాణంబుఁ దీసెను.

అని, తాత్పర్యము.

త మాదాయ ధనుశ్శ్రేష్ఠే యోజయామాస లక్ష్మణః
విచకర్ష చ వేగేన విససర్జ చ వీర్యవాన్. ౭౨

టీక॥ వీర్యవాన్ = అధికమయినపరాక్రమముగల; లక్ష్మణః = లక్ష్మణుఁడు; తం=అబాణమును; ఆదాయ=తీసి; ధనుశ్శ్రేష్ఠే= ధనుశ్శ్రేష్ఠమునందు; యోజయామాస=కూర్చెను. వేగేన=వేగముచేత; విచకర్ష చ = ఈడ్చెను; విససర్జ చ=విడిచెను.

మహాపరాక్రమశాలియగు లక్ష్మణుండు, ఆబాణంబుదీసివింటంగూర్చి, యాకర్ణాంతమునాకర్షించి, యతికాయునిపైవిడిచెను.

అని, తాత్పర్యము.

ప్రాణాయతవిసృష్టేన శరేణ నతపర్వణా
లలాటే రాక్షసశ్రేష్ఠ మాజఘాన స వీర్యవాన్. ౭౩

టీక॥ వీర్యవాన్ = అధికమయినపరాక్రమముగల; సః = ఆలక్ష్మణుఁడు; ప్రాణాయతవిసృష్టేన=నిండుగా నాకర్షింపఁబడినదియు విడువఁబడినదియు నగు; నతపర్వణా= అణఁగినకణుపులు గల; శరేణ=బాణముచేత; రాక్షసశ్రేష్ఠం=రాక్షసోత్తముఁడగు నతికాయుని; లలాటే=నొసటియందు; ఆజఘాన= కొట్టెను.

వీర్యవంతుఁడగు నాలక్ష్మణుండు, అట్లాకర్ణాంతము నాకర్షించి నతపర్వంబగు నాబాణంబున, అతికాయుని లలాటంబునం గొట్టెను. అని, తాత్పర్యము.

స లలాటే శరో మగ్న స్తస్య భీమస్య రక్షసః
దదృశే శోణితేనాక్తః పన్నగేంద్ర ఇవాచలే. ౭౪

టీక॥ సః=ఆ; శరః=బాణము; భీమస్య=భయంకరుఁడగు; తస్య=ఆ; రక్షసః=అతికాయునియొక్క; లలాటే= నొసటియందు; మగ్నః= చొచ్చినదై; శోణితేన=నెత్తురుచేత; అక్తః= పూయఁబడినదై; అచలే= పర్వతమునందు; పన్నగేంద్ర ఇవ=సర్పరాజమువలె; దదృశే=చూడఁబడెను.

ఆ బాణము, భయంకరాకారుండగు నతికాయు లలాటంబున నాటుకొని, నెత్తురు దడిసి, పర్వతంబుపై నుండు సర్పమువలెఁ జూడనొప్పెను.

అని, తాత్పర్యము.

రాక్షసః ప్రచకంపేచ లక్ష్మణేషుప్రపీడితః
రుద్రబాణహతం ఘోరం యథా త్రిపురగోపురమ్. ౭౫

టీక॥ రాక్షసః=అతికాయుఁడు; లక్ష్మణేషుప్రపీడితః=లక్ష్మణుని బాణముచేఁ బీడింపఁబడినవాఁడై; రుద్రబాణహతం= రుద్రుని బాణముచేఁ గొట్టఁబడిన; త్రిపురగోపురం యథా = త్రిపురిద్వారమువలె; ప్రచకంపేచ = మిక్కిలి

యుంజలించెను.

అతికాయుండు లక్ష్మణుబాణముచే విడివడంబడి, మంత్రబాణముచే విడివడినయుంజలించెను. అని, తాత్పర్యము.

అయిన ప్రఘురద్వారముపగిది, ఎంత యుంజలించెను. అని, తాత్పర్యము.

చింతయామాస చాశ్వస్య విమృశ్య చ మహాబలః
సాధు బాణనిపాతేన శ్లాఘనీయోఽసి మే రిపుః. ౨౮

టీక॥ మహాబలః=అధికమయినబలముగలయతికాయుఁడు; అశ్వస్య=ఊపిరి; విమృశ్య చ = ఆలోచించియు; "బాణనిపాతేన=బాణముప్రేటుచేత; మే=నాకు; సాధు = చక్కఁగా; శ్లాఘనీయః=కొనియాడఁదగిన; రిపుః=శత్రుఁడవు; అసి=అగుచున్నావు." ఇతి(అధ్యాహృతము)= అని; చింతయామాస=చింతించెను, చెప్పెననట.

మహాబలుండగు నాయతికాయుండు, కొంతయూఁపిరి బలాబలంబు విమర్శించి, లక్ష్మణునిఁజూచి, "నీవిట్లుబాణప్రయోగంబుసేయుటచేనాకు మిక్కిలియు శ్లాఘనీయుండగుశత్రుఁడవగుచున్నావు" అని, చెప్పెను.

అని, తాత్పర్యము.

విధాయైవం విచార్యాస్యం నియమ్య చ భుజౌ దృఢౌ
స రథోపస్థమాస్థాయ రథేన ప్రచచార హ. ౨౯

టీక॥ సః=ఆయతికాయుఁడు; ఏవం=ఇట్లు; విధాయ=చెప్పి; ఆస్యం=మొగమును; వినమ్య=వంచి; భుజౌ=చేతులను; దృఢౌ=రెంటిని; నియమ్య చ=నిగ్రహించియు; రథోపస్థం=రథపృష్ఠమును; ఆస్థాయ=అధిష్ఠించి; రథేన=రథముచేత; ప్రచచార=సంచరించెను "హ" అనునది పాదపూరణార్థము.

ఆయతికాయుండిట్లు లక్ష్మణునితోఁ జెప్పి, మొగంబువంచి చేతులుసరిచేసికొని, రథగతుండై, విచిత్రప్రచారంబులఁ దిరిగెను. అని, తాత్పర్యము.

ఏకం త్రీన్ పంచ సప్తేతి సాయకాన్ రాక్షసర్షభః

ఆదదే సందధేచాపి వికకర్షోత్ససర్జచ. ౭౮

టీక॥ రాక్షసర్షభః = రాక్షసశ్రేష్ఠుఁడగు నతికాయుఁడు; ఏకం = ఒకటిని; త్రీన్ = మూఁడిటిని; పంచ = అయిదింటిని; సప్త = ఏడింటిని; ఇతి = ఇట్లు; సాయకాన్ = బాణములను; ఆదదే = గ్రహించెను. సందధేచాపి = సంధించెను. వికకర్ష = ఈడ్చెను. ఉత్ససర్జచ = విడిచెను.

రాక్షసోత్తముఁడగు నాయతికాయుఁడు, ఒకటిమూఁడు అయిదు ఏడు ఇట్లు బాణంబులందీసి వింటసంధించియాకర్షించి లక్ష్మణునిపైఁ బ్రయోగించెను. అని, తాత్పర్యము.

తే బాణాః కాలసంకాశా రాక్షసేంద్రధనుశ్చ్యుతాః
హేమపుంఖా రవిప్రఖ్యాశ్చక్రుర్దీప్తమివాంబరమ్. ౭౯

టీక॥ కాలసంకాశాః = మృత్యువుతో సమానములును; హేమపుంఖాః = బంగారుపింజలు గలవియు; రవిప్రఖ్యాః = సూర్యునితో సమానములునగు; రాక్షసేంద్రధనుశ్చ్యుతాః = రాక్షసశ్రేష్ఠుఁడగు నతికాయుని ధనుస్సుననుండి వెడలిన; తే = ఆ; బాణాః = బాణములు; అంబరం = ఆకాశమును; దీప్తమివ = ప్రకాశించుచున్నదానివలె; చక్రుః = చేసెను.

మృత్యుసమానంబులును కాంచనపుంఖములును సూర్యతేజంబులునగునతికాయ ప్రయుక్తంబులయిన యాబాణంబులు, ఆకాశంబును వెలుంగం జేసినవి. అని, తాత్పర్యము.

తతస్తాన్ రాక్షసోత్సృష్టాన్ శరౌఘాన్ రాఘవానుజః
అసంభ్రాంతః ప్రచిచ్ఛేద నిశితైర్బహుభిశ్శరైః. ౮౦

టీక॥ తతః = అంత; రాఘవానుజః = రాముని తమ్ముఁడగు లక్ష్మణుఁడు; రాక్షసోత్సృష్టాన్ = అతికాయుని చేవిడువఁబడిన; తాన్ = ఆ; శరౌఘాన్ = బాణసమూహములను; అసంభ్రాంతః = తొట్రుపడనివాఁడై; నిశితైః = కరుకులయిన; బ

మార్గణైః = పెకుర్లలగు; శరైః = బాణముల చేత; ప్రతిచిచ్ఛేద = నఱికెను.

అంత, రామానుజుండగు లక్ష్మణుండు, ఎంతమాత్రము తొట్రుపాటునొందక, అతికాయుండు ప్రయోగించిన బాణంబులనన్నింటిని, తీక్ష్ణంబులగు పెకుర్ బాణంబులఁ ఖండించెను.

అని, తాత్పర్యము.

తాన్ శరాన్ యుధి సంప్రేక్ష్య నికృత్తాన్ రావణాత్మజః
చుకోప త్రిదశేంద్రారి ర్జగ్రాహ నిశితం శరమ్. ౮౧

టీక: త్రిదశేంద్రారిః = దేవేంద్రశత్రువు; రావణాత్మజః = రావణపుత్రుఁడగు అతికాయుండు; యుధి = యుద్ధమునందు; నికృత్తాన్ = ఛేదింపఁబడిన; తాన్ శరాన్ = ఆ బాణములను; సంప్రేక్ష్య = చూచి; చుకోప = కోపించెను. నిశితం = తీక్ష్ణమైన; శరం = బాణమును; జగ్రాహ = గ్రహించెను.

దేవేంద్రశత్రువగు రావణపుత్రుండగు అతికాయుండు, యుద్ధంబున నా బాణంబులు ఛిన్నములగుటం జూచి, కుపితుండై, తీక్ష్ణంబగు నొకదివ్యబాణము గ్రహించెను. అని, తాత్పర్యము.

స సంధాయ మహాతేజా స్తం బాణం సహసోత్సృజత్
తత స్సౌమిత్రి మాయాంత మాజఘాన స్తనాంతరే. ౮౨

టీక: మహాతేజాః = అధికమైనతేజముగలవాఁడగు; సః = ఆ అతికాయుండు; తం = ఆ; బాణం = బాణమును; సంధాయ = సంధించి; సహసా = శీఘ్రముగా; ఉత్సృజత్ (ఉదసృజత్) = విడిచెను. తతః = అంతట; ఆయాంతం = వచ్చుచున్న; సౌమిత్రిం = లక్ష్మణుని; స్తనాంతరే = వక్షస్థలమునందు; ఆజఘాన = కొట్టెను.

మహాతేజుండగు నాయతికాయుండు, ఆ బాణంబును ధనుస్సున సంధించి వేగంబున విడిచెను; అది, లక్ష్మణుని వక్షస్థలంబునఁ నాటెను. అని, తాత్పర్యము.

అతికాయేన సౌమిత్రి స్తాడితో యుధి వక్షసి

స ౭౧

సుస్రావ రుధిరం తీవ్రం మదం మత్త ఇవ ద్విపః. ౩౮

టీక॥సౌమిత్రిః=లక్ష్మణుఁడు; యుధి=యుద్ధమునందు; అతికాయేన=అతికాయునిచేత; వక్షసి=ఱొమ్మునందు; తాడితః=కొట్టఁబడినవాఁడై; తీవ్రం=తీక్ష్ణమగు; రుధిరం=నెత్తురును; మదం=మదజలమును; మత్తః=మదించిన; ద్విప ఇవ=ఏనుంగువలె; సుస్రావ=కాఱెను.

లక్ష్మణుండు, యుద్ధంబున నతికాయునిచే వక్షంబున బ్రహరింపఁబడినవాఁడై, మదపుటేనుంగు మదజలంబు స్రవించునట్లు, వేఁడినెత్తురు కాఱెను.

అని, తాత్పర్యము.

స చకార తదా త్మానం విశల్యం సహసా విభుః
జగ్రాహ చ శరం తీక్ష్ణ మస్త్రేణాపి చ సందధే. ౩౯

టీక॥విభుః=సమర్థుఁడగు; సః=ఆలక్ష్మణుఁడు; తదా=అప్పుడు; సహసా=శీఘ్రంబున; ఆత్మానం=దేహమును; విశల్యం=బాణములేనిదానిఁగా; చకార=చేసుకొనెను. తీక్ష్ణం=కఱకైన; శరం=బాణమును; జగ్రాహ చ=గ్రహించెను. అస్త్రేణాపి చ=అస్త్రమంత్రముతోను; సందధే=కూర్చెను.

సమర్థుఁడగు లక్ష్మణుఁడు, శీఘ్రముగాఁ దనదేహములోని బాణంబును బెఱికివేసి బాధతీర్చుకొని, తీక్ష్ణంబగు నొకబాణంబు గ్రహించి, దానిదివ్యాస్త్రమంత్రముతోఁ గూర్చెను.

అని, తాత్పర్యము.

ఆగ్నేయేన తదా స్త్రేణ యోజయామాస సాయకమ్
స జజ్వాల తదా బాణో ధనుష్య స్య మహాత్మనః. ౪౦

టీక॥సః(అధ్యాహృతము)=ఆలక్ష్మణుఁడు; తదా=అప్పుడు; సాయకం=బాణమును; ఆగ్నేయేన=అగ్నిదేవతాకమయిన; అస్త్రేణ=అస్త్రమంత్రముతో; యోజయామాస=కూర్చెను. తదా=అప్పుడు; మహాత్మనః=అధికమయినప్రభావముగల; అస్య=ఈలక్ష్మణునియొక్క; ధనుషి=వింటియందు; సః=ఆ; బాణః=బాణము; జజ్వాల=వెలింగినది.

లక్ష్మణుండా బాణంబును ఆగ్నేయాస్త్ర మంత్రముచేనభిమంత్రించెను; అది, మహానుభావుండగు లక్ష్మణుని ధనుస్సునందు దివ్యాస్త్రవిద్యాధిమంత్రితంబై యెంతయు వెలింగినది.

అని, తాత్పర్యము.

అతికాయోపి తేజస్వీ సౌర్య మస్త్రం సమాదధే
తేన బాణం భుజంగాభం హేమపుంఖ మయోజయత్. ౮౬

టీక॥ తేజస్వీ=అధికమయినప్రభావముగల; అతికాయోపి= అతికాయుఁడును; సౌర్యం= సూర్యదేవతాకమయిన; అస్త్రం=అస్త్రమును; సమాదధే=తలంచెను. భుజంగాభం = సర్పముయొక్క కాంతివంటి కాంతిగలదియు; హేమపుంఖం=బంగారుపింజగలదియునగు; బాణం=బాణమును; తేన= ఆయస్త్రముతో; అయోజయత్= కూర్చెను.

మహాతేజుండగు నతికాయుండును సౌర్యాస్త్రంబు స్మరించి, ఆయస్త్రమంత్రముచే, సర్పతుల్యమును గాంచనపుంఖంబునగు బాణమునభిమంత్రించెను.

అని, తాత్పర్యము.

తదస్త్రం జ్వలితం ఘోరం లక్ష్మణ శ్శర మాహితమ్
అతికాయాయ చిక్షేప కాలదండ మివాంతకః. ౮౭

టీక॥ లక్ష్మణః=లక్ష్మణుఁడు; తత్= ఆ; అస్త్రం=అస్త్రమును; జ్వలితం= ప్రకాశించుచున్నదియు; ఘోరం=భయంకరమును; ఆహితం= సంధింపఁబడినదియునగు; శరం=బాణమును; అంతకః=యముఁడు; కాలదండమివ= కాలదండమునువలె; అతికాయాయ=అతికాయునికొఱకు; చిక్షేప= వేసెను.

లక్ష్మణుండు, ఆగ్నేయాస్త్రాభిమంత్రితంబై భయంకరా[illegible]కారంబై తేజరిల్లుచున్నయాబాణమును, యముఁడు కాలదండమునుంబోలె, అతికాయునిపైఁబ్రయోగించెను. అని, తాత్పర్యము.

ఆగ్నేయేనాభిసంయుక్తం దృష్ట్వా బాణం నిశాచరః

ఉత్ససర్జ తదా బాణం దీప్తం సూర్యాస్త్రయోజితమ్. ౮౮

టీక॥ నిశాచరః=అతికాయుఁడు; ఆగ్నేయేన=ఆగ్నేయాస్త్రముతో; అభిసంయుక్తం=కూడిన; బాణం= బాణమును; దృష్ట్వా=చూచి; తదా = అప్పుడు; దీప్తం = ప్రకాశించుచున్నదియు; సూర్యాస్త్రయోజితం=సూర్యాస్త్రముతోఁగూర్పఁబడినదియునగు; బాణం= బాణమును ; ఉత్ససర్జ = విడిచెను.

అతికాయుండు, ఆగ్నేయాస్త్రయుక్తంబగుబాణంబువచ్చుటంజూచి, సూర్యాస్త్రాభిమంత్రితంబగుబాణంబునువిడిచెను. అని, తాత్పర్యము.

తా వుభా వంబరే బాణా వన్యోన్య మభిజఘ్నతుః
తేజసా సంప్రదీప్తాగ్రౌ క్రుద్ధా వివ భుజంగమౌ. ౮౯

టీక॥ అంబరే = ఆకాశమునందు; తౌ=ఆ; బాణౌ=బాణములు; ఉభౌ= రెండును; తేజసా=కాంతిచేత; సంప్రదీప్తాగ్రౌ= ప్రకాశించుచున్నకొనలుగలవై; క్రుద్ధౌ=కోపించిన; భుజంగమౌ ఇవ=సర్పములువలె; అన్యోన్యం= ఒంటొంటిని; అభిజఘ్నతుః = కొట్టుకొనినవి.

ఆబాణములురెండును, ఆకాశంబునమహాతేజంబునవెలుంగుచు, క్రుద్ధంబులగు సర్పములపగిది, ఒండొంటం దాఁకినవి. అని, తాత్పర్యము.

తా వన్యోన్యం వినిర్దహ్య పేతతుః పృథివీతలే
నిరర్చిషౌ భస్మకృతౌ నభ్రాజేతే శరోత్తమౌ. ౯౦

టీక॥ తౌ = ఆబాణములు; అన్యోన్యం=ఒండొంటిని; వినిర్దహ్య=దహించుకొని; పృథివీతలే=భూతలమునందు; పేతతుః=పడినవి. శరోత్తమౌ= బాణశ్రేష్ఠములు; నిరర్చిషౌ=కాంతిలేనివై ; భస్మకృతౌ=భస్మముగాఁజేయబడినవై ;నభ్రాజేతే=ప్రకాశింపలేదు.

ఆబాణములురెండును, ఒండొంటిదహించుకొనినిస్తేజంబులయిభస్మీభూతంబులయి, నేలంబడినవి. అని, తాత్పర్యము.

తతో తికాయ స్సంక్రుద్ధ స్త్వస్త్ర మైషీక ముత్సృజత్
తత్ప్రచిచ్ఛేద సౌమిత్రి రస్త్రేణైంద్రేణ వీర్యవాన్. ౯౧

టీక॥ తతః=అంత; అతికాయస్తు=అతికాయుఁడును; సంక్రుద్ధః=మిక్కిలి యుఁగోపించినవాఁడై; ఐషీకం=ఐషీకమను; అస్త్రం=అస్త్రమును; ఉత్సృజత్ (ఉదసృజత్) = విడిచెను. వీర్యవాన్=అధికమయినపరాక్రమముగల; సౌమిత్రిః=లక్ష్మణుఁడు; ఐంద్రేణ=ఇంద్రదేవతాకమయిన; అస్త్రేణ=అస్త్రముచేత; తత్=ఆఐషీకాస్త్రమును; ప్రచిచ్ఛేద=ఛేదించెను.

అంత, అతికాయుండు, కుపితుండై, ఐషీకాస్త్రమును ప్రయోగించెను; పరాక్రమవంతుఁడగు లక్ష్మణుండు, అయ్యస్త్రమును ఐంద్రాస్త్రముచేఁ గొట్టెను. అని, తాత్పర్యము.

ఐషీకం నిహతం దృష్ట్వా రుషితో రావణాత్మజః
యామ్యేనాస్త్రేణ సంక్రుద్ధో యోజయామాస సాయకమ్. ౯౨

టీక॥ రావణాత్మజః=రావణునికొడుకైనయతికాయుఁడు; నిహతం=కొట్టఁబడిన; ఐషీకం=ఐషీకాస్త్రమును; దృష్ట్వా=చూచి; రుషితః=కోపించినవాఁడు. సంక్రుద్ధః=కోపించినవాఁడై; యామ్యేన = యమదేవతాకమయిన; అస్త్రేణ=అస్త్రముతో; సాయకం=బాణమును; యోజయామాస=కూర్చెను.

రావణపుత్రుఁడగునతికాయుండు, తాను ప్రయోగించిన ఐషీకాస్త్రంబు నిహతంబగుటఁజూచి, కుపితుఁడై, యామ్యాస్త్రమంత్రంబుచే బాణంబునభిమంత్రించెను. అని, తాత్పర్యము.

తత స్తదస్త్రం చిక్షేప లక్ష్మణాయ నిశాచరః
వాయవ్యేన తదస్త్రేణ నిజఘాన స లక్ష్మణః. ౯౩

టీక॥ తతః=అంత; నిశాచరః= అతికాయుఁడు; తత్=ఆ; అస్త్రం= యామ్యాస్త్రమును; లక్ష్మణాయ = లక్ష్మణునికొఱకు; చిక్షేప= వేసెను. సః=

౭౧

అః;లక్ష్మణః=లక్ష్మణుఁడు;వాయవ్యేన=వాయుదేవతాకమయిన;అస్త్రేణ= అస్త్రముచేత;తత్= ఆయామ్యాస్త్రమును;జఘాన=కొట్టెను.

అంతనతికాయుండు, ఆయామ్యాస్త్రమును లక్ష్మణునిపైఁ బ్రయోగించెను; లక్ష్మణుండును వాయవ్యాస్త్రంబున దానిం గొట్టెను.

అని, తాత్పర్యము.

అథైనం శరధారాభి ర్ధారాభిరివ తోయదః
అభ్యవర్ష త్సుసంక్రుద్ధో లక్ష్మణో రావణాత్మజమ్. ౯౪

టీక॥ అథ=అంత;లక్ష్మణః= లక్ష్మణుఁడు;సుసంక్రుద్ధః=మిక్కిలియుఁ గుపితుండై;ఏనం=ఈ; రావణాత్మజం=రావణునికొడుకైనయతికాయుని గూర్చి; శరధారాభిః= బాణవర్షములచేత; ధారాభిః=వర్షములచేత; తోయద ఇవ=మేఘమువలె; అభ్యవర్షత్=కురిసెను.

అంత, లక్ష్మణుండు, పరమకుపితుండై, మేఘమువర్షమువర్షించునట్లు, బాణవర్షములతికాయునిపైఁ గురిపించెను. అని, తాత్పర్యము.

తే ఽతికాయం సమాసాద్య కవచే వజ్రభూషితే
భగ్నాగ్రశల్యా స్సహసా పేతు ర్బాణా మహీతలే. ౯౫

టీక॥ తే=ఆ; బాణాః= బాణములు; అతికాయం=అతికాయుని;సమాసాద్య=పొంది;వజ్రభూషితే=వజ్రములచేనలంకరింపఁబడిన; కవచే= కవచమునందు; భగ్నాగ్రశల్యాః= విఱిగినకొనలయందలియినుపమేకులుగలవై; సహసా=వేగమున; మహీతలే=భూమియందు; పేతుః=పడినవి.

ఆబాణములు, అతికాయునింబొంది వజ్రభూషితంబగునతనిమేనికవచంబు దాఁకి, కొనలందుండునినుపమేకులువిఱిగి, నేలంబడినవి.

అని, తాత్పర్యము.

తాన్ మోఘానభిసంప్రేక్ష్య లక్ష్మణః పరవీరహా

అభ్యవర్ష న్మహేషూణాం సహస్రేణ మహాయశాః. ౯౫

టీక॥ పరవీరహా=శత్రువీరులవధించువాఁడును; మహాయశాః= అధికమయికీర్తిగలవాఁడునగు; లక్ష్మణః = లక్ష్మణుఁడు; మోఘాన్ =వ్యర్థములయిన; తాన్ =ఆబాణములను; అభిసంప్రేక్ష్య=చూచి; మహేషూణాం=మహాబాణములయొక్క; సహస్రేణ=వేయిటచేత; అభ్యవర్షత్ = వర్షించెను.

శత్రువీరులవధించువాఁడును మహాయశుండునగులక్ష్మణుండు, ఆబాణములన్నియువ్యర్థములగుటఁజూచి, మఱలవేయిమహాబాణంబులవర్షించెను.

అని, తాత్పర్యము.

స వర్ష్యమాణో బాణౌఘై రతికాయో మహాబలః
అవధ్య కవచ స్సంఖ్యే రాక్షసో నైవ వివ్యథే. ౯౬

టీక॥ అవధ్యకవచః=కొట్టరానికవచముగలవాఁడును; మహాబలః= అధికముయినబలముగలవాఁడును; రాక్షసః= రాక్షసుఁడునగు; సః=ఆ; అతికాయః= అతికాయుఁడు; సంఖ్యే=యుద్ధమునందు; బాణౌఘైః=బాణసమూహములచేత; వర్ష్యమాణః= కురిపింపఁబడినవాఁడయి; నైవవివ్యథే=బాధింపఁబడనేలేదు.

మహాబలుండగు నాయతికాయుండు, అభేద్యంబగుకవచముధరించియుండుటచే, లక్ష్మణుండు బాణవర్షంబులెంతవర్షించినను, కొంచెమేనిబాధనొందలేదు. అని, తాత్పర్యము.

న శశాక రుజం కర్తుం యుధి తస్య నరోత్తమః

టీక॥ నరోత్తమః= పురుషశ్రేష్ఠుఁడగులక్ష్మణుఁడు; యుధి= యుద్ధమునందు; తస్య=ఆయతికాయునకు; రుజం= బాధను; కర్తుం=చేయుటకు; నశశాక=చాలఁడయ్యె.

పురుషోత్తముఁడగు లక్ష్మణుండు యుద్ధంబునయ్యతికాయునెంతమాత్రమునొప్పింపఁజాలఁడయ్యె.

అని, తాత్పర్యము.

అథైన మభ్యుపాగమ్య వాయు ర్వాక్య మువాచహ. ౮౦

టీక॥ అథ=అంత; వాయుః = వాయుదేవుఁడు; ఏనం=ఈలక్ష్మణునిఁ; అభ్యుపాగమ్య=పొంది; వాక్యం=మాటను; ఉవాచ=చెప్పెను "హ" అనునదిపాదపూరణార్థము.

అంత, వాయుదేవుఁడు, లక్ష్మణునియొద్దకువచ్చియిట్లనిచెప్పెను.

అని, తాత్పర్యము.

బ్రహ్మ దత్త వరో హ్యేషః అవధ్యకవచావృతః
బ్రాహ్మే నాస్త్రేణ భింద్యేన మేష వధ్యోహి నాన్యథా. ౮౮

టీక॥ ఏషః = ఈయతికాయుఁడు; బ్రహ్మదత్తవరః = బ్రహ్మదేవునిచేత నియ్యబడిన వరముగలవాఁడును; అవధ్యకవచావృతోహి = కొట్టరానికవచముచేఁగప్పఁబడిన వాఁడునుగదా! ఏనం=ఇతనిఁ; బ్రాహ్మేణ = బ్రహ్మదేవతాకమయిన; అస్త్రేణ=అస్త్రముచేత; భింది=భేదింపుము. ఏషః=ఇతఁడు; అన్యథా=వేఱువిధమున; వధ్యః= వధింపఁదగినవాఁడు; నహి= కాఁడుగదా!

ఈయతికాయుఁడు, బ్రహ్మదేవునివలనవరంబునొంది అభేద్యంబగుకవచముధరించియున్నాఁడు; ఇతనిబ్రహ్మాస్త్రంబుచేవధింపుము; వేఱువిధముననితనివధింపనలవిగాదు.

అని, తాత్పర్యము.

అవధ్య ఏష హ్యన్యే షా మస్త్రాణాం కవచీ బలీ

టీక॥ కవచీ = కవచముగలవాఁడును; బలీ=బలవంతుఁడునగు; ఏషః=ఇతఁడు; అన్యేషాం=ఇతరమయిన; అస్త్రాణాం=అస్త్రములకు; అవధ్యోహి=వధింపరానివాఁడుగదా!

కవచధరుండును బలవంతుఁడునగునితని, ఇతరాస్త్రంబులవధింపనలవిగాదు; అని, వాయువు,లక్ష్మణునికిఁజెప్పెను.అని, తాత్పర్యము.

తత స్తు వాయో ర్వచనం నిశమ్య

సౌమిత్రి రింద్రప్రతిమానవీర్యః. ౧౦౦
స మాదధే బాణ మమోఘ వేగం
త ద్బ్రాహ్మ మస్త్రం సహసా నియోజ్య

టీక॥ తతస్తు=అటుపిమ్మట; ఇంద్రప్రతిమానవీర్యః= ఇంద్రునితో సమానమయినపరాక్రమముగల; సౌమిత్రిః= లక్ష్మణుడు; వాయోః = వాయువు యొక్క; వచనం=మాటను; నిశమ్య= విని; సహసా= వేగమున; తత్=ఆ; బ్రాహ్మం=బ్రహ్మదేవతాకమయిన; అస్త్రం=అస్త్రమును; నియోజ్య= కూర్చి; అమోఘవేగం= వ్యర్థముకాని వేగముగల; బాణం= బాణమును; సమాదధే=సంధించెను.

అంత, దేవేంద్రసమాన పరాక్రముఁడగు లక్ష్మణుడు, వాయుదేవునివచనంబువిని, శీఘ్రింబున బ్రహ్మాస్త్రమంత్రంబు జపించి, మహావేగంబగు బాణమునకనుసంధించెను.

అని, తాత్పర్యము.

తస్మిన్ మహాస్త్రే తు నియోజ్యమానే
సౌమిత్రిణా బాణ వరే శితాగ్రే. ౧౦౧
దిశశ్చ చంద్రార్క మహాగ్రహాశ్చ
నభశ్చ తత్రాస చచాల చోర్వీ

టీక॥ సౌమిత్రిణా=లక్ష్మణునిచేత; శితాగ్రే= కఱకైనకొనగల; బాణవరే=బాణశ్రేష్ఠమునందు; తస్మిన్=ఆ; మహాస్త్రే=బ్రహ్మాస్త్రము; నియోజ్యమానే సతి=కూర్పఁబడుచుండఁగానే; దిశశ్చ= దిక్కులును; చంద్రార్కమహాగ్రహాశ్చ= చంద్రసూర్యులును మహాగ్రహములును; తత్రసుః (అధ్యాహృతము)=భయపడినవి. నభశ్చ= ఆకాశమును; తత్రాస=భయపడెను. ఉర్వీచ=భూమియు; చచాల=చలించెను.

లక్ష్మణుండు, తీక్ష్ణాగ్రంబగు నుత్తమబాణంబున బ్రహ్మాస్త్రంబు నభిమంత్రింపఁగానే, చంద్రసూర్యులును ఇతరగ్రహంబులును భయంబునొందిరి; దిక్కులును ఆకాశంబును భూమియుఁ జలించినవి.

అని, తాత్పర్యము.

తం బ్రహ్మణోస్త్రేణ నియోజ్య చాపే
శరం సుపుంఖం యమదూత కల్పం. ౧౦౨
సౌమిత్రి రింద్రారి సుతస్య తస్య
ససర్జ బాణం యుధి వజ్రకల్పమ్

టీక॥సౌమిత్రిః=లక్ష్మణుఁడు,సుపుంఖం=మంచిపింజగలదియు;వజ్రకల్పం=వజ్రముతో సమానంబును; ఇంద్రారిసుతస్య= ఇంద్రశత్రువగు రావణునికొడుకైన;తస్య=ఆయతికాయునకు; యమదూతకల్పం=యమకింకరునితో సమానమనగు;తం=ఆ;శరం=బాణమును;బ్రహ్మణః= బ్రహ్మదేవునియొక్క; అస్త్రేణ=అస్త్రముతో; చాపే=ధనుస్సునందు; నియోజ్య=కూర్చి; యుధి=యుద్ధమునందు;ససర్జ=విడిచెను.

లక్ష్మణుండు, కాంచనపుంఖంబును వజ్రాయుధతుల్యంబును దేవేంద్రశత్రువగు రావణునికొడుకైన యతికాయునకు యమదూతవంటిదియునగు నమ్మహాబాణంబును బ్రహ్మాస్త్రమంత్రంబుతో నభిమంత్రించి, ధనుస్సునసంధించి,విడిచెను. అని, తాత్పర్యము.

తం లక్ష్మణోత్సృష్ట మమోఘవేగం
సమాపతంతం జ్వలనప్రకాశమ్. ౧౦౩
సువర్ణ వజ్రోత్తమ చిత్రపుంఖం
తదాతికాయ స్సమరే దదర్శ

టీక॥తదా=అప్పుడు;సమరే=యుద్ధమునందు; అతికాయః=అతికాయుఁడు; లక్ష్మణోత్సృష్టం= లక్ష్మణునిచేవిడువఁబడినదియు; అమోఘవేగం=వ్యర్థముకానివేగముగలదియు;జ్వలనప్రకాశం= నిప్పుయొక్క కాంతివంటికాంతిగలదియు; సమాపతంతం=వచ్చుచున్నదియు;సువర్ణవజ్రోత్తమచిత్రపుంఖం= బంగారముచేతను వజ్రశ్రేష్ఠములచేతను జిత్రమయిన పింజగలదియునగు;తం=ఆబాణమును; దదర్శ= చూచెను.

అప్పుడు, యుద్ధంబున,లక్ష్మణునిచే విడువఁబడినదియుఁ గుఱులుగ్రక్కుచు న

గ్నిహోత్రంబుకైవడి వచ్చుచున్న యమోఘవేగంబును వజ్రఖచిత కాంచనపుంఖమునగు నాబాణమును, అతికాయుండు, చూచెను. అని, తాత్పర్యము.

తం ప్రేక్షమాణ స్సహసాతికాయో
జఘాన బాణై ర్నిశితై రనేకైః. ౧౦౪
స సాయక స్తస్య సుపర్ణవేగ
స్తదాతికాయస్య జగామ పార్శ్వం

టీక॥ అతికాయః = అతికాయుఁడు; తం = ఆబాణమును; ప్రేక్షమాణః = చూచుచు; సహసా = వేగమున; అనేకైః = పెక్కులయినట్టి; నిశితైః = తీక్ష్ణములగు; బాణైః = బాణములచేత; జఘాన = కొట్టెను. తదా = అప్పుడు; సుపర్ణవేగః = గరుత్మంతునియొక్క వేగమువంటి వేగముగల; సః = ఆ; సాయకః = బాణము; తస్య = ఆ; అతికాయస్య = అతికాయునియొక్క; పార్శ్వం = సమీపమును; జగామ = పొందెను.

అతికాయుఁ డాబాణముఁ జూచుచునె వేగంబున దాని ననేకతీక్ష్ణంబులం గొట్టెను; అట్లుగొట్టినను, గరుత్మంతునకుంబోలె మహావేగంబుగల యమ్మహాబాణంబప్పు డతికాయుని సమీపంబు నొందెను. అని, తాత్పర్యము.

తమాగతం ప్రేక్ష్య తదాతికాయో
బాణం ప్రదీప్తాంతకకాలకల్పమ్. ౧౦౫
జఘాన శక్త్యృష్టి గదాకుఠారైః
శూలైర్హలై శ్చాప్యవిపన్నచేతాః

టీక॥ తదా = అప్పుడు; అతికాయః = అతికాయుఁడు; ప్రదీప్తాంతకకాలకల్పం = మండుచున్న నాశకరుండగుయమునితో సమానమయిన; తం = ఆ; బాణం = బాణము; ఆగతం = వచ్చినదానిఁగా; ప్రేక్ష్య = చూచి; అవిపన్నచేతాః = భయపడనిమనస్సుగలవాఁడై; శక్త్యృష్టిగదాకుఠారైః = శక్తులచేతను "ఋష్టి" యను నాయుధములచేతను గదలచేతను గొడ్డళ్లచేతను; శూలైః = శూలము

లచేతను; హలైశ్చాపి="హలము" అనునాయుధములచేతను; జఘాన= కొట్టెను.

అప్పుడతికాయుండు, సకలలోకనాశకరుండగుయమునిపగిదిఁ జెజరిల్లుచున్నయాబాణంబు వచ్చుటం జూచి, యెంతమాత్రముభయంబునొందక, శక్తులచేతను అష్టులచేతను గదలచేతను గొడ్డళ్లచేతను శూలములచేతను హలములచేతను దానిఁగొట్టెను.

అని, తాత్పర్యము.

తా న్యాయుధా న్యద్భుతవిగ్రహాణి
మోఘాని కృత్వా స శరోగ్నిదీప్తః. ౧౦౬
ప్రగృహ్య తస్యైవ కిరీటజుష్టం
తతోతికాయస్య శిరో జహార

టీక॥అగ్నిదీప్తః=నిప్పువలెఁబ్రకాశించుచున్న;సః=ఆ;శరః= బాణము; అద్భుతవిగ్రహాణి= ఆశ్చర్యకరములగు నాకారములుగల;తాని=ఆ;ఆయుధాని=ఆయుధములను;మోఘాని=వ్యర్థములనుగా; కృత్వా=చేసి; తతః=అంత;తస్య=ఆ;అతికాయస్య=అతికాయునియొక్క; కిరీటజుష్టం= కిరీటముతోఁ గూడిన; శిరః=తలను; ప్రగృహ్య=గ్రహించి;జహారైవ = హరింపనేహరించెను.

అమ్మహాస్త్రము, భయంకరాకారంబులగు నయ్యాయుధంబులసరకుగొనక, అగ్నిహోత్రమువలె వెలుంగుచుంబోయి, యయ్యతికాయునికిరీటాలంకృతంబగుశిరస్సునుఖండించెను.

అని, తాత్పర్యము.

తచ్ఛిర స్సశిరస్త్రాణం లక్ష్మణేషుప్రపీడితమ్. ౧౦౭
పపాత సహసా భూమౌ శృంగం హిమవతో యథా

టీక॥ సశిరస్త్రాణం= కిరీటముతోఁ గూడిన; తచ్ఛిరః=ఆయతికాయునిశిరస్సు; లక్ష్మణేషుప్రపీడితం=లక్ష్మణునిబాణముచేఁ బీడింపఁబడినదై; సహసా=వేగమున;భూమౌ=నేలయందు; హిమవతః= హిమవత్పర్వతముయొక్క;

శృంగం యథా = శిఖరమువలె; పపాత=పడెను.

కిరీటాలంకృతమగు నాయతికాయు నిశిరస్సు, లక్ష్మణబాణచ్ఛిన్నం బై, హిమవత్పర్వతము శిఖరంబు భంగిఁ, దటాలున నేలం గూలెను. అని, తాత్పర్యము.

తం తు భూమౌ నిపతితం దృష్ట్వా విక్షిప్త భూషణమ్. ౧౧౮
బభూవు ర్వ్యథితా సర్వే హతశేషా నిశాచరాః

టీక॥ భూమౌ=నేలయందు; నిపతితం=పడినవానిని; విక్షిప్తభూషణం=వెదచల్లఁబడిన సొమ్ములుగలవానిని; తం=ఆయతికాయుని; దృష్ట్వా తు=చూచినంతనే; హతశేషాః= చంపఁబడఁగా మిగిలిన; నిశాచరాః=రాక్షసులు; సర్వే=అందఱును; వ్యథితాః= దుఃఖితులు; బభూవుః=అయిరి-

అట్లు భూషణంబులన్నియు నిట్టటుగా దరిపడ నేలం గూలిన యాయతికాయుం జూచినంతనే, హతశేషులగు రాక్షసులందఱు, పరమదుఃఖితులయిరి.

అని, తాత్పర్యము.

తే విషణ్ణ ముఖా దీనాః ప్రహార జనితశ్రమాః. ౧౧౯
వినేదు రుచ్చై ర్బహవ స్సహసా విస్వరై స్స్వరైః

టీక॥ తే=ఆరాక్షసులు; బహవః= పెక్కు(ండ్రు); విషణ్ణముఖాః=దుఃఖితములయిన ముఖములుగలవారలై; దీనాః= గర్వముడిగినవారలై; ప్రహారజనితశ్రమాః= దెబ్బలచేఁ గలిగిన యలసటఁగలవారలై; సహసా=వేగమున; విస్వరైః=వికృతధ్వనిరూపములయిన; స్వరైః=శబ్దములచేత; ఉచ్చైః=గట్టిగా; వినేదుః=అఱచిరి.

ఆరాక్షసులందఱు, దుఃఖితులయి, గర్వంబుడిగి, యలసి, వానరులు కొట్టు దెబ్బల సహింపఁజాలక, వికృతస్వరంబుగా, నుచ్చైర్నాదంబున, రోదనంబు చేసిరి. అని, తాత్పర్యము.

తత స్తే త్వరితం యాతా నిరపేక్షా నిశాచరాః. ౧౨౦
పురీ మభి ముఖా భీతా ద్రవంతో నాయకే హతే

టీక॥ తతః=అంత; నాయకే=నాయకుండైనయతికాయుఁడు; హతే=వధింపఁబడఁగా; తే=ఆ; నిశాచరాః=రాక్షసులు; భీతాః= భయపడినవారలై; నిరపేక్షాః= అపేక్షలేనివారలై; ద్రవంతిః=పరుగెత్తుచు; పురీం=పట్టణమునుగూర్చి; అభిముఖాః=ఎదురుముఖములవారలై; త్వరితం= శీఘ్రము గా; యాతాః=పోయిరి.

అంత, నాయకుండగునతికాయుం డు హతుండగుటచే, నా రాక్షసులందఱు, భయపడి, యుద్ధంబువిడిచి, పరుగెత్తుచు, లంకాభిముఖులయి, త్వరితంబుగాఁబోయిరి అని, తాత్పర్యము.

ప్రహర్షయుక్తా బహవస్తు వానరాః
ప్రబుద్ధపద్మ ప్రతిమాననా స్తదా. ౧౧౧
అపూజయ౯ లక్ష్మణ మిష్టభాగినం
హతే రిపౌ భీమబలే దురాసదే

టీక॥ తదా=అప్పుడు; భీమబలే= భయంకరమయినబలముగలవాఁడును; దురాసదే= చేనకరానివాఁడునగు ; రిపౌ=శత్రువు; హతే= వధింపఁబడినవాఁడుకాఁగా; వానరాః= వానరులు; బహవస్తు=పెక్కండ్రును; ప్రహర్షయుక్తాః=సంతోషముతోఁగూడినవారలై; ప్రబుద్ధపద్మప్రతిమాననాః= వికసించినకమలములతోఁబోలికగల ముఖములవారలై; ఇష్టభాగినం=కోరఁబడినదానియొక్కపొందుటగల; లక్ష్మణం= లక్ష్మణుని; అపూజయ౯=పూజించిరి.

అప్పుడు, భయంకరబలుండును దురాసదుండునగు శత్రువు హతుండైనపిమ్మట, వానరులందఱు, సంతుష్టులయి, వికసితకమలంబులపగిది ముఖంబులలర, విజయంబునొందినలక్ష్మణునిఁ బూజించిరి. అని, తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
యుద్ధకాండే,ఏకసప్తతితమస్సర్గః.
ఇది, స్పష్టార్థము.

ఇతి, పరమాభరణచంద్రికాఖ్యానంబగు, శ్రీమద్రామాయణాంధ్ర
వ్యాఖ్యానంబునందు, యుద్ధకాండైకసప్తతితమసర్గటీక,
ముగిసినది.

శ్రీ:

ద్విసప్తతితమసర్గప్రారంభః.

అతికాయం హతం శ్రుత్వా లక్ష్మణేన మహౌజసా
ఉద్వేగ మగమద్రాజా వచనం చేద మబ్రవీత్. ౧

టీ॥ రాజా = రాక్షసరాజుఁడగు రావణుఁడు; అతికాయం = అతికాయుని; మహౌజసా = అధికమయిన పరాక్రమముగల; లక్ష్మణేన = లక్ష్మణునిచేత; హతం = వధింపబడినవానిఁగా; శ్రుత్వా = విని; ఉద్వేగం = దుఃఖమును; అగమత్ = పొందెను. ఇదం = ఈ; వచనం = మాటను; అబ్రవీత్ = చెప్పెను.

రాక్షసరాజుఁడగు రావణుఁడు, మహా పరాక్రమశాలియగు లక్ష్మణుండు అతికాయునివధించినాఁడనివిని, పరమదుఃఖితుండై, యిట్లని, చెప్పెను.

అని, తాత్పర్యము.

ధూమ్రాక్షః పరమామర్షీ ధన్వీ శస్త్రభృతాం వరః
అకంపనః ప్రహస్తశ్చ కుంభకర్ణ స్తథైవ చ. ౨
ఏతే మహాబలా వీరా రాక్షసా యుద్ధకాంక్షిణః
జేతారః పరసైన్యానాం పరై ర్నిత్యాపరాజితాః. ౩

టీ॥ పరమామర్షీ = మిక్కిలియధికమయినకోపముగలవాఁడును; ధన్వీ = ధనుస్సుగలవాఁడును; శస్త్రభృతాం = ఆయుధము ధరించినవారలలోపల; వరః = శ్రేష్ఠుఁడునగు ధూమ్రాక్షః = ధూమ్రాక్షుఁడును; అకంపనః = అకంప

నుఁడును; ప్రహస్తశ్చ=ప్రహస్తుఁడును; తథైవ=అట్లే; కుంభకర్ణశ్చ= కుంభకర్ణుఁడును; ఏతే=ఈ ; రాక్షసాః= రాక్షసులు; మహాబలాః= అధికమైన బలముగలవారలు; వీరాః= పరాక్రమశాలులు; యుద్ధకాంక్షిణః = యుద్ధము కోరువారలు; పరసైన్యానాం= శత్రుసైన్యములయొక్క; జేతారః=జయించువారలు; పరైః=శత్రువులచేత; నిత్యాపరాజితాః=ఎల్లప్పుడును జయింపఁబడనివారలు.

పరమ కోపనుండును ధనుర్ధరుండును అయుధధారులలో నుత్తముఁడు నగు ధూమ్రాక్షుఁడును, అకంపనుఁడు, ప్రహస్తుఁడు, కుంభకర్ణుఁడు, ఈరాక్షసులు, మహాబల పరాక్రమశాలులు; యుద్ధం బెప్పుడెప్పుడాయని కోరువారలు; శత్రుసైన్యములజయించువారలు, శత్రువులవలనన్నఁడును బరాజయంబు నొందియెఱుంగరు. అని, తాత్పర్యము.

నిహతాస్తే మహావీర్యా రామేణా క్లిష్టకర్మణా
రాక్షసాస్సు మహాకాయా నానాశస్త్రవిశారదాః. ౮

టీ॥ మహావీర్యాః=అధికమైనపరాక్రమముగలవారలును ; సుమహాకాయాః=మిక్కిలియుగొప్పశరీరము గలవారలును ; నానాశస్త్రవిశారదాః= నానా విధములైన యాయుధములయందుఁబండితులునగు; తే=ఆ; రాక్షసాః=రాక్షసులు; అక్లిష్టకర్మణా= దుఃఖములేని కార్యముగల; రామేణ=రామునిచేత; నిహతాః=వధింపఁబడినారు.

మహా పరాక్రమశాలులు మహాకాయులు నానాయుధ పరిశ్రమము లయందును బండితులునగు నారాక్షసులను గూడ, రాముండు వధించినాఁడు. అని, తాత్పర్యము.

అన్యేచ బహవశ్శూరా మహాత్మానో నిపాతితాః

టీక॥ అన్యేచ= ఇతరులును ; శూరాః=యుద్ధమునందుభయములేనివారలును; మహాత్మానః= అధికమైనబలముగలవారలునగువారలు; బహవః=పెక్కండ్రు; నిపాతితాః= వధింపఁబడిరి.

ఇతరులును శూరులు మహాబలశాలు

బనగువారు సెకరాంత్రముఁవాకిసులు వధింపఁబడిరి. అని, తాత్పర్యము.

ప్రఖ్యాత బలవీర్యౌ చ పుత్రేణేంద్రజితా మమ. ౫
యాహి తౌ భ్రాతరౌ వీరౌ బద్ధౌ దత్తవరైః శరైః

టీక. వీరౌ = పరాక్రమశాలులగు; భ్రాతరౌ=అన్నదమ్ములగు రామలక్ష్మణులు; యాహి = ఎవ్వనిచేత; తౌ=వారలుగూడ; ప్రఖ్యాతబలవీర్యౌ = ప్రసిద్ధములగుబలపరాక్రమములుగలవారును; మమ = నాయొక్క; పుత్రేణ=కొమరునిచేత; ఇంద్రజితా = ఇంద్రజిత్తుచేత; దత్తవరైః = ఇయ్యఁబడినవరములుగల; శరైః = బాణములచేత; బద్ధౌ= కట్టఁబడిరి.

ఖరాదులనువధించిన మహాపరాక్రమశాలులైన రామలక్ష్మణులనుగూడ, ప్రసిద్ధబలపరాక్రముఁడగు నాపుత్రుం డింద్రజిత్తు, వరలబ్ధంబులయిన దివ్యబాణంబులఁ బంధించినాఁడు.

అని, తాత్పర్యము.

యన్న శక్యం సురైః సర్వైర్నాసురైర్వా మహాబలైః. ౬
మోక్తుం తద్బంధనం ఘోరం యక్షగంధర్వకిన్నరైః

టీక. యత్ = ఏది; సురైః = దేవతల చేతను; సర్వైః = అందఱిచేతను; మహాబలైః = అధికమగుబలముగల; అసురైః = అసురులచేతఁగాని యక్షగంధర్వకిన్నరైః = యక్షులచేతను గంధర్వులచేతను కిన్నరులచేతను గాని; మోక్తుం = విడిపించుటకు; న శక్యం = అలవిగాదో; తత్ = ఆ; బంధనం = కట్టు; ఘోరం = భయంకరము.

ఈ బంధము మిక్కిలియు భయంకరమయినది; దానివిడిపించుటకు, దేవతలందఱకుఁగాని మహాబలశాలులగు నసురులకుఁగాని యక్షులకుఁగాని గంధర్వులకుఁగాని కిన్నరులకుఁగాని యలవిగాదు. అని, తాత్పర్యము.

తన్మానే ప్రభావైర్వా మాయయా మోహనేన వా. ౭
నాగబంధాద్విముక్తౌ తౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ

టీక॥ భ్రాతరౌ = అన్నదమ్ములగు; తౌ = ఆ; రామలక్ష్మణౌ = రామలక్ష్మణులు; శరబంధాత్ = బాణబంధమువలన; విముక్తౌ = విడువఁబడిరి. తత్ = అది; ప్రభావైర్వా = ప్రభావముచేతనో; మాయయా = మాయచేతనో; మోహనేనవా = మోసముచేతనో; నజానే = ఎఱుంగను.

అన్నదమ్ములగు నా రామలక్ష్మణులు, అట్టిబాణబంధమునుండి విడిపించుకొనిరి; అవిప్రభావముచేతనో, మాయచేతనో, మోసముచేతనో, నాకుఁ దెలియదు. అని, తాత్పర్యము.

యే యోధా నిర్గతా శ్శూరా రాక్షసా మమ శాసనాత్. ౭
తే సర్వే నిహతా యుద్ధే వానరై స్సుమహాబలైః

టీక॥ మమ = నాయొక్క; శాసనాత్ = ఆజ్ఞవలన; యోధాః = వీరులును; శూరాః = యుద్ధమునందు భయములేనివారలునగు; యే = ఏ; రాక్షసాః = రాక్షసులు; నిర్గతాః = వెడలిరో; తే = వారలు; సర్వే = అందఱు; సుమహాబలైః = మిక్కిలియునధికబలముగల; వానరైః = వానరులచేత; యుద్ధే = యుద్ధమునందు; నిహతాః = వధింపఁబడినారు.

నాయాజ్ఞవలన, వీరులునుశూరులునగురాక్షసులెవరెవరు యుద్ధంబునకుఁ బోయినారో, వారలనందఱను, యుద్ధంబున, మహాబలశాలులగువానరులువధించివైచిరి. అని, తాత్పర్యము.

తం నపశ్యా మ్యహం యుద్ధే యోద్య రామం సలక్ష్మణమ్. ౮
శాసయే త్సబలం వీరం ససుగ్రీవవిభీషణమ్

టీక॥ యః = ఎవ్వఁడు; అద్య = ఇప్పుడు; యుద్ధే = యుద్ధమునందు; వీరం = పరాక్రమవంతుండును; సబలం = సైన్యముతోఁగూడినవాఁడును; ససుగ్రీవవిభీషణం = సుగ్రీవునితోను విభీషణునితోనుగూడినవాఁడును; సలక్ష్మణం = లక్ష్మణునితోఁగూడినవాఁడునగు; రామం = రాముని; శాసయేత్ = శిక్షించునో; తం = అట్టివాని; అహం = నేను; నపశ్యామి = చూడను.

ఇప్పుడు, యుద్ధంబున, మహావీరుండగు రామ నిలక్ష్మణునితోఁగూడ, వానర సేనాసమేతంబుగా, సుగ్రీవునితోనువిభీషణునితోనుంగూడ, వధింపఁజాలినట్టి వాఁడెవ్వఁడును నాకగపడలేదు.

అని, తాత్పర్యము.

అహోను బలవాన్ రామో మహ దస్త్రబలంచ వై. ౧౦
యస్య విక్రమ మాసాద్య రాక్షసా నిధనం గతా

టీక॥ యస్య=ఎవ్వనియొక్క; విక్రమం=పరాక్రమమును; ఆసాద్య=పొంది; రాక్షసాః=రాక్షసులు; నిధనం=మరణమును; గతాః=పొందినారో; సః(అ ధ్యాహృతము)=అ; రామః=రాముఁడు; బలవాన్=మిక్కిలియుబలముగలవాఁడు అహోను=ఆశ్చర్యము! అస్త్రబలంచవై= అస్త్రబలమునుగూడ; మహత్=గొప్పది.

రాముని యెదుటంబడినంతనె, రాక్షసులందఱుమరణమునొందినారే; అహా! రాముని బలమెంతగొప్పది! అతని యస్త్రబలమును ఎంతయధికము!

అని, తాత్పర్యము.

తం మన్యే రాఘవం వీరం నారాయణ మనామయమ్. ౧౧
తద్భయాద్ధి పురీ లంకా పిహితద్వారతోరణా

టీక॥ వీరం = పరాక్రమవంతుఁడగు; తం=అ; రాఘవం=రాముని;అనామయం=నాశములేని; నారాయణం= నారాయణునిఁగా; మన్యే= తలంచెదను. తద్భయాద్ధి= అతనిభయమువలనఁగదా! లంకా=లంకయను; పురీ=పట్టణము; పిహితద్వారతోరణా = మూయఁబడినలోపలివాకిళ్లును వెలుపలివాకిళ్లునుగలది.

మహావీరుఁడగునా రాముఁడు, నాశరహితుండగు నారాయణుఁడెయనితలంచెదను; అతనిభయమువలననేకదా లంకాపురిలోపలివెలుపలివాకిళ్లన్నిం టినిమూసుకొనియున్నారు.

అని, తాత్పర్యము.

అప్రమత్తైశ్చ సర్వత్ర గుప్తై రక్ష్యా పురీ త్వియమ్. ౧౨

టీక॥ ఇయం=ఈ; పురీతు=లంకాపురిమాత్రము; సవహ్రత్ర=అంతటు; అప్రమత్తైః=ఏమఱుపాటు లేని వారలును; గుప్తైశ్చ=రక్షింపఁబడిన వారలునగు వారలచేత; రక్ష్యా=రక్షింపఁదగినది.

కావున, రాక్షసులారా! మీరలు, ఎంతమాత్రమేమఱక, మిమ్ముంగాపాడుకొనుచు, ఈలంకాపురినతిజాగ్రత్తతో రక్షింపుచుండవలయును.

అని, తాత్పర్యము.

అశోకవనికాయాంచ యత్ర సీతాభిరక్ష్యతే
నిష్క్రమో వా ప్రవేశో వా జ్ఞాతవ్యస్సర్వథైవ నః. ౧౩

టీక॥ యత్ర=ఎచ్చట; సీతా= సీత; అభిరక్ష్యతే= కాపాడఁబడుచున్నదో; తత్ర(అధ్యాహృతము)=అట్టి; అశోకవనికాయాంచ = అశోకవనమునందును; నిష్క్రమః=బయటకివచ్చుటగాని; ప్రవేశోవా= లోనికిఁబోవుటగాని; సర్వథైవ=అన్నివిధములనైన; నః= మాకు; జ్ఞాతవ్యః= తెలియఁబడవలసినది.

సీతాదేవినుంచియుండు నశోకవనికయందు, ఎవ్వనిగాని మాకుఁదెలియక, లోపలికిఁగాని వెలుపలికిఁగాని, యెంతమాత్రము పోనీయ్యవలదు.

అని, తాత్పర్యము.

యత్ర యత్ర భవేద్గుల్మ స్తత్ర తత్ర పునః పునః
సర్వతశ్చాపి తిష్ఠధ్వం స్వైస్స్వైః పరివృతా బలైః. ౧౪

టీక॥ యత్ర యత్ర = ఎచ్చటెచ్చట; గుల్మః= సేనానివేశము; భవేత్=ఉండునో; తత్ర తత్ర=అచ్చటచ్చట; పునః పునః=మాటిమాటికి; సర్వతశ్చాపి=అంతటను; స్వైస్స్వైః= మీమీదైన; బలైః=సైన్యములచేత; పరివృతాః= చుట్టఁబడినవారై; తిష్ఠధ్వం=ఉండుఁడు.

మఱియు సేనాభాగము లెచ్చెచ్చటనిలుపఁబడియున్నవో యచ్చటంతయు మీమీ సేనలంగూడి, మాటిమాటికిఁగ్రుమ్మరుచుండవలయును.

అని, తాత్పర్యము.

ద్రష్టవ్యంచ పదం తేషాం వానరాణాం నిశాచరాః

ప్రదోషేవార్ధరాత్రేవా ప్రత్యూషేవాపి సర్వదా. ౧౪

టీక॥ నిశాచరాః=రాక్షసులారా! ప్రదోషేవా= సాయంకాలమునందుఁగాని; అర్ధరాత్రేవా=అర్ధరాత్రమునందుఁగాని; ప్రత్యూషేవా= ప్రాతఃకాలమునందుఁగాని; సర్వదాపి=ఎల్లప్పుడును; తేషాం=ఆ; వానరాణాం=వానరులయొక్క; పదంచ= ప్రయత్నమును; ద్రష్టవ్యం=చూడఁబడవలసినది.

రాక్షసులారా! సాయంకాలమునందుఁగాని యర్ధరాత్రమునందుఁగాని ప్రాతఃకాలమునందుఁగాని యేకాలమునందుఁగాని, వానరులు చేయుకార్యములను చూచుచుండుఁడు.

అని, తాత్పర్యము.

నావజ్ఞా తత్ర కర్తవ్యా వానరేషు కదాచన
ద్విషతాం బల ముద్యుక్త మాపతత్ కిం స్థితం సదా. ౧౫

టీక॥ కదాచన = ఒకప్పుడును; తత్ర=ఆ; వానరేషు=వానరులయందు; అవజ్ఞా=అవమానము; నకర్తవ్యా=చేయఁబడఁగూడదు. ద్విషతాం=శత్రువులయొక్క; బలం= సైన్యము; ఉద్యుక్తం=యుద్ధముచేయుచున్నదా? ఆపతత్=వచ్చుచున్నదా? స్థితంకిం=నిలిచియున్నదా? ఇతి (అధ్యాహృతము)=ఈవిధముగ; సదా=ఎల్లప్పుడును; ద్రష్టవ్యం(అధ్యాహృతము)=చూడఁబడవలసినది.

వానరులని యెంతమాత్రము వారల నల్పముగాఁ జూడవలదు; శత్రుసైన్యము, యుద్ధముసేయుచున్నదా? లేక మనపైకివచ్చుచున్నదా? లేక నిల్చియూరకున్నదా? ఇట్లు, ఎప్పుడు, ఏలాగుననుండునదియు, తెలియవలెను. అని, రావణుండు రాక్షసుల కాజ్ఞాపించెను.

అని, తాత్పర్యము.

తతస్తే రాక్షసా స్సర్వే శ్రుత్వా లంకాధిపస్య తత్
వచనం సర్వ మాతిష్ఠన్ యథావత్తు మహాబలాః. ౧౬

టీక॥ తతః=అంతట; మహాబలాః=అధికమయినబలముగల; తే=ఆ ; రాక్ష

సాః=రాక్షసులు; సర్వే=అందఱును; లంకాధిపస్య=లంకకుఁ బ్రభువయిన రావణునియొక్క; తత్=ఆ; వచనం=మాటను; శ్రుత్వా=విని; యథావత్తు=యథోక్తముగా; సర్వం=అన్నిటిని; అతిష్ఠన్=చేసిరి.

అంత, బలవంతులగు నా రాక్షసులందఱు, లంకారాజుండగు రావణుండు చెప్పినమాటను విని, యతం డానతిచ్చిన చొప్పన, అంతయుఁ గావించిరి.

అని, తాత్పర్యము.

స తాన్ సర్వాన్ సమాదిశ్య రావణో రాక్షసాధిపః
మన్యుశల్యం వహన్ దీనః ప్రవివేశ స్వమాలయమ్. ౧౮

టీక॥ రాక్షసాధిపః = రాక్షసరాజుఁడగు; రావణః=రావణుఁడు; తాన్= ఆ రాక్షసులను; సర్వాన్ = అందఱను; సమాదిశ్య=ఆజ్ఞాపించి; మన్యుశల్యం= దుఃఖమను మేకును; వహన్ = ధరించుచు; దీనః=గర్వముడిగినవాఁడై; స్వం= తనదైన; ఆలయం=గృహమును; ప్రవివేశ=ప్రవేశించెను.

రాక్షసరాజుండగు రావణుండు, ఆ రాక్షసులందఱకు నాజ్ఞాపించి, దుఃఖంబునం గుందుచు, దీనుండై, తనగృహంబునకుఁ బోయెను. అని, తాత్పర్యము.

తత స్సందీపిత కోపవహ్ని
ర్నిశాచరాణా మధిపో మహాబలః
త దేవ పుత్ర వ్యసనం విచింతయన్
ముహు ర్ముహూ శ్చైవ తదా వ్యనిశ్శ్వసత్. ౧౯

టీక॥ తతః=అంత; తదా = అప్పుడు; మహాబలః=అధికమయినబలముగలవాఁడును; నిశాచరాణాం=రాక్షసులకు; అధిపః=ప్రభువునగు; సః=ఆ రావణుండు; సందీపితకోపవహ్నిః=మండునట్లు చేయఁబడినకోపమనునగ్నిగలవాఁడై; తత్=ఆ; పుత్రవ్యసనమేవ=పుత్రదుఃఖమునే; విచింతయన్=తలంచుచు; ముహుర్ముహూశ్చైవ= మాటిమాటికిని; వ్యనిశ్శ్వసత్ = నిట్టూర్పులు

విడిచెను.

అంత,నప్పుడు,మహాబలుండును,రాక్షసేశ్వరుండునగు రావణుండు, కోపంబున మండిపడుచు, మాటిమాటికినాల్గు ద్రస్వాసంబుదలంచుకొనినిట్టూర్పులువిడిచెను. అని, తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
యుద్ధకాండే,ద్విసప్తతితమస్సర్గః.
ఇది, స్పష్టార్థము.

ఇది, పరమార్థచంద్రికాఖ్యానంబగు, శ్రీమద్రామాయణాంధ్ర
వ్యాఖ్యానంబునందు, యుద్ధకాండద్విసప్తతితమసర్గటీక,
ముగిసినది.

శ్రీ

త్రిసప్తతితమసర్గప్రారంభః.

తతో హతా౯ రాక్షసపుంగవాం స్తా౯
దేవాంతకాదిత్రిశిరోతికాయా౯
రక్షోగణా స్తత్ర హతావశిష్టా
స్తే రావణాయ త్వరితం శశంసుః. ౧

టీక॥ తతః=అంత; తత్ర = అచ్చటు; హతావశిష్టాః= చంపఁబడఁగామిగిలిన; తే=ఆ; రక్షోగణాః= రాక్షససమూహములు; హతా౯= వధింపఁబడిన; రాక్షసపుంగవా౯=రాక్షసశ్రేష్ఠులయిన; తా౯=ఆ ; దేవాంతకాదిత్రిశిరోతికాయా౯ = దేవాంతకుఁడు మొదలయినత్రిశిరుని అతికాయుని; త్వరితం=శీఘ్రముగా; రావణాయ=రావణునికొఱకు; శశంసుః=చెప్పిరి.

అంత, హతశేషులగురాక్షసులు , దేవాంతకుఁడు త్రిశిరుఁడుఅతికాయుఁడు మొదలయినవారలుయుద్ధంబున హతులయినారని, శీఘ్రంబున, రావణునకుఁజెప్పిరి.అని, తాత్పర్యము.

తతో హతాంస్తాన్ సహసా నిశమ్య
రాజా ముమోహాశ్రుపరిప్లుతాక్షః
పుత్రక్షయం భ్రాతృవధం చ ఘోరం
విచింత్య రాజా విపులం ప్రదధ్యౌ. ౨

టీక॥ తతః=అంత; రాజా=రావణుఁడు; సహసా=శీఘ్రముగ; హతాన్=వధింపఁబడిన; తాన్=ఆ యతికాయాదులను; నిశమ్య=విని; అశ్రుపరిప్లుతాక్షః=కన్నీళ్లచేఁ దడుపఁబడినకన్నులు గలవాఁడై; ముమోహ=మూర్ఛపోయెను. రాజా=రావణుఁడు; ఘోరం=భయంకరమయిన; పుత్రక్షయం=కొడుకుల నాశమును; భ్రాతృవధం చ=తమ్ముల చావును; విచింత్య=తలంచి; విపులం=అధికముగా; ప్రదధ్యౌ=చింతించెను.

అంత, రాక్షసరాజుండగు రావణుఁడు, అతికాయాదులందఱు హతులయి రన్న సంగతి విని, దుఃఖమునఁ, గన్నులనీళ్లు గాఱ, మూర్ఛిల్లి, కొంతవడికిం దెలిసి, భయంకరంబగు పుత్రనాశంబును తమ్ములచావును దలంచుకొని, మిక్కిలియు వగచెను. అని, తాత్పర్యము.

తతస్తు రాజాన ముదీక్ష్య దీనం
శోకార్ణవే సంపరిప్లవానం
అథర్షభో రాక్షస రాజసూను
స్తమింద్రజి ద్వాక్య మిదం బభాషే. ౩

టీక॥ తతస్తు=అటుపిమ్మటను; ఋషభః=శ్రేష్ఠుండును; రాక్షసరాజసూనుః=రాక్షసేంద్రుండగు రావణునికొడుకునగు; ఇంద్రజిత్=ఇంద్రజిత్తు; దీనం=గర్వముడిగినవాఁడును; శోకార్ణవే=దుఃఖసముద్రమునందు; సంపరిప్లవానం=మునుఁగుచున్నవాఁడునగు; తం=ఆ; రాజానం=రావణునిఁ (గూర్చి); అథ=అంతట; ఇదం=ఈ; వాక్యం=మాటను; బభాషే=చెప్పెను.

అంత, రాక్షసోత్తముఁడును రావణకుమారుండును నగు నింద్రజిత్తు, దీనుండును దుఃఖసముద్రంబున మునింగియున్నవాఁడునగు రాక్షసరాజు రావణుం

స ౭౩




చూచి, ఇట్లు, చెప్పెను. అని, తాత్పర్యము.

న తాత మోహం ప్రతిగంతు మర్హసి
యత్రేంద్రజి జ్జీవతి రాక్షసేంద్ర
నేంద్రారి బాణాభిహతో హి కశ్చిత్
ప్రాణా న్సమర్థ స్సమరేऽభిపాతుమ్. ౪

టీక॥ రాక్షసేంద్ర= రాక్షసేశ్వరుం డవగు; తాత= నాయనా! యత్ర= ఎప్పుడు; ఇంద్రజిత్= ఇంద్రజిత్తు; జీవతి= బ్రతికియున్నవాఁడో; తత్ర (అధ్యాహృతము)= అప్పుడు; మోహం= మూర్ఛను; ప్రతిగంతుం= పొందుటకు; నార్హసి= తగవు. కశ్చిత్= ఒకానొకఁడును; సమరే= యుద్ధమునందు; ఇంద్రారిబాణాభిహతః= ఇంద్రజిత్తుయొక్క బాణములచేఁగొట్టఁబడినవాఁడై; ప్రాణాన్= ప్రాణములను; అభిపాతుం= రక్షించుకొనుటకు; సమర్థః= చాలినవాఁడు; న హి= కాఁడుగదా!

రాక్షసేశ్వరుండవగు నాయనా! ఇంద్రజిత్తు బ్రతికియుండినప్పుడు నీవిట్లు మూర్ఛంబునొందవలదు; యుద్ధంబున, నింద్రజిత్తుయొక్క బాణంబులచేఁ గొట్టఁబడినవాఁడై, యెట్టివాఁడును బ్రాణంబులఁ గాచుకొనఁజాలఁడు.

అని, తాత్పర్యము.

పశ్యస్వ రామం సహ లక్ష్మణేన
మస్త్రావసన్నౌ [illegible] దేహం
గతాయుషం [illegible] శయానం
శ [illegible] [illegible] గాత్రమ్. ౫

టీక॥ [illegible] లక్ష్మణేన సహ= లక్ష్మణునితోఁగూడ [illegible] [illegible] [illegible] [illegible] దేహం= [illegible] బాణములచేఁ [illegible] [illegible] బడిన [illegible] దేహముగలవాఁడును; గ [illegible] యున [illegible] [illegible] వాఁడును; ఘూర్ణితచేతా= ధూళితలమునం దు; శయానం= పరుండియున్నవాఁడును; శరైః= [illegible] అకులయిన; శ [illegible] బాణముల చేత; అచితసర్వగాత్రం= వ్యాపింపబ




తినసమస్తదేహముగలవాఁడునగు; రామం=రామునిఁ; పశ్య=చూడుము.

ఇప్పుడు, రామునిలక్ష్మణునితోఁగూడ, బాణంబులచే భిన్నదేహుండై, గళితాంగుండై దేహమంతయు గుచ్చఁబడియుండ బాణంబులతో నేలఁబడియుండునట్లు, గావించెదను, చూడుము. అని, తాత్పర్యము.

ఇమాం ప్రతిజ్ఞాం శృణు శక్రశత్రో
స్సునిశ్చితాం పౌరుష దైవయుక్తామ్
అద్యైవ రామం సహలక్ష్మణేన
సంతర్పయిష్యామి శరై రమోఘైః. ౮

టీక॥ సునిశ్చితాం=చక్కఁగానిశ్చయింపఁబడినదియు ; పౌరుషదైవయుక్తాం=పౌరుషదైవబలములతోఁగూడిన దియునగు; ఇమాం=ఈ; శక్రశత్రోః=ఇంద్రజిత్తుయొక్క; ప్రతిజ్ఞాం=ప్రతిజ్ఞను; శృణు=వినుము. అద్యైవ=ఇప్పుడె; రామం=రామునిఁ; లక్ష్మణేనసహ=లక్ష్మణునితోఁగూడ; అమోఘైః=వ్యర్థములుకాని; శరైః=బాణములచేత; సంతర్పయిష్యామి=తృప్తిఁబొందించెదను.

ఇంద్రజిత్తునునేను, చక్కగానిశ్చయించి, పౌరుషదైవబలంబులరెంటితోనుంగూడినప్రతిజ్ఞను జేయుచున్నానువినుము; ఇప్పుడె, రామునిలక్ష్మణుని, అమోఘబాణంబులందీర్పఁ(?) దృప్తిచెందించెదను. అని, తా.

అద్యేంద్ర వైవస్వత విష్ణుమిత్ర
సాధ్యాశ్వి వైశ్వానరచంద్రసూర్యాః
ద్రక్ష్యంతి మే విక్రమ మప్రమేయం
విష్ణో రివోగ్రం బలియజ్ఞవాటే. ౯

టీక॥ అద్య=ఇప్పుడు; ఇంద్రవైవస్వత విష్ణుమిత్రసాధ్యాశ్వివైశ్వానరచంద్రసూర్యాః=ఇందుఁడును యముఁడును విష్ణువును మిత్రుఁడను సాధ్యులును అశ్వినీదేవతలును అగ్నియుఁజంద్రుఁడును సూర్యుండును ; బలియజ్ఞవాటే=బ

త్రివిక్రమతః=యొక్క యాగశాలయం దు; విష్ణోరివ=విష్ణుదేవుని యొక్కవలె; అప్రమేయం=ఎన్నరాని; మమ = నా యొక్క; విక్రమం= పరాక్రమమును; ద్రక్ష్యంతి=చూడఁగలరు.

ఇప్పుడను, దేవేంద్రుండునుయముండు ను విష్ణుదేవుండునుమిత్రుండును సాధ్యులును అశ్విని దేవతలును అగ్నిహోత్రుడునుజంద్రుండునుసూర్యుండును,బలిచక్రవర్తియాగశాలయందుఁద్రివిక్రమావతారుఁడగు విష్ణుదేవుని పరాక్రమమువంటి యప్రమేయంబగు నాపరాక్రమముం జూడఁగలరు. అని, యింద్రజిత్తు, రావణునకుఁ జెప్పెను.

అని, తాత్పర్యము.

స ఏవ ముక్త్వా త్రిదశేంద్రశత్రు
రాపృచ్ఛ్య రాజాన మదీనసత్త్వః
సమారురోహానిలతుల్యవేగం
రథం ఖరశ్రేష్ఠసమాధియుక్తమ్. ౮

టీక॥ అదీనసత్త్వః=తక్కువకానిబలముగల; సః=ఆ; త్రిదశేంద్రశత్రుః= ఇంద్రజిత్తు; ఏవం=ఇట్లు; ఉక్త్వా=చెప్పి; రాజానం=రావణుని; ఆపృచ్ఛ్య= వీడ్కొని; అనిలతుల్యవేగం= వాయువుతోసమానమయినవేగముగలదియు; ఖరశ్రేష్ఠసమాధియుక్తం= కంచరగాడిదలలోనుత్తమములగు వానిసంబంధముతోఁగూడినదియునగు; రథం= రథమును; సమారురోహ=ఎక్కెను.

మహాబలుండగు నా యింద్రజిత్తు, తండ్రియగు రావణునితో నీప్రకారమునం జెప్పి, తండ్రియనుమతిం బడసికొని, వాయుసమానవేగంబును నుత్తమంబులగు కంచరగాడిదలుగట్టినదియునగు రథంబు నారోహించెను.

అని, తాత్పర్యము.

తమాస్థాయ మహాతేజా రథం హరిరథోపమం
జగామ సహసా తత్ర యత్ర యుద్ధ మరిందమః. ౯

టీక॥ మహాతేజాః=అధికమయినపరాక్రమముగలవాఁడును; అరిందమః=

శత్రువులనణఁగఁద్రొక్కునట్టివాఁడును గు నింద్రజిత్తు; హరిరథోపమం= సూర్యుని రథముతోఁ బోల్పఁదగిన; తం=ఆ; రథం=రథమును; ఆస్థాయ=అధిష్ఠించి; యుద్ధం=యుద్ధము; యత్ర= ఎచ్చటనో; తత్ర=అచ్చటికి; సహసా=వేగమునను; జగామ=పోయెను.

మహాతేజుండును శత్రువులనణఁగఁద్రొక్కినవాఁడునగు నా యింద్రజిత్తు, సూర్యరథమువలె వెలుంగుచున్న యా రథంబు నెక్కి యుద్ధభూమికిఁ బోయెను. అని, తాత్పర్యము.

తం ప్రస్థితం మహాత్మాన మనుజగ్ము ర్మహాబలాః ।
సంహర్షమాణా బహవో ధనుష్ప్రవర పాణయః. ౧౦
గజస్కంధ గతాః కేచి త్కేచి త్ప్రవర వాజిభిః
ప్రాసముద్గర నిస్త్రింశ పరశ్వథ గదాధరాః. ౧౧

టీక॥ మహాబలాః= అధికమయినబలముగలరాక్షసులు; బహవః=పెక్కండ్రు; సంహర్షమాణాః=సంతోషముగలవారలై; ధనుష్ప్రవరపాణయః= ధనుశ్శ్రేష్ఠములు చేతులం గలవారలై; కేచిత్= కొందఱు; గజస్కంధగతాః= ఏనుఁగు వీపును బొందినవారలై; కేచిత్=కొందఱు; ప్రవరవాజిభిః= ఉత్తమములగు గుఱ్ఱములచేతను; ప్రాసముద్గరనిస్త్రింశపరశ్వథగదాధరాః=ఈటెలను ముద్గరంబులను కత్తులను గొడ్డళ్లను గదలను ధరించినవారలై; ప్రస్థితం=వెడలిన; మహాత్మానం= మహాబలుండగు నింద్రజిత్తును; అనుజగ్ముః = వెంబడించిరి.

మహాబలశాలులగు రాక్షసులు పెక్కండ్రు, పరమసంతోషంబున, ధనుర్ధరులును, కొందఱు గజంబులను గొందఱు త్తమాశ్వంబులను ఆరోహించి, ప్రాసంబులను ముద్గరంబులను ఖడ్గంబులను గొడ్డళ్లను గదలను ధరించి, యుద్ధమునకుఁ బోవుచున్న మహాబలుండగు నయ్యింద్రజిత్తు వెంటం బోయిరి.

అని, తాత్పర్యము.

స శంఖ నినదైః పూర్ణై ర్భేరీణాం చాపి నిస్స్వనైః
జగామ త్రిదశేంద్రారి స్స్తూయమానో నిశాచరైః. ౧౨

టీక॥ సః=ఆ; త్రిదశేంద్రారిః= ఇంద్రజిత్తు; పూర్ణైః=నిండిన; శంఖనినాదైః=శంఖధ్వనుల చేతను; భేరీణాం=భేరులయొక్క; నిస్స్వనైశ్చాపి= ధ్వనుల చేతను; నిశాచరైః = రాక్షసుల చేత; స్తూయమానః=పొగడఁబడుచు; జగమ=పోయెను.

ఆయింద్రజిత్తు, వెంటవచ్చు రాక్షసులు మహాధ్వనిగలుగునట్లు, శంఖములు పూరించియు భేరులువాయించియుఁ, దన్నుఁ బ్రస్తుతింపఁ, జేరోలగంబునం బోయెను. అని, తాత్పర్యము.

స శంఖశశివర్ణేన ఛత్రేణ రిపుసూదనః
రరాజ ప్రతిపూర్ణేన నభశ్చంద్రమసా యథా. ౧౩

టీక॥ రిపుసూదనః= శత్రువులవధించునట్టి; సః=ఆయింద్రజిత్తు; శంఖశశివర్ణేన=శంఖముయొక్కయుఁ జంద్రునియొక్కయు వన్నెవంటి వన్నెగల; ఛత్రేణ=గొడుగు చేత; ప్రతిపూర్ణేన= నిండిన; చంద్రమసా=చంద్రునిచేత; నభఇవ=ఆకాశమువలె; రరాజ= ప్రకాశించెను.

శత్రుహంతయగు నయ్యింద్రజిత్తు, నిండుచందురుఁచే నాకాశంబు ప్రకాశించునట్లు, శంఖమువలెను చంద్ర బింబమువలెను ధవళంబయిన ఛత్రముచే నెంతయుఁ బ్రకాశించెను. అని, తాత్పర్యము

అవీజ్యత తతో వీరో హైమైర్హేమవిభూషితైః
చారుచామరముఖ్యైశ్చ ముఖ్యస్సర్వధనుష్మతామ్. ౧౪

టీక॥ తతః= అంత; సర్వధనుష్మతాం=ఎల్ల విలుకాండ్రలోను; ముఖ్యః= శ్రేష్ఠుఁడగు; వీరః = పరాక్రమశాలియయిన యింద్రజిత్తు; హైమైః=బంగారువికారములయిన; హేమ విభూషితైః= బంగారముచేనలంకరింపఁబడిన; చారుచామరముఖ్యైశ్చ= సుందరములయిన చామరశ్రేష్ఠములచేతను; అవీజ్యత=వీవఁబడెను.

అంత, సమస్తధనుర్ధరులలోను ముఖ్యుండును బరాక్రమవంతుండునగు నింద్రజిత్తును, బంగారుదండములు గలవియు బంగారు శలాకలచే నలంకృతములునగు సుందరచామరంబులచే వీచిరి. అని, తాత్పర్యము.

స ౭౩

తత స్త్వింద్రజితా లంకా సూర్య ప్రతిమ తేజసా
రరాజా ప్రతి వీర్యేణ ద్యౌరివార్కేణ భాస్వతా. ౧౫

టీ॥ తతస్తు=అంతను; లంకా=లంకాపురి; సూర్యప్రతిమ తేజసా=సూర్యునితోఁబోలుఁగల కాంతిగల; అప్రతివీర్యేణ=ఎదురులేని పరాక్రమముగల; ఇంద్రజితా=ఇంద్రజిత్తుచేత; భాస్వతా=ప్రకాశించుచున్న; అర్కేణ=సూర్యునిచేత; ద్యౌరివ=ఆకాశమువలె; రరాజ=ప్రకాశించెను.

అంత, సూర్యునివలెఁ వెలుఁగుచున్న, ఎదురులేని పరాక్రమముగలవాఁడగు నాయింద్రజిత్తుచే, సూర్యునిచేత నాకాశమువలె, లంకాపురి యెంతయుఁ బ్రకాశించినది. అని, తాత్పర్యము.

స సంప్రాప్య మహాతేజా యుద్ధభూమి మరిందమః
స్థాపయామాస రక్షాంసి రథం ప్రతి సమంతతః. ౧౬

టీ॥ మహాతేజాః=అధికమయిన పరాక్రమముగల వాఁడును; అరిందమః=శత్రువులనడఁగఁద్రొక్కువాఁడు నగు; సః=ఆయింద్రజిత్తు; యుద్ధభూమిం=యుద్ధభూమిని; సంప్రాప్య=పొంది; రథంప్రతి=రథమునుగూర్చి; సమంతతః=అంతటను; రక్షాంసి=రాక్షసులను; స్థాపయామాస=ఉంచెను.

మహాపరాక్రమశాలియు శత్రువులనడఁగఁద్రొక్కువాఁడనగు నాయింద్రజిత్తు, యుద్ధభూమినొంది, దివ్యరథము నొందుటకై హోమము సేయ నున్నవాఁడై, చుట్టును, రాక్షసులఁ గాపలయుంచెను. అని, తాత్పర్యము.

తతస్తు హుతభోక్తారం హుతభుక్సదృశప్రభః
జుహావ రాక్షసశ్రేష్ఠో మంత్రవ ద్విధివ త్తదా. ౧౭

టీ॥ తతస్తు=అంతను; హుతభుక్సదృశప్రభః=అగ్నిహోత్రునితోసమానమయిన కాంతిగల; రాక్షసశ్రేష్ఠః=రాక్షసోత్తముఁడగునింద్రజిత్తు; తదా=

అప్పుడు; మంత్రవత్=మంత్రములుగలుగునట్లుగా; విధివత్=యథాశాస్త్రముగాను; హుతభోక్తారం = అగ్నిహోత్రమును; జుహావ=వేల్చెను.

అంతను, అగ్నితో సమానమయిన కాంతిగల రాక్షసోత్తముఁడగు నాయింద్రజిత్తు, అప్పుడు, యథాశాస్త్రముగా, మంత్రపూర్వకముగా, అగ్నిహోత్రమునందు, హోమముగావించెను.

అని, తాత్పర్యము.

సహవిలాజ సంస్కారైః మాల్యగంధ పురస్కృతైః
జుహువే పావకం తత్ర రాక్షసేంద్రః ప్రతాపవాన్. ౧౭

టీక॥ తత్ర = అచ్చట ; ప్రతాపవాన్=అధికమయినపరాక్రమముగల; రాక్షసేంద్రః = రాక్షసశ్రేష్ఠుఁడగు; సః=ఆయింద్రజిత్తు; మాల్యగంధపురస్కృతైః=పుష్పమాలికలు గంధములు నుమొదలుగాఁగల ; హవిః లాజసంస్కారైః=సంస్కరింపఁబడినహవిస్సుచేతను పేలాలచేతను; పావకం= అగ్నిహోత్రమును; జుహువే=వేల్చెను.

అచ్చట, మహాపరాక్రమశాలియగు రాక్షసశ్రేష్ఠుండాయింద్రజిత్తు, గంధమాల్యసహితంబుగా, సంస్కృతంబులయినహవిస్సును పేలాలను, అగ్నిహోత్రమునందు, హోమముచేసెను.

అని, తాత్పర్యము.

శస్త్రాణి శరపత్రాణి సమిధోథ విభీతకాః
లోహితాని చ వాసాంసి స్రువం కార్ష్ణాయసం తథా. ౧౮

టీక॥ శస్త్రాణి= ఆయుధములు; శరపత్రాణి=తెల్లపత్రములును; అథ=మఱియు; విభీతకాః=తాండ్రిచెట్లులు; సమిధః=సమిత్తులును; లోహితాని = ఎఱ్ఱనైన ; వాసాంసి చ=వస్త్రములును; తథా=అట్లు; కార్ష్ణాయసం=నల్లయినుముతోఁజేయఁబడిన ; స్రువం=స్రువమును; అక్రియంత (అధ్యాహృతము)=చేయఁబడినవి.

ఆహోమమునందు, ఇంద్రజిత్తు, తెల్లనకుబలు ఆయుధంబులను తాండ్రిచెట్లలను సమిత్తులను ఎఱ్ఱనివస్త్రము

లును నల్లయినుపసురివంబును, ఉండుకొనెను. అని, తాత్పర్యము.

స తత్రాగ్నిం సమాస్తీర్య శరపత్రైస్సతోమరైః
ఛాగస్య కృష్ణవర్ణస్య గళం జగ్రాహ జీవతః. ౨౦

టీక॥ తత్ర= ఆయుద్ధభూమియందు; సః=ఆయింద్రజిత్తు; సతోమరైః= చిల్లకోలలతోఁగూడిన; శరపత్రైః= తెల్లుపత్రములచేత ; అగ్నిం= అగ్నిహోత్రమును;సమాస్తీర్య = పరచి; జీవతః=బ్రతికియున్న;కృష్ణవర్ణస్య= నల్లనివన్నెగల; ఛాగస్య= మేకయొక్క;గళం=మెడను;జగ్రాహ= పట్టుకొనెను.

ఆయుద్ధభూమియందు , ఇంద్రజిత్తు, తోమరంబులతోను తెల్లుతోను అగ్నిపరిస్తరణముగావించి , బ్రతికియున్ననల్లని మేకను బలువునుగాఁ బట్టి, హోమముగావించెను.

అని, తాత్పర్యము.

సకృదేవ సమిద్ధస్య విధూమస్య మహార్చిషః
బభూవుస్తాని లింగాని విజయం యాన్యదర్శయన్. ౨౧

టీక॥సకృదేవ=ఒకటిమాఱె ; సమిద్ధస్య=జ్వలింపఁజేయఁబడినదియు; విధూమస్య=పొగలేనిదియు; మహార్చిషః=అధికమయిన మంటగలదియునగు నగ్నిహోత్రముయొక్క; యాని= ఏచిహ్నములు;విజయం=గెలుపును ; అదర్శయన్=చూపినవో; తాని=ఆ;లింగాః=చిహ్నములు;బభూవుః= కలిగినవి.

ఒకటిమాఱు సమిత్తులలో జ్వలింపఁజేయఁగానే, యాయగ్నిహోత్రము, విజయసూచకంబులగు చిహ్నములతో , పొగలేక , పెద్దపెద్ద జ్వాలలు కలిగియుండినవి.

అని, తాత్పర్యము.

ప్రదక్షిణావర్తశిఖ స్తప్తకాంచనభూషణః
హవి స్తత్ప్రతిజగ్రాహ పావక స్స్వయ మాస్థితః. ౨౨

టీ॥ పావకః=అగ్నిహోత్రుఁడు; స్వయం=తానె; అస్థితః=అక్కడఁగలవాఁడై; ప్రదక్షిణావర్తశిఖః=ప్రదక్షిణముగ నచుట్టుటగల జ్వాలలుఁగలవాఁడై; తప్తకాంచనభూషణః=కాఁచఁబడిన బంగారుసొమ్ములుఁగలవాఁడై; తత్=ఆ; హవిః=హవిస్సును; ప్రతిజగ్రాహ=స్వీకరించెను.

అగ్నిహోత్రుఁడు, తానె ప్రదక్షిణముగాఁ జుట్టుజ్వాలలతోను మంచిబంగారుభూషణములతోను ప్రాదుర్భవించి, యాహవిస్సును బ్రతిగ్రహించెను.

అని, తాత్పర్యము.

సోఽస్త్ర మాహారయామాస బ్రాహ్మ మింద్రరిపు స్తదా
ధను శ్చాత్మ రథంచైవ సర్వం తత్రాభ్య మంత్రయత్. ౨౩

టీ॥ తదా=అప్పుడు; సః=ఆ; ఇంద్రరిపుః=ఇంద్రజిత్తు; బ్రాహ్మం=బ్రహ్మసంబంధి యగు; అస్త్రం=అస్త్రమును; ఆహారయామాస=పిలిచెను. తత్ర=అందు; ధనుశ్చ=వింటిని; ఆత్మరథంచైవ=తనరథమును; సర్వం=అంతను; అభ్యమంత్రయత్=అభిమంత్రించెను.

అప్పుడు, ఆయింద్రజిత్తు, బ్రహ్మాస్త్రమును జపించి, యమ్మహాస్త్రముచే, తనరథము ధనుస్సు మొదలగువానినన్నిటిని అభిమంత్రించెను. అని, తాత్పర్యము.

తస్మి న్నాహూయ మానేఽస్త్రే హూయమానేచ పావకే
సార్ధం గ్రహేందునక్షత్రై ర్వితత్రాస నభస్స్థలమ్. ౨౪

టీ॥ తస్మిన్=ఆ; అస్త్రే=బ్రహ్మాస్త్రము; ఆహూయమానే=పిలువఁబడుచుండఁగా; పావకే=అగ్నిహోత్రము; హూయమానేచ=హోమ్యఁబడుచుండఁగాను; నభస్స్థలం=ఆకాశము; గ్రహేందునక్షత్రైస్సార్ధం=గ్రహములతోను చంద్రునితోను నక్షత్రములతోనుగూడ; వితత్రాస=చలించెను.

అట్లు ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రమంత్రము జపించుటయు, అగ్నిహోత్రమున హోమము గావించుటయు, గ్రహములతోను చంద్రునితోను నక్షత్ర

ములతోనుంగూడ నాకాశ మంతయు భయంబునం జలించినది.

అని, తాత్పర్యము.

స హుత్వా హవకం పావకదీప్తతేజా
హుత్వా మహేంద్ర ప్రతిమప్రభావః
సచాపబాణాసిరథాశ్వసూతః
ఖేంతర్దధే త్మాన మచింత్యరూపః. ౨౫

టీక॥ పావకదీప్తతేజాః= అగ్నివలెమండుచున్న కాంతిగలవాఁడును; మహేంద్రప్రతిమప్రభావః= దేవేంద్రునితోఁబోలికగల ప్రభావముగలవాఁడును; అచింత్యరూపః= ఎన్నరాని శక్తిగలవాఁడునగు సః=ఆయింద్రజిత్తు; పావకం = అగ్నిహోత్రమును, హుత్వా = వేల్చి; సచాపబాణాసిరథాశ్వసూతః = ధనుస్సుతోను బాణములతోను ఖడ్గముతోనురథముతోను గుఱ్ఱములతోను సారథితోనుంగూడినవాఁడై; ఖే= ఆకాశమునందు; ఆత్మానం (సంధిరూపము)=తన్ను; అంతర్దధే=మఱుఁగుపఱుచుకొనెను.

అగ్నిహోత్రమునకుంబోలెఁ గాంతియును దేవేంద్రునకుంబోలెఁ బ్రభావమునుగలవాఁడును ఇట్టిదనిచెప్పరానిశక్తిగలవాఁడునగు నాయింద్రజిత్తు, ఆప్రకారమున నగ్నిహోత్రము నందు హోమముచేసి, తానుధనుర్బాణఖడ్గరథాశ్వసారథిసహితంబుగా, నాకాశంబుననంతర్ధానంబునొందెను.

అని, తాత్పర్యము.

తతో హయరథాకీర్ణం పతాకాధ్వజశోభితమ్
నిర్యయౌ రాక్షసబలం నదమానం యుయుత్సయా. ౨౬

టీక॥ తతః=అంత; హయరథాకీర్ణం= గుఱ్ఱములచేతను రథములచేత నువ్యాపింపఁబడినదియు; పతాకాధ్వజశోభితం-రాజచిహ్నములువ్రాసియుండు టెక్కెములచేతను పట్టుటెక్కెములచేతను బ్రకాశించుచున్నదియునగు;

రాక్షసబలం= రాక్షససేన; యుయుత్సయా= యుద్ధముచేయనిచ్ఛచేత; నర్దమానం=అఱచుచు; నిర్యయౌ=వెడలెను.

అంత, గుఱ్ఱములతోను, రథములతోను నిండియుండునదియు, బలాకాధ్వజంబులతో నొప్పుచున్నదియునగు నా రాక్షససేన, యుద్ధోత్సాహంబున గర్జించుచు, వెడలెను.

అని, తాత్పర్యము.

తే శరై ర్బహుభి శ్చిత్రై స్తీక్ష్ణవేగై రలంకృతైః
తోమరై రంకుశై శ్చాపి వానరాన్ జఘ్ను రాహవే. ౨౭

టీక॥ తే=ఆరాక్షసులు; చిత్రైః=చిత్రవర్ణములును; తీక్ష్ణవేగైః=అధికమయినవేగముగలవియు; అలంకృతైః=అలంకరింపఁబడినవియు; బహుభిః=పెక్కులైనవగు; శరైః=బాణములచేతను; తోమరైః=చిల్లకోలలచేతను; అంకుశైశ్చాపి=అంకుశములచేతను; ఆహవే=యుద్ధమునందు; వానరాన్=వానరులను; జఘ్నుః=కొట్టిరి.

ఆరాక్షసులు, కాంచనాలంకృతంబులును జిత్రవర్ణంబులునుమహావేగంబులునగు పెక్కుబాణంబులచేతను దోమరంబులచేతను అంకుశంబులచేతను యుద్ధంబున వానరులం బ్రహరించిరి.

అని, తాత్పర్యము.

రావణిస్తు తతః క్రుద్ధ స్తాన్ నిరీక్ష్య నిశాచరాన్

టీక॥ తతః=అంత; రావణిస్తు=ఇంద్రజిత్తును; క్రుద్ధః=కోపించినవాఁడై; తాన్=ఆ; నిశాచరాన్=రాక్షసులను; నిరీక్ష్య=చూచి; ఉవాచ=చెప్పెను.

అంత, ఇంద్రజిత్తు కుపితుండై, యా రాక్షసులంజూచి, యిట్లని, చెప్పెను.

అని, తాత్పర్యము.

హృష్టా భవంతో యుధ్యంతు వానరాణాం జిఘాంసయా. ౨౮

టీక॥ భవంతః=మీరలు; హృష్టాః=సంతుష్టులరయి; వానరాణాం=వానరులయొక్క; జిఘాంసయా=వధింపనిచ్ఛచేత; యుధ్యంతు=పోరుదురుగాక.

హీరలు, సంతోషంబున, యథేచ్ఛం బుగా, యుద్ధంబుగావించి, వానరులవధింపుఁడు. అని, యింద్రజిత్తు, రాక్షసులతోఁ జెప్పెను. అని, తాత్పర్యము.

తతస్తే రాక్షసా స్సర్వే నర్దన్తో జయకాంక్షిణః
అభ్యవర్షం స్తతో ఘోరా న్వానరా న్శరవృష్టిభిః ౨౯

టీక। తతః=అంత; తే=ఆ; రాక్షసాః=రాక్షసులు; సర్వే= అందఱును; జయకాంక్షిణః = జయముగోరువారలయి; నర్దన్తః=అఱచుచున్నవారలయి; తతః=అంత; ఘోరాన్ = భయంకరులయిన; వానరాన్=వానరులను ; శరవృష్టిభిః=బాణవర్షములచేత ; అభ్యవర్షన్=కురిపించిరి.

అంత, నా రాక్షసులందఱు , జయముగోరినవారలయి, గర్జించుచు , భయంకరాకారులగువానరులపై, బాణవర్షంబులుగురిపించిరి.

అని, తాత్పర్యము.

సతు నాళీక నారాచై ర్గదాభి ర్ముసలై రపి
రక్షోభి స్సంవృత స్సంఖ్యే వానరా న్విచకర్త హ. 3౦

టీక॥ సతు=ఆయింద్రజిత్తును; రక్షోభిః=రాక్షసులచేత; సంవృతః=చుట్టఁబడినవాఁడై; సంఖ్యే=యుద్ధమునందు; నాళీకనారాచైః= విశాలమయినకొనగలబాణములచేతను; గదాభిః=గదలచేతను; ముసలైరపి=రోఁకళ్లచేతను; వానరాన్=వానరులను; విచకర్త=ఖండించెను "హ" అనునది పాదపూరణార్థము.

ఆయింద్రజిత్తు, యుద్ధంబున, రాక్షససహితుండై, బాణములచేతనుగదలచేతనుముసలంబులచేతను, వానరులను వధించెను. అని, తాత్పర్యము.

తే వధ్యమానా స్సమరే వానరాః పాదపాయుధాః
అభ్యద్రవన్త సహితా రావణిం రణకర్కశమ్. 3౧

టీక॥ తే=ఆ; వానరాః=వానరులు; సమరే = యుద్ధమునందు; వధ్యమానాః=కొట్టఁబడుచున్నవారలయి; పాదపాయుధాః= వృక్షములేయాయుధములు గాఁగలవారలయి; సహితాః= కూడినవారలయి;రణకర్కశం=యుద్ధమునందుఁదీక్ష్ణుండగు;రావణిం=ఇంద్రజిత్తును;అభ్యద్రవంత=తఱిమిరి.

ఆవానరులట్లుఇంద్రజిత్తుచేఁగొట్టఁబడినవారలయి,వృక్షంబులుగొని, యందఱునొకటిగా,యుద్ధకర్కశుండగునింద్రజిత్తుమీఁదికిఁబోయిరి.

అని, తాత్పర్యము.

ఇంద్రజిత్తు తతః క్రుద్ధో మహాతేజా మహాబలః
వానరాణాం శరీరాణి వ్యధమ ద్రావణాత్మజః. ౩౨

టీక॥ తతః=అంత;మహాతేజాః = అధికమయిన పరాక్రమముగలవాఁడును; మహాబలః= అధికమయినబలముగలవాఁడును; రావణాత్మజః=రావణునికొడుకునగు; ఇంద్రజిత్తు=ఇంద్రజిత్తును; క్రుద్ధః=కోపించినవాఁడై; వానరాణాం=వానరులయొక్క; శరీరాణి = దేహములను;వ్యధమత్=హింసించెను.

అంత,మహాపరాక్రమశాలియు మహాబలుండును రావణపుత్త్రుండునగు నింద్రజిత్తు, కుపితుండై, యవ్వానరుల దేహములను జెంచిచెండాడెను.

అని,తాత్పర్యము.

శరే ణైకేన చ హరీ న్నవ పంచ చ సప్త చ
చిచ్ఛేద సమరే క్రుద్ధో రాక్షసా న్సంప్రహర్షయన్. ౩౩

టీక॥ సః (అధ్యాహృతము)= ఆయింద్రజిత్తు;సమరే= యుద్ధమునందు; క్రుద్ధః=కోపించినవాఁడై;రాక్షసాన్= రాక్షసులను;సంప్రహర్షయన్= సంతోషింపఁజేయుచు;ఏకేన = ఒక్కటైన;శరేణచ= బాణముచేతనె ; హరీన్=వానరులను;నవం= తొమ్మిదిమందిని; పంచచ=అయిదుమందిని ; సప్తచ=ఏడుగురను;చిచ్ఛేద=నఱికెను.

ఆయింద్రజిత్తు , యుద్ధంబునఁగుపితుండై, రాక్షసులుసంతోషంబునొంద, ఒక్కటిబాణంబునను, తొమ్మిదిమందిని

అయిదుగురను ఏడ్గురను వానరులను ఖండించెను. అని, తాత్పర్యము.

స శరై స్సూర్యసంకాశై శ్శాతకుంభ విభూషితైః
వానరాన్ సమరే వీరః ప్రమమాథ సుదుర్జయః. ౩౪

టీక॥ వీరః = పరాక్రమవంతుఁడైన; సుదుర్జయః = మిక్కిలియు జయింపఁబడనివాఁడగు; సః = ఆయింద్రజిత్తు; సమరే = యుద్ధమునందు; సూర్యసంకాశైః = సూర్యునితో సమానములగు; శాతకుంభవిభూషితైః = బంగారముచే నలంకరింపఁబడిన; శరైః = బాణములచే తః; వానరాన్ = వానరులను; ప్రమమాథ = వధించెను.

పరాక్రమవంతుఁడును దుర్జయుఁడును నగు నింద్రజిత్తు, యుద్ధంబున, సూర్యసమానంబులును గాంచనాలంకృతంబులునగు బాణములచే, వానరుల నువధించెను. అని, తాత్పర్యము.

తే భిన్నగాత్రా స్సమరే వానరా శ్శరపీడితాః
పేతు ర్మథిత సంకల్పా స్సురైరివ మహాసురాః. ౩౫

టీక॥ తే = ఆ; వానరాః = వానరులు; సమరే = యుద్ధమునందు; శరపీడితాః = బాణములచేఁ బీడింపఁబడినవారలయి; భిన్నగాత్రాః = ఛేదింపఁబడిన దేహములుగలవారలై; మథితసంకల్పాః = నశింపఁజేయఁబడిన యాశగలవారలయి; సురైః = దేవతలచేత; హతాః (అభ్యాహృతము) = కొట్టఁబడిన; మహాసురాఇవ = గొప్ప యసురులవలె; పేతుః = పడిరి.

ఆవానరులు, యుద్ధమున, బాణపీడితులయి దేహమంతయు భిన్నమయి నెత్తురుగార, జయముపైనాశవదలుకొని, దేవతలచేఁగొట్టఁబడినయసురులంబోలె నేలంబడిరి.

అని, తాత్పర్యము.

తం తపంతమివాదిత్యం ఘోరై ర్బాణగభస్తిభిః
అభ్యధావంత సంక్రుద్ధా స్సంయుగే వానరర్షభాః. ౩౬

టీక॥ సంయుగే=యుద్ధమునందు; వానరర్షభాః = వానరశ్రేష్ఠులు; సంక్రుద్ధాః = మిక్కిలి కోపించినవారలయి; ఘోరైః=భయంకరములయిన; బాణగభస్తిభిః=బాణములనుకిరణములచేత; తపంతం=తపింపఁజేయుచున్న; ఆదిత్యమివ (స్థితం)= సూర్యునివలెనున్న; తం=ఆయింద్రజిత్తునుగూర్చి; అభ్యధావంత=పరుగెత్తిరి.

అంత, నప్పుడు యుద్ధంబున, మతి కోపించిన మేటివానర వీరులు, కుపితులయి, బాణంబులనుకిరణంబులచే సూర్యునివలె వఱదురాధర్షుండై వెలుఁగుచున్నయింద్రజిత్తుమీఁదికిఁ బోయిరి.

అని, తాత్పర్యము.

తతస్తు వానరా స్సర్వే భిన్నదేహా విచేతసః
వ్యథితా విద్రవంతిస్మ రుధిరేణ సముక్షితాః. ౩౭

టీక॥ తతస్తు=అంతను; వానరాః=వానరులు; సర్వే=అందఱును; భిన్నదేహాః=భేదింపఁబడిన దేహముగలవారలయి, విచేతసః = పోయినమనస్సుగలవారలయి; వ్యథితాః = దుఃఖితులయి; రుధిరేణ=నెత్తురుచేత; సముక్షితాః=తడుపఁబడినవారలయి; విద్రవంతిస్మ=పఱచిరి.

అంత, నవ్వానరవీరులు, ఇంద్రజిత్తుయొక్క బాణంబులచే భిన్నదేహులయి, ధైర్యముపోవి భయమునొంది, నెత్తురు వెల్లువలుగాఁగాఱఁ బఱచిరి.

అని, తాత్పర్యము.

రామస్యార్థే పరాక్రమ్య వానరా స్త్యక్తజీవితాః
నదంత స్తేభి వృత్తాస్తు సమరే సశిలాయుధాః. ౩౮

టీక॥ తే=ఆ; వానరాః= వానరులు; సమరే= యుద్ధమునందు; రామస్య= రామునియొక్క; అర్థే= కార్యనిమిత్తమయి; పరాక్రమ్య=పరాక్రమించియుత్యక్తజీవితాః=విడువఁబడిన ప్రాణములుగలవారలయి, విడువఁబడిన ప్రాణమునందలియాశగలవారలయియుండుట; నదంతః= గర్జించుచు; సశిలాయు

ధాః=తాలను నాయుధములతోఁగూడినవారలయి; అభివృత్తాస్తు = ఎదుర్కొనిరిమే.

అవ్వానరులు, యుద్ధంబున, రామకార్యార్థమయి, పరాక్రమంబువిడువక, ప్రాణంబులపై నాశవిడిచి, గర్జించుచు, పెనతాల నాయుధములుగాఁజేకొని, వెనుదీయక యింద్రజిత్తుపై కేఁబోయిరి. అని, తాత్పర్యము.

తే ద్రుమైః పర్వతాగ్రైశ్చ శిలాభిశ్చ ప్లవంగమాః
అభ్యవర్షంత సమరే రావణిం పర్యవస్థితాః. ౩౯

టీక॥ తే=ఆ; ప్లవంగమాః= వానరులు; పర్యవస్థితాః= ఎదురునిలిచినవారలయి; సమరే=యుద్ధమునందు ; ద్రుమైః=వృక్షములచేతను; పర్వతాగ్రైశ్చ=పర్వతశిఖరములచేతను ; శిలాభిశ్చ = తాలచేతను; రావణిం=ఇంద్రజిత్తునుగూర్చి; అభ్యవర్షంత=కురిసిరి.

ఆవానరులు, యుద్ధంబున అల్లెదురునిలిచినవారలయి, వృక్షంబులను, పర్వతశిఖరంబులను, శిలలను, ఇంద్రజిత్తుపైవర్షించిరి. అని, తాత్పర్యము.

త ద్ద్రుమాణాం శిలానాంచ వర్షం ప్రాణహరం మహత్
వ్యపోహత మహాతేజా రావణి స్సమితింజయః. ౪౦

టీక॥ మహాతేజాః=అధికమయినపరాక్రమముగల; సమితింజయః= యుద్ధమునందుజయించునట్టి; రావణిః= ఇంద్రజిత్తు; ప్రాణహరం =ప్రాణములనుహరించునట్టి; మహత్= గొప్పదగు; తత్=ఆ; ద్రుమాణాం=వృక్షములయొక్కయు; శిలానాంచ= తాలయొక్కయు; వర్షం=వాననను; వ్యపోహత=నివారించెను.

మహాతేజుండును యుద్ధంబున విజయంబునొందువాఁడునగునాయింద్రజిత్తు ప్రాణంబులహరించునట్టి భయంకరమయిన యావృక్షశిలావర్షంబును బాణములచేనివారించెను.

అని, తాత్పర్యము.

తతః పావక సంకాశై శ్శరై రాశీ విషోపమైః
వానరాణా మనీకాని బిభేద సమరే ప్రభుః. ౪౧

టీక॥ తతః=అంత; ప్రభుః= సమర్థుండగునింద్రజిత్తు; సమరే= యుద్ధమునందు; పావకసంకాశైః = అగ్నిహోత్రముతో సమానములయినవియు; ఆశీవిషోపమైః=క్రూరసర్పములతో బోలగలవియునగు; శరైః = బాణములచేత; వానరాణాం= వానరుల యొక్క; అనీకాః=సైన్యములను; బిభేద=భేదించెను.

అంత, సమర్థుండగు నా యింద్రజిత్తు, యుద్ధమున, అగ్నిసమానంబులును క్రూరసర్పతుల్యంబులునగు బాణంబులం బ్రయోగించి, వానర సైన్యంబుల భేదించెను.

అని, తాత్పర్యము.

అష్టాదశశరై స్తీక్ష్ణై స్సవిధ్వా గంధమాదనమ్
వివ్యాధ నవభిశ్చైవ నలం దూరా దవస్థితమ్. ౪౨

టీక॥సః=ఆయింద్రజిత్తు;తీక్ష్ణైః= కఱకులయిన;అష్టాదశశరైః=పదునెనిమిది బాణములచేత; గంధమాదనం= గంధమాదనుని; విధ్వా=కొట్టి; దూరాత్ = దూరమున; అవస్థితం= నిలిచియున్న; నలం=నలుని; నవభిశ్చైవ=తొమ్మిదింటిచేతను;వివ్యాధ=కొట్టెను.

ఆయింద్రజిత్తు, పదునెనిమిది కఱకు బాణంబులచే గంధమాదనుని గొట్టి, దూరంబుననున్న నలుని తొమ్మిది బాణంబులం బ్రహరించెను. అని, తాత్పర్యము.

స సప్తభిస్తు మహావీర్యో మైందం మర్మవిదారిభిః
పంచభి ర్విశిఖై శ్చైవ గజం వివ్యాధ సంయుగే. ౪౩

టీక॥మహావీర్యః= అధికమయిన పరాక్రమముగల యింద్రజిత్తు; సంయుగే=యుద్ధమునందు; మైందం= మైందుని; మర్మవిదారిభిః= జీవస్థానములను భేదించునట్టి;సప్తభిస్తు=ఏడు బాణములచేతను;గజం=గజుని;పంచభిః=అయిదు;

విశిఖై స్త్వ = బాణములచేతను; వివ్యాధ = కొట్టెను.

మహాపరాక్రమశాలియగు ఇంద్రజిత్తు, మర్మస్థానములను భేదించునట్టి మహాబాణంబుల మైందుని బహిరించి, ఐదుబాణంబులగజుని నొప్పించెను. అని, తాత్పర్యము.

జాంబవంతంతు దశభి ర్నీలం త్రింశద్భి రేవచ

టీక॥ జాంబవంతంతు = జాంబవంతు ని; దశభిః = పదింటిచేతను; నీలం = నీలుని; త్రింశద్భి రేవచ = ముప్పదింటిచేతను; వివ్యాధ (అధ్యాహృతము) = కొట్టెను.

ఇం ద్రజిత్తు, జాంబవంతుని పదిబాణంబులను నీలుని ముప్పది బాణంబులను నొప్పించెను. అని, తాత్పర్యము.

సుగ్రీవ మృషభంచైవ సోంగదం ద్వివిదం తథా. ౪౪
ఘోరై ర్దత్తవరై స్తీక్ష్ణై ర్నిష్ప్రాణా నకరో త్తదా

టీక॥ సః = ఆయింద్రజిత్తు; తదా = అప్పుడు; సుగ్రీవం = సుగ్రీవుని; ఋష భంచైవ = ఋషభుని; అంగదం = అంగదుని; తథా = అట్లు; ద్వివిదం = ద్వివిదుని; ఘోరైః = భయంకరములును; దత్తవరైః = ఇయ్యఁబడిన వరముగలవియు; తీక్ష్ణైః = వాడులునగు బాణములచేత; నిష్ప్రాణాన్ = ప్రాణములులేనివారలనుగా; అకరోత్ = చేసెను.

అప్పుడాయింద్రజిత్తు, సుగ్రీవుని ఋషభుని అంగదుని ద్వివిదుని, భయంకరములును వరప్రభావముగలవియు తీక్ష్ణంబులునగు బాణంబులచేత, మూర్ఛితులంగావించెను. అని, తాత్పర్యము.

అన్యానపి తదా ముఖ్యాన్ వానరాన్ బహుభి శ్శరైః. ౪౫
అర్దయామాస సంక్రుద్ధః కాలాగ్నిరివ మూర్ఛితః

టీక॥ తదా = అప్పుడు; సః (అధ్యాహృతము) = ఆయింద్రజిత్తు; సంక్రుద్ధః = మిక్కిలి కోపించినవాఁడై; మూర్ఛితః = వృద్ధిఁబొందిన; కాలాగ్నిరివ (స్థితః = తము) = ప్రళయకాలాగ్నిపోలె(?)ముపలెనున్నవాఁడై; అన్యాన్ = ఇతరులయినట్టి ము

ఖ్యాః=ఉత్తములగు; వానరాన్ అపి=వానరులనుగూడ; బహుభిః=పెక్కులయిన; శరైః=బాణములచేత; అర్దయామాస=పీడించెను.

అప్పుడు, యింద్రజిత్తు, పరమకుపితుండై, ప్రలయకాలాగ్నిహోత్రునివ ముప్పువండ్రగాలుచు, ఇతరులగు మేటివానరులనుంగూడ, పెక్కుబాణములచేత నొప్పించెను. అని, తాత్పర్యము.

స శరైస్సూర్యసంకాశైస్సుముక్తైశ్శీఘ్రగామిభిః। ౪౮
వానరాణామనీకాని నిర్మమంథ మహారణే

టీక॥ సః=ఆయింద్రజిత్తు; మహారణే=మహాయుద్ధంబునందు; సూర్యసంకాశైః=సూర్యునితో సమానములును; సుముక్తైః=చక్కంగా విడువంబడినవియు; శీఘ్రగామిభిః=శీఘ్రముగాంబోవునవియునగు; శరైః=బాణములచేత; వానరాణాం=వానరులయొక్క; అనీకాని=సైన్యములను; నిర్మమంథ=వధించెను.

ఇంద్రజిత్తు, ఆమ్మహాయుద్ధంబున, సూర్య సమానంబులును ఆకర్ణాంతముగా నాకర్షించి విడువంబడినవియు మహావేగంబులునగు బాణంబులచే, వానరసైన్యంబులం జెండాడెను.

అని, తాత్పర్యము.

ఆకులాం వానరీం సేనాం శరజాలేన మోహితామ్। ౪౯
హృష్టస్స పరయా ప్రీత్యా దదర్శ క్షతజోక్షితామ్

టీక॥ సః=ఆయింద్రజిత్తు; శరజాలేన=బాణసమూహముచేత; మోహితాం=మూర్ఛితమును; క్షతజోక్షితాం=నెత్తురుచేం దడుపంబడినదియు; ఆకులాం=వ్యాకులమయినదియునగు; వానరీం=వానరసంబంధియగు; సేనాం=సైన్యమును; పరయా=అధికమయిన; ప్రీత్యా=సంతోషముచేత; హృష్టః=గగుర్పుగొన్నవాండై; దదర్శ=చూచెను.

ఇంద్రజిత్తు, వానరసేన యంతయుం, దన బాణసమూహముచే మూర్ఛితయయి నెత్తుటం దోంగుచు విశ్చేష్టయయియుండుటనుజూచి, [illegible]

తోషంబునొందెను. అని, తాత్పర్యము.

పునరేవ మహాతేజా రాక్షసేంద్రాత్మజో బలీ. ౪౮
సంసృజ్య బాణవర్షంచ శస్త్రవర్షంచ దారుణమ్
మమర్ద వానరానీక మింద్రజి త్త్వరితో బలీ. ౪౯

టీక॥ మహాతేజాః=అధికమయిన పరాక్రమముగలవాఁడును; త్వరితః=వేగముగలవాఁడును; బలీ= అధికమయినబలముగలవాఁడును; రాక్షసేంద్రాత్మజః=రాక్షసరాజుండగు రావణునికొడుకును; బలీ = వరబలముగలవాఁడునగు; ఇంద్రజిత్=ఇంద్రజిత్తు; పునరేవ=మఱలనే; దారుణం=భయంకరమయిన; బాణవర్షంచ= బాణములవానను; శస్త్రవర్షంచ = ఆయుధములవానను; సంసృజ్య=విడిచి; వానరానీకం=వానరసేనను; మమర్ద=మర్దించెను.

మహాపరాక్రమశాలియు, వేగవంతుండును బలవంతుండును వరదానబలముగలవాఁడును రాక్షసరాజపుత్రుండునగు నింద్రజిత్తు, మఱల, బాణంబులను ఖడ్గాద్యాయుధంబులను గురిపించి, వానరసేన నెంతయునొప్పించెను.

అని, తాత్పర్యము.

స్వసైన్యముత్సృజ్య సమేత్య తూర్ణం
మహారణే వానరవాహినీషు
అదృశ్యమాన శ్శరజాలముగ్రం
వవర్ష నీలాంబుధరో యథాంబు. ౫౦

టీక॥ సః(అధ్యాహృతము) = ఆయింద్రజిత్తు; మహారణే= మహాయుద్ధమునందు; స్వసైన్యం=తనసైన్యమును; ఉత్సృజ్య=విడిచి; తూర్ణం = శీఘ్రముగా; సమేత్య=వచ్చి; వానరవాహినీషు=వానరసేనలయందు; అదృశ్యమానః=చూడఁబడనివాఁడై; ఉగ్రం= భయంకరమయిన; శరజాలం= బాణసమూహమును; నీలాంబుధరః = నల్లనిమేఘము; అంబుయథా=జలమునువలె; వవర్ష=కురిసెను.

అమ్మహాయుద్ధంబున నింద్రజిత్తు, తన

సైన్యంబునవిఱిచి, వానరసైన్యముఁజొచ్చి, యదృశ్యుఁడైయాకాశగతుండై, నల్లనిమేఘముజలమును వర్షించునట్లు, వానరసేనలపైభయంకరంబులగుబాణసమూహములనువర్షించెను.

అని, తాత్పర్యము.

తే శక్రజిద్బాణ విశీర్ణదేహాః
మాయాహతా విస్వర మున్నదంతః
రణే నిపేతు ర్హరయోఽద్రికల్పా
యథేంద్ర వజ్రాభి హతా నగేంద్రాః. ౫౧

టీ॥ రణే=యుద్ధంబునందు; అద్రికల్పాః=పర్వతములతో సమానులయిన; తే=ఆ; హరయః=వానరులు; శక్రజిద్బాణవిశీర్ణదేహాః= ఇంద్రజిత్తుయొక్కబాణములచే భగ్నములయిన దేహములుగలవారలయి; మాయాహతాః= మాయచేఁగొట్టఁబడినవారలయి; విస్వరం=వికృతస్వరం గలుగునట్లుగా; ఉన్నదంతః=అఱచుచు; ఇంద్రవజ్రాభిహతాః= ఇంద్రుని వజ్రాయుధముచేఁగొట్టఁబడిన; నగేంద్రాయథా= పర్వతశ్రేష్ఠములవలె; నిపేతుః=పడిరి.

అయ్యుద్ధంబునందు, పర్వతాకారులగువానరులు, ఇంద్రజిత్ప్రయోగించు బాణవర్షంబులచే భిన్నదేహులయి, మాయాబద్ధులయి, వికృతస్వరముగానఱచుచు, దేవేంద్రునివజ్రాయుధముచేభిన్నంబులగు పర్వతంబులభంగి నేలంగూలిరి. అని, తాత్పర్యము.

తే కేవలం సందదృశు శ్శితాగ్రాన్
బాణాన్ రణే వానరవాహినీషు
మాయానిగూఢంతు సురేంద్రశత్రుం
నచావృతం రాక్షస మభ్యపశ్యన్. ౫౨

టీ॥ తే=ఆవానరులు; రణే=యుద్ధమునందు; వానరవాహినీషు=వానరసేనలయందు; శితాగ్రాన్=కఱకులయినకొనలుగల; బాణాన్ కేవలం=బాణములనుమాత్రము; సందదృశుః=చూచిరి. మాయానిగూఢం=మాయచేఁగప్పఁబడినవాఁడును; అవృతం= కనుపడనివాఁడునగు; రాక్షసం=రాక్షసుఁడైన;

సురేంద్రశత్రుంతు= ఇంద్రజిత్తునుమా
త్రిముఃనదాథ్యపశ్యన్=చూడనేలేదు.
అవ్వానరులు,యుద్ధంబున, కఱకు
బాణంబులు వానరసేనలపైఁబడుటను
మాత్రిము చూచుచుంటిరేకాని, మాయ
చేఁబ్రచ్ఛన్నుండైయున్న యింద్రజిత్తు
మాత్రమువారలకుఁగనుపడ నేలేదు.
అని, తాత్పర్యము.

తత స్స రక్షోధిపతి ర్మహాత్మా
సర్వా దిశో బాణగణై శ్శితాగ్రైః
ప్రచ్ఛాదయామాస రవిప్రకాశై
ర్విషాదయామాసచ వానరేంద్రాన్. ౪౩

టీక॥తతః=అంత; మహాత్మా=అధి
కమయినబలముగల; రక్షోధిపతిః=రా
క్షసప్రభుఁడగు;సః=ఆయింద్రజిత్తు; శి
తాగ్రైః= కఱకుకొనలుగల; రవిప్ర
కాశైః=సూర్యునికాంతివంటి కాంతిగ
ల;బాణగణైః = బాణసమూహముల
చేత;సర్వాః=సమస్తములయిన;దిశః=
దిక్కులను;ప్రచ్ఛాదయామాస= కప్పె
ను.వానరేంద్రాన్=వానరశ్రేష్ఠు [illegible]
విషాదయామాసచ=శ్రమపఱిచె
అంత, మహాపరాక్రమశాలియగు
రాక్షసశ్రేష్ఠుఁడైన యాయింద్రజిత్తు.
సూర్యప్రకాశంబులగు కఱకుబాణంబు
లచే, దిక్కులన్నియుఁగప్పి వానరోత్త
ములనొప్పించెను. అని, తాత్పర్యము.

స శూల నిస్త్రింశ పరశ్వధాని
వ్యావిధ్య దీప్తా నలసన్నిభాని
స విస్ఫులింగో జ్జ్వలపావకాని
వవర్ష తీవ్రం ప్లవగేంద్ర సైన్యే. ౪౪

టీక॥ సః=ఆయింద్రజిత్తు; దీప్తాన
లసన్నిభాని = మండుచున్ననిప్పులో స
మానములయినవియు ; సవిస్ఫులింగో
జ్జ్వలపావకాని=మిణుఁగురులచేఁ బ్ర
కాశించుచున్ననిప్పుతోఁ గూడినదియైన
గు; శూలనిస్త్రింశపరశ్వధాని=శూల

ములన ఖడ్గములను గొడ్డళ్లను; వ్యావిధ్య=త్రిప్పి; తీవ్రం=అధికముగా; ప్లవగేంద్రసైన్యే=వానరరాజసేనయందు; వవర్ష=వర్షించెను.

ఇంద్రజిత్తు, మండుచున్న యగ్నిహిమాత్రమువలెఁ దీగ్రములగు శూలంబులను ఖడ్గంబులను బరశ్వథంబులను మిఱుంగుఱులు రాలఁగ గిఱ్ఱున ద్రిప్పి, వానరరాజసేనపైఁ బ్రయోగించెను.

అని, తాత్పర్యము.

తతో జ్వలనసంకాశై శ్శరై ర్వానరయూథపాః
తాడితా శ్శక్రజిద్బాణైః ప్రఫుల్లా ఇవ కింశుకాః. ౫౫

టీక॥ తతః=అంత; వానరయూథపాః = వానరశ్రేష్ఠులు; జ్వలనసంకాశైః = నిప్పుతోసమానములయిన; శరైః=తీక్ష్ణములయిన; శక్రజిద్బాణైః= ఇంద్రజిత్తుయొక్క బాణములచేత; తాడితాః= కొట్టఁబడినవారలయి; ప్రఫుల్లాః=వికసించిన; కింశుకాః ఇవ= మోదుగుచెట్లువలె; రేజుః (అధ్యాహృతము)=ప్రకాశించిరి.

అంత, వానరవీరులు, అగ్నిసమానంబులగు నింద్రజిద్బాణంబులం గొట్టఁబడినవారలయి, దేహమంతయు నెత్తురువెల్లువలుగా, దట్టిగాఁ బూచిన మోదుగుచెట్లవలెనుండిరి.

అని, తాత్పర్యము.

తే ఽన్యోన్య మభిసర్పంతో నినదంతశ్చ విస్వరం
రాక్షసేంద్రాస్త్రనిర్భిన్నా నిపేతు ర్వానరర్షభాః. ౫౬

టీక॥ తే=ఆ; వానరర్షభాః= వానరోత్తములు; రాక్షసేంద్రాస్త్రనిర్భిన్నాః= రాక్షసశ్రేష్ఠునియాయుధములచే భేదింపఁబడినవారలయి; అన్యోన్యం=ఒండొరులను; అభిసర్పంతః=పొందుచు; విస్వరం=వికృతధ్వనిగలుగునట్లుగా; నినదంతశ్చ=అఱచుచును; నిపేతుః=పడిరి.

ఆవానరోత్తములు, ఇంద్రజిత్తుబాణంబులచే భిన్నదేహులయి, ఒకరిపైనొకరుపడుచు వికృతస్వరంబుగా నఱచుచు, నేలంగూలిరి.

అని, తాత్పర్యము.

ఉదీక్షమాణా గగనం కేచి న్నేత్రేషు తాడితాః
శరై ర్వివిశు రన్యోన్యం పేతుశ్చ జగతీతలే. ౫౭

టీక॥ కేచిత్=కొందఱు; గగనం=ఆకాశమును; ఉదీక్షమాణాః=చూచుచు; శరైః=బాణములచేత; నేత్రేషు=కన్నులయందు; తాడితాః=కొట్టఁబడినవారలయి; అన్యోన్యం=ఒండొరులను; వివిశుః=పొందిరి. జగతీతలే=నేలయందు; పేతుశ్చ=పడిరియు.

కొందఱు, తలయెత్తి యాకాశమునుజూచుచు, కన్నులయందు బాణంబులునాటఁగా, ఒకరిమీఁదనొకరు పడుచు, నేలంగూలిరి. అని, తాత్పర్యము.

హనుమంతంచ సుగ్రీవ మంగదం గంధమాదనం
జాంబవంతం సుషేణంచ వేగదర్శనమేవచ. ౫౮
మైందంచ ద్వివిదం నీలం గవాక్షం గజగోముఖౌ
కేసరిం హరిలోమానం విద్యుద్దంష్ట్రించ వానరం. ౫౯
సూర్యాననం జ్యోతిముఖం తథా దధిముఖం హరిం
పావకాక్షం నలంచైవ కుముదం చైవ వానరం. ౬౦
ప్రాసై శ్శూలై శ్శితై ర్బాణై రింద్రజి న్మంత్రసంహితైః
వివ్యాధ హరిశార్దూలాన్ సర్వాంస్తాన్ రాక్షసోత్తమః. ౬౧

టీక॥ రాక్షసోత్తమః=రాక్షసశ్రేష్ఠుఁడగు; ఇంద్రజిత్=ఇంద్రజిత్తు; హనుమంతంచ=హనుమంతుని; సుగ్రీవం=సుగ్రీవుని; అంగదం=అంగదుని; గంధమాదనం=గంధమాదనుని; జాంబవంతం=జాంబవంతుని; సుషేణంచ=సుషేణుని; వేగదర్శనమేవచ=వేగదర్శనుని; మైందంచ=మైందుని; ద్వివిదం=ద్వివిదుని; నీలం=నీలుని; గవాక్షం=గవాక్షుని; గజగోముఖౌ=గజునిగోముఖుని; కేసరిం (కేసరిణం)=కేసరిని; హరిలోమానం=హరిలోముని; విద్యుద్దంష్ట్రం=విద్యుద్దంష్ట్రుఁడను; వానరంచ=వానరుని; సూర్యాననం=సూర్యాననుని; జ్యోతిముఖం (జ్యోతిర్ముఖం)=జ్యోతిర్ముఖుని; తథా=అట్లు; దధిముఖం=దధిముఖుండను; హరిం=వానరుని; పావకాక్షం=పావకాక్షుని; నలంచైవ=నలుని; కుము

స ౭౩

ం=కుముదుండను; వానరంచైవ= వానరుని; తాన్=ఆ; హరిశార్దూలాన్= వానరోత్తములను; సర్వాన్=అందఱను; మంత్రసంహితైః= మంత్రముతోఁ గూడఁబడిన; ప్రాసైః= ఈటెలచేతను; శూలైః=శూలములచేతను; శితైః= కఱకులయిన; బాణైః= బాణములచేతను; వివ్యాధ=కొట్టెను.

రాక్షసోత్తముఁడగు నింద్రజిత్తు, హనుమంతుని సుగ్రీవునంగదుని గంధమాదనుని జాంబవంతుని సుషేణుని వేగదర్శిని మైందుని ద్వివిదుని గవాక్షుని గజుని గోముఖుని కేసరిని హరిలోముని విద్యుద్దంష్ట్రుని సూర్యాననుని జోతిముఖుని దధిముఖుని పావకాక్షుని నలుని కుముదుని, ఈవానరోత్తములనందఱను బ్రహ్మాస్త్ర మంత్రముచే నభిమంత్రితంబులగు ప్రాసములచేతను శూలములచేతను గఱకుబాణములచేతను, మిక్కిలియునొప్పించెను. అని, తాత్పర్యము.

స త్వై గదాభి ర్హరియూథముఖ్యా
న్నిర్భిద్య బాణై స్తపనీయపుంఖైః
వవర్ష రామం శరవృష్టిజాలై
స్సలక్ష్మణం భాస్కరరశ్మికల్పైః. ౬౨

టీక. సః=ఆ యింద్రజిత్తు ("త్వై" అనునది పాదపూరణార్థము); గదాభిః= గదలచేతను; తపనీయపుంఖైః= బంగారుపింజెలుగల; బాణైః=బాణములచేతను; హరియూథముఖ్యాన్=వానరశ్రేష్ఠులను; నిర్భిద్య=భేదించి; సలక్ష్మణం = లక్ష్మణునితోఁగూడిన; రామం=రామునిగూర్చి; భాస్కరరశ్మికల్పైః= సూర్యునికిరణములతో సమానములగు; శరవృష్టిజాలైః= బాణవర్షసమూహములచేత; వవర్ష = కురిసెను.

ఆ యింద్రజిత్తు, అట్లు గదలచేతను గాంచనపుంఖములగు బాణములచేతను, వానరులనొప్పించి, యంత, రామలక్ష్మణులమీఁద, సూర్యకిరణతుల్యంబులగు బాణంబులను కుప్పకుప్పగా పరంచెను. అని, తాత్పర్యము.

స బాణవర్షైర రభివర్ష్యమాణౌ

ధారానిపాతా నివ తా నచింత్య
సమీక్షమాణః పరమాద్భుతశ్రీ
రామ స్తదా లక్ష్మణ మిత్యువాచ. ౬౩

టీక॥తదా=అప్పుడు; పరమాద్భుతశ్రీః= మిక్కిలి యునాశ్చర్యకరమయినయతిశయముగల; సః=ఆ; రామః= రాముఁడు; బాణవర్షైః=బాణవర్షములచేత; అభివర్ష్యమాణః=వర్షింపఁబడినవాఁడయ్యు; తాన్= ఆ బాణములను; ధారానిపాతానివ=నీళ్లధారలపడుటలనువలె;అచింత్య=లెక్కింపక; లక్ష్మణం= లక్ష్మణుని; సమీక్షమాణః=చూచుచు;ఇతి=ఇట్లు;ఉవాచ=చెప్పెను.

అప్పుడు, పరమాశ్చర్యకరశ్రీసంపన్నుండగు నారాముండు, ఆప్రకారమున, నింద్రజిత్తు తనపై పెక్కుబాణవర్షంబులుగురియుచున్నను, జలవర్షమునువలె దానిని సరకు సేయక, లక్ష్మణుం జూచి, యిట్లని చెప్పెను.

అని, తాత్పర్యము.

అసౌ పున ర్లక్ష్మణ రాక్షసేంద్రో
బ్రహ్మాస్త్ర మాశ్రిత్య సురేంద్రశత్రుః
నిపాతయిత్వా హరిసైన్య ముగ్ర
మస్మాన్ శరై రర్దయతి ప్రసక్తః. ౬౪

టీక॥లక్ష్మణ=లక్ష్మణుఁడా! పునః= మఱల;అసౌ=ఈ;రాక్షసేంద్రః= రాక్షసప్రభుఁడగు; సురేంద్రశత్రుః= ఇంద్రజిత్తు; బ్రహ్మాస్త్రం= బ్రహ్మాస్త్రమును;ఆశ్రిత్య= ఆశ్రయించి; ఉగ్రం=భయంకరమయిన; హరిసైన్యం=వానరసైన్యమును; నిపాతయిత్వా=పడఁద్రోసి;ప్రసక్తం = ఆసక్తిగలవాఁడై; అస్మాన్=మనలను; శరైః=బాణములచేత;అర్దయతి=పీడించుచున్నాఁడు.

లక్ష్మణుఁడా! మఱల రాక్షసశ్రేష్ఠుండగు నీయింద్రజిత్తు, బ్రహ్మాస్త్రమునాశ్రయించి, యమ్మహాస్త్రప్రభావంబున, భయంకరంబగు వానరసైన్యము నంతయువధించి, మనలబాణములచేనొప్పించుచున్నాఁడు.అని, తాత్పర్యము.

స్వయంభువా దత్తవరో మహాత్మా
ఖ మాస్థితోం తర్హితభీమకాయః
కథన్ను శక్యో యుధి నష్టదేహో
నిహంతు మద్యేంద్రజి దుద్యతాస్త్రః. ౬౫

టీక॥ స్వయంభువా= బ్రహ్మదేవుని చేత; దత్తవరః = ఇయ్యఁబడినవరము గలవాఁడును; మహాత్మా= అధికమయిన ప్రభావముగలవాఁడును; ఖం=ఆకాశమును; ఆస్థితః=అధిష్ఠించినవాఁడును; అంతర్హితభీమకాయః = మఱుఁగుపడినభయంకరమయిన దేహముగలవాఁడును; ఉద్యతాస్త్రః=పట్టఁబడినబ్రహ్మాస్త్రముగలవాఁడునగు; ఇంద్రజిత్ =ఇంద్రజిత్తు; యుధి= యుద్ధమునందు; అద్య=ఇప్పుడు; నిహంతుం = వధించుటకు; కథన్ను=ఎట్లు; శక్యః = అలవి యగును?

మహాత్ముండగు నింద్రజిత్తు, ఇప్పుడు, యుద్ధంబున, బ్రహ్మదేవునివరంబలంబునం జేసి, ఆకాశంబునొంది, యంతర్హితుండై, బ్రహ్మాస్త్రబలంబున, మనలనొప్పించుచున్నాఁడు; అతండు, మనకన్నులకగపడుటలేదు; కాఁబట్టి, యిప్పుడతఁ డవధింపనలవిగాదు.

అని, తాత్పర్యము.

మన్యే స్వయంభూ ర్భగవా నచింత్యో
య స్యైత దస్త్రం ప్రభవశ్చ యోస్య
బాణావపాతాం స్త్వ మిహాద్య ధీమన్
మయా సహావ్యగ్రమనా స్సహస్వ. ౬౬

టీ॥ ధీమన్= బుద్ధిమంతుఁడా! ఏతత్=ఈ; అస్త్రం= అస్త్రము; యస్య=ఎవ్వనిదో; యః=ఎవ్వఁడు; అస్య= ఈయస్త్రమునకు; ప్రభవః= కారణమో; సః (అధ్యాహృతము)=అట్టి; భగవాన్= అధికమయినమాహాత్మ్యముగల; స్వయంభూః=బ్రహ్మదేవుఁడు; అచింత్యః=ఎన్నఁగూడనివాఁడు. ఇతి (అధ్యాహృతము)=అని; మన్యే=తలంచెదను. ఇహ=ఇచ్చట; అద్య= ఇప్పుడు;

త్వం=నీవు; మయాసహ=నాతోఁగూడ; అవ్యగ్రమనాః=ఏమఱుపాటునొందనిమనస్సుగలవాఁడవై; బాణౌఘపాతాన్=బాణఁబులపడుటలను; సహస్వ=ఓర్చుకొనుము.

బుద్ధిమంతుఁడవగులక్ష్మణుఁడా! ఇట్టి మహనీయమయినయస్త్రంబునకు దేవతగాను కారణముగాను నుండు భగవంతుండగు బ్రహ్మదేవుఁడు మహిమ యచింత్యమని తలంచెదను; కాఁబట్టి, నీవును నాతోఁగూడ, మనస్సునఁగలఁతనొందక, యిప్పుడు, ఈబాణపాతంబుల నోర్చియుండుము. అని, తాత్పర్యము.

ప్రచ్ఛాదయ త్యేష హి రాక్షసేంద్ర
స్సర్వా దిశ స్సాయక వృష్టిజాలైః
ఏతచ్చ సర్వం పతితాగ్ర్య శూరం
న భ్రాజతే వానరరాజసైన్యమ్. ౬౭

టీ॥ఏషః=ఈ; రాక్షసేంద్రః=రాక్షసప్రభుఁడగునింద్రజిత్తు; సాయకవృష్టిజాలైః=బాణవర్షముల సమూహములచేత; సర్వాః=సమస్తములయిన; దిశః=దిక్కులను; ప్రచ్ఛాదయతిహి=కప్పుచున్నాఁడుగదా! ఏతత్=ఈ; పతితాగ్ర్యశూరం=పడిన యుత్తమశూరులుగల; వానరరాజసైన్యంచ=సుగ్రీవుని సేనయు; సర్వం=అంతయు; న భ్రాజతే=ప్రకాశింపకున్నది.

ఈయింద్రజిత్తు, పెక్కు బాణవర్షంబులు పరఁగించి, సమస్తదిక్కులను, నీరంధ్రముగాఁ, గప్పుచున్నాఁడు; ఈవానర సైన్యమంతయు, నుత్తమశూరులు పడుటవలన, నెంతమాత్రము ప్రకాశింపకున్నది.

అని, తాత్పర్యము.

ఆవాంతు దృష్ట్వా పతితౌ విసంజ్ఞౌ
నివృత్త యుద్ధా గతరోషహర్షః
ధ్రువం ప్రవేక్ష్య త్యమరారివాస
మసౌ సమాదాయ రణాగ్రలక్ష్మీమ్. ౬౮




టీక॥అసౌ=ఈయింద్రజిత్తు; పతితౌ=పడినవారలము;విసంజ్ఞౌ= మూర్ఛితులము; నివృత్తయుద్ధౌ=నిలుపఁబడిన యుద్ధముగలవారలము; గతరోషహర్షౌ=పోయినకోపమునుసంతోషమునుగలవారలమగు; ఆవాం=మనలను; దృష్ట్వైవ=చూచినంతనే; రణాగ్రలక్ష్మీం=యుద్ధముముందటి జయలక్ష్మిని; సమాదాయ=గ్రహించి;అమరారివాసం=లంకాపురమును;ప్రవేక్ష్యతి= ప్రవేశింపఁగలఁడు. ధ్రువం=నిశ్చయము.

ఈయింద్రజిత్తు,మనము, యుద్ధముసేయఁజాలకమూర్ఛితులమయి, కోపోత్సాహములులేక, నేలంబడియుండుట నుచూచినంతనె, జయలక్ష్మియబ్బెననుసంతోషముతోఁ దప్పక లంకాపురికిఁబోఁగలఁడు; ఇదినిశ్చయము . అని, రాముఁడు,లక్ష్మణునితోఁ జెప్పెను.

అని, తాత్పర్యము.

తతస్తు తా వింద్ర జిదస్త్రజాలై
ర్బభూవతు స్తత్ర తథా విశస్తౌ
సచాపి తౌ తత్ర విదర్శయిత్వా
ననాద హర్షా ద్యుధి రాక్షసేంద్రః. ౬౫

టీక॥తతస్తు=అంతను; తత్ర= ఆయుద్ధంబునందు;తౌ= ఆరామలక్ష్మణులు;ఇంద్రజిద స్త్రజాలైః = ఇంద్రజిత్తుయొక్కయాయుధసమూహముచేత;తథా=అట్లు;విశస్తౌ= పీడింపఁబడినవారలు;బభూవతుః=అయిరి. సః= ఆ; రాక్షసేంద్రశ్చాపి= రాక్షసశ్రేష్ఠుఁడగునింద్రజిత్తును;తత్ర=అచ్చట; తౌ=ఆరామలక్ష్మణులను;విదర్శయిత్వా (విదృశ్య)=చూచి;యుధి = యుద్ధమునందు;హర్షాత్=సంతోషమువలన; ననాద=అఱచెను.

అంత,నచ్చట, నాప్రకారముననె, యారామలక్ష్మణులు,ఇంద్రజిత్తుబాణంబులచేఁబీడితులయిపడియుండిరి; రాక్షసశ్రేష్ఠుండగునాయింద్రజిత్తును, అట్లు రామలక్ష్మణులుపడియుండుటంజూచి, సంతోషంబుచే,యుద్ధమధ్యంబున, సింహనాదంబుచేసెను.

అని, తాత్పర్యము.

స తత్తదా వానరసైన్య మేవం




రామంచ సంఖ్యే సహలక్ష్మణేన
విషాదయిత్వా సహసా వివేశ
పురీం దశగ్రీవభుజాభిగుప్తామ్. ౭౦

టీక॥ సః=ఆయింద్రజిత్తు; తదా=అప్పుడు; సంఖ్యే=యుద్ధమునందు; ఏవం=ఈప్రకారమున; తత్=ఆ; వానరసైన్యం = వానరసేనను; లక్ష్మణేనసహ=లక్ష్మణునితోఁగూడ; రామంచ=రాముని; విషాదయిత్వా(విషాద్య)=మూర్ఛింపఁజేసి; సహసా = శీఘ్రమున; దశగ్రీవభుజాభిగుప్తాం=రావణుని బాహువులచేఁ రక్షింపఁబడిన; పురీం=లంకాపురిని; వివేశ=ప్రవేశించెను.

ఆయింద్రజిత్తు, అప్పుడు యుద్ధంబున, అట్లు వానరసైన్యమంతయు రామలక్ష్మణులను మూర్ఛనొందునట్లు చేసి, శీఘ్రంబున, రావణబాహురక్షితంబగు లంకాపురిం బ్రవేశించెను.

అని, తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
యుద్ధకాండే, త్రిసప్తతితమస్సర్గః.

ఇది, స్వప్తాక్షరము.

ఇది, పరమార్థచంద్రికాఖ్యానంబగు శ్రీమద్రామాయణాంధ్ర
వ్యాఖ్యానంబునందు, యుద్ధకాండత్రిసప్తతితమసర్గటీక,
ముగిసినది.

స ౩౪

శ్రీ

చతుస్త్రింశత్తమ సర్గ ప్రారంభః.

తయో స్తదా సాదితయో రణాగ్రే
ముమోహ సైన్యం హరిపుంగవానామ్
సుగ్రీవ నీలాంగద జాంబవంతో
నచాపి కించి త్ప్రతిపేదిరే తే. ౧

టీక॥ తదా=అప్పుడు; తయోః=ఆ రామలక్ష్మణులు; సాదితయోః=మూర్ఛితులు కాఁగానే; హరిపుంగవానాం=వానరోత్తములయొక్క; సైన్యం= సేన; ముమోహ= మోహమునొందెను. తే=ఆ; సుగ్రీవనీలాంగదజాంబవంతః= సుగ్రీవుండును నీలుండును అంగదుండును జాంబవంతుండును; కించిదపి=కొంచెమైనను; నప్రతిపేదిరే= తెలియరైరి.

అప్పుడు, రామలక్ష్మణులు మూర్ఛితులగుటయుం జూచి, వానరసేనయంతయు భయసంభ్రమమును బొందెను; సుగ్రీవుండు నీలుండంగదుండు జాంబవంతుండు, వీరలు మూర్ఛితులయియుండుటవలన, ప్రసంగతియుం దెలియరైరి.

అని, తాత్పర్యము.

తతో విషణ్ణం సమవేక్ష్య సైన్యం
విభీషణో బుద్ధిమతాం వరిష్ఠః
ఉవాచ శాఖామృగరాజవీరా
నాశ్వాసయ న్నప్రతిమై ర్వచోభిః. ౨

టీక॥ తతః=అంత; బుద్ధిమతాం=బుద్ధిమంతులలోపల; వరిష్ఠః=ఉత్తముఁడగు; విభీషణః= విభీషణుఁడు; విషణ్ణం=దుఃఖితముగ; సైన్యం=సేనను; సమవేక్ష్య = చూచి; శాఖామృగరాజవీరాన్= వానరశ్రేష్ఠవీరులను; అప్రతిమైః=సమానములేని; వచోభిః=మాటలచేత; ఆశ్వాసయన్=ఓదార్చుచు; ఉవాచ=చెప్పెను.

అంత, బుద్ధిమంతులలో శ్రేష్ఠుండగు విభీషణుండు, వానరసైన్యమంతయు భయవిహ్వలమయి యుండుటం జూచి, యు

సదృశంబులగుమాటలచే వానరవీరుల నాశ్వాసించుచు,నిట్లని, చెప్పెను. అని, తాత్పర్యము.

మా భైష్ట నాస్త్యత్ర విషాదకాలో
యదార్యపుత్రా హ్యవశౌ విషణ్ణౌ
స్వయంభువో వాక్య మథోద్వహంతౌ
య త్సాదితా విన్ద్రజిదస్త్రజాలైః. ౩

టీక॥ మాభైష్ట= భయపడవలదు. ఆర్యపుత్రౌ = రామలక్ష్మణులు; అవశౌ= స్వాధీనతదప్పినవారలయి; విషణ్ణౌ(ఇతి)యత్= పీడితులయియున్నారనునది యేదిగలదో; అథ=మఱియు ; స్వయంభువః = బ్రహ్మదేవునియొక్క; వాక్యం=మాటను;ఉద్వహంతౌ=పూజించుచు; ఇంద్రజిదస్త్రజాలైః= ఇంద్రజిత్తుయొక్క యస్త్రసమూహముల చేత ; సాదితౌ(ఇతి)యత్ =కొట్టఁబడినారనునది యేదిగలదో ; అత్ర= ఈవిషయమునందు; విషాదకాలః= దుఃఖకాలము ; నాస్తిహి=లేదుగదా!

మీరలుభయపడవలదు; రామలక్ష్మణులు, ఇంద్రజిద్బాణంబులంగొట్టఁబడి యవశులయి మూర్ఛితులయి , యున్నారనిమీరెంతమాత్రముదుఃఖింపవలదు; వారలు, బ్రహ్మదేవునిమాటనుగౌరవించుటకై యిట్లభినయించుచున్నారుగానివేఱుగాదు.అని, తాత్పర్యము.

తస్మైతు దత్తం పరమాస్త్ర మేత
త్స్వయంభువా బ్రాహ్మ మమోఘవేగమ్
త న్మానయంతౌ యుధి రాజపుత్రౌ
నిపాతితౌ కోఽత్ర విషాదకాలః. ౪

టీక॥స్వయంభువా= బ్రహ్మదేవునిచేత;తస్మైతు= ఆయింద్రజిత్తుకొఱకుమాత్రము; అమోఘవేగం=వ్యర్థములుకానివేగములుగల; ఏతత్ =ఈ; బ్రాహ్మం= బ్రహ్మదేవతాకమగు; పరమాస్త్రం=ఉత్తమాస్త్రము; దత్తం=ఇయ్యఁబడెను. రాజపుత్రౌ=రాచకొమరులగురామలక్ష్మణులు; తత్ =అస్త్రమ

స్త్రమును; మానయంతౌ=గౌరవించుచు; యుధి = యుద్ధమునందు; నిపాతితౌ= పడద్రోయబడిరి. అత్ర=ఇందు; విషాదకాలంకిః= దుఃఖకారణము; కిం= ఏది?

ఆ యింద్రజిత్తునకు, బ్రహ్మదేవుండు, అమోఘవేగంబగు బ్రహ్మాస్త్రమునొసంగెను; రాజపుత్రులగు రామలక్ష్మణులు, బ్రాహ్మంబగు నమ్మహాస్త్రంబును గౌరవించుటకై, నేలంబడియున్నారు; ఇందుకు దుఃఖింపనేల? అని, విభీషణుండు చెప్పెను. అని, తాత్పర్యము.

బ్రాహ్మ మస్త్రం తతో ధీమా న్మానయిత్వాతు మారుతిః
విభీషణవచ శ్శ్రుత్వా హనుమాం స్త మథాబ్రవీత్. ౪

టీ॥ తతః=అంతట; ధీమాన్= బుద్ధిమంతుండగు; మారుతిః=వాయుదేవుని కుమారుండైన; హనుమాన్=హనుమంతుండు; బ్రాహ్మం=బ్రహ్మదేవతాకమగు; అస్త్రం= అస్త్రమును; మానయిత్వాతు=గౌరవించినంతనె; అథ=అంత; విభీషణవచః= విభీషణుని మాటను; శ్రుత్వా=విని; తం=అతనిగూర్చి; అబ్రవీత్=చెప్పెను.

అంత, బుద్ధిమంతుండగు వాయుపుత్రుండగు హనుమంతుండు, బ్రహ్మాస్త్రంబును గౌరవించుటకై, ముహూర్తమాత్రకాలము బద్ధుండైయుండి, యంతవదలించుకొని, విభీషణుని మాటను విని, యతనితో, నిట్లని, చెప్పెను. అని, తాత్పర్యము.

ఏతస్మి న్నిహతే సైన్యే వానరాణాం తరస్వినామ్
యో యో ధారయతే ప్రాణాం స్తం తమాశ్వాసయావహై. ౫

టీ॥ నిహతే=వధింపబడిన; తరస్వినాం = బలవంతులగు; వానరాణాం= వానరులయొక్క; ఏతస్మిన్= ఈ; సైన్యే= సేనయందు; యోయః=ఎవ్వఁడెవ్వఁడు; ప్రాణాన్=ప్రాణములను; ధారయతే=ధరించుచున్నాఁడో; తంతం = అతనినతని; ఆశ్వాసయావహై=ఊఱడింతము.

బలవంతులగు వానరులందఱు వధింపఁబడియున్నారు, ఇందు, ఎవ్వరెవ్వరు, ఇంక ప్రాణంబులు వాల్చియున్నారో, వారల నాశ్వాసింతము. అని, హనుమం

తుండు విభీషణునితోఁ జెప్పెను. అని, తాత్పర్యము.

తావుభౌ యుగప ద్వీరౌ హనుమ ద్రాక్షసో త్తమౌ
ఉల్కాహస్తౌ తదా రాత్రౌ రణశీర్షే విచేరతుః. ౭

టీ॥ తదా=అప్పుడు; రాత్రౌ = రాత్రియందు; వీరౌ=పరాక్రమశాలులగు, తౌ= ఆ; హనుమద్రాక్షసోత్తమౌ=హనుమంతుఁడును రాక్షసశ్రేష్ఠుండగు విభీషణుండును ; ఉభౌ=ఇద్దఱును; యుగపత్=ఏకకాలమునందు; ఉల్కాహస్తౌ= కొఱవికట్టెలు చేతులంగలవారలై ; రణశీర్షే= యుద్ధశిరస్సునందు; విచేరతుః=తిరిగిరి.

ఆరాత్రియందప్పుడు, వీరులగు హనుమంతుండును విభీషణుండును, ఇద్దఱును, కొఱవికట్టెలం జేతులఁ బట్టుకొని, యుద్ధభూమియందు, వానరవీరుల వెదకుచుండిరి. అని, తాత్పర్యము.

భిన్నలాంగూల హస్తోరు పాదాంగుళి శిరోధరైః
స్రవద్భిః క్షతజం గాత్రైః ప్రస్రవద్భి స్తత స్తతః. ౮
పతితైః పర్వతాకారై ర్వానరై రభిసంకులామ్
శస్త్రైశ్చ పతితై ర్దీప్తై ర్దదృశాతే వసుంధరామ్. ౯

టీ॥ తౌ(అధ్యాహృతము) = ఆ హనుమద్విభీషణులు ; భిన్నలాంగూలహస్తోరుపాదాంగుళిశిరోధరైః=విఱిగినతోఁకలును చేతులును తొడలును కాళ్లును వ్రేళ్లును మెడలును గలవారలును; క్షతజం=నెత్తురును; స్రవద్భిః=కాఱుచున్న; గాత్రైః=దేహములతో; తతస్తతః=అచ్చటచ్చటికి ; ప్రస్రవద్భిః=చలించుచున్నవారలును ; పతితైః= పడినవారలును; పర్వతాకారైః = పర్వతములయొక్కయాకారమువంటి యాకారముగలవారలునగు; వానరైః = వానరులచేతను; దీప్తైః=ప్రకాశించుచున్న ; పతితైః=పడిన; శస్త్రైశ్చ= ఆయుధములచేతను; అభిసంకులాం=నిండిన; వసుంధరాం= భూమిని; దదృశాతే = చూచిరి.

ఆహనుమంతుండును విభీషణుండు

ను, కొందఱుతోఁకలుదెగియుఁ గొందఱుచేతులును గొందఱుతొడలును గొందఱుకాళ్లును కొందఱువ్రేళ్లును కొందఱుమెడలునుదెగి, నెత్తురుగాఱుచు ఇట్టటుపొరలుచునేలంబడియున్న పర్వతాకారులగు వానరులచేతను దేదీప్యమానంబులయిపడియున్న యాయుధంబులచేతనునిండియుండు యుద్ధభూమిం జూచిరి. అని, తాత్పర్యము.

సుగ్రీవ మంగదం నీలం శరభం గంధమాదనమ్
గవాక్షంచ సుషేణంచ వేగదర్శిన మాహుకమ్. ౧౦
మైందం నలం జ్యోతిముఖం ద్వివిదం పనసం తథా
ఏతాం శ్చాన్యాం స్తతోవీరాన్ దదృశాతే హతాన్ రణే. ౧౧

టీక॥ తతః=అంత; తౌ(అధ్యాహృతము)=ఆహనుమద్విభీషణులు; సుగ్రీవం=సుగ్రీవుని; అంగదం=అంగదుని; నీలం=నీలుని; శరభం=శరభుని; గంధమాదనం=గంధమాదనుని; గవాక్షంచ=గవాక్షుని; సుషేణంచ=సుషేణుని; వేగదర్శినం=వేగదర్శిని; ఆహుకం=ఆహుకుని; మైందం=మైందుని; నలం=నలుని; జ్యోతిముఖం(జ్యోతిర్ముఖం)=జ్యోతిర్ముఖుని; ద్వివిదం=ద్వివిదుని; తథా=అట్లు; పనసం=పనసుని; రణే=యుద్ధమునందు; హతాన్=కొట్టఁబడిన; ఏతాన్=ఈ; వీరాన్=వీరులను; అన్యాంశ్చ=ఇతరులను; దదృశాతే=చూచిరి.

అంత, వారలు, యుద్ధంబునహతులయిపడియున్నసుగ్రీవునంగదుని నీలుని శరభుని గంధమాదనుని గవాక్షునిసుషేణుని వేగదర్శిని ఆహుకునిమైందునినలునిజ్యోతిర్ముఖుని ద్వివిదునిపనసునిఇంకనితరులగువానరవీరులనుంజూచిరి.

అని, తాత్పర్యము.

సప్తషష్టి హతాః కోట్యో వానరాణాం తరస్వినామ్
అహ్నః పంచమశేషేణ వల్లభేన స్వయంభువః. ౧౨

టీక॥ స్వయంభువః=బ్రహ్మదేవునికి; వల్లభేన=ప్రియమయినబ్రహ్మాస్త్రముచేత; అహ్నః=పగటియొక్క; పంచమశేషేణ=ఐదవభాగముచేత; తరస్వి

నాం=బలవంతులగు; వానరాణాం=వానరులయొక్క; సప్తషష్టిః= అఱువదియేడు; కోట్యః=కోటులు; హతాః=వధింపఁబడినవి.

ఇంద్రజిత్తు, అబ్రహ్మాస్త్రముచే, సాయహ్నమున, అయిదుగడియలలో అఱువదియేడుకోటులబలవంతులగువానరవీరులను వధించెను.

అని, తాత్పర్యము.

సాగరౌఘనిభం భీమం దృష్ట్వా బాణార్దితం బలమ్
మార్గతే జాంబవంతంస్మ హనుమాన్ సవిభీషణః. ౧౩

టీక॥ సవిభీషణః = విభీషణునితోఁ గూడిన; హనుమాన్ = హనుమంతుండు; బాణార్దితం=బాణములచేఁబీడింపఁబడిన; సాగరౌఘనిభం= సముద్రప్రవాహముతో సమానమయిన ; భీమం=భయంకరమయిన; బలం= సైన్యమును; దృష్ట్వా=చూచి; జాంబవంతం=జాంబవంతుని ; మార్గతేస్మ = వెదకెను.

హనుమంతుండును విభీషణుండును; సముద్రసమానంబగు భయంకరమయినయావానరసైన్యంబంతయు, బాణపీడితమయి యుండుటంజూచి, జాంబవంతునివెదకిరి. అని, తాత్పర్యము.

స్వభావ జరయా యుక్తం వృద్ధం శరశతైశ్చితమ్
ప్రజాపతి సుతం వీరం శామ్యంత మివ పావకమ్. ౧౪
దృష్ట్వా తముపసంగమ్య పౌలస్త్యో వాక్య మబ్రవీత్

టీక॥ పౌలస్త్యః=విభీషణుఁడు; స్వభావజరయా=స్వభావముచేతఁగలిగిన ముసలితనముతో;యుక్తం = కూడినవాఁడును;వృద్ధం=జ్ఞానవృద్ధుండును; శరశతైః=బాణములనూఱులచేత ; చితం=వ్యాపింపఁబడినవాఁడును; శామ్యంతం=చల్లాఱుచున్న; పావకమివ (స్థితం)=అగ్నివలెనున్నవాఁడును;వీరం=పరాక్రమశాలియు; ప్రజాపతిసుతం=బ్రహ్మదేవునికొడుకునగు;తం= ఆజాంబవంతుని;దృష్ట్వా=చూచి; ఉపసంగమ్య=సమీపించి;వాక్యం=మాటను; అబ్రవీత్ =చెప్పెను.

విభీషణుండు,స్వభావంబునసామున

స ౭౪

లివాఁడును జ్ఞానవృద్ధుండును పెక్కుబాణంబులచేఁ పీడింపఁబడుచున్న వాఁడునువీరుండునగు చల్లాయునగ్నిపుత్ర ముఁవలెనున్నబ్రహ్మపుత్రుని జాంబవంతునింజూచి, సమీపమునకుఁబోయి, యిట్లని, చెప్పెను. అని, తాత్పర్యము.

కచ్చిదార్య శరై స్తీక్ష్ణైః ప్రాణా న ధ్వంసితా స్తవ. ౧౫

టీక॥ ఆర్య=పూజ్యుఁడవగు జాంబవంతుఁడా! తీక్ష్ణైః=కఱకులయిన; శరైః=బాణములచేత; తవ=నీయొక్క; ప్రాణాః=ప్రాణములు; నధ్వంసితాః కచ్చిత్=నశింపఁజేయఁబడవేకదా?

పూజ్యుఁడవగు జాంబవంతుఁడా! ఈతీక్ష్ణబాణంబులదెబ్బకు నీప్రాణంబులునశింపకున్నవిగదా! అని,విభీషణుండు జాంబవంతునితోఁ జెప్పెను.

అని, తాత్పర్యము.

విభీషణ వచ శ్శ్రుత్వా జాంబవా నృక్షపుంగవః
కృచ్ఛ్రా దభ్యుద్గిరన్ వాక్య మిదం వచన మబ్రవీత్. ౧౬

టీక॥ ఋక్షపుంగవః= ఎలుఁగుబంటులలోనుత్తముఁడగు; జాంబవాన్ = జాంబవంతుండు ; విభీషణవచః= విభీషణునిమాటను ; శ్రుత్వా = విని; కృచ్ఛ్రాత్ = కష్టమువలన;వాక్యం= మాటను; అభ్యుద్గిరన్ = ఉచ్చరించుచు; ఇదం=ఈ; వచనం=మాటను; అబ్రవీత్=చెప్పెను.

భల్లూకశ్రేష్ఠుండగు జాంబవంతుండు, విభీషణునిమాటనువిని , బహుకష్టంబునశబ్దములుచ్చరించుచు, నీమాటం జెప్పెను. అని, తాత్పర్యము.

నైరృతేంద్ర మహావీర్య స్వరేణ త్వాభిలక్షయే
పీడ్యమాన శ్శితై ర్బాణై ర్న త్వాం పశ్యామి చక్షుషా. ౧౭

టీక॥ మహావీర్య=అధికమయిన పరాక్రమముగల; నైరృతేంద్ర= రాక్షసరాజుండవగువిభీషణుఁడా! స్వరేణ= కంఠధ్వనిచేత; త్వా=నిన్ను ; అభిలక్షయే=ఊహించుచున్నాను. శితైః=కఱకులయిన; బాణైః=బాణములచేత;

పీడ్యమానః= పీడింపఁబడుచున్నవాఁడవైన; త్వాం=నిన్ను; చక్షుషా=కంటిచేత; నపశ్యామి=చూడకున్నాను.

మహాపరాక్రమశాలివగు రాక్షసరాజుండవైన విభీషణుఁడా! నీకంఠధ్వనివలన నిన్నుఁ దెలిసికొంటిని; తీక్ష్ణబాణంబులచే బీడింపఁబడుచుండుటవలన, నిన్నుఁ గంటితోఁ జూడఁజాలకున్నాను.

అని, తాత్పర్యము.

అంజనా సుప్రజా యేన మాతరిశ్వా చ నైరృత
హనుమా న్వానరశ్రేష్ఠః ప్రాణా న్ధారయతే క్వచిత్. ౧౮

టీక॥ నైరృత=రాక్షసుఁడవగు విభీషణుఁడా! యేన=ఎవ్వనిచేత ; అంజనా=అంజనయు; మాతరిశ్వా=వాయువును; సుప్రజాః= మంచిసంతానముగలవారలో; సః=ఆ; వానరశ్రేష్ఠః=వానరోత్తముఁడగు; హనుమాన్ = హనుమంతుఁడు; ప్రాణాన్ = ప్రాణములను; ధారయతే క్వచిత్ = ధరించుచున్నాఁడా యేమి?

విభీషణుఁడా! ఎవ్వనిచేత, అంజనయువాయువును మంచిసంతానముగలవారయిరో, అట్టి వానరోత్తముఁడగు హనుమంతుఁడు, బ్రతికియున్నాఁడా యేమి? అని, జాంబవంతుఁడు విభీషణునితోఁ జెప్పెను.

అని, తాత్పర్యము.

శ్రుత్వా జాంబవతో వాక్య మువాచేదం విభీషణః

టీక॥ విభీషణః=విభీషణుఁడు; జాంబవతః = జాంబవంతునియొక్క; వాక్యం=మాటను; శ్రుత్వా=విని, ఇదం=ఈమాటను; ఉవాచ=చెప్పెను.

విభీషణుఁడు, జాంబవంతుఁడు చెప్పినమాటనువిని, యతనికిట్లని బదులుచెప్పెను. అని, తాత్పర్యము.

ఆర్యపుత్రా వతిక్రమ్య కస్మాత్పృచ్ఛసి మారుతిమ్. ౧౯

టీక॥ కస్మాత్=ఎందువలన; ఆర్యపుత్రౌ=రామలక్ష్మణులను; అతిక్రమ్య=

విడిచి; మారుతిం=హనుమంతుని; పృచ్ఛసి=అడుగుచున్నావు?

రామలక్ష్మణులనుగూడ విడిచి, వాయుకుమారుండగు హనుమంతు నేల యడుగుచున్నావు? అని, తాత్పర్యము.

నైవ రాజని సుగ్రీవే నాంగదే నాపి రాఘవే
ఆర్య సందర్శిత స్స్నేహో యథా వాయుసుతే పరః. ౨౦

టీక॥ ఆర్య=పూజ్యుడా! యథా=ఎట్లు; వాయుసుతే=వాయుపుత్రుడైన హనుమంతునందు; పరః=అధికమగు; స్నేహః=చెలిమి; సందర్శితః=చూపబడినదో; తథా(అధ్యాహృతము)=అట్లు; రాజని=వానరరాజగు; సుగ్రీవే=సుగ్రీవునందు; నైవ (సందర్శితః)=చూడబడనే లేదు; అంగదే=అంగదునియందును; న=చూపబడలేదు. రాఘవేపి=రామునియందును; న=చూపబడలేదు.

పూజ్యుఁడవగు జాంబవంతుఁడా! నీవు, వాయుకుమారుండగు హనుమంతునిపైఁ జూపినట్లు, అధికస్నేహమును, వానరరాజుండగు సుగ్రీవునందును గాని యువరాజుండగు నంగదుని యందుఁ గాని, రామునియందుఁ గాని, చూపవైతివి; దీనికేమి కారణము? అని, విభీషణుండు, జాంబవంతునితోఁ జెప్పెను.

అని, తాత్పర్యము.

విభీషణ వచ శ్శ్రుత్వా జాంబవా న్వాక్య మబ్రవీత్

టీక॥ జాంబవాన్=జాంబవంతుండు; విభీషణవచః=విభీషణుని మాటను; శ్రుత్వా=విని; వాక్యం=మాటను; అబ్రవీత్=చెప్పెను.

జాంబవంతుండు, విభీషణుండు చెప్పినమాటను విని, యందుకుబదు, లిట్లని, చెప్పెను. అని, తాత్పర్యము.

శృణు నైరృత శార్దూల యస్మా త్పృచ్ఛామి మారుతిమ్. ౨౧

టీక॥ నైరృతశార్దూల=రాక్షసశ్రేష్ఠుఁడవగు విభీషణుఁడా! యస్మాత్=ఏకారణమువలన; మారుతిం=హనుమంతుని; పృచ్ఛామి=అడుగుచున్నానో; తత్ (అధ్యాహృతము)=ఆకారణమువలన; శృణు=వినుము.

రాక్షస శ్రేష్ఠుండవగు విభీషణుండా! నేను, అందఱునుపిడిచివాయుపుత్రుండగు హనుమంతునడిగినందుకుఁ గారణంబు చెప్పెదనువినుము.

అని, తాత్పర్యము.

తస్మిన్ జీవతి వీరేతు హత మప్యహతం బలం
హనుమ త్యుజ్ఝిత ప్రాణే జీవంతోపి వయం హతాః. ౨౨

టీక॥ వీరే= పరాక్రమవంతుండగు; తస్మిన్= ఆహనుమంతుండు; జీవతితు= జీవించియుండఁగామాత్రము; హతమపి= చంపఁబడినదైనను; బలం= సైన్యము; అహతం= చంపఁబడనిది. హనుమతి= హనుమంతుండు; ఉజ్ఝితప్రాణే= విడువఁబడినప్రాణములు గలవాఁడగుచుండఁగా; జీవంతోపి= బ్రతికియున్నవారమయినను; వయం= మనము; హతాః= చంపఁబడినవారమే.

వీరుండగు నాహనుమంతుండొక్కఁడుమాత్రము బ్రతికియుండిన నట్లయితే, ఈవానరసైన్యమంతయు హతమయినను, భయములేదు, బ్రతికియున్నట్లే; ఆహనుమంతుండొక్కఁడు హతుండైనచో, మనమందఱమును బ్రతికియున్నను జచ్చినవారలమే. అని, తాత్పర్యము.

ధృతే మారుతి స్తాత మారుతి ప్రతిమోయది
వైశ్వానర సమో వీర్యే జీవితాశా తతో భవేత్. ౨౩

టీక॥ తాత= నాయనా! మారుతప్రతిమః= వాయువుతోఁ బోల్చఁగలవాఁడును; వీర్యే= పరాక్రమమునందు; వైశ్వానరసమః= అగ్నిహోత్రునితోసమానుఁడునగు; మారుతిః= వాయుకుమారుండగుహనుమంతుండు; ధరతేయది= జీవించియుండునేని; తతః= అంతట; జీవితాశా= బ్రతుకునందాశ; భవేత్= కలుగును.

నాయనా! వాయువంటివాఁడును బరాక్రమంబుననగ్నిహోత్రునకుసరివచ్చువాఁడునగు వాయుపుత్రుండు హనుమంతుండు ప్రాణంబులతోనుండునేని, యంతట, మాకుబ్రతుకుపై, ఆశకలుగును. అని, జాంబవంతుండు, విభీషణునితోఁజెప్పెను. అని, తాత్పర్యము.

స ౫౮




తతో వృద్ధ ముపాగమ్య నియమేనా భ్యవాదయత్
గృహ్య జాంబవతః పాదౌ హనుమా న్మారుతాత్మజః. ౨౪

టీక॥ తతః=అంత ; మారుతాత్మజ= వాయుకుమారుండగు ; హనుమాన్=హనుమంతుండు; వృద్ధం= ముసలివాఁడగు జాంబవంతుని ; ఉపాగమ్య=సమీపించి;నియమేన= నియమము చేత; జాంబవతః=జాంబవంతునియొక్క ; పాదౌ=పాదములను;గృహ్య(గృహీత్వా)=పట్టుకొని ; అభ్యవాదయత్=నమస్కరించెను.

అంత, వాయుదేవుని కుమారుండగు హనుమంతుండు, వృద్ధుండగు జాంబవంతుని సమీపంబునకుఁబోయి ; శాస్త్రోక్తనియమంబున, వానిపాదంబులంబట్టుకొని,నమస్కరించెను.

అని, తాత్పర్యము.

శ్రుత్వా హనుమతో వాక్యం [illegible] వ్యథితేంద్రియాః
[illegible] మిదా [illegible] సన్నతే [illegible] ప్లవంగమాః. ౨౫

టీక॥ ప్లవంగమాః=భల్లూకశ్రే[illegible]
[illegible] హనుమతః=హనుమంతునియొక్క ; వాక్యం=మాట [illegible] [illegible] ; [illegible]=అప్లు ; వ్యథి[illegible] [illegible] [illegible]; [illegible] ; తే=[illegible] [illegible] ; సన్నతే=తలంచెను.

భల్లూకరాజుండగు జాంబవంతుండు,అప్లు, [illegible]ములచేఁబరిపీడితుండై యున్నను, హనుమంతుఁ కంఠస్వరవిని నంగానే, తానుబదజ్ఞాన్నమునొందిన [illegible]. అని, తాత్పర్యము.

తతో [illegible] [illegible] హనుమంతం స జాంబవాన్

టీక॥ తతః=అంత; మహాతేజా=అ [illegible] ; [illegible] ; సః=ఆ; జాంబవాన్=జాంబవంతుండు; హనుమంతం=హనుమంతునిఁగూర్చి; అబ్ర[illegible]=చెప్పెను.

అంత, మహాతేజుండగు నా జాంబవంతుండు, హనుమంతుంజూచి, యిట్లనచెప్పెను. అని, తాత్పర్యము.




ఆగచ్ఛ హరిశార్దూల వానరాం స్త్రాతు మర్హసి. ౨౮

టీక॥ హరిశార్దూల=వానరశ్రేష్ఠుఁడవగు హనుమంతుఁడా! ఆగచ్ఛ=రమ్ము. వానరాన్=వానరులను; త్రాతుం=రక్షించుటకు; అర్హసి=తగుదువు.

వానరోత్తముఁడవగు హనుమంతుఁడా! ఇట్లు రమ్ము; నీవిప్పుడు, ఈ వానరులనందఱి రక్షింపవలయును.

అని, తాత్పర్యము.

నాన్యో విక్రమ పర్యాప్త స్త్వమేషాం పరమస్సఖా

టీక॥ అన్యః=మఱియొకఁడు; న=లేఁడు. త్వం=నీవు; విక్రమపర్యాప్తః=పరాక్రమముచేతఁ జాలినవాఁడవు; ఏషాం=ఈవానరులకు; పరమః=ఉత్కృష్టుఁడవగు; సఖా=స్నేహితుఁడవు.

మఱియొకఁడెవ్వఁడును ఇప్పుడు వానరులరక్షింపఁజాలినవాఁడు లేఁడు; నీవు పరాక్రమంబునఁ బూర్ణుండవు; వీరలకుఁ జాలఁగావలసినవాఁడవు; కావున నీవె రక్షింపవలయును.

అని, తాత్పర్యము.

త్వత్పరాక్రమ కాలోఽయం నాన్యం పశ్యామి కంచన. ౨౯

టీక॥ అయం=ఇది; త్వత్పరాక్రమకాలః=నీపరాక్రమమునకుఁ గాలము. అన్యం=మఱియొకనిని. కంచన=ఎవ్వనినిఁ; నపశ్యామి=చూడను.

నీవు పరాక్రమంబుఁ జూపవలసినకాలము వచ్చినది; మఱియొకఁడెవ్వఁడును ఇట్టికాలమున ఇప్పుడు పరాక్రమించువాఁడు లేఁడు. అని, తాత్పర్యము.

ఋక్ష వానర వీరాణా మనీకాని ప్రహర్షయ
విశల్యౌ కురు చాప్యేతౌ సాదితౌ రామలక్ష్మణౌ. ౩౦

టీక॥ ఋక్షవానరవీరాణాం=భల్లూకవీరులయొక్కయు వానరవీరులయొక్కయు; అనీకాని=సైన్యములను; ప్రహర్షయ=సంతోషింపఁజేయు

ము. సాదితౌ=పీడితులగు; ఏతౌ=ఈ; రామలక్ష్మణౌచాపి= రామలక్ష్మణులనుగూడ; విశల్యౌ= బాధలేనివారలనుగా; కురు=చేయుము.

భల్లూక సైన్యములకును వానరసైన్యములకును సంతోషముగలుగఁజేయుము; మూర్ఛితులగు నీరామలక్ష్మణులనుగూడ, సుఖితులంగావింపుము.

అని, తాత్పర్యము.

గత్వా పరమ మధ్వాన ముపర్యుపరి సాగరమ్
హిమవంతం నగశ్రేష్ఠం హనుమన్ గంతుమర్హసి. ౨౯

టీక॥ హనుమన్=హనుమంతుఁడా! సాగరముపర్యుపరి = సముద్రమునకు మీఁదుమీఁదుగా; పరమం = అతిదీర్ఘమయిన; అధ్వానం=మార్గమును; గత్వా=పొంది; నగశ్రేష్ఠం= పర్వతశ్రేష్ఠమయిన; హిమవంతం = హిమవత్పర్వతమును; గంతుం=పొందుటకు; అర్హసి=తగుదువు.

హనుమంతుఁడా! నీవు సముద్రంబు మీఁదుగా, బహుదూరముపోయి, పర్వతోత్తమంబగు హిమవత్పర్వతంబునకుఁ బోవలయును.

అని, తాత్పర్యము.

తతః కాంచన మత్యుచ్చ మృషభం పర్వతోత్తమమ్
కైలాస శిఖరంచాపి ద్రక్ష్య స్యరినిషూదన. ౩౦

టీక॥ అరినిషూదన= శత్రువులఁజంపునట్టిహనుమంతుఁడా! తతః=అంత; కాంచనం=బంగారువికారమును; అత్యుచ్చం= మిక్కిలియెత్తయినదియునగు; ఋషభం=ఋషభమును; పర్వతోత్తమం=శిఖరశ్రేష్ఠమును; కైలాస శిఖరంచాపి=కైలాసశిఖరమును; ద్రక్ష్యసి= చూడఁగలవు.

శత్రువులవధించునట్టి హనుమంతుఁడా! అంత, నత్యుచ్చ, అత్యున్నతంబగు ఋషభమును కాంచన శిఖరంబును కైలాసశిఖరంబును జూడఁగలవు.

అని, తాత్పర్యము.

తయోః శిఖరయో ర్మధ్యే ప్రదీప్తమతుల ప్రభమ్

సర్వౌషధి యుతం వీర ద్రక్ష్య స్యోషధిపర్వతమ్. ౩౧

టీక॥ వీర = పరాక్రమశాలివగుహనుమంతుఁడా! తయోః = ఆ ; శిఖరయోః = శిఖరముల యొక్క ; మధ్యే = నడుమునందు ; ప్రదీప్తం = ప్రకాశించుచున్నదియు ; అతులప్రభం = సరిలేనికాంతిగలదియు ; సర్వౌషధియుతం = సమస్తమూలికలతోనుగూడినదియునగు ; ఓషధిపర్వతం = ఓషధిపర్వతమను శిఖరమును ; ద్రక్ష్యసి = చూడఁగలవు.

వీరుండవగు హనుమంతుఁడా! ఆశిఖరంబులరెంటినడుమను, దేదీప్యమానంబును అసదృశమయిన కాంతిగలదియునగు సమస్తౌషధులతోనుం గూడిన ఓషధిపర్వతంబను శిఖరంబును జూడఁగలవు. అని, తాత్పర్యము.

తస్య వానర శార్దూల చతస్రో మూర్ధ్ని సంభవాః
ద్రక్ష్య స్యోషధయో దీప్తా దీపయంత్యో దిశోదశ. ౩౨

టీక॥ వానరశార్దూల = వానరశ్రేష్ఠుఁడవగుహనుమంతుఁడా! తస్య = ఆయోషధిపర్వతముయొక్క ; మూర్ధ్ని = శిఖరమునందు ; సంభవాః = పుట్టినవియు ; దీప్తాః = ప్రకాశించుచున్నవియు ; దశ = పదియయిన ; దిశః = దిక్కులను ; దీపయంతః = ప్రకాశింపఁజేయుచున్నవియునగు ; చతస్రః = నాలుగయిన ; ఓషధయః = ఓషధులను ; ద్రక్ష్యసి = చూడఁగలవు.

వానరశ్రేష్ఠుఁడవగు హనుమంతుఁడా! ఆఓషధిపర్వతముయొక్క శిఖరంబునందుఁబుట్టినవియు, దేదీప్యమానంబులును దశదిశల వెలుఁగంజేయుచున్నవియునగు ; నాలుగుదివ్యౌషధులంజూడఁగలవు. అని, తాత్పర్యము.

మృతసంజీవనీం చైవ విశల్యకరణీ మపి
సావర్ణ్యకరణీం చైవ సంధాన కరణీం తథా. ౩౩
తా స్సర్వా హనుమ న్గృహ్య క్షిప్రమాగంతు మర్హసి

టీక॥ హనుమన్ = హనుమంతుఁడా! మృతసంజీవనీంచైవ = మృతసంజీవనిని (చచ్చినవానిబ్రతికించుదానిని) ; విశల్యకరణీమపి = విశల్యకరణిని (బాణములయొ

కళంగాయములులేనట్లుచేయుదానిని); సావర్ణ్యకరణీంచైవ= సావర్ణ్యకరణిని (మంచిరంగుగలుగునట్లుచేయుదానిని); తథా=అట్లు; సంధానకరణీం= సంధానకరణిని (తెగినయవయవముల నుమఱలనతికించువానిని); తాః= ఆ యోషధులను; సర్వాః=అన్నింటిని; గృహ్య(గృహీత్వా)=తీసికొని; క్షిప్రం= శీఘ్రముగా; ఆగంతుం=వచ్చుటకు; అర్హసి=తగుదువు.

హనుమంతుండా! విశల్యకరణి మృతసంజీవినిని సావర్ణ్యకరణిని సంధానకరణిని, ఈనాలుగోషధులందీసికొని, శీఘ్రముగా రమ్ము.

అని, తాత్పర్యము.

ఆశ్వాసయ హరీన్ప్రాణైర్యోజ్య గంధవహాత్మజ. ౩౪

టీక॥ గంధవహాత్మజ = వాయుపుత్రుండవగు హనుమంతుండా! హరీన్= వానరులను; ప్రాణైః=ప్రాణములతో; యోజ్య(యోజయిత్వా)=కూర్చి; ఆశ్వాసయ=ఊఱడింపుము.

వాయుపుత్రుండవగు హనుమంతుండా! వానరులమఱల బ్రతికించి, వారలకూఱటగల్గింపుము. అని, వానరులకు జాంబవంతుండు, హనుమంతునితోం జెప్పెను. అని, తాత్పర్యము.

శ్రుత్వా జాంబవతో వాక్యం హనుమాన్ హరిపుంగవః
ఆపూర్యత బలోద్ధర్షైస్తోయవేగైరివార్ణవః. ౩౫

టీక॥ హరిపుంగవః=వానరశ్రేష్ఠుండగు; హనుమాన్= హనుమంతుండు; జాంబవతః= జాంబవంతునియొక్క; వాక్యం=మాటను; శ్రుత్వా=విని; బలోద్ధర్షైః=బలాతిశయములచేత; తోయవేగైః=జలప్రవాహములచేత; అర్ణవఇవ=సముద్రమువలె; ఆపూర్యత=నిండినవాండయ్యెను,

వానరశ్రేష్ఠుండగు, హనుమంతుండు, జాంబవంతునిమాటనువినంగానే, జలప్రవాహములసముద్రముపొంగునట్లు, బలపరాక్రమములం బూనువాండయ్యెను. అని, తాత్పర్యము.

స పర్వత తటాగ్రస్థః పీడయన్ పర్వతోత్తమమ్

హనుమాన్ దృశ్యతే వీరో ద్వితీయ ఇవ పర్వతః. ౩౬

టీక॥ వీరః=పరాక్రమశాలియగు; సః=ఆ; హనుమాన్=హనుమంతుండు; పర్వతతటాగ్రస్థః= పర్వతము యొక్క నెత్తముకొనపైనున్నవాఁడై; పర్వతోత్తమం= పర్వతశ్రేష్ఠమును; పీడయన్=పీడించుచు; ద్వితీయః= రెండవదగు; పర్వతఇవ= పర్వతమువలె; దృశ్యతే=చూడఁబడెను.

పరాక్రమవంతుండగు నాహనుమంతుండు, పర్వతశిఖరంబుపైకెక్కి, పాదఘాతంబున నప్పర్వతోత్తమము నబీడించుచు, రెండవపర్వతంబువలెఁ జూపట్టెను. అని, తాత్పర్యము.

హరిపాదవినిర్భగ్నో విషసాద స పర్వతః
న శశాక తదాత్మానం సోఢుం భృశనిపీడితః. ౩౭

టీక॥ సః=ఆ; పర్వతః=కొండ; హరిపాదవినిర్భగ్నః=హనుమంతునిపాదముచేవిఱువఁబడినదై; విషసాద=భగ్నమయ్యెను. తదా=అప్పుడు; భృశనిపీడితః=మిక్కిలియుఁబీడింపఁబడినదై; ఆత్మానం=తన్ను; సోఢుం= సహించుటకు; నశశాక=చాలదయ్యె.

ఆపర్వతంబు, హనుమంతుని పాదంబులచేఁ ద్రొక్కఁబడినదై, మిక్కిలి యుఁబీడితంబై, హనుమంతునియార్భటమున కెంతమాత్రము నిలువఁజాలదయ్యె. అని, తాత్పర్యము.

తస్య పేతుర్నగా భూమౌ హరివేగాచ్చ జజ్వలుః
శృంగాణి చ వ్యశీర్యంత పీడితస్య హనూమతా. ౩౮

టీక॥ హరివేగాత్ = హనుమంతునివేగమువలన; తస్య= ఆపర్వతముయొక్క; నగాః=వృక్షములు; భూమౌ= నేలయందు; పేతుః=పడినవి. జజ్వలుశ్చ= మండినవియు. హనూమతా = హనుమంతునిచే; పీడితస్య = పీడింపఁబడిన యాపర్వతముయొక్క; శృంగాణిచ= శిఖరములును; వ్యశీర్యంత=రాలినవి.

హనుమంతునివేగంబున నాత్రికూటపర్వతశిఖరంబునందలి వృక్షంబులు,

నేలంబడి హనుమద్వేగజన్యమయినయగ్నిశేషమండినవి; హనుమత్పదపీడనంబునం జేసి, యప్పర్వతము యొక్కశిఖరములు, చూర్ణములయినవి.

అని, తాత్పర్యము.

తస్మిన్ సంపీడ్యమానే తు భగ్నద్రుమశిలాతలే

న శేకు ర్వానరా స్స్థాతుం ఘూర్ణమానే నగోత్తమే. ౩౯

టీక॥ సంపీడ్యమానే=మిక్కిలియుం బీడింపఁబడుచున్నదియు; భగ్నద్రుమశిలాతలే=విఱిగినవృక్షములును ఱాళ్లును గలదియు; ఘూర్ణమానే=వడఁకుచున్నదియునగు; తస్మిన్=ఆ; నగోత్తమే=పర్వతశ్రేష్ఠమందు; స్థాతుం=నిలుచుటకు; వానరాః=వానరులు; న శేకుః=చాలరైరి.

అట్లు, పీడింపఁబడుచు విఱిగినవృక్షంబులతోను శిలలతోను హనుమద్వేగంబునకు వడఁకుచున్న యాత్రికూటపర్వతంబుపై వానరులు నిలువఁజాలరైరి. అని, తాత్పర్యము.

సా ఘూర్ణితమహాద్వారా ప్రభగ్నగృహగోపురా

లంకా త్రాసాకులా రాత్రౌ ప్రనృత్తేవాభవత్తదా. ౪౦

టీక॥ తదా=అప్పుడు; రాత్రౌ=రాత్రియందు; ఘూర్ణితమహాద్వారా=చలించినపెద్దవాకిళ్లు గలదియు; ప్రభగ్నగృహగోపురా=విఱిగిన యిండ్లును పురద్వారములును గలదియు; త్రాసాకులా=భయముచేతఁ గలఁత నొందినదియునగు; సా=ఆ; లంకా=లంకాపురి; ప్రనృత్తేవ=అధికమైన నాట్యముగలదివలె; అభవత్=ఉండెను.

అప్పుడు రాత్రియందు, లంకాపురి, హనుమంతుని వేగంబునకు, జనులందఱు భయంబునొంద, మహాద్వారంబులు చలింప గృహంబులు గోపురంబులు విఱిగిపడ, నటనము చేసినట్లుండినది.

అని, తాత్పర్యము.

పృథివీధరసంకాశో నిపీడ్య ధరణీధరం

పృథివీం క్షోభయామాస సార్ణవాం మారుతాత్మజః. ౪౧

టీక॥ పృథివీధరసంకాశః = పర్వతముతో సమానుఁడైన; మారుతాత్మజః = వాయుకుమారుఁడగు హనుమంతుఁడు; ధరణీధరం = పర్వతమును; నిపీడ్య = పీడించి; సార్ణవాం = సముద్రములతోఁ గూడిన; పృథివీం = భూమిని; క్షోభయామాస = కలఁతపఱిచెను.

పర్వతాకారుండగు వాయుపుత్రుండు హనుమంతుఁడు, అట్లు త్రికూటపర్వతంబును పీడించి, సముద్రసహితంబుగా భూమియంతయుఁ జలనమునొందునట్లుగావించెను.

అని, తాత్పర్యము.

ఆరురోహ తదా తస్మాద్ధరిర్మలయపర్వతం
మేరుమందరసంకాశం నానాప్రస్రవణాకులం. ౪౨
నానాద్రుమలతాకీర్ణం వికాసికమలోత్పలం
సేవితం దేవగంధర్వైః షష్టియోజనముచ్ఛ్రితం. ౪౩
విద్యాధరైర్మునిగణైరప్సరోభిర్నిషేవితం
నానామృగగణాకీర్ణం బహుకందరశోభితం. ౪౪

టీక॥ తదా = అప్పుడు; హరిః = హనుమంతుఁడు; తస్మాత్ = ఆపర్వతమునుండి; మేరుమందరసంకాశం = మేరుపర్వతముతోను మందరపర్వతముతోను సమానమును; నానాప్రస్రవణాకులం = నానావిధములయిన సెలయేళ్లచే నిండినదియు; నానాద్రుమలతాకీర్ణం = నానావిధములయిన వృక్షములచేతను తీఁగలచేతను వ్యాపింపఁబడినదియు; వికాసికమలోత్పలం = వికసించిన తామరపూలును కలువలును గలదియు; దేవగంధర్వైః = దేవతలచేతను గంధర్వులచేతను; సేవితం = సేవింపఁబడినదియు; షష్టియోజనం = అఱువదియోజనములు; ఉచ్ఛ్రితం = ఉన్నతమయినదియు; విద్యాధరైః = విద్యాధరులచేతను; మునిగణైః = మునిసమూహములచేతను; అప్సరోభిః = అప్సరసలచేతను; నిషేవితం = సేవింపఁబడినదియు; నానామృగగణాకీర్ణం = నానావిధములయిన మృగస

మూహముల చేత వ్యాపింపఁ బడినదియు; బహుకందరశోభితం=పెక్కుగుహల చేతఁ బ్రకాశించుచున్నదియునగు; మలయపర్వతం=మలయపర్వతమును; ఆరురోహ=ఎక్కెను.

అంత, హనుమంతుండు, అప్పటనుండి, మేరుమందరసమానమును నానావిధములయిన శిలలచే నొప్పుచున్నదియు నానావిధవృక్షములచే నిండినదియు వికసించిన కమలంబులును కలువలును గలదియు దేవగంధర్వులచేతను విద్యాధరుల చేతను మహర్షుల చేతను అప్సరసల చేతను సేవింపఁబడినదియు అనేకయోజనంబుల యౌన్నత్యంబుగలదియు నానామృగసమూహములతో నొప్పుచున్నదియును పెక్కుగుహలుగలదియునగు, లంకామలయపర్వతమును నారోహించెను. అని, తాత్పర్యము.

సర్వానాగాయుతాం స్ఫీతాం యక్షగంధర్వకిన్నరాః
హనుమాన్మేఘసంకాశో వవృధే మారుతాత్మజః. ౪౫

టీ॥ తత్ర=అప్పుడు; మేఘసంకాశః=మేఘసమానుఁడగు; మారుతాత్మజః=వాయుపుత్రుఁడగు; హనుమాన్=హనుమంతుఁడు; యక్షగంధర్వకిన్నరాః=యక్షులను గంధర్వులను కిన్నరులను; సర్వాన్=అందఱను; అనల...=...లఁజేయుచు; వవృధే=వృద్ధిఁబొందెను.

అప్పుడు, మేఘసమానుండగు వాయుకుమారుండు హనుమంతుండు, యక్షులను గంధర్వులను కిన్నరులను భయంపడఁజేయుచు, పెరుగుచుండెను. అని, తాత్పర్యము.

...తు శైలం మహేంద్రం బడబాముఖవ న్మహత్
...కం సమాశ్రిత్య ...సముద్రం ...నాగ్. ౪౬

టీ॥ ... తత్ర=అహ... ; ...=...ముగనే; శైలం=...ముమ; అతిశ్చ=... బడబాముఖం=బడబానలముయొక్క ముఖమువంటిదైన; ... ...ముగు; ముఖం=నోటి; వివృత్య=తెఱచి; రాక్షసాన్=రాక్షసులను; గ్రాసమాన్=భయపడు

వారై ("ఇవ" అనునదివాక్యాలంకారార్థకము); ఉచ్చైః=గట్టిగా; ననాద=అఱచెను.

ఆహనుమంతుఁడు, పాదములచేఁ బర్వతమును ద్రొక్కుచు భయంకరం బగు బడబాముఖమువంటి నోరు దెఱచి, రాక్షసులనుభయపెట్టుటకై, గట్టిగానఱచెను. అని, తాత్పర్యము.

తస్య నానద్యమానస్య శ్రుత్వా నినద మద్భుతం
లంకాస్థా రాక్షసా స్సర్వే న శేకు స్స్పందితుం భయాత్. ౪౭

టీక॥లంకాస్థాః = లంకాపురియందున్న; రాక్షసాః=రాక్షసులు; సర్వే= అందఱు; నానద్యమానస్య= గట్టిగాన అఱచుచున్న; తస్య= ఆహనుమంతునియొక్క; అద్భుతం=ఆశ్చర్యకరమయిన; నినదం=ధ్వనిని; శ్రుత్వా=విని; భయాత్= భయమువలన; స్పందితుం= చలించుటకు; న శేకుః=చాలరైరి.

లంకయందలి రాక్షసులందఱు, అట్లు భీకరంబుగా గర్జించిన హనుమంతుని గర్జనను విని, భయంబున, ఇట్టటు కదలక, నిశ్చేష్టులయియుండిరి.

అని, తాత్పర్యము.

నమస్కృత్వాథ రామాయ మారుతి ర్భీమవిక్రమః
రాఘవార్థే పరం కర్మ సమైహత పరంతపః. ౪౮

టీక॥అథ=అంత; పరంతపః= శత్రువులఁదపింపఁజేయునట్టి; భీమవిక్రమః=భయంకరమయినపరాక్రమముగల; మారుతిః=హనుమంతుఁడు; రామాయ = రామునికొఱకు ; నమస్కృత్వా=నమస్కరించి; రాఘవార్థే= రామునికార్యమునిమిత్తమయి; పరం= గొప్పదగు; కర్మ=కార్యమును; సమైహత=కోరెను.

అంత, శత్రువులఁదపింపఁజేయువాఁడునుభయంకరపరాక్రముఁడునగు హనుమంతుండు, రామునకు నమస్కరించి, రామకార్యార్థము, ఇతరులకుసాధ్యముకానికార్యమును జేయఁగోరెను. అని, తాత్పర్యము.

స పుచ్ఛ ముద్యమ్య భుజంగ కల్పమ్

వినమ్య పృష్ఠం శ్రవణే నికుంచ్య
వివృత్య వక్త్రం బడబాముఖాభ
మాపుప్లువే వ్యోమని చండ వేగః. ౪౯

టీ॥ చండవేగః=భయంకరమయిన వేగముగల; సః=ఆహనుమంతుఁడు; భుజంగకల్పం=సర్పముతో సమానమయిన; పుచ్ఛం=తోఁకను; ఉద్యమ్య=ఎత్తి; పృష్ఠం=వీఁపును; వినమ్య=వంచి; శ్రవణే=చెవులను; నికుంచ్య=ముడుచుకొని; బడబాముఖాభం=బడబానలముయొక్క నోరువలెఁ బ్రకాశించుచున్న; వక్త్రం=నోటిని; వివృత్య=తెఱచి; వ్యోమని=ఆకాశమునందు; ఆపుప్లువే=ఎగిరెను.

భయంకరవేగుండగు నాహనుమంతుండు, సర్పమువంటి తోఁకనెత్తి, వీఁపు వంచి, చెవులను ముడుచుకొని, బడబాముఖమువంటి నోరు తెఱచి, యాకాశంబున కెగిరెను.

అని, తాత్పర్యము.

స వృక్షషండాం స్తరసా జహార
శైలాన్ శిలాః ప్రాకృత వానరాంశ్చ
బాహూరువేగోద్ధతసంప్రణున్నా
స్తే క్షీణ వేగా స్సహసా నిపేతుః. ౫౦

టీ॥ సః=ఆహనుమంతుఁడు; తరసా=వేగముచేత; వృక్షషండాన్=వృక్షసమూహములను; శైలాన్=పర్వతములను; శిలాః = రాలను ; ప్రాకృతవానరాంశ్చ=అల్పవానరులను; జహార=ఈడ్చుకొనిపోయెను. బాహూరువేగోద్ధత సంప్రణున్నాః=బాహువులయొక్కయు తొడలయొక్కయు వేగముచేత ఎగురఁగొట్టఁబడిన వారలును దూరము ఈడ్చుకొని పోఁబడినవియును; తే=ఆవానరాదులు; క్షీణవేగాః=నశించిన వేగముగలవారై; సలిలే=జలమునందు; నిపేతుః=పడినవి.

ఆహనుమంతుని బాహువులయొక్కయు తొడలయొక్కయు వేగంబుచే వృక్షసమూహంబులుపర్వతంబులును

ఘ్లుత్సుద్రులగువానరులు, ఆకర్షింపఁబడిబహుదూరముపోయియంతటనప్ప వేగంబులయిపడినవి. అని, తాత్పర్యము.

స తౌ ప్రసార్యోరగభోగకల్పౌ
భుజౌ భుజంగారినికాశవీర్యః
జగామ మేరుం నగరాజమగ్ర్యం
దిశః ప్రకర్షన్నివ వాయుసూనుః. ౫౧

టీక॥ భుజంగారినికాశవీర్యః=గరుత్మంతునితోసమానమయిన పరాక్రమముగల; సః=ఆ; వాయుసూనుః=వాయుకుమారుఁడైనహనుమంతుఁడు; ఉరగభోగకల్పౌ=సర్పశరీరములతోసమానములయిన; తౌ=ఆ; భుజౌ=చేతులను; ప్రసార్య=చాఁచి; దిశః=దిక్కులను; ప్రకర్షన్నివ=ఆకర్షించువాఁడువలె; మేరుం=మేరుపర్వతసమానమయిన; అగ్ర్యం=శ్రేష్ఠమయిన; నగరాజం=పర్వతరాజమగుహిమవత్పర్వతమునుగూర్చి; జగామ=పోయెను.

గరుత్మంతునితో సమానమయినపరాక్రమముగల వాయుపుత్రుఁడగుహనుమంతుఁడు, భుజంగభోగసదృశములయినబాహువులుసాఁచి, దిక్కులనాకర్షించువాఁడువలెఁజూపట్టుచు, నుత్తమంబగుమేరుసమానమయినహిమవత్పర్వతంబునకుఁబోయెను.

అని, తాత్పర్యము.

స సాగరం ఘూర్ణితవీచిమాలం
తదా భృశం భ్రామితసర్వసత్త్వం
సమీక్షమాణ స్సహసా జగామ
చక్రం యథా విష్ణుకరాగ్రముక్తమ్. ౫౨

టీక॥ సః=ఆహనుమంతుఁడు; తదా=అప్పుడు; ఘూర్ణితవీచిమాలం=కలఁతనొందునట్లుచేయఁబడినదియు; భృశం=మిక్కిలియు; భ్రామితసర్వసత్త్వం=తిరుగుడునొందింపఁబడినసమస్తజంతువులుగలదియునగు; సాగరం=సముద్రమును; సమీక్షమాణః=చూచుచు; విష్ణుకరాగ్రముక్తం=విష్ణుదేవుని




హస్తము యొక్కఁ—కొనచేవిడువఁబడిన; చక్రంయథా = చక్రమువలె; సహసా=వేగమున; జగామ=పోయెను.

ఆహనుమంతుఁడు, అప్పుడు కలంగి నయలలుగలదియు మిక్కిలియుఁ దిరుగుడునొందిన సమస్తజంతువులు గలదియగు సముద్రముంజూచుచు విష్ణుకృతహస్తముచేఁ బ్రయోగింపఁబడిన సుదర్శనంబుపగిది నతివేగంబునంబోయెను. అని, తాత్పర్యము.

స పర్వతాన్ వృక్షగణాన్ సరాంసి
నదీ స్తటాకాని పురోత్తమాని
స్ఫీతాన్ జనాంతా నపి సంప్రపశ్య
జగామ వేగా త్పితృతుల్యవేగః. ౫౩

టీ॥ పితృతుల్యవేగః= తండ్రితోసమానమయినవేగముగల; సః=ఆహనుమంతుఁడు; పర్వతాన్ = కొండలను; వృక్షగణాన్=వృక్షసమూహములను; సరాంసి=సరస్సులను; నదీః=నదులను; తటాకాః=చెఱువులను; పురోత్తమాని=పట్టణశ్రేష్ఠములను; స్ఫీతాన్=సమృద్ధములగు; జనాంతాన్ అపి=గ్రామములను; సంప్రపశ్య=చూచి; వేగాత్=వేగముచలన; జగామ=పోయెను.

వేగంబున తండ్రియగు వాయువుతో సమానుఁడగు హనుమంతుఁడు, పర్వతంబులను వనంబులను సరస్సులను నదులను చెఱువులను బట్టణంబులను సమృద్ధంబులగు జనపదంబులనుం జూచుచు, వేగంబునం బోయెను.

అని, తాత్పర్యము.

ఆదిత్య పథ మాశ్రిత్య జగామ స గతక్లమః
హనుమాం స్త్వరితో వీరః పితృతుల్య పరాక్రమః. ౫౪

టీ॥ వీరః=పరాక్రమశాలియు; పితృతుల్యపరాక్రమః=తండ్రితోసమానమయిన పరాక్రమము గలవాఁడునగు; సః=ఆ; హనుమాన్ = హనుమంతుండు; ఆదిత్యపథం=ఆకాశమును; ఆశ్రిత్య=ఆశ్రయించి; గతక్లమః=పోయిన శ్రమముగలవాఁడై; త్వరితః=వేగముగలవాఁడై; జగామ=పోయెను.




పరాక్రమవంతుండును, బలాత్రిమంబునం దంత్రికి సరివచ్చువాఁడునగు నాహనుమంతుండు, ఆకాశంబున నెంత మాత్రము శ్రమములేక, యతివేగంబునం బోయెను. అని, తాత్పర్యము.

జవేన మహతా యుక్తో మారుతిర్మారుతో యథా
జగామ హరిశార్దూలో దిశశ్శబ్దేన పూరయన్. ౫౫

టీ॥ హరిశార్దూలః = వానరశ్రేష్ఠుఁడగు; మారుతిః = హనుమంతుడు; మారుతో యథా = వాయువువలె; మహతా = అధికమయిన; జవేన = వేగముతో; యుక్తః = కూడినవాఁడై; దిశః = దిక్కులను; శబ్దేన = ధ్వనిచేత; పూరయన్ = నిండించుచు; జగామ = పోయెను.

వానరోత్తముఁడగు హనుమంతుండు, వాయువుంబోలె, మహావేగంబున, దిక్కులన్నియు శబ్దంబునం బూరించుచుం బోయెను.

అని, తాత్పర్యము.

స్మరన్ జాంబవతో వాక్యం మారుతిర్వాతరంహసా
దదర్శ సహసా చాపి హిమవంతం మహాకపిః. ౫౬

టీ॥ మారుతిః = వాయుపుత్రుండగు; మహాకపిః = హనుమంతుఁడు; వాతరంహసా = వాయువుయొక్క వేగమువంటివేగముతో; గచ్ఛన్ (అధ్యాహృతము) = పోవుచు; జాంబవతః = జాంబవంతుని యొక్క; వాక్యం = మాటను; స్మరన్ = తలంచుచు; సహసాచాపి = వేగమునను; హిమవంతం = హిమవత్పర్వతమును; దదర్శ = చూచెను.

వాయుకుమారుండగు హనుమంతుండు, జాంబవంతునిమాటనుమఱువక, వాయువేగంబునం బోవుచు, హిమవత్పర్వతంబుఁ జూచెను.

అని, తాత్పర్యము.

నానాప్రస్రవణోపేతం బహుకందరనిర్ఝరమ్

శ్వేతాభ్రచయ సంకాశై శ్శిఖరై శ్చారు దర్శనైః ౨౭
శోభితం వివిధై ర్వృక్షై రగమ త్పర్వతోత్తమమ్

టీక॥ సః(అధ్యాహృతము)=ఆహనుమంతుఁడు ; నానాప్రస్రవణోపేతం=నానావిధములయిన సెలయేళ్లతోఁ గూడినదియు;బహుకందరనిర్ఝరం=పెక్కుగుహలును నదులును గలదియు; శ్వేతాభ్రచయసంకాశైః= తెల్లని మేఘములసమూహములతో సమానములును; చారుదర్శనైః = సుందరమయిన చూపుగలవియునగు; శిఖరైః=శృంగములచేతను; వివిధైః=నానావిధములయిన; వృక్షైః = చెట్లచేతను; శోభితం=ప్రకాశించుచున్నదియునగు;పర్వతోత్తమం=పర్వతశ్రేష్ఠమయినహిమవత్పర్వతమును;అగమత్=పొందెను.

ఆహనుమంతుఁడు , నానావిధములయిన ప్రస్రవణంబులతోఁ గూడినదియుఁ బెక్కుగుహలతోను నదులతోను నొప్పుచున్నదియు తెల్లని శిఖరమ్మేఘసమానంబులగు సుందరములయిన శిఖరములతోను నానావిధవృక్షంబులతో నెంతయుఁ బ్రకాశించుచున్నదియునగు హిమవత్పర్వతముఁ జేరెను.అని, తాత్పర్యము.

సతం సమాసాద్య మహానగేంద్ర
మతి ప్రవృద్ధోత్తమ ఘోరశృంగమ్. ౨౮
దదర్శ పుణ్యాని మహాశ్రమాణి
సురర్షి సంఘోత్తమ సేవితాని

టీక॥సః=ఆహనుమంతుఁడు ; అతిప్రవృద్ధోత్తమఘోరశృంగం = మిక్కిలియు వృద్ధిఁబొందిన యుత్తమము లయిన భయంకరములయిన శిఖరములుగల;తం=ఆ;మహానగేంద్రం = గొప్పదగు పర్వతరాజమయిన హిమవత్పర్వతమును;సమాసాద్య=పొంది, పుణ్యాని=పవిత్రములను ; సురర్షిసంఘోత్తమసేవితాని= దేవతలయొక్కయు ఋషులయొక్కయు సమూహములోను శ్రేష్ఠులగువారిచే సేవింపఁబడినవియునగు;మహాశ్రమాణి = గొప్పయాశ్రమములను;దదర్శ = చూచెను.

ఆహనుమంతుఁడు, అత్యున్నతములును భయంకరములునగు నుత్తమశిఖరములతో నొప్పుచున్నయా హిమవత్ప

వతముఁజేరి, యందు దేవతలచేతను మహాఋషులచేతను సేవింపఁబడుచుండు పవిత్రములగు నాశ్రమములం జూచెను. అని, తాత్పర్యము.

స బ్రహ్మకోశం రజతాలయంచ
శక్రాలయం రుద్ర శరప్రమోక్షమ్. ౫౯
హయాననం బ్రహ్మశిరశ్చ దీప్తం
దదర్శ వైవస్వత కింకరాంశ్చ

టీక॥ సః=ఆహనుమంతుఁడు; బ్రహ్మకోశం=బ్రహ్మదేవునిగృహమును; రజతాలయంచ=కైలాసమును; శక్రాలయం=ఇంద్రునిస్థానమును; రుద్రశరప్రమోక్షం=రుద్రునిబాణములు విడువఁబడినస్థానమును; హయాననం= హయగ్రీవస్థానమును; దీప్తం = ప్రకాశించుచున్న; బ్రహ్మశిరశ్చ= బ్రహ్మకపాలమును; వైవస్వతకింకరాంశ్చ=యముని కింకరులను; దదర్శ=చూచెను.

ఆహనుమంతుండు, బ్రహ్మకోశంబను క్షేత్రమును కైలాసపర్వతమును దేవేంద్రుండు తపస్సుగావించిన స్థలమును రుద్రబాణమోక్షస్థానమును హయగ్రీవ క్షేత్రమును బ్రహ్మకపాలమును యమకింకరులు విశ్రమార్థము నిలిచినస్థలమును, సందర్శించెను.

అని, తాత్పర్యము.

వజ్రాలయం వైశ్రవణాలయంచ
సూర్యప్రభం సూర్య నిబంధనంచ. ౬౦
బ్రహ్మాసనం శంకర కార్ముకంచ
దదర్శనాభించ వసుంధరాయాః

టీక॥ సః(అధ్యాహృతము)= ఆహనుమంతుఁడు; వజ్రాలయం=వజ్రస్థానమును; సూర్యప్రభం= సూర్యునియొక్క-కాంతివంటికాంతిగల; వైశ్రవణాలయంచ=కుబేరునిస్థానమును; సూర్యనిబంధనంచ= సూర్యనిబంధనస్థానమును; బ్రహ్మాసనం=బ్రహ్మాసనమును; శంకరకార్ముకంచ= శివధనుస్థానమును;

వసుంధరాయాః=భూమియొక్క; నాభిం చ=నాభిని; దదర్శ=చూచెను.

ఆహనుమంతుండు, ఇంద్రునకు బ్రహ్మ శివుంము బ్రహ్మ వొసంగిన స్థానంబును సూర్యప్రకాశంబగు కుబేరస్థానంబును సూర్యనిబంధనక్షేత్రమును బ్రహ్మాసనంబును శివధనుః క్షేత్రంబును, భూమినుండి పాతాళప్రవేశరంధ్రంబును జూచెను. అని, తాత్పర్యము.

కైలాసమగ్ర్యం హిమవచ్ఛిలాం చ
తథర్షభం కాంచనశైలమగ్ర్యం ॥ ౨౯ ॥
సందీప్తసర్వౌషధిసంప్రదీప్తం
దదర్శ సర్వౌషధిపర్వతేంద్రమ్

టీ॥ సః(అధ్యాహృతము)= ఆహనుమంతుడు; అగ్ర్యం=శ్రేష్ఠమయిన; కైలాసం=కైలాసపర్వతమును; హిమవచ్ఛిలాం చ = హిమవచ్ఛిలయను శిలను; తథా=అట్లు; ఋషభం=ఋషభపర్వతమును; అగ్ర్యం= శ్రేష్ఠమయిన; కాంచనశైలం = కాంచనశిఖరమును; సందీప్తసర్వౌషధిసంప్రదీప్తం=ప్రకాశించుచున్నసమస్తమయినఓషధులచే తం ప్రకాశించుచున్నట్టి; సర్వౌషధిపర్వతేంద్రం= సమస్తౌషధులుగలపర్వతశ్రేష్ఠమును; దదర్శ=చూచెను.

ఆహనుమంతుడు, ఉత్తమంబగు కైలాసపర్వతంబును హిమవచ్ఛిలను ఋషభపర్వతంబును కాంచనశృంగంబును రాత్రులవెలుంగుచుండు సమస్తౌషధులతోనొప్పుచున్నట్టి సర్వౌషధిపర్వతంబును జూచెను. అని, తాత్పర్యము.

స తం సమీక్ష్యానలరశ్మిదీప్తం
విసిస్మియే వాసవదూతసూనుః ॥ ౩౦ ॥
ఆప్లుత్య తం చౌషధిపర్వతేంద్రం
తత్రౌషధీనాం విచయం చకార

టీ॥ వాసవదూతసూనుః= ఇంద్రునిమూలమున వాయువుయొక్క కుమారుడగుచు; సః= ఆహనుమంతుడు; అనలరశ్మిదీప్తం = అగ్నియొక్కకాంతి

వలెఁబ్రకాశించుచున్న ; తం= ఆస | ర=చేసెను.
వౌషధిపర్వతమును;సమీక్ష్య= చూ
చి;విసిష్మియే = ఆశ్చర్యమునొందెను.
తం=ఆ;ఓషధిపర్వతేంద్రం= ఓషధిప
ర్వతమును;ఆవృత్య చ=తిరిగియు ; త
త్ర=అచ్చట;ఓషధీనాం = మూలికల
యొక్క;విచయం=వెదకుటను ; చకా

వాయుపుత్రుఁడగు హనుమంతుండు, అగ్నిహోత్రమువలె నోషధులచే వెలుఁగుచున్న యయ్యోషధీ పర్వతంబును జూచి యాశ్చర్యంబు నొంది, యాపర్వత రాజంబంతయుఁ దిరిగి, యోషధులవెదకెను. అని, తాత్పర్యము.

స యోజన సహస్రాణి సమతీత్య మహాకపిః. ౬౩
దివ్యౌషధి ధరం శైలం వ్యచర న్మారుతాత్మజః

టీక॥మారుతాత్మజః = వాయుకు మారుఁడైన;సః=ఆ;మహాకపిః = హనుమంతుఁడు ; యోజనసహస్రాణి= యోజనములవేలను; సమతీత్య = అతిక్రమించి;దివ్యౌషధిధరం = దివ్యములయిన యోషధులనుధరించునట్టి ; శైలం=పర్వతమును, పర్వతమునందను టః;వ్యచరత్ =తిరిగెను.

వాయుకుమారుండగునాహనుమంతుండు, అట్లు, పెక్కువేలయోజనంబు లతిక్రమించి పోయి, దివ్యౌషధులుగల పర్వతంబుఁజేరి,యచ్చట నోషధులవెదకుచుండిరిగెను.అని, తాత్పర్యము.

మహౌషధ్య స్తత స్సర్వా స్తస్మిన్ పర్వత సత్తమే. ౬౪
విజ్ఞాయార్థిన మాయాంతం తతో జగ్ము రదర్శనమ్

టీక॥తతః=అంత;తస్మిన్=ఆ ; పర్వతసత్తమే= పర్వతశ్రేష్ఠమునందు; మహౌషధ్యః=దివ్యౌషధులు;సర్వాః= అన్నియు;ఆయాంతం=వచ్చుచున్న; అర్థినం=కోరినవానిని;విజ్ఞాయ= తెలిసి; తతః=అంత;అదర్శనం=మఱుఁగుపాటును;జగ్ముః=పొందినవి.

అంత, ఆపర్వతోత్తమము నందుండు దివ్యౌషధులు,తమ్ముఁదీసికొనిపోవుటకై హనుమంతుండువచ్చినాఁడని యెఱింగి,యంతర్ధానంబునొందినవి. అని, తాత్పర్యము.

స తా మహాత్మా హనుమా నపశ్యన్
చుకోప కోపాచ్చ భృశం ననాద. ౬౫
అమృష్యమాణోఽగ్ని నికాశచక్షు
ర్మహీధరేంద్రం త మువాచ వాక్యమ్

టీక॥ మహాత్మా = అధికమయినపరాక్రమముగల; సః=ఆ; హనుమాన్ = హనుమంతుఁడు; తాః=ఆయోషధులను; అపశ్యన్=చూచుచు; చుకోప=కోపించెను. కోపాచ్చ=కోపమువలనను; భృశం=మిక్కిలియు; ననాద=అఱచెను. అమృష్యమాణః=ఓర్వనివాఁడై; అగ్నినికాశచక్షుః=అగ్నిసమానములయినకన్నులుగలవాఁడై; తం=ఆ; మహీధరేంద్రం = పర్వతశ్రేష్ఠమునుగూర్చి; వాక్యం=మాటను; ఉవాచ=చెప్పెను.

మహాత్ముఁడగు నాహనుమంతుండు, ఆయోషధులు అగపడకపోవుటవలనఁ గోపించి కోపంబునఁ బెద్దఱంకె వేసి, కన్నుల నిప్పులు దనముగదుర, పర్వతశ్రేష్ఠంబగు నయ్యోషధిపర్వతమును జూచి, యిట్లని చెప్పెను.

అని, తాత్పర్యము.

కి మేత దేవం సువినిశ్చితం తే
యద్రాఘవే నాసి కృతానుకంపః. ౬౬
పశ్యాద్య మద్బాహు బలాభిభూతో
వికీర్ణ మాత్మాన మథో నగేంద్ర

టీక. నగేంద్ర= ఓషధిపర్వతమా; రాఘవే=రామునియందు; కృతానుకంపః=చేయఁబడినదయగలవాఁడవు; నాసి(ఇతి)యత్= కావననది యేదిగలదో; ఏతత్=ఇది; ఏవం=ఇట్లు; తే=నీకు; సువినిశ్చితంకిం=చక్కఁగానిశ్చయింపఁబడినదాయేమి? అథో=ఇంక; అద్య=ఇప్పుడు; మద్బాహుబలాభిభూతః=నాబాహువులబలముచేఁజయింపఁబడినవాఁడవై; వికీర్ణం = చూర్ణమయిన; ఆత్మానం=నిన్ను; పశ్య=చూడుము.

ఓషధిపర్వతమా! నీవు, ఇట్లు, రామునియందుఁగూడ దయలేకున్నావే! ఇదేనిశ్చయమా యేమి? అట్లయిన, బాహుబలమున నిన్నుఁ బెల్లగించి చూర్ణము

గావించెదను జూడుము. అని, హనుమంతుండు ఓషధిపర్వతములోఁ జెప్పెను. అని, తాత్పర్యము.

స తస్య శృంగం సనగం సనాగం
స కాంచనం ధాతు సహస్రజుష్టమ్. ౬౭
వికీర్ణ కూటం జ్వలితాగ్రసానుం
ప్రగృహ్య వేగా త్సహసో న్మమాథ

టీక॥ సః = ఆహనుమంతుఁడు; తస్య = ఆయోషధిపర్వతముయొక్క; సనగం = వృక్షములతోఁగూడినదియు; సనాగం = ఏనుఁగులతోఁగూడినదియు; సకాంచనం = బంగారముతోఁగూడినదియు; ధాతుసహస్రజుష్టం = గైరికధాతువులవేలతోఁగూడినదియు; వికీర్ణకూటం = పగిలినశిఖరములుగలదియు; జ్వలితాగ్రసానుం = వెలుంగుచున్నపైనెత్తములుగలదియునగు; శృంగం = శిఖరమును; ప్రగృహ్య = పట్టుకొని; వేగాత్ = వేగమువలన; సహసా = శీఘ్రమున; ఉన్మమాథ = పెల్లగించెను.

ఆహనుమంతుం, డంత, వృక్షంబులతోను ఏనుంగులతోను గూడినదియు, బంగారుగనులతోఁగూడినదియు నానావిధములయిన గైరికధాతువులతోనొప్పుచున్నదియు గైరికధాతువులచేఁ దేజరిల్లుచున్నపైనెత్తములుగలదియునగు నప్పర్వతశిఖరంబును, వేగంబునకుఁగాన్పించుకొన్నితాళ్లు పగులం, బట్టి పెల్లగించెను. అని, తాత్పర్యము.

స తం సముత్పాట్య ఖ ముత్పపాత
విత్రాస్య లోకా న్ససురా సురేంద్రాన్. ౬౮
సంస్తూయ మానః ఖచరై రనేకై
ర్జగామ వేగా ద్గరుడోగ్ర వేగః

టీక॥ సః = ఆహనుమంతుఁడు; తం = ఆపర్వతమును; సముత్పాట్య = పెల్లగించి; ససురాసురేంద్రాన్ = దేవతలతోను అసురులతోను ఇంద్రునితోనుగూడిన; లోకాన్ = లోకంబులను; విత్రాస్య = పెల్లగించి; ఖం = ఆకాశమునుగూ

చి॥ ఉత్పపాత=ఎగిరెను. గరుడోగ్రవేగః=గరుత్మంతునివలె భయంకరమయినవేగముగలహనుమంతుఁడు; అనేకైః=పెక్కెండ్రయిన; ఖచరైః= దేవతలచేత; సంస్తూయమానః = పొగడఁబడుచు; వేగాత్=వేగమువలన; జగామ=పోయెను.

ఆహనుమంతుండు, దేవతలతోను అసురులతోను దేవేంద్రునితోను సమస్తలోకంబులునుభయపడ, అప్పర్వతశిఖరమునుపెల్లగించి, గరుత్మంతుండుంబోలె భయంకరవేగుండై, దేవతలందఱచేపొగడఁబడుచు, వేగంబునంబోయెను. అని, తాత్పర్యము.

స భాస్కరాధ్వాన మనుప్రపన్న
స్తం భాస్కరాభం శిఖరం ప్రగృహ్య। ౬౫
బభౌ తదా భాస్కర సన్నికాశో
రవే స్సమీపే ప్రతిభాస్కరాభః

టీక॥ తదా=అప్పుడు; భాస్కర సన్నికాశః=సూర్యునితోసమానుఁడైన; సః=ఆహనుమంతుఁడు; భాస్కరాధ్వానం = ఆకాశమును; అనుప్రపన్నః=పొందినవాఁడై; భాస్కరాభం=సూర్యునివలెఁ బ్రకాశించుచున్న ; తం=ఆ; శిఖరం=శిఖరమును; ప్రగృహ్య=తీసికొని; రవేః=సూర్యునియొక్క; సమీపే=సమీపమునందు ; ప్రతిభాస్కరాభః=రెండవసూర్యునివలెఁబ్రకాశించుచున్నవాఁడై; బభౌ=ప్రకాశించెను.

అప్పుడు, సూర్యసమానుండగు నాహనుమంతుండు, సూర్యప్రభఁబగు నాశిఖరంబుగ్రహించి యాకాశమునొంది, సూర్యసమీపంబున , రెండవసూర్యుని భంగిఁబ్రకాశించెను.

అని, తాత్పర్యము.

స తేన శైలేన భృశం రరాజ
శైలోపమో గంధవహాత్మజస్తు। ౬౬
సహస్రధారేణ సపావకేన
చక్రేణ ఖే విష్ణురి వార్పితేన

టీక॥ శైలోపమః = పర్వతముతో బోలికగల; గంధవహాత్మజః = వాయుకుమారుఁడయిన; ("హి" అనునది పాదపూరణార్థము) సః = ఆహనుమంతుఁడు; తేన = ఆ, శైలేన = పర్వతముచేత; సహస్రధారేణ = వేయియంచులుగలదియు; సపావకేన = అగ్నితోఁగూడినదియు; అర్పితేన = పట్టఁబడినదియునగు; చక్రేణ = సుదర్శనముచేత; విష్ణురివ = విష్ణుదేవుఁడువలె; భృశం = మిక్కిలియు; రరాజ = ప్రకాశించెను.

పర్వతాకారుఁడగు వాయుపుత్రుఁడైన హనుమంతుఁడు, ఆపర్వతంబుచేఁబట్టియుండుటవలన, సహస్రధారంబును అగ్నిజ్వాలలతోఁ గూడినదియునగు సుదర్శనంబుచేతధరించియుండు మహావిష్ణువువలె, నెంతయుఁబ్రకాశించెను. అని, తాత్పర్యము.

తం వానరాః ప్రేక్ష్య వినేదురుచ్చైః
స హి తానపి ప్రేక్ష్య మహా ననాద. ౭౧
తేషాం సముద్ఘుష్టరవం నిశమ్య
లంకాలయా భీమతరం వినేదుః

టీక॥ వానరాః = వానరులు; తం = ఆహనుమంతుని; ప్రేక్ష్య = చూచి; ఉచ్చైః = గట్టిగ; వినేదుః = అఱచిరి. సః = ఆహనుమంతుఁడును; తాన్ = ఆవానరులను; ప్రేక్ష్య = చూచి; మహా = సంతోషముచేత; ననాద = అఱచెను. లంకాలయాః = లంకానివాసులగు రాక్షసులు; తేషాం = ఆహనుమద్వానరులయొక్క; భీమతరం = మిక్కిలియు భయంకరమయిన; సముద్ఘుష్టరవం = గర్జనధ్వనిని; నిశమ్య = విని; వినేదుః = అఱచిరి.

వానరులు, ఆహనుమంతుండు పర్వతశిఖరంబుగొనివచ్చుటంజూచి, సంతోషంబున గర్జించిరి; ఆహనుమంతుండును, వానరులంజూచి, తనకార్యసిద్ధిఁ దెలుపుచు. సంతోషంబున గర్జించెను; అతిభయంకరంబగువారల గర్జనధ్వనులను విని, లంకానివాసులగు రాక్షసులు భయంబున నఱచిరి. అని, తాత్పర్యము.

తతో మహాత్మా నిపపాత తస్మిన్

శైలోత్తమే వానరసైన్యమధ్యే. ౭౨
హర్యుత్తమేభ్యశ్శిరసాభివాద్య
విభీషణం తత్ర స సస్వజేచ

టీక॥ తతః = అంత; మహాత్మా = అధికమైన ప్రభావముగల; సః = ఆహనుమంతుఁడు; తస్మిన్ = ఆ; శైలోత్తమే = పర్వతశ్రేష్ఠమైన త్రికూటమునందు; వానరసైన్యమధ్యే = వానరసైన్యమునడుమ; నిపపాత = వ్రాలెను. తతః = ఆవానరసేనయందు; హర్యుత్తమేభ్యః = వానరోత్తములకొఱకు; శిరసా = తలచేత; అభివాద్య = నమస్కరించి; విభీషణం = విభీషణుని; సస్వజే = కౌఁగిలించుకొనెను.

అంత, మహాప్రభావుఁడగు హనుమంతుఁడు, ఆత్రికూటపర్వతంబున వానరసేనామధ్యంబున, ఓషధిపర్వతసహితంబుగా వ్రాలి, ఆవానరసేనయందు, వానరోత్తములకు సాష్టాంగముగ నమస్కరించి, విభీషణునిఁ గౌఁగిలించుకొనెను. అని, తాత్పర్యము.

తావప్యుభౌ మానుషరాజపుత్రౌ
తం గంధ మాఘ్రాయ మహౌషధీనామ్. ౭౩
బభూవతు స్తత్ర తదా విశల్యా
వుత్తస్థు రన్యేచ హరిప్రవీరాః

టీ॥ తత్ర = అచ్చట; తదా = అప్పుడు; తౌ = ఆ; మానుషరాజపుత్రౌ = రామలక్ష్మణులు; ఉభౌ = ఇద్దఱును; మహౌషధీనాం = గొప్పమూలికలయొక్క; తం = ఆ; గంధం = వాసనను; ఆఘ్రాయ = మూర్కొని; విశల్యౌ = బాణముల బాధలేనివారలు; బభూవతుః = అయిరి. అన్యే = ఇతరులైన; హరిప్రవీరాః = వానరవీరులును; ఉత్తస్థుః = లేచిరి.

అచ్చటనప్పుడు, ఆరామలక్ష్మణులిద్దఱును, ఆదివ్యౌషధుల గంధము నాఘ్రాణించి, బాణబాధవిడిచి, సుఖితులైరి; మఱియును వానరవీరులును, ఆగంధమును మూర్కొన్నమాత్రమున, సుఖితులై లేచిరి. అని, తాత్పర్యము.

సర్వే విశల్యా విరుజః క్షణేన
హరిప్రవీరా నిహతాశ్చ యేస్యుః. ౭౪
గంధేన తాసాం ప్రవరౌషధీనాం
సుప్తా నిశాంతేష్వివ సంప్రబుద్ధాః

టీక॥ యే=ఏ; హరిప్రవీరాః=వానరవీరులు; నిహతాః=వధింపఁబడినవారలు; స్యుః=అయిరో; తే(అన్యాహృత ము)చ=వారలును; సర్వే=అందఱును; తాసాం=ఆ; ప్రవరౌషధీనాం=ఉత్తములయినమూలికలయొక్క; గంధేన=వాసనచేత; క్షణేన=క్షణముచేత; విశల్యాః= బాణములగాయములుపోయినవారలయి; విరుజః= బాధలేనివారలయి; సుప్తాః=నిదురించినవారలు; నిశాంతేష్వివ=వేకువలయందువలె; సంప్రబుద్ధాః=మేలుకొనిరి.

మఱియు, మొదటనుండియుద్ధంబున హతులయిపడియుండు వానరవీరులు గూడ, ఆదివ్యౌషధులగంధముసోఁకినంతనే, క్షణమాత్రంబున రాత్రిపరుండినిద్రించినవారలు, ప్రాతఃకాలంబుననిద్ర లేచునట్లు, బాణబాధలేనివారలయిసుఖితులయిలేచిరి. అని, తాత్పర్యము.

యదా ప్రభృతి లంకాయాం యుధ్యంతే కపిరాక్షసాః. ౭౫
తదా ప్రభృతి మానార్థ మాజ్ఞయా రావణస్యచ
యే హన్యంతే రణే తత్ర రాక్షసాః కపికుంజరైః. ౭౬
హతా హతాస్తు క్షిప్యంతే సర్వ ఏవతు సాగరే

టీక॥ యదాప్రభృతి=ఏదిమొదలు; లంకాయాం=లంకయందు; కపిరాక్షసాః=వానరరాక్షసులు; యుధ్యంతే=యుద్ధముసేయుచున్నారో; తదాప్రభృతి=అదిమొదలుకొని; మానార్థం=గౌరవముకొఱకు; రావణస్య=రావణునియొక్క; ఆజ్ఞయాచ=ఆజ్ఞచేతను; తత్ర=అచ్చట; రణే=యుద్ధమునందు; కపికుంజరైః = వానరశ్రేష్ఠులచేత; యే=ఏ; రాక్షసాః= రాక్షసులు; హన్యంతే=వధింపఁబడుచున్నారో; తే(అధ్యాహృతము)=ఆరాక్షసులు; సర్వ

యేషు=అందఱు నే; హతాహతాస్తు=చంపఁబడినవారలు చంపఁబడిన వారలయునంతనె; సాగరే=సముద్రమునందు; క్షిప్యంతే=వేయఁబడుచుండిరి.

ఆ కాలో, వానరులును రాక్షసులును యుద్ధము సేయ నారంభించినది మొదలు, రాక్షసులు పెక్కం(డ్రు) నిహతులయిరని యెవ్వరికిని తెలియకుండ వలయునని రావణునాజ్ఞవలన, యుద్ధంబున వానరులచే హతులయిన రాక్షసులందఱు, అప్పుడప్పుడె, సముద్రమునం బడవేయఁబడిరి. అని, తాత్పర్యము.

తతో హరి ర్గంధవహాత్మజస్తు
త మోషధీ శైల ముదగ్రవీర్యః. ౭౭
నినాయ వేగా ద్ధిమవంత మేవ
పునశ్చ రామేణ సమాజగామ

టీ॥ తతః=అంత; ఉదగ్రవీర్యః=అధికమయిన పరాక్రమముగల; గంధవహాత్మజః=వాయుకుమారుఁడయిన; హరిస్తు=హనుమంతుఁడును; తం=ఆ; ఓషధీశైలం=ఓషధిపర్వతమును; వేగాత్=వేగమువలన; హిమవంత మేవ=హిమవత్పర్వతమునే; నినాయ=చేర్చెను. పునశ్చ=మఱలను; రామేణ=రామునితో; సమాజగామ=చేరెను.

అంత, మహాపరాక్రమశాలియగు వాయుకుమారుండు హనుమంతుండు, ఆయోషధిపర్వతమును, వేగంబున హిమవత్పర్వతంబుఁ జేర్చి, మఱల, రాముని సన్నిధానముఁ జేరెను.

అని, తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
యుద్ధకాండే, చతుస్సప్తతితమస్సర్గః.
ఇది, స్వస్తాశ్రమము.
ఇది, సమార్థచంద్రికాఖ్యానంబగు, శ్రీమద్రామాయణాంధ్ర
వ్యాఖ్యానంబునందు, యుద్ధకాండచతుస్సప్తతితమసర్గటీక,
ముగిసినది.

శ్రీః

పంచసప్తతితమసర్గ ప్రారంభః.

తతో బ్రవీన్మహాతేజా స్సుగ్రీవో వానరాధిపః
అర్థ్యం విజ్ఞాపయంశ్చాపి హనుమంత మిదం వచః. ౧

టీక॥ తతః=అంత; మహాతేజాః=అధికమయినపరాక్రమముగల; వానరాధిపః=వానరరాజుండగు; సుగ్రీవః=సుగ్రీవుఁడు; హనుమంతం= హనుమంతుఁ గూర్చి; అర్థ్యం=అర్థముగలనవిడివడనిమాటను; విజ్ఞాపయంశ్చాపి= తెలుపుచును; ఇదం= ఈ; వచః=మాటను; అబ్రవీత్ =జెప్పెను.

అంత, మహాతేజుండగు వానరరాజు సుగ్రీవుండు, హనుమంతుంజూచి, యాకాలంబునఁ జేయవలసిన కార్యంబుఁ దెలుపుచు, నీమాటం జెప్పెను. అని, తాత్పర్యము.

యతో హతః కుంభకర్ణః కుమారాశ్చ నిషూదితాః
నేదానీ ముపనిర్హారం రావణో దాతు మర్హతి. ౨

టీక॥ యతః=ఎందువలన; కుంభకర్ణః=కుంభకర్ణుఁడు; హతః= వధింపఁబడినాఁడో; కుమారాశ్చ= కొడుకులును; నిషూదితాః=చంపఁబడినారో; తతః(అధ్యాహృతము)= అందువలన; రావణః=రావణుఁడు; ఇదానీం= ఇప్పుడు; ఉపనిర్హారం= యుద్ధమును; దాతుం=ఇచ్చుటకు; నార్హతి= తగఁడు.

తమ్ముండు కుంభకర్ణుండును కొడుకులును యుద్ధంబున హతులగుటవలన, ఇప్పుడు, రావణుండు, మఱలయుద్ధంబునకు రాఁడు. అని, తాత్పర్యము.

యేయే మహాబలా స్సంతి లఘువశ్చ ప్లవంగమాః
లంకా మభ్యుత్పతం త్వాశు గృహ్యోల్కాః ప్లవగర్షభాః. ౩

టీక॥ యే యే=ఏవే; ప్లవంగమాః=వానరులు; మహాబలాః= అధికమయిన బలము గలవారలును; లఘువశ్చ=వేగము గలవారలును; సంతి=ఉన్నారో; తే(అ ధ్యాహృతము)=అ; ప్లవగర్షభాః=వానరశ్రేష్ఠులు; ఉల్కాః=కొఱవులను, దివిటీలననుట; గృహ్యా(గృహీత్వా)=పట్టుకొని; ఆశు=శీఘ్రముగా; లంకాం=లంకాపురినిగూర్చి; అభ్యుత్పతంతు=పోవుదురు గాక.

మనవానరులలో, ఎవ్వరెవ్వరు మహాబలశాలులును వేగవంతులునో, వారలిప్పుడు, దివిటీలు చేకొని, శీఘ్రించిన, లంకాపురికిఁబోవుదురుగాక. అని, సుగ్రీవుండు హనుమంతునితోఁ జెప్పెను.

అని, తాత్పర్యము.

తతో ఽస్తంగత ఆదిత్యే రౌద్రే తస్మి న్నిశాముఖే
లంకా మభిముఖా స్సోల్కా జగ్ము స్తే ప్లవగర్షభాః. ౪

టీక॥ తతః=అంత; ఆదిత్యే= సూర్యుఁడు; అస్తంగతే = అస్తమించినవాఁడు కాఁగా; రౌద్రే= భయంకరమయిన; తస్మిన్=అ; నిశాముఖే = సాయంకాలమునందు, రాత్రియందననుట; తే=అ; ప్లవగర్షభాః=వానరోత్తములు; సోల్కాః= దివిటీలతోఁ గూడినవారలును; లంకాం= లంకాపురినిగూర్చి; అభిముఖాః= ఎదురుమొగమయినవారలయి; జగ్ముః= పోయిరి.

అంతట, సూర్యుండస్తమించినవెనుక, భయంకరమయిన యారాత్రియందు, అవ్వానరోత్తములు, దివిటీలు చేతంగొని, లంకాపురాభిముఖులయి పోయిరి. అని, తాత్పర్యము.

ఉల్కాహస్తై స్తు హరిగణై స్సర్వత స్సమభిద్రుతాః
ఆరక్షస్థా విరూపాక్షా స్సహసా విప్రదుద్రువుః. ౫

టీక॥ ఆరక్షస్థాః= కావలియుండువారలగు; విరూపాక్షాః= రాక్షసులు; ఉల్కాహస్తైః= దివిటీలు చేతులం గల; హరిగణైః = వానరసమూహములచేత; సర్వతః = అంతటను; సమభిద్రుతాః= తఱుమఁబడినవారలయి; సహసా=శీఘ్రముగ; విప్రదుద్రువుః= పరుగెత్తిరి.

దివిటీలచేఁ గొని వానరవీరులు వచ్చి తఱుమఁగానే, పురద్వారంబులఁ గావలియందు రాక్షసులు, భయంబున, శీఘ్రింబుగాఁబరుగెత్తిరి. అని, తాత్పర్యము.

గోపురాట్టప్రతోళీషు చర్యాసు వివిధాసు చ
ప్రాసాదేషు చ సంహృష్టా స్ససృజు స్తే హుతాశనమ్. ౮

టీక॥ తే= ఆవానరులు; సంహృష్టాః=సంతసించినవారై; గోపురాట్టప్రతోళీషు = పట్టణద్వారములయందును కోటబురుజులయందును రాజవీధులయందును; వివిధాసు=నానావిధములయిన; చర్యాసుచ=చిన్నవీధులయందును; ప్రాసాదేషుచ=మేడలయందును; హుతాశనం=నిప్పును; ససృజుః=విడిచిరి.

ఆవానరులు, సంతోషంబున, ఎదురులేక, పురద్వారంబులయందును గోటబురుజులయందును రాజవీధులయందును నానావిధములయిన యితర వీధులయందును, ప్రాసాదములయందును, నిప్పుఁబెట్టిరి. అని, తాత్పర్యము.

తేషాం గృహసహస్రాణి దదాహ హుతభు క్తదా

టీక॥తదా=అప్పుడు; హుతభుక్= అగ్నిః; తేషాం = ఆరాక్షసులయొక్క; గృహసహస్రాణి= ఇండ్లయొక్క వేలను; దదాహ=దహించెను.

అప్పుడు, అగ్నిహోత్రము, ఆరాక్షసులగృహములను వేలకొలఁది, దహించెను. అని, తాత్పర్యము.

ప్రాసాదాః పర్వతాకారాః పతంతి ధరణీతలే ౯

టీక॥పర్వతాకారాః= పర్వతములంతటి; ప్రాసాదాః= మేడలు; ధరణీతలే=నేలయందు; పతంతి = పడుచున్నవి.

పర్వతములంతటి మేడలు, దహింపఁబడి, నేలంగూలినవి.

అని, తాత్పర్యము.

అగరు దహ్యతే తత్ర వరంచ హరిచందనమ్

టీక॥ తత్ర=ఆమేడలయందు; అగరుః=అగరుచెక్కయును; వరం= శ్రేష్ఠమయిన; హరిచందనంచ= పసపువన్నెగలచందనమును; దహ్యతే (అదహ్యత)=దహింపఁబడెను.

ఆమేడలయందు, అగరువృక్షములకు హరిచందనంబును, దహింపఁబడెను. అని, తాత్పర్యము.

మౌక్తికా మణయ స్స్నిగ్ధా వజ్రంచాపి ప్రవాళకం ॥
క్షౌమంచ దహ్యతే తత్ర కౌశేయంచాపి శోభనం

టీక॥ తత్ర=ఆప్రాసాదములయందు; స్నిగ్ధాః= నునుపులయిన; మౌక్తికాః=ముత్తెములను; మణయః= రత్నములును; వజ్రంచాపి=వజ్రమును; ప్రవాళకం=పవడమును; క్షౌమంచ=తెల్లనారపట్టుచీరయును; శోభనం=మంగళకరమయిన; కౌశేయంచాపి= పట్టువస్త్రమును ; దహ్యతే = దహింపఁబడెను.

ఆమేడలయందును, మంచిసుందరములయినముత్తెములునువజ్రములును బవడములును తెల్లనారపట్టుచీరలును బట్టుచీరలును,దహింపఁబడినవి. అని, తాత్పర్యము.

ఆవికం వివిధం చౌణాం కాంచనం భాండ మాయుధం ॥
నానావికృత సంస్థానం వాజిభాండ పరిచ్ఛదౌ

టీక॥నానావికృతసంస్థానం= నానావిధములయినవిచిత్రములయినసన్నివేశముగలదగు; ఆవికం= కంబళములను; వివిధం=నానావిధములయిన; చౌణాం=కంబళములును; కాంచనం=బంగారువికారములయిన; భాండం= భూషణములును; ఆయుధం=ఆయుధములును; వాజిభాండపరిచ్ఛదౌ = గుఱ్ఱముల యొక్కయాభరణములును జీనిమొదలగుద్రవ్యంబులును; అదహ్యంత (అధ్యాహృతము)=దహింపఁబడినవి.

నానావిధసన్నివేశముగాఁ, బ్రాసాదంబులనుండఁ బడియుండిన, కంబళములును కంబళములును బంగారుభూషణ

స ౭౫

ములును ఆయుధములను గుఱ్ఱములకు వేయునలంకారములును జీనిమొదలగు న

వియుదహింపఁబడినవి.

అని, తాత్పర్యము.

గజగ్రైవేయకక్ష్యాశ్చ రథభాండాశ్చ సంస్కృతాః. ౧౦
తనుత్రాణిచ యోధానాం హస్త్యశ్వానాంచ వర్మచ

టీక॥ గజగ్రైవేయకక్ష్యాశ్చ = ఏనుంగులకంఠభూషణములును నడుము కట్టు మోకులును; సంస్కృతాః = సంస్కరింపఁబడిన; రథభాండాశ్చ = రథముల యొక్క యలంకారములును; యోధానాం = వీరుల యొక్క; తనుత్రాణిచ = కవచములును; హస్త్యశ్వానాంచ = ఏనుంగుల యొక్కయు గుఱ్ఱముల యొక్కయు; వర్మచ = కవచమును; అదహ్యంత = దహింపఁబడినవి.

ఏనుంగులకంఠభూషణములును నడుమునఁ గట్టెడు త్రాటిమోఁకులును, జక్కఁగాఁ దోమఁబడిన రథాలంకార పదార్థములును వీరుల కవచములును ఇనుముతోను కాంస్యముతోను జేయఁబడిన గజకవచములును అశ్వకవచములు నుదహింపఁబడినవి. అని, తాత్పర్యము.

ఖడ్గా ధనూంషి జ్యా బాణా స్తోమరాంకుశ శక్తయః. ౧౧
రోమజం వాలజం చర్మ వ్యాఘ్రజం చాండజం బహు

టీక॥ ఖడ్గాః = కత్తులును; ధనూంషి = విండ్లును; జ్యాః = అల్లెత్రాళ్లును; బాణాః = బాణములును; తోమరాంకుశశక్తయః = చిల్లకోలలును అంకుశములును ఈటెలును; రోమజం = కంబళములును; వాలజం = చామరములును; వ్యాఘ్రజం = పులివలనఁ బుట్టిన; చర్మ = తోలును; బహు = అధికమయిన; అండజంచ = కస్తూరికాదిద్రవ్యమును; అదహ్యంత = దహింపఁబడినవి.

ఖడ్గములును ధనుస్సులును అల్లెత్రాళ్లును బాణంబులును తోమరంబులును అంకుశంబులును శక్తులును కంబళములును వింజామరలును పులిచర్మములును గస్తూరికాదిసుగంధి ద్రవ్యంబులును, దహింపఁబడినవి.

అని, తాత్పర్యము.

ముక్తామణి విచిత్రాంశ్చ ప్రాసాదాంశ్చ సమంతతః. ౧౨
వివిధా నస్త్ర సంయోగా నగ్ని ర్దహతి తత్ర వై

టీక॥ తత్ర = అలంకయందు, ("వై" అనునది పాదపూరణార్థము); అగ్నిః = నిప్పు; ముక్తామణివిచిత్రాంశ్చ = ముత్తెములచేతను రత్నములచేతను విచిత్రములయిన; ప్రాసాదాంశ్చ = మేడలను; వివిధాన్ = నానావిధములగు; అస్త్రసంయోగాన్ = ఆయుధసమూహములను; దహతి = దహించెను.

అలంకాపురియందప్పుడట్లు, అగ్నిహోత్రము, ముత్తెములచేతను, ఇంక నితరమణులచేతను అలంకృతములయిన ప్రాసాదములను నానావిధములయిన యాయుధసమూహములను దహించెను. అని, తాత్పర్యము.

నానావిధాన్ గృహస్థానాన్ దదాహ హుతభుక్తదా. ౧౩
ఆవాసాన్ రాక్షసానాంచ సర్వేషాం గృహగర్ధినామ్

టీక॥ తదా = అప్పుడు; హుతభుక్ = అగ్నిహోత్రము; గృహగర్ధినాం = గృహస్థులయిన; రాక్షసానాం = రాక్షసులయొక్కయు; సర్వేషాంచ = అందఱియొక్కయు; ఆవాసాన్ = నివాసస్థానములయిన; నానావిధాన్ = పలుతెఱంగులయిన; గృహస్థానాన్ = గృహస్థానములను; దదాహ = దహించెను.

అప్పుడు, గృహస్థులగు రాక్షసులనివాసస్థానములయిన స్వస్తికాది భేదముల నానావిధ విన్యాసముగాఁ గట్టఁబడిన గృహంబులనగ్ని దహించెను.

అని, తాత్పర్యము.

హేమచిత్ర తనుత్రాణాం స్రగ్దామాంబరధారిణామ్. ౧౪
శీధుపాన చలాక్షాణాం మదవిహ్వలగామినామ్
కాంతాలంబిత వస్త్రాణాం శత్రుసంజాత మన్యునామ్. ౧౫
గదా శూలాసి హస్తానాం ఖాదతాం పిబతామపి
శయనేషు మహార్హేషు ప్రసుప్తానాం ప్రియైస్సహ. ౧౬
త్రస్తానాం గచ్ఛతాం తూర్ణం పుత్రానాదాయ సర్వతః

స ౭౫

తేషాం శత సహస్రాణి తదా లంకానివాసినామ్. ౧౭
అదహత్పావకస్తత్ర జజ్వాలచ పునఃపునః

టీక॥ తత్ర=అచ్చట; తదా= అప్పుడు; హేమచిత్రతనుత్రాణాం=బంగారముచేఁజిత్రములైన కవచములుగలవారలును; స్రగ్దామాంబరధారిణాం= పుష్పమాలికలను వస్త్రములను ధరించినవారలును; శీధుపానచలాక్షాణాం= మద్యముఁద్రావుటచేతఁ దిరుగుచున్న కన్నులుగలవారలును; మదవిహ్వలగామినాం= కైపుచేఁ దొట్రుపాటుగల్గిన నడచువారలును; కాంతాలంబితవస్త్రాణాం=స్త్రీలయొక్క పట్టుకొనఁబడిన చీరలుగలవారలును; శత్రుసంజాతమన్యూనాం (శత్రుసంజాత మన్యూనాం)=శత్రువులయందుఁగలిగిన కోపముగలవారలును; గదాశూలాసిహస్తానాం=గదయు శూలమును ఖడ్గమును చేతులంగలవారలును; ఖాదతాం = భక్షించుచున్నవారలును ; పిబతామపి= త్రాగుచున్నవారలును; ప్రియైః=ప్రియురాండ్రైన ; దారైః (అధ్యాహృతము) సహ=భార్యలతోఁగూడ; మహార్హేషు=శ్రేష్ఠములయిన; శయనేషు=పాన్పులయందు; ప్రసుప్తానాం = నిదురించుచున్న వారలును ; త్రస్తానాం = భయపడినవారలును ; తూర్ణం=శీఘ్రముగా; పుత్రాన్=కొడుకులను; ఆదాయ=తీసికొని; సర్వశః= అంతటను; గచ్ఛతాం= పోవుచున్నవారలునగు; లంకానివాసినాం= లంకయందుండువారలగు; తేషాం= ఆరాక్షసులయొక్క; శతసహస్రాణి=లక్షలను ; పావకః = అగ్నిహోత్రము ; అదహత్=దహించెను. పునఃపునః= మాటిమాటికి; జజ్వాలచ=మండెను.

అప్పుడాలంకాపురియందు, బంగారముతోఁజేయఁబడిన కవచములుగల వారలును పుష్పమాలికలును తమవస్త్రములుదాల్చినవారలును మద్యపానముచేఁ జంచలములయిన కన్నులుగలవారలును కైపుచేతఁ దొట్రుపడుచున్నవారలును ప్రియురాండ్రచీరలంబట్టుకొని రతిలోలురై యున్నవారలును శత్రువులపట్లఁ జాలఁ బౌరుషముగలవారలును గదలను శూలములను ఖడ్గములను జేతులందాల్చినవారలును మాంసాదుల భక్షించుచు శీధువులు త్రావుచున్నవారలును నుత్తమంబగు శయనంబులందుఁ బ్రియురాండ్రతోడం బరుండియున్నవార

బును భయాపడిబిట్టలం దీసికొని వేగం బునవకవికలములుగు గెత్తుచున్న వారలు నగు లంకానివాసులయిన రాక్షసులను జెదరునట్లు మందిరములగ్ని హోత్రము దహించి, ప్రజ్వరిల్లెను.

అని, తాత్పర్యము.

సారవంతి మహార్హాణి గంభీరగుణవంతి చ. ౧౮
హేమచంద్రార్ధచంద్రాణి చంద్రశాలోన్నతాని చ
రత్నచిత్ర గవాక్షాణి సాధిష్ఠానాని సర్వశః. ౧౯
మణివిద్రుమ చిత్రాణి స్పృశంతీవ దివాకరం
క్రౌంచ బర్హిణవీణానాం భూషణానాంచ నిస్స్వనైః. ౨౦
నాదితా న్యచలాభాని వేశ్మా న్యగ్ని ర్దదాహ సః

టీక॥ సః=ఆ; అగ్నిః=నిప్పు; సారవంతి=బలముగలవియు; మహార్హాణి=శ్రేష్ఠములును; గంభీరగుణవంతి చ=గంభీరములును సౌందర్యముగలవియు; హేమచంద్రార్ధచంద్రాణి= బంగారముతోఁ జేయఁబడిన చంద్రాకారములును అర్ధచంద్రాకారములును గలవియు; చంద్రశాలోన్నతాని చ = మైమేడలచేనున్నతములును; రత్నచిత్రగవాక్షాణి=రత్నములచేఁ జిత్రములయిన కిటికీలుగలవియు; సర్వశః=అన్నియు; సాధిష్ఠానాని=పాన్పులతోను ఆసనంబులతోను కూడినవియు; మణివిద్రుమచిత్రాణి=రత్నములచేతను పవడములచేతను జిత్రవర్ణములును; దివాకరం= సూర్యుని; స్పృశంతీవ(స్థితాని)=తాఁకుచున్నట్లున్నవియు; క్రౌంచబర్హిణవీణానాం=క్రౌంచపక్షులయొక్కయు నెమిళ్లయొక్కయు వీణెలయొక్క; భూషణానాం చ=ఆభరణములయొక్కయు; నిస్స్వనైః=ధ్వనులచేత; నాదితాః= ధ్వనింపఁ జేయఁబడినవియు; అచలాభాః=పర్వతములవలెఁ బ్రకాశించుచున్నవియునగు; వేశ్మాని=గృహములను; దదాహ=దహించెను.

అవన్నియు, సారవంతంబులును శ్రేష్ఠంబులును గంభీరంబులును సౌందర్యవంతంబులును బంగారుతోఁ జేయఁబడిన చంద్రాకారంబులును అర్ధచంద్రాకారంబులును గలవియు మైమేడచేనత్యున్నతంబులయి యుండునవియు మణిచిత్రంబులయిన కిటికీలతో నొప్పు

చున్నవియు శయ్యలతోను నానావిధములయినయాసనంబులతోను గూడినవియురత్నఖచితంబులయిపరివారమయంబులయియుండుట వలనఁ జిత్రవర్ణంబులును ఔన్నత్యంబున సూర్యునిస్పృశించునట్లు చూపట్టునవియుఁగ్రౌంచపక్షులయొక్కయు నెమిళ్లయొక్కయువీణలయొక్కయు ఆభరణంబులయొక్కయు ధ్వనులచేశబ్దాయమానంబులయియున్నవియుఁబర్వతాకారంబులునగు గృహంబులనుదహించెను.

అని, తాత్పర్యము.

జ్వలనేన పరీతాని తోరణాని చకాశిరే. ౨౧
విద్యుద్భి రివ నద్ధాని మేఘజాలాని ఘర్మగే

టీక॥జ్వలనేన=అగ్నిహోత్రముచేత;పరీతాని=వ్యాపింపఁబడిన ; తోరణాని=పురద్వారములు;ఘర్మగే= వర్షాకాలమునందు;విద్యుద్భిః= మెఱుపులచేత;నద్ధాని=కట్టఁబడిన; మేఘజాలానీవ=మేఘసమూహములువలె ; చకాశిరే=ప్రకాశించినవి.

నిప్పుదగిలి మండుచున్న లంకాపురి పురద్వారంబులు , వర్షాకాలంబున, మెఱుపులతోఁగూడిన, మేఘసమూహంబులమాడ్కిఁబ్రకాశించినవి.

అని, తాత్పర్యము.

జ్వలనేన పరీతాని నిపేతు ర్భవనా న్యథ. ౨౨
వజ్రివజ్రహతానీవ శిఖరాణి మహాగిరేః

టీక॥అథ=అంత;జ్వలనేన= అగ్నిచేత;పరీతాని=వ్యాపింపఁబడిన ; భవనాని=గృహములు ; వజ్రివజ్రహతాని=ఇంద్రునివజ్రాయుధముచేఁ గొట్టఁబడిన;మహాగిరేః = గొప్పపర్వతముయొక్క; శిఖరాణీవ = శిఖరములువలె;నిపేతుః=పడినవి.

అంత, నాగృహంబులు, నిప్పుచేదహింపఁబడినవై, ఇంద్రుని వజ్రాయుధముచే ఛిన్నంబులగు మహాపర్వతశిఖరంబులభంగి నేలంగూలినవి.

అని, తాత్పర్యము.

విమానేషు ప్రసుప్తాశ్చ దహ్యమానా వరాంగనాః. ౨౩

త్యక్తాభరణసర్వాంగా హాహే త్యుచ్చై ర్విచుక్రుశుః

టీక॥ విమానేషు = విమానముల యందు; ప్రసుప్తాః= నిదురించిన; వరాంగనాశ్చ=ఉత్తమస్త్రీలును; దహ్యమానాః=దహింపఁబడుచు; త్యక్తాభరణసర్వాంగాః= విడువఁబడినభూషణములుగల సమస్తావయవములుగలవారలయి; హాహేతి=అయ్యోఅయ్యో! అని; ఉచ్చైః=గట్టిగా; విచుక్రుశుః= అఱచిరి.

అప్పుడు విమానంబులయందుఁ బరుండి నిద్రించుచున్న యుత్తమస్త్రీలు, నిప్పుతమ దేహంబులఁదగులఁగానె యాభరణంబులనన్నింటినిదీసిపాఱవైచి, గట్టిగా, హాహాకారంబులు గావించిరి.

అని, తాత్పర్యము.

తాని నిర్దహ్యమానాని దూరతః ప్రచకాశిరే. ౨౪
హిమవచ్ఛిఖరాణీవ దీప్తౌషధి వనానిచ

టీక నిర్దహ్యమానాని=దహింపఁబడుచున్న; తాని=ఆవిమానములు ; దీప్తౌషధివనాని=ప్రకాశించుచున్న ఓషధుల వనములుగల ("చ" అనుపదిపాదపూరణార్థము); హిమవచ్ఛిఖరాణీవ=హిమవత్పర్వతముయొక్కశిఖరములవలె; దూరతః=దూరమునందు; ప్రచకాశిరే=ప్రకాశించినవి.

అప్పుడగ్నిచే దహింపఁ బడుచున్న యవ్విమానంబులు, రాత్రులవెలుంగుచుండు నోషధుల సమూహంబులుగల హిమవత్పర్వతశిఖరంబులవలె,దూరంబుననుండువారలకుఁజూపట్టినవి.

అని, తాత్పర్యము.

హర్మ్యాగ్రై ర్దహ్యమానైశ్చ జ్వాలాప్రజ్వలితై రపి. ౨౫
రాత్రౌ సా దృశ్యతే లంకా పుష్పితై రివ కింశుకైః

టీ॥ సా=ఆ; లంకా= లంకాపురి; రాత్రౌ=రాత్రియందు; దహ్యమానైశ్చ=దహింపఁబడుచున్నవియు ; జ్వాలాప్రజ్వలితైరపి=మంటలచేఁబ్రకాశించుచున్నవియునగు; హర్మ్యాగ్రైః= మేడలకొనలచేత; పుష్పితైః= పూచిన;

కింశుకైరివ= మోదుగుచెట్లచేతవలె; దృశ్యతే=చూడఁబడెను, ప్రకాశించెనని యుట.

ఆలంకాపురియందారాత్రిని, దహింపఁ బడుచు జ్వాలాభీలంబులయి యుండినమేడలు, చకర్లఁగాఁ బుష్పించినమోదుగుచెట్లువలెనెంతయుఁ బ్రకాశించినవి.అని,తాత్పర్యము.

హస్త్యశ్వైస్తైః గజైర్ముక్తైః ముక్తైశ్చ తురగైరపి. ౨౬
బభూవ లంకా లోకాంతే భ్రాంతగ్రాహ ఇవార్ణవః

టీక॥లంకా=లంకాపురి; హస్త్యశ్వైస్తైః=మావటివాండ్రచేత; ముక్తైః=విడువఁబడిన;గజైః = ఏనుంగులచేతను; ముక్తైః=విడువఁబడిన; తురగైరపిచ= గుఱ్ఱములచేతను;లోకాంతే= ప్రలయకాలమునందు;భ్రాంతగ్రాహః= తిరుగుడువడినమొసళ్లుగల;అర్ణవఇవ=సముద్రమువలె;బభూవ=ఉండెను.

అప్పుడులంకాపురి,యగ్నిభయంబున మావటీలు నశ్వరక్షకులు నేనుంగులనుగుఱ్ఱంబులను గట్లుదెంచి విడిచిపెట్టఁగా,భయసంభ్రమంబులం బరుగెత్తుచున్నయాగజతురంగంబులచేతఁ, బ్రలయకాలంబునఁ, దరంగంబులయుద్ధతికి సంభ్రాంతంబులగు మొసళ్లుగల సముద్రంబువలెనుండెను.

అని,తాత్పర్యము.

అశ్వం ముక్తం గజో దృష్ట్వా క్వచిద్భీతోప సర్పతి. ౨౭
భీతో భీతం గజం దృష్ట్వా క్వచి దశ్వో నివర్తతే

టీక॥గజః=ఏనుంగు;ముక్తం=విడువఁబడిన ; అశ్వం = గుఱ్ఱమును; దృష్ట్వా=చూచి; భీతః=భయపడినదై;క్వచిత్=ఒకానొకచోటికి; అపసర్పతి= పోవుచున్నది.అశ్వః=గుఱ్ఱము, భీతం= భయపడిన; గజం= ఏనుంగును; దృష్ట్వా=చూచి;భీతః=భయపడినదై; క్వచిత్= ఒకానొకచోటికి; నివర్తతే= పోవును.

ఏనుంగు, అశ్వసంరక్షకులచే విడువఁబడియగ్నిభయంబునం బరుగెత్తుచున్నగుఱ్ఱముంజూచి,భయపడిమఱియొకదిక్కునకుఁబాఱినది;గుఱ్ఱంబును,భయపడిపరుగెత్తుచున్న యేనుంగుంజూచి,

తానును భయపడి మఱియొకప్రకారముఁబరుగెత్తినది. అని, తాత్పర్యము.

లంకాయాం దహ్యమానాయాం శుశుభే సమహార్ణవః. ౨౮
ఛాయా సంసక్త సలిలో లోహితోద ఇవార్ణవః

టీక॥లంకాయాం=లంకాపురి ; దహ్యమానాయాం= దహింపఁబడుచుండఁగా;సః=ఆ;మహార్ణవః= మహాసముద్రము;ఛాయాసంసక్తసలిలః= ప్రతిబింబముతో సంబంధించిన జలముగలదై;లోహితోదః=ఎఱ్ఱనిజలముగల; అర్ణవఇవ=సముద్రమువలె; శుశుభే= ప్రకాశించెను,

లంకాపురియట్లుదహింపఁబడుచుండఁగా,దహింపఁబడుచున్న లంకాపురి ప్రతిబింబముజలంబుల సంక్రమించుటచే,సముద్రంబు , ఎఱ్ఱనిజలముగలదివలెఁబ్రకాశించినది.అని, తాత్పర్యము.

సా బభూవ ముహూర్తేన హరిభి ర్దీపితా పురీ. ౨౯
లోకస్యాస్య క్షయే ఘోరే ప్రదీప్తేవ వసుంధరా

టీక॥హరిభిః=వానరులచేత ; దీపితా=నిప్పంటింపఁబడిన;సా=ఆ;పురీ= లంకాపురి;ముహూర్తేన=స్వల్పకాలముచేత;అస్య=ఈ;లోకస్య=ప్రపంచముయొక్క;ఘోరే= భయంకరమయిన;క్షయే=నాశమునందు ; ప్రదీప్తా= మండుచున్న;వసుంధరేవ = భూమివలె;బభూవ=ఉండెను.

అట్లు, వానరులు,లంకాపురికి అగ్నిముట్టింపఁగానే, ముహూర్తమాత్రంబుననమ్మహాపురి, భయంకరంబగు మహాప్రళయంబునందు, దందహ్యమానమయిన భూమివలెనుండెను.

అని, తాత్పర్యము.

నారీజనస్య ధూమేన వ్యాప్తస్యోచ్చై ర్వినేదుషః. ౩౦
స్వనో జ్వలనతప్తస్య శుశ్రువే దశయోజనమ్

టీక॥ ధూమేన=పొగచేత;వ్యాప్తస్య = వ్యాపింపఁబడినదియు; జ్వలనతప్తస్య=అగ్నిహోత్రముచేఁదపింపఁజేయఁబడినదియు; ఉచ్చైః=గట్టిగా; వి

నేదుషః=అఱచుచున్నదియునగు ; నారీజనస్య=స్త్రీజనముయొక్క ; స్వనః = ధ్వని ; దశయోజనం=పదియోజనంబులను ; శుశ్రువే=వినఁబడెను.

పొగచేఁజుట్టఁబడి యగ్నిచే దహింపఁబడుచున్నట్టి నాదంబున రోదనంబుసేయుచున్నస్త్రీలయొక్క ధ్వని, పదియోజనంబులవఱకు వినఁబడెను.

అని, తాత్పర్యము.

ప్రదగ్ధకాయా నపరాన్ రాక్షసా న్నిర్గతాన్ బహిః. ౩౧
సహసా ౽భ్యుత్పతంతిస్మ హరయో ౽థ యుయుత్సవః

టీక॥ అథ=అంత ; యుయుత్సవః=యుద్ధముసేయఁగోరిన ; హరయః = వానరులు ; ప్రదగ్ధకాయాన్ = దహింపఁబడినదేహముగల వారలును ; బహిః=వెలుపలకు ; నిర్గతాన్ = వెడలిన వారలునగు ; అపరాన్ = ఇతరులయిన ; రాక్షసాన్= రాక్షసులను ; సహసా=వేగంబున ; అభ్యుత్పతంతిస్మ= ఎదురొత్తిరి.

అంత, మఱికొందఱు రాక్షసులు దహింపఁబడుచున్న దేహములతో , సహింపఁజాలక వెట్టకేలకుఁబురంబు వెలువడినంతలోనే, యుద్ధోత్సాహసంపన్నులగువానరులు, వారలను వేగంబున నెదురొత్తిరి. అని, తాత్పర్యము.

ఉద్ఘుష్టం వానరాణాంచ రాక్షసానాంచ నిస్స్వనః. ౩౨
దిశో దశ సముద్రంచ పృథివీంచా న్వనాదయత్

టీ॥ వానరాణాం=వానరుల యొక్క ; ఉద్ఘుష్టంచ = అఱపును ; రాక్షసానాం=రాక్షసులయొక్క ; నిస్స్వనశ్చ=అఱపును ; దశ=పదియయిన ; దిశః=దిక్కులను ; సముద్రంచ=సముద్రమును ; పృథివీంచ=భూమిని ; అన్వనాదయత్=ధ్వనింపఁజేసెను.

వానరులసంతోషధ్వనులును రాక్షసులరోదనధ్వనులును దశదిశలయందును సముద్రంబునందును భూమియందును బ్రతిధ్వనిగలుగునట్లు, నిండిచెలంగినవి.

అని, తాత్పర్యము.

విశల్యౌతు మహాత్మానౌ తావుభౌ రామలక్ష్మణౌ. ౩౩

అసంభ్రాంతౌ జగృహతు స్తావుభౌ ధనుషీ వరే

టీక॥ తదా = అప్పుడు; మహాత్మానౌ = అధికమయిన ప్రభావముగల; తౌ=ఆ; రామలక్ష్మణౌతు = రామలక్ష్మణులును; విశల్యౌ = బాణబాధపోయినవారలయి; అసంభ్రాంతౌ = తొట్రుపాటులేనివారలయి; వరే= ఉత్తమములగు; ధనుషీ=వింట్లను;ఉభౌ=రెండింటిని; జగృహతుః=పట్టుకొనిరి.

అప్పుడుమహాత్ములగునారామలక్ష్మణులిద్దఱును, బాణబాధలులేనివారలయి, ఏమఱుపాటులేక, ఉత్తమంబులగు రెండుధనుస్సులగ్రహించిరి.

అని, తాత్పర్యము.

తతో విస్ఫారయామాస రామస్య ధనురుత్తమమ్. ౩౪
అభవత్ తుములశ్శబ్దో రాక్షసానాం భయావహః

టీక॥తతః=అంత; రామస్య=రాముని; ధనుః=విల్లును; ఉత్తమం=శ్రేష్ఠమగు; ధనుః=వింటిని; విస్ఫారయామాస=ధ్వనింపఁజేయఁగా; రాక్షసానాం= రాక్షసులకు; భయావహః= భయముగలిగించునట్టి; తుములః=అధికమయిన; శబ్దః= శబ్దము.

అంతట, రాముఁడు, ఉత్తమంబగు ధనుస్సు నారిసారింపఁగానే, యున్మహాధ్వని, తుములంబును, రాక్షసులకెంతయుభయంబుఁగలిగించినది.

అని, తాత్పర్యము.

అశోభత తదా రామో ధనుర్విస్ఫారయన్ మహాన్. ౩౫
భగవానివ సంక్రుద్ధో భవో వేదమయం ధనుః

టీక॥ తదా=అప్పుడు;సంక్రుద్ధః=మిక్కిలియుఁగోపించినవాఁడును; మహాన్=గొప్పదగు; ధనుః=వింటిని; విస్ఫారయన్ = ధ్వనింపఁజేయుచున్నవాఁడునగు; రామః=రాముఁడు; సంక్రుద్ధః (అధ్యాహృతము) = కోపించినవాఁడున; వేదమయం= వేదమయమయిన, వేదోక్తమయినయనుట;ధనుః= వింటిని; విస్ఫారయన్ (అధ్యాహృతము)= ధ్వనింపఁజేయుచున్న వాఁడున

స ౭౫

గు; భగవాన్ = అధికమయినమాహాత్మ్యముగల; భవఇవ = శివుఁడువలె; అశోభత= ప్రకాశించెను.

అప్పుడు, రాముండు, సంక్రుద్ధుండై, గొప్పధనుస్సును ధ్వనింపఁజేయుచు, క్రుద్ధుండై, వేదోక్తమగుమహాధనుస్సునుధ్వనింపఁజేయుచున్న భగవంతుండగుశివునిభంగిఁబ్రకాశించెను.

అని తాత్పర్యము.

ఉద్ఘుష్టం వానరాణాంచ రాక్షసానాంచ నిస్స్వనమ్. ౩౬
జ్యాశబ్దస్తావుభౌ శబ్దా వతి రామస్య శుశ్రువే

టీక॥ రామస్య=రామునియొక్క; జ్యాశబ్దః= అల్లెత్రాటిధ్వని; వానరాణాం=వానరులయొక్క; ఉద్ఘుష్టంచ= అఱపును; రాక్షసానాం= రాక్షసుల యొక్క,నిస్స్వనంచ=ధ్వనిని; తౌ=ఆ; శబ్దౌ=ధ్వనులను; ఉభౌ=రెంటిని; అతి=అతిక్రమించి; శుశ్రువే = వినఁబడెను.

వానరులకోలాహలంబును రాక్షసులరోదనధ్వనిని ఈరెండుధ్వనులనుఅణఁచివేసి, రామునిజ్యానాదంబు, వినంబడినది.అని, తాత్పర్యము.

వానరోద్ఘుష్టఘోషశ్చ రాక్షసానాంచ నిస్స్వనః. ౩౭
జ్యాశబ్దశ్చాపి రామస్య త్రయం వ్యాప్య దిశో దశ

టీక॥వానరోద్ఘుష్టఘోషశ్చ= వానరుల యఱపులధ్వనియును ; రాక్షసానాం=రాక్షసులయొక్క;నిస్స్వనశ్చ= ధ్వనియును; రామస్య= రామునియొక్క;జ్యాశబ్దశ్చాపి = అల్లెత్రాటిధ్వనియును;త్రయం=మూఁడును; దశ=పదియయిన;దిశః=దిక్కులను; వ్యాప్య=వ్యాపించి;బభూవుః(అధ్యాహృతము)=వుండినవి.

వానరుల కోలాహలధ్వనియును రాక్షసులరోదనధ్వనియు, రాముని జ్యానాదంబును ఈమూఁడును, దశదిశలనువ్యాపించి చెలంగినవి.

అని, తాత్పర్యము.

తస్య కార్ముకముక్తైశ్చ శరైస్తత్పురగోపురమ్. ౩౮

కైలాస శృంగ ప్రతిమం వికీర్ణ మపత ద్భువి

టీక॥ తస్య = ఆరామునియొక్క; కాముకాత్ ముక్తైః = ధనుస్సునుండివిడువఁబడిన; శరైః= బాణములచేతను; కైలాసశృంగప్రతిమం=కైలాసశిఖరములతోసాటిగల ; తత్పురగోపురం=ఆపట్టణముయొక్కద్వారము ; వికీర్ణం=విఱిగినదై; భువి = నేలయందు; అపతత్=పడెను.

ఆరాముడు ప్రయోగించినబాణంబులచేఁ గైలాసశిఖరసమానమగు నాలంకాపురిపురద్వారము, పగిలి నేలంబడినది. అని, తాత్పర్యము.

తతో రామ శరాన్ దృష్ట్వా విమానేషు గృహేషుచ. ౩౯
సన్నాహో రాక్షసేంద్రాణాం తుముల స్సమపద్యత

టీక॥ తతః=అంత; విమానేషు=విమానములయందు; గృహేషు= ఇండ్లయందును; రామశరాన్=రాముని బాణములను; దృష్ట్వా=చూచి; రాక్షసేంద్రాణాం= రాక్షసశ్రేష్ఠులకు; సన్నాహః=యుద్ధప్రయత్నము; తుములః=అధికముగా; సమపద్యత=కలిగెను.

అంత, రాక్షసులు, విమానంబులయందును గృహంబులయందును రామబాణంబులంజూచి, యధికంబుగా, యుద్ధసన్నాహముచేసిరి.

అని, తాత్పర్యము.

తేషాం సన్నహ్యమానానాం సింహనాదంచ కుర్వతాం. ౪౦
శర్వరీ రాక్షసేంద్రాణాం రౌద్రీవ సమపద్యత

టీక॥ తేషాం=ఆ ; రాక్షసేంద్రాణాం=రాక్షసశ్రేష్ఠులు; సన్నహ్యమానానాం= సన్నాహముచేయుచుండఁగా; సింహనాదంచ = సింహనాదమును; కుర్వతాం=చేయుచుండఁగా ; శర్వరీ=రాత్రి; రౌద్రీవ= ప్రలయకాలరాత్రివలె; సముపద్యత=ఉండెను.

అట్లా రాక్షసశ్రేష్ఠులు , యుద్ధసన్నాహము చేయుచు సింహనాదంబులు చేయఁగా, నారాత్రిప్రలయకాలరాత్రివలెనుండినది. అని, తాత్పర్యము.

ఆదిష్టా వానరేంద్రాస్తు సుగ్రీవేణ మహాత్మనా, ౪౧

టీక॥వానరేంద్రాస్తు=వానరశ్రేష్ఠులును;మహాత్మనా=అధికమయిన ప్రభావముగల;సుగ్రీవేణ=సుగ్రీవుని చేత;ఆదిష్టాః=ఆజ్ఞాపింపఁబడిరి.

మహా పరాక్రమశాలియగు సుగ్రీవుండు,వానరోత్తములకిట్లు,యాజ్ఞాపించెను. అని, తాత్పర్యము.

ఆసన్నద్వార మాసాద్య యుధ్యధ్వం ప్లవగర్షభాః

టీక॥ప్లవగర్షభాః= వానరోత్తములారా!ఆసన్నద్వారం=సమీపద్వారమును;ఆసాద్య=సమీపించి ; యుధ్యధ్వం=పోరుఁడు.

వానరోత్తములారా!మీరలు,రావణాంతః పురంబునకు సమీపముననుండు ద్వారంబుఁజేరి యుద్ధము సేయుఁడు. అని, తాత్పర్యము.

యశ్చ వో వితథం కుర్యా త్తత్రతత్ర వ్యవస్థితః. ౪౨
స హంతవ్యోహి సంప్లుత్య రాజశాసన దూషకః

టీక॥ వః=మీలో; తత్రతత్ర= అచ్చటచ్చట; వ్యవస్థితః= ఉన్నట్టి; యశ్చ=ఎవ్వఁడును; వితథం=వ్యర్థముగా; కుర్యాత్=చేయునో; రాజశాసనదూషకః = రాజాజ్ఞనుమీఱినట్టి; సః=ఆవానరుఁడు; సంప్లుత్య= ఎగిరి; హంతవ్యోహి = చంపఁబడఁ దగినవాఁడే.

మీలో, నయ్యైస్థలంబులనుండువారలలో నెవ్వఁడు నీయాజ్ఞ ప్రకారము నడవఁడో, అతని రాజాజ్ఞ నుల్లంఘించి నందుకై తత్క్షణంబున, వధింపవలెను. అని,సుగ్రీవుండు,వానరులకాజ్ఞాపించెను. అని, తాత్పర్యము.

తేషు వానర ముఖ్యేషు దీప్తోల్కోజ్జ్వల పాణిషు. ౪౩
స్థితేషు ద్వారమాసాద్య రావణం మన్యు రావిశత్

టీక॥దీప్తోల్కోజ్జ్వలపాణిషు= మండుచున్న దివిటీలచేఁ బ్రకాశించుచున్న

స ౭౫

హస్తములుగల; తేషు=ఆ; వానరముఖ్యేషు=వానరశ్రేష్ఠులు; ద్వారం=వాకిలిని; ఆసాద్య=పొంది; స్థితేషు=నిలువఁగానే; రావణం=రావణుని; మన్యుః=కోపము; ఆవిశత్=పొందెను.

నుండుచున్న దివిటీలం జేతులంబట్టుకొని, ఆవానరశ్రేష్ఠులు, ద్వారంబున నిలుచుండుటంజూడఁగానే, రావణునకుఁగోపంబువచ్చెను.

అని, తాత్పర్యము.

తస్య జృంభిత విక్షేపా ద్వ్యామిశ్రా వై దిశో దశ. ౪౪

టీక॥ తస్య=ఆరావణునియొక్క; జృంభితవిక్షేపాత్=విజృంభించుటవలనను విదుర్చుటవలనను; దశ=పదియయిన; దిశః=దిక్కులును; వ్యామిశ్రాః=వ్యాకులములు; అభూవన్ (అభ్యావృము)=అయినవి.

ఆరావణుండు, కోపావేశంబున, విజృంభించి, కాళ్లుఁజేతులువిదుర్చుటకు, దశదిశలువ్యాకులతంజెందినవి.

అని, తాత్పర్యము.

రూపవానివ రుద్రస్య మన్యు ర్గాత్రే ష్వదృశ్యత

టీక॥ రుద్రస్య=భయంకరుఁడయిన రావణునియొక్క; మన్యుః=కోపము; రూపవానివ=రూపముగలదివలె; గాత్రేషు=అవయవములయందు; అదృశ్యత=చూడఁబడెను.

భయంకరాకారుండగు నా రావణుని, యవయవములయందుఁగోపము, రూపముగలదివలె, భయంకరంబయి చూపట్టెను. అని, తాత్పర్యము.

స నికుంభంచ కుంభంచ కుంభకర్ణాత్మజా వుభౌ. ౪౫
ప్రేషయామాస సంక్రుద్ధో రాక్షసై ర్బహుభి స్సహ

టీక॥ సః=ఆరావణుఁడు; సంక్రుద్ధః=మిక్కిలియుఁగోపించినవాఁడై; కుంభకర్ణాత్మజౌ=కుంభకర్ణునికొడుకులయిన; నికుంభంచ=నికుంభునిని; కుంభంచ=కుంభుని; ఉభౌ=ఇద్దఱను; బహుభిః=పెక్కండ్రగు; రాక్షసైస్సహ=రాక్షసులతోఁగూడ; ప్రేషయామాస=పంపెను.

ఆరావణుండు, పరమ కుపితుండై, కుంభకర్ణునిపుత్త్రులగునికుంభుని గుంభుని వీరల నిరువురను, పెక్కండ్రురాక్షసులతోడంగూడ యుద్ధంబున కంపెను.

అని, తాత్పర్యము.

యూపాక్షః శోణితాక్షశ్చ ప్రఘసః కంపన స్తథా. ౪౮
నిర్యయుః కౌంభకర్ణాభ్యాం సహ రావణ శాసనాత్

టీక॥ రావణశాసనాత్ = రావణునాజ్ఞవలన; యూపాక్షః = యూపాక్షుఁడును; శోణితాక్షశ్చ = శోణితాక్షుఁడును; ప్రఘసః = ప్రఘసుఁడును; తథా = అట్లు; కంపనః = కంపనుండు; కౌంభకర్ణాభ్యాంసహ = కుంభకర్ణునికొడుకులతోఁగూడ; నిర్యయుః = వెడలిరి.

రావణునాజ్ఞవలన, యూపాక్షుఁడును శోణితాక్షుండును ప్రఘసుండును కంపనుండును, కుంభనికుంభులతోఁగూడఁ, బోయిరి- అని, తాత్పర్యము.

శశాస నాదయన్ సర్వాన్ రాక్షసాన్ సుమహాబలాన్. ౪౯

టీక॥ సః (అధ్యాహృతము) = ఆరావణుఁడు; నాదయన్ = అఱచుచు; సుమహాబలాన్ = మిక్కిలియునధికమయినబలముగల; రాక్షసాన్ = రాక్షసులను; సర్వాన్ = అందఱను; శశాస = ఆజ్ఞాపించెను.

రావణుండు, మఱియుఁగోపంబున గట్టిగా నఱచుచు, మహాబలశాలులగు నారాక్షసులనందఱంజూచి, యిట్లని, యాజ్ఞాపించెను. అని, తాత్పర్యము.

రాక్షసా గచ్ఛతాద్యైవ జయధ్వం శీఘ్రమేవచ

టీక॥ రాక్షసాః = రాక్షసులారా! అద్యైవ = ఇప్పుడే; గచ్ఛత = పొండు. శీఘ్రమేవచ = శీఘ్రముగనే; జయధ్వం = జయింపుఁడు.

రాక్షసులారా! మీరలిప్పుడెపోయి, శీఘ్రంబునజయింపుఁడు అని, రావణుండురాక్షసులకాజ్ఞాపించెను.

అని, తాత్పర్యము.

తతస్తు చోదితా స్తేన రాక్షసా జ్వలితాయుధాః. ౭౮
లంకాయా నిర్యయు ర్వీరాః ప్రణదంతః పునః పునః

టీక॥ తతస్తు=అంతట ; వీరాః=పరాక్రమశాలులును;జ్వలితాయుధాః=ప్రకాశించుచున్న యాయుధములు గలవారలునగు; తే=ఆ; రాక్షసాః= రాక్షసులు; తేన=ఆరావణునిచేత; చోదితాః=ఆజ్ఞాపింపఁబడినవారలయి ; పునఃపునః=మాటిమాటికి; ప్రణదంతః=అఱచుచు; లంకాయాః=లంకనుండి;నిర్యయుః=వెడలిరి,

అంత, ఉత్తమంబులగు నాయుధములుధరించినవారలును బరాక్రమవంతులునగు నారాక్షసులు, రావణునాజ్ఞనువిని, మాటిమాటికిసింహనాదములుచేయుచు, లంకాపురినుండి వెడలిరి.

అని, తాత్పర్యము.

రక్షసాం భూషణస్థాభి ర్భాభి స్స్వాభిశ్చ సర్వశః. ౭౯
చక్రుస్తే స ప్రభం వ్యోమ హరయ శ్చాగ్నిభిస్సహ

టీక॥ తే=ఆ; హరయశ్చ=వానరులును;అగ్నిభిస్సహ=అగ్నులతోఁగూడ; స్వాభిః=తమవైన;భాభిః (అధ్యాహృతము)=కాంతులచేతను ; రక్షసాం=రాక్షసులయొక్క ; భూషణస్థాభిః=ఆభరణములయందున్న; భాభిశ్చ=కాంతులచేతను; వ్యోమ= ఆకాశము ను;సర్వశః=అంతట;సప్రభం=కాంతితోఁగూడినదానిఁగా;చక్రుః=చేసిరి.

ఆవానరుల చేతులనుండునగ్నుల కాంతులచేతను ఆరాక్షసుల భూషణములకాంతులచేతను, అప్పటియాకాశంబంతయు,ఎంతయు వెలింగినది.

అని, తాత్పర్యము.

తత్ర తారాధిపస్యాభా తారాణాంచ తథైవచ. ౮౦
తయో రాభరణస్థాచ బలయో ర్ద్యా మథాసయత్

టీక॥ తత్ర=అప్పుడు; తారాధిపస్య=చంద్రునియొక్కయు; తథైవచ=అట్లే; తారాణాంచ=నక్షత్రములయొక్కయు;ఆభా=కాంతియు; తయోః=

ఆ; బలయోః=సైన్యములయొక్క; ఆభరణస్థాచ=భూషణములయందుండు కాంతియు; ద్యాం= ఆకాశమును; అభాసయత్=ప్రకాశింపఁజేసెను.

అప్పుడు,ఉదయించినచంద్రునికాంతియు,నక్షత్రములకాంతియు, ఉభయసేనలయాభరణకాంతులును, ఆకాశమువెలింగించినవి.

అని, తాత్పర్యము.

చంద్రాభా భూషణాభాచ గృహాణాం జ్వలతాంచ భా. ౫౦
హరిరాక్షససైన్యాని భ్రాజయామాస సర్వతః

టీక॥ చంద్రాభా= చంద్రునికాంతియు; భూషణాభాచ= సొమ్ములకాంతియు; జ్వలతాం= ప్రకాశించుచున్న; గృహాణాం= ఇండ్లయొక్క; భాచ= కాంతియు; సర్వతః=అంతటను;హరిరాక్షససైన్యాని= వానరరాక్షససైన్యములను; భ్రాజయామాస= ప్రకాశింపఁజేసెను.

చంద్రునికాంతచేతను భూషణంబులకాంతిచేతను, మండుచుండు గృహంబులకాంతిచేతను అవ్వానరరాక్షససేనలు, మిక్కిలియుఁబ్రకాశించినవి.

అని, తాత్పర్యము.

తత్రచోర్ధ్వం ప్రదీప్తానాం గృహాణాం సాగరః పునః. ౫౧
భాభిస్సంసక్తపాతాళ శ్చలోర్మిః శుశుభేఽధికమ్

టీక॥తత్ర=అప్పుడు; పునశ్చ=మఱియు,ఊర్ధ్వం=పైకి;ప్రదీప్తానాం=మండుచున్న;గృహాణాం = ఇండ్లయొక్క; భాభిః=కాంతులచేత; సంసక్తపాతాళః = సంబంధించినపాతాళముగలదియు;చలోర్మిః= కదలుచున్నయలలుగలదియునగు; సాగరః=సముద్రము; అధికం=మిక్కిలియు;శుశుభే= ప్రకాశించెను.

అప్పుడు,మఱియు, ఊర్ధ్వముఖంబుగామండుచున్నగృహంబుల కాంతులచేత, పాతాళంబువఱకులోఁతుగల తరంగసంకులంబగుసముద్రంబును,వెలిఁగెను. అని, తాత్పర్యము.

పతాకాధ్వజ సంసక్త ముత్తమాసి పరశ్వథమ్. ౫౨

భీమాశ్వ రథ మాతంగం నానాపత్తి సమాకులమ్
దీప్త శూల గదాఖడ్గ ప్రాసతోమర కార్ముకమ్. ౫౪

తద్రాక్షస బలం ఘోరం భీమవిక్రమ పౌరుషమ్
దదృశే జ్వలిత ప్రాసం కింకిణీ శతనాదితమ్. ౫౫

హేమ జాలాచిత భుజం వ్యామిశ్రిత పరశ్వథమ్
వ్యాఘూర్ణిత మహాశస్త్రం బాణసంసక్త కార్ముకమ్. ౫౬

గంధమాల్య మధూత్సేక సమ్మోదిత మహానిలమ్
ఘోరం శూర జనాకీర్ణం మహాంబుధర నిస్స్వనమ్. ౫౭

టీక॥ పతాకాధ్వజసంసక్తం=పట్టె కొంగులతోను రాజ చిహ్నములు వ్రాసిన కొంగులతోను గూడినదియు; శక్తిమానసిపరశ్వథం= శ్రేష్ఠములయినకత్తిగొడ్డళ్లుగలదియు; భీమాశ్వరథమాతంగం=భయంకరములయిన గుఱ్ఱములును రథములును ఏనుంగులునుగలదియు; నానాపత్తిసమాకులం=నానావిధములయినకాలిబంటులచేనిండినదియు; దీప్తశూలగదాఖడ్గప్రాసతోమరకార్ముకం= ప్రకాశించుచున్న శూలములునుగదలును ఖడ్గములును ఈటెలును చిల్లకోలలునుధనుస్సులును గలదియు ఘోరం= భయంకరమును; భీమవిక్రమ పౌరుషం = భయంకరమయిన పరాక్రమమును పౌరుషంబును గలదియు; జ్వలితప్రాసం = ప్రకాశించుచున్నయీటెలుగలదియు; కింకిణీశతనాదితం = చిఱుగంటలనూఱులచే ధ్వనింపఁజేయఁబడినదియు; హేమజాలాచితభుజం= బంగారుసమూహముచే వ్యాపింపఁబడిన భుజంబులు గలదియు; వ్యామిశ్రితపరశ్వథం= సానఁబెట్టఁబడినగొడ్డళ్లుగలదియు; వ్యాఘూర్ణితమహాశస్త్రం = త్రిప్పఁబడినగొప్పయాయుధములుగలదియు; బాణసంసక్తకార్ముకం=బాణముతోఁగూడినధనుస్సుగలదియు; గంధమాల్యమధూత్సేకసంమోదితమహానిలం=గంధములచేతను పుష్పమాలికలచేతను మద్యసేకచేతను సువాసితమయిన పెనుగాలిగలదియు; ఘోరం=భయంకరంబును, ("వికీర్ణియు భయంకరం"బని మూఁడింట టైరెండు మార్గ్లు చెప్పఁబడినది); శూర

జనాకీర్ణం= శూరజనులచే వ్యాపింపఁబడినదియు; మహాంబుధరనిస్స్వనం= గొప్పమేఘముయొక్క ధ్వనివంటిధ్వనిగలదియునగు, తత్=ఆ; రాక్షసబలం= రాక్షససేన; దదృశే=చూడఁబడెను.

అప్పుడు, భయంకరాకారంబగు రాక్షససైన్యము, పట్టుటెక్కెములతోను రాజచిహ్నచిత్రితంబులగు టెక్కెములతోనుంగూడి, భయంకరంబులగు నేనుంగులుగుఱ్ఱంబులురథంబులుంగలిగి, నానావిధవేషాయుధధరులగు పదాతులతో నొప్పుచు, శూలంబులను గదలను ఖడ్గంబులను ప్రాసంబులను దోమరంబులను ధనుస్సులను త్రిగొడ్డళ్లను గొడ్డళ్లను ధరించి, మహాయుధంబులఁగఱగఱం బ్రదీప్పుచున్న, మహావీరులతోఁగూడి, కాంచనాలంకృతంబులగు భుజంబులతో నొప్పుచు, బాణంబులు సంధించినధనుస్సులుగలిగి, రథంబులందలి చిఱుగంటలు మ్రోయ, గంధమాల్యంబులయొక్కయు సీరపానంబుగాఁ ద్రావఁబడిన మద్యంబుయొక్కయు వాసనలగుబాళించుచుఁ దెనుగాలివీవ, భయంకరంబయి, మహాశూరులతోఁగూడినదై, మహామేఘంబువలెఁ గర్జించుచు, నెంతయుఁ జూడనొప్పెను. అని, తాత్పర్యము.

తద్దృష్ట్వా బల మాయాంతం రాక్షసానాం సుదారుణమ్
సంచచాల ప్లవంగానాం బల ముచ్చై ర్ననాదచ. ౫౮

టీక॥ ప్లవంగానాం=వానరులయొక్క; బలం=సైన్యము; ఆయాంతం = వచ్చుచున్న; సుదారుణం = మిక్కిలియుభయంకరమునైన; తత్=ఆ; రాక్షసానాం=రాక్షసులయొక్క; బలం= సైన్యమును; దృష్ట్వా=చూచి; సంచచాల=మిక్కిలియుఁజలించెను. ఉచ్చైః= గట్టిగా; ననాదచ= అఱచెను.

వానరసైనికులు, భయంకరాకారంబగు రాక్షససేనవచ్చుటంజూచి, ఉచ్చైర్నాదంబున, గర్జింపుచుఁగదలెను. అని, తాత్పర్యము.

జవే నాప్లుత్య చ పున స్తద్బలం రక్షసాం మహత్
అభ్యయా త్ప్రత్యరి బలం పతంగాఇవ పావకమ్. ౫౯

టీక॥ మహత్= గొప్పదగు; తత్=ఆ; రక్షసాం= రాక్షసులయొక్క; బ

లం=సైన్యము; పునః=మఱియు; జవేన=వేగముచేత; ఆప్లుత్య=ఎగిరియు; అరిబలం(ప్రతి=శత్రు)బలమునుగూర్చి; పతంగాః=శలభములు; పావకమివ=అగ్నినిగూర్చినవలె; అభ్యాయాత్=పోయెను.

ఆరాక్షసులమహాసేనయు, వేగంబునడుముకుచు, శలభంబులు అగ్నిపైకిం బోవునట్లు, వానరసేనపైకింబోయెను.

అని, తాత్పర్యము.

తేషాం భుజ పరామర్శ వ్యామృష్ట పరిఘాశని
రాక్షసానాం బలం శ్రేష్ఠం భూయస్తర మశోభత. ౬౦

టీ॥ తేషాం = ఆరాక్షసులయొక్క; భుజపరామర్శవ్యామృష్టపరిఘాశని=బాహువుల తాఁకుటచేతఁ దుడువఁబడినయినుపకట్టియలునువజ్రములునుగలదియు; శ్రేష్ఠం=ఉత్తమమునగు; రాక్షసానాం=రాక్షసులయొక్క; బలం=సేన; భూయస్తరం=మిక్కిలి యధికముగా; అశోభత=ప్రకాశించెను.

ఎప్పుడును ఆరాక్షసుల భుజములయందు, రాపిడిగలుగుటవలన, సానపెట్టఁబడినట్లు తళతళం బ్రకాశించుచుండు పరిఘంబులును వజ్రాయుధంబులునుంగలిగియుత్తమంబగునారాక్షససేన యెంతయుం బ్రకాశించెను.

అని, తాత్పర్యము.

తత్రోన్మత్తా ఇవోత్పేతు ర్హరయోఽథ యుయుత్సవః
తరు శైలై రభిఘ్నంతో ముష్టిభిశ్చ నిశాచరాన్. ౬౧

టీక॥ అథ=అంత; తత్ర=అప్పుడు; హరయః=వానరులు; యుయుత్సవః=యుద్ధముసేయఁగోరువారలయి; తరుశైలైః=వృక్షములచేతను బర్వతములచేతను; ముష్టిభిశ్చ=పిడికిళ్లచేతను; నిశాచరాన్=రాక్షసులను; అభిఘ్నంతః=కొట్టుచు; ఉన్మత్తాఇవ=పిచ్చిపట్టినవారివలె; ఉత్పేతుః=ఎగిరిరి.

అంత, నప్పుడు, వానరులు, యుద్ధోత్సాహంబునఁ, బిచ్చిపట్టినట్లు ఎగురుచుఁ, బర్వతంబులచేతను పిడికిళ్లచేతను రాక్షసులం బ్రహరించిరి.

అని, తాత్పర్యము.

తత్రైవా పతతాం తేషాం కపీనా మసిభి శ్శితైః
శిరాంసి సహసా జహ్రూ రాక్షసా భీమదర్శనాః. ౬౨

టీక॥భీమదర్శనాః=భయంకరములయినచూచుటగలు;రాక్షసాః=రాక్షసులు; తత్రైవ=అక్కడ; ఆపతతాం=వచ్చుచున్న; తేషాం=ఆ;కపీనాం=వానరులయొక్క; శిరాంసి=తలలను; శితైః=కఱకులయిన; అసిభిః=కత్తులచేత;సహసా=శీఘ్రముగ;జహ్రూః=హరించిరి.

భయంకరాకారులగు, నారాక్షసులు,వానరులు తమపైకివచ్చినంతనె వారలశిరస్సులను, తీక్ష్ణంబులగు ఖడ్గంబులచేఁ,దటాలున ఖండించిరి.

అని, తాత్పర్యము.

దశనై ర్హృతక ర్ణాశ్చ ముష్టిభిః భిన్నమస్తకాః
శిలాప్రహార భగ్నాంగా విచేరు స్తత్ర రాక్షసాః.౬౩

టీక॥తత్ర=ఆయ్యుద్ధమునందు; రాక్షసాః=రాక్షసులు; దశనైః= పండ్లచేత;హృతకర్ణాశ్చ= హరింపఁబడినచెవులుగలవారలును ; ముష్టిభిః భిన్నమస్తకాః=పిడికిలిచేఁ బగులఁ గొట్టఁబడిన తలలుగలవారలును ; శిలాప్రహారభగ్నాంగాః= రాళ్ళచేఁ గొట్టుటచే తవిఱిగిన యవయవములు గలవారలునై ;విచేరుః=తిరిగిరి.

ఆయ్యుద్ధమునందు , రాక్షసులు, కొందఱు వానరులచేఁ గొఱికివేయఁబడిన చెవులుగలవారలును గొందఱుపిడికిటిపోటులచేఁ బగులఁగొట్టఁబడిన తలలుగలవారలును గొందఱు శిలాప్రహారంబుల విఱువఁబడిన యవయవములుగలవారలును, అయిరి.

అని, తాత్పర్యము.

తత్రైవాప్య పరే తేషాం కపీనా మభిలక్షితాః
ప్రవీరా నభితో జఘ్ను రాక్షసానాం తరస్వినామ్. ౬౪

టీక॥ తత్రైవాపి=అక్కడ; తేషాం=ఆ; కపీనాం=వానరులలో; అభిలక్షితాః=ప్రసిద్ధులగువారలు; అపరే=మఱికొందఱు; అభితః=అంతటను; తర

ల్ప్వనాం= బలవంతులగు; రాక్షసా నాం=రాక్షసులలో; ప్రవీరాన్= మిక్కిలియుపీరులను;జఘ్నుః=వధించిరి.

అట్లు,వానరోత్తములు,మఱికొందఱు, బలవంతులగురాక్షసులలోపలమేటులగువారలఁజెకరింద్రను వధించిరిచ్చిరి.అని, తాత్పర్యము.

తత్రైవాప్య పరే తేషాం కపీనా మసిభి శ్శితైః
హరివీరా న్నిజఘ్నుశ్చ ఘోరరూపా నిశాచరాః. ౬౫

టీక॥తత్రైవాపి=అట్లే; ఘోరరూపాః= భయంకరమయినయాకారముగల;నిశాచరాః=రాక్షసులు; అపరే= మఱికొందఱు; తేషాం=ఆ; కపీనాం= వానరులలో; హరివీరాన్= వీరులయినవానరులను;శితైః=కఱకులయిన;అసిభిః=కత్తులచేత; నిజఘ్నుశ్చ= వధించిరియు.

అట్లే,భయంకరాకారులగురాక్షసులునుగొందఱు,అవ్వానరులలోమేటులగువీరులను,తీక్ష్ణఖడ్గంబులచే, వధించిరుచ్చిరి.అని, తాత్పర్యము.

ఘ్నంత మన్యం జఘానాన్యః పాతయంత మపాతయత్
గర్హమాణం జగర్హాన్యో దశంత మపరో దశత్ ౬౬

టీక॥ అన్యః= మఱియొకఁడు; ఘ్నంతం=కొట్టుచున్న; అన్యం=మఱియొకని; జఘాన=కొట్టెను. పాతయంతం=పడఁద్రోయుచున్నవాని; అపాతయత్=పడఁద్రోసెను. అన్యః= మఱియొకఁడు; గర్హమాణం= నిందించుచున్నవాని; జగర్హ=నిందించెను.అపరః=మఱియొకఁడు; దశంతం=కొఱుకుచున్నవాని; అదశత్=కొఱికెను.

ఆయ్యుద్ధంబున, ఒకఁడు,తన్నుఁగొట్టవచ్చువానిం గొట్టెను; మఱియొకఁడు తన్నుఁబడఁద్రోయువానిం బడఁద్రోసెను; మఱియొకఁడు తన్నునిందించువాని నిందించెను; మఱియొకఁడు, తన్నుఁగొఱుకువానిం గొఱికిపెట్టెను.

అని, తాత్పర్యము.

దేహీత్యన్యో దదాత్యన్యో దదామీ త్యపరః పునః

కింక్లేశయసి తిష్ఠేతి తత్రాన్యోన్యం బభాషిరే. ౬౭

టీక॥ అన్యః=మఱియొకఁడు; శ్లాఘిరే... ప్రహిణి=ఇమ్మనియు; అన్యః = మఱియొకఁడు; దదాతి(ఇతి)=ఇచ్చుచున్నవాఁడనియు; అపరఃపునః= మఱియొకఁడును; దదామీతి= ఇచ్చుచున్నాననియు; కిం=ఎందుకు; క్లేశయసి= శ్రమపెట్టుకొనుచున్నావు? తిష్ఠ=నిలువుము; ఇతి = అనియు; తత్ర=ఆయుద్ధమునందు; అన్యోన్యం=ఒండొరులనుగూర్చి; బభాషిరే=పలికిరి.

ఒకఁడు, "నన్నుఁగొట్టు" మనియు, మఱియొకఁడు,"ఇదిగోకొట్టుచున్నాఁ"డనియు, మఱియొకఁడు "ఇదిగోకొట్టెద"ననియు, మఱియొకండు"ఇట్లెందుకు కష్టపడెదవు? నాయెదుటనిలు"వనియు, నిట్లు,ఆయుద్ధంబున, ఒకరితోనొకరు,వీరాలాపంబులాడిరి.అని, తాత్పర్యము.

విప్రలంబిత వస్త్రంచ విముక్తకవచాయుధమ్
సముద్యత మహాప్రాసం యష్టిశూలాసి సంకులమ్. ౬౮
ప్రావర్తత మహారౌద్రం యుద్ధం వానరరక్షసామ్

టీక॥ వానరరక్షసాం=వానరరాక్షసులయొక్క; యుద్ధం=పోరు; విప్రలంబితవస్త్రంచ= వ్రేలుకాడువస్త్రములుగలుగునట్లుగాను; విముక్తకవచాయుధం= విడువఁబడినకవచములును ఆయుధములునుగలుగునట్లుగాను; సముద్యత మహాప్రాసం= పట్టఁబడినగొప్పయీటెలు గలుగునట్లుగాను; యష్టిశూలాసిసంకులం = యష్టులతోను శూలములతోను కత్తులతోను నిండినట్లుగాను; మహారౌద్రం = మహాభయంకరముగాను; ప్రావర్తత=జరిగెను.

అప్పుడు,వానరరాక్షసులు, కట్టువస్త్రములువీడ వేనికవచంబులును దొలఁగఁజేయాయుధంబులు జాఱిపడఁ, బ్రాసయష్టిశూలఖడ్గంబులతో యుద్ధంబుసేయఁ,బోరుఘోరంబయ్యె.

అని, తాత్పర్యము.

వానరాన్ దశ సప్తేతి రాక్షసా జఘ్నురాహవే. ౬౯
రాక్షసాన్ దశసప్తేతి వానరాశ్చాభ్యపాతయన్

టీక॥ఆహవే=యుద్ధమునందు; రాక్షసాః=రాక్షసులు; వానరాన్=వానరులను; దశ=పదిమందిని; సప్త=ఏడుగురను; ఇతి=ఇట్లు; జఘ్నుః=వధించిరి. వానరాశ్చ=వానరులును; రాక్షసాన్=రాక్షసులను; దశ=పదిమందిని; సప్త=ఏడుగురను; ఇతి=ఇట్లు; అభ్యపాతయన్=పడఁద్రోసిరి.

ఆయుద్ధమునందు, రాక్షసులు, వానరులను, పదుగురను, ఏడుగురను, ఇట్లు, వధించిపుచ్చిరి; అట్లు, వానరులును, రాక్షసులను, పదుగురను, ఏడుగురనుట్లు వధించిపుచ్చిరి. అని, తాత్పర్యము.

విస్రస్త కేశవసనం విధ్వస్త కవచ ధ్వజమ్. ౭౦
బలం రాక్షస మాలంబ్య వానరాః పర్యవారయన్

టీక॥వానరాః=వానరులు; విస్రస్త కేశవసనం=వీడిన వెండ్రుకలును వస్త్రములునుగలదియు; విధ్వస్తకవచధ్వజం=నశించినకవచములును టెక్కెములునుగలదియునగు; రాక్షసం=రాక్షససంబంధియగు; బలం=సైన్యమును; ఆలంబ్య=ఆశ్రయించి; పర్యవారయన్=పరివేష్టించిరి.

తలవెండ్రుకలును వీడినవస్త్రంబులు గలిగి, కవచంబులు భిన్నంబులయి ధ్వజంబులు భగ్నంబులయి కలఁతనొందియున్న రాక్షససేనను, వానరులు చుట్టుముట్టిరి. అని, తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
యుద్ధకాండే, పంచసప్తతితమస్సర్గః.

ఇది, స్పష్టార్థము.

ఇది, పరమార్థచంద్రికాఖ్యానంబగు, శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానంబునందు, యుద్ధకాండ పంచసప్తతితమసర్గటీక, ముగిసినది.

శ్రీ

షట్సప్తతితమసర్గప్రారంభః.

ప్రవృత్తే సంకులే తస్మిన్ ఘోరే వీరజనక్షయే
అంగదః కంపనం వీర మాససాద రణోత్సుకః. ౧

టీక॥సంకులే = నిరంతరమయిన; ఘోరే=భయంకరమయిన; తస్మిన్= ఆ; వీరజనక్షయే= వీరులగుజనులనాశము; ప్రవృత్తే=జరుగుచుండఁగా; రణోత్సుకః=యుద్ధమునందుత్సాహముగల; అంగదః=అంగదుఁడు; వీరం=పరాక్రమవంతుఁడగు; కంపనం=కంపనుని; ఆససాద=సమీపించెను.

అట్లునిరంతరంబుగా ననేకవీరులనశింపఁజేయునట్టిభయంకరమయినయుద్ధంబగుటయు, యుద్ధోత్సాహంబున, నంగదుండు, వీరుఁడగుకంపనునిమీఁదికేఁబోయెను. అని, తాత్పర్యము.

ఆహూయ సోఽంగదం కోపా త్తాడయామాస వేగితః
గదయా కంపనః పూర్వం సచచాల భృశాహతః. ౨

టీక॥సః=ఆ; కంపనః=కంపనుఁడు; అంగదం=అంగదుని; ఆహూయ=పిలిచి; కోపాత్=కోపమువలన; వేగితః=వేగముగలవాఁడై; పూర్వం=ముందు; గదయా=గదచేత; తాడయామాస=కొట్టెను; సః=ఆయంగదుఁడు; భృశాహతః = మిక్కిలియుఁగొట్టఁబడినవాఁడై; చచాల=చలించెను.

ఆకంపనుఁడు, కోపంబున, మహావేగుండై, యంగదునిరమ్మురమ్మనిపిలిచి, ముందతనిగదచేఁబ్రహరింప, నయ్యంగదుండును, ఆదెబ్బచేఁబీడితుండై, మూర్ఛిల్లెను. అని, తాత్పర్యము.

ససంజ్ఞాం ప్రాప్య తేజస్వీ చిక్షేప శిఖరం గిరేః
అర్దితశ్చ ప్రహారేణ కంపనః పతితో భువి. ౩

టీక॥ తేజస్వీ= అధికమయినపరాక్రమముగల; సః=ఆయంగదుఁడు; సంజ్ఞాం=తెలివిని; ప్రాప్య=పొంది; గిరేః=పర్వతముయొక్క; శిఖరం= శృంగమును; చిక్షేప=వేసెను. కంపనః=కంపనుండు; ప్రహారేణ=దెబ్బచేత; అర్దితః=పీడితుండునై; భువి=నేలయందు; పపాత=పడెను.

మహాపరాక్రమశాలియగు నంగదుండు, అంతం దెలివొంది, ఒకపర్వతశిఖరంబుఁ బెఱికించి, కంపనునిపై నేయ, నతండు, మృతుండై, నేలంగూలెను.

అని, తాత్పర్యము.

తతస్తు కంపనం దృష్ట్వా శోణితాక్షో హతం రణే
రథేనాభ్యపతత్ క్షిప్రం తత్రాంగద మభీతవత్. ౪

టీక॥ తతస్తు= అంతట; శోణితాక్షః=శోణితాక్షుఁడు; రణే=యుద్ధమునందు; హతం=చంపఁబడిన; కంపనం=కంపనుని; దృష్ట్వా=చూచి; తత్ర=అప్పుడు; అభీతవత్= భయములేనట్లుగా; అంగదం=అంగదునిగూర్చి; క్షిప్రం=శీఘ్రముగా; రథేన=రథముచేత; అభ్యపతత్=పరుగెత్తెను.

అంత, శోణితాక్షుండు, కంపనుండు యుద్ధంబున హతుండగుటం జూచి, నిర్భయుండుగా, నంగదునిమీఁదికి, రథంబుఁదోలించెను.

అని, తాత్పర్యము.

సోంగదం నిశితై ర్బాణై స్తదా వివ్యాధ వేగితః
శరీరదారణై స్తీక్ష్ణైః కాలాగ్ని సమవిగ్రహైః. ౫

టీక॥ తదా=అప్పుడు; సః= ఆశోణితాక్షుఁడు; వేగితః=వేగముగలవాఁడై, శరీరదారణైః = దేహమును భేదించునవియు; తీక్ష్ణైః=కఱకులయినవియు; కాలాగ్నిసమవిగ్రహైః= ప్రలయకాలాగ్నియొక్క రూపము వంటి రూపముగలవియునగు; నిశితైః = భయంకరములయిన; బాణైః=బాణములచేత; అంగదం= అంగదుని; వివ్యాధ=కొట్టెను.

అప్పుడు, శోణితాక్షుఁడు, మహావేగంబున, శరీరభేదనంబులును తీక్ష్ణంబు

లును ప్రలయకాలానల సమానంబులును మహాభయంకరంబులునగు బాణంబులచేనంగదునిఁబ్రహరించెను.

అని, తాత్పర్యము.

క్షురక్షురప్రై ర్నారాచై ర్వత్సదంతై శ్శిలీముఖైః
కర్ణిశల్య విపాఠైశ్చ బహుభి ర్నిశితైశ్శరైః. ౬
అంగదః ప్రతివిద్ధాంగో వాలిపుత్రః ప్రతాపవాన్
ధనురగ్ర్యం రథం బాణాన్ మమర్ద తరసాబలీ. ౭

టీక॥ వాలిపుత్రః=వాలియొక్కకొడుకును; ప్రతాపవాన్=అధికమయిన పరాక్రమముగలవాఁడును; బలీ=అధికమయినబలముగలవాఁడునగు; అంగదః=అంగదుఁడు; క్షురక్షురప్రైః = మంగలికత్తివంటి బాణములచేతను అర్ధచంద్రాకారబాణములచేతను; నారాచైః= అంతయునినుపవైనబాణములచేతను; వత్సదంతైః= దూడయొక్కదంతములవంటి బాణములచేతను; శిలీముఖైః = కంకపక్షిమొక్కలవంటిముఖములుగలబాణములచేతను; కర్ణిశల్యవిపాఠైశ్చ=రెండుప్రక్కలను చెవులుగలబాణములచేతను, సగముఇనుపవైనబాణములచేతను గన్నేటియాకు కొనవంటిబాణములచేతను; బహుభిః = పెక్కులయిన; నిశితైః= కఱకులయిన; శరైః=బాణములచేతను ; ప్రతివిద్ధాంగః= కొట్టఁబడినయవయవములు గలవాఁడై; అగ్ర్యం=శ్రేష్ఠమయిన; ధనుః=ధనుస్సును; రథం=రథమును; బాణాన్=బాణములను; మమర్ద = మర్దించెను.

వాలికొమారుండును మహాపరాక్రమశాలియు మహాబలుండునగు నంగదుండు, శోణితాక్షుండు ప్రయోగించిన మంగలకత్తివంటిబాణంబులచేతను అర్ధచంద్రాకారబాణంబులచేతను అంతయునినుమునఁ జేయఁబడిన బాణంబులచేతను వత్సదంతాకారబాణంబులచేతనుకంకపత్రాకార బాణంబులచేతను యుభయపార్శ్వంబులఁ గర్ణంబులుగలబాణంబులచేతను సగముఇనుమునఁ జేయఁబడిన బాణంబులచేతను గరవీరపత్రాగ్రసదృశంబులచేతను మఱియుం బెక్కుకఱకు బాణంబులచేతను దాడి

తుండై, ఆశోణితాక్షునియుత్తమంబగు ధనుస్సును రథంబును బాణంబులనునుగ్గు గావించెను. అని, తాత్పర్యము.

శోణితాక్ష స్తతః క్షిప్ర మసిచర్మ సమాదదే
ఉత్పపాత దివం క్రుద్ధో వేగవా నవిచారయన్. ౮

టీక॥ తతః=అంత; శోణితాక్షః=శోణితాక్షుఁడు; క్షిప్రం=శీఘ్రముగా; అసిచర్మ=వాలునుపలుకను; ఆదదే=గ్రహించెను. క్రుద్ధః= కోపించినవాఁడై; వేగవాన్ = అధికమయినవేగము గలవాఁడై; అవిచారయన్= విచారింపనివాఁడై; దివం= ఆకాశమునుగూర్చి; ఉత్పపాత=ఎగిరెను.

అంత, శోణితాక్షుండు, కుపితుండై వాలునుడాలునుంగొని, యెంతమాత్రము విచారము సేయక, మహావేగంబుననాకాశంబునకు, ఎగసెను.

అని, తాత్పర్యము.

తం క్షిప్రతర మాప్లుత్య పరామృశ్యాం గదో బలీ
కరేణ తస్య తం ఖడ్గం సమాచ్ఛిద్య ననాద చ. ౯

టీక॥ బలీ=అధికమయినబలముగల; అంగదః=అంగదుఁడు; క్షిప్రతరం=మిక్కిలియుశీఘ్రముగా; ఆప్లుత్య= ఎగిరి; తం=ఆశోణితాక్షుని; పరామృశ్య=పట్టుగొని; కరేణ=చేఁచేత; తస్య = ఆ శోణితాక్షునియొక్క; తం=ఆ; ఖడ్గం=కత్తిని; సమాచ్ఛిద్య=పెఱికికొని; ననాద చ=అఱచెను.

మహాబలుండగునంగదుండు, అత్యధికవేగంబుననాకాశంబునకుద్గమించి, యాశోణితాక్షునిం బట్టుకొని, యాతనిచేతిమహాఖడ్గంబునూడిపెఱికికొని, సింహనాదంబుగావించెను.

అని, తాత్పర్యము.

తస్యాం సఫలకే ఖడ్గం నిజఘాన తతోంగదః
యజ్ఞోపవీతవ చ్చైనం చిచ్ఛేద కపికుంజరః. ౧౦

టీక॥ తతః=అంత; అంగదః=అంగదుఁడు; తస్య= ఆశోణితాక్షునియొక్క

అంసఫలకే=పలకవంటిభుజమునందు; ఖడ్గం=కత్తిని;నిజఘాన=కొట్టెను. కపికుంజరః= వానరశ్రేష్ఠుఁడగు నంగదుఁడు; ఏనం=ఈశోణితాక్షుని; యజ్ఞోపవీతవచ్చ-యజ్ఞోపవీతమువలెను;చిచ్ఛేద=నఱకెను.

అంత,వానరోత్తముఁడగునంగదుండు,ఆశోణితాక్షునిభుజశిఖరంబున, ఖడ్గంబుచే,యజ్ఞోపవీతంబులాగున ఛేదించెను. అని, తాత్పర్యము.

తం ప్రగృహ్య మహాఖడ్గం వినద్య చ పునఃపునః
వాలిపుత్రో౽భి దుద్రావ రణశీర్షే పరానరీన్. ౧౧

టీక॥వాలిపుత్రః= వాలికుమారుఁడగునంగదుఁడు;రణశీర్షే= యుద్ధాగ్రమునందు;తం=ఆ;మహాఖడ్గం= గొప్పకత్తిని;ప్రగృహ్య= గ్రహించి;పునఃపునః= మాటిమాటికి;వినద్యచ= అఱచియు;అపరాన్=ఇతరులయిన;అరీన్= శత్రువులనుగూర్చి;అభిదుద్రావ= పరుగెత్తెను.

వాలికుమారుండగు నంగదుండు,అమ్మహాఖడ్గంబుగ్రహించి , మాటిమాటికి సింహనాదంబులు సేయుచు, యుద్ధంబున,నితరరాక్షసులపైకిఁబోయెను.

అని, తాత్పర్యము.

ఆయసీంతు గదాం వీరః ప్రగృహ్య కనకాంగదః
శోణితాక్ష స్సమావిధ్య తమేవా నుపపాతహ. ౧౨

టీక॥కనకాంగదః = బంగారుబాహుపురులుగలవాఁడును;వీరః= పరాక్రమవంతుఁడునగు ; శోణితాక్షః= శోణితాక్షుఁడును; ఆయసీం= ఇనుపదైన;గదాం=గదను; ప్రగృహ్య= గ్రహించి;సమావిధ్య=త్రిప్పి;తమేవ= అయంగదునే;అనుపపాత= వెంబడించెను ("హ"అనునది పాదపూరణార్థము).

బంగారు బాహుపురులు ధరించియుండు వీరుండగు శోణితాక్షుండును, ఇనుపగదనుగ్రహించి గిఱగిఱం ద్రిప్పుచు,నాయంగదుని వెంబడించెను.

అని, తాత్పర్యము.

ప్రజంఘ సహితో వీరో యూపాక్షస్తు తతో బలీ
రథేనాఽభియయౌ క్రుద్ధో వాలిపుత్రం మహాబలమ్. ౧౩

టీక॥ తతః=అంత; బలీ= బలవంతుండగు; వీరః = పరాక్రమశాలియయిన; యూపాక్షస్తు= యూపాక్షుండును; క్రుద్ధః=కుపితుండై; ప్రజంఘసహితః= ప్రజంఘునితోఁగూడినవాఁడై; రథేన= రథముచేత; మహాబలం= అధికమయిన బలముగల; వాలిపుత్రం= అంగదునిగూర్చి; అభియయౌ=పోయెను.

అంత, బలవంతుఁడును బరాక్రమశాలియునగు యూపాక్షుండు, కుపితుండై, ప్రజంఘుండుతోఁగూడ, మహాబలశాలియగు నంగదునిపై రథంబుఁదోలించెను. అని, తాత్పర్యము-

తయోర్మధ్యే కపిశ్రేష్ఠ శ్శోణితాక్ష ప్రజంఘయోః
విశాఖయో ర్మధ్యగతః పూర్ణచంద్ర ఇవాభవత్. ౧౪

టీక॥ కపిశ్రేష్ఠః=వానరశ్రేష్ఠుఁడగు నంగదుఁడు; తయోః=ఆ; శోణితాక్ష ప్రజంఘయోః= శోణితాక్షునియొక్కయుఁ బ్రజంఘునియొక్కయు; మధ్యే= నడుమ; విశాఖయోః= విశాఖానక్షత్రములయొక్క; మధ్యగతః= నడుమనొందిన; పూర్ణచంద్రఇవ=నిండుచంద్రునివలె; అభవత్=ఉండెను.

వానరశ్రేష్ఠుఁడగు నంగదుఁడు, ఆశోణితాక్షప్రజంఘులనడుమ, విశాఖానక్షత్రముల రెండింటినడుమనుండు పూర్ణచంద్రునిభంగి జెజరిల్లెను.

అని, తాత్పర్యము.

అంగదం పరిరక్షంతౌ మైందో ద్వివిద ఏవ చ
తస్య తస్థతు రభ్యాశే పరస్పర దిదృక్షయా. ౧౫

టీక॥ మైందః=మైందుఁడును; ద్వివిద ఏవచ=ద్వివిదుఁడును; అంగదం=అంగదుని; పరిరక్షంతౌ = రక్షించువారలయి; పరస్పరదిదృక్షయా=ఒండొరులఁజూడనిచ్ఛచేత; తస్య=ఆయంగదునియొక్క; అభ్యాశే=సమీపమునందు;

తస్థతుః=నిలిచిరి.

మైందుండును ద్వివిదుండును, అంగదునిరక్షణార్థమయి, యుద్ధము సేయఁగోరి, యంగదునిసమీపంబున నిలిచిరి.అని, తాత్పర్యము.

అభిపేతు ర్మహాకాయాః ప్రతియత్తా మహాబలాః
రాక్షసా వానరాన్ రోషా దసిచర్మ గదాధరాః. ౧౬

టీక॥ మహాకాయాః= గొప్పదేహముఁగలవారలును; మహాబలాః= అధికమయినబలముగలవారలునగు; రాక్షసాః=రాక్షసులు; ప్రతియత్తాః=సన్నద్ధులయి; అసిచర్మగదాధరాః= వాలునుడాలును గదలనుధరించిన వారలయి; రోషాత్=కోపమువలన; వానరాన్=వానరులనుగూర్చి; అభిపేతుః=పోయిరి.

భయంకరాకారులును మహాబలశాలులునగునా రాక్షసులు, యుద్ధసన్నద్ధులయి, కత్తులను డాలులను గదలను దాల్చి, మహారోషంబున, వానరులపై కడలిరి.అని, తాత్పర్యము.

త్రయాణాం వానరేంద్రాణాం త్రిభీ రాక్షసపుంగవైః
సంసక్తానాం మహద్యుద్ధ మభవ ద్రోమహర్షణమ్. ౧౭

టీక॥వానరేంద్రాణాం= వానరోత్తములు;త్రయాణాం= ముగ్గురును; త్రిభిః=ముగ్గురయిన; రాక్షసపుంగవైః= రాక్షసశ్రేష్ఠులతో; సంసక్తానాం=చేరినవారలుకాఁగా; రోమహర్షణం = వెంట్రుకలను గగుర్పాటునొందునట్లుచేయునట్టి;మహత్= గొప్పదగు; యుద్ధం=పోరు;అభవత్=అయ్యెను.

అంగద ద్వివిదమైందులు ముగ్గురు వానరోత్తములును, ప్రజంఘయూపాక్షశోణితాక్షులముగ్గురి రాక్షసులతోనుం దలపడ,నప్పుడు, రోమహర్షణంబగుమహాయుద్ధంబయ్యెను.

అని, తాత్పర్యము.

తేతు వృక్షాన్ సమాదాయ సంప్రచిక్షిపు రాహవే

ఖడ్గేన ప్రతిచిచ్ఛేద తాన్ ప్రజంఘో మహాబలః. ౧౮

టీక॥ తేతు=ఆవానరులును ; ఆహవే=యుద్ధమునందు ; వృక్షాన్=చెట్లను;సమానీయ=తెచ్చి;సంప్రచిక్షిపుః=వేసిరి. మహాబలః=అధికమయినబలముగల;ప్రజంఘః=ప్రజంఘుఁడు; తాన్=ఆవృక్షములను; ఖడ్గేన=కత్తిచేత;ప్రతిచిచ్ఛేద=నఱికెను.

ఆవానరులు,యుద్ధంబున,రాక్షసుల పై,వృక్షంబులందెచ్చివేయ, మహాబలశాలియగు ప్రజంఘుండు,ఖడ్గంబుననావృక్షంబుల ఛేదించెను.

అని,తాత్పర్యము.

రథానశ్వాన్ ద్రుమైశ్శైలై స్తే ప్రచిక్షిపు రాహవే
శరౌఘైః ప్రతిచిచ్ఛేద తాన్ యూపాక్షో నిశాచరః. ౧౯

టీక॥ తే=ఆవానరులు; ద్రుమైః=వృక్షములచేతను;శైలైః= పర్వతములచేతను;రథాన్=రథములను; అశ్వాన్=గుఱ్ఱములను;ప్రచిక్షిపుః=వేసిరి. యూపాక్షః=యూపాక్షుఁడను;నిశాచరః=రాక్షసుఁడు;తాన్= ఆవృక్షపర్వతములను;శరౌఘైః= బాణసమూహములచేత;ప్రతిచిచ్ఛేద=నఱికెను.

ఆవానరులు,యుద్ధంబున రథాశ్వంబులపై,వృక్షంబులను బర్వతంబులను వేయ,యూపాక్షుండు బాణసమూహంబుల,వానినివారించెను.

అని,తాత్పర్యము.

సృష్టాన్ ద్వివిద మైందాభ్యాం ద్రుమా నుత్పాట్య వీర్యవాన్
బభంజ గదయా మధ్యే శోణితాక్షః ప్రతాపవాన్. ౨౦

టీక॥వీర్యవాన్= అధికమయినబలిమిగలవాఁడును;ప్రతాపవాన్= పరాక్రమవంతుఁడునగు;శోణితాక్షః=శోణితాక్షుఁడు;ద్వివిదమైందాభ్యాం= ద్వివిదునిచేతను మైందునిచేతను; ఉత్పాట్య= పెఱికి;సృష్టాన్= విడువఁబడిన ; ద్రుమాన్=వృక్షములను;మధ్యే = నడుమను;గదయా=గదచేత; బభంజ= విఱిచెను.

బలవంతుండును బరాక్రమశాలియు

స ౭౬

నగుశోణితాక్షుండును, మైందద్వివిదులు ప్రయోగించినవృక్షంబులను, గదచే, ననమునఁ, భంజించివైచెను.

అని, తాత్పర్యము.

ఉద్యమ్య విపులం ఖడ్గం పరమర్మనికృంతనమ్
ప్రజంఘో వాలిపుత్రాయ అభిదుద్రావ వేగితః. ౨౧

టీక॥ ప్రజంఘః=ప్రజంఘుఁడు; పరమర్మనికృంతనం=శత్రువులజీవస్థానములఁ ఛేదించునట్టి; విపులం=పెద్దదైన; ఖడ్గం=కత్తిని; ఉద్యమ్య=పట్టుకొని; వేగితః= వేగముగలవాఁడై; వాలిపుత్రాయ=వాలికుమారుఁడగునంగదునికొఱకు; అభిదుద్రావ=పరుగెత్తెను.

ప్రజంఘుండు, శత్రుమర్మస్థానంబులఁ ఛేదించునట్టిమహాఖడ్గంబుఁబట్టుకొని, మహావేగంబున, వాలికుమారుఁడగునంగదునిపైకిఁబోయెను.

అని, తాత్పర్యము.

తమభ్యాశగతం దృష్ట్వా వానరేంద్రో మహాబలః
ఆజఘానా శ్వకర్ణేన ద్రుమేణా తిబల స్తదా. ౨౨

టీక॥ మహాబలః=అధికమయినబలముగలవాఁడును; అతిబలః = అధికమయినపరాక్రమముగలవాఁడునగు; వానరేంద్రః = వానరశ్రేష్ఠుఁడు యగునంగదుఁడు; తదా= అప్పుడు; అభ్యాశగతం=సమీపమునొందిన; తం=ఆ ప్రజంఘునిన్; దృష్ట్వా=చూచి; అశ్వకర్ణేన ఇనుమద్దియను; ద్రుమేణ=చెట్టుచేత; ఆజఘాన=కొట్టెను.

మహాబలపరాక్రమశాలియగువానరశ్రేష్ఠుండంగదుండు, అప్పుడా ప్రజంఘుండుతనపైకివచ్చుటంజూచి, ఇనుమద్దిచెట్టుతోనతనింగొట్టెను.

అని, తాత్పర్యము.

బాహుం చాస్య సనిస్త్రింశ మాజఘాన సముష్టినా
వాలిపుత్రస్య ఘాతేన సపపాత క్షితా వసిః. ౨౩

టీక॥ సః= ఆయంగదుఁడు; అస్య=ఈప్రజంఘునియొక్క; సనిస్త్రింశం=క

త్తితోఁగూడిన; బాహుః = చేతిసంగుడ; ముష్టినా = పిడికిలిచేత; అజఘాన = కొట్టెను. వాలిపుత్రస్య = వాలికుమారుఁడగునంగదునియొక్క; ఘాతేన = దెబ్బచేత; సః = ఆ; అసిః = ఖడ్గము; క్షితౌ = నేలయందు; పపాత = పడెను.

అంగదుండు, సుత్తియుక్తంబు తోఁగూడినప్రజంఘునిభుజంబును పిడికిటం బొడిచిన, నాదెబ్బకు, ఖడ్గంబతనిభుజంబునుండి జారి నేలంబడెను.

అని, తాత్పర్యము.

తం దృష్ట్వా పతితం భూమౌ ఖడ్గ ముత్పలసన్నిభమ్
ముష్టిం సంవర్తయామాస వజ్రకల్పం మహాబలః. ౨౮

టీక॥ మహాబలః = అధికమయినబలముగలప్రజంఘుఁడు; భూమౌ = నేలయందు; పతితం = పడిన; ఉత్పలసన్నిభం = (నల్ల)కలువతో సమానమయిన; తం = ఆ; ఖడ్గం = కత్తిని; దృష్ట్వా = చూచి; వజ్రకల్పం = వజ్రముతోసమానమయిన; ముష్టిం = పిడికిలిని; సంవర్తయామాస = మడిచెను.

మహాబలుండగుప్రజంఘుండు, నల్లకలువకాంతివంటికాంతిగలఖడ్గంబు నేలంబడుటఁజూచి, వజ్రసమానంబగు పిడికిలి నలవరించెను. అని, తాత్పర్యము.

లలాటే స మహావీర్య మంగదం వానరర్షభమ్
అజఘాన మహాతేజా స్సముహూర్తం చచాల హ. ౨౯

టీక॥ మహాతేజాః = అధికమయినమహాపరాక్రమముగల; సః = ఆప్రజంఘుఁడు; మహావీర్యం = అధికమయినపరాక్రమముగల; వానరర్షభం = వానరశ్రేష్ఠుఁడగు; అంగదం = అంగదుని; లలాటే = నొసటియందు; అజఘాన = కొట్టెను. సః = ఆయంగదుఁడు; ముహూర్తం = స్వల్పకాలము; చచాల = చలించెను. "హ" అనునది పాదపూరణార్థము.

మహాపరాక్రమశాలియగు నాప్రజంఘుండు, మహావీర్యుండయినవానరశ్రేష్ఠునంగదుని లలాటంబునం బొడువ, నతండు, కొంచెము, మూర్ఛిల్లెను.

అని, తాత్పర్యము.

స సంజ్ఞాం ప్రాప్య తేజస్వీ వాలిపుత్రః ప్రతాపవాన్
ప్రజంఘస్య శిరః కాయా త్ఖడ్గే నాపాతయ త్క్షితౌ. ౨౮

టీక॥ తేజస్వీ = అధికమయినకాంతిగల; ప్రతాపవాన్ = పరాక్రమవంతుండగు; సః = ఆ; వాలిపుత్రః = వాలికుమారుఁడైనయంగదుండు; సంజ్ఞాం = తెలివిని; ప్రాప్య = పొంది; ఖడ్గేన = కత్తిచేత; ప్రజంఘస్య = ప్రజంఘునియొక్క; శిరః = శిరమును; కాయాత్ = దేహమునుండి; క్షితౌ = నేలయందు; అపాతయత్ = పడవేసెను.

మహాతేజుండును మహావీర్యుండును నగువాయంగదుండు, అంతఁ గొంతవడికిఁ దెలివొంది ఖడ్గంబుచే, ప్రజంఘునిశిరస్సును నేలఁ డొల్ల నేసెను.

అని, తాత్పర్యము.

స యూపాక్షో ఽశ్రుపూర్ణాక్షః పితృవ్యే నిహతే రణే
అవరుహ్య రథా త్క్షిప్రం క్షీణేషుః ఖడ్గమాదదే. ౨౯

టీక॥ రణే = యుద్ధమునందు; పితృవ్యే = పినతండ్రి యగుప్రజంఘుఁడు; నిహతే = వధింపఁబడినవాఁడగుచుండఁగా; సః = ఆ; యూపాక్షః = యూపాక్షుఁడు; అశ్రుపూర్ణాక్షః = నీళ్లతో నిండినకన్నులుగలవాఁడై; క్షీణేషుః = నశించిన బాణములుగలవాఁడై, కావున నే; క్షిప్రం = శీఘ్రముగా; రథాత్ = రథమునుండి; అవరుహ్య = దిగి; ఖడ్గం = కత్తిని; ఆదదే = గ్రహించెను.

యుద్ధమునందుఁ దనపినతండ్రి ప్రజంఘుండు నిహతుండగుటంజూచి, కన్నులుండఁ గన్నీళ్లు గారుచు, బాణంబులన్నియు ముగియుటం జేసి, శీఘ్రంబున రథంబుననుండి డిగ్గి, ఖడ్గంబు ధరించెను.

అని, తాత్పర్యము.

త మాపతంతం సంప్రేక్ష్య యూపాక్షం ద్వివిద స్త్వరన్
ఆజఘా నోరసి క్రుద్ధో జగ్రాహ చ బలా ద్బలీ. ౩౦

టీక॥ బలీ = అధికమయినబలముగల; ద్వివిదః = ద్వివిదుఁడు; ఆపతంతం = వచ్చుచున్న; తం = ఆ; యూపాక్షం = యూపాక్షుని; సంప్రేక్ష్య = చూచి; క్రుద్ధః = కోపించినవాఁడై; త్వరన్ = వేగిరపడుచు; ఉరసి = ఱొమ్మునందు; ఆజఘా



న=కొట్టెను. బలాత్=బలాత్కారము వలన; జగ్రాహచ=పట్టుకొనెను.

బలవంతుండగు ద్వివిదుండు, గదాపాతముదప్పుటంజూచి, క్రుద్ధుండై, వేగముగ నతనిపైకొరస్పంజదలచి, బలాత్కారముగ నతనిఁబట్టుకొనెను.

అని, తాత్పర్యము.

గృహీతం భ్రామితం దృష్ట్వా శోణితాక్షో మహాబలః
ఆజఘాన గదాగ్రేణ వక్షసి ద్వివిదం తతః. ౨౯

టీ॥ తతః=అంత; మహాబలః=అధికమయిన బలముగల; శోణితాక్షః=శోణితాక్షుఁడు; గృహీతం=పట్టుకొనంబడిన; భ్రామితం=త్రోఁబుట్టువగు; దృష్ట్వా=చూచి; ద్వివిదం=ద్వివిదుని; గదాగ్రేణ=గదయొక్క కొనచేత; వక్షసి=రొమ్మునందు; ఆజఘాన=కొట్టెను.

అంత, మహాబలశాలి యగు శోణితాక్షుండు, తన్నుఁ బట్టుకొనుటంజూచి, కోపముగాన, గదతో, ద్వివిదునిరొమ్మునం గొట్టెను. అని, తాత్పర్యము.

స గదాభిహతస్తేన చచాల చ మహాబలః
ఉద్యతాం చ పునస్తస్య జహార ద్వివిదో గదామ్. ౩౦

టీ॥ మహాబలః=అధికమయిన బలముగల; సః=ఆ ద్వివిదుండు; తేన=ఆశోణితాక్షునిచేత; గదాభిహతః=గదచేఁ గొట్టఁబడినవాఁడై; చచాల=చలించెను. ద్వివిదః=ద్వివిదుండు; పునః=మరల; ఉద్యతాం=ఎత్తఁబడిన; తస్య=ఆశోణితాక్షునియొక్క; గదాం=గదను; జహార=హరించెను.

మహాబలుండగు ద్వివిదుండు, శోణితాక్షుని గదచేఁ గొట్టఁబడి చలించి మరల నాశోణితాక్షుండు గొట్టఁగడఁగిన గదను, తానెగసి పెఱికికొనెను. అని, తాత్పర్యము.

ఏతస్మిన్నంతరే వీరో మైందో వానరయూథపః
యూపాక్షం తాడయామాస తలేనోరసి వీర్యవాన్. ౩౧

టీక॥ ఏతస్మిన్=ఈ; అంతరే=మధ్యమునందు; వీరః=పరాక్రమశాలియును; వీర్యవాన్=అధికమయిన బలముగలవాఁడునగు; వానరయూథపః=వానరసమూహమును బాలించునట్టి; మైందః=మైందుఁడు; యూపాక్షం=యూపాక్షుని; ఉరసి=ఱొమ్మునందు; తలేన=అఱచేతిచేత; తాడయామాస=కొట్టెను.

ఇంతలో, మహాబలపరాక్రమశాలియగు మైందుండను వానరయూథపుఁడు, యూపాక్షుని ఱొమ్మున నఱచేతం గొట్టెను. అని, తాత్పర్యము.

తౌ శోణితాక్ష యూపాక్షౌ ప్లవంగాభ్యాం తరస్వినౌ
చక్రతు స్సమరే తీవ్ర మాకర్షో త్పాటనం భృశమ్. ౩౨

టీక॥ తరస్వినౌ=బలవంతులగు; తౌ=ఆ; శోణితాక్షయూపాక్షౌ=శోణితాక్షుండును యూపాక్షుండును; ప్లవంగాభ్యాం=మైందద్వివిదులతో; సమరే=యుద్ధమునందు; భృశం=మిక్కిలియు; తీవ్రం=తీక్ష్ణముగా; ఆకర్షోత్పాటనం=లాగుటనుగొట్టుటను; చక్రతుః=చేసిరి.

బలవంతులగు నాశోణితాక్షయూపాక్షులు, అయ్యుద్ధంబున మైందద్వివిదులతోఁ దలపడి, యొకరి నొకరు లాగుకొనుచుఁ గొట్టుకొనిరి. అని, తాత్పర్యము.

ద్వివిద శ్శోణితాక్షంతు విదదార నఖై ర్ముఖే
నిష్పిపేషచ వేగేన క్షితావా విధ్య వీర్యవాన్. ౩౩

టీక॥ వీర్యవాన్=పరాక్రమవంతుఁడగు; ద్వివిదస్తు=ద్వివిదుఁడు; శోణితాక్షంతు=శోణితాక్షుని; ముఖే=ముఖమునందు; నఖైః=గోళ్లచేత; విదదార=చీల్చెను. వేగేన=వేగముచేత; క్షితౌ=నేలయందు; ఆవిధ్య=కొట్టి; నిష్పిపేష=పిసికెను.

పరాక్రమవంతుండగుద్వివిదుండు, గోళ్లచేశోణితాక్షునిముఖంబంతయుఁ జీల్చి, వేగంబున నేలపైఁగొట్టి, యతనిదేహమంతయుఁ బిసికి ముద్దగావించెను. అని, తాత్పర్యము.

యూపాక్షమపి సంక్రుద్ధో మైందో వానరయూథపః
పీడయామాస బాహుభ్యాం స పపాత హతః క్షితౌ. ౩౪

టీక॥ వానరయూథపః = వానరోత్తముఁడగు; మైందోఽపి = మైందుండును; సంక్రుద్ధః=మిక్కిలియుఁ గోపించినవాఁడై, యూపాక్షం = యూపాక్షుని; బాహుభ్యాం=చేతులచేత; పీడయామాస=కొట్టెను. సః= అతండు; హతః=చంపఁబడినవాఁడై; క్షితౌ=నేలయందు; పపాత=పడెను.

వానరశ్రేష్ఠుండగు మైందుండును, పరమకుపితుండై, యూపాక్షుని రెండు చేతులతోఁ గొట్ట, నా రాక్షసుండు హతుండై నేలం గూలెను.

అని, తాత్పర్యము.

హతప్రవీరా వ్యథితా రాక్షసేంద్రచమూ స్తదా
జగామాభిముఖీ సా తు కుంభకర్ణ సుతో యతః. ౩౫

టీక॥ తదా=అప్పుడు; సా=ఆ; రాక్షసేంద్రచమూః= రాక్షసనాథుండగు రావణుని సేనయు; హతప్రవీరా= చంపఁబడిన మహావీరులుగలదై; వ్యథితా=దుఃఖము నొందినదై; యతః = ఎచ్చట; కుంభకర్ణసుతః=కుంభకర్ణుని కొడుకు; అస్తి(అధ్యాహృతము) = ఉన్నాఁడో; తతః(అధ్యాహృతము)= అచ్చటికి; అభిముఖీ= ఎదురుమోముగలదై; జగామ=పోయెను.

అప్పుడు, అట్లు రాక్షసమహావీరులు పెక్కండ్రు గూలుటయు, ఆ రాక్షససేన భయము పడి, కుంభకర్ణుని కుమారుండుండు స్థలంబునకభిముఖమైనడచెను.

అని, తాత్పర్యము.

ఆపతంతీం చ వేగేన కుంభస్తాం సాంత్వయచ్చమూమ్

టీక॥ వేగేన=వేగముచేత ; ఆపతంతీం=వచ్చుచున్న; తాం= ఆ; చమూం= సేనను; కుంభః=కుంభుఁడు; సాంత్వయత్(అసాంత్వయత్)= ఊఱడించెను.

కుంభుండు, అట్లు వేగంబునఁ దన యొద్దకు వచ్చుచున్న సేనకు ధైర్యంబుఁజె

ప్పి యూఱడించెను. అని. తాత్పర్యము.

అథో తదుత్కృష్టం మహావీర్యై రలబ్ధలక్ష్యైః ప్లవంగమైః. ౩౬
నిపాతితమహావీరాం దృష్ట్వా రక్షశ్చమూం తతః
కుంభః ప్రచక్రే తేజస్వీ రణే కర్మ సుదుష్కరమ్. ౩౭

టీక॥అథ=అంత; ఉత్కృష్టం= శ్రేష్ఠుఁడైన; రక్షః= రాక్షసుఁడైన; తేజస్వీ=అధికమయిన పరాక్రమముగల; కుంభః=కుంభుఁడు; మహావీర్యైః= అధికమయినపరాక్రమము గలవారలును; అలబ్ధలక్ష్యైః= ఎదురులేనివారలునగు; ప్లవంగమైః= వానరులచేత; నిపాతితమహావీరాం= పడఁద్రోయఁబడిన గొప్ప వీరులుగల; చమూం= సేనను; దృష్ట్వా= చూచి; తతః=అటుపిమ్మట; రణే= యుద్ధమునందు; సుదుష్కరం= ఎంతమాత్రము చేయనలవిగాని; కర్మ=కార్యమును; ప్రచక్రే=చేసెను.

అంత, రాక్షసోత్తముండును మహాపరాక్రమశాలియునగు కుంభుండు, రాక్షససేనలోని మేటివీరులు పెక్కండ్రు ఎదురులేని మహాపరాక్రమ శాలులగు వానరవీరులచే వధింపఁబడుటను జూచి, యుద్ధమునందు, ఇతరులకుఁ జేయనలవిగాని గొప్పకార్యము గావించెను.

అని, తాత్పర్యము.

స ధనుర్ధన్వినాం శ్రేష్ఠః ప్రగృహ్య సుసమాహితః
ముమోచాశీవిషప్రఖ్యాన్ శరాన్ దేహ విదారణాన్. ౩౮

టీక॥ధన్వినాం= విలుకాండ్రలో; శ్రేష్ఠః=ఉత్తముఁడగు; సః= ఆకుంభుఁడు; సుసమాహితః=మిక్కిలియు నేర్పరికగలవాఁడై; ధనుః=వింటిని; ప్రగృహ్య=గ్రహించి; ఆశీవిషప్రఖ్యాన్= సర్పములతో సమానములును; దేహవిదారణాన్=దేహమునుచీల్చునవియు నగు; శరాన్=బాణములను; ముమోచ=విడిచెను.

విలుకాండ్రలో నుత్తముండగు కుంభుండు, సమాహితుండై; ధనుస్సుచేతం బట్టి, కృష్ణసర్పసమానంబులును దేహంబును భేదించునవియు నగుబాణంబులం బ్రయోగించెను. అని, తాత్పర్యము.

తస్య తచ్ఛుశుభే భూయ స్సశరం ధను రుత్తమమ్
విద్యుదైరావతార్చిష్మ ద్ద్వితీయేంద్ర ధను ర్యథా. ౩౯

టీక॥తస్య=ఆకుంభునియొక్క; సశరం=బాణముతోఁగూడినదియు; విద్యుదైరావతార్చిష్మత్=మెఱుపుయొక్కయు దీర్ఘమయిన యింద్రధనుస్సుయొక్కయుఁ గాంతివంటి కాంతిగలదియు నగు; ఉత్తమం=శ్రేష్ఠమయిన ; తత్=ఆ; ధనుః=విల్లు ; ద్వితీయేంద్రధనుర్యథా=రెండవయింద్రధనుస్సువలె;శుశుభే=ప్రకాశించెను.

బాణసహితంబగుటచే మెఱుపుతోఁ గూడినట్లు రాజిల్లుచున్నయుత్తమంబగు నాకుంభునిధనుస్సు, రెండవయింద్రధనుస్సువలెం బ్రకాశించెను.

అని, తాత్పర్యము.

ఆకర్ణాకృష్ట ముక్తేన జఘాన ద్వివిదం తదా
తేన హాటకపుంఖేన పత్రిణా పత్రవాససా. ౪౦

టీక॥తదా=అప్పుడు; ఆకర్ణాకృష్టముక్తేన=చెవివఱకు ఈడ్వఁబడినదియు విడువఁబడినదియు ; హాటకపుంఖేన;బంగారుపింజగలదియు; పత్రవాససా= ఱెక్కలవస్త్రముగాఁ గలదియునగు;తేన=ఆ; పత్రిణా=బాణముచేత;ద్వివిదం = ద్వివిదుని ; జఘాన=కొట్టెను.

అప్పుడు, కుంభుఁడు, బంగారుపింజగలదియు ఱెక్కలు కట్టినదియునగు నాబాణంబును జెవివఱకు నాకర్షించి, ద్వివిదునిం గొట్టెను.

అని, తాత్పర్యము.

సహసాభిహత స్తేన విప్రముక్త పదస్స్వనః
నిపపాత త్రికూటాభో విహ్వలః ప్లవగోత్తమః. ౪౧

టీక॥ అద్రికూటాభః= పర్వతశిఖరముయొక్క కాంతివంటికాంతిగల; ప్లవగోత్తమః = వానరశ్రేష్ఠుఁడగుద్వివిదుఁడు; తేన= ఆబాణముచేత; సహసా=తటాలున ; అభిహతః=కొట్టబడినవాఁడై; విప్రముక్తపదః=తొట్రుపడి

నయదుగులుగలవాఁడై; స్ఫురన్ = చలించుచు; విహ్వలః = స్వాధీనతదప్పిన యడుగులు గలవాఁడై; నిపపాత = పడెను.

పర్వతశిఖరాకారుండగు వానరశ్రేష్ఠుండుద్వివిదుండు, ఆబాణంబుచేఁ గొట్టఁబడినవాఁడై, యడుగులు తొట్రుపడఁజలించి, విహ్వలాంగుండై, నేలంబడె. అని, తాత్పర్యము.

మైందస్తు భ్రాతరం దృష్ట్వా భగ్నం తత్ర మహాహవే
అభిదుద్రావ వేగేన ప్రగృహ్య మహతీం శిలామ్ ౮౨

టీక॥ మైందస్తు=మైందుఁడును; తత్ర=ఆ; మహాహవే=గొప్పయుద్ధమునందు; భగ్నం = పరాజితుఁడయిన; భ్రాతరం=తమ్ముని; దృష్ట్వా=చూచి; మహతీం=గొప్పదగు; శిలాం=ఱాతిని; ప్రగృహ్య=గ్రహించి; వేగేన= వేగముచేత; అభిదుద్రావ=పరుగెత్తెను.

మైందుఁడు, తనతమ్ముఁడమ్మహాయుద్ధంబునభంగంబునొందుటంజూచి, గొప్పశిలంజేకొని, వేగంబునఁగుంభునిమీఁదికిఁబోయెను. అని, తాత్పర్యము.

తాం శిలాం తు ప్రచిక్షేప రాక్షసాయ మహాబలః
బిభేద తాం శిలాం కుంభః ప్రసన్నైః పంచభిశ్శరైః. ౮౩

టీక॥ మహాబలః= అధికమయినబలముగల మైందుఁడు; తాం=ఆ; శిలాం= ఱాతిని "తు" అనునది పాదపూరణార్థము); రాక్షసాయ= రాక్షసునికొఱకు; ప్రచిక్షేప=వేసెను. కుంభః = కుంభుఁడు; తాం=ఆ; శిలాం=ఱాతిని; ప్రసన్నైః= మిక్కిలియుఁ బదునులగు; పంచభిః=ఐదైన; శరైః= బాణములచేత; బిభేద=ఛేదించెను.

మహాబలశాలియగు మైందుండాశిలను భుజిమీఁద వేసెను; ఆరాక్షసుండు, మిక్కిలియుఁదీక్ష్ణంబులగునైదుబాణంబులచేదానిఁద్రుయ్యలుగావించెను. అని, తాత్పర్యము.

సంధాయచాన్యం సుముఖం శర మాశీవిషోపమమ్

అజఘాన మహాతేజా వక్షసి ద్వివిదాగ్రజమ్. ౪౪

టీ॥ మహాతేజాః = అధికమయిన పరాక్రమముగల కుంభుండు; సుముఖం = సుందరమయిన ముఖము గలదియు; ఆశీవిషోపమం = సర్పముతోఁ బోలిక గలదియునగు; అన్యం=ఇతరమయిన; శరం=బాణమును; సంధాయ చ=సంధించియు; ద్వివిదాగ్రజం= ద్వివిదునియన్నయగు మైందుని; వక్షసి= ఱొమ్మునందు; అజఘాన= కొట్టెను.

మహాపరాక్రమశాలియగు కుంభుండు, సుందరమయిన ముఖముగలదియు సర్పతుల్యంబునగు మఱియొక బాణంబును వింటసంధించి, ద్వివిదునన్నయగు మైందుని ఱొమ్మునాట నేసెను.

అని, తాత్పర్యము.

స తు తేన ప్రహారేణ మైందో వానరయూథపః
మర్మణ్యభిహత స్తేన పపాత భువి మూర్ఛితః. ౪౫

టీ॥ వానరయూథపః= వానరోత్తముఁడగు; సః=ఆ; మైందస్తు= మైందుఁడును; తేన=ఆ; ప్రహారేణ=దెబ్బచేత; మర్మణి=జీవస్థానమునందు; అభిహతః=కొట్టఁబడెను. తేన= అందుచేత; మూర్ఛితః=మూర్ఛిల్లినవాఁడై; భువి= నేలయందు; పపాత= పడెను.

ఆదెబ్బ వానరోత్తముఁడగు మైందుని మర్మస్థానంబునందాకెను; అందునాతఁడు మూర్ఛిల్లి, నేలంబడెను.

అని, తాత్పర్యము.

అంగదో మాతులౌ దృష్ట్వా పతితౌ తు మహాబలౌ
అభిదుద్రావ వేగేన కుంభ ముద్యతకార్ముకమ్. ౪౬

టీ॥ అంగదః= అంగదుఁడు; పతితౌ=పడిన; మహాబలౌ= అధికమయిన బలముగల; మాతులౌ= మామలను; దృష్ట్వాతు=చూచినంతనే; వేగేన = వేగముచేత; ఉద్యతకార్ముకం= ఎత్తఁబడిన విల్లుగల; కుంభం=కుంభునిగూర్చి; అభిదుద్రావ=పరుగెత్తెను.

అంగదుండు, మహాబలశాలులగు తనమేనమామలిద్దఱుఁ బడుటను జూచి, ధనుర్ధరుండగు కుంభునిమీఁదికి వేగం

బునంబోయెను. అని, తాత్పర్యము.

త మాపతంతం వివ్యాధ కుంభః పంచభి రాయసైః
త్రిభిశ్చా న్యైశ్శితై ర్బాణై ర్మాతంగమివ తోమరైః. ౪౭

టీక॥ కుంభః= కుంభుఁడు; ఆపతంతం=వచ్చుచున్న; తం= ఆయంగదుని; పంచభిః=అయిదైన; ఆయసైః= ఇనుపబాణములచేతను; అన్యైః= ఇతరములగు; శితైః=కొనకులయిన; త్రిభిః= మూఁడైన; బాణైశ్చ=బాణములచేతను; తోమరైః=అంకుశములచేతను; మాతంగమివ=ఏనుంగునువలె; వివ్యాధ = కొట్టెను.

కుంభుఁడు, అంగదుండు వచ్చుటం జూచి, యేనుంగును అంకుశంబులచే తంబోలె, నయ్యంగదుని, ఇనుపబాణంబుల నయిదింటిచేతను ఇతరములయిన కొనకుబాణంబుల మూఁడింటిచేతను బ్రహరించెను. అని, తాత్పర్యము.

సోంగదం వివిధై ర్బాణైః కుంభో వివ్యాధ వీర్యవాన్
అకుంఠధారై ర్నిశితై స్తీక్ష్ణైః కనకభూషణైః. ౪౮

టీక॥ వీర్యవాన్=అధికమయినపరాక్రమముగల; సః=ఆ; కుంభః= కుంభుఁడు; అకుంఠధారైః = మొక్కవోవని మొనలుగలవియు; నిశితైః = కొనకులును; తీక్ష్ణైః=ఇనుపవియు; కనకభూషణైః=బంగారమలంకారముగాఁ గలవియునగు; వివిధైః= నానావిధములయిన; బాణైః=బాణములచేత; అంగదం= అంగదుని; వివ్యాధ= కొట్టెను.

మహాపరాక్రమశాలియగు నాకుంభుండు, మహాతీక్ష్ణంబులును, అమోఘంబులును అయోమయంబులునగు బాణంబుల, నంగదునొప్పించెను.

అని, తాత్పర్యము.

అంగదః ప్రతివిద్ధాంగో వాలిపుత్రో నకంపతే
శిలా పాదపవర్షాణి తస్య మూర్ధ్ని వవర్ష హ. ౪౯

టీక॥ వాలిపుత్రః= వాలియొక్కకొడుకైన; అంగదః= అంగదుఁడు; ప్రతివి

ర్పాంగః=కొట్టఁబడిన దేహముగలవాఁడై; నకంపతే=చలింపఁడయ్యె. తస్య=ఆకుంభునియొక్క; మూర్ధ్ని = తలయందు; శిలాపాదపవర్షాణి= ఱాలయొక్కయు చెట్లయొక్కయు వానలు, వవర్ష=కురిసెను "వా" అనునది, పాదపూరణార్థము.

వాలికుమారుండగునంగదుండు, అట్లుకుంభునిచేనా నాఁధంబులనొప్పింపఁబడియు నెంతమాత్రము చలింపక, యాకుంభుని శిరస్సుమీఁద, ఱాలనువృక్షంబులను గురిపించెను.

అని, తాత్పర్యము.

స ప్రచిచ్ఛేద తాన్ సర్వాన్ బిభేద చ పునశ్శిలాః
కుంభః కర్ణాత్మజ శ్శ్రీమాన్ వాలిపుత్రసమీరితాన్. ౪౦

టీ॥ శ్రీమాన్ = కాంతిమంతుండగు; సః=ఆ; కుంభకర్ణాత్మజః=కుంభకర్ణుని కుమారుఁడగునకుంభుఁడు, వాలిపుత్రసమీరితాన్= వాలికుమారుఁడగునంగదునిచేఁ బ్రయోగింపఁబడిన; తాన్=ఆచెట్లను; సర్వాన్=అన్నిటిని; ప్రచిచ్ఛేద= నఱికెను. పునః=మఱియు; శిలాః=ఱాలను; బిభేద=నగ్గొట్టెను.

శ్రీమంతుఁడగు నాకుంభకర్ణకుమారుఁడగుకుంభుండు, అంగదుండు వేసినవృక్షంబులనన్నింటిని ఖండించి, శిలలను భేదించివుచ్చెను.

అని, తాత్పర్యము.

ఆపతంతం చ సంప్రేక్ష్య కుంభో వానరయూథపం
భ్రువో ర్వివ్యాధ బాణాభ్యా ముల్కాభ్యా మివ కుంజరమ్. ౪౧

టీ॥ కుంభః=కుంభుఁడు; ఆపతంతం=వచ్చుచున్న; వానరయూథపం=వానరశ్రేష్ఠుఁడగు నంగదుని; సంప్రేక్ష్య=చూచియు; భ్రువోః=కనుబొమలయందు; బాణాభ్యాం= రెండుబాణములచేత; ఉల్కాభ్యాం=కొఱవికట్టెల చేత; కుంజరమివ=ఏనుంగునువలె; వివ్యాధ=కొట్టెను.

మఱియునవ్వానరోత్తముం డంగదుండు సమీపంబునకు వచ్చుటం జూచి, కుంభుండుకోపించి, ఏనుంగును కొఱవికట్టెలచేతంబోలె, నతనికనుబొమలయం

దు రెండుబాణంబులచేత నొప్పించెను. అని, తాత్పర్యము.

తస్య సుస్రావ రుధిరం పిహితే చాస్య లోచనే

టీక॥ తస్య=ఆయంగదునికి; రుధిరం=నెత్తురు; సుస్రావ=కాఱినది. అస్య= ఈయంగదునియొక్క; లోచనే=కన్నులును; పిహితే= మూతపడినవి.

ఆయంగదుని నొసటనుండి నెత్తురు గాఱియతనికన్నులుమూతపడినవి. అని, తాత్పర్యము.

అంగదః పాణినా నేత్రే పిధాయ రుధిరోక్షితే. ౫౨
సాల మాసన్న మేకేన పరిజగ్రాహ పాణినా

టీక॥ అంగదః=అంగదుఁడు; పాణినా=చేతిచేత; రుధిరోక్షితే=నెత్తురుచేతఁదడుపఁబడిన; నేత్రే=కన్నులను; పిధాయ=మూసి; ఆసన్నం=సమీపించినదైన; సాలం=వృక్షమును; ఏకేన=ఒకటైన; పాణినా=చేతిచేత; పరిజగ్రాహ=గ్రహించెను.

అంగదుండు, నెత్తురుచేఁదడుపఁబడుచుండు కన్నులనొకచేత మూసికొని, రెండవచేత, సమీపంబుననుండువృక్షంబు గ్రహించెను. అని, తాత్పర్యము.

సంపీడ్యచోరసా స్కంధం కరేణాభినివేశ్యచ. ౫౩
కించి దభ్యవనమ్యైన మున్మమాథ యథాగజః

టీక॥ సః(అధ్యాహృతము) = ఆయంగదుఁడు; ఉరసా=ఱొమ్ముచేత; స్కంధం=బోదెను; సంపీడ్యచ=కదలించియు; కరేణ=చేతిచేత; అభినివేశ్యచ= పట్టుకొనియు; కించిత్=కొంచెము; అభ్యవనమ్య=వంగి; ఏనం=ఈవృక్షమును; గజోయథా=ఏనుంగువలె; ఉన్మమాథ=విఱిచెను.

అంత, ఆయంగదుఁడు, ఱొమ్ముచేత, బోదెనుకదలించియు, చేతిచేతపట్టుకొనియుకొంచెమువంగిఈవృక్షమునుఏనుంగువలెవిఱిచెను.

అని, తాత్పర్యము.

త మింద్రకేతుప్రతిమం వృక్షం మందరసన్నిభమ్. ౫౪
స ముత్సృజంతం వేగేన పశ్యతాం సర్వరక్షసామ్
స బిభేద శితై ర్బాణై స్సప్తభిః కాయభేదనైః. ౫౫

టీక॥ సః=ఆకుంభుఁడు; ఇంద్రకేతుప్రతిమం= ఇంద్రధ్వజముతోఁబోలిక గలదియు; మందరసన్నిభం=మందరపర్వతముతో సమానమునగు; వృక్షం=వృక్షమును; వేగేన=వేగముచేత; ఉత్సృజంతం=విడుచుచున్న; తం=ఆయంగదుని; సర్వరక్షసాం=సమస్తరాక్షసులును; పశ్యతాం=చూచుచుండఁగా; శితైః=కఱకులయిన; కాయభేదనైః=దేహమును భేదించునట్టి; సప్తభిః=ఏడైన; బాణైః=బాణముల చేత; బిభేద=భేదించెను.

ఇంద్రధ్వజతుల్యంబును మందరపర్వతాకారంబునగు వావృక్షంబును విడువఁబోవుచున్న యంగదుని, కుంభుండు, సమస్తరాక్షసులును జూచుచుండఁగా, మర్మభేదనంబులగు నేడుకఱకుబాణంబులనాప్పించెను-అని, తాత్పర్యము.

అంగదో వివ్యథేఽభీక్ష్ణం ననాదచ ముమోహచ

టీక॥ అంగదః=అంగదుఁడు; అభీక్ష్ణం=మిక్కిలియు; వివ్యథే = నొచ్చెను. ననాదచ=అఱచెను. ముమోహచ=మూర్ఛిల్లెను.

అంగదుండు, బాణంబులచేఁ బీడింపఁబడినవాఁడై యఱచి, మూర్ఛిల్లెను. అని, తాత్పర్యము.

అంగదం వ్యథితం దృష్ట్వా సీదంతమివ సాగరే. ౫౬
దురాసదం హరిశ్రేష్ఠం రామాయాన్యే న్యవేదయన్

టీక॥ అన్యే=ఇతరవానరులు; వ్యథితం=నొచ్చినవాఁడును; సాగరే= సముద్రమునందు; సీదంతమివ(స్థితం) = నశించుచునట్లున్న వాఁడునగు ; దురాసదం=చేరరానివాఁడును; హరిశ్రేష్ఠం=వానరోత్తముఁడునగు; అంగదం=అంగదుని; దృష్ట్వా=చూచి; రామాయ=రామునికొఱకు; న్యవేదయన్ = తెలిపిరి.

వానరులంబఱును వానరోత్తముండు

స ౭౬

ను శత్రువులకు గానివాఁడునగు నంగదుండు సముద్రంబునఁబడినట్లు, యుద్ధంబున నొచ్చుటంజూచి, రామునకాసంగతి విన్నవించిరి. అని, తాత్పర్యము.

రామస్తు వ్యథితం శ్రుత్వా వాలిపుత్రం రణాజిరే. ౫౭
వ్యాదిదేశ హరిశ్రేష్ఠాన్ జాంబవత్ప్రముఖాం స్తతః

టీక॥ రామస్తు=రాముండు; రణాజిరే=యుద్ధరంగంబునందు; వ్యథితం=నొచ్చిన; వాలిపుత్రం= వాలికొడుకైనయంగదుని; శ్రుత్వాతు=విన్నంతనె; తతః=అంత; జాంబవత్ప్రముఖాన్ =జాంబవంతుండు మొదలుగాఁగల; హరిశ్రేష్ఠాన్=వానరోత్తములను ; వ్యాదిదేశ=ఆజ్ఞాపించెను.

రాముండు, వాలికుమారుండగు నంగదుండుయుద్ధరంగమున నొచ్చినాడని విన్నంతనె, జాంబవంతుండుమున్నగు వానరోత్తముల నంగదునిసాహాయ్యంబునకుఁబంపెను- అని, తాత్పర్యము.

తే తు వానరశార్దూలా శ్శ్రుత్వా రామస్య శాసనమ్. ౫౮
అభిపేతు స్సుసంక్రుద్ధాః కుంభ ముద్యతకార్ముకమ్

టీక॥ తే=ఆ; వానరశార్దూలాః=వానరశ్రేష్ఠులు; రామస్య=రామునియొక్క; శాసనం=ఆజ్ఞను; శ్రుత్వాతు=విన్నంతనె; సుసంక్రుద్ధాః=మిక్కిలియు గుపితులయి; ఉద్యతకార్ముకం= ఎత్తఁబడినధనుస్సుగల; కుంభం=కుంభునిగూర్చి; అభిపేతుః=పోయిరి.

ఆవ్వానరవీరులు, రామునాజ్ఞనుశిరసావహించి, పరమకుపితులయి, ధనుష్పాణియగుకుంభునిమీఁదికిఁ బోయిరి. అని, తాత్పర్యము-

తతో ద్రుమశిలాహస్తాః కోపసంరక్తలోచనాః. ౫౯
రిరక్షిషంతో భ్యపత న్నంగదం వానరర్షభాః

టీక॥ తతః = అంత; వానరర్షభాః=వానరశ్రేష్ఠులు; అంగదం= అంగదుని; రిరక్షిషంతః= రక్షింపఁగోరినవారలయి; ద్రుమశిలాహస్తాః=వృక్షం

బులను తాళ్లను జేతులం గలవారయి ; కోపసంరక్తలోచనాః= కోపముచేనెఱ్ఱనైనకన్నులుగలవారలయి ; అభ్యపతన్=పోయిరి.

అంతనవ్వానరోత్తములు, అంగదసంరక్షణార్థమయి, వృక్షంబులను శిలలనుదాల్చి కోపంబునఁగన్నుల నెఱ్ఱదనంబుగదురఁ గుంభునిమీఁదికిఁ బోయిరి. అని, తాత్పర్యము.

జాంబవాంశ్చ సుషేణశ్చ వేగదర్శీ చవానరః. ౬౦
కుంభకర్ణాత్మజం వీరం క్రుద్ధా స్సమభిదుద్రువుః

టీక॥ జాంబవాంశ్చ=జాంబవంతుండును; సుషేణశ్చ=సుషేణుండును ; వేగదర్శీ=వేగదర్శియను ; వానరశ్చ=వానరుఁడును; క్రుద్ధాః= కుపితులయి; వీరం=పరాక్రమశాలియగు; కుంభకర్ణాత్మజం = కుంభకర్ణునికొడుకయిన కుంభునిగూర్చి ; సమభిదుద్రువుః=పరుగెత్తిరి.

జాంబవంతుండును సుషేణుండును వేగదర్శియను వానరుండును క్రుద్ధులయి ; కుంభకర్ణపుత్రుండయిన కుంభుని మీఁదికిఁబోయిరి.

అని, తాత్పర్యము.

సమీక్ష్యాపతత స్తాం స్తు వానరేంద్రా న్మహాబలాన్. ౬౧
ఆవవార శరౌఘేణ నగేనేవ జలాశయమ్

టీక॥ సః(అధ్యాహృతము)= ఆకుంభుఁడు; ఆపతతః= వచ్చుచున్న; మహాబలాన్ = అధికమయిన బలముగల; తాన్=ఆ; వానరేంద్రాన్ = వానరోత్తములను; సమీక్ష్య=చూచినంతనె; జలాశయం=జలప్రవాహమును; నగేనేవ=పర్వతముచేతవలె ; శరౌఘేణ=బాణసమూహముచేత; ఆవవార = నివారించెను.

ఆకుంభుఁడు , మహాబలశాలులగు నవ్వానరోత్తములువచ్చుటంజూచి, జలప్రవాహమును పర్వతముచేతంబోలె, నవ్వానరులను బాణసమూహముచేత నివారించెను. అని, తాత్పర్యము.

తస్య బాణపథం ప్రాప్య న శేకు రతివర్తితుమ్. ౬౨

వానరేంద్రా మహాత్మానో వేలా మివమహోదధిః

టీక॥ మహాత్మానః = అధికమయినబలముగల; వానరేంద్రాః = వానరశ్రేష్ఠులు; తస్య = ఆకుంభునియొక్క; బాణపథం = బాణములకువిషమగుటను; ప్రాప్య=పొంది; వేలాం=చెలియలికట్టను; ప్రాప్య(అధ్యాహృతము)=పొంది; మహోదధిరివ=మహాసముద్రమువలె; అనివర్తితుం= మఱలకుండుటకు; నశేకుః=చాలరైరి.

మహాబలశాలులగునవ్వానరవీరులు, కుంభునిబాణంబులబారింబడి, చెలియలికట్టనుదాఁకిసముద్రమువలె, ముందుకుఁబోఁజాలరైరి.

అని, తాత్పర్యము.

తాంస్తు దృష్ట్వా హరిగణాన్ శరవృష్టిభి రర్దితాన్. ౬౩
అంగదం పృష్ఠతః కృత్వా భ్రాతృజం ప్లవగేశ్వరః
అభిదుద్రావ వేగేన సుగ్రీవః కుంభమాహవే. ౬౪
శైలసానుచరం నాగం వేగవానివ కేసరీ

టీక॥ ప్లవగేశ్వరః= వానరనాయకుఁడగు; సుగ్రీవః= సుగ్రీవుఁడు; శరవృష్టిభిః = బాణవర్షములచేత; అర్దితాన్=పీడింపఁబడిన; తాన్ =ఆ; హరిగణాన్=వానరసమూహములను; దృష్ట్వాతు=చూచినంతనె; భ్రాతృజం=అన్నకొడుకైన; అంగదం=అంగదుని; పృష్ఠతః=వెనుకను; కృత్వా=ఉంచుకొని; వేగవాన్=అధికమయినవేగముగల; కేసరీ=సింహము; శైలసానుచరం=పర్వతముచేత వెంబడింపఁబడునదిగల; నాగమివ=ఏనుంగునువలె; ఆహవే=యుద్ధమందు; వేగేన=వేగముచేత; కుంభం= కుంభుని; అభిదుద్రావ=ఎదుర్కొనిపరుగెత్తెను.

వానరేశ్వరుండగుసుగ్రీవుండు, అవ్వానరవీరులందఱు బాణవర్షంబులనొచ్చుటంజూచి, అన్నకుమారుండగునంగదునిఁబిఱుందనిడుకొని, మహావేగంబగుసింహంబు, పర్వతంబులందిరుగుమహాగజంబు మీఁదికుఱుకునట్లు, వేగంబునఁగుంభునిమీఁదికడరెను.

అని, తాత్పర్యము.

ఉత్పాట్య చ మహాశైలా నశ్వకర్ణాన్ ధవాన్ బహూన్. ౮౫
అన్యాంశ్చ వివిధాన్ వృక్షాం శ్చిక్షేప చ మహాబలః

టీక॥ మహాబలః=అధికమయినబలముగలసుగ్రీవుఁడు; మహాశైలాన్=గొప్పకొండలను; బహూన్=అనేకములయిన; అశ్వకర్ణాన్=ఇనుమద్దిచెట్లను; ధవాన్=చండ్రచెట్లను; ఉత్పాట్య చ=పెఱికియు; అన్యాన్=ఇతరములయిన; వివిధాన్= నానావిధములయిన; వృక్షాంశ్చ=చెట్లను; చిక్షేప చ=వేసెను.

మహాబలుండగుసుగ్రీవుండు, గొప్పపర్వతంబులను ఇనుమద్దిచెట్లను చండ్రచెట్లను ఇంక ననేకంబులగు నితరవృక్షంబులను పెఱికి, కుంభుని మీఁదవైచెను.

అని, తాత్పర్యము.

తాం ఛాదయంతీ మాకాశం వృక్షవృష్టిం దురాసదామ్. ౮౬
కుంభకర్ణాత్మజ శ్శీఘ్రం చిచ్ఛేద నిశితై శ్శరైః

టీక॥ కుంభకర్ణాత్మజః = కుంభకర్ణునికొడుకైనకుంభుండు ; ఆకాశం=ఆకాశమును; ఛాదయంతీం=కప్పుచున్నదియు; దురాసదాం=చేరరానిదియునగు; తాం=ఆ; వృక్షవృష్టిం=చెట్లవర్షమును; శీఘ్రం=శీఘ్రముగ; నిశితైః=కఱకులయిన; శరైః=బాణములచేత; చిచ్ఛేద=నఱికెను.

కుంభకర్ణుని కుమారుండగు కుంభుండు, ఆకాశమంతయు నావరించి భయంకరంబయియున్న యావృక్షములవర్షమును, కఱకుబాణంబుల ఛేదించెను, అని, తాత్పర్యము.

అభిలక్ష్యేణ తీవ్రేణ కుంభేన నిశితైశ్శరైః. ౮౭
ఆచితాస్తే ద్రుమా రేజు ర్యథా ఘోరా శ్శతఘ్నయః

టీక॥ అభిలక్ష్యేణ= గురితప్పనివాఁడును; తీవ్రేణ=తీక్ష్ణుండునగు; కుంభేన=కుంభునిచేత; నిశితైః=కఱకులయిన; శరైః=బాణములచేత; ఆచితాః= క్రుచ్చఁబడిన; తే=ఆ; ద్రుమాః=వృక్షములు; ఘోరాః=భయంకరములయిన; శ

తఘ్నయో యథా (శతఘ్న్యా యథా)=ఇనుపముండ్లుగల యాయుధములవలె; రేజుః=ప్రకాశించినవి.

ఆవృక్షములు,కుంభుండు గుఱిదప్పక ప్రయోగించిన బాణంబులచే వ్యాప్తములైనవై;ఇనుపశలాకలతో నిండిన మహాయుధములువలెఁబ్రకాశించినవి.

అని, తాత్పర్యము.

ద్రుమవర్షంతు తచ్ఛిన్నం దృష్ట్వా కుంభేన వీర్యవాన్. ౬౫
వానరాధిపతి శ్శ్రీమాన్ మహాసత్త్వో న వివ్యథే

టీక॥వీర్యవాన్=అధికమయినపరాక్రమముగలవాఁడును; శ్రీమాన్=కాంతిమంతుండును;మహాసత్త్వః= అధికమయినబలముగలవాఁడునగు; వానరాధిపతిః=వానరరాజుఁడయిన సుగ్రీవుఁడు;కుంభేన=కుంభునిచేత; ఛిన్నం=నఱుకఁబడిన;తత్=ఆ ; ద్రుమవర్షం=వృక్షములవానను; దృష్ట్వాతు=చూచియు;నవివ్యథే=దుఃఖింపఁడయ్యె.

పరాక్రమవంతుండును మహాబలుండును శ్రీమంతుఁడునగువానరరాజు సుగ్రీవుండు, కుంభునిచేఁదునవృక్షవర్షంబంతయుఁ ఛేదింపఁబడినను,ఎంతమాత్రము వ్యథనొందఁడయ్యె.

అని, తాత్పర్యము.

నిర్భిద్యమాన స్సహసా సహమానశ్చ తాన్ శరాన్. ౬౬
కుంభస్య ధనురాక్షిప్య బభంజేంద్ర ధనుష్ప్రభమ్

టీక॥ సః(అధ్యాహృతము)= ఆసుగ్రీవుఁడు; సహసా=వేగంబున; నిర్భిద్యమానః= భేదింపఁబడుచును; తాన్= ఆ;శరాన్= బాణములను;సహమానశ్చ=ఓర్చుచును; కుంభస్య= కుంభునియొక్క; ఇంద్రధనుష్ప్రభం= ఇంద్రధనుస్సుయొక్క కాంతివంటి కాంతిగల;ధనుః=ధనుస్సును; ఆక్షిప్య=పట్టి; బభంజ=విఱిచెను.

ఆసుగ్రీవుఁడు;కుంభునిచేబాణంబుల నొప్పిపడుచును ఆబాణంబులసహించి, యతనినిమొత్తకొంబోయి,యింద్రధనుస్సు వంటియతనిధనుస్సునుబట్టివిఱిచెను.

అని, తాత్పర్యము.

అవప్లుత్య తత శ్శీఘ్రం కృత్వా కర్మసుదుష్కరమ్. ౭౦

అబ్రవీ త్తుష్పితః కుంభం భగ్నశృంగ మివద్విపమ్

టీక॥ సుగ్రీవః (అధ్యాహృతము) = సుగ్రీవుఁడు; తతః=అంత; శీఘ్రం=శీఘ్రముగా; అవప్లుత్య=దుమికి; సుదుష్కరం= మిక్కిలియు చేయనలవిగాని; కర్మ=కార్యమును; కృత్వా=చేసి; కుపితః=కోపించినవాఁడై; భగ్నశృంగం=విఱిగినకొమ్ముగల; ద్విపమివ(స్థితం)=ఏనుంగువలెనున్న; కుంభం=కుంభునిఁ గూర్చి; అబ్రవీత్=చెప్పెను.

సుగ్రీవుఁడు, అట్లుశీఘ్రంబునరథంబునుండిదిగిదుమికి, ఇతరులకలవిగాని కార్యమును గావించి, కుపితుండై, కొమ్మువిఱిగిన యేనుంగువలెనున్న కుంభుని జూచి, యిట్లనియెను. అని, తాత్పర్యము.

నికుంభాగ్రజ వీర్యం తే బాణవేగవ దద్భుతమ్. ౭౧
సన్నతిశ్చ ప్రభావశ్చ తవవా రావణస్యవా

టీక॥ నికుంభాగ్రజ=నికుంభునియన్న వగుకుంభుఁడా! తే=నియొక్క; వీర్యం=పరాక్రమము; బాణవేగవత్=బాణములవేగమువలె; అద్భుతం = ఆశ్చర్యకరము. తవవా=నియొక్కగాని; రావణస్యవా=రావణునియొక్కగాని; సన్నతిశ్చ=వినయమును; ప్రభావశ్చ=ప్రభావమును; అద్భుతం (అధ్యాహృతము)=ఆశ్చర్యకరము.

నికుంభునియన్నవగు కుంభుఁడా! నీ పరాక్రమమును బాణవేగంబును వినయంబును ప్రభావంబగు రావణునిపరాక్రమాదులంబోలె, మిక్కిలియు నాశ్చర్యకరములు గానున్నవి.

అని, తాత్పర్యము.

ప్రహ్లాద బలివృత్రఘ్న కుబేర వరుణోపమ. ౭౨
ఏక స్త్వ మనుజాతోసి పితరం బలవృత్తతః

టీక॥ ప్రహ్లాదబలివృత్రఘ్న కుబేరవరుణోపమం= ప్రహ్లాదునితోను బలిచక్రవర్తితోను దేవేంద్రునితోను గుబేరునితోను వరుణునితోను బోలికగలకుంభుఁడా! త్వం=నీవు; ఏకః=ఒకరుఁడవు; పితరం=తండ్రిని; బలవృత్తతః=బలవ్యాపారముచేత; అనుజాతః=అనుసరించిపుట్టినవాఁడవు; అసి=అగుచున్నావు.

కుంభుఁడా! నీవు ప్రహ్లాదునితోను బలిచక్రవర్తితోను దేవేంద్రునితోను గుబేరునితోను వరుణునితోను సమానుఁడవు; నీవొకఁడవు బలవ్యాపారంబునఁ దండ్రిం బోలి పుట్టినావు. అని, తాత్పర్యము.

త్వామేవైకం మహాబాహుం చాపహస్త మరిందమమ్. ౭౩
త్రిదశా నాతివర్తంతే జితేంద్రియ మివాధయః

టీక॥ మహాబాహుం=పెద్దచేతులు గలవాఁడవును; చాపహస్తం=ధనుస్సు చేతం గలవాఁడవును; అరిందమం=శత్రువుల నడంగం ద్రొక్కుచువాఁడవు నగు; త్వాం=నిన్ను; ఏక మేవ=ఒకరుని మాత్రమే; జితేంద్రియం = జయింపఁబడిన యింద్రియములు గలవాని; ఆధయఇవ= మనోవ్యథలువలె; త్రిదశాః=దేవతలు; నాతివర్తంతే=అతిక్రమింపరు.

ధనుర్ధరుండవైన మహాబాహుండవు శత్రుహంతవగు నిన్నొకరుని మాత్రము, జితేంద్రియుని మనోవ్యథలువలె, ఎంతమాత్రము అతిక్రమింపఁజాలరు.

అని, తాత్పర్యము.

విక్రమస్వ మహాబుద్ధే కర్మాణి మమ పశ్యతః. ౭౪

టీక॥ మహాబుద్ధే=అధికమయినబుద్ధి గలవాఁడా! మమ=నేను; పశ్యతః= చూచుచుండఁగా; కర్మాణి= కార్యములనుగూర్చి; విక్రమస్వ=పరాక్రమింపుము.

మహాబుద్ధిశాలివగు కుంభుఁడా! నేనుజూచుచుండఁగా యుద్ధంబునఁ బరాక్రమంబుఁజూపుము.

అని, తాత్పర్యము.

వరదానా త్పితృవ్యస్తే సహతే దేవదానవాన్
కుంభకర్ణస్తు వీర్యేణ సహతేచ సురాసురాన్. ౭౫

టీక॥ తే=నీయొకరు; పితృవ్యః=పెత్తండ్రియగు రావణుండు ; వరదానాత్ =వరదానమువలన; దేవదానవాన్= దేవతలను అసురులను; సహతే = ఓర్చుచున్నాఁడు. కుంభకర్ణస్తు= కుంభకర్ణుఁడు మాత్రము; వీర్యేణ = ప

రాక్రమముచేత; సురాసురాణ్ = దేవతలనుఅసురులను; సహతే= ఓర్చుచున్నాడు "చ". అనునది పాదపూరణార్థము.

నీపెత్తండ్రిరావణుఁడు, వరదానంబువలన దేవాసురులలోఁగొనియున్నాఁడు; నితండ్రికుంభకర్ణుఁడు మాత్రము, దేహబలముచేతనె దేవాసురులను నోర్చుచున్నాఁడు. అని, తాత్పర్యము.

ధనుషీంద్రజిత స్తుల్యః ప్రతాపే రావణస్యచ
త్వ మద్య రక్షసాం లోకే శ్రేష్ఠోసి బలవీర్యతః. ౭౮

టీక॥ త్వం=నీవు; ధనుషి= వింటియందు; ఇంద్రజితః=ఇంద్రజిత్తునకును; ప్రతాపే=పరాక్రమమునందు; రావణస్యచ=రావణునకును; తుల్యః = సమానుఁడవు. అద్య=ఇప్పుడు; లోకే= లోకమునందు; బలవీర్యతః= బలపరాక్రమమువలన; రక్షసాం = రాక్షసులలో; శ్రేష్ఠః=ఉత్తముఁడవు.

నీవు, ధనుస్సునందింద్రజిత్తుతోను బరాక్రమంబున రావణునితోను సమానుండవు; నీవిప్పుడు, లోకంబున, బలపరాక్రమంబుల, రాక్షసులలో శ్రేష్ఠుఁడవు. అని, తాత్పర్యము.

మహావిమర్దం సమరే మయాసహ తవాద్భుతమ్
అద్య భూతాని పశ్యంతు శక్రశంబరయో రివ. ౭౭

టీక॥ అద్య = ఇప్పుడు; మయాసహ=నాతోఁగూడ; తవ= నీయొక్క; శక్రశంబరయోరివ= ఇంద్రునియొక్కయు శంబరాసురునియొక్కయువలె; అద్భుతం=ఆశ్చర్యకరమయిన; సమరే= యుద్ధమునందు; మహావిమర్దం=పెద్దకలహమును; భూతాని=భూతంబులు; పశ్యంతు=చూతురు గాక.

ఇంద్రునకును శంబరునకునుంబోలె నీకును నాకునుగలుగు మహాయుద్ధంబును ఇప్పుడు సమస్తభూతంబులును జూతురు గాక. అని, తాత్పర్యము.

కృతమ ప్రతిమం కర్మ దర్శితం శాస్త్రకౌశలమ్
పాతితా హరివీరాశ్చ త్వయా వై భీమవిక్రమాః. ౭౮

టీక॥త్వయా=నీచేత ("సై" అనునది పాదపూరణార్థము); అప్రతిమం=సరిలేని; కర్మ= కార్యము; కృతం=చేయఁబడినది. అస్త్రకౌశలంచ=అస్త్రములయందు సామర్థ్యమును; దర్శితం=చూపఁబడినది. భీమవిక్రమాః=భయంకరమయినపరాక్రమముగల; హరివీరాశ్చ=వానరవీరులును; పాతితాః=పడఁద్రోయఁబడినారు.

నీవు, అసమానమగు న కార్యముగావించినావు; అస్త్రసామర్థ్యమును జూపినావు; భయంకరపరాక్రమములగు వానరవీరులం బడఁగొట్టినావు.

అని, తాత్పర్యము.

ఉపాలంభ భయాచ్చాపి నాసివీర మయా హతః
కృతకర్మా పరిశ్రాంతో విశ్రాంతః పశ్యమే బలమ్. ౭౯

టీక॥వీర= పరాక్రమశాలివగుకుంభుఁడా! మయా=నాచేత;ఉపాలంభభయాచ్చాపి = అపవాదభయమువలనను;మయా=నాచేత; హతః=వధింపఁబడినవాఁడవు; నాసి= కావు. కృతకర్మా=చేయఁబడిన కార్యముగలవాఁడవు; పరిశ్రాంతః=అలసినవాఁడవు; విశ్రాంతః= శ్రమదీర్చుకొన్నవాఁడవై; మే=నాయొక్క; బలం=బలమును; పశ్య=చూడుము.

పరాక్రమశాలివగుకుంభుఁడా! పెక్కండ్రతోఁ బోరియలసినవానివధించినాఁడని యపవాదము గలుగునను భయమువలన నేనునిన్నింకనువధింపలేదు; చాలఁబనిచేసి,యలసియున్నావు;కొంతయలసట దీర్చుకొన్నపైని, నాబలంబుఁజూడుము.అని,తాత్పర్యము.

తేన సుగ్రీవ వాక్యేన సావమానేన మానితః
అగ్నే రాజ్యాహుతస్యేవ తేజ స్తస్యాభ్యవర్ధత. ౮౦

టీక॥సః(అధ్యాహృతము)=ఆకుంభుఁడు; తేన=ఆ; సావమానేన=అవమానముతోఁగూడిన;సుగ్రీవవాక్యేన=సుగ్రీవునిమాటచేత;మానితః=గౌరవింపఁబడినాఁడు. తస్య= అతనియొక్క; ఆజ్యాహుతస్య= నేతిచేవేల్వఁబడిన; అగ్నేరివ = అగ్నిహోత్రముయొక్కవలె; తేజః=తేజస్సు;అభ్యవర్ధత=వృ

ద్ధిఁబొందెను.

ఆకుంభుఁడు, సుగ్రీవుండు అవమానగర్భంబుగా మాటలచే గౌరవించుటయు, నేయిఁబోసినయగ్నిహోత్రము వలెఁ, దేజస్సునవృద్ధిఁబొందెను.

అని, తాత్పర్యము.

తతః కుంభస్తు సుగ్రీవం బాహుభ్యాం జగృహే తదా

టీక॥ తతః = అంత; తదా = అప్పుడు; కుంభస్తు = కుంభుఁడును; సుగ్రీవం = సుగ్రీవుని; బాహుభ్యాం = చేతులచేత; జగృహే = పట్టుకొనెను.

అంతఁ, గుంభుండు, సుగ్రీవుని రెండుచేతులం బట్టెను.

అని, తాత్పర్యము.

గజా వివా హితమదౌ నిశ్శ్వసంతౌ ముహుర్ముహుః. ౭౧
అన్యోన్యగాత్ర గ్రథితౌ కర్షంతౌ వితరేతరమ్
సధూమాం ముఖతో జ్వాలాం విసృజంతౌ పరిశ్రమాత్. ౭౨

టీక॥ తౌ (అధ్యాహృతము) = ఆకుంభసుగ్రీవులు; ఆహితమదౌ = పొందఁబడినమదముగల; గజావివ (స్థితౌ) = ఏనుంగులువలెనున్నవారలయి; ముహుర్ముహుః = మాటిమాటికి; నిశ్శ్వసంతౌ = నిట్టూర్పులువుచ్చుచు; అన్యోన్యగాత్రగ్రథితౌ = ఒండొరులదేహమును బట్టుకొన్నవారలయి; ఇతరేతరం = ఒండొరులను; కర్షంతౌ = ఈడ్చుచు; పరిశ్రమాత్ = అలసటవలన; ముఖతః = నోటనుండి; సధూమాం = పొగతోఁగూడిన; జ్వాలాం = మంటను; విసృజంతౌ = విడుచుచు; స్థితౌ (అధ్యాహృతము) = ఉండిరి.

ఆసుగ్రీవుండును కుంభుండును, మదించినయేనుంగులువలె, పలుమఱు నిట్టూర్పులువుచ్చుచు, ఒకరిదేహము నొకరుపట్టియాకర్షించుకొనుచు, శ్రమంబునం జేసి, నోటనుండిపొగతోఁగూడిన గ్నిజ్వాలవిడుచుచుండిరి.

అని, తాత్పర్యము.

తయోః పాదాభిఘాతాచ్చ నిమగ్నా చాభవన్మహీ
వ్యాఘూర్ణిత తరంగశ్చ చుక్షుభే వరుణాలయః. ౭౩




టీక॥ తయోః=ఆకుంభసుగ్రీవులయొక్క; పాదాభిఘాతాచ్చ= పాదంబుల త్రొక్కుడువలనను; మహీచ = భూమియు; నిమగ్నా=అణఁగినదై; అభవత్ = అయినది. వరుణాలయశ్చ= సముద్రమును; వ్యాఘూర్ణితోత్తరంగశ్చ= తిరుగుడువడుచున్నయలలుగలదై ; చుక్షుభే=కలంతనొందెను.

ఆసుగ్రీవకుంభుల పాదాఘాతంబున. భూమిలోఁతుగానణంగెను; సముద్రంబును , గొప్పగొప్పతరంగంబులుతిరుగుడుపడ, సెంతయుఁ క్షోభంబునొందెను. అని, తాత్పర్యము.

తతః కుంభం సముత్క్షిప్య సుగ్రీవో లవణాంభసి
పాతయామాస వేగేన దర్శయ న్నుదధే స్తలమ్. ౮౪

టీక॥ తతః=అంత; సుగ్రీవః = సుగ్రీవుఁడు; కుంభం=కుంభుని; సముత్క్షిప్య=ఎత్తి; ఉదధేః = సముద్రముయొక్క; తలం = అడుగునేలను ; దర్శయన్=చూపువాఁడై ; వేగేన=వేగముచేత; లవణాంభసి=సముద్రమునందు; పాతయామాస=పడఁద్రోసెను.

అంత, సుగ్రీవుఁడు , కుంభునెత్తి, సముద్రమునయొక్క అడుగునేలనుజూపునట్లైవలె, వేగంబున సముద్రంబునంబడద్రోచెను. అని, తాత్పర్యము.

తతః కుంభనిపాతేన జలరాశి స్సముత్థితః
విన్ధ్యమన్దరసంకాశో విససర్ప సమన్తతః

టీక॥ తతః=అంత; జలరాశిః= సముద్రము; కుంభనిపాతేన = కుంభుఁపాటుచేత; సముత్థితః=లేచినదై; విన్ధ్యమందరసంకాశః= విన్ధ్యపర్వతముతోను మందరపర్వతముతోను సమానము; సమన్తతః=అంతటను; విససర్ప=వ్యాపించెను.

అంత, నమ్మహాసముద్రంబు,కుంభుండుబడుటకు పైకి , వింధ్యమందరాకారంబుగానుండి, యంతటనుంబ్రవహించెను. అని, తాత్పర్యము.

స ౭౬

తతః కుంభ స్సముత్పత్య సుగ్రీవ మభిపద్య చ
ఆజఘానోరసి క్రుద్ధో వజ్రవేగేన ముష్టినా. ౮౬

టీక॥ తతః=అంత; కుంభః= కుంభుఁడు; సముత్పత్య=ఎగిరి; సుగ్రీవం=సుగ్రీవుని; అభిపద్య చ=పొందియు; క్రుద్ధః=కోపించినవాఁడై; వజ్రవేగేన=వజ్రముయొక్క-వేగమువంటి వేగముగల; ముష్టినా=పిడికిలిచేత; ఉరసి= ఱొమ్మునందు; ఆజఘాన=కొట్టెను.

అంతఁ, గుంభుండు, ఎగిరిసుగ్రీవునియొద్దకువచ్చి, కుపితుండై, వజ్రమువంటిపిడికిటఁ, దత్ఱొమ్మునం బొడిచెను. అని, తాత్పర్యము.

తస్య చర్మ చ పుస్ఫోట బహు సుస్రావ శోణితమ్
స చ ముష్టి ర్మహావేగః ప్రతిజఘ్నేఽస్థిమండలే. ౮౭

టీక॥ తస్య=ఆసుగ్రీవునియొక్క; చర్మ చ=తోలును; పుస్ఫోట=చీలెను; శోణితం=నెత్తురు; బహు=అధికముగా; సుస్రావ=కాఱినది. మహావేగః=అధికమయినవేగముగల; సః = ఆ; ముష్టిశ్చ=పిడికిలియు; అస్థిమండలే=ఎముకలసమూహమునందు; ప్రతిజఘ్నే=ప్రతిహతమయ్యెను.

ఆదెబ్బకు, సుగ్రీవుని వక్షస్స్థలంబునందు చర్మము చీలెను గాని, యమ్ముష్టిపోటు, అచ్చట నెముకను దాఁకి ప్రతిహతంబయ్యెను. అని, తాత్పర్యము.

తదా వేగేన తత్రాసీ త్తేజః ప్రజ్వలితం ముహుః
వజ్రనిష్పేషసంజాతా జ్వాలా మేరౌ యథా గిరౌ. ౮౮

టీక॥ తదా=అప్పుడు; తత్ర=అచ్చట; వేగేన=వేగముచేత; ముహుః=పలుమాఱు; ప్రజ్వలితం=జ్వలించిన ; తేజః=కాంతి; మేరౌ=మేరువను; గిరౌ=పర్వతమునందు ; వజ్రనిష్పేషసంజాతా=వజ్రాయుధములయొక్క- ఒరయుటవలనఁ బుట్టిన ; జ్వాలా యథా=మంటవలెనై; ఆసీత్ =ఉండినది.

ఆసుగ్రీవునిఱొమ్మునఁ, గుంభునిపిడికిటియొరయుటవేగంబునంబుట్టిన జ్వాల,

మేరుపర్వతంబునవజ్రాయుధంబునొర యికచేతంగలిగినజ్వాలవలెనుండెను.

అని, తాత్పర్యము.

స తత్రాభిహత స్తేన సుగ్రీవో వానరర్షభః
ముష్టిం సంవర్తయామాస వజ్రకల్పం మహాబలః. ౮౯

టీక॥ తత్ర=అప్పుడు, మహాబలః=అధికమయినబలముగల; వానరర్షభః=వానరశ్రేష్ఠుండగు; సుగ్రీవః = సుగ్రీవుండు; తేన=ఆకుంభునిచేత; అభిహతః=కొట్టంబడినవాండై; వజ్రకల్పం = వజ్రముతో సమానమయిన ; ముష్టిం=పిడికిలిని; సంవర్తయామాస=మడిచెను.

అప్పుడు మహాబలశాలియగు వానరోత్తముండగుసుగ్రీవుండు, కుంభునిచేం గొట్టంబడినవాండై, కోపించి, వజ్రసమానంబగుపిడికిలినలవరించెను.

అని, తాత్పర్యము.

అర్చిస్సహస్రవికచం రవిమండలసప్రభమ్
స ముష్టిం పాతయామాస కుంభస్యోరసి వీర్యవాన్. ౯౦

టీక॥ వీర్యవాన్ = అధికమయినపరాక్రమముగల; సః=ఆసుగ్రీవుండు; అర్చిస్సహస్రవికచం= కిరణంబులవేయింటిచేవికసించినదియు ; రవిమండలసప్రభం=సూర్యమండలమువలెం గాంతితోగూడినదియునగు; ముష్టిం=పిడికిలిని; కుంభస్య=కుంభునియొక్క; ఉరసి = ఱొమ్మునందు; పాతయామాస = పడవేసెను.

పరాక్రమవంతుండగు నాసుగ్రీవుండు, సూర్యమండలంబువలె సహస్రకిరణంబులుగలిగివెలుంగుచున్న యమ్ముష్టితోం, గుంభుని ఱొమ్మునంబొడిచెను.

అని, తాత్పర్యము.

స తు తేన ప్రహారేణ విహ్వలో భృశతాడితః
నిపపాత తదా కుంభో గతార్చి రివపావకః. ౯౧

టీక॥ తదా=అప్పుడు; సః=ఆ; కుంభస్తు=కుంభుండును ; తేన=ఆ; ప్రహా

రేణ=దెబ్బచేత; భృశతాడితః=మిక్కిలియుఁగొట్టఁబడినవాఁడై; విహ్వలః=అవయవములస్వాధీనతెదప్పినవాఁడై; గతార్చిః=పోయినమంటగల; పావక ఇవ=అగ్నిహోత్రుఁడువలె; నిపపాత=పడెను.

అప్పుడు, కుంభుండు, ఆదెబ్బచేఁబరమపీడితుండై యవయవంబుల స్వాధీనతదప్పి, చల్లారినయగ్నివలె, విగతప్రాణుండై, నేలంగూలెను.

అని, తాత్పర్యము.

ముష్టినాభిహతస్తేన నిపపాతాశు రాక్షసః
లోహితాంగ ఇవాకాశాద్దీప్తరశ్మిర్యదృచ్ఛయా. ౯౨

టీక॥ రాక్షసః=రాక్షసుఁడు; తేన=ఆ; ముష్టినా=పిడికిలిచేత; అభిహతః=కొట్టఁబడినవాఁడై; ఆకాశాత్=ఆకాశముననుండి; యదృచ్ఛయా=దబ్బాటుచేత; దీప్తరశ్మిః=ప్రకాశించుచున్న కిరణంబులుగల; లోహితాంగ ఇవ=అంగారకుఁడువలె; ఆశు=శీఘ్రముగా; నిపపాత=పడెను.

కుంభుండు, ఆపిడికిటిపోటుచే హతుండై, యాదృచ్ఛికముగాఁగాంతిమంతుండగునంగారకుం డాకాశంబుననుండి నేలంబడునట్లు, శీఘ్రంబున నేలంబడెను. అని, తాత్పర్యము.

కుంభస్య పతతో రూపం భగ్నస్యోరసి ముష్టినా
బభౌ రుద్రాభిపన్నస్య యథారూపం గవాంపతేః. ౯౩

టీక॥ ఉరసి=ఱొమ్మునందు; ముష్టినా=పిడికిలిచేత; భగ్నస్య=దెబ్బదగిలినవాఁడును; పతతః=పడుచున్నవాఁడును; కుంభస్య=కుంభునియొక్క; రూపం=ఆకారము; రుద్రాభిపన్నస్య=రుద్రునిచేతఁదిరస్కరింపఁబడిన; గవాంపతేః=సూర్యునియొక్క; రూపం యథా=రూపమువలె; బభౌ=ప్రకాశించెను.

ఱొమ్మున దెబ్బదగిలి నేలంగూలిన కుంభుని యాకారమప్పుడు, రుద్రునిచేఁబడఁద్రోయఁబడిన సూర్యునిరూపంబువలెనెంతయు వెలింగెను.

అని, తాత్పర్యము.

తస్మిన్ హతే భీమపరాక్రమేణ
ప్లవంగమానా మృషభేణ యుద్ధే
మహీ సశైలా సవనా చచాల
భయం చ రక్షాంస్యధికం వివేశ. ౯౪

టీక॥ తస్మిన్=ఆకుంభుఁడు; యుద్ధే=పోరునందు; భీమపరాక్రమేణ=భయంకరమయిన పరాక్రమముగల; ప్లవంగమానాం=వానరులయొక్క; ఋషభేణ=నాథుండగుసుగ్రీవునిచేత; హతే=వధింపఁబడినవాఁడు కాఁగా; సశైలా=పర్వతములతోఁగూడినదియు; సవనా=అడవులతోఁగూడినదియునగు; మహీ=భూమి; చచాల=చలించెను. రక్షాంసిచ=రాక్షసులను; అధికం=మిక్కిలియు; భయం=భయము; వివేశ=పొందెను.

అట్లు కుంభుండు యుద్ధంబునవానరేంద్రుండగు సుగ్రీవునిచేతవధింపఁబడి నేలంబడఁగానే, పర్వతారణ్యసహితంబుగాభూమిగడగడవడంకెను; రాక్షసులనుబరమభయంబునొందిరి.

అని తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,

యుద్ధకాండే, షట్సప్తతితమస్సర్గః.

ఇది, స్పష్టార్థము.

ఇది, పరమార్థచంద్రికాఖ్యానంబగు, శ్రీమద్రామాయణాంధ్రవ్యాఖ్యానంబునందు, యుద్ధకాండ షట్సప్తతితమసర్గ టీక,

ముగిసినది.

శ్రీరస్తు.

సప్తసప్తతితమసర్గప్రారంభః.

నికుంభో భ్రాతరం దృష్ట్వా సుగ్రీవేణ నిపాతితమ్
ప్రదహన్నివ కోపేన వానరేంద్ర మవైక్షత. ౧

టీక॥ నికుంభః=నికుంభుఁడు; సుగ్రీవేణ=సుగ్రీవునిచేత; నిపాతితం=పడఁద్రోయఁబడిన; భ్రాతరం = అన్నను; దృష్ట్వా=చూచి; కోపేన=కోపముచేత; ప్రదహన్నివ(స్థితః)= దహించువాఁడువలెనున్నవాఁడై; వానరేంద్రం= వానరరాజుఁడగుసుగ్రీవుని; అవైక్షత = చూచెను.

నికుంభుండు, తనఅన్నసుగ్రీవునిచేఁ బడుటంజూచి, కోపంబునఁ దహించువాఁడువలెచుఱచుఱచూపుల వానరేశ్వరుండగు సుగ్రీవుంజూచెను.

అని, తాత్పర్యము.

తత స్స్రగ్దామసన్నద్ధం దత్తపంచాంగుళం శుభమ్
ఆదదే పరిఘం వీరో నగేంద్రశిఖరోపమమ్. ౨
హేమపట్టపరిక్షిప్తం వజ్రవిద్రుమభూషితమ్
యమదండోపమం భీమం రక్షసాం భయనాశనమ్. ౩

టీక॥ తతః=అంత; వీరః=పరాక్రమశాలియగునికుంభుండు; స్రగ్దామసన్నద్ధం= పుష్పమాలికచేఁ గట్టఁబడినదియు; దత్తపంచాంగుళం= ఇవ్వఁబడిన యైదంగుళములముద్రగలదియు; శుభం=మంగళకరమయినదియు; నగేంద్రశిఖరోపమం= హిమవత్పర్వతశిఖరముతోఁబోలికగలదియు; హేమపట్టపరిక్షిప్తం= బంగారుపట్టముచేఁజుట్టఁబడినదియు; వజ్రవిద్రుమభూషితం = వజ్రములచేతను బవడములచేతను అలంకరింపఁబడినదియు; యమదండోపమం=యమునిదండముతోఁ బోలికగలదియు; భీమం=భయంకరంబును; రక్షసాం= రాక్షసులయొక్క; భయనాశనం = భయమునశింపఁజేయునదియు న

గు; పరిఘం=ఇనుపగుదియను; ఆదదే=గ్రహించెను.

అంత, వీరుండగు నికుంభుండు, పుష్పమాలికలచేనలంకృతంబును బంచాంగుళముద్ర వేయఁబడియుండునదియు మంగళకరమును హిమవత్పర్వత శిఖర సమానంబును కాంచనపట్టాలంకృతంబును వజ్రములచేతను బవడములచేతను అలంకరింపఁబడినదియు యమదండంబు వంటిదియు భయంకరాకారంబును రాక్షసులకు అభయంబొసంగు నదియునగు పరిఘంబు చేకొనెను.

అని, తాత్పర్యము.

తమావిధ్య మహాతేజా శ్శక్రధ్వజసమం తదా
వినినాద వివృత్తాస్యో నికుంభో భీమవిక్రమః. ౪

టీక॥ తదా= అప్పుడు; భీమవిక్రమః=భయంకరమయినపరాక్రమముగల; మహాతేజాః= అధికమయినకాంతిగల; నికుంభః=నికుంభుఁడు; శక్రధ్వజసమం = ఇంద్రునిధ్వజముతోసమానమయిన; తం=ఆపరిఘమును; ఆవిధ్య=త్రిప్పి; వివృత్తాస్యః=తెఱవఁబడిననోరుగలవాఁడై; వినినాద=అఱచెను.

అప్పుడు, మహాతేజుండును భయంకరపరాక్రముండునగు నికుంభుండు, ఇంద్రధ్వజసమానంబగు నాపరిఘంబును గిఱగిఱం ద్రిప్పి, నోరు దెఱచి, సింహనాదంబు గావించెను. అని, తాత్పర్యము.

ఉరోగతేన నిష్కేణ భుజస్థై రంగదైరపి
కుండలాభ్యాంచ చిత్రాభ్యాం మాలయాచ విచిత్రయా. ౫
నికుంభో భూషణై ర్భాతి తేన స్మ పరిఘేణచ
యథేంద్రధనుషా మేఘ స్సవిద్యు త్స్తనయిత్నుమాన్. ౬

టీక॥ నికుంభః=నికుంభుఁడు; ఉరోగతేన=ఱొమ్మునొందిన; నిష్కేణ= పతకముచేతను; భుజస్థైః= చేతులనుండు; అంగదైరపి = బాహుపురులచేతను; చిత్రాభ్యాం= చిత్రవర్ణములయిన; కుండలాభ్యాంచ= పోఁగులచేతను; విచిత్రయా=ఆశ్చర్యకరమయిన; మాలయాచ=హారముచేతను; భూషణైః=

ఆభరణముల చేతను; తేన=ఆ; పరిఘేణచ = ఇనుప గుదియచేతను; సవిద్యుత్=మెఱుపులుగలదియు; స్తనయిత్నుమాన్ = గర్జనధ్వనిగలదియునగు; మేఘః=మేఘము; ఇంద్రధనుషాయథా= ఇంద్రధనుస్సుచేతంబోలె; భాతిస్మ=ప్రకాశించెను.

నికుంభుండు, తొమ్మనుండురత్నాల పదకముచేతను బాహువులనుండు బాహుపురులచేతనుజిత్రంబులగుకుండలంబులచేతను విచిత్రంబగుహారంబుచేతను ఇట్లు భూషణంబులచేతనుఅప్పరిఘాయుధము చేతను, ఇంద్ర ధనుస్సుతోను మెఱుపులతోను గర్జనములతోనుంగూడిన మేఘమువలెం బ్రకాశించెను.

అని, తాత్పర్యము.

పరిఘాగ్రేణ వుస్ఫోట వాతగ్రంథి ర్మహాత్మనః
ప్రజజ్వాల సఘోషశ్చ విధూమ ఇవపావకః. ౭

టీక॥మహాత్మనః=అధికమయినబలముగల నికుంభునియొక్క; పరిఘాగ్రేణ= ఇనుపగుదియకొనచేత; వాతగ్రంథిః=వాయుసమూహము; పుస్ఫోట=భేదిల్లెను. సః(అధ్యాహృతమ)=ఆపరిఘము; సఘోషశ్చ=ధ్వనితోఁగూడినదియునై; విధూమః=పొగలేని; పావకఇవ=అగ్నివలె; ప్రజజ్వాల=మండెను.

మహాబలుండగునికుంభుండుపరిఘుంబుగిఱగిఱం ద్రిప్పంగా, నాపరిఘుంబువనాకాశంబుననుండు నావహాదివాయుసమూహంబుభేదిల్లుటయు, నాపరిఘుంబు, మహాధ్వానసహితంబయి, పొగలేనియగ్నిహోత్రముభంగిఁబ్రజ్వరిల్లెను.

అని, తాత్పర్యము.

నగర్యా విటపావత్యా గంధర్వభవనోత్తమైః
సహచైవామరావత్యా సర్వైశ్చ భవనైస్సహ. ౮
సతారగ్రహనక్షత్రం సచంద్రం సమహాగ్రహమ్
నికుంభపరిఘాఘూర్ణం భ్రమతీవ నభస్స్థలమ్. ౯

టీక॥విటపావత్యా= అలకయను; నగర్యా=పట్టణముతోను; గంధర్వభవనోత్తమైః= గంధర్వగృహశ్రేష్ఠములతోను; అమరావత్యాచైవసహ= అమ

రావతీ పట్టణముతోనుం గూడ; స
దైవైః=సమస్తములయిన; భవనైశ్చ
హ= దేవగృహములలోనుంగూడ; స
తారగ్రహనక్షత్రం= అశ్విన్యాదులతో
నుగ్రహములతోను నక్షత్రంబులతోనుం
గూడినదియు; సచంద్రం=చంద్రునితోఁ
గూడినదియు; సమహాగ్రహం=గొప్ప
గ్రహములతోఁగూడినదియునగు; నభ
స్థలం=ఆకాశప్రదేశము; నికుంభప
ఘాఘూర్ణితం= నికుంభునిపరిఘముచేఁ
ద్రిప్పఁబడినదై; భ్రమతి=తిరిగెను" ఇ
వ" అనునదివాక్యాలంకారార్థము.

ఆనికుంభుని పరిఘాఘూర్ణవేగంబు
చే, గంధర్వగృహంబులతోఁగూడ నల
కాపట్టణంబును సమస్తదేవగృహంబుల
తోఁగూడనమరావతీనగరంబును అశ్వి
న్యాదినక్షత్రములతోను ఇతరములయి
నచుక్కలతోను చంద్రాదిమహాగ్రహం
బులతోనుంగూడినయాకాశంబును, జ
లించి,గిఱగిఱందిరిగెను.

అని, తాత్పర్యము.

దురాసదశ్చ సంజజ్ఞే పరిఘాభరణప్రభః
కపీనాం స నికుంభాగ్ని ర్యుగాంతాగ్నిరివోత్థితః. ౧౦

టీ॥ పరిఘాభరణప్రభః=ఇనుపగు
దియచేతనుభూషణములచేతను బ్రకా
శించుచున్న; సః=ఆ; నికుంభాగ్నిః=ని
కుంభుఁడనునగ్నిహోత్రము; కపీనాం=
వానరులకు; యుగాంతాగ్నిరివ=ప్రళ
యకాలాగ్నివలె;ఉత్థితః=లేచినదై; దు
రాసదశ్చ=చేనరాఁగూడనిదియు; సంజ
జ్ఞే=అయినది.

పరిఘముచేతను ఆభరణంబులచేత
నుబ్రజ్వలించుచుండు నానికుంభాగ్ని,వా
నరులకుఁ బ్రలయకాలాగ్నియోయనం
గెఱచూడనలవిగాకుండెను.

అని, తాత్పర్యము.

రాక్షసా వానరాశ్చాపి న శేకు స్స్పందితుం భయాత్
హనుమాంస్తు వివృత్యోర స్తస్థౌ తస్యాగ్రతో బలీ. ౧౧

టీక॥ రాక్షసాః=రాక్షసులును; వానరాశ్చాపి=వానరులును; భయాత్=

భయంబువలన; స్పందితుం= కదలుట కు;న శేకుః=చాలరైరి. బలీ= బలవంతుండగు;హనుమాంస్తు=హనుమంతుండుమాత్రము;ఉరసి=ఱొమ్మును; విన్యస్య=విరియఁజేసికొని;తస్య=ఆనికుంభునియొక్క;అగ్రతః=ముందట;తస్థౌ=నిలిచెను.

అప్పుడు,రాక్షసులును వానరులును, భయంబున,నిట్టుట్టుకఁదలకుండిరి;బలవంతుండగు నొకహనుమంతుండు మాత్రము, వక్షంబుఁబూవుచు,నతనిమొదుటనిలిచెను.అని, తాత్పర్యము.

పరిఘోపమబాహుస్తు పరిఘం భాస్కరప్రభమ్
బలీ బలవత స్తస్య పాతయామాస వక్షసి. ౧౨

టీక॥ పరిఘోపమబాహుః=ఇనుపగుదియతోఁ బోలికగలచేతులుగలవాఁడును; బలీ=బలవంతుండునగునికుంభుండును; భాస్కరప్రభం=సూర్యునితోఁబోలికగల;పరిఘం= ఇనుపగుదియను; బలవతః=అధికమయినబలముగల;తస్య=ఆహనుమంతునియొక్క;వక్షసి=ఱొమ్మునందు; పాతయామాస=పడవేసెను.

పరిఘంబులవంటి చేతులుగలవాఁడును బలవంతుండునగు నానికుంభుండు, సూర్యబింబంబువలె వెలుంగుచున్నయా పరిఘంబును, మహాబలుండగుహనుమంతుని ఱొమ్మునవేసెను.అని, తా.

స్థిరే తస్యోరసి వ్యూఢే పరిఘ శ్శతధా కృతః
విశీర్యమాణ స్సహసా ఉల్కాశతమివాంబరే. ౧౩

టీక॥ పరిఘః= ఇనుపగుదియు; తస్య=ఆహనుమంతునియొక్క;స్థిరే=దృఢంబును;వ్యూఢే=విశాలంబునగు; ఉరసి=ఱొమ్మునందు; శతధా=నూఱుభాగ్యములుగా; కృతః=చేయఁబడినదై; సహసా=శీఘ్రముగ; విశీర్యమాణః=పడుచు; అంబరే=ఆకాశమునందు; ఉల్కాశతమివ = కొఱవికట్టెలనూఱువలె;బభౌ=(అధ్యాహృతము)= ప్రకాశించెను.

ఆపరిఘంబు,వజ్రకఠినంబును విశాలంబునగునాహనుమంతుని వక్షంబునఁదగిలి నూఱువ్రయ్యలయి యాకాశంబున, నూఱుకొఱవులవలెనై పడి వెలుంగుచు నే

లంబడెను. అని, తాత్పర్యము.

స తు తేన ప్రహారేణ విచచాల మహాకపిః
పరిఘేణ సమాధూతో యథా భూమిచలేఽచలః. ౧౪

టీక॥ సః=ఆ; మహాకపిస్తు= హనుమంతుండును; పరిఘేణ=ఇనుపగుదియచేత; సమాధూతః = కొట్టఁబడినవాఁడై; తేన=ఆ; ప్రహారేణ= దెబ్బచేత; భూమిచలే=భూకంపమునందు; అచల ఇవ=పర్వతమువలె; విచచాల=చలించెను.

ఆహనుమంతుండు, ఆపరిఘంబుదెబ్బను, భూకంపంబునఁబర్వతంబువలె, నెంతయుఁజలనంబునొందెను. అని, తాత్పర్యము.

స తదాభిహతస్తేన హనుమాన్ ప్లవగోత్తమః
ముష్టిం సంవర్తయామాస బలేనాతిమహాబలః. ౧౫

టీక॥ తదా=అప్పుడు; ప్లవగోత్తమః= వానరశ్రేష్ఠుండును; అతిమహాబలః= మిక్కిలియునధికమునుయిన బలముగలవాఁడునగు; సః=ఆ; హనుమాన్=హనుమంతుండు; తేన=ఆనికుంభునిచేత; అభిహతః=కొట్టఁబడినవాఁడై; బలేన=బలముచేత; ముష్టిం=పిడికిలిని; సంవర్తయామాస=మడిచెను.

అప్పుడు, మహాబలుఁడయిన వానరోత్తముఁడగునాహనుమంతుండు, నికుంభునిచే నట్లుకొట్టఁబడినవాఁడై కోపించి, తనబలంబుకొలఁది, పిడికిలినలవరించెను. అని, తాత్పర్యము.

తముద్యమ్య మహాతేజా నికుంభోరసి వీర్యవాన్
అభిచిక్షేప వేగేన వేగవాన్ వాయువిక్రమః. ౧౬

టీక॥ మహాతేజాః= అధికమయిన కాంతిగలవాఁడును; వీర్యవాన్=అధికమయినపరాక్రమముగలవాఁడును; వేగవాన్ = అధికమయినవేగముగలవాఁ

దును; వాయువిక్రమః=వాయువుయొక్క గతివంటిగతిగలవాఁడునగు హనుమంతుండు; తం=ఆపిడికిలిని; ఉద్యమ్య=ఎత్తి; వేగేన=వేగముచే; నికుంభోరసి=నికుంభుని ఱొమ్మునందు; అభిచిక్షేప=వేసెను.

మహాతేజుండును మహాపరాక్రముఁడును మహావేగుండును వాయువునకుం బోలెగమనంబుగలవాఁడునగుహనుమంతుండు అమ్ముష్టినెత్తి వేగంబున, నికుంభుని ఱొమ్మునంబొడిచెను.

అని, తాత్పర్యము.

తతః పుస్ఫోట చర్మాస్య ప్రసుస్రావ చ శోణితమ్
ముష్టినా తేన సంజజ్ఞే జ్వాలావిద్యు దివోత్థితా. ౧౭

టీ॥ తతః=అందువలన; అస్య=ఈనికుంభునియొక్క; చర్మ=తోలు; పుస్ఫోట=పగిలెను. శోణితంచ=నెత్తురును; ప్రసుస్రావ=కాఱెను. తేన=ఆ; ముష్టినా=పిడికిలిచేత; విద్యుదివ=మెఱుపువలె; ఉత్థితాః=లేచినట్టి; జ్వాలా=మంట; సంజజ్ఞే=పుట్టెను.

అందువలన, నికుంభునివక్షస్స్థలంబునఁజర్మంబుపగిలి నెత్తురుకాఱినది. ఆపిడికిటిదెబ్బకు, మెఱుపువలెనతనిఱొమ్మున జ్వాలపుట్టినది. అని, తాత్పర్యము.

సతు తేన ప్రహారేణ నికుంభో విచచాల హ
స్వస్థశ్చాపి నిజగ్రాహ హనుమంతం మహాబలమ్. ౧౮

టీ॥ సః=ఆ; నికుంభస్తు=నికుంభుఁడును; తేన=ఆ; ప్రహారేణ=దెబ్బచేత; విచచాల=చలించెను; ("హ" అనునది పాదపూరణాక్షరము). స్వస్థశ్చాపి=నెమ్మదిపొందినవాఁడునై; మహాబలం=అధికమయినబలముగల; హనుమంతం=హనుమంతుని; నిజగ్రాహ=పట్టెను.

ఆనికుంభుఁడు, ఆదెబ్బకుమూర్ఛిల్లి, కొంతవడికిఁ దెలిసి, మహాబలశాలియగు హనుమంతుని రెండుచేతులతోనుంబట్టెను. అని, తాత్పర్యము.

విచుక్రుశు స్తదా సంఖ్యే భీమం లంకానివాసినః

నికుంభే నోద్యతం దృష్ట్వా హనుమంతం మహాబలమ్. ౧౮

టీక॥ తదా= అప్పుడు; సంఖ్యే = యుద్ధంబునందు; లంకానివాసినః=లంకయందునివసించు రాక్షసులు; నికుంభేన=నికుంభునిచేత; ఉద్యతం= ఎత్తఁబడిన; మహాబలం= అధికమయినబలముగల; హనుమంతం=హనుమంతుని ; దృష్ట్వా=చూచి; భీమం = భయంకరముగా; విచుక్రుశుః=అఱచిరి.

అప్పుడు, యుద్ధంబున నికుంభుండు మహాబలుండగుహనుమంతునిఁబై కెత్తుటంజూచి, రాక్షసులు సంతోషంబున, భయంకరంబుగా సింహనాదంబు గావించిరి. అని, తాత్పర్యము.

స తథా హ్రియమాణోపి కుంభకర్ణాత్మజేన హ
ఆజఘానానిలసుతో వజ్రకల్పేన ముష్టినా. ౨౦

టీక॥ తదా=అప్పుడు; సః=ఆ; అనిలసుతః= వాయుకుమారుండగుహనుమంతుండు; కుంభకర్ణాత్మజేన= కుంభకర్ణుని కొడుకైననికుంభునిచేత ("హ" అనునది పాదపూరణార్థము); హ్రియమాణోపి= హరింపఁబడుచున్నను; వజ్రకల్పేన= వజ్రముతోసమానమయిన; ముష్టినా=పిడికిలిచేత ; ఆజఘాన= కొట్టెను.

అప్పుడు, వాయుదేవునికుమారుండగుహనుమంతుండు, నికుంభునిచేనట్లు హరింపఁబడుచున్నను, అతని వజ్రసమానంబగుపిడికిటంబొడిచెను. అని, తాత్పర్యము.

ఆత్మానం మోచయిత్వా థ క్షితా వభ్యవపద్యత
హనుమా నున్మమా థాశు నికుంభం మారుతాత్మజః. ౨౧

టీక॥ అథ = అంత; మారుతాత్మజః = వాయుకుమారుఁడగు; హనుమాన్=హనుమంతుండు; ఆత్మానం= తన్ను; మోచయిత్వా= విడిపించుకొని; క్షితౌ= నేలయందు; అభ్యవపద్యత=నిలిచెను. ఆశు=శీఘ్రముగా; నికుంభం=నికుంభుని; ఉన్మమాథ=వధించెను.

అంత, వాయుకుమారుండగుహను

మంతుండు, తన్నువిడిపించుకొని నేలపై నిలిచి, జాగుసేయక యీప్రకారంబున నికుంభునివధించెను.

అని, తాత్పర్యము.

నిక్షిప్య పరమాయత్తో నికుంభం నిష్పిపేషహ
ఉత్పత్య చాస్య వేగేన పపాతో రసి వీర్యవాన్. ౨౨

టీక॥ వీర్యవాన్=అధికమయినపరాక్రమముగల నికుంభుండు; పరమాయత్తః=మిక్కిలియుబ్రయత్నముగలవాఁడై; నికుంభం=నికుంభుని; నిక్షిప్య=పడవైచి; నిష్పిపేష= పిసికెను ("హ" అనునది పాదపూరణార్థము.) ఉత్పత్యచ=ఎగిరియు; వేగేన=వేగముచేత; అస్య=ఈనికుంభునియొక్క ... ఉరసి = రొమ్మునందు; పపాత=పడెను.

పరాక్రమవంతుండగు హనుమంతుండు, మహాప్రయత్నంబుననానికుంభుని నేలపైఁబడవైచి, నలఁగఁగొట్టుటయె గాక, వేగంబుననాకాశంబున కెగసి యతనిరొమ్ముపైఁబడెను.

అని, తాత్పర్యము.

పరిగృహ్యాచ బాహుభ్యాం పరివృత్య శిరోధరాం
ఉత్పాటయామాస శిరో భైరవం నదతో మహత్. ౨౩

టీక॥ సః(అధ్యాహృతము)= ఆహనుమంతుండు; బాహుభ్యాం=చేతులచేత; శిరోధరాం=మెడను; పరిగృహ్యాచ= పట్టుకొనియు; పరివృత్య=త్రిప్పి; భైరవం=భయంకరముగా; నదతః=అఱచుచున్ననికుంభునియొక్క; మహత్=గొప్పదగు; శిరః=తలను; ఉత్పాటయామాస=పెఱికెను.

హనుమంతుండంత, రెండుచేతులనునికుంభునికంఠంబుఁబట్టిత్రిప్పి, యతండుభయంకరంబుగా నఱచుచుండఁగా, నతనిభయంకరాకారంబగుశిరస్సువిఱిచివైచెను. అని, తాత్పర్యము.

అథ వినదతి సాదితే నికుంభే
పవనసుతేన రణే బభూవ యుద్ధం

దశరథసుత రాక్షసేంద్రసూన్వో
ర్భృశతరమాగతరోషయో స్సుభీమం. ౨౪

టీక॥ అథ=అంత; రణే=యుద్ధము నందు; వినదతి=అఱచుచున్న; నికుంభే= నికుంభుండు; పవనసుతేన=హనుమంతుని చేత; సాదితే=వధింపఁబడినవాఁడు కాఁగా; భృశతరం= మిక్కిలి యధికముగా; ఆగతరోషయోః=పొందఁబడిన కోపముగల; దశరథసుత రాక్షసేంద్రసూన్వోః=రామునకును మకరాక్షునకును; సుభీమం=మిక్కిలియు భయంకరమయిన; యుద్ధం=పోరు; బభూవ=అయ్యెను.

అంత, యుద్ధంబున హనుమంతునిచే నికుంభుండు అఱచుచుఁ జచ్చినపిదప పరస్పరముపైమహాక్రోధమునొందిన రామునకును మకరాక్షునకును, బరమభయంకరమయిన యుద్ధంబయ్యెను.

అని, తాత్పర్యము.

౨

వ్యపేతేతు జీవే నికుంభస్య హృష్టా
వినేదుః ప్లవంగా దిశ స్సస్వనుశ్చ
చచాలేవ చోర్వీ పఫాలేవ చద్యౌ
ర్భయంరాక్షసానాం బలంచావివేశ. ౨౫

టీక॥ నికుంభస్య = నికుంభునియొక్క; జీవే=ప్రాణము; వ్యపేతేతు=పోయినంతనె; ప్లవంగాః=వానరులు; హృష్టాః= సంతోషించినవారలయి; వినేదుః=అఱచిరి. దిశః=దిక్కులు; సస్వనుశ్చ=అఱచినవియు; ఉర్వీచ=భూమియు; చచాలేవ=చలించినట్లుండినది; ద్యౌశ్చ=ఆకాశమును; పఫాలేవ= పగిలినట్లుండెను. భయం=వెఱపు; రాక్షసానాం=రాక్షసులయొక్క; బలంచ= సైన్యమును; ఆవివేశ=పొందెను.

నికుంభుఁడు మృతిఁ బొందినంతనె వానరులందఱుఁ బరమసంతుష్టులయి, దిక్కులంబ్రతిధ్వనులుపొడమసింహనాదంబులు గావించిరి; భూమిచలించినట్లుండినది; ఆకాశంబు పగిలినట్లుండెను; రాక్షసులందఱుఁ బరమభయంబు నొందిరి. అని, తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
యుద్ధకాండే, సప్తసప్తతితమస్సర్గః.

ఇది, స్పష్టార్థము.

ఇది, పరమార్థచంద్రికాఖ్యానంబగు, శ్రీమద్రామాయణాంధ్ర
వ్యాఖ్యానంబునందు, యుద్ధకాండ సప్తసప్తతితమసర్గటీక,
ముగిసినది.

శ్రీరస్తు.

అష్టసప్తతితమసర్గప్రారంభః.

నికుంభంచ హతం శ్రుత్వా కుంభంచ వినిపాతితం
రావణః పరమామర్షీ ప్రజజ్వాలానలో యథా. ౧

టీక॥ రావణః=రావణుఁడు ; హతం=వధింపఁబడిన; నికుంభంచ=నికుంభుని; వినిపాతితం = పడవేయఁబడిన; కుంభంచ=కుంభుని; శ్రుత్వా=విని; పరమామర్షీ= అధికమయినకోపముగలవాఁడై; అనలో యథా= నిప్పువలె; ప్రజజ్వాల=మండెను.

రావణుండు, నికుంభుండును కుంభుండునువధింపఁబడినారనివిని, పరమకుపితుండై, నిప్పువలెమండిపడెను.

అని, తాత్పర్యము.

నైరృత క్రోధశోకాభ్యాం ద్వాభ్యాంతు పరిమూర్ఛితః
ఖరపుత్రం విశాలాక్షం మకరాక్షం మచోదయత్. ౨

టీక॥ నైరృతః=రాక్షసుఁడగు రావణుఁడు; క్రోధశోకాభ్యాం= కోపముచేతనుదుఃఖముచేతను; ద్వాభ్యాంతు=రెంటిచేతను; పరిమూర్ఛితః = వ్యాపింపఁబడినవాఁడై; విశాలాక్షం = వెడల్పౌయినకన్నులుగల; ఖరపుత్రం=ఖరునికుమారుఁడైన; మకరాక్షం=మకరాక్షుని; అచోదయత్=ఆజ్ఞాపించెను.

రావణుండు, క్రోధంబునుదుఃఖంబు నుమనంబునఁ బెనంగొన, ఖరునికొమరుఁ డై నవిశాలంబులగు కన్నులుగల మకరాక్షుంజూచి, యిట్లని, యాజ్ఞాపించెను.

అని, తాత్పర్యము.

గచ్ఛ పుత్ర మయాజ్ఞప్తో బలేనాభి సమన్వితః
రాఘవం లక్ష్మణంచైవ జహితాంశ్చ వనౌకసః. ౩

టీక॥ పుత్ర=కొడుకా; త్వం(అధ్యాహృతము)=నీవు; మయా=నాచేత; ఆజ్ఞప్తః=ఆజ్ఞాపింపఁబడినవాఁడవై; బలేన=సేనతో; అభిసమన్వితః = కూడినవాఁడవై; గచ్ఛ=పొమ్ము. రాఘవం= రాముని; లక్ష్మణంచైవ = లక్ష్మణుని; తాన్=ఆ; వనౌకసః=వానరులను; జహి=వధింపుము.

కొడుకా! నీవునాయాజ్ఞ చే సేనా సహితుండవై పోయి, రాముని లక్ష్మణుని అవ్వానరులనువధించిరమ్ము. అని, రావణుండాజ్ఞాపించెను.

అని, తాత్పర్యము.

రావణస్య వచశ్శ్రుత్వా శూరమానీ ఖరాత్మజః
బాఢమిత్యబ్రవీ ద్ధృష్టో మకరాక్షో నిశాచరః. ౪

టీక॥ శూరమానీ= శూరుఁడననియహంకరించియుండునట్టి; ఖరాత్మజః= ఖరునికొమరుఁడైన; మకరాక్షః=మకరాక్షుఁడను; నిశాచరః=రాక్షసుఁడు; రావణస్య=రావణునియొక్క; వచః=మాటను; శ్రుత్వా=విని; హృష్టః=సంతోషించినవాఁడై; బాఢమితి=మంచిదని, అబ్రవీత్=చెప్పెను.

తానుమహాశూరుఁడనియహంకరించియుండు ఖరపుత్రుండు మకరాక్షుండు, రావణునియాజ్ఞ నువిన్నంతనే, సంతుష్టుండై, మంచిదనిచెప్పెను.

అని, తాత్పర్యము.

సో౽భివాద్య దశగ్రీవం కృత్వాచాపి ప్రదక్షిణమ్

నిజగామ గృహాచ్ఛుభ్రా ద్రావణస్యాజ్ఞయా బలీ. ౫

టీక॥ బలీ=అధికమయినబలముగల; సః=ఆమకరాక్షుఁడు; దశగ్రీవం=రావణుని; అభివాద్య=నమస్కరించి; ప్రదక్షిణంచాపి = ప్రదక్షిణమును; కృత్వా=చేసి; రావణస్య=రావణుని యొక్క; ఆజ్ఞయా=ఆజ్ఞచేత; శుభ్రాత్=స్వచ్ఛమయిన; గృహాత్=ఇంటనుండి; నిజగామ=వెడలెను.

బలవంతుండగు నామకరాక్షుండు, రావణునకుఁ బ్రదక్షిణనమస్కారంబులు గావించి, యతనియాజ్ఞను, శుభ్రంబగు రాజగృహంబుననుండి వెడలెను. అని, తాత్పర్యము.

సమీపస్థం బలాధ్యక్షం ఖరపుత్రో బ్రవీ దిదమ్

టీక॥ ఖరపుత్రః=ఖరునికొడుకైన మకరాక్షుఁడు; సమీపస్థం=సమీపంబున నున్న; బలాధ్యక్షం=సేనాపతిని; ఇదం=ఈమాటను, [illegible] = చెప్పెను.

ఖరకుమారుండగు మకరాక్షుండు, సమీపంబుననున్న సేనాపతిం బాలిచి, యిట్లని, చెప్పెను. అని, తాత్పర్యము.

రథశ్చానీయతాం శీఘ్రం సైన్యంచా హూయతాం త్వరాత్. ౬

టీక॥ రథశ్చ=రథమును; శీఘ్రం=శీఘ్రముగా; ఆనీయతాం=తేఁబడుఁగాక. సైన్యంచ= సేనయును; త్వరాత్= వేగంబున; ఆహూయతాం=పిలువఁబడుఁగాక.

శీఘ్రముగా రథంబును దెమ్ము; సేనయు శీఘ్రంబున వచ్చునట్లుగా పిలువుము. అని, మకరాక్షుఁడు సేనాధిపతితోఁ జెప్పెను. అని, తాత్పర్యము.

తస్య తద్వచనం శ్రుత్వా బలాధ్యక్షో నిశాచరః
స్యందనంచ బలంచైవ సమీపం ప్రత్యపాదయత్. ౭

టీక॥ బలాధ్యక్షః= సేనాధిపతియయిన; నిశాచరః=రాక్షసుఁడు; తస్య=

ఆమకరాక్షునియొక్క; తత్=ఆ; వచనం=మాటను; శ్రుత్వా=విని; స్యందనంచ=రథమును; బలంచైవ=సేనను; సమీపం = సమీపమును; ప్రత్యపాదయత్=పొందించెను.

సేనానాయకుండును, మకరాక్షునిమాటనువిని, తత్క్షణంబున, రథంబునుసైన్యమును; అతని సమీపంబునకుండెచ్చెను. అని, తాత్పర్యము.

ప్రదక్షిణం రథం కృత్వా ఆరురోహ నిశాచరః
సూతం సంచోదయామాస శీఘ్రం మే రథ మావహ. ౮

టీక॥ నిశాచరః=మకరాక్షుండు; రథం=రథమునుగూర్చి; ప్రదక్షిణం=ప్రదక్షిణమును; కృత్వా= చేసి; ఆరురోహ=ఎక్కెను. "శీఘ్రం=వడిగా; మే=నాయొక్క; రథం=రథమును; ఆవహ=తోలుము;" ఇతి (అధ్యాహృతము)=అని; సూతం=సారథిని; సంచోదయామాస=ఆజ్ఞాపించెను.

మకరాక్షుండు, తనరథంబునకుంబ్రదక్షిణంబు గావించియారోహించి, "రథంబుశీఘ్రంబు గాం దోలు" మని సూతునకా[illegible] చెను. అని, తాత్పర్యము.

అథ తాన్ రాక్షసాన్ సర్వాన్ మకరాక్షో బ్రవీ దిదమ్

టీక॥ అథ=అంత; మకరాక్షః=మకరాక్షుండు; తాన్=ఆ; రాక్షసాన్=రాక్షసులను; సర్వాన్=అందఱనుగూర్చి; ఇదం=ఈమాటను; అబ్రవీత్=చెప్పెను.

అంత, మకరాక్షుండు, ఆరాక్షససైనికులనందఱం జూచి, యిట్లనియెను. అని, తాత్పర్యము.

యూయం సర్వే ప్రయుధ్యధ్వం పురస్తా న్మమ రాక్షసాః. ౯

టీక॥ రాక్షసాః = రాక్షసులారా! యూయం=మీరలు; సర్వే=అందఱు; మమ=నాయొక్క; పురస్తాత్=ముందట; ప్రయుధ్యధ్వం=పోరుదురుగదా!

రాక్షసులారా! మీరలందఱు, నా ముందటం జక్కంగా యుద్ధము సే

ర్థుఁడు. అని, తాత్పర్యము.

అహం రాక్షసరాజేన రావణేన మహాత్మనా
ఆజ్ఞప్త స్సమరే హంతుం తావుభౌ రామలక్ష్మణౌ. ౧౦

టీక॥ అహం=నేను ; రాక్షసరాజేన=రాక్షసులప్రభుఁడును ; మహాత్మనా=అధికమయిన బలముగలవాఁడున గు; రావణేన=రావణునిచేత; తౌ=ఆ; రామలక్ష్మణౌ=రామలక్ష్మణులను; ఉభౌ=ఇద్దఱిను ; సమరే=యుద్ధమునం దు; హంతుం=వధించుటకు; ఆజ్ఞప్తః=ఆజ్ఞాపింపఁబడినవాఁడు.

రాక్షసరాజుండును మహాబలుండు నగురావణుండు, ఆరామలక్ష్మణులని ద్దఱిను, యుద్ధంబునవధింప, నన్నునియోగించినాఁడు. అని, తాత్పర్యము.

అద్య రామం వధిష్యామి లక్ష్మణంచ నిశాచరాః
శాఖామృగంచ సుగ్రీవం వానరాంశ్చ శరోత్తమైః. ౧౧

టీక॥ నిశాచరాః=రాక్షసులారా! [illegible] అద్య=ఇప్పుడు; రామం=[illegible] లక్ష్మణంచ=లక్ష్మణునిని; శాఖామృగం=కోఁతియయిన; సుగ్రీవంచ=సుగ్రీవుని; వానరాంశ్చ=వానరులను; శరోత్తమైః=బాణశ్రేష్ఠములచేత ; వధిష్యామి=చంపెదను.

రాక్షసులారా! ఆరాముని, లక్ష్మణుని, వానరమాత్రుండగుసుగ్రీవుని, ఇతర వానరులను, ఇప్పుడు, శ్రేష్ఠబాణంబుల చే, వధించివిడచెదను.

అని, తాత్పర్యము.

అద్య శూలనిపాతైశ్చ వానరాణాం మహాచమూం
ప్రదహిష్యామి సంప్రాప్త శ్శుష్కేంధనమివానలః. ౧౨

టీక॥ అద్య=ఇప్పుడు; అహం (అధ్యాహృతము)=నేను; సంప్రాప్తః=పొందినవాఁడనై; వానరాణాం=వానరులయొక్క; మహాచమూం=గొప్పసేనను; శూలనిపాతైః=శూలముల వ్రేటుల చేత(“చ” అనునది పాదపూరణార్థక

స ౭౮

ము); శుష్కేంధనం=ఎండినకట్టెను; అనలఇవ=నిప్పువలె; ప్రదహిష్యామి=కాల్చెదను.

ఇప్పుడు నేనచ్చటికిఁబోయివానరమహాసేననంతయు,ఎండుకట్టెను నిప్పుదహించునట్లు, శూలములచేవధించి దహించెదను. అని, మకరాక్షుండు చెప్పెను. అని,తాత్పర్యము.

మకరాక్షస్య తచ్ఛ్రుత్వా వచనం తే నిశాచరాః
సర్వే నానాయుధోపేతా బలవంత స్సమాగతాః. ౧౩

టీక॥ బలవంతః=అధికమయినబలముగల; తే=ఆ; నిశాచరాః=రాక్షసులు; మకరాక్షస్య = మకరాక్షునియొక్క; తత్=ఆ; వచనం=మాటను; శ్రుత్వా=విని; సర్వే=అందఱును; నానాయుధోపేతాః=నానావిధముల యాయుధములతోఁ గూడినవారలయి; సమాగతాః=వచ్చినారు.

బలవంతులగు నారాక్షసులు, మకరాక్షుండుచెప్పినమాటనువిని, యందఱు నానావిధాయుధంబులు ధరించి, యుద్ధంబునకువచ్చిరి.

అని, తాత్పర్యము.

తే కామరూపిణ స్సర్వే దంష్ట్రిణః పింగళేక్షణాః
మాతంగా ఇవ నర్దంతో ధ్వస్తకేశా భయానకాః. ౧౪

టీక॥కామరూపిణః= ఇచ్ఛాధీనమగురూపముగలవారలును; దంష్ట్రిణః=కోఱలుగలవారలును; పింగళేక్షణాః=గోరోచనవువన్నెగల కన్నులుగలవారలును;ధ్వస్తకేశాః=నశించిన వెండ్రుకలుగలవారలును;భయానకాః=భయంకరులునగు, తే=ఆ రాక్షసులు; సర్వే=అందఱును;మాతంగాఇవ= ఏనుంగులువలె;నర్దంతః=గర్జించుచు; స్థితాః (అధ్యాహృతము)=ఉండిరి.

కామరూపులును గోఱులు గలవారలునుపింగళవర్ణంబులగుకన్నులుగలవారలునుతలలోవెండ్రుకలులేనివారలునుభయంకరాకారులునగు నారాక్షసులందఱు,మత్తగజంబులుంబోలె గర్జించుచుండిరి. అని,తాత్పర్యము.

పరివార్య మహాకాయా మహాకాయం ఖరాత్మజం

అభిజగ్ము స్తతో హృష్టా శ్చాలయంతో వసుంధరాం. ౧౫

టీక॥ తతః=అంత; మహాకాయాః=గొప్పవగు దేహములుగలరాక్షసులు, మహాకాయం=గొప్ప దేహముగల; ఖరాత్మజం=ఖరుని కొడుకైన మకరాక్షుని; పరివార్య=పరివేష్టించి; హృష్టాః=సంతోషించినవారలయి; వసుంధరాం=భూమిని; చాలయంతః=చలింపఁజేయుచు; అభిజగ్ముః=పోయిరి.

అంత, మహాకాయులగు నారాక్షసులు, భయంకరకాయుండగు ఖరుని కొడుకు మకరాక్షుంబరివేష్టించి, పరమసంతోషంబున, భూమిం జలింపఁజేయుచు యుద్ధభూమికినడచిరి.

అని, తాత్పర్యము.

శంఖభేరీసహస్రాణా మాహతానాం సమంతతః
క్ష్వేళితాస్ఫోటితానాంచ తత శ్శబ్దో మహానభూత్. ౧౬

టీక॥ తతః=అంత; సమంతతః=అంతటను; ఆహతానాం=కొట్టఁబడిన; శంఖభేరీసహస్రాణాం=శంఖములయొక్కయు భేరులయొక్కయు వేలయొక్కయు; క్ష్వేళితాస్ఫోటితానాంచ=సింహనాదములయొక్కయు భుజంబులు చట్టుటలయొక్కయు; శబ్దః=ధ్వని; మహాన్=గొప్పది; అభూత్=అయ్యెను.

అంతనలుప్రక్కలనుంగొట్టఁబడిన భేరీలయొక్కయు బూరింపఁబడినశంఖంబులయొక్కయు రాక్షసులుచేయు సింహనాదంబులయొక్క భుజాస్ఫాలనంబులయొక్కయుధ్వని, భయంకరంబుగావినంబడెను. అని, తాత్పర్యము.

ప్రభ్రష్టో థ కరా త్తస్య ప్రతోదో సారథే స్తథా
పపాత సహసాచైవ ధ్వజ స్తస్యచ రక్షసః. ౧౭

టీక॥ అథ=అంత; తస్య=ఆమకరాక్షునియొక్క; సారథేః=సారథియొక్క; కరాత్=చేతనుండి; ప్రతోదః=మునికోల; ప్రభ్రష్టః=పడినది. తస్య=ఆ; రక్షసశ్చ=మకరాక్షునియొక్కయు; ధ్వజశ్చైవ=టెక్కెమును; సహసా=శీఘ్రముగా; పపాత=పడెను.

అంత, నామకరాక్షుని సారధిచేతి మునికోలజారి నేలంబడెను; మకరాక్షునిధ్వజంబును, దటాలున నేలం బడెను. అని, తాత్పర్యము.

తస్య తే రథ యుక్తాశ్చ హయా విక్రమవర్జితాః
చరణై రాకులై గత్వా దీనా సాస్రముఖా యయుః. ౧౮

టీక॥ తస్య = ఆమకరాక్షుని యొక్క; రథయుక్తాః= రథమునందుఁ బూన్పఁబడిన; తే= ఆ; హయాః=గుఱ్ఱములు; విక్రమవర్జితాః= సరియయిన పదన్యాసముచే విడువఁబడినవై; ఆకులైః=తొట్రుపడిన; చరణైః=పాదములచేత; గత్వా=పోయి; దీనాః=దుఃఖితములయి; సాస్రముఖాః = కన్నీళ్లతోఁగూడినముఖములవై; యయుః= పోయినవి.

ఆమకరాక్షునిరథంబునకుఁ గట్టఁబడినయశ్వంబులు, యుక్తముగా నడుచుటను విడిచి, పాదంబులుతొట్రుపడ, దీనంబులయి, కన్నులనీళ్లు గార్చుచుఁ, బోయినవి. అని, తాత్పర్యము.

ప్రవాతి పవన స్తస్మిన్ సపా బునం రదారుణః
నిర్యాణే తస్య రౌద్రస్య మక ఱున,సిద దుర్మతేః. ౧౯

టీక॥ రౌద్రస్య = భయంకరాకారుఁడును; దుర్మతేః=దుష్టబుద్ధిగలవాఁడునగు; తస్య=ఆ, మకరాక్షస్య= మకరాక్షునియొక్క; తస్మిన్=ఆ; నిర్యాణే=ప్రయాణమునందు; పవనః = వాయువు; సపాంసుః= దుమ్ముతోఁగూడినదై; ఖరదారుణః = పరుషమయి భయంకరమయి; ప్రవాతి=వీచెను.

భయంకరాకారుండును దుర్బుద్ధియునగు నామకరాక్షుండు బయలుదేఱునప్పుడు, వాయువుదుమ్ముతోఁగూడి పరుషంబయి, భయంకరంబుగా వీచెను. అని, తాత్పర్యము.

తాని దృష్ట్వా నిమిత్తాని రాక్షసా వీర్యవత్తమాః
అచింత్య నిర్గతా స్సర్వే యత్ర తౌ రామలక్ష్మణౌ. ౨౦

టీక॥ వీర్యవత్తమాం = మిక్కిలియుఁబరాక్రమముగల; రాక్షసాః=రా

తసులు; సర్వే=అందఱును; తాః=ఆ; నిమిత్తాని = శకునములను; దృష్ట్వా=చూచి; అచింత్య=చింతింపక; రామలక్ష్మణౌ=రామలక్ష్మణులు; యత్ర = ఎచ్చటనో; తత్ర(అధ్యాహృతము)=అచ్చటికి; నిర్గతాః=పోయిరి.

మహాపరాక్రమశాలులగునారాక్షసులందఱు, ఆదుర్నిమిత్తంబులం జూచి, వానిలెక్కింపక, రామలక్ష్మణులుండుస్థలంబునకుంబోయిరి.

అని, తాత్పర్యము.

ఘనగజమహిషాంగతుల్యవర్ణా
స్సమరముఖేష్వసకృద్గదాసిభిన్నాః
అహమహమితి యుద్ధకౌశలాస్తే
రజనిచరాః పరితస్సమున్నదంతః. ౨౧

టీక॥ ఘనగజమహిషాంగతుల్యవర్ణాః=మేఘముతోను ఏనుంగుతోను ఎనుబోతుదేహముతో సమానమయిన వన్నెగలవారలును; సమరముఖేషు=యుద్ధాగ్రములయందు; అసకృత్=పలుమారు; గదాసిభిన్నాః=గదలచేతను ఖడ్గములచేతను భేదింపఁబడిన వారలును; యుద్ధకౌశలాః = యుద్ధమునందు సామర్థ్యముగలవారలునగు; తే=ఆ; రజనిచరాః=రాక్షసులు; పరితః=అంతటను; అహమహమితి=నేను నేను నని సమున్నదంతః = అఱచుచు; జగ్ముః(అధ్యాహృతము)=పోయిరి.

మేఘముతోను, ఏనుంగుతోను ఎనుబోతుతోను సమానమయిన దేహవర్ణముగలవారలును పలుమారు యుద్ధంబునందు గదలచేతఖడ్గంబులచేత నుదెబ్బలుదిని యోర్చియుండువారలును యుద్ధంబునందు సమర్థులవగు నా రాక్షసులు, "నేనువధించెదను నేనువధించెదను" అని గర్జించుచుంబోయిరి.

అని, తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
యుద్ధకాండే, అష్టసప్తతితమస్సర్గః.

ఇది, స్పష్టార్థము.

ఇది, పరమార్థచంద్రికాఖ్యానంబగు, శ్రీమద్రామాయణాంధ్ర
వ్యాఖ్యానంబునందు, యుద్ధకాండ అష్టసప్తతితమసర్గ టీక,
ముగిసినది.

శ్రీరస్తు.

ఏకోనాశీతితమసర్గప్రారంభః.

నిర్గతం మకరాక్షం తే దృష్ట్వా వానరయూథపాః
అప్లుత్య సహసా సర్వే యోద్ధుకామా వ్యవస్థితాః. ౧

టీక॥ తే=ఆ; వానరయూథపాః= వానరోత్తములు; నిర్గతం=బయలువెడలిన; మకరాక్షం= మకరాక్షుని; దృష్ట్వా=చూచి; సర్వే= అందఱు; సహసా=వేగమున; ఆప్లుత్య=ఎగిరి; యోద్ధుకామాః=పోరఁగోరినవారలయి; వ్యవస్థితాః=నిలిచిరి.

అవ్వానరోత్తములందఱు, యుద్ధంబునకు మకరాక్షుండు వెడలుటంజూచి, యుత్సాహంబున నెగిరి, యుద్ధసన్నద్ధులయి నిలిచిరి. అని, తాత్పర్యము.

తతః ప్రవృత్తం సుమహత్తుములం రోమహర్షణమ్
నిశాచరైః ప్లవంగానాం దేవానాం దానవైరివ. ౨

టీక॥ తతః=అంత; ప్లవంగానాం= వానరులకు; నిశాచరైః= రాక్షసులతోడ; దేవానాం= దేవతలకు; దానవైరివ = రాక్షసులతోడం బోలె; సుమహత్=మిక్కిలియుగొప్పదియు; రోమహర్షణం = వెండ్రుకలు గగుర్పాటు నొందునట్లు చేయునదియునగు; తత్=అట్టి; యుద్ధం=పోరు; ప్రవృత్తం = కలిగెను.

అంత, దేవతలు దానవులతోడం బోలె, నవ్వానరులు, రాక్షసులతో డం దలపడఁగా, నప్పుడమ్మహాయుద్ధంబు రోమహర్షణంబయ్యె. అని, తాత్పర్యము.

వృక్షశూలనిపాతైశ్చ శిలాపరిఘపాతనైః
అన్యోన్యం మర్దయంతిస్మ తదా కపినిశాచరాః. ౩

టీక॥ తదా=అప్పుడు; కపినిశాచరాః= వానరులును రాక్షసులును; వృక్ష

శూలైః ప్రాసైశ్చ = సెల్లులయొక్కయు శూలములయొక్కయు వేయుటలచేతను; శిలాపరిఘపాతనైః = ఱాళ్లయొక్కయును పరిఘలయొక్కయు వేయుటలచేతను; అన్యోన్యం = ఒండొరులను; వర్షయంతి స్మ = మీఁదఁ గురిసిరి.

అప్పుడు, వానరులును రాక్షసులును వృక్షశూలంబులచేతను శిలాపరిఘంబులచేతను నొండొరులమీఁదఁ గురిసిరి. అని, తాత్పర్యము.

శక్త్యృష్టిగదాకుంతైస్తోమరైశ్చ నిశాచరాః
పట్టిశైర్భిండివాలైశ్చ నిర్ఘాతైశ్చ సమంతతః. ౪
పాశముద్గరదండైశ్చ నిఖాతైశ్చాపరే తదా
కదనం కపివీరాణాం చక్రుస్తే రజనీచరాః. ౫

టీ॥ తదా = అప్పుడు; నిశాచరాః = రాక్షసులు; సమంతతః = అంతటను; శక్త్యృష్టిగదాకుంతైః = ఈఁటెలచేతను కత్తులచేతను గదలచేతను కుంతములచేతను; తోమరైశ్చ = చిల్లకోలలచేతను; పట్టిశైః = అడ్డకత్తులచేతను; భిండివాలైశ్చ = విసిరివాటుకుదియలచేతను; నిర్ఘాతైశ్చ = వజ్రములచేతను; అపరే = ఇతరులయిన; తే = ఆ; రజనీచరాః = రాక్షసులు; పాశముద్గరదండైశ్చ = పాశములచేతను ముద్గరములచేతను దండములను ఆయుధములచేతను; నిఖాతైశ్చ = నిఖాతములను ఆయుధములచేతను; కపివీరాణాం = (తృతీయార్థమందు షష్ఠి) వానరవీరులతోఁ గూడ; కదనం = యుద్ధమును; చక్రుః = చేసిరి.

ఆ రాక్షసులలోఁ గొందఱు, ఈఁటెలచేతను ఖడ్గములచేతను గదలచేతను కుంతములచేతను తోమరంబులచేతను అడ్డకత్తులచేతను విసిరివాటుకుదియలచేతను వజ్రాయుధములచేతను, మఱికొందఱు రాక్షసులు, పాశములచేతను ముద్గరములచేతను దండములచేతను నిఖాతంబులను ఆయుధములచేతను, వానరులతో యుద్ధంబు గావించిరి. అని, తాత్పర్యము.

బాణౌఘైరర్దితాశ్చాపి ఖరపుత్రేణ వానరాః
సంభ్రాంతమనసః సర్వే దుద్రువుర్భయపీడితాః. ౬

టీక॥ వానరాః=వానరులు; సర్వే చాపి=అందఱును; ఖరపుత్రేణ=ఖరుని కొడుకైన మకరాక్షునిచేత; బాణౌఘైః=బాణసమూహములచేత; అర్దితాః = పీడింపఁబడినవారలయి; సంభ్రాంతమనసః= భ్రమమునొందినమనస్సుగలవారలయి; భయపీడితాః= భయముచేఁబీడింపఁబడినవారలయి; దుద్రువుః=భయపడిరి.

వానరులందఱు, మకరాక్షునిచేబాణంబులఁగొట్టఁబడినవారలయి, మనంబున సంభ్రమంబునొంది భయంబునఁ బాఱిరి. అని, తాత్పర్యము.

తాన్ దృష్ట్వా రాక్షసా స్సర్వే ద్రవమాణాన్ వలీముఖాన్
నేదు స్తే సింహవ ద్ధృష్టా రాక్షసా జితకాశినః. ౭

టీక॥ తే=ఆ; రాక్షసాః=రాక్షసులు; సర్వే=అందఱు; ద్రవమాణాన్=పరుగెత్తుచున్న; తాన్ = ఆ; వలీముఖాన్=వానరులను; దృష్ట్వా= చూచి; హృష్టాః=సంతోషించినవారలయి; సింహవత్=సింహమువలె; నేదుః=అఱచిరి. రాక్షసాః = రాక్షసులు; జితకాశినః = జయముచేఁ బ్రకాశించువారలయిరి.

ఆ రాక్షసులు, వానరులందఱు భయంబునం బరుగెత్తుటంజూచి, సంతోషంబున, సింహనాదంబులుగావించుచు, జయంబుచేఁబ్రకాశించుచుండిరి.

అని, తాత్పర్యము.

విద్రవత్సు తదా తేషు వానరేషు సమంతతః
రామ స్తా న్వారయామాస శరవర్షేణ రాక్షసాన్. ౮

టీక॥ తదా=అప్పుడు; తేషు=ఆ; వానరేషు=వానరులు; సమంతతః=అంతటను; విద్రవత్సు=పరుగెత్తుచుండఁగా; రామః=రాముండు; తాన్=ఆ; రాక్షసాన్=రాక్షసులను; శరవర్షేణ=బాణములవర్షముచేత; వారయామాస=నివారించెను.

అప్పుడు, వానరులందఱుఁ బరుగెత్తుటయు రాక్షసులువానరులందఱుముటయుఁజూచి, రాముండు, ఆ రాక్షసులను బాణవర్షంబునవారించెను.

అని, తాత్పర్యము.

వారితాన్ రాక్షసాన్ దృష్ట్వా మకరాక్షో నిశాచరః
క్రోధానల సమావిష్టో వచనం చేద మబ్రవీత్. ౯

టీక॥ మకరాక్షః = మకరాక్షుడను; నిశాచరః = రాక్షసుఁడు; వారితాన్ = నివారింపఁబడిన; రాక్షసాన్ = రాక్షసులను; దృష్ట్వా = చూచి; క్రోధానలసమావిష్టః = కోపాగ్నిచే నావేశింపఁబడినవాఁడై; ఇదం = ఈ; వచనం చ = మాటను; అబ్రవీత్ = చెప్పెను.

మకరాక్షుండు, రాముండు, రాక్షసులను నివారించుటంజూచి, కోపంబున మండిపడుచు, రామునితో, నట్లని చెప్పెను. అని, తాత్పర్యము.

తిష్ఠ రామ మయాసార్ధం ద్వంద్వయుద్ధం దదామి తే
త్యాజయిష్యామి తే ప్రాణాన్ ధనుర్ముక్తైః శితైశ్శరైః. ౧౦

టీక॥ రామ = రాముఁడా! మయా సార్ధం = నాతోఁ గూడ; తిష్ఠ = నిల్చియుండుము. తే = నీకొఱకు; ద్వంద్వయుద్ధం = ద్వంద్వయుద్ధమును, దదామి = ఇచ్చెదను. ధనుర్ముక్తైః = వింటనుండి విడువఁబడిన; శితైః = కఱకులయిన; శరైః = బాణములచేత; తే = నీయొక్క; ప్రాణాన్ = ప్రాణములను; త్యాజయిష్యామి = విడిపించెదను.

రాముఁడా! నాతోఁగూడ నిలువుము; నీకు ద్వంద్వయుద్ధం బొసంగెదను; ధనుస్సునుండి కఱకులయిన బాణంబులచే నీప్రాణంబుల విడిపించెదను. అని, తాత్పర్యము.

యత్తదా దండకారణ్యే పితరం హతవాన్మమ
మదగ్రతస్స్వకర్మస్థం దృష్ట్వా రోషోఽభివర్ధతే. ౧౧

టీక॥ తదా = అప్పుడు; దండకారణ్యే = దండకారణ్యమునందు; మమ = నాయొక్క; పితరం = తండ్రిని; హతవాన్ (ఇతి) యత్ = వధించినావనునదియేదిగలదో; తత్ (అధ్యాహృతము) = అందుఁ గలన; మదగ్రతః = నాయెదుట; స్వకర్మస్థం = తనకార్యమునందున్న; త్వాం (అధ్యాహృతము) = నిన్ను; దృష్ట్వా = చూ

చి; కోపః=కోపము; అభివర్ధతే=వృద్ధిఁబొందుచున్నది.

అప్పుడు, నీవు దండకారణ్యంబున నాచేఁ జిక్కి నివర్తించినావు, కావున, నీవు, ఇప్పుడు మఱల యుద్ధంబునకు నా మ్రోల నిల్చుండుటం జూడఁగా, నాకు మిక్కుటముగ కోపంబు వృద్ధిఁబొందుచున్నది.

అని, తాత్పర్యము.

దహ్యంతే భృశమంగాని దురాత్మన్ మమ రాఘవ
యన్మయాసి నదృష్టస్త్వం తస్మిన్ కాలే మహావనే. ౧౨

టీక॥ దురాత్మన్=దుష్టబుద్ధిగలవాఁడవగు; రాఘవ=రాముఁడా! యత్=ఏ కారణమువలన; తస్మిన్=ఆ; కాలే=కాలమునందు; మహావనే=గొప్పయడవియందు; త్వం=నీవు; మయా=నాచేత; దృష్టః=చూడఁబడినవాఁడవు; నాసి=కావో; తత్ (అధ్యాహృతము)=అకారణమువలన; మమ=నాయొక్క; అంగాని=అవయవములు; భృశం=మిక్కిలియు; దహ్యంతే=దహింపఁబడుచున్నవి.

దురాత్ముఁడవగు రాముఁడా! ఆకాలమునందు, దండకారణ్యంబున నిన్ను నేను జూడకపోతినేయని నాదేహమంతయు మిక్కిలి తపించుచున్నది.

అని, తాత్పర్యము.

దిష్ట్యాసి దర్శనం రామ మమ త్వం ప్రాప్తవానిహ
కాంక్షితోఽసి క్షుధార్తస్య సింహస్యేవేతరో మృగః. ౧౩

టీక॥ రామ=రాముఁడా! ఇహ=ఇచ్చట; దిష్ట్యా=భాగ్యముచేత; మమ=నాయొక్క; దర్శనం=చూచుటను; ప్రాప్తవాన్=పొందినవాఁడవు; అసి=అగుచున్నావు; క్షుధార్తస్య=ఆఁకలిచేఁ బీడింపఁబడిన; సింహస్య=సింహమునకు; ఇతరః=ఇతరమయిన; మృగః ఇవ=మృగమువలె; మమ (అధ్యాహృతము)=నాకు; త్వం (అధ్యాహృతము)=నీవు; కాంక్షితః=కోరఁబడినవాఁడవు; అసి=అగుచున్నావు.

రామా! నాభాగ్యవశంబున నీవిచ్చట నాకంటంబడితివి; ఆఁకలిఁగొన్న సింహంబు, ఇతరమృగంబునకుఁగాచియుండునట్లు, ఇన్నాళ్లు నీకుఁ గాచియుంటిని.

అని, తాత్పర్యము.

అద్య మద్బాణ వేగేన ప్రేతరాడ్విషయంగతః
మేత్వయా నిహతా వీరా స్సహతైశ్చ సమేష్యసి. ౧౪

టీక॥ అద్య=ఇప్పుడు; త్వం(అధ్యాహృతము)=నీవు; మద్బాణవేగేన=బాణముల వేగముచేత; ప్రేతరాడ్విషయం=యమునిగృహమును; గతః=పొందినవాఁడవై; యే=ఏ; వీరాః=పరాక్రమవంతులు; త్వయా=నీచేత; నిహతాః=వధింపఁబడినారో; తైశ్చసహ=వారలతోనుంగూడ; సమేష్యసి=చేరఁగలవు.

ఇప్పుడు, నిన్ను నాబాణంబులచేవధించి, నీచేనిదివఱకుహతులయిన వీరులతోడంగూడ, యమపురికంపెదను.

అని, తాత్పర్యము-

బహునాత్ర కి ముక్తేన శృణు రామ వచో మమ
పశ్యంతు సకలా లోకా స్త్వాం మాం చైవ రణాజిరే. ౧౫

టీక॥ రామ= రాముఁడా! అత్ర=ఈవిషయమునందు; బహునా= అనేకమయిన; ఉక్తేన=మాటచేత; కిం= ఏమిప్రయోజనము? మమ= నాయొక్క; వచః=మాటను; శృణు=వినుము. సకలాః=సమస్తములయిన; లోకాః=లోకములును, రణాజిరే = యుద్ధభూమియందు; త్వాం=నిన్నును; మాంచైవ=నన్నును; పశ్యంతు=చూచుఁగాక.

రాముఁడా! పెక్కుమాటలచే నేమిప్రయోజనము? నామాటనువినుము. యుద్ధభూమియందునిన్నునునన్నును సమస్తలోకంబులనుండు వారలను జూతురు గాక. అని, తాత్పర్యము.

అస్త్రైర్వా గదయావాపి బాహుభ్యాంవా మహాహవే
అభ్యస్తం యేనవా రామ తేనైవ యుధి వర్తతామ్. ౧౬

టీక॥ రామ=రాముఁడా! మహాహవే=మహాయుద్ధమునందు; అస్త్రైర్వా= అస్త్రములచేతఁగాని; గదయావాపి= గదచేతఁగాని; బాహుభ్యాంవా = చేతులచేతఁగాని; యేన = దేనిచేత; అభ్యస్తం= నేర్వఁబడినదో; తేనైవ వా=

దానిచేతనే గాని; యుధి=యుద్ధమునందు; భవాన్ (అధ్యాహృతము)= నీవు; వర్తతాం=ఉందువు గాక.

రాముఁడా! దివ్యాస్త్రములచేతను గాని గదలచేతనుగాని బాహువులచేతంగాని, నీకు దేనియందభ్యాసమున్నదో, దానిచేతనే యుద్ధంబుగావింపుము. అని, మకరాక్షుండు రామునితోఁ జెప్పెను. అని, తాత్పర్యము.

మకరాక్ష వచశ్శ్రుత్వా రామో దశరథాత్మజః
అబ్రవీత్ప్రహసన్వాక్య ముత్తరోత్తర వాదినమ్- ౧౭

టీక॥ దశరథాత్మజః= దశరథునికుమారుఁడగు; రామః= రాముఁడు; మకరాక్షవచః= మకరాక్షునిమాటను; శ్రుత్వా=విని; ప్రహసన్ = నవ్వుచు; ఉత్తరోత్తరవాదినం=మిక్కిలియునధికముగా మాటలాడుచున్న మకరాక్షుని గూర్చి; ప్రహసన్ = నవ్వుచు; వాక్యం=మాటను; అబ్రవీత్ = చెప్పెను.

దశరథకుమారుండగు రాముండు, మకరాక్షునిమాటనువిని, మిక్కిలియును నధికముగా పేలుచున్న యమ్మకరాక్షుంజూచి, నవ్వుచు, ఇట్లని చెప్పెను. అని, తాత్పర్యము.

కత్థసే కిం వృథా రక్షో బహూన్యసదృశానితు
న రణే శక్యతే జేతుం వినా యుద్ధేన వాగ్బలాత్- ౧౮

టీక॥ రక్షః = రాక్షసుఁడా! వృథా = వ్యర్థముగా; అసదృశానితు= ఎంతమాత్రము సరికానిదగు; బహూని= పెక్కుమాటలను; కిం=ఎందుకు; కత్థసే= ప్రేలెదవు? యుద్ధేనవినా=పోరుటచేతఁదప్ప; వాగ్బలాత్ =నోటిబలిమివలన; రణే= యుద్ధమునందు; జేతుం=జయించుటకు; నశక్యతే=అలవిగాదు.

రాక్షసుఁడా! నీకుసాధింపనలవిగానివిషయమునందువ్యర్థముగాఁ బెక్కుమాటలేల ప్రేలెదవు? యుద్ధమునందుఁ బోరిజయింపవలెనుగాని వట్టిమాటచే నెంతమాత్రముజయింప నలవిగాదు.

అని, తాత్పర్యము.

చతుర్దశ సహస్రాణి రక్షసాం త్వద్విధా చయః
త్రిశిరా దూషణశ్చైవ దండకే నిహతా మయా. ౧౯

టీక॥ మయా= నాచేత; దండకే= దండకారణ్యమునందు; రక్షసాం=రాక్షసులయొక్క; సహస్రాణి = వేలు; చతుర్దశ=పదునాలుగును; యః= ఎవ్వఁడు;త్వద్విధా=నీవంటివాఁడో; సః(అధ్యాహృతము)చ = అతండును; త్రిశిరాః=త్రిశిరుండును;దూషణశ్చైవ = దూషణుండును; నిహతాః=వధింపఁబడినారు.

నేనొక్కండను దండకారణ్యంబునఁ, బదునాలుగువేలరాక్షసులను నీవంటివానిని ద్రిశిరునిదూషణుని,వధించివైచినాను. అని, తాత్పర్యము.

స్వాశితా స్తవ మాంసేన గృధ్రగోమాయు వాయసాః
భవిష్యం త్యద్యవై పాప తీక్ష్ణతుండ నఖాంకురాః. ౨౦

టీక॥ పాప=పాపిష్ఠుఁడవగు మకరాక్షుఁడా! తీక్ష్ణతుండనఖాంకురాః=కఠినములయిన ముక్కులయొక్కయుఁ గోళ్లయొక్కయుఁగొనలుగలవియైన; గృధ్రగోమాయువాయసాః=గద్దలును నక్కలును గాకులును; అద్యవై =ఇప్పుడే; తవ=నీయొక్క; మాంసేన= మాంసముచేత; స్వాశితాః=చక్కఁగా భుజించినవి; భవిష్యంతి=కాఁగలవు.

పాపిష్ఠుఁడవగు మకరాక్షుఁడా! తీక్ష్ణంబులగు ముక్కులును నఖంబులునుగల గద్దలును నక్కలును గాకులును, ఇప్పుడు, నీమాంసంబును దనివిదీర భుజింపఁగలవు. అని, రాముండు మకరాక్షునితోఁ జెప్పెను. అని, తాత్పర్యము.

రాఘవేణైవ ముక్తస్తు ఖరపుత్రో నిశాచరః
బాణౌఘా నముచ త్తస్మై రాఘవాయ రణాజిరే. ౨౧

టీక॥ ఖరపుత్రః=ఖరునికొడుకైన; నిశాచరః=మకరాక్షుఁడు;రాఘవేణ=రామునిచేత ; ఏవం=ఇట్లు; ఉక్తస్తు= చెప్పఁబడినవాఁడైనంతనె; రణాజిరే= యుద్ధరంగమునందు; తస్మై=ఆ; రాఘవాయ = రామునికొఱకు; బాణౌ

ఘాన్ = బాణసమూహములను; అముచత్ = విడిచెను.

ఖరకుమారుండగు నామకరాక్షసుడు, రాముని మాటలను విని, కోపించి, యుద్ధరంగంబున, రామునిపై బాణసమూహములను బ్రయోగించెను.

అని, తాత్పర్యము.

తాన్ శరాన్ శరవర్షేణ రామ శ్చిచ్ఛేద నైకధా
నిపేతు ర్భువి తే భిన్నా రుక్మపుంఖా స్సహస్రశః. ౨౨

టీక॥ రామః = రాముఁడు; తాన్ = ఆ; శరాన్ = బాణములను; శరవర్షేణ = బాణవర్షముచేత; నైకధా = అనేకవిధములుగా; చిచ్ఛేద = నఱకెను. రుక్మపుంఖాః = బంగారుపింజలుగల; తే = ఆ బాణములు; భిన్నాః = నఱుకఁబడినవై; సహస్రశః = వేనవేలుగా; భువి = నేలయందు; నిపేతుః = పడినవి.

రాముఁడు, బాణవర్షంబుగురిపించి, బంగారుపింజలుగల మకరాక్షునిబాణంబులను బెకలుతునకలుగా ఛేదింప, నవి వేవ్రక్కలుగా నేలంబడినవి.

అని, తాత్పర్యము.

తద్యుద్ధ మభవ త్తత్ర సమేత్యాన్యోన్య మోజసా
రక్షసః ఖరపుత్రస్య సూనో ర్దశరథస్య చ. ౨౩

టీక. తత్ర = అచ్చట; ఓజసా = పరాక్రమముచేత; అన్యోన్యం = ఒండొంటిని; సమేత్య = తాఁకి; ఖరపుత్రస్య = ఖరుని కొడుకయిన; రక్షసః = మకరాక్షునికిని; దశరథస్య = దశరథుని యొక్క; సూనోః చ = కుమారుఁడైన రామునకును; తత్ = అట్టి; యుద్ధం = పోరు; అభవత్ = కలిగెను.

అప్పుడు, ఖరపుత్రుండగు మకరాక్షుండును దశరథకుమారుండగు రాముండును, బరాక్రమంబున నొండొరులం దాఁకి, యట్లు భయంకరంబుగా యుద్ధంబు గావించిరి. అని, తాత్పర్యము.

జీమూతయో రివా కాశే శబ్దో జ్యాతలయో స్తదా

ధనుర్ముక్తస్స్వనోత్కృష్టః శ్రూయతే చ రణాజిరే. ౨౪

టీక॥ తదా=అప్పుడు; రణాజిరే=యుద్ధరంగమునందు; ఆకాశే=ఆకాశమునందు; జీమూతయోరివ=మేఘములయొక్కవలె; జ్యాతలయోః = అల్లెత్రాటియొక్కయు అల్లెత్రాటిదెబ్బతగులకుండుటకై చేతికిఁ గట్టుకొను అత్తెముయొక్కయు; ధనుర్ముక్తః=ధనుస్సుననుండి విడువఁబడినదియు; స్వనోత్కృష్టః = ధ్వనులలోను త్తమంబునగు; శబ్దః=ధ్వని; శ్రూయతే చ=వినంబడెను.

అప్పుడు, యుద్ధరంగంబున, ధనుస్సుననుండి, యల్లెత్రాటిను అత్తెమును ఒరయుటచేతఁ బుట్టినమహాశబ్దంబు, ఆకాశంబున మేఘగర్జనంబునలె నిండినది. అని, తాత్పర్యము.

దేవదానవగంధర్వాః కిన్నరాశ్చ మహోరగాః
అంతరిక్షగతాస్సర్వే ద్రష్టుకామాస్తదద్భుతమ్. ౨౫

టీక॥ దేవదానవగంధర్వాః=దేవతలును దానవులును గంధర్వులును; కిన్నరాశ్చ=కిన్నరులును; మహోరగాశ్చ=మహాసర్పములును, సర్వే=అందఱును; తత్=ఆ; అద్భుతం=ఆశ్చర్యమును; ద్రష్టుకామాః= చూడఁగోరినవారలయి; అంతరిక్షగతాః=ఆకాశము నొందిరి.

దేవతలును దానవులును గిన్నరులును మహోరగులును అందఱును అయాశ్చర్యమును జూడఁగోరి, యాకాశంబుఁ జేరిరి. అని, తాత్పర్యము.

విద్ధమన్యోన్యగాత్రేషు ద్విగుణం వర్ధతే పరమ్
కృతప్రతికృతాన్యోన్యం కురుతాం తౌ రణాజిరే. ౨౬

టీక॥ అన్యోన్యగాత్రేషు=ఒండొరుల యవయవములయందు; ద్విగుణం=రెండింతలుగా; పరం=మిక్కిలియు; వర్ధతే=వృద్ధిఁబొందుచుండెను. తౌ=ఆ రామమకరాక్షులు; రణాజిరే=యుద్ధరంగమునందు; కృతప్రతికృతాన్యోన్యం= చేసినవారును బదులుచేసినవారును అగునొండొరులుగలుగునట్లుగా; కురు

తాం=చేయుచుండిరి.

ఆరామమకరాక్షులు, యుద్ధంబున, ఒకరుచేసినదానికొకరు బదులుచేయుచు, అప్పటప్పటికి మతిమతిబలంబులు చూపుచుద్విగుణంబు గాఁగొట్టుకొనిరి.

అని, తాత్పర్యము.

రామముక్తాంస్తు బాణౌఘా న్రాక్షస స్త్వచ్ఛినద్రణే
రక్షోముక్తాంస్తు రామో వైనైకధా ప్రాచ్ఛినచ్ఛరైః. ౨౭

టీక॥ రాక్షసస్తు = మకరాక్షుండును; రణే= యుద్ధంబునందు; రామముక్తాన్ = రామునిచేవిడువఁబడిన; బాణౌఘాన్=బాణసమూహములను; అచ్ఛినత్-ఛేదించెను. రామస్తు=రాముండును; ("వై" అనునది పాదపూరణార్థము)=రక్షోముక్తాన్= రాక్షసునిచే విడువఁబడిన బాణసమూహములను; శరైః=బాణములచేత; నైకధా=అనేకవిధములుగా; ప్రాచ్ఛినత్ = ఛేదించెను.

మకరాక్షుండు, యుద్ధంబున, రాముండుప్రయోగించినబాణంబుల ఛేదించెను; రాముండునుమకరాక్షునిచేఁబ్రయోగింపఁబడినశరంబుల బాణంబులచేననేకఖండంబుల ఛేదించెను.

తాత్పర్యము.

బాణౌఘై ర్వితతా స్సర్వా దిశశ్చ ప్రదిశ స్తథా
సంఛన్నా వసుధాచైవ సమంతా న్నప్రకాశతే. ౨౮

టీక॥ దిశశ్చ=దిక్కులును; తథా= అట్లు; ప్రదిశః=విదిక్కులును; సర్వాః= అన్నియు; వితతాః= వ్యాపింపఁబడినవి; వసుధాచైవ= భూమియు; సమంతాత్=అంతటను; సంఛన్నా= కప్పఁబడినదై; నప్రకాశతే = ప్రకాశింపలేదు.

దిక్కులువిదిక్కులునన్నియు బాణమయంబులయ్యెను. భూమియంతయు బాణంబులచేఁగప్పఁబడుటంజేసి, వెంతమాత్రముకానరాకుండెను.

అని, తాత్పర్యము.

తతః క్రుద్ధో మహాబాహు ర్ధనుశ్చిచ్ఛేద రక్షసః

అష్టాభిరథ నారాచైస్సూతం వివ్యాధ రాఘవః. ౨౯

టీ॥ తతః=అంత; మహాబాహుః=పెద్దచేతులుగల; రాఘవః = రాముండు; క్రుద్ధః=కోపించినవాఁడై; రక్షసః=రాక్షసునియొక్క; ధనుః=విల్లును; చిచ్ఛేద=నఱకెను. అథ = అంత; అష్టాభిః=ఎనిమిదైన; నారాచైః= బాణములచేత; సూతం=సారథిని; వివ్యాధ = కొట్టెను.

అంత, మహాబాహుండగు రాముండు, కుపితుండై, మకరాక్షుని ధనస్సును ఛేదించి, యెనిమిది బాణంబుల సారథిని వధించెను. అని, తాత్పర్యము.

భిత్త్వా శరై రథం రామో రథాశ్వాన్ సమపాతయత్

టీక॥ రామః=రాముండు; శరైః=బాణములచేత; రథం=అరదమును; భిత్త్వా=ఛేదించి; రథాశ్వాన్=రథముయొక్క గుఱ్ఱములను; సమపాతయత్=పడఁగొట్టెను.

రాముండు, బాణంబులచే రథంబును ఛేదించి గుఱ్ఱములను వధించెను. అని, తాత్పర్యము.

విరథో వసుధాస్థస్స మకరాక్షో నిశాచరః. ౩౦

టీక॥ మకరాక్షః = మకరాక్షుండును; నిశాచరః=రాక్షసుండును; విరథః=రథంబు లేనివాఁడును; వసుధాస్థః=నేల యందుండువాఁడును; అసీత్ (అభ్యాసము)=అయ్యెను.

అంత, మకరాక్షుండు, విరథుండై నేలనిలిచెను. అని, తాత్పర్యము.

తత్తిష్ఠ ద్వసుధాం రక్షశ్శూలం జగ్రాహ పాణినా
త్రాసనం సర్వభూతానాం యుగాంతాగ్ని సమప్రభమ్. ౩౧

టీక॥ వసుధాం=(సప్తమ్యర్థమందు ద్వితీయ)=నేలయందు; తిష్ఠత్ = నిలుచున్న; తత్=ఆ; రక్షః=మకరాక్షుండు; సర్వభూతానాం= సమస్తభూ

తంబులకును; త్రాసనం=భయంబుగలిగించునదియు; యుగాంతాగ్నిసమప్రభం= ప్రళయకాలమునందలియగ్నితో సమానమగు న కాంతిగలదియు నగు, శూలం=శూలమును; పాణినా = హస్తముచేత; జగ్రాహ= ఎత్తెను.

మకరాక్షుండట్లు నేలపైనిలుచుండి, సమస్తభూతభయంకరంబును ప్రళయకాలానలంబుంబోలె జ్వలించుచుండునదియునగుశూలంబుచేతంగొనెను.

అని, తాత్పర్యము.

విభ్రామ్యతు మహచ్ఛూలం ప్రజ్వల త్తన్నిశాచరః
సకోధా త్ప్రాహిణో త్తస్మై రాఘవాయ మహాహవే. ౩౨

టీ॥ నిశాచరః=మకరాక్షుండు; మహాహవే=మహాయుద్ధంబునందు; క్రోధాత్=కోపమువలన; ప్రజ్వలత్=మండుచున్న; మహత్=గొప్పదగు; తత్= ఆ; శూలం= శూలమును ; విభ్రామ్యతు=త్రిప్పియు; తస్మై= ఆ; రాఘవాయ=రామునికొఱకు; ప్రాహిణోత్=ప్రయోగించెను.

ఆమకరాక్షుండు , పరమకుపితుండై, ఆమహాయుద్ధంబున, జ్వలించుచున్నయమ్మహాశూలంబుగిరగిరంద్రిప్పి, [illegible] మునిపైవైచెను.

[illegible] తాత్పర్యము.

అని,

తమాపతంతం జ్వలితం ఖరపుత్ర కరాచ్చ్యుతమ్
బాణైస్తు త్రిభి రాకాశే శూలం చిచ్ఛేద రాఘవః. ౩౩

టీక॥ రాఘవః = రాముఁడు; ఖరపుత్రకరాత్= ఖరునికొడుకుచేతనుండి; చ్యుతం=జారినదియు; ఆపతంతం=వచ్చుచున్నదియు; జ్వలంతం= మండుచున్నదియునగు; తం=ఆ; శూలం= శూలమును; ఆకాశే=ఆకాశమున; త్రిభిః= మూడైన; బాణైస్తు=బాణములచేతనే; చిచ్ఛేద=నఱకెను.

రాముఁడు, ఖరకుమారుండగు మకరాక్షునిచేతనుండి ప్రయోగింపఁబడి మండుచువచ్చుచున్న యమ్మహాశూలంబును, ఆకాశముననె, మూఁడుబాణం

బుల ఛేదించెను. అని, తాత్పర్యము.

సచ్ఛిన్నో నైకధా సాలో దివ్యహాటక మండితః
వ్యశీర్యత మహోల్కేవ రామబాణార్దితో భువి. ౩౪

టీక॥ దివ్యహాటకమండితః= శ్రేష్ఠము గు బంగారముచే నలంకరింపఁబడిన; సః= అ; సాలః= సాలము; రామబాణార్దితః= రామునిబాణములచేఁ భేదింపఁబడినదై; నైకధా= అనేకవిధములను; ఛిన్నః= నఱుకఁబడినదై; మహోల్కేవ= పెద్దకొఱవివలె; భువి= నేలయందు; వ్యశీర్యత= పడెను.

మంచి బంగారముచే నలంకృతమయిన యమ్మహాసాలంబు, రామునిబాణంబులచే భిన్నమయి పెద్దకొఱవికట్టవలె మందుచు నేలంబడెను.

అని, తాత్పర్యము.

తచ్ఛాలం నిహతం దృష్ట్వా రామేణాక్లిష్టకర్మణా
సాధుసాధ్వితి భూతాని వ్యాహరంతి నభోగతాః. ౩౫

టీక॥ అక్లిష్టకర్మణా= దుష్కరము కానికార్యముగల; రామేణ= రామునిచే; నిహతం= కొట్టఁబడిన; తత్= అ; సాలం= సాలమును; దృష్ట్వా= చూచి; నభోగతాః (నభోగతాని)= ఆకాశంబునొందిన; భూతాని = భూతంబులు; సాధుసాధ్వితి= బలేబలేయని; వ్యాహరంతి= చెప్పినవి.

ఎట్టికార్యమునేని బహులాఘవంబునం జేయునట్టి రాముండు, ఆసాలంబును ఛేదించుటను జూచి, యాకాశంబుననున్న భూతంబులు సాధువాదంబులం బ్రశంసించినవి. అని, తాత్పర్యము.

తం దృష్ట్వా నిహతం సాలం మకరాక్షో నిశాచరః
ముష్టి ముద్యమ్య కాకుత్స్థం తిష్ఠతిష్ఠేతి చాబ్రవీత్. ౩౬

టీక॥ మకరాక్షః = మకరాక్షుఁడను; నిశాచరః= రాక్షసుఁడు; నిహతం=

కొట్టఁబడిన; తత్=ఆ; శూలం = మమ్మొనవాలును; దృష్ట్వా=చూచి ; ముష్టిం=పిడికిలిని; ఉద్యమ్య=ఎత్తి ; కాకుత్స్థం=రామునిఁగూర్చి ; తిష్ఠతిష్ఠేతి చ=నిలునిలుమనియు; అబ్రవీత్ = చెప్పెను.

మకరాక్షుండు, అమ్మహాశూలంబుగూడ వ్యర్థంబగుటంజూచి, ముష్టినెత్తి, రామునింజూచి, నిలునిలుమనిపలికెను. అని, తాత్పర్యము.

స తం దృష్ట్వా పతంతం వై ప్రహస్య రఘునందనః
పావకాస్త్రం తతో రామ స్సందధే తు శరాసనే. ౩౭

టీక॥ సః=ఆ; రఘునందనః = రాముఁడు; ఆపతంతం=వచ్చుచున్న; ("వై" అనునది పాదపూరణార్థము). తం=ఆమకరాక్షుని; దృష్ట్వా=చూచి; ప్రహస్య=నవ్వి; తతః=అంత; శరాసనే=వింటియందు; పావకాస్త్రం=ఆగ్నేయాస్త్రము; సందధే=సంధించెను "తు" అనునది పాదపూరణార్థము.

రాముండు, మకరాక్షుండుపిడికిలి నలవరించుకొనివచ్చుటంజూచి, నవ్వి, ధనువున నాగ్నేయాస్త్రంబుసంధించిప్రయోగించెను. అని, తాత్పర్యము.

తేనాస్త్రేణ హతం రక్షః కాకుత్స్థేన తదా రణే
సంఛిన్నహృదయం తత్ర పపాత చ మమార చ. ౩౮

టీక॥ తదా=అప్పుడు; రణే=యుద్ధమునందు; రక్షః=మకరాక్షుఁడు; కాకుత్స్థేన=రామునిచేత; తేన=ఆ ; అస్త్రేణ=అస్త్రముచేత; హతం = కొట్టఁబడినవాఁడై; తత్ర=అచ్చటనె; సంఛిన్నహృదయం=ఛేదింపఁబడిన రొమ్ముగలవాఁడై; పపాత చ=పడెను. మమార చ=చచ్చెను.

అప్పుడు, యుద్ధంబున, రాముండాగ్నేయాస్త్రంబుఁబ్రయోగింప, నమ్మహాస్త్రంబు, మకరాక్షునివక్షస్థలంబుఁబ్రవేశించుటయు, నతండు నేలంబడి మృతిఁబొందెను. అని, తాత్పర్యము.

దృష్ట్వా తే రాక్షసా స్సర్వే మకరాక్షస్య పాతనం
లంకా మేవా భ్యధావంత రామబాణార్దితా స్తదా. ౩౯

టీక॥ తదా=అప్పుడు; తే=ఆ; రాక్షసాః=రాక్షసులు; సర్వే=అందఱు; మకరాక్షస్య=మకరాక్షునియొక్క; పాతనం=పాటును; దృష్ట్వా=చూచి; రామబాణార్దితాః=రామునిబాణంబులచేఁబీడింపబడినవారలయి; లంకామేవ=లంకాపురిని గూర్చియే; అభ్యధావంత=పరుగెత్తిరి.

అప్పుడు, రాక్షసులందఱు, మకరాక్షుండునిహతుండగుటనుజూచి, రామబాణంబులవేగంబు సహింపంజాలక, లంకాపురంబునకేపరుగెత్తిరి.

అని, తాత్పర్యము.

దశరథ నృపపుత్ర బాణవేగై
రజనిచరం నిహతం ఖరాత్మజం తం
దదృశు రథ సురా భృశం ప్రహృష్టా
గిరిమివ వజ్రహతం యథా వికీర్ణం. ౮౦

టీక॥ అథ=అంత; సురాః=దేవతలు; దశరథనృపపుత్రబాణవేగైః=దశరథమహారాజకుమారునియొక్క బాణవేగములచేత; నిహతం=వధింపబడినవాఁడును; వజ్రహతం=వజ్రాయుధముచేఁ గొట్టఁబడినదియు; వికీర్ణం=చెదరఁగొట్టఁబడినదియు నగు; గిరిం యథా ఇవ (స్థితం)=పర్వతమువలెనున్నవాఁడును నగు; ఖరాత్మజం=ఖరునికుమారుఁడైన; తం=ఆ; రజనిచరం=మకరాక్షుని; భృశం=మిక్కిలియు; ప్రహృష్టాః=సంతోషించినవారలై; దదృశుః=చూచిరి.

అంత, దేవతలు, దశరథమహారాజకుమారుండగు రామునిబాణవేగంబుచే నిహతుండై వజ్రహతంబగు పర్వతంబు భంగి నేలంగూలియున్న ఖరపుత్రుని మకరాక్షునిఁ, బరమసంతోషంబునం జూచిరి.

అని, తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
యుద్ధకాండే, ఏకోనాశీతితమస్సర్గః.

ఇది, స్పష్టార్థము.

ఇది, పరమార్థచంద్రికాఖ్యానంబగు, శ్రీమద్రామాయణాంధ్ర
వ్యాఖ్యానంబునందు, యుద్ధకాండైకోనాశీతితమసర్గ టీక,
ముగిసినది.

సర్గం

శ్రీ

శ్రీ గణేశ శారదా గురుభ్యో నమః.

పరమార్థచంద్రికాకారకృత మంగళశ్లోకాః.

వందే సిందూరారుణ మిందుకలా సుందరకిరీటమ్।
దంతావశేంద్ర వదనం కాంతాపరిరబ్ధ వామాంగమ్॥ ౧
శుండో ద్వ్యూహ్యా త్కారప్రచండవాతా మదేభవదనస్య।
ఉద్ధూయ విఘ్నపాంసూన్ ఘటయంత్వభ్రాణి భద్రవర్షీణి॥ ౨
పాతు కృపానిధి రస్మాన్ ప్రదిశంతి సర్వమంగళా శ్రేయః।
నిస్సార్య సర్వ మశుభం శివంకరీ యా శివస్యాఽపి॥ ౩
కపివాహినీసహాయ స్స్వబంధువర్గం విరోధినం హత్వా।
సీతా మవాప్య స సుఖీ రామోఽస్మాన్ పూరయత్విదం చాఽఽశు॥ ౪

శ్రీ

అశీతితమసర్గప్రారంభః.

మకరాక్షం హతం శ్రుత్వా రావణ స్సమితింజయః
క్రోధేన మహతాఽఽవిష్టో దంతాన్ కటకటాపయన్. ౧

టీక॥ సమితింజయః = యుద్ధమునందు జయముగల; రావణః = రావణుఁడు; హతం=వధింపఁబడిన; మకరాక్షం=మకరాక్షుని; శ్రుత్వా=విని; దంతాన్=పండ్లను;కటకటాపయన్= కటకటయను నట్లు చేయుచు ; మహతా=అధికమయిన;క్రోధేన=కోపముచేత; ఆవిష్టః = ఆవేశింపఁ బడినవాఁడు; అభూత్(అధ్యాహృతము)= అయ్యెను.

యుద్ధంబున జయమునే వహించునట్టి యారావణుండు, మకరాక్షుండును హతుండగుటవిని, మహాకోపంబు నొంది, పండ్లు కటకటంగొఱికెను.

అని, తాత్పర్యము.

కుపితశ్చ తదా తత్ర కిం కార్యమితి చింతయన్
ఆదిదేశాఽథ సంక్రుద్ధో రణా యేంద్రజితం సుతమ్. ౨

టీక॥ అథ = అటుపిమ్మట; సః(అ ధ్యాహృతము)= ఆరావణుఁడు; కుపితశ్చ = కోపము నొందిన వాఁడున్నై; తదా=అప్పుడు; తత్ర= అచ్చట; "కార్యం=చేయఁదగినది; కిం=ఏమి?" ఇతి= అని; చింతయన్=ఆలోచించుచు; సంక్రుద్ధః=మిక్కిలియుఁ గోపమునొందినవాఁడై; సుతం=కుమారుఁడయిన; ఇంద్రజితం = ఇంద్రజిత్తును; రణాయ= యుద్ధముకొఱకు; ఆదిదేశ= ఆజ్ఞాపించెను.

అంత, రావణుండట్లు కుపితుండై, యచ్చట నాకాలంబున చేయఁదగినది యేదియని కొంతదడవాలోచించి, కోపమును వహింపఁ, దన కొడుకు నింద్రజిత్తుఁబిలిచి, యుద్ధంబునకుఁ బొమ్మని యాజ్ఞాపించెను. అని, తాత్పర్యము.

జహి వీర మహావీర్యౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ
అదృశ్యో దృశ్యమానో వా సర్వథా త్వం బలాధికః. ౩

టీక॥ వీర = పరాక్రమవంతుఁడ [illegible] గలిగిన పుత్రా! మహావీర్యౌ = [illegible] యునపరాక్రమముగల; భ్రాతరౌ=అ న్నదమ్ములగు; రామలక్ష్మణౌ=రామ లక్ష్మణులను; జహి=వధింపుము. అదృశ్యః=కూడఁదగనివాఁడవైనను; దృశ్యమానో వా=చూడఁబడుచున్నవాఁడవైనను; సర్వథా = అన్నివిధంబులను; త్వం=నీవు; బలాధికః=బలముచేత హెచ్చినవాఁడవు.

వీరుఁడా! మహాపరాక్రమశాలులగు నన్నదమ్ములగు రామలక్ష్మణులను నీవు, వధింపుము; నీవు, మాయచేసి దృశ్యుఁడవై యుద్ధము చేసినను, అదృశ్యుఁడవై యుద్ధము చేసినను, అన్నివిధములను నీవు బలముచేత నధికుండవు. అని, తాత్పర్యము.

త్వమప్రతిమకర్మాణ మింద్రం జయసి సంయుగే
కిం పున ర్మానుషౌ దృష్ట్వా న వధిష్యసి సంయుగే. ౪

టీక॥ త్వం=నీవు; సంయుగే=యుద్ధమునందు; అప్రతిమకర్మాణం=సరిలేని కర్మముగల; ఇంద్రం=ఇంద్రుని; జయసి=జయించుచున్నావు, జయించినావనుట. మానుషౌ=మనుష్యులను మాత్రము; సంయుగే= యుద్ధమునం

దుఃదృష్ట్వా=చూచి; నవధిష్యసికిం=వధింపవా యేమి?

సరిలేని పరాక్రమముగల యింద్రు నంతటివానిని యుద్ధంబున నీవు జయించినావు; ఇంక, ఈమనుష్యులను రామలక్ష్మణులను, యుద్ధంబునం గన్నులంజూచి యువధింపంజాలవా యేమి? తప్పక వధింతువు. అని, రావణుండు, ఇంద్రజిత్తునకుం జెప్పెను. అని, తాత్పర్యము.

తథోక్తో రాక్షసేంద్రేణ ప్రతిగృహ్య పితుర్వచః
యజ్ఞభూమౌ స విధవత్పావకం జుహువేంద్రజిత్. ౪

టీక॥ తథా=ఆప్రకారము; రాక్షసేంద్రేణ= రాక్షసులప్రభువైన రావణునిచేత; ఉక్తః=చెప్పంబడిన; సః=ఆ; ఇంద్రజిత్=ఇంద్రజిత్తు; పితుః= తండ్రి యొక్క; వచః=మాటను; ప్రతిగృహ్య= అంగీకరించి; యజ్ఞభూమౌ= యాగము చేయుస్థలమునందు; విధివత్=యథాశాస్త్రముగా; పావకం = అగ్ని హోత్రమును; జుహువ(జుహావ)=వేల్చెను.

ఇట్లు రాక్షసేశ్వరుండగు రావణుని మాటను విని, ఆయింద్రజిత్తు, తండ్రియాజ్ఞను శిరసావహించి, యాగకార్యము చేయుప్రదేశమునకుం బోయి, యచ్చట నగ్నిహోత్రమునందు యథావిధి హోమముగావించెను. అని, తాత్పర్యము.

జుహ్వతశ్చాపి తత్రాగ్నిం రక్తోష్ణీషధరాః స్త్రియః
ఆజగ్ముస్తత్ర సంభ్రాంతా రాక్షస్యో యత్ర రావణిః

టీక॥ తత్ర= ఆయాగభూమియందు; తస్య(అధ్యాహృతము)=ఆయింద్రజిత్తు; అగ్నిం=అగ్నిహోత్రమును; జుహ్వతశ్చాపి = హోమముసేయుచుండఁగానే; రావణిః=రావణునికొడుకైనయింద్రజిత్తు; యత్ర= ఎచ్చటనో; తత్ర=అచ్చటికి; రక్తోష్ణీషధరాః=ఎఱ్ఱని తలగుడ్డలనుధరించిన; రాక్షస్యః= రాక్షససంబంధులైన; స్త్రియః=స్త్రీలు; సంభ్రాంతాః= వేగిరపడినవారలయి; ఆజగ్ముః=వచ్చిరి.

ఆ రావణపుత్రుండింద్రజిత్తు హో

మము సేయుటకు యాగభూమికిఁబోఁగానే, యచ్చటికి, రాక్షసస్త్రీలు శీఘ్రంబున ఎఱ్ఱని శిరోవస్త్రంబులను ఋత్విజులు ధరించుటకై తీసికొనివచ్చిరి.

అని, తాత్పర్యము.

శస్త్రాణి శరపత్రాణి సమిధోఽథ విభీతకాః
లోహితానిచ వాసాంసి స్రువం కార్ష్ణాయసం తథా. ౭

టీక॥ అథ=అంత; శస్త్రాణి= ఆయుధములు; శరపత్రాణి=దర్భలుగాను; విభీతకాః= తాండ్రిపల్లలు; సమిధః=సమిత్తులుగాను; లోహితాని=ఎఱ్ఱనివి; వాసాంసిచ=వస్త్రములుగాను; తథా=అట్లు; కార్ష్ణాయసం= ఇనుముతోఁజేయఁబడినది; స్రువం = స్రువముగాను ; అగ్రహీత్ (అధ్యాహృతము)=అన్వయము.

అప్పుడు, ఇంద్రజిత్తు, తోమరములు మున్నగునాయుధములే దర్భలుగానుంచుకొనెను; తాండ్రిపల్లలు సమిధలుగా గ్రహించెను; ఎఱ్ఱవస్త్రంబులను ఋత్విజులచే ధరింపఁజేసెను; ఇనుపపాత్రలనే స్రుక్స్రువంబులు చేసుకొనెను.

అని, తాత్పర్యము.

సర్వతోఽగ్నిం సమాస్తీర్య శరపత్రైః సతోమరైః
ఛాగస్య కృష్ణవర్ణస్య గళం జగ్రాహ జీవతః. ౮

టీక॥ సః=ఆయింద్రజిత్తు; అగ్నిం=అగ్నిహోత్రమును; సర్వతః= అంతటను; తోమరైః= చిల్లకోలలరూపములగున; శరపత్రైః=దర్భలచేత; సమాస్తీర్య= చుట్టును బఱచి, పరిస్తరణము చేసి; కృష్ణవర్ణస్య=నల్లనివన్నెగల; జీవతః=బ్రతికియున్న ; ఛాగస్య=మేకయొక్క; గళం=మెడను; జగ్రాహ=గ్రహించెను, ఛేదించెననుట.

ఆయింద్రజిత్తు, తోమరముల చేత అగ్నిహోత్రము నాలుగు ప్రక్కలను పరిస్తరణముగావించి, హోమార్థమయి జీవించియున్న నల్లమేకయొక్క కంఠమును ఛేదించెను. అని, తాత్పర్యము.

సకృదేవ సమిద్ధస్య విధూమస్య మహార్చిషః

స ౮౦

బహూన్యస్త్రాణి లింగాని విజయం దర్శయంతి చ. ౯

టీక॥ సకృదేవ=ఒక్కమాఱె; స బహూన్యస్త్ర—కలిగినదియు.
సమిద్ధస్య = జ్వలించినదియు; విధూమ
స్య=పొగలేనిదియు; మహార్చిషః= పె
ద్దజ్వాలలుగలదియునగు నగ్నిహోత్ర
ముయొక్క; విజయం=జయమును; ద
ర్శయంతి=చూపుచున్నట్టి; తాని=ప్ర
సిద్ధములయిన;లింగాని=చిహ్నములు;

అంత నొక్కమాఱు జ్వలింపఁజే
యఁగానే, యయ్యగ్నిహోత్రము ధూ
మరహితమయి గొప్పజ్వాలలతో, విజ
యసూచకములగు చిహ్నములు గలిగి
యొప్పెను. అని, తాత్పర్యము.

ప్రదక్షిణావర్తశిఖ స్తప్తహాటకసన్నిభః
హవి స్తత్ప్రతిజగ్రాహ పావక స్స్వయ ముత్థితః. ౧౦

టీక॥ పావకః= అగ్నిహోత్రము;
ప్రదక్షిణావర్తశిఖః= ప్రదక్షిణముల
యినమట్లుగల జ్వాలలు గలదై; తప్త
హాటకసన్నిభః= కాఁచఁబడినబంగార
ముతో సమానమయి; స్వయం = తా
నె; ఉత్థితః= లేచినదై, జ్వలించినదై;
తత్ =ఆ; హవిః=హవిస్సును; ప్రతిజ
గ్రాహ=స్వీకరించెను.

అగ్నిహోత్రము, కరఁగిన బంగార
మ[illegible]లె వెలుంగుచుఁ, బ్రదక్షిణముగాఁ,
దిరు[illegible] జ్వాలలతో నొప్పుచుఁ, దనకు
[illegible] యున్నతముగా జ్వలించి; యా
హవిస్సును గ్రహించెను.
అని, తాత్పర్యము.

హుత్వాఽగ్నిం తర్పయిత్వా చ దేవదానవరాక్షసాన్
ఆరురోహ రథ శ్రేష్ఠ మంతర్ధానగతం శుభమ్. ౧౧

టీక॥ సః(అధ్యాహృతము) = ఆ
యింద్రజిత్తు;అగ్నిం=అగ్నిహోత్రము
ను; హుత్వా=వేల్చి; దేవదానవరా
క్షసాన్= దేవతలను దానవులను రాక్ష
సులను; తర్పయిత్వాచ=తృప్తినొందిం
చియు; అంతర్ధానగతం= మఱుఁగు
పాటునొందిన, మఱుఁగుపడుటకుశక్తిగ
లయనుట; శుభం=మంగళకరమయిన;
రథశ్రేష్ఠం = అరదములలోనుత్తమమ
యినదానిని;ఆరురోహ=ఎక్కెను.

ఆ యింద్రజిత్తు, అగ్నిహోత్రమునందట్లు హోమముచేసి దేవదానవరాక్షసులకుఁదర్శనముగావించి, ఆహోమమహిమవలన అంతర్ధానశక్తినొందియున్న యుత్తమమయినరథము నారోహించెను. అని, తాత్పర్యము.

స వాజిభి శ్చతుర్భిశ్చ బాణైశ్చ నిశితై ర్యుతః
ఆరోపితమహాచాప శ్శుశుభే స్యందనోత్తమః. ౧౨

టీక॥ సః=ఆ; స్యందనోత్తమః=రథశ్రేష్ఠము; చతుర్భిః= నాలుగయిన; వాజిభిః= గుఱ్ఱములతోను; నిశితైః=తీక్ష్ణములయిన; బాణైశ్చ=బాణములతోను; యుతః=కూడినదై; ఆరోపితమహాచాపః= ఎక్కుపెట్టఁబడిన గొప్పధనస్సుగలదై; శుశుభే=ప్రకాశించెను.

ఆయుత్తమమయిన రథము, నాలుగుగుఱ్ఱములు పూన్పఁబడి, తీక్ష్ణంబులగు బాణంబులచే నింపినదై, ఎక్కుపెట్టఁబడి యుద్ధమునకు సిద్ధముగానుండు మహాధనుస్సుగలదై మెంతయు బ్రకాశించెను. అని, తాత్పర్యము.

జాజ్వల్యమానో వపుషా తపనీయపరిచ్ఛదః
మృగై శ్చంద్రార్ధచంద్రైశ్చ స రథ స్సమలంకృతః. ౧౩

టీక॥ సః=ఆ; రథః=అరదము; తపనీయపరిచ్ఛదః=బంగారువికారమయిన పైకప్పుగలదై; మృగైః=జింకలచేతను, ఆయాకారముగల ప్రతిమలచేతనునను ట; చంద్రార్ధచంద్రైశ్చ= చంద్రాకారప్రతిమలచేతను అర్ధచంద్రప్రతిమలచేతను; సమలంకృతః=చక్కఁగా అలంకరింపఁబడినదై; వపుషా=రూపముచేత; జాజ్వల్యమానః= మిక్కిలియుఁ బ్రకాశించుచున్నదై; అభూత్ (అధ్యాహృతము)=అయ్యెను.

ఆరథము, బంగారుపూఁతచేఁ గప్పఁబడి మృగాకారములుగాను చంద్రాకారములుగను అర్ధచంద్రాకారములుగను గావింపఁబడిన చిత్రరచనలచేత నలంకరింపఁబడి, కాంతిచే మిక్కిలియుఁ బ్రకాశించెను. అని, తాత్పర్యము.

జాంబూనదమహాకంబు దీప్తపావక సన్నిభః

బభూవేంద్రజితః కేతు ర్వైడూర్యసమలంకృతః. ౧౪

టీక॥ ఇంద్రజితః= ఇంద్రజిత్తుయొక్క; కేతుః=టెక్కెము; జాంబూనదమహాకంబుః= బంగారువికారమయిన గొప్పవలయముగలదై; వైడూర్యసమలంకృతః=వైడూర్యమణులచే నలంకరింపఁబడినదై; దీప్తపావకసన్నిభః= ప్రకాశించుచున్న యగ్నితోసమానమయి; బభూవ=ఉండెను.

ఇంద్రజిత్తుయొక్క ధ్వజము, బంగారుతోఁ జేయఁబడిన యొకమహావలయమునకుఁగట్టఁబడి వైడూర్యమణులచే నలంకృతంబై ప్రజ్వలించుచున్న యగ్నిహోత్రముకైవడిఁబ్రకాశించెను. అని, తాత్పర్యము.

తేన చాదిత్యకల్పేన బ్రహ్మాస్త్రేణ చ పాలితః
స బభూవ దురాధర్షో రావణి స్సుమహాబలః. ౧౫

టీక॥ సుమహాబలః= మిక్కిలియునధికమయిన బలముగల; రావణిః=రావణునికొడుకైన; సః=ఆయింద్రజిత్తు; ఆదిత్యకల్పేన= సూర్యునితోసమానమయిన; తేనచ=ఆరథముచేతను; బ్రహ్మాస్త్రేణచ=బ్రహ్మాస్త్రముచేతను; పాలితః= రక్షింపఁబడినవాఁడై; దురాధర్షః=ఎదిరింపఁగూడనివాఁడు; బభూవ=[illegible]యెను.

[illegible]క్కిలియు మహాబలుండగు రావణి[illegible]యుండాయింద్రజిత్తు, సూర్యసమా[illegible] వెలుంగుచున్న యంతధాధనశక్తిగల యారథశ్రేష్ఠముచేతను బ్రహ్మాస్త్రముచేతను సురక్షితుండై, యెట్టి వారికి నెదిరింప నలవిగాని వాఁడై యుండెను. అని, తాత్పర్యము.

సోఽభినిర్యాయ నగరా దింద్రజి త్సమితింజయః
హుత్వాఽగ్నిం రాక్షసై ర్మంత్రై రంతర్ధానగతోఽబ్రవీత్. ౧౬

టీక॥ సమితింజయః=యుద్ధమునందుజయించునట్టివాఁడును; రాక్షసైః= నిర్ఋతియె దేవతగాఁగల; మంత్రైః = మంత్రములచేత; అగ్నిం= అగ్నిహోత్రమును; హుత్వా = వేల్చి; అంతర్ధానగతః = మఱుఁగు పాటుశక్తిని

పొందినవాఁడునగు; సః = ఆ; ఇంద్రజిత్ = ఇంద్రజిత్తు; నగరాత్ = పట్టణమునుండి; అభినిర్యాయ = వెలువడి; అబ్రవీత్ = పలికెను.

యుద్ధమునందు జయమునే వహించునట్టి యాయింద్రజిత్తు, నిరృతిదేవతాకములయిన మంత్రములచేత నగ్నియందు హోమముగావించి యంతర్ధాన శక్తిం బొందినవాఁడై, లంకా నగరంబు వెలువడి యిట్లనియె.

అని, తాత్పర్యము.

అద్య హత్వా రణే యౌ తౌ మిథ్యాప్రవ్రాజితౌ వనే
జయం పిత్రే ప్రదాస్యామి రావణాయ రణార్జితమ్. ౧౭

టీక॥ యౌ = ఎవ్వరు; వనే = అడవియందు; మిథ్యాప్రవ్రాజితౌ = కపటముచే మునులయినారో; తౌ = ఆరామలక్ష్మణులను; అద్య = ఇప్పుడు; రణే = యుద్ధమునందు; హత్వా = వధిం[illegible] రణార్జితం = యుద్ధమునంద[illegible]ంపాదింపఁబడిన; జయం = జయమును; పిత్రే = తండ్రియయిన; రావణాయ = రావణునికొఱకు; ప్రదాస్యామి = ఇచ్చెదను.

అడవియందుఁ గపట మునివేషంబు వేసికొనియున్న యారామలక్ష్మణులను, ఇప్పుడు యుద్ధమునందు వధించి, యుద్ధంబున జయంబును సంపాదించి, నాతండ్రి రావణునకొసంగెదను.

అని, తాత్పర్యము.

అద్య నిర్వానరా ముర్వీం హత్వా రామం సలక్ష్మణమ్
కరిష్యే పరమప్రీతి మిత్యుక్త్వాంతరధీయత. ౧౮

టీక॥ అద్య = ఇప్పుడు; సలక్ష్మణం = లక్ష్మణునితోఁగూడిన; రామం = రామునిని; హత్వా = వధించి; ఉర్వీం = భూమిని; నిర్వానరాం = వానరులె లేనిదానిఁగా; కృత్వా (అధ్యాహృతము) = చేసి; పిత్రే (అధ్యాహృతము) = తండ్రికొఱకు; పరమప్రీతిం = పరమసంతోషమును; కరిష్యే = చేసెదను; ఇతి = అని; ఉక్త్వా = చెప్పి; సః (అధ్యాహృతము) = ఆయింద్రజిత్తు; అంతరధీయత = మఱుఁగుపాటుహొందెను.

ఇప్పుడు, రామలక్ష్మణులనువధించి,

భూమినున్న సమస్త వానరులను సంహరించి భూమియందు వానరులే లేనట్లుచేసి, మాతండ్రికిఁబరమప్రీతి గావించెదను. ఈప్రకారమున, ఆయింద్రజిత్తు పలికి, యాపిమ్మటనంతర్ధానంబునొందెను. అని, తాత్పర్యము.

ఆపపాతా థ సంక్రుద్ధో దశగ్రీవేణ చోదితః
తీక్ష్ణకార్ముకనారాచై స్తీక్ష్ణ స్త్వింద్రరిపూ రణే. ౧౯

టీక॥ అథ=అంత; దశగ్రీవేణ=రావణునిచేత; చోదితః= ప్రేరింపఁబడినవాఁడును; రణే = యుద్ధమునందు; తీక్ష్ణః = భయంకరుండునగు; ఇంద్రరిపుః=ఇంద్రజిత్తును; సంక్రుద్ధః= మిక్కిలియుఁ గోపించినవాఁడై; తీక్ష్ణ కార్ముకనారాచైః= కఠినములయినధనుస్సుతోను బాణములతోను(కఠినములయిన బాణములను బ్రయోగించునది కావున ధనుస్సును దీక్ష్ణమని చెప్పఁబడినది); సహితః(అధ్యాహృతము)=కూడినవాఁడై; ఆపపాత=వచ్చెను.

అంత, యుద్ధంబునందుమిక్కిలియు భయంకరుండగు నాయింద్రజిత్తు, రావణునాజ్ఞచొప్పునఁ, దీక్ష్ణంబులగు బాణంబులతోను ధనుస్సుతోను రణరంగమునకు వచ్చెను. అని, తాత్పర్యము.

స దదర్శ మహావీర్యా నాగా త్రిశిరసా వివ
సృజంతా విషుజాలాని వీరౌ వానరమధ్యగౌ. ౨౦

టీక॥ సః = ఆయింద్రజిత్తు; మహావీర్యౌ=అధికమయిన పరాక్రమముగలవారలును; త్రిశిరసౌ = మూడుతలలుగల; నాగావివ(స్థితౌ)= సర్పములువలెనున్నవారలును; ఇషుజాలాని=బాణములసమూహములను; సృజంతౌ= విడుచుచున్నవారలును;వానరమధ్యగౌ= వానరులనడిమి ప్రదేశమును బొందినవారలనగు;వీరౌ=వీరులగు రామలక్ష్మణులను; దదర్శ=చూచెను.

ఆయింద్రజిత్తు, ఆవానరసేనా మధ్యంబుననుండి బాణసమూహంబులువర్షించుచున్నవారలను భుజములు శిరస్సుతో సమముగా నున్నతము లయియుండుట వలన మూడు తలల నాగములవలె నున్న వారలను మహాపరా

క్రిమశాలులను ఆరామలక్ష్మణులంజూచెను. అని, తాత్పర్యము.

ఇమౌ తావితి సంచింత్య సజ్యం కృత్వాచ కార్ముకమ్
సంతతాన శరధారాభిః పర్జన్యఇవ వృష్టిమాన్. ౨౧

టీక॥ సః(అధ్యాహృతము) = ఆయింద్రజిత్తు; "తౌ=ఆరామలక్ష్మణులు; ఇమౌ=వీరలు." ఇతి=అని; సంచింత్య= తలంచి; కార్ముకం= ధనుస్సును; సజ్యం=అల్లె(త్రాటి)తోఁగూడినదిగా; కృత్వాచ=చేసియు; వృష్టిమాన్=అధికమయినవర్షముగల; పర్జన్య ఇవ=మేఘమువలె; ఇషుధారాభిః= బాణములనుజలధారలచేత; సంతతాన = కప్పెంచెను.

ఆయింద్రజిత్తు, అట్లు రామలక్ష్మణులంజూచి, వీరే యారామలక్ష్మణులనినిశ్చయించి, విల్లెక్కు మోపెట్టి, వర్షాకాలమునందు మేఘము ఎడతెగక వర్షముగురియువిధంబున, బాణములనుసందుతేనట్లు ప్రయోగించెను.
అని, తాత్పర్యము.

సతు వైహాయసం ప్రాప్య సరథో రామలక్ష్మణౌ
అచక్షుర్విషయే తిష్ఠన్ వివ్యాధ నిశితైః శరైః. ౨౨

టీక॥ సతు=ఆయింద్రజిత్తు మాత్రము; సరథః= రథముతోఁగూడినవాఁడై; వైహాయసం = ఆకాశమార్గమును; ప్రాప్య=పొంది; అచక్షుర్విషయే= కంటికి విషయముకాకుండుట యందు; తిష్ఠన్=ఉన్నవాఁడై; రామలక్ష్మణౌ= రామలక్ష్మణులను; నిశితైః= కఱకులయిన; శరైః=బాణములచేత; వివ్యాధ=కొట్టెను.

ఆయింద్రజిత్తు, తనసద్ధసినే యవలంబించి, రథసహితుండుగా నాకాశమార్గంబుననుండి యదృశ్యుండై, రామలక్ష్మణులను, తీక్ష్ణబాణంబులనొప్పించెను. అని, తాత్పర్యము.

తౌ తస్య శరవేగేన పరీతౌ రామలక్ష్మణౌ
ధనుషీ సశరే కృత్వా దివ్యమస్త్రం ప్రచక్రతుః. ౨౩

టీక॥ తస్య = ఆయింద్రజిత్తు యొక్క; శరవేగేన= బాణవేగముచేత; పరీతౌ= వ్యాపింపఁబడిన; తౌ= ఆ; రామలక్ష్మణౌ = రామలక్ష్మణులు; ధనుషీ= విండ్లను; సశరే = బాణములతోఁ గూడినవానిఁగా; కృత్వా = చేసి; దివ్యం = ఉత్తమమయిన; అస్త్రం=అస్త్రమును, అస్త్రవిద్యను; ప్రచక్రతుః=చేసిరి.

ఆయింద్రజిత్తు ప్రయోగించిన బాణములచేతఁ గప్పఁబడియున్న యారామలక్ష్మణులును, ధనుస్సున బాణముల సంధించి, యుత్తమమయిన తమ యస్త్రశస్త్రవ్యాపకత్వము జూపిరి.

అని, తాత్పర్యము.

ప్రచ్ఛాదయంతౌ గగనం శరజాలై ర్మహాబలౌ.
తమస్త్రైః సూర్యసంకాశై ర్నైవ పస్పృశతు శ్శరైః. ౪౮

టీక॥ శరజాలైః= బాణసమూహములచేత; గగనం=ఆకాశమును; ప్రచ్ఛాదయంతౌ = కప్పుచున్న; మహాబలౌ= అధికమయిన బలముగల రామలక్ష్మణులు; సూర్యసంకాశైః=సూర్యునితో సమానములయిన; అస్త్రైః= అస్త్రములచేతను; శరైః=బాణములచేతను; తం= ఆయింద్రజిత్తును; నైవ పస్పృశతుః= తాఁకనే తాఁకలేదు.

మహాబలసంపన్నులగు రామలక్ష్మణులు, అట్లు బాణసమూహంబులనాకాశంబంతయుఁ గప్పి వేసినను, సూర్యసమానంబులగు నాదివ్యాస్త్రంబులుగాని బాణంబులుగాని యాయింద్రజిత్తునకుఁ దగులనేలేదు.

అని, తాత్పర్యము.

సహి ధూమాంధకారంచ చక్రే ప్రచ్ఛాదయ న్నభః
దిశ శ్చాంతర్దధే శ్రీమాన్ నీహారతమసా వృతాః. ౪౯

టీక॥ శ్రీమాన్= కాంతిమంతుండగు; సః=ఆయింద్రజిత్తు; నభః=ఆకాశమును; ప్రచ్ఛాదయన్=కప్పుచు; ధూమాంధకారంచ= ధూమముచేఁగలుగు నంధకారమును; చక్రేహి= చేసెనుగదా! నీహారతమసా= మంచుచేఁగలిగిన చీకటిచేత; ఆవృతాః=కప్పఁబడిన; దిశశ్చ=దిక్కులనుగూడ; అంతర్దధే(అంత

ధాపయామాస) = మఱుఁగుపాటు నొందించెను.

శ్రీమంతుఁడగు నాయింద్రజిత్తు, ధూమముగాని మంచుగాని యాకాశమునావరించినప్పుడు కలుగుచీఁకటివంటి గాఢచీఁకటి పుట్టించి, యాకాశంబునంతయు నాచ్ఛాదించుటవలన, అప్పుడు దిక్కులన్నియు మఱుఁగుపడినందున, ఎంతమాత్రము గుర్తించుటకు అలవి గాకుండెను. అని, తాత్పర్యము.

నైవ జ్యాతలనిర్ఘోషో నచ నేమి ఖురస్వనః
శుశ్రువే చరత స్తస్య నచ రూపం ప్రకాశతే. ౨౮

టీక॥ చరతః = సంచరించుచున్న; తస్య = ఆయింద్రజిత్తుయొక్క; జ్యాతలనిర్ఘోషః = అల్లెత్రాటియొక్కయు అఱచేతియొక్కయు ధ్వని (అఱచేయనఁగా, అల్లెత్రాటిదెబ్బ తగుల కుండుటకై చేతికి తొడుగుకొను హస్తత్రాణము) అవి రెండును ఒరసికొనుటచేఁ బుట్టిన ధ్వనియనుట; నైవ శుశ్రువే = వినఁబడ లేదు. నేమిఖురస్వనః = రథచక్రముల యొక్కయు గుఱ్ఱములగిట్టలయొక్కయు ధ్వనియు; న(శుశ్రువే) = వినఁబడలేదు. రూపంచ = రూపమును; నప్రకాశతే = ప్రకాశింపలేదు.

ఆయింద్రజిత్తు అట్లు ఎవరు లేకసంచరించునప్పుడు, అతండు బాణప్రయోగంబు సేయునప్పుడు కలుగవలసినజ్యాతలంబులధ్వనిగాని రథంబునడచుటచే గుఱ్ఱపుగిట్టలచప్పుడు గాని చక్రనేమిధ్వనిగాని యెవ్వరికిని వినఁబడదయ్యె; అతనిరూపంబును ఎంతమాత్రమును గానరాదయ్యె. అని, తాత్పర్యము.

ఘనాంధకారే తిమిరే శరవర్ష మివాద్భుతం
స వవర్ష మహాబాహు ర్నారాచ శర వృష్టిభిః. ౨౯

టీక॥ మహాబాహుః = పెద్దచేతులుగల; సః = ఆయింద్రజిత్తు; ఘనాంధకారే = అధికమయిన యంధకారముగల, మేఘములచేఁ గలుగు నంధకారముగల; తిమిరే = చీఁకటియందు; అద్భుతం = ఆశ్చర్యకరమయిన; శరవర్షమివ = నీళ్లవానను వలెనే; నారాచశరవృష్టిభిః, నారాచ = అద్దముజనుపనైన, శర = బాణ

ములయొక్క, వృష్టిభిః=వర్షములచేత; "సర్వలోహాస్తు యే బాణా నారాచాస్తే ప్రకీర్తితాః" (అంతయులోహముతోనే చేయఁబడినబాణము లేవిగలవో, అవినారాచములనిచెప్పఁబడెనవి.) అనిచెప్పఁబడెనది. వవర్ష = వర్షించెను.

మహాబాహుండగు నా యింద్రజిత్తు, దట్టముగా మహామేఘములుక్రమ్మినప్పుడు కలుగు పెనుఁజీకటివంటిచీకటి నిగల్పించి, వుప్పుడుగొప్పజలవర్షము గురియువిధంబున, ఆశ్చర్యకరంబుగా అచ్చము లోహముతోనే చేయఁబడిన యతికు(?)రంబులగుబాణములంగురిసెను.

అని, తాత్పర్యము.

స రామం సూర్యసంకాశై శ్శరై ర్దత్తవరో భృశమ్
వివ్యాధ సమరే క్రుద్ధ స్సర్వగాత్రేషు రావణిః. ౫౫

టీక॥ దత్తవరః=ఇయ్యఁబడిన వరముగల; రావణిః= రావణునికుమారుఁడైన; సః= ఆయింద్రజిత్తు; సమరే= యుద్ధమునందు; క్రుద్ధః=కోపమునొందినవాఁడై; రామం = రాముని; సర్వగాత్రేషు= సమస్తములయిన యవయవములయందు; సూరసంకాశైః= సూర్యునితో సమానము లయిన ; శరైః= బాణములచేత; భృశం= మిక్కిలియు; వివ్యాధ=కొట్టెను.

రావణ పుత్రుండగు నాయింద్రజిత్తు, వరబలంబున నభివృద్ధుండై, యుద్ధంబునఁ బరమ కుపితుండై, రాముని సమస్తావయవంబులను, సూర్యసమానంబులగుబాణంబులచే నొప్పించెను.

అని, తాత్పర్యము.

తౌ హన్యమానౌ నారాచై ర్ధారాభి రివ పర్వతౌ
హేమపుంఖా న్నరవ్యాఘ్రౌ తిగ్మా న్ముముచతు శ్శరాన్. ౫౬

టీక॥ ధారాభిః= జలధారలచేత; పర్వతావివ=పర్వతములువలె; నారాచైః=బాణములచేత; హన్యమానౌ= కొట్టఁబడుచున్న; తౌ = ఆ; నరవ్యాఘ్రౌ=పురుషశ్రేష్ఠులయిన రామలక్ష్మణులు; హేమపుంఖాన్=బంగారుపింజలుగల; తిగ్మాన్ = తీక్ష్ణములయిన; శరాన్=బాణములను; ముముచతుః=వి

చిరి.

పురుషశ్రేష్ఠులగు నా రామలక్ష్మణులు, వర్షధారలచేఁ గొట్టఁబడు పర్వతంబుల భంగి, బాణంబులచేఁ గొట్టఁబడుచు సుంజలనంబునొందక, కాంచనపుంఖము లగు తీక్ష్ణబాణంబులం బ్రయోగించిరి.

అని, తాత్పర్యము.

అంతరిక్షే సమాసాద్య రావణిం కంకపత్రిణః
నికృత్య పతగా భూమౌ పేతుస్తే శోణితోక్షితాః. ౩౦

టీక॥ తే=ఆ; కంకపత్రిణః=కంకపక్షియొక్క ఱెక్కలుగల; పతగాః=బాణములు; అంతరిక్షే=ఆకాశమునందు; రావణిం=రావణునికొడుకైనయింద్రజిత్తును; సమాసాద్య=పొంది; నికృత్య=ఛేదించి; శోణితోక్షితాః=నెత్తురుచే దడుపఁబడినవై; భూమౌ=నేలయందు; పేతుః=పడినవి.

కంకపక్షి ఱెక్కలుగట్టియున్న యా బాణములు, ఆకాశమున రావణపుత్రుఁ డగు నింద్రజిత్తుం దాఁకి, అతని మర్మస్థానంబులు ఛేదించి నెత్తురుం దడిసినవై నేలం బడినవి. అని, తాత్పర్యము.

అతిమాత్రం శరౌఘేణ పీడ్యమానౌ నరోత్తమౌ
తావిషూన్ పతతో భల్లై రనేకై ర్నిచకృంతతుః. ౩౧

టీక॥ శరౌఘేణ=బాణముల సమూహముచేత; అతిమాత్రం=అధికముగా; పీడ్యమానౌ=పీడింపఁబడుచున్న; నరోత్తమౌ=పురుషశ్రేష్ఠులయిన రామలక్ష్మణులు; పతతః=పడుచున్న; తాన్=ఆ; ఇషూన్=బాణములను; అనేకైః=పెక్కులయిన; భల్లైః=బాణములచేత; నిచకృంతతుః=నఱికిరి.

అట్లు పురుషోత్తములగు నా రామలక్ష్మణులు, బాణసమూహములచే నధికముగాఁ బీడింపఁబడుచు, నాయింద్రజిత్తు ప్రయోగించిన బాణంబులను అనేకబాణంబులచే ఖండించి వైచిరి.

అని, తాత్పర్యము.

యతో హి దదృశాతే తౌ శరా న్నిపతత శ్శితాన్

తతస్తౌ దాశరథీ సస్సృజాతేఽస్త్ర ముత్తమమ్. ౩౨

టీక॥ తౌ=ఆ రామలక్ష్మణులు; యతః=ఏవైపుననుండి; ("హ"అనునది పాదపూరణార్థకము) నిపతతః= పడుచున్న; శితాన్=తీక్ష్ణములయిన; శరాన్= బాణములను; దదృశాతే= చూచినారో; తతస్తు=ఆవైపునకే; తౌ=ఆ; దాశరథీ= దశరథునికొడుకులయిన రామలక్ష్మణులు; ఉత్తమం=శ్రేష్ఠమయిన; అస్త్రం=ఆయుధమును; సస్సృజాతే=విడిచిరి.

ఆ రామలక్ష్మణులు, తమమీఁదికి, ఏవైపుననుండి తీక్ష్ణంబులగు బాణంబులుపడుచున్నవో, ఇంద్రజిత్తు కనఁబడకున్నందున, ఆవైపునుగని శ్రేష్ఠయుత్తమముల యినబాణంబులుప్రయోగించిరి.

అని, తాత్పర్యము.

రావణిస్తు దిశ స్సర్వా రథే నాతి[illegible]థః పతన్.
వివ్యాధ తౌ దాశరథీ లఘ్వస్త్రో [illegible]శితై శ్శరైః. ౩౩

టీ॥ లఘ్వస్త్రః=శీఘ్రమగు[illegible] అస్త్రము గల, శీఘ్రముగా బాణప్రయోగము చేయఁగలవాఁడైన యనుట; అతిరథః= ఏకకాలమునందు పెక్కువిలుకాండ్రతోఁ బోరఁజాలిన; రావణిస్తు=రావణుని కొడుకైన యింద్రజిత్తుమాత్రము; రథేన=రథముచేత; సర్వాః=సమస్తములయిన; దిశః=దిక్కులనుగూర్చి; పతన్=తిరుగుచు; తౌ=ఆ; దాశరథీ= రామలక్ష్మణులను; నిశితైః=తీక్ష్ణములయిన; శరైః=బాణములచేత; వివ్యాధ=[illegible] కొట్టెను.

[illegible]ముగా బాణప్రయోగము చేయువాఁడును ఏకకాలమునందుఁ బెక్కండ్రువిలుకాండ్రతోఁ బోరువాఁడు నగు నాయింద్రజిత్తు, మాయావరబలంబునం జేసి, యొక్కచో నిలువక, రథముతోఁగూడ నన్నిదిక్కులయందిరుగుచు, రామలక్ష్మణులబాణంబులకుఁ జిక్కక, వారలనుదీక్ష్ణబాణంబులచేమిక్కిలియునొప్పించెను. అని, తాత్పర్యము.

తే నాతివిద్ధౌ తౌ వీరౌ రుక్మపుంఖై స్సుసంహితైః
బభూవతు ర్దాశరథీ పుష్పితా వివ కింశుకౌ. ౩౪

టీక॥ తేన=ఆయింద్రజిత్తుచేత; సుసంహితైః=(ధనుస్సునందు) చక్కఁగా సంధింపఁబడిన; రుక్మపుంఖైః=బంగారు పింజలుగల బాణములచేత; అతివిద్ధౌ=అధికముగాఁగొట్టఁబడిన; వీరౌ=పరాక్రమవంతులగు; తౌ=ఆ; రాఘవౌ=రామలక్ష్మణులు; పుష్పితౌ=పూచిన; కింశుకావివ=మోదుగుచెట్లవలె; బభూవతుః=ఉండిరి.

పరాక్రమవంతులగు నా రామలక్ష్మణులు, అట్లు ఆయింద్రజిత్తుచేసినట్టి తెలివికి లోఁగియుఁబడిన కాంచనపుంఖంబులగుబాణంబులచే నంతయునొప్పింపఁబడి, దేహమంతయు నెత్తురుగాఁ యుటవలనఁ, జక్కఁగాఁబూచిన మొగ్గనిపూలతో నిండియుండు మోదుగుచెట్లవలె నొప్పుచుండిరి.

అని, తాత్పర్యము.

నాఽస్య వేద గతిం కశ్చి న్నచ రూపం ధనుశ్శరాన్
నచాన్య ద్విదితం కించి త్సూర్యస్యేవాఽ భ్రసంప్లవే. ౩౫

టీక॥ అభ్రసంప్లవే= మేఘావరణమునందు; సూర్యస్యేవ = సూర్యునియొక్కవలె; కశ్చిత్ = ఒకఁడును; అస్య=ఈయింద్రజిత్తుయొక్క; గతిం=స్థానమును; నవేద=ఎఱుంగఁడు. రూపం=రూపమును; ధనుశ్శరాంశ్చ=వింటినిబాణములను; న(వేద)= ఎఱుంగఁడు. అన్యచ్చ = ఇతరమైనదియు; కించిత్ =కొంచెమును; విదితం= తెలియఁబడినది; న=కాదు.

ఆకాశంబును మేఘంబులావరించిన ప్పుడు సూర్యుని స్థానాదులు ఎవ్వరికిని దెలియరాకుండునట్లు, ఆయింద్రజిత్తుయొక్క స్థానముగాని రూపముగాని ధనుర్బాణంబులుగాని, యితర మేదిగాని, అప్పుడు, యెంతమాత్రమును ఎవ్వరికిని, దెలియ రాదయ్యె.

అని, తాత్పర్యము.

తేన విద్ధాశ్చ హరయో నిహతాశ్చ గతాసవః
బభూవు శ్శతశ స్తత్ర పతితా ధరణీ తలే. ౩౬

టీక॥ తేన=ఆయింద్రజిత్తుచేత; విద్ధాః=కొట్టఁబడినవారలును; నిహతాశ్చ=వధింపఁబడిన వారలునగు; హరయః=వానరులు; గతాసవః=పోయిన

టీక॥ ... ప్రాణిగణములుగలవారలయి; తత్ర=ఆ; ధరణీతలే=భూమియందు; శతశః=నూఱునూఱులుగా; పతితాః=పడినవారలు; బభూవుః=అయిరి.

అప్పుడు, ఆయింద్రజిత్తు చేఁగొట్టఁబడినవారై హతులయిన వానరులు వ్రతులయి, యాయుద్ధభూమియందు గుంపులుగుంపులుగా బడిరి. అని, తాత్పర్యము.

లక్ష్మణస్తు సుసంక్రుద్ధో భ్రాతరం వాక్య మబ్రవీత్
బ్రాహ్మ మస్త్రం ప్రయోక్ష్యామి వధార్థం సర్వరక్షసామ్. ౩౭

టీక॥ లక్ష్మణస్తు=లక్ష్మణుండుమాత్రము; సుసంక్రుద్ధః = మిక్కిలియుఁగోపమునొందినవాఁడై; భ్రాతరం = అన్ననుగూర్చి; సర్వరక్షసాం=సమస్తరాక్షసులయొక్క; వధార్థం=వధించుటకొఱకు; బ్రాహ్మం=బ్రహ్మదేవతాకమయిన; అస్త్రం= అస్త్రమును; ప్రయోక్ష్యామి=ప్రయోగించెదను. ఇతి(అభ్యాహృతము)=అని; వాక్యం=మాటను; అబ్రవీత్=చెప్పెను.

అప్పుడు, లక్ష్మణుఁడు మాత్రము పరమకుపితుండై, యన్నను రాముం జూచి, "నేనిప్పుడు బ్రహ్మాస్త్రమును బ్రయోగించి, సమస్తరాక్షసులను వధించెదను," అని యీమాటను జెప్పెను. అని, తాత్పర్యము.

త మువాచ తతో రామో లక్ష్మణం శుభలక్షణమ్

టీక॥ తతః=అంత; రామః=రాముఁడు; శుభలక్షణం=మంగళకరములయినలక్షణములుగల; తం=ఆ; లక్ష్మణం=లక్ష్మణునిఁగూర్చి; ఉవాచ = చెప్పెను.

అంత, రాముండు, మంగళకరంబులగు లక్షణంబులతోనొప్పుచున్న యాలక్ష్మణుంజూచి, యిట్లని చెప్పెను. అని, తాత్పర్యము.

నైకస్య హేతో రక్షాంసి పృథివ్యాం హంతు మర్హసి. ౩౮

టీక॥ ఏకస్య హేతోః=ఒక్కనినిమిత్తమయి; పృథివ్యాం=భూమియందు; (ఉన్న)రక్షాంసి = రాక్షసులను; హంతుం=వధించుటకు; నార్హసి=తగవు.

ఒక్కని నిమిత్తమయి, నీవు, భూమియందలి సమస్తరాక్షసులను వధింపఁగోరుట యెంతమాత్రమును యుక్తము కాదు. అని, తాత్పర్యము.

అయుధ్యమానం ప్రచ్ఛన్నం ప్రాంజలిం శరణాగతమ్
పలాయంతం ప్రమత్తం వా న త్వం హంతు మిహార్హసి. ౩౯

టీక॥ అయుధ్యమానం = యుద్ధము చేయనివానిఁగాని; ప్రచ్ఛన్నం = దాఁగి యున్నవానిఁగాని; ప్రాంజలిం = మొగిచి చేమోడ్పుగల వానిఁగాని; శరణాగతం = రక్షకునిఁగాఁబొందినవానిఁగాని, శరణుచొచ్చినవానిఁగానియనుట; పలాయంతం (పలాయమానం) = పఱుగెత్తుచున్నవానిఁగాని; ప్రమత్తం వా = మఱచియున్నవానిఁగాని; హంతుం = వధించుటకు; త్వం = నీవు; ఇహ = ఇప్పుడు; [illegible] అర్హసి = తగవు.

యుద్ధము సేయక యుదాసీనుఁడై యున్నవానిఁ గాని, యుద్ధభయంబున దాఁగియున్నవానిఁగాని, భయంబునం జేతులు మోడ్చుకొని యున్న వానిఁగాని శరణన్నవానిఁగాని భయంబునం బాఱిపోవుచున్న వానిఁగాని, యేమఱియున్న వానిఁగాని, నీ వెంతమాత్రము వధింపరాదు. అని, తాత్పర్యము.

అస్త్రైస్తు వధే యత్నం కరిష్యావో మహాబల
ఆదేక్ష్యావో మహావేగా నస్త్రా నాశీవిషోపమాన్. ౪౦

టీక॥ మహాబల = అధికమయినబలముగల లక్ష్మణుఁడా! అస్త్రైస్తు — ఇంద్రజిత్తుయొక్క; వధే = వధించుటయందు; యత్నం = ప్రయత్నమును; కరిష్యావః = చేసెదము. మహావేగాన్ = అధికమయినవేగముగల; ఆశీవిషోపమాన్ = కృష్ణసర్పములతోఁబోలినట్టి; అస్త్రాన్ (అస్త్రాణి) = అస్త్రములను; ఆదేక్ష్యావః = ప్రయోగించెదము.

మహాబలుండవగు లక్ష్మణుఁడా! ఈ యింద్రజిత్తునే వధించుటకుం దగిన ప్రయత్నముగావింతము; కృష్ణసర్పములం బోలినమహావేగములగు దివ్యాస్త్రములం బ్రయోగింతము.

అని, తాత్పర్యము.

తమేనం మాయినం క్షుద్ర మంతర్హితరథం బలాత్
రాక్షసం నిహనిష్యంతి దృష్ట్వా వానరపుంగవాః. ౫౧

టీక|| వానరపుంగవాః= వానరశ్రేష్ఠులు; మాయినం=మాయగలవాఁడును; క్షుద్రం= నీచుఁడును; అంతర్హితరథం=మఱుఁగుపాటునొందినరథము గలవాఁడునగు; తం=ఆ; ఏనం= ఈ; రాక్షసం=ఇంద్రజిత్తును;దృష్ట్వా=చూచి; బలాత్ = బలముపలన; నిహనిష్యంతి=వధింపఁగలరు.

మాయలునేర్చినవాఁడును నీచుండును [illegible]సహితంబుగా నంతర్ధానంబు నొందియున్నవాఁడునగు నీ యింద్రజిత్తును ఎట్లయినను గనిపెట్టి, వానరోత్తములు తమబలంబు పెంపునం బట్టి వధింపఁగలరు. అని, తాత్పర్యము.

యద్యేష భూమిం విశతే దివం వా
రసాతలం వాఽపి నభస్థ్సలం వా
ఏవం నిగూఢోఽపి మమాస్త్రదగ్ధః
పతిష్యతే భూమితలే గతాసుః. ౫౨

టీక|| ఏషః=ఈయింద్రజిత్తు; భూమిం=భూమినిగాని; దివంవా=స్వర్గము [illegible]ని; రసాతలంవాపి= పాతాళమునుగాని; నభస్థ్సలంవా = ఆకాశమునుగాని; విశతేయది (విశతియది)= పొందునేనియు; ఏవం = ఇట్లు; నిగూఢోఽపి=దాఁగినవాఁడైనను; మమ = నాయొక్క; అస్త్రదగ్ధః= అస్త్రముల చేత దహింపఁబడినవాఁడై ; గతాసుః=పోయినప్రాణములు గలవాఁడై; భూమితలే= భూమియందు; పతిష్యతే(పతిష్యతి)=పడఁగలఁడు.

ఈయింద్రజిత్తు, భూవివరంబుఁజొచ్చినను, స్వర్గంబునకుఁబోయినను, పాతాళంబుఁ బ్రవేశించినను, ఆకాశంబు నొందినను,ఇట్లు ఊర్ధ్వలోకంబులలోఁగాని యధోలోకంబులలోఁ గాని యేలోకంబుఁజొచ్చిననూ, నాదివ్యాస్త్రంబులచేదగ్ధుండై, మృతుండై, తప్పక, నేలంగూలును. అని, రాముండు, లక్ష్మణునితోఁజెప్పెను. అని, తాత్పర్యము.

ఇత్యేవముక్త్వా వచనం మహాత్మా
రఘుప్రవీరః ప్లవగర్షభైర్వృతః
వధాయ రౌద్రస్య నృశంసకర్మణ
స్తదా మహాత్మా త్వరితం నిరీక్షతే. ౪౩

టీక॥ మహాత్మా = అధికమగు బల పరాక్రమములు గల; రఘుప్రవీరః = రఘుశ్రేష్ఠుఁడగు రాముఁడు; ఇతి = అని; ఏవం = ఇట్లు; వచనం = మాటను; ఉక్త్వా = చెప్పి; తదా = అప్పుడు; మహాత్మా = అధికమయిన బుద్ధిగల రాముఁడు; ప్లవగర్షభైః = వానరశ్రేష్ఠులచేత; వృతః = చుట్టఁబడినవాఁడై; రౌద్రస్య = భయంకరుండగు; నృశంసకర్మణః = క్రూరమయిన కార్యములుగల వాఁడగు ఇంద్రజిత్తుయొక్క; త్వరితం = శీఘ్రముగా; వధాయ = చంపుటకొఱకు; నిరీక్షతే = చూచుచున్నాఁడు.

మహాబలపరాక్రమవంతుండును మహాబుద్ధిమంతుండనగు రఘుశ్రేష్ఠుఁడయిన రాముండు, ఇట్లు వచనంబు సెప్పి, భయంకరుండును క్రూరకర్ముఁడునగు నా యింద్రజిత్తును శీఘ్రముగా వధింపుటకై యుపాయంబుఁ జూచుచుండెను.

అని, తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
యుద్ధకాండే, అశీతితమస్సర్గః.

శుభ, స్వస్త్యస్తు.

ఇది, పరమార్థచంద్రికాఖ్యానుబంధ, శ్రీమద్రామాయణాంధ్ర
వ్యాఖ్యానమునందు, యుద్ధకాండాశీతితమసర్గటీక,
ముగిసినది.



ఏకాశీతితమసర్గప్రారంభః.

విజ్ఞాయతు మనస్తస్య రాఘవస్య మహాత్మనః
సన్నివృత్యాహవా త్తస్మా త్సంవివేశ పురం తతః. ౧

టీక॥ మహాత్మనః=మహానుభావుఁడగు; తస్య=ఆ; రాఘవస్య= రాముని యొక్క; మనః=మనస్సును, సంకల్పముననుట; విజ్ఞాయతు = ఎఱింగినంతనె; సః(అధ్యాహృతము)= ఆయింద్రజిత్తు; తస్మాత్ =ఆ; ఆహవాత్= యుద్ధమునుండి; సన్నివృత్య=మఱలి; తతః= అచ్చటనుండి; పురం=పట్టణమును; సంవివేశ=ప్రవేశించెను.

మహాత్ముఁడగు రాముని సంకల్పంబెఱింగి, యాయింద్రజిత్తు, యుద్ధంబు వదలి, యచ్చటనుండి లంకాపురంబుఁ బ్రవేశించెను.' అని, తాత్పర్యము.

విశేషార్థము— ఇచ్చట "విజ్ఞాయతుమనః" అను స్థలమునందు మూఁడవయక్షరమయిన "యకారముచేత" గాయత్రి పందొమ్మిదవ యక్షరము "యకారము" సంగ్రహింపఁబడినది. పదునెనిమిదివేల శ్లోకము లయినవి. పందొమ్మిదవ శ్లోకసహస్రమున కిది మొదటి శ్లోకము.

సోఽనుస్మృత్య వధం తేషాం రాక్షసానాం తరస్వినామ్
క్రోధతామ్రేక్షణః శూరో నిర్జగామ మహాద్యుతిః. ౨

టీక॥ శూరః = యుద్ధమునభయము లేనట్టి; మహాద్యుతిః=అధికమయిన కాంతిగల; సః=ఆయింద్రజిత్తు; తరస్వినాం= బలవంతులయిన; తేషాం=ఆ; రాక్షసానాం= రాక్షసులయొక్క; వధం=చంపుటను; అనుస్మృత్య=తలఁచి; క్రోధతామ్రేక్షణః= కోపముచేతఎఱ్ఱనై నకన్నులుగలవాఁడై; నిర్జగామ= వెడలెను.

శూరుండును మహాతేజుండునగు నాయింద్రజిత్తు, అంతలోన, బలవంతులగు కుంభకర్ణాదిరాక్షసులందఱు రామునిచే వధింపఁబడుటందలంచుకొని, క్రోధంబునఁ గన్నులనెఱ్ఱఁదనంబుగదురఁ,

నగరంబునుండి వెలువడి, యుద్ధభూమికి వెళ్ళెను. అని, తాత్పర్యము.

స పశ్చిమేన ద్వారేణ నిర్యయౌ రాక్షసైర్వృతః
ఇంద్రజిత్తు మహావీర్యః పౌలస్త్యో దేవకంటకః. ౩

టీక॥ మహావీర్యః=అధికమయినపరాక్రమముగలవాఁడును; పౌలస్త్యః=పులస్త్యమహర్షి వంశమునం బుట్టినవాఁడును; దేవకంటకః=దేవతలశత్రువు వునగు; సః=ఆ; ఇంద్రజిత్తు=ఇంద్రజిత్తు నును; రాక్షసైః=రాక్షసులచేత; వృతః=చుట్టఁబడినవాఁడై; పశ్చిమేన=పశ్చిమమైన; ద్వారేణ=ద్వారముచేత; నిర్యయౌ=వెడలెను.

మహాపరాక్రమశాలియు దేవతల హింసించువాఁడునగు నాయింద్రజిత్తు, రాక్షససేనాపరివేష్టితుండై, లంకానగరపశ్చిమద్వారంబుననుండి వెలువడి వచ్చెను. అని, తాత్పర్యము.

ఇంద్రజిత్తు తతో దృష్ట్వా భ్రాతరౌ రామలక్ష్మణౌ
రణాయాఽభ్యుద్యతౌ వీరౌ మాయాం ప్రాదుష్కరోత్తదా. ౪

టీక॥ తతః=అంత; ఇంద్రజిత్తు=ఇంద్రజిత్తును; రణాయ=యుద్ధముకొఱకు; అభ్యుద్యతౌ=సన్నద్ధులయిన; వీరౌ=పరాక్రమశాలులగు; భ్రాతరౌ=అన్నదమ్ములయిన; రామలక్ష్మణౌ=రామలక్ష్మణులను; దృష్ట్వా=చూచి; తదా=అప్పుడు; మాయాం=మాయను; ప్రాదుష్కరోత్=చేసెను.

అంత, ఇంద్రజిత్తు, వీరులగు రామలక్ష్మణులు యుద్ధసన్నద్ధులై యుండుటఁజూచి, తానుసేయుచుండుయాగము సేయువఱకు వారలు యుద్ధప్రయత్నంబు వదలి దుఃఖపరవశులయియుండుటకై, యప్పుడు, మాయఁగావించెను.

అని, తాత్పర్యము.

ఇంద్రజిత్తు రథే స్థాప్య సీతాం మాయామయీం తతః
బలేన మహతాఽఽవృత్య తస్యా వధమరోచయత్. ౫

టీక॥ తతః=అంత; ఇంద్రజిత్తు=ఇంద్రజిత్తును; మాయామయీం=మాయా

వికారమయిన; సీతాం=సీతను; రథే=రథమునందు; స్థాప్య(స్థాపయిత్వా)=ఉంచి; మహతా=గొప్పదగు; బలేన=సైన్యముచేత; ఆవృత్య=పరివేష్టింపఁజేసి; తస్యాః= ఆమాయామయసీతయొక్క; వధం=చంపుటను; అరోచయత్=కోరెను.

అంత, ఇంద్రజిత్తు మాయచేసీతాదేహింజేసి, గొప్పరాక్షససేన నడుమ, రథంబున, నామాయాసీతనుంచి, యామెను వధింపఁ దలంచెను. అని, తాత్పర్యము.

మోహనార్థంతు సర్వేషాం బుద్ధిం కృత్వా సుదుర్మతిః
హంతుం సీతాం వ్యవసితో వానరాభిముఖో యయౌ. ౬

టీక॥ సుదుర్మతిః= మిక్కిలియు దుష్టమయినబుద్ధిగలయింద్రజిత్తు; సర్వేషాం= అందఱియొక్కయు; మోహనార్థంతు=మోహింపఁజేయుటకొఱకై యే; బుద్ధిం=తలంపును; కృత్వా=చేసి; సీతాం=సీతాదేవిని, మాయాసీతననుట; హంతుం=వధించుటకు; వ్యవసితః=ప్రయత్నించినవాఁడై; వానరాభిముఖః = వానరులకభిముఖుఁడై; యయౌ=పోయెను.

పరమదుర్మార్గుఁడగునాయింద్రజిత్తు రామాదులనందఱను వంచించి మోహమునొందింపఁదలంచినవాఁడై, యమ్మాయాసీతను వానరులయెదుటఁజంపఁగోరి వానరసేనాభిముఖుండై పోయెను. అని, తాత్పర్యము.

తం దృష్ట్వా త్వభినిర్యాంతం నగర్యాః కాననౌకసః
ఉత్పేతు రభిసంక్రుద్ధా శ్శైలాహస్తా యుయుత్సవః. ౭

టీక॥ కాననౌకసః=వానరులు; నగర్యాః = లంకాపురమునుండి; అభినిర్యాంతం=వెడలివచ్చుచున్న; తం=ఆయింద్రజిత్తును; దృష్ట్వాతు=చూచినంతనే; అభిసంక్రుద్ధాః=మిక్కిలియుఁగోపమునొందినవారలయి; యుయుత్సవః=యుద్ధముసేయఁ గోరినవారలై; శిలాహస్తాః = ఱాళ్లుచేతులంగలవారలై; ఉత్పేతుః=ఎదుర్కొనిరి.

వానరవీరులు, లంకానగరంబుననుండి మఱల నాయింద్రజిత్తు వచ్చుటంజూచినంతనె, పరమక్రుద్ధులయి, యుద్ధో

త్సారాంబుగదుర, శిలలు చేతులంబూనియెదుర్కొనిరి. అని, తాత్పర్యము.

హనుమాన్ పురత స్తేషాం జగామ కపికుంజరః
ప్రగృహ్య సుమహ చ్ఛృంగం పర్వతస్య దురాసదమ్. ౮

టీక॥ కపికుంజరః=వానరశ్రేష్ఠుండగు; హనుమాన్=హనుమంతుండు; పర్వతస్య=కొండయొక్క; సుమహత్=మిక్కిలియుగొప్పదియు; దురాసదం=చేనకరానిదియునగు; శృంగం = శిఖరమును; ప్రగృహ్య=గ్రహించి; తేషాం=ఆవానరులయొక్క; పురతః = ముందట; జగామ=పోయెను.

వానరశ్రేష్ఠుండగుహనుమంతుండు, భయంకరంబగు గొప్పపర్వతశిఖరంబు గ్రహించి, యవ్వానరులకుఁ బ్రథాగంబునఁ నడచెను. అని, తాత్పర్యము.

స దదర్శ హతానందాం సీతా మింద్రజితో రథే
ఏకవేణీధరాం దీనా ముపవాసకృశాననామ్. ౯
పరిక్లిష్టైకవసనా మమృజాం రాఘవప్రియామ్
రజోమలాభ్యా మాలిప్తై స్సర్వగాత్రై ర్వరస్త్రియమ్. ౧౦

టీక॥ సః=ఆహనుమంతుండు; ఇంద్రజితః=ఇంద్రజిత్తుయొక్క; రథే=రథమునందు; హతానందాం=కొట్టఁబడిన సంతోషముగలదియు; ఏకవేణీధరాం=ఒక్కజడను ధరించునదియు; దీనాం=దుఃఖితురాలును; ఉపవాసకృశాననాం= ఉపవాసములచే సన్నగిల్లిన ముఖముగలదియు; పరిక్లిష్టైకవసనాం=మలినమయిన ఒక్కటెవస్త్రముగలదియు; అమృజాం = ఒడలుతోముటలేనిదియు గనుకనే; రజోమలాభ్యాం= దుమ్ముచేతను మఁటికచేతను; ఆలిప్తైః = పూయఁబడిన ; సర్వగాత్రైః = సమస్తావయవములతోను; యుక్తాం(అధ్యాహృతము)= కూడినదియు; రాఘవప్రియాం= రామునిప్రియురాలును; వరస్త్రియం = ఉత్తమస్త్రీయునగు; సీతాం =సీతను; దదర్శ=చూచెను.

ఆ హనుమంతుండు, ఇంద్రజిత్తు రథంబున, ఒక్కటెజడగాఁ గట్టిన తలవెండ్రుకలుగలదై,యుపవాసంబులచే

గృశించిన ముఖంబుగలదై, ఎప్పుడును విడువక ధరించియున్న ఒక్కటెవస్త్రము మలినమయియుండ్ప, ఎంతమాత్రము దేహసంస్కారము లేమింజేసి, సమస్తావయవంబులయందును జేరియుండు దుమ్ము మురికియుం గలదై, యానందంబుచేతి దీనురాలై యున్న రాముని ప్రియురాలను స్త్రీరత్నమును సీతాదేవిం గాంచెను. అని, తాత్పర్యము.

తాం నిరీక్ష్య ముహూర్తంతు మైథిలీత్యవస్యతు
బభూవాఽచిరదృష్టాహి తేన సా జనకాత్మజా. ౧౧

టీక॥ సః (అధ్యాహృతము) = ఆహనుమంతుండు; ముహూర్తంతు = స్వల్పకాలముమాత్రము; తాం = ఆసీతను; మైథిలీతి = సీతయని; అస్యవస్యతు = నిశ్చయించెను; బభూవ = ఉండెను. తేన = ఆహనుమంతునిచేత; సా = ఆ; జనకాత్మజా = జనకమహారాజు కూతురైయినసీతాదేవి; అచిరదృష్టాహి = శీఘ్రకాలంబున జూడంబడినదిగదా!

ఆహనుమంతుండు, అట్లుకొంతసేపు సీతంజూచి, యతండు జనకాత్మజయగు నాసీతంజూచి స్వల్పకాలమేయగుటవలన, ఈమె సీతాదేవియని నిశ్చయించెను. అని, తాత్పర్యము.

తాం దీనాం మలదిగ్ధాంగీం రథస్థాం దృశ్య మైథిలీమ్
బాష్పపర్యాకులముఖో హనుమాన్ వ్యథితోఽభవత్. ౧౨

టీక॥ హనుమాన్ = హనుమంతుండు; రథస్థాం = రథమునందున్న; దీనాం = దుఃఖితురాలును; మలదిగ్ధాంగీం = మురికిచేతంబూయబడిన దేహముగలదియునగు; తాం = ఆ; మైథిలీం = సీతను; దృశ్య (దృష్ట్వా) చూచి; వ్యథితః = దుఃఖితుండై; బాష్పపర్యాకులముఖః = కన్నీళ్లచేతంగలంతపడిన ముఖముగలవాండు; అభవత్ = ఆయెను.

హనుమంతుండు, దీనురాలును మలినమయిన దేహముతోంగూడినదియునగు సీత, ఇంద్రజిద్రథంబున నుండుటం జూచి, పరమ దుఃఖితుండై, కన్నీళ్లు విడిచెను. అని, తాత్పర్యము.

అబ్రవీత్తాం తు శోకార్తాం నిరానందాం తపస్వినీమ్

౮౧

సీతాం రథస్థితాం దృష్ట్వా రాక్షసేంద్రసుతాశ్రితామ్. ౧౩
కిం సమర్థిత మస్యేతి చింతయన్ స మహాకపిః

టీక॥ సః=ఆ; మహాకపిః = హనుమంతుఁడు; శోకార్తాం = దుఃఖముచేతఁబీడితురాలును; నిరానందాం = సంతోషము లేనిదియు; తపస్వినీం = శోచనీయురాలగు; రథస్థితాం = రథమునందున్న; రాక్షసేంద్రసుతాశ్రితాం = రావణుని కొడుకును ఆశ్రయించిన ; తాం=ఆ; సీతాం = సీతాదేవిని; దృష్ట్వా=చూచినంతనే; అస్య=ఈయింద్రజిత్తుయొక్క; సమర్థితం=అభిప్రాయము; కిం=ఏమి? ఇతి = అని; చింతయన్=ఆలోచించుచు; అప్రతిభుఁడా కెను, అడిగెననుట.

ఆహనుమంతుఁడు, పరమదుఃఖితురాలును ఆనందవిహీనయును శోచనీయురాలునగు నాసీతాదేవి, రథమందున్న యింద్రజిత్తుయొక్క వశంబునొందినదై, యుతని రథంబునందుండుటఁజూచి, ఇట్లు సీతాదేవిని రథంబునందుంచి యిప్పటికిఁ దెచ్చుట కితని యభిప్రాయమేమిగా నుండునని, యాలోచించి, యప్పటివాఁడలసెను.

అని, తాత్పర్యము.

సహ తై ర్వానరశ్రేష్ఠై రభ్యధావత రావణిమ్. ౧౪

టీక॥ సః(అధ్యాహృతము)=ఆహనుమంతుఁడు; తైః=ఆ; వానరశ్రేష్ఠైః సహ = వానరోత్తములతోఁ గూడ; రావణిం=రావణునికొడుకైన యింద్రజిత్తునుగూర్చి ; అభ్యధావత = పరుగెత్తెను.

అంత, హనుమంతుఁడు, అవ్వానరేంద్రులతోఁ బరివేష్టితుఁడై, యింద్రజిత్తు మీఁదికిఁబోయెను.

అని, తాత్పర్యము.

త ద్వానరబలం దృష్ట్వా రావణిః క్రోధమూర్ఛితః
కృత్వా వికోశం నిస్త్రింశం మూర్ధ్ని సీతాం పరామృశత్. ౧౫

టీక॥ రావణిః=రావణుని కుమారుండగు నింద్రజిత్తు; తత్=ఆ; వానర

బలం= వానరుల సేనను; దృష్ట్వా=చూచి; క్రోధమూర్ఛితః=కోపముచేవ్యాపింపఁబడినవాఁడై; నిస్త్రింశం = ఖడ్గమును; వికోశం= ఒరనుండి వెడలినదానిఁగా; కృత్వా=చేసి; సీతాం = సీతను; మూర్ధ్ని=శిరస్సునందు; పరామృశత్=తడవెను.

ఇంద్రజిత్తు, అట్లు వానరసేన తన మీఁదికి వచ్చుటం జూచి, కుపితుండై, యొరనుండి ఖడ్గంబుఁ దీసి, దానిచేత, నమ్మాయాసీత శిరముం దడవెను.

అని, తాత్పర్యము.

తాం స్త్రియం పశ్యతాం తేషాం తాడయామాస రావణిః
క్రోశంతీం రామరామేతి మాయయా యోజితాం రథే. ౧౬

టీక॥ రావణిః = ఇంద్రజిత్తు; తేషాం=ఆవానరులు; పశ్యతాం = చూచుచుండఁగా; రామరామేతి= రామా రామాయని; క్రోశంతీం=అఱచుచున్నదియు; రథే = రథమునందు; మాయయా=మాయచేత; యోజితాం= చేర్పఁబడినదియునగు; తాం = ఆ; స్త్రియం=సీతను; తాడయామాస = కొట్టెను.

ఇంద్రజిత్తు, మాయచే రథంబునందు [illegible]తయయి రామా రామాయని విల[illegible]చుచున్న సీతను, ఆవానరులందఱు [illegible]చూచుచుండఁగా, దెబ్బలు గొ[illegible]. అని, తాత్పర్యము.

గృహీతమూర్ధజాం దృష్ట్వా హనుమాన్ దైన్య మాగతః
శోకజం వారి నేత్రాభ్యా మసృజ న్మారుతాత్మజః. ౧౭

టీక॥ మారుతాత్మజః= వాయుపుత్రుండగు; హనుమాన్=హనుమంతుండు; గృహీతమూర్ధజాం = పట్టఁబడినతలవెండ్రుకలుగల సీతను; దృష్ట్వా= చూచి; దైన్యం=దుఃఖమును;ఆగతః= పొందినవాఁడై; నేత్రాభ్యాం= కన్నులవలన; శోకజం=దుఃఖమువలనఁబుట్టిన; వారి=జలమును; అసృజత్ = విడిచెను.

వాయుకుమారుండగు హనుమంతుండు, ఇంద్రజిత్తు సీతాదేవి తలవెండ్రుకలంబట్టుటనుజూచి, దుఃఖితుండై, కన్నుల నుండి యశ్రుజలంబులను విడిచెను. అని, తాత్పర్యము.

స ౮౧

తాం దృష్ట్వా చారుసర్వాంగీం రామస్య మహిషీం ప్రియామ్
అబ్రవీత్పరుషం వాక్యం క్రోధాద్రక్షోధిపాత్మజమ్. ౧౮

టీక॥ సః (అధ్యాహార్యము) = ఆ హనుమంతుండు; తాం = అట్టి నిబారించిన; చారుసర్వాంగీం = సుందరములయిన సమస్తావయవములు గలదియు; రామస్య = రాముని యొక్క; ప్రియాం = ప్రియురాలైన; మహిషీం = భార్యయగు సీతను; దృష్ట్వా = చూచి; క్రోధాత్ = కోపమువలన; రక్షోధిపాత్మజం = రాక్షసాధిపతియైన రావణుని కొడుకయిన యింద్రజిత్తును గూర్చి; పరుషం = కఠినమయిన; వాక్యం = మాటను; అబ్రవీత్ = చెప్పెను.

హనుమంతుండు, అట్లు సర్వాంగసుందరియు రాముని ప్రియభార్యయును నగు సీతాదేవి యింద్రజిత్తుచేతిలోనుండి తనవస్థనుభవించుచుండుట చూచి, క్రమ్మఱ, రావణపుత్త్రుండగు నింద్రజిత్తును గూర్చి, పరుషముగా, నిట్లని, చెప్పెను. అని, తాత్పర్యము.

దురాత్మన్నాత్మనాశాయ కేశపక్షే పరామృశః
బ్రహ్మర్షీణాం కులే జాతో రాక్షసీం యోనిమాశ్రితః. ౧౯

టీక॥ దురాత్మన్ = దుష్టబుద్ధిగల యో యింద్రజిత్తా! బ్రహ్మర్షీణాం = బ్రహ్మర్షులయొక్క; కులే = వంశమునందు; జాతః = పుట్టినవాఁడవయ్యు; రాక్షసీం = రాక్షససంబంధినియగు; యోనిం = యోనిని; ఆశ్రితః = పొందినవాఁడవగుచు; త్వం (అధ్యాహార్యము) = నీవు; ఆత్మనాశాయ = నీయొక్క నాశముకొఱకు; కేశపక్షే = వెండ్రుకలసమూహమునం

దురాత్ముఁడా! నీవు బ్రహ్మర్షికులంబునఁబుట్టినవాఁడవయ్యు రాక్షసయోనిసంబంధించినవాఁడవు కావున, దీనివలన నాత్మనాశంబగుగునని తెలియక, మహాపతివ్రతాశిరోమణియగు సీతాదేవి తలవెండ్రుకలం బట్టినావు; దీనంతప్పకనీవు నశింపఁగలవు.

అని, తాత్పర్యము.

ధిక్త్వాం పాపసమాచారం యస్య తే మతిరీదృశీ

టీక॥ యస్య=ఏ; తే=నీయొక్క; మతిః=బుద్ధి; ఈదృశీ=ఇట్టిదో; తం(అధ్యాహృతము)=అట్టి; పాపసమాచారం=పాపము గలిగించునట్టి యాచారముగల; త్వాం=నిన్నుఁగూర్చి; ధిక్=దహింపఁబడుటయగుఁగాక.

నీకిట్టి పాపిష్ఠమయిన దురాచారమునందు బుద్ధిగలిగినది కావున, ఛీ! నీవు దహింపఁబడుదువుగాక.

అని, తాత్పర్యము.

నృశంసానార్య దుర్వృత్త క్షుద్ర పాపపరాక్రమ. ౨౦
అనార్యస్యేదృశం కర్మ ఘృణా తే నాఽస్తి నిర్ఘృణః

టీక॥ నృశంస=క్రూరుఁడా! అనార్య=దుష్టుఁడా! దుర్వృత్త=దురాచారముగలవాఁడా! క్షుద్ర=నీచుఁడా! పాపపరాక్రమ = పాపవిషయకమయినపరాక్రమముగలవాఁడా! ఈదృశం= ఇట్టిది; అనార్యస్య= దుష్టునియొక్క; కర్మ=కార్యము. నిర్ఘృణ= దయలేనివాఁడా! తే=నీకు; ఘృణా=జుగుప్స; నాస్తి=లేదు.

క్రూరుఁడా! దుష్టుఁడా! దురాచారుఁడా! నీచుఁడా! పరాక్రమగర్వంబునఁ బాపము సేయువాఁడా! నీవిప్పుడు చేసినకార్యము, కేవలముదుర్మార్గుఁడు చేయవలసినకార్యమె కాని వేఱుకాదు; నిర్దయుఁడా! ఇట్టి నిందితకార్యము చేయునప్పుడు నీకుసిగ్గైనలేదుగదా!

అని, తాత్పర్యము.

చ్యుతా గృహాచ్చ రాజ్యాచ్చ రామహస్తాచ్చ మైథిలీ. ౨౧
కిం తవైషాఽపరాద్ధా హి యదేనాం హంతుమిచ్ఛసి

టీక॥ గృహాచ్చ= ఇంటినుండియు; రాజ్యాచ్చ= రాజ్యమునుండియు; రామహస్తాచ్చ= రామునిచేతినుండియు, రామునిసంరక్షణమునుండియు ననుట; చ్యుతా=భ్రష్టమయిన; మైథిలీ=సీత; తవ=నీకు; అపరాద్ధా కిం=అపరాధము చేసినదా యేమి? ("హి" అనునది పాదపూరణార్థము) యత్=ఏకారణము వలన; ఏనాం=ఈసీతను; హంతుం=వధించుటకు; ఇచ్ఛసి=కోరుచున్నావో.

గృహంబు వదలి, రాజ్యభ్రష్టయయి, రక్షకుండగు రామునిం బాసియున్న

సీతాదేవిని వధింపఁగోరుచున్నావే! ఈమె, నీవిషయమయి, యేవిధముగా నేమి యపరాధంబు చేయఁగలిగి చేసినది?

అని, తాత్పర్యము.

విశేషార్థము. — గృహాచ్చ్యుతా=గృహంబునుండియు భ్రష్టయున్నది, గృహశబ్దముచేత బంధుపరివారకులును గ్రహింపఁబడుచున్నారు. బంధువులుగాని పరివారకులుగాని యెవ్వరు లేరు కావున, వారిముఖంబున నపరాధంబు చేయుటకు నవీలు లేదనుట. రాజ్యాచ్చ్యుతా=రాజ్యంబునుండియు భ్రష్టయయి నదనుటచేత, సేనాదిముఖంబునను [illegible]రాధంబు చేసినదని చెప్పుటకు వీలులేదని సూచింపఁబడుచున్నది. రామహస్తాచ్చ్యుతా=రక్షకుండగు రామునిచేతినుండియు భ్రష్టయయినది అనుటచే రక్షకబలంబు నవలంబించియు నపరాధంబు చేయుటకు అవకాశము లేదని తెలుపఁబడుచున్నది. ఇట్లు ఈవిధమయిన యవలంబము లేక లంకలో చిక్కియున్న సీతాదేవి నీకేమి యపరాధంబు చేయఁగలిగి చేసినది? అపరాధము చేయుటకు నవకాశ[illegible]క్తి లేని నిరపరాధినియగు నీమెను వధించుట[illegible]మాత్రము కూడదు [illegible] అనుట.

సీతాంచ హత్వా న చిరం జీవితవ్యసి కథంచన. ౨౨
వధార్హః కర్మణానేన మమ హస్తగతో హ్యసి

టీక॥ సీతాం=సీతను; హత్వా=వధించియు; కథంచన=ఎట్లయినను; చిరం=బహుకాలము; న జీవితవ్యసి=బ్రతుకవు. అనేన=ఈ; కర్మణా=కార్యముచేత; వధార్హః=వధించుటకుఁదగిన; త్వం(అధ్యాహృతము)=నీవు; మమ=నాయొక్క; హస్తగతః=చేతిని చెందినవాఁడవు; అసిహి=అయియున్నావు గదా!

సీతను వధించుటచే, నీవెంత సమర్థుండవైనను, ఇంక బహుకాలము జీవింపఁజాలవు; నిరపరాధ సీతావధరూపమయిన మహాపకారంబు గావించుటచే వధార్హుండవై నాచేతఁజిక్కినావే, ఇఁక బ్రతికిపోవు టెక్కడ?

అని, తాత్పర్యము.

యేచ స్త్రీఘాతినాం లోకా లోకవధ్యైశ్చ కుత్సితాః. ౨౩
ఇహ జీవిత ముత్సృజ్య ప్రేత్య తాన్ ప్రతిపత్స్యసే

స ౮౧

టీక॥ లోకవధ్య=లోకంబునకు వధింపఁదగినవాఁడా! త్వం(అధ్యాహృతము)—నీవు; ఇహ = ఇచ్చట; జీవితం=ప్రాణమును; ఉత్సృజ్య = వదలి; ప్రేత్య=యాతనాశరీరమునొంది; ఏషు=ఈచతుర్దశ లోకములయందు; స్త్రీఘాతినాం = స్త్రీలనుచంపినవారియొక్క; కుత్సితాః=నిందితములయిన; లోకాశ్చ=లోకములును; యే(సంతి)=ఏవిగలవో; తాన్=ఆలోకములను; ప్రతిపద్యసే=పొందఁగలవు.

ఎవ్వఁడేని లోకమునందుఁ దనకుశత్రువైనవానికిమాత్రమేవధ్యుండైయుండును; నీవట్లు కావు; పరమదుర్మార్గుండవు లోకనిందితములైనకార్యములు చేయుటచేత లోకమునకంతయును తాపముగల్గించుచున్నావు కావున లోకంబునకంతయు వధ్యుండవగుచున్నావు; నీవిప్పుడు ఈలోకంబునందు జీవితంబు వదలి, యాతనాశరీరంబునొంది, ఈచతుర్దశభువనంబులయందును స్త్రీహత్య చేసినవారలు ఏకుత్సితలోకంబులం జెందుదురో, ఆలోకంబులంబొందఁగలవు. అని, హనుమంతుండు, ఇంద్రజిత్తునకుఁ జెప్పెను. అని, తాత్పర్యము.

ఇతి బ్రువాణో హనుమాన్ సాయుధై ర్హరిభి ర్వృతః. ౨౪
అభ్యధావత సంక్రుద్ధో రాక్షసేంద్రసుతం ప్రతి

టీక॥ హనుమాన్= హనుమంతుఁడు; ఇతి=ఈప్రకారమున; బ్రువాణః=చెప్పుచు; సాయుధైః= ఆయుధములతోఁగూడిన; హరిభిః=వానరులచే; వృతః=చుట్టఁబడినవాఁడై; సంక్రుద్ధః=మిక్కిలియుఁగోపించినవాఁడై; రాక్షసేంద్రసుతం ప్రతి=రాక్షసులకుఁబ్రభువైనయింద్రజిత్తునుగూర్చి; అభ్యధావత=పరుగెత్తెను.

హనుమంతుండు, ఇవ్విధంబునఁబరుషవచనంబులువలుకుచు, ఆయుధంబులు ధరించి యుద్ధసన్నద్ధులయినవానరులతోడంగూడ, క్రుద్ధుండై, యింద్రజిత్తుమీఁదికిం బోయెను. అని, తాత్పర్యము.

ఆపతంతం మహావీర్యం త దనీకం వనౌకసామ్. ౨౫
రక్షసాం భీమవేగానా మనీకంతు న్యవారయత్

టీక॥ భీమవేగానాం = భయంకరమయిన వేగముగల; రక్షసాం= రాక్షసులయొక్క; అనీకంతు=సైన్యమును; ఆపతంతం=వచ్చుచున్న; మహావీర్యం= అధికమయిన పరాక్రమముగల హనుమంతుని; వనౌకసాం = వానరులయొక్క; తత్=ఆ; అనీకం=సేనను; న్యవారయత్=అడ్డగించెను.

భయంకరమయిన పరాక్రమముగల రాక్షససేనయు, అట్లు వచ్చుచున్న మహాపరాక్రమశాలిహనుమంతుని వానరసేనను అడ్డగించి యుద్ధము గావించెను. అని, తాత్పర్యము.

స తాం బాణసహస్రేణ విక్షోభ్య హరివాహినీమ్. ౫౬
హరిశ్రేష్ఠం హనూమంత మింద్రజి త్ప్రత్యువాచ హ

టీక॥ సః=ఆ; ఇంద్రజిత్= ఇంద్రజిత్తు; బాణసహస్రేణ=బాణములు వేయింటిచేత; హరివాహినీం = వానరసేనను; విక్షోభ్య= కలతనొందించి; హరిశ్రేష్ఠం= వానరశ్రేష్ఠుడగు హనూమంతం=హనుమంతునిగూర్చి; ప్రత్యువాచ=బదులుచెప్పెను. "హ"అనునది పాదపూరణార్థము.

ఆయింద్రజిత్తు, వేయి బాణంబుల ప్రయోగించి యవ్వానర సేన నంతయు జీకాకు నొందించి, వానరోత్తముడగు హనుమంతుని జూచి, యిట్లని బదులుచెప్పెను. అని, తాత్పర్యము.

సుగ్రీవ స్త్వంచ రామశ్చ యన్నిమిత్త మిహాఽఽగతాః. ౫౭
తాం హనిష్యామి వైదేహీ మద్యైవ తవ పశ్యతః

టీక॥ సుగ్రీవః=సుగ్రీవుడును; త్వంచ=నీవును; రామశ్చ=రాముడును; యన్నిమిత్తం= ఎవ్వతెకొఱకై; ఇహ=ఇచ్చటికి; ఆగతాః=వచ్చినారో; తాం=ఆ; వైదేహీం=సీతను; అద్యైవ= ఇప్పుడే; తవ=నీవు; పశ్యతః=చూచుచుండఁగా, హనిష్యామి = వధించెదను.

ఎవ్వతె నిమిత్తముగా, నీవునుసుగ్రీవుడును రాముండును ఈలంకకువచ్చినారలో, ఆసీత, నిప్పుడు నీవు కన్నెదుటంజూచుచుండఁగానే చంపివేసెదను. అని, తాత్పర్యము.

ఇమాం హత్వా తతో రామం లక్ష్మణం త్వాంచ వానర. ౨౮
సుగ్రీవంచ వధిష్యామి తం చానార్యం విభీషణమ్

టీక॥ వానర=కోతీ! ఇమాం=ఈ సీతను; హత్వా=చంపి; తతః = అపిమ్మట; రామం=రాముని; లక్ష్మణం=లక్ష్మణుని; త్వాంచ = నిన్నును; సుగ్రీవంచ=సుగ్రీవుని; తం=ఆ; అనార్యం=దుష్టుఁడయిన; విభీషణంచ = విభీషణుని; వధిష్యామి=చంపెదను.

వానరుఁడా! మొదట, నిప్పుడు ఈ సీతం జంపి, యటుపిమ్మట, రాముని లక్ష్మణుని నిన్నును సుగ్రీవుని దుర్మార్గుఁడయిన యావిభీషణుని వధించెదను. అని, తాత్పర్యము.

న హంతవ్యాః స్త్రియశ్చేతి యద్బ్రవీషి ప్లవంగమ. ౨౯
పీడాకర మమిత్రాణాం యత్స్యా త్కర్తవ్యమేవ తత్

టీక॥ ప్లవంగమ=వానరుఁడా! స్త్రియః=స్త్రీలు; నహంతవ్యాః=చంపఁబడఁదగినవారలుకారు; ఇతిచ=అనియు; యత్=ఏమాటను; బ్రవీషి= చెప్పుచున్నావో; తత్ర, శృణు (అధ్యాహృతము) = ఆవిషయమయి, వినుము. యత్=ఏది; అమిత్రాణాం=శత్రువులకు; పీడాకరం = బాధకలిగించునది; స్యాత్=అగునో; తత్=అది; కర్తవ్యమేవ=చేయఁబడవలసినదే.

వానరుఁడా! మఱియు, నీవు, స్త్రీలను వధింపరాదని చెప్పినావే; ఆవిషయమయిచెప్పెదవినుము; శత్రువులకేదిబాధకగునో, అదంతయునవశ్యముచేయఁదగినదేకానివేఱుకాదు; సీతనువధించుటయు, శత్రువులకుఁబీడాకరమగుటంజేసి, కర్తవ్యమే. అని, యింద్రజిత్తు హనుమంతునకుఁజెప్పెను. అని, తాత్పర్యము.

త మేవ ముక్త్వా రుదతీం సీతాం మాయామయీం తదా. ౩౦
శితధారేణ ఖడ్గేన నిజఘా నేంద్రజి త్స్వయమ్

టీక॥ ఇంద్రజిత్=ఇంద్రజిత్తు; తం=ఆహనుమంతునిగూర్చి; ఏవం=ఇట్లు; ఉక్త్వా=చెప్పి; తదా=అప్పుడు; రుదతీం=ఏడ్చుచున్న; మాయామయీం = మా

యావికారమయినదియగు; సీతాం=సీతను; స్వయం= తానే; శితధారేణ=వాడియైన యంచుగల; ఖడ్గేన=కత్తిచేత; జఘాన=కొట్టెను.

ఇంద్రజిత్తు, హనుమంతునకివ్విధంబునం జెప్పి, యప్పుడు, మాయానిర్మితయయినరోదనంబుసేయుచున్నసీతను, తీక్ష్ణంబగుఖడ్గంబుచేతం దనచేతులార నఱకెను. అని, తాత్పర్యము.

యజ్ఞోపవీతమార్గేణ ఛిన్నా తేన తపస్వినీ. ౩౧
“యజ్ఞోపవీతమాదాయ” (ఇతిపాఠాంతరం)
సా పృథివ్యాం పృథుశ్రోణీ పపాత ప్రియదర్శనా

టీక॥ పృథుశ్రోణీ=పెద్దవైనపిఱుందులుగలదియు; ప్రియదర్శనా=చూడఁ ప్రియకరమయిన మోముగలదియు; తపస్వినీ=శోచింపఁదగినదగు; సా=ఆ సీత; “తేన=ఆయింద్రజిత్తుచేత; యజ్ఞోపవీతమార్గేణ=జందెము వేసికొను మార్గముచేత, జందెమువేసికొనువిధంబుననసుట; ఛిన్నా=ఖండింపబడినదై;” పాఠాంతరమునకర్థము, “తేన=ఆయింద్రజిత్తుచేత; ఆదాయ=పట్టుకొని; యజ్ఞోపవీతం=జందెముగా, జందెమునకు ... విధంబుననసుట; ఛిన్నా=ఖండింపబడినదై;” పృథివ్యాం=భూమియందు; పపాత = పడెను.

సుందరములగుపెద్దపిఱుందులు గలదియుఁ జూడముచ్చటగు ... యునగు నా సీత, యాయింద్రజిత్తుచేత ... జందెము వేసికొనువిధంబున ఖండింపబడినదై, నేలంబడెను. అని, తాత్పర్యము.

తామింద్రజిత్స్వయం హత్వా హనుమంత మువాచ హ. ౩౨

టీక॥ ఇంద్రజిత్=ఇంద్రజిత్తు; స్వయం=తానే; తాం = ఆసీతను; హత్వా=వధించి; హనుమంతం= హనుమంతునిగూర్చి; ఉవాచ=పలికెను “హ” అనునది పాదపూరణార్థము.

అట్లు, ఇంద్రజిత్తు అమాయాసీతం దనచేతులార వధించి, హనుమంతుం జూచి, యిట్లని పలికెను. అని, తాత్పర్యము.

మయా రామస్య పశ్యేమాం కోపేన చ నిషూదితామ్
ఏషా విశస్తా వైదేహీ విఫలో వః పరిశ్రమః. ౩౩

టీక॥ మయా = నాచేత; కోపేన = కోపముచేత; నిషూదితాంచ = వధింపఁబడినదియునైన; రామస్య = రాముని యొక్క, రామసంబంధినియయినదనుట; ఇమాం = ఈసీతను; పశ్య = చూడుము. ఏషా = ఈ; వైదేహీ = సీత; విశస్తా = నఱకఁబడినది. వః = మీయొక్క; పరిశ్రమః = ప్రయాసము; విఫలః = వ్యర్థము.

నేను గోపంబున మీరాముని ప్రియభార్యయయినసీతను వధించివేసినాను జూడుము; ఈసీతయే మోవధింపఁబడినది; ఇంకమీప్రయాసమంతయువ్యర్థము. అని, యింద్రజిత్తుహనుమంతునితోఁ జెప్పెను. అని, తాత్పర్యము.

తతః ఖడ్గేన మహతా హత్వా తా మింద్రజి త్స్వయమ్
హృష్ట స్స రథ మాస్థాయ వినానాద మహాస్వనమ్. ౩౪

టీక॥ సః = ఆ; ఇంద్రజిత్ = ఇంద్రజిత్తు; స్వయం = తానే; మహతా = గొప్పదగు; ఖడ్గేన = కత్తిచేత; తాం = ఆసీతను; హత్వా = వధించి; తతః = అటుపిమ్మట; రథం = రథమును; ఆస్థాయ = అధిష్ఠించి; హృష్టః = సంతోషించినవాఁడై; మహాస్వనం = అధికమయినధ్వనిగలదిగునట్లుగా; వినినాద = వికృతముగా అఱచెను.

ఆయింద్రజిత్తు, అట్లుతనచేతులార గొప్పఖడ్గంబునసీతం దెగనఱికి, సంతుష్టుండై, రథమునునుండియే, మహాధ్వని గలుగునట్లు, వికృతంబుగాసింహనాదంబుగావించెను. అని, తాత్పర్యము.

వానరా శ్శుశ్రువు శ్శబ్దం మనూరే ప్రత్యవస్థితాః
వ్యాదితాస్యస్య నదత స్త ద్దుర్గం సంశ్రితస్య చ. ౩౫

టీక॥ అదూరే = సమీపమునందు; ప్రత్యవస్థితాః = నిలిచియున్న; వానరాః = వానరులు; తత్ = ఆ; దుర్గం = చేరరాని రాక్షససైన్యమును; సంశ్రి

నస్య= పొందినవాఁడును; వ్యాదితాస్యస్య= తెఱవఁబడిననోరుగలవాఁడును; నదతః= అఱచుచున్న వాఁడునగు ని. ఇంద్రజిత్తుయొక్క; శబ్దం= ధ్వనిని; శుశ్రువుః= వినిరి.

అప్పుడు సమీపంబున యుద్ధంబునకై నిలిచియున్న వానరులందఱు, ఇంద్రజిత్తు చాలరాని యాగాతుర సేనాముఖంబుననుండి, వికృతంబుగ్గా నోరు తెఱచి, యఱవఁగా, నాధ్వనిని వినిరి.

అని, తాత్పర్యము.

తథా తు సీతాం వినిహత్య దుర్మతిః
ప్రహృష్టచేతాః స బభూవ రావణిః
తం హృష్టరూపం సముదీక్ష్య వానరా
విషణ్ణరూపాః సహసా ప్రదుద్రువుః. ౩౬


టీక॥ దుర్మతిః= దుష్టబుద్ధియు గలవాఁడును; సః= ఆ; రావణిః= రావణపుత్రుఁడగు నింద్రజిత్తు; తథా= అట్లు; సీతాం= మాయాసీతను; వినిహత్య= చంపి; ప్రహృష్టచేతాః= మిక్కిలియు సంతోషము నొందిన మనస్సు గలవాఁడును; బభూవ= ఆయెను. వానరాః= వానరులు; హృష్టరూపం= మిక్కిలియు సంతోషమునొందిన; తం= అయింద్రజిత్తును; సముదీక్ష్య= చూచి; విషణ్ణరూపాః= మిక్కిలియు దుఃఖము నొందినవారలయి; సహసా= ఆలోచనలేక; ప్రదుద్రువుః= పరుగెత్తిరి.

దురాత్ముండగు నారావణపుత్రుండింద్రజిత్తు, అట్లు, మాయాసీతను వధించి, పరమ సంతోషము నొందెను; వానరులందఱు, అప్పుడును మిక్కిలియు సంతోషము చెందియున్న యాయింద్రజిత్తును జూచి, మిక్కిలి దుఃఖితులయి, యాలోచింపక, పారిపోవ నారంభించిరి. అని, తాత్పర్యము.

విశేషార్థము.— ఈసర్గయందు, హనుమంతుఁడు సమీపమునుండి చూచుచుండఁగానే, యింద్రజిత్తు మాయాసీతను బ్రహ్మాస్త్రప్రయోగంబుగా, ఖడ్గంబుచేఁ దెగటార్చెనని చెప్పఁబడియున్నదిగదా! ఈవిషయమునందు, ఒక్కఁడె సముద్రంబు దాఁటి రాక్షసుల వధించి లంకఁగాల్చి వచ్చినట్టి మహావీరుండగు హనుమంతుఁడును, ఇప్పుడింద్రజి

త్తును వారింపఁజాలమి, చదువరుల కిం తయు నాశ్చర్యము గాఁజోఁచవచ్చును. వాస్తవముగానే, హనుమంతునకు, ఇంద్రజిత్తు నీయకార్యమునుండి వారించుటయెంత మాత్రము నసాధ్యము కాదు. అయితే, ప్రకృతమందు, ఇంద్రజిన్నామచేహనుమదాదులందఱును ఒకవిధం బయిన భ్రమసుంబునొందఁదబడి, చేయ వలసిన పనిని జేయఁజాలరైరి యని తెలియవలెను. అని, తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
యుద్ధకాండే, ఏకాశీతితమస్సర్గః.
ఇది, స్పష్టార్థము.
ఇది, పరమార్థచంద్రికాఖ్యావంబగు, శ్రీమద్రామాయణాంధ్ర
వ్యాఖ్యానంబునందు, యుద్ధకాండైకాశీతితమసర్గటీక,
ముగిసినది.



ద్వ్యశీతితమసర్గప్రారంభః.

శ్రుత్వాఽతిభీమనిర్హ్రాదం శక్రాశనిసమస్వనమ్
వీక్షమాణా దిశ స్సర్వా దుద్రువు ర్వానరర్షభాః. ౧

టీక॥ వానరర్షభాః= వానరోత్తములు; శక్రాశనిసమస్వనం (శక్రాశనిస్వనసమం)= ఇంద్రునివజ్రాయుధము యొక్క ధ్వనితో సమానమయిన; అతిభీమనిర్హ్రాదం= మిక్కిలియుభయంకరమయిన ధ్వనిని; శ్రుత్వా = విని; సర్వాః=సమస్తములయిన; దిశః=దిక్కులను; వీక్షమాణాః=చూచుచున్నవారలై; దుద్రువుః=పఱుగెత్తిరి.

వానరోత్తములు, వజ్రాయుధ ధ్వనితో సమానమయిన మహాభయంకరమగు నాయింద్రజిత్తు సింహనాదధ్వనిని విని, భయంబున దిక్కులంజూచుచుఁ బాఱిపోయిరి. అని, తాత్పర్యము.

తా న్మహావ తత స్సర్వా న్హనుమా న్మారుతాత్మజః

విషణ్ణవదనాన్ దీనాం స్త్రస్తాన్ విద్రవతః పృథక్.

టీక॥ తతః= అంత; మారుతాత్మజః=వాయుపుత్రుండగు; హనుమాన్= హనుమంతుండు; విషణ్ణవదనాన్=దుఃఖమునొందినముఖముగలవారలను; దీనాన్ = గర్వముడిగినవారలను; త్రస్తాన్=భయపడినవారలను; పృథక్= వేఱువేఱుగా; విద్రవతః= పరుగెత్తుచున్నవారలనగు; తాన్=ఆవానరవీరులను; సర్వాన్=అందఱినుగూర్చి; ఉవాచ=చెప్పెను.

అంత, వాయుకుమారుండగుహనుమంతుండు, అట్లు, భయపడినదుఃఖంబుమొగంబునందగుపడ దీనులయి, నాకరికొంకతికిసంబంధములేక, పాఱిపోవుచున్న యవ్వానరవీరులంజూచి, యిట్లనియె. అని, తాత్పర్యము.

కస్మాద్విషణ్ణవదనా విద్రవధ్వే ప్లవంగమాః
త్యక్త్వా యుద్ధసముత్సాహం శూరత్వం క్వను వో గతమ్. ౩

టీక॥ ప్లవంగమాః= వానరులారా! కస్మాత్=ఏమిటికి; విషణ్ణవదనాః= దుఃఖమునొందినముఖముగలవారలయి; త్యక్త్వా యుద్ధసముత్సాహం = [illegible] యుద్ధమునందుఁగలయుత్సాహమును; విద్రవధ్వే(విద్రవథ) = పరుగెత్తుచున్నారు; వః=మీయొక్క; శూరత్వం= శౌర్యము; క్వను=ఎచ్చటికి; గతం=పోయినది?

వానరవీరులారా! మీరు దుఃఖంబునొంది యుద్ధోత్సాహంబువదలి పాఱిపోయెదరేల? మీశౌర్యమంతయు నెచ్చటికిఁబోయినది? అని, తాత్పర్యము.

పృష్ఠతోఽనువ్రజధ్వం మామగ్రతో యాంతమాహవే
శూరైరభిజనోపేతైరయుక్తం హి నివర్తితుమ్. ౪

టీక॥ ఆహవే=యుద్ధమునందు; అగ్రతః=ముందట; యాంతం= పోవుచున్న; మాం=నన్ను; పృష్ఠతః=వెనుకనుండి; అనువ్రజధ్వం(అనువ్రజత)=వెంబడింపుఁడు. అభిజనోపేతైః=పొగడ్తతోఁగూడిన; శూరైః=శూరులచేత; నివర్తితుం=మరలుటకు, మరలుటయనుటకు; అయుక్తం హి= యుక్తముగాదుకదా!

నేను యుద్ధంబున ముందు నడచెద ను; మీరలందఱు నన్ను వెంబడించి రండు; ఇదివఱకుఁ జెక్కు యుద్ధంబుల జయంబు గొని పోగడ్తగన్న శూరులు, యుద్ధంబునుండి మరలుట యెంత మాత్రము యుక్తము గాదు. అని, హనుమంతుండు, వానరులకుఁ జెప్పెను.

అని, తాత్పర్యము.

ఏవ ముక్తా స్సుసంహృష్టా వాయుపుత్రేణ వానరాః
శైలశృంగా ణ్యగాం శ్చైవ జగృహు ర్హృష్టమానసాః. ౫

టీక॥ వానరాః = వానరులు; వాయుపుత్రేణ = వాయుకుమారుండగు హనుమంతునిచేత; ఏవం = ఈప్రకారము; ఉక్తాః = చెప్పంబడిన వారలయి; హృష్టమానసాః = సంతోషమునొంది నమనస్సుగల వారలయి; సంహృష్టాః = మిక్కిలియు గగుర్పాటు నొందినవారలయి; శైలశృంగాణి = పర్వతశిఖరములను; అగాం శ్చైవ = వృక్షములను; జగృహుః = పట్టిరి.

అవ్వానరులు, వాయుకుమారుండగు హనుమంతుని వచనంబువిని, సంతోషంబునొంది, మేనంబులకలు పొడమఁ, బర్వతశిఖరంబులను వృక్షంబులనుం జేకొని, యుద్ధసన్నద్ధులైరి.

అని, తాత్పర్యము.

అభిపేతుశ్చ గర్జంతో రాక్షసా న్వానరర్షభాః
పరివార్య హనూమంత మన్వయుశ్చ మహాహవే. ౬

టీక॥ వానరర్షభాః = వానరోత్తములు; గర్జంతః = అఱచుచు; రాక్షసాన్ = రాక్షసులనుగూర్చి; అభిపేతుశ్చ = పోయిరియు. మహాహవే = గొప్ప యుద్ధమునందు; హనూమంతం = హనుమంతుని; పరివార్య = పరివేష్టించి; అన్వయుశ్చ = వెంబడించిరియు.

అంత, నానావానరవీరులు, గర్జించుచు, రాక్షసులమీఁదికిం బోయిరి; యుద్ధంబునందు, హనుమంతునం దఱుం బరివేష్టించి వెంబడించి నడచిరి.

అని, తాత్పర్యము.

స తై ర్వానరముఖ్యైశ్చ హనుమా న్సర్వతో వృతః

హుతాశన ఇవార్చిష్మా నదహ చ్ఛత్రువాహినీమ్. ౭

టీక॥ సః = ఆ; హనుమాన్ = హనుమంతుండు; తైః = ఆ; వానరముఖ్యైః = వానరశ్రేష్ఠుల చేతను; సర్వతః = అంతటను; వృతః = చుట్టఁబడినవాఁడై; అర్చిష్మాన్ = జ్వాలలుగల; హుతాశనఇవ = అగ్నిహోత్రుఁడువలె; శత్రువాహినీం = శత్రుసేనను; అదహత్ = దహించెను.

ఆహనుమంతుండు, అగ్ని ప్రక్కల నుఅగ్నిజ్వాలలతో సమానులయినయా వానరవీరులచేఁ బరివృతుండై, జ్వాలలతోఁగూడిన యగ్నిహోత్రునిభంగి, శత్రుసైన్యంబులన్ దహించెను. అని, తాత్పర్యము.

స రాక్షసానాం కదనం చకార సుమహాకపిః
వృతో వానరసైన్యేన కాలాంతకయమోపమః. ౮

టీక॥ కాలాంతకయమోపమః = ప్రళయకాలమునందు నశింపఁజేయునట్టి యమునితోఁ బోల్కిగల; సః = ఆ; సుమహాకపిః = మిక్కిలియు గొప్పవానరుఁడగుహనుమంతుండు; వానరసైన్యేన = వానరులసేనచేత; వృతః = చుట్టఁబడినవాఁడై; రాక్షసానాం (రాక్షసైస్సహ) = రాక్షసులతోఁగూడ; కదనం = యుద్ధమును; చకార = చేసెను.

ప్రళయకాలము నందుఁ బ్రపంచమునంతయు నశింపఁజేయునట్టియముని బోలిన యమ్మహావానరవీరుండు హనుమంతుండు, వానరసేనతోఁ గూడినవాఁడై రాక్షసులతో మహాయుద్ధంబు గావించెను. అని, తాత్పర్యము.

స తు కోపేన చావిష్ట శ్శోకేన చ మహాకపిః
హనుమా న్రావణిరథే పాతయ త్సుమహాశిలామ్. ౯

టీక॥ సః = ఆ; మహాకపిః = గొప్ప వానరుఁడైన; హనుమాన్ తు = హనుమంతుండును; కోపేన = కోపముచేతను; శోకేన చ = దుఃఖముచేతను; ఆవిష్టః = పొందఁబడినవాఁడై; రావణిరథే = ఇంద్రజిత్తుయొక్క రథమునందు;

మహతీం=గొప్పదైన; శిలాం= ఆతని; అపాతయత్=పడవేసెను.

వానరవీరుండగు హనుమంతుండు, ఒకవైపుక్రోధంబుచేతను ఒకవైపు దుఃఖంబుచేతనుబరితపించుచు, నాయింద్రజిత్తురథంబుమీఁద, మహాశిలనొక్కటింబడవైచెను. అని, తాత్పర్యము.

తా మాపతంతీం దృష్ట్వైవ రథ స్సారథినా తదా
విధేయాశ్వసమాయుక్త స్సుదూర మపవాహితః. ౧౦

టీక॥ తదా=అప్పుడు; సారథినా=తేరుఁగడపువానిచేత; ఆపతంతీం= వచ్చుచున్న; తాం=ఆశిలను; దృష్ట్వైవ = చూచినంతనే; విధేయాశ్వసమాయుక్తః=స్వాధీనములయిన గుఱ్ఱముల తోఁగూడిన; సః=ఆ; రథః=తేరు; సుదూరం= మిక్కిలియుదూరముగా; అపవాహితః=తప్పఁగొనిపోఁబడెను.

అప్పుడు, సారధి, భయంకరాకారంబుగా వచ్చుచున్న యమ్మహాశిలం జూడఁగానే, సుశిక్షితములయి స్వాధీనములయిన గుఱ్ఱములు పూన్చియుండుటవలన, ఆరథమును దక్షిణమై బహుదూరంబును తప్పఁదోలుకొని పోయెను. అని, తాత్పర్యము.

త మింద్రజిత మప్రాప్య రథస్థం సహసారథిమ్
వివేశ ధరణీం భిత్త్వా సా శిలా వ్యర్థ ముద్యతా. ౧౧

టీక॥ వ్యర్థం=నిష్ఫలముగా; ఉద్యతా=ప్రయోగింపఁబడిన; సా=ఆ; శిలా=ఱాయి; రథస్థం= రథమునందున్న; సహసారథిం=సారథితోఁగూడిన; తం=ఆ; ఇంద్రజితం=ఇంద్రజిత్తును; అప్రాప్య=పొందక; ధరణీం=భూమిని; భిత్త్వా=భేదించి; వివేశ=ప్రవేశించెను.

అమ్మహాశిల, రథస్థితుండగు నింద్రజిత్తుపైఁగానియతనిసారథిపైఁగానిపడకపోవుటవలన, వ్యర్థముగాఁబ్రయోగింపఁబడినదై, భూమిని భేదించిపాతాళంబునొంచెను. అని, తాత్పర్యము.

పాతితాయాం శిలాయాంతు రక్షసాం వ్యథితా చమూః

విషరం త్యజత శిలయా రామస్య నిహితా భువి. ౧౨

టీక: శిలాయాం= శిలయు; హా తి తా యాం తు= పడవేయబడినదగుచుండగా; వి షరం= రామునివలనభయమును; త్యజత = విడువుడు; శిలయా= శిలచేత; రామస్య= రామునియొక్క; భువి= భూమియందు; నిహితా= పడవేయబడినది.

పడవేయబడినది. హనుమంతుడు ప్రయోగించిన శిలచేత రాక్షససేనయంతయు భయపడి పారిపోయెను. అంత రావణపుత్రుడు రాక్షసులను చెదిరిపోనీయక నిలువరించెను. అని, తాత్పర్యము.

తమభ్యధావన్ శతశో నదంతః కాననౌకసః

టీక: కాననౌకసః= వానరులు; నదంతః= అరచుచు; శతశః= నూర్లకొలది; తం= ఆ యింద్రజిత్తును; అభ్యధావన్= ఎదుర్కొనిరి.

వానరవీరులు, గర్జనంబు సేయుచు, నూర్లకొలది యింద్రజిత్తు నెదుర్కొనిరి. అని, తాత్పర్యము.

తే ద్రుమాంశ్చ మహావీర్యా గిరిశృంగాణి చాప్యథా. ౧౩
క్షిపం త్విద్రజితే వ్యాఘ్రా వానరా భీమవిక్రమాః

టీక: మహావీర్యాః= అధికబలముగలవారలు; భీమవిక్రమాః= భయంకరమైన పరాక్రమముగలవారలు; వ్యాఘ్రాః= శ్రేష్ఠులగు; వానరాః= వానరులు; తే= వారు; ద్రుమాంశ్చ= వృక్షములను; గిరిశృంగాణి= పర్వతశిఖరములను; ఇంద్రజితః (ఇంద్రజితే)= ఇంద్రజిత్తునందు; క్షిపంతి= ప్రయోగించుచున్నారు.

మహాబలశాలులును మహాపరాక్రమశాలులునగు వానరులు, యుద్ధంబున, ఇంద్రజిత్తుపై, వృక్షంబులను పర్వతశిఖరంబులను ప్రయోగించిరి.

అని, తాత్పర్యము.

వృక్షశైలమహావర్షం విసృజంతః ప్లవంగమాః. ౧౪
శత్రూణాం కదనం చక్రు ర్నేదుశ్చ వివిధై స్స్వరైః

టీక॥ ప్లవంగమాః=వానరులు; వృక్షశైలమహావర్షం=చెట్లయొక్కయు కొండలయొక్కయు గొప్ప వర్షమును; విసృజంతః = విడుచుచు; శత్రూణాం(శత్రుభిః) = శత్రువులతో; కదనం=యుద్ధమును; చక్రుః=చేసిరి. వివిధైః=నానావిధములయిన; స్వరైః = ధ్వనులచేత; నేదుశ్చ= అఱచిరియు.

అప్పుడు, వానరులు, వృక్షంబుల, పర్వతంబులను శత్రువులపై వర్షించుచు, నానావిధస్వరంబుగా గర్జించుచు, రాక్షసులతో యుద్ధముచేసిరి. అని, తాత్పర్యము.

వానరై స్తై ర్మహావీర్యై ర్ఘోరరూపా నిశాచరాః. ౧౫
వీర్యా దభిహతా వృక్షై ర్వ్యవేష్టంత రణాజిరే

టీక॥ ఘోరరూపాః = భయంకరములయిన ఆకారములుగల; నిశాచరాః= రాక్షసులు; మహావీర్యైః = అధికములయిన పరాక్రమములుగల; తైః=ఆ; వానరైః=వానరులచేత; వీర్యాత్=బలమువలన; వృక్షైః = చెట్లచేత; అభిహతాః=కొట్టబడినవారలయి; రణాజిరే=యుద్ధభూమియందు; వ్యవేష్టంత= పొరలిరి.

మహాపరాక్రమశాలులయిన యా వానరవీరులు, తమబలంబుకొలంది, వృక్షంబులచే గొట్టుటవలన, భయంకరాకారులగు రాక్షసులు, యుద్ధభూమిం బడి దేహంబు దెలియక, పొరలిరి. అని, తాత్పర్యము.

స్వసైన్య మభివీక్ష్యాథ వానరార్దిత మింద్రజిత్. ౧౬
ప్రగృహీతాయుధః క్రుద్ధః పరా నభిముఖో యయౌ

టీక॥ అథ=అంత; ఇంద్రజిత్=ఇంద్రజిత్తు; వానరార్దితం=వానరులచే పీడింపబడిన; స్వసైన్యం = తనసైన్యమును; అభివీక్ష్య=చూచి; క్రుద్ధః=

పించినవాఁడై; పరిగృహీతాయుధః = పట్టఁబడిన యాయుధముఁగలవాఁడై; పరాన్ = శత్రువులనుగూర్చి; అభిముఖః = ఎదురుమొగముగలవాఁడై; యయౌ = పోయెను.

అంత, నింద్రజిత్తు, తనసైన్యమంతయు వానరులచేఁ బీడింపఁబడియుండుటం జూచి, కుపితుండై, సాయుధుండై, వానరాభిముఖుండుగా నడచెను.

అని, తాత్పర్యము.

స శరౌఘా నవసృజన్ స్వసైన్యేనాభిసంవృతః. ౧౨
జఘాన కపిశార్దూలాన్ సుబహూన్ దృష్టవిక్రమః

టీక. దృష్టవిక్రమః = చూడఁబడిన పరాక్రమముగల; సః = ఆయింద్రజిత్తు; స్వసైన్యేన = తనసైన్యముచేత; అభిసంవృతః = చుట్టుఁబడినవాఁడై; శరౌఘాన్ = బాణసమూహములను; అవసృజన్ = ప్రయోగించుచు; కపిశార్దూలాన్ = వానరశ్రేష్ఠులను; సుబహూన్ = మిక్కిలియనేకులను; జఘాన = వధించెను.

చూడఁబడినపరాక్రమముగలవాఁడును శత్రువులకుఁ దనపరాక్రమంబుఁజూపి యోధించియున్నవాఁడు నయ్యింద్రజిత్తు, తనసైన్యంబు చుట్టుకొనఁగ, బాణసమూహంబులం బరఁగించుచు, వానరశ్రేష్ఠులనేకులను వధించెను. అని, తాత్పర్యము.

శూలై రశనిభిః ఖడ్గైః పట్టిసైః కూటముద్గరైః. ౧౩
తే చాప్యనుచరాం స్తస్య వానరా జఘ్నురాహవే

టీక. తస్య = ఆయింద్రజిత్తుయొక్క; అనుచరాన్ = వెంబడించువారలను; తేచాపి = ఆరాక్షసులను; ఆహవే = యుద్ధమునందు; శూలైః = శూలములచేతను; అశనిభిః = పిడుగులచేతను; ఖడ్గైః = కత్తులచేతను; పట్టిసైః = అడ్డకత్తులచేతను; కూటముద్గరైః = దాగమ...లచేతను ...గులచేతను; వానరాః = వానరులును; జఘ్నుః = వధించిరి.

ఆయింద్రజిత్తు వెంబడించుచున్నరాక్షసులను, వానరవీరులును, శూలంబులచేతను, పిడుగులచేతను (పిడుగుబుపడునప్పుడు ఉపాయముచేతవానినార్పి సంగ్రహించి యాయుధములుగాఁ జేయించుకొం

దురు) ఖడ్గంబులచేతను పట్టిసంబులను బాణంబులను ముద్గరంబులను, దమబలంబుకొలంది ప్రహరించి వధించిరి. అని, తాత్పర్యము.

సస్కంధవిటపైః సాలైః శిలాభిశ్చ మహాబలః. ౧౫
హనూమాన్ కదనం చక్రే రక్షసాం భీమకర్మణామ్

టీక॥ మహాబలః=అధికమయినబలముగల; హనుమాన్=హనుమంతుఁడు; సస్కంధవిటపైః= బోదెలతోను కొమ్మలతోనుంగూడిన; సాలైః=వృక్షములచేతను; శిలాభిశ్చ=ఱాళ్లచేతను; భీమకర్మణాం=భయంకరమయినకార్యముగల; రక్షసాం(రక్షోభిః)=రాక్షసులతో; కదనం=యుద్ధమును; చక్రే=చేసెను.

మహాబలుండగు హనుమంతుఁడు, బోదెలతోను శాఖలతోనుంగూడిన వృక్షంబులను గొప్పశిలలను ఆయుధంబులు గాఁగొని, భయంకర పరాక్రములగు రాక్షసులతో యుద్ధముగావించెను. అని, తాత్పర్యము.

స నివార్య పరానీక మబ్రవీ త్తాన్ వనౌకసః. ౧౬
హనుమాన్ సన్నివర్తధ్వం న న స్సాధ్య మిదం బలమ్

టీక॥ సః=ఆ; హనుమాన్=హనుమంతుఁడు; పరానీకం=శత్రుసైన్యమును; నివార్య=పాఱఁదోలి; తాన్=ఆ; వనౌకసః=వానరులనుగూర్చి; అబ్రవీత్=చెప్పెను. నః=మనకు; ఇదం=ఈ; బలం=సైన్యము; న సాధ్యం=సాధింపఁదగినదికాదు. సన్నివర్తధ్వం = మఱలుఁడు.

ఆహనుమంతుఁడు, అట్లు పరాక్రమంబున శత్రుసైన్యములం బాఱఁదోలి, యావానరులం జూచి యిట్లనియె. మనకు సాధింపఁదగినది యీసైన్యము కాదు; సీతను సాధించుటకు వచ్చినామేకాని, యీ రాక్షసులను సాధించుటకు రాలేదు; కావున, మరలి రండు. అని, తాత్పర్యము.

త్యక్త్వా ప్రాణాన్ విచేష్టంతో రామప్రియచికీర్షవః. ౧౭

యస్మిన్నిమిత్తం యుధ్యామో హతా సా జనకాత్మజా

టీక॥ వనం (అధ్యాహృతము) = వనము; రామప్రియవిమర్దనః = రాముని ప్రియమును చేయగోరినవారలమై; ప్రాణాన్ = ప్రాణములను; త్యక్త్వా = వదలి; వినష్టం తైః = పోరుచున్న వారలమయ్యు; యస్మిన్నిమిత్తం = ఏవ్యక్తి నిమిత్తముగా; యుధ్యామహే = పోరుచున్నామో; సా = ఆ; జనకాత్మజా = జనకమహారాజకుమారి సీతాదేవి; హతా = వధింపబడినది గదా.

మనమందఱము, రామునికి ప్రియముసేయగోరి, యెవ్వతె నిమిత్తముగా, ప్రాణములపై నాశలేక, నిలుచుచున్నదగు యుద్ధమున యుద్ధమొనర్చుచున్నామో, అట్టి జనకమహారాజకుమారి సీతాదేవి, వధింపబడినది. అని, తాత్పర్యము.

ఇమమర్థమహం విజ్ఞాప్య రామం సుగ్రీవమేవ చ. ౨౨
తౌ యత్ప్రతివిధాస్యేతే తత్కరిష్యామహే వయమ్.

టీక॥ వనం = వనము; రామం = రామునికిన్ని; సుగ్రీవమేవ చ = సుగ్రీవునికిన్ని; ఇమం = ఈ; అర్థం = వృత్తాంతమును; విజ్ఞాప్య = విన్నవించి; తౌ = రామసుగ్రీవులు; యత్ = దేనిని; ప్రతివిధాస్యేతే = ప్రతివిధానము చేయఁగలరో; తత్ = దాని; కరిష్యామహే = చేయఁగలము గదా! చేయుదుము.

ఇందఱము సీతావధను గూర్చిన వృత్తాంతమును రామునకును సుగ్రీవునకును తెలిపి, వారిరువురు, ఏది చేయుడని యాజ్ఞాపింతురో మనము దానినే చేయుదము; ఇదియే యుక్తము, అని, హనుమంతుండు వానరులకుఁ జెప్పెను.

అని, తాత్పర్యము.

ఇత్యుక్త్వా వానరశ్రేష్ఠో వారయన్ సర్వవానరాన్. ౨౩
శనైశ్శనైరసంత్రస్తస్సబలస్సన్న్యవర్తత.

టీక॥ వానరశ్రేష్ఠః = వానరోత్తముండగు హనుమంతుండు; ఇతి = ఈప్రకారముగా; ఉక్త్వా = చెప్పి; సర్వవానరాన్ = సకల వానరులను; వార

యన్=మరలించుచు; అసంత్రస్తః=భయపడనివాఁడై; స్వబలస్సన్=సైన్యముతోఁ గూడినవాఁడై; శనైశ్శనైః=మెల్ల మెల్లగా; న్యవర్తత=మరలెను.

వానరోత్తముఁడగు హనుమంతుఁడు, ఇవ్విధంబున వానరులకుఁ జెప్పి, సమస్తవానరులను యుద్ధంబునుండి మరలించి, శత్రువునకెంత మాత్రము భయపడనివాఁడు కావున, మెల్ల మెల్లగా, సేనాసమేతుండై, మరలిపోయెను. అని, తాత్పర్యము.

తతః ప్రేక్ష్య హనూమంతం వ్రజంతం యత్ర రాఘవః. ౨౪
స హోతుకామో దుష్టాత్మా గత శ్చైత్యనికుంభిలామ్.

టీక॥ తతః = అటుపిమ్మట; దుష్టాత్మా = దుష్టమయినస్వభావముగల; సః=ఆయింద్రజిత్తు; రాఘవః=రాముఁడు; యత్ర(అస్తి)=ఎచటనున్నాఁడో; తత్ర(అధ్యాహృతము)=అచ్చటికే; వ్రజంతం=పోవుచున్న; హనూమంతం=హనుమంతునిని; ప్రేక్ష్య=చూచి; హోతుకామః = హోమముచేయుటకుఁ గోరికగలవాఁడై; చైత్యనికుంభిలాం=యాగశాలయందలి నికుంభిలయను దేవాలయమును; గతః=పొందినాఁడు.

అంతట దురాత్ముండగు నాయింద్రజిత్తు, హనుమంతుండు రామునియొద్దకుఁ బోవుటఁ జూచి, తాను, హోమము గావించుటకై, చైత్యమునందున్ననికుంభిలయను దేవతాయతనమునకుం బోయెను. అని, తాత్పర్యము.

నికుంభిలా మధిష్ఠాయ పావకం జుహు వేంద్రజిత్. ౨౫

టీక॥ ఇంద్రజిత్=ఇంద్రజిత్తు; నికుంభిలాం=నికుంభిలను; అధిష్ఠాయ= అధిష్ఠించి; పావకం=అగ్నిహోత్రమును; జుహువ(జుహావ)=వేల్చెను.

ఇంద్రజిత్తు, నికుంభిలంజేరి, అగ్నిహోత్రమునందు, యథావిధిహోమముగావించెను. అని, తాత్పర్యము.

యజ్ఞభూమ్యాంతు విధివ త్పావక స్తేన రక్షసా.

హూయమానః ప్రజజ్వాల మాంసశోణితభుక్తదా. ౨౬

టీక॥ తదా=అప్పుడు; యజ్ఞభూమ్యాంతు = యాగభూమియందును; తేన=ఆ; రక్షసా = ఇంద్రజిత్తుచేత; విధివత్=యథాశాస్త్రముగా; హూయమానః= వేల్వఁబడుచున్న; మాంసశోణితభుక్ = మాంసమును నెత్తురును భుజించునట్టి; పావకః = అగ్నిహోత్రము; ప్రజజ్వాల=మిక్కిలియు జ్వలించెను.

అప్పుడు, యాగభూమియందు, ఇంద్రజిత్తు, అగ్నిహోత్రంబున యథావిధి మాంసమును నెత్తురును హోమముసేయుటయు, నయ్యగ్నిహోత్రము, హూతములయిన మాంసశోణితంబుల నారగించి, మెంతయుఁ బ్రజ్వలించెను. అని, తాత్పర్యము.

సోఽర్చిః పినద్ధో దదృశే హోమశోణితతర్పితః
సంధ్యాగత ఇవాదిత్య స్సుతీవ్రో ఽగ్ని స్సముత్థితః. ౨౭

టీక॥ హోమశోణితతర్పితః=హోమరూపమోయిన నెత్తురుచేఁదృప్తిఁబొందింపఁబడినదియు; సుతీవ్రః = మిక్కిలియుఁదీక్ష్ణమును; సముత్థితః = లేచినదియు, జ్వలించినదియునగు; అర్చిఃపినద్ధః=జ్వాలలచేఁగప్పఁబడిన; సః= ఆ; అగ్నిః= అగ్నిహోత్రము; సంధ్యాగతః=సంధ్యాకాలమునొందిన; ఆదిత్య ఇవ=సూర్యుఁడువలె; దదృశే=చూడఁబడెను.

శోణితహోమముచేఁదృప్తమయినయయ్యగ్నిహోత్రము, మిక్కిలియుఁదీక్ష్ణమయి ప్రజ్వలించుచు, జ్వాలలచేఁగప్పఁబడియుండుటవలన, సంధ్యాకాలమునందలి సూర్యునిభంగిఁ జూడవొప్పెను. అని, తాత్పర్యము.

అథేంద్రజి ద్రాక్షసభూతయే తు
జుహావ హవ్యం విధినా విధానవిత్
దృష్ట్వా వ్యతిష్ఠంత చ రాక్షసా స్తే
మహాసమూహేషు నయానయజ్ఞాః. ౨౮

టీక॥ అథ=అంత; విధానవిత్=విధిని దెలిసిన; ఇంద్రజిత్ తు=ఇంద్రజిత్తును;

స ౯౩

రాక్షసఘాతేన = రాక్షసుల మీఁద కొట్టుటచే; విధినా = శాస్త్రవిధిచేత; హవ్యం = హవిస్సును; జుహోవ = వేల్చెను. మహాసమరాజేషు = గొప్పసమరాంగణములయందు; నయనసమ్మతా = శాస్త్రీయమగు అగ్నిస్త్రీయమని చెప్పినట్లే; తే = ఆ; రాక్షసాః = రాక్షసులు; దృష్ట్వా = చూచి; వ్యథితం = ఉండిరి. అట్టి, శాస్త్రోక్తవిధిగా చేయఁబడినట్టు, రాక్షసులకు జయము గలుగునట్లు, యథావిధిగా, హవిస్సు నగ్నిహోత్రమున హోమము చేసెను; అప్పుడు, అచ్చటనున్న రాక్షస సమూహములును, విధివిహితము లైనట్టి ... రాక్షసులు, ఆ హోమము చూచి ... ఉండిరి. ఇతి, తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
యుద్ధకాండే, త్రినవతితమస్సర్గః.
ఇది, సర్గః.

ఇది, పరమార్థదీపికాఖ్యానమగు శ్రీమద్రామాయణ తాత్పర్య
వ్యాఖ్యానమునందు, యుద్ధకాండమున త్రినవతితమసర్గటీక,
ముగిసెను.

౯౪

చతుర్నవతితమస్సర్గః.

రాఘవస్యాపి విపులం తం రాక్షసవనౌకసామ్
శ్రుత్వా సంగ్రామనిర్ఘోషం జాంబవన్తమువాచ హ. ౧

టీక॥ రాఘవస్యాపి = రాముండును; రాక్షసవనౌకసాం = రాక్షసులయొక్కయు వానరులయొక్కయు; విపులం = అధికమయిన; తం = ఆ; సంగ్రామనిర్ఘోషం = యుద్ధధ్వనిని; శ్రుత్వా = విని; జాంబవన్తం = జాంబవంతునిగూర్చి; ఉవాచ = పలికెను "హ" అనునది పాదపూరణార్థకము.

రాముఁడు, రాక్షసులును వానరులును గావించు యుద్ధమునం బుట్టిన మహాధ్వనిని విని, యుద్ధసమీపంబునం గాంచి యున్న జాంబవంతుంజూచి, యిట్లని యె. అని, తాత్పర్యము.

సౌమ్య నానృతం హనూమతా క్రియతే కర్మ దుష్కరమ్
శ్రూయతే హి యథా భీమస్సుమహానాయుధస్వనః

టీక॥ సౌమ్య = సౌమ్యుఁడవగు జాంబవంతుఁడా! హనూమతా = హనుమంతునిచేత; దుష్కరం = (ఇతరుల చే) చేయనలవిగాని; కర్మ = కార్యము; క్రియతే = చేయబడుచున్నది. నానృతం = నిశ్చయము. యథా హి = ఎందువలనైతే; భీమః = భయంకరమగు; సుమహాన్ = మిక్కిలి అధికమగు; ఆయుధస్వనః = ఆయుధముల ధ్వని; శ్రూయతే = వినఁబడుచున్నదో.

సౌమ్యుఁడవగు జాంబవంతుఁడా! హనుమంతుం డిప్పుడు, అసాధ్యమయిన యుద్ధము చేయుచున్నట్లున్నది; ఇది నిశ్చయము. ఎందువలననఁగా, అటువైపునుండి, భయంకరమయిన యాయుధముల మహాధ్వని, చెవులు బ్రద్దలగునట్లు, వినవచ్చుచున్నది.
అని, తాత్పర్యము.

తద్గచ్ఛ కురు సాహాయ్యం స్వబలేనాభిసంవృతః
క్షిప్రమృక్షపతే తస్య కపిశ్రేష్ఠస్య యుధ్యతః. ౩

టీక॥ ఋక్షపతే = భల్లూకనాథుఁడవగు జాంబవంతుఁడా! తత్ = అందువలన; త్వ (అధ్యాహృతము) = నీవు; గచ్ఛ = పొమ్ము. స్వబలేన = నీసైన్యముతోడ; అభిసంవృతః = చుట్టబడినవాఁడవై; యుధ్యతః = పోరుచున్న; తస్య = ఆ; కపిశ్రేష్ఠస్య = వానరోత్తముఁడగు హనుమంతునికి; క్షిప్రం = శీఘ్రముగా; సాహాయ్యం = తోడ్పాటును; కురు = చేయుము.

జాంబవంతుఁడా! కావున, నీవు, నీసైన్యసమేతుండవై యిపుడే శీఘ్రముగా నరిగి, ఘోరయుద్ధము సేయుచున్నవానరోత్తమునికి హనుమంతునకు సాహాయ్యముగావింపుము. అని, రాముండు, జాంబవంతునితోఁ జెప్పెను. అని, తా.

ఋక్షరాజస్తథోక్తస్తు స్వేనాఽనీకేన సంవృతః
అగచ్ఛత్పశ్చిమద్వారం హనుమాన్ యత్ర వానరః. ౪

టీ॥ ఋక్షరాజః= భల్లూకరాజయైన జాంబవంతుండు; తథా = అట్లు; ఉక్తస్తు= చెప్పఁబడినవాఁడైనంతనే; స్వేన=తనదైన; అనీకేన= సైన్యముచే; సంవృతః = చుట్టఁబడినవాఁడై; వానరః = వానరుఁడైన; హనుమాన్ = హనుమంతుఁడు; యత్ర(అస్తి)=ఎచటనున్నాఁడో; తత్ (అధ్యాహృతము) = ఆ; పశ్చిమద్వారం= పడమటివాఁకిలిని; అగచ్ఛత్ =పొందెను.

భల్లూకరాజు జాంబవంతుండు, రాముఁడాజ్ఞాపింప, తన సైన్యముతోఁ గూడ, హనుమంతుండున్న పశ్చిమద్వారంబునకుఁ బోయెను.

అని, తాత్పర్యము.

అథాఽఽయాన్తం హనూమన్తం దదర్శర్క్షపతిః పథి
వానరైః కృతసంగ్రామైః శ్వసద్భిరభిసంవృతమ్. ౫

టీ॥ అథ = అంతట; ఋక్షపతిః = జాంబవంతుండు; పథి = మార్గమునందు; ఆయాన్తం = వచ్చుచున్నవాఁడైనట్టి; కృతసంగ్రామైః =చేయఁబడిన యుద్ధములు గల; శ్వసద్భిః=నిట్టూర్పులు విడుచుచున్న; వానరైః =వానరులచేత; అభిసంవృతం=చుట్టఁబడినవాఁడగు; హనూమన్తం = హనుమంతుని; దదర్శ= చూచెను.

అంత, యుద్ధంబుచేసి గాలిని నిట్టూర్పులు విడుచుచున్న వానరులచేఁ బరివేష్టితుండై వచ్చుచున్న హనుమంతుని, జాంబవంతుండు, మార్గంబున నెదుర్కొనెను.

అని, తాత్పర్యము.

దృష్ట్వా పథి హనూమాంశ్చ తదృక్షబలముద్యతమ్
నీలమేఘనిభం భీమం సన్నివార్య న్యవర్తత. ౬

టీ॥ హనూమాంశ్చ=హనుమంతుండును; పథి=మార్గమునందు; నీలమేఘనిభం= నల్లని మేఘముతో సమానమయినదియు; భీమం= భయంకరమయినది

స ౮౩.

యునగు; ఉద్యతేం = సన్నద్ధమయిన; తత్ = ఆ; బుహద్బలం = ఎక్కుగుబంటు లసేనను; దృష్ట్వా = చూచి; సన్నివార్య = మరలించి; స్వనర్తం = తన = తను లోనెను.

హనుమంతుండును, కపిసేనతోగూడి తుండు భయంకరాకారంబునగు భ[illegible] ల్లారిసైన్యమున సన్నద్ధమై యుద్ధమునకు యత్నముగు హుర్గంబును జూచి, యాబల్లుగన్నై న్యమునను, నేనుగనవానిఁ లసినవానివె ప్ప, తాను రాముకు సొక్తవు సీతుఁడుంబు గా పోయెను. అని, తాత్పర్యము.

స తేన హరిసైన్యేన సన్నికర్షముపాగతః ।
శశ్రి మార్గమ్య రామాయ ధీమతే వాక్యమబ్రవీత్. ౪

టీక: సః = ఆ హనుమంతుడు; తేన = అధికమయిన కీశానాం; [illegible] హరిసైన్యేన = వానర సేనతో; [illegible] ముగా; సన్నికర్షం = సమీపమును; [illegible] దిన వాక్యమ్; రామాయ = రామునకు; [illegible] కు; వాక్యం = మాటను; అబ్రవీత్ = [illegible] స్తును.

[illegible] వానరసేనతో హనుమంతుండు, [illegible] సమీపంబున [illegible] మ, [illegible] కు, మహాత్ముండై, రామునకు [illegible] స్తును.

అని, తాత్పర్యము.

సమరే యుధ్యమానానా మస్మాకం ప్రేక్షతాం తథా ।
జఘాన రుదతీం సీతా మింద్రజి ద్రావణాత్మజః. ౫

టీక: సమరే = యుద్ధమునందు; యుధ్యమానానాం = యుద్ధముచేయుచున్న; [illegible] ప్రేక్షతాం (ప్రేక్షమాణానాం) = చూచుచున్న; అస్మాకం = మాయొక్క; పురః = ముందట; రావణాత్మజః = రావణునికుమారుడగు; ఇంద్రజిత్ = ఇంద్రజిత్తు; రుదతీం = ఏడ్చుచున్న; సీతాం = సీతను; జఘాన = వధించెను.

యుద్ధంబున, మేము, పోరుచుమాం [illegible] చూచుచుండఁగానే, రావణుకుమారుండగు నింద్రజిత్తు, రోదనముచేయుచున్న సీతాదేవిని, జంపి వేసెను.

అని, తాత్పర్యము.

తాం భ్రాంతచిత్తాం దృష్ట్వా విషణ్ణోఽహ మరిందమ
తదహం భవతో వృత్తం విజ్ఞాపయితు మాగతః. ౯

టీక॥ అరిందమ= శత్రువులనణంగ ద్రొక్కునట్టి రామునా! అహం= నేను; తాం= ఆసీతను; దృష్ట్వా = చూచి; భ్రాంతచిత్తః= భ్రమమునొందినమనస్సుగలవాఁడనై; విషణ్ణః=దుఃఖమునొందినాను. అహం= నేను; తత్ =ఆ; వృత్తం= సమాచారమును; భవతః= నీకు; విజ్ఞాపయితుం= విన్నవించుటకు; ఆగతః= వచ్చినాను.

శత్రువులనణఁగఁద్రొక్కఁజాలినట్టి రామునా! నేనట్లు సీతాదేవివధింపఁబడుటఁజూచి, భ్రమమునొంది, మిక్కిలి యుదుఃఖపడుచనైతిని, గావున, నాకేమి గావించుటకును దోఁచకున్నది; ఆవృత్తాంతమును నీకుఁ జెప్పుటకై యిటకేవచ్చినాను. అని, హనుమంతుఁడు రామునితో [illegible]. అని, తాత్పర్యము.

తస్య తద్వచనం శ్రుత్వా [illegible]
నిపపాత తదా భూమౌ [illegible] ద్రుమః. ౧౦

టీక॥ రాఘవః = రాముఁడు; [illegible] అప్పుడు; తస్య= హనుమంతుని యొక్క; తత్ =ఆ; వచనం= మాటను; శ్రుత్వా= విని; శోకమూర్ఛితః= శోకముచేత వ్యాపింపఁబడినవాఁడై; ఛిన్నమూలః= నఱుకఁబడిన వేరుగల; ద్రుమ ఇవ= వృక్షమువలె; భూమౌ= నేలను [illegible] పడెను.

రాముఁడు, హనుమంతునిమాటను విని, [illegible] వేరుతెగినవృక్షముగా [illegible], తటాలున భూమిపైఁబడెను.

అని, తాత్పర్యము.

తం భూమౌ దేవసంకాశం పతితం దృశ్య రాఘవమ్
అభిపేతు స్సముత్పత్య సర్వతః కపిసత్తమాః. ౧౧

టీక॥ కపిసత్తమాః= వానరశ్రేష్ఠులు; భూమౌ= నేలయందు; పతితం= పడినదై; దేవసంకాశం= దేవతలతో సమానుఁడగునట్టి; తం= ఆ; రాఘవం= రాము

ని; ప్రేక్ష్య=చూచి; సర్వతః=అంతట నుండి; సముత్పత్య=పైకెగసి; అథైవ తుః=వచ్చిరి.

అట్లు దేవసమానుండగు రాముం డు, నేలంబడుటను జూచి, దేవతో త్తము లందఱు, ఆయా స్థలంబులనుండి, యపటి కేలయు నెగసి వచ్చిరి. అని, తాత్పర్యము.

అనేనవక్ష్యా సర్వే [illegible] వ్రని సర్వోన్నలసుగంధినః

ప్రవహంతి మహానద్యః సహసా [illegible] మిహోచ్ఛ్రితమ్. ౧౨

టీక: తే(అద్భాగ్యానము) [illegible] నదులు; ప్రవహంతి= మిక్కిలియు [illegible] హించుచున్నవాటివలె; [illegible] పొంగుచు [illegible], [illegible]; ఉచ్ఛ్రితం = [illegible] (క్షితం)=[illegible]; [illegible] నం=[illegible]; సర్వోన్నలసుగంధినః = [illegible] [illegible] [illegible] = [illegible] చేత; [illegible] నదియును.

అద్భాగ్యాధికుండు, నందుడున్న యగ్ని హోత్రము వలె, భూమియందున వా [illegible] [illegible] [illegible] యితరులదపొందునట్లు న్నయి రాముని [illegible], క [illegible] [illegible] [illegible] [illegible]. అని, తాత్పర్యము.

తం లక్ష్మణో ఽథ బాహుభ్యాం పరిష్వజ్య సుదుఃఖితః

ఉవాచ రామ మస్వస్థం వాక్యం హేత్వర్థసంయుతమ్. ౧౩

టీక: అథ=అంత; లక్ష్మణః=లక్ష్మణుడు; అస్వస్థం=నెమ్మదిలేనట్టి; తం=ఆ; రామం=రాముని; బాహుభ్యాం=చేతుల చేత; పరిష్వజ్య=కౌగిలించినవాడై; సుదుఃఖితః=మిక్కిలియు దుఃఖమునొంది నవాడై; హేత్వర్థ సంయుతం=యుక్తిరూపమయిన యర్థముతో గూడిన, కేవలయుక్తియుక్తమయి, ధర్మార్థ హితమయినయినట్టు; వాక్యం=మాటను; ఉవాచ=చెప్పెను.

అంత, లక్ష్మణుండు, అట్లు మిక్కిలి యుశోకాక్రాంతుండై అస్వస్థుండైపడి

యున్నారామునికి బాహుకేళల్ల్రక్కువిక్కి క్రుంగిరిపుడకొని, అధామిక్కుడుడు రావణుని కుముకొని కంగంటయు, ధర్మిష్టుడకు రామునకు వ్యసనములు గలుగుచు నీనుండుటయు, అంతేంబోక, రాముడకు సీతావియోగరూపములు వ్యసనముల కలిగియు, సంపదలుచుటయు, తక్కారణములవలన, కోపము విస్మయవతుండై, ధర్మము అప్రామాణికము, హేతుయుక్తముగానిలబుసుమి యాత్రసిద్ధము వచెడి, యుక్తియుక్తమయినయిసామా ఇయిని. అని, తాత్పర్యము.

యుక్తే వర్త్మని తిష్ఠంతం త్వాం మహ్యే విజితేంద్రియమ్.
అనఘార్ఘ్య న శక్నోతి త్రాతుం ధర్మో నిరర్థకః. ౧౪

టీక॥ అర్ఘ్య = పూజ్యుడా! యుక్తే = మంచిదైన; వర్త్మని = మార్గమునం దు; తిష్ఠంతం = నిలిచియున్న; విజితేంద్రి యం = జయింపబడిన యింద్రియములు గల; త్వాం = నిన్ను; నిరర్థకః = నిష్ప్రయోజనమయిన, లేక, వ్యర్థము కాన ట్టి; ధర్మః = ధర్మము; అనఘార్ఘ్య = వ్యసనములనుండి; త్రాతుం = రక్షించుటకు; న శక్నోతి = సమర్థము కాదు.

పూజ్యుఁడవగు రాముఁడా! నీవు, ఓ త్పన్నవనపరిపాలనాదిరూపమయిన ధర్మమార్గమునందు దృఢముగానిలి చి, హస్తగతమయిన రాజ్యమును బోగొట్టుకొని తండ్రియాదేశమువలన వనవాసమునకు వచ్చినను, సమగ్రమునపనున్నను గంపబుద్ధితో కూడుకొనవలయు తెంద్రియుండవై యున్న నిన్ను, ధర్మమునీవ్యసనంబులనుండి రక్షింపజాలకున్నది, కావున, ఈ ధర్మము నిష్ప్రయోజనమ్ము అప్ర యోజనములవలనంగదా ధర్మమున్నద ని యనుమానింపవలెను; అట్టిఫలముదా నివలనఁగలుగక యేయుండుటవలన, ప్ర మాణము కాకుండుటం జేసి, ధర్మమునకు ప్రామాణ్యము లేదు. నన్నెను; అట్లు అనర్థమయినది నిన్నెట్లు రక్షించును? అని, తాత్పర్యము.

భూతానాం స్థావరాణాంచ జంగమానాంచ దర్శనమ్
యథాఽస్తి న తథా ధర్మ స్తేన నాఽస్తీతి మే మతిః. ౧౫

టీక॥ యథా = ఎట్లు; స్థావరాణాం = చలనములేనియట్టి; జంగమా

వాంచ = చలనస్వభావముగలవియు నగు; భూతానాం= పదార్థములయొక్క; దర్శనం= చూచుట; అస్తి=కలదో; తథా=అట్లు; ధర్మః= ధర్మము; న(దృశ్యతే)= చూడఁబడదు. తేన=అందుచేత; నాస్తి=లేదు; మే= నాయొక్క; మతిః=నిశ్చయము.

ధర్మమనుగాని యధర్మమనుగాని కుందేటికొమ్మువంటిదని చెప్పరాదుగదా! ఇక ధర్మముగాని యధర్మముగాని కలదని చెప్పువారలు, అదియున్నదనుటకుఁ బ్రమాణమేమి చెప్పఁగలరు? ప్రత్యక్షమా? అనుమానమా? ప్రత్యక్షమేమో కాదు; చరాచరరూపములయిన భూతములు, ఎట్లు ప్రత్యక్షముగా మనకగపడుచున్నవో, అట్లు ధర్మాధర్మములు ప్రత్యక్షముగా నగపడుట లేదు, కావున ధర్మముగాని యధర్మముగాని లేనేలేదని నానిశ్చయము.

అని, తాత్పర్యము.

యథైవ స్థావరం వ్యక్తం జంగమం చ తథా విధమ్ ।
నాయ మధర్మ స్తథా యుక్త స్త్వద్విధో న విపద్యతే. ౧౬.

టీక॥ యథా = ఎట్లు; స్థావరం= స్థావరపదార్థము; వ్యక్తం= ప్రత్యక్షముచేతెలియఁబడినదో; జంగమం చ= జంగమవస్తువును; తథావిధం = అట్టిదే. అయం=ఈ; అధర్మః=పాపము, ధర్మమనుట; తథా = అట్లు; నయుక్తః=సరియయినదికాదు, ప్రత్యక్షము కాదనుట. త్వద్విధః= నీయట్టివాఁడు; నవిపద్యతే (విపద్యేత) = ఆపదనొందఁడు.

స్థావరపదార్థము ఎట్లుప్రత్యక్షముగావనకుఅగపడుచున్నదో, అట్లు, జంగమపదార్థముగూడ, ప్రత్యక్షముగానగపడుచున్నది; కావున, ఉన్నదని యొప్పఁబడుచున్నవి. ఈధర్మముఅట్లుప్రత్యక్షముకానందున, ఉన్నదని చెప్పఁదగినది కాదు; అట్లుధర్మమున్నట్లయితే, నీయట్టి ధర్మాత్మునకు, ఆపదగలుగనేయుండవలెను; అట్లు గాకపోవుటవలనలేదనియె చెప్పవలెను. అని, తాత్పర్యము.

యది ధర్మో భవే ద్భూతో రావణో నరకం వ్రజేత్ ।
భవాంశ్చ ధర్మయుక్తో వై నైవం వ్యసన మాప్నుయాత్. ౧౭

టీక॥ అధర్మః=అధర్మము; భూతః=సత్యము; భవేద్యది=అగునేని; రా

వగాః = రావణాదులు; నరకం = నరకము నుఁ బ్రవేశ్ = పొందవలెను. [illegible], సూతః, ధర్మేద్యః (అధార్మికులను) = ధర్మము, సత్యము, [illegible] క్తః = ధర్మము [illegible] ([illegible] నవిహారప్రారిత్యా[illegible]) [illegible] ష్ఠ; ఏవం = [illegible] నః = ఆపదను; [illegible] గూడదు.

ఇంక, [illegible] ము [illegible] [illegible] నవ్యనము [illegible] [illegible] మయితే, [illegible] [illegible] యితే [illegible] నవ్యసనము [illegible] ఫలముగల్గి [illegible] శ్రీహారదా ను [illegible], [illegible]ఫలముగల్గించు [illegible] [illegible] అనుభవింపవలెను గదా! అట్లు, [illegible] శ్రీహారదా [illegible] వయ్యేఃసిరుం [illegible] కష్టఫల ముగల్గించలేని [illegible] యునకర్తము [illegible] ఫలము [illegible] ముగలదా [illegible] కష్టఫలమును [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

[illegible]

[illegible]

టీక: [illegible] సనాథా [illegible] ను; త్వయి [illegible] ను; గతే = పొందినవాఁడవు [illegible] ధర్మః = ధర్మమును; అధర్మః = అధర్మమును; [illegible] రస్పరః = రెండును, విరోధిని = విరోధ ముగలవిగా; భవః (భవతః) = [illegible] [illegible] [illegible] [illegible] లేక సుఖము [illegible] యుక్తం [illegible] గుట వలనను, [illegible] గాని, అయ్యాది [illegible] గా [illegible] [illegible] చెప్పబడినయున్నదో, ఆయా

స్వభావమునకు విరుద్ధముగా నున్నది; [illegible] ధర్మము అభ్యుదయఫలమనియు, అ[illegible] ధర్మము అనిష్టఫలమనియుఁ గదా శా[illegible] స్త్రమునందుఁ జెప్పఁబడినది; [illegible] [illegible], అభ్యుదయమును [illegible] [illegible] [illegible] గలిగి యున్నది, కావున, [illegible] ము, శాస్త్రోక్త [illegible] మునకు [illegible] [illegible] యున్నది; అధర్మము [illegible] [illegible] నను, అనిష్ట [illegible] గలుగక యభ్యు దయము [illegible] చేసి, అధర్మము శా స్త్రో[illegible] మునకు విరుద్ధమగుచు న్నది; [illegible] గాక [illegible] [illegible], యథోక్తల [illegible] [illegible] [illegible] లేదు.

అని, తాత్పర్యము.

[illegible]

టీక॥ ధర్మేణ = ధర్మముచేత; [illegible] ధర్మం = [illegible]; [illegible] ధర్మము గలవానికి [illegible] వలెను, అధర్మతః = అ[illegible] [illegible] కలుగవలెను, [illegible] [illegible] అధర్మఫలము ము; [illegible] [illegible] కలుగవలెను. [illegible] వలెను.

[illegible] తాత్పర్యము.

[illegible]

[illegible] ॥ ౨౦

[illegible] [illegible] జనాః

[illegible] ఫలం [illegible] ॥ ౨౦

టీక॥ యేషు=ఎవ్వరియందు; అర్థః=అర్థము; ప్రతిష్ఠితః=నిలిచి యున్నదో; తే(అధ్యాహృతము)=వారలు; అధర్మేణ=అధర్మముఫలముతో; యుక్తాయుక్తాః (యుక్తారన్యాః)=కూ [illegible] ధర్మముచేతను = అధ ర్మమునందురుచిగలవారుగాని, ధా [illegible] జనాః=జనులు; ధర్మేణ=ధర్మఫలముతో; యుక్తా [illegible]=కూడరుగాని; తదా=అప్పుడు [illegible]

షాం=ఏ; ధర్మేణ=ధర్మముచేత; చరతాం=తిరుగువారలకు, ధర్మానుష్ఠానముసేయువారలకనుట; ధర్మః=ధర్మఫలమయిన యభ్యుదయము; ఫలం=ఫలముగా; భవేత్=అగును.("చ" అనుటవలన)అధర్మేణ,చరతాంచ, అధర్మః, ఫలం, భవేత్ (అధ్యాహృతమగుచున్నది)=అధర్మముచేత, తిరుగువారలకును,అధర్మఫలమయిన వ్యసనము,ఫలముగా,అగును.

ఎవ్వరు అధర్మము ననుష్ఠింతురో వారికిఁదప్పక యధర్మఫలమయినవ్యసనముగల్గుటయు, అట్లు ధర్మమునెవరనుష్ఠింతురో వారికి ధర్మఫలమగు సుఖమె,తప్పక,గలుగుటయు, ఈప్రకారముగానుండునట్లయితేనే, అప్పుడు, ధర్మము ననుష్ఠించుటవలన సుఖముగలుగుననియు అధర్మానుష్ఠానము వలన వ్యసనము గల్గుననియుం జెప్పవచ్చును గాని యటుగానిచో నెంతమాత్రమువీలులేదు. అని, తాత్పర్యము.

యస్మాదర్థా వివర్ధంతే యేష్వధర్మః ప్రతిష్ఠితః
క్లిశ్యంతే ధర్మశీలాశ్చ తస్మాదేతౌ నిరర్థకౌ. ౨౧

టీక॥ యస్మాత్=ఏందువలన; యేషు=ఏవ్యక్తులయందు; అధర్మః=అధర్మము; ప్రతిష్ఠితః=ఉన్నదో; తేషాం(అధ్యాహృతము)=వారలకు; అర్థాః=హితములు; వివర్ధంతే=వృద్ధిఁబొందుచున్నవో; ధర్మశీలాశ్చ=ధర్మమునాచరించు స్వభావముగలవారలును; క్లిశ్యంతే=వ్యసనమునొందుచున్నారో; తస్మాత్=అందువలన; ఏతౌ=ఈధర్మాఽధర్మములు; నిరర్థకౌ=ప్రమాణములేనివి,వాస్తవములుకానివనుట.

ఎవ్వరును, అధర్మమునేయాచరించువారలకు, ఇష్టసిద్ధిగలుగుటవలనను,ధర్మమునాచరించువారికే వ్యసనములు గలుగుటవలనను, ఈధర్మాఽధర్మములువాస్తవములుకావు; ఇష్టానిష్టరూపములయిన కార్యములవలననగదా, కారణములయిన ధర్మాఽధర్మములననుమానింపవలెను; అట్టికార్యములునియతములుకానందువలన వ్యాప్తిసిద్ధింపదుకాఁబట్టియనుమానమునకవకాశములేదు.

అని, తాత్పర్యము.

వధ్యంతే పాపకర్మాణో యద్యధర్మేణ రాఘవ

స ౮ ౩

వధకర్మ హతో ధర్మః [illegible] కథమ్. ౨౨

టీక॥ రాఘవ= రామచంద్రా! పాప [illegible] =పాపము [illegible] లగలవారలు; అ[illegible] రూపమయిన [illegible] తేయాః= బాధింపబడు [illegible]; [illegible] మః=పంపుబడు [illegible]; అకర్మ=అకర్మము; హతో [illegible] మన్నది. హతః=[illegible]; [illegible] యుద్ధమః=ము; కథమ్ [illegible] బాధింపగలదు?

ఇంక, [illegible] మః స్వరూపము [illegible] లనంగ [illegible] వర్ణస్వరూపము [illegible] [illegible] రూపము [illegible] మొదలుము పాపకము [illegible] చేసిన వారు, [illegible] రూపమయిన [illegible] కర్మము [illegible] కర్మము [illegible] గలదు? [illegible] అని [illegible].

[illegible]

అథవా [illegible]
విధి [illegible]. ౨౩

టీక॥ అథవా=[illegible]; విధి [illegible] తేన=దైవముచేత; [illegible] ఈజనమనుట; హన్య [illegible] బాధింపబడు నేః; పరం=ఇతరుడు; [illegible] మనెడు; తేన=[illegible]; పా [illegible] లగించునట్టి; కర్మణా=కర్మముచేత; విధిః=దైవము; అభిన్న [illegible] పొందును. సః=అతడు, విధి [illegible] ము [illegible]; [illegible] సంబంధము [illegible].

[illegible], అదృష్టరూపమయినకర్మము [illegible] అదృష్టముచేతగదా కర్మ [illegible] బాధింపబడవలయు ను; [illegible] రూపమయినకర్మముచే యుండు, [illegible] దృష్టరూపమయినవిధి

నే శ్రేయస్కరమని చెప్పవలెను; ధర్మాధర్మములలో నేది యెక్కువయుండు, అధికముగు నున్నదో, అదియే, అతని ప్రవృత్తి నివర్తనములకు గారణమగునని సమ్మతముగదా! అట్లు ప్రవృత్తినివర్తనములకు గారణములగు ధర్మాధర్మములు, అదృష్టాతిశయరూపములు గానే కారణములు కావలెను; అట్లైన, అదృష్టరూపములైన విధి మెకారణమగు పక్షమున, ఆపాపకర్మఫలమునుగూడ, ఆవిధియె పొందవలెను; అట్లు పుణ్యకర్మఫలమును విధియె పొందవలెను; ప్రయోజ్యుడగు నకర్తకు ఎంతమాత్రమును ఏకర్మము ఫలముతోను సంబంధముండఁగూడదు. రాజుచేతఁ జేయింపఁబడిన కార్యముయొక్క ఫలము రాజునకే గలుగుంగాని భటునకెట్లు గలుగును?

అని, తాత్పర్యము.

అదృష్ట ప్రతీకారేణ త్వవ్యక్తేనాసతా సతా
కథం శక్యం పరం ప్రాప్తుం ధర్మేణారివికర్శన. ౨౪

టీకా: అరివికర్శన = శత్రువులను కృశింపఁజేయునట్టి రాముఁడా! అదృష్టప్రతీకారేణ = చూడఁబడని ఫలముగలదియు; అవ్యక్తేన = ప్రత్యక్షము కానిదియు; అసతా సతా = అసత్తైనదియునగు; ధర్మేణ = ధర్మముచేత; పరం = శ్రేయస్సు; ప్రాప్తుం = పొందుటకు; కథం = ఎట్లు; శక్యం = సాధ్యమగును?

శత్రువులను కృశింపఁజేయునట్టివాఁడా! మఱియు, కర్మజన్యాదృష్టరూపములు ధర్మాధర్మములు, ఫలప్రదానములను వహి పకుము, అధర్మము ఫలము నొసంగు ను స్వతంత్రముగానా? ఫలదాతృత్వము వలనను స్వతంత్రముగాఁగాదు; అకర్మజన్యమగు నదృష్టముయొక్క ఫలమిచ్చు మెక్కువైనను; ఆయదృష్టము తానును బ్రత్యక్షమైనది కాదు; కేవలము, అసమ్భావితమని చెప్పఁదగినదిగానున్నది; అట్టి యదృష్టరూపమయిన ధర్మము స్వతంత్రముగా, ఎట్లు శ్రేయస్సు నొసంగఁగలదు?

అని, తాత్పర్యము.

యది సత్యం సతాం ముఖ్య నాఽసత్యం తవ కించన
త్వయా యదీదృశం ప్రాప్తం తస్మాత్స నోపపద్యతే. ౨౫

టీ॥ సతాం=సత్పురుషులలో; ముఖ్య=శ్రేష్ఠుఁడవగు రాముఁడా! తవ (అ

ధ్యాహృతము)=అధర్మాఽధర్మాత్మకమయినవస్తువు; సత్=ఉన్నది; స్యాద్వది=యగుచేనియు; తవ=నీకు; అసత్ = అసత్యము; కించన=కొంచెమయినను; న స్యాత్=కలుగదు. యత్=ఏమువలన; త్వయా=నీచేత; ఈదృశం=ఇట్టివ్యసనము; ప్రాప్తం = పొందబడినదో; తస్మాత్=అందువలన; సత్=ఉన్నదిగా; నోపపద్యతే=ఉపపన్నము కాదు.

సత్పురుషులలో నుత్తముండవగు రాముండా! ధర్మాఽధర్మములు, వాస్తవముగా నుండునవైనయు, ఫలముగలిగించునవైనను, నీవు, సర్వధార్మికులలో నుత్తముండవైయున్నావు కావున, నీకు విషమయిన బాధయుం గొంచెమేనియుం గలుగదు; అయితే, ఇంతటి పరమధార్మికుండవు నీవు గూడ, ఇట్టి మహావ్యసనము నొందితివి కావున, ధర్మాఽధర్మములు వాస్తవములని చెప్పుట యెంతమాత్రమును యుక్తముగా నుండలేదు. అని, తా.

అథవా దుర్బలః క్లీబో బలం ధర్మో౽నువర్తతే

దుర్బలో హృతమర్యాదో న సేవ్య ఇతి మే మతిః. ౨౭

టీక॥ అథవా=అటుగాదేని; దుర్బలః=బలములేనిదియు; క్లీబః=అసమర్థమునగు; ధర్మః=ధర్మము; బలం=పౌరుషమును; అనువర్తతే=వెంబడించునేని; దుర్బలః=బలములేనిదియు; హృతమర్యాదః=అపహరింపబడిన మర్యాదగలదియునగు, హీనముగలిగినేమ నదియను నియమములేనిదనుట; ధర్మః (అధ్యాహృతము) = ధర్మము; సేవ్యః=సేవింపదగినది; న=కాదు. ఇతి=అని; మే=నాయొక్క; మతిః = నిశ్చయము.

ధర్మము, ఇతరము నాశ్రయించి, యునంగా పౌరుషము నాశ్రయించియే ఫలము నొసంగుచున్నదను పక్షమునను, ధర్మము తాను స్వతఃఫలము నొసంగంజాలక, దుర్బలమును, యసమర్థమును, పౌరుషము నాశ్రయించుచున్నదనగా చెప్పవలెను; అట్టి దుర్బలమయినదియు, యథోక్తఫలము నివ్వనినియమము లేనిదియునగు నీధర్మము నెంతమాత్రము సేవింపరాదు; అట్టిధర్మమునకు గూడ ఆశ్రయభూతమయిన పౌరుషమునే యాశ్రయింపవలయునని నానిశ్చయము. అని, తాత్పర్యము.

బలస్య యది చే ద్ధర్మో గుణభూతః పరాక్రమే
ధర్మ ముత్సృజ్య వర్తస్వ యథా ధర్మే తథా బలే. ౩౨

టీక॥ పరాక్రమే=కార్యసాధనము నందు; ధర్మః=ధర్మము; బలస్య=పౌరుషమునకు; గుణభూతో యది చేత్=అంగభూతమగునేని; ఇదానీం(అధ్యాహృతము)=ఇప్పుడు; ధర్మే=ధర్మము నందు; యథా=ఎట్లో; తథా=అట్లు; ధర్మం=ధర్మమును; ఉత్సృజ్య=విడిచి; బలే=పౌరుషమునందు; వర్తస్వ=ఉండుము.

అట్లు ధర్మము స్వతఃఫలము గలిగించుటకు అసమర్థమయి దుర్బలమయి, పౌరుషము నాశ్రయించుటవలన, కార్యసాధనమునందు, పౌరుషమే ప్రధానమయ్యెను, ధర్మము అపౌరుషమునకు అంగమె కాని స్వతంత్రము కాదనియు నేర్పడుచున్నదికదా; అప్పుడు, నీవిప్పుడు ప్రధానముగా ధర్మమునే యాశ్రయించి యుండుటకు బదులు, ఇకఁ దుర్బలమును అస్వతంత్రమునగు నీధర్మమును బరిత్యజించి, పౌరుషమునే ప్రధానముగా నవలంబింపుము. అని, తాత్పర్యము.

అథ చే త్సత్యవచనం ధర్మః కిల పరంతప
అనృత స్త్వయ్యకరుణః కిం నబద్ధ స్త్వయా పితా. ౩౩

టీక॥ పరంతప=శత్రువులఁదపింపఁజేయువాఁడా! సత్యవచనం=సత్యము చెప్పుట; ధర్మః కిల=ధర్మముగదా! అథ చేత్=అట్లగునేని; అనృతః=అసత్యము గలవాఁడును; త్వయి=నీయందు; అకరుణః=దయలేనివాఁడునగు; పితా=తండ్రి; త్వయా=నీచేత; కిం=ఎందుకు; న బద్ధః=బంధింపఁబడఁడయ్యె?

శత్రువులఁ దపింపఁజేయునట్టి రాముఁడా! ధర్మమెదుర్బలమునిష్ఫలము, అవాస్తవము, ఆశ్రయింపఁదగినదికాదనిని రూపింపఁబడినదికదా! ఇంక, నీవు అధర్మమునందును, సత్యవచనమును ముఖ్యధర్మముగాభావించియున్నావుగదా! అట్లయినయెడ, మొదట, సమస్తసామంతప్రకృతిసమక్షమున నీకుఁబట్టంబుఁగట్టెదనని ప్రతిజ్ఞ చేసి, పిమ్మట ఆమాటఁదప్పిపోవుటవలన, నసత్యమాడినవాఁడైనవాఁడును నిన్ను జ్యేష్ఠపుత్రుని వనంబునకుఁ బనుపుటచే నీయందు నిర్దయుండునునగు

నీకంత్రేని, యుష్మదు, సత్యముదప్పిన దోషమునకు ఏలబధించి వేయునైతివి?

అని, తాత్పర్యము.

యది ధర్మో భవే ద్భూతః అధర్మో వా పరంతప
న స్మ హత్వా మునిం వజ్రీ కుర్యా దిజ్యాం శతక్రతుః. ౨౮

టీక॥ పరంతప=శత్రువులను దపింపఁజేయునట్టివాఁడా! ధర్మః=ధర్మము; భూతః=నిశ్చితము; భవేద్యది=అగునేని; అధర్మోవా=అధర్మముగాని; భూతో భవేద్యది(అధ్యాహృతము)=నిశ్చితమగునేని; వజ్రీ=వజ్రాయుధముగల; శతక్రతుః=నూఱుయాగములు గలయింద్రుండు; మునిం=ఋషిని; హత్వా=వధించి; ఇజ్యాం=యాగమును; నకుర్యాత్ స్మ)=చేయఁడుగదా!)

ధర్మముగానియధర్మముగాని "దీనిని చేయవలెను, దీనిఁజేయఁగూడదు" అని, నిశ్చితమయినయెడ, వజ్రాయుధధరుండును నూఱశ్వమేధములు చేసినవాఁడునగు దేవేంద్రుండుగూడ, ఋషియయిన విశ్వరూపునింజంపి, యాగముచేయఁడుగదా! ధర్మమేచేయవలెను అధర్మముపరిత్యాజ్యమని నిశ్చితమయినయెడ, విశ్వరూపునివధింపక, యజ్ఞమునుమాత్రమే యింద్రుండుచేసియుండును; అధర్మమునేయనుష్ఠింపవలెను ధర్మమునే విడువవలెనని నిశ్చితమయినయెడ, యజ్ఞమునే యక, విశ్వరూపవధమునుమాత్రమే చేయును; రెండును దేవేంద్రుండనుష్ఠించుటవలన, ధర్మాధర్మములను, రెంటినిగూడ, అన్యైకాలములననుసరించి, యథేష్టముగా ననుష్ఠించుట యుక్తమనియు, వానికి, అనుష్ఠేయ పరిత్యాజ్యత్వ నియమము ఎంతమాత్రమును లేదనియుఁ దెలియవచ్చుచున్నది; అందుచేతను ఈలాగునం గాకున్నను, తండ్రియధర్మనిష్ఠుండగు నింద్రుండట్లనుష్ఠించుటం జేసి, తండ్రియులకిది యనువర్తనీయము.

అని, తాత్పర్యము.

అధర్మ సంశ్రితో ధర్మో వినాశయతి రాఘవ
సర్వ మేత ద్యథాకామం కాకుత్స్థ కురుతే నరః. ౩౦

టీక॥ రాఘవ = రాముఁడా! అధర్మసంశ్రితః = అధర్మమును బొందిన,

అధర్మసహితమయినదనుట; ధర్మః= ధర్మము; వినాశయతి= నశింపఁజేయుచున్నది. కాకుత్స్థ=రాముఁడా! నరః= మనుష్యుఁడు; ఏతత్=దీని; సర్వం=సమస్తమును; యథాకామం=యథేచ్ఛముగా; కురుతే=చేయును.

రాముఁడా! నియమంబున, యథోక్తముగా వేలువేలు, అధర్మముఁ బరిత్యజించి, ధర్మమునే యనుష్ఠించినయెడ, ధర్మాఽధర్మములు రెండును, గర్తకు నాశము కలిగించునవిగానే యున్నవి; కావున, మనుష్యుఁడు, అట్టినియమంబు వదలి, ధర్మాధర్మంబుల రెంటినిం గూడ, కాలానుగుణముగా, యథేష్టముగా నాచరింపవలెను. అని, తాత్పర్యము.

మమ చేదం మతం తాత ధర్మోఽయమితి రాఘవ
ధర్మమూలం త్వయా ఛిన్నం రాజ్యముత్సృజతా తదా. ౩౧

టీక॥ తాత=శోచనీయుఁడవగు; రామ=రాముఁడా! అయం= ఇది; ధర్మ ఇతి=ధర్మమని, మేలుగలిగించునదియనియనుట; ఇదంచ = ఇదియె; మమ= నాయొక్క; మతం = అభిప్రాయము, తదా=అప్పుడు; రాజ్యం = రాజ్యమును; ఉత్సృజతా= విడుచుచున్న; త్వయా=నీచేత; ధర్మమూలం= ధర్మముయొక్క వేరు, అనఁగా కారణము, అర్థమనుట; ఛిన్నం=నఱకఁబడినది.

రాముఁడా! ఇట్లు, ఎప్పుడును ధర్మమేయనుష్ఠింపవలెనను పిచ్చినియమంబు వదలి, ధర్మాఽధర్మములను రెంటిని కాలానుగుణముగా, ఏకాలమునను ఏదియుక్తమో దాని ననుష్ఠించుటయె ధర్మము, అనఁగా మేలుగలిగించునది యని నాయభిప్రాయము; అప్పుడు నీవు, రాజ్యమును వదలుటచేత, నేను జెప్పిన యీధర్మవృక్షమున కంతయు మూలకారణమయిన యర్థమును నశింపఁజేసికొంటివి కావున, నీవు శోచనీయుఁడవైతివి; ఇఁక నీకెట్లు ధర్మఫలమయినసుఖము గల్గును? అని, తాత్పర్యము.

అర్థేభ్యో హి వివృద్ధేభ్య స్సంవృత్తేభ్య స్తతస్తతః
క్రియా స్సర్వాః ప్రవర్తంతే పర్వతేభ్య ఇవాఽఽపగాః. ౩౨

టీక॥ తతస్తతః = ఆయాయుపాయములవలన; సంవృత్తేభ్యః= ప్రాప్తిం

చినవియు; విష్ణ్వ[illegible]న వి
యును గు; అ[illegible]నములవలన
గదా! సర్వ[illegible]ములు [illegible]
[illegible]
[illegible]వలన [illegible]
[illegible]చున్నవి.
[illegible]
[illegible]
వా! అప్రకారమున [illegible]

[illegible]ములగు యజ్ఞాది సమస్తకర్మల
[illegible]ప్రజలవలన [illegible]
యును [illegible] మొదలయిన యు
[illegible]వలన [illegible]
[illegible]వలననె [illegible]
[illegible]
[illegible] మాత్రము నను
[illegible]. అని, తాత్పర్యము.

[illegible]
[illegible]. ౩౩

టీ॥ [illegible]; [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] విభిన్నములగు
న్నవి.

[illegible], [illegible]
[illegible], [illegible]
[illegible] యుండు
[illegible], విభిన్నముల
[illegible]. అని, తాత్పర్యము.

నో [illegible] పరిత్యజ్య సుఖకామ స్స్వతైథిక:
పాప మారభతే కర్తుం తతో దోషః ప్రవర్తతే. ౩౪

టీ॥ స్వతైథిక:= సుఖమునే [illegible]
[illegible]; [illegible]; అయం= ఈయర్థ
మును వదలినవాడను; అర్థం= ధనము
ను; పరిత్యజ్య= వదలి; సుఖకామః= సు
ఖమునుగోరినవాడై; పాపం= పాప
కార్యమును; కర్తుం= చేయుటకు; ఆర
భతే= ఆరంభించుచున్నాడు. తతః=
అందువలన; దోషః= దోషము; ప్రవ

ర్థ నేఁటికిఁబుగుచున్నవి.

ధనమును వదలుటవలన ధర్మమును లేకపోవుటమాత్రమే కాదు, అధర్మ దోషంబునుం గలుగును; ఎట్లనఁగా, ధనమును బోఁగొట్టుకొన్నవాఁడు, పూర్వము ధనమున్నప్పుడు సుఖముగా బ్రతికినవాఁడు కావున, ధనము లేకపోఁగానే స్త్రీసుఖవిహీనుఁడై, సుఖముఁగోరి, యా సుఖమునకు సాధనమైన ధనమును సంపాదింపఁగోరి, దొంగతనము మొదలైన పాపకర్మములం జేయ నారంభించును; అందువలన అధర్మమునుం బొందును. అని, తాత్పర్యము.

యస్యార్థా స్తస్య మిత్రాణి యస్యార్థా స్తస్య బాంధవాః
యస్యార్థా స్స పుమాన్ లోకే యస్యార్థా స్సచపండితః. ౩౫

టీ॥ లోకే = లోకమునందు; యస్య = ఎవ్వనికి; అర్థాః = ధనములు; సంతి (అధ్యాహార్యము) = ఉన్నవో; తస్య = అతనికి; మిత్రాణి = స్నేహితులు; సంతి (అధ్యాహార్యము) = కలుగుచున్నవి. యస్య = ఎవనికి; అర్థాః = ధనములు (ఉన్నవో); తస్య = అతనికి; బాంధవాః = బంధువులు కలుగుచున్నారు. యస్య = ఎవనికి; అర్థాః = ధనములు (ఉన్నవో); సః = అతఁడు; పుమాన్ = పురుషుఁడు. యస్య = ఎవనికి; అర్థాః = ధనములు (ఉన్నవో); సః = అతఁడు; పండితః = పండితుఁడగును.

లోకమునందు ఎవనికి ధనంబులు గలవో, అతనికే అందఱును స్నేహితులగుదురు; దరిద్రునికి, అతని స్నేహితులు గూడ వదలుదురు; ఎవనికి ధనమున్నదో, అతనికే యందఱును బంధువులు; ధనహీనునికి, అతని బంధువులుగూడ గణింపరు; ఎవనికి ధనంబులుగలవో, అతఁడే పురుషత్వముగలవాఁడు; ధనంబు లేనివాఁడు స్త్రీప్రాయుఁడె; ధనమెవ్వనికున్నదో, అతఁడె పండితుఁడు; ధనహీనుఁడు పండితుఁడైనను, అతనిలోకులు మూర్ఖునిగాఁ దలంతురు.

అని, తాత్పర్యము.

యస్యార్థా స్సచ విక్రాంతో యస్యార్థా స్సచ బుద్ధిమాన్
యస్యార్థా స్స మహాభాగో యస్యార్థా స్స మహాగుణః. ౩౬

టీ॥ యస్య = ఎవనికి; అర్థాః = ధనములు (ఉన్నవో); సః = అతఁడు;

విక్రాన్తశ్చ = పరాక్రమముగలవాఁడు. యస్య=ఎవనికి; అర్థాః = ధనములు(ఉన్నవో); సః = అతఁడు; బుద్ధిమాంశ్చ = అధికమయినబుద్ధిగలవాఁడు. యస్య=ఎవ్వనికి; అర్థాః= ధనములు(ఉన్నవో); సః = అతఁడు; మహాభాగః=పూజ్యమయిన యదృష్టము గలవాఁడు. యస్య=ఎవనికి; అర్థాః= ధనములు(ఉన్నవో); సః=అతఁడు; మహాగుణః = అధికములయినగుణములు గలవాఁడు.

ఎవ్వఁడు ధనవంతుఁడో, అతఁడే పరాక్రమవంతుఁడు; ధనహీనుఁడు ఎంతపరాక్రమ వంతుఁడైనను, అతనిలోకులు పిఱికివాఁ డందురు; ఎవనికి విత్తముకలదో, అతఁడే బుద్ధిశాలి; దరిద్రుఁడు,ఎంతబుద్ధిమంతుఁడైనను, అతనిలోకులు బుద్ధిహీనుఁడందురు; ఎవ్వఁడు ధనముగలవాఁడో, అతఁడే మంచియదృష్టముగలవాఁడు; దరిద్రునిదురదృష్టవంతుఁడందురు; ధనముగలవాఁడేగొప్పగుణములుగలవాఁడును; దరిద్రుఁడు ఎంతగుణవంతుఁడైనను, అతని గుణవిహీనుఁడందురు. అని, తాత్పర్యము.

అర్థస్య తే పరిత్యాగే దోషాః ప్రవ్యాహృతా మయా
రాజ్య ముత్సృజతా వీర యేన బుద్ధి స్త్వయా కృతా. ౩౭

టీక॥ అర్థస్య = ధనముయొక్క; పరిత్యాగే= విడుచుటయందు; ఏతే= ఈ; దోషాః= దోషములు; మయా= నాచేత; ప్రవ్యాహృతాః= చెప్పఁబడినవి. వీర=పరాక్రమశాలివగురాముఁడా! యేన(కేన) = ఏకారణముచేత; రాజ్యం = రాచతనమును; ఉత్సృజతా= విడుచుచున్న; త్వయా= నీచేత; బుద్ధిః= తలంపు; కృతా= చేయఁబడినది?

అర్థమును విడుచుట్లయితే, ఈదోషములు కలుగునని నేనిప్పుడు చెప్పినానుగదా! వీరుఁడా! నీవిప్పుడు రాజ్యమును వదలినావే; అట్టిబుద్ధి నీకెందువలనఁ గలిగినది? అని, తాత్పర్యము.

యస్యార్థా ధర్మకామార్థా స్తస్య సర్వం ప్రదక్షిణమ్
అధనే నార్థకామేన నార్థ శ్శక్యం విచిన్వతా. ౩౮

టీక॥ యస్య=ఎవ్వనికి; అర్థాః= ధనము; అస్తి(అధ్యాహృతము) = కల

దోః॥తస్య = అతనికి; ధర్మకామార్థాః= ధర్మకామరూపములయిన ప్రయోజనములు; సర్వం= అంతయు; ప్రదక్షిణం= అనుకూలము. అర్థకామేన=శ్రేయస్సుగోరువాడును; విచిన్వతా= వెదకుచున్నవాఁడునగు; అధనేన=ధనములేనివానిచేత; అర్థః= శ్రేయస్సు; నశక్యం=సాధ్యముకాదు.

ధనముగలవానికి, ధర్మకామముల న్నియును అనుకూలముగా సిద్ధించును; ధనములేనివాఁడు, శ్రేయస్సుపొందఁగోరి, యెంతప్రయత్నము చేసినను, అతనికి శ్రేయస్సును బొందుట యెంతమాత్రము సాధ్యము కాదు. అని, తాత్పర్యము.

హర్షః కామశ్చ దర్పశ్చ ధర్మః క్రోధ శ్శమో దమః
అర్థా దేతాని సర్వాణి ప్రవర్తంతే నరాధిప. ౩౯

టీక॥ నరాధిప=మనుష్యులకు ప్రభుండవయిన రాముఁడా! హర్షః=సంతోషమును; కామశ్చ=కామమును; దర్పశ్చ=గర్వమును; ధర్మః=ధర్మమును; క్రోధః=కోపమును; శమః = అంతరింద్రియనిగ్రహమును; దమః= బహిరింద్రియనిగ్రహమును; ఏతాని=ఇవి; సర్వాణి=అంతయును; అర్థాత్ =ధనమువలన; ప్రవర్తంతే= ఉత్కృష్టముగా వర్తించుచున్నవి, శోభించుచున్నవనుట.

రాజా! సంతోషము, కామము, గర్వము, ధర్మము, కోపము, శాంతి, దాంతి, ఇవన్నియు, ధనమున్నవానియందే, ప్రకాశముపొందును.

అని, తాత్పర్యము.

యేషాం నశ్యత్యయం లోక శ్చరతాం ధర్మచారిణామ్
తేఽర్థా స్త్వయి న దృశ్యంతే దుర్దినేషు యథా గ్రహాః. ౪౦

టీక॥ యేషాం= ఏధనములు; చరతాం=ఉన్నను అనాదరణచేసి (అనాదరషష్ఠి); ధర్మచారిణాం=ధర్మము ననుష్ఠించువారలకు; అయం= ఈలోకము; నశ్యతి=నశించుచున్నదో; తే=ఆ; అర్థాః=ధనములు; త్వయి= నీయందు; దుర్దినేషు=మేఘముచేఁ గప్పఁబడినదినములయందు; గ్రహాఇవ=గ్రహములువలె; నదృశ్యంతే = చూడఁబడకున్నవి.

స ౮ ౩

ధనములున్నను, వానిని నాదరింపనే సి, కేవలధర్మమును ఎంతయనుష్ఠించి నను, అట్టివానికి, ఈలోకము నందలి సుఖమెంత మాత్రమును గలుగదు; అట్టి యైహికసుఖములకన్నిటికి సాధనముల యిన ధనములు, సూర్యాదిగ్రహములు మిక్కిలినమునందు [illegible] గనబడనట్లు, నీయం [illegible] నున్నవి; ఇక నీకెట్లు సుఖముగలుగును? అని, తాత్పర్యము.

త్వయి ప్రవ్రాజితే వీర గురోశ్చ వచనే స్థితే
రక్షసా ఒపహృతా భార్యా ప్రాణైః ప్రియతరా తవ. ౪౧

టీక॥ వీర=పరాక్రమవంతుడవగు రాముడా! త్వయి=నీవు; ప్రవ్రాజితే=వనమునకంపబడినవాడవై; గురోః=తండ్రియొక్క; వచనే=మాటయందు; స్థితే=ఉన్నవాడవై యుండగా; తవ=నీయొక్క; ప్రాణైః(ప్రాణేభ్యః)=ప్రాణములకన్నను; ప్రియతరా=అధికప్రీతిపాత్రురాలయిన; భార్యా=భార్య; రక్షసా=రాక్షసునిచేత; అపహృతా=అపహరింపబడినది.

వీరుడా! నీవు, తండ్రిమాటను శిరసావహించి, యీయుడవి వనవాసం [illegible] నీవు, ధర్మనిష్ఠుడవై యున్నను, అట్టి నవాదరించేసినవ [illegible] నీకు ప్రాణములకన్న [illegible] మైన [illegible] [illegible] అని, తాత్పర్యము.

తదస్య విపులం వీర దుఃఖమింద్రజితా కృతమ్
కర్మణా వ్యపనేష్యామి తస్మాదుత్తిష్ఠ రాఘవ. ౪౨

టీక॥ వీర=పరాక్రమశాలివగు రాముడా! అద్య=ఇప్పుడు; ఇంద్రజితా=ఇంద్రజిత్తుచేత; కృతం=చేయబడిన; విపులం=అధికమయిన; తత్=ఆ; దుఃఖం=దుఃఖమును; కర్మణా=కార్యముచేత; వ్యపనేష్యామి=పోగొట్టెదను. రాఘవ=రాముడా! తస్మాత్=అందువలన; ఉత్తిష్ఠ=లెమ్ము.

వీరుడవగు రాముడా! అట్లు నీవు ధర్మమును నాదరించేయుటవలన సంప్రాప్తమయిన, యింద్రజిత్తుచేఁ గావింపబడినట్టియీసీతావధముచేఁ గలిగిన

యామొకఁడును, ఇష్టమకార్యముచేఁ జెడఁగొట్టుదను; లెమ్ము.

అని, తాత్పర్యము.

ఉత్తిష్ఠ నరశార్దూల దీర్ఘబాహో ధృతవ్రత
కి మాత్మానం మహాత్మాన మాత్మానం నావబుధ్యసే. ౪౩

టీక: నరశార్దూల = పురుషశ్రేష్ఠుఁడా! దీర్ఘబాహో = నిడుపులయి నచేతులుఁగలవాఁడా! ధృతవ్రత = నిలుపఁబడిన వ్రతముగలవాఁడా! ఉత్తిష్ఠ = లెమ్ము. ఆత్మానం = నిన్ను; మహాత్మానం = అధికమయిన ప్రభావముగలవానిఁగాను; ఆత్మానం = పరమాత్మునిగాను; నావబుధ్యసే కిం = ఎఱుఁగవా దేమి?

పురుషోత్తముఁడా! ముల్లోకంబులనుసంహరింపఁజాలినబలంబుగలమోఁ కాళ్లవఱకువ్రేలఁగాను దీర్ఘములయిన బాహువులు గలవాఁడా! దృఢమయిన వ్రతముగలవాఁడా! లెమ్ము; నీవు, మహా ప్రభావుఁడవనియుఁ బరమాత్మ వనియు, నెఱుఁగవా దేమి?

అని, తాత్పర్యము.

అనఘ వచన మహ ముదితః ప్రియార్థం
జనకసుతానిధనం నిశమ్య రుష్టః
సహయగజరథాం సరాక్షసేంద్రాం
భృశ మిషుభి ర్వినిపాతయామి లంకామ్. ౪౪

టీక: అనఘ = పాపరహితుఁడవగు రామా! అహం (అహం) = ఈనేను; జనకసుతానిధనం = సీతాదేవియొక్క మరణమును; నిశమ్య = విని; తవ = నీకు; ప్రియార్థం = సంతోషముకొఱకు; రుష్టః = కోపించినవాఁడనై; ఉదితః = చెప్పినాను. సహయగజరథాం = గుఱ్ఱములతోను ఏనుఁగులతోను రథములతోను గూడినదియు; సరాక్షసేంద్రాం = రాక్షసేశ్వరుఁ డయిన రావణునితోఁ గూడినదియు నగు; లంకాం = లంకను; ఇషుభిః = బాణములచేత; భృశం = మిక్కిలియు; వినిపాతయామి = పడఁద్రోసెదను.

పాపరహితుండవగు రామా! నేనిప్పుడు, సీతాదేవి మరణంబు విని,

నీకు దుఃఖము గలిగినదేయని కుపితుండనై, ధర్మార్థధర్మములు అప్రామాణికములని చెప్పితినుగాని వేఱుగాదు; ఇప్పుడు, గుఱ్ఱములతోను ఏనుంగులతోను రథంబులతోనుంగూడ రాక్షసేశ్వరుండగు రావణునితోనుం గూడ, ఈ లంకాపట్టణంబునంతయు, ఈక్షణంబున, బాణంబులచే నాశము నొందించెను. అని, తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
యుద్ధకాండే, త్ర్యశీతితమస్సర్గః.
ఇది, స్పష్టార్థము.

ఇది, పరమార్థచంద్రికాఖ్యానంబగు, శ్రీమద్రామాయణాంధ్ర
వ్యాఖ్యానంబునందు, యుద్ధకాండత్ర్యశీతితమసర్గటీక,
ముగిసినది.

శ్రీ

చతురశీతితమసర్గప్రారంభః.

రామ మాశ్వాసయానేతు లక్ష్మణే భ్రాతృవత్సలే
నిక్షిప్య గుల్మాన్ స్వస్థానే తత్రాఽఽగచ్ఛ ద్విభీషణః. ౧

టీక॥ భ్రాతృవత్సలే= అన్నయందధికప్రీతిగల; లక్ష్మణే=లక్ష్మణుఁడు; రామం=రాముని; ఆశ్వాసయానేతు (ఆశ్వాసయమానేతు) = ఊఱడించుచుండఁగానే; విభీషణః = విభీషణుఁడు; గుల్మాన్=సేనలను; స్వస్థానే=తమస్థానమునందు; నిక్షిప్య=ఉంచి; తత్ర=అచ్చటికి; ఆగచ్ఛత్=వచ్చెను.

లక్ష్మణుఁడట్లు, వాత్సల్యంబున, అన్నగారినాశ్వాసించుచుండఁగా, విభీషణుండు, సేనాభాగములను అన్యాన్యప్రదేశములనుంచి, యా రామలక్ష్మణులుండుస్థలమునకువచ్చెను.

అని, తాత్పర్యము.

నానాప్రహరణై ర్భీమై శ్చతుర్భి స్సచివై ర్వృతః

నీలాంజనచయాకారైర్మాతంగైరివ యూథపః. ౨

టీక॥ సః (అధ్యాహార్యము) = విభీషణుఁడు; నానాప్రహరణైః = నానా విధములయిన యాయుధములు గలవా రలును; వీరైః = పరాక్రమశాలులును; నీ లాంజనచయాకారైః = నల్లనికాటుక రాశియొక్క - యాకారమువంటి యా కారముగలవారలును; ముఖ్యైః = ముఖ్యు లైన; సచివైః = మంత్రులచేత; మా తంగైః = ఏనుఁగులచేత; యూథపః = ఏనుఁగులసమూహమునుపాలించు పటిగజశ్రేష్ఠమువలె; వృతః = చుట్టఁబ డెను.

గజయూథపతియైన గజశ్రేష్ఠ ము, ఏనుఁగులచేఁ జుట్టఁబడినట్లు, విభీషణుఁడు, నల్లనికాటుకరాశి వంటి యాకారముగలవారలును నానా విధములయిన యాయుధములు ధరించి నవారు నగు మంత్రులచేతఁ జుట్టఁబడినవాఁడయ్యెను.

అని, తాత్పర్యము.

సోఽభిగమ్య మహాత్మానం రాఘవం శోకలాలసమ్
వానరాంశ్చైవ దదృశే బాష్పపర్యాకులేక్షణాన్. ౩

టీక॥ సః = ఆవిభీషణుఁడు; అభిగమ్య = వచ్చి; శోకలాలసం = శోకము చేఁబొందఁబడినట్టియు; మహాత్మానం = అధిక మయినబలముగల; రాఘవం = లక్ష్మణుని; బాష్పపర్యాకులేక్షణాన్ = కన్నీళ్ల చేఁగలఁతపడినకన్నులుగల; వానరాం శ్చైవ = వానరులను; దదృశే (దదర్శ) = చూచెను.

ఆవిభీషణుఁడువచ్చి, మహాబలుండగు లక్ష్మణుఁడు దుఃఖపరవశుఁడై యుండుటయు, వానరులందఱు కన్నులనీళ్లుపెట్టుకొనినవారలయి యుండుటయుఁ జూచెను. అని, తాత్పర్యము.

రాఘవంచ మహాత్మానమిక్ష్వాకుకులనందనమ్
దదర్శ మోహమాపన్నం లక్ష్మణస్యాఽంకమాశ్రితమ్. ౪

టీక॥ సః(అధ్యాహార్యము)= ఆవిభీషణుఁడు; మోహం = ఒడలుదెలియ

కుండయుక్తుఁడగుచున్న = [illegible] మునకు; లక్ష్మణస్య = లక్ష్మణుని యొక్క; ఆ [illegible] కం = ఐదేశ; [illegible] న; మహాత్మానం = అధికమయిన [illegible] వముగల వాఁడగు; [illegible] నం = సత్యోక్తులచేతను సంతోషింపఁ జేయువాఁడగు; [illegible] రాము నిఁగూర్చి; దదర్శ = చూచెను.

అని పక్షిపతియగు, మహాను భావుఁడగు [illegible] నందర సంతోషముగలుగఁ జేయువాఁడగు రాముఁడను, దుఃఖముగల మాహాత్ముఁ డగు లక్ష్మణుని తోడఁగూడఁ బయుండి యుండుట జూచెను.

అని, తాత్పర్యము.

[illegible] రామం పక్షిపతిః
[illegible] బభూవ. ౫

టీక: [illegible] శోకాభిభూతం [illegible] రాముని; దృష్ట్వా [illegible] తేన = [illegible] నాత్మా [illegible] వాఁడై; పక్షిపతి [illegible] అను; ఆ [illegible] చెను.

ఆ పక్షిపతియగు, రాముడు [illegible] సంతోషింపఁజేయుచుండుట జూచి, [illegible] మయినవాఁడు [illegible] యుక్త [illegible] యుండుటకు [illegible] అని, తాత్పర్యము.

పక్షిపరాఙ్ముఖం దృష్ట్వా సుగ్రీవం తాంశ్చ వానరాన్
లక్ష్మణో వాక్య మర్థజ్ఞ మిదం బాష్పపరిప్లుతః. ౬

టీక: లక్ష్మణః = లక్ష్మణుఁడు; పక్షి [illegible] వదనముఖం = పక్షిపతిని ముఖమును; సు గ్రీవం = సుగ్రీవుని; తాన్ = ఆ; వాన రాంశ్చ = వానరులను; దృష్ట్వా = చూ చి; బాష్పపరిప్లుతః = కన్నీళ్లచేత దడు పఁబడినవాఁడై; అల్పార్థం = అల్పము యినయర్థము గల, అల్పములయిన శక్తి ముచే గలయటువంటి; ఇదం = ఈమాటను

ఉవాచ=(సంధిపూర్వము)చెప్పెను.

లక్ష్మణుడు, విభీషణుని ముఖంబుc జూచి, సుగ్రీవుని అవానరుల నదలనేం గని, కన్నుల నీళ్లుగాఱు, మందవచనం బున, నిట్లని, చెప్పెను.

అని, తాత్పర్యము.

హంతా మింద్రజితా సీతా మిహ శ్రుత్వైవ రాఘవః
హనుమ ద్వచనా త్సౌమ్య తతో మోహ ముపాగతః. ౨

టీక॥ సౌమ్య=తిన్ననివాడవగు వి భీషణుడా! రాఘవః= రాముడు; ఇహ=ఇప్పుడు; సీతాం=సీతను; ఇంద్ర జితా=ఇంద్రజిత్తుచేత; హతాం = వ ధింపబడిన దానిగా; హనుమద్వచ నాత్=హనుమంతునిమాటవలన; శ్రు త్వైవ=విన్నంతనే; తతః=అందువలన; మోహం = మూర్ఛను; ఉపాగతః= పొందినాడు.

సౌమ్యుడవగు విభీషణుడా! రాముండిప్పుడు, ఇంద్రజిత్తు సీతనువధించి వేసెనాడని, హనుమంతుడు చెప్పగావిని, తద్వాక్యమువలన, మోహముపొందినాడు. అని లక్ష్మణుడు, విభీషణునితో చెప్పెను.

అని, తాత్పర్యము.

కథయంతం తు సౌమిత్రిం సన్నివార్య విభీషణః

టీక॥ విభీషణః=విభీషణుడు; కథ యంతంతు=చెప్పుచున్నవున్న; సౌమి త్రిం=లక్ష్మణుని; సన్నివార్య=అడ్డగిం చి; ఉవాచ (అధ్యాహృతము) = చె ప్పెను.

విభీషణుడు, అట్లుచెప్పుచున్నలక్ష్మ ణుని, దనకునవాలినమాటయుండెలి సియుండుటవలన, నడ్డగించి, యిట్లని, ప లికెను. అని, తాత్పర్యము.

మనుజేంద్రార్తరూపేణ యదుక్తస్త్వం హనూమతా. ౪
త దయుక్త మహం మన్యే సాగరస్యేవ శోషణమ్

టీక॥ మనుజేంద్ర = మనుష్యులకు ప్రభువవగు రాముడా! యత్=ఏది; హనూమతాచ= హనుమంతునిచేతను; ఆర్తరూపేణ=వస్తురూపముచేత; ఉ

క్తం=చెప్పంబడినదో; తత్=దాని; సాగరస్య = సముద్రముయొక్క; శోషణమివ=ఎండించుటునవలె; అయుక్తం=సరికానిదానిగా; అహం=నేను; మన్యే=తలంచెదను.

మనుష్యరాఘవుడవగు రామా! హనుమంతుడు చెప్పిన వాస్తవమనిదేమి యేమాట చెప్పరాదో, ఆమాట, యెంతమాత్రమును యుక్తముకాదని నాకు తోచుచున్నది; సముద్రమునుండి [illegible] యెట్లుశక్యముకాదో, అట్లు, సీతను వధించెనని చెప్పుట యెంతమాత్రమును యుక్తముకాదు. అని, తాత్పర్యము.

అభిప్రాయం తు జానామి రావణస్య దురాత్మనః ।
సీతాం ప్రతి మహాబాహో న చ ఘాతం కరిష్యతి ॥

టీక॥ మహాబాహో = గొప్పలైన భుజములుగల రామా! దురాత్మనః = దుష్టబుద్ధిగల; రావణస్య = రావణునియొక్క; అభిప్రాయం తు = అభిప్రాయమును మాత్రము; జానామి = ఎరుగుదును; సీతాం ప్రతి = సీతనుగూర్చి; ఘాతం = వధను [illegible] చేయడు.

మహాబాహుండవగు రామా! [illegible] రావణుని యభిప్రాయము [illegible] సీతనుగూర్చి, యెంతమాత్రము [illegible] చేయ నేరడు. అని, తాత్పర్యము.

యాచ్యమానస్తు బహుశో మయా హితచికీర్షుణా । ౨౦
వైదేహీ ముత్సృజస్వేతి న చ తత్కృతవాన్ వచః ॥

టీక॥ హితచికీర్షుణా = మేలుచేయగోరుచున్న; మయా = నాచేత, వైదేహీం = సీతను; ఉత్సృజస్వ = విడువుము; ఇతి = అని; బహుశః = అనేకపర్యాయములుగా; యాచ్యమానస్తు = అడుగబడినవాడైనను; సః (అధ్యాహృతము) = ఆరావణుడు; తత్ = ఆ; వచః = మాటనుకూడ; నకృతవాన్ = చేయలేదు.

నేనుహితముగోరి, సీతను రామునకొసంగుమని యెంతయుచించినను, రావణుండామాటవినలేదు; అట్లు, సీతను విడిచి యుండుటకే సమ్మతింపనివాడు, వధించుటకు సమ్మతించునా? అని, తాత్పర్యము.

నైవ సామ్నా న దానేన న భేదేన కుతో యుధా. ౧౧
సా ద్రష్టుమపి శక్యేత నైవ చాన్యేన కేనచిత్

టీ॥ సా=ఆసీతాదేవి; కేనచిత్=ఒకానొకనిచేతను; ద్రష్టుమపి=చూచుటకైనను; సామ్నా=మంచిమాటచే; నైవశక్యేత=అలవికానేకాదు. దానేన=ఈవిచేత; న(శక్యేత)=అలవికాదు. భేదేన=పరులలోనొకరితోనొకరికివిరోధము కలిగించుటచేత; న(శక్యేత)=అలవిగాదు. యుధా=యుద్ధముచేత; కుతః=ఎందువలన; శక్యేత(అధ్యాహార్యము)=అలవియగును? అన్యేనచ=ఇతరమైనయుపాయముచేతను; నైవ(శక్యేత)=అలవికానేకాదు.

సామోపాయమునఁగాని, దానంబునఁగాని భేదోపాయంబునఁగాని, దండోపాయంబునఁగాని, సీతంజూచుటకైనను, నెట్టివారికి నలవిగాదు; రాక్షసులందు మాయోపాయంబున కవకాశమే లేదుగదా! ఇఁక,నింద్రజిత్తు,సీతం జంపి యెట్లుసాధింపఁగలఁడు? అని, తాత్పర్యము.

వానరాన్ మోహయిత్వా తు ప్రతియాతి స్మ రాక్షసః. ౧౨
చైత్యం నికుంభిలాం నామ యత్ర హోమం కరిష్యతి

టీ॥ సః=ఆ; రాక్షసః=ఇంద్రజిత్తు; వానరాన్=వానరులను; మోహయిత్వా=మోసపుచ్చివేసి; యత్ర=ఎచ్చట; హోమం=హోమమును; కరిష్యతి=చేయునో; తత్ (అధ్యాహార్యము)=అట్టి; నికుంభిలాంనామ=నికుంభిలయనుప్రసిద్ధముగల; చైత్యం=దేవస్థానమునుగూర్చి; ప్రతియాతిస్మ=వెనుకకుఁబోయినాఁడు.

ఆయింద్రజిత్తు,వానరులను మోసపుచ్చి, నికుంభిలయను దేవాలయమునకు హోమముసేయుటకై,పోయెను; ఏలయనఁగా,తప్పక,తానదృశ్యుఁడై, రావణునిసహాయముగా యుద్ధముసేయఁగల వీరుఁడెవ్వఁడును లంకలోలేకుండుటంజేసి, తాను హోమమారంభించునేని,ప్రతియుద్ధముసేయువారలులేక, వానరులవలన, తనకు హోమవిఘ్నముగలుగదనితలంచి, తన హోమకార్యము నెఱవేరువఱకు, వానరులుమీరలందఱు, మాయాపరవశులరై యుద్ధవిషయమై యుత్సాహము లేకుండుటకై, యిట్లు,

మాయచే సీతావధంబు చేసి, వంచించినాడు. అని, తాత్పర్యము.

హుతవానుపయాతో హి దేవైరపి సవాసవైః. ౧౩
దురాధర్షో భవత్యేష సంగ్రామే రావణాత్మజః

టీక॥ రావణాత్మజః = రావణుని కొడుకైనయింద్రజిత్తు; హుతవాన్ = హోమము చేసినవాఁడై; ఉపయాతో హి = వచ్చినవాఁడగు నేని; సంగ్రామే = యుద్ధమునందు; సవాసవైః = యింద్రునితోఁ గూడిన; దేవైరపి = దేవతలచేతనైనను; దురాధర్షః = ఎదిరింపఁ గూడనివాఁడు; భవత్యేష = తప్పక యగుచున్నాఁడు.

రావణపుత్రుఁడు యింద్రజిత్తు, నికుంభిలయందు నిర్విఘ్నముగా హోమము గావించి, మరల వచ్చెనేని, దేవతలు నింద్రునితోఁ గూడ యెదురుపెట్టుకొని వచ్చినను, వానిని యుద్ధంబున నతని యెదుట నిలువ శక్యము కాదు.

అని, తాత్పర్యము.

తేన మోహయతా నూనమేషా మాయా ప్రయోజితా. ౧౪
విఘ్నమన్విచ్ఛతా తత్ర వానరాణాం పరాక్రమే

టీక॥ తత్ర = ఆనికుంభిలాహోమకార్యమునందు; వానరాణాం = వానరులయొక్క; పరాక్రమే = పరాక్రమమునందు; విఘ్నం = అడ్డిని, విఘ్నము సేయుటకై; అన్విచ్ఛతా = తలంచినవాఁడును, కావుననే; మోహయతా = మోసపుచ్చువాఁడునగు; తేన = ఆయింద్రజిత్తుచేత; ఏషా = ఈ; మాయా = మాయ; ప్రయోజితా = కావింపఁబడినది. నూనం = నిశ్చయము.

ఆయింద్రజిత్తు, వానరులం దుఁబడకుండునంతయు, నికుంభిలయందు చేయుచుండు హోమకార్యమునకు విఘ్నము గావింతురని తలంచి, వానరులకు యుద్ధోత్సాహము లేక దుఃఖపడవలెనని యుండునట్లు వంచనము సేయుటకై, ఇట్లు, మాయారూపమయిన, సీతావధము చేసినాఁడు, కాని వేఱుగాదు; నిశ్చయము. అని, తాత్పర్యము.

ససైన్యాస్తత్ర గచ్ఛామో యావత్తన్న సమాప్యతే. ౧౫

టీక॥ యావత్ = ఎంతవరకు; తత్ = ఆభూమియు; ససమాప్త [illegible] నెంచెప్పబడదో; తావత్ (అధ్యాహృతము) = అంతవరకు; త్వత్ = నీకు [illegible] ననైన్యాని [illegible] సైన్యములతో గూడ [illegible] గర్భము [illegible] రోవెదము.

కావున, ఓరామా [illegible] మాసంపూర్ణ [illegible] పుడమిన్ [illegible] సైన్యము [illegible] గాచూచెదము.

అని, తాత్పర్యము.

త్యక్త్వేమం నగరాగ్రాం చ మిథ్యా సంతాప మానసమ్

సీదతే హి బలం సర్వం దృష్ట్వా [illegible] శోకకర్శితమ్. ౧౮

టీక॥ [illegible] = శ్రేష్ఠుడగు రామునకు! [illegible] తం = వర్ష [illegible]; మిథ్యా [illegible] ననుగాగలఅ [illegible] నము; [illegible] = [illegible]. బలం = సేన; [illegible] అంతయు; శోకకర్శితం = దుఃఖముచే కృశించినదై [illegible]; త్వాం = నిన్ను; దృష్ట్వా = చూచి; సీదతే = కృశించుచున్నది!

ప్రభుశ్రేష్ఠుడవగు రామునకు! [illegible] [illegible] తాపము [illegible] వలదు, [illegible], సేనయంతయు [illegible] నొంది యున్నది.

అని, తాత్పర్యము.

ఇహ త్వం స్వస్థహృదయః స్తిష్ఠ సత్యసముచ్ఛ్రితః

లక్ష్మణేన సహాయేన సహ సైన్యానుకంపిభిః. ౧౯

టీక॥ త్వం = నీవు; స్వస్థహృదయః = నెమ్మదితో గూడిన మనస్సుగలవాడవై; సత్యసముచ్ఛ్రితః = సత్యముచే నధికుడవై; ఇహ = ఇచ్చట; స్థ = ఉండుము. అస్మాభిః = మాతోను; సైన్యానుకంపిభిః = సైన్యములపై దయగలవారితోను గూడ; లక్ష్మణేన = లక్ష్మణునితో; సహ = గూడ.

నీవు, స్వస్థతనొంది, మనస్సున నెమ్మదిగలిగి యిచటనే యుండుము; మాతోను, సహాయులయిన వానరవీరులతో గూడ, లక్ష్మణుని బంపుము అని, తాత్పర్యము.

స ౮౪

ఏష తం నరశార్దూలో రావణిం నిశితైః శరైః
త్యాజయిష్యతి తత్కర్మ తతో వధ్యో భవిష్యతి. ౧౮

టీక॥ ఏషః=ఈ; నరశార్దూలః=పురుషశ్రేష్ఠుఁడగు లక్ష్మణుఁడు; తం=ఆ; రావణిం=రావణుని కుమారుఁడైన యింద్రజిత్తును; నిశితైః=కడిఁదులయిన; శరైః=బాణములచేత; తత్=ఆ; కర్మ=హోమకార్యమును; త్యాజయిష్యతి=విడిపించును. తతః=అంతట; సః(అధ్యాహృతము)=ఆయింద్రజిత్తు; వధ్యః=వధింపఁబడినవాఁడు; భవిష్యతి=కాఁగలఁడు.

పురుషశ్రేష్ఠుఁడయిన యీలక్ష్మణుండు, కడిఁదిబాణముల ప్రయోగించి, యాయింద్రజిత్తును, హోమకార్యమును విడిచి యుద్ధమునకు వచ్చునట్లు గావించును; అందువలన, నా యింద్రజిత్తు, బ్రహ్మవరప్రకారమున, వధ్యుఁడగును.

అని, తాత్పర్యము.

ఏతే నిశితా స్తీక్ష్ణాః పత్రిపత్రాంగవాజినః
పతత్రిణ ఇవాసౌమ్యాః శరాః పాస్యంతి శోణితమ్. ౧౯

టీక॥ ఏతే=ఈ; నిశితాః=సానఁబెట్టఁబడినవియు; తీక్ష్ణాః=కడిఁదులయినవియు; పత్రిపత్రాంగవాజినః, పత్రి=పక్షులయొక్క, పత్ర=ఱెక్కలయొక్క, అంగ=తునకలచే, వాజినః=వేగవంతములగు; శరాః=బాణములు; అసౌమ్యాః=క్రూరములయిన; పతత్రిణః ఇవ=పక్షులవలె; తస్య=ఆయింద్రజిత్తుయొక్క; శోణితం=నెత్తురును; పాస్యంతి=త్రాఁగఁగలవు.

చక్కఁగా సానఁబెట్టఁబడి నందువలన మిక్కిలియు వాఁడిగలవియు పక్షుల ఱెక్కల యీఁకెలుగట్టి యుండుట వలన నధికమయిన వేగముగలవియునగు నీలక్ష్మణుని బాణములు, గద్దలుమొదలగు క్రూరపక్షులుం బోలె, నాయింద్రజిత్తు నెత్తురుఁ ద్రావఁగలవు. అని, తాత్పర్యము.

తం సందిశ మహాబాహో లక్ష్మణం శుభలక్షణమ్
రాక్షసస్య వినాశాయ వజ్రం వజ్రధరో యథా. ౨౦

టీక ॥ మహాబాహో= పెద్దచేతులుగల రాముడా! రాక్షసస్య= రాక్షసునియొక్క; వినాశాయ= నాశముకొఱకు; శుభలక్షణం = మంగళకరములైన లక్షణంబులుగల; తం= ఆ; లక్ష్మణం= లక్ష్మణుని; వజ్రం = వజ్రాయుధమును; వజ్రధరః యథా= దేవేంద్రుడువలె; సందిశ= పంపుము.

మహాబాహుండవగు రాముడా! పూర్వము నముచివధార్థమయి, దేవేంద్రుడు వజ్రాయుధమును బ్రయోగించినట్లు, ఈ రావణసుతుండగు నింద్రజిత్తును వధించుటకై, శుభలక్షణుండగు లక్ష్మణుని బంపుము. అని, తాత్పర్యము.

మనుజవర న కాలవిప్రకర్షో
రిపునిధనం ప్రతి యత్క్షమో ఽద్య కర్తుమ్
త్వమతిసృజ రిపోర్వధాయ వాణీ
మమరరిపోర్మథనే యథా మహేంద్రః. ౫

టీక ॥ మనుజవర= మనుష్యశ్రేష్ఠుండవగు రాముడా! యత్ = ఏకారణముచేతనః రిపునిధనం ప్రతి = శత్రువధమునుగూర్చి; కాలవిప్రకర్షః = కాలవిలంబము; కర్తుం= చేయుటకు; న క్షమః= యోగ్యముకాదో; తత్ (అర్థాత్సిద్ధము) = అందువలన; త్వం = నీవు; రిపోః = శత్రువుయొక్క; వధాయ = వధించుటకొఱకు; అమరరిపోః= దేవశత్రువయిన యసురునియొక్క; మథనే= వధించుటయందు; మహేంద్రః యథా= దేవేంద్రుడువలె; వాణీం= మాటను; అతిసృజ= విడువుము, ఆజ్ఞాపింపుమనుట.

మనుష్యశ్రేష్ఠుండా! శత్రువధమువిషయమయి, యిప్పు డెంతమాత్రమును జాగుచేయుట యుక్తముకాదు, కావున, దేవశత్రువులగు నసురులను వారి వధింపుమని దేవేంద్రుడు దేవసేనాపతియగు కుమారస్వామి కాజ్ఞాపించినట్లు, నీవు శత్రువయిన యింద్రజిత్తును వధించుటకై, లక్ష్మణు నాజ్ఞాపింపుము. అని, తాత్పర్యము.

సహాస్త్రకర్తా హి స రాక్షసాధిపో
భవత్యశక్యస్తనుతే మహాసురః!

యుయుత్సతా తేన సమాప్తకర్మణా
భవేత్సురాణామపి సంశయో మహాన్. ౨౨

టీక॥ సమాప్తకర్మా = ముగిసిన కార్యముగల; సః = ఆ; రాక్షసాధిపః = రాక్షసవరుఁడగు నింద్రజిత్తు; సమరే = యుద్ధమునందు; సురాసురైః = దేవతలచేతను అసురులచేతను; అదృశ్యః = చూడఁగూడనివాఁడు; భవతిజాఁగుచు న్నాఁడు. సమాప్తకర్మణా = సమాప్తిఁబొందిన కార్యముగల; యుయుత్సతా = యుద్ధము సేయఁగోరుచున్న; తేన = ఆయింద్రజిత్తుచేత; సురాణాం అపి = దేవతలకునుగూడ; మహాన్ = అధికమయిన; సంశయః = సందేహము; భవేత్ = అగును.

రాక్షస శ్రేష్ఠుండగు నాయింద్రజిత్తుచేయు హోమకార్యము సమాప్తిఁబొందునేని, యతండు యుద్ధంబున సురాసురులకైన నదృశ్యుండగును; అతండు ఆహోమమునొనర్చి యుద్ధమునకు వచ్చినచో, దేవతలకును ప్రాణసంశయము గలుగును. అని, తాత్పర్యము.

ఇత్యార్షే, శ్రీమద్రామాయణే, ఆదికావ్యే,
యుద్ధకాండే, చతురశీతితమస్సర్గః.

ఇది, స్పష్టార్థము.

ఇది, పరమార్థచంద్రికావ్యాఖ్యానంబగు, శ్రీమద్రామాయణాంధ్ర
వ్యాఖ్యానంబునందు, యుద్ధకాండ చతురశీతితమసర్గటీక,
ముగిసినది.